UNIVERSAL
LIBRARY
OU_204491
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81 | V39B Accession No. T2363

Author

Title [illegible]

This book should be returned on or before the date last marked below.

శ్రీరస్తు.

శ్రీమదాంధ్ర భారతము.

శాంతిసప్తకము.

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచేఁ బ్రకటితము.

All Rights Reserved.

1929

"Vavilla" Press, Madras.

విషయసూచిక.

శాంతిపర్వము - ప్రథమాశ్వాసము.

విషయము.		పుట.
మహర్షులు పాండవులం జూడవచ్చుట	...	1
నారదుండు ధర్మరాజునకుఁ గర్ణునిచరితంబు సెప్పుట	...	3
ధర్మరాజు స్త్రీలను రహస్యరక్షణంబు లేకుండ శపించుట	...	6
అర్జునుఁడు ధర్మజున కుచితవచనంబుల మనస్తాపోపశమనంబు సేయుట	...	7
నకులుఁడు ధర్మజునకు మనస్తాపోపశమనంబు సేయుట	...	9
ద్రౌపది ధర్మజునకు హితవచనంబుల మనస్తాపోపశమనంబు సేయుట	...	11
జనకున కతనిసతితో నైనసంవాదం బర్జునుఁడు ధర్మజునికిఁ జెప్పుట	...	14
దేవస్థానుం డనుముని ధర్మజునకు హితోపదేశంబు సేయుట	...	15
పారాశర్యుఁడు సుద్యుమ్నచరితంబు ధర్మజునకుఁ జెప్పుట	...	17
లిఖితుండు సుద్యుమ్నునిచేత నికృత్తకరుం డగుట	...	18
పారాశర్యుఁడు ధర్మజునకు సేనజిత్తువాక్యంబు లుపన్యసించుట	...	20
జనకున కశ్మకుండు చెప్పిననీతి వ్యాసుఁడు ధర్మజునకుఁ జెప్పుట	...	22
ధర్మరాజునకుఁ గృష్ణుఁడు షోడశరాజులచరిత్రంబులు సెప్పుట	...	24
శ్రీకృష్ణుఁడు ధర్మజునకుం బర్వతనారదులవృత్తాంతంబు సెప్పుట	...	27
మ్లేచ్ఛులచేఁ జచ్చిన సువర్ణష్ఠీవి నారదువలనఁ బునర్జీవితుఁ డగుట	...	30
కృష్ణద్వైపాయనుఁడు ధర్మజునకు ధర్మాధర్మంబు లెఱింగించుట	...	32
వ్యాసుఁడు ధర్మజునకుఁ బ్రాయశ్చిత్తవిశేషంబు లెఱింగించుట	...	33
కృష్ణద్వైపాయనుఁడు ధర్మజునకు సపాత్రపురుషుల నెఱింగించుట	...	35
ధర్మరాజు సపరివారంబుగాఁ గజనగరంబు ప్రవేశించుట	...	38
చార్వాకుం డనురాక్షసుఁడు బ్రాహ్మణనిగ్రహంబునఁ జచ్చుట	...	39
ధర్మరాజు పట్టాభిషేకమహోత్సవము	...	41
ధర్మజుఁడు శ్రీకృష్ణు నుచితవచనంబుల స్తుతించుట	...	44

ద్వితీయాశ్వాసము.

ధర్మనందనుని ప్రవర్తనము	...	46
ధ్యానాసక్తుం డైన శ్రీకృష్ణునిం గని ధర్మజుఁడు సంభాషించుట	...	,,
భీష్ముఁడు శ్రీకృష్ణుని భక్తియుక్తుం డై స్తుతించుట	...	48
శ్రీకృష్ణుఁడు ధర్మజునకుఁ బరశురామునిచరిత్రంబు సెప్పుట	...	52

విషయము.

పరశురాముఁడు గార్తవీర్యార్జునునిఁ జంపుట ...

భూదేవి గశ్యపునితోఁ బరశురామునిచేఁ జావనిరాజులఁ జెప్పుట ...

కృష్ణుఁడు ధర్మజునకు ధర్మము లుపదేశింప భీష్ము నియమించుట ...

ధర్మరాజు కృష్ణాదులతోడ భీష్ముపాలికిం బోవుట ...

భీష్ముఁడు ధర్మరాజును సప్రేమంబుగా గారవించుట ...

భీష్ముఁడు ధర్మజునకు విప్రులలో దండార్హుల నిరూపించుట ...

భీష్ముఁడు ధర్మజునకు దండనీతిజన్మప్రకారం బెఱిఁగించుట ...

వైన్యుం డనురాజుచరిత్రంబు భీష్ముఁడు ధర్మజునకుం జెప్పుట ...

భీష్ముఁడు ధర్మజునకు వర్ణాశ్రమధర్మంబు లెఱింగించుట ...

రాష్ట్రజనుల కర్మధర్మంబులు భీష్ముఁడు ధర్మజునకుఁ దెలుపుట ...

బృహస్పతి వసుమనుం డనురాజునకుం జెప్పినరాజధర్మప్రకారము ...

వాయుదేవుఁడు పురూరవునకుఁ జెప్పినరాజధర్మప్రకారము ...

కుబేరునకు ముచుకుందునకుఁ గలిగినసంవాదము ...

కేకయరాజరాక్షససంవాదప్రకారము ...

కాలకవృక్షీయక్షేమదర్శిసంవాదప్రకారము ...

బండారంబు వృద్ధిసేయుతెఱంగు భీష్ముఁడు ధర్మజునకుం జెప్పుట ...

మాంధాతృన కుతథ్యుఁడు సెప్పినహితవాక్యములప్రకారము ...

వసుమనుం డనురాజునకు వామదేవుండు సెప్పినధర్మప్రకారము ...

ధర్మజునకు భీష్ముండు సమరంబున పాడి దెల్పుట ...

ఇంద్రాంబరీష సంవాదప్రకారము ...

సమరానివర్తనంబువలనిఫలము ...

తృతీయాశ్వాసము.

కాలనిరూపణాదు లగురణోపాయంబులప్రకారము ...

ధర్మజునకు భీష్ముఁడు శకునాపశకునములు దెలుపుట ...

రాజు పగఱయెడ నుండవలయువిధము ...

కాలకవృక్షీయమహాముని క్షేమదర్శికిఁ జెప్పినహితవాక్యములు ...

ధర్మజునకు భీష్ముఁడు గణజనులం బాలించుప్రకారంబు సెప్పుట ...

ధర్మజునకు భీష్ముఁడు ధర్మసూక్ష్మతతెఱం గెఱింగించుట ...

పాపనిస్తరణప్రకారము ...

వ్యాఘ్రగోమాయుసంవాదము ...

భీష్ముఁడు ధర్మజునకు సహాయసంపన్నత్వం బావశ్యకం బగుట సెప్పుట ...

సముద్రసరిత్సంవాదము ...

కుక్కురనీచత్వముం దెలుపునట్టి యితిహాసము ...

విషయము.		పుట.
భీష్ముఁడు ధర్మజునకు దండనీతిప్రభావం బెఱింగించుట	...	101
వసుహోముఁడు మాంధాతృనకుఁ జెప్పినదండోత్పత్తిప్రకారము	...	102
భీష్ముఁడు ధర్మజునకు ధర్మార్థకామంబులతెఱం గెఱింగించుట	...	103
,, ,, సుమిత్రుఁ డనురాజుచరిత్రంబు సెప్పుట	...	106
భీష్ముఁడు ధర్మజునకుఁ గాపవ్యోపాఖ్యానము సెప్పుట	...	108
,, ధర్మజునకు దీర్ఘదర్శిమొదలగు మత్స్యములతెఱం గెఱింగించుట	...	109
పలితరోమశు లనుమూషికమార్జాలంబుల సంవాదప్రకారము	...	110
బ్రహ్మదత్తునితోఁ బూజని యనుశకుని కైనసంవాదప్రకారము	...	113
కణికుఁడు శత్రుంజయున కుపదేశించినహితవచనములప్రకారము	...	115
విశ్వామిత్ర చండాలసంవాదము	...	116
భీష్ముఁడు ధర్మజునకు శరణాగతరక్షణసుకృతం బెఱింగించుట	...	118
కపోతంబు దనశరీరమును బోయ కాహారంబుగా నిచ్చుట	...	120
భీష్ముఁడు ధర్మజునకు గృధ్రజంబుకోపాఖ్యానము సెప్పుట	...	123
,, ,, పవనశాల్మలీతరుసంవాదంబు సెప్పుట	...	125
,, ,, దమంబుప్రభావం బెఱింగించుట	...	127
,, ,, తపంబువిధము సెప్పుట	...	,,
,, ,, సత్యస్వరూపాదులు సెప్పుట	...	,,
,, ,, అరిషడ్వర్గాదులు దెలుపుట	...	,,
భీష్ముఁడు నకులునకు ఖడ్గప్రభావంబు తెఱం గెఱింగించుట	...	130
ధర్మజునితో విదురాదులు ధర్మార్థకామంబులతారతమ్యంబు సెప్పుట	...	131
నాడీజంఘునిచరిత్రము	...	132
నాడీజంఘుఁడు దుష్టబ్రాహ్మణుచే మృతుండై మరల జీవించుట	...	135

చతుర్థాశ్వాసము.

భీష్ముఁడు ధర్మజునకు సర్వోత్తమం బగుధర్మంబు సెప్పుట	...	138
మేధావి యనుబ్రాహ్మణకుమారుఁడు తనతండ్రితోఁ జేసినసంవాదము	...	140
మంకి యనుబ్రాహ్మణునిచరిత్రము	...	141
అజగరచరితవ్రతము	...	142
పృథివ్యాదిభూతోత్పత్తిక్రమము	...	144
భృగుమహాముని భరద్వాజునకుం జెప్పినవర్ణాశ్రమాచారక్రమము	...	146
భీష్ముఁడు ధర్మజునకు నాచారవిధి యెఱింగించుట	...	148
ధర్మజునకు భీష్ముఁడు యోగప్రకారంబు సెప్పుట	...	149
యమకాలమృత్యుభూసురేక్ష్వాకులసంవాదము	...	,,
కౌశికునకు నిక్ష్వాకుమహారాజునకు నయినసంవాదము	...	150

విషయము.		పుట.
కౌశికేక్ష్వాకులు బ్రహ్మపదప్రాప్తు లగుట	...	153
మను బృహస్పతిసంవాదము	...	,,
బృహస్పతి మనువున కుపదేశించిన మాయాప్రకారము	...	155
భీష్ముఁడు ధర్మజునకు విష్ణుమంత్రప్రభావంబు తెఱం గెఱింగించుట	...	156
అధ్యాత్మవిద్యాప్రకారము	...	160
కాలచక్రప్రభావము	...	162
స్వప్నాద్యవస్థల తెఱఁగు	...	165
పంచశిఖుం డనువిప్రుండు జనకునకుఁ దత్త్వోపదేశంబు సేయుట	...	166
ఇంద్రప్రహ్లాదసంవాదప్రకారము	...	168
ఇంద్రబలిచక్రవర్తిసంవాదము	...	170
ఇంద్రనముచిసంవాదప్రకారము	...	172
ఇంద్రబలిసంవాదప్రకారము	...	,,

పంచమాశ్వాసము.

శ్రీశక్రసంవాదప్రకారము	...	176
దేవల జైగీషవ్యసంవాదప్రకారము	...	177
ఉగ్రసేన శ్రీకృష్ణసంవాదప్రకారము	...	178
వ్యాసుఁడు శుకునకుఁ జెప్పిన కాలావయవనిరూపణము	...	179
చతుర్యుగసంవత్సరపరిమితిప్రకారము	...	,,
దానగుణంబు సర్వవర్ణసామాన్యంబుగా నిరూపించుట	...	182
వ్యాసుఁడు శుకున కుపదేశించినపరబ్రహ్మప్రాప్తిసాధనప్రకారము	...	184
బ్రహ్మచర్యంబు బ్రహ్మవిద్యాప్రాప్తికి ముఖ్యకారణం బని చెప్పుట	...	186
వ్యాసుఁడు శుకున కుపదేశించిన యంతర్యాగప్రకారము	...	188
ఇంద్రియనిగ్రహం బుత్తమధర్మంబుగ నిరూపించుట	...	190
భీష్ముఁడు ధర్మరాజునకు మృత్యుదేవత తెఱం గెఱింగించుట	...	192
జాజలి తులాధారులసంవాదప్రకారము	...	195
తులాధారుఁడు జాజలికిం జెప్పిన బ్రహ్మగీతలు	...	197
చిరకారి యనుమునికుమారునిచరిత్రము	...	198
కపిలగోసంవాదప్రకారము	...	200
కపిలుఁడు స్యూమరశ్మికి వేదంబులు ముఖ్యప్రమాణంబులుగాఁ జెప్పుట	...	203
కుండధారుం డనుదేవానుచరునివృత్తాంతము	...	204
నారదప్రవర్తితం బగునితిహాసము	...	205
భీష్ముఁడు ధర్మజునకు ముక్తిమార్గము దెల్పుట	...	206
జనకరాజ మాండవ్యమహామునులసంవాదప్రకారము	...	207

విషయము.		పుట.
పితాపుత్రసంవాదము	...	203
హారీతుండు విద్వజ్జనుల కుపదేశించిన తత్త్వప్రకారము	...	209
వృత్రగీత	...	210
ఇంద్రవృత్రాసురులయుద్ధప్రకారము	...	211
దక్షమఖధ్వంసంబునప్పుడు శివునివలన జ్వరం బుద్భవించినప్రకారము	...	213
శాస్త్రతత్త్వం బెఱుంగనివాఁడు చేయవలసిన విధము	...	214
అరిష్టనేమి యనుముని సగరున కుపదేశించినధర్మప్రకారము	...	215
శుక్రనామంబు భార్గవునకుం గలిగినవిధము	...	216
జనకునకుఁ బరాశరముని యుపదేశించినధర్మప్రకారము	...	,,
జనకునకుఁ బరాశరముని వివరించినహింసాహింసలప్రకారము	...	219
హంసగీత	...	221
యోగతంత్రప్రకారము	...	223
సాంఖ్యస్వరూపనిరూపణము	...	225
ఆత్మ పరమపదంబుఁ బ్రాపించెడుప్రకారము	...	227

షష్ఠాశ్వాసము.

భీష్ముని ధర్మజుండు ప్రశంసించి యక్షరక్షరంబుల నడుగుట	...	230
వసిష్ఠజనకరాజసంవాదప్రకారము	...	231
వసిష్ఠుఁడు జనకున కక్షరక్షరతత్త్వంబులతెఱం గెఱింగించుట	...	232
విద్యావిద్యలప్రకారనిరూపణము	...	234
యాజ్ఞవల్క్యజనకరాజసంవాదప్రకారము	...	237
అధ్యాత్మాధిభూతాధిదైవతప్రకారము	...	238
యాజ్ఞవల్క్యుఁడు జనకునితో మరణసూచకంబులఁ జెప్పుట	...	241
విశ్వావసునకు యాజ్ఞవల్క్యుఁ డుపదేశించినతత్త్వప్రకారము	...	242
జనక సులభాసంవాదము	...	245
జనకునిప్రశ్నంబులకు బ్రత్యుత్తరంబు లిచ్చుట	...	246
వేదవ్యాసుఁడు శుకున కుపదేశించినవైరాగ్యప్రకారము	...	249
శుకునిజన్మప్రకారము	...	251
జనకుఁడు శుకున కుపదేశించిన మోక్షధర్మప్రకారము	...	254
శుకుఁడు హిమవంతంబున నున్న వ్యాసునియొద్దకు వచ్చుట	...	255
నారదుఁడు శుకున కుపదేశించినతత్త్వప్రకారము	...	258
వ్యాసుఁడు వెనుకొన శుకుఁడు యోగమార్గంబున నదృశ్యుం డగుట	...	259
నారద నారాయణసంవాదము	...	261
ఏకతద్వితత్రితులు బృహస్పతికి విష్ణుదేవుమహిమ సెప్పుట	...	263

విషయము.		పుట.
శ్వేతద్వీపవాసి యగునారాయణుండు నారదున కుపదేశించినతత్త్వము	...	264
విష్ణుం డద్భుతస్వరూపంబున బ్రహ్మాదిదేవతల కుపదేశించినహితప్రకారము	...	267
భగవన్నామనిర్వచనప్రకారము	...	269
శివకేశవుల పరస్పరకోపప్రసాదములవిధము	...	271
నరనారాయణనారదసల్లాపప్రకారము	...	272
హయగ్రీవదేవమాహాత్మ్యాభివర్ణనము	...	274
వైశంపాయనుండు జనమేజయున కేకాంతికధర్మ మెఱింగించుట	...	275
వేదవ్యాసునకు నారాయణనందనత్వంబు గలిగినప్రకారము	...	277
ఇంద్రునకు నారదుండు సెప్పినభృగునామకవిప్రునిచరిత్రము	...	279
భృగుం డనువిప్రుండు పద్ముం డనుసర్పరాజుం గనవచ్చుట	...	281
పద్ముం డనుసర్పరాజు భృగుం డనువిప్రుం గానవచ్చుట	...	283
ఉంఛవృత్తిమహిమము	...	284

పద్యకావ్యములు

	ప్రతి 1-కి రూ.	అ.
అచ్చతెనుఁగురామాయణము	1	4
డిటో కాలికోబైండు	1	10
అధ్యాత్మరామాయణముపద్యము	1	8
అనంతునిఛందము, ఛందోదర్పణం	0	14
అనిరుద్ధచరిత్రము	0	8
డిటో కాలికోబైండు	0	14
అప్పకవీయము, శ్రీగిడుగు రామమూర్తి పంతులుగారి విమర్శతో చక్కగ ముద్రితము	2	8
ఆముక్తమాల్యద, సటీక	4	0
ఆంధ్రభాగవతము, చక్కనిప్రతి	5	8
డిటో అత్యుత్తమప్రతి 2-సం	7	8
ఆంధ్రభారతము, 7 సంపుటములు	14	0
డిటో 3 సంపుటములప్రతి	13	0
ఆది, సభాపర్వములుగలసంపుటం	2	0
ఆరణ్యపర్వము ,,	2	0
విరాటోద్యోగపర్వములు ,,	2	0
భీష్మద్రోణపర్వములు ,,	2	0
కర్ణశల్యసౌప్తిక స్త్రీపర్వములు	2	0
శాంతిపర్వము	2	0
ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు	2	0
ఆదిపంచకము, పద్యకావ్యము	5	8
యుద్ధపంచకము ,,	3	12
శాంతిసప్తకము ,,	3	12
ఆంధ్రభారతవిమర్శనము	0	8
ఆదిపర్వము, పెద్దచ్చు చిన్నసైజు	1	8
ఆనందరంగరాట్ఛందము	1	8

	ప్రతి 1-కి రూ.	అ.
ఆంధ్రచంద్రాలోకము, సటీక	0	8
ఆంధ్రశ్రీమద్రామాయణము, శ్రీజనమంచి శేషాద్రిశర్మకృతము, 3 సంపుటములు	12	0
డిటో 7 సంపుటములు	14	0
ఆంధ్రభాషాభూషణము	0	4
ఆంధ్రనామసంగ్రహము వగైరా	0	12
డిటో కాలికోబైండు	1	0
ఆంధ్రభాషార్ణవము	0	12
డిటో కాలికోబైండు	1	2
ఉత్తరరామాయణము	2	0
ఉత్తరహరివంశము	1	8
కవికర్ణరసాయనము	1	8
కవిసంశయవిచ్ఛేదము	0	6
కళాపూర్ణోదయము	2	4
కాశీఖండము, క్రొత్తకూర్పు	1	8
డిటో కాలికోబైండు	1	12
కృష్ణరాయవిజయము	0	8
గోపీనాథరామాయణము, 2 సం.	7	8
చాటుపద్యమణిమంజరి, 1-వ భా.	1	0
చెన్నబసవపురాణము	1	2
గయోపాఖ్యానము, ప్రాచీనకవి	0	8
చిత్రభారతము, చరిగొండ ధర్మన	1	4
యయాతిచరిత్రము, పొన్నగంటి తెలగనార్యప్రణీతము	0	12
విష్ణుపురాణము, వెన్నెలకంటి సూరనార్యప్రణీతము, లఘుటిప్పణీసహితము క్రొత్తకూర్పు	2	8
శేషధర్మము, తామరపల్లి తమ్మయ్య	0	12

	ప్రతి 1-కి రూ.	అ.
జైమినిభారతము	1	0
దశకుమారచరిత్రము	1	8
దశావతారచరిత్ర	2	0
ధ్రువోపాఖ్యానము	0	8
నరసభూపాలీయము	1	10
నలచరిత్ర, ద్విపద	0	14
నిర్వచనోత్తరరామాయణము	1	0
నీలాసుందరీపరిణయము	0	4
నృసింహపురాణము	1	0
ప్రభావతీప్రద్యుమ్నము	0	10
పంచతంత్రము	0	12
పంచతంత్రము, కలికో	1	2
,, వేంకటనాథకవి	1	4
,, కలికో	1	10
పారిజాతాపహరణము	0	8
డిటో సటీక, సురభివ్యాఖ్య	3	0
బసవపురాణము	2	4
బ్రహ్మోత్తరఖండము	1	0
భాస్కరరామాయణము	4	0
భోజరాజీయము	1	2
మనుచరిత్ర, సటీక, వావిళ్ల రామస్వామిశాస్త్రిగారివ్యాఖ్యానముతో చిన్నసైజున మేలు కాగితములమీఁద స్ఫుటమైన అక్షరములతో చక్కఁగ ముద్రితము	2	0
మార్కండేయపురాణము	1	12
మొల్లరామాయణము	0	10
రసికజనమనోభిరామము	0	12
రంగనాథరామాయణము	2	8
రంగరాయచరిత్రము	0	8
రత్నపరీక్ష	0	3
రాఘవపాండవీయము	2	0
రాజశేఖరవిలాసము	0	8
రామరాజీయము	0	12
రామాభ్యుదయము	1	4
రుక్మిణీపరిణయము	0	8
రుక్మాంగదచరిత్ర	0	10
లంకావిజయము, (రావణదమ్మీయము) పిండిప్రోలు లక్ష్మణకవికృతము, టీకాతాత్పర్యసహితము	1	4
వసుచరిత్ర, సటీక	4	0
వసిష్ఠజనకసంవాదము	0	8
వాసిష్ఠరామాయణము	1	4
విక్రమార్కచరిత్ర	1	4
వివేకసింధువు	0	12
విజయవిలాసము	0	8
వీరభద్రవిజయము	0	12
వేమనపద్యములు	0	6
డిటో బ్రౌనుదొరగారిఇంగ్లీషు తర్జుమాతో	1	4
డిటో 2728 పద్యములు, కలికో	1	12
డిటో తాత్పర్యసహితము, ఇందు గ్రంథవిమర్శ, కవిజీవితము మొదలగునవి చేర్పఁబడినవి, చక్కని క్రొత్తకూర్పు	3	8
శకుంతలాపరిణయము కృష్ణకవి	0	12
శృంగారశాకుంతలము, పినవీరభద్రకవి	0	12
శతకంఠరామాయణము	0	10
శశిరేఖాపరిణయము	0	12

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

292, ఎస్ప్లనేడ్, చెన్నపురి.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

శాంతిపర్వము, ప్రథమాశ్వాసము.

శ్రీసంక్రామణనిపుణవి
లాసకటాక్షా నివృత్తిలంపటచిత్తో
ల్లాసనదక్షా వేద
వ్యాసవచోవిభవలక్ష్మీ హరిహయనాథా. 1

మహర్షులు పాండవులం జూడ వచ్చుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు సకలబంధుమిత్త్రజనంబులకు నుదకకర్మం బాచరించి పాండవులు గంగాతీరంబున నశుచిత్వం బపనయించుటకయి యొక్క సమస్థలంబునం బటకుటీరసంవిధానంబు సేయించి ధృతరాష్ట్ర విదురసర్వభరతభార్యాసమేతంబుగా నచ్చట మాసమాత్త్రంబు నిలిచి రట్టియెడం గృష్ణద్వైపాయన నారద దేవల దేవస్థాను కణ్వులు మొదలుగాఁ గల మునీంద్రు లనేకులు శిష్యవర్గసహితంబుగా ధర్మనందనుసందర్శనంబునకుం జనుదెంచిన నజ్జననాథుండు ప్రత్యుత్థానప్రణామపాద్యాసనాకలనంబులను దత్కాలోచితార్చనంబులను నమ్మహాత్ములం బ్రీతులం గావించి కృష్ణనిజానుజయుక్తంబుగా వారల నుపాసించి యుండ వారలు బహువిధంబు లగు ప్రియవచనంబుల నక్కురువంశసత్తము సంభావింప నారదుం డమ్మహనీయద్విజులం గలయం గనుంగొని యక్కౌంతేయాగ్రజుతోడం దాను గుశలప్రశ్నంబు లగుమాట లాడం గలవాఁ డగుట వారి కెఱింగించి యమ్మహీపతి యాననం బాలోకించి. 2

శా. గోవిందుం డనిశంబు శోభన మెదం గోరంగఁ బార్థుండు [1]ద
ర్పావేశోజ్జ్వలబాహుసారమహనీయస్ఫూర్తి శోభిల్ల గాం
డీవోల్లాసవిభాసి యై సమరపాండిత్యంబు వాటింప సం
భావింపన్ జగ మెల్ల రాజ్య మిటు లొప్పం [2]గొంటె రాజోత్తమా. 3

చ. భువనభయంకరంబు లగు పోరులఁ దమ్ములతోడఁ గూడ నీ

---

1 దర్పావేశంబున బాహు...స్ఫూర్తి సంశోభిగాం. 2 గొంటె.

వు వెడలఁబాటు లెన్న యలవుం జలమున్ వెలయించుచోట ధ
ర్మవునఁ గొంకితయుం దొలఁగఁ ద్రొక్కమి యెంతయు మేలు దీనఁ గౌ
రవకులముఖ్య యుష్మలిక గ్రాఁచితె చిత్తము ప్రీతిఁ బొందెనే. 4

వ. అనిన విని యజ్జనవిభుం డమ్మునివిభున కిట్లనియె. 5

సీ. కృష్ణుండు మామీఁదఁ గృపసేయుటయు బ్రాహ్మణానుగ్రహంబున ననిలపుత్ర
పార్థులపటుబాహుబలమున మేదిని యంతయుఁ జేకొను నట్టి దయ్యె
నైనను నతిఘోర మగునఖిలజ్ఞాతివధ మొనరించుటవలన నధిక
గుణుని సౌభద్రునిఁ గులభూషణంబుఁ బాంచాలతనూజపంచకముఁ గోలు
తే. పోకఁ జేసియు గెల్పుగెల్పుగ మదీయ, బుద్ధి గైకొన దయ్యెడు సిద్ధముఖ్య
యదియుఁగాక పేటొక్కటిపుమదిఁ గలంగు, చున్న యది దాని నేర్పడ విన్నవింతు.

చ. ఘనభుజవిక్రమోన్నతుఁడు గౌరవకోటికిఁ బట్టుగొమ్మ మ
మ్మని మొనఁ దూలపుచ్చినమహాత్ముఁడు కర్ణుఁడు గొంతితొల్తచూ
లని యుదకప్రదానసమయంబున నాయమచేత వింటి నా
తని కుదకంబు లిచ్చుటకుఁ దా మముఁ బంచుట గోరి చెప్పినన్. 7

వ. అప్పుడు దొడంగి యంతరంగంబు నిప్పులం [1]బొరలించినట్లయ్యెడి నక్కుంతీమహా
దేవి దాను దివాకరువరంబున నప్పురుషవరుం బడసి పాఱవైచుటయుం బిదప
నతండు ధార్తరాష్ట్రులపాల దొరగై యుండ మాకును వారికిం గలహంబు
పుట్టిన నది మాన్పించుటకై యక్కొడుకుకడకుం జని యేకాంతంబునం బుట్టువు
దెలుపుటయు లోనయినతద్విషయవార్తలనుదినంబునుం జెప్పుచుండు. 8

సీ. ఆయమ దనపుత్త్రుఁ డవుట యెఱింగించి తమ్ములలోనికి రమ్ము నీవు
నావుడు నాతండు నాకుఁ గృతఘ్నత వాటిల్లదే కురుపతిఁ దొఱంగి
వచ్చిన నదిగాక వాసవితోడికయ్యంబున కితఁ డోడె ననరె యతఁడు
చెరయ నొండెను నన్ను జెరసియుండెను నేవు రింతియకాని నీకెపుడు నీకుఁ
ఆ. దనయు లేవ్వురనకు మనియె నద్దేవి దక్కనుజులెల్ల వారి కభయ మొసఁగు
మనిన నట్లకాక ఘని నమ్ము నలువురఁ, బట్టఁ గాని తెగఁడ ప్రాణములకు. 9

ఆ. తొల్లి తాన దాఁచెఁ దల్లి పదంపడి, యతఁడు సెప్ప వలవ దనఁగ దాఁచె
నిట్లు గాన యెఱుఁగ [2]మేవురమును నతం, డిట్టిఁ డగుట దాన నింత పుట్టె. 10

క. ఆతఁడు దుర్యోధనునకుఁ, బ్రీతిగ జూదంబునాఁడు పెక్కాడెను ధ
ర్మేతరములు వానికి మ,చ్చేతో గతి కోపభరము సెందక యుండున్. 11

ఆ. అతనిమేను కుంతియట్టులకైవడి, యరయ నేను జూచి యాత్మ నెద్ది
కారణంబొ యిట్లు గా ననుచుండుదు, నేమి సేయువాఁడ నింకఁ జెపుమ. 12

క. కౌరవులు సేయునవమతి, కారణముగఁ గోప మెత్తుఁ గర్ణునివదనాం

---

1 బొరవినట్లయ్యెడి; బొరలినట్లయ్యెడి. 2 మే మేవురము నతం.

భార్గవహోమముం గనుఁగొన శమ, మార్గము నావశము గాక యంతన బుద్ధిన్. 13

ఉ. గాండివి సవ్యుఁ బల్కి [1]లిటు గర్ణునిఁ జంపక వచ్చి తేని త
మ్ముండవు గావు నాకు నని మూర్ఖత సోదరఘాతి నైన క
ష్టుండ మనంబునం [2]బలుగుశోకము నెట్లు సహింతుఁ దప్పె నా
తండును నేము నైన విబుధప్రకరంబును మాకు నడ్డమే. 14

వ. అని పలికి మునీంద్రా యమ్మార్తాండనందనురథచక్రంబు భూమిం గ్రుంగుటకుం గారణం బెద్ది దాని నప్పీనుండు పరశురాముని చేత శప్తుం డయిన తెఱంగును నెఱింగింప వలయు భువనంబులవర్తనంబులు నీకుం దేటపడనియవి లేవు గావున నిన్నడిగెద నని ప్రార్థించుటయు నవ్విధం బంతయు వివరించెద విను మని యమ్మహీపతి కమ్మహాత్ముం డి ట్లనియె. 15

నారదుండు ధర్మరాజునకుఁ గర్ణునిచరితంబు సెప్పుట.

సీ. మునిదత్త మగుమంత్రమున గొంతి కన్నియనాఁడు పేడుక దిననాథుఁ దనకుఁ
ప్రత్యక్షముగఁ జేసి పడయుటఁ దా సిగ్గు పెంపున సుతు వెలయింప దయ్యెఁ
గన్యాత్వవికలత గా కుండ నాసూర్యవరము గల్గుటఁ జేసి వంశవర్య
యై పొల్చె దేవరహస్య మిత్తెఱఁ గిట్లు పాఱ వైవఁగఁ బడ్డపట్టి సూతుఁ

తే. డెత్తికొనిపోయె సూతజుం డితఁ డనంగఁ, బెరిఁగి కర్ణుండు నీనేర్పు భీములావు
నరునివిలుబల్మి యతనికి హరిఁగలుగు, చెలిమిగని తద్దనగఁబొందుఁజిత్తమెరియ.

క. నకులసహదేవనయశా, స్త్రకళావేదిత్వమునకు జను లనురాగా
ధికు లై మిమ్ముం గొనియాడుటకు నాతఁడు మనసు [3]చేద్వడం జింతిల్లున్. 17

వ. అది తదీయస్వభావం బట్లుం గాక దైవఘటనంబు నట్టిద యమ్మాత్సర్యంబున నక్కర్ణుండు మీయెడ నీసు గలవాఁ డయి దుర్యోధనుం గూడికొనియెఁ బదంపడి ధనంజయుధనుర్విద్యాతిశయం బుపలక్షించి కుంభసంభవుపాలికిం జని యేకాంతంబునం దనకు బ్రహ్మాస్త్రంబు సాంగోపాంగంబుగా నుపదేశింప వలయు నని యడిగి యేను సమరంబున సవ్యసాచికి సమానుండ నగుటఁ గోరి వచ్చితి నీవు సర్వశిష్యసమాదరుండవు భవత్ప్రసాదంబునం గృతాస్త్రుండ నయి వెలయ వలదే యనవుడు నద్దిననాథనందనునకు నగ్గురుం డి ట్లనియె. 18

తే. వ్రతసమన్వితభూసురవర్యుఁ డొండె, నిరుపమానతపఃపుణ్యనృపతి యొండెఁ
గాని యన్యులు బ్రహ్మాస్త్రదానమునకుఁ, బాత్రములు గారు నీకు నీఁబాడిగాదు.

వ. అనుటయు నట్లకాక యని నిజమందిరంబునకుం జని మఱునాఁడు గదలి మహేంద్రమహీధరంబున కరిగి పరశురామునిం గాంచి వినయంబునం బ్రణమిల్లి యేను బ్రాహ్మణుండ భృగువంశజాతుండ నస్త్రవిద్యాపేక్ష నిన్నాశ్రయింపవచ్చితి ననిన నమ్మునివరుండు ప్రీతుం డై కర్ణుం బరిగ్రహించి పరిశ్రమంబు

---

1 లిట; యిట. 2 బరఁగు. 3 గిద్వడం.

సేయించుచుండె నట్టియెడ నాశ్రమపరిసరంబున నొక్కచోఁ దనయంతన
లాఘవాభ్యాసంబు సేయుచుండ నొక్కమహాద్విజునిహోమధేనువువత్సం
బద్ధంబు వాఁడి బాణగోచరం బై మృతిం బొందినం గని యవ్విప్రుండు
రోషంబున శాపం బిచ్చిన దానం దేరు ధరణిం గ్రుంగ జామదగ్న్యుండు
శపించిన తెఱంగునుం జెప్పెద నవ్వీరుం డతనికి భక్తుం డై పరిశ్రమం బాచ
రింప నగుండు బ్రహ్మాస్త్రంబు లోనుగా ననేకాస్త్రంబు లొసంగెఁ బదంపడి
యొక్కనాఁడు. 20

తే. కర్ణునుత్సంగమున మస్తకంబుఁ జేర్చి, గురుఁడు నిద్రింప వికృతాతిఘోరరూప
మళకమనియెడునొకకీట మద్రినేంద్ర, తనయుక్రిందఁ దొలిచె సత్వరముగాఁగ.

వ. అతండును గురునకు నిద్రాభంగం బగుట కోర్వక ధైర్యంబునం గీటకృత్యం
బున కోర్చి యచలుం డై యుండె నెత్తు రొండొండ పఱగి పరశురాముశరీ
రంబుఁ జోఁకిన నమ్మహాత్ముండు మేల్కని రక్తం బెక్కడి దని యడిగినం దొడ
యెత్తి కీటంబుం జూపి యిది దొలుచుచుండ మీనిదురఁ జెడుటకుం జాలక
కదల కుండితి ననియె నమ్ముని గనుంగొనిన నక్కీటంబు. 22

క. మృతిఁ బొంది రాక్షసుం డై, ఖతలంబుననుండి పలుకుఁ గరుణాకర నీ
కతమున దారుణశాప, ప్రతిహతి వాటిల్లె నిపుడు ప్రకృతి వడసితిన్. 23

వ. గ్రస్తుం డనువేరం బరఁగునొక్కరక్కసుండ భృగుపత్ని నపహరించి తదీయ
శాపంబునం గీటంబ నై యుండి భవదీయవిలోకనామృతసేకంబున సుఖి నైతి
నని చెప్పి నమస్కరించి నిజేచ్ఛం జనియె రాముండు రాధేయుధైర్యంబు
మనంబున నిరూపించి యతనితోడ. 24

క. ఈతాల్మి లేదు బ్రాహ్మణ, జాతికి నీ వెవ్వఁడవు నిజం బనవుడు నే
సూతజుఁడ ననియె వెఱచుచు, నాతం డామునివరేణ్యుఁ డతికుపితుం డై. 25

వ. నీవు బ్రాహ్మణుండ నని కపటంబున మత్పరిగ్రహంబు వడసితి తత్ఫలం బనుభ
వింపు మని యస్త్రవిభవంబు [1]వికలంబుగా శపియించెఁ గర్ణుండునుం జేయు
నది లేక వగచుచు వచ్చి దుర్యోధనుం గాంచి. 26

ఆ. అధిప పరశురాము నాశ్రయించితిఁ గృతా, స్త్రుండ నైతి నన్ను భండనమున
మార్కొనంగ లేరు మగ లిజ్జగంబున, ననుడు నతఁడు ప్రముదితాత్ముఁ డయ్యె.

వ. ఇవి మీయన్నవోయినపోకు లిట్లు దుర్యోధనునకు ననుంగు లై యుండం గళింగపతి
యగుచిత్రాంగదుండు శుభాంగి యనునిజపుత్రికి స్వయంవరమహోత్సవంబు
సేయించువాఁ డై చాటించిన శిశుపాలుండును నీలుండును జరాసంధుండును
రుక్మియు లోనుగా రాజు లనేకులు తదీయరాజధాని యగు రాజపురంబునకుం
జనిరి దుర్యోధనుండును దోహలంబున సముచిత చతురంగబలసమేతుండును
గల్పితరథారూఢుండును గర్ణసహాయుండును నై యరిగె నట్లు గూడిన భూప

---

1 విఫలంబుగా.

తులకుం దగుసంవిధానంబు లాచరించి. 28

సీ. కాళింగుఁ డాత్మీయకన్యాస్వయంవరకార్యంబు నడప నక్కన్యసఖులు
దాదులు [1]పేర్వేర ధరణీపతులఁ జూపి చెప్పంగఁ జూచుచుఁ జేతఁ బుష్ప
మాలిక యొప్పఁ దన్మధ్యవీథిక నల్ల నడచుచోఁ గురుపతిఁ గడచి పోయె
నతఁ డల్గి యచ్చపలాక్షిఁ బోనీక కౌఁగిఁ బట్టి రథంబుపైఁ బెట్టఁ [2]బనిచి
ఆ. యేఁగుచున్న రాజు లెల్ల సంక్షోభించి, కూడుకొని యుదగ్రఘోరభంగిఁ
దాఁకి రవ్విభుండుఁ దలఁకక బలశౌర్యములు పొగడ్త కెక్కఁ బోరె నధిప.

వ. అట్టియెడ. 30

శా. భల్లంబుల్ పరఁగించి యుగ్రముగ భూపాలోత్తమాంగంబులన్
డొల్లం జేయుచుఁ జిత్రలాఘవము నాటోపంబు దర్పంబు రం
జిల్లం గుంభఘటారథవ్రజహయశ్రేణీపదాతిప్రతా
నోల్లాసంబుల రూపుమాపుచు నవార్యుం డయ్యెఁ గర్ణుం డనిన్. 31

వ. ఇవ్విధంబున విక్రమించునవ్వీరవర్యునిశౌర్యబాహువీర్యంబులకు భయంబుఁ
గొని హతశేషు లయినభూపతులు పాఱిచనం బ్రీతుం డగుచు నక్కురుకుమా
రుండు గన్యారత్నంబుఁ గొని కరినగరంబున కరుగుదెంచె నప్పగ మనంబునఁ
బెట్టికొని పదంపడి జరాసంధుం డక్కమలబంధుపుత్త్రు నెక్కటిపోరికిం బిలిచినం
బోయి. 32

సీ. ఎక్కటెక్కటిపోరి యిద్ధదివ్యాస్త్రసంచయవంతుఁ డగుజరాసంధుబాణ
ధనురాదివివిధసాధనములు దనచేతఁ దనయుస్త్రశస్త్రసంతాన మెల్ల
నాతనిచే మడియంగ రథంబులు డిగ్గి పెంపారెడు నగ్గలికల
నాతండుఁ దాను బాహాసంగరమునకుఁ జొచ్చి పెనంగఁగ నొచ్చి యతని
ఆ. యంగసంధి వికల మగుటయుఁ బోరు సా,లించి యతఁడు గారవించి తనకు
మహితవిభవ మైనమాలినీనగర మీ, నధికతేజ మెసఁగ నరుగుదెంచె. 33

వ. ఈరెం డవదానంబులు నీవును గొంత యెఱుంగు దిట్లు ప్రసిద్ధబలపరాక్రముం
డైనకర్ణుసుదీర్ణత్వంబు నెఱుంగుటకు నై కవచకుండలంబులు భిక్షించి పుచ్చు
కొని నాకలోకపతి నీకు హితం బాచరించె దానం జేసి ధనంజయుం డతనిం
దెగటార్పం జాలె నని చెప్పి వెండియు. 34

చ. వినుము నరేంద్ర విప్రుఁ డలిగెన్ జమదగ్నిసుతుండు శాపమి
చ్చె నమరభర్త వంచనము సేసె వరం బని కోరి కుంతి మా
న్చె నలుక భీష్ముఁ డర్ధరథుఁ జేసి యడంచెఁ గలంచె మద్రరా
జనుచిత మాడి శౌరి విధి యయ్యె నయం [3]దనిఁ జంపఁ గర్ణునిన్. 35

వ. అట్లుం గాక. 36

క. హరసురపతియమవరుణులు, గురుకృపులును దివ్యబాణకోటు లొసఁగుటన్

1 పేర్వేఱ. 2 బనిచె, కెలఁగియున్న; బనుచు, కెలఁగి యచటి. 3 దటఁ; దటు.

నిపుణశక్తి కల్పతేజ, స్సుఘోరణము నాడ్పంగఁ జాలెఁ జూవె నృపాలా. 37

వ. అనిన విని శోకవ్యాకులుండై యన్నరపతి గన్నీ రొలుక నిట్టూర్పు నిగిడించి సంతప్తమానసంబున నున్న కుంతి గనుంగొని యడలుడుపుటకై యతనితో ని ట్లనియె. 38

చ. జననివు [1]దెప్పఁ డేఁ బిలువ సత్యము సుమ్ము కుంతిభాషణం
బని తనుజత్వజాతకృప నంబుజమిత్రుఁడు పల్క నేమిటన్
గొనకొన నేఁడు దయ్యె నినుఁ గూడ సుయోధనుఁ బట్టి యట్టక
ష్టనకయు నీవు నేఁడిట మనోవ్యథఁ బొందఁగ నిట్లు పుత్రకా. 39

వ. అనుటయు నవ్వచనంబులు దనకు ననహ్యంబులైనం గటకటంబడి యద్దేవి నాలోకించి భవదీయమంత్రకార్యగోపనంబునం గాదె యింత పుట్టె నని పలికి యంత నిలువక. 40

ధర్మరాజు స్త్రీలకు రహస్యరక్షణంబు లేకుండ శపియించుట.

తే. అంగనాజనమ్ములకు రహస్యరక్షణంబునందలిశక్తి మనంబులందుఁ
గలుగ కుండెడు మెల్లలోకముల నని శపించె నాధర్మదేవతాప్రియసుతుండు.

వ. ఇట్లు మహాతేజోధనుం డగునజ్జననాథుం డట్లు శపియించి కుంతి చేసినకర్ణగోపనంబు ప్రసంగంబుగా నంతపంబు గృతపడిన గాపట్యంబులదెస నిగుడం దన కతంబున మృతిఁ బొందిన యుభయపక్షబంధుమిత్రకోటులం దలంచి యుమ్మలించి విశేషించి కర్ణుచావునకుఁ దూర వగచి విహ్వలించి విప్వచ్ఛునాననం బాలోకించి యి ట్లనియె. 42

క. మన కేటిరాజ్య మొండొక, జనపదమున కేఁగి భైక్షచర్యావిధి జీ
వనము నడపికొని యుండుద, మనఘా యట్లయిన సుఖుల మగుదుము సుమ్మీ.

వ. అని వెండియు. 44

సీ. జ్ఞాతుల నందఱఁ జంపితి మది యాత్మవధము కాదే రాజవర్తనంబుఁ
గాల్ప మహింస నిక్కము దాల్మి మత్సరవర్జన మిది వనవాసజనుల
కాగమవిహితంబు లట యింత యొప్పునే వనమున వసియింప వలయు వింటె
యసుఖదం బైనరాజ్యామిషంబునకుఁ గుక్కలభంగిఁ దమలోనఁ గాటులాడి
తే. కులము నెల్లను బొలియింపఁ గుత్సితంపు, బ్రదుకు వచ్చెనె యనువగపాలువడఁగఁ
బ్రమద మొసఁగదు త్రైలోక్యరాజ్య మైనఁ, గాన యేనొల్ల మహి మీర కైకొనుండు.

మ. ధృతరాష్ట్రుండు దనూజుకీడు సమబుద్ధిం జూడ కన్నించుఁడే
గతిఁ జన్నం జన నిచ్చెఁ గాని మగుడంగా దిద్దఁ డయ్యెన్ [2]నిరా
కృతశీలుం డగునాసుయోధనుఁడు సంక్షీణంబు నేసెం గులం
బతనిం జంపఁగఁ గోప మాఱె మది శోకాక్రాంత మయ్యెం దుదిన్. 46

1 చెప్ప డేఁ బిలువ. 2 నిరాకృతిశీలుం.

వ. ఆదుర్జనుండు గర్జం బెఱుంగక దుర్మానంబు వాటించిన సైరించి తొలంగనైతి రాజ్యపరిగ్రహపరత్వంబు మచ్చిత్తంబునం గలిమిం జేసి కిల్బిషం బత్యంతంబు నాచరింపవలసెఁ బరిగ్రహదోషంబు పరిగ్రహత్యాగంబునం గాని పోదు పరిగ్రహత్యాగశీలుండు జన్మమరణదుఃఖంబులం బొరయం డని శ్రుతులు సెప్పెదు నొకనికి సకలధర్మంబులు ననుష్ఠింప శక్యం బగునే యపరిగ్రహం బొక్కటన శుద్ధుండ నయ్యెద మీరు భూమిపాలనపరిగ్రహతత్పరత్వంబున వర్ణాశ్రమరక్షణంబు సేయుం డేను గాననంబునకుం జని మునిజనసంకాశంబున సుఖినై యుండెద ననిన విని యింద్రాంశసంజనితత్వకలితతేజోధనుం డగునద్ధనంజయుండు దన యూష్మలత్వంబున నవ్వాక్యంబులు దుస్సహంబు లైనం బదరి దరస్మితంబునం దవ్వికారంబుఁ గప్పి యప్పుడమిఱేని కి ట్లనియె. 47

అర్జునుఁడు ధర్మజున కుచితవచనంబుల మనస్తాపోపశమంబు సేయుట.

క. ఓహో యిట్టివి గలవే, బాహాదర్పమునఁ బరులఁ బరిమార్చి తుదిన్
మాహాత్మ్యం బెడలఁగ భిక్షాహారత నొందఁ దలఁప నగునె నరేంద్రా. 48

సీ. ధర్మపథంబున ధరణి సేకుఱినఁ బాలింపక సత్త్వంబు పెంపు మాలి
విడుచుట యొప్పునే విను మిట్టు లైనము న్నేల భూపాలుర నెల్లఁ జంపి
తడలిరాజ్యము దక్కి యడవికిఁ జనిన [1]బే లందురు గాక మే లండ్రె జనులు
కిల్బిషశంక గల్గిన నశ్వమేధాదిపుణ్యకర్మంబులఁ బోదె వంశ
ఆ. ధర్మ మెడలఁ గృపణకర్మంబుఁ గోరి తర్థంబు సువ్వె సకలధర్మకారి
యొడమి లేనివాఁడ నడపీనుఁ గనునహుషోక్తి వినమె దాని నూఁదవలదె. 49

క. సరిగా నెన్నుదు రార్యులు, దరిద్రునిం బతితునిం [2]గృతఘ్నుని జడునిన్
దొరకొను ధర్మముఁ గామముఁ, బరమగతియు నర్థమునన పౌరవముఖ్యా. 50
క. కలిమియ చుట్టలఁ జేర్చుం, గలిమియ చెలులను ఘటించుఁ గలిమియ శౌర్యో
జ్జ్వలుఁ డనిపించుం గలిమియ, పలువురు సద్బుద్ధి యనఁగఁ బరఁగం జేయున్.
క. ఏవానిబంధుమిత్త్రులు, జీవధనంబులును దప్పిఁ జెందును గృశునిం
గా వాని నెన్నఁగాఁ దగుఁ, గేవలతనుకార్శ్యయుతుఁడు గృశుఁడె నరేంద్రా.
వ. కావున నర్థోపార్జనంబును బంధుమిత్త్ర పరితోషణంబును భూపతులకుం బరమ పురుషార్థం బదియునుం గాక. ✓ 53
తే. జ్ఞాతినాశనమునఁ గాదె సకలదేవతలు ప్రవర్ధన మొందుట ధనము లడిచి
పొడిచియొప్పనివారి చేఁబుచ్చికొనక, యడఁగియుండంగ జేరు నేయండ్రు బుధులు.

వ. వేదంబులు నిట్లు సెప్పఁ బృథివి బలువునం గైకొని పార్థివు లర్థంబు లుపార్జించి పర్జన్యాదు లగునాదిత్యుల నధ్వరక్రియాజాతంబునం బ్రీతులం జేసి యుత్తమ లోకంబులు వడయుదు రిత్తెఱువు పట్టి దిలీప నృగ నహుషాంబరీషమాంధాతలు

1 బే లండ్రుగాకేల మే లండ్రు. 2 కృతప్రజ్ఞులకున్.

నడచుట వినమె తత్పదవి నీ కొదవి యున్న యది తదీయప్రకారంబున బహుళ
దక్షిణావిధానంబుగాఁ బ్రభూతంబైన యజ్ఞంబు సేయవైతేనిఁ జూపె సకిల్బి
షుండ వగుట యశ్వమేధంబు సేసినరాజు లెల్ల నవభృథంబునం బరిపూతాత్ము
లగుదు రని పలికిన నయ్యజాతశత్రుండు. 55

క. పెడపెడ యప్పలుకులు చెవి, నిడి కొండొకసేపు చింత దొసకంబున పా
ల్పడి యూరకుండి చిత్తం, [1]బడలునఁ జిక్కువడ నిట్టు లను నర్జునుతోన్. 56

క. సేమపుఁదెరువొకట్టి గల, దే మెచ్చితి దాని నడుగు మెయ్యది యని సు
త్రామసుత యడుగ నున్నను, నేమి వినుము చెప్పెదను మునీంద్రుల కెక్కన్.

సీ. సారహీనము లగుసంసారసుఖములు విడిచి యేకాకినై యడవి కేఁగి
తాపసవాక్యామృతములు వీనులఁ గ్రోలి చెలిమి వేర్పాటను చిరమనలకుఁ
జొరకనిందాస్తుతుల్ సరిగాఁ గొనుచుఁ గత్తినొకపుప్రేసినను వేఱొక్కరుండు
చందనం బలఁగిన డెంద మయ్యిరువురయెడ సమంబుగ మూఁగ జడుఁడనంగ

తే. మెలఁగి తగువేళఁ బర్ణశాలలను నరిగి, యొత్తగా భిక్ష యెవ్వార్ పెట్టు లేమి
యిడినఁ గైకొని నాలుగే నెడలమాత్రఁ,గన్న దానఁదృప్తుండనై యున్న మేలు.

క. లటు గాక కర్మగతులం,పటుఁడ నగుదు నేని నల్పఫలభాగిత్వమై
నట యిట తిరుగుచు మోక్షని,కటప్రవృత్తికి బాహిరుండఁ గాన కుమారా. 59

వ. కావున నాకు దొరకొన్న విమల [2]ప్రజ్ఞామృతం బనుభవింపక తక్కుదు నే యిది
శాశ్వతపదప్రదం బనిన విని యనిలతనయుం డతని కిట్లనియె. 60

క. శ్రుతివిహితకర్మజాత, స్థితియోగ్యుండవైన నీకుఁ జేయఁగ నశమే
యతిలోకజ్ఞానసమ,న్వితయతిజనకృత్య మటు వివేకంపు మెదన్. 61

చ. అడలున రాజధర్మములయందు జనించె నసూయ నీకు ని
ప్పుడు మును నిస్పృహుండ వయి పోవఁగఁ గన్నఁ గులంబువారు ని
ప్పుడమి నృపాలురన్ బ్రతికి పోదురు నెమ్మది నట్లు లైన నే
ముడుగుదు మస్త్రజీవనసముస్థితిఁ జొత్తుము భైక్షవృత్తికిన్. 62

క. వాఁడి యగునలుక లోకము, పోడిమి సెడఁ గయ్యమట్లు పొడిచి వనటమై
నేఁడింక నడవికిం జను, వాఁడం గా కనినఁ బుడమివారలు నగరే. 63

సీ. పనివడి త్రవ్వి కూపమునందు నుదకంబు పానంబు సేయనివానిభంగి
యున్నతతరు వెక్కి జున్ను సేకుఱఁ గొని తేనియ యానని వానిభంగి
యాఁకొని యొడఁగూర్చి యన్నంబు తెలియక వచ్చినఁ గుడువనివానిభంగి
తమకించి యొకభంగిఁ దనవశంబుగఁ జేసి మానినిఁ గవయనివానిభంగి

ఆ. గాదె పుష్పరేణ్య ఘనశక్తిశౌర్యసం,పన్నులైన పగఱ భండనమున
నోర్చి పూజ్యరాజ్య మొల్లక యడవికి, నేఁగు టీవయొఱుఁగు దిత్తెఱంగు. 64

1 బడలడి, బడవడి. 2 జ్ఞానామృతం.

క. నీ పడవి కరుగ నోడఁబడి, నీవెనుకన వచ్చునపుడు నిందింతురు మ
మ్మీవెఱ్ఱు లితని మాన్పం, గా వలఁతులు గార యని జగజ్జను లధిపా. 65

క. భోగములఁ బాపి నిందా, భాగులఁగాఁ జేసి యడవిపా ల్పఱిచెదవే
నీగారవంపుఁదమ్ముల, సాగరవృతధరణిఁ గలుగు జనములు వగవన్. 66

వ. అని వెండియు. 67

క. కేవలనిష్కర్మత మో,క్షావహ మగు నేని గిరులు నవనీజములున్
భూవర ముక్తిం బడయం, గా వలవదె యడవి నునికి కైవల్యదమే. 68

క. ఫలములయెడ బ్రహ్మార్పణ, కలనపరుం డగుచుఁ గార్యకర్మము నడపన్
వలయుం [1]దత్త్వజ్ఞానము, దలకొనినం గర్మశమము దానై కలుగున్. 69

వ. కావునం గర్మహీనత్వం బపవర్గకరంబు గా దనవుడు నర్జునుండు ధర్మనందను
నుద్దేశించి దేవా యొక్కయితిహాసంబు గల దవధరింపు మని యి ట్లనియె. 70

సీ. కొందఱు బ్రాహ్మణుల్ గొండుక లాత్మకులోచితాచారంబు లుడిగి కాన
లకుఁ జన్న వజ్రి వారికిఁ గృప చేసి పతత్త్రిరూపమునఁ దత్పార్శ్వమునకు
నరిగి మీ కైకొన్న తెరు వొప్ప దనవుడు విని వా రఖలమార్గవేది యద్భు
తాస్పద మీపక్షి యని దాని కభిముఖు లై సత్పథం బెద్ది యనఘ చెపుమ

తే. యనిన[2]నలుగాలివానగోవును నశేష,శబ్దములమంత్రమునులోహజాతిఁగాంచ
నమును [3]మనుజుల విప్రుండు సమధికత్వ,భాజనములం డ్రు వేదప్రపంచవిదులు. 71

వ ఇట్లుత్తముం డైనవిప్రుం డుత్తమమంత్రోపాత్తితంబు లగు విహితకర్మంబులు
నడపుట రత్నకాంచనసాంగత్యంబునుంబోలె సంస్తుత్యం బై యుండు నాలస్యం
బునఁ గ్రోధంబున శోకంబునఁ దదనుష్ఠానంబు విడుచుట పాతకం బజ్ఞాను లగు
నర్థహీనులు నన్యాసకాలవివేకంబు లేక వేగిరపడి యుభయభ్రష్టు లగుదురు
గృహస్థధర్మంబున వర్తించి యతిథి దేవ పితృసంతృప్తిసేయుచు శిష్టాన్నభోజన
పరులగు పుణ్యులకుం బుణ్యలోకంబు లఱచేతిలోనివి గావె బ్రహ్మార్పితం
బయినసత్కర్మకలాపంబు మహానందంబుఁ జేయు ననుటయు. 72

క. విని వారు దెలిసి మరలం, జనిరి గృహస్థత్వధర్మసదనుష్ఠానం
బునకు నటు లగుట నేలుము, జనవల్లభ పుడమి నడపుజన్నము లెలమిన్. 73

వ. అని చెప్పి నప్పుడు నకులుం డన్నరనాథున కి ట్లనియె. 74

నకులుఁడు ధర్మజునకు మనస్తాపోపశమంబు సేయుట.

సీ. దేవతల్ వేదవిధిప్రవర్తకులు బ్రాహ్మణులును వారలయట్ల శ్రుతుల
కింకరు లై కాదె కిల్బిషంబులఁ బాసి వారిచందమున శాశ్వతవిభూతి
నొందుట యజ్ఞాదు లుడుగుట సంపరిత్యాగమే పాడిమై నర్థముల ను
పార్జించి దేవతాబ్రాహ్మణపూజగా నిడుచుఁ దత్ఫలకోటి విడుపు గాక

1 దత్త్వమ్మానము. 2 నలుకాలిలోన. 3 జనులందు.

ఆ. క్రోధశోకహర్షకోటుల గృహముతో, విడిచి యోగ [1]మూఁది వృక్షమూల
వాసనిరతి నుండు [2]వాఁడొకసంపరి, త్యాగినృపుల కది సమర్థమగునె 75

క. తక్కినయూఁ డాశ్రమములు, నొక్కెడ గృహస్థధర్మ మొకదెసఁ దులయం
దెక్కింప వానితో న, య్యొక్కటి సరిదూఁగ నందు రుర్వీశ బుధుల్. 76

వ. కావున గృహస్థధర్మంబ యాచరణీయం బట్లు గాక. 77

క. జతనంబున నర్థము సం,చితముగఁ గావించి క్రతువిశేషంబుల దే
వతలం దృప్తులఁ జేయుమి, యతికిల్బిషకారి యుండు రాగమవేదుల్. 78

చ. వినుము తమోమయం బయినవిశ్వముఁ దా వెలిఁగించు నీశ్వరుం
డన నొకరుండు వర్ణతతి నాశ్రమకోటిని వాఁడు గాదె చే
సె నిఖిలకర్మయోగసవిశేషత గల్గుటయుం దదీయక
ల్పనమ తదాజ్ఞ నుం దొలఁగఁ బాడియె శోకము గారణంబుగన్. 79

వ. హింస దోషంబు గలుగు ననుశంకయుం బని లే దవధరింపుము. 80

క. పసుల వధింపక యెవ్వఁడు, ధర నేలెం జెపుమ పూర్వధరణీశులలోఁ
బొరయదు పాపము సుగతిక, యరిగిరి వా రీవు నట్ల యగు టొప్పు నృపా. 81

క. రక్ష ప్రజ గోరు నిజయో,గక్షేమార్థముగ జనసుఖస్థితి నడపం
దక్షుఁ డగు రాజు సడప ను,పేక్షించినఁ బాప మొందదే కురుముఖ్యా. 82

తే. గోవులను ఘోటకంబులఁ గుంజరముల
దాసులను బ్రీతి నిమ్మెల్లధాన్యములను
గ్రామముల మందిరముల నిష్కముల వేడ్క
నొసఁగు తత్తత్సుపాత్రత్వయుక్తవిధుల. 83

వ. వీని నన్నింటి రిత్త వో విడిచి పోయెద ననుట నీయట్టిమహానుభావునకుం
దగునే యని పలికినం దదనంతరంబ సహదేవుం డమ్మహీపతి కి ట్లనియె. 84

సీ. [3]వెలిపెలి వస్తువుల్ విడిచెఁ బో నఁడు గర్తృత్వం గాదె శరీరయాత్ర
నడపువాఁ డది మోక్షణంబు గా నేరదు శారీరసౌఖ్యసంసక్తి వదలి
బాహ్యపదార్థముల్ పాటించి నిజవంశధర్మముల్ వదలక తగఁ జరింపు
మమత బంధంబు నిర్మమత మోక్షంబును జేయు నింతయొఱింగి చేసి రధిప
తే. రాజ్య మెలమి మన్వాదులరణ్యమునకు,నరిగినీవందువలయుద్రవ్యములమీఁదఁ
జేయవలదె మమత్వంబు వేయు నేల, యదియు సంసారచక్రవాహకముగాదె.

తే. నీవ చుట్టంబుఁ బక్కంబు నీవ చెలియు, నీవ తల్లియుఁ దండ్రియు నీవ గురువు
నీవ దైవంబుఁ గావున నావిషాద,భాషణంబులు సైరింపు భరతముఖ్య. 86

క తథ్యము లైనను దలఁప న,తథ్యము లైనను సభక్తితాత్పర్యము లై
తథ్యంబుఁ బొరయకుండఁగఁ, బథ్యంబుగఁ గొనుము నాదుపలుకులు కరుణన్.

1 మొంది. 2 వాఁడొకో. 3 వెడవెడవస్తువుల్ వీటిఁబో...గాక శరీరయాత్ర.

వ. అనియె నిట్లు దమ్ము లందఱును బోధించుపలుకులు విని ధర్మనందనుం డూరక యుండె నతనియెడ సవిశేషబహుమానయు నతనిచేత సంతతోపలాలితయు ధర్మాధర్మనిదర్శనశీలయునగు పాంచాలి భద్రగజప్రతిమానులైన యప్పవమానతనయధనంజయనకులసహదేవుల మధ్యంబున యూథపతివోలె నున్న యన్నరేంద్రు నల్లన చేరి యేనును నాయెఱింగినంత సెప్పెద నని యనుజ్ఞఁగొని యవ్విభు వదనంబున నిజవిశాలలోచనరోచులు పొంగ వినయం బాననంబున నతిశయిల్ల.

ద్రౌపది ధర్మజునకు హితవచనంబుల మనస్తాపోపశమంబు సేయుట.

సీ. శోకాగ్ని దనికిన [1]సాగయునీతమ్ముల సుప్రసన్న వాక్యామృతోపయుక్తిఁ
దేప్పము గానలం ద్రిమ్మనునాఁడు పిండయాసములఁ బడు టవధరించి
సమయకాలము సన్నఁజనిసుయోధనుఁజంపి భోగంబులను బహుత్యాగములను
యాగంబులను సద్వ్యాహారముల సలుపుద మని యాడెడింపవె యరిగణంబుఁ
తే. ప్రంచిరాజ్యంబు[2]సేకొంటితోఁ దఱిగిపోదఁ, గాక యనియిప్పుడుడికింపఁ సీకుఁదగునె
ధర్మమును సత్యమును నుచితంబునిన్నుఁ, గడవనెఱిఁగెడు వారలుగలరెయధిప.
వ. అని ముట్ట నాడి మఱియును 90

క. పేదమన సగుట ధర్మువు, గాదు నరేంద్రునకు జగము గావం బ్రోవం
గాదె నృపు లోకపాలుం, శోధితుఁ గాఁ జేసెఁ బద్మయోని చతురతన్. 91
క. నరరూపంబునఁ [3]బరఁగెడు, పరదేవత గాక నృపుఁడు బాలుఁడయిన న
ప్పురుషు నెడ నేమి వా మ్మని, తిరిగినదుర్మతులఁ బొందదే కీ డధిపా. 92
ఉ. నేరక చేర నొక్కనిన సీఱుఁగఁ జేయఁ గృశానుఁ డిద్ధధా
త్రీరమణాగ్ని గాల్చు నతిత్రీవ్రత వంశము నెల్లనిట్లుగాఁ
గౌరవకోటి దర్పమునఁ గానక నిన్నుఁ బరాభవించి దు
ర్వారభవత్ప్రకోపశిఖిఁ గ్రాఁగె మదిన్ వగ పేల దీనికిన్. 93
సీ. నృపునందు విధి దండనీతి ప్రతిష్ఠించెఁ గావున నపరాధగతియెఱింగి
దండించునృపతికి రెండులోకంబులుఁ జేకుఱు దోషంబు సేయ నుదుట
నచ్చొత్తి వెడలంగ నడుచు విప్రుని నైన భూవరుం డిది మెచ్చు దేవకోటి
సభ కేకవస్త్ర నై రజస్వల యనక నన్ దల వట్టి యీడ్చినతప్పు దనదు
తే. తొడలు సూపినతప్పును దుష్టకష్ట, వచనములఁ బలికినతప్పు [4]ననుజు
నందు దుర్యోధనునియందు ననుఁగునందఁ, గాంచి దండించి తిట్టిరి కల్మషంబె.
క. గరదుని గృహదాహకు మంత్రోపహాస్యవిషేరి నధవిధాయిఁ బరసతీ
హారు బంధుఘాతిఁ బరధన, హారిణపరుని జంపి పుణ్యుఁ డగు నృపుఁ డనఘా.
క. దండార్హులైనవారల, దండింపక యున్నఁ జూడ్వ ధాత్రీవిభు నా
ఖండలసన్నిభునైనఁ బ్రచండపుఁగిల్బిషము వొందు జగతీనాథా. 96

1 సాగియు. 2 సేకొని. 3 దిరిగెడు. 4 గర్ణ...ననుజునందు.

క. పేదలకును సాధులకును, వేదములకుఁ దాపసులకు వే యేల సమ
స్తాదిత్యులకును దండము, కాదె బ్రదుకుఁ జేయు రాజు గావింపంగన్. 97

వ. కావున. 98

ఆ. ఉచితదండవృత్తి నుర్వీప్రజాభిరక్షణము నోపి చేత గాక రాజ
వంశజునకు ధర్మ వా భూసురార్థంబు, లైనశమదమాదు లాత్మ నిడుట. 99

వ. అని యంత నిలువక చనవు మెఱసి మేలంపుఁజందంబున. 100

ఉ. వైదికధర్మచారి జనవత్సల నీమదిఁ బట్టుకొన్నయు
న్మాదము హీనమానవుమనంబునఁ బుట్టినపెట్టివోలె న
స్వాదులఁ దీర్చు టొప్పదు నిజానుజవర్గముమీఁదఁ గల్గున
త్యాదరసాంద్రసారకరుణామృత మానఁగ నిమ్ము [1]నెమ్మదిన్. 101

వ. అని పలికి యిట్లనియె. 102

క. నాయట్లు వడినయంగన, లేయెడలం గలరె యిట్టియేసును ధర్మా
పాయము నీ కగు ననువెఱఁ, బాయనగృహధర్మ[2]వృత్తిఁ బౌరవముఖ్యా. 103

వ. అని వెండియు. 104

క. కౌరవులు దమదురితమునఁ, [3]దా రెరిసిరి కల్మషంబు దానఁ గలదె భూ
భారము వహింపు బహుయజ్ఞారంభణ మాచరింపు మఖిలహితముగన్. 105

క. సురగురుఁడును శుక్రుండును, బరిపాటిగ దండనీతిఁ బలికిరి దానం
బరిణతుఁడవు నీ వనుజులు, పరికరముగ నడపు ధర్మభాసుర దానిన్. 106

వ. అనినం బాంచాలితో మఱుమాట లాడక యున్నయన్నరేంద్రునకు నింద్రనం
దనుం డిట్లనియె. 107

సీ. దక్షుఁడై భూపతి దండనీతి నయింప కున్న సన్న్యాసులు నుత్పథప్ర
వర్తను లగుదురు వారిరి నన్యోన్య ధనధాన్యపశు భూమి దారహరణ
మాచరింతురు జను లప్పాప మవ్విభు నొందు దండము హింసయుఁగఁ దలంప
వలదు దుర్వృత్తుల వధియించురుద్రుని గోవిందు వాసవు గుహునిఁ జూడు
తే. మా మహాత్ములు దక్కు సన్మార్గచరుల, దండితులఁ జేత వినమె యధర్మమడఁగు
ధర్మ మెసఁగుదండమునన ర్థంబు గామ,మును నదూష్యంబులై సిద్ధిఁ బొందు నధిప.

వ. దండంబున సకలజనశ్రీరక్షణంబు సేయం బూనినభూనాథునకు యేల యోగ్య
హింసకుం దొలంగ నెట్టివారికి వశంబు గా దవధరింపుము. 109

ఉ. కాయలఁ బండ్ల నీళులను గల్గెడు సూక్ష్మపుజంతువుల్ మునుల్
సేయరె హింస [4]వాని సుఖజీవితఁ ద్రవ్వరె కందమూలముల్
నీయెడఁ జూడు ప్రాణములు నిల్వఁగ నేర వహింప నేరికిన్
వేయును నేల భక్ష్యముగ వేధ విధింపఁడె ప్రాణిఁ బ్రాణికిన్. 110

---

1 బుద్ధికిన్. 2 యుక్తిఁ. 3 దార చెడిరి. 4 వాని కుబజీవితఁ; వారు సుబజీవిగ.

క. విను పశుహింసాకృతయాగ, మనిరాఘుని ధర్మపరుని గా వేదంబుల్
గొనియాడెడు సముచితహింస, పన మరయ సహింప గాన జగతీనాథా. 111

క. అరివీరుల ఘోరం బగు, దురమున వధియించు టేల దోసం బయ్యెన్
ధరణీశ పాండుపాలిత, ధరావలయ మూసపడుట దగదే నీకున్. 112

క. ఇల నీకై కొన్న తెఱఁగు, దలఁపఁగ ధర్మంబొ కాదొ దైవం బెఱుఁగున్
వలవనిచింత యుడిగి ధృతి, దలకొని పాలింపు యజ్ఞదక్షుఁడ వగుచున్. 113

క. అని పలుకుపార్థుపలుకులు, విని పలుకక యున్న మనుజవిభుదెసఁ గోపిం
చినతనమది వెడఁ గుడుపుచు, ననిలసుతుం డిట్టు లనియె నాతనితోడన్. 114

ఉ. నీవు సమస్తధర్మపరినిశ్చయవేదివి నీచరిత్రమే
మే వశుధేశ వంక యని మెచ్చక చక్కఁగఁ జేయువార మే
[1]నీవచనప్రపంచముల కింకఁ జొరం జొర నంచు నుండియున్
వావిరిఁ జెప్పఁగా వలసె వాలినదుఃఖము దాల్చిఁ గ్రాఁచినన్. 115

వ. అవధరింపుము. 116

క. ఒడఁగూడినసామ్రాజ్యము, నడలున దిగఁద్రోవి చనిన నఖిలజనులు నిన్
గడుఁ బేదమనసువాఁ డని, చెడ నాడుదు రనిన మము నిసీ యను టరుదే. 117

మ. కపటద్యూతమునం బరాభవము రాఁగా సూనృతం బూఁది భూ
మిప మమ్ముం జులుకంగఁ జేసి నినుఁ బేర్మిం బాపికొంచున్ దురం
తపుదుఃఖంబుల కోర్చి పోయి తగ యుద్ధక్రీడ నప్పాపక
ర్మపుజాతిం దెగటార్పఁ జేయఁగఁ బ్రకీర్త్యం బయ్యె లోకంబులన్. 118

వ. దుర్జయు లగువిరోధుల నిర్జించి యుపార్జించినపృథివీప్రముఖపదార్థంబులు నిర
ర్థకంబులు సేసి వనంబునకుం జనుచులుకఁదనం బేమిటం బాపికొనువాఁడ
వట్లుం గాక. 119

సీ. ఆసభలోఁ బడి నట్టిబన్నంబును నడవులఁ దిరిగెడునపుడు దుష్ట
దైత్యులచేత సైంధవునిచే [2]నొఱులఁ బడ్డవిషాదంబుఁ బరమదైన్య
మునకోర్చి కొలిచి మాత్స్యునిపాల నున్నదుఃఖంబును ద్రోహులఁగనుపుగొట్టి
వెలుపరించెద నని తలఁచి కృష్ణునినిశ్చయం బూఁది ధర్మంబ యగుటఁ దెలిసి
తే. రణ మొనర్చితి నిను ధార్తరాష్ట్రులొండె, నీవు వారల నొండెను జావఁజూడ
వలయు టప్పు డెఱుంగవే వసుమతీశ, యిప్పుడడలుట నింద్యంబయింతనిజము.

క. పను లేము సేయఁగా దుర్జనులం జెఱుచుచును సాధుజనుల మనుచుచున్
జననాథ మహాయజ్ఞము, లొనర్చుచును వెలయు కురుకులోత్తంసమ వై. 121

వ. అనిన విని ధర్మతనయుం డిట్లనియె. 122

చ. మదమును రాగమున్ భయము మానము లోనగుకిల్బిషంబులన్

1 యావచనప్రపంచమున కింకఁ. 2 నొరువులఁ.

హృదయముఁ జొన్ప భూజనుల నేలుట మేలని పల్కె దార్తి కా
స్పద మని యార్య యామిషము పతగు లిమ్మహి యెల్ల నేలసం
దగి నరకం బొకండ నృపతుల్ సుఖులే యుపశాంతి యొప్పదే. 123
తే. కామభోగముల్ మేలనఁ గాదు వాని,విడిచిచూడుము పొందెడువిపులసుఖము
కాయ లాకులు నీళ్లును గాలి యనుభ,వించి యున్న మునీంద్రులు పెట్టివారె.
క. దుష్కృతు లామిషగత మగు, కర్మము వాటించి బంధకలితు లగుదు రం
యుత్కర్మ గడచి సువిచారులు, నిష్కర్మతను ముక్తినడయ నేర్తురు వత్సా. 125
వ. జనకునివచనంబులు వినమే వాని నేనుం జెప్పెద నాకర్ణింపుము. 126
ఆ. ఒకటిదెసను దృష్ట యొలయదు గావున, నేమియర్థములను లేమి లేదు
కాలఁ జొచ్చు మిథిల గాలదు నాకు నం, దొక్కఁడైన నంత నిక్కువంబు. 127
క. అని పలుకుజనకుఁ దెగడిరె, జను లుల్లము శాంతిఁ బొందు సంసారం బొ
ల్లనివాఁడు నింద కర్హుం, డని పలుకుట నీక యొప్పు నధికవిచారా. 128
తే. వినుము ప్రజ్ఞాధిరూఢుఁ డైవనట దక్కి, సంస్కృతక్లేశపరుల భూస్థలిఁ జరించు
వారినచలంబుపైనున్న వాఁడు చూచు,నట్లుచూచుట సూపె నేర్పమలహృదయ.

జనకున కతనిసతితో నైనసంవాదం బర్జునుఁడు ధర్మజునికిఁ జెప్పుట.

వ. అని పలికి మఱి పలుక కున్న యప్పుడమిఱేనికిం గవ్వడి యిట్లనియె. 130
క. జననాథ నీవు సెప్పిన, జనకనృపాలునకు నతివిశదమానస యా
తనిభార్యకు నీక్రియ న,య్యెను సంవాదంబు దాని నేర్పడ వినుమా. 131
వ. ఆమ్మహీపతి పూజ్యరాజ్యంబు [1]విడిచి భిక్షావృత్తికి వెడలఁ జూచినం దదీయ
భార్య యతని కి ట్లనియె. 132
సీ. పుడమి యేలుట డిగ్గవిడిచి భిక్షార్థి వై పోయిన నతిథిసంపూజనంబు
దేవతర్పణపితృదేవతర్పణములుఁ గలుగునే కాషాయములు ధరించి
ముండుఁడై నతఁ డన్నమునకు గృహంబుల కరుగక యున్నె గృహస్థుఁ డెల్ల
వారికి నన్నంబు గారుణ్యమునఁ బెట్టు నన్నదానము సేత యధికధర్మ
ఆ. మనుట వినమె పెట్టు నతనిఁ జేయుఁ దొడ్డడు,వానిఁ దలఁప నంద వరుఁడు పెట్టు
వాఁడ యగుట నిక్కువం బింత సూడక, యిట్లు దీనవృత్తి [2]కేఁగఁ దలఁతె.
క. త్రైవిద్యు లగుమహాత్ములు, నీవలనన బ్రదుకఁ దలఁప నిష్క్రియత మెయిన్
నీ విందఱఁ జెఱిచెద విది, దేహా ధర్మంబు గాదు దీని నడుగవె. 134
తే. అధిప మా[3]తల్లిగుర్వుల్లంబు నడలఁ బెట్టి, ముంచి సతి నేకసంతాప మూర్తిఁ జేసి
నంతవిహితధర్మంబుల వదలి వెడలి, పోయి యేగతి బొందెదవో యెఱుంగ.
క. చలిపందిరిచందంబున, ఘనభరితం బైనతమ్ముఁబుభంగిఁ ప్రజల డ
ప్పులు దీర్ప నమరి యుండెదు, రఘుచరిత్రునకు లఘుత యగునే కోరన్.

---

1 నొల్లక భిక్షావృత్తి వెడలం. 2 నేఁగఁ దలఁతె. 3 తల్లిదండ్రుల.

వ. ఇది ధర్మవిరోధంబు దీన మోక్షంబు గలుగు ననుట నాకుం జూడ సంశయం
బని చెప్పె ననవుడు నయ్యజాతశత్రుండు పురుహూతపుత్రున కిట్లనియె. 137

మ. శ్రుతివాక్యంబులు కర్మనిష్ఠ [1]వినుతించున్ నిష్క్రియత్వంబు స
ద్గతిం గావించుట యొండె చెప్పు నిటు చిత్తప్రక్రియన్ రెండుఁ [2]జో
దితముల్ వానిని వింటి [3]మన్నకలుచన్ దీపించు నేతత్త్వసం
గతబోధంబు సుకర్మతం గలుగు నాకం బార్థవీరవ్రతా. 138

తే. తత్త్వబోధంబు గలుగునతండు నన్నుఁ, దెగడ నేరఁడు నీవు భ్రాతృత్వసౌహృ
దమునఁగర్మంబువిడుచుటధర్మ మనిన,పలుకు ప్రియము[4]జగన్మాన్యయశఃప్రథముగనుట.

సీ. పడముడియును నీవు వాయువాసవులశక్తులు ధరియించిన దుర్జయులును
హరికరుణాతిశయమునఁ దత్తేజంబు మీయందుఁ దగ సంక్రమించి యుండు
మీరు సంగరశాస్త్రపారగులరు గాక తత్త్వజ్ఞానఘనమతులరె
యనఁటికంబమునట్ల యనిరి నిస్సారత సంసార మనఁగ నిస్పృహప్రబుద్ధు
తే. లది ప్రసిద్ధము విను తృష్ణ యడఁచి కర్మ,వృత్తి విడిచి నిరాలంబచిత్తుఁ డైన
యాతఁడో సుఖి దోషదుఃఖాకరంబు, లగుధనంబులు గోరెడునతఁడొ చెపుమ.

ఉ. ఆదటఁ బూర్వశాస్త్రములయర్థము లారఁగఁ గ్రోలి తత్త్వసం
వేదసుధారసంబునఁ బవిం జిరసౌఖ్యముఁ బొంద నేరకి
ష్మేదిని నెందునుం దిరిగి మే లని కర్మము చెల్లఁ జెప్పుచుం
గా దని శాంతి యొప్పనిదిగాఁ జెడ నాడుదు రల్పబోధనుల్. 141

క. విమలజ్ఞానులు శమమును, దమమును ద్యాగంబు శాశ్వతప్రచురానం
దమునకు మూలము లంద్రు ని,జముగాఁ గైకొందు రవి ప్రసన్నవివేకుల్. 142

వ. అనిన విని దేవస్థానుం డమ్మానవపతి కి ట్లనియె. 143

దేవస్థానుం డనుముని ధర్మజునకు హితోపదేశంబు సేయుట.

సీ. ధనము లుత్కృష్టంబు లనుధనంజయుమాట పాటిగాఁ గొనుము సోపానభంగి
నున్నది మార్గంబు యోగసమారోహణమునకు దానిని నడచి కాక
వడి సుర్కి పడ నీకు నచ్చునే ధనసంగ్రహంబు భోగార్థకృతంబు దుష్ట
మగుటయుఁ గలదు యజ్ఞార్థకృతం బైన నదియు నిచ్చిన బ్రహ్మపదము నొంద
తే. యజ్ఞపరిశిష్టధనభోగ మాత్మ కలఁక, యుడుపు నమ్మెయి శమదమయుక్తి గలుగు
శమము దమమును దత్త్వవిజ్ఞానదములు, గాన దక్షిణాధికయజ్ఞకర్తవగుము.

చ. హరుఁడును సర్వమేధ మనుయాగమునం బ్రచురప్రకాశతం
బొరయఁగ వేడ్కఁ జేసె విధిపూర్వకగీశముఖామరుల్ మహా
ధ్వరములఁ గాదె పేర్కొనుట ధాత్రి సధర్మత నేలి యజ్ఞత
త్పరత వెలుంగరే నృపులు పార్థివముఖ్య మరుత్తముఖ్యులున్. 145

---

1 వినిపించున్. 2 బోధితముల్. 3 మన్నఁ గలఁచున్. 4 జగన్మాన్యపదము నగుట.

వ. వినుము దివస్పతి యడుగ బృహస్పతి సన్మార్గనిర్దేశకుండై చెప్పినమార్గంబు. 146

ఉ. కామముఁ గ్రోధముఁ మనసుఁ గాడఁగఁ బాఱుట మాన్చి యింద్రియ
స్తోమవిమార్గవర్తనము ద్రుంచుచు నెవ్వగ లేక రక్షణం
బేమఱ కెవ్వరిం జెనకి యించుక నొంపక లోక మేలఁగా
నామహితాత్మ సర్వమహిమాతిశయంబును జెందు వాసవా. 147

వ. అనియె మఱియు నాకర్ణింపుము. 148

ఉ. కర్మము మేలు [1]నావిగతకర్మము మేలన రెండు నొప్పునే
కర్మఫలంబు నర్పితముఁ గాఁ దగ నీశ్వరునందుఁ జేత స
ద్ధర్మము గా కనంగ వివిధం బగుధర్మపథంబులోన మేల్
ధార్మికవర్య యేర్పఱుపఁ దా వశమే వగ బుద్ధి గుందఁగన్. 149

ఉ. కావున సిద్ధ్యసిద్ధుల వికారముఁ బొందక ద్రోహ మెయ్యెడ
న్నావిరిఁ జేయ కేలు భువనంబు భవత్కులధర్మ [2]రక్షివై
భూవరు లిట్లు సేసి తుదిఁ బుత్రుల గద్దియలందు నిల్పి కా
దే వనవాసులైరి దృఢదీప్తనిరంజనబోధసంపదన్. 150

వ. అనిన విని నిర్విణ్ణమానసుం డై యున్న యన్నకు నర్జునుం డి ట్లనియె. 151

సీ. క్షత్త్రియధర్మనిష్ఠాపరత్వంబున సమరంబు సేసితి శస్త్రనిహతిఁ
బూతాత్ములై రిపుల్ పోయిరి సద్గతి కమ్మెయి రాచకర్మ మ్మొనర్చు
విప్రునకైనను సుప్రశస్తం బది రౌద్రం బగుట బాలురకును దెల్ల
మైనను నిట్లుండు నార్యోక్తి నృపనీతి దారితంబు సేయునే యొరుఁడు వెట్టఁ
ఆ. గుడువ నృపతిమాత్రకునకును గా దన్నఁ, గౌరవాన్వయాగ్రగణ్యుఁ డైన
నీకుఁ దగునె విడువు శోకంబు వజ్రసన్నిభము గాదె నృపుల నెమ్మనంబు. 152

వ. అట్లుం గాక. 153

ఉ. వైరివధంబు నీకును నవశ్యముఁ జేయక పోవరాని దై
వైరులసుక్ క్షత్త్రసమరవాంఛన సద్గతి కేఁగఁ బ్రాలి దై
చేరె విధాతృసంఘటనఁ జింతకుఁ గారణ మేమి ధర్మవి
స్తారవిదుండ వీ వకట ధైర్యసమగ్రుఁడ వై వెలుంగవే. 154

వ. రాజధర్మోపాత్తం బై భవదాయత్తం బైనపూజ్యసామ్రాజ్యంబుఁ బరిపాలించుచుఁ బుణ్యక్రియానుష్ఠానపరుండ వగు మని పలికిన మఱుమాట వలుక కున్న యన్నరేంద్రునకు మునీంద్రవర్యుండగు పారాశర్యుం డి ట్లనియె. 155

సీ. అర్జునుపలుకు సత్యంబు సమీచీన మార్యజనంబు గృహస్థధర్మ
ముత్తమం బని చెప్పు నుర్వీశ పశుపక్షు లాదిగా జీవుల కాశ్రయంబు
నృపులకు నది దక్కఁ దపమును దమమును బ్రహ్మచర్యమును ధర్మములు గావు.

---

1 నాగను నకర్మము. అ. ప్ర. 2 రక్షకై.

ధనములఁ దనియుట యని కోహటించుట ప్రజల రక్షింపమి రాజకోటి
ఆ. కరయఁ బాతకంబు లండ్రు నీ వక్కట, వేదచోదనాప్రవీణ మయిన
మనసు నేల యి ట్లమార్గవృత్తికిఁ జొర, నిచ్చ దోఁపి ధరణి యేలు మనఘ.
క. నీ వార్యబోధితుండవు, గావే వర్ణాశ్రమప్రకారములు వినం
గా వలయునె ధర్మంబులు, భూవరునకు దండనీతిఁ బోలం గలవే 157
వ. సుద్యుమ్నుం డనుధరణీశుండు దండనీతిన కాదె యపవర్గంబు వడసె ననుటయు
నజాతశత్రుం డాసుద్యుమ్ను వృత్తాంతంబు విన వలతు నాన తిమ్మనిన నమ్మహీ
పతి కమ్మునిపతి యి ట్లనియె. 158

పారాశర్యుండు సుద్యుమ్నచరితంబు ధర్మజునకుఁ జెప్పుట.

క. విను శంఖుండును లిఖితుం, డన నిరువురు విప్రవర్యు లన్నయుఁ దమ్ముం
డును గలరు బాహుదాతీ, రనివాసులు ధర్మతత్పరమనోవృత్తుల్. 159
సీ. వారియాశ్రమముల భూరిపుష్పఫలాభివృద్ధి నొప్పారెడివివిధభూరు
హంబులు గల వొకయపుడు శంఖుండు గృహమ్మున లే కుండ ననుజుఁ డచటి
కరిగి యం దొకమ్రాన నారఁ బండినపండ్లు గని వేడ్కమైఁ గోసికొని తినంగ
నయ్యన్న యేతెంచి యనుజ యీఫలము లెక్కడియవి చెప్పునావుడును వార్చి
తే. ప్రణతుఁ డై యిచ్చటివ యని పలికె లిఖితుఁ
డాతఁ డనుమతి లేక కోయంగఁ దగునె
ముచ్చిమియ కాదె యిది పాప మచ్చుపడియె
నృపతిచే దండితుండ వై నీఁగికొనుము. 160

వ. రయంబున రాజసన్నిధికిం జని భవత్కర్మం బుపన్యసించి దండించుట వేఁడుమని
పలికినం దెలిసి యట్లకాక యని లిఖితుండు సుద్యుమ్నుఁ గానం బోయి నగరి
వాకిట నిలిచినం బ్రతిహారు లమ్మహాత్ము నరుగుదెంచుట యమ్మహీపతి కెఱింగించిన
నతండు సంభ్రమంబున సామాత్యుం డై యాసంశితవ్రతుం డున్నయెడకుం జని
వినయంబు సేసి మీర లిచ్చటికి [1]వేంచేసినప్రయోజనం బేమి యానతిండు మీ
చెప్పినట్ల చేసెద నని విన్నవించిన నావిప్రవర్యుం డాతని కి ట్లనియె. 161
ఆ. చెప్పినట్ల యేను జేసెద నని యొడం, బడినవాఁడ వింకఁ బలుకు దిరుగఁ
గామి మఱవ కుండఁ గా నీకు వలయుఁ జుమ్మయ్య దండధారకాగ్రగణ్య. 162
వ. అని యూఁది పలికి మద్గురునియనుమతి లేక తదీయతరుఫలంబులు గోసికొని
యుపయోగించితి నది ముచ్చిమి ముచ్చుల దండించుతెఱంగున దండించి
నన్ను గతకల్మషుం జేయుము రాజదండితునకు యమదండంబు లే దని పెద్దలు
సెప్పుదురు నిన్నును దండధారణవైకల్యకిల్బిషంబు వొరయ కుండవలయు నని

1 విజయంచేయుటకుం బ్రహో.

తేటపడనాడిన నమ్మాటలకు మనంబున విషాదంబు నొంది యమ్మేదినీవరుండు
భూసురవరుం బ్రార్థించి. 163

ఆ. అనఘచరిత యిట్లు నను నియోగించుట
యుడుగు మని యమాత్యయుతము గాఁగ
భక్తి మెఱసి యెన్ని భంగులఁ జెప్పిన
నియ్యకొనక యున్న నెట్ట కేని. 164

లిఖితుండు సుద్యుమ్నునిచేత నికృత్తకరుం డగుట.

వ. నిశ్చయించి సముచిత దండనీతిప్రతిశీలుం డగు నన్నరపాలుం డమ్మహాద్విజునిం
గరయుగచ్ఛేదనంబున దండితుం జేసిన నతం డతని దీవించి మగిడి చని శంఖు
నిం గని నికృత్తంబు లైన హస్తంబులు సూపి సమ్యగనుభూతదండితుండ
నైతి ననిన నాతండు ప్రీతుం డై. 165

తే. ధర్మమార్గ ముల్లంఘింపఁ దగదు గాన
వలసె నిష్కృతి కుల మెల్ల వెలసె నీక
తమున సురమునిపితృతర్పణములు సేయు
మరిగి బాహుదాపుణ్యతోయముల ననఘ. 166

వ. వినుము. 167

తే. కల్లు ద్రావుట గురుపత్ని గవయుటయును
విప్రుఁ జంపుట బ్రహ్మస్వవిషయ మైన
ముచ్చిలుటయును నివి గలక్రూరజనులఁ
బ్రీతిఁ బొందుటయును మహాపాతకములు. 168

వ. ఇమ్మహాపాతకంబు లేనింటిలోన నెద్ది సేసిన నేజాతివాఁడును దండనీయుండ
విశేషించి తస్కరుండు శారీరదండయోగ్యుండు రాజదండితులు సుకృతవంతుల
భంగిఁ బుణ్యలోకప్రాప్తు లగుదురు నీ వమ్మహారాజుచేత దండింపంబడుటం
బుణ్యాత్ముండవును వంశోద్ధరణసమర్థుండవు నైతివి సంతోషింపుము పొమ్మనినం
బోయి లిఖితుండు. 169

తే. బాహుదానదియం దవగాహనంబు, సేయఁ బ్రభవించె నాతనిచేతు లపుడు
విస్మయం బంది యతఁడు వేవేగ వచ్చె, నన్నపాలికి మగుడఁ బ్రహర్ష మెసఁగ.

వ. వచ్చి యరుణకమలంబులం దెగడుతనకరంబులం జూపిన నతండు దీనికి నచ్చెరు
వడ నేల యిది మదీయతపోవిభవంబున దైవకృతం బైనవిశేషంబు నీవు శుచి
వగుట దైవంబున కెక్కె సుద్యుమ్నుండును నీపుణ్యానుష్ఠానంబున నిజపితృవర్గ
సహితంబుగా నిర్మలాత్ముం డయ్యె ననియె నట్లగుటం జేసి. 171

చ. జనసుత నీవునుం దగఁ బ్రజాపరిరక్షణ మాచరింపు నీ
యనుజునిమాట వేదవచనార్థనిరూఢము రాజనీతి దం

డనమునఁ గాని [1]యొండున నోడంబడ దెన్నఁడు నార్యకోటియం
దును వగ దక్కు మేలు మిలఁ దుష్టిఁగఁ జేయుము మేటిజన్నముల్. 172

వ. అని చెప్పి మఱియు ని ట్లనియె. 173

సీ. అడవుల మీఁ రున్నయపుడు నీతమ్ములు వివిధమనోరథావేశకలిత
హృదయులై యుండుదు రదయత వీరి నుపేక్షింప కిల యేలి యొల్లభోగ
ములకును భాజనంబులఁ గా నొనర్పుము తురగమేధాదిక్రతుప్రయుక్తిఁ
బరఁగుము వీరలు బహుయజ్ఞములు సేయువా రటమీఁద నిర్ద్వంద్వవృత్తి
తే. వెడలెదవు గాక విను మేము వెట్టివార, మే మహీశ్వర నీమది మేలు గంటి
మతిథిసుర పితృవిషయమునప్పు [2]చిక్కు, గలిగియుండంగ నది నీకుఁ గాదుగాని

ఆ. న్యాయశాస్త్రవేది వై యింగితాకార, చేష్ట లెఱిఁగి జనుల శిష్టదుష్ట
తావిశేష మరసి దండనీతి యొనర్చు, పతికి నెల్ల మేలుఁ బడయ వచ్చు. 175

క. అరి యాఁడవపాలు గొనుచుఁ, గరుణ గలిగి ప్రజలఁ దండ్రిగతి మధ్యస్థా
చరణంబునఁ బాలించుట, పరమపదముఁ జేర్చు విడుచు భయసంశయముల్.

ఆ. ఇవ్విధంబు గాక క్రొవ్వి కామక్రోధ,కలితచిత్తవృత్తిఁ దొలఁగ నడచు
పతికి నగుఁ జతుర్థభాగంబు ప్రజసేయు, పాపములఁ గులప్రదీపచరిత. 177

చ. క్రమమున నైన శాత్రవుల [3]గ్రమ్మన నైనను జావఁ జేత ధ
ర్మము విను పాపకర్ము లగురాజులతోఁ దగ సంధి సేతఁ దో
షము విభుఁ డుర్వి [4]యమ్ముకొని సంగరముం దొలఁగింపఁ గూడునే
సమరజితావనీభరణశాలితఁ బోలునె యొండుధర్మముల్. 178

వ. కావున. 179

క. పౌరుడుగను సమకూరద, కౌరవపతి యపుడు సంధి గావింపక హిం
సారుచి నైతి ననుట యవి, చారత నృపవంశకలితజని యగునీకున్. 180

శా. భూవిస్తారము నాక్రమించి ప్రజలం బ్రోవంగ దండింపనుం
గావన్ నేర్చి మఖక్రియల్ నడప సంగ్రామాగ్ని కాజ్యాహుతుల్
గా వైరిక్షతజంబు వ్రేల్చి తనుపంగ క్షేపకుండై హాయ
శ్రీవుం డుత్తమసిద్ధిఁ బొందె రణముల్ [5]గీడే నృపశ్రేణికిన్. 181

వ. సంగరంబునం జంపుటయుం జచ్చుటయును బ్రజాపరిపాలనంబును దగినతెఱం
గున దండించుటయును నుత్తమక్షత్త్రధర్మంబులు గావున హింసాశంక విడిచి
యాన్వీక్షకీత్రయీవార్తా దండనీతు లనురాజవిద్యలయందును బ్రవీణు లగు
సహాయులతోడం గూడి సర్వవ్యవహారంబులు నిర్వహింపనిర్వాణం బనతిదూరం
బగుఁ గలంక దక్కు మని పలికె సకలలోకగ్రాహ్యవచనుం డగునమ్మహాముని
యిట్లు సెప్పం దెలివొందక యున్నధర్మనందనుం గనుంగొని పురందరనందనుం

1 ముండన మొదంబడ. 2 త్రిక్కు. 3 గ్రందున నైనను. 4 యోమికొని. 5 క్రీడల్.

డుల్లంబునం గోపంబు గదురఁ మొగంబునం దోఁపనీక యుండె నప్పాండవాగ్ర
జుం డత్తపోధనవర్యువదనంబునం జూడ్కి నిలిపి నిభృతంబుగా నిట్లనియె.

క. పతులు మృతులైనఁ బొగిలెడు, సతులవిలాపములు శోకసంతాపం బు
త్థితముగఁ జేయఁగ నే వసు,మతి [1]యేలినకలుచఁ గలఁక మానునె బుద్ధిన్.

వ. అనుటయు నమ్మునివరుం డతని కిట్లనియె. 184

సీ. దుఃఖంబుఁ బొమ్మని త్రోవ సుఖంబు రమ్మని తెచ్చికొన వశ మయ్య వానిఁ
దొలుబామునందలిదుష్కృతంబును సుకృతంబు హేతువులుగఁ దగిలి చేయుఁ
బురుషునికాలంబు దిరములు గావవి పొరిఁ బొరి వచ్చుచుఁ బోవుచుండు
నర్థముల్ దుర్బుద్ధికైనను సిద్ధించు నగుకాలమున నార్యు లయ్యుఁ గాని

ఆ. కాల మవి ఘటింపఁ గా నేరనిలన,న్లాఁతవెందురుచులు నధిప కాల
కల్పితములు మంత్రశస్త్రౌషధంబులు, మేలు సేఁత కాలకీలితంబు. 185

క. కమలంబులుఁ దొవలు వికా,సముఁ బొందుట లతలుఁ దరులు సకుసుమఫలభా
వముఁ బొందుట పక్షులును మృ,గములును [2]మదకెలములగుట కాలకలితముల్

వ. మఱియు జననమరణంబులును హానివృద్ధులును లోనుగా సకలంబును గాలాధీ
నంబ కావున నీవు శోకింపం బనిలేదు తొల్లి సేనజిత్తనుమానవపతి శోకార్తుండై
యుండి తనలోనన తెలిసి సజ్జనసన్నిధి నుపన్యసించినవాక్యంబు లాకర్ణింపుము.

పారాశర్యుఁడు ధర్మజునకు సేనజిత్తువాక్యంబు లుపన్యసించుట.

సీ. తాను గొందఱకు బాధకు లయి నడచుట పరులచే బాధలఁ బడుట గలుగు
నివి కాలభావ్యంబు లెఱుక గల్గిన నొరుఁ బఱచితి నొరునిచేఁ బడితి ననుచుఁ
బురుషుండు ప్రియశోకమునఁ బొందఁ డర్థదారాపత్యబాంధవహాని కాత్మఁ
గుందంగ నడలుట మందబుద్ధిత్వంబు పగఁ గీడు మానునే వలవ దడల

తే. శోకభయకారణంబులు లోకమున న
నేకములు దానఁ దలసూపు శోకములకు
భయములకు బుద్ధి నెడ యీఁడు పండితుండు
మూఢుఁ డవి త్రోవ నేరండు మునుఁగు వగల. 188

క. వినుఁడీ సుఖమును దుఃఖము, ననిత్యములు గాన వానియాగమకాలం
బున ముదమును శోకము మొగ,కొనమియ చుమ్ముఱవు శాంతిగోరుజనులకున్.

తే. మూఢతమబుద్ధు లగువారుఁ బ్రౌఢతమవి,వేకులును సుఖు లట్టులుగాక కొంత
ప్రజ్ఞ గలవార లైనయప్రతిభులైన,జనులు దుఃఖార్తులగుట నిస్సంశయంబు.

వ. అనియెనా సేనజిత్తుండు దాత్తవివేకనిరూఢుండ తనివచనంబులు విద్వాదాదరణీయం
బు లిందలియర్థంబులు నీచిత్తంబుననలవరింపుము వగయుజ్జగింపుమని వెండియు.

తే. వర్ణముల నాశ్రమంబులవలను మెఱసి, యరసి చక్కనితెరువున నరుగఁ జేసి

---

[1] యేలినఁ గలఁచుకలఁక. [2] మదయుతము లగుట.

ధరణి పాలింపు సముచితదండధరణ, మాచరింపుము నీ కిది యర్హవృత్తి. 192
క. దివికిం జనినను నెవ్వని, వివిధగుణము లఖిలజనులు వినుతింతురు వాఁ
డవనీశ్వర సత్పురుషుం, డవు నని కయికొందురు బుద్ధి నార్యజనంబుల్. 193
వ. కావున సకలజనప్రియహితం బగుపృథ్వీపరిరక్షణంబు నీకుఁ గులధర్మం బై కర్తవ్యం బగుట యెఱుంగవు గాదె యనిన యమ్మునీంద్రునకు నమ్మనుజేంద్రుం డి ట్లనియె. 194
తే. మఱియ వచ్చునె నా కభిమన్యుద్రౌపదేయులను గర్ణు మత్స్యభూనాయకుండు
ద్రుపదనృపతియుధృష్టకేతుండుమాన,సమునఁ బాయుచుండ నెట్లుశాంతిగలుగు.
సీ. తొడలపై నక్కలి నిడికొని న న్నుపలాలించు చుండు బాల్యమున నట్టి
భీష్మునిఁ జంపితి బీభత్సుభల్లముల్ దనువు సెక్కంగ నాతఁడు శిఖండిఁ
జూచుచు నుండుటఁ జూచితి నదియుల్ల మలమటఁ బట్టెడి నట్లుఁ గాక
యాభంగి నున్నప్పు డాతఁ డాద్రుపదజు నేయుమి దలఁచిన నెరియు మనసు
తే. పరశురాముని నోర్చినబల్లిదుండు, కాశిరాజకన్యకలకుఁ గాఁగఁ బుడమి
నరపతులనెల్ల గెలిచినబిరుదు [1]గలన,నాఱడియ పడు టూహింపనడలుగదురు.
ఆ. అల్పకాలభోగ్య మైనరాజ్యమునకుఁ, గా ననల్పకీర్తిఘనుని జరఠ
సింహకల్పు వంశశేఖరు జస్తుఁ ద్రుం,చితి మనంబు వగలఁ జివుక కున్నె. 197
మ. జనసంపూజ్యపదారవిందుఁ డగునాచార్యుండు శోకించి నం
దనుచో ప్పారయ వేఁడి పెద్దయు ననుం దా నమ్మి యర్థింపఁ జా
వనివానిం గరిచావు బుద్ధి నిడి యశ్వత్థామ సచ్చెన్ నిజం
బని యే బొంకితి మేదినీభరణ మర్హం బె గురుద్రోహికిన్. 198
ఆ. రాజ్యలాభలోభరతుఁడ నై కడుఁ బాప, మైనబొంకుమాట లాడి గురునిఁ
గూల్ప [2]నేర్చినట్టిక్రూరాత్ముఁ డేగతిఁ, బోవువాఁడు సెపుమ బుధవరేణ్య. 199
క. భ్రాత మహాత్ముఁడు గర్ణుం, డాతనిఁ జంపించి యేలునవనీరాజ్యం
బాతురత సేయుఁ గాక సు,ఖాతిశయము మఱిక నొసఁగు నయ్య మునీంద్రా.
చ. కడిఁదిమగండు కుంభజుఁడు గాసఁగ [3]నొడ్డినమంటవోలె సుం
డెడిమొనఁ జూచి చూచి యిది డెప్పర మన్నగ లేక పంచితిం
గొడుకుఁ జొరంగ నత్తెఱఁగు క్రూరత సైఁప సుభద్ర యట్లుఁ గ
వ్వడి క్రియ నేర్తురే యొరులు పల్లభుఁ డెలగు [4]నట్టఁ దుర్వికన్. 201
చ. [5]అడలడిఁ బొందఁ గాఁ దగనియట్టిది ద్రోవది మేనుకల్పులం
గొడుకుల నేపురన్ జముఁడు గొన్న నలందురఁ జూడ నేర్తునే
పుడమి గిరీంద్ర పంచకము [6]పాల్పనఁ బా డఱినట్టు లున్నయ
ప్పుడఁతుక యెట్టు లోర్చు గృహభారము నెమ్మిని నిర్వహింపఁగన్. 202

---

1 మగఁడు, నాఱడియపోక నూహింప. 2 నోర్చినట్టి 3 నొట్టినమంట. 4 కట్టిఁ దుర్వికిన్ 5 అదజడి. 6 వోయినఁ.

క. [1]ప్రాయోపవేశమున ని, ర్ణ్యాయంబు దొలంగుతలఁపు గదిరెడి సంతా
పాయత్తచిత్తు సకటకటా యని పో నిండు నను దృఢవ్రతయుక్తిన్. 203

వ. అని పలికి బంధుమరణశోకవ్యాకులుండయి యున్న యన్నరనాథవరేణ్యుతో నమ్మునినాథవరేణ్యుం డి ట్లనియె. 204

ఆ. ఇట్లనంగఁ దగునె యిమ్మెయి [2]నడల నీ, యట్టి ధైర్యఘనున కగునె యనఘ
బుద్ధి సెప్ప వలసెఁ బునరుక్తభావఁ, జెపులు మఱియుఁ గూడఁ జేర్చి వినుము.

తే. పాదలుఁదలుఁగుటకై పొడ[3]వొదవుఁబడుట, కై కడుం జేటుఁ బాయుటకై జనించఁ
బోలియుటకునై సుఖంబులఁ బొందదుఃఖ, మొందుటకునై పదార్థము లెందు నధిప.

ఉ. మిత్త్రుల [4]చేర్ములఁ సుఖము మేకొను నంటయుఁ జెందు దుఃఖముల్
శత్త్రులచేర్మి నంటయును సన్మతి దా ధనమూల మంటయున్
గోత్రవరేణ్య భోగములకున్ ధనముల్ గరణంబు లంటయుం
జిత్రచరిత్రుఁ డైన విధిచేష్ట దొలంగిన నీతి ప్రాలగున్. 207

వ. కావున నెవ్వగ నొందం బనిలేదు. 208

ఆ. ధాత నిన్ను నేమిధర్మంబు నడపుట, కై సృజించె దాని నాచరించి
యుండు మీవు నీక యొడయుండవే ధాత్రి, [5]నోదితప్రవర్తనుఁడవు గాక. 209

వ. అని పలికి యవ్వ్యాసమునీంద్రుండు వెండియు ని ట్లను విదేహరాజగు జనకుండు వివేకపరిపాకంబు నొందక ము న్నొక్కసమయంబున బంధువియోగంబు వాటిల్ల విషాదంబు నొంది గృహంబు దొలంగి వెడలువాఁ డయ్యె నట్టియెడ నతనిపాలికి నశ్మకుం డను విప్రవర్యుండు వచ్చిన నవ్వసుమతీపతి సముచితప్రకారంబున బూజితుం జేసి. 210

జనకున కశ్మకుండు సెప్పిననీతి వ్యాసుఁడు ధర్మజునకుఁ జెప్పుట.

తే. అర్థములు బంధువులుఁ గల్గినపుడు తద్వియోగమైనట్టియెడను మర్త్యునకు నెద్ద
తలఁపుమైనున్న మదవిషాదంబు లడఁప, గుంపుఁ జెప్పవె యదికృపాయుక్తి ననఘ.

వ. అని యడిగిన నాతం డి ట్లనియె. 212

సీ. దుఃఖంబు సుఖమును దోడిప సంసారమునకుఁ దద్వశగతిఁ బోవునరుని
యాత్మ నంబుదము గాం డ్పవహరించినవిధంబున నవి నెఱుచు నేపున సుఖైక
భాగియు దుఃఖైకభాగియు లేమి లోకంబునం దెలియంగఁ గసుట మందు
వానికి విను జర రా నీక ప్రోవంగఁ జాపక యుండు మరణంబె జలధి

తే. వలయువెష్టితక్షితి నేలువాని కైన, నధికు డొద్ది వాండ్లైన ననుభవించు
నపుడు ప్రాప్తవ్యమిది యని యంతరంగ, విభ్రమము లేక యునికి వివేకసరణి.

క. నరవరసరసాన్నంబులుఁ, బరమశిసద్వస్తువులును బరమశయనవి
ష్టరములుఁ గాలాధీనత, నరుఁ బొందం బాయు వాని నమ్మమియ యుకున్.

1 ప్రాయోపవేశనంబునఁ, గాయంబు. 2 నడప. 3 వెదుగుఁ. 4 చేఁకలన్. 5 చోదితప్రవర్తిజుఁడవు.

చ. వల నధికంబుగాఁ గలుగువైద్యులు శాస్త్రము లభ్యసించి మం
దుల నొడఁగూర్ప నేర్చి తనుదోషము లారయుబుద్ధి గల్గి యా
ర్తులకుఁ జికిత్స సేసెదరు రోగము వాయదు లేదె వారు రో
గు లగుట గాన మెట్లు ప్రతికూలవిధిన్ నరు నేర్పు ద్రోచునే. 215

సీ. సద్వంశజన్మంబు సౌందర్యమును బలంబును సుభగతయును భోగములును
భవితవ్యతానురూపంబులు పేద లై పెంచుట కలయంగఁ బెల్లు పుట్టు
దురు ప్రజ లెంతయు సిరి గలవారు గోరంగఁ బుట్టరు దరిద్రపుజనంబు
లాఁకటం దిని తాలు నలిగించుకొందురు భోజ్యసంపన్నులు భోజనంబుఁ

తే. బూర్ణముగఁ జేయఁజాలరు భూపవర్య, వెలఁది జూదంబు పానంబు వేఁటయుఁ దిని
[1]షేవితములు గాఁదగ దని చెప్ప వినుచు, వలను గలవారు చెడుదురు వానివలన.

వ. అట్టివి దైవకృతంబులు గావున సిష్టానిష్టప్రాప్తులకుం గారణంబులు గనికొన లేవు
బాంధవలాభంబును దద్వియోగంబును వఱదం గాష్ఠంబులు సంగతంబులై
పదంపడి పాసినచందంబు. 217

తే. మాతృపితృదారపుత్రకభ్రాతృశతసహస్రకంబులు సంసృతి ననుభవింపఁ
బడియె నిందులో నెవ్వరికడలువాఁడవు, నరుఁడనిత్యతయూహించుటరయసుఖవు.

క. జననజరామరణగ్రాహనిబిడకాలాబ్ధిమగ్న మని జగము నెఱిం
గినవాఁడు ధర్మవర్తనమున నుండుం జింత దక్కి భూపవరేణ్యా. 219

క. తనయొడ లెర వని నసుమను,జనకును బంధుతతి సతమె శోకించిన న
చ్చునె చచ్చినజంతువు నెమ్మన మధికము నొచ్చుఁ గాక మహితవివేకా. 220

ఉ. కావున నెవ్వగల్ విడువు గైకొను మాత్మకులార్హకర్మసం
సేవనతత్పరత్వము విశిష్టజనంబులసంగతిన్ భవ
ద్భావము కల్మషంబు దెగఁ బాచి [2]శుచిత్వముఁ బొందు లోకసం
భావితకీర్తి వయ్యెదు నృపాలక నాఁకలు హూఁడు [3]పాటిగాన్. 221

వ. అనుటయుం దెలిసి జనకుం డమ్మునినామంత్రితుం జేసి నిజకర్మతంత్రనిర్వాహణం
బునకై గృహంబున నిలిచె నీవు నట్ల యుష్మాకం బుజ్జగింపు ముత్తమక్షాత్ర
సరణిసాధితం బైనభూవలయంబుఁ బాలింపుము తక్కుఁటతలంపులు దక్కుమని
పలికిన విని పలుక కున్నయగ్రజుం జూచి సవ్యసాచి జనార్దనుతో నిట్లనియె 222

క. బహుబంధుమరణశోక,ప్రహతవివేక మయి ధర్మరాజునకు మనో
మహిమ వికల మయ్యెం బర,మహితవచోవృత్తిఁ దేర్పు మహితవిచారా. 223

వ అనిన నచ్యుతుండు పాండవాగ్రజుఁ జేరం జని యభివందనం బాచరించి యతని
కరంబు వట్టికొని వదనంబు విరిదమ్మిచందంబు నొంద మధురాక్షరవిన్యాసంబుగా
ని ట్లనియె. 224

1 షిద్ధములుగాన దగ వని. 2 సుఖత్వముఁ. 3 పాడిగాన్.

మ. పురుషవ్యాఘ్ర మనంబు గుంద వగలం బొందంగ నీ కేల సం
గరకేళిన్ భవదీయబంధు లతిలోకంబైన[1] పెం పొప్పఁ బో
యిరి నాకంబున కట్లు గాక కల గాదే రాజవృత్తంబు దా
నరయన్ రాజుల యేల యేజనులు [2]నిత్యాయుష్యులే చెప్పుమా. 225

వ. అని పలికి వెండియు. 226

తే. తొల్లి సృంజయుఁ డనుమహీవల్లభుండు, పుత్రశోకాతురత్వంబుఁబొందియున్న
నుపశమంబుగఁ బ్రాక్తననృపులఁ జెప్పి, తెలిపె నిమ్మౌని యంతకుబలిమి కలిమి.

వ. అని యెఱింగించి నారదుం జూపి యిమ్మహాత్మం డట్లు మరుత్తసుహోత్రాదులగు రాజులపరమోత్కృష్టకర్మంబులును నట్టివారికిం గాలవశత్వంబునం బొందకుండ రామియుం దెలియ నుపన్యసించినవాక్యంబు లభిమన్యుమరణశోకవ్యాకులుండ వగునీకుం దాపోపశమంబుగాఁ గృపాతిశయంబునం బరిపాటి వీరలు సెప్పగని పారాశర్యమునీశ్వరు నిర్దేశించి వీరివచనంబుల యేనునుం జెప్పెద నాకర్ణింపు మని యిట్లనియె. 228

ధర్మరాజునకుఁ గృష్ణుఁడు షోడశరాజులచరిత్రంబులు సెప్పుట.

సీ. సంవర్తుఁ డనుమహాసంయమి దేవతాగురుతోడియీసున నరుగుదెంచి
పూనియుపద్రష్టయై నడపంగ హిమాచలపాదంబునందు శక్ర
వరుణప్రభృతు లైనసురలు మహామునీంద్రులును సహాయులై మెలఁగుచుండ
శాలాప్రముఖభవ్యసాధనమ్ములు గనకమయంబులుగ వస్త్రకాంచనాజ్య
ఆ. దధిపయోఘృతాదితర్పణద్రవ్యసమృద్ధి సకలజనులు మెచ్చఁ బెక్కు
లధ్వరములు సేసె నట్టిమరుత్తుండు, నిత్యపదవి నుండ నేర్చెనయ్య. 229

సీ. సన్మార్గమున రాజ్యసంపద నొంది భూసురపూజ లొనరించి సువ్రతముల
బృందారకులఁ బ్రీతిఁ బొందించి దన కీర్తిఁ బర్జన్యుఁ డేఁటేటఁ బసిఁడివాన
కనకమయము లైనకర్కటఝషనక్రకూర్మచయముతోడఁ గురియుచుండ
నయ్యర్థమెల్ల ధనార్థుల కిచ్చుచుఁ గురుజాంగలంబునఁ బరమనిష్ఠ
ఆ. నశ్వమేధముఖము లైనరాజార్హయజ్ఞములు పెక్కు సేసి సకలజనులు
పొగడ నట్టిపాట నెగడెసుహోత్రుఁడ, వ్విభుఁడు దెగియె ననుట వినమె యధిప.

సీ. కాంచనాలంకారకాంతంబు లై రూఢి కెక్కినగజములు పెక్కువేలు
జవసత్త్వరూపాదిసకలగుణములఁ బెంపెసఁగినహయము లనేకలక్ష
[3]లమలినస్వర్ణమయము లగుకొమ్ములం గొమరారుపశువులు గోటు లూర్జి
తాంగకవిలసదజావికంబులు గణనాతీతములు గన్య లప్రమేయ
ఆ. లఖిలరత్నవిరచితాభరణంబు లనల్పములు మహీసురావళులకు
నిచ్చి చేసెఁ గ్రతువు లెన్ని యేనియు నంగుఁ, డతఁడు నన్యలోకగతుఁడు గాఁడె.

1 తెం పొప్పఁ. 2 నిత్యాయుర్ధనుల్. 3 లమలసువర్ణమయము లగు.

సీ. ఏడుదీవులయందుఁ గ్రీడాగతులఁ దనరథము చరింప నరాతు లనఁగ
వినియు నెఱుంగక విభవ మార్జించుచోఁ బ్రజల నొప్పింపనిపరమపుణ్య
కర్మంబునకు మెచ్చి గారవంబునఁ దన కక్షయధనము ఫాలాక్షుఁ డొసఁగ
నశ్వమేధములు జాహ్నవిపొంత శిష్టజనాకీర్ణములుగఁ బెక్కుచరించెఁ
ఆ. దారకములు వృష్టిధారలు లెక్కింప, వచ్చుఁగాని యతని యిచ్చుగోవు
లెన్నఁ గొలఁది గాదు సన్నుతిపాత్రమా, శిబికి సుర్వానునికి సెల్లె నెట్లు. 232

సీ. యౌవనంబునఁ దప మాచరింపఁగఁ దండ్రి పంపున నరిగిన పెంపుకలిమి
సేతువు జలధిఁ బ్రఖ్యాతంబుగా నొనర్చినమర్త్యలోక[1]పావనవిభూతి
త్రైలోక్యకంటకు దశముఖు బంధుయుక్తంబుగాఁ జంపిన కలితనమ్ము
బాలురమరణంబు వాటిల్లకుండంగఁ జేసిన యత్యంతచిత్రమహిమ
ఆ. గలిగి యశ్వమేధములు మున్నుగా ననే, కాధ్వరము లొనర్చి యఖిలజనులఁ
దల్లివోలె నరసి దశరథరాముండు, గాలవశత నొందెఁ గాదె యధిప. 233

సీ. పూర్వవంశ్యులఁ గావఁ బూని వియద్గంగ నవని భాగీరథి యనఁగఁ బఱపి
శక్రుండు మెచ్చఁ బరాక్రమంబునఁ బేర్చి యప్రతిహతముగ నశ్వమేధ
యాగంబు లొనరించు నప్పుడు వేయువే లరదంబులందుఁ గన్యల నలంకృ
తలఁ జేసి యునిచి రథంబు రథంబున కిభములు నూఱు నూ[2]తేసి యేనుఁ
తే. గేనుఁగునకుగుఱ్ఱములు వేయేసిపాటి, హయముహయమునకట్లగోచయమమర్చి
భూరిభూరియుతంబుగ భూసురులకు, నొసఁగినట్టిభగీరథుం డున్నవాఁడె. 234

సీ. అర్థి విశ్వావసుం డాదిగాఁ గలుగుగంధర్వులు హృద్యవాదన మొనర్ప
నప్సరోనికురుంబమాటలఁ బాటలు నై వినోదింపంగ నమరగణము
బహువిధాలంకారభంగుల [3]విన్నాణువులు సూప దివ్యమునులు నుతింప
మనుజలోకం బెల్లఁ గనకాన్నవస్త్రభూషణదానములఁ దృప్తి సనఁగ నశ్వ
ఆ. మేధసమితిఁ జేసి మెప్పించె నింద్రుని, శతతమాధ్వరమున నతఁడు హయము
నాసపడిన నిచ్చె నాదిలీపునిఁ జూపు, మా ధరిత్రి నిపుడు మనుజనాథ. 235

సీ. జనన మాదిగఁ బాకశాసనుకరమునఁ బ్రభవించునేయును బాలుఁ ద్రావి
ద్వాదశదినము లాతఁడు గారవింపఁగ వర్ధిల్లి పండ్రెండువత్సరముల
ప్రాయ మై రాజ్యసంప్రాప్తికి నేతెంచి యర్కునియుదయంబు నస్తమయము
నగుపట్లుపొలిమేర లైనమహాక్షేత్ర మంతయు నొక్కండ యనుభవించె
ఆ. నన్నపర్వతముల నాజ్యనదుల విప్ర,భోజనము లొనర్చి రాజసూయ
ములును నశ్వమేధములుఁ జేసె మాంధాతృఁ,డింద నిలిచెనే నరేంద్రముఖ్య

సీ. అనిమిషాసురయుద్ధమున నసురావలి సమయించి వర్ణాశ్రమముల నేర్ప
రించి భూమి యలంకరించి యగ్నిష్టోమహయమేధవాజపేయాతిరాత్ర

---

1 పాలన. 2 తేర్చి ..వేయేసి వాపి. 3 విన్నాణములు.

పౌండరీకము లనఁ బరఁగినయధ్వరంబు లనేకములు సేసి భూసురులకు
నఖిలభూములఁ గల యర్థంబు లెల్లను దన కని యేమియు నునుప కిచ్చె
ఆ. శుక్రు నల్లుఁ డనఁగ శోభిల్లి తనయందు, ధర్మతత్త్వ మూర్జితముగ నియమ
నిష్ఠుఁ డై యయాతి నెగడె శాశ్వతుఁ డయ్యె, నే నృపాల యమ్మహీశ్వరుండు.

సీ. ఒక్కక పెక్కండ్రు దుర్వారు లొక్కటఁ బై నెత్తి వచ్చిన భండనమున
వారిహేతిచ్ఛత్త్రవాహనధ్వజములు నఱికిన నడునడ నడిఁకి వార
లభయంబు వేఁడిన నందఱఁ గృపఁ గాచి యేచి యీ పెన్నేల యెల్లఁ దాన
కొని యధ్వరములు[1] పెక్కొనరించి వేడుకఁ బాయసంబులునపూపములు మోద
ఆ. కములు లోనుగాఁగఁ గలవంటకముల నుర్వీసురావళులకుఁ బ్రీతిఁ జేసి
దక్షిణలుగ మణివితానంబు లిచ్చిన, యంబరీషుఁ డేమి యయ్యెఁ జెపుమ. 238

సీ. లక్షభార్యల నుపలాలించి యొక్కొక్క వెలఁదికి వేవురు వేవు రాత్మ
జులు గాఁగఁ బదికోటులలఘుమూర్తులఁ గాంచె వారును దోర్బలోర్జ్వలులు నార్య
చరితులు నై పేర్చి తురగమేధంబు లందఱు బహుదక్షిణోదాత్తభంగిఁ
జేయుచుఁ దనయింపు సేసి పత్త్రింపఁగఁ దాను విశ్రుతాధ్వరము లొప్పఁ
తే. బెంపుసొంపును సువ్రతసంపదయును
నిర్మలశ్రద్ధయును ధర్మనిపుణతయును
నెఱయ శశిబిందుఁ డొనరించి నెగడె నతఁడు
నడయఁ జాలెనె యెన్నఁడుఁ జెడనియొడలు. 239

సీ. అధికతపంబున నగ్ని నారాధించి ప్రత్యక్షు నగుటయు బ్రహ్మచర్య
వృత్తంబుదమమును వేదవిత్త్వమునహింసయుఁ బాత్రదానంబు శమము పరము
గాఁ గోరికొని వేదికాస్థలి మణికనకాత్మిక యై ముప్పదాఱు యోజ
నములదైర్ఘ్యము నంత కమరువిస్తారంబుఁ గలుగంగ నొనరించి క్రతువు సేసి
తే. విప్రవితతికి [2]దాని నతిప్రియమున
నిచ్చెఁ దనపేర గయ నుతి కెక్కువటము
పొగడు వడయంగఁ బుణ్యుఁ డై నెగడె గయుఁడు
భూవరోత్తమ యతఁ డెందుఁ బోయెఁ జెపుమ. 240

సీ. ఇరువదివేవురు పరిణతపాచకు లభ్యాగతులకును నతిథులకును
బాటించి క్రొత్తగాఁ బవలును రేయును వలయునన్నము లిడ వెలసె పశువు
లర్థి నుత్తమగతి కై తార చనుదేర [3]వికసించు చమరులు వేడ్కతోడఁ
బొడసూపి కడుపారఁ గుడువ హవిర్భాగములు పెట్టు చివ్విధంబున మహాద్భు
తే. తముగ నొనరించె సత్త్రయాగముతదుత్సవంబు గొనియాడ వచ్చినవార లెల్లఁ
బ్రచురపుణ్యాత్ముఁడనవొప్పె రంతిదేవుఁ, డవ్విభునకునువలసె లోకాంతరంబు.

---

1 పెక్కు లొనర్చి. 2 దాన మతిప్రియమున. 3 వికసించు నమ... పెట్టు నివ్విధం.

సీ. శరభసింహాత్యుగ్రసత్త్వచయంబుల నేడిక లెట్లట్ల యెక్కి యాడి
కట్టుచు విడుచుచుఁ గణ్వాశ్రమంబున దమియింపఁగా సర్వదమననామ
మిడియె నమ్ముని పదంపడి మహారాజ్యపదస్థుఁ డై కాళిందితటమునందు
భాగీరథీతీరభాగంబునను సరస్వతిసమీపమునను వాజిమేధ
తే. రాజసూయాదివివిధాధ్వరము లొనర్చి, కనకనిర్మితకరితురంగమరథంబు
లసదృశప్రీతి విప్రులకొసఁగ భరతుఁ, డన్నరేంద్రచంద్రుండును జన్న వాఁడ.
సీ. మిట్టుఁ బల్లంబు నై మెలఁగంగఁ దసరిథప్రముఖవాహనములఁ బఱప ననువు
గా నున్న మేదినిఁ గని సమస్థలియుగ నెరవున నొనరించి విశ్రుతముగఁ
దనపేరఁ బృథివి నాఁ జనఁ జేసి గోరూప మైనయివ్వసుమతి నమరనగముఁ
బనిచి దోహకులుగ బహురత్నములఁ బిదికించి[1]జనంబులఁబోషించెఁ బృథుఁడు
తే. సేసె నానాధ్వరము లవి సెప్ప నేల, సకలధాత్రి బ్రాహ్మణులకు సాత్కరించె
నమ్మహాసుభద్రునను నతులయశము, కాక సుస్థిర మయ్యెనే కాయ మనఘ.
సీ. బ్రహ్మవిద్వేషంబుఁ బరికించి కోపించి యవి జేయుఁ డైనసహస్రబాహుఁ
బరిమార్చి నృపతులఁ దర మిడి తునుమాడె నిరువదియొక్క[2]మా తెల్లచోట
నందఱయు లెడునన్ని భూములుఁ దాన యేలె ధర్మోజ్జ్వలపాలనమున
రాజ్యయోగ్యములు ధరామరార్హంబులు నగునధ్వరములు పెక్కాచరించెఁ
ఆ. గశ్యపునకు నిచ్చి కాశ్యపి యనుపేరఁ, జనఁగఁ జేసె సుర్వి జామదగ్న్యు
[3]వినమె యామహాత్ముఁడును సనంతోషవి, భ్రాంతి గలిగెనేని బ్రదుక లేఁడు.
వ. అని చెప్పనయప్పుండరీకాక్షునితోఁ బాండవాగ్రజుండు సృంజయసుతుం డైన సువర్ణష్ఠీవిజన్మంబును వాఁడు మృతుం డయినవిధంబును వినినది యయినను సువ్యక్తంబుగా విన వలతుం జెప్పవే యనిన నతం డతని కిట్లను నీకు నాఁడు కృష్ణద్వైపాయనుం డస్మన్మాయవృత్తాంతంబు నారదునధీనం బగుటం జేసి తద్వ్యాపారంబు సెప్పెఁ బర్వతునిం జెప్పండు గాని పర్వతుండును సహకారి యత్తెఱం గాకర్ణింపుము. 245

శ్రీకృష్ణుఁడు ధర్మజునకుఁ బర్వతనారదులవృత్తాంతంబు సెప్పుట.

సీ. అధిప నారదు చెలియలికొడు కప్పర్వతుం డిద్దఱును మహీమండలమునఁ
ద్రిమ్మరువెనుక దివినుండి యొక్కటఁ జనుదెంచి తమలోన సమయ మధిక
నిష్ఠమైఁ జేసిరి నిజచిత్తవృత్తు లొండొరులకు దాఁపక యుండువార
మటుగాక దాఁప శాపార్హత వాటిల్లఁ గలయది యని యిట్లు గలయఁ బలికి
తే. యుచితవర్తనమునునుండి యొక్కనాఁడు, సృంజయునిఁ గాంచి యతఁడు విశిష్టభక్తి
నర్చనము సేసినను భవదాలయమున, ననఘ వసియింతుమే కొన్ని దినములనిరి.
వ. అని పలికిన నాపృథ్వీపతి ప్రియం బంది సుకుమారి యనుపేరం బరఁగిననిజ

1 జగమ్ము. 2 మాటెల్ల. 3 వినవె యామహాత్ముఁడును బరితోషవి, భ్రాంతి.

నందన రావించి యక్కన్నియ మీకుం బరిచర్య సేయ సమాధానంబున నుం
డుం డని యన్నంతతో నీవు దేవోపచారంబుల వీరి నారాధింపుమని ని
యోగించి వలయు వస్తువులు సమగ్రంబులుగా సమకట్టినం బ్రీతులై యమ్ము
నులు సుఖం బున్నసమయంబున. 247

సీ. అల్లదనంబున యసువు మైకొనఁ జూచు నడపు కాంతికి వింతతోడవు గాఁగ
పెడపెడ [1]నూఁగారి వింతగ్గై యేర్పడు దేరనివళులలో నారు నిగుడ
నిట్టలు ద్రోఁగుచు నెలవులకలమేర లెల్లను [2]బిగి యొక్కి యేర్పడంగఁ
దెలుపుసు గప్పును వెలయంగ మెఱుఁగెక్కు తారకంబులఁ గల్కితనముదోడరఁ

ఆ. జరణములును నడుముఁ జన్నులుఁ గన్నులు, జఘనంబు చెన్ను నివ్వటిల్లు
మునికిఁ దెలుప సృంజయునిపుత్త్రి మెలఁగువిధంబు నారదునకుఁ దగు లొనర్చె.

క. నారదుఁడు మదనబాణా, సారము దనుఁ బొదువ ధైర్యసార మెడలి దు
ర్వారమనోవ్యథ నంతం, గూరి క్రమంబునఁ గృశాంగకుం డయ్యె నృపా. 249

వ. అట్లు కాముబారిం బడి నలంగియుఁ దనతో నుగ్గడింప సిగ్గువడి. 250

చ. వెసఁబసుచిత్తవృత్తియును వెల్వెలఁబాఱెడునాననంబు నై
యనిశముఁ గుందుమామఁ గని యల్లుఁ డితం డిటు లేల వంతఁ బొం
దెనొ యనుచింత నొంది తనదివ్యమతిం బరికించి కాంచి కూ
డునె సమయంబు దప్పఁగఁ గపుం గుటిలాత్ముఁడ వైతి నాయెడన్. 251

ఆ. రాచకూఁతుమీఁద రాగంబు పుట్టుట, నాకుఁ జెప్పవైతి నీకు శాప
మిత్తు నమ్మృగాక్షి నీవు వరింపక, నిలువలేవు మనుఁడు బలియుఁ డగుట. 252

వ. పాణిగ్రహణా[3]నంతరంబ వానరవదనుండ వగు మనవుడు నారదుండు నీకు నాక
లోకంబునకుం జనుట లేకుండెడు మని ప్రతిశాపం బిచ్చినం బర్వతుం డచ్చో
టు వాసిపోయి భూజనంబులు పూజింపఁ బ్రవర్తిల్లుచుండె. 253

శా. శాపప్రాప్తికి నోర్చి తా నడిగి యాచంద్రాస్య నన్నారదుం
డాపృథ్వీపతి యీఁ బ్రియంబున వివాహం బయ్యె నమ్మాత్రలో
భూపా యమ్ముని వానరాననతమైఁ బొల్పేద నక్కాంత త
ద్రూపప్రాప్తి విరక్త గాక తగఁ బ్రీతుం జేయుచుండెం బతిన్. 254

వ. ఇట్లు పతివ్రతయై సుకుమారి నారదు నారాధించుచుండెఁ బదంపడి యొక్కనాఁ
డేమేనియుం బనికి వనంబునకు నారదుండు వోయినయెడం బర్వతుండు డబ్బా
టుగాంచి నమస్కరించి నాకిచ్చినశాపంబు మరల్పవే యనుటయు నారదుండు
నీవుగావె మున్ను శపించినవాఁడవు ముందర మరల్పం దగు నని పలికిన నతం
డట్లు కాక యనియె నివ్విధంబున నొడంబడి యిరువురు నొండొరులశాపంబులు
మరల్చి రయ్యల్లుండును మామతోడన వచ్చి మందిరప్రవేశంబు సేయుసమయం

1 నూఁగారు...యేర్పడు టారనివళులతో; యేర్పడఁ దారనివళులతో. 2 బిగి. 3 నంతరంబున

బున నారాజనందన నిజపురుషుం జూచి పరపురుషుండ కాఁ దలంచి మఱి
చూడక మాఱుమొగంబు వెట్టికొని పోవుటయు. 255

ఆ. నగుచుఁ బర్వతుండు నాతి నీపతి యగు, విశ్వసింపు మని సవిస్తరముగ
శాపములును మోక్షసంవిధానములును, జెప్ప తేర్చె దానిచిత్తవృత్తి. 256

వ. ఇట్లు నారదుండును బర్వతుండును బరస్పరప్రియకారు లైరి కౌరవోత్తమా
నీయడిగినసువర్ణష్ఠీవివృత్తాంతంబు నిమ్మునివరుండు దేటపడం జెప్పుడు నని
సృంజయపుత్రచరిత్రకథనంబు నాంది కృత్యంబుగాఁ బలుకుచు నతనిం జూపిన
నాతం డిప్పుడు శౌరి చెప్పినంతయు నిట్టిద యక్కుమారుతెఱంగుఁ జెప్పెద
నాకర్ణింపు మని యప్పాండవాగ్రజున కభిముఖుం డై యి ట్లనియె. 257

సీ. అవ్విధంబున నేను నల్లుండు సంప్రీతి సృంజయనృపాల వసింపఁ గొన్ని
సంవత్సరంబులు సనినఁ దదాశ్రితబ్రాహ్మణోత్తములసంప్రార్థనంబు
గలుగంగ మాకును గమనేచ్ఛ పుట్టంగ నారాజునకు నుపకార మొకటి
సేయఁ దలంచి యే మాయనసన్నిధి కరిగి కోరుము వర మంటి మనిన

ఆ. నతఁడు మీరు ప్రీతు [1]లయినకంటెను నొంపు, గలదె వరము లనిన గారవించి
యనిమిషులను మిగులు తనయునిఁ బడయంగ, వలచియుండు దట్టివానిఁగనుము.

వ. అంటి మట్టియెడ నింద్ర తేజోవశీకరణాయత్తచిత్తుండగు నప్పర్వతుం డప్పుడమితేని
తోవిను మక్కుమారుండు దీర్ఘాయురుపేతుండు గాకుండు ననియె దానికి నమ్మా
నవపతియుమ్మలించి యమ్మహాత్మునాననంబునం జూడ్కి నిలిపి యిట్లేల యుష్టదను
గ్రహం బనూనంబుగా వలదే యని ప్రార్థించిన నమ్మాట కమ్ముని మఱుమాట
వలుక కున్న నే నన్నరనాథునిపైఁ గలుగుకరుణావిశేషంబున. 259

తే. వలదు శంకింప నింద్రునివలనఁ బుట్టు, నెడరు వాంఛకయుండంగఁ గొడుకు నోప
నంత గావుము గావంగ నైనచాపు, నపుడు నన్నుఁ దలంపు మే నది మరల్తు.

వ. అక్కుమారుండు నిజనిష్ఠీవనాదులు సువర్ణమయంబు లగుటం జేసి సువర్ణష్ఠీవి
యనం బరఁగుఁ బ్రమోదంబునం బొందుము. 261

క. అని యాఁడిల్లఁ బలికిన, విని యాతఁడు సంతసంబు వెల్లిం దేలెం
జని యే మిప్పుతవర్తన, మున నుండితి మవ్విభుండు పుత్రునిఁ గాంచెన్. 262

వ. వాఁడును మలమూత్రలాలాశ్రుస్వేదంబులు గనకమయంబు లయి తోరుఁగం
బెరుఁగు చుండె నాసమయంబున [2]వేచి వెంగలు లగు ముచ్చు లబ్బాలుం
బట్టి నోరం జీర దుఱిగి యడివిఁ గొనిపోయి యొడలు జల్లించి పసిండి గానక
పీనుంగు వైచి పోయిరి సృంజయుండును దనకొడుకు నింద్రుం డపహరించె
ననుతలంపున శోకార్తి నొంది వలవించుచు నన్నుం దలంచినం బోయి నీకుం
బుండరీకాక్షుం డిప్పుడు సెప్పినయారాజవిషయంబు లగు శోకోపశమనవచ

1 లయినంతకంటెను, గలవె. 2 నెడరువేచి.

నంబులు సెప్పి యంకిలి దేర్చి యవిచారు లగుతస్కరు లాశిశువుం జంపుట
యొఱంగించి. 263

క. మృత్యువుమూఢత్వమునం, జచ్చి నరకవాసమునకుఁ జనినతనయు నేఁ
దెచ్చి మగుడంగ వే నీ, కిచ్చెద వగ పుడుగు మింక నేనియు నధిపా. 264

వ. అని చెప్పి యేనును. 265

మృత్యువులచేఁ జచ్చినసువర్ణష్ఠీవి నారదువలనఁ బునర్జీవితుఁ డగుట.

క. ధ్యానమున నస్మోయికిఁ దగు, దీవన యిచ్చుటయు నడుగుదెంచె సువర్ణ
ష్ఠీవి గడు నద్భుతమ్ముగ, నావిభుఁడుం బ్రమోదసంభృతాత్ముం డయ్యెన్. 266

తే. అతని పీడల్కఁని సంప్రీతినయుగుచుండి, యింద్రుచేత గాదిదివినుమక్కువారుఁ
జంప నింద్రుండు పడుపడుగాడు మఱియు, నలడు నీ వని చెప్పితి నసుమతీశ. 267

వ. ఏనుబోయినకొండొకకాలంబునకు నాఖండలుం డక్కుమారుండుదస్యు నిగులు
నని శంకించి చంపింపం దలంచి నన్నుం బర్వతునిం దలంచి పురుహూతుఁడు బృహ
స్పతితో విచారించిన నతం డతనిభయుం బుడిపి నతండును గిన్న్యం బగుట
నబుద్ధికం బైనవజ్రంబు నాలోకించి నీవు శార్దూలరూపంబున సృంజయసుతుం
డగుసువర్ణష్ఠీవిం జంపు మనుటయు నప్పని పూని యవ్వసనసమయంబున. 268

సీ. సృంజయుం డుజ్జ్వలశ్రీసముల్లాసప్రహర్ష మొప్పంగఁ బ్రియాంగనలును
దానుఁ గుమారుండు యుక్తముగ భాగీరథీతీరకాంతారప్రదేశనిత్య
వననేచ్ఛ మెయి నుండి కుసుమచయముఖబహువిధకేళితత్పరత నొంది
యుండుతలంపు లేకుండ నద్దంభోళి పంచన నరయుచుండఁ బొంచి నిలిచి

తే. తెలుపుగాం బిశార్దూలమైయుఁ లేచి వాని, దేంద్రసమయు నుసమ్మానపంద్రతనయు
ప్రచ్చియంతర్హితంబయ్యెఁ జచ్చువాఁడు, దం [1]యాక్రోశమునయార్తనాదమెసఁ

క. విని సృంజయుండును బ్రియయుఁ, జనములు వే పాఱుదెంచి చచ్చినబాలుం [గ.
గని బహుళశోకపూర్ణంబున మునిఁగిరి విప్రలాపములు వెల్లెసఁగన్. 270

ఆ. అట్టియవసరమున నమ్మహీపతి నన్నుఁ, దలఁచె నప్పు డేను బలవిరోధి
మదివిరోధ ముడిపి మసలక వచ్చి యబ్బాలుఁ బ్రాణవంతుఁ బ్రమద మెసఁగ. 271

వ. ఉచితసల్లాపంబుల నించుకసేపు నిలిచి యన్నరపతి యనుమతి సేయ నరిగితి సు
వర్ణష్ఠీవియుం దండ్రికి సంతసం బెసఁగు తెఱంగునం బ్రవర్తిల్లి యతనిపిమ్మటం
బృథ్వీభారంబు పూని శిష్టానుగ్రహదుష్టనిగ్రహంబులు నడపుచు జన్నంబులు
సేయుచు శతాధికసహస్రవర్షంబులు రాజ్యంబు సేసె నని చెప్పి నారదుండు
వెండియు. 272

చ. హరియుఁ బరాశరాత్మజుఁడు నాదరణాత్మయుఁ బొంకక సవి
స్తరత నుపన్యసించినవచఃప్రకరంబు మహార్ఘ సమ
ప్పురమహితోపదేశములు పాటిగఁ బట్టి [2]వసుంధరాధురం

1 యాక్రోశనార్తనాదంబు సెలఁగ. 2 మహావసుంధరా.

ధరణి మొనర్పు మయ్యెడు నుదాత్తయశంబును ధర్మవృద్ధియున్. 273

వ. అనిన నజాతశత్రుం డూరకున్నం బరాశరపుత్రుండు పరమకరుణావిధేయ
చిత్తుం డై యతని నుద్దేశించి. 274

సీ. క్షత్త్రియులకుఁ బ్రజాసంరక్షఁ గడచిన ధర్మంబు గలుగునే దానివలన
వేదసంచోదితవిప్రకర్మంబులు లెస్స లయ్యెడు నవి లేక యున్నఁ
జెడిపోవు లె స్సైనఁ జెడినను రాజున కగుఁ బుణ్యపాపంబు లగ్గలములు
గాన [1]జనాభిరక్షణ మొనరింపుము నాపుడు సన్నరనాథుఁ డిట్లు

తే. మీరు సెప్పంగ నురియాటమేలె రాజ్య, కాంక్ష నగిలియేఁ జంపంగఁ గాని యట్టి
వారిఁ బలువురఁ జంపినప్రూరతాపి, శేష మాత్మ దహించుటఁ జేసి కాక. 275

వ. అనిన విని యమ్మునిపతి యమ్మహీపతి కి ట్లనియె. 276

చ. మనుజులు సేయ నెవ్వియు సమస్తము నీశ్వరునాజ్ఞఁ జెల్లెడు
న్వినుము కుఠారపాణి ధరణీరుహముల్ నఱకంగఁ బాప మొం
దునొ కుఠారముల్ జనులు దోసముఁ బొందరు కర్త యీశ్వరుం
డనియెడినిశ్చయంబు దృఢ మై మది నిల్చినఁ జాలు భూవరా. 277

వ. కర్మఫలం బీశ్వరునియతియ తదర్పణబుద్ధిసహితంబుగాఁ బ్రబుద్ధులు వేదచో
దితకర్మంబు లనుష్ఠింతురు. 278

తే. ఒప్పకున్నను నాత్మకులోక్తకర్మ, మూర్ధ్వగతిఁ జేర్చుఁ బరకర్మ మొప్పెనేని
నార్యజనములు గిల్బిష మండ్రు దానిఁ, గాన నడపుము నిజవంశకర్మ మధిప.

క. అరివధము పాప మని మది, నెరమెర గలిగినను దగినయెడఁ జేయుము భూ
వర ప్రాయశ్చిత్తము గృహ, [2]ధుర యుడుగుట మేలె కీడుతోఁ జన నగునే.

వ. అనుటయుఁ గౌంతేయాగ్రజుండు సాత్త్వతేయునాననం బాలోకించి పుత్త్ర
లుం బౌత్త్రులు నన్నలుం దమ్ములు జనకులుం దాతలు మామలు గురువులు సం
బంధులు సఖులు నల్లురు బావలు మఱందులు మఱియుఁ బవిత్త్రులగు ధాత్రీప
తులు నాచేత మడిసిరి తదీయస్త్రీజనంబులు పతి సుత సోదర పితృమరణశోకసం
తాపాతిశయంబునం బలవించి పలవించి ప్రాణంబులు విడుతురు గావున దాని
సూక్ష్మంబుగా విచారించిన వనితావధపాతకంబునుం బాటిల్లు నెయ్యది కడగా
నిష్కల్మషుండ నగుదు నను [3]వగడున మునింగినమనంబు మహీంభరణంబున
కెట్లు సొచ్చు నుగ్రం బైనతపంబునం దనువు దొఱంగుటదక్క నొండువిధంబు
నాకుం జూడ లేకున్న యది యనినవిని యమ్మునీశ్వరుండు నిజబుద్ధి నిపుణంబుగా
నిరూపించి యన్నరపతి కి ట్లనియె. 281

సీ. విడువు ముమ్మలికంబు వినుము నీ చెప్పిన యందఱు భూముల కాసపడియుఁ
బెంపును దేజంబుఁ జేకొను గోరియు నీసున సమరంబు సేసి చచ్చి

---

1. ప్రజాభిరక్షణ. 2 ధుర ముడుగుట...జా నగునే. 3 వెడంగున.

రాజని కిల్బిషం బగునె నీ కట్లును గాక వారల నెట్టి కర్మగతులు
మృతులఁ గావించెనో మఱి నెఱుంగుదె వాని నెఱుఁగుఁ గాలుఁడు చావ నేరి కెద్ది
తే. తఱి యతం డప్పు డెగటాప్ప దాని నీవు, సేసినాఁడవుగా మదిఁ జింత సొనిపి
యుడుకు టొకట్టి దీనిపై నొల్ల గృహము, విడుతుఁ గాకను టిది పెద్దవెట్టి యధిప.
క. నేర్పరి పెక్కువిధంబుల, నార్పఁగ బొమ్మలు గడంగి యాడెడు చందం
బేర్పడఁ గాన్పుము కాలస, మర్పితకార్యకరులైన మానవుల దెసన్. 283
వ. నీకుం బాపంబునకుం బని లేదు పని గా కుండుంగాక. 284
క. [1]ఇచ్చుకృపకల్మి యొప్పదె, చచ్చిన నరపతులయేలు జనపదములు నీ
విచ్చెదవు గాక మనమునఁ, బొచ్చెము లేక తగ వారిపుత్త్రుల కధిపా. 285
ఆ. కొడుకు లేనిచోటఁ గూఁతుఁ బ్రతిష్ఠింపు, దానఁ జేసి వారి తల్లు లధిక
హర్ష మొందుదురు ప్రియంబును నీకగుఁ, బుణ్యమును యశంబుఁ బొందు నిన్ను.
మ. అనుమానింపకు తోడఁబుట్టువులు గారా తున్మి తూఁటాడె నెం
దును క్రొన్నెత్తురు చేఱులై పఱవ నింద్రుం డుగ్రతన్ దైత్యులన్
మును లవ్వీగు భజింపరే క్రతువులం మోదంబుతో నమ్మహా
త్మునిఁ జేయింపరె యూర్ధ్వలోక మది గాదో యేలఁడో నాకమునన్. 287
శా. నీవున్ ధర్మవిరోధులైన జనతానిందాత్ములం బుణ్యమా
ర్గానుష్ఠంభము దేజరిల్ల నృపవంశాచార మొప్పారఁ దో
ర్దైసింహసుజ ఉల్లసిల్లఁగ మహోగ్రాజిం దెగం జూచి తా
దేవాధీశుఁడపోలె శిష్టపరిషత్సేవ్యుండవై తాపనిన్. 288
ఆ. పలయు నేని యధిప వాసవుచాడ్పునఁ, గ్రతుపయుండ వగుము రాజధర్మ
కలితమైన పుడమి గైకొమ్ము తొలిదొలి, యశ్వమేధయాగ మాచరింపు. 289
వ. అనిన విని యంతట వేఱిన దెందంబుతో ధర్మనందనుం డెట్టికర్మంబులు పాపం
బు లేవాకంబున కర్హి ప్రాయశ్చిత్తంబు మునీంద్రా యెఱింగింపవే యనుటయు
నతనికి నమ్మహాత్ముం డిట్లనియె. 290

కృష్ణద్వైపాయనుఁడు ధర్మజునకు ధర్మాధర్మంబు లెఱింగించుట.

ఆ. ఆగమోక్తకర్మ మాచరింపమియు ని, షిద్ధమైనదానిఁ జేయుటయును
బ్రాహ్మణులు ధరణిపాలురేని చెప్పుదురు పాపములుగ బోధ్యతతికి. 291
వ. ఇది కల్మషసామాన్యనిర్దేశంబు విశేషంబు వినుము. 292
సీ. ఆదిత్యునుదయాస్త[2]మయకాలములనిద్రఁ బొందుటయును బాత్రభూతుఁడింటి
కరుగుదెంచినఁ బూజ యాచరింపమియును బరదారగమనంబు గురుల కెదురు
సేఁతయు గ్రామంబు సెఱుచుటయును వేదవిక్రయంబును రసవిక్రయంబు
భృత్యుఁ గ్రోవమియు నసత్ప్రపచారంబు గహనదాహము నన్యకర్మకృతియుఁ

1 ఇచ్చుఁ గృపకల్మి. 2 మగుకాలముల.

తే. దనదుకర్మంబు విడుచుటయును వృథాప
శుప్రహారణంబు మేదినీసురులకలిమిఁ
గొనుటయును శరణార్థిఁ జేకొనమి విప్ర
వధయుఁ బాపంబు లందురు బుధజనములు. 293

వ. పాపంబులుం బోలె నుండియు దూష్యంబులు గానివానిం జెప్పెద నాకర్ణింపుము.

క. దురమునఁ గైదువుఁ గొని తనుఁ, బొరిగొన నేతెంచునట్టిపురుషుని వేదాం
తరహస్యవేది యయినను, బొరిగొనినను [1]గిల్బిషంబు వొందదు వత్సా. 295

క. ధరణీసురవిత్తము నపహరింపఁగాఁ గని వధించు నతఁడు దురితముం
బొరయఁ డొకయించుకయు నని, నరేంద్ర చెప్పుదురు ధర్మనానార్థవిదుల్.

క. జీవితసంశయవేళను, భూవర యొం డన్నపానములు దొరకమిఁ గల్
ద్రావినఁ గల్లగు టెఱుఁగక, త్రావిన నద్దురిత మధికధర్మమునఁ జెడున్. 297

క. గురుసంరక్షణమునకును, బరమాపద గ్రునయెడను బ్రాహ్మణధనముల్
విరహితములు గాఁ బఱచోఁ, జొరఁగా నగు ముచ్చిమికి వసుమతీనాథా.

తే. ప్రాణహాని దప్పించుచోఁ బరిణయంబునందు గురుజనకార్యార్థమయ్యు నంగ
నాజనముతోడిసంభాషణమున సర్వధనముఁ జెడియెడు నెడఁబొంకిఁ జను నృపాల.

క. కలలోనఁ జరమధాతు, స్ఖలనము గలిగినను బ్రహ్మచర్యము సెడ దు
జ్జ్వలవహ్ని నేయి వేల్చినఁ, దొలఁగుం గిల్బిషము దురితదూరచరిత్రా. 300

ఆ. అన్న పతితుఁ డైన నటుగాక సన్న్యాసి, యయ్యెనేని తమ్ముఁ డాతఁ డుండ
దారసంగ్రహంబుఁ దాఁ జేసి పాపంబుఁ, బొరయఁడండ్రు బుధులు కురువరేణ్య.

తే. అడవి గోవులకై కాల్చుటధ్వరమునఁ, బశువుఁ [2]జంపుట దాన మపాత్రభూతుఁ
డగు టెఱుంగక యిచ్చుట దగనిబంటుఁ, బ్రోవకుండుట గీడులు గావు వత్స.

వ. తపంబుల దానంబుల మఱియునుం దగినపుణ్యకర్మంబులనుం బాపంబులు పరిక్షీ
ణంబు లగుననునివిసామాన్యవచనంబులు ప్రాయశ్చిత్తవిశేషంబు లెఱింగించెద.

వ్యాసుఁడు ధర్మజునకుఁ బ్రాయశ్చిత్తవిశేషంబు లెఱిఁగించుట.

సీ. వినుము కర్మము దెల్పుచును గపాలంబున నెత్తికభైక్ష్యాన్న మేకకాల
మశనంబు గొనుచు ఖట్వాంగచిహ్నము బ్రహ్మచర్యంబునై యధశ్శయన మాచ
రించుచు నిట్లు పండ్రెండువర్షంబులు వ్రతవృత్తి నడపంగ బ్రహ్మహత్య
కిల్బిషంబు దొఱంగుఁ గృచ్ఛ్రముల్ నడపిన నాఱువత్సరముల నడఁగు మూఁడు

తే. హాయనంబులు నడపఁ జాంద్రాయణములఁ, బోవు నిష్ఠానిరతి మాసభోజియైన
నబ్దమునఁ బాయు నటుగాక యశ్వమేధ, యాజి యగునేని వలదు భిక్షాదులధిప.

క. అవనీశ యశ్వమేధము, నవభృథమున నీరఁ గ్రుంకి యన్యుఁడు శుద్ధుం
డవుఁ బాపుఁ డైనఁ దత్క్రతు, విశేషము లోకపూజితం బగు టరుదే. 305

---

1 పాతకంబు. 2 జంపుటయును దానపాత్ర.

తే. పుష్టిగోలక్షు యొండెఁ గాంభోజవాజి,శతక మొండెను భూసురతతికి నొసఁగఁ
బాయు [1]బ్రాహ్మణార్థాహవప్రాణహాని, నైన నొందెను జెడు బ్రహ్మహత్యకీడు.
సీ. కల్లుద్రావినపాతకం బఱి యగ్నివర్ణము గాఁగఁ గాఁచి పానంబు సేయఁ
గను మూసి యుఱుకంగననలంబుఁ జొర మహాప్రస్థాన మాచరింపంగఁ బాయు
నట్లును గాక బృహస్పతిసవన మన్క్రతు వొనరించిన నతివిశిష్ట
భూమిదానమునను బోవు [2]నక్కి గురుతల్పగుం డనలప్రతప్త మైన
ఆ. యాయసాంగనాంగ మాలింగనము సేసి, యైనఁ గోసి కరమునందు మేహ
నము ధరించి యంబరముఁ జూచు చరిగియే,నియును జచ్చి యఘముని స్తరించు.
క. గురుతల్పగుండు రణమున, గురునరు నై చచ్చియేని కురువర ధరణీ
సురులకు సర్వధనము భ,క్తి రతి నొసఁగి యేని పాతకిత్వముఁ దొఱఁగున్. 308
క. ధరణీసురసువర్ణము నప,హరించినతఁ డంతకనక మట్టిద వినయో
త్తరుఁ డై మగుడఁగ నిచ్చినఁ, బరిహృత మగుఁ గల్మషంబు పౌరవముఖ్యా.
క. అన్యస్త్రోపచారకలనం,బునఁ బుట్టినపాతకంబు వోవుం దా నె
వ్వని నపచరించెఁ దగ నా,తనిఁ బ్రీతుం జేయ ధర్మతత్త్వప్రవణా. 310
క. గురువునకు మాఱు వల్కుటఁ, బొరసినకల్మషము పాసిపోవు నతనికిం
బరితోషముగా వినయపు, వెరవున నుపహార మిచ్చి వినతుం డయినన్. 311
క. పరదారగమనదోషము, పరిహృత మగు నొక్కయేఁడు పరమనియతుఁ డై
చరియించినఁ గృచ్ఛ్రంబులు, గురుకులజలనిధిశశాంక గుణమణినికరా. 312
ఆ. వావి గానియట్టివనితఁ బొందినపాప, మాఱునెలలఁ బాయు నార్ద్రవస్త్ర
ధరణభస్మశయనపరతఁ బాటించుచు, నియతి నుండె నేని నృపవరేణ్య. 313
క. పరపురుషసంగమంబునఁ, బరిహృత యై యున్నయట్టిభామిని శుద్ధిం
బొరయు రజస్వల యై కం,చరయఁగ భస్మమునశుద్ధ మైనవిధమునన్. 314
ఆ. నఱకఁ దగనిమ్రాను నఱికినఁ దిర్యగ్వ,ధంబుఁ జేసినను నఘంబుఁ బాచి
కొనునరుండు మూఁడుదినములు దనచేఁత, పలుకుచును సమీరభక్షుఁ డయిన.
వ. అని చెప్పి వెండియు. 316
క. మితభోజి యై వివిక్త, క్షితి సావిత్రీజపంబు సేయునది యహ
స్థితియు నిశాసీనత్వము, మఱి నేమఱ కట్టు లైన మాను నఘంబుల్. 317
తే. పుణ్యకర్మముల్ సేయుచు భూసురులకు, వివిధధనములు ప్రీతితో వినయ మొప్ప
నొసఁగుచుండెడువారు పూర్వోపచితము, లైనకిల్బిషములఁ బాతురవనినాథ.
క. విను మాస్తికతాశ్రద్ధా, వినయంబులు గలుగువారు వీనికి నెల్లన్
జననాథ యర్హు లవి లే,నినరులు పాపములఁ దొలఁగ నేర్తురె యెట్లున్. 319
వ ఆస్తికతాశ్రద్ధావినయంబులు నీకు సహజంబులుగావే కావునఁ బ్రాయశ్చిత్తంబు

1 బ్రాహ్మణారము నిజప్రాణ. 2 బాపము గురు.

లల్పంబు లైనను బాపంబులం బాపనోపుఁ బాపంబో యని శంకించుకర్మం
బును భారతయోధవధంబ కాదె యది యాత్మరక్షణంబునకై చేయుటం జేసియు
నుత్తమక్షత్త్రధర్మం బగుట నిరూపింపం [1]బాపత్వంబుం బొరయకున్న యది
యట్లుంగాక భవదంతఃకరణంబున జనియించినకరుణయుం బశ్చాత్తాపంబును
నిన్నుం బరిశుద్ధునిం జేసె నీవు ప్రాణబాధకంబు లగుతపశ్చరణంబులకుం జొరం
జూడకుము కురుకులచూడామణిత్వంబునకు మూలం బయినమహీపాలనం
బాచరింపు మనిన నబ్బాదరాయణుతో నమ్మేదినీరమణుం డపేయంబులు
నభోజ్యంబులు నెయ్యవి యపాత్రభూతపురుషు లెట్టివారు మహాపురుషా
యెఱింగింపవే యని యడిగిన నతం డి ట్లనియె. 320

క. తురగియు నుష్ట్రియు ఖరియును, గురిసినదుగ్ధములు నింద్యకోటిగణితముల్
ధరణీసురాదిజను లప్పారుపునఁ బోయిన నఘంబుఁ బొందుదు రధిపా. 321

సీ. మానుషీక్షీరంబు సీనినదినాళ్లలోనిధేనువులపాలును నపేయ
ములు ప్రేతవిషయాన్నమును సూతకాన్నంబుఁ దలవరియన్నంబుఁ గులటయన్న
మును వనితోపజీవనశీలునన్నంబు నా గడు పాడెడునట్టివాని
యన్నంబు జూదరియన్నంబు సూనరియన్నంబు బహిష్కృతునియన్న
ఆ. మును నిజాగ్రజునకు మును పెండ్లి యాడినపురుషునన్నమును నభోజ్య మండ్రు
నంబయన్న మధికనిందాస్పదంబు పర్యుషితశుష్కములను నుడుగ వలయు.

క. విను సుతతోఁ గూడఁగఁ దెచ్చినయట్టిది యొద్దియును భుజింప రభోజ్య
త్వనిరూపణనిపుణత గల, మనుజోత్తము లఖిలలోకమాన్యచరిత్రా. 323

క. పులగముఁ బాయస మట్టులుఁ, బలలము నర్చనకుఁగాక పక్వము లయినం
గలుగు నభోజ్యత్వము విచ్చలవిడి వంటకము సేసి చనదు భుజింపన్. 324

వ. అని వెండియు. 325

తే. అతిథిపితృదేవతాపూజ లాచరించి, కాని గృహమేధులకు భోజ్యమైనఁ గుడువఁ
దగదు యజ్ఞశిష్టం బమృతంబు గాఁగ, నార్యజనములు సెప్పుదు రధిపవర్య.

క. ఆలును బిడ్డలు బంధులు, నై లీలఁ జరించుచును గృహస్థుఁడు దత్త
ల్లోలత్వరహితచిత్తత, మేలుగ నలవఱుప వలయు మీఁ దెఱిఁగి నృపా. 327

కృష్ణద్వైపాయనుఁడు ధర్మజునకు నపాత్రపురుషుల నెఱింగించుట.

వ. అని యిట్లు చెప్పి యపాత్రభూతపురుషుల నాకర్ణింపు మని పలికి. 328

సీ. పాడియు నాడియు బ్రదుకువాఁడు బరిహాసకుఁడు గుజ్జును నంగహీనుఁ
మత్తుని మ్రుచ్చు నున్మత్తు నపుంసకు జెపఁటిమాటలఁ దేల్చుమనుజుఁ గులము
చాలమి వేదంబు చదువమి నిజవృత్తి హాని దుర్వృత్తి గలట్టివాని
దానపాత్రంబులు గా నియ్యకొనరు పెద్దలు దీనుఁడును విపద్బాధితుండు

1 బాపంబు బొరయ.

తే. సిరి కర్థులు దయఁ బేర్మి నిచ్చుచోట, [1]నైన నవగుణ మెక్కుడై కానఁబడిన
నిందితాత్ముల కిచ్చుట నిష్ఫలంబు, పాత్ర నిశ్చయ మిట్టిది పౌరవేంద్ర. 329

క. శిల చేసిన ప్రాను దెప్పగ, జలనిధిఁ గడవ దొరఁకొనినచాడ్పగుఁ బాత్రం
బులు గానియెడల దానం,బులఁ బాపము నిస్తరింప బుద్ధిఁ దలఁచినన్. 330

ఆ. పునుకఁ గుక్కతిత్తిఁ బోసినపాలు నీ,ళ్లధికనిందఁ బొరయు నట్లు దుష్ట
మైన యపాత్రవిషయమగుసిరిపృథివీశ,యిచ్చుచోటఁ బాత్ర మెఱుఁగవలయు.

తే. పండునకు బిడ్డ నిచ్చినచంద మొందు, బూదిలో నేయి[2]వేల్చుటఁ బోలు నోటి
కడవసీళ్లులు పెట్టినకరణి యగు న,పాత్రజనులకుఁ బెట్టుట పౌరవేంద్ర 332

క. దానవిధి యరయ నసమా,చీనం బగు నేని కీడు సేయుం గురుధా
త్రీనాథ మఱియుఁ బాత్రం, బైనను గొన్నతని కిచ్చునతనికి నట్లున్. 333

క. కావున విను పాత్రము మే, లై విహితాచరణసౌమ్య మగు దానము ధా
త్రీవర దాతృదాతలఁ, దా వెలయించు భువనద్వితయసంజకతన్. 334

వ. అని చెప్పి యనుసిరు బుద్ధులు సెప్పం జొచ్చి సంతోషరూపంబునం గీడుమే లెఱింగించి నిష్ఫలుకులు పాఱిగాఁ గొని విహితానుష్ఠానపరుండ వగు మనుటయు నమ్మనుజపతి యమ్మునిపతితో మహాత్మా భవదనుగ్రహీతంబులైనయువ్వాక్యంబులు హర్షంబు నావహించె నెప్పాట ధర్మం బగుమార్గం బవలంబించి రాజ్యతంత్రంబు నడపి యశుభంబునం దొడరక జయింతు నట్టితెఱంగు గలుగం గృపసేసి రాజధర్మంబులుం దక్కనుం గలుగువర్ణాశ్రమధర్మంబులు నాపద్ధర్మంబులును లోనుగా నెఱుంగం దగుధర్మంబు లెల్ల నెఱింగింపవె నాకుం జూడ రాజ్యంబును ధర్మచర్యయును బరస్పరవిరుద్ధంబు లయిన ట్లున్నవి గావున నివ్విధంబున విన్నవింప వలసెనని చెప్పుటయు నత్తాపసోత్తముండు ప్రీతచిత్తుండై యతండు విన నారదుతోడ నీభూపతి భీష్ముపాలికిం బోవలయు నయ్యార్యవర్యుచేత సకలధర్మంబులు వినువాఁ డగుట యస్మాప్రకారం బనప్పుడు నారదుం డిది లెస్స యని పలికి నప్పరాశరపుత్రుం డయ్యజాతశత్రున కిట్లనియె. 335

ఆ. కురుపితామహుండు గురుబుద్ధి నింద్రాదు,లకును మాననీయుఁ డకుటిలాత్మ
కుండు పరశురాముకోదండవిద్యానిధి, సుగుణములకు నెల్లఁ జొచ్చినిల్లు. 336

క. సురతటినీపుణ్యసుతమో, వరమున జన్మించినాఁడు దాత్తవ్రత త
త్పరుఁ డతని కెల్లధర్మముఁ, గరస్థలామలకసన్నికాశం బధిపా. 337

క. చ్యవనుఁడు మార్కండేయుం,డు వసిష్ఠుఁడు లోనుగాఁ బటుప్రాజ్ఞులు గా
రవమున వినిపింపఁగఁ దెలి,య వినియె ధర్మప్రపంచ మతఁ డఖిలంబున్. 338

తే. శాంతమానసుఁడై నయాశాంతనవుఁడు, విస్మయావహచరితుండు వినుమువలసి
నపుడువిడుచుటకై ప్రాణమాఁగినాఁడు, గాదెయొరులంతవారెందుఁగలరెవరులు.

1 గాక యవగుణ. 2 వేల్చిన పోల్కి.

చ. అతనికి నీపయిం గరుణ యగ్గల మట్లగుటం గురుత్తమా
పతివర పొమ్ము నీ వతనిపాలికి నాతఁడు నిన్ను సంప్రబో
[1]ధితుఁడుగఁ జేయు ధర్మములు దేటపడంగ నుపన్యసించు మా
మత మిది దీనఁ గీర్తియు సమంచితధర్మముఁ బెంపు నొందెడున్ 340

వ. అయ్యుత్తమోత్తమునకు నూర్ధ్వలోకగమనంబునకు సమయంబాసన్నంబగుచు వచ్చెం దడయ కట్లు సేయు మనిన విని యవ్వసుమతీపతి మునీంద్రా బహుబంధువధపాతకం బాచరించి యమ్మానసీయాత్మునెదిరి కెట్లువోదు నట్లుం గాక యకృత్రిమసమరశీలి యగుసద్గుణశాలిం గృత్రిమసమరంబునం గూల్చి క్రమ్మఱ నమ్మహాత్ముమొగంబు సూచి నాకు ధర్మంబు లుపదేశింపవే యని యడుగ నేర్తునే యనుటయు నజ్జననాథునకు జనార్దనుం డి ట్లనియె. 341

తే. ఇంతనిర్బంధ మేటికి నిమ్మునీంద్రు, పనుపు సేయుదుగాక యిప్పాట నెల్ల
పెనుపులకుఁబాత్రమయ్యెదు ననటతోడ, నెద్దిగూరును నేలపుణ్యమున కేఁగుమిపుడు.

వ. మరల గాంగేయుకడకు వత్తు మది మేలు లె మ్మని పలికి యుండియు. 343

తే. తమ్ములును విప్రవరులును ధరణిఁ గల్గు, బహువిధంబులప్రజలును బార్థివేంద్ర
చాతకప్రకరములు పర్జన్యుఁ గోరు, నట్లు నినుఁ [2]గోరు టతికృప నాదరించి. 344

వ. ఈసర్వజనంబులమనోరథంబులు సఫలంబులు సేయు మని ప్రార్థించె నివ్విధంబునం గృష్ణ కృష్ణద్వైపాయన నారదదేవలదేవస్థానవిష్ణులులోనుగాఁ బెక్కండ్రు పెక్కుదెఱంగులఁజెప్పినవాక్యంబులఁజిత్తంబుకెలంకదేలి కౌంతేయాగ్రజుండు రాజ్యభారనిర్వహణోత్సాహం బంకురింప శిశిరాంశుగమనసమయకమలంబు ననుకరించునాననంబుతో నవ్వాంశర్యప్రముఖమునివరులకుం బ్రదక్షిణంబును బ్రణామంబును నాచరించి వారలవలన ననుమతింహానుజ్ఞయు వివిధాశీర్వాదంబులుం బడసి పెలింగె వారును నిజస్థానంబులకుం జనిరి తదనంతరంబ. 345

సీ. దేవభూదేవపూజావిశేషము లాచరించి యక్కురుకులశ్రేష్ఠుఁ డుర్వి
నెడనెడ బ్రుంగుడుపడి యున్న రాజులు ననుదెంచి కనునవసరము వేచి
యునికి కృష్ణునిచేత విని పూసి తోడి కట్టి కొలువిచ్చి మణిహేమకుంజరాశ్వ
కాంతాదు లగుతగు కానికల్ గైకొని యానృపాలురకుఁ బ్రియం బొనర్చి

తే. యమ్ముకుందుండు వారును దమ్ముగమియుఁ
దక్కుఁ గలబంధుమిత్త్రులు ధౌమ్యముఖ్య
సూరిజనములు [3]బలయుంగఁ దారకముల
మధ్యమునఁ బొల్చుచంద్రునిమాడ్కిఁ బొల్చె. 346

వ మఱునాఁడు [4]కల్యంబునం గాలోచితకృత్యంబు లాచరించి ధవళాసులేపసమాల్యవస్త్రాభరణంబుల నలంకృతుం డై. 347

---

1 ధితునిఁగఁ. 2 గోరుదురుకృపనాదరించి. 3 బెరయంగఁ. 4 కాల్యకరణీయంబులు నిర్వర్తించిధవళా.

క. నవ మగు రథమున షోడశ, ధవళహయములఁ బూన్పఁ బనిచి ధరణీపుఁడు విధుం
డవికళసుధాంశుం బె,క్కువిధము దోఁపంగ నెక్కెఁ గురువంశనిధీ. 348
శా. సారథ్యంబు వహింప భీముఁడు సితచ్ఛత్త్రంబు గాండీవి సె
ల్వారం బట్టఁగఁ జామరల్ గవ లిడన్ హారిప్రభం బయ్యె న
న్నేలిం దేవరు నగ్నిపంచకము వేదిం బొల్చిన ట్లొప్పు రం
భోరాశిధ్వనిపోలెఁ దూర్యనికరంబుల్ మ్రోసె నొక్కుమ్మడిన్. 349

ధర్మరాజు సపరివారంబుగా గరినగరంబు ప్రవేశించుట.

వ. ఇట్లు నితాంతకాంతప్రకారుం డై పాండవాగ్రజుండు పాండురాజాగ్రజు నతని
దేవిం బ్రభూతాందోళికారూఢులం జేసి పురస్కరించుకొని శైబ్యసుగ్రీవమేఘ
పుష్పవలాహకంబు లనువాహంబులు పూనినరథంబున సాత్యకిసహితుండయి
వెలుంగుచున్నని బిఱిందిదెసం బెట్టికొని యతనికెలన మనోజవంబు లగు
హయంబులం బూన్చినయుదాత్తస్యందనంబున యుయుత్సుం డరుగుదేర సుచిత
వాహనారూఢుం డై విదురుండు కుంతీప్రముఖకురుస్త్రీజనంబుల నందలంబుల
నిడికొని వెనుక నడవ నరేంద్రులు నానాముఖంబులం దమతమసేనలతోడం
గూడఁ గొలిచి చనుదెంచు చుండం జనునప్పుడు. 350
క. ద్విరదంబుల నరదంబులఁ, దురగంబులఁ గాల్బలములఁ దూర్యంబుల [1]సీ
గురులఁ గొడుగులఁ బడగల, బరిస్ఫురిత మయ్యె నతనియానంబు గడున్. 351
వ. మఱియును. 352
క. వందిజనులఁ [2]బాఠకులం, గ్రందుకొనం బొగడఁ జదువఁగా మాగధు లా
నందముగఁ బాడ సుచితపు, మందత్వము గమనమునకు మహిమ యొనర్పన్.
వ అన్నరనాథుండు నడచి నాగనగరంబును బ్రవేశించె నంతకు మున్న యందలిజనం
బులు [3]గలుపడఁగలను దోరణంబులను గ్రముక కదళీస్తంభ పూర్ణకుంభస్థాప
నంబులను గస్తూరికలయంపులను గర్పూరముగ్గులను బుష్పోపహారంబులను
బ్రాలంబమాలికలను నొప్పుమిగులనప్పురం బలంకరించి యాబాలవృద్ధంబుగాఁ
బరమాంబరాను లేపనమాల్యభూషణంబులం బొలిచి బహుళప్రమదంబున
సమదంబులగుసంచారంబులం జాగత్వవిశేషంబుల వహించి రక్కురురాజోత్త
ముండు రాజమార్గంబు దఱిసి చనుసమయంబున. 354
తే. హర్మ్యములనుండి పణ్యపుణ్యాంగనాని,కరము లక్షతయుతమౌక్తికములనేస
[4]లలుకఁ గల్పలతానిచయములు పుష్ప,వృష్టి పెల్లుగఁ గురిసినవిధముదోఁచె.
వ. అట్టియెడఁ జూడం బఱతెంచినపౌరజానపదజనంబులు. 356
సీ. దిగ్విజయంబునం దేజస్వి యయ్యె న నజాతశత్రుం డనఁ జను నితండె
రాజసూయమహాధ్వరము సేసి విప్రులఁ గనకరత్నాదులఁ దనిపె నితఁడె

1 సీదిరులం. 2 బరాకులు. 3 కలువడములను. 4 లాలుకఁ గల్పలతాచయంబులు సుపుష్ప.

నిత్యవ్రతంబుగా సత్యంబు పాలించు నిష్ఠ యస్ఖలితగా నెఱపె నితఁడె
ధర్మైకనిరతుఁ డితం డొక్కరుఁడ చుమ్మీయని పల్కుటకుఁ బాత్రమయ్యె నితఁడె
తే. బలముఁదగవునుధర్మంబు వెలయఁ బగఱ, ననవశేషంబుగాఁ దెగటార్చె నితఁడె
యనఁగ మఱియును వివిధకీర్తనలహర్ష,వచనముల నుల్లసిల్లురవంబు మిగిలె.

క. లావులు వెరవులుఁ దాల్ములుఁ, జేవలు నస్ఖలితములుగఁ జెల్లుపనులు నా
నావిధములఁ జేర్కొనుచుం, బావని నరుఁ గవలఁ బొగడుచుటురవ మెసఁగెన్.

క. వ్రతచర్యయు భాగ్యంబును, ధృతియు మతియు నరయ ద్రౌపదికి నెన యగుభూ
పతివల్లభా[1]జనము లే, క్షితిఁ గలరే యనురవంబు సెలఁగెం గలయన్. 359

వ. ఇట్లు పెల్లయినమ్రోఁతను దాంగితంబు లైననెగవుల పెంపువఁ బురంబు చంద్రో
దయఘూర్ణమానం బైనమహార్ణవంబు ననుకరించ నాధర్మరాజు రాజమందిర
ద్వారంబు సేరంజనిరయి నప్పుడు బహువిధంబు లగుశోభనద్రవ్యంబులు గరంబు
లం గొని భవ్యభూసురులును బుణ్యాంగనలును నెదుర్కొన వాని నెల్లం గై
కొనుచుం బ్రవేశించి యతం డేనుంగు మొగసాల నరదంబు డిగ్గి ధౌమ్యధృతరా
ష్ట్రపురస్సరంబుగా నభ్యంతరనివాసంబుసొచ్చి గృహదేవతలంబూజించి మగుడ
బహిరంగణభూమికివచ్చి [2]నగరదేవతాపూజలు సేయింపం దగువారలం బనిచి
బ్రాహ్మణసంఘంబులం గానిపించుకొని కనకంబులును గోవులు మొదలైన వివిధ
వస్తువులు నొసంగ నప్పు డాశీర్వాదనాదంబులను శంఖభేరీప్రముఖమంగళ
తూర్యరవంబులను రోదసి పిక్కటిల్లెఁ దదనంతరంబు నిశ్శబ్దం బై యున్నసకల
జనంబులును నజ్జనపాలునాననం బాలోకించుచుండ నట్టియెడ దుర్యోధన
సఖుం డైనచార్వాకుండనునొక్కరక్కసుండు విప్రాకారంబుగైకొని త్రిదండి
వేషం బలవడ నయ్యవనీదేవతాకోటిలో నిల్చి యన్నరనాథున కిట్లనియె. 360

చార్వాకుం డనురాక్షసుఁడు బ్రాహ్మణనిగ్రహంబునఁ జచ్చుట.

చ. వినుము నరేంద్ర సర్వ మగువిప్రజనంబును గూడి నన్నుఁ బం
చినవిధ మీతఁ డేటిపతి సేసినపాపము పెద్ద చంపుచో
జనకుఁడు భ్రాత పుత్త్రుఁ డనుశంక యొకించుక లేదు సద్గురుం
డనియెడికొంకు బుద్ధి నిసుమంతయుఁ బుట్టదు వీనిఁ గాల్పనే. 361

వ. అను మని రని పలికి వెండియు. 362

ఆ. ఇట్లు శిష్టజనము లేవగింపఁగఁ జేయు, రాజ్య మేల బంధురాజి నెల్లఁ
బొలియఁ జేసి [3]యెట్టి భోగంబు లనుభవిం,చెదవు కల్మషంబు చిక్కె నీకు.

వ అనిన విని యవ్విప్రు లత్యంతవ్యథితాంతఃకరణు లగుచు నొండొరుల మొగం
బులు సూచి యిట్లు పుట్టం బని యేమి యనువచనంబులతోఁ దిరుగుడుపడిరి
ధర్మనందనుండు లజ్జావనతవదనుం డై యూర కుండి వారలవలను గనుంగొని

1 జనం బీ,క్షితిఁ గలదే. 2 నగరంబున దేవతాపూజనంబులు సేయింపం. 3 తెట్టి.

కేలు మొగిచి ఫాలభాగంబునఁ గదియించి యి ట్లనియె. 364

తే. మ్రొక్కి వేఁడెద నను మీరు దిక్కరింప, కాదరింపుఁడు మునిసమూహానుమతుఁడ
నై వినిశ్చయపరికలితాంతరంగ, వర్తనముతోడ నిచటికి వచ్చినాఁడ. 365

వ. అనవుడు భయసంభ్రమభరితు లగుచు నాభూసురులు దేవా యీవాక్యంబులు మావలనం బుట్టినవి గావు ఇది యేమియో కాని నీ వుత్తమక్షత్త్రధర్మంబున సముపార్జించి[1]న యుజ్జ్వలశ్రీ సుస్థిరతం బొందెదు మని యతనికి నాశ్వాసం బొనర్చి యమ్మాయాభిక్షుపు నాలోకించి పరమబోధంబున నప్పురుషాధము నెఱింగి యమ్మహీపాలుతో వీఁడు దుర్యోధనసఖుం డగు రాక్షసుండు సన్న్యాసి వేషంబున నేతెంచి యతనికి హితం బాచరించువాఁడై యీదుర్వచనంబు లాడె నీకుక్క మొఱఁగినయంతన పాలమున్నీరుం బోని నీకుం గలంగ నేల ధర్మాత్ము లగుతమ్ములు పనుపు సేయం బూజ్యం బగుసామ్రాజ్యంబు వహింపు మని యాదరించి. 366

క. ఆరాక్షసుఁ గనుఁగొని కో,పారుణితనేత్రు లగుచు నవ్విప్రులు హుం
కారముఖరు లగుటయు నతఁ, డోరాకృతితోడ వాఁడు గూలెం బుడమిన్.

తే. బ్రహ్మతేజోనిహతి నిట్లు వడి మహాశ
నిప్రహతిపాతితోర్వీజనిభత నొంది
యున్న యద్దానవునిఁ జూచి యన్నరేంద్రుఁ
డలమినెంపు వహించెఁ దమ్ములును దాను. 368

వ. ఇట్లు ప్రీతుం డై యజాతశత్త్రుం డవ్విప్రసమూహంబునకు సవిశేషార్చనం బొనర్చి వీడుకొలిపె నప్పుడచ్యుతుండు బ్రాహ్మణస్తుతి సేసి యజనపతితో నిట్లనుఁ గృతయుగంబునం జాంభవుం డను దైత్యుండు తపం బొనరించి పద్మభవుండు ప్రత్యక్షం బయిన సకలభూతంబులవలనను నభయంబు వేఁడిన నద్దేవుండు భూదేవతల[2]కనిష్టంబు లైనపనులు సేయకుండువాఁడవు చేసితేని యదియ నీకుఁ దుదియునికి యని పలికి యవ్వరం బొసంగె నట్లు లబ్ధవరుండై వాఁడు గర్వించి గీర్వాణుల బాధింపం దొడంగిన వారు విరించిం గాంచి యారక్కసుండు సేయుబాధలు సెప్పిన నమ్మహాత్ముం డేను మున్న యెఱింగి యొనర్చినవాఁడ దుర్యోధనుం డను రాజునకు నెచ్చెలి యై యచ్చపలుండు తత్కార్యం బాచరింపం జొచ్చి మహీసురులకు మనోవ్యథాకరం బగుకర్మంబు సేయు నప్పని కారణంబుగా వారికోపంబునం [3]గూలంగలవాఁ డని పలికె నద్దానవుండు నేఁ డిట వచ్చి తనదుర్వినయంబున బ్రహ్మదండనిహతుం డై పడి యున్నాఁ డని చెప్పి యప్పీనుంగు వెడల వైపించి యాభూపాలు నుద్దేశించి వెండియు. 369

ఆ. మాలుకొన్నవారి నీలు సేయుము ప్రజ, నరసి మనుపు ధరణిసురులఁ బ్రోపు

---

1 నముజ్జ్వలశ్రీసుస్థిరతంబొందెదరని యతనికి నాశీర్వాదంబులొనర్చి. 2 కరిష్టంబులైన. 3 గూలునని.

మఖిలబంధుజనుల నాశ్రితులను సుఖ, వృత్తి నునుపు పెంపు వెలయ నధిప.

వ. రాజ్యాభిషేకశోభనం బనుభవింపు మని పలికి [1]యాభిషేచనికద్రవ్యానయనంబునకుం దగువారిం బనిచి బయలిపెద్దకూటంబున నమ్మహీపతికి మహోన్నతహేమమయసింహాసనంబు పెట్టించి వలయువారల కెల్ల సముచితసమంచితపీఠంబులు పచరింపఁ గవ్వడి నియోగించిన నప్పాండవాగ్రజుం డుల్లంబుకలంక యెల్ల డిగ్గఁద్రావి యిచ్చుం దెలి వొంది చెలు వొందునిజపీఠంబునం బూర్వాభిముఖుం డై కూర్చుండె నతనికట్టెదురం గనత్కాంచనాసనంబున సాత్యకిసమేతంబుగా శౌరియు వలపటను దాపటను [2]మణిపీఠంబుల వడముడియుఁ గవ్వడియును వెనుకం గనకాయతకుబ్జాసనంబులం గవల నిరుపక్కంబుల నునిచికొని కుంతీమహాదేవియు దామోదరుదక్షిణదిక్కున [3]నర్చిస్సముజ్జ్వలంబగునాసనంబున ధృతరాష్ట్రుండును దదీయప్రాక్ప్రదేశంబునం బ్రస్ఫురితపీఠంబుల విదురుండును ధౌమ్యుండును ధృతరాష్ట్రునిపిఱుంద నర్హపీఠంబుల గాంధారియుయుత్సుసంజయులునుం గూర్చుండి రాసమయంబున నంబుజాక్షుండు కృపావిశేషంబునఁ గృపాచార్యుం దగుతెఱంగున నయ్యజాతశత్రుం గానిపించి యోగ్యాసనంబున ధౌమ్యసమీపంబున నతని నునిచె నంత నప్పుడమితేఁడు సితకుసుమాక్షత కాంచన రజత రత్నగర్భాస్పర్శనం బాచరించెఁ దదనంతరంబ. 371

సీ. విద్వత్సమూహంబు వివిధదేశాధీశసంఘంబుఁ గార్యవిచారపరులు
నర్థార్జనాదికృత్యంబులవారలు బహుపరిచర్యలఁ బరఁగుజనులు
వైశ్యప్రముఖపౌరవర్గంబులును ముఖ్యహాలికాదిజానపదావలులును
వైణికగాయక వాంశికాదివినోదకరులును వారసుందరులు లోను
ఆ. గాఁగఁ దగినవారు గాంచి యవ్విభునిసత్కారములఁ బ్రమోదితంబులగుచు
భావములు దలిర్ప సేవించియుండ న, క్కొలువు సాల నొప్పెఁ గురువరేణ్య.

ధర్మరాజు పట్టాభిషేకమహోత్సవము.

వ. అంతనాభిషేచనికద్రవ్యసంచయంబు సన్నిహితంబగుటయు మాధవానుమతుండై ధౌమ్యుండు ప్రాగుదక్ప్లవనం బైనవేదికాతలం బలంకరించి యందు జాతరూపనవరత్నఖచితంబును దృఢపాదంబు నగుభద్రపీఠంబు ప్రతిష్ఠించి శార్దూలచర్మాస్తరణశోభితంబు సేసి యర్చించి కాంచనదామజుష్టం బగునుత్కృష్టఘనశంఖంబు సముచితస్థండిలంబున నిలిపి పూజించి దానును దానిచుట్టునుం బార్థివంబులు హైమంబులు రాజతంబులు రత్నమయంబులు నగుకుంభంబు లొనర్చి వానను గాంగంబు లగుజలంబులు నినిచి యన్నింటికి రత్నమంగళతరుత్వక్పల్లవకుసుమంబులను బంచగవ్యంబులను సమంత్రకముగా సంస్కారంబు నిర్వర్తించి.

---

1 యభిషేచనాదికద్రవ్యాయత్తసంభారంబులు సమకట్టింపం దగువారిం. 2 మణిమయాసనంబులు. 3 నమర్చ్చిసముజ్జ్వల సమున్నతాసనంబున.

సీ. వీర్యవంతము లగువివిధమంత్రంబులతోఁ గూడ సద్ద్విజస్తోమపరివృ
తునిఁ జేసికొని రాజుఁ దోడ్కొని యేఁగి యావినుతపీఠంబున నునిచి శోభ
నాలంకరణమున నభిరాము గైనపాంచాలిఁ దద్వామపార్శ్వమున [1]సహాస
మాసీనఁ గావించి యగ్నిముఖము సేసికొని హోమతంత్రవర్తన మొనర్చి
తే. నంత నూర్జితశుభవేళ యగుడు శంఖ, చక్రధరుఁ డాసమర్చిత శంఖ మెత్తి
పృథివి కధిపతి వగుమని ప్రీతి నాపృ,థాసుతుని నభిషిక్తునిఁ జేసె నధిప. 374

వ. అప్పుడు చిత్తం బుత్తమప్రకారంబై యాంబికేయుండు ప్రసన్నవదనుండగుచుం బ్రతిష్ఠితంబు లయినకలశంబులలో సుజ్జ్వలం బగునొక్కటి ధౌమ్యుం డంది యానెత్తి యాభూపోత్తము నభిషేకించె మఱియుం బ్రభూతాత్ము లగురాజులును బ్రకృతులలోనం దగువారును దదభిషేకశోభనం బాచరించిరి శంఖానకదుందుభిప్రభృతిమంగళతూర్యంబులు గంభీరనాదంబులం జెలంగె నివ్విధంబున సుహృజ్జనహృదయంబు లానందింప ధర్మనందనుండు సామ్రాజ్యపదస్థుండై భూసురదీనానాథప్రముఖపాత్రంబులకు వివిధబహుధనంబు లొసంగె నట్టియెడ విద్యావిశిష్టబ్రాహ్మణాదిపురుషసత్తము లక్కురుసత్తమున కభిముఖు లై దేవా దైవమానుషంబులకలిమినతిమానుషంబగునీవిజయంబును వసుధాధిపత్యసంప్రాప్తియు నింత యొప్పునే యనిన విని వారలతో నవ్వసుంధరావల్లభుండు.

సీ. కలిగ లే కుండె [2]నిట్లలఘుగుణంబులు వాక్రుచ్చి మీయంతవార లిట్లు
గొనియాడఁ బాండునందనులు ధన్యాత్ముల యని పల్కి యంబికాతనయుఁ జూపి
తండ్రియు గురువును దైవంబు నీతఁడ మాకు మీ రెల్ల నీమనుజవిభుని
పనుపు సేయుటయు నీతనికిఁ బ్రియంబు గావించుటయును మమ్ము వేనవేల
తే. విధులఁ బ్రీతులఁ జేఁత యుర్వీజనములుఁ, బౌరులును మీరలును దొంటిభంగిఁ దప్ప
కిమ్మహారాజునెడ వినయమ్ముతోడ, నడచుచుంటయ యెంతయు నాకుఁ బ్రియము.
క. జ్ఞాతివధ మట్లు సేసియు, నీతనిఁ గొల్చుటకుఁ గాఁగ నీగృహధర్మో
పేతత్వముఁ బొనసితి [4]భూ, భూతికి మనకు విభుఁ డీప్రభువ మఱపకుఁడీ. 377

వ. అని చెప్పి నిజేచ్ఛ వర్తించి సుఖం బుండువారుగా వినయంబుతో ధృతరాష్ట్రగాంధారుల నగరిలోని కనిచి పౌరులను జానపదులను బోవం బనిచి సగౌరవంబుగాఁ గృపాచార్యు నిజనివాసంబున కరుంగ వీడ్కొలిపి యువరాజపదంబున భీమసేను నిలిపి కర్తవ్యవిచారంబునకుఁ దదీయనిశ్చయంబునకును సంధివిగ్రహాదిషాడ్గుణ్యచింతనంబునకును విదురునిం బ్రియవచనపూర్వకంబుగా నియోగించి వలయుపనులు వెనుక ముంద రరసి యొఱంగించుటకును నాయవ్యయంబు లెఱిఁగించుటకును సంజయుంజొనిపి సేనలకొలందులను గనుంగొనుటకు భృత్యులకు జీవితంబులు వెట్టుటకుఁ గర్మకలాపంబులు సేయించుటకు నకులునాజ్ఞా

---

1 సహాసుఖాసీనఁ. 2 నిట్టలపుగుణం. 3 నీ,భూతికి.

పించి దర్పితుల మర్దింపుటకుఁ బరచక్రంబు లాక్రమించుటకు నర్జును నిర్దేశించి బ్రాహ్మణకార్యంబులకు శ్రౌతస్మార్తకృత్యసమనుష్ఠానంబునకు ధౌమ్యుం జాలించి సహదేవుం జూచి నీవు మదీయగోపనపరుండవై సర్వావస్థలయందును మత్సమీపంబున నిల్చునది యని పలికి మఱియుం గరణీయంబు లగునధికారంబుల నెల్లను [1]గల్పించి వారలమీఁదన పెట్టి యుయుత్సుం గనుంగొని విదుర సంజయుల నాలోకించి మీర లనుదినంబును నవధానంబు గలిగి రాచవారియోగక్షేమంబు లేనెట్లట్ల నిర్వహింపవలయుఁ బురజనంబుల భూజనంబుల కష్టంబులు రాచవారి కెఱింగించి పంచినట్లు నడపం గలవార లని యప్పగించి యభ్యంతర మందిరంబునకు విజయంచేయు మని కుంతీదేవినిం బాంచాలీసహితంబుగాఁ బుచ్చి. 378

తే. ప్రేమసంప్రీతివినయమిశ్రితవిలోక,నంబు కృష్ణునిముఖకమలంబునందు
మానసం బగువికసనమధువునకు మ,ధువ్రతం బయి నిగుడ నాసువ్రతుండు.

వ. అమ్మహాత్ముని సాత్యకిసహితంబుగాఁ బీడువట్టున కనుప ననుజన్ముల ననిచి యుచిత వర్తనంబున నుండి పదంపడి భండనంబునం జచ్చినవారిం జిత్తంబున నిరూపించి తొడంగి. 380

తే. బ్రాహ్మణానుజ్ఞతోఁ గూడ బంధుజనుల, కందఱకు వేఱు వేఱ మహావిభూతి
వెలయ నుచితశ్రాద్ధక్రియలు సభక్తి,కముగ రత్నహేమాదిదానములు మెఱయ

వ. అనుష్ఠించి ద్రోణాచార్యద్రుపదతద్బంధువిరాటతదీయజ్ఞాతులకును బ్రత్యేకంబ కర్ణాభిమన్యుప్రభృతుల కెట్లట్ల సర్వదక్షిణాసామగ్రి వెలయం బరలోకక్రియలు నిర్వర్తింపం జేసి దుర్యోధనాదులకు నంతకంటె విభవం బెసంగ ధృతరాష్ట్రుం డౌర్ధ్వదైహికవిధు లాచరించునట్లుగా నొనర్చి తా నెఱింగినవారల కెల్ల లగ్గు సేయుటకుఁ దగుబంధులు లేనివసుంధరాధిపుల నెల్ల నుద్దేశించి యుచితదానంబులతోఁ జేయ ధౌమ్యుం బనిచె మఱియును. 382

క. [2]చలివందిరులును సత్త్రం,బులుఁ బెట్టించెను దటాకములు దేవగృహ
ములుఁ గల్పించెను బంధుజ,నులకు సుగతి యగుటకై వినుతభంగి నృపా. 383

క. లోకమునఁ గలుగుభూసుర, లోకమునకు నెల్ల గోవులుం బసిఁడియు నా
నాకల్పంబులు బంధుల,కై కోటివిధముల నిచ్చె నతులితభక్తిన్. 384

వ. ఇట్లు సకలబాంధవసుహృజ్జనంబులకుం బారలౌకికక్రియలు సేసి యనృణత్వంబున వెలింగి జగంబులచేతం బొగడు వడసి కృతకృత్యతం బొందె నివ్విధంబునఁ బ్రాప్తసామ్రాజ్యుం డయిన పాండవాగ్రజుం డొక్కసముచితావసరంబున గోవిందున కభిముఖుం డయి వినయంబునం గేలు మొగిచి. 385

1 గలాపించి వీరలు వీరలని వారివారిమీఁదను (వారలమీఁదన) పెట్టియుండక యుయుత్సునిం గనుంగొని నీవును నిర్వహింపు మని పనిచి. 2 చలివిందిరులు; చలివందిరులు.

ధర్మజుఁడు శ్రీకృష్ణు నుచితవచనంబుల స్తుతియించుట.

తే. అమల భవదీయసుప్రసాదమునఁ జేసి, పితృపితామహక్రమయోగ్యపీఠ మైన
వినుతసామ్రాజ్యమున కేను విభుఁడ నైతి కృతార్థతానందపూర్ణుండ నైతిఁ గృష్ణ.

వ. అని మఱియును. 387

క. బావలు మఱఁదులు ననుచును, నీవు కృపాతిశయ మెలఁగ నెమ్మది మమ్ముం
గావను బ్రోవను దలఁచి ర,మాధవ కలిపికొని తిరిగి [1]మన్నించుటలన్. 388

వ. తేఁకువ లేక మెలంగితిమి గాక భవదీయమహానుభావం బున్న రూపెఱుంగను
దగం గొనియాడను నే మెంతటివార మని పలికి వెండియు. 389

క. ఆదిమపురుషుఁడ వగుటను, వేదంబులు సెప్ప నవియు నెఱుఁగఁ బలుకఁ [2]గా
నీదృక్ప్రకారుఁ డని దా,మోదర నీపెం పెఱుంగ నోరుల కలవియే. 390

క. దురితములఁ జెఱుప శుభములఁ, బెరిఁగింపం జాలునట్టిపేళ్లు నీకుం
బురుషోత్తమ కడుఁబెక్కువి, పరమార్థద్యోతకములు భావింపంగన్. 391

తే. ప్రయతు లగుసద్ద్విజులు వానిఁ బరమభక్తి
యుక్తి నెప్పుడుఁ బఠించుచు భుక్తిముక్తి
దాయి వగునిన్ను సతతంబుఁ దలఁచుచును న
మస్కృతులు సేసి యవ్యయమహిమఁ గంద్రు. 392

వ. అని విష్ణు విశ్వాత్మ జిష్ణు శర్వ హంస దామోదర శంభు ప్రముఖంబు లగు ప్రభూత
నామంబులం బ్రస్తుతించినఁ బ్రీతుం డై పుష్కరాక్షుండు పుష్కలం బైనవా
గ్విశేషంబున నాధర్మనందను నభినందించెఁ దదనంతరంబ కొల్చి యున్న జనం
బుల నిజనివాసంబులకుం బోవం బనిచి యక్కురుసత్తముండు దమ్ములనాలోకించి

మ. అటవీదేశములందు బాధబహులాయాసంబులం గంది దు
ర్ఘటమత్స్యేశ్వరుసేవఁ గుంది బహుసంగ్రామంబులన్ విద్విష
త్పటునానాస్త్రమహోగ్రశస్త్రచయనిర్భగ్నాంగతం బొంది యు
త్కటదుఃఖంబుల మీర లోర్చితి రభేద్యస్థైర్యు లై నాకుఁగాన్. 394

వ. నన్నుం గృతకృత్యుని జేసితిరి కృష్ణప్రసాదలబ్ధం బయినయీరాజ్యశోభనంబు
నిజేచ్ఛాకలితసుఖావాప్తిలీల ననుభవించుచు నాత్మప్రియప్రకారంబుల వర్తిం
చుచు నవధానంబుతో రాజ్యాంగసక్తం బరయుం డని చెప్పి యాంబికేయు
ననుజ్ఞతోడ. 395

సీ. బహురత్నమయఘనప్రాసాదమండపదాసదాసీజనోద్భాసితంబుఁ
దత్తుల్యవైభవతదధికధనధాన్యముఖవస్తుసంచయసుఖకరంబుఁ
గిన్నరవల్లభగృహసమానత్వమహావిభూతిస్ఫురణాంచితంబు
సర్వసంపత్పూర్తిచారువామాక్షీప్రచారసంశోభితస్థలచయంబు

---

1 మరగించుటలన్. 2 నేతాదృక్ప్రకారుఁ డని.

తే. నైనవాని రారాజుని ల్లనిలజునకు, దుస్ససేనుమందిరము పార్థునకు వరుస
తోడ దుర్మర్షణునియును దుర్ముఖునియు, నిండ్లు గవలకు సంప్రీతి నిచ్చె నృపతి.

వ. మఱియు విదురయుయుత్సుసంజయధౌమ్యులవదనంబు లాలోకించి మీమీ నికేతనంబులు మీరలు గైకొనుండని నియోగించి పెద్దనగరిలోన ధృతరాష్ట్రుండు మున్ను పన్నుగా వసియించుహర్మ్యంబున నజ్జనపతి నునిచె నివ్విధంబున గృహంబులు విభజించి యిచ్చి కృష్ణసాత్యకుల సవ్యసాచిసదనంబున నిల్చునట్లుగా నిర్దేశించి యందఱం బోవం బనిచి యభ్యంతరమందిరంబున కరిగె నాభీమసేనాదు లమ్మహనీయవాసంబులు సేకొని యందుఁ బ్రభూతాన్నపానాద్యనుభవంబుల సుఖించియుండ నవ్విభుండు నిజేచ్ఛ విహరించె నని యిట్లు ధర్మపుత్త్రుచరిత్రంబు సెప్పిన విని యబ్భంగిం బ్రాప్తసామ్రాజ్యుండై పాండవాగ్రజుండు పదంపడి యెత్తెరంగునవర్తించె సకలజగద్గురుం డగుకృష్ణుండు మఱియెట్లుండె నెఱింగింపు మనుటయు. 307

శా. భక్తాంభోరుహబాలసూర్య దనుజప్రధ్వంసనాచార్య సు
వ్యక్తావ్యక్తనిజప్రకార సదయవ్యాపార దాంతిక్షమా
సక్తస్వీకృత నిత్యవేదపరిషత్సంస్తుత్య మాయావిని
ర్ముక్తద్యోతన తార్క్ష్యశాక్వరమహామూర్తిస్ఫురత్కేతనా. 398

క. భవదుఃఖభరనిరాస, [1]ప్రవీణనానాభిధాన పారాశర్య
స్తవనీయగుణనిధాన [2]సమవబోధనిరంతరావిదాత్మాధీనా. 399

మాలిని. ప్రకృతిపురుషయోగీ భక్తతాత్పర్యరాగీ
సకృపహృదయపద్మా శాంతచిత్తైకసద్మా
వికృతిరహితమూర్తీ విశ్వభూతప్రవర్తీ
సుకృతఫలమయాత్మా సుస్థిరానందవర్త్మా. 400

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బయిన శ్రీమహాభారతంబున శాంతిపర్వంబునందుఁ బ్రథమాశ్వాసము.

---

1 ప్రవణప్రగుణాభిధాన. 2 సమవబోధ నిరంశతానిధాత్మాధీనా (నిరంశరాచ్యుతాత్మాధీనా).

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

శాంతిపర్వము, ద్వితీయాశ్వాసము.

శ్రీ శుచితా[1]ధృతికనకల
లాశాంతకటాక్షకేళి లౌల్యరహితలో
లాశక్తిత్రయసమయు
క్తాశోభితరూపహేల హరిహరనాథా. 1

ధర్మనందనుని ప్రవర్తనము.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు సమధిగతసామ్రాజ్యుండై ధర్మనందనుండు తేజోవిశేషంబున మహోజ్జ్వలత్వంబునొంది మహీసురుల నాశ్రితజనంబుల నర్థులం గృతార్థులం గావించి ధృతరాష్ట్రగాంధారీవిదురులకు రాజ్యంబు సమర్పించి మీర లంతటికి నొడయుల రేను మీపనిచిన పని సేసి పెట్టినయట్లు గడచి యుండంగలవాఁడ ననిపలికి నిత్యంబును వారల యనుమతిగొని ధర్మ్యమార్గంబునం బ్రజలం బాలించుచు వారికిం బూర్వప్రకారంబుకంటె నతిశయిల్ల నెల్లవర్తనంబులు సంప్రీతిం జెల్లించుచు విపత్తులైన సతుల నుమ్మలికంబు వోరయ కుండం గరుణ నరయుచుఁ గృప యుయుత్సు సంజయులకుం గౌరవామాత్యులకు మన్ననలు సలుపుచుఁ గుంతీదేవికి శుశ్రూష యాచరించుచుఁ బాంచాలికి సౌమనస్యం బాపాదించుచు ధౌమ్యునకు సగౌరవంబుగా సకలసంపదలు నొసంగి తన్ముఖంబున దేవపితృపూజనంబులు నతిథితర్పణంబులు వైదేశిక విప్రార్చనంబులు దీనానాథపోషణంబులుం బరమసంతోషంబుతో నడపుచుం గృష్ణు నారాధించుచు సమస్తపౌరజానపదకోటుల మనంబులం బ్రమోదంబు పరిపూర్ణం బగునట్లుగా నిర్విఘ్నంబునఁ బ్రవర్తిల్లుచుండి యొక్కనాఁడు రేపకడ కృష్ణునియున్న మందిరంబునకుం బోయి. 2

ధ్యానాసక్తుఁడైన శ్రీకృష్ణునిం గని ధర్మజుఁడు సంభాషించుట.

సీ. మణిహేమపర్యంకమహితోపవేశ[2]ను సురుచిరాభరణవిస్ఫురితగాత్రుఁ
గౌస్తుభరత్నవికాసివక్షఃస్థలుఁ బీతకౌశేయ[3]సంవీతమూర్తి

---

1 ద్యుతి... శాంతకటాక్షలీల... యుక్తాశోభితరూపహేల. 2 సంసురుచిరాభరణ. 3 సంపిహిత.

మేరుతటీగతమేఘసంకాశు నక్షత్రగణావృతగగనసదృశు
నూతనోదితరవిద్యోతితోదయగిరినిభు వక్షబద్ధేంద్రనీలతుల్యు
ఆ. నమ్మురారిఁ గని కృతాంజలి యై భక్తిఁ, జిత్తవృత్తి గరము జొత్తిలంగ
నంత కంత కాననాంబుజ మలరంగ, నిట్టు లనియెఁ దియ్య మెసక మెసఁగ 3
తే. కడపితే రాత్రి సులభసౌఖ్యంబుగా మ,నంబు గాఢప్రసన్న మే యంబుజాక్ష
దైవి యగునీదుబుద్ధికతమునఁ గాదె, ధర్మగతిఁ బ్రాభవంబుఁ బొందఁగఁగంటి.
వ. త్రిభువనవ్యాప్తవిక్రముండ వగునీకటాక్షంబునకలిమిం గాదే జగత్త్రయసంభా
వనీయుండ నై వెలింగితి ననుచుం జేరంబోయి. 5
క. తనయుచితాలాపమునకు, మనుజేశ్వర మాధవుండు మఱుమాట యొకం
డును బలుకక భవ్యధ్యా,ననిరూఢత నున్న యపుడు నరపతి యతనిన్. 6
వ. నిరూపించి యి ట్లనియె. 7
సీ. పంచాత్మకం బైనపవనంబు నిగ్రహీత మైనది భవదింద్రియములు మనము
నం దాఁగఁబడ్డవి యవియును నదియును బుద్ధియం దొదఁగించి శుద్ధ మైన
నాలవతెరువున లోలతారహితముల్ గాఁగ నిన్నియును సంకలితములుగ
నంచితక్షేత్రజ్ఞునందుఁ గూర్చినవాఁడ వీపరమధ్యాన మేమికతన
తే. నొలసెనొకొ లోకమునకు నొండొక్క వింత, లేక నెమ్మియున్నది [1]యేకరంబు
విస్మయముఁ బొందె నామది వినఁగ నర్హ, మేని వినిపింపవే నాకు నిత్తెఱంగు.
వ. అని యిట్లు ధర్మనందనుండు నివాతనిశ్చలదీపప్రకారంబున నున్నయప్పరమ
పురుషుం బ్రార్థించి మఱియును. 9
తే. క్షరము నక్షరమును నీవ కర్తయును వి,కర్తయును నీవ యాద్యంతగతులునీవ
యొక్కఁడై వెలిఁగెడు పురుషోత్తమాభి, ధానవాచ్య వినమ్రవాత్సల్యకల్య.
వ. ప్రసన్నుండ వగుము నాడెందంబు సందియంబు వాయం జేయవేయని విన్నవిం
చినం బాంచజన్యధరుండు బుద్ధియు మనంబు నింద్రియంబులును గోచరత్వ
సంప్రాప్తంబులు గావించి కొంచెపునగవున నెమ్మొగం బొప్ప నప్పుడమితేని
నాలోకించి యి ట్లనియె. 11
సీ. గంగ యెవ్వనిఁ దనగర్భంబునం [2]దతిశ్లాఘాసమేత యై సంభరించె
భార్గవుం డెవ్వనిఁ బరమశిష్యుఁడు గాఁగఁ బడసి గురుత్వ మెక్కుడుగ
నా రాముఁ డెవ్వనితోఁ గాసి యిరువది మూఁడుదినములకు వాఁడి
గాశీశుకన్యలు గారణంబుగఁ బోరి యెవ్వని కోడి రనేకనృపులు
తే. వేదములు నాలుగును ధనుర్వేదమును మ
హాస్త్రములుఁ జెంది యెవ్వనియందు వెలిఁగె
నట్టిభీష్ముండు నన్నిప్పు డాత్మఁ దలఁచు

1 ఏకతంబు. 2 దడి శ్లాఘా... శిష్యునిఁ గాఁగ ...రె

చునికిఁ దగ్గత మయ్యె నామనము నధిప. 12

క. అనలము శమించుచాడ్పున, [1]ననఘ యతం డుపరమోన్ముఖాత్ముం డై తా
నసుఁ దలఁచె నింద్రియంబులు, మనమునఁ దగ నిగ్రహించి మహితసమాధిన్.

క. శరతల్పగతుం డతఁ డే, శరణంబుగ నాశ్రయించి సద్భావవ్యా
ప్తిరతుం డగుటను విను తత్పరత నతనియందు నాదుభావం బెలసెన్. 14

వ. ఇది మదీయధ్యానంబు తెఱంగు మహాత్ముండు వసిష్ఠశిష్యుండు భూతభవిష్యద్వ
ర్తమానవేది సర్వవిద్యాధారభూతుం డాతం డస్తమించిన ధాత్రి యస్తమిత
సుధాగభస్తి యగురాత్రియుంబోలె నగు సకలజ్ఞానంబులు ననాశ్రయంబు లై
పోనుంగావున నీ వతని పాలికిం బోయి నీయడుగం దలంచినయఖిల
ధర్మంబులు నడిగి చెప్పించుకొని నిశ్శేషనిరస్తసంశయుండవు గా వలయు నని
యానతిచ్చిన నమ్మానవపతి గద్గదకంఠుం డగుచు నావైకుంఠున కిట్లనియె. 15

ఉ. శంతనుసూనుగౌరవము సర్వము మున్నును వింటి విప్రుల
త్యంతము పేర్కొఁ జెప్ప నతఁ డట్టిఁడ యాతని నీవు మున్న గా
నెంతయు భక్తిఁ గాంచుటకు నేమదిఁ గోరెద నమ్మహాత్ముఁడుఁ
సంతస మందు నీ దయినసన్నిధిఁ గాంచిన భక్తవత్సలా. 16

వ. ఉత్తరాయణంబు వేచికొనియున్నయన్నరోత్తముండు బ్రహ్మమయనిధి యయిన
నీసందర్శనంబుగోరు నామీఁదియనుగ్రహంబునను నతనియెడం గలుగుపరిగ్ర
హంబునను దేవా నీవిట్లు సేయవలయు ననుటయు నద్దేవకీనందనుండు సమీప
గతుం డగుసాత్యకిం గనుంగొని రథంబు సమకట్టు మని దారుకునకుం జెప్పుము
భీమార్జున నకుల సహదేవులను గృపయుయుత్సు సంజయులను రావింపు మనిన
నతం డట్ల చేసె దారుకుండునుం దేరాయితంబు గావించె. 17

క. అది రత్నరుచుల వెల్లన, నుదితార్కునిఁ బోలి వెలుఁగుచుండెను జవసం
పదుదీర్ణసత్త్వసారం, బ్పదసుగ్రీవాదిరథ్య సంశోభితమై. 18

వ. ఆసమయంబున నక్కడం బారాశర్య నారద దేవలదేవస్థాను వాత్స్య దేవరాత
ప్రభృతిపరమమునీంద్రపరివేష్టనంబు గలిగి గాంగేయుండు గ్రహగణపరివృతుం
డైనచంద్రుండునుంబోలెఁ దల్పీభూతశాతశరశతంబులచేత శోభిల్లి సంద్రర్శ
నీయగభస్తివితానుం డగునస్తమయసమయభానుం గ్రేణిచేయుచుఁ గృష్ణుం
గంబున నిరతిశయనిష్ఠ నిలిపికొని యుండి చేతులు మొగిడ్చి సుపుష్టస్వరం
బ్బట్లని స్తుతియించె. 19

భీష్ముఁడు శ్రీకృష్ణుని భక్తియుక్తుం డై స్తుతించుట.

...ంసుండు శుచిషత్తుఁ బరముండుఁ
...సుభవ్యుఁ గొలుతు
...రోన్ముఖాత్ముండై.

మునులును సురలు నెవ్వనియున్న రూపెఱుం
గరు సర్వవిదుని నప్పురుషుఁ గొలుతు
శ్రుతులు సెప్పఁగ మహామతులు దుగ్ఖౌషధం
బుగ నెఱింగెడుపుణ్యమూర్తిఁ గొలుతు
లోపంబు లెల్లఁ గల్గుట నిల్చు [1]టొదుఁగుట
తనయంద యగుమహోత్తరునిఁ గొలుతుఁ

తే. బక్షి రత్న చయంబుఁ బుష్పవ్రజంబుఁ, బంజరము త్రాడునార యుపాశ్రయముగ
నుండుచాడ్పున విశ్వంబు నుండుఁడకు సు,ఖాస్పదంబగుపుండరీకాక్షుఁగొలుతు.

ఆ. హరి సహస్రశీర్షుఁ బరము సహస్రాక్షు, వేదమయు సహస్రపాదు నలఁతు
లైనవారికంటె నలఁతి పెద్దలకును, జాలఁ బెద్ద యగుదయాళుఁ గొలుతు. 21

క. అమృతమయు ఋగ్యజుస్సా, మములయుపనిషద్వచస్సమాజములకు వా
చ్య మయినపురుషోత్తము ని,క్క-ము రూపగువాని భక్తిగమ్యుఁ దలంతున్. 22

ఆ. అరణి నగ్ని వొడముకరణి దేవకియందు, విప్రకర్మయజ్ఞ వేదగుప్తి
కై జనించె నెవ్వఁ డవ్వసుదేవనం,దను భజింతు నేకతానిరూఢి. 23

తే. ఒకఁడు పండ్రెండు మూర్తులై యుండునట్లు,గా హిరణ్యవర్ణం బగుగర్భమదితి
దాల్చియెవ్వానిఁ గనియె దైత్యఘ్నునట్టి, దేవుసూర్యాత్మకునిఁ బ్రణుతింతువిష్ణు.

క. సురపితృకోట్లం బూర్వా, పరపక్షదినముల నమృతపానప్రీతిం
బొరయం జేయుచు వెలిఁగెడు, హరి సోమాత్మకునిఁ గొల్తు నాత్మేశ్వరునిన్. 25

తే. విశ్వసృజు లనుమునులచే వితత మగుస,హస్రవత్సరకలితమహాధ్వరమునఁ
గశ్యపబ్రహ్మ యెవ్వానిఁ గనియెఁగనక, పక్షుఁ దార్క్ష్యాత్ముఁ దలఁతు నప్పద్మనాభు.

క. సువ్యక్తక్షేత్రంబున, నవ్యక్తాకృతినిరూఢి నాసీనుండై
భవ్యత [2]నుండెడుక్షేత్రా, త్మన్యపదిష్టుఁ బ్రణుతింతు దామోదరునిన్. 27

క. ప్రకృతివికృతు లనుషోడశ, వికారముల బెరసి ప్రకృతివికృతితత్త్వము లోం
దక యుండఁ గాంతు రెవ్వని, సకలమునులుఁ దలఁతు నట్టిసాంఖ్యాత్మహరిన్.

క అంతశ్చరమారుతములు, శాంతములుగఁ జేసి యనలసత్త్వము శమముం
దాంతియుఁ గలజనములు గను, నంతర్హితుఁ గొలుతు జలశయను యోగాత్మున్.

క. [3]ఉపరమముం బ్రాపించిన, యపుణ్యపుణ్యములు గలుగునతిశాంతులు భ
వ్యపుగతిఁ బొందెడునానం,దపురూపుని విష్ణుఁ దలఁచెదను మోక్షాత్మున్. 30

తే. చరణనాభిశీర్షంబులు ధరయు నంత,రిక్షమును దివమును జగచ్చక్షురగ్ని
దిశలు దృక్ముఖశ్రోత్రముల్ దీప్తు లెమ్మ,హాంగునకునట్టిహరిని లోకాత్ముఁదలఁతు.

క. భూతముల మ్రింగి లోక, వ్రాతము జలమయముఁ జేసి వశ్యాత్మత ని

---

1 టడఁగుట. 2 నొందెడు. 3 అపరభవముఁ బ్రాపించిన, నపుణ్యపుణ్యములు దలఁగు నతిశాంతులు.

ద్రాతిశయంబున బాలుం, డై తేలెడువానిఁ దలఁతు హరి మాయాత్మున్. 32

తే. అంబుదంబులు రోమంబులందు నదులు, సర్వతనుసంధులందును జలధు లుదర
దేశమునయందు నున్నట్టిదేవదేవుఁ, గొలుతుఁ దోయాత్ము దేవకీకొడుకుఁగృష్ణు.

తే. వదన బాహూరుపదములెవ్వాఁడు విప్ర, రాజవైశ్యశూద్రులకుసంభవదేశ
ములుగ వెలుఁగొందునమ్మహామూర్తి విభవ, దీప్తవర్ణాత్మకునిఁ బ్రణుతింతు విష్ణు.

క. మాసర్త్వయనాబ్దమయో, ద్భాసితరూపుఁ డయి సృష్టిఁ బ్రళయంబుఁ దగం
జేసి పాలుపాఱుశౌరి ను, పాసింతును యోగిభోగ్యబలుఁ గాలాత్మున్. 35

క. మునిదివిజాదికలోకము, లనంతుఁ డన జగతి కెల్ల నాధారం బై
వెనుపొందెడు శేషాత్ముని, వినుతింతుఁ విష్ణుభక్తివిభవవిధాయిన్. 36

క. ఆదిత్యమరుద్వసురు, ద్రాదిదివిజగణము లెల్ల నవయవరూపో
త్పాదకలితు లెవ్వానికి, నాదేవుని సంస్తుతింతు హరి దేవాత్మున్ 37

క. సర్వమునందును దానుఁ, సర్వముఁ దనయందు నుండు సంచారంబుఁ
సర్వమునకుఁ దనవలనన, సర్వాత్మకు నట్టివృష్ణిసత్తముఁ దలఁతున్. 38

క. మీ నయి తా నతలగతం, బై ననిగమచయముఁ దెచ్చి యజునకు నొసఁగం
గా నేర్చినసుమనస్స, [1]మ్మానితవిగ్రహు భజింతు మత్స్యాత్ము హరిన్. 39

క. అమృతమథనమున మంథన, గము లీలోద్ధరణ కేలిఁ గైకొని సురసం
ఘమునకుఁ బ్రియ మొనరించిన, యమేయుఁ గూర్మాత్మునంబుజాక్షుం గొలుతున్.

క. వారాహరూపమునఁ బెం, పారినతనదంష్ట్ర నొకట నవని సగిరికాం
తారంబుగ నెత్తినయా, శౌరిం గ్రోడాత్ముఁ దలఁతు సమ్యగ్భక్తిన్. 41

ఆ. నారసింహవపురుదారభావమునొంది, ఘను హిరణ్యకశిపు [2]ఖరనఖముల
వ్రచ్చి దీప్తమూర్తి వఱలునృసింహాత్ము, నాత్మభవుని భక్తినాశ్రయింతు. 42

క. వామనరూపంబున ను, ద్దామబలుఁ బలి నడంచి త్రైలోక్యాతి
క్రామితఁ జేర్చినయద్భుత, ధాముం గ్రాంతాత్ముఁ దలఁతు దామోదరునిన్. 43

ఆ. పరశురాముఁ డనఁగ భవ్యుండు జమదగ్ని, కుద్భవించి యిరువదొక్కమాఱు
మనుజపతుల నెల్లఁ దునిమినక్రోధాత్ము, నధికభక్తి శార్ఙ్గి నాశ్రయింతు. 44

క. క్షత్రాత్ముఁ గొలుతు దశరథ, పుత్త్రుఁ శ్రీరాముఁ డనఁగఁ బొలిచినదేవుఁ
శత్త్రుభయదు రావణు నొక, మాత్రం దునుమాడినట్టిమధుసూదనునిన్. 45

క. హలముసలధరునిఁ గరుణా, నిలయహృదయు రాము రౌహిణేయు సితాంగుఁ
జలదనిభాంబరు[3]ని శుచిం, దలఁతును గోవిందు శౌర్యధను భోగాత్మున్. 46

మ. యదువంశంబున వాసుదేవుఁ డనఁ గ్రీడార్థంబు జన్మించి దు
ర్మదదైత్యావలిఁ గూల్చిపార్థునకు సారథ్యంబు త్రైలోక్యస
మ్మద మారంగ నొనర్చి దేవముని[4]సమ్మానోద్ధృతిఁ భూభరం

1 [illegible]రు. 2 ఖరనఖముల. 3 నీశుం. 4 సమ్మానోద్ధతిఁ.

బు దొలంగించినచక్రి నంబురుహనాభుం గొల్తుఁ గృష్ణాత్మునిన్. 47

క. కలకాలచలితధర్మము, నిలుపం గలయట్టివిష్ణునిం గల్క్యాత్మం
దలఁతుఁ దురగవాహను మ్లేచ్ఛుల నెల్లం గిటడంచు శుభచారిత్రున్. 48

ఆ. క్షరము లైనభూతసంఘంబులం దెల్ల, నక్షరస్వరూపుఁ డై వెలుంగు
సకలబుద్ధివృత్తి సాక్షి సాక్ష్యాత్ము న,స్పందబోధఘను ముకుందుఁ దలఁతు. 49

సీ. పరమేశ పుణ్య సుబ్రహ్మణ్య భక్తవత్సల మహాదేవ [1]విశ్వప్రకాశ
కరణ హృషీకేశ వరద నారాయణ రాజీవనయన హిరణ్యనాభ
యఖిలలోకనమస్కృతాంఘ్రిసరోరుహ యజ్ఞాంగ యచ్యుత యమృతరూప
నీకు మ్రొక్కెదఁ గరుణింపవే యతసీకుసుమవర్ణ పీతాంబరము ధరించి

ఆ. యున్ననిన్ను నెవ్వ రుల్లంబులందుఁ ద,లంతు రట్టివారలకు భయంబు
గలుగ దెందు నేమికార్యంబులం దెప్డు, వినుతమంగళాయతనమ వగుట. 50

క. మంగళము విష్ణుదేవుఁడు, మంగళ మెమ్మెఁ దలంప మధురిపుఁ డుద్య
న్మంగళ మంభోజాక్షుఁడు, మంగళ మఖిలము విహంగమధ్వజుఁ డరయన్. 51

క. నారాయణపరములు నిజ, మారయ బ్రహ్మంబుఁ బరము నంచితసత్యో
దారతపంబులుఁ గావున, నారాయణపరత వీని నాల్గిటి నిచ్చున్. 52

తే. విష్ణుమయమగ్ని హవియునువిష్ణుమయము,విష్ణుమయము సర్వంబును విశదబుద్ధి
ని ట్లగుటఁ గందుఁ గావున నింక కేనిఁ, గల్మషము నాకు లేకున్కి గానవచ్చు.

క. శరణాగతుండ భక్తుఁడఁ, బరమపదవి గోరెదను శుభంబుగ నన్నుం
బరికించి యేది మేల,య్యిరవు దొరకొనంగఁ దలఁపవే కమలాక్షా. 54

తే. తపమునకు విద్యకును జన్మస్థాన మైన, జననరహితుని యజ్ఞాత్ము శౌరి వాజ్య
యాధ్వరార్చితుఁ జేసితి నాజనార్ద,నుండు మద్భజనమునఁ బ్రీతుండు గాత. 55

క. అని యి ట్లతుల స్తోత్రం,బున హరిఁ బూజించి గంగపుత్రుఁడు మదిలో
న నమః కృష్ణాయ యనుచు, [2]వినతశిరస్కుఁ డయి మ్రొక్కె విశ్రుతభక్తిన్.

వ. అని పలికె నని చెప్పి వైశంపాయనుం డి ట్లనియె. 57

క. స్తవరాజం బనఁగ ముని, స్తవనీయం బైనయీవృషాక[illegible]
స్తవనామృతార్ణవము సం, స్తవనంబున నిచ్చు [illegible]థం. 58

క. విను జనమేజయభూవర, యనుత్తమం బయిన[illegible] స్తవము పఠిం
చిన వినినను వ్రాసిన శ్రీ,యును నాయువుఁ బెంపుఁ బేరు నొసఁగు జనులకున్.

వ. అని చెప్పి వైశంపాయనుం డెండియు ని ట్లనియె. 60

తే. అట్లు హరిఁ బ్రస్తుతించి శాంతాత్మవృత్తి,నూరకున్న శాంతనవుని భూరితేజు
నమ్ముకుందునిఁ గీర్తించి యచట నున్న, పరమమునులు గద్గదికతోఁ గురువరేణ్య.

వ. అంత నిక్కడ. 62

---

1 విశ్వప్రకార, శరణ. 2 వినుతించుచు నలరి మ్రొక్కె.

ఉ. ఆదివిజాపగాతనయు నంచితభక్తికిఁ బ్రీతిఁ బొంది దా
మోదరుఁ డప్పు డన్నరవరోత్తముచిత్తమునందు సర్వలో
కాద్భుతదివ్యబోధమహిమాతిశయం బుదయింపఁ జేయుచుం
దా దయతోడ సెజ్జ డిగి ధర్మజుమోమునఁ జూడ్కి పర్వఁగన్. 63

వ. భీష్ముపాలికిం బోదము రమ్మని పలికి కృతపరికరబద్ధుండై వెడలి రథంబెక్కి సాత్యకిం దనపజ్జయందునలనం బెట్టికొనియె ధర్మనందనధనంజయు లొక్కతేరును మారుతినకులసహదేవు లొక్కయరదంబును కృపయుయుత్సుసంజయు లొక్కస్యందనంబును నెక్కి తదీయంబు లగునేమినినాదంబులు దిక్కులం బిక్కటిల్ల సుచితపరివారపరివృతులై నడచి పట్టరిగి యస్థికేశబహులంబును బహుద్విప[1]కుంభఖండనరకపాలపాళీనిబిడంబును నై ప్రేతపత్యనుభూతోజ్ఝితం బైన యాపానభూభాగంబు ననుకరించుకురుక్షేత్రంబు దఱియుసమయంబున నయ్యంబుజాక్షుండు పాండవాగ్రజుతోడ. 64

తే. దూరమున నైదుమడువులు దోఁచుచున్న, యవి నరేశ్వరమునువీనియందుఁ గాదె
పరశురాముండు సేసెఁ దర్పణమునృపుల,రక్తమున భూరితరపితృభక్తి వెలయ.

మ. క్షితి నెందుం జరియించి భూపతుల నిశ్శేషంబుగా నేకవిం
శతివారంబులు ద్రుంచి యాతఁడు దుదిన్ శాంతత్వముం బొందె సు
వ్రతుఁడై నాపుడు నమ్మహీశుఁ డతఁ డీక్రౌర్యంబు సేయంగ నే
ల తొడంగెన్ నృపు లెట్లు గల్గి రిలయెల్లం గైకొనం గ్రమ్మఱన్. 66

వ. అనుటయు నచ్యుతుండు నప్పరశురాముజన్మప్రపంచంబును దదీయక్రోధకారణంబును నృపలోకమారణంబును భూపాలవంశపునస్సంభవప్రకారంబును మునులవలన వినినచొప్పునం జెప్పెద నని యజ్ఞనపతి కిట్లనియె. 67

శ్రీకృష్ణుండు ధర్మజునకుఁ బరశురామునిచరిత్రంబు సెప్పుట.

సీ. కలఁడు జహ్నుం[illegible]సఁగాఁ దొల్లియొకమహీపతియజహ్నుం[illegible]డుదతత్సుతుఁడు వాని
కుదయుం[illegible]గ్ర్యం డుర్వీశ యాతనికొడుకు తపోనిష్ఠఁ గుశికుఁ డింద్రు
[illegible] నాఁ దగుపుత్త్రు వేఁడిన దాన నవ్విభున కుద్భ
వమ్మయి కౌ[illegible] ధినామమ్మునఁ బరఁగె నమ్మనుజవిభుఁడు
తే. సత్యవతి యగుతనకన్య[illegible]ప్రమోద,మున ఋచీకున కిచ్చె నమ్ముని సుకర్మ
నిరతి సంతానవాంఛమైఁ జరు[illegible]కంబుఁ దనకుమామకు నై కల్పితముగఁ జేసి.

వ. ఆభృగునందనుం డచ్చరువులు నిజ[illegible] నిడి క్షత్త్రియాజేయుండును క్షత్త్రియసూదనుండును నగుక్షత్త్రియో[illegible]ముం డిచ్చరువున జన్మించు దీని మీఁదెల్లికి నిమ్ము తపోధృతిశమంబుల నుత్కృష్టుం[illegible]ద్విజశ్రేష్ఠుండు దీని వలనం బుట్టు నిది నీవుపయోగింపు మని వాని నేర్పరించి భవజ్జననీజనకు లిప్పుడ

1 కుంభకురగాంగరథావయవనవరత్నకనకమయభూషణగణఖండ.

వచ్చెద నని చెప్పి నదీస్నానార్థి యయి యరిగెం దదనంతరంబ తదాశ్రమంబునకుం దీర్థయాత్రాపరుం డయి గాధి గృహిణీసహితంబుగాఁ జనుదెంచిన సత్యవతియు నిజభర్త గావించిన చరుద్వయంబు మాతకుం జూపి తత్ప్రభావభేదం బుపన్యసించినం బ్రీత యై యద్దేవి పరమపావనస్నానం బాచరించి చరువుపయోగించునప్పు డజ్ఞానంబునం దనచరువు కూఁతునకిచ్చి కూఁతుచరువు దానుపయోగించె నయ్యువతియుం దలంపు లేమి నా లేమ యిచ్చినభంగిన కుడిచె నంత భార్గవుండు వచ్చి పత్నిం జూచి దివ్యబోధంబున నెఱింగి క్షత్రియాంతకరంబగు గర్భంబు ధరియించినదాన వనవుడు న త్తరుణియుఁ దత్పాదంబులకుం బ్రణతయై మీరిట్లాన తీఁ దగునె యని వడవడ వడంకుచుఁ గేలు మొగిచి నిలిచిన న త్తపోధనుం డత్తెఱవతో న త్తెఱంగు నాతలంపున వచ్చినది గాదు భవన్మాతృబుద్ధిహానిం జేసి చరువ్యత్యాసంబున నయ్యె నీకుఁ గ్రూరకర్ముండును మహాబలుండును నగు పుత్త్రుం డుద్భవించు నాయమకు బ్రహ్మభూతుండును దపోధనుండును నగువాఁ డుదయించు నేను దపంబున విశ్వబ్రహ్మంబు నచ్చరువున నావహించినవాఁడ నని పలుకుటయు. 69

క. అమ్ముగ్ధ యతని కిట్లను, నిమ్మూఁడుజగములు మీఁద లితరంబులుగాఁ
[1]గ్రమ్మనఁ జేయఁగఁ జాలుదు, రెమ్మెయి నైనఁ గృప సేయరే నామీఁదన్. 70

వ. క్రూరుం డగుకొడుకుం గనుట కోర్వననుటయు ననుగ్రహాతిశయంబున నమ్మహాముని యవ్విశేషంబు నాపుత్త్రునకు లేకుండెడుఁ బౌత్త్రునియం దావహిల్లెడు నీ కెట్లు ప్రియం బట్లకాఁ గలయది యనియె నట్ల య త్తన్వి తపోనిరతుండును దాంతుండును శాంతుండును నైనజమదగ్నిం గనియె బ్రహ్మర్షిసదృశుం డగు విశ్వామిత్త్రుని గాధిపత్ని గాంచె 71

క. జమదగ్ని సర్వవిద్యా, సమేతుఁడు నుదారగుణుఁడుఁ జాపాగమవే
దిమతియు నగు రామునిఁ గాంచె మహీపతిహాసనశీలు శిఖినిభమూర్తిన. 72

వ. అక్కాలంబునందు హైహయవంశవరుండు 73

ఉ. దుర్జయవిక్రమోజ్జ్వలుఁడు దోషవివర్జితబుద్ధి కార్తవీ
ర్యార్జునుఁ డేడుదీవులు నయాన్వితశూరత నేలుచుండు ధ
ర్మార్జనలోలబుద్ధియు మహాస్త్రబలంబు సహస్రబాహుతా
స్ఫూర్జనమున్ వెలుంగఁగ నృపుల్ దనయాజ్ఞఁ దలన్ వహింపఁగన్. 74

క. ఆరాజు నగ్నిదేవుఁడు, గారవమున నడుగ నతఁడు గడుఁ బెంపున నా
హారముగ నిచ్చె గిరినగ, రారణ్యగ్రామఖర్వటాదు లతనికిన్. 75

వ. ఇచ్చిన నగ్నిదేవుం డాహారంబుగాఁ [2]గొనుతఱువాత మిత్త్రావరుణనందనునాశ్రమకాననం బతండు లేనిసమయంబున [3]సమసిన నమ్మహాత్ముం డెఱింగి వచ్చి

1 గ్రమ్మఱ. 2 గొనుతఱి మిత్త్రా. 3 సమయించిన.

యుం సర్వభూతములకు రక్షణం బాచరించుచు వర్తించు కార్తవీర్యునిం గని కనలి
నీవు మదీయతపోవనంబు పరిహరింపక గహనసామాన్యబుద్ధిం గాల్చితి నీ
బాహువులు రాముండు నఱకువాఁడని శాపం బిచ్చె సహస్రబాహుండును దానికి
విషాదంబునొందక యధికతాత్పర్యంబుతో ధర్మకార్యంబుల నడపుచుండె. 76

క. శాపము గారణముగ నా,భూపతి కవినీతులైన పుత్త్రులు సబలా
టోపాత్ములు పలువురు సిం,హోపములు జనించి ధాత్రి నుద్భటవృత్తిన్. 77

వ. ఎందును జరయించువా రొక్కనాఁడు జమదగ్న్యాశ్రమంబునకుం బోయి
యతండును జామదగ్న్యుండును నయ్యెడ లేకుండ హోమధేనువును వత్సం
బునుం దమమందిరంబునకుం గొని వచ్చి రిట్లు దెచ్చుట సహస్రబాహుం
డెఱుంగండు. 78

క. అట రాముండెఱిఁగి పరమో,ద్భట మగుకోపమునఁ జాపపరశుముఖమహో
త్కటశస్త్రాస్త్రంబులతోఁ, బటుగతి వచ్చెను సహస్రబాహునిమీఁదన్. 79

పరశురాముఁడు గార్తవీర్యార్జునునిఁ జంపుట.

ఆ. వచ్చి ముట్టి కయ్య మిచ్చిన నవ్విభు, నొంచి బాహువనముఁ జంచదుగ్ర
పరశుఘోరధారపాల్ సేసి పోయి ని,జేచ్ఛ నుండె మేదినీశవర్య. 80

ఉ. అతఁడు సమిత్కుశాభిహరణార్థము గానకు నేఁగి యుండఁగా
నతికుపితాత్ములై కడఁగి యర్జునసూనులు పోయి ముట్టి త
త్పితృశిరముం దెగం దునిమి ప్రీతిమెయిం జనుదెంచి రమ్మహో
ద్ధతుఁ డట వచ్చి వారిచరితం బెఱిఁగెం దమతల్లి సెప్పఁగన్. 81

వ. అట్లెఱింగి. 82

శా. రాముం డుద్ధతరోషపావకశిఖాప్రస్ఫీతుఁడై తుష్టుఁడై
ఘ[illegible]శాలిఁ గు[illegible] ధార నని విస్ఫూర్జద్గతిం హైహయ
స్తోమం బా[illegible] [illegible]మ్మం దున్మాడి చేసెం సము
ద్దామక్రీడను ర[illegible]త్ర[illegible]క్తస్యందసంసిక్తఁ గన్. 83

వ. ఇట్లు సేసి పరమకృపావిష్టహృదయుం[illegible] తపోవనంబునకుం జనియెఁ బదం
పడి బహువత్సరంబులు సనిన విశ్వామిత్రపౌత్త్రుండైన పరావసు వసురాజు దు
ర్వినీతుండై గర్వోద్రేకంబునం బరశురాము నధిక్షేపించి రాజులకు వెఱచి
డాఁగి యున్నవాఁడ వని విశిష్టజనసన్నిధిం బలికి బాలవృద్ధభావంబున నుపే
క్షితులై యతనిచేత మున్ను చావక యున్న ప్రతర్దనాదుల నుగ్గడించి. 84

ఆ. నృపులు గారె వారు నీవు మిథ్యాప్రతి,జ్ఞాభిమాని వనుఁడు నతఁడు మగుడ
రోష మెత్తి కడఁగి క్రూరత నాబాల,వృద్ధముగ నరేంద్రవితతి నఱికె. 85

వ. గర్భంబులనున్న యర్భకులను మఱియు వివిధప్రకారంబులఁ బోరం దప్పిపోయి
పుడమి యేలురాజులం గాలాంతరంబుల వెదకి వెదకి వధియించె నిట్లిరువది

యొక్కమాఱు నేల నిఃక్షత్త్రంబుఁ గావించి యశ్వమేధయాగంబు సేసి దక్షి
ణగా నీక్షితి యంతయుం గశ్యపున కిచ్చెఁ బదంపడి యమ్ముని యాజామ
దగ్న్యుతో ని ట్లనియె. 86

తే. అశ్వమేధయాగంబున నవనియెల్ల, నాకు దక్షిణగా నిచ్చినాఁడ వింక
నాధిపత్యంబు నీకు లే దరుగు దక్షి,ణాబ్ధిపార దేశమునకు ననఘచరిత. 87

వ. అని పలికి యొండేని నేమేనియుం దెలుఁగున శేషించిన[1] రాజసింహంబునకు నిశ్శేష
త్వంబు వాటిల్లకుండం బరిహరించుబుద్ధిం బలికిన నప్పరశుసింహుండు నట్లకాక
యని పోవ నతనివలని వెఱపున నవ్వలనిసముద్రుండు శూర్పాకారప్రదేశంబు
వెరయం గొంత దేశం బతనికి విహారస్థానంబుగావించె నివ్విధంబునం గశ్యప
మునీంద్రుండు పరిగ్రహించి భూమి భూసురప్రకరంబుల కిచ్చి తపోవనంబున
కరిగె భూమియు నతని పేరఁ గాశ్యపి యన నెగడెఁ గొండొకకాలంబునకు
వైశ్యశూద్రప్రముఖులు దర్పితులై వివిధప్రకారంబుల విప్రదారధనధాన్యాదు
లపహరింపం దొడంగిరి. 88

సీ. పదపడి విప్రులు పథము దప్పి వధంబు మద్యపానంబు సన్మార్గవర్తు
లైనసాధులధన మపహరించుటయును మొదలు గాఁగ నకృత్యములకుఁజొచ్చి
రధ్వరాదికసత్క్రియల్ ప్రవర్తింపక తెక్కలి బంది యేనిక్కులందుఁ
దలు చయ్యె నిమ్మెయి ధర్మంబు సెడి యధర్మంబు వర్తించి యరాజకత్వ

ఆ. దోషజాత మైన దురితబాహుళ్యంబు, గుతిల పెట్ట భూమి యతలమునకుఁ
బోవ నెఱిఁగి కశ్యపుఁడు నిజోరువు నెఱె, గ్రుచ్చిదాపు గాఁగ నిచ్చి యెత్తె.

వ. అది కారణంబుగా ధరణి యుర్వి యనం బ్రసిద్ధి వహించె నయ్యుద్ధరణసమ
యంబునం గాశ్యపి గశ్యపుని వేఁడుకొని యుత్తమక్షత్త్రియులు దండనీతిప్రయో
గంబునం జేసి ధర్మంబు రక్షించి తన్ను సురక్షితం జేయువారుగా వరంబు వడ
యుటకై యమ్మహామునితో ని ట్లనియె. 90

భూదేవి గశ్యపునితోఁ బరశురామునిచేఁ జావనిరాజులఁ జెప్పుట.

క. నాయం దచట నచట రా,మాయతబాహావిభూతి కగపడనిఘనుల్
ధీయుక్తులు గల రన్నర,నాయకులను వినుము వసువు నను రక్షింపన్. 91

వ. అని పలికి యద్దేవి దనసురక్షితత్వంబున హైహయులు గొందఱు చావునకుం ద
ప్పుటయుఁ బౌరవాన్వయప్రభవుం డగువిదూరథసుతుండుఋక్షవత్పర్వతంబున
ఋక్షంబులచేత రక్షితుండగుటయు సౌదాసవంశజనితుం డొక్కరుండు పరా
శరసంయమివరునధ్వరకాలంబునం జేరినఁ గారుణ్యాతిశయంబున నమ్మహాత్ముండు
వానిశూద్రప్రవర్తనంబున సర్వకర్మంబులుఁ జేయించుకొని రక్షింప సర్వకర్ముం
డనం బరఁగుటయు శిబిసునుమఁడు గోపతియనువాఁడు వనంబున గోవులురక్షిం

1 రాచపీఁచంబునకు; రాజవంశంబునకు.

T. 2363

చిన బ్రదికియునికియుం బ్రతర్దనపుత్త్రుండు వత్సాభిధానుండు వత్సంబులుగోష్ఠం
బున రక్షణం బాచరింప సంచరించుటయు దివిరథతనయుం డగుదధివాహను
కొడుకు కంగుండనువాఁడు గంగాకూలంబున గౌతమమునీంద్రు నిరక్షుం జేసి నిర్భ
యుండై వర్తిల్లుటయు [1]బృహద్రథకులజాతుండు భూరినామధేయుండు గృధ్ర
కూటశైలంబున గోలాంగూలంబులు రక్షించుటవలనఁ గలిగి యుండుటయు
మరుత్తసంతానసంభవులు చతుర్వర్ష వయస్కులగువారు మువ్వురుసముద్రుం
డు రక్షకుండై వెనుకం దత్తీరంబునం బరఁగుటయుం జెప్పి వా రుత్తమక్షత్త్రి
యులు వారలు సమ్యక్పరిపాలనంబున నన్నగయువారు గా ననుగ్రహించిన
నచరిత నై యుండెద. 92

క. వారలపెద్దలు నాకై, పోరం బరశురాముచేతఁ బోలసిరి నాకుఁ
బౌరి సభికులఁ జేయుట, గోరం దగుఁ గాన యిట్లు గోరితి ననఘా. 93

తే. అనిన విని వారి రావించి యమ్మునీంద్రుఁ, డందఱను జూచి యాధిపత్యమున కిమ్మ
హీభుజుల దగువారని యనిఁదగిన, యట్లు విభజించి యభిషేకమాచరించె.

క. ఆనృపులవంశముల నా,నానృపతులు పుట్టి రిట్లు నరవర నృపసం
తానములు పెక్కు గలిగి మ,హీనాథత్వమున బ్రాలె నెందును గలయన్. 95

క. అప్పరసునఁ బెరిఁగిననృపు, లిప్పుడు భారతరణోపహృతులై పలువుర్
గుప్పలు గొనఁ బడి పనికిం, దప్పినవాఁ డొకఁ డొకండ ధర నంతంతన్. 96

వ. నీ వడిగినపూర్వవృత్తాంతంబు చిత్తాయత్తంబుగా నెఱింగించితి ననవుడు ధర్మ
నందనుండు గోవిందునితోడఁ బరశురాముఁ డింతటివాఁ డగునే కోపంబును
విక్రమాటోపంబును జిత్రంబుగా ధాత్రి నిఃక్షత్త్రంబు సేసెనని పలికి వెండియు.

తే. ధరణిసురులును ఋషులుఁ బరాశరుఁడు గోస
మూహములు వత్సపులు గౌతముండుఁ గపులుఁ
దోయధియు నింతపుణ్యంబు సేయునే జ
నంబు భాగ్యంబు నభివర్ణనమున కెక్కె. 93

వ. అని యిట్లు సల్లాపంబులు సేయుచు మాధవధర్మజు లరిగి యోఘవతీతీరంబున
శరతల్పగతుండై గాంగేయుం డున్నెడ కనతిదూరంబున రథావతరణంబు సేసిన
భీమసేనప్రముఖులుం గృపాదులు నరదంబులు డిగ్గి రిట్లందఱు నంతరంగంబు
లేకాగ్రంబులు సేసికొని దేవంజని సాత్యవతేయప్రభృతిమునీంద్రులకుం బ్రణ
మిల్లి మఱి నిష్ఠంగాంచి యిట్లు సముచితప్రకారంబునం గని యతనిం బరివేష్టించి
యాసీనులై రప్పుడచ్యుతుం డమ్మహాత్ము నాలోకించి యుమ్మలించుచు నతనితోడ.

సీ. నీకు మున్నోలె నవ్యాకులస్థైర్యయున్నయదియె చిత్తంబు దేహంబుపీడ
ఘనము మనఃపీడకంటె నండురు బుధులోకముల్కి యొడలిలో నున్న నలఁత
సేయు నెమ్మెయి బహుసాయకకీలితమైనయంగంబునో వ్వడుగ నేల

---

1 బృహద్రథనామధేయుండు భూరిభూతిపరిష్కృతుండై.

యిట్టు లుండియు నించు కేనియు దుఃఖంబు బొరయమి పితృవరస్ఫూర్తిఁగాదె

ఆ. దేవతలకు నైన నీ వుపదేశింతు, కలిమిలేములకు వికారమొంద
కుండ ¹బోధవృద్ధు లొరులు నిన్ దేర్పంగ, వలవ కునికి నిజ మవార్యతేజ. 100

క. భూతంబులసంసరణము, భూతభవద్భావికార్యములు గర్మసము
ద్ద్యోతనభంగియు నీయఱి, చేతివి కావె కురువంశశేఖరజన్మా. 101

వ. అని వెండియు. 102

ఉ. రాజలె రాగహీనుఁ డలె రాజితసుందరమూర్తి యట్టె వి
భ్రాజితసంపదున్నతివిభాసితవర్తనుఁ డట్టె కామినీ
రాజిమనోజ్ఞభంగి చతురత్వధనుం డలె బ్రహ్మచర్యదీ
ప్రాజితమన్మథుండు నలె జన్మము లిట్టివి యెందుఁ గల్గునే. 103

క. సురలును వసువులు యక్షులు, నురగులు గంధర్వులును మహోద్ధతిఁ బైపై
నురవడి వచ్చిన నొకఁడవ, పరాజితులఁ జేయు దుర్గ్రబాహాస్ఫురణన్. 104

చ. దమమును సత్యముం దపము దానము వేదములందుఁ జూపవే
దమునను గల్గునైపుణియు ధర్మవిధిజ్ఞతయున్ విరోధిభూ
రమణవిమర్దనక్రమవిరాజితశౌర్యము నీకుఁబోలె నై
జము లగువాఁడు వేఱొకఁడు శంతనునందన పుట్టఁ డెన్నఁడున్. 105

క. వేయేల సంభవించునె, సాయకతల్పముననుండి చావఁగ నొల్లన్
నాయిచ్ఛఁగాక యనునరుఁ, డేయుగమునఁ జూడ వినఁగ నెచ్చట నైనన్. 106

తే. వసువులందఱు బెద్దవు వాసవాది, సురుల మిగులుదు గుణముల ధరణిసురులు
నెప్పవిందు నీమహిమ నాచిత్తమునను, గందు వసుపమతేజ గంగాతనూజ. 107

వ. అని పలికి పాండవాగ్రజుం జూపి. 108

కృష్ణుఁడు ధర్మజునకు ధర్మము లుపదేశింప భీష్మునియమించుట.

ఉ. నీవు తపోవిశేషమహనీయతఁ జేసి జగంబు లన్నియున్
భావమునం గనుంగొని నృపాలమహోత్తర చాలు దీతఁ డ
త్యావిలచిత్తుఁ డయ్యె సుహృదాప్తమృతిన్ ²దురటిల్లు నెవ్వగం
బోవఁగఁ ద్రోవు నీ దయిన పుణ్యతమస్ఫుటవాక్యపద్ధతిన్. 109

వ నాలుగువర్ణంబులకును నాలుగాశ్రమంబులకు నిట్టిట్టివి యర్హంబు లని నాలుగు వేదంబులం జెప్పినధర్మంబులు నీకు విదితంబులు ప్రవృత్తినివృత్తులును సాంఖ్యయోగంబులును బురాణేతిహాసంబులు ధర్మశాస్త్రంబులు నవగతంబులు సర్వసంశయచ్ఛేదనదక్షుండ వీ వీక్షితిపతి నాదరింపుము శోకమోహగ్రస్తం బగు జనంబు నిస్తరింపం జేయుటగదా మిముబోఁటులబుద్ధివిస్తారంబునకు ఫలం బనిన విని మొగం బించుకయెత్తి కృతాంజలియై గాంగేయుండు గోవిందున కిట్లనియె.

---

1 బోధవృత్తు...నిన్నేర్పంగ. 2 దురపిల్లు.

క. కర్తయును భర్తయును సం, హర్తయు జగములకు నీవ యాశ్రితజనఘో
రార్తినిరాసనిపుణసం, కీర్తన యోగీశ్వరేశ కృష్ణ వరేణ్యా. 111

వ. అని మఱియు ననేకప్రకారములం బ్రశంసించి నాకు మేలెయ్యది దానిని నీదివ్య
చిత్తంబునం దలంపు మనవుడు నద్దేవుం డి ట్లనియె. 112

తే. అచలభక్తి నిత్యంబు నాయందు నీకుఁ, గలిమిఁ జేసి నీయంతరంగమున నాదు
దివ్యరూపంబు [1]నొలయించితిం బ్రమోద, భాజనం బైతి భీష్మతపస్స్వరూప.

వ. మేలు వేఱ తలంప నేల యని వెండియు. 114

క. భక్తియు నార్జవమును సం, యుక్తము లై యున్న యట్టి యుల్లంబున నా
సక్తి నిలుతు నిం దొకఁడు వి,యుక్తం బైనను వసింప నుర్వీనాథా. 115

తే. అనఘ యినుఁ డింక నేఁబదియాఱుదివస
ములకుఁ దా నుత్తరాయణమునఁ జరింపఁ
దొడఁగు నీ వప్డు దేహంబు విడిచి యేఁగు
దపునరావృత్తిపదమున [2]కభినుతముగ. 116

వ. వీరె వసువులు విమానంబులతో నంతరిక్షంబున నంతర్హితు లై నీరాక ప్రతీ
క్షించి యున్నవా రది యట్లుండె నీవు సన్న నీలోకంబున నెఱుకపోనుంగుపడుం
గావున వీరెల్ల సకలధర్మవివేకలబ్ధికి నయి యరుగుదెంచి పరివేష్టించి యున్నవా
రని తత్కాలసమాగతయోగ్యజనంబులం జూపి ధర్మపుత్రునుపలక్షించి శోకోప
హతబహుశ్రుతుం డగునితండు దెలివొందునట్లుగా ధర్మార్థసమాధియుక్తంబు
లగు సూక్తివిశేషంబుల ననుగ్రహింపవలయు ననుటయు నద్దేవకీనందనునకు దేవ
వ్రతుం డి ట్లనియె. 117

క. శివ నారాయణ యచ్యుత, భవదీయము లైనమధురభాషణములు నా
చెవు లానిన నమృతరస, ప్లవనంబునఁబోలెఁ బ్రమదభరితుఁడ నైతిన్. 118

తే. వాగ్విభుఁడ వైననీవచోవైభవంబు, లో సమస్తంబు నుండుట లోకనాథ
నీదుసన్నిధిఁ బలుకంగ నేర రాదు, పద్మభవునకు నే నెట్లు పలుకువాఁడ. 119

వ. విషానలసదృశంబు లగుశరంబులు సేయువేదనం జేసి యంగంబులు నంతరంగం
బు నవశంబు లై యున్నయవి ప్రతిసంభాషణక్షమ లేదు దౌర్బల్యంబున నెఱుం
గును నాలుకయుం బ్రస్ఫుటవర్తనంబులు గా వే నెవ్విధంబున భాషింప నుత్స
హింతుఁ బ్రతిభాషాశక్తిలేమి సహించి నాదెసం బ్రసన్నుండ వగుము ధర్మ
పుత్రున కెయ్యది హితం బది నీవ చెప్పుము నీ వుండ నేను జెప్పుట గురుం డుండ
శిష్యుండు సెప్పిన విధంబు గాదె యనిన విని భక్తార్తిహరుం డైనహరి యత
నితో ని ట్లనియె. 120

క. కురువంశధురంధరుఁ డగు, [3]పరమార్థజ్ఞునకు వినయఫణితిం దగు ని
ర్భరశరవేదన సెప్పితి, వరములు మూఁ డిత్తుఁ గొనుము వసుధాధీశా. 121

---

1 కొలయించితిం. 2 కభిమతముగ; కభిముఖముగ. 3 పరమార్థజ్ఞానవినయఫణితిం దగ ని.

క. శరములవలనను మూర్ఛం, బొరయక యొక్కింతదప్పిఁ బొరయక నొప్పిం
బొరయక యవిద్ధగాత్రుని, కరణి సుఖాత్ముఁడవు గమ్ము కౌరవనాథా. 122

ఆ. అనఘ నీరువట్టు నాఁకలియును నెప్డుఁ
బొరయ కుండునట్టి భూరిశక్తి
నీకుఁ గలుగ నేను నెమ్మనంబునఁ దలం
చితిఁ దదీయపీడఁ జెంద కుండు. 123

క. విను సకలభూతములవ,ర్తనములు గనునపుడు బుద్ధి దవులఁబడక యొం
దును బరఁగి దివ్యబోధం,బున నలవడునట్టి పెంపుఁ బొందు మనింద్యా. 124

వ. మత్ప్రసాదంబున నీదృశప్రభావనిరూఢుండ వయి నెగడు మని పల్కుటయుం
బారాశర్యాదిపరమార్యు లప్పద్మనాభుం బ్రశంసించిరి దివంబున దేవదుందుభు
లు మొరసె మురారిభీష్మధర్మజులమీఁదం గుసుమవర్షంబు గురిసె నప్సరోగణ
గానంబు వీతెంచె నచ్చటియందఱు నాశ్చర్యప్రమోదభరితహృదయు లైరి
తదనంతరంబ యంబుజాప్తుం డపరగిరిశిఖరం బలంకరించె నప్పు డమ్మును లచ్యు
తగాంగేయ కౌంతేయాగ్రజుల నామంత్రితులం జేసి గమనోన్ముఖు లగుటయు
నమ్మాధవయుధిష్ఠిరులును సాత్యకియును భీమార్జునయమళులును గృపయు
యుత్సుసంజయులును వారలకుం బ్రణమిల్లిరి వారలును రేపు వచ్చెద మని
నిజస్థానంబులకు జనిరి కృష్ణాదులును దేవవ్రతున కభిముఖు లగుచు నట్ల పలికి
వలగొని యరిగియరదంబు లెక్కిరి వారిపిఱుంద మున్న వచ్చినవారణరథతుర
గపదాతులు బలసి కొల్చి పోవం బురంబునకు వారు వోవుసమయంబున. 125

చ. దినమున నెల్ల నుష్ణకరదీప్తులు పర్వి రసంబుఁ బీల్వ వం
దినసకలౌషధిప్రవితతిం దెలివొందఁగఁ జేయునేర్పుగ
ల్గినతనరశ్మిజాలమున లీలఁ జకోరములన్ మదింపఁ జే
య నుదయ మై వెలింగె నమృతాంశుఁడు సేనకుఁ దన్పు సేయుచున్. 126

వ. ఇట్లుదయించిన సుధామరీచి లోచనప్రీతి యాచరింపం బెంపు సుభగంబుగా
శౌరిప్రముఖులు పురప్రవేశంబు సేసి నిజనివాసంబుల నుచితవర్తనంబుల నా
రాత్రి గడపిరి ప్రభాతం బగుటయు. 127

తే. మంజుపాఠకరవమును మధురమాగ,ధస్వనంబును వినుచు మాధవుఁడు మేలు
కాంచి తత్కాలసముచితకర్మజాత, మాచరించి భూసురులకు నర్చ లిచ్చి. 128

వ. మంగళప్రకారంబున నలంకరించి నిజాకృతి యాదర్శంబునందు దర్శించి యప్పు
డు సన్నిహితుం డైనసాత్యకివదనం బవలోకించి భీష్ముపాలికిం బోవుటకుం బాండ
వాగ్రజుం డాయితం బగుట యెఱింగి మనవెలువడు చునికి యెఱింగింపుమని
పనిచె నంతకు మున్న యక్కురుపుంగవుండుఁ బుణ్యసంకీర్తనాశీర్వాదంబులను
భద్రగాననాదంబులను వీనులు వికసిల్లి మేలుకాంచి సమయకృత్యంబు లను

ష్ఠించియుండ నాకృష్ణానుజుం డతనిం గని గాంగేయుకడ కరుగుటకై రథంబు సన్నద్ధంబు సేయించి సరోజనాభుఁడు నీరాక వార్చి యున్నవాఁడని చెప్పుటయు నమ్మనుజపతి పార్శ్వగతుం డగుపార్థుం గనుంగొని మనయరదంబు సంఘటింపుము నేఁడు మొదలుగా నయ్యెడకు సైనికుల రానీకు మంతగపరివారంబు వచ్చు టుడుపుము శాంతనవుండు సందడింబడ నర్హుండుగాఁడు విశేషించి పరమగుహ్యార్థంబు లగువాక్యంబులు మనకు ననుగ్రహింపం గలవాఁడు గావున నిస్సమ్మర్దంబుగా నుపాసింప వలయు నని పలికి యొక్కింత విచారించి తగురాజులం గొందఱం జేరుకొని ధృతరాష్ట్రవిభుండును వారును వచ్చువారు వారిం బిలువం బంపు మనవుడుఁ బిలిపించి యతండు. 129

ధర్మరాజు కృష్ణాదులతోడ భీష్మపాలికిం బోవుట.

క. అరదము వన్నిన నాభూ,వరుఁ డతఁడును దాను నెక్కి వడముడి వేఱొ
క్కరథమునఁ బిన్నతమ్ముల, నిరువురఁ గలపికొని యెలమి నేతేరంగన్. 130

క. వినుము మహాభూతము లే, నును సమధికరూపమున వినుతభంగిఁ దగం
జను దెఱఁగు దోఁప నెలమిం, జనియెను వసుదేవసుతుని సదనంబునకున్. 131

వ. రథగమనరవంబునం గృపయుయుత్సుసంజయులుం గూడుకొని యంత. 132

క. దారుకుఁడు వన్ని తెచ్చిన, తేరను వెలువడియె వాసుదేవుండును న
త్తేరులు నాలుగు నేమిక,లారవ మెసఁగంగ బెరసి యరిగె నరేంద్రా. 133

క. జనమేజయనృప యంతకు, మును నారదముఖ్యులైనమునివర్యులు శాం
తనవుని పాలికి వచ్చిరి, వనజభవునికడకు సురలు వచ్చువిధమునన్. 134

వ. అట్లు సంయమివరపరిషత్పరివృతుండై యున్న యద్దేవవ్రతునికడ సేర నరిగి
శౌరిప్రముఖులు రథంబులు డిగ్గి. 135

ఆ. తత్సమీపమునకు ధర్మనందనపుర,స్సరత నరిగి తొలుత సకలమునులఁ
బ్రణతిఁ దెలచి కదిసి బలసి యుపాసించి, రన్నదీతనూజు నధికభక్తి. 136

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 137

మ. శరతల్పంబునఁ బొల్చుభీష్ముకడకుం సంప్రీతి నక్కౌరవే
శ్వరుఁడుం దమ్ములుఁ గృష్ణుఁడుం జని మునివ్రాతంబుతోఁ గూడ న
వ్వరమోదాత్మునిచుట్టు నున్నయెడ నెబ్బంగిం బ్రవర్తించె వి
స్తరమాధుర్యమనోజ్ఞసత్కథలు విస్పష్టంబుగాఁ జెప్పవే. 138

వ. అని యడిగిన నమ్మహీవిభునకు వైశంపాయనుం డిట్లనియె మున్ను ధర్మపుత్త్రుండు రావించిన ధృతరాష్ట్రుండును రాజులు నతనిపజ్జ నరిగి వారును గాంగేయు సుచిత్రప్రకారంబునం గాంచి కొల్చి యుండి రట్టియెడ నారదుండు ధర్మపుత్రాదుల నమ్మేదినీపతులం గలయం గనుంగొని. 139

క. శంతనునందనుఁ డపరది,గంతప్రాప్తరవియట్టిఁ డయ్యె నితఁడు లో

కాంతరగతుఁ డగుటకు ము, న్నంతగకరణముల సంశయము వాయంగన్. 140

వ. సకలధర్మప్రకారంబు నడిగి తెలిసికొం డనినఁ బ్రశ్నపాటవంబులేమి నంచలు నొండొరువుల మొగంబులు సూచు చుండఁ బాండవాగ్రజుండు పుండరీకాక్షున కిట్లనియె. 141

తే. నీవు దక్కంగ మందాకినీతనూజు, తోడిసల్లాపములకు [1]సుశక్తులు ముకుంద
కలరె యెందును ధర్మవేదులకు నెల్ల, గురుఁడ వీవ సంభాషణపరుఁడ వగుము.

వ. అనుటయు నచ్యుతుండు భీష్మున కత్యాసన్నుం డై శారీరమానసకుశలప్రశ్నంబుఁ జేసిన నతండు. 143

ఉ. దేవ భవత్ప్రసాదమునఁ దీఱె శరీరమునొప్పి డప్పి మ
ద్భావము నింద్రియంబులును బాటవసంపద నొందె వేదవి
ద్యావిభవంబు నాకుఁ బరతత్త్వపరిస్ఫుటబోధయుక్త మై
భావిత మయ్యె నాత్మఁ బరిపక్వదయాకరచిత్త మాధవా. 144

వ. దేవర దివ్యచిత్తంబున నన్నుం దలంచినదానం జేసి బృంహితుండ నయ్యెను గొండికప్రాయంబువాఁడునుం బోలె నయితిఁ జెప్పవలయువాని నెల్లం జెప్పెదఁ బాండవశుభకరం బైనదాని నీవేల చెప్పవు నీతలం పేమి సెప్పవే యనినఁ గృష్ణుండు గాంగేయున కిట్లనియె. 145

తే. అనఘ శ్రేయస్సునకు యశంబునకు నేను, మూలకందంబ వినుచంద్రముండు శీత
కిరణుఁడనుమాటవిస్మయకర మె చెపుమ, యశముపార్జింపఁగోర్తపెంపగు నెనాకు.

క. పరమ మగుయశము నీకును, ధరణిం గలిగింపఁ బూని తాత్పర్యమునం
బురుషవర నాదుబుద్ధి, స్ఫురణము నీమనమునందుఁ జొనిపితి నెనయన్. 147

తే. ధరణియెందాఁక నుండునుస్థిరతనీదు, కీర్తి యందాఁక నక్షయస్ఫూర్తిఁ దాల్చి
నడవఁగలయదినీవు సెప్పెడినువాక్య, ములును వేదతుల్యంబులై వెలయుచుండు

క. ధర్మజునకు నీచెప్పెడు, ధర్మస్థితివాక్యసమితి తాత్పర్యముతో
నిర్మలు లై కొనియాడెడు, ధార్మికులకు నుభయజగదు[2]దాత్తత కలుగున్. 149

వ. కావున నిట్లు నేసితి భవదీయధర్మవేదిత్వంబును సవిశేషప్రకారంబుగా నీమనుమలు ధర్మజభీమార్జుననకులసహదేవులు భద్రభాజనంబులుగా నీయున్నమహీపతులు విని కృతార్థజన్ములు గా నఖిలధర్మప్రకారబోధకంబు లగు వాక్యంబులు సెప్పు మనుటయు శాంతనవుం డట్ల చేసెద నని పలికి యాదరభరితుం డయి యిట్లనియె. 150

సీ. ఎవ్వఁడు పుట్టిన నెల్లమునీంద్రులు నత్యంత సంప్రమోదాత్ము లైరి
పరమధార్మికు లైనభరతులయందును నెవ్వఁడు నెవ్వని నెనయ లేరు
సత్యంబు దాంతియు శౌచంబు శాంతియు నలవడి యెవ్వనియందు వెలయుఁ

---

1 శక్తులు. 2 దాత్తగరు లగుట.

బాత్రదానాధ్వరబంధురతపోదిధర్మంబు లెవ్వనికిఁ బ్రియంబు లెప్పుడుఁ
తే. గామమున నైన విపులార్థకారణమున, నైన భయమున నైనను నపథవర్త
నంబునకుఁ జొరఁ డెవ్వాఁడు నన్ను నేమి, యడుగఁదలఁచె నాధర్మజుం డడుగుఁగాక.
వ. అనుటయు నతనితో నచ్యుతుండు. 152
చ. గురులను బంధుమిత్రులను గ్రూరశరంబులఁ గూల్చి నుగ్రత
నరుల ననేకకోటుల రణంబునఁ దాఁ దెగటార్చెఁ గాన యి
క్కురుపతి నీసమక్షమునకుం గదియం బయిలో డెడుం గృపా
విరహితకార్యకర్ముఁ డిదు వీఁ డని యాండునో యక్కతలంపునన్. 153
వ. అనిన విని వాసుదేవునకు దేవవ్రతుం డి ట్లనియె. 154
సీ. విప్రుల కధ్యయనప్రదానాధ్వరాద్యము లగుకర్మము లట్ల రాజు
లకు సంగరము తండ్రులను బుత్రపౌత్రుల గురులనైనను బాపరులఁ బోరఁ
జంపుట ధర్మంబు సమయంబు విడిచి లోభంబున నన్యాయపథమునందు
వర్తించువారి నెవ్వరి నాహవంబునఁ బోరిపుచ్చఁ గలిగినఁ బుణ్యకృతియ
ఆ. యట్లుఁగాక శోణితాంబుపూరముఁ గేశ, శైవలంబుఁ గాఁగ సమరభూమి
నక్కజపునదీచయం బొనర్చినరాజు, ధర్మవిదుఁ డనంగఁ దగు ముకుంద. 155

భీష్ముఁడు ధర్మరాజును సప్రేమంబుగా గారవించుట.

చ. అన విని ధర్మసూనుఁడు కృతాంజలియై తగ భీష్ముఁ డాయ న
ల్లన చని కేలఁ బాదకమలంబు లమర్చి శిరంబు సోఁక వం
దన మొనరించినం బిలిచి తా నభినందితుఁ జేసి మస్తకం
బునఁ గడు నర్మిలిం దనడ మో మిడి మూర్కొని సాదరంబుగన్. 156
వ. భీష్ముం డాభీమాగ్రజుం గూర్చుండం బనిచి శంకింపక నన్నేమియైన నడుగు మనిన నమ్మహీపతి మాధవునకుం బ్రణమిల్లి పారాశర్యప్రభృతిమునివర్యులకు నభివాదనం బాచరించి సర్వకౌరవులయనుమతి వడసి యప్పితామహున కభిముఖుండై నమస్కరించి యి ట్లనియె. 157
చ. అనయముఁ గ రాజధర్మము సమాశ్రయ మైనడపుం ద్రివర్గముఁ
గురుతరమోక్షధర్మమునకుం దలఁపం దసప్రాప యూఁత భూ
వర విను ఘోటకంబునకు వాగెయు దంతికి నంకుశంబు నే
కరణి నివారకంబులు జగంబుల కట్టుల తాను నెమ్మెయిన్. 158
క. వ్యాకులతఁ బొందె రూపఱు, లోకస్థితి తొంటిరాజలోకముచే నం
గీకృత మగుధర్మ మనం, గీకృత మగు నేని వీతకల్మషచరితా. 159
క. తరణి పొడిచి తమము సెఱుచు, కరణిని లోకమునఁ గలుగుకల్మష మెల్లన్
ధరణిపతి ధర్మ[1]మాత్మ, స్ఫురణంబునఁ జెఱుచు విమలబోధనచరితా. 160

1 మార్గ,స్ఫురణంబునఁ...బోధచరిత్రా.

ఆ. అనఘ నీదుబుద్ధి యతిలోక [1]మగుటయుఁ, దెలిసికొనఁగ నాకు వలయునట్టి
ధర్మకోటి నీవ తగఁజెప్ప వినవల,యుటయుఁ జెప్పె నంబుజోదరుండు. 161

ఆ. ధర్మవిదులు రాజు ధర్మస్వరూపుఁగాఁ, జెప్ప విందుఁ దద్విశేషవృత్తి
భరముగాఁ దలంతు నరవర చెప్పవే, మున్ను రాజధర్మముల తెఱంగు. 162

చ. అనుటయు నాపగేయుఁడు మహత్త్వసమంచిత మైనధర్మము
న్వినుతవిధాతృభావమహ[2]నీయుఁడు కృష్ణుని వేదమూర్తి నాఁ
జనుధరణీసురావలిఁ బ్రసక్తిఁ దలంచి నమస్కరించి య
జ్జనపతివక్త్ర మాదరరసప్లుతదృష్టిని జూచి యిట్లనున్. 163

క. నృపధర్మము లన్నియు నీ, కుపదేశించెద విసంశయోక్తుల మఱియున్
విపులఫలవంత మగుధ,ర్మపథంబును [3]నడిగినెడఁ గరము వివరింతున్. 164

వ. అవహితమతి వై యాకర్ణింపుము. 165

ఆ. మేలు దనకుఁ గోరు మేదినీశుఁడు మున్ను, దేవతలకు భూమిదేవతలకుఁ
బూజ యాచరించునోజయత్నముఁ జేయ,వలయు రెండుఁ గార్యఫలకరములు.

మ. విను ముద్యోగము రెంటియందుఁ బర ముర్వీనాథ యుద్యోగవం
తునకున్ దైవము దోడ్పడంగ ఫలసిద్ధుల్ సేకుఱున్ మానుషం
బున కొక్కొక్కెడసిద్ధి దప్పిన వగల్ వొందంగ రా దీక య
ప్పని దైవోపహతంబుఁగాఁ గనుట భూపాలార్హ వృత్తం బగున్. 167

క. దాంతియు [4]విజితాత్మత్వము, శాంతియు శీలంబుఁ గలుగు జగతీశుఁడ శ్రీ
మంతుండు యశస్వియు నై, యెంతయు సౌఖ్యంబు నొందు నిభపురనాథా.

తే. ప్రకృతు లేడింటి నెఱి నడపంగ వలయు, దాని కార్జవసత్త్వముల్ దావలములు
దండనీతివిధాన మంతటికి రక్ష, యర్హ మగుమెల్పుతోఁ జేయ నది వెలుంగు.

వ. అదియును బుద్ధిమంతులు బ్రాహ్మణులవలనం బ్రయోగింప రయ్యర్థంబునకు
మనువాక్యంబులు గల వాకర్ణింపుము. 170

ఆ ఇనుము వాత నీర ననలంబు విప్రుల, వలన రాజు లుద్భవంబుఁ బొందు
టెది నిజంబు తత్సమిద్ధతేజము రెండుఁ, జెల్లఁ బుట్టినెడలఁ జేటు నొందు. 171

క. శిలఁ ద్రెంపఁబోయి యినుమును, జలములు గొని కాల్పఁ గడఁగి చని యనలంబుం
బొలియును రాజును విప్రుల, కలిగి చెఱుపఁ బోయి తాన యనయంబుఁ జెడున్.

శా. ఈవాక్యంబులు రెండుఁ జిత్తమున నీ వెల్లప్పుడున్ నిల్పి భూ
దేవశ్రేణియెడం గృపాన్వితుఁడ వై దీప్తార్హదండంబు స
ద్భావం బొప్పఁగ నొందెడిన్ నడపు శాంతత్సాసురోదారజి
హ్వావిభ్రాంతము బ్రహ్మ మట్లగుట దైవం బంధు విప్రుల్ బుధుల్. 173

వ. విప్రుని దండించునెడలునుం గలవు శుక్రుండును జెప్పినవాఁడు వినుము. 174

---

1 యగుటయుఁ. 2 నీయునిఁ గృష్ణుని 3 నడుగు నెడఁ. 4 ౘ ప్రియవాదిత్వము.

భీష్ముఁడు ధర్మజునకు విప్రులలో దండార్హుల నిరూపించుట.

క. శాంతుఁడు గాకని నాయుధవంతుం డై కవియు విప్రు వసుధేశుఁడు వే
దాంతి యయిన హింసించుట, యెంతయు ధర్మంబు శ్రుతులు నిట్లని చెప్పున్.

క. గురుతల్పగు [1]భ్రూణహాసున్, నరేంద్రవిద్వేషి బ్రాహ్మణఘ్నునిఁ బెలుచన్
ధరణి వెడల నడుపవలయు, శరీరనిగ్రహము సేయఁ జన దెయ్యెడలన్. 176

వ. దుర్గంబు లనేకవిధంబులు గలవు వానియందు నరదుర్గంబు వరిష్ఠంబు గావున
వర్ణంబులు నాలిగింటిమీఁదను మేదినీశ్వరుండు దయ గలుగ వలయుఁ గేవల
క్షమావంతుం డగుటకు సాధుశీలుంగుచందం బై యుండు నివ్విషయంబున
బృహస్పతివచనంబులు గలవు తదీయార్థంబులు వివరించెద 177

సీ. మేదినీపతి యతిమృదుఁ డైన మావంతుఁ డేనుంగు నెట్లట్ల యెక్కి యాడఁ
జూపుఁ దేఁకువ సెడి నీచప్రజ ప్రాపుఁ డగునేని లోకంబు బెగడు గుడుచుఁ
గాన ప్రసంగంబు భానుని చాడ్పునఁ దగి యొడుపాటితో ధరణిప్రజల
నుచితవృత్తముల నొందింపునది యిది రాజధర్మములకు రాజు సుమ్ము

ఆ. కౌరవేంద్ర యదియుఁ గాక దండము పరీక్షావిశుద్ధపూర్వకముగ వలయుఁ
దనకెంపు వెంటఁ దమకించి ప్రజకు నొవ్వఁగఁ జరించుటయును దగదు పతికి.

క. విను గర్భిణి ప్రజ బ్రదుకున, కనురూపము లైనయట్టి యాహారంబుల్
గొనుగతిఁ బతి ధరణీప్రజ, మనికికిఁ దగ నడచునది తమకి గా కెపుడున్. 179

మ. పరిహాసంబునఁ దేలి భృత్యులయెడం బ్రష్టాదముం బొందు భూ
పగునాజ్ఞం జన రీగి మెచ్చరు పనిన్ వంచింతు రెగ్గాడఁ జొ
త్తురు కౌతూహలవేషభూషణములం దుల్యత్వముం బొంది [2]యే
తుగు వా రెల్లఁ దంబు వేఁడుదురు సింతుర్ భూమి మాటొడ్డులన్. 180

వ. కావున భృత్యులయెడ నత్యంతహర్షంబునం దేలి తేఁకువ సెడఁ జరింపవలదు
సప్తాంగంబులయెడ విరోధం బాచరించువాని నెవ్వని నైనను విడువవలయునని
చెప్పె వెండియు 181

క. అనలేపంబునఁ గర్తవ్యవివేకము లేక వలసినట్లుల యెవ్వం
డపనీతి సేయు ధరణీధవుఁడు విడువవలయుఁ దన కతఁడు గురుఁ డైనన్. 182

వ. అని మరుత్తుం డను మహారాజునకు బృహస్పతి యొడంబడం బలికె న ట్లగుట
గురుండు మిత్రుండు పుత్రుం డని మన్నింపవలవదు తప్పు గలిగిన ధరణీపతులకు
దండింపవలయు సగరుండు దనకొడుకు నసమంజసునిం బౌరబాలబాధకుండు
గాఁ దెలిసియు నుద్దాలకముని నిజతనయు శ్వేతకేతుని విప్రులయెడ మిథ్యోపచా
రకుం డని యెఱింగియుఁ బరిత్యజించి రనవిన మె యిట్టిచరితంబుల రాజు [3]ప్రజా
రంజనుండు గావలయు నిక్కంబును జక్కటియునుం గలిగి జనులచిత్తంబులు

1 భ్రూణహునిన్. 2 హెత్తురు...గొందుర్ భూమి మాఱొడ్డుటన్. 3 ప్రజారక్షకుండు

నొప్పింపక పెట్టవలయు నట్టివి దఱితోన పెట్టుచు నైరణ గలిగి వర్తిల్లు భూ
వల్లభుం డభివృద్ధి నొంది యతిశయిల్లు. 183

క. తనకీడు వైదికపువ, ర్తనములఁ గొని యడఁప వలయు దానిం గడవన్
జనపతికి మేలు గలదే, వినుము చతుర్వర్గపరత విహిత [1]మతనికిన్. 184

ఆ. సకలవర్ణధర్మసంకరరక్షయు, సంధివిగ్రహాదిషడ్గుణములు
నలయ కరయుటయును నర్థసమ్యగుపార్జనమును నృపతి యెపుడు నడపవలయు

క. పొనరిచి యాడెడుమాటలఁ, గొనఁ దలఁపక దుర్వినీతకోటిధనంబుల్
దన కెక్కినట్టితప్పులఁ, గొని సుజనుల కీగి నృపతిగుణమండ్రు బుధుల్. 186

క. కడు నమ్మి యునికియును నెక్కుడునమ్మమియును సుశీల కుశలత గాదె
యెయ్యెడ నైనను బుద్ధి పొనిపి, తడపి కనికొనంగ వలయుఁ దగవుఁ దగమియున్.

క. ధన మపహరించుటయు తన, కనిశముఁ బని గాఁగ బ్రదుకు నతిలుబ్ధునకున్
విను శత్రులచే నోటకు, మును దనప్రజచేన చేటు మూఁడు నరేంద్రా. 188

ఆ. ధర్మరతులు నర్థనిర్మాణచతురులు, లౌల్యరహితులును నలంఘితాజ్ఞు
లును సునీతినిపుణులును గులజులు నగు, పరిజనములఁ బెనుపు పతికి హితము.

చ. కపటము లేక వైభవము గప్పక యొండొరుమీఁద రాజుపై
నపరిమితప్రియం బెసఁగ నల్గక యుండు ముదంబుఁ బొంది యే
నృపువిషయంబునం బ్రజ వినిర్మలవృత్తతఁ బుత్త్రభంగి నా
నృపు నృపుఁ డండ్రు గా కితరునిం దగువా రెద నియ్యకొందురే. 190

క. ధనదారాదికముల నెవ్వనికిని రక్షించికొనఁగ వసమే రక్షా
ఘనుఁ డగుపతి గల్గినఁ గా, కనఁడే శుక్రుండు సుమతు లభినందింపన్. 191

క. [2]అనధీయానుం డితఁ డనఁ, జనుఋత్విజునట్ల చూపె సంరక్షాక
ల్పనహీనుఁ డైననృపుఁ డని, మనువు పలికెఁ గాదె బుద్ధిమంతులు మెచ్చన్.

వ. మఱియు బృహస్పతి మహేంద్ర భరద్వాజప్రముఖు లగు రాజధర్మానుశాసకులు రాజత్వమూలకారణంబు ప్రజాసంరక్షయ యనిరి గావున నెత్తెఱంగున నైనను లోకరక్షణంబు రాజున కవశ్యకర్తవ్యంబు. 193

తే. సంతతోత్సాహవంతుఁ డై శత్రుకోటి, నార్జవంబున నైన ననార్జవమున
నైనఁ జెఱుపన వలయు నత్యల్పుఁ డైనఁ, బగతుఁ డగ్ని విషంబులపగిది నొంచు.

క. విను నృప రాజ్యామిషముం, గొనఁ [3]బలువుర చేతఁ బ్రాణగొడ్డం బై యు
న్నను ధీరుఁ డేమఱమి నది, దనకును దక్కించుకొను బుధస్తుత్యముగన్. 195

వ. అని చెప్పి భీష్ముం డేను రాజధర్మప్రకారంబు సంక్షేపరూపంబున నెఱింగించితి నీకు సందేహంబు గలయట్టిది యెయ్యది యడుగు మనిన ధర్మనందనుం డమ్మ

1 యతనికిన్. 2 అనధీతాధ్యయనుం డనఁ. 3 బలువురు వేవఁ; బలువురు వేచిఁ

హాత్మునితో నరుణగభస్తియస్తగిరి సేరెడు నేఁటికిం బనివినియెద రేపువచ్చి య
డిగెద ననుచుం దత్పాదంబులకుం బ్రణతుం డై వీడ్కొనియెఁ బద్మనాభప్రము
ఖులును వీడ్కొనిరి వార లందఱును మునులకు నభివాదనంబు లాచరించిరి ము
నులు నిజస్థానంబుల కరుగం దారును దృషద్వతి యనుమహానదిం గృతసంధ్యా
వందను లై చని కరిపురప్రవేశంబు సేసి సుఖవృత్తి నారాత్రి గడపి కల్యంబునం
గాలోచితకృత్యంబు లాచరించి భీష్ముపాలికిం బోయి యంతకు మున్న వచ్చియు
న్నమునిలోకంబునకు నమస్కరించి సవినయంబును సకుశలప్రశ్నంబునుంగా న
గ్గాంగేయునిం గదిసి బలసి కూర్చుండి రాసమయంబునఁ బాండవాగ్రజుండు
ప్రాంజలి యై యతని కి ట్లనియె. 196

సీ. రాజనామమునకు భాజనం బై మహాద్భుతచరిత్రుం డగుపురుషుఁ డొకఁడు
గలిమికి మూలంబు ఘనవిశేషము గల్గ నొప్పుఁ గౌరవకులదీపజనన
యది యెఱింగింపవే యవయవంబులుఁ బ్రాణమానసంబులు జన్మమరణములు శ
రీరయాత్రలు నెల్లవారికి నె ట్లట్ల కాని [1]విభేదంబు గాన మిట్టి
ఆ. రా జొకండు [2]శూరతేజస్వి బుద్ధిమ
జ్జనుల నెట్లు దనవశంబు సేయ
నిలుపఁ జెఱుప నెల్ల యిలయును నేల దై
వనిభుఁ డగుచు మ్రొక్కఁగొనఁగఁ జాలె. 197

భీష్ముండు ధర్మజునకు దండనీతిజన్మప్రకారం బెఱింగించుట.

వ. అదియును వినవలతు నని యడిగిన నమ్మనుజపతి కమ్మహాత్ముం డి ట్లనియె. 198
క. విను తొల్లి కృతయుగంబున, మనుజులయెడ దండనీతిమంతుం డై రా
జన నొకఁడు గలిగి యరయుట, మనుజేశ్వర లేదు ధర్మమత మంద్రు తగన్.
క. ఒండొరులకు రక్షకు లై, యుండుదు ర ట్లుండ దైన్య మొదవిన లోభం
బొండొండ పెరిఁగి ధర్మము, ఖండిత మై మొదలుకొని రకార్యంబులకున్. 200
క. క్రమమునఁ గామము రాగము, దమమనముల నొదవఁగా మదం బెక్కిన వి
భ్రమ మొందుచు విచ్చలవిడి, విమార్గచరితముల వేదవిధ్వంసకు లై. 201
క. మనుజులు ధర్మముఁ బొడవడఁచిన వేదముఁ గర్మములును జెడుటకు భయమం
దినయింద్రాదులు గమలా, సనుఁ గానఁగ మునులుఁ దారు జనిరి నరేంద్రా 202
వ. చని యద్దేవునిం గని మనుజలోకంబున వేదంబులు ధర్మంబులుం బొడ వడంగిన
నధ్వరరాహిత్యంబున నేమును దుర్బలుల మై భయం బంది వచ్చితిమి రక్షింపు
మని యవ్విబుధులు విన్నవించిన విరించి దానికిం బ్రతివిధానంబు సేసెద మీరు
వెఱవ వల దని పలికి స్వామ్యమాత్యరాష్ట్రదుర్గకోశసుహృద్బలంబులు నాన్వీ
క్షకీ త్రయీవార్తాదండనీతులును నరిమిత్రోదాసీనాదికద్వాదశరాజమండలం

1 విశేషంబు. 2 భూరితేజస్వి.

బును సంధివిగ్రహ యాన నాసన ద్వైధీభావ సమాశ్రయంబులును మొదలు గా వలయువానికిం బ్రబోధకంబు లగునానావయవంబులుం గలిగి ధర్మార్థకామమోక్షంబులకు సాధకంబు లయి యుండునట్లుగా నూఱువే లధ్యాయంబుల నఖిలలోకహితం బగునీతిశాస్త్రంబు రచియించి యిది లోకచరిత్రనిర్వర్తకరణంబునకుం గారణం బగునని యనుగ్రహించె నాలోకపితామహుఁ డాలాటంబున ననాదినిధనుండును విశ్వజగత్కర్తయు సర్వభూతాత్ముండును సనాతనుండును నగువిరూపాక్షుండు విశాలాక్షుం డనునామంబున నావిర్భవించి యాగ్రంథం [1]బధిగమించి దాని నభ్యసించుటకు మర్త్యుల కాయుర్బుద్ధులుసాల వని యుమ్మలించి యమ్మహనీయతంత్రంబు సంక్షేపరూపంబునం బదివే లధ్యాయంబుల వైశాలాక్షం బన నిర్మించె. 203

ఆ. హరునివలనఁ బడసి యాశాస్త్ర మమరేంద్రుఁ
డయిదువేలు సేసె నమరగురుఁడు
దేటపడ నొనర్చెఁ ద్రిసహస్రకాధ్యాయ
రూపసమ్మితముగ భూపవర్య. 204

వ. దాని శుక్రుండు సహస్రాధ్యాయపరిమితంబుఁగావించె మఱియు మనుష్యులశక్తి యెఱింగి మునులు క్రమంబున సంక్షిప్తరూపంబులుగా గ్రంథంబులు గావించిరిది నీతిశాస్త్రప్రవర్తనప్రకారం బట్లు సుర లమ్మేలు వడసి విశ్వలోకేశ్వరుం డగు విష్ణుపాలికిం జని తగం గని కార్యంబు విన్నవించి నీతిశాస్త్రసముద్భవం బెఱింగించి దీని నధిగమింపను దదీయాచారంబు నడపను శక్తుం డగువాని నొక్కరుని నిర్దేశింపవలయు నని యభ్యర్థించిన నద్దేవుండు నిజతేజోమయుండుగా నొక్కమానసపుత్త్రు నిర్మించి విరజుం డనుపే రిడియె నతండు భూమికిం బ్రభువుగా నొల్లకుండెఁ దత్సుతుండు కర్దముండు ననపేక్షితరాజ్యుండై తపంబున కరిగెఁ దదీయపుత్త్రుం డనంగుండు దండనీతి నయించి భూప్రజలం బాలించె నతనికొడుకు నీతి యనువాఁ డమ్మహారాజ్యంబున కభిషిక్తుండై యింద్రియవశత్వంబు నొంది మృత్యుపుత్త్రి సునీథ యనుకామినిం గమనీయాకార నతిమనోహరగుణవిభాసినిం బరిణయం [2]బైన దానియందు వేనుండు గలిగి మాతామహదోషంబునం జేసి రాగద్వేషంబులం బ్రజకు విరుద్ధుం డయ్యె న ట్లగుటయు మహామునులు గూడి యెఱింగి మంత్రపూతంబు లగుకుశసంచయంబుల నతనిం బ్రశమితుం జేసి తద్దక్షిణోరుతలంబు మథించిన. 205

క. విను కాలసకాలవిలోలంగున నల్లఁదనంబు [3]మిగులుకురుచయొడలు నెట్టనికన్నులు నై యశుచిత్వనిరూఢుం డొకఁడు పుట్టె ధర్మతనూజా. 206

---

1 బధికరించి. 2 బై దానియం దాసక్తుం డయ్యె నయ్యత్యాసక్తింజేసి రాగ. 3 మిగులఁగు రుచ.

వైన్యుం డనురాజుచరిత్రంబు భీష్ముఁడు ధర్మజునకుం జెప్పుట.

వ. వానిం జూచి యామునులు నిషీద యని పలికి వర్జించుటం జేసి తత్సంతానజాతులు నిషాదు లనం బరఁగి వింధ్యాదిగిరివనప్రదేశంబులఁ గ్రూరత్వంబున వర్తిల్లి రమ్మునులు మఱియు నారాజుదక్షిణబాహువు మథించిన నుజ్జ్వలత్కవచశరశరాసనభాసమానుండును వేదవేదాంగధనుర్వేదపారగుండును నగుకుమారరూపవంతుం డుదయించె సకలదండనీతియు నప్పురుషు నాశ్రయించె నతం డమ్మహాత్ముల కభిముఖుండును బ్రాంజలియు నై వినయంబున. 207

తే. వినుఁడు ధర్మార్థతత్త్వప్రవీణ యగుచు, సూక్ష్మదర్శిని యైనది సుకృతులార
నాదుబుద్ధి మీ కెప్పని నడపవలయు, [1]దీనఁ గొని నన్నుఁ బనుపరే దాని కనిన.

వ. వారును దత్సమయసమాగతు లయినవిబుధులును నవ్వైన్యాభిధాను నభినందించి. 209

సీ. మానలోభములఁ గామక్రోధములఁ [2]బాసి సర్వజంతువులకు సముఁడ వగుచు
నియతధర్మము నీవు నిశ్శంక నడపుము ప్రియము నప్రియము నుపేక్షఁ గూర్పు
దండనీత్యాశ్రయధర్మంబు నాపని దీనిఁ జేయుదు సావధానవృత్తి
రక్షింతు శ్రుతుల వర్ణముల సంకరములు సేర నీ నదండ్యులు ధరణిదివిజు

తే. లరయువాఁడ నే భూప్రజ నని ప్రతిజ్ఞ
యనుమహోన్నతపద మెక్కు మనుడు నాతఁ
డవనిసురులు సహాయత్వ మాచరించి
రేని నట్లగుఁ గా కనియెం గుమారుఁ. 210

వ. అనిన విని వారలు ప్రీతచిత్తు లై యతనికి మహీసురులు సహాయత్వం బాచరించువారుగా ననుమతి సేసి రయ్యవసరంబున వాత్సల్యంబున సకలదివ్యపరివృతు లై వచ్చి విష్ణువిధాతలు నమ్మునీశ్వరులును నక్కుమారు నఖిలధరణీసామ్రాజ్యాభిషేకంబు నిర్వర్తించి రవ్విభునకు శుక్రుండు పురోహితుండును వాలఖిల్యుల యందు సారస్వత్యగణం బమాత్యులును గర్గుండు సాంవత్సరికుండు నై నడచిరి మున్ను మహి విషమ యగుటయు నమ్మనుజపతి సమమూర్తి గావించుటయు వింధ్యము కరచరణాద్యవయవంబులతో నవనియు సాగరంబులును మహాగిరులును నగ్గురుప్రభావుని భజియించె. 211

క. సురపతి విభవము మేకొను, హిరణ్యమును గిన్నరేశుఁ డీడితసంప
న్నరుతయు నొసఁగిరి రథకరి, తురగభటాంబళులు దలఁపుతో నొడఁగూడెన్.

వ. ఇట్లు మహనీయప్రభుత్వపదస్థుం డై యమ్మహాత్ముండు శాస్త్రోక్తమార్గంబున దండనీతిపరిపాలనంబు ధర్మతాత్పర్యసమీచీనంబుగా నాచరించె. 213

క. ఉరగాదులవలనిభయముఁ, బొరయక యొండొరులతోడఁ బొసఁగి ప్రజలుఁ జి

1 దీనిఁ గొని నన్నుఁ బనుపుఁ డెద్దానికైన. వ. అనిన వారును... 2 బాచి.

త్తరుజలు లేక యతనితఱి, ధరణిప్రజ సస్యసంపదయుఁ గల్గి మనున్. 214

తే. బ్రాహ్మణక్షతత్రాణతత్పరతఁ జేసి, క్షత్త్రియాభిధానంబు రంజనము నెల్ల
ప్రజకుఁ జేయుటకతమున రాజనామ,మును బ్రవర్తిల్లె నాన్నృపాలునకు నధిప.

వ. తత్సంతతిజాతు లెల్లను దత్కల్పులై రాజత్వంబు వహించి దండనీతి పాలించిరి రాజని యొక్కండు గలిగిన తెఱంగును రాజ్యస్థాపనంబును రంజు మిగిలి వర్తింపం దక్కినజనంబులకు రాకుండుటయు విష్ణువిహితంబులు విష్ణుండు రాజుల నిజతేజోంశంబులం బ్రవేశించి యుండు నట్లగుటం జేసి దైవనిభుం డగుచు రా జెల్ల వారిచేతను మ్రొక్కుఁ గొనం జాలుఁ దద్రక్షణంబును నాచరించు నొక్కని వశంబున లోకం బంతయు వర్తిల్లుటకు దేవసంబంధకలితం బయినగుణంబు వెలిగా నొండు కారణంబు గలదె యాకర్ణింపుము. 216

మ. హరిఫాలంబునఁ బుట్టి ధర్మమున కాలై యర్థ మన్పుత్త్రకున్
సిరి గాంచెన్ దగ వారు మువ్వసను సుస్థేమోన్నతిన్ సంశ్రయిం
తురు భూపాలకు నాతఁ డన్యజనతాతుల్యోద్భవుం డెట్లు ని
ర్జరలోకార్హసమగ్రపుణ్యవితతిప్రాప్తుండు గా కాపయన్. 217

వ. దివంబుననుండి దండనీతి నయించుటకువచ్చి వాసుదేవమహత్త్వభావితుం డైన మహానుభావుండు గావున వర్ణంబులు నాశ్రమంబులుం దదాచారప్రవర్తనంబు లైనవేదపురాణేతిహాసంబులును రాజున కధీనంబులు తదీయమాహాత్మ్యంబున నతనియందు సౌందర్యశౌర్యచాతుర్యాదిగుణంబులు గలుగ జనంబులు దలంతురు తదాజ్ఞకు లోనై వర్తింతు రిది రాజులు దేవసము లైనతెఱంగు మఱియు నడుగవలయువాని నడుగు మనిన నయ్యాపగానందనునకుం బ్రణమిల్లి యప్పాండునందనుం డి ట్లనియె. 218

తే. అనఘ నాలుగువర్ణము లాశ్రమములు, నెన్ని గల వవ్విధంబుల నన్నిటికిని
వర్తనమ్ములు వేర్వేఱ వానిఁ దెలుపు, విశ్వరాజధర్మములను విస్తరింపు. 219

భీష్ముఁడు ధర్మజునకు వర్ణాశ్రమధర్మంబు లెఱింగించుట.

వ. అని యడిగిన నాదేవవ్రతుం డన్నరదేవోత్తమున కి ట్లనియె. 220

క. కోపంబు లేమి సత్యా,లాపము నిజదారపరవిలాసము శుచితా
గోపన మద్రోహం బవ,నీపాలక సర్వవర్ణనియతగుణంబుల్. 221

ఆ. బ్రాహ్మణునకు దమము పరమధర్మం బవ,శ్యంబుఁ గృత్య మధ్యయనము దాన
సర్వకర్మములును శాసితంబులు వాని, నడప వలయు నిష్ఠ యెడప కతఁడు. 222

ఉ. కానిపథంబునం జనక కారుణికత్వము గల్గి శాంతిమైఁ
దాం [1]నడపంగ విప్రున కుదాత్తధనం బొడఁగూడె నేని సం
తానముఁ [2]గూర్ప నర్హులకు ధర్మనిరూఢతఁ బంచి పెట్ట దు

1 నడపంగ. 2 గూర్ప కర్హు...బంచిపెట్టి.

ర్మానవిదూరుఁ డై చనఁగఁ బ్రాప్తుఁడు కౌరవవంశదీపకా. 223

చ. యజనము దానకర్మమును నధ్యయనంబును దస్యుహింసయుం
బ్రజ కనుఁ గాఁగ నొందఁ బరిపాలన సేఁతయు సంగరంబున
స్విజతవిభీతిమై సువసించుటయుఁ నృపధర్మముల్ గురు
ప్రజతిలకాయమాన సమరంబు సుధర్మువు వీనిలోపలన్. 224

తే. అధ్యయనదానయజ్ఞంబులధిప వైశ్యు, నకును గృత్యముల్ శుద్ధార్జనమునధనము
సంచితవ్యంబు పసుల రక్షించువాఁ డ,తండు వానికి నిది మహాధర్మ మనఘ.

క. ఈమూఁడువర్ణములకును, దామంచిగఁ బసులు సేఁత ధర్మువు కురుధా
త్రీమహీశేశ్వర శూద్రున, కామెయి జీవనము వాని కజుఁడు విధించెన్. 226

క. ధనధాన్యంబులు గూర్చుట, జనపతి యనుమతము లేక చన దతనికి దా
ననిరూఢి శ్రద్ధ గలిగినఁ, జను నది సుపవిత్ర యగుట జగతీనాథా. 227

తే. అధిప త్రైవర్ణికులకును యజ్ఞవిధుల, శ్రద్ధ గలిమికి మిగులు ధర్మంబు లేదు
యజ్ఞమునకంటె నధికమైనదియుఁ గలదె, యజ్ఞకర్తయ చూవె సర్వాధికుండు.

వ. ఆశ్రమధర్మంబు లాకర్ణింపుము. 229

మ. గురుశుశ్రూషయు నాగమాధ్యయనముం గోష్ఠినిరాసంబుఁ ద
త్పరతన్ [1]మేన్ దోడయంగఁ దాఁ జారమియున్ భైక్షాశనత్వంబు ష
డ్వరకర్మంబులయందు రాగభరగాఢద్వేషముల్ లేక యె
వ్వరితోడం బగ గాక యునికియును ధన్యబ్రహ్మచర్యోక్తముల్. 230

మ. నిజదారైకపరత్వముం గరుణయున్ నిక్కంబునుం దాల్మియున్
సుజనాసంగము దేవపిత్రతిథిసంశుద్ధార్చనల్ హవ్యభు
గ్భజనంబున్ సకలాశ్రమస్థులను శక్యప్రక్రియం బ్రోవఁ బం
కజగర్భుండు గృహస్థధర్మములు గాఁ గల్పించె నుర్వీశ్వరా. 231

శా. తానున్ భార్యయు నేఁగుఁ బేరడవికిం దా నొక్కఁ డైనం జనున్
మానాహంకృతు లుడ్పు నింద్రియములన్ మర్దించు నచ్చో జడల్
పూనుం దాపసశాస్త్రముల్ సదువుఁ జల్పున్ గోష్ఠి తజ్జ్ఞాళితో
వానప్రస్థవిధాప్రవిష్టుఁడు ప్రజావాత్సల్య [2]నిఘ్నాత్మతన్. 232

శా. ఎచ్చోటైనను నిల్చు నాఁకటికి నేమేనిం గొనున్ రాత్రియై
నచ్చో నెమ్మి శయించు నగ్నిపరిచర్యం బాసి వర్తించుఁ దా
నిచ్చం గోరఁ డొకింత నింద్రియజయం బేపారు భోగంబులన్
మెచ్చున్ [3]మ్రొక్కును నొల్ల కుండు యతి పేర్మిన్ నిర్మలుం డై నృపా. 233

క. ఈనాలు గాశ్రమములకుఁ, బూని చొరం దగినవాఁడు భూదేవుఁడు రా

---

1 బాం దొరయంగఁ. 2 నిష్ఠాత్మకా. 3. ప్రక్కును లేక యుండు.

జైనను వీనను వైశ్యుం, డేనియు వర్తించు శుద్ధహృదయతకల్మిన్. 234

తే. సుమతిఁ ద్రైవర్ణికులకు శుశ్రూషసేసి, యాప్తసంతానుఁ డయ్యు నిలాధినాథు
ననుమతంబున శూద్రున కాశ్రమాంత,రంబుదగుఁ గాదు యతిగాఁగ రాజముఖ్య

క. నిజధర్మవర్తి యగు స, ద్ద్విజుఁ డగుఁ [1]బాత్రంబు దానవిధిమఖముల క
ట్లజనేశ్వర నృపముఖులకు, నిజవిత్తము లీను మాననీయత గలుగున్. 236

తే. వర్ణములు నాశ్రమంబులు వసుమతీశుఁ, డుక్తపథమున నడపించి యుభయలోక
సిద్ధి గనుఁదప్పఁ ద్రొక్కనిశిష్టజనులు, గలనరేంద్రున కింద్రుండుఁ దలఁపఁ సరియె.

వ. అదియునుం గాక. 238

సీ. ఏనుంగు [2]హజ్జలో నెల్లసత్త్వంబుల హజ్జలు నడఁగినయట్లపోలె
రాజితక్షత్త్రధర్మమునకు లోనయి సర్వధర్మంబులుఁ జను మఖములు
వేదంబులును శుభవృత్తంబులును దండనీతి మాసినఁ జెడు భూతలంబు
సంస్కారరహిత మై చాల హీనతఁ బొందు, నష్టనఁ బ్రజకుఁ జేటావహిల్లు

తే. రాజు లరసిన నెమ్మది బ్రదుకుఁ గాన, రాజు సర్వోత్తముఁడు ధర్మరాజయందు
రాజధర్మంబ యెక్కుడు రాజనంగ, ధర్మదేవత యన వేఱె ధర్మతనయ. 239

వ. ఆకర్ణింపుము. 240

తే. తొల్లి మాంధాతృఁడనుమహీవల్లభుండు, విష్ణుసందర్శనము సేయ వేఁడియొకమ
హాధ్వరమునిష్ఠమైఁ జేయనమరవిభుఁడు, సన్నిహితుఁడయ్యెఁ బ్రీతినజ్జనవిభునకు

వ. అట్లింద్రుఁడు ప్రత్యక్షం బగుటయు. 242

క. అన్నరపాలుఁడు దానుఁ, జన్నమునకు వచ్చినట్టిజగతీశులు భ
క్తి న్నమ్రులై రి దేహములు న్నెలయు ముదము మనములుం గలయంగన్.

వ. అట్లు దండప్రణామంబులు సేసి లేచి చేతులు మొగిచి నిలిచిన సురేంద్రుఁ
డన్నరేంద్రునితో ని ట్లనియె. 244

ఆ. విష్ణుఁ జూడ నీవు వేడుక పడితి నా, కైన నజున కైన నరిది విష్ణు
దర్శనంబు నీదు తలఁ పెద్ది యొఱఁగింపు, మది యొనర్చెదను మహానుభావ. 245

క. అనవుడు సాంసారికవ, ర్తన ముడుపుము భైక్షచరణతత్పరత మనం
బున దృఢముగ నొందింపుము, ననుఁ [3]జరితార్థునిఁగఁ జేయునాపుడు నగుచున్.

మ. ధరణీశా నృపధర్మముత్తమము సద్ధర్మంబులం దెల్ల నే
తెరువుఁ రాజరయంగఁ గాదె తగ సిద్ధిం బొందుఁ గామంబుఁ గ్రో
ధరయంబుఁ మగిడించి దండము సమత్వవ్యాప్తిఁ జెల్లించుచుఁ
ధరఁ బాలించినరాజు పొందుగతిఁ బొందఁ శక్యమే యొరికిన్. 247

వ. అని పలికి పురందరుం డందఱు రాజులం గలయం గనుంగొని. 248

1 బ్రాహ్మణుండు; బాత్రుండు. 2 నంజలో...యంజలు నడఁగిన. 3 జరితార్థుఁడుగఁ.

తే. లోకపాలాత్ములరు మీరు మీకు భైక్ష,చరణమర్హమె ప్రజఁ బ్రోపు సమరముక్త
దేహు లగుటయు నమ్మేలు దెచ్చుసంశ,యంబు వలవదు మీపద మధికతరము.

వ. అని చెప్పి దేవేంద్రుండు దివంబునకుం జనియె. 250

చ. అది యొకఁ డేల వేదములయందుఁ బురాణములం బ్రసిద్ధకో
విదులు బహుప్రదేశముల వేమఱుఁ గాంచి మనుష్యు లెల్ల భూ
మిదయితుకంటెఁ దక్కువ యమేయసుధర్మము లేదు గావు ని
ర్మదకృతదండనీతి కనరా మన మెల్ల వినంగ నెప్పుడున్. 251

ఉ. కావునఁ గామరోషములఁ గ్రాఁచుచు నాశ్రమకోటిఁ గాచుచుం
భూవలయప్రజం సమతఁ బ్రోచుచు రాజ్యము సేఁత మేలు భి
క్షావిధిలోను గాఁ గలుగు సారపుధర్మములం ఘటించు మేల్
వావిరి నప్రయత్నమున వానికి వచ్చు నృపాల యొమ్మెయిన్. 252

చ. అతిథుల దీనకోటుల ధనార్థిత లేనియతివ్రజంబు స
మ్మతిఁ బరికింపు హర్షమదమానవిషాదములం జొరంగ నీ
క తొలఁగఁ ద్రోపు నాయొడలు గావక భూప్రజఁ గాతు నన్విని
శ్చితదృఢబుద్ధి గల్గు మిది సేయు సమస్తసుధర్మసిద్ధులన్. 253

వ. అనిన విని యజాతశత్రుండు మహాపురుషా వర్ణాశ్రమవిధంబులుం దద్రక్ష
ణంబు వొప్పును దాన వచ్చు పెంపును నెఱింగించితి రాష్ట్రజనంబు లెయ్యది
యాచరించి సుఖు లగుదు రెఱింగింపవే యని యడిగిన నమ్మహీకాంతునకు
శాంతనవుం డి ట్లనియె. 254

రాష్ట్రజనుల కర్తవ్యధర్మంబులు భీష్ముఁడు ధర్మజునకుఁ దెలుపుట.

సీ. రాజు నుత్తమగుణభ్రాజిష్ణు నభిషిక్తుఁ గావించుకొని యెల్లకార్యములును
దత్సుఖంబునఁ జెల్లఁ దద్దయు సుఖ ముండఁ బడయుదు రొకఁడు భూపాలనంబు
సేఁత లేకున్న దుశ్చేష్టితు లై జను లన్యోన్యదారధనాపహరణ
మాచరింతురు మీలయట్టుల బలవంతు లల్పులఁ దమకు నాహారములుగఁ
తే. గొందురు భూపతి లేకున్న మంత్రజనము,లధిపకృషి సేయుటయును బేహారమాడు
టయును గోరక్ష గావించుటయును మొదలు,గాఁగ బ్రదికెడు తెరువులు గాసి గావె.

వ. వినుము. 256

సీ. జనులొక్కతఱిఁ దొల్లి సమయంబు దమలోనఁ జేసి క్రూరతయు మ్రుచ్చిమియుఁ జంకు
సైఁపక యట్టిదుర్జను నందఱును గూడి శాసించువారుగాఁ జాలి తమకు
నధిపతియుఁగ నొరు నాసపడక యుండి నడపడి బహుకారణములఁ జిక్కు
వడిన విషణ్ణులై బ్రహ్మఁగానఁగఁ బోయి మాకు రక్షకుఁడుగ మహిపుఁ డొకఁడు
తే. వలయు రూపింపుమా తనిఁ గొలిచి బ్రదుకు,వార మనుటయు నజుఁడును వారివలని

కరుణమనువునిరూపించెనరులసత్య,[1]చరితులనిపాలనమునకుఁజొరఁడయతఁడు.
వ. చోరకున్న నజ్జనంబు లమ్మహాత్మునితో నీవుం బుయిలోడ నేల ప్రజలచేతఁ
బశువులయందును బసిండిని నేఁబది యగునంశంబును ధాన్యంబున దశమభా
గంబును భండారంబుగాఁ బుచ్చికొని శస్త్రోపజీవుల నెల్ల నీవారిం జేసికొని బల
వంతుండ వై దుష్టనిగ్రహశిష్టప్రతిపాలనం బాచరింపు మేమందఱము ననుసరించి
నీపనుపు చేయం గలవార మధర్మవర్తనులు నీచేతం జెడువారు ధర్మవర్తనులు
సేసినధర్మంబున నాల్గవపాలు నిన్నుం జేరం గలయదిగా నొడంబడితి మింద్రుం
డు దేవతల రక్షించుమాడ్కి మమ్ము రక్షించుకొని సుఖంబుండు మనుటయు.

క. అతఁ డొడఁబడి యుత్తెఱఁగున, నతిబలవంతుఁ డయి నీతి నంచిత మగును
ద్ధతవిక్రమమునఁ దగ నీ, క్షితిఁ బాలించె సుఖు లైరి శేషజనములున్. 259

ఉ. కావున మేలు సేయదె జగజ్జనకోటికి రాజునాజ్ఞ మైఁ
బోవుట యాతనిం దగినపూజలఁ దృప్తునిఁ జేత దేవసం
భావనఁ[2]గొల్వతం డొకటఁ బాడిదొలంగిన సైఁచు టిట్లు సం
భావితుఁ జేయఁగా నతనిపం పొనరింతురు మ్రొక్కి శత్రులున్. 260

క. తనవారు పెద్ద సేయని, మనుజేశు నరాతిజనులు మదిని సరకుగాఁ
గొన రది భూప్రజ కొప్పదు, వినుకావునఁ బతికిఁ బ్రజలు వెఱచుటయొప్పున్.

తే. వాహనాసనశయ్యానివాసములును, భోజ్యగంధమాల్యాంబరభూషణములు
గుప్తియునునరపతికినెక్కుడుగవలయు,నను[3]తలంపుతోమనుటభూజనులగుణము

చ. అతఁడును మందహాససహితాలపనంబును సత్యభాషణ
వ్రతమును సంవిభాగనిరవద్యతయుం సమభావముం గృత
జ్ఞతయు జితేంద్రియత్వముఁ బ్రసాద[4]ఫలంబును గల్గి భూమికిం
బితృసముఁ డై విరోధిజనభీషణసారత నొప్పెఁ బెంపగున్. 263

వ. అనుటయుం గౌంతేయాగ్రజుండు మనుష్యుల కెల్ల రా జధిపతియును దైవం
బునుం గా విప్రులు సెప్పి రట్లగుట యేమిటనో యని యుండుదు నది మీ
వలనం బ్రస్ఫుటంబు గా వింటి నని పలికిన గాంగేయుం డింకనుం జెప్పెదఁ
దొల్లి వసుమనుం డనుమానవేంద్రుఁడు నీవపోలె వితర్కించి బృహస్పతి నడిగిన
నతం డతనికిఁ జెప్పినభంగి యాకర్ణింపు మని యిట్లనియె. 264

బృహస్పతి వసుమనుం డనురాజునకుం జెప్పినరాజధర్మప్రకారము.

తే. లోకములు లోకధర్మంబులును నృపాల, రాజమూలముల్ రాజవిరహితమైన
పుడమి జనులకు నింకినమడువులోని, జలచరంబులు పడుపాటు సంభవిల్లు. 265
క. తరణిశశాంకులతేజ, స్స్ఫురణము లేకున్నయట్లు భూజనములు ని

1 నిరతులని...జొరఁ డతండు. 2 గొల్వ నాతఁ డొకపాడి. 3 తలంపునఁ బ్రజలకు మనుట గుణము. 4 గుణంబును.

ర్భరదురితతఁ జేడ్పడుదురు, నరపాలకవిహితపాలనము లే కున్నన్. 266

క. తనధన్న మిది యని యూఱడి, మనఁ బరిణయ మాది యైనమహితోత్సవముల్
గొనియాడ నెవ్వరికి వచ్చునె జనపాలుండు లేనిచో నిశ్చయతన్. 267

తే. విభుఁడు లేకున్న జనములుసభయహృదయు, లగుచుహాహానినాదంబులడరఁదల్ల
డిల్లుదురు రాజులేమియ యెల్లవాపు, లేమి కల్మియ కల్మి దుర్లేపరహిత. 268

క. యాగములును భోగములును, దాగములునుబహువిధములధర్మములు మహా
భాగా నరపతిరక్షా, యోగంబునఁ జెల్లుఁ బ్రజకు నుల్లాసముగన్. 269

క. ఒకరునికి నలిగి యాతని, సకలహిరణ్యంబు రత్నసంచయమును బు
చ్చుకొనుం దనవలసినవా,నికి నిచ్చు ధనేశుఁ డంద్రు నృపు నట్టితఱిన్. 270

తే. చారచక్షుఁ డై కను నెల్లజగము నపుడు
సూర్యుఁ డంద్రు నరేంద్రు నకార్యకరులఁ
దునుము నయ్యెడ జముఁడు నాఁ జను నతండు
దేవతాత్మకుఁ డగుట సందియమె యధిప. 271

క. విను నృప సమ్రాట్టు విరా,ట్టనియెడుశబ్దములఁ బొగడు నాగమములు నె
ట్టన భూపాలకుననిన న,తనిఁ దగ నర్చింప కుండఁ దగునె యొరులకున్. 272

క. నియతిమెయి నెవ్వఁ డింద్రియ, జయమును భక్తియును జిత్తసారము దృఢసం
[1]శ్రయతయుఁ గలిగికొలుచున్నృపు, నయసంపన్నుఁడుగఁ జేయు నధిపతియతనిన్.

క. రాజునకుఁ బ్రజ శరీరము, రాజు ప్రజకు నాత్మ గాన రాజుం బ్రజయుగ్
రాజోత్తమ యన్యోన్యవి,రాజితు లై యుండవలయు రక్షార్చనలన్. 274

వ. అని యిట్లు బృహస్పతి యుపదేశించినం గౌసల్యపతి యగువసుమనుండు ప్ర
యత్నంబునం బ్రజాపాలనం బాచరించె నని చెప్పుటయు ధర్మనందనుండు
రాజు జనపదపరిపాలనంబును శత్రువధంబును మొదలైన కృత్యంబులు నడపు
తెఱం గెఱింగింపవే యనుటయు భీష్ముం డి ట్లనియె. 275

క. తనుఁ దాన తొలుత గెలువగ, మనుజపతికి వలయుఁ బిదప మూర్ఖుల గెలువన్
మనమునఁ దలంచునదియును, దను గెలువనిపతికి గెలువఁ దరమే పగఱన్. 276

ఆ. వినుము తన్ను గెలుచుటన వేఱొకండె పం, చేంద్రియములఁ [2]దూలనీక కొలఁది
నాఁగుటయ జితేంద్రియత్వంబు గలరాజు, రిపులఁ జెఱుపఁజాలు నృపవరేణ్య.

క ఆరామాదికనిజసం,చారస్థలములకు దేశసంధులకుఁ బురీ
ద్వారములకు నగరికిని ధ,రారమణుఁ డొనర్ప వలయు రక్షలు నియతిన్. 278

తే. అరులకడ నిజభూమియం దనుజతనుజ, బాంధవామాత్యమిత్రులపాల వేష
ధరుల వేగులఁగాఁ బెట్ట ధరణిపునకు,వలయునొండొరు నెఱుఁగనివారిఁగాఁగ.

క. తను హీనుం డని యెఱుఁగక, మును ప్రబలునితోడ శీఘ్రమున సంధానం

---

1 శ్రయముఁ గలిగి కొలుచుం గృప, నయసంపన్నునిఁగ. 2 బాఱనీక.

బోనరింప వలయు నతనికి, ధనం బొసఁగిరయ్యెనఁ బతికిఁ డగు నిలఁ గావన్. 280

క. మత్తుఁ బ్రమత్తుని విషయా, యత్తుని దుర్బలునిఁ జూచి యట్టిపగతుపై
నెత్తునది శిఖివిషాదుల, నుత్తలపెట్టునది యతనియుర్విఁ గడంకన్. 281

ఆ. కయ్యమునకు వలదు కాల్దువ్వ నధిప సామమున భేదమునను మార్తుమనము
మెత్తఁ జేసి [1]చెఱుచు మెయివడిఁ దప్పించు, కొను తెఱం గెఱింగికొనుట మేలు.

చ. జనకుఁడుఁబోలె నర్మిలిఁ బ్రజం బరికించుచు షష్ఠభాగముం
గొనునది వారిచేత నరిఁ గోటివిధంబుల నాప్తదక్షులం
గని వనగోకులాకరనగప్రముఖార్థకరంబు లారయం
బనుచుచు నన్నిటఁ ధరణిపాలుఁడు గన్నిడి యున్నఁ బెంపగున్. 283

సీ. కోట యేమఱ కెప్డుఁ బాటించి గడ్డియు ధాన్యంబుఁ గొల్చును గట్టియలును
నేయును నూనియ యును నాయుధమ్ములు నౌషధములు నాభీలయంత్రములుఁ గూప
ములు లోనుగా నందు వలయువాని సమగ్రములుగ సంపాదించి భూరిధైర్య
శౌర్యాదిగుణముల సడిసన్న యాప్తయోధులఁ బెల్లమర్చుట యలఘునీతి

ఆ. పగతుఁ డలిగి నడచుపథమునఁ దృణకాష్ఠములును ధాన్యతోయములును లేక
యుండఁ జేసి మిత్రమండలేశుల నెత్తి, యురుగు దేరఁ బనుచునది విభుండు. 284

వ. మఱియు రాజునకు రక్షింపవలయునది స్వామ్యమాత్యజనపదకోశసైన్యమిత్ర దుర్గంబు లను రాజ్యాంగసప్తకంబు గన్నిడి యరయవలయునది సంధివిగ్రహ యానాసనద్వైధీభావసమాశ్రయంబు లను షాడ్గుణ్యంబు నడపవలయునది ధర్మార్థకామంబు లను వర్గత్రితయంబు పాటింపవలయునది మంత్రప్రభుత్వోత్సాహంబు లను శక్తిత్రయంబు నిజవశవర్తిం జేయవలయునది సత్త్వరజస్తమంబు లను గుణత్రికంబు విశేషించి ధర్మసేవ సంతతంబు నాచరింపవలయునది ప్రమాదంబున నర్థకామంబులు హీనంబు లైనను ధర్మనిష్ఠం జేసి ధరణీపరిపాలనంబు సుస్థిరం బై చెల్లు నాంగిరసభార్గవాదు లగు పెద్ద లి ట్లని చెప్పిరి త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణంబు లను బుద్ధీంద్రియంబులును వాక్పాణిపాదపాయూపస్థంబు లను కర్మేంద్రియంబులును మనంబునుం గూడ నేకాదశసంఖ్యం బైన యింద్రియజాతంబు జయించి కామజంబు లగు నక్షమృగయాస్త్రీపానార్థదూషణంబులునుం గ్రోధజంబు లగు వాక్పారుష్యదండపారుష్యంబులును నైన సప్తవ్యసనంబులం దగులక యజ్ఞాధ్యయనదానతత్పరుం డగుచు దుర్మంత్రులకుటిలవాక్యంబులకు లోను గాక నయవిక్రమక్రమజ్ఞులైన యమాత్యులతో దైవమానుషచింతనంబు సేయుచు దేవబ్రాహ్మణప్రణామతర్పణరక్షణంబులం జేసి యశుభనిరాసనంబును శుభాధానంబును నొనర్చుచుఁ బ్రజలం బాలించుభూపతి యుభయలోకసిద్ధులం బొందు. 285

---

1 చెఱిచి.

తే. అనిన విని ప్రీతి ధర్మనందనుఁడు రాజు, దండనీతియు ననఁగ సుదాత్తయుక్త
వస్తువులు రెండు నార్యప్రశస్తకార్య, సిద్ధి గావించు [1]తరములు సెప్పు మనఘ.

వ. అని యడిగిన నప్పుడమితేనికి సరిత్సూనుం డి ట్లనియె. 287

క. భూరమణుఁడు గాలమునకుఁ, గారణ మె ట్లన్న ధర్మగతి పూర్ణత నొ
ప్పారంగ దండనీతిస,మారంభము నడపుఁ గృతయు[2]గాగతి నధిపా. 288

వ. అందు. 289

క. ధర్మంబు వెరుఁగు వైదిక, కర్మఫలము లెసఁగు బుతునికాయము ప్రజకుఁ
శర్మం బొనర్చు నాయువు,పెర్మిఁ బొరయు [3]దునక పెద్ద పృథివి ఫలించున్. 290

తే. రాజు మూఁడుభాగముల ధర్మంబునడపుఁ, ద్రేత నమ్మెయినది ప్రజాప్రీతిసలుపు
ద్వాపరంబున నర్థంబ యొాపి చెల్లఁ, జేయు నక్కాల మమ్మాత్రఁ జెందు మేలు

క. నరపతి ధర్మవేషా, పరుఁ డగుఁ గలియుగమునందుఁ బాయును ధర్మ
స్ఫురణ మధర్మం బెందును, బరఁగును వర్ణాశ్రమములపథములు దప్పున్. 292

వ. కాలప్రభావం బిట్టిద గ్గునను. 293

ఆ. విభునిసకలధర్మవృత్తి నర్తితెశె కృత,యుగముఁ బోలు ధర్మయుక్తిమాత్ర
లరయ విభుల కెట్టు లయ్యె [4]నమ్మైత్రతలు, లవులయుగములట్ల యగు నృపాల.

వ. అనుటయు నెట్టివాఁడైన విభునిశుభంబులు వొందు ననుటయు ధర్మనందను
నకు మందాకినీనందనుం డి ట్లనియె. 295

మ. అరయుం దప్పు కృతం బెఱుంగు మదలోభావేశముల్ లేవ ము
ష్కలుఁ డాత్మస్తుతి లేదు సేయునియతిం గార్యంబు లీగుల్ ఘన
స్థిరముల్ శూరుఁడు గర్వ గాఁ డశఠుఁ డస్త్రీలోలుఁ డక్రోధనుం
డరి [5]నొవ్వం గొనఁ డన్వగర్తఁ గనురా జత్యంతదీప్తుం డగున్. 296

వ. అని చెప్పి వెండియు 297

ఆ. సాంగ వేద వేది యగుపురోహితుఁ డెప్డు,నగరి మెలఁగవలయుఁ దగవుఁ గృపయుఁ
జక్కటియును గలుగు సచివునేర్పనములు, నపలు నరయఁబనుచునది విభుండు.

క. పరుసఁదనము మెయి నరిగొనఁ, జొరఁదగ దది పొదుఁగుగోయు చొప్పగు వినుపా
ల్గొరియించుకొనఁ దలంచిన, నరయ వలదె గోవుఁ బ్రజయు నట్టిద యధిపా.

ఆ. కోరి తోఁటవాఁడు కుసుమఫలంబులు, గోయునట్లు రాజు గొనఁగ వలయు
[6]నప్పనములు నఱికి యంగారములు సేయు, భంగి గ్గున భూమి పాడు గాదె.

క. దయఁ బ్రజ రక్షించుటకు నె,నయె తపములు నధ్వరములు నరవర దానా
జయమును లక్ష్మియునుం గీ,ర్తియు సుగతియుఁ గలుగు వసుమతీనాథునకున్.

---

1 తెఱఁగులు. 2 గాకృతి. 3 దున్నకయుండు బృథివి. 4 నట్టితెఱంగు. 5 నొవ్వంగఁ గొనం దనం బరఁగురా. 6 నప్పనంబు నఱికి.

వాయుదేవుఁడు పురూరవునకుఁ జెప్పినరాజధర్మప్రకారము.

వ. విశేషించి పురోహితుం బాటింప వలయు వినుము తొల్లి యైలుం డగుపురూరవుండు వసుధ విప్రక్షత్త్రియులం దెవ్వానిధనం బై యుండు నని వాయుదేవు నడిగిన నమ్మహాత్ముండు చతుర్ముఖునిముఖబాహూరుపాదంబులు బ్రాహ్మణక్షత్త్రియవైశ్యశూద్రులకుఁ బ్రభవస్థానంబు లగుట సెప్పి యిట్లుత్కృష్టప్రభవుండై సర్వవర్ణంబులకు నీశ్వరుం డగుబ్రాహ్మణుం డీపృథివీధనధాన్యాదిసమస్తవస్తువులునుం దా ననుభవింపను నొడ్లకు నొసంగను [1]నుక్తుం డగుట దండనీతిధారణంబునకు క్షత్త్రియుం జూనిపె బ్రాహ్మణశాంతిపరత్వంబున క్షత్త్రియాధిపత్యప్రాప్తి పలితేమి నంగనదేవుని ప్రతిగ్రహించిన ట్లున్నది యిది భూమి తెఱంగిట్లగుటం జేసి నిజధర్మతత్పరుండును విద్వాంసుండును శాంతుండును నగుపురోహితునకు సర్వసంపదలును సమర్పించి జనపతి శుశ్రూషాపరుండును నహంకారరహితుండును నై దండనీతి నయించి యుభయలోకంబులనుం బెంపువహించు.

క. రసగంధాద్యనుభవములు, పొసఁగవు భీత మగుచిత్తమున భయముం బా
ప సమర్థుఁడు గావున నృపుఁ, డసమానప్రభుతఁ బొందె నవనీనాథా. 303

క. అని వాయుదేవుఁ డిట్లు జనపతి బోధించె ననుచు శాంతనవున క
మ్మనుజపతి యిట్టు లను నే, పనులఁ బురోహితుఁడు మాన్యభావము నొందున్.

వ. అనిన నాధర్మతనయుతో నద్దేవవ్రతుండు పురోహితవిషయంబులుగా శుక్రుండు సెప్పినవాక్యంబులు గల వుపన్యసించెద నాకర్ణింపు మని యి ట్లనియె. 305

తే. అమరగరుడగంధర్వవిద్యాధరాది, దివ్యులకు నధ్వరంబులఁ దృప్తి సేసి
పరమశుభములఁ బొందుభూవరుఁడు దాని, కెల్ల మూలంబు దగుపురోహితునిబుద్ధి.

క. రక్షఃపిశాచ[2]గుహ్యక, యక్షాదులు బాధ వెట్టు నవనీనాథుఁ
దక్షపురోహితమంత్రసు, రక్షాసంస్కారవిధివిరహితుం డైనన్. 307

క. వివిధోత్పాతంబులకున్, నవళులలోఁ దోఁచుకీడునకుఁ దోడ్తో శాం
తివిధానంబున నిరసన, మవును బురోహితునిచేత ననవద్యముగన్. 308

వ. ఈవాక్యంబులం దాత్పర్యంబు గలుగుము బృహస్పతియును శాంతికంబును బౌష్టికంబును శత్రునాశంబునుమంత్రాశ్యపురోహితసాధ్యంబు లనియెం గావున నీవును సంభావితపురోహితుండ వగుము. 309

క. పరిశుద్ధి లేనికుత్సిత, పురోహితులు నీచదశలఁ బొందుదురు మహీ
వర యల్పమె శుద్ధుం డై, పురోహితత్వంబు సేత భూపాలునకగున్. 310

క. ఆరోగ్యము గలయుత్తముఁ, డౌరోహిత్యంబు నడపఁ బనుచు నది ధరి
త్రీరమణుఁ డతఁడు దాను స, మారంభము లెల్ల నేకమతిఁ గను టొప్పున్.

క. బ్రహ్మక్షత్త్రము లొందియు, జిహ్మము లై కృత్యములు విశిష్టత నడపన్

---

1 యుక్తుండు దండ. 2 జృంభక.

బ్రహ్మాదులు హర్షింతురు, బ్రాహ్మణముఖవర్ణసమిత ప్రమదముఁ బొందున్. 312
వ. ఈయర్థంబునం దైలకశ్యపసంవాదం బనునితిహాసంబు గలదు విను మైలుండు
కశ్యపుని బ్రహ్మక్షత్త్రప్రకారం బడిగిన నమ్మనుజపతికి నమ్మునీంద్రుం డిట్లనియె.
ఆ. క్షత్త్రమునకుఁ బుట్టఁ గాఁ బట్టు బ్రహ్మంబు, బ్రాహ్మణునకు యోని రాజు గాన
యుభయసర్గనంబు నొండొంటి విడువమి, వెలుఁగు రెండు మాయు విడిచెనేని.
క. తమలోనఁ బొందు గలవి, ప్రమహీశులఁ బ్రజయుఁ బొదువుఁ బ్రజచే సూన్య
త్వము వడయుఁగ నేరరు భేదము గలిగిన నలఁతు రొలసి దస్యులు ప్రజలన్.
తే. అట్టిదశఁ బుట్టు మిత్త్రనియతులకు దాన, సకలమునకు వినాశంబు సంభవిల్లుఁ
గాన యెల్లవిధంబులఁ గలసి యుండ, వలయు నృపులకుఁ బురోధయు వసుమతీశ.
క. వినుము విశేషించి జనన, జనితోన్నతి విప్రుఁ డతని జనపతి వినయం
బున నడప వలయు దానను,మనుగడ యిరువురకుఁ బ్రజకు మహనీయ మగున్.

కుబేరునకు ముచుకుందునకుఁ గలిగినసంవాదము.

వ. అని చెప్పి [1]పురోహితునివిశేషంబు ముచుకుందుం డను రాజునకు వైశ్రవణున
కుం గలిగినసంవాదంబునం బ్రకటం బయ్యె నత్తెఱం గెఱింగించెద. 318
మ. విను మారాజు సమస్తదిగ్విజయముల్ విస్ఫూర్తిమైఁ జేసి తాఁ
దనబలం బాహుబుద్ధి వైశ్రవణుమీఁదం బోవ నాతండు నై
ఋతనికాయంబులఁ బంచినం దెగువునం దత్సైన్యముల్ రాజుమూఁ
క నతిదుర్భ్యము గాఁగఁ జేయుటయు సుక్రుం బద్ధచిత్తంబుతోన్. 319
క. నృపతి పురోహితు జూచెను, దపముల మంత్రముల దేవతాపూజల వీ
ర్యపటుత్వ మతనిసేనకు, నపరిమితము సేసె నమ్మహాత్ముం డధిపా. 320
ఆ. బ్రహ్మశక్తిఁ బెట్టి రాజసైన్యము దైత్య, సేన బడలువడఁగఁ జేయ నాతఁ
డతిరయమున ముట్టి నలుకఁ గుబేరుండు, ననిక వెడలె నిజబలాన్వితముగ. 321
వ. వెడలి సమరంబు సేయుసమయంబునం గిన్నరేశ్వరుం డన్నరేశ్వరు నాలోకించి.
శా. దర్పం బై తిటు బ్రహ్మశక్తిన భవద్బాహావిలాసం బమి
త్రక్షోభం బొనరించెనే యనుడు నాతం డిట్లు నీ వంటి బ్ర
హ్మక్షత్త్రంబుల కేక యోనిజననం బవ్వేధ [2]గల్పించె యో
గక్షేమాకలనంబు సంగతము లై కాపింపఁ బంపండొకో. 323
వ. అనుటయు ధనదుండు సాంత్వనస్వరంబున. 324
ఉ. నాకును నీకు నేటికి రణం బొనరింపఁగ నేను బంప నీ
వేకముఖంబుగా ధరణి యేలుము నావుడు నవ్వి యవ్విభుం
డీకు లిత్వ మెల్ల నొరునీగి మహత్త్వకరం బె విద్విష
ద్భీకరమద్భుజార్జితమ వెం పొనరంగ భుజింతు దిక్పతీ. 325

1 పురోహిత విషయంబు. 2 గల్పించి.

వ. అనిన విని పౌలస్త్యుండు నీ వధికుండ వట్లు సేయు మని గారవించి ముచుకుం
దుండు ముదితుం డై చని సకలోర్వియు నిర్వక్రవిక్రమంబున నేలెనని చెప్పిన
విని యజాతశత్రుండు రాజధర్మంబులయం దైశ్వర్యప్రీతిపుణ్యలోకంబులు నిర
తిశయంబుగాఁ జేయం జాలునది యెయ్యది యని యడిగిన. 326

ఆ. అతని కిట్టు లనియె సమరతరంగిణీ, సూనుఁ డధికభీతు లైనసజ్జ
నులకు నభయ మొసఁగి యలఘుసౌఖ్యాత్ములఁ, జేత యొంతయును విశిష్టమధిప.

వ. అని వెండియు 328

క. విను పర్జన్యుఁడు భూతము,లను బండినమ్రాను పక్షులను బ్రోచువిధం
బున నీవు బంధువుల స,జ్జనయుతముగఁ బ్రోవు మది ప్రశస్తం బనఘా. 329

వ. అనిన విని ధర్మనందనుండు విప్రప్రభృతులకు నిజధర్మవర్తనంబుల జీవనంబులు
నడవక తక్కిన నెట్లని యడిగినఁ బితామహుం డతనితో నాపద [1]వనికిన నితర
జాతివృత్తంబు గర్హితంబు గా దట్లయినను నాయుధోపజీవనాదిక్షత్త్రధర్మం
బులం జేసి బ్రాహ్మణ్యంబు [2]వట్రుపడి బ్రాహ్మణుండు క్షత్త్రసము లగుదురు వాణి
జ్యప్రముఖవైశ్యక్రియ లాచరించి వైశ్యసము లగుదురు నిత్యానుష్ఠానంబులు
లోనుగాఁ గలయవి డిగవిడిచి ధనలోభతాత్పర్యంబున [4]శూద్రప్రాయులై
చరించి శూద్రసము లగుదురు దక్కినజాతులవా రందఱుఁ దమతమతారత
మ్యంబులతో నిట్లు నిజజాతివిహీనులగుదు రట్టివారు జాత్యుత్తమకృత్యంబులకుఁ
బాత్రంబులుగారు భూకాంతుం డింతయు నెఱింగి యన్యప్రకారంబులం బ్రజ
నడపి రక్షించినం బ్రజాకృతం బగుధర్మంబునందుఁ జతుర్థాంశంబునకు నర్హుం
డగుఁ బ్రజలఁ బాతకంబులం బొరయ కుండ నరయంజాలక [4]దండ్యదండన
రహితుం డైనమహీవిభుని వారలచేసినపాతకంబుల నాలవపాలు వొందుఁ గొం
దఱు బుధు లంతయుం బొందు నని చెప్పుదు రనుటయు నమ్మనుజనాథుండు 330

ఆ. వినుము వివిధసుఖము లనుభవింపఁగ రాజ్య, విభవయుక్తిఁ దిటఁగ వేడ్క లేదు
నాకు ధర్మరక్షణముమీఁదిభరముఁ ద,ల్లోపభయము మనములోనఁ బెద్ద 331

వ. కావున. 332

చ. అనఘ యనేకదోష మగుసట్టిమహీవహనంబు నొల్ల దం
డనపరుషత్వ మేటికి దృఢప్రశమంబున నేను గానకుం
జనియెద నన్న భీష్ముఁ డిది జాడ్యము గాక నృపాలధర్మమే
మనుజవరేణ్య నీమనముమార్దవ మగ్గల మిట్టు లొప్పునే. 333

వ. నిన్నొత్తి చెప్పుటకుఁ బాండువిచిత్రవీర్యశంతను లున్నవారే నాబుద్ధి వినుము.

ఆ. ఈఁగ కాలియంతయేనియు వీసర,పోవ కుండ ధర్మమునన నడచి

---

1 గలిగిన. 2 పట్టువడి; వల్లపడి. 3 సేవావృత్తినడచిన శూద్ర. 4 దండ్యులయెడ దండనీతి రహితుం డైనమహీవిభుని.

రయ్యెఁ దొంటిరాజు[1] లక్రోధకామప్ర,యుక్తదండధరణ మొప్పఁగాక. 335

క. దానాధ్యయనయజనముల, తో నుర్వీజనులఁ గావఁ దొడఁగుట పతికిం
దా నజకల్పితధర్మము, దీనివిడుపు నరకమునకుఁ దెరువగు నధిపా. 336

క. కావున వర్ణాశ్రమముల, నేవిధమున నైన నడపు లెడలక యుండం
గావంగ నోపునృపతికి, దేవలజ ల్లుభయలోకశీలలయందున్. 337

వ. ఇట్లగుటం దెలుపునది యొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము. 338

కేకయరాజరాక్షససంవాదప్రకారము.

క. పరమనియతిమైఁ గేకయు, నరపతి యధ్యయనవిధి యొనర్పఁగ నటవీ
పరిసరమున కేగినరేడ, ఘోరాత్మ్వు పట్టె నొక్క దానవుఁ డతనిన్. 339

వ. పట్టినఁ బ్రబలుం డగునద్దనుజునిం ద్రోచిపోవం జాలక యమ్మహీపాలుండు వాని
కిట్లనియె. 340

సీ. మ్రుచ్చిమిండును బంకు నెచోటనైన నా భూమిలోపల లేదు భూమిసురులు
వేదాధ్యయనయజ్ఞవిధిదానతత్పరుల్ రాజులు బ్రాహ్మణారాధనంబు
జన్నముల్ సేతయు సమరాంగణవ్రతమును గలరు గోరక్షణాది
వార్తాసమేతు వైశ్యులు నడపుదు రమ్మూఁడుజాతుల కధికభక్తి
తే. తోడ శుశ్రూషసేసి శూద్రులు చరింతు, రేమిరంధ్రంబు గాంచి నీవిట్లు పెరపు
మాలి పట్టి తత్పరత లీల నన్నుఁ, దలఁప నిది నీకుఁ బథ్యమే దానవేంద్ర.

చ. అనుటయు నమ్మహాదనుజుఁ డాతని కిట్లను నట్టివానిఁ గా
నినుఁ గని పక్షరక్షణము నిర్మలచిత్తతఁ జేయు రాజు కీ
పునఁ బడ కున్కి దెల్పఁగఁ గడుం బ్రియ మైచను దెంచితిన్ మహీ
జనపరిరక్ష యస్థిరతసౌమ్యత నిట్లు యొనర్పు భూవరా. 342

వ. అని పలికి సఖ్యంబు సేసి చనియె నని చెప్పినం గౌంతేయాగ్రజుండు సంతో
షించి జీవనాభావంబైనచో క్షత్రియకర్మానుష్ఠానంబునకు నశక్తుం డగువిప్రుం
డెట్లు బ్రదుకువాఁ డని యడిగిన భీష్ముం డిట్లనియె. 343

చ. మనఁ జను నుప్పు నువ్వులును మాంసము గోవు వృషంబుఁ గూడుఁ గ
ల్లును ఘృతతైలమాక్షికములున్ ధృతకేసర మైనజంతువున్
ధన మధికంబుగాఁ బడయుదానికినేనియు విక్రయింపఁ గా
దనుమతి యాఁది వైశ్యకృతి నైనను విప్రున కాపదాగతిన్. 344

వ. అనిన విని ధర్మతనయుండు యజ్ఞంబు లెట్లయిన సమీచీనంబు లగు నని
యడిగిన ననిమిషనదీనందనుం డతని కిట్లనియె. 345

ఆ. శ్రద్ధ వలయు మిథ్య చనదు వేదంబులఁ, బరిభవింపఁ దగదు భవ్యయజ్ఞ
కర్త కెపుడు నదియుఁ గాక దక్షిణలు మం,త్రార్థపోషకంబు లందు రధిప. 346

---

1 లక్రోధకామత్వ, యుక్త...మొప్పెఁ.

క. ఈగతి యొఱంగి చేసిన, యాగము సోమాప్తుఁ జేయు నప్పురుషునిఁ ద
ద్యోగ మొనర్చు మహాసుఖ, యోగము సోమాదిరాజ్యయుక్తము శ్రుతులన్.
ఆ. అధ్వరంబుకంటె నధికంబు దమము ద,పం బనంగ మేనిప్రస్నదనము
నిపుడఁ జేత గాదహింసయు సత్యవా,క్యంబు దమము దయయుఁగానియరయ.
వ. అనిన. 349
చ. ప్రియమున ధర్మనందనుఁడు భీష్మునితో నృపుఁ డెట్టిభంగివా
నియెడఁ గరంబు నమ్మఁ దగు నిక్కపుమిత్రుఁడు లేనిభర్తకున్
నయగతి సెల్ల నేర దనినన్ విని యిట్లను నాతఁ డేక బు
ద్ధియుతుఁడవై వినన్ వలయుఁ దెల్లముగా నెఱిఁగింతు భూవరా. 350
క. నమ్మమి మృత్యువు పెద్దయు, నమ్ముట యమృత్యు వగుట నరపతి [1]నమ్మా
నమ్మక పని గొనునది ని,త్యమ్మును సూక్ష్మమతిఁ దాను నరయఁగ వలయున్. 351
తే. తనకుమేలొనరించు నాతండుమిత్రుఁ, డతఁడునడపంగ నెల్లకార్యములుశుభము
నొందు నేమిట నేమఱకునికితోడ, నృపుఁడు మిత్రుపైఁగార్యముల్ నిలుపవలయు.
ఉ. మన్ననకున్ మదింప కవమానము వచ్చిన స్రుక్క కొక్కభం
గి న్నెఱిఁ గార్యముల్ విగత కిల్బిషుఁ డై తగఁ జేయునట్టిమి
త్త్రు న్నరనాయకుండు దనరూపు[2]గ నగ్గల మైనశ్రీయు న
త్యున్నతియున్ ఘటించు మహిమోజ్జ్వలుఁ జేత సుఖావహం బగున్. 353
క. విను మట్టి మంత్రి గామం,బునఁ గ్రోధంబునను లోభమున భయమునఁ గా
ర్యనిరూపణంబు వదలక, వినీతుఁ డై నడచు టధికవిభవముఁ జేయున్. 354
వ. అని చెప్పి వెండియు. 355
క. అన్నలుఁ దమ్ములు గలుగుట, యున్నతుఁ [3]జేయు నృపు నెంతయుఁబిల్లయినన్
మన్ననయు నీగియును సం,పన్నంబులు గాఁగ వారిఁ బాటించు టురున్. 356
వ. అది యెట్లంటేని. 357
క. బలఁగము గలభూపాలుఁడు, గెలనిమహీశ్వరులబుద్ధికిని వ్రేఁ గగుచున్
బలియుఁ డగు లేనివానిం, జులుకంగాఁ జూతు రెట్టిశూరుం డైనన్. 358
క. ఎక్కువతక్కువమాటలు, నుక్కివములు బంది గీడు లొందించుటలుం
జెక్క దనయన్నదమ్ముల, దిక్కున నన్నియును సైఁపఁ దేజము సేయున్. 359
క. లోపల [4]రాఁజుచుఁ బొగయుచుఁ, బాపంబులు దలఁతు రోపి బలిమియుఁ జెఅపుం
జూపక తక్కరు కెలనికి, నేపాటను వారి నడపు టెంతయు నొప్పున్. 360
తే. చాలుదురు వారు నృపతికి మేలు సేయఁ, గీడొనర్పంగఁ గావునఁ గిల్బిషములఁ
బొరయకుండంగ వారలనరసికొనుచుఁ, బొదివి నడపుట కార్యంబు భూవిభునకు.

---

1 'మిత్రున్, నమ్మి కనులు గొనునది' అని పెక్కుప్రతులు. 2 న కగ్గల మైన. 3 గాఁ జేయు నెంతయును నృపతిందా... బాటించు టగున్. 4 రాయుచుఁ బొగులుచుఁ... పెరవుం.

వ. అనుటయు ధర్మజుండు ధనార్జనం బేమిటం బ్రస్ఫుటం బై నడచు నని యడిగిన
నతనికి భీష్ముం డి ట్లనియె. 362

కాలకవృక్షీయక్షేమదర్శిసంవాదప్రకారము.

క. ఆయతికాఁడు వలయు నర,నాయకునకు వాని కెల్ల నరులుం జేటుం
జేయఁ దలంతురు దాన న,నాయకుఁ డై కావ వలయు ధరణిపుఁ డతనిన్.

వ. ఈయర్థంబున నితిహాసంబు గల దాకర్ణింపుము కాలకవృక్షీయనామధేయుం
డగు నొక్కముని క్షేమదర్శియనియెడు కోసలభూవిభునిభూమికిం బంజరస్థంబుఁ
జేసికొని యొక్క కాకంబుఁ దెచ్చి యిప్పక్షి త్రికాలజ్ఞవేదియని యెల్లజనంబుల
కుం జెప్పుచుం దిరిగి క్రమంబున రాజుం గని యతని కక్కాకంబుఁ జూపి నీయం
దర్థార్థనాభివృత్తికార్యంబులవలన నేమియుట గలదు దానం బుట్టినవేగిరుల్లనివ్వ
లుఁగు నెప్పి నీకుం దప్పినమ్రుచ్చులం బట్టింపఁ జాలు ననుపలుకు వలికి యమ్మ
హీవరునాదరంబు వడసి వీడుఁబట్టున కరిగిన. 364

క. ఆమంత్రి యవ్విభునియధి,కారులు పాపి రొకభంగిఁ గాకము మఱునాఁ
డా రాజున కవ్విప్రుఁడు, గోరి రహస్యంబుఁ జేసికొని యెఱిఁగించెన్. 365

వ. అట్లు నియోగులకపటోపాయంబునం గాకి మృతం బగుట సాభిజ్ఞానంబుగా నె
ఱింగించి తన పేరు సెప్పి యేను మీతండ్రిసఖుండ నతనిపిమ్మట నిచ్చట నిలువ
నొల్లక వనంబున కరిగి తపంబు సేయుచుండి నీమీఁదియధికస్నేహంబునం జేసి నీ
దగు యోగక్షేమంబు లరయ వేఁడివచ్చి యీరాష్ట్రంబునం బురంబునను వర్తిం
చుచు భవదీయరాజ్యలక్ష్మి మధురభంగి యయ్యును నధము లగువానియుక్తుల
వలనం బోరజనసంవృతం బైన కావేరియుంబోలె నుపయోగ్య గాకునికి యెఱింగి
నీ కెఱింగించుట కై మిథ్యాభివర్ణితం బైన కాకంబు నెపం బిడి వొచ్చితి దుర్మ
తు లైన ద్రోహులు దానిం జంపుటకతంబున లోనం గీడు గలుగుట నీకుం
గొంత గాన నయ్యేఁ గను గలిగి యరసిన నింకనుం దేటపడియెడు నాయా
ప్తియును గార్యవివేకంబు కలిమియు నమ్మి మదీయోపదేశంబు నాదరింపు
మిప్పుడు నన్నాదరింపక విడిచినవాఁడ వగుము వంచకు లైన యధికారపురుషు
లకు నేర్పుమైఁ గ్రమంబునఁ బరస్పరవిరోధంబుఁ గలిగించి సంప్రీతి నెఱిచి నీ
వలసిన ట్లొకనొకని దండింపు మని వారలం బేరు గ్రుచ్చి యుపదేశించిన. 366

క. ఆరాజు నట్ల చేసి మ,హారాజ్యస్థితికి నెల్ల నవ్విప్రు మహో
దారగుణు మంత్రిఁ గాఁ గొని, సారధనప్రీతిసుఖయశంబులు వడసెన్. 367

వ. అనిన విని కౌంతేయాగ్రజుండు మంత్రి యెట్టివాఁడు గావలయు నెఱింగింపు
మనుటయు గాంగేయుం డతని కి ట్లనియె. 368

సీ. జ్ఞానపరుఁడుఁ బౌరజానపదాప్తుండుఁ గార్యజ్ఞుఁడును ధైర్యశౌర్యఘనుఁడు
నక్రూరుఁడును విశుద్ధాత్ముండుఁ బతియెడ భక్త్యనురాగసంభ్రమము లెసఁగ

సమసుఖదుఃఖుఁ డై చెమరు నెత్తురుగాఁగఁ దలఁచుచు[1]నరయక తప్పుమీఁదఁ
బెట్టిన నలుకమైఁ దిట్టినఁ గలఁక దా నొందక తేర్చుచోఁ బొంది నెడక

తే. మెలఁగువాఁడును నిజరంధ్రములకు మాటు
సేయఁ బరరంధ్రములు గని చిక్కఁ బట్టఁ
జాలునిపుణుండు నై[2]నవిశాలబుద్ధి
గావలయు మంత్రిముఖ్యుండు గౌరవేంద్ర. 369

వ. అని చెప్పి. 370

క. మృదుమధురవాక్యముల నిం, పొదవెడుచిఱునవ్వుతోడ నుర్వీశుఁడు స
మ్మదము సచివులకుఁ బ్రజలకుఁ, నొదవింపఁగ వలయు నది మహోన్నతిఁ జేయున్.

తే. ఈగియును బ్రియవచనసంయోగమునన, కాని జనులకు సంతోషకారి గాదు
పుచ్చికొనునప్పుడల్కఁ లఁపొంకకలిమి, యొదిరిమదిఁ గందనీకింతయొఱుఁగుమధిప.

వ. అనుటయు ధర్మతనయుండు జనంబులవివాదం బుడుపునప్పుడు పుడమితేఁడు
దూఱుసుం బాపంబును బొందియుండు తెఱంగు దెలుపవే యనిన దేవవ్రతుం
డి ట్లనియె. 373

సీ. వ్యవహారశుద్ధి సర్వప్రజాప్రియకారి యదియ భూపతికి ధర్మాతిశయముఁ
గీర్తియుఁ జేయు నక్షీణసత్యులు ధర్మపరులును నైనభూసురులు నీవుఁ
ద్రాసులుఁ బోనిచిత్తంబులతోఁ దూఁతఁ బ్రజవివాదము లెడఁ బక్ష ముడిగి
విని ధనవాంఛమై ధనికుల దెస ప్రాలి తీర్పక ధర్మంబు తెరువు దప్ప

ఆ. కుండఁ బాడిఁ దీర్చి దండింపఁ దగువేడ, ననుగుణంపుదండ మాచరింపు
మొఱఁగఁ బలికితేని నుండదు ప్రజ డేగఁ, గనినపులుఁగుపిండుకరణిఁ జెదరు.

వ. దండింపుట దానును. 375

క. నఱకుట యర్థముఁ గొనుటయుఁ, జెఱ నునుచుట కట్టి యడిచి చేడ్పాటొందం
బఱచుట మొదలుగఁ గలవు, దెఱఁగులఁ దగవు మెయి నడచు ధీరవిచారా.

వ. అని చెప్పి భీష్ముండు వెండియు ని ట్లనియె. 377

క. తనకడకు వచ్చి మొగ మో,డనివాఁ డగుదూత పల్కుటకుఁ గోపింపం
జనదు జననాథునకు దూ,తునిఁ జంపిన నరక మగుట ధ్రువ మని రార్యుల్.

తే. కులము శీలంబు హితవాక్యములును నేర్పుఁ,గార్యవాదిత్వసద్వచోగౌరవంబుఁ
దలఁపుగలుగుట దక్షతయుఁ ఘనగుణము,లంద్రుదూతకుని య్యేడునార్యజనులు.

క. మొన [3]దీర్పు వెరవు యంత్రము, లనేకము లొనర్పు నేర్పు నాయుధములవి
న్ననువును [4]బోటులకర్జంబును సేనాపతికి నైజములు గావలయున్. 380

క. తనయుల నైనను నమ్మిన,జనపతి సిరి గోలుపోవుఁ జతురతమై న
మ్మినవాఁడ పోలె నమ్మక, యునికి సకలజనులయెడల నుర నై యుండున్. 381

1 నలయక. 2 సువిశాలబుద్ధి. 3 తేర్చు. 4 బోటును గర్జంబును.

తే. అనిన విని పాండవాగ్రజుం డనఘ పురము, భంగి యెట్టున్న మేలు సెప్పంగ వలయు
ననుడు నమ్మహీవిభునకు ననిమిషాప,గాతనూభవుఁ డిట్లనుఁ బ్రీతితోడ. 382

సీ. వరపు లోఁతును గలపరిఖతోఁ బొడవును ఘనమును నగుకోట గలిగి తగిన
వాకిళ్లు బలువుఁగాపరి నొప్ప రమ్యగృహవ్రాతములు గోపురావీథు
లందంబు లగు మేటియంగళ్ల నెల్లవస్తువులును శోభిల్ల సుజనబహుళ
మై ధాన్యములును ఘృతాదిరసద్రవ్యములును నానాయంత్రములును బహువి

ఆ. ధాయుధములు బిరుదు లగుయోధులును బంది
తులు విలాసినులును దూతముఖ్య
పరిజనములు నెఱయఁ బర్వోత్సవంబులు
మెఱయఁ బురము చెలువు మిగుల వలయు. 383

ఆ. అట్టిపురవరంబునందు రత్నస్వర్ణ,ముఖము లగుపదార్థములకు బంధు
తతిఁ బతి సురక్షితస్థితి [1]సేయునాఁ, డధిప వినుము భూమి యరయు తెఱఁగు.

వ. అని పలికి మఱియు. 385

క. స్థలముఖ్యము లయ్యెడు పే, ర్కలయూళ్లల నెల్ల వెరవు గలిగినవిశ్వా
సులఁ బ్రభుత యిచ్చి భూపతి, నిలుపవలయు పర్ణరక్షణీయత వెలయన్. 386

క. చోరులచేఁ జెడ కుండం, గ్రూరులచేఁ జావ కుండఁ గువలయజనులన్
జారులచేఁ బడకుండ ధ,రారమణుఁడు నేర్పు గలిగి రక్షింపఁ దగున్. 387

క. అన్న బేహారముఁ గృషియు, న్నవరణలును బసులసొంపునన యట్లగుటన్
భువిఁ బసులు గలుగుకాఁపుల, నవనీశుఁడు గన్నప్రజల యట్లరయఁ దగున్.

క. అరి మిగులఁ గొనుట గ్రేపులఁ, బొరిమాలం బిదికినట్ల భూవర కడుపున్
వెరవునఁ బెనిచినయట్టగు, నరపతి ప్రజచేత నప్పనము దగఁ గొనినన్. 389

బండారంబు వృద్ధిసేయుం తెఱంగు భీష్ముఁడు ధర్మజునకుం జెప్పుట.

వ. అనిన విని పాండవాగ్రజుండు బండారంబు గలిగించువెర వెట్టిది తెలుపు మని యడిగిన నాపగాతనయుం డతని కి ట్లనియె. 390

క. విను కర్షకులును వణిజులు, ననఘా గోరక్షకులు ధరాధీశునకున్
ధన మొదవఁగూడెడుచోటుల, ననేకవిధములకు నెల్ల నాద్యస్థలముల్. 391

తే. ధనములకు ధాన్యములకు నుత్పత్తితలము
లయినవాని కించుకయును హాని గాక
యుండఁ దనకును బండార మొదవఁ దగు ను
పార్జనము సేయ వలయు భూపాలకుండు. 392

క. పులి గూనలఁ దినుచందము, గలిగిన నంతటన నిలుచుఁగాక ధనంబుల్

---

1 సేయువాఁ.

గలుగునె మీఁదం గావున, జలగ దిగిచినట్లు గొనఁగ జను నిల సొమ్ముల్. 393

క. అరయుట బ్రజవర్ధింపఁగ, నరి [1]యేఁటేఁ గ్రమప్రవృద్ధ మానట్టులుగా
నరపతికిఁ గొనఁగ వచ్చు, న్నెరవులఁ బెంపంగఁ జాల నెఱయు ధనంబుల్. 394

క. దమియింపఁ దగినవారల, సమయమున దమించి వారిసంపదలు మహీ
రమణుండు దనదుబండా,రముగా సమకూర్చు జనము రాగిల్లంగన్. 395

క. ఆపనికిఁ గీడు రోయుచు, భూపాలుఁడు ధనము గలుగుపురుషులసిరిఁ దాఁ
జూపోపక కొనఁదగదు ద,యాపరుఁ డై పెంప వలయు నఖిలజనములన్. 396

క. ప్రభువుల నుపచారంబుల, విభుఁ డనురాగిల్లఁ జేసి [2]పెదగొనుఁ గాఁపుల్
సభయులు గా కుండ ధనం, బుభయజగత్సిద్ధి [3]పొందెడు నుర్వీనాథా. 397

క. ఆయతికి మేయిఁ గలుగును, సాయంబులు ధర్మమార్గఫలితంబులు గాఁ
జేయుటయ మేలు నృపతికి, మాయాకృతినిపుణుఁ డగుట మతి గాదు సుమీ.

క. ధనము నవరించినఁ బ్రయో, జన మేమి యపాత్రములకుఁ జల్లి చెఱుపునే
ని నరేంద్రముఖ్య వ్యయములు, విను రక్షయ సిరికిఁ బాత్రవిషయములైనన్.

వ. ఈభంగి నైనం గోశమిత్రరాష్ట్రబలంబులు వృద్ధిఁ బొందు నీ విట్టితెఱంగువాఁడవై ప్రజల రక్షింపుము రణంబుల కలయక విరోధుల వధింపుము మఖంబు లొనరింపుము దరిద్రులైనధరణీసురాదిసాధుల నరసి కుటుంబరక్షణంబు సేయుము మాంధాతృనకు నాంగిరసుం డగునుతథ్యుండు సెప్పినహితవాక్యంబు లుపన్యసించెద నాకర్ణింపుము. 400

మాంధాతృన కుతథ్యుఁడు సెప్పినహితవాక్యములప్రకారము.

తే. భూతవృద్ధులు ధనలాభములును గలుగు, ధర్మమునను రాజనువాఁడు ధర్మరక్ష
కై జనించెను గావున నతఁ డరోష,కాముఁడై ధర్మనిరతుండు గాఁగ వలయు.

క. విను ధర్మమునకు బ్రాహ్మణ, జనము జననదేశ మగుట జనపతి భక్తిం
గొనియాడి యసూయావ,ర్జనుఁ డై తగు విప్రకోటి సంభావింపన్. 402

చ. అనిమిషులున్ విభీతు లగునట్టిపదంబునఁ బేర్చి మున్ విరో
చనతనయుండు భూమిసురజాతిసువృత్తి కసూయ చేసి నె
ట్టన సిరిఁ బాయఁడే బలి దృఢం బగుభక్తివిశేష మూఁదఁ గా
ననఘు యతండు దాఁ బిదప నవ్యయసౌఖ్యవిభూతి నొందఁడే. 403

ఆ. ధర్మమునకు సిరికిఁ దగ జనించినయది, దర్ప మనిమిషులు నుదాత్తమునులు
నైన నగ్గుణమున నూనినఁ జెడుదురు, దాని గెలువ వలయు ధరణిపునకు. 404

మ. పరనారీగమనాదిదోషములు భూపాలుండు సేయంగఁ ద
ద్ధరకున్ వర్షము లేక యుండుఁ బ్రజకున్ దైన్యంబు వాటిల్లుఁ బె
క్కురుజల్ పైకొను నెందునుం గలయ నుక్కుం దేజముం దక్కును

---

1 యేఁటేటఁ బ్రవృద్ధ. 2 పెకగొనుఁ; పెదకుం. 3 బొందు.

ధరసైన్యంబుల శత్రులోత్తుదురు బంధుశ్రేణికిం జేటగున్. 405

క. కాని చెయిదములు సేయక, మానవుధర్మమున నడుచుమర్త్యేశుఁడు సం
తానము బంధులుఁ బ్రజయును, దాసును సేనలును శుభము దలకొనఁ బేర్చున్.

వ. అని యిట్లు సెప్పినవాక్యంబులం దెలివొంది ధర్మతత్పరుండై మాంధాతృండు మహా
విభూతిం బొంది నెగడె నీవును నట్ల నెగడు మనిన ధర్మతనయుండు ధర్మంబున
నెగడ దొరకొనుట యెట్టిభంగిం గలుగునని యడుగుటయు నతనితో నక్కురు
పితామహుండు దొల్లి కౌసల్యుం డగువసుమనుం డనురాజు వామదేవమహాముని
నిట్లు యడిగిన నతం డతని కుపదేశించినతెఱం గెఱింగించెద వినుమని యిట్లనియె.

వసుమనుం డనురాజునకు వామదేవుండు సెప్పినధర్మప్రకారము.

ఆ. అగ్నిహోత్రకంబు నరయ నెక్కుడు ధర్మ,సిద్ధి దాన సకలసిద్ధులును బ్ర
శస్తభంగిఁ జేయు శాశ్వతకీర్తియు, సంభవించుఁ గలుగు సద్గతియును. 408

క. ధనమునకై ధర్మముదెస, ననాదరము సేసెనేని నాన్నృపతికి న
ధనమును జెడు దుర్యశముం, బనుగొను దాది దుర్గతియును బాటిలు ననఘా.

క. లాభంబు ధర్మముఖ్యము, గా భయపడి మార్గశుద్ధి గనుఁగొని కైకో
ల్గా భూవరునకు నిహపర,శోభనములు సేత చెప్ప శ్రుతివాక్యంబుల్. 410

క. ధర్మప్రవృత్తి యయ్యును, ధర్మము నా కింతకంటెఁ దత్త్వద్విధులం
బర్వం బోరయవలయు నను, ధార్మికతాత్పృష్ఠ నత్యుదాత్తుఁడు వొందున్. 411

వ. అని తనవచనంబులం దెలివొందినవసుమనుం డనురాజుతో వామదేవుండు
రాజ్యతంత్రంబున కెల్ల నాధారభూతంబు లగుసామభేదదానదండంబులం
బ్రయోగించుతెఱం గెఱింగించెద నాకర్ణింపు మని యిట్లనియె. 412

క మూలబలము సంతుష్టం,బై లంచిత మగుచు నున్న యప్పు [1]డనరుఁజో
టాలోకించి నడప భూ,పాలకునకు దండ మతిశుభం బొనరించున్. 413

చ. సమరము సాహసం బధికసంపద లబ్బియుఁ దెచ్చికోలు ప
థ్యమె రిపు లేల కల్గుదు రహంకృతి పెంపును నుత్కటంపుఁగో
పము మగిడింపఁ జాలునవి పాలున కట్లగుటన్ హితంబు సా
మము దనయంతవాఁ డయినమానవనాథునెడన్ మహీశ్వరా. 414

క. తనభటులు గలఁగినప్పుడు, ధన మిచ్చి విరోధి నల్పతయు నైనను శాం
తునిఁ జేయవలయు దానము, నన యధికునిఁ దేర్చు టురవు నరపతి కెపుడున్.

తే. ఆయుపాయముల్ మూఁటికి ననువు గాని,యట్టి ప్రగతునియెడ భేద మాచరింప
వలయు రంధ్రముల్ దగ పెద్ద [2]వలను గలిగి,తత్పరతఁ జేయఁ జాలుసాధకులఁ బనిచి.

వ. శుక్రమతంబునం బంచమోపాయం బైనయుపేక్ష వర్తిల్లు దానిం బ్రయో
గించుభంగియుం జెప్పెద. 417

1 దనుదుఁజో. 2 వైరు.

మ. కలహంబుల్ దమలోనఁ జేసిన నుపేక్షానైపుణం బొప్ప శ
త్రులఁ జూడం దగు భూతదానవులపోరుం జూచిన ట్లిమ్మెయి
స్తులు మింటం దగఁ బుద్ధిభంగి గలుగు న్భూనాథ కీ దైనమం
త్రులయేపుల్ విభుఁ డిట్లి మాపునది నేప్పం బెంపుఁ బొల్పారఁగన్. 418

వ. అని యత్తెఱంగున వామదేవుండు సెప్పినహితవచనంబులు వాటించి కోసల
పతి భాసమానుం డయ్యె నీవును నట్ల వర్తిల్లి వెలయు మనినఁ బాండవాగ్ర
జుండు సమరంబున శత్రుల జయించునప్పటిపాడి యెట్టిదు నసుటయు భీష్ముం
డతని కి ట్లనియె. 419

—◆ ధర్మజునకు భీష్ముండు సమరంబున పాడి దెల్పుట. ◆—

సీ. పగవాఁడు బలములఁ బన్ని త్రోచినఁ దాను సబలుఁడై యుండుటమై సంగరంబు
గోరిన నమ్మెయి గొనకొని మాయ లొనర్చిన మాయలఁ బేర్చి గెలువఁ
గోరునది వెన్నిచ్చినను బ్రమాదంబునం బడినను గైదువు భగ్నమైన
శరణన్న మ్రొక్కినఁ దురగాళి యెడలిన నొంటుతోడఁ బోవుచు నున్న నట్టి
ఆ. పగతు నైనఁ జంపఁ దగ దధర్మంబునఁ, జంపుకంటె ధర్మసమరకేళిఁ
జావు మేలు రాజు శయ్యఁ జచ్చుట గొఱ,గాదు గాన యోడఁ గాదు పోర.

క॥ విను చిల్ల యుడినయాయుధ,మును విషలిప్త మగుశస్త్రమును నెట్టియమి
త్రునిపైనైనఁ బ్రయోగిం,చిననరపతి నరకమున వసించు నృపాలా. 421

క. తనకుం దోడ్పడి యని నొం,చ్చినవానిం గాంచి కడఁగి చేష్టింపక యు
న్ననరేంద్రుఁ బొందుపాపం,బునకుఁ గొలఁది గలదె భరతపుంగవ తలఁపన్.

వ. అని చెప్పి వెండియు. 423

చ. అరిపయిఁ బోయి వానిపుర మగ్గలికం జెఱుపంగఁ దద్ధనం
బరఁగుప్రజం జలంబుమెయి బాధలఁ బెట్టుటధర్మ మట్టిని
ష్ఠురత యొనర్చు టప్పటికి జూడఁగ మానఁగ రాదయేని భూ
సురగృహదేవగేహములచూఱ నవశ్యము మాన్పు టొప్పగున్. 424

వ. అనిన విని యజాతశత్రుండు రాజధర్మంబుకంటెం బాపకర్మంబు లేదు పా మ్మని
పలికి యిట్లని రాజున కెట్లును నధోగతి వాటిల్లుఁ గదే యనుటయు నాపగా
తనయుం డి ట్లనియె. 425

క. శరణాగతుఁ గాచియు నని, నరిపోటుల బడ్డఁ దెచ్చి యరసియు ధరణీ
సురులం బ్రోచియు నానా, ధ్వరములు సేసియును రాజు దలుఁగు దురితముల్.

క. అన విని యమ్మనుజేశ్వరుఁ, డని ననివర్తు లయి శౌర్య మభినుతి కెక్కం
దనువుఁ దొఱంగినవారికి, ననఘా యెబ్భంగిలోక మగు నని యడిగెన్. 427

వ. అడుగుటయు నమ్మహీకాంతునితో శాంతనవుండు శక్రాంబరీషసంవాదంబు
చెప్పెద దాన నీయడిగినయది దేటపడు నని యి ట్లనియె. 428

ఇంద్రాంబరీషసంవాదప్రకారము.

సీ. అంబరీషుండు నానాధ్వరంబులు సేసి కడచని వాసవుకడకు నేఁగి
యచట సుజ్జ్వలవిమానారూఢుఁడును మనోహరిసంక్రీడనోదారచరితుఁ
డును నై వెలుంగెడుతనదుబంటు సుదేవుఁ డను వానిఁ జూచి యయ్యనిమిషేంద్రు
తోడ మదీయభృత్యుఁడు వీఁడు క్రతుముఖ్యకర్మముల్ సేయఁ డెక్కారణమున
తే. ననఘ నాకంబుఁ గనుఁ జేర్చి యునికి గలిగె, ననుడు నాజిష్ణుఁ డిమ్మహాత్ముని తెఱంగు
సెప్పఁ జిట్టలు వినఁగ వాంఛించితేని, వినుము చెప్పెద నని యిట్టులనియెఁ బ్రీతి.
వ. శతశృంగుం డనియెడు దానవునితనూజులు సదముండును విదముండును దముం
డును ననియెడు వారలు. 430

శా. బాహాగర్వము సూపఁ గోరి పటుదర్పం బొప్ప నుగ్రాహవో
త్సాహం బూర్జితభంగిగా భయదఘోషస్ఫీతనానావిధ
వ్యూహంబుల్ ధరణీప్రకంపనము లై యుద్దామసర్వాంగస
న్నాహత్వంబునఁ బేర్చి తోడ నడవ స్సంరంభశుంభద్గతిన్. 431
ఉ. మంచిమగండ వైననిను మార్కొనువార యి దాడిపెట్టి యొ
క్కించుకశంక లేక ప్రజ యెల్లను బెగ్గిల ముట్టి యర్థముల్
గొంచు ధరిత్రి గైకొనుటకుం గన లగ్గల మొంది యీతనిం
బంచితి సైన్యయుక్తముగఁ బార్థివ యిట్లని పల్కి తత్తటిన్. 432
మ. సగర్వే చని దోర్బలంబున రణప్రావీణ్యముం జూపి నీ
నసురానీకముఁ ద్రుంచి భూప్రజలకున్ హర్షంబు గావించి రా
క సుమీ రాక జయంబు లేక ప్రజదుఃఖం బొందఁగా రాక నీ.
యనువర్గంబులపోక గా నెఱుఁగు పెక్కాడంగ నిం కేటికిన్. 433
మహాస్రగ్ధర. అనిన న్సంగ్రామకేళీవ్యసనరసికుఁడై యట్ల కా కంచు నిన్ వీ
డ్కొని యాతం డేఁగి తా నప్పు దనుజతతియాటోపమున్ గూఢచారుం
డనుదృష్టిం జూచి తా నిట్లను మనమున సైన్యంబుచే శూల శస్త్రం
గొన నీ నేలా పురారిం గొలుతు నతనికిం గోసి యిత్తున్ శిరంబున్. 434

మ. అని నిశ్చయకుఁడై రణం బుడిగి సైన్యంబంతయుం గ్రమ్మఱం
జనఁగాఁ జేసి సురేతభూమికి దృఢోత్సాహంబునం బోయి శం
భునిఁ జిత్తంబున నిల్పి వాలును గళంబుం గూర్చినన్ సత్కృపా
ఘనుఁ డద్దేవుఁడు ముందటన్ నిలిచి ఖడ్గంబుం దొలంగించుచున్. 435
మ. చను నే సాహస మిట్లు సేయ నిది గర్జంబే కతం బేమి యి
ప్పని కన్నం గని చక్కఁ జాఁగి ధరయున్ ఫాలంబునుం బొంద వం
దనముం జేసి యితండు నీపలుకులున్ దైతేయుఁ దాఁక నొ
ల్లనివాఁ డైన తెఱంగుఁ జెప్పె శివునుల్లం బార్ద్రతం బొందఁగన్. 436

ఉ. ఆపరమేశ్వరుం డితని కప్పుడు దివ్యరథోత్తమంబునుం
చాపము నస్త్రకోటియుఁ బ్రసన్నత నిచ్చి రణంబునందు నీ
యేపున కోర్వ దేవతల కేనియు దైత్యుల కేని రాదు పా
ష్మేపగ జేని గెల్వుము మహిం జనణం బిడకుండు మాజిలోన్. 437

మ. అని వీడ్కొల్పిన నీతఁ డుబ్బు మదిఁ బొంగారంగఁ దేరెక్కి వే
చని దైత్యధ్వజినీప్రతాపమహిమోత్సాహంబులం జిరికిం
గొన కుగ్రోద్ధతిఁ దాఁకి పీనుఁగుల పెంగుప్పల్ గొనం జేసె న
[1]య్యనిఁ బైఁ ద్రోచిన నిద్దఱం దునిమె దైత్యాధీశులం బ్రేల్మిడిన్. 438

వ. ఇవ్విధంబున సదముండును దముండునుం బడినం గని కోపోద్దీపితుం డై. 439

స్రగ్ధర. వీరోదారోగ్రలీలన్ విదముఁడు సమరోర్విన్ బలోల్లాస మొప్పం
జేరెన్ బాహాసముల్లాసితఘనరుచిరాసిప్రభాభాసురుం డై
యారక్షోనాథుపైఁ బేరలుక మఱపుఁ జేయంగ నీతండు డిగ్గెం
దే రుద్యత్ఖడ్గదీప్తుల్ దెసల నిగుడ దైతేయవీరుల్ చలింపన్. 440

వ. ఇట్లు విధాతృవశంబునఁ బాదచారి యై. 441

మ. దనుజుం దాఁకి కృపాణఖేలనము చిత్రంబై వెలుం గొందఁ ద
త్తనుసంఛేదన కేలి సల్ప నతఁడుం దన్నుం బటుప్రస్ఫుర
ద్ఘనకౌక్షేయకధారఁ జీఱఁ బడియెం దా నాతనిం గూల్చెఁ ద
క్కినదైత్యావలి విచ్చె నల్గడఁ బరిక్షీణోద్యమత్వంబునన్. 442

వ. ఇట్లు నిశ్శేషంబుగాఁ బరవీరులం బరిమార్చిన నీరాజ్యంబు పూజ్యంబై వెలసె భూప్రజయుం బ్రమోదంబు నొందె ని త్తెఱంగున నీవు దేవుండు సుకృతవంతుం డై యింతటిపదంబున కర్హుం డయ్యె నేయజ్ఞంబులును సంగ్రామయజ్ఞంబునకు సదృశంబులు గావు వినుము వీరమస్తకరాశివేదికగాఁ గృపాణబాణాదిసాధనంబులు సమిత్స్రుక్స్రువంబులుగా శోణితం బాజ్యంబుగా మాంసంబు పురోడాశంబుగా వీరవ్రతదీక్షితుండు సమరాధ్వరంబుసలిపి రుధిరజలపూరయు మస్తిష్కకర్దమయుఁ గేశశైవాలయు[2]నాంత్రఫేనయు భేరీమండూకయు హేతిమీనయు గజకళేబరపులినయు నగుసమరపుణ్యనదిని నవభృథస్నానంబు సేసి మదీయలోకంబున సుశ్లోకుండై నిత్యస్థితి నత్యుదాత్తపదవిం బ్రవర్తిల్లుఁ బుణ్యాత్ముం డగుటకుం దనువు దొఱంగ వలయు నని లేదు తెగువతోడి యనివర్తనగతియ చాలు నిట్టిది రణాచరణప్రభావం బేనును బ్రబలదైతేయవ్రాత[3]శాతనసుకృతంబునం గాదె యీదేవేంద్రత్వంబు నొందితి నని పలికిన నంబరీషుండు సమరశూరులసమధికపుణ్యత్వంబు దెలిసి సంభావించె నని చెప్పి దేవవ్రతుండు వెండియు. 443

1 య్యని పైఁ దోఁచిన యిద్దఱం. 2 నాతపత్ర ఫేనయు. 3 శాసనసుకృతంబునం.

సమరానివర్తనంబువలనిఫలము.

క. జనకుఁడు ప్రతర్దనునకుం, దనకును రణమైనయప్పుడు తనయోధులకుఁ
విను నాకంబును నరకముఁ, గనుఁగొనుఁ డని చూపి చెప్పెఁ గౌరవముఖ్యా.

తే. పుణ్యతమము భోగాస్పదంబును మనోహ
రాంగనాజనబహుళంబు నైనయది ర
ణంబు బిఁడుదులై చేసిన నరులనెలవు
[1]దూఱఁ బందలచోటిది దుఃఖమయము. 445

వ. అని తనమాహాత్మ్యంబునం జూప నోపినయుభయస్థలంబులుం జూపం జూచి యేచి యవ్వీరులు దెంపు వాటించిరి వోవం దఱియ నుఱికి వైరుల జయించిరి సమరంబు తెగువదీప్తలక్ష్మిం గరం బొనర్చుఁ బుణ్యతమలోకంబు లిచ్చుం గావున శూరుం డధికపుణ్యోదారుం డని యిట్లు దేవవ్రతుండు ధర్మసూనునకు సమరానివర్తనజనవిశేషం బెఱింగించె నని చెప్పిన విని యటమీఁద వాసలసంప్రశ్నోత్తరంబుల ప్రవర్తిల్లినవిధంబులు వినుపింపు మనుటయు. 446

మ. పరమాయుగపరమార్థసిద్ధిపరమప్రావీణ్యసంపాదనా
దరసంభావితభక్తలోక నిగమాంతస్ఫీతహార్దాగ్రసం
చరణప్రోఢమయూర చిత్రమహిమా సర్వాత్మవిజ్ఞానసం
పరిపాకప్రకటాకృతీ శమదమోద్భావాహితస్వీకృతీ. 447

క. యమనియమాద్యష్టాంగ, క్రమాభ్యసననిర్మథితవికారసుచేతః
కమలామోదమయాత్మా, [2]సమతారాహిత్యశస్య సన్వనమస్యా. 448

మాలిని. సమధికనిరవద్యస్సైర్వనిత్యప్రభుత్వా
విమలమహిమహేలావిర్భవత్సర్వసత్త్వా
సమదమలినచిత్తాన్మత్యదీవ్యస్మహత్త్వా
దమమహితతపస్సద్భావసంవేద్యతత్త్వా 449

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున శాంతిపర్వంబునందు ద్వితీయాశ్వాసము.

---

1 దురముపందల. 2 సమానరాహిత్య... నమస్యా.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

శాంతిపర్వము, తృతీయాశ్వాసము.

శ్రీధుర్యకరణ సమ్య
గ్బోధాత్మవిహరణ దివిజపూజ్యచరణ యా
రాధకభరణ నిరాధి
వ్యాధికరణ సౌమ్యకిరణ హరిహరనాథా. 1

కాలనిరూపణాదు లగురణోపాయంబుల ప్రకారము.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నిట్లు శూరులు పుణ్యతమ
పురుషు లని విని కుంతీనందనాగ్రజుండు గంగానందనుతోఁ గాలనిరూపణాదు
లగురణోపాయంబు లెఱింగింపు మనుటయు నతండు భరితాదరుం డై. 2

సీ. వానయు సీతును వర్జించి మందు వేసవి గాక మున్న సస్యములపంట
లొదవెడుతఱి నెత్తునది శత్రుపయిఁ బూరి గట్టియల్ నీళ్లుఁ గలుగు తెరువు
గాఁ జూచి నడచుట గర్జంబు సిడములుఁ గంకటంబులును బల్కలును విండ్లు
మొద లగునాయుధంబులు రథగజహయంబులసవరణలు నపూర్వభంగి

తే. నొప్పి యరిభీకరంబు లై యుండవలయు, శంఖకాహళపటహనిస్సాణముఖము
లై నతూర్యముల్ మంచివి యైన లెస్స, యధిప విడిదల సమతల మగుట మేలు.

క చరులఁ బనిచి యరుల తెఱం, గరయుచు వారెదురు నడచునట్టి దయిన దె
ప్పరపుం దెరువున డప్పిం, బొరసినయెడ విడియుచోటఁ బొడుచు టురవగున్. 4

ఆ. నిదుర పోవుచోట నీరు దవ్వై వడఁ, బడినయెడను [1]గూడు దడసి సొలసి
నపుడుఁ జెదరి యున్న యవసరమునఁ బగ, వారిఁ బొడిచి చెఱుపవలయు నధిప.

సీ. చెట్టును ఱాయును మిట్టయుఁ బల్లంబుఁ గలిగినచోటు గాల్బలము నేల
వినుము నీళ్లును రెంపియును లేక సమవిశాలము నైనచోటు గుఱ్ఱముల నేల
కమ్మి గ్రుంగక [2]గదుగదుప రొంపులు గలుగమి నొప్పుచోటు రథముల నేల
యొడనెడ ప్రాఁకులు మడువులుఁ గలచోటు కురునాథ యెఱుఁగుము కరుల నేల

ఆ. యేబలంబు దనకు నెక్కుడు గలిగె న, బ్బలము నేల పోరుగలను గాఁగ

---

1 బాల...పొలసి. 2 గదగదప; కడకడప.

నిరుపమ సేతు గాలి వెనుకగా మొనసడఁచి పోవుచ సంభవించుజయము. 6

చ. పలకలవారు లగ్రమునఁ బన్నుఁగ విండ్లవారిఘోటకం
బులఁ గములన్ రథంబులను భూపతు లన్వెనుకం గ్రమంబునన్
నిలుపనఁ గుంపి నిల్చునయనీకమునం గడుమంచి యోధులం
గలయఁగ నెందు నయ్యయిప్రకారములం బలు నిల్ప బల్వగున్. 7

ఆ. బంటు లుత్సహించి పగఱ పోయిర పోయి, పంపఁ గడఁగి బొబ్బ లార్వ వినఁగ
నతిశయమున నడుచునట్టుగ దొర సముద్ధతి యొనర్పవలయుఁ దండుదలల. 8

వ. అనుటయుఁ గౌంతేయాగ్రజుండు శాంతనవునితో బంట్లెవ్వారు గావలయు ననిన యడిగిన నతం డిట్లనియె. 9

తే. పసుఁ గనుంగుఁ బర్చిన ట్లుపకరము చెనఁగు, సంగములసొంపుఁ బులికిని సింగమునకు
బుట్టినట్టియుగ్రాంశువు గట్టిమెఱయు, పలుకుఁ గల యోధవీరులు వలయు ననికి

వ. దేశవిశేషంబులం జక్కటంపుఁ గాంధారసింధుసౌవీరులు కిరాతంబులసబళంబులం బరిశ్రమంబు గలిగి బలశౌర్యయుక్తులై సర్వసమరంబులకుఁ జాల యుండుదురు రణభీరులు వెల్లకైదువులను నేర్చ సత్త్వవంతులై యుండుదురు ప్రాచ్యు లేనిక కయ్యంబునకు నేర్పరు కపటయోధులై యుండుదురు యవనులుఁ గాంభోజులును మథురచుట్టుదేశంబులవారును గుస్తీపుబవరంబులకు నలవడి యుండుదురు ఘూర్జరులు బద్ధవైరుల నడిదంబులం బరిణతులై యుండుదురు మాళవులు రథంబులు మొదలైనచతురంగబలంబులసంగరంబుల జతురులై యొక్కఁ డొక్కండ పక్కం బ్రక్కన నోర్చియుండుదురు గొందఱఁగొందఱ నిర్దేశించితి మఱియు ననేకదేశంబులవారు వివిధప్రకారంబుల నుండుదురు వర్గము తెఱంగు లెఱింగి పెనంగించి జయంబు గొనునది యనిన ధర్మనందనుండు జయించు సైన్యంబులం దోఁచులక్షణంబులు వినవలతు ననవుడు భీష్ముం డతని కిట్లనియె.

ధర్మజునకు భీష్ముఁడు శకునాపశకునములు దెలుపుట.

క. సైనికులమనము లుత్సా,హానూనము లగుచు నుండు హయఘోషణముల్
వీనులకును సొగయించు గ,జానీకము లుబ్బు విజయ మగుసైన్యమునన్. 12

క. మృగములు పక్షులు వనులో,మగతిం బరియించు వెనుక మందానిలుఁ డిం
పుగ వచ్చు వెలుఁగుఁ గడుమే,లగుమాటలు వాదము గెలుచునట్టిబలమునన్.

క. [1]వెలుఁగు నెడఁ దెలిపితో న,గ్నులు వెలపల సుడియు శిఖలఁ గొమరగుఁ దూర్యం
బులు గంభీరధ్వనులం, జెలఁగును జయము గొనునట్టిసేనఁ గుమారా. 14

క. అని చెప్పి మఱియు నతఁ డి,ట్లను ముట్టినపగఱసొంపు నడఁచుట యొప్పున్
విను కార్యమునకుఁ గాల్బల,మ్మునఁ బాటిలు దురిత మెట్టివిభునకు నైనన్. 15

క. చెలువుపడు మవిసినను బెను, వెఱ మూకములు సెదరినను వివేకనిధీ యు

1 వెలుఁగు నెడ...శిఖలు గొమరుగ.

క్కటి బహుళసైన్య మటిముట్టెఁ, బఱచిన నాఁగంగ రాదు బలియుర కైనన్.
క. విను కొంద ఱైనఁ గడుఁదెం, పున మార్కొని కడిమి మీఱి పొంగి యడరిన౯
మొన యెంతయైన విఱుగుం, జను నే కయ్యంబు [1]వాడున శక్తులకైనన్. 17
క. క్షమ మే లగు నైన నతి, క్షమ దైన్యముఁ దెచ్చు నెదురు గర్వించిన గ
య్యము వొడిచి గెలిచి యరిశే, షము నెడ సదయక్షమావిశదుఁ డగుట యొప్పున్.

రాజు పగఱయెడ నుండవలయువిధము.

వ. అనిన నప్పాండవోత్తముండు పుడమిఱేఁడు పగఱయెడ నెట్టివాఁడు గావలయు
ననవుడు నాభూపతితో భీష్ముండు బృహస్పతి దివస్పతి కెఱింగించిన తెఱం గుప
దేశించెద నని యి ట్లనియె. 19
చ. విను మరిఁ జంపనుం దెఱుప వేచుట లెస్స ప్రతాపభాషణం
బున వెడ నుల్లికట్టులను బొంకుల వానిఁ గలంగఁ జేసి రేఁ
చినఁ దనపూఁపు దప్పు నఱ నేయనిచందము నమ్మి యున్నచా
డ్పును మెఱయంగఁ బల్కుచుఁ గడు౯ మది నమ్మక యుండఁగాఁ దగున్. 20
చ. అరిపయి వీక నెత్తి చనునప్పుడుఁ దేనియ లట్టునట్లుగా
నరపతి వానివారలు వినం బ్రియమాడుట మేలు పక్షిఁ దాఁ
దిరముగఁ [2]జేయఁగా మృగము తేఁకువ వాఁసు వేఁటకాఁడు త
త్స్వరములు నూసి కాదె తుదిఁ జంపఁ దెగుం దనబారిఁ బాఱినన్. 21
ఉ. వేమఱు శత్రునిం బరిభవించుట రిత్తకు రిత్త వైరముం
దా మఱిఁ బెట్టికోలు సుఖతంత్రము గాదు సుసంధికాలము౯
సీమ దగంగ [3]రూపడఁగఁ జేయుటయు౯ వల దగ్గ మైన వాఁ
డేమెయి నైన వధ్యుఁ డను నిట్టి వినిశ్చయ మాత్మఁ గల్గుటన్. 22
క. కాలవిపర్యయమున నర, పాలుఁడు దా మ్రొక్కియైనఁ బగతుఁ గలసి త
చ్ఛీల మెఱిఁగి తఱి యైనం, గాలునిపురి కనుచునది సుకరముగ వానిన్. 23
క. అనదతనంబును బెడిదపుఁ, దనమును లే కుండిఁ బరఁగి దరి యొత్తెడు నే
ఱునుబోలె నొత్త వలయును, మనుజేంద్రుఁడు పూర్తురం గ్రమంబున నధిపా.
క. పెక్కండ్రతోడ నీరస, మొక్కటఱిన కొనక తఱిఁగియున్న పగతుతో
[4]నుక్కాడి బంధుభావముఁ, దక్కఁజేపగఱయెడ వలయుఁ దా నెఱపంగన్. 25

కాలకవృక్షీయమహాముని క్షేమదర్శికిఁ జెప్పినహితవాక్యములు.

వ. అనిన శంతనుపుత్త్రుతో నజాతశత్రుండు నిజపరివారదోషంబున నైనను బరుల
చేత నేనియు సంపదసెడుట నాపదం బొరసినధరణీశుండు నెవ్వగ నెవ్విధంబునం
బాపికొను నెఱింగింపు మనుటయుఁ దొల్లి కోసలపతియైన క్షేమదర్శి విదేహపతి

---

1 వాడు పశక్తులకైనన్. 2 జేరఁగా. 3 రూపదక... నేనవధ్యుఁడగు; నైన వంధ్యుఁడగు... మాత్మఁ గల్గినన్. 4 నుక్కాఱి.

చేత భూమి గోల్పోయి పగం బొంది మున్ను దనకు మంత్రియై యుండి తాను రాజ్యంబు సేయుచుండం బరమశాంతినొంది వనంబునకుం జనిన కాలకవృక్షీయు నాశ్రయించి యట్లు యడిగిన సమ్మనుజపతికి సమ్మునిపతి సెప్పినవాక్యంబులు సెప్పెద విను మని యక్కురుపితామహుం డి ట్లనియె. 26

తే. క్షేమంతుండనై భోగంబు లనుభవించు, చున్న యప్పుడ యిది యిట్టులుండ నేర
దస్థిరము తాను లోను గానని యెఱుంగు, నతఁడు పగఁ బొందఁ డేదియైనట్లు నధిప.

క. కానియటు లుండి నేఱఁబడు, నైన దెఱఁగు దోఁచి మాయ మగు నిబ్భంగిన్
మానసమున నుబ్బు పగయుఁ, దేనోపుం బసులు బుధుఁడు దేలఁడు రెంటన్.

క. జననీజనకులును సుహృ,జ్జనులును దెగునప్పుడు గావఁ జనమి దెలియదే
ధనములు వారలకంటెనె, మనుజేశ్వర పగపు వాని మగిడించునొకో. 29

క. గతమునకును వగవ కనా,గతమునకును నోపు దెలిచి కడుఁ గోరక దీ
నతఁ బొందక దైవం బే, గతఁ బుచ్చిన దానఁ బోఁడుగా కనవలయున్. 30

క. పెంపును లంపును గలిగిన, పురుషులు లే రెట్లు లోకమున నెవ్వరికిన్
సిరి శాశ్వతంబె యని వగఁ, బోరయఁడు ధీయుండు గలిమిపోకకు నధిపా. 31

క. సారపు [1]సిరి చేటు నరుఁడు, గోరకయే వచ్చునట్లు కోరక యుండన్
శ్రీ లిక గలుగు దైవము, కారుణ్యము గలిగెనేని గాఢవివేకా. 32

క. సిరివిడుచును బురుషుని విను,పురుషుఁడు సిరిఁబొరఁగునిది యపూర్వమె ఫలమూ
లభోక్తుండై వాజ్ఞ్మ్యయతిం, బొరసి యునికి యట్టిచోటఁ బురుషున కమరున్. 33

క. కలఁగిన పద్మమడువు విను, తెలివిఁ బొందు నెట్లు దాన ధీరుం డట్ల
గ్గలము లయినదురితంబులఁ, గలఁగియుఁ దనయంతఁ దేఱు గౌరవ మొప్పన్.

వ. అని చెప్పి యిది యనుకర్మనత్ప్రకారంబు నీతి యొఱింగించెద నాకర్ణింపు మనుటయు నమ్మునిపతితో నమ్మనుజవరుండు మహాత్మా నిన్నుఁ జేర వేను దురితంబులం బొలంగ వలదె యా న తిమ్మనిన నతం డతని కి ట్లనియె. 35

సీ. తద్దయు శాంతుండై తక్కున కోర్చి శత్రుని గని యొడఁగూడి మనఁగవలయు
[2]మన్నె రాజులభూమి మర్దించి సైన్య మల్లన కూర్చి వైరిపైఁ జనఁగవలయుఁ
బ్రబలునిఁ జేరి యారాధించి యాతనిసేన తోడుగ నరిఁ జెఱుపవలయు
విషమున మాంత్రికవిధిఁ బంపుపోటున నలయక రిపుఁ దెగటార్పవలయుఁ

తే. బొంచి భేదం బొనర్చి కలంచియేని, నంగనలఁ గొని వారిమాయలఁ దగిల్చి
గ్గున మఱియునుబహువిధోపాయములను, దెగుచడింపక నగతుసాధింపవలయు.

వ. అని చెప్పి నని చెప్పి గాంగేయుండు పెండియుం జెప్పు నాకోసల్యుం డధర్మోపాయవిధాయకంబు లగునుపాయంబులకుం జోరం జాల ననిన నమ్ముని తద్విరోధి

---

1 సిరిచెడు నరుఁడుం, గోరినకే వచ్చు. 2 నన్యరాజులభూమి నర్థించి.

యగువిదేహావిభు రావించి యేకాంతంబున నాక్షేమదర్శిం జేర్కొని నీ పతని
రాజ్యంబు గొనియున్న వాఁడ వన్నరపతి యొండుమైఁ గార్యంబు సూచుట
యొప్పదు సంధి సేయు మని వెరవుకలిమి నొడంబఱిచి యిరువురకును సంధి
యొనర్చి నెయ్యంబు వాటించి వీడుకొల్పినఁ గౌసల్యుం దోడ్కొని చని యత
నికిఁ దనకూఁతు నిచ్చి కిరీటురగాదివివిధపదార్థంబు లొసంగి విదేహజనవల్లభుం
డవ్వసుమతీవల్లభుని నిజపురంబున కనిచి పుచ్చె రాజులకు జయాపజయంబు లను
భావ్యంబులు మదవిషాదంబు లనాదరణీయంబు లనవుడు ధర్మనందనుండు పరి
జనంబులయందు గణంబు లై యున్నవారిం బరిపాలించు సమ్యక్ప్రకారంబు
సెప్పు మనుటయు నమ్మహీకాంతునకు శాంతనవుం డి ట్లనియె. 37

ధర్మజునకు భీష్ముండు గణజనులం బాలించుప్రకారంబు సెప్పుట.

క. విను మర్థార్జకులను గా,ర్యనిపుణమానసులు నాయుధాజీవులుఁ ద
క్కును గలపనులజనులుఁ గల, రనఘా యొక్కొండ్లవార లైనజనంబుల్. 38
క. వారు గదా గణములు పతి, వారలలోఁ గలసి మెలఁగువడువున నగ్ర్యు
వారి తెఱఁగెఱుఁగ వలయును, వారికి నెమ్మి గలిగించు వల నొదవుటకున్ 39
సీ. కుల మొక్కఁడైనఁ దేఁకువ లేక బుద్ధియు శౌర్యంబుఁ జెంపును సరకుగొనక
యొట్టివారలతోడ నెవ్వారైనను మత్సరంబు గల్గుదురు గణంబుజనులు
దాన నంతర్భేద మైనశత్రులు వాపి కొండ్రు గొందఱ నది క్రొచ్చు రాజ్య
మూలంబుఁ గావున మున్ను భూపాలుండు వారి నందఱుఁ దగువచనరచన
తే. నీగి మన్ననఁ గలఁగంగ నీక పొదివి.
యధికముగ గణముఖ్యుల నాదరించి
పనులు గొనునది తమలోనఁ బాయ కుండఁ
[1]బ్రోవు లెడలిన రాజ్యంబు పొలుపు దప్పు. 40
క. ఎక్కార్యములను గణజను, లొక్కటి గై మెలఁగు చున్న నుర్వీశునకుఁ
మిక్కిలి సిరి యగుఁ గావునఁ, [2]దక్కొనియరయంగ వలయుఁ దగగణవిధముల్.

ధర్మజునకు భీష్ముండు ధర్మసూక్ష్మత తెఱం గెఱింగించుట.

వ. అనుటయు ధర్మజుండు ధర్మంబులు బహు[3]శాఖలు గలిగి యుండు నన్నియు
ననుష్ఠింప వచ్చునే యెయ్యది యాచరించి పురుషుం డైహికాముష్మికసుఖం
బులం బొందు ననిన మందాకినీనందనుం డతని కి ట్లనియె. 42
సీ. విను తల్లియును దండ్రియును గురుండును సేవనీయులు సద్భక్తి నిత్యనిరతి
వారలఁ గొలుచుచు వా రెద్ది సెప్పిన నది యాచరించుట యధికధర్మ
మాగమత్రయమును నగ్నిత్రయంబు లోకత్రయంబును దేవతాత్రయంబు
ననువస్తువులు వార లందును జనని గౌరవమున నెక్కుడు రాజవర్య

1 బ్రోలు వెడలిన. 2 దక్కక. 3 ముఖంబులు.

తే. యీజగంబున దివమునందుఁ బడయు, మాతృభక్తుండు పితృభక్తిమానసుండు
నట్ల యవ్యయానందసంప్రాపణంబు, గురుపదాబ్జసమారాధకుండుఁ గాంచు. 43

వ. అనవుడు నజాతశత్రుండు గంగాపుత్రునితో సత్యానృతంబులు జగంబులం బరఁగి యుండుఁ బురుషుండు వానియెడ నెబ్భంగివాఁడై ధర్మపరుం డగు నని యడిగిన నమ్మహీపాలున కమ్మహాత్ముం డి ట్లనియె. 44

సీ. సత్యంబు పలుకుట సర్వధర్మములకు మిక్కిలి యనృతంబు మేటిపాత
కము తద్విశేషంబు గలదు చెప్పెద నొరునర్థంబుఁ బ్రాణంబు నపహరింపఁ
జూచుపాతకులతో సూనృతం బాడుట పాపంబు బొంకులు పలికి యట్టి
వారి హింసించుట పరధర్మమిది యొక్కఁడేల భూతములకు హితము సేయు
తే. బొంకు లెల్లను ధర్మముల్ భూతబాధ
కంబు లగు నిక్కములు పాతకములు వినుము
భూతములకు దుష్టశిష్టత్వములు వివేక
సూక్ష్మతావేద్యములు వానిఁ జూడవలయు. 45

పాపనిస్తరణప్రకారము.

వ. అనినం గౌంతేయాగ్రజుం డెట్టివారు దురితంబులు నిస్తరింప నేర్తు రని యడిగినఁ సురనదీసూనుం డి ట్లనియె. 46

సీ. వర్ణాశ్రమాచారవంతులు నవిషయాసక్తులుఁ బ్రతికారశక్తు లయ్యుఁ
[1]దిట్టినఁ బడి సైఁచు ధీరు లుడుగులు నతిథిపూజకులు నధ్యయనరతులు
నగ్నిహోత్రపరులు నాఁడు బిక్షింపక నిముగు పెట్టక తెగి నడచువారు
సత్యవాదులు సాధుజనపోషకులు సర్వదేవతాసములు నై భావ మెందు
తే. నిలిపి నమ్మూర్తిభక్తులై గొలుచువారు, దురిత[2]దుర్గముల్ నిస్తరింతురు పురాణ
పురుషుఁ డచింత్యుఁ డచలుండు పుండరీక, లోచనుండు సద్భక్తులఁ గాచు నధిప.

క. విను గోవిందుఁడు సఖుఁడు, మను బంధుఁడుఁ గార్యకర్తుఁడు నై నిన్నుం
గొనియాడు చుండ దురితం, బను పేరును గలదె నీకు ననఘచరిత్రా. 48

ఆ. ఇంద్రుఁ డజుఁడు విష్ణుఁ డెవ్వాని వైదిక, స్తోత్రములఁ బ్రసాదితునిఁ గఁ జేసి
యెలమిఁ గొలుతు రమ్మహేశ్వరుఁ గొలుచవా, [3]రెందు నెప్పుడుఁ గీడునొంద రధిప.

క. విను మిహవాక్యము లెవ్వఁడు, గొనియాడుఁ బఠించు విప్రకోటికిఁ జెప్పున్
జననాథ వాఁడు దురితం, బను దుర్గము నిస్తరించు నక్లేశమునన్. 50

వ. అనిన విని ధర్మనందనుండు. 51

వ్యాఘ్రగోమాయుసంవాదము.

క. సౌమ్యు లసౌమ్యులభంగి న, సౌమ్యులు సౌమ్యులవిధమున జనవర చిత్తా
గమ్యతఁ దోఁతురు వారిని, సమ్యఙ్నిశ్చయతఁ గాంచుచందము సెప్పుమా. 52

1 దిట్టులుపడి, దిట్టాటపడి. 2 వర్గముల్. 3 రెందు నిందు.

వ. అనుటయు నాపగాతనయుం డేతత్ప్రయోజనం బైనవ్యాఘ్రగోమాయు
సంవాదం బనునితిహాసంబు గల దాకర్ణింపు మని యి ట్లనియె. 53

ఆ. పురిక యనంగఁ బరఁగుపురిఁ బౌరికుం డను, నృపతి క్రూరకర్మనిష్ఠఁ బరఁగు
నవ్విభుండు సచ్చి యధిప గోమాయు వై, పుట్టెఁ బు ట్టెఱుంగు బుద్ధితోడ. 54

వ. ఇబ్భంగిం బుట్టినయానక్క మహితవ్రతశీలం బయి మాంసంబు దినక హింస
సేయక వనంబునం బలితఫలంబులుఁ బత్త్రంబులు నాహారంబులుగా వర్తించు
చుండఁ దోడినక్క లిది యేటివ్రతంబు మాంసం బేము దెచ్చి యిచ్చెద ముప
యోగించి సుఖి వై యుండు మని ప్రార్థించిన నమ్మెయికిం జొరక దృఢనిశ్చయం
బై యుండె నంత నొక్కనాఁడు మృగంబుల కెల్ల ముఖ్యం బైనశార్దూలం
బత్తెఱం గెఱింగి వచ్చి యగ్గోమాయువుతో ని ట్లనియె. 55

క. నిను సౌమ్యుఁడ వని యెఱిఁగితి, ననఘా ననుఁ జెంది నిలిచి యతులసుఖము లం
దిన మేలు నన్నుఁ గ్రూరసం, దను[1]లోకం బిదియు నుడుప నగు నీకున్ 56

వ. నాతోడిబాంధవంబు సేయు మనిన నగ్గోమాయు వి ట్లనియె. 57

క. నీ వాశ్రయణీయుండవు, గావే విను భోగపరము గా కున్నది మ
ద్భావం బటు గావున నా, కీవచనము లింపు సేయ విద్ధగుణాఢ్యా. 58

వ. అది యట్లుండె భోగంబులు గా కున్న నేమి నీకుం గార్యాకార్యంబులు నా
యెఱింగినతెఱంగున నుపదేశించుచు మైత్రి వాటించి యునికి గర్హణీయం బై భవ
దీయమూలభృత్యు లసూయ సేసి భేదింతురు దాన నొప్పమి వచ్చు నీవు
వారలు గలంచినఁ గలంగ కుండుటకును నాబుద్ధి పాటించుటకును సమయంబు
సేసి నన్ను మన్నించికొని యుండు మట్లైన నీకడ వర్తించి యుండెద ననుటయు
నావ్యాఘ్రం బాభంగి నడపం గలయది యై. 59

ఆ. సంతసంబుతోడ సమయంబు సేసిన, నెలమిఁ బొండి నక్క పులికి బుద్ధి
సెప్పికొనుచుఁ దగ వసించెఁ దదీయని, కేతనమునఁ బులియుఁ బ్రీతి సలిపె. 60

వ. కొండొకకాలంబునకు నమ్మృగరాజు మన్నించువిధంబును నగ్గోమాయువు దదీ
యహితాహితంబు లరసి బుద్ధిసాచివ్యంబు సేయుతెఱంగును జూచి చూపోపక
యప్పులిమూలభృత్యులు దమలోనం గూడికొని యొక్కనాఁడు. 61

క. పులి నమలెడుమాంసము వెర, వలవడఁ దా మపహరించి యానక్కకు ని
మ్ముల నిల్వం గావించిన, నిలయంబున గొండిఁ బెట్టి నేర్పారంగన్. 62

వ. ఉన్నంత [2]భక్ష్యపదార్థపరిరక్షణంబును దాన చేయునది గావున నగ్గోమాయు
వప్పనికిం జొచ్చి మాంసంబు గానక యెవ్వరేని ముచ్చిలి కొనుటగా నెఱింగి
నది యై శార్దూలంబున కెఱింగించిన నాముచ్చిమి యప్పులి యరయం దొడం
గిన నెప్పటికపటభృత్యులు గపటోపాయంబు వన్ని. 63

1 లోకఘునింద యుడుప. 2 భక్షణపదార్థ.

క. నెమకుపరివార మమ్మాం,సము గను తెఱఁగును ఘటింప శార్దూలముచి
త్తము నక్కవలన విరస,త్వము నొందిన నెఱిఁగి భృత్యతతి యిట్లనియెన్. 64
ఆ. నక్క కేటివ్రతము పుక్కక యిమ్మాంస, మపహరించినపుడ యబ్బెనేని
నేమి గ్రుంకఁ జేయు నిది పాపశీలంబు, కపటధర్మకంచుకంబు సుమ్మ. 65
క. తా నిటు మాంసముఁ దిన దటు, యీనక్కయు బేలుపెట్ట నిన్నాళ్లును నీ
యాన మఱుమాట వలుకం, గా నోడితి మిదియ నడపఁ గార్యములయెడన్.
క. అనుటయు మృగపతి మనమునఁ, [1]గన లడరిన నక్కఁ బట్టఁ గాఁ బంచి వధిం
పను బుచ్చ దాని నంతయు, విని యప్పులితల్లి గరము వేసఁ జనుదెంచెన్. 67
వ. చనుదెంచి యావ్యాఘ్రప్రవరునితో ని ట్లనియె. 68
క. [2]ఇట్టివి కృత్రిమములు గల, వట్టిదె యానక్క బేలపై తివి భృత్యుల్
పుట్టినకోలెను గుటిలత, లెట్టట్టివి సేయ రొకట నోపక గలఁగనే. 69
తే బుద్ధిమంతునివలన దుర్బుద్ధు లధికు,వలన హీనులు రూపసివలనఁ [3]గొనటి
వారసూయలు సేయుదు రీసమున,నింత యెఱుఁగంగవలవదే యీవు గొడుక.
క. ధర్మ మధర్మముభంగి న,ధర్మము ధర్మంబుమాడ్కిఁ దనయా తోఁచున్
నిర్మలమతి నరయ వలయు, ధార్మికతన కోరువాఁడు దన కెప్పుడుఁగన్. 71
క. విను మీగోమాయువు వచ్చినయంతటనుండి మనకుఁ జేసినహితముల్
గనికొన వలవదె యీతర,మున వాఁ డిటు సేయఁ డనుసమూహయు వలదే.
క. హితుఁ డగుమంత్రిం గుటిలుల, యనేకపటోపాయములకు నగపడి చెఱుపన్
మతిఁ దలఁతురె పతి సుపరీ,క్షితంబు గావింప కొకటి సేయం దగునే 73
చ. అనవుడు నక్క రాఁ బనిచి యప్పులి గౌఁగిటఁ జేర్చి బాష్పము
ల్లసుఁగవఁ [4]గ్రమ్మనుం బలుకులం దగఁ బెద్దయు గారవించిన
న్వినుము మృగేంద్ర మున్నటుల నీవు సభన్ నను వీఁడు మంచివాఁ
డని కొనియాడి యిప్డు దెగటార్చితి పెంపును నాదుమానమున్. 74
వ. అని పలికి యగ్గోమాయువు వెండియు. 75
క. నను నీవు పదస్థునిఁగా, ననఘా చేయంగఁ దలఁచినప్పుడ నీభృ
త్యనికాయముకలుపులఁ బడ, కునికియు నాబుద్ధి వినుటయును మఱవమికిన్. 76
వ. బాస సేయవే యట్లుంగాక. 77
ఆ. ఎఱిఁగియైన నెఱుఁగ కేనియు నొక్కని, భంగపెట్టి పిదప సంగతుఁడుగఁ
జేసికొనుట మేలె సిరి గలవారికి, నట్టినిలువు వాని కగునె హితము. 78
క. అని పాసి యరణ్యమునకుఁ, జని యనశనదీక్ష నొంది సద్భావఖ్యా
తి నెఱయఁ బరమస్థానం,బున కగ్గోమాయు వరిగెఁ బురుషవరేణ్యా. 79
వ. ఈకథ పూర్వాపరవాక్యంబులయందలితాత్పర్యంబు నిరూపించి. 80

---

1 గనలు గదిరి. 2 ఇట్టియకృత్యంబులు. 3 జెనఁటి. 4 గ్రమ్మఁ బల్కులఁ దగం గడుఁబెద్దయు.

క. వావిరిమాటలఁ దేలక, భావంబునఁ గీడు మేలుఁ బరికించి యస
ద్భావుని సద్భావుని నవ, నీవర [1]యేర్పఱుప నెఱుఁగ నేరఁగ వలయున్. 81

భీష్ముఁడు ధర్మజునకు సహాయసంపన్నత్వం బావశ్యకం బగుట సెప్పుట.

వ. అనిన విని సంతోషించి కౌంతేయాగ్రజుం డేమిభంగివర్తనంబున భూపాలుం
డు సుఖస్థై యుండు ననుటయు నన్నరపతికిం గురుపితామహుం డిట్లనియె. 82

సీ. ఆలస్యమును నసహాయత్వమును నొప్ప వవి లేనిపతి సుఖస్థై చరించు
విను తొల్లియొకయుష్ట్ర మనితరసాధ్యతపంబు సేయఁగ మెచ్చి బ్రహ్మ వచ్చి
యర్థించినది యేమి యనిన నాలొట్టెనుఁ గొప్ప నా మెడ శతయోజనప్ర
మాణం బగుట కోర్కి వాణీశ నావుడు నట్లగుం గాకని యతఁడు సనియె

తే. నదియు వరగర్వమున సహాయంబు నొల్ల
[2]కలసభావంబుతో నుండి వలచి యొక్క
నాఁడు దనయుట్టు సాఁచి కాననములోన
దీసుకొని మేయఁగాఁ బెను వాన వచ్చె. 83

క. వచ్చినఁ దనమెడ సాఁగిన, యచ్చటిగుహలోన నుత్తమాంగం బిడి తా
నిచ్చమెయి నిదురవోవఁగ, విచ్చలవిడి నొక్కనక్క వెలఁదియుఁ దానున్. 84

వ. ఆగుహ సొచ్చెం జొచ్చి యాఁకటి పెల్లున నాలుం దానును నొక్కటనా లొట్టె
నుఁగుకుత్తుక కబళించి నెత్తురుం గండలు నొండొండ మ్రింగం దొడంగిన నది
మేలుకని మెడ [3]పొరల్చునంతకు నానక్కలు నరంబులు ద్రెవ్వంగఱచిన నెఱి
దప్పి యయ్యుష్ట్రంబు నిర్గతప్రాణం బయ్యె నట్టిచందంబు గాక నీ వనాలస్యుం
డవును సహాయసంపన్నుండవును నై నెగడు మనిన నజ్జగతీశుం డతనితో
శత్రుం డధికుం డైన నల్పబలుం డగు రాజే యోజ నాపద నిస్తరించు ననవుడు
నతండు సముద్రసరిత్సంవాదం బాకర్ణింపుము దాన నీయడిగినయర్థంబు దేట
పడియెడు నని పలికి యిట్లనియె. 85

సముద్రసరిత్సంవాదము.

తే. ఉదధి సుఖగోష్ఠి నున్నప్డు నదులతోడ, మీతటంబులతరువులు మీరు వొంగి
తెఱిమి పాఱినఁ గూలు వేతసము లేల, పెఱికిపోవవి మీకేమి ప్రియమొనర్చె.

వ. వాని నున్మూలింప మీకు శక్యంబు గామిం జేసియో వానికిం జేటు వాటిల్లదిది
యేమి యనవుడు గంగ యిట్లనియె. 87

క. బిగు వెడలక నిలిచి పడుఁగ, నగములు వేతసచయంబు నమ్రంబై పె
ల్లగుమావేగము గడపి యె,[4]సఁగుఁ బూర్వస్థితిన బ్రదుకు సమకూరంగన్.

వ. అనియె నా[5]ప్రబ్బలిచెట్లతెఱంగు కనికొని. 89

---

1 నీవేర్పరింప. 2 దలఁక...నుండు నొలసి...వంగికొని. 3 మరలె. 4 పగొనుఁ బురాస్థితిన.
5 పలివెచెట్ల; పలిదచెట్ల.

ఆ. అరినృపాలు పెంపు నాత్మీయశక్తియు, నెఱిఁగి మూర్ఖవృత్తి నెదురుపడక
యుచితవృత్తి నతని యుద్ధతి మేపడఁ, గడపి హీనబలుఁడు సెడక నిలుచు. 90

వ. అనిన విని యుధిష్ఠిరుండు సదగుపదంబులకుఁ గులవంతు లగుపరిజనులు దొరకొనకు
న్ననరనాథుం డేమి సేయంగలవాఁడని యడిగిన నప్పుడమితేనికి భీష్ముండిట్లనియె.

కుర్కురనీచత్వముం దెలుపునట్టియితిహాసము

సీ. విను మొక్కయితిహాస మనుపమంబగుతపంబునఁ బేర్చువాఁడొక్కముని పరేణ్యు
నాశ్రమంబునఁ దద్దయావిశేషంబున నఖిలజంతువులును నచట నచట
వసియించి సుఖముండువానిలో నొక్కకుక్కుర మెప్డు భక్తిమైఁ గొలిచి తిరుగు
నమ్ముని మెలఁగిన యచట నెల్లను దాను వర్తింప నొకదుష్ట వైర మెత్తి

తే. కఱప వచ్చిన నమ్మునికడకుఁ బాఱు, తెంచె నాకుక్క నాతఁడు దీప్తరూప
మైనదుష్టిగాఁ జేసిననదిగడంగి, కవియ భయమందిపాఱెమున్కవియుదుష్ట.

సీ. అట్లు బెబ్బులి వచ్చి యడరిన బెబ్బులిఁ గాఁ జేసి గెలిపించెఁ గరుణ మెఱయ
నొకమత్తకరిఁ జూచి యోటమై సోఁకిన నుద్ధతకరిఁ జేసి యొసఁగె జయము
సింహంబు దెస భీతిఁ జెంది పాఱ్తెంచిన ఘనసింహముఁగఁ జేసి గర్వ మిచ్చె
శరభంబుధాటికిఁ జకితమైన సుదగ్ర శరభంబుఁ జేసి యుత్సాహిఁ జేసె

తే. నిట్లు దివసక్రమంబున నెక్కుడైన,సత్త్వముఁగఁ జేయఁగాఁ గుక్క శరభభావ
మండితం బయి తిరుగుచు నుండి పూర్వ,వాసనానీచ మగుమనోవర్తనమున.

వ. ఇట్లని విచారించె. 94

చ. ననుఁ గని యొండుసత్త్వము మనంబున బెగ్గిలి పాఱునప్పు డీ
మ్మునివరుఁ డిట్లపోలెఁ గృప మొక్కల మై శరభంబు గాఁగఁ జే
యునొ తగ దాని నట్లయిన నుద్ధతి నాకుఁ జరింప లేదు గా
వున నితనిన్ వధింతు వెరవున్ బలమున్ సరి నుల్లసిల్లఁగన్. 95

తే. అనువిచారంబు దివ్యబోధాఢ్యుఁ డైన
యమ్మునీశ్వరుఁ డెఱిఁగి యీయధమజాతి
యున్నతస్థితి యొఱుఁగునే మున్నపోలెఁ
గుక్కయయి యుండుఁ గా కన్నఁ గుక్క యయ్యె. 96

వ. కావునం గులహీనులు మాననీయులు గా రట్లుం గాక విశేషం బాకర్ణింపుము.

చ. కుల మని పట్టి చిత్తమునఁ గూరినకీ డరయంగ లేక య
గ్గలపువిభూతి దుష్టునకుఁ గల్గఁగఁ జేయుట గర్జ మెట్లు భృ
త్యులమది యున్నరూ పరసి యుత్తమమధ్యమహీనరూపమా
త్రలకుఁ దగంగ నయ్యయిపదంబుల నిల్పుట నీతి భర్తకున్. 98

క. శౌర్యము సత్యంబును స,త్కార్యజ్ఞానమును భక్తి తాత్పర్యము గాం
భీర్యముఁ గలిగినఁ గుఱుకుల,వర్య కులంబేల సిరికి వాఁ డుత్తుఁ డగున్. 99

క. ఇది సిద్ధాంతం బన రా, దుదితయశా యెట్టు లైన నున్నతవంశో
విదితగుణుం డగుపురుషు, న్వెదకి నిలుపవలయు మాననీయపదమునన్. 100
వ. అది యె ట్లం టేని. 101
ఉ. ఒక్కటి యేను జెప్పెద మహోగ్రపుఁగేసరి కైనఁ దోడుగా
నుక్కును లావునుం గలుగు నుజ్జ్వలపత్త్రచయంబుఁ గొన్నఁ గా
కెక్కుడుకృత్యముల్ నడప నెట్లగు నిట్టివి చాలు నంచుఁ దాఁ
గుక్కలఁ గూర్చి చేయుఁ దనకుం దలఁపుల్ దలకూడ నేర్చునే. 102
చ. వలనుఁ గులంబు లేనిపరివారము గోటియు నేల నేర్చు న
గ్గలికయు [1]భక్తి పెంపు మదిఁ గల్గి సుహృజ్జనమిశ్రమాబలం
బిలువడి గల్గెనేని నిల యెల్లను నేలఁగఁజాలు [2]వేయురా
జ్ఞులు వినురాజు నేర్పరియు శూరుఁడుఁ గావలయుం జుమీ నృపా. 103
వ. అని చెప్పి వెండియు. 104
సీ. వినుము మయూరంబువిధమున బహువిచిత్రభంగులఁ బ్రజయంతరంగ మాత్మ
వశము సేయుచు మృదువాక్యముల్ పలుకుచు మంత్రంబు నెడఁ దనమాటపెడల
కునికి శరత్నమయోచితక్రియ చాడ్పు గాఁగ ధర్మంబు శిఖాప్రకార
మొంది తనర్చ సముల్లాసిపక్షమై యానంబు గైకొంచు నధికతరస
తే. మున్నతత్వంబు సంశ్రయయోగ్యమగుటఁ, గాంచుచునుదఱివచ్చినఁ గారుకాల
మేచు తెఱఁగున నేచుచు నీచకుటిల, గతులఁ దునుముచు నెగడుట పతికి నీతి.
క. కిరణములభంగిఁ జతురపుఁ, బరిజనముల నెందుఁ జొనిపి పరకృత్యంబుల్
నిరతంబును గనుఁగొనుచును, దరణికరణి వెలుఁగు టొప్పు ధరణీశునకున్. 106
తే. అలుక గూరిమి ఫలదంబు లగుచు నుండఁ
గృత్యములఁ దా నెఱుంగుచు నిత్యవిధుల
నాయములును వ్యయంబులు నరసి కోశ
సంపదలు గాంచి యునికి రాజున్యగుణము. 107
వ. అనిన విని యుధిష్ఠిరుండు రాజులకు దండంబు [3]సర్వసాధారణంబుతదీయస్వరూ
పంబు విన వలతుం జెప్పు మనిన నన్నరదేవునకు దేవవ్రతుం డి ట్లనియె. 108

భీష్ముఁడు ధర్మజునకు దండనీతిప్రభావం బెఱింగించుట.

సీ. అసితోత్పలచ్ఛాయమై దంష్ట్రికాచతుష్టయమును భుజచతుష్టయము జిహ్వా
కలు రెండుఁ బాదాష్టకంబును శంకుకర్ణములును బహునయనములుఁ గల్గి
యూర్ధ్వరోమంబులు నుగ్రాననాస్యంబుఁ గపిలజటాజాలకంబు నొప్పు
నసి గదా శక్తి శరాసన ముసల చక్ర ప్రాసశర తోమర త్రిశూల
తే. పరశుముఖసాధనంబులఁ బాపజనులఁ, దరతరంబ సంఛేదనతాడనాదు

1 నొప్పు భక్తి. 2 వేయిరాజులు; వేయు నాజులు. 3 సర్వసాధనంబు.

లైనవివిధప్రవృత్తుల నేర్పడచుచుసుజ,రించుదండంబుసుజనులు ప్రియమునొంద.

సీ. పటుఁ డసంగుఁడు ధర్మపాలుండు ధర్ముండు విజయుండు శాస్త్రంబు విశసనుండు
గ్రహ మక్షరుఁడు ప్రజాగరము దురాసదుఁ డసి సత్యగుండు నిత్యగుఁడు శాస్త్ర
ప్రాగ్వచసుండు శస్త్రంబు బ్రహ్మము తీక్ష్ణవర్ముండు మనువు శివంకరుండు
కరిపూరుసుతుఁడు శ్రీగర్భుండు వ్యవహారతంత్రంబు సంగుప్తమంత్ర మనఁగఁ
తే. బరఁగుపేళ్ల నొప్పు యధ్వరమయాత్ముఁ, డైనవిష్ణుఁడు దండ మై యావహిల్లు
శ్రీసరస్వతి యునునివి శిష్టదండ, నీతినామాంతరంబులు నృపవరేణ్య. 110

వ. ధర్మాధర్మంబులు సుఖదుఃఖంబులు నయానయంబులు నర్థానర్థంబులు బలాబలంబులుఁ బ్రమాదాప్రమాదంబులు మొదలైనసకలావస్థలును దండంబున సమ్యగసమ్యక్ప్రకారంబులం గలుగుం గావున సమ్యక్ప్రకారంబుచేత దండంబున రక్షింపం బడినప్రజ రాజు నభివృద్ధి నొందించు నట్లగుట దండంబు రాజునకుం బరాయణంబు. 111

క. సత్యప్రకారధర్మము, నిత్యానుష్ఠేయ మది సునీత మగుచు నా
దిత్యపతిఁ బ్రీతుఁ జేయఁగ, నత్యున్నతి నెసఁగు నాతఁ డన్నప్రదుఁ డై. 112

వ. దానం జేసి దండంబు ప్రసన్నంబై వెలుంగుఁ దదీయాభిధానంబు మఱియునుం గల దాకర్ణింపుము. 113

ఆ. పురుషుఁ డీశ్వరుండు భూతాత్మకుండు జీవుండు ప్రాణుఁ డక్షయుండు సత్త్వ
మనఁగ నేడు పేరు లష్టమంబు ప్రజాపతి యనఁ బరఁగు దండదేవు పేరు. 114

వసుహోముఁడు మాంధాతృనకుఁ జెప్పినదండోత్పత్తిప్రకారము.

వ. దండంబు సాక్షాద్దేవుం డట్లగుటఁ దెలిపెడునది యొక్కయితిహాసంబు గలదంగ దేశాధీశుండు వసుహోముండను రాజు హిమశైలంబునముంజపృష్ఠంబనం బ్రసిద్ధం బగుశృంగంబునకు దేవీసహితంబుగాఁ జని యందు వసియించి మునిగణపూజితం బగువృత్తంబున నుదాత్తుం డయి యుండ నమ్మహీపతికడకు మాంధాతృండు చనుదెంచి సవినయంబుగాఁ బ్రణమిల్లిన నబ్భూవల్లభునకు నతం డర్ఘ్యపాద్యాదు లగునుపచారంబు లాచరించి వచ్చినపని యేమి యని యడిగిన నప్పుడమిఱేఁడు సవిస్తరంబుగా దండప్రకారంబు వినుటకై నిన్నాశ్రయింపవచ్చితి ననవుడు నమ్మహాత్ముం డతని కిట్లనియె. 115

సీ. అజుఁ డధ్వరంబు సేయంగఁ దలంచి ఋత్విజు నాత్మసదృశుని వెదకి యెందుఁ
గానక తా నొక్కగర్భంబు ధరియించి పదియేండ్లకును దుమ్మి వెలువరించె
క్షుతసంభవతఁ జేసి క్షుతుఁ డను పేరటఁ బరఁగెడునాప్రజాపతియు ఋత్వి
జుండుగఁ గ్రతు వొనర్చుచునుండ నంతర్హితంబయ్యె దలచుచందమున నడచు
ఆ. నట్టిదగుట దండ మధిప కార్యాకార్య, తంత్రభేద మెడలె దానఁ జేసి
మహి గలంగెఁ గడునమర్యాద వర్తించెఁ, గమలజుండు విష్ణుకడకుఁ జనియె.

క. చని సంప్రార్థించి యతనిఁ, గొని రుద్రునిఁ గాంచి నీసఖుం డీతఁడు వ
చ్చినకార్యము గృపతోడను, విను మని దండంబుతెఱఁగు వినిపించెఁ దగన్.

వ. అట్లు లోకరక్షకుం డగుపుండరీకాక్షు దండఁగొని దండాభావంబున జగంబు గలంగు టెఱింగించిన నవ్విరించిపలుకులు మనస్కరించి మహాదేవుండు నిజప్రభావంబు దండంబుగాఁ గల్పించి దండనీతి శాస్త్రయుం డై పరఁగుచుండె.

సీ. వినుము ఋగ్వేదాదివేదముల్ నాలుగుఁ గల్పాదు లైనయంగంబు లాఱు
వెరసి విద్యలు పది వేఱుపురాణంబు లనియును నొకవిద్య యధిప ధర్మ
విదులు సెప్పెడుశాస్త్రవితతి యంతయు నొకవిద్య సన్న్యాయవిస్తరంబు
నొకటి మీమాంస దా నొక్కటి యిట్టులు వివరింపఁ బదునాల్గు విద్యలయ్యె

తే. వైద్యకోదండగాంధర్వవిద్య లర్థ, శాస్త్ర మగునీతివిద్య తత్సహితవృత్తి
వెలయఁగాఁ బదునెనిమిది విద్య లభవుఁ, డేర్పరించె జగత్త్రయహితముపొంట.

వ. ఇట్లు సమకట్టి దండంబును దండనీతిప్రపంచంబు లయినయవ్విద్యలను విష్ణువశగతంబులు సేసె నాసర్వేశ్వరుం డత్తమ్మిచూలికిఁ దమ్ము ఘటించి యీభంగిం బ్రజాపతి ప్రసవంబు గావించె దండనీతి సమగ్రయాపగ్గై చెల్లె నెల్లజగంబులుం బ్రియం బందె నరవిందభవుని యాగంబును సుప్రయోగంబై నడచె విష్ణుండు దండనీతిశాస్త్రంబు సకలంబు నాంగిరసున కిచ్చె నాంగిరసుం డింద్రమరీచులకు మరీచి భృగునకు భృగుం డనేకమునులకు నిచ్చె నీక్రమంబున నది జగంబులం బరఁగె దండంబుజాగరణంబున లోకంబు మర్యాదామహితంబై వర్తిల్లెఁ గపర్ది శంకరుండు రుద్రుండు భవుండు స్థాణుం డుమాపతి యనుపేళ్లం బరగునద్దండవుని నతులధర్మంబున నయించుభూపాలుం డైహికాముష్మికసిద్ధులం బొందు.

క. అని వసుహోముఁడు సెప్పిన, విని మాంధాత్రుఁడు దండవిభజ్ఞుం డై
యనఘ మహీపరిపాలన, మొనరించెను నీతి దండయుక్తి వెలయఁగన్. 121

క. ఈయాఖ్యానము విని భూ,నాయకుఁ డెవ్వం డిలాజనంబుల నతుల
న్యాయంబునఁ బాలించు జి,రాయుస్స్థిరపుణ్యభాగి యగు నతఁడు నృపా. 122

భీష్ముఁడు ధర్మరాజునకు ధర్మార్థకామంబుల తెఱం గెఱింగించుట.

వ. అనినవిని ధర్మనందనుండు ధర్మార్థకామంబులనడవడి యెట్లయిన మేలై చెల్లు నని యడిగిన భీష్ముం డిట్లనుఁ దొల్లి యాంగరిష్ఠుం డనునరవరుండు కామందకనాముం డైనమునిని ట్లని యడుగ నతం డతనికిఁ జెప్పినభంగిం జెప్పెద నాకర్ణింపుము.

చ. అనయముఁ జేయుకామమున నర్థము ధర్మముఁ గ్రాఁగుఁ గామతం
త్రనిరతుఁ డైనవాఁడు సుపథప్రతిపన్నుఁడు గాఁడు దుష్టదం
డన మొనరింపఁ డట్టిపతి డాయరు సాధులు నార్యులుఁ సుహృ
జ్జనులును దానఁ జేటు నగుఁ జావును బాటిలు నెల్లభంగులన్. 124

ఉ. కావున ధర్మసిద్ధికి ముఖం బగునర్థమునందు నిష్ఠమై

నేవిధి నైనధర్మరతి యెక్కుడుగా మఱిఁ జొన్పు టొప్పుఁ గా
మాపిలబుద్ధి గాక యుచితాగతసౌఖ్యము లాచరించుచున్
భూవిభుఁ డొప్పు భూమిసతిఁ బొంది రమింప మహోన్నతుం డగున్. 125

క. అన విని ధర్మతనూజుఁడు, జనమ్ము శీలమ్ము నధికసంస్తుత్యముగాఁ
గొనియాడెడు దత్స్వరూపం, బనఘా వివరింపవే దయారతి నాకున్. 126

వ. అనుటయు నాపగాతనయుండు విను మని యతని కి ట్లనియె 127

క. ము న్నింద్రప్రస్థంబున, నున్నతిమెయి ననుజతనుజయుక్తంబుగ నీ
వున్న తెఱఁగు సుయోధను, కన్నులు గమరింప నతఁడు గడు వగనొందెన్. 128

వ. భవదీయసభయొప్పునకును రాజసూయంబు చెల్లినయుల్లాసంబునకును నట్లసహ్య
పడి ధృతరాష్ట్రునితో భవద్గృహంబున నివ్వలుం బదివేవురు భూసురులు పసిండి
పళ్లెరంబులం బాయసాహారంబులు గొనుట మొదలు గాఁగఁ లక్ష్మివెం పుగ్గ
డించి తనపగఫుదోషం బలికిన నతం డతని కిట్లను మధురాన్నపానమణిభూషణ
వస్త్రవాహనాదులం జేసి యుజ్జ్వలంబై యున్నది గాక నీయైశ్వర్యం బసదే పాండ
వాగ్రజుం డెక్కుడు మెఱసి యునికిం గలఁడు వినుము చెప్పెద. 129

ఆ. శీలవంతు లైన సిరిఁ బొందుదురు ధర్మ,తనయునింటిసిరికి నెన యనంగ
నెక్కు డనఁగ లక్ష్మి యెసకం బెసఁగ నీవు, శీల మలవరింపు చిత్తమునను. 130

వ. మాంధాతృండును నాభాగుండును మొద లయినమేదినీపతులు శీలంబునం గాదె
యీలోకంబునం బెంపు వడసి రివ్విషయంబునకు నొక్కయితిహాసంబు గల
దాకర్ణింపుము. 131

క. దనుజవిభుఁడు ప్రహ్లాదుం, డనిమిషపతి రాజ్యలక్ష్మి యతులితశీలం
బునఁ గొని త్రైలోక్యంబును, దనకు వశగతంబు సేసె ధర్మం బలరన్. 132

క. దానికి రోసి బృహస్పతి,తో నమరేంద్రుండు మేలు దొరకొనువిధ మె
ట్లో నాపుడు భార్గవునిం, గానఁగఁ జను మతఁడు సెప్పఁ గరుణాన్వితుఁ డై.

క. అని గురుఁడు పంప నింద్రుఁడు, సని భార్గవుఁ గాంచి మేలు సమకూరు తెఱం
గనఘా యుపదేశింపవె, యనినం బ్రహ్లాదుఁ జెందు మతఁ డెఱిఁగించున్. 134

ఆ. అతని నాశ్రయించి యుర్వీశ విప్రుండై,కొనిన మేలువొందు దనియె భార్గ
వుండు వజ్రి బ్రాహ్మణుం డయి ప్రహ్లాదుఁ, జేరి శిష్యవిధులు సేయుచుండె. 135

వ. అంత నద్దానవేంద్రుండు ప్రసన్నుం డై భూసురాకృతి యయినసురపతితో సం
భాషించిన నతం డసురకుఁ త్రైలోక్యరాజ్యంబు సంప్రాప్తం బైనకారణం బేమి
యెఱింగింపవే యనుటయు 136

ఆ. దనుజనాథుఁ డిట్టులను రాజ ననుగర్వ,మున ధరామరులకు మనసు గందఁ
జేయ నెపుడు నే ననసూయుండ లమ్మహా,త్ములకు ధనము లిత్తు నెలమితోడ. 137

వ. వారలు మెచ్చునట్టిశీలంబునం బ్రవర్తిల్లు దానం జేసి మహోన్నతుండ నైతి.

క. అనవుడు నీశీలము నా, కనఘా దయ నొసఁగవే మహాత్ములఁ దగఁ జెం
దినవారు బ్రదుక వలదే, యని దీనత దోఁప ననిమిషాధిపుఁ డరిగెన్. 139

క. విని ప్రహ్లాదుఁడు గృప దన, మనమునఁ గదురంగ విప్రమాత్రుఁడు గాఁ డీ
తనిభంగిఁ జూడ నను వెఱపును బుట్టఁగ నిచ్చె శీలముం బెం పెసఁగన్. 140

తే. పడసి యింద్రుండు శీలసంపన్నుఁ డగుచుఁ
జనియెఁ దదనంతరంబ యద్దనుజవరుని
తనువునం దుండి తేజిష్ఠతనువిలాసుఁ
డైనపురుషుండు వెడలిన నతఁడు సూచి. 141

వ. నీ వెవ్వండ వన నప్పురుషుం డేను శీలంబ నీ విచ్చిన యవ్విప్రుపాల వసియింపం జనియెద నని చెప్పి పోయెం దదనంతరంబ క్రమంబునం దేజోమయరూపంబులు నిజదేహంబుననుండి నిర్గమింప నద్దానవేశ్వరుం డడుగుచు. 142

క. ఉత్తమధర్మము సత్యము, వృత్తంబు బలంబు నగుట వినఁబడె బడిఁ ద
చ్చిత్తము విషాద మంద మహోత్తరమూర్తి యొకవారిజానన వెడలెన్. 143

క. వెడలిన నీ వెవ్వత వని, యడిగిన నాతనికి నిట్టు లను దీనత న
ప్పడఁతి సిరి నేను బల మెక్కడకు నరుగు నందుఁ బోవఁ గడఁగి వెడలితిన్.

చ. అనిన భయంబు నొంది యతఁ డాసతితోఁ బరమేశ్వరీ మహా
వినయమతిన్ దనుం గొలిచె విప్రవరుం డతఁ డెవ్వఁ డన్న న
వ్వనిత సురాధినాథుఁడు భవద్ఘనరాజ్యవిభూతి యంతయుం
గొనుటకు నిన్నుఁ జెందె నిటు గొల్పడి తీవును నీదుశీలమున్. 145

వ. వినుము చెప్పెద శీలంబున ధర్మంబు వెలయు ధర్మంబున సత్యంబు దొరకొను సత్యంబున వృత్తంబు పొప్పడు వృత్తంబున బలంబు వాటిల్లు బలంబున నేను గలుగుదుం గావున సమస్తంబునకు మూలంబు శీలం బని చెప్పి సిరి పురందరు పాలికి ధర్మాదులతోడఁ గూడం జనియె ననుటయు దుర్యోధనుండు శీలం బెట్టి దనిన ధృతరాష్ట్రుం డతని కిట్లనియె. 146

క. ఒలసి మనోవాక్కాయంబుల ద్రోహభావ మఖిలభూతములయెడం
గలిమి విను శీల మది మే, లొలయించును దాన నుల్ల మూన్పుము పుత్రా.

క. పరహితము సిగ్గుపాటుం, బొరయక యుండంగ నెదిరి బోధించుటయున్
నరసముదయంబు పొగడెడు, చరితము శీలమున కంగసంపద వత్సా. 148

క. అనియె నని చెప్పి భీష్ముం, డను ధర్మజుతోడ నీకు నది నైజమ యే
నును బోధించితి శీలము, మనమ్మునం దిరము సేయు మనుజాధీశా. 149

వ. అనిన విని యజ్జనపతి భీష్మునితో నాశ యనునది యనంత యై యుండు నది నిరర్థకయైన నయ్యెడుదుఃఖం బధికం బది దుర్యోధనుం జేర్చి కలసియుండం జూచితి నమ్మహాత్ముండు దేటక మదీయాశఁ గుంఠితంబుఁ జేసి నన్ను దుర్బుద్ధిం

గావించె నది విషాదంబు సేయు నాశ నడంచుట యరిది గదే యనుటయు
నాశాదోషనిరాసకం బైనయొక్కయితిహాసంబు గలదు విను మని యక్కురు
సత్తముం డిట్లనియె. 150

భీష్ముఁడు ధర్మజునకు సుమిత్రుఁ డనురాజుచరిత్రంబు సెప్పుట.

సీ. హైహయుండు సుమిత్రుఁ డనురాజు వేఁటవోయినచోటఁ దనచేత నేటుపడిన
మృగ మమ్ముతోఁ బాఱఁదగిలె వెన్వెంటన యడియును నొకమరి యగ్గమయ్యు
నొకమరి దవ్వయ్యు నొకమరి దృష్టిక గోచరం బయ్యును ఖురపదంబు
లరసి పాఱిన నింతనంతఁ దోఁచియు నాశఁ బెనుచుచుఁ జని మహావనముసొచ్చె
ఆ. నప్పుభుండు డస్సి యచ్చట నొకముని, పల్లె కేఁగి మునులు ఫలజలములఁ
దృప్తుఁ జేయ డప్పి దేఱి యున్నెడ ఋష, భముఖ్యుఁ డైనతపసి యతనితోడ.
క. వనమున నెక్కటి నీ వే, ల నిక్కై చనుదెంచి తేల పరమవిషాదం
బునఁ బొందె దనిన నాతం, డను నొకమృగ మమ్ముతోడ నరుగఁగ వెనుకన్.
క. ఆసాసల వచ్చితి నను, గాసిం బెట్టి యది యడవిఁ గలసెను మృగయా
వ్యాసక్తుఁడు పగచుం దన, యేసినమృగ మనఘ తప్ప యేఁగుటకుఁ గడున్.
వ. ఆశ యింత[1]దుర్నివార యగునే యనిన నమ్మునిపతి యమ్మనుజపతి కిట్లనియె.
క. విను తీర్థయాత్ర సని యే, నుత్తమం బైనబదరికాశ్రమమున నొ
క్కనిఁ గాంచితిఁ గృశగాత్రునిఁ, దనుఁ డను పేరింటివానిఁ దాపసవర్యున్. 155
క. కని భక్తిం బ్రణమిల్లుడు, ముని యాతిథ్యం బొనర్ప మోదంబున నా
తనిపాల ధర్మఫలితులు, విను చుండఁగ నొక్కధరణివిభుఁ డేతెంచెన్. 156
వ. విషాదవిషణ్ణుం డగుచు [2]సపరివారంబును సవారంబునుగాఁ జనుదెంచి యజ్జన
పతి మునిపతిం గాంచిన నతం డతిథిపూజాసత్కారంబులు సేసి యాగమన
కారణం బడిగిన నన్నరనాథుండు. 157
చ. తనయుఁ డొకండు వాఁడు గుణధాముఁడు క్రీడనవాంఛ సాంద్రకా
ననమున కేఁగి కానుపడినం దడవం జనుదెంచి యెందుఁ గా
నన మదియాశ ద్రిప్పికొనినన్ వెగ డందుచు వచ్చినాఁడ న
న్న నతఁడు వల్కకుండె వదనం బొకయించుక వాంచి చింతతోన్. 158
క. చింతించునతనితో భూ, కాంతుం డిట్లనియె మఱియు గాఢతరాశా
క్రాంతత దుర్లభఫల యగు, టింత యసహ్య మగునయ్య యెడఁద మునీంద్రా.
వ. అనుటయు నత్తాపసోత్తముం డమ్మహీపతియాననం బాలోకించి. 160
క. ఏనరుఁడు మానసము ధృతి, నూన నుచితవృత్తి నుండు నుదిలగొనక యెం
దైనను నెయ్యదియేనియు, వానికి దుర్లభము లేదు వసుధాధీశా 161
క. అర్థాదు లగుఫలంబులు, ప్రార్థించినచోట సిగ్గు వఱుపక తగ న

---

1 దుర్నివారం బగునే. 2 సపరివారంబుగాఁ జనుదెంచి.

యర్థి సులభార్థుఁ జేయుకృ,తార్థుఁడు దుర్లభుఁడు దలఁప నఖిలజగములన్.
వ. అని పలికి పూర్వాచారస్మారకత్వంబున నిట్లనియె. 163
క. వినుము గుణవంతుఁ డొకరుఁడు, ధనవంతుం డైనయొక్కధరణీనాథుం
దనకూఁడుసీఁకై కాం,చన మడిగి తదీయబాలిశత్వము పేర్మిన్. 164
క. విహతాశుం డై లజ్జా, మహితం బగునాశ దొఱఁగుమదితో సకల
స్పృహయును నెవ్వనియందును, వహింపనని యతులమైనవ్రతముం బూనెన్.
వ. అని చెప్పి యప్పార్థివుం దొల్లి తాను ధన మర్థించి యఫలితప్రయత్నుం డై
తత్కాలజనితవైరాగ్యంబునం దపస్వి యగుట దేటపఱిచి వెండియు. 166
చ. ఒడఁబడి యీనివానియెడ నుల్లమునందుఁ గృతఘ్నుతం గలం
జెడు గగుదుర్వినీతునెడఁ జిత్తము కోర్కికిఁ బట్టు సేసి లే
నడి యగునీచకాంతయెడ వాంక యాసలు సాఁగు నిట్లు పె
క్కడలను బాయునాసగమి యొల్లఁ దొఱంగుము సౌఖ్యమొందెడున్. 167
వ అని యాసపజ్జం బోవమి సుఖకరం బగుటం దెలిపి యవ్వీరద్యుమ్నునకుం గరు
ణించి యతనికొడుకు భూరిద్యుమ్నుం దనతపోమహిమ నాకర్షించి విడుకొలిపె
నని చెప్పి ఋషభుండు సుపుత్రునిచిత్తంబు మృగయాశాయత్తంబు గాకుండు
నట్లుగా బోధించెఁ బాండవాగ్రజా నీవును నివ్వాక్యంబు లాదరించి సుస్థి
రుండవై నిరాశత్వంబున సంతాపంబు దక్కి సుఖివి గమ్మని పలికిన భీష్మునితో
నబ్భూపతి భవదీయవచనామృతాస్వాదనంబున మనంబు దృప్తి సన దింకను
ధర్మప్రకారంబులు వివరింపు మనిన నతం డతని కిట్లనియె. 168
క. తనభూమిఁ బరులభూమిని, ధనము లుపార్జింప వలయు ధరణీశునకున్
ధనములు మూలము రాజ్యం,బునకును మూల మగుధర్మమునకు నరేంద్రా.
క. అది బెట్టిదంపువెరవున, మృదుభూతోపాయమునను మెయికొనద ప్రజం
బొదువ వలయు నాజ్ఞాసం,పద [1]గలసాకితముతోడఁ బలి యవహితుఁ డై. 170
క. విను బండారము పెరుఁగని, జనపతికి బలంబు మిత్రసంపదయును గ
ల్గునె బలమిత్రవిహీనున, కొనయునె రాజ్యంబు విభవ మున్నత మగునే. 171
ఉ. కావున నర్థసంపదలు గల్మియ యింతకు మూల మైనను
ర్వీవరుఁ డాత్మశక్తికతిరిక్తము లైనసముద్యమంబులం
దా వలియం దలంచి సముదగ్రతఁ గైకొను టొప్ప దవ్విధం
బావిభుతొంటికల్మికిని హాని యొనర్చు హరించుఁ బ్రాణముల్. 172
క/ తనకొలఁది నుపాయంబులు, వొనరిచి ధనవంతుఁ డగుట భూపగుణము ని
ర్ధనుని నిజప్రజయును గై,కొనదు విరోధులును సరకు గొనరు కుమారా. 173
క. తెరువాటున ముచ్చిమి ను,ద్ధురు లగుక్రూరులకు మూఁక దోరం బగున

1 గలస్వాగతముతోడఁ.

వ్వైరవరివొరల బలంబుగ, ధరణీశుఁడు గూర్చుకొనుట దైన్యము దెచ్చున్.
క. అన్యాయంబునఁ బొదలిన, సైన్యముచే సమరజయము సమకూర దనూ
నన్యాయపరులు గాంతురు, మాన్యత్వము దస్యులైన మనుజాధీశా. 175
వ. ఇట్లగుటకు నుదాహరణం బగు నొక్క యితిహాసంబు గల దాకర్ణింపుము. 176

భీష్ముఁడు ధర్మజునకుఁ గాయవ్యోపాఖ్యానము సెప్పుట.

సీ. అవనీశ పారియాత్రాచలంబున నుండు నొకబోయ ధర్మసంయుక్తబుద్ధి
వింట నేర్పరి మృగపతతిప్రకారజ్ఞుఁ డారణ్యదేశసంచారశాలి
తల్లికిఁ దండ్రికిఁ దద్దయు భక్తుఁడై ఫలమూలమధుమాంసములును మేలి
కూడుకూరలు [1]దొరకొల్పి వారికిఁ దృప్తియాపాదించుచు శయనాసనాదు
తే. లగుపదార్థముల్ హృద్యంబులుగ నొనర్చు
వలయునాహారములు మునివరుల కిచ్చుఁ
బగఱఁ దోఁచినఁ బరిమార్చు ఖండనమున
నొకఁడ వేవురనైన మహోగ్రగతుల. 177
క. కాపవ్యం డను పేరను, దీపించినయతనిభూరితేజము గని సం
తాపరుఁడు వలయు మన కని, యాపొలమునఁ గల్గుదస్యులందఱుఁ దమలోన్.
ఆ. అతనిఁ దమకు నెల్ల నాధిపత్యము సేయు, వానిఁగా వరించువారు గాఁగ
నిశ్చయించి కూడి నెమ్మిమైఁ జనుదెంచి, కాంచి యిట్టు లనిరి గౌరవమున. 179
క. బలవిక్రమసంపన్నుఁడ, వలఘుచరిత్రుఁడవు మమ్ము నందఱుఁ బ్రభువై
తలకొని రక్షింపుము నీ, వలచినపని గొనుము పుత్రవర్గముఁ బోలెన్. 180
వ. అనిన విని యతండు వారల కిట్లనియె. 181
సీ. శిశుజనమునిజనస్త్రీజనంబులఁ జంపఁ గా దెట్టివాఁడైనఁ గడఁగి మీఁదఁ
గవియక పోడుచుట కల్మషం బంగనఁ జెఱపట్టఁ దగదు విశేష మొకఁడు
వినుఁ [2]డెల్లసత్త్వంబులను వెంటఁ జంపుట పాపంబు గోవుల బ్రాహ్మణులను
సంకటపెట్టంగఁ జనదు తదీయహితము గోరి పూని యుద్ధంబు సేఁత
తే. యధికపుణ్యంబు సత్క్రియావిఘాత
మాచరించుట గడుదోష మవనిప్రజకు
బాధ గావించి కుడిచి శనంబు దొలుచు
ప్రవృగతి నది వాలియంగఁ బోలియు నతఁడు. 182
వ. అని చెప్పి మీరు లీధర్మాధర్మంబు లెఱింగి నాపంచిన తెఱంగున బ్రదికెద రేని
మీకు ముఖ్యుండ నయి సఖ్యంబు సౌఖ్యంబుఁ బెనుప మీ యోగక్షేమంబు
లరసెద ననియె దానికి వార లందఱుఁ బ్రీతిం బొంది యాతని [3]వశంబున వర్తిం
చి వర్థిల్లి రిట్లు కాపవ్యుండు సాధులకుహితంబగునట్లుగా దస్యులం బాపంబులకుం

1 నమకొల్పి. 2 డెట్టిసత్వజాతిని వెంటఁ, 3 వచనంబున.

బాపి తానును వారును నిహపరసిద్ధులం బ్రశస్తి వహించె. 183

క. కాపవాక్యప్రాఖ్యానము, పాపహరము దీని శ్రవణపఠనము లటవీ
వ్యాపారక్షేమంకర, రూపము లగు దస్యుమృగవిరోధము లడఁచున్. 184

భీష్ముఁడు ధర్మరాజునకు దీర్ఘదర్శి మొదలగు మత్స్యముల తెఱంగెఱింగించుట.

వ. అని చెప్పి భీష్ముండు వెండియు నిట్లను దీర్ఘదర్శియుఁ బ్రాప్తకాలజ్ఞుండును దీర్ఘసూత్రుండును నను మత్స్యంబులు మూఁడు జలచరబహుళం బగునొక్కయేటి మడువునఁ దమలోనం బొందుగలిగి యుండునవి వేసవి వచ్చిన దీర్ఘదర్శి దక్కటి రెంటినిం గూడం బిలిచి. 185

క. మడు వింకఁగఁ బాతెడు నీ, రెడ తెవ్వన నొండునీటి కేఁగఁగ రం డె
ప్పుడు నింకనినీళ్లు గల, మడువునకుం బోవ వలదె మన కిట్టియెడన్. 186

తే. అనినఁ బ్రాప్తకాలజ్ఞుఁ డిట్లనియె నేది, ప్రాప్తమయ్యెన కార్యంబుభంగి నెఱిఁగి
యప్పటికిఁ దగునట్లు సేయంగవలయు, మానితోపాయవృత్తి నేమఱుట లేక.

వ. అనిన నయ్యిరువురుదెఱంగులుపలుకులు విని దీర్ఘసూత్రుం డిట్లనియె. 188

క. జడనిధిచందంబున నిమ్మడు వొప్పఁగ నిప్పు డేమి [1]మాఁడెన యిమ్మై
నడిచిపడ రిత్తనెవ్వగ, లుడుగుఁడు మఱి చూచికొంద మొయ్యన తఱితోన్.

క. అనుటయు నిది కర్జము గా, దని పల్కుచు దీర్ఘదర్శి యంబుప్రీతో
జనితాభయ మగుపథమునఁ, జని చొచ్చెం బెద్దమడువు సమ్మదశీలన్. 190

వ. తక్కిన రెండును నంద నిలిచె నిట్లు నిలిచిన యమ్మత్స్యద్వయంబునకు భయంబు జనియింపం గతిపయదివసంబులకు. 191

క. పాతెడునీ రెడతెవ్వఁగ, దాఱ బెడిద మైనయొండ దనుకఁగ నిప్పం
బాతె మడు వంత వేసుక, కాఱులు జాలరులు వచ్చి క్రందుకొనంగన్. 192

క. వెరపున నూఁతల నెత్తెలఁ, గరముల మత్స్యములఁ బట్టి కడుసంతసముం
బొరయుచుఁ ద్రాళ్లం గ్రువ్వఁగ, గర మూహించి మఱిఁ బ్రాప్త[2]కాలజ్ఞుండున్.

క. ఇం దొకత్రాడు గఱచి యే, నొందం గాఁ గ్రుచ్చినట్ల యుండెద వీ రి
క్రందుకొనుట మానంగ న,మందత నది యొడల విడిచి మడువు దఱిసెదన్.

క. అనియొకగుదిమీలనడుమ, నెనయంగాఁ దూఱి కఱచి యిరుదోడలఁ ద్రా
డొనరంగఁ బట్టుకొని క్రుచ్చినచందము దోఁప మూర్ఛఁ జెందినభంగిన్. 195

వ. ఉన్నంత వేఁట దీఱె నగ్గుదిగలయతండు. 196

క. తెలినీట రొంపి వోవం, [3]దోలుచు నెడం ద్రాడు విడిచి దురితంబునకుం
దొలఁగి పారదప్పి యం దొక, జలచర మున్నయెడ కేఁగె సంభ్రాంతగతిన్.

క. ముట్టఁబడి దీర్ఘసూత్రుం, డిట్ట ట్టరుగఁగ నుపాయ మేది యొకనిచేఁ

---

1 మాఁడినని మ్మై, నడిచిపడిరొదరు నెవ్వగ; మాఁరెను నిమ్మై, నడిచిపడ రిత్తనెవ్వఁగ. 2 కాలజ్ఞుఁ డనున్. 3 దొలఁచునెడం.

బట్టువడేఁ దనపుడెందము, పట్టు [1]వదలి చకితవికలభావేంద్రియుఁ డై. 198
క. విను దొడవ్వలఁ గార్యము, గనికొని పలయుపని మున్న కావింపఁగ నే
రనిజడుఁడు దీర్ఘసూత్రుం, డనునమ్మత్స్యంబుభంగి నాపద నొందున్. 199
తే. అప్పటికిఁ దోఁచినట్టులు దప్పకుండ, ననువుతో ధృతి గల్గి కార్యంబు నడపు
నతఁడు ప్రాప్తకాలజ్ఞాఖ్యు నట్లపోలెఁ, బరగుసంశయ మయ్యెడు బ్రదుకుఁగాంచు
క. ధృతిఁ గలత ననాగతము లగు, కార్యము లూహించి ని తగం జేయునయా
చార్యుఁడు సౌఖ్యముఁ బొరయును, నార్యస్థితి దీర్ఘదర్శి యనుమీనుక్రియన్.

పలితరోమశు లనుమూషికమార్జాలంబుల సంవాదప్రకారము.

వ. అనిన విని ధర్మనందనుండు పెక్కండ్రు పగఱు సగ్గమై హీనబలుం డైన నర
పతి యొప్పుగుసున నాపద నిస్తరించువాఁ డని యడిగిన నప్పుడమితేనితో
భీష్ముండు మార్జాలమూషికసంవాదం బనునితిహాసంబు గలదది నీదగు ప్రశ్నం
బునకు సదుత్తరం బగు వినుమని యి ట్లనియె. 202
సీ. అడవిలో నొకమఱ్ఱియలుగున లాఁగలఁ బలితుండు నా నొక్కయెలుక యుండు
నమ్మహీజముమీఁద ననిశంబు రోమశుం డనుపిల్లి వసియించు నాసమీప
మున సంజకడ నిత్యమును మృగంబుల కుఱు లొడ్డి వేకువ వచ్చి యొక్కమాఱుఁ
డగపడ్డవానిఁ గొంచు నరుగు నొకప్పు డాహారంబునకుఁ బిల్లి యచటఁ దిరుగఁ
తే. బోయి యురిఁ బడి యుండంగఁ జూచి చూచి
భయము దక్కి యచ్చోటన పలితుఁ డెరకుఁ
ద్రవ్వుచుఁ జంద్రకుం డను గూబపులుఁగు
[2]హారికుఁ డను ముంగియు నింత నంతఁ దోఁచె. 203
వ. ఎలుకకై వచ్చి యిట్లు దోఁచిన నయ్యెలుక యారెంటిబారికిం దప్పి పోవరామి
దలంచి బెగ్గలించియు ధైర్యంబుకలిమిం గార్యం బూహించి యప్పిల్లిం
గొండొక చేరం జనుచు దానితో ని ట్లనియె. 204
క. ఉరిద్రెవ్వఁ గొఱికి యిప్పుడ, పెర వారఁగ నీకు నేను విడుగడ సేయం
దొరకొనుట నీదుభాగ్యం, బరిత్వము దొఱంగి మైత్రి యలవఱుపు మదిన్.
క. ముంగికి గూబకు నగపడి, యంగంబులు వడఁకుచున్నయవి నా కిమ్మై
సంగతి గలిగిన నీయుత్సంగంబుననుండి భయము దక్కుదు నేనున్. 206
చ. అనవుడుఁ బిల్లి యిట్టు లను నార్తశరణ్యుఁడ నయ్యె నిట్టినీ
కనఘ హితంబు సేయ వల దయ్యె జగత్పతి సాక్షి గాఁగ ని
ప్పని దగఁ బూనితిన్ వెఱపుఁ బాచి ననుం గదియంగ వచ్చు వ
చ్చిన నకులంబు గూబయును జేరఁగ నేరవు నాకు నోడుటన్. 207
ఆ. అనిన నట్ల యగుట నాత్మ నెఱింగియు, కాదె సంధి యైన నాదు బ్రదుకు

1 గదల జనితవికల. 2 హారితుఁ డనియెడు ముంగియుఁ నంత.

నీదువిడుగరయును నిజమగు టూహించి, నిన్నుఁ జెందె బుద్ధినిశ్చయంబు 208

క. అని పలికి పిల్లి పొదిగిట, ననయము నిశ్శంకవృత్తి నయ్యెలుక వసిం
చినఁ జూచి యయ్యులూకం,బును నకులము నచటు వాసిపోయె నిజేచ్ఛన్.

క. నకులము నులూకమును బో,కకు సంతస మంది యుండి గ్రక్కున నమ్మూ
షిక మయ్యురిచేరులు గొఱు,కక యలసత నల్ల నల్లఁ గఱచుచు నుండెన్

వ. అమ్మెయిఁ బలితుం గొనకొని యయ్యురిం గొఱుకకుండుట యెఱింగి రోమ
శుం డి ట్లనియె. 211

క. తగునే యిట్లు కృతార్థుఁడ, వగునీ వరి గొఱుక కిట్టు లాలస్యము సేఁ
త గటా కృతఘ్నుతకు నెల, వగు టొప్పునె కొఱుకు కడఁక నద్రోహుఁడ వై.

చ. అనుటయు నెల్క యిట్టు లను నాశ్రితపోషణశీలు నిన్నుఁ గీ
డునఁ [1]బొరయింతునే యిది కడుం జెపెంగుందన మేను భీతి నూ
నినమదితోడ నమ్మమిన నెట్టన యియ్యురిఁ ద్రెంప [2]నయ్యెదన్
మనమున నెగ్గుగాఁ గొనకు మాలనిఁ గాంచినయప్డ త్రెంచెదన్. 213

క. ఉరిఁ బాసి యేమి దలఁతో, యరిత్వమున వినుము ప్రబలుఁ డైనయతనితో
పెరవున సంధి యొనర్చియుఁ, గరంబు నమ్మమియ నీతిగాఁ గొంద్రు బుధుల్.

ఉ. మాలనిరాక చూచి భయమర్దిత మైనమనంబుతోడ న
క్కాలమునందు నీకుఁ జనఁగా వలయుఁ జెప్ప వెస మ్రానిపైకి నా
యాలయముం జొరన్ సమయ మప్పుడ నాకును గాన యుత్తటి
న్నే లొనరింతు నమ్ము మిది నిక్కము గజ్జము నీ పెఱుంగవే. 215

క. అనవుడు న ట్లుల తలఁప, వినుము భవత్ప్రాణరక్ష వెసఁ జేసితి నే
ననఘా నీవును నమ్మెయి, నను నాపదఁ బాయ వలదె నమ్మి నయమునన్. 216

ఆ. అనినఁ బిల్లి కిట్టులను నెల్క పేరిర, వడకు ముచితకాలభావ్య మైన
యత్నవిధిగదా సమగ్రఫలత్వంబు, నొందు నొందు దలఁచి చూచుకొనుము. 217

వ. అని యి ట్లుప్పలితుండును రోమశుండును నొండొరులతో మాటలాడుచుండ
వేకువ యయ్యె నట్టియెడ 218

క. తనతోఁ గొందఱు కుక్కలఁ, గొని యే తేరంగఁ గేలఁ గ్రూరకృపాణం
బును భీకరభంగి గ వెసఁ, జనుదెంచెన్ మాలఁ డధికసంరంభమునన్. 219

ఆ. పరిఘనాముఁ డైన పాపాత్ముఁ గని భయ, మడరఁ బిల్లి యిట్టు లనియె నింక
నేమి సేయువాఁడ నిదె వచ్చె జముదూత, పోలె సత్వరముగ మాలవాఁడు.

క. అనిన విని యోడ కోడకు, మనుచుం దెగఁ గొఱికె వేగ మయ్యురిఁ బలితుం
డనయముఁ జకితాత్ముం డై, చనియెన్ రోమశుఁడు నవనిజముపైకి వెసన్. 221

చ. ఎలుకయు [3]బొక్కలోపలికి నేఁగి ముదంబునఁ బొంచిచూడ సం

---

1 బొరయంగ నిత్తునె కడుం. 2 నియ్యెదన్. 3 బ్రొక్క.

కులముగ నేఁగుదెంచి పరిఘుం డురి నుగ్గగు టెల్లఁ జూచి ని
ష్ఫలతకుఁ జిత్త మెంతయు విషాదము నొందఁగఁ బోయెఁ బిల్లి య
య్యెలుకకు ని ట్లనుం జెవికి నింపగురీతి నుదాత్తభంగిగన్. 222

ఆ. మేలు సేసి తగినమిత్త్రునిఁ బడసి త, త్సుచరితముల వచ్చు సుఖము లనుభ
వింపఁ జూచు టుడిగి పేర్పడి యుండుట, యరయ నీతివిదుల తెరువుగాదు.

చ. అనఘ భయంబు నొందు టిది యాఁదయ [1]బేలతనంబు నెమ్మిమై
మును నను నమ్మి చెంది భయమోక్షణముం గని నాకుఁ జాల మే
లొనరఁగఁ జేసి తీవు దుది నుల్లమునం దగ విశ్వసింప కి
ట్లునికి సుఖంబె నాదుసిరి [2]కుత్తుఁడ వయ్యెదు రమ్ము ప్రీతితోన్. 224

క. బలవంతు లైనపుట్టం,బులు నేనును నీకు మేలు వొనరింపఁగ ని
మ్ముల మసుట యెప్పుదే నను,గలసి మెలఁగు విడువు శంకఁ గనుమభిమతముల్.

వ. అనిన విని యప్పలితుండు రోమశునితో నీపలుకు లుచితంబులు నామాటలు
వినుమని యి ట్లనియె. 226

చ. అసులను మిత్త్రులం దెలియ నారయు టెంతయు సూక్ష్మకృత్య మ
ప్పొప నతిదుర్లభం బరులు వీరన నుండియు మిత్త్రభావముం
బొరయుటయుం సుహృజ్జనులపోలికి గల్గియు శత్త్రుతాగుణ
స్ఫురణ మొకప్డు సూపుటయుఁ జూతుము గాదె ధరిత్త్రి నెల్లెడన్. 227

వ. కావున నిన్నుఁ బెద్దగదియుట గర్జంబు గాదు నీవును మద్వశగతిం బొందుటఁ
జూచితేనియు నేమఱం జన దెట్లంటేని. 228

క. బలవత్త్రిపులు ప్రయోజన,ములకై లోఁబడుట గల్గుఁ బొలముల నేనుం
గులు నీమంబులఁ బజ్జఁ ద,గిలి నెట్టన పట్టువడిన క్రియఁ జతురమతీ. 229

చ. అరియెడ మిత్త్రభావ మొకయప్పుడు కార్యముపొంటెఁ గల్గిన
న్వైరపునఁ బాముఁ బట్టునెడ నిక్కము నమ్మక దానివాలికిం
గవము దొలంగఁ జేయునరుకర్జము వట్టి చరించు టొప్పదే
పొందుగున నుండి నీకు హితముం దగఁ జేసెద నెప్డు పంచినన్. 230

మ. విను నీ కామిష మేను నీయెడఁ గడుఁ విశ్వాసముం బూని చే
రిన నీచిత్త మొకప్డు దుర్గతవికారీభూత మై దుర్వినో
దనహింసా[3]రుచి నొందు నీసుతసుహృద్బంధుప్రజం బేని ముఁ
ననుఁ గన్నఁ సహింపు దాత్మఁ గరుణ న్మన్నింపు మి ట్లుండెదన్. 231

వ. అని యంత నిలువక. 232

క. [4]బలుపుటురిఁ జిక్కి పేరాఁ,కలితో రే యెల్ల నున్నకతమున నీకుం
జలిదీ వలసి పిలిచెద విటు, వలయునె నీపల్కు నమ్మి వత్తునె చేరన్. 2.3

---

1 బేలుఁదనంబు. 2 కుత్తుఁడ. 3 రతి. 4 బలితపుటురిఁ బడి పేరాఁ.

ఆ. అనుడు నిట్లు దలఁప నగునె మత్ప్రాణర,క్షకుఁడ వైననిన్ను శత్రుఁ గాఁగ
దలఁతునే కృతజ్ఞతయుఁ బౌరుషంబును, గలుగ నేను వెఱవ వలవ దనఘ
వ. అనిన రోమశునకుఁ బలితుం డి ట్లనియె. 235
క. నీవలన నేను బ్రదికితి, నీవును నాకతన మూలనికి నగపడ వై
తీవిధమునఁ గల్గుసుహృ,ద్భావము చాలు నినుఁ జేరఁ దగ దిటమీఁదన్. 236
వ. ఇవ్విధంబునకు శుక్రు వాక్యంబులుం గల వాకర్ణింపుము. 237
క. బలవంతుఁ డైనశత్రుని, వలనఁ బ్రయోజనము గలిగి వలను కలిమిఁ దాఁ
గలసియు నది గడచనఁగాఁ, దొలఁగ వలయు నమ్మనేనిఁ దుదిఁ గీ డొలయున్.
ఆ. నమ్మఁ దగనివారి నమ్మకయున్నది, తగినవారి నైనఁ దద్ద నమ్మి
యుండఁ దగదు తన్ను నొరులు నమ్మెడునట్లు, యుండి యొరుల నమ్మకునికి నీతి.
వ. ఇట్టిద బ్రదుకుఁదెరు వగుటం జేసి 240
క. నినుబోంట్లను నమ్మక యే,నును బ్రతికెద ననఘ నీవునుం గని చండా
లునియట్టివారిమాయలు, నినుఁ బొందక యుండ బ్రదుకు నెఱిఁ బొమ్మింకన్.
క. అనిన విని సిగ్గుపడి తన, చనుచోటికిఁ జనియెఁ బిల్లి సమ్మతిఁ బలితుం
డును వేఱొకతగులాఁగకుఁ, జని సముచితవర్తనమున సౌఖ్యముఁ బొందెన్.
క. బలుపగఱపలనియాపద, దలఁగుటకును రిపునిహీనతరు [1]నైనఁ దనుం
గలపికొని బ్రదుకుటకు ని,య్యెలుకయుఁ బిల్లియును వెరవు లెఱిఁగించెదగన్.
వ. అనిన విని కౌంతేయాగ్రజుండు శాంతనవునితో నెవ్వరియెడ విశ్వసింప కున్నం
జిత్తంబునకు విశ్రామంబుగల్గదు విశ్వసించిన దురితంబులు దొడరునట్లగుటం జేసి
విశ్వసించుటయు విశ్వసింపక యుండుటయు నను రెంటిలోననుం బరమకర్తవ్యం
బెయ్యదియో నిశ్చయింప నేర ననుటయు నమ్మహీపతి కమ్మహాత్ముం డి ట్లనియె
నీయర్థంబు దేటపఱుచునట్టియితిహాసంబు సెప్పెద నాకర్ణింపుము. 244

బ్రహ్మదత్తునితోఁ బూజని యనుశకుని కైనసంవాదప్రకారము.

సీ. బ్రహ్మదత్తుం డనఁ బరఁగిననరపతి నగరఁ బూజని యనునామ మొప్పఁ
జతురభాషిణి యొక్క [2]శారిక వర్తించు నది పిల్లఁ బెట్టి యింపారుపండ్లు
దెచ్చి యర్మిలి దాని కిచ్చుచో మే లేఱి యధిపుపుత్త్రున కిచ్చు నందుఁ గొన్ని
వాఁడును మచ్చిక వచ్చి యప్పిల్లతోఁ జర్లాట మాడుచు సంచరించు
ఆ. నొక్కనాఁడు దాదియొద్ద లేకుండ న,ద్దారకుండు పిల్లతల [3]నొగిల్చి
చంపె దానితల్లి సనుదెంచి కని మది, నిట్టు లనియె శోక మెసక మెసఁగ. 245
తే. అకట కూడి మెలంగి యేమొకటియైన, నర్థి నిదియును దానును ననుభవించుఁ
బట్టి యాడుచు నుండు నిప్పాపజాతి, పడుచు సంపునె యిటు దీనిమిడుకమిడుక.

1 నెనయఁ. 2 శకుని వర్తిలుచుండు. 3 నగల్చి.

ఆ. రాచకొడుకు గాఁడె రాచవారికి నేటి
పరిచయంబు వేగ కరుణ విడుచు
హితవు మఱచు రాజు లెందు నమ్మికకుఁ బా
త్రములె సమదమతులు క్రౌర్యరతులు. 247

వ. అని నిందించి. 248

క. ఊపగ దీర్చెద నంచుం, గోపంబున రాజుకొడుకు గ్రుడ్డులు రెండుం
బోఁపొడు నట్లుగ గోళ్లఁ, వే పెఱికి రయమున. గగనవీథికి నెగసెన్. 249

వ. ఎగసి యచ్చోట నిలిచి బ్రహ్మదత్తుండు విన ని ట్లనియె. 250

క. చేసె నఘము దత్ఫలముం, జేసేతం గుడిచెఁ గాని శిశువునెడఁ నా
చేసిన క్రౌర్యము లే దేఁ, జేసితి మాఱొండు గీడు సెందదు నన్నున్. 251

చ. అనవుడు బ్రహ్మదత్తుఁ డది యట్టిద నీదెసఁ గీడు లేదు నీ
చనుటకు నామనం బతివిషాదము బొందెడుఁ దొంటియట్ల [1]నె
మ్మిన నిలు మన్నఁ బూజని శమించునె యొండొరుచేతఁ బడ్డయీ
పెనుఁబగ నొంచి మాటపస చెల్పడి క్రమ్మఱఁ జేరు టొప్పునే. 252

వ. అనిన విని యతండు 253

క. చేసినదానికి మాఱుగఁ, జేసినఁ బగ యంతతోడఁ జెడుఁ గాక గుణుల్
[2]డాసిన నమ్మేలు విడిచి, దోసముఁ బట్టుదురె యెట్టితుచ్ఛులుఁ జతురా. 254

వ అనిన నతనికి [3]శారిక యి ట్లనియె 255

క. నెయ్యము సెడినను మాటల, తియ్యఁదనము వట్టి పగ మదిఁ మఱచినఁ జా
పయ్యెం జే టయ్యెఁ గలఁక, యయ్యె నొకటి మూఁడుఁ గాక యది మేలగునే.

ఆ. వినుము నేల [4]దోఁచికొనినను దాయాదు, లైన పూటపూట కేని నాఁడు
వారియెడను గీడు వారక చేసినఁ, బగ జనించు నిట్లు భంగు లైదు. 257

ఆ. పగయుఁ గల్గెనేని పాయునె గూఢ మై, ప్రమ్రాన నగ్ని యున్న పాడ్కి నుండుఁ
గాన నమ్మి [5]బేల కాలాంతరంబున, నైనఁ జెపును సంధియంబు వలదు. 258

క. జననీజనకసహోదర, తనూభవుల సఖుల నమ్మఁ దగ దనినను నె
మ్మనమునఁ బగ గలవారలఁ, జను నే నమ్మంగ విడువు చతురవచనముల్. 259

వ. అనుటయు బ్రహ్మదత్తుం డి ట్లనియె. 260

క. కాలవశంబునఁ గీడు, న్మేలును జనులకును మూఁడు నీకును నాకున్
వాల యవి సేయ వచ్చునె, బేలనె యే నంత యేల వెడఁబాయంగన్. 261

వ. అనిన విని శారిక యతని మొగంబు దేఱకొనం జూచి. 262

క. విను చల్లనిమాటలలో, మునిఁగి యలుక [6]గుబ్బతిలు సముద్రజలములో

---

1 నమ్మి నిలువుమన్నఁ. 2 డాసిన యమ్మేలు. 3 శకుని. 4 ద్రోఁచికొనినను. 5 'బేలు' అని పెక్కుప్రతులు. 6 గుబ్బటిలు.

నన యుండి యాఱ కెప్పుడు, గనగన మనుబాడబాగ్ని కరణి నరేంద్రా. 263
క. అని పలికి యవిశ్వాసము, మనమున నెలకొల్పి రాజుమాటలకుం దే
లనివెరవుతోడ నాప్తా,జని దన కిష్టమైనయెడకుఁ జనియెఁ గుమారా. 264
వ. అదియునుం గాక. 265
క. జననాథునకు నవిశ్వా,సనిరూఢత వలయు నెల్లజనములయందుం
దనుఁ దనసిరిఁ గాచుటకై, యని నీతులు సెప్పుదురు బృహస్పతిముఖ్యుల్. 266

కణికుఁడు శత్రుంజయున కుపదేశించినహితవచనముల ప్రకారము.

వ. అవ్వాక్యంబు లాదరింప వలయు నని పల్కి వెండియు భీష్ముండు పాండవాగ్రజు
తో సౌవీరపతి యగుశత్రుంజయునకు భారద్వాజవంశవర్యుం డైనకణికుం డుప
దేశించినహితవచనంబులు గలవు వానిం జెప్పెద నాకర్ణింపు మని యి ట్లనియె.
క. వికచముఖుఁ డగుచు శాత్రవు,లకు హితు లగునట్టివారలం గని భూపా
లకుఁ డెడ్డ కత్తెరయు నా,లుక బెల్లము నై [1]మనంబులుం గన వలయున్.
ఉ. జ్ఞాతుల నమ్మి తోడుకొని శత్రుల నోర్చి యహీనరాజ్యముం
బ్రీతి యెలర్పఁ జేకొనినపిమ్మట సౌఖ్యసమృద్ధితోషిత
జ్ఞాతినికాయుఁ డై మది నజస్రము నమ్మక సర్పసంయుతం
బై తనరారురమ్యనిలయంబున నున్నటు లుండఁగాఁ దగున్. 269
వ. అని మఱియును. 270
క. వినుము తఱి వేచి రిపు మూఁ,పున మోవఁగ వలయు సమయముం గనికొని గ్ర
క్కునఁ గడవశిలాస్థలి వై,చినచాడ్పున నేర్పు [2]మెఱయఁజెఱుచుట యొప్పున్.
క. పానము జూదము వేఁటయు, మానినియును భూపతులకు మధురవినోద
స్థానము లగు నైనను దగ, వైనవిధము దక్కఁదగుల మాపద దెచ్చున్. 272
క. విని విననివాఁడపోలెం, గని కాననివాఁడపోలెఁ గావలయు విభుం
డొనరింపఁ దలంచినపని, కను వగునంతకు నభేద్యుఁ డై జనులయెడన్. 273
క. ఒల్లనికార్యం బాసల, నల్లన కాలగతిఁ గడపునది కాలముచేఁ
బెల్లొదవు విఘ్నములు భూ,వల్లభునకు [3]నెపము వెట్టవచ్చుం బిదపన్. 274
తే. బహుళ మగుగర్వమునఁ గార్యభంగియును న
కార్యసరణియు నెఱుఁగ కనార్యవృత్తిఁ
గాని తెరువున నడచు చున్నని గురుని
నైన శాసింపఁగాఁ దగు నండ్రు బుధులు. 275
క. తెగఁ దీర్పక [4]తగ నార్పక, తెగటార్పక కడమకొంత ద్రిక్కఁగ నున్నన్
జగతీశ యప్పు నగ్నియుఁ, బగయును గడుఁ బెరుఁగుఁ గీడు వాటిల్లుఁ దుదిన్.
ఆ. మార్దవమున మృదువు మర్దింపఁగా వచ్చు, మార్దవమున ఖరవిమర్దనంబుఁ

---

1 మనంబులుం గొనవలయున్; కలయఁ బలుకఁ గా వలయున్. 2 వెలయఁ. 3 దప్పు. 4 తెగ.

చెల్లు మార్దవమునఁ జెల్లనియది లేదు, గాన మృదువ తలఁప ఖరము సువ్వె.

వ. అనిన విని యజాతశత్రుండు ధర్మంబు నడపక యవగ్రహాదిదురితంబులు దుస్తరంబులయిన నాహారంబులు దొరకొనియట్టిచో ద్విజాతు లేమిభంగిం బ్రాణంబులు రక్షించుకొనువా రనుటయు నాపగానందనుండు విశ్వామిత్రచండాలసంవాదం బనునితిహాసంబు భవత్ప్రశ్నంబునకు నుత్తరం బై యుండు నాకర్ణింపు మని యి ట్లనియె. 278

విశ్వామిత్రచండాలసంవాదము.

క. ఏపారి తొల్లి త్రేతా, ద్వాపరములసంధి నొక్కవఱపు ధరిత్రీ
తాపంబుఁ జేసె జనముల, పాపంబున వత్సరములు పండ్రెం డధిపా. 279

సీ. ఏఱులుఁ జెఱువులు నివురఁ గర్సనము లెందును జెడఁ దరులతాదులును గమర
భూమియుఁ బస [1]మాల గోమహిషాదిజీవధనంబు వొలియ భూవరులు మేర
దప్పి లోకములోనిధాన్యముల్ గొన నధర్మం బంత కంతకుఁ [2]బ్రబ్బ నధికు
లనదలఁ జెఱుపంగ యాగముల్ దేవతాపూజలు నెడలంగ భూసురప్ర

ఆ. ముఖము లైనవర్ణములచొప్పు దప్ప నాహారరహితజనము లచట నచటఁ
బడఁగఁ జూడ ఘోరభంగిగాఁ దఱచయ్యె, డొక్కలున్న వారి కెక్క భయము.

వ. అట్టిసమయంబున. 281

క. మునిపతి విశ్వామిత్రుఁడు, దనయాఁకలి కెందు మెలఁగి ధైర్య మెడలి యో
దనమాంసమూలఫలములు, జనుల నడిగి యెందుఁ బడయఁ జాలక డప్పిన్.

వ. తూఁగాడుచుం జనువాఁడు. 283

చ. పసరపుటెంపప్రోవులును బందులడొక్కలుఁ గుక్క [3]గుట్టలుః
ముసుఁగు వడంగ భూమితలముం దఱ చారఁగఁ గప్పుచుః మదిం
బస యొకయింత లేక పెఱప్రాణులనుం బొరిగొంచు నెప్పు దు
గ్వ్యసనతఁ గూరియున్న వెలివాండ్రురపల్లియఁ జేరి యయ్యెడన్. 284

వ. ఆర్తినొంది యిట యట వోవంజాలక నేలం బడి యుండి ప్రాణంబులు వోవుట యుపేక్షింపం దగదు ప్రాణరక్షణంబ పరమధర్మం బని వితర్కించి తగనుపాయంబు చింతించువాఁ డప్పుడ చంపి [4]తి త్రొలిచి గాలిగొన వైచిన కుక్కకడిమంబుఁ గనుంగొని. 285

క. ఇది దప్ప నిప్పు డియ్యెడ, నొదవదు ప్రాణంబు గావ నొం డొకఁ డిదియుః
మది నూహింపఁగ ముచ్చిమి, [5]నొదవించికొనంగ వలసి యున్నది నాకున్.

తే. ప్రాణములు వోవ కుండంగఁ బరిహరింప
నొం డుపాయ మెయ్యదియు లే కుండెనేని
ముచ్చిమియు ధర్మమగు నధమునిధనంబు

1 దూల. 2 బ్రబల. 3 పుట్టలుః. 4 తో లొలిచి. 5 నొదలించి.

గొనుట యెందును ముఖ్యమై చనుట గలదు. 287

వ. కావునఁ జండాలధనం బగుసారమేయమాంసం బపహరించి ప్రాణహాని పరిహరించికొందు నని నిశ్చయించియుండ నర్ధరాత్రం బగుటయుఁ జండాలు రెల్ల నిద్రింప నల్లన లేచి చని యమ్మాంసంబు వట్టి తిగిచిన నచ్చేరువ నిద్రించుచండాలుండు విధివశంబున మేలుకని నీ వెవ్వండవు మాంసంబు ముచ్చిలించెదవు నిద్రవోవం జుమ్ము నిన్నుఁ బొరిగొనియెద ననుటయు భయంపడి గ్రక్కున నమ్మునిపతి యేను విశ్వామిత్రుండ నని పలికిన వాఁడు వినయంబున శయ్య డిగ్గి కరుణంగన్నీ రొలుకం బ్రణమిల్లి కేలు మొగిడ్చి మహాత్మా నీతలం పేమి యని యడిగిన నతండు సాంత్వనవచనంబుల నిట్లనియె. 288

చ. దరికొనునాఁకలిం దనువిదాహము వుట్టినఁ బ్రాణహానికిం
బరిహరణంబు సేఁత కిది పాపమ యైనను గుక్కనంజు డే
భరపడి ముచ్చిలించెద విభావసుఁ డెంతశుచిత్వసంపదం
బొరసియు సర్వభక్షకతఁ బొందును నన్నును జూడు మట్లుగన్. 289

వ. అనిన విని చండాలుండు. 290

తే. కుక్క మృగములలో నెల్లఁ గుత్సితంబు
దీనిఁ దిని ధర్మమున కేల హాని సేయ
నొం డుపాయంబు వెదకికొ మ్ముజ్జ్వలాత్మ
యనుఁడు వానికి ముని యిట్టు లనియె నధిప. 291

క. విను బ్రహ్మవహ్ని నాకుం, బెనుఁబ్రాపై యుండ నేను వెఱతునె యెట్టి
ననుఁ బోవ నీక ప్రాణము, దనువున నిల్పుటయ చూవె ధర్మం బరయన్. 292

ఆ. బ్రదికి యున్న నేఁ దపంబున విద్యను, బాచికొనఁగ నేర్తుఁ బాతకంబు
నట్టు లగుట జీవితాధార మైనయీ, నంజు డిప్పు డెట్లు నమల కుడుగ. 293

చ. అనుటయు నంత్యజుండు నగి యట్టివిధం బధమంబు గాక నె
ట్టన యది ధర్మమే కటకటా మిముబోంట్లకు నిట్లు సేయఁగాఁ
జనునొకొ యన్న నమ్ముని ప్రశస్తుఁ డగస్త్యుఁడు దైత్యమాంసముం
దినఁడె నశించెనే యతని తేజముఁ బెంపును నంతనుండియున్. 294

వ. అనవుఁడు వాఁ డిట్లనియె. 295

క. పరహితము సేయఁ బూనిన, పురుషుఁడు పాపంబు సేసి పొందఁడు కీడుం
బరముని యగునగస్త్యుఁడు, పరోపకారార్థకృతి నభవ్యుం డగునే. 296

క. నావుడు మదాత్మ బ్రాహ్మణ, తావిద్వత్త్వాస్పదంబు దానికిఁ గా నే
నీవిధి యొనరించుట పాపావేశము లేదు దీని కడ్డపడకు వే. 297

క. అని ముని వల్కిన నంత్యజుఁ, డను మాంసము విడువ నోపకనుటగఁ దలఁపం
జనునె భవదీయతేజో, ధనహానికిఁ గరుణ వుట్టదా యెవ్వరికిన్. 298

వ. అనవుడు గాధినందనుండు. 299
తే. కరుణ గలవేనిఁ బ్రాణంబు గాచికొనఁగఁ
దలఁచునాకు నిష్మాంస మి మ్మలఘుచరిత
యట్టు లైన మ్రుచ్చిమియు లే దనృత మెడలి
పడయువస్తువు సేయదు పాతకంబు. 300
వ. అనిన విని చండాలుం డి ట్లనియె. 301
క. అతిశయితపుణ్యదీప్తులు, ప్రతిగ్రహము నీచనరునిపాలం జేయర
మతిఁ దలఁపఁ గూడునే వి,శ్రుతగుణ యే నెఱుతు నింకఁ జూఱుచుఱఁ బల్కన్.
వ. నీ వలచినయట్లు సేయు మని సారమేయమాంసం బిచ్చినఁ బుచ్చికొని దానం బ్రాణంబులు రక్షించుకొని విశ్వామిత్రుండు సనియె నింద్రుండు తదనంతరంబ లోకంబులవడ దేఱ వర్షించె నంత హర్షించి యత్తపస్వివర్యుండు దపోవిశేషంబున దోషంబు నీఁగికొని మనీషిజనస్తుత్యంబగునిత్యవ్రతంబునవిలసిల్లెనాపత్సమయసమాచారం బిట్టిద యని చెప్పిన భీష్మునితో భూవల్లభుండుధర్మసూక్ష్మప్రకారం బింతదురవగాహం బగునే యీయితిహాసం బాకర్ణించుట నాడెందంబు విషాదంబు నొందె ననవుడు నతండు ధర్మంబు బహుశాఖాసమన్వితంబై యుండు రాజులకు నెల్ల తెఱంగులు నెఱుంగవలయువిషాదం బేలయనవుడునజ్జనవిభుండు.

భీష్ముఁడు ధర్మజునకు శరణాగతరక్షణసుకృతం బెఱింగించుట.

క. శరణాగతసంరక్షణ, పరులకు సమకూరు నెట్టిపాటిఫలము ని
ర్భరకరుణాకర పరమా,దరమున నెఱిఁగింపు నాకు దాని తెఱంగున్. 304
ఆ. అనిన భీష్ముఁ డిట్టు లను ముచుకుందుండు, నాఁగఁ బరఁగుధరణినాయకుండు
దనుజమంత్రిచేత వినినది యొకకథ, యఖిలపాపహరణ మాచరించు. 305
వ. అయ్యితిహాసంబు సెప్పెద గాన నీయడిగినయర్థంబు దెలియు నవహితుండవై యాకర్ణింపుము. 306
సీ. పాపాత్ముఁ డొకబోయ పక్షుల వధియించి తినియును బెక్కమ్మికొనియు నడియ
బ్రదుకుగా దానికి బహుసాధనంబులు సవరించుకొని మహాటవిఁ జరింప
నొకనాఁడు పెనువానయును గాలియును ముట్టి సకలజీవులకు నాశంబు పుట్టు
నట్టిది యై కాన యంతయు జలమయం బైన బెగ్గిలి యన్నరాధముండు
తే. [1]వేగ వట్ట్రోడి యెల్లను వెడలి మిఱుత, నొకవనస్పతి జొంపమై యున్నదానిఁ
జెంది రాతిరి యగుటయు శిలయ సెజ్జ,గాఁగ శీతార్తుఁడై యుండెఁ గౌరవేంద్ర.
క. ఆలుబ్ధకుఁ డత్తరువర, మాలోకించి కడు భక్తి ననియె నిచటిభూ
తాలిం గొలిచెదఁ గరుణా, శీలత నసుఁ గాచుటకు విశిష్టవినీతిన్. 308
వ. అని యి ట్లపక్షిధ్వంసకుండు శయనంబు ప్రాపించియుండ నమ్మహీరుహంబుకోట

1 వెరవులో నల్లనల్లన వెడలి మిఱుత; పెల్లు వట్ట్రోడిఁ బడియంత నుల్లి మిఱుళ.

రంబున వసియించి యుండునది యొక్కకపోతంబు దనవల్లభ యెటయేని మేఁ
తకుం బోయి రాక తడసిన శోకించి. 309

సీ. ఎచటనున్నదియొకో యింతప్రొద్దొకచోట నుండునే ననుఁబాసి యుజ్జ్వలాంగి
యమ్మేను లేకున్న నిమ్మేనికలిమి నిరర్థకం బధికానురాగయుక్త
యగుసతిగుణముల నైహికాముష్మికసుఖసాధనంబులు సుమ్మీ పతికి
నేకారణంబున నేమయ్యెనో వానయేపునఁ దెగియెఁగా నోపు నకట
తే. నేమి సేయుదు మందిరం బిపుడు పాడు,వాఱుచున్నది యనఁగ నప్పలుకు లెల్ల
బోయవలలోన నున్న కపోతి విని మ,నంబు సంతోషపూర్ణమగ్నంబు గాఁగ.
క. పతిమదికి నింత యెక్కిన, యతివ గదా పుణ్యవతి ప్రియాలాపము లీ
గతి వినఁ గాంచితి జన్మము, గృతకృత్యం బయ్యె నాకు గెలిచితి జమునిన్. 311
వ. అని యుల్లంబునన యుగ్గడించి పతికిం దనతెఱం గెఱింగించి విధికృతంబునకు
వగవం బని లే దని మఱియు ని ట్లనియె. 312

చ. శరణము సొచ్చినం దగఁ బ్రసన్నతఁ గైకొని రక్షణంబు సా
దరముగఁ జేయు టత్యధికధర్మముగా బుధకోటి సెప్పు నీ
వరసి మహార్తు వీని శరణాగతు నోపినభంగి నాపదం
బొరయక యుండఁ జేయుము ప్రభూతపుసీతునఁ గొంకు వోయెడున్. 313
క. అని యేర్పడ భాషించిన, విని శోకము డిగ్గవిడిచి విహగము గరుణం
దనజాతి సెప్పి తగ ని, ట్లనియె మనుజభాషణముల నాలుబ్ధకుతోన్. 314
క. ఓయన్న డస్సినాఁడవు, మాయింటికి నతిథి వైతి మసలక నీకుం
జేయవలయు నాతిథ్యం, బేయది భవదీప్సితార్థ [1]మెఱిఁగింపవనా 315
చ. అనవుడు సుల్ల మెంతయుఁ బ్రియంబు వహింపఁగఁ బక్షివైరి సీ
తున సకలాంగకంబులుఁ [2]బ్రతుస్నము లయ్యెడు దీనిఁ బాపవే
యనిన విహంగమంబు రయ మారఁగ నచ్చటిపుల్ల లెల్ల ము
క్కునఁగొని తెచ్చి ప్రోవిడి యకుంఠిత మైనదయాగుణంబునన్. 316
వ. ఆపొంతపల్లియకు రయంబునం జని పుల్లతల సంగతం బైనయింగలంబు 317
క. కొనివచ్చి పుల్లప్రోవునఁ, దనుకంగా జేసి నెమ్మి దళుకొత్తఁగ ని
ట్లను బోయతోడ మే నీ, యనలంబునఁ గాఁచికొనుట కై లెమ్మనఘా. 318
చ. అనవుడు వాఁడు గువ్వహృదయం బలరం దనయంగకంబు ల
య్యనలశిఖాకలాపమున నల్లన యల్లన కాఁచి శీతబా
ధన ముడుగంగఁ జేయఁగఁ బదంపడి యాఁకలి సాలఁ దోఁచెఁ దోఁ
చిన నెఱిఁగించె గువ్వ కది సేయ నుపాయము లేక యాత్మలోన్. 319
వ. వగచి వెలువెలంబాఱి తలంచికొని వాని కి ట్లనియె. 320

---

1 మెఱిఁగింపుతగన్. 2 ప్రదూనము.

తే. ఖగములను జీవనం బనఁ గలదె సంగ్ర,హించినట్టిది యాఁకలి కేమి యైన
మాకు దొరకొన్నఁదిందుము గాకయైన, నీవు డస్సితి వాతిథ్య[1]నియతివలయు.

కపోతంబు దనశరీరమును బోయ కాహారంబుగా నిచ్చుట.

వ. నాశరీరం బాహారంబుగా నిచ్చెదఁ గొనుము. 322
క. అని పలికి యగ్ని వలగొని, తనదేహము దానిలోనఁ దడయక యిడినం
గని బోయ విస్మయంబున, మన మూనఁగఁ గొంతసేపు భ్రాన్పడి యుండెన్. 323
వ. పదంపడి. 324
మ. కలదే యిమ్మెయిపౌరుషంబు జగతిం గారుణ్య మేపార ని
ష్ఫలుఁ గి ట్లిచ్చునె మేను నాదుచరితంబుల్ నిందకుం బట్టులై
తలఁపఁగ వచ్చిన నింతకీ డగునె యేతత్క్రూరతాఘోరచే
ష్టలు మానం గలవాఁడఁ బక్షిగురుఁడై సంధించె సద్బోధమున్. 325
వ. అని యంతరంగంబున వైరాగ్యంబు నిరంతరం బగుటయు నంత నిలువక. 326
మ. ఇది యి ట్లాలిని బంధులం దొఱఁగి తా నీయగ్నిలోఁ గూలె నో
ప్పిదమై యుండఁగ నిట్టి[2]తెంప యొలయం బెంపారువైరాగ్యసం
పద పాశంబుల నెల్లఁ ద్రుంపఁగ మహాప్రస్థానపుణ్యత్వ మొం
దెద నే నిప్పుడ యంచు మానసము శాంతిం బొంద నిర్మోహుఁడై. 327
క. వలలోన నున్న పులుఁగుల, వెలువడఁగా విడిచి వలయు వెండియుఁ దనకుం
గలపక్షినిహతిసాధన,ములు నచటనె యుండఁ బోయె బోయ నియతుఁడై.
ఆ. అక్కపోతి నాథుఁ డగ్నిలోఁ బడుటకు, శోకవహ్నిఁ జిత్త మాకులముగ
నెలుఁగు రాలుపడఁగ ని ట్లని పలవించె, నశ్రుజలతరంగితాస్య యగుచు. 329
క. నాయాఁకలి కోర్వ కెపుడు, వే యైనను నేఁ గొనంగ వెండి యనుభవిం
తాయాస పడుటఁ గనుఁగొని, నోయుదు ననుఁ బాసి యిటు సనుట దగవగునే.
వ. అని వెండియు. 331
సీ. ఇఁగుజొంపంబుల నింపారువిరులను బలు పైనపొదలక్రేవలకుఁ దార్చి
సెలయేఱులందలి తెలినీటఁ దనుపుసొం పెలసినగిరుల [3]తెప్పలకుఁ జేర్చి
మావిమ్రాకల నెలదీవలఁ జెన్నొందు తోఁటలకడ [4]నలితోడఁ జెంది
యలరునెత్తమ్ములకలిమిఁ జెల్వగుడిగ్గి యలతీరభూముల నల్లఁ బొంది
తే. నన్ను మనమునఁ దేల్చి యానంద మొందఁ, గేలి సలిపెడునీ దగులీల మఱవ
నాపశంబె ప్రాణేశ ప్రాణంబు లిపుడ, నిన్న కూర్చి యేతెంతు నీసన్నకడకు. 332
వ. అట్లుం గాక. 333
క. ఊనియనుమరణమునఁ దన, మేను విడిచినట్టికాంత మేలిపదవికిం
దాను నతండును నరిగి య,నూనస్థిరసుఖము లందు చుండుట విందున్. 334

1 నీతి. 2 తెంపు వెలయం. 3 తెంపలకుఁ. 4 నర్థితోడఁ.

క. అని పలికి యపుడ యనలము, ఘనముగ దరికొల్పి మది వికాసముఁ బొందం
దనవల్లభుఁ దలఁచుచు వల, గొని లీలం జొచ్చి యతనిఁ గూడం జనియెన్.

క. స్ఫురితవిమానముమీఁద న,మరతతి వేష్టింప రత్నమయభూషణసుం
దరదివ్యమూర్తి వెలిఁగెడు, వరునిఁ గలసి పరమసౌఖ్యవైభవ మెసఁగన్. 336

తే. లీల మీఱఁబోనచ్చర లేమపిండు, బలసి యభినందనముసేయఁ బొలిచె నిట్లు
సనినపక్షియుగ్మంబువర్తనము దోఁచెఁ, బుణ్యవర్తనుఁ డగుట నాబోయ కపుడు.

వ. తోఁచిన నతండు. 338

క. ఏనును నిట్లగుదు ననుచు, నూనినకౌతూహలమున నుల్లము వొదలన్
మేనెల్ల ముండ్లు సింపఁగఁ, గానఁ దఱిసి గళితరక్తకలితాకృతి నై. 339

తే. అరుగుచుండువాఁ డొకచో దవానలంబు, గట్టెదిరి కాననం బెల్ల ముట్టమండ
సంప్రమోదితచిత్తుఁడై చక్కఁ జొచ్చి,యొడలు వొఱఁగి దేవత్వంబు వడసి యొప్పె.

ఉ. ఈయితిహాస మర్థిమెయి నెజ్జనముల్ వినినం బఠించినం
బాయు నుదాత్తగోహననపాతక మైనను భూరిసౌఖ్యముల్
వేయివిధంబులం బొరయు విస్తుతగన్ శరణార్థిఁ దోషితుం
జేయని [1]నాఁడు కల్మషముఁ జెందు నొకప్పుడుఁ బాయదేమిటన్. 341

వ. అని యిట్లు శరణాగతరక్షణఫలవిశేషప్రకటనం బగులుబ్ధకకపోతాఖ్యానంబు
సెప్పిన విని యప్పితామహునిమీఁదం బ్రీతివినయవిస్తారవిలోకనం బెలయ న
ప్పాండవాగ్రజుండు. 342

క. పాపంబు బుద్ధిపూర్వ,వ్యాపారము గాక తొడరినప్పుడు మనుజుం
డేపాట దానినంతయుఁ, బాపికొనం జాలు సుజనబాంధవ చెపుమా. 343

వ. అని యడిగిన నయ్యార్యవర్యుం డాధరణీభరణధుర్యునకు నిట్లనియెఁ దొల్లి పరి
క్షిత్తనయుం డగుజనమేజయుం డనుమహారాజు దన కబుద్ధిపూర్వకబ్రహ్మ
హత్య వాటిల్లినం దత్కిల్బిషంబు వాపికొనియె నది పురాణకథయై మునుల
వలన వినంబడు నత్తెఱం గెఱింగించెద నాకర్ణింపుము. 344

క. పాపంబు వొడరుటయు నా, భూపాలకుఁ బ్రజయు విడిచె భూసురులును నిం
దాపాత్రంబుగఁ జేసిరి, తాపము మదిఁ గదిరి యతఁడు తల్లడ మందెన్. 345

తే. అట్లు జనమేజయుఁడు వగ నారఁ గూరి
పురము వెడలి యొక్కరుఁడును బోయి కాన
నాంతరము సొచ్చి శౌనకుం డనుమునీంద్రు
నాశ్రమము రోసికొని చని యమ్మహాత్ము. 346

వ. కాంచి దండప్రణామం బాచరించి సవినయంబుగఁ గరంబులు మొగిచి
నిల్చినం జూచి యతండు. 347

---

1 నాఁడు...బాయఁ డేమిటన్.

చ. పెనుఁబొల వల్చుచున్నయది పీనుఁగుఁ జూచినయట్టు లయ్యెదుర్
నినుఁ గనుఁగొన్న నీయెడకు నీవిది యేటికి వచ్చె దెక్కడేఁ
జనుము శిరంబు క్రిందుగ నజస్రము వ్రేలఁ గలాఁడ వీభవం
బునతుదిఁ గ్రూరకాకచయముల్ దొలువన్ నరకాధివాసివై. 348

చ. అనుటయు గర్హకర్హుఁ డగునట్టిదురాత్మునిఁ బూజితవ్రతుల్
గని యిటు లంట యుక్త మటు గాన కదా భవదీయపాదవం
దన మొనరించి మీవలన దారుణపాపము వాచికొందు నే
ననుమది వచ్చినాఁడ సదయం బగుచూడ్కిఁ బరిగ్రహింపవే. 349

వ. అనిన విని కరుణాయత్తచిత్తుం డగున త్తపోధనసత్తముం డిట్లనియె. 350

క. విను కొంద ఱల్పబుద్ధులు, నను నెంతయు ధిక్కరింప నవ్వఁగ వారిం
గొనక బుధు లైనవిప్రులు, ననిమిషులును మెచ్చుచుండ ననియెద నీతోన్. 351

క. హీనప్రజ్ఞుఁ డకార్యము, లైనవి సేసి తుది వగచు నతులప్రజ్ఞా
సానుమపంరూఘుఁడు వగ, నూనఁడు [1]దురిత మనువఁతితి కోడక యునికిన్. 352

వ. ప్రజ్ఞాకార్యంబు లై యనుష్ఠింప వలయువానిం జెప్పెద నీకుం బాపంబునెడ
ననుతాపంబు గలిగి ధర్మప్రవణుండ వైతే యనుటయు నమ్మనుజనాథుండు. 353

క. తాపసవర తీవ్రం బగు, పాపాగ్నిజ్వాలచయము పాలుపడి పరీ
తాపము నొందుచు ధర్మ, వ్యాపారజలాభిలాషి నై యున్నాఁడన్. 354

వ. భవదీయకృప నాశ్రయింప వచ్చితి నన్ను రక్షింపవే యనవుడు నమ్మునీంద్రుండు.

క. భీతి [2]యొకటి గొఱటయును, నీతలఁపులలోన దీని కిది గత మనఁగా
నేతెఱవును గలుగదు మ, చ్చేతోగతి ధర్మవృత్తిఁ జిక్కుట దక్కన్ 356

క. ఆతురత నీవు నాకడ, కేతెంచినదానఁ జేసి యెలసినధర్మ
ద్యోతనకౌతూహలమున, నీతోఁబదపలసె వినుము నిశ్చలమతివై 357

క. భూవిబుధుల కెయ్యది హిత, మావిధమున నడచువాఁడ వగునది ద్రోహా
భావంబు ప్రతిజ్ఞాతం, బై వెలయఁగ వలయు నీకు నాజాతియెడన్. 358

చ అనవుడు ధర్మవృత్తము మహాత్మకు నైజము దోషవృత్తికిన్
మునివర యేను భీతుఁడ సముజ్జ్వలవిప్రకులంబు నాకు మ
న్ననలకుఁ బాత్ర మెవ్విధమునం దెగి ద్రోహము దానియందు నా
మనము దలంప దింతకును మాన్యభవచ్ఛరణంబు లంటెదన్. 359

వ. అనుచుఁ దదీయపాదస్పర్శనంబు సేసి యవ్విధంబున గృతశపథుం డగుటయుఁ
గరుణాగోచరం బగుచిత్తంబుతో న త్తపోధనవర్యుం డాదరమేదురావలోకనం

---

1 దురితములవిరతి కోపకయుండున్. 2 నొకటి గోరుటయును, నీతలఁపునఁ దోఁడ దీనికేద్ది
గతము నా, నేతెరువునఁ గలుగదు.

బాభూపాలునిమీఁద నొలయ నిట్లను నశ్లోనిం జెప్పెద నవహితుండ వయి
యాకర్ణింపుము. 360

సీ. శ్రీమంతుఁడును బలశ్రేష్ఠుండు నగు రాజు భోగంబుఁ దర్పంబుఁ బోవ విడిచి
ధర్మంబు గైకొని తపమును దానంబు నధ్యయనంబును యాగవిధులు
నాచరింపఁగఁ జూచి యచ్చెరువడి యనుగ్రహము సేయదె భూతరాజి యతని
కధిప యయాతివాక్యమునర్థ మెఱిఁగింతు వినుమ సరస్వతియును దృషద్వ
తే. తియును ననుపుణ్యనదులందుఁ దిరిగి తీర్థ, సేవ సేయుచు నధ్యయనావధాన
దాననిర్ధూతరాగత్వదయలు గలిగి, పరఁగఁ బాపకళంకలేపంబు వాయు. 361

వ. అదియునుం గాక యొక్కపరమస్మృతి సెప్పెద వినుము. 362

చ. దురితము సేసి తాపమునఁ దూలిన నిం కిటు సేయ నన్మతిం
బొరసిన ధర్మసంచరణ బుద్ధియ మే లని యుండినం గ్రియా
పరుఁ డయి మేలు సేసినను బాదము పాదముగాఁ గ్రమంబునన్
విరియు సమస్తముం దదభిపిష్టకళంకము నిశ్చయంబుగన్. 363

చ. నరవర వాసవుం డడిగినన్ గురుఁ డిట్లని చెప్పె బుద్ధితోఁ
బొరయనిపాతకంబులు సబుద్ధికపుణ్యములన్ నశించు నం
బరమునఁ బట్టినట్టిమలపంకము గారములోన నద్దఁగా
విరిసినయట్లు నమ్ము మిది వేదము సెప్పిన నేనుఁ జెప్పితిన్. 364

వ. అని యిట్లు బహుప్రకారంబులం గాపణికోత్తముం డగునత్తాపసోత్తముండా
భూవరు బోధించి తీర్థసేవాదిపునశ్చరణంబులం బరిపూతాత్ముం గావించి
యశ్వమేధంబు సేయించిన నుజ్జ్వలుం డయి యజ్జనమేజయుండు నిజరాజ్యంబు
పరిపాలనంబు సేసె నని చెప్పి వెండియు. 365

భీష్ముఁడు ధర్మజునకుఁ గృధ్రజంబుకోపాఖ్యానము సెప్పుట.

సీ. గాంగేయుఁ డిట్లనుఁ గౌంతేయపూర్వజునకు విదిశాపట్టణమున నొక్క
బాలుండు మృతుఁ డైన బంధులు ప్రేతభూమికిఁ గొనిపోయి యమేయశోక
వివశాత్ము లై పలవింపఁగా గ్రద్ధ యొక్కటి వచ్చి మీర లిక్కడ భయంబు
దక్కి యేడ్చుచునుండఁ దగ దిదె క్రుంకెడుఁ బ్రొద్దు రాక్షసులును భూతములుఁ బి
తే. శాచములు వ్రచ్చి తిన నిపు డేచి వచ్చు,జననమరణముల్ వింతలె చన్న శిశువు
తోన యందఱుఁ జనుటకుఁ బూని యుండు, వార లేపొందుపీనుంగు వైచి వేగ.

క. తెగి పోయినవా రేడ్చిన, మగుడుదు రే వెఱ్ఱులార మానుఁడు మీరుం
దెగుదురు దడసిన నాపుడు, నగు నట్టిద కజ్జ మనుచు నందఱు భీతిన్. 367

వ. శవంబు విడిచిపోవం జూచిన నొక్కనక్క [1]బొక్కలోనుండి వెడలివారలతోడ.

సీ. గ్రద్ధమాటల కేల కడుభీతిఁ బొందితి రక్కటా బాలుని నబ్జవదను

---

1 ప్రొక్క.

నిటు వైచి పోవఁ గా నెట్లాడె నేడ్వఁడు శోకంబు వోవని చోఁటఁ గొంత
ప్రొద్దంతలో విధి క్రూరుండు గాకున్నఁ బ్రాణంబు గ్రమ్మఱ రాక గల్లు
నో యెఱుంగుదురె యిసుమంతయును నస్తాద్రిఁ [1]జేరఁడు వెఱవక మీరు నిలువుఁ
తే. డనిన వారును మనమున నాస పుట్టి, మగిడి వచ్చిన గ్రద్ధ యిమ్మందబుద్ధి
గ్గైన నక్కమాటలు విన నగునె విశ్రుత,మయ్యెఁ బీనుంగు వచ్చునే యసువులింక.

క. కడుబట్టెడుండు కాలుఁడు, మిడుక మిడుక నపహరించు మీ రియ్యాసల్
విడువుఁడు బాలునికి సుగతిఁ, బడయుఁడు దానాదులైన బహుధర్మములన్.
వ. అని పలికిన నాగృధ్రంబు వచనంబు లాక్షేపించి యజ్జంబుకంబు వారల
నుద్దేశించి. 371

క. క్రూరంబు గృధ్ర మిట్టిది, మూరకునిం జూచి చూచి మసలక పోవన్
మీ రెట్లోర్చెదరో కన్నీ రిటు నసుబోఁటులకును నిలువ శొలికెడున్. 372
క. దయ మాలి పోవ నేటికిఁ, బ్రయత్నమునఁ బొదువ దైవబలమున మీకుం
బ్రియమెసఁగ బ్రదుకు బ్రదుకం,డయినను మఱిపోవరాదె యని చెప్పుటయున్.
వ. గ్రద్ధ యిట్లనియె. 374
ఆ. ఏను బుట్టి వేయి నిన్నూఱు మున్నూఱుఁ, గలవు వత్సరములు గాన నెందు
బాలు యౌవనస్థుఁ బ్రౌఢుని వృద్ధునిఁ, జచ్చిపోయి మగిడి వచ్చువాని. 375
క. ఒకటి గలదు పత్తురు వే,ఱొక గర్భంబునను మృతులు [2]నుక్కివ మాన
క్కకు నేటిబుద్ధి పీనుఁగు,నకు బ్రదు కెటు గలుగు నట్టినవ్వులు గలవే. 376
సీ. అనవుడు [3]నెగ వెక్కి యాబిడ్డ వైచి పోయెడువారలకు నడ్డపడుచు నక్క
వినుఁడు రాఘవుఁడు నేర్పున బ్రదికింపఁడే మృతుఁ డైనభూసురసుతుని మగుడ
సృంజయుకొడుకు సచ్చిన నారదుఁడు ప్రభావంబునఁ గ్రమ్మఱ వానిఁ దేఁడె
యట్టులయొకసిద్ధుఁ డమయండు మీ యేడ్పు లాలించి దయ బాలునసువులొసఁగ
ఆ. నేని మేల కాదె యిది యేల పోయెద, రనిన వారు మగిడి యరుగుదెంచి
శిశుశవముచుట్టుఁ జేరి పెల్లేడ్చిరి, పనవి పనవి యంత నినుఁడు గ్రుంకె. 377
వ. ఆగృధ్రంబును జంబుకంబును నాఁకలిచేత వందురుచుండి తాన తాన బాలశవంబు
నాహారంబు గొనుటకై యివ్విధంబునం దమతమపల్కు నేర్పున నజ్జనంబుఁ
గ్రమ్మఱించెఁ బ్రొద్దు గ్రుంకినం దా నచ్చోట నిలువ నేరదు గావున గ్రద్ద
యటమున్న వారి వోవునట్టి తెఱంగు మాట లాడె రాత్రియైనం దనకు మేలు
గావున నక్క వారలు దడయుటకుం దగినచందంబుఁ జెప్పె నది వాని తెఱంగు
ప్రేతవనవిహారనిరతుం డగుశంకరుండు కరుణాకింకరుం డగుట నప్పుడు. 378
ఆ. అట్లు పనవి యేడ్చు సజ్జనంబునకుఁ బ్ర,త్యక్షమై వరంబు లడుగుఁ డనిన
సంప్రమోదభక్తి సంభ్రమభరితులై, చక్కనవనిఁ జాఁగి మ్రొక్కి వారు. 379

---

1 జేరడు. 2 యుక్తినిజమె న,క్కకు. 3 వెక వెక్క; వెకి వెక్క.

క. బాలమరణశోకంబునఁ, దేలక యుండంగఁ గావు దేవోత్తమ నీ
వాలించిన బ్రదికితిమి ద,యాళుహృదయ పార్వతీప్రియా చంద్రధరా. 380

వ. [1]అనుచు లేచి నిలుచుటయు శివుం డాశిశువుప్రాణంబు లొసంగి వీఁడు శతాయుష్మంతుం డగువాఁ డని యాన తిచ్చి యాగృధ్రజంబుకంబులకు నాఁకలి యెన్నండును లేక యుండం బ్రసాదించి యంతర్హితుం డయ్యె సంతోషంబున నంతరంగంబులు నంగంబులుం బొదల నజ్జనంబులు బాలు నెత్తికొని పలుమఱుం జూచుచుఁ గౌఁగిలించుచుం జనిరి గృధ్రంబును జంబుకంబును ముదంబునం బొంగుచుం బోయి తమతమకులంబులలోఁ బ్రభూతంబులై ప్రవర్తిల్లె నార్తజనబాష్పప్రమార్జనంబు ప్రభువునకుం గర్తవ్యం బగుటకును నిజకార్యార్థు లగు కపటులనేర్పుమాటల తెరువు లెఱింగికొనుటకును నుదాహరణం బైనయీ గృధ్రజంబుకోపాఖ్యానంబు. 381

క. వినినఁ బఠించిన వ్రాసినఁ, గొనియాడిన దురితపీడయుం దొలఁగి నరుం
డనుపమధర్మములకు భా,జన మగు నాయుఃప్రవృద్ధి సంపద నొందున్. 382

భీష్ముఁడు ధర్మజునకుఁ బవనశాల్మలీతరుసంవాదంబు సెప్పుట.

సీ. అని వినతుం డగునాధర్మసుతునకు ముదమునఁ జెప్పి భీష్ముండు మఱియు
నిట్లను నిది యొక్కయితిహాస మధిప యాకర్ణింపు హిమవన్నగంబునందుఁ
గల దొక్కబూరువు గడుఁ బెద్దకాలంబు ముదురు శాఖాశోభిమూలదృఢము
నారదముని యొక్కనాఁ డత్తరువుపొంతఁ జని చని వేడ్క నిట్లనియె నెమ్మి
తే. బూరువా యింతపఱపును బొడవుఁ గల్గె, నీవు మృగపక్షిసంశ్రయణీయ మగుచు
నునికిగని ప్రీతి నడిగెద ననిలుచేతఁ, బడు [2]నొకప్పుడు తరులు నీ పడమియెట్లు.

క. పవనునకును నీకును బాంధవము గలదొ యతఁడు నిన్ను దయ రక్షింపన్
సవినయవృత్తిని బ్రదికితొ, చెవులకు నిం పెసఁగ నిజము సెప్పుము నాకున్.

క. అనిన విని బూరు విట్లను, ననిలునిబల మస్మదీయ మైనబలముతో
నెన గా దేర్పడ విను పదు,నెనిమిది యగునంశమునకు నెనయ దరయఁగన్.

వ. అని పలుకుటయు నమ్మునీంద్రుండు. 386

ఆ. అమ్మచెల్ల యిట్టు లనకుము కొండలు
లోను గాఁగ బవనుచే నపాస్త
[3]మహిమ గలుగు టెఱుఁగుమా భూతములచేష్టి
తములు వాయువశగతములు గావె. 387

క. అనుటయుఁ బెలుచనిరొలుఁగున, ఘనమూలప్రబలశాఖ కాదుర్జయు న
న్నును దాఁకిన నతని ప్రభం,జనుఁ డనునామంబునకు నసత్యత వచ్చున్. 388

వ. అని గర్వంపుమాట లాడినయాశాల్మలిం జూచి సురమునిప్రవరుండు. 389

1 అని యనేకవిధంబుల వేఁడుటయు శివుం. 2 మహీజము లెల్ల నీ. 3 మహిమము లగు టెఱుఁగు

చ. మఱవక యుండు నీబిరుదుమాటలు నీ వెటు లంట మారుతుం
డెఱిఁగెడు నట్లు నంచు వెస నేఁగి సమస్తముఁ జెప్ప నాతఁ డే
త్తెఱఁ జనుదెంచి నీ వఱ కడంకమగండవు నిన్నుఁ దాఁకినం
జెఱుతఱ వేరు బూరుగ నశించితి గాకిట పల్కు లేటికిన్. 390

మ. అని కోపంబునఁ బల్క నప్పవనుతో నాభూరుహం బింత పె
ల్చన నీ [1]వాఁడెడునంతతక్కువనె బేలా లోకసామాన్యవృ
త్తనికాయంబును నన్ను నొక్కటిగ నిచ్చం జూచితే యన్న న
ల్లనిన వ్వ్యాప్పఁగ నాసమీరణుఁడు హేలాంస్ఫారుఁడై యిట్లనున్. 391

క. ఒకనాఁ డజుండు నీనీడకు డబ్బాటరుగుదెంచుటయు నమ్మే లా
త్మకు వ్రేఁగై మన్నించిన, మెకమెకపడి తిట్లు పలుకు మీ తగ రేపున్. 392

వ. అని పలికి పలుమొగంబుతోడం బోయిన నబ్బూరుగు దలంకి. 393

చ. మనుగడ దప్పనొక్కొ మునిమాటలు గైకొన నైతి నాబలం
బన నది యెంత యుగ్రత మహాబలురాకకు నోర్వఁజాల నా
తని నొకభంగి గెల్తు నని తాఁ దలపోసి హరించె నాకులం
గొనలును జొంపముల్ నిడుదకొమ్ములు రే యుడుగుర్ రయంబునన్. 394

వ. అట్లు తన్నుం దాన విఱుచుకొని యున్నంత వేగుటయు. 395

చ. ప్రతినకు నీడు గా భయదభంగిఁ బ్రభంజనుఁ డేఁగుదెంచి యా
క్షితిరుహముం గనుంగొని యిసీ యిది నాపని నీవ చేసి [2]తి
ధృతి మతి సంతసింపు మిటు తేజముఁ బొందుము నీదుబాంధవ
ప్రతతికి నివ్విధంబుసదుపాయము మేలెఱిఁగింపు పెంపునన్. 396

వ. అని యుల్లసం బాడి సముల్లసదతి నాసదాగతి ననియె నట్లు శాల్మలి పవను
చేత భంగంబు నొంది వగం గుందెఁ బ్రబలునితోడ దుర్బలుండు దొడరి మత్స
రగ్రస్తుం డయిన నపాస్తవిభవుం డగు నని తెల్పు నప్పవన శాల్మలీసంవాదంబు
పుణ్యప్రదం బయినయుపాఖ్యానం బని చెప్పిన. 397

ఆ. పాండవాగ్రజుండు పాపంబునకు నధిష్ఠాన మెద్ది భరతసత్తమాగ్ర
గణ్య దాని నెఱుఁగఁగాఁ జెప్పు మనుడు నా,తనికి భీష్ముఁ డిట్టు లనియెఁ బ్రీతి.

సీ. వినుము పాపముల కెల్లను నధిష్ఠానంబు లోభంబ యది కామలోలతయును
గ్రోధంబు మత్సర ద్రోహంబులును బరధనదారవాంఛలు దైన్యపాటు
వ్రీడాక్షమాసత్యవిముఖభావంబును గలిగించి ధర్మంబు గలఁచి నరునిఁ
బ్రయి మాలి యేమిటి కయినను [3]గర్దించు వానిఁగా సమకట్టుఁ గాన లుబ్ధ

ఆ. జనులఁ దొలఁగి లోభ మనుతిరిం బడనిసత్యవ్రతులను బరమధార్మికులను

---

1 వాఁడెద పంతతక్కువనె. 2 తిమ్మతి నింక సంతసింపు మిటుమన్ననఁ బొందుము. 3 నర్థించు; శోంకించు.

పాపభీతమతులఁ బనిగొను లోభంబుఁ, జెంద నీకు నీదుచిత్తవృత్తి. 399
వ. అనిన విని యజాతశత్రుం డజ్ఞానం బాపదలకును దుర్గతికిని మూలం బని వింద
దాని తెఱం గెఱిఁగింపు మనిన నాపగాతనయుం డమ్మనుజపతి కి ట్లనియె. 400
క. రోషము శోకము రాగ, ద్వేషము లభిమానదర్ప వేగాలస్యా
శ్లేషము లజ్ఞాన మని మ,నీషిజనము సెప్పు మాననీయచరిత్రా. 401
క. విను లోభము నజ్ఞానం,బును సదృశఫలప్రదముల పుట్టును లోభం
బున నజ్ఞానము గావున, జననాయక లోభ ముడుగ సౌఖ్యము లొందున్. 402
ఆ. అనిన ధర్మపుత్త్రుఁ డనఘ ధర్మంబు నా,నాప్రకారగతి వినంగఁ బడు మ
దీయచిత్తమునకుఁ దేటపడంగ వి,శిష్టధర్మ మెద్ది సెప్పు మనుడు. 403
వ. ప్రియం బంది భీష్ముం డతని కి ట్లనియె. 404

భీష్ముఁడు ధర్మజునకు దమంబుప్రభావం బెఱింగించుట.

క. తమతమ కలవడువిజ్ఞా,నముల తెఱవు లాదరించి నానాగతులన్
సుమతులు ధర్మము దెలిపిరి, దమము పరాయణము దీరతమ యన్నిటికిన్. 405
తే. దమము నిశ్శ్రేయసము పుణ్యతమము ధర్మ
సార మది వెలిగా ధర్మసంచయంబు
సిద్ధిఁ బొందునె దమముతో బుద్ధి పొందు
గనినఁ బొందనియున్నతుల్ గలవె యధిప. 406
క. దమముం గడచినసద్ధ,ర్మము లే దని విందు నాశ్రమము లన్నిటికిన్
దమవంతుఁడు గామముఁ గ్రో,ధము లోభము మత్సరంబు దర్పము గెల్చున్.
క. శీలంబు మైత్రి కరుణ య,లోలుపభావము తితిక్షలో నగుమునిలో
కాలంబనీయసద్గుణ,జాలంబు దమంబురూపసంపద యధిపా. 408
క. గుహాయందు నిహిత మనియెడు, మహనీయబ్రహ్మపదము మహితదమత్వో
పహితుం డగువానికి స,న్నిహితం బని చెప్పుదురు మనీషిజనంబుల్. 409
వ. అని విశదంబుగా వివరించె. 410
ఆ. అట్లు దమముమహిమ యాదరంబున విని, యమృతసేవ సేసి నట్లుపోలె
హర్షమయమనస్కుఁ డై భీష్ము నడిగె నా,ధర్మనందనుండు దపమువిధము. 411
వ. అడిగిన నతం డతని కిట్లనియె. 412

భీష్ముఁడు ధర్మజునకుఁ దపంబువిధము సెప్పుట.

క. తపము నిదానము ధర్మ,ప్రపంచమున కెల్ల దానిఁ గ్రమమున వ్రతతం
త్రపరాయణు లొనరింతు ర,ధిప ఫలమూలాంబువృత్తిఁ దృప్తిఁబొరయుచున్.
క. విను మశననిగ్రహము దప, మనునభిధానంబు గలమహాధర్మము త
ద్ధనవంతుచిత్తవశగతిఁ, జను నఖిలస్థావరమును జంగమతతులున్. 414
తే. పంచవిధవృత్తు లగుమహాపాతకములు,లోను గాఁ గిల్బిషము లెల్ల లుంఠితంబు

లగుఁ దపంబున సత్యశౌచాదు లోలయు, నఖిలసిద్ధులు నఱచేత నావహిల్లు.

వ. అనిన విని దేవపితృభూదేవగణంబులు సత్యంబు ప్రశంసించుఁ దదీయస్వరూపం
బును నది దొరకొను తెఱంగును నెఱింగింపు మని యడిగిన నజాతశత్రునకు
శంతనుపుత్త్రుం డి ట్లనియె. 416

భీష్ముఁడు ధర్మజునకు సత్యస్వరూపాదులు సెప్పుట.

క. సమతయు దమముఁ దితిక్షయు, నమత్సరము హ్రీయు ధృతియు ననసూయార్య
త్వములు నహింసా దాన, క్షమాత్యజనసూనృతములు సత్యముమూర్తుల్. 417

క. సత్యాకృతు లగుగుణములు, నిత్యానుష్ఠితసమగ్రనిర్మలయోగ
స్థిత్యభిముఖునకు సులభము, లత్యంతసుఖప్రదంబు లవికార్యంబుల్. 418

చ. కుదురు సమస్తధర్మములకున్ విను సత్యము యోగమోక్షస
త్ప్రదములు సత్యకార్యములు పాప మసత్యముకంటె నొండు లే
దు దలఁప నశ్వమేధములు దొమ్మిదినూఱులు వెండి నూఱునై
యొదవిన నీడుగావు భరతోత్తమ సత్యముతోడ నారయన్. 419

వ. అనిన విని ధర్మతనయుం డరిషడ్వర్గం బేమిట నుదయించు నెట్లు సమయు నెఱిం
గింపవే యనుటయు ననిమిషనదీనందనుండు ధర్మనందనున కి ట్లనియె. 420

భీష్ముఁడు ధర్మజున కరిషడ్వర్గాదులు దెలుపుట.

సీ. మనుజేంద్ర సంకల్పమునఁ బుట్టుఁ గామంబు రూపఱు దేహనిరూపణమునఁ
బరులదోషంబునఁ బ్రభవించుఁ గ్రోధ మక్షీణక్షమాయుక్తిఁ జేసి పొలియు
భూతాస్థిరత్వంబు బుద్ధిఁ గానమి లోభమనఘ జనించుఁ గాంచిన నడంగు
నజ్ఞానమున మోహ మావహిల్లు నధర్మ లేపవర్జనమున లేక తక్కుఁ

తే. గులమునను విద్య ధనమునఁ గలుగు మదము
మరలి వానిపెం పూహింప మ్రంది పోవు
సాత్త్వికుఁడు గామిఁ బొడము మాత్సర్య మిదియుఁ
జెడుఁ గురూత్తమ సాధుసంసేవనమున. 421

క. ఈయాఱింటను సకలా,పాయంబులు మానవులకుఁ బొటిలు వీనిం
బాయంగ జడియ నోపిన, ధీయుతునకు శుభము సద్గతియు సమకూరున్. 422

క. ఇవి దోఁడేళులభంగిం, గవియుఁ బురుషు ధైర్యహానిఁ గనికొని ధైర్యం
బవలంబించిననరుఁ జేరవు వీనికి నిదియ తెఱఁగు రాజవరేణ్యా. 423

తే. అధిప యివి ధార్తరాష్ట్రులయందుఁ జాలఁ
గలిగియుండు నీబుద్ధి నొక్కండుఁ జొరదు
సారధీరతాసంపదుదారమతివి
గాన యింకను నిర్జింతు వీని నెల్ల. 424

వ. అని వెండియు, 425

క. హింసావిహారి యైనన్నృశంసుం డీయాఱుఁ గలుగుజనుకంటెను గీ
డంసప్రదేశలలితో, త్తంసీకరణోపలాఢ్య ధరణీవలయా. 426

క. మే లనుభవించుఁ జుట్టము, లాలోకింపంగఁ గుజనుఁ డదియు నృశంసా
శీలమ పంచి కుడుచునతఁ, డేలోకంబునను జేర్చి యెసఁగ సుఖించున్. 427

వ. అని చెప్పి వెండియు. 428

ఆ. వినుకుటుంబభృత్యజనజీవనంబుఁ ద్రివర్షములకుఁ గల్గువాఁడు నధిక
మొదవినట్టియతఁడు నుర్వీశ యర్హులు, మానసీయసోమపానమునకు. 429

క. క్రతువు లొనరించుభూసుర, తతికిఁ గ్రియాశేషయోగదానాదులు దు
ర్గతిఁ గొఱంతవడిన ధరణీ,పతి నెఱపఁగవలయు వానిఁ బరికించి తగన్. 430

క. ధనధాన్యపశుసమగ్రుం, డనఁ బరఁగెడునట్టివైశ్యుఁ డధ్వరముం జే
యనినాఁడు బ్రాహ్మణాధ్వ,రమునకు నతనిసొమ్ము రాజు పుచ్చి యిడఁ దగున్.

క. కుడువక పెట్టక శూద్రుఁడు, కడునెక్కుడు గూర్చునట్టికనకముఁ గొలుచుం
బుడమిపతి ధర్మకృతులకు, నిడునది సగము గొని మేదినీశ్వరవర్యా. 432

క. విను విప్రులు పేద లగుట, మనుజేంద్రుని బుద్ధిలేమి మాతాపితృభా
వన నతఁడు వారిఁ బ్రోచినఁ, గనుమేలున కెల్ల గలదె కౌరవనాథా. 433

క. ఆమద్రవ్యము మణియును, రామయు శుచు లగుటఁ గాదె రామారత్నా
రామత దగ వగు దుష్కుల, మై మెచ్చుమి దోఁచెనేని ననిరి మునీంద్రుల్.

క. అమృతము విద్యయుఁ బరమహి,తము సేయుటఁ బుచ్చికొందు దానిని దానిన్
సుమతులు విషమువలననైన, మహీశ్వర నీచ మగుజనముచే నైనన్. 435

క. భూపాలక విను పంచమ,హాపాతకకరులఁ బలితు లక్కిడులు ప్రా
ణాపాయాంతప్రతికృతిఁ, బాపుదు రత్యధికపుణ్యపరతను బాయున్. 436

క. యానాసనాన్నపానవి,ధానాదులఁ బలితు బెరసి తాఁ బలితుఁ డగున్
మానవుఁడు దపోముఖధ,ర్మానుష్ఠానములఁ బాచు నక్కల్బిషమున్. 437

క. అనృతము పాతక మగు నై,నను వనితలయెడను బెండ్లి [1]నవ్వున మృతి వ
చ్చిన సర్వధనముఁ జెడుచో, విను మది పాపంబు గాదు విమలచరిత్రా. 438

క. ఏపాపమేని లేనిది, కాపురుషత నొకనిమీఁదఁ గలిగించిన న
ప్పాపము సేసినవాఁ డగు, నాపాలువ యనంగ విందు మార్యులచేతన్. 439

ఆ. తల్లిఁ దండ్రిఁ బాయఁ దగ దకారణమునఁ, బాసెనేనివాఁడు పతితుఁ డాస
నంబు సెజ్జ భోజనము చీర వటుకుమారులకుఁ బ్రీతి నొసఁగఁ బోలియుఁగీడు.

వ. అనిన నట్టియెడం గృపాణరణనిపుణుం డగునకులుండు సకలాస్త్రశస్త్రసార
విశారదుండైన యబ్భాగీరథీసుతునకు సవినయంబుగాఁ బ్రణమిల్లి ధనువుత్త
మాయుధం బని చెప్పుదు రది సర్వజనసమ్మతంబు ధనువునకు బాణంబులకు

1 వాఁడును.

వైకల్యంబు వాటిల్లినయెడం బరవీరప్రహరణంబునకు నాత్మత్రాణంబునకుం గృపాణంబు మేలని యుండుదు నాతలం పెట్టిదియో తెలిసికొనవలయుఁ దత్ప్రభవప్రభావంబులుం దదీయపూర్వాచార్యునిం జెప్పవే యని యడిగిన. 441

భీష్ముఁడు నకులునకు ఖడ్గప్రభావంబు తెఱం గెఱింగించుట.

సీ. అతనికి నాతఁ డి ట్లను బ్రహ్మ జగములు సృజియించి భూతసంసృష్టి సేయ
దివిజమర్త్యాదిజంతువు లమ్మహాత్ముఁ విధించిన తెరువులఁ దిరిగి బ్రదుకు
చుండ దైత్యులు సముద్దండత నన్యాయవర్తు లై సురమునివ్రాతములకు
బాధ లొనర్ప నప్పరమేష్ఠి హిమశైలతటమున వేయువత్సరము లధిక
తే. నియతిమెయిఁ దప మొనరించి నిష్ఠఁ గ్రతువు, [1]సేసె నయ్యగ్నిఁ బుట్టె నశేషలోక
భీతికర మగు నుగ్రంపుభూత మొకటి, ప్రాంశుకృష్ణమై దంష్ట్రలు ప్రజ్వరిల్ల.
ఆ. అప్పు డిలుఁడు మూసె ననిలుండు సుడివడి, వీచె నుల్క లురిలె వెఱఁదలంకు
సురల మొగములఁ జూచి సరసిజభవుఁ డిది, నాదుర్మతము యొండు గాదు వినుఁడు.

వ. ఇది రాక్షసనాశంబునకుం దోఁచినయుత్పాతంబు [2]లోకంబులరక్షింపను రాక్షసుల వధియింపను సాధనంబుగా ఖడ్గంబుఁ గల్పించితి నని పలుక నాభూతంబా రూపంబువిడిచి ఖడ్గాకృతిఁ గైకొని తన మెఱుంగులు దిక్కులఁ దీటుకొనం బొల్చిన.

క. కమలాసనుండు నిజ,చిత్తము భక్తిమయంబు సేసి తలఁచె హరుని ఫా
లముకంటిమంటతో న,వ్యమరవరుఁడు డేఁగుదెంచె నచటికి నెమ్మిన్. 445

ఉ. వచ్చినఁ దత్పదాంబుజనమోవందనపూర్వము గాఁగఁ బద్మజుం
డిచ్చెఁ గృపాణ మవ్విభుఁ డహీనసముద్యమలీలఁ గ్రాలుచుం
బుచ్చికొనంగ నాసభ యపూర్వమనఃప్రమదంబు [3]తోడి పే
రచ్చెరువాటు నొందె నటు లయ్యసిఁ గైకొని మేను పెంచుచున్. 446

తే. హరుఁడు బెట్టుగ నవ్వి పెల్లార్చుటయును
విని సముద్ధతరయమున దనుజకోటి
మునుఁగఁ బఱతెంచి తాఁకిన మునుముకొని వ
ధించి యిల యెల్ల నెత్తుట ముంచె నతఁడు. 447

ఉ. దైత్యుల నిట్లు గీ టడఁచి ధర్మము నిల్పి ప్రసన్నమూర్తిసాం
గత్యము నొంది యప్పరమకారుణికుండు త్రిలోకరక్షణౌ
దార్త్యమునన్ వెలుంగుహరిఁ దద్దయు వేడుకఁ బిల్వఁ బంచి సం
ప్రీత్యభిరాముఁ డై యొసఁగెఁ బెంపుగ నమ్మహనీయఖడ్గమున్. 448

వ. అట్లొసంగినం గైకొని దుష్టదమనం బాచరించుచునుండెడు నవ్విష్ణుండు మహాస్త్రరూపం బగునయ్యాయుధంబు వదంపడి మరీచి కొసంగె మరీచి భార్గవునకు భార్గవుం డనేకమునులకు మునులింద్రునకు నింద్రుండు లోకపాలురకు నొసంగెఁ

---

1 సేయ నయ్యగ్ని. 2 సురల రక్షింపను. 3 తోడఁ జే, రచ్చెరువాటు.

క్రమంబున మనుప్రభృతు లైనమానవేంద్రులు వడసి నిజసంతతికి నిచ్చుచు వచ్చి రందు దుష్యంతుండు భరతున కిచ్చె నాభరతువంశంబునందు ఖడ్గ సంప్రదాయంబు గలిగి వచ్చె నొకమునియనుగ్రహింప ద్రోణుం డధిగమించి కృపున కిచ్చె గృపునిచేత మీ రేవురుం బడసితిరి విశేషించి యీవిద్యయం దత్యంతాదరణవంతుండ వగుటం జేసి దీనివలన వెలసితివి నిస్త్రింశంబునకు నక్షత్రంబు గృత్తిక యగ్ని యధిదేవత గురుండు రుద్రుం డని చెప్ప వెండియు నిట్లను నసి విశసనంబు ఖడ్గము [1]తీక్ష్ణధారంబు దురాసదంబు శ్రీగర్భంబు విజయంబు ధర్మపాలం బన నెనిమిదిపూజ్యనామంబులంబరఁగి కృపాణంబు ప్రహరణంబులలోనం బ్రధానం బై నెగడుచుండు. 449

క. సుమహిత మగునీఖడ్గా,గమ మగుపుణ్యకథ వినఁగఁ గాంచినపురుషుం
డమితయశంబును నధిక,ప్రమదంబును సద్గతియును బడయుఁ గుమారా. 450

క. అని యిట్లు నకులునకు భీ,ష్మునిచెప్పినకథ సుచిత్తమున విని కుంతీ
తనయాగ్రజుండు పురికిం, జనియెడుప్రొద్దగుడు వినయసంభృతుఁ డగుచున్.

వ. సముచితంబుగా నమ్మహాత్ముని వీడ్కొని చని యోగ్యవర్తనంబు లాచరించి వినోదగోష్ఠి నుండి విదురునిం దమ్ముల నుపలక్షించి ధర్మార్థకామంబులయం దుత్తమ మధ్యమాధమత్వనిరూపణంబు సేయుఁడు చూత మని పల్కిన నవ్విభునకు విదురుం డి ట్లనియె 452

ధర్మజునితో విదురాదులు ధర్మార్థకామంబులతారతమ్యంబు సెప్పుట.

క. విను ధర్మంబున ధన మగు, ధనమున సిద్ధించుఁ గామతంత్రం బటు గా
వున మధ్యమంబు నధమము, ధనకామము లుత్తమంబు ధర్మం బధిపా. 453

చ. అనవుడు బార్థుఁ డిట్టు లను నర్థము మూలము ధర్మకామవ
ర్తనముల కట్లు గాకయు విరక్తత నొంది జటాదిధారణం
బునఁ జరియించువారికిని భూవర యర్థము దేహకృత్యసా
ధన మనురేజ్యకణ్వులును దానిన మే లని పూని చెప్పరే. 454

వ. కావున నర్థంబు ప్రధానం బనుటయు నకులసహదేవు లేకవాక్యత ని ట్లనిరి.

తే. అర్థధర్మంబు లితరేతరాశ్రయములు, గాన వానిలో నొకఁడుఁ గడుమానవేంద్ర
జగము [2]వోకలఁ బుచ్చునసంభృతార్థుఁ, డై నవానికిఁ గామమప్రాప్య మరయ.

క. తమలో సరి ధర్మము న,ర్థము నర్థంబునకుఁ గామతంత్రము ఫలరూ
పము గావున నప్పురుషా,ర్థముఁనుం గొనియాడ వలయు ధరణీనాథా. 457

వ. అనిన విని పవననందనుం డి ట్లనియె. 458

క. దధిసారముచందంబున, నధిపా ధర్మార్థసార మగుకామరసం
బధమ మనుతలఁపు సుఖసం,విధానబాహ్య మని నీవివేకమ యెఱుఁగున్. 459

---

1 తీక్ష్ణవర్మంబు. 2 'పోకలఁ' అని పెక్కు ప్రతులు.

క. విను మఱి యలరునఁ దేనియుఁ, గొనుగతి నత్యంతసుఖము గొన నగుఁ గామం
బున నధికసుఖము లొందని, జనుసిరి [1]దాఁ గొల్చు లేనిసస్యము కాదే. 460
తే. అరయ ధర్మార్థకామంబులందు నొకట, నర్థిఁ దగిలినమానవుం డధముఁ డొకటి
మాని వర్తించునాతఁడు మధ్యముండు, నడపు నన్నింటి నుత్తమనాయకుండు.
క. అని యిట్లు పలుకఁ జెప్పఁగ, విని చిఱునవ్వున ముఖారవిందము చెలువం
బెసమడిగా ధర్మజుఁ డి, ట్లను వారలఁ గలయఁ జూచి యాదర మెసఁగన్.
వ. ఏ నడిగిన తెఱంగునకు విదురుని వాక్యంబు సిద్ధాంతంబు దక్కటి వారివచనంబులు
నొక్కొక్కమెయి నాదరణీయంబు లవి యట్లుండె నామతంబు వినుండు. 463
క. భూతములు జరామరణో,పేతంబులు గాన మోక్ష మెదఁ గోరుట మే
లంతతవర్గత్రయసం,జాతమనోదుఃఖభారసహుఁ డగుకంటెన్. 464
వ. అది గోరిన దొరకొను నే యందు మేని. 465
క. మనమున ధర్మము నర్థం,బును గామముఁ గీలుకొనక పొరపొచ్చెము లై
చన సుఖదుఃఖంబుల మద,మును దైన్యముఁ బొందకునికి మోక్షకర మగున్.
వ. అనిన విని వార లందఱు నభినందించిరి మఱునాఁడు నదీనందనుం గొలిచి
యుండి ధర్మనందనుండు నరపతులకు వలయువారును వలవనివారును నెట్టిట్టి
వా రని యడిగిన నమ్మహీపతి కిట్లనియె. 467
ఉ. తాలిమిఁ జేర్చువారలును ధర్మవిధిజ్ఞులు సత్యవంతులున్
లోలత లేనివారు మదలోభనిరర్థకకోపహీనులు
శీలసమేతులుం బలుక నేర్చుట కార్యము కాన్పు పెంపుమై
జాలుట గల్గుభృత్యులును సంపద సేయుదు రాత్మభర్తకున్. 468
ఉ. క్రూరుఁడు లోభియున్ శఠుఁడుఁ గొండియుఁడున్ జడుఁడుం గృతఘ్నుఁడున్
నేరనివాఁడు బొంకరియు నిందకు నోర్చునతండుఁ బందయున్
ధీరత లేమి దుర్నయమతివ్యసనత్వము గల్గువారలుం
జేరిన నున్కి భూపతికిఁ జెట్ట యొనర్చు నరేశ్వరోత్తమా. 469
క. ఒప్పనిగుణములఁ బరఁగెడు, నిప్పురుషాధములలోన నెల్లఁ గృతఘ్నుం
డొప్పఁడు గాన నిట్లగుటం, జెప్పెదు నితిహాస మొకటి సెప్పెద నధిపా. 470
వ. అది కాశ్యపగౌతమాఖ్యానం బనం బెద్దలగోష్ఠిం బ్రవర్తిల్లు. 471

భీష్ముఁడు ధర్మజునకు నాడీజంఘునిచరిత్రంబు సెప్పుట.

చ. విను మొకబ్రాహ్మణుండు కులవృత్తము [2]పెంపుఁ దొఱంగి బోయదా
ని నొకతె గర్తిఁ జేసికొని నెమ్మిఁ గిరాతులఁ గూడి వేఁటకుం
జనుఁ దిను మాంస మద్దురితసక్తుఁడు భోగపరుండు గావునన్
ధనము ఘటింపఁగాఁ దగువిధం బని చూచి వణిగ్జనంబుతోన్. 472

1 యొనుకొలుచు లేని; యొనుకోలు లేని. 2 లెల్లఁ...గల్సి; గల్చి.

వ. చెలిమి సేసి కొందఱు గోమట్లు బేహారంబువెంట దేశాంతరంబునకుం జనఁ దానును వారితోడం గూడి పోవం బోవ గిరిగహనదుర్గమస్థలంబున నొక్కవనగజంబు. 473

ఆ. సాతులోని కుఱికి జనముల నున్నద, లీల నేలఁ బెట్టి కాలఁ జమరఁ
జొచ్చుటయును భీతి విచ్చి నల్దిక్కులఁ, బఱచి రెల్లవారుఁ బటురయమున.

క. ఆయనయుఁ గాందిశీకుం, డై యుత్తరదిక్కు వాటె నతిదూరముగా
నాయెడ నొకమార్గము గని, పోయెను దాను నట పోవఁ బోవం గెలనన్.

తే. పొదలతఱచున జొంపమై పొడవుఁబఱపుఁ, గలిగి నట్టుచఁదనమునఁ జెలువుమిగిలి
యున్నవటభూరుహముఁ గని యుల్లమచట, నిలువఁ గోరిన నామ్రానినీడఁ జేరి.

క. వనలతలకుసుమగంధము, గొనిసుడివడుగాడ్పు దప్పిఁ గొండొక దేర్పం
దను పొరునచటఁ గూర్చుండె నతం డట్లుండ నచ్చటికి లలితగతిన్. 477

వ. ఒక్కమహాబకంబు వచ్చె నది పద్మభవునకుం బ్రసాదపాత్రం బగుచు నాడీజంఘుండను రాజధర్ముండను నుపేళ్లం బరఁగు నాకొక్కొరకు నమ్మఱ్ఱి నివాసంబై యుండు నప్పక్షి యట్లేతెంచి యవ్విప్రుని గాంచి ప్రియంబు దలకొను చూడ్కి నాదరించి. 478

క. ఎందుండి యేమిపనికై, యెందుల కరిగెదవు భూసురేశ్వర ప్రీతిం
బొందితి నినుఁ గని తగియెడు, నింద వయితి నాకు నీదువిధముం జెపుమా. 479

వ. అని యడిగిన నతం డేను మధ్యదేశీయుండ గౌతముండ నొక్కమహనీయచరిత్రునిపుత్త్రుండ నాలస్యంబున వేదాధ్యయనాదివిప్రకర్మవిరహితుండనయి కామలోలత్వంబున బోయత యిల్లాలుగా బోయలం గలసి యుండి పేదఱికంబునకు నలసి [1]బేహారంబువెంట నొక్కసాతుం గూడి పరదేశంబున కరుగుచోట గిరిగహనదుర్గమప్రదేశంబున. 480

క. వనకరి యొక్కటి యాసా, తునకుఁ గవిసి జనచయంబుఁ ద్రుంపఁ దొడఁగుడుఁ గ
విను మెల్లవారునుం గను, కనిఁ బఱచిరి భీతి నేను గానకభూమిన్. 481

ఆ. పఱచి దిక్కు దప్పి భాగ్యంబుకల్మి నీ, దైవనిలయమునకు నరుగుదేరఁ
గంటి ననిన మేలు గాక నీదారిద్ర్య, మపనయింతుఁ జింత యపనయింపు. 482

వ. అంతకు నియ్యాతిథ్యంబుఁ గయికొను మని రుచిమంతంబు లగుమందాకినీమీనంబులు సుపక్వంబులు సేసి మధురంబు లగువన్యఫలంబులు దెచ్చి తృప్తియగునట్లుగా నతనికి నాహారవిధి యొనర్చి రాత్రి యగుటయుం బల్లవపుష్పసాంద్రం బగుశయనంబు గల్పించి యబ్బకపతి యద్ధరణీసురునితోడి సముచితసల్లాపంబులను సుఖనిద్రను నారాత్రి గడపి వేగుటయు నవ్విప్రు నాలోకించి. 483

క. విను మిత్త్రుండును రజతముఁ, గనకము బుద్ధియును నాల్గు గారణములు మ

1 బేహారులవెంట.

ర్త్యునిదారిద్ర్యము వాయుట, కని దేవగురుండు సెప్పె నన్నిటిలోనన్. 484

క. మిత్రుం డెక్కడు కాశ్యప, పుత్రుఁడ నగు నేను నీకు భూసురవర స
న్మైత్రి యనుష్ఠించెద నటు, పాత్రము గాకుండు దే యపారశ్రీకిన్. 485

తే. నాసఖుండు విరూపాక్షనామధేయుఁ, డతనిపురము మధువ్రజమదియుమూఁడు
యోజనము లిచ్చటికి దాని [1]కుల్ల తెరువు, వట్టి పేచని యాదైత్యభర్తఁ గనుము.

క. కాంచి యతనితో నేఁ బుత్తెంచితి నని చెప్ప మతఁ డతిప్రీతుం డై
కాంచనమును రత్నంబులు, సంచితుగాఁ జేసి యిచ్చు నప్పుడ నీకున్. 487

క. అని యప్పారిదెస సెప్పినఁ, జని యాతం డతనిఁ గాంచి సముచితభంగిన్
వినిపించె రాజధర్మున, కనుగల మగుసఖుఁడ ననియు నతనిపనుపునన్. 488

తే. అరుగుదెంచితి ననియు ధర్మార్థ ననియు
నిట్లు వినిపించుటయు రాక్షసేశ్వరుండు
దేఱకొనఁ జూచి యాత్మనిష్ఠాఁ డధముఁ
డగుట దోఁచుచు నున్నది యడుగ వలయు. 489

వ. అని తలంచి. 490

క. కులమును విద్యయు వృత్తముఁ, గలరూ పెఱిఁగింపు మనినఁ గలఁగక తన్నుం
దెలియంగఁ జెప్పె విప్రుం, డలఘుం డగునసురపతియు నవికృతుఁ డగుచున్.

క. ఇతఁ డెట్టిఁ డైన నే మగు, నతనికి సఖుఁ డట్టి బక మహాత్మసఖ్యం
బితనిం బాత్రముఁ జేయదె, యితనికిఁ దృప్తి యగునట్లు లిత్తు ధనంబుల్. 492

వ. అని నిశ్చయించి యతనికి నాహార[2]సంఛాదనంబులు సమీచీనంబులుగా నిర్వర్తిం
పఁ దగువారి నియోగించి మఱునాఁడు కార్తికపౌర్ణమాసియైనభూసురసహస్రం
బులు దనగృహంబునం బసిండిపళ్లెరంబుల భోజనంబులు సేయను బహుళదక్షి
ణలు ప్రతిగ్రహింపనుం గలనైమిత్తికక్రియానుష్ఠానంబులు గలిగిన నమ్మహాజనం
బులలోఁ గలపి యత్యంతాదరంబున. 493

క. మహనీయబహుళపూజా, సహితంబుగ భోజనంబు [3]సంతృప్తిగ న
మ్మహితాత్ముండు నడపి దు, స్సహభారము గాఁగఁ గనక రాశియు మణులున్. 494

చ. కుడిచినపళ్లెరంబున నకుంఠితహర్షముతోడ నిచ్చినం
గడు ముద మంది యెత్తికొని గాఢభరంబున వ్రార్చి మోవఁగా
మెడయును వీపు మూఁపులును మిక్కిలినొవ్వఁగఁ గొంకు వోవ నె
క్కుడుపస నేగుదెంచెఁ గని కొక్కెర సమ్మద మంద మఱ్ఱికిన్ 495

తే. అట్లుసంతోషమునఁ దేలి యతని డప్పి, వోవ బకవల్లభుఁడు పక్షపుటయుగమున
నల్ల వీచి యాహారసమర్పణంబు, సేసి నిసి యైన సుఖనిద్ర సేయు చుండ. 496

1 కున్న తెరువు. 2 సభారంబులు. 3 సంప్రీతిగ.

నాడీజంఘుఁడు దుష్టబ్రాహ్మణుచే మృతుం డై మరల జీవించుట.

వ. ఆదుర్బ్రాహ్మణుండు దనరేపటిపయనంబునకు నాహారంబు చింతించి యిమ్మహా బకంబు శరీరంబు క్రొవ్వి యున్నది దీనియందు మాంసంబు సాలం గల దిది యేమఱి నిద్రవోయెడుఁ జావ నడిచి చెండికొని పోయెదం గాక యని పాప నిశ్చయుండై చీర సక్కం గట్టికొని యొక్క కాష్ఠంబు గరయుగంబునం జక్క నమర్చికొని. 497

క. అందంద మెడయుఁ దలయు న,మందాటోపమునఁ బెక్కుమాఱు లడిచి చా
వుం దెలియఁ జూచి యలరెడు, డెందముతో నీఁక లన్నిటిని వెస[1]నూడ్చెన్.

తే. [2]ఊడ్చి బొందువు వ్రచ్చి పే వురివి నంజు
డంతయును బుచ్చి పొదుకగా నమరఁ గట్టి
కొనుచు వేగుఁ బో కగుటయుఁ జనియె నట్టి
సమయమున మేలుకని దనుజప్రభుండు. 499

క. పాల వలచె నేమిగీడొకొ, కలిగెడు నని తలఁచి మనసు గలఁగఁగఁ దనవా
రలతోడ నుగ్గడించుచుఁ, జలియించుచు నుండఁ బ్రొద్దు జా మెక్కుటయున్.

వ. రాజధర్మునిం దలంచి. 501

ఉ. నిచ్చలు వచ్చు రేపకడ నెయ్యమెలర్పఁగ మత్సఖుండు నేఁ
డిచ్చటి కేల రాఁడు గుణహీనత విప్రునియందుఁ గల్మి నా
యిచ్చఁ దలంచితిం దులువ యేమి దలంచెనొ యక్కటా మఱిం
బొచ్చెము లేదు నమ్ము బకపుంగవుఁ డెట్లగునొక్కొ దైవమా. 502

క. అని తూర వగచి యారయఁ, బనిచెం బని గఱపి భటులఁ బలువుర వారుం
జని బకముడొక్క యేర్పడఁ, గని యతనికిఁ జెప్పి పుచ్చి కడువేగమునన్. 503

వ. అవ్విప్రునిచొప్పు వట్టి. 504

చ. పరిమెయిఁ బాఱి వానిఁ గనిపట్టి వడిం బెడగేలు గట్టి తె
చ్చి రసురభర్త సూచి యిటు నేరఁగఁ దే వల దీకృతఘ్ను నిం
బొరిగొని వే తినుం డనినఁ బోకడ మాలిన వారమయ్య యి
ద్దురితశరీరముం దినఁగ దోసము మా కని వార లొల్లమిన్. 505

వ. అతండు. 506

క. తినుఁడు తినకుఁ డొం డే మైనను జేయుఁడు వీని నేల నాముందటికిం
గొని వచ్చితి రని పలికిన, దనుజులు వురి వెడలఁ దెచ్చి తద్గాత్రంబున్. 507

క. పెడగోఁతల నెత్తు రొలుకఁ, బడఁ ద్రోచిన వచ్చి కుక్కపదువు వెనుకకుఁ
జడిసెఁ గబళింప నొల్లక, కడుపులు నకనకఁబడంగఁ గౌరవముఖ్యా. 508

వ. అని చెప్పి భీష్ముండు. 509

1 నూచెఁ. 2 ఊచి బొందువు .. పే నురివి.

క. విను మది యట్టిద కుక్కలుఁ, దినఁగా రోయుం గృతఘ్ను దేహామిషమాంసం
బని చెప్పు నాగమంబులు, మనుజేశ్వర తెల్ల మయ్యె మన కిచ్చోటన్. 510

వ. అని పలికి వెండియు ని ట్లనియె. 511

క. పురపురఁ బొక్కుచు బకపతి, కరంకముం దేరఁ బనిచి గారవమున నె
య్యురుఁ దాను నగ్ని యిచ్చి య,సురపతి యున్నంత వచ్చె సురపతి నెమ్మిన్.

క. కని యతఁడు సంభ్రమంబును, వినయంబును బెరయ గారవించి యడిగె నా
తని రాజధర్మ నీవె, యని దైన్యము దోఁప వగచి యశ్రులు దొరఁగన్. 513

వ. అడిగిన నమరవిభుండు నీసఖుండు చతుర్ముఖునకు సఖుం డగుట యెఱుంగవే
వానికి భగవ నేల యవ్వారిజాసనుండు దనపాలికి ననుదినంబు వాఁడువచ్చుటం
గోరుచుండుం గావున 514

క. పలుమాఱును రామికి ను,త్తలపడియెను దాన నిట్టిదశ నతఁ డొందెం
జెలి యగుట నితనిడొక్కను, నలఘువిధిఁ వహ్ని యిచ్చి తది మేలకదా. 515

వ. అ ట్లగ్నిసంస్కారంబు సేసి నీవు వచ్చినయనంతరంబ తచ్చితాసమీపంబున 516

క. కడు నర్మిలిఁ గ్రేపుం జను, గుడుపఁ దొడఁగె నొక్కసురభి[1]గుఱుపా ల్బెరయం
బడునత్సవక్త్ర ఫేనము, సుడిగాలిం దూలి పడియె సొదపై ననఘా. 517

వ. దానం జేసి యన్నాడీజంఘుండు సంజీవితుం డయి యెప్పటియట్ల యొప్పెడు
నాకారంబుతో నరుగుదెంచు చున్నవాఁ డి ట్లగుటకుం గారణంబును నద్దేవుని
దివ్యచిత్తంబు మహానుభావంబ. 518

క అని చెప్పె నంత బకపతి, సనుదెంచెను దనుజపతికి [2]సమ్మద మెసఁగన్
మును వాసవుఁ డజువాక్యము, నన పాశనిబద్ధుఁ జేసినాఁ డవ్విప్రున్. 519

క. ఆనాడీజంఘుండును, దాని నెఱిఁగి భూసురునకుఁ దనకతమున న
ద్దీనదశ యగుట కోర్వక, వానివిడుపు గోరి వేఁడె వరముగ నింద్రున్. 520

చ. అతఁడును దివ్యబోధమున నాసమయంబున బ్రహ్మసత్కృపా
న్వితుఁ డగు తేర్పడం గని వినీతతముం డగు రాజధర్మ వాం
ఛిత మొనరించె విప్రునకుఁ జేర్చిరి తెచ్చినవారు తద్ధన
ప్రతతియు దైత్యనాయకుఁడు వంప బకాధిపుఁ బ్రస్తుతించుచున్. 521

వ. అవ్విప్రుండు ధనసంచయంబు మోచికొని మరలి మరలి చూచుచు సంభ్రమం
బునం బోయెఁ దదనంతరంబ. 522

క. సురపతియుఁ ద్రివిష్టపమున, కరిగె బకాధీశుఁడును నిజాలయమునకుఁ
గరిమంబు మెఱయఁ జనియెం, బరితుష్టుం డగుచు దైత్యపాలుం డనుపన్. 523

క. అని చెప్పి తాత యి ట్లను, మనుమనితో నాదరమున మఱియును బ్రహ్మ
ఘ్నునకును నిష్కృతి గలుగును, వినుము కృతఘ్నునకు లేదు విమలచరిత్రా.

1 గుఱిపా ల్బెరయం; గుచివా ల్బెరయం; గురువా ల్బెరయం. 2 సంతస మెసఁగన్.

క. ఆరయ మిత్రద్రోహము, దారుణ మగుపాతకము గృతఘ్నతకంటెన్
వైరము గొని విడువవలయు, నారెండుదెఱంగులవారి నాప్తులనైనన్. 525

క. మిత్త్రుం డైహికములు నా, ముత్రికములు నైనభద్రములు దలకొలుపున్
మిత్రధనంబులలోనను, మిత్త్రుఁడ యెక్కుడనుమాట మెత్తురు ప్రాజ్ఞుల్. 526

క. ఉత్తమకులజుఁడు సుగుణా,యత్తుఁడు సస్నేహమతియు నగుమిత్త్రునకుం
జిత్త మెలర్పఁ దెఱంగున, [1]బొత్తు మనఁగ వలయు శుభముఁ బొంద నలసినన్

వ. అని యిట్లు కృతఘ్నతయు మిత్రద్రోహంబును నధికపాతకంబు లగుటయు
సన్మిత్త్రుం బాటించుట శుభంబుఁ జేయుటయు భీష్ముండు భీమాగ్రజునకుం
జెప్పె ననిన విని యయ్యుత్తమపురుషులయడుగులును నుత్తరం బిచ్చుటలును
నింత లెస్సలై చెల్లెడునే యటమీఁదఁ జెల్లినతెఱఁగు లెఱింగింపు మనుటయు.

చ. స్మయభయదర్పితక్షుభితసామజమర్దనరక్షణక్రియా
శ్రయణవిలాసభాసురభుజాచరణప్రణతామరప్రజా
జయ [2]విభవప్రభుత్వధనసంపదుదాత్తచరిత్రకీర్త్యపా
నయనకృతార్థసేవకజనా మునిసంభృతయోగపూజనా. 529

క. తరణిశశినేత్ర జగదుప,[3]కరణాచణచరిత్ర బోధగాత్ర తపస్సం
భరితశమమునిమనోజ్ఞా,భరణీయప్రాజ్ఞ విశ్వభారవిధిజ్ఞా. 530

మాలిని. వరదచరణశీలా వైకృతాగమ్యలీలా
విరతినిరతసేవ్యా వేదవిద్యావిభావ్యా
నిరవధికవిభూతీ నిశ్చయాతీతరీతీ
భరితకరుణదృష్టీ భక్తమాధ్వీకవృష్టీ. 531

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బైనశ్రీమహాభారతంబున శాంతిపర్వంబునందుఁ
దృతీయాశ్వాసము.

1 బొత్తున మనవలయు. 2 విజయ...ఘన. 3 కరణీయచరిత్ర.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

శాంతిపర్వము, చతుర్థాశ్వాసము.

శ్రీశ్రితవక్షస్స్థలగౌ
రీశ్రితవామాంగసుభగరేఖాసంప
త్స్వాక్రాంతతనూలలిత స
మాశ్రితజననిత్యఫలిత హరిహరనాథా. 1

భీష్ముఁడు ధర్మజునకు సర్వోత్తమం బగు ధర్మంబు సెప్పుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు బహుప్రకారంబుల శాంతనవుండు వివరింప రాజధర్మంబులు విని ధర్మనందనుండు దమ్ములుం దానును బ్రియంబందె నమ్మందాకినీనందనుం డతనితో నాయెఱింగిన తెఱంగునం బ్రజ్ఞాకరంబు లగువాక్యప్రకరంబు లుపన్యసించితి నింక నేమి విన [1]నిచ్ఛసేసెద వనిన నాదేవవ్రతునకు నన్నరదేవోత్తముండు వినయం బెసఁగ వినతుం డై. 2

క. రాజోచితధర్మంబుల, యోజ విశదభంగిఁ జెప్పి తుజ్జ్వలవిసర
త్తేజోధన నాకు సకల, భూజనపరమహితధర్మముం దెలుపు దయన్. 3

క. ఉత్తమ మెయ్యది నావుడు, నత్తటినీనందనుఁడు సమాదరసమ్య
క్చిత్తుఁ డగుచు నక్కురుభూ,పోత్తమునకు నిట్టు లనియె నుర్వీనాథా. 4

తే. విను మనేకవిధంబుల విస్తరిల్లు, ధర్మములయం దొకండును దలఁప నిష్ఫ
లంబు లే దాత్మమోక్షావలంబి యైన, ధర్మ ముత్తమ మండ్రు తత్త్వజ్ఞు లధిప.

క. ప్రియములు నప్రియములును హృ
దయమునఁ బొరయమియ మోక్షదం బగుధర్మం
బయమహితా తదొబ్బధవి
షయ మగునితిహాసముం బ్రసన్నాకృతిగన్. 6

వ. చెప్పెద నాకర్ణింపుము [2]సేనజితుం డనురాజు పుత్త్రశోకార్తుం డయి యున్న యెడఁ దదాప్తుం డగువిప్రుం డతని కిట్లనియె. 7

---

1 బృచ్ఛసేసెద. 2 సేనజిత్తనురాజు.

క. ఇది యేమి శోకమున వం,దెదు పుట్టినవారి కెల్లఁ దెరు వారయఁ గా
నిదియె భవత్సుతుఁ డోకనికె, వదలు వనట మూఢునట్లు వనరం దగునే. 8

వ. అనిన విని యజ్ఞసపతి నీ వేమిటం జేసి వగవు వారిం తనవుడు నతం డతని
కి ట్లనియె. 9

క. కదియుం గాష్ఠముఁ గాష్ఠము, నదిలో మఱి కొంతసేపునకుఁ బాయును నె
మ్మది నట్లుగఁ దలఁపఁగ వల,వదె పితృపుత్రాదిబంధువర్గము నధిపా. 10

క. తనకుం దా నెర వనినను, విను బంధులు సతమె [1]యన్వివేకంబున నే
జనులఁపయిఁ జేయ నర్మిలి, నను వగ వొంద దది కారణముగ నరేంద్రా. 11

క. నరనాథ సుఖము దుఃఖముఁ, బరువడి మెయిఁ బొరయుఁ గాక పన్నుగ నరునిం
బొరయునె యందొక్కటి యవి,పొరసిన వల దూఁద మోదమును ఖేదంబున్.

క. ఇది నాయది యనునూఁత, న్మది నెయ్యది పట్టుకొల్పినను వాసిత మై
తుదిఁ జేటు నొంది వానికి, నది శోకము నావహించు నత్యంతంబున్. 13

క. వినుము పురాతనజన్మం,బునఁ జేసినయట్టికర్మములఫలములు ప్రా
జ్ఞునినైనఁ బొందు వానికి, మనుజేశ్వర మందు ధైర్యమహిమయ చుమ్మీ. 14

క. పరమసుఖము దృష్ణ యుడుగు, టరయఁగ ని ట్లగుట పింగళాలాపములం
బరిబోధిత మగు ధరణీ,శ్వర చెప్పెదఁ దెలియ వినుము వాని తెఱంగున్. 15

వ. పింగళ యనువేశ్య దనుకూర్చువానిరాక వార్చి పెద్దయుం బ్రొద్దు వోవునంతకు
నుండి వాఁడు రా కుండుటయును. 16

ఆ. ఏను వేఁదు ఱగుడు వాని నిర్వేఁదుఁజ, [2]పట్టఁ జదురు గలదె భ్రాంతి దొఱఁగి
యొంటికంబ మొప్పునింటివాకిళులు దొ,మ్మిదియు నెఱయమూసి నిదురవోదు.

క. పొంతకు వచ్చినవానిన, కాంతునిఁగాఁ గొనుచు నొరునిఁ గాంక్షింపక యే
నెంతయు నూఱడి మనమునఁ,జింత యొకఁడు లేక యున్నఁ జెందు సుఖంబుల్.

క. ఆశయ యింద్రియజయము వి,నాశముఁ బొందించుఁ గావునం దొఱఁగెద నే
నాశను సౌఖ్యము నిచ్చు [3]ని,రాశయ యని పలికి యట్టి దై నిద్రించెన్. 19

వ. అని విప్రుం డుపదేశించినవాక్యంబులం గలంక దేఱి సేనజిత్తు సుఖి యయ్యె నీ
వును నందలితాత్పర్యం బనుసంధించి శాంతి నొందు మని చెప్పినఁ గుంతీతన
యాగ్రజుండు శాంతనవుతో భూతక్షయావహం బగు కాలం బతిక్రాంతం బగు
చున్న యది యట్లుండ జనంబుల కెయ్యది కర్తవ్యంబు లుపదేశింపు మనిన నమ్మ
నుజపతిం బ్రీతిం గనుంగొని యమ్మహాత్ముండు పితాపుత్రసంవాదం బను
నితిహాసంబు గల దాకర్ణింపుము దాన నీయడిగినయది దేటపడు నని పలికి
యి ట్లనియె. 20

---

1 యవ్వివేకంబున. 2 పట్టఁ జదువు గలదె; పట్టి చదువఁ గలదె. 3 ని,రాశత.

మేధావి యను బ్రాహ్మణకుమారుఁడు దనతండ్రితోఁ జేసిన సంవాదము.

సీ. వేదవిదుం డగువిప్రనందనుఁ డొకఁడు మేధావినామకుఁడు మేధావివరుఁడు
సత్సమయంబున జనకుతో నాయువు జనులకు వేగంబ చనుచు నుండు
దీనిపైఁ గను పెట్టి ధీరత దలఁకొల్పి మేలు వాటిల్ల నెమ్మెయిఁ జరింపు
వారలకో యనపుడు వానికి ని ట్లనుఁ దండ్రి యాలును నపత్యంబుఁ గలుగు
ఆ. లెఱుఁగు నడపి యజ్ఞకృత్యప్రనిష్ఠుఁ డయి, శమము నొంది కాననమున కేఁగి
సౌమ్యవృత్తి ముక్తి సాధించి మృత్యువు, నలఘునియతి గెలువవలయు ననఘ.
వ. అనిన విని మేధావి దండ్రి కి ట్లనియె. 22
సీ. నిక్కమ కాలంబు నీకుఁ గొంత గలట్లు పలికెదు నీవు గర్భంబు సొచ్చి
నప్పటనుండియు నన్వేషణము సేయుఁ గొనిపోవుటకు మృత్యువని యెఱుంగు
మివిరెడు [1]నీటిమీనవు గావె యారవుత్రాదిసక్తుం డగునతనిఁ గాన
నమున సుప్తుం డైనయనుఁ బులి గొనుపోవునట్టులు సూ మృత్యు వపహరించుఁ
తే. జేసినది సేయుచున్నది సేయవలయు,నది యనం గలకార్యంబులందుఁ దగులు
వాని మృత్యువేపునఁ దనవశముఁ జేయుఁ,గాన కాలంబు [2]నేమనఁగాదు తండ్రి.
క. భీరుఁడు శూరుఁడు జడుఁడు వి,శారదుఁ డబలాత్మకుండు సబలుం డన లే
దేరి నయిన మృత్యువు దు,ర్వారం బై యపహరించు వైదికవర్యా. 24
క. విను సంసృతి మృత్యువుపు, ట్టనఘా నిస్సంగవృత్తి యమరగృహము నె
ట్టన నిట్లగుటం గనికొని, తునుముము సంసారరజ్జు దురితవిదూరా. 25
క. అమృతము మృత్యువు నన స,త్యము మోహము గాన విను మహాత్మా యే స
త్యమునన మృత్యువు గెల్చెద, సముసుఖదుఃఖుండ నగుచు శాంతిపరుఁడ నై.
తే. నాకుఁ బ్రజ గతి నిచ్చు ననంగ వలదు, దేవ ప్రజనయి పొడమెదఁ గానయేను
నన్నుఁ గనుచున్నదది మోక్షణంబు సేయు, నాశ పడనట్టులగుటఁ బ్రజాభియుక్తి.
క. విను పశుయజ్ఞము హింసన, మనంతఫలదంబు గా దహంకృతిసహితం
బనఘా వాఙ్మనస [3]నియమ, మనుయాగం బిచ్చు నవ్యయానందంబున్. 28
వ. కావున నీవును. 29
క. కామక్రోధాద్యము లగు, నీమానసవికృతు లుడిపి యేకాంతగుహా
రాముఁడ వై నిను వెదుకుట, సూ మేలొం డెల్ల నుడుగు సులభవివేకా. 30
క. అని పుత్త్రుం డుపదేశిం,చిన జనకుం డట్ల చేసి చెందె సుఖంబుల్
మనుజేంద్ర యవ్విధముఁ గని,కొని యుండుము సత్యధర్మకుశలత్వంబున్. 31
వ. అని చెప్పిన నజాతశత్రుండు శంతనుపుత్త్రునితో జగంబున ధనవంతులు నధ
నులుం గలిగి యుండుదు రు వారలలోన సుఖు లెవ్వరు దుఃఖు లెవ్వరని యడిగిన
నక్కురుపితామహుండు శమ్యాకుం డను నొక్క శాంతిపరాయణబ్రాహ్మణుండు

1 నిట్టమీనవు; నింటమీనవు. 2 నేమఱఁ. 3 యమం, బను.

సంసారంబు వదల విడిచి క్రూడు సీరకు నపసి యుండునట్టివాఁడు దొల్లి నాకడకు
వచ్చి గోష్ఠీప్రసంగంబున నుపదేశించినవచనంబులు గలవు వాని వినుము విభవ
తృష్ణాప్రశ్నంబునకు నుత్తరంబు లై యుండు నని పలికి యి ట్లనియె. 32

తే. ధనము కలిమియు లేమియుఁ ద్రాసునందు, నిలిపియెత్తంగ ములుసూపె నిర్ధనత్వ
మెక్కు డై దానిదిక్కున నెట్టు లన్న, వినుము గుణదోషములభంగి విస్తరింతు.

క. ధనము గలవాఁడు మృత్యువ, ధనమున నున్నట్లు భయము దనచిత్తమునం
దనుకఁగ నుల్లల నుపుకును, విను శిఖచోరాదిముఖ్యవిషయాపదకున్. 34

క. కోపంబును లోభంబును, నేపారి మనంబు గలఁప నెప్పుడుఁ జింతా
తాపంబు నొందు సధనుం, డాపద గా కవ్విధము సుఖావహ మగు నే. 35

క. ఎచ్చోట నైన నధనుఁడు, విచ్చలవిడి నుండు లేదు వెఱపించుకయుం
బోచ్చెపుఁజందం బొల్లఁడు, మెచ్చరె సుర లైనఁ బలుకు మృదు వై యుండున్.

క. లోకముచందము గనికొని, యీకానఁగ నగుధనాడు లెల్లను గాల
వ్యాకులతఁ బొందఁ గలయవి, గాకుండమి యెఱిఁగి విడువు గడుఁ జదు రెండున్.

క. ధనవత్త్వము దుఃఖకరం, బని కని తత్కాంక్ష విడుచు నతని కధనతా
జనితాత్మాధీనత్వం, బనుపమసౌఖ్యంబు సేయు నక్షీణముగన్. 38

భీష్ముఁడు ధర్మజునకు మంకి యను బ్రాహ్మణుని చరిత్రంబు సెప్పుట.

వ. అని చెప్పె ననిన విని ధర్మతనయుండు పితామహునితో ధనతృష్ణాభిభూతుం
డగు పురుషుం డేమిట సుఖి యగు ననుటయు నయ్యమరనదీనందనుండు ధనా
ర్జనంబుతోడి విసువుటం బుట్టినవిడుపున సుఖంబు గలుగు నయ్యర్థంబుఁ దెలిపె
డునది యొక్కయితిహాసంబు గలదు విను మని యి ట్లనియె 39

సీ. మంకి నాఁ బరఁగుబ్రాహ్మణుఁడు ధనేచ్ఛ మై వర్తించు శిక్షింప వలయునట్టి
గుజ్జుదోయిని జట్టిగొని ప్రీతి లంకించి యుండ లంకియతోన గండు మీఱి
పాఱె నక్కొడియల్ పడి యున్న గనపలొ ట్టెనుంగు పై నవి యెగసి పఱవ
నుభయపార్శ్వంబుల నురిపోసిన ట్లవి వ్రేలి చచ్చినఁ జూచి విప్రుఁ డడలి
తే రత్నములుఁ బోనివత్సతరంబు లకట
వ్రేలు చున్నవి లోట్టెన్గువెంటఁ దవిలి
యనుచు నిర్వేద మొంది యి ట్లనియెఁ దన్నుఁ
గరుణతోడఁ గనుంగొనునట్లతోడ. 40

తే. సారమతిఁ బరికింపంగఁ బౌరుషంబు, కంటె దైవంబు ముఖ్యంబు గార్యసిద్ధి
కెచట నేనియుఁ బౌరుష మెసక మెసఁగె, నేని యది దైవదత్తంబ యింతనిజము.

వ. కావున. 42

క. మనమునకు సుఖము గోరెడు, జనులకు నర్థక్రియావిశారదభంగుల్
పానుపడ విడిచి భరము లే, కునికియ యూహించి చూడ నుర వెబ్బంగిన్.

వ. అని పలికి యుద్దామం బైనకామంబు విడుపు వడ కున్నఁ జిత్తంబునకు నిర్వృతి గలుగు నే యనువిచారంబు పుట్టి తదీయోత్సారణం బూహించి యాచిత్త ధర్మంబు నుద్దేశించి 44

క. నీమూలం జే నెఱిఁగితిఁ, గామమ సంకల్పమునన కలిగెదు సంక
ల్పమర్శరహిత మగుచే,తోముద్రం దాల్తు నేను దుది యది నీకున్. 45

వ అని కామం బనునది గోర్కి గావునఁ గోర్కి యొప్పమి దేటపఱుపం దలంచి

తే. సొమ్ము గోరినయంతన సుఖము గలుగ,దది యుపార్జింపఁగా సిద్ధి యగుట నిజమె
కలిగెనేని యనేకచింతల నొనర్పుఁ, జెడుటచావుతోఁదుల్య[1]మయ్యెడుమయేల.

వ. ఇచ్ఛానిరసనంబు సుఖం బని వెండియు. 48

క. శోకశ్రమతృష్ణలకుఁ, నీకలిమియ మూల మగుట నీ కగపడువాఁ
డేకర్తవ్యము గానం, డో కామమ నిన్నుఁ దొఱఁగి యుండెద సుఖినై. 49

క. నీ వాసపఱుప ధనములు, గావించెదఁబో [2]వినాశకముల నుడుపఁగా
నీవశమె [3]కాన నీచెపు, తేవగపుం దేదు పెనుప దే దైన్యంబున్. 50

చ. సులభ ము దుర్లభంబొ యని చూడ నెఱుంగవు గన్న దానిపై
నలముదు కామమా యిడుమ లందఁగఁ జేయుదు నింపు లేమిటం
గలుగదు నీకు నీతెఱఁ గగాధపాతలభంగి నీవు స
న్నొప్పలమునఁ బాప కుండి నినుఁ బుచ్చెద బచ్చెనరూపుపోకులన్. 51

తే. ధనము చేటున విసివి నామనము నిన్ను, నీడవిడిచె నోకామమ యేను శాంతి
దాంతిసత్యక్షమాభూతదయలఁ జెంది,నాఁడ లోభాదు లొందవు నన్ను నింక.

తే. కామసుఖదివ్యసుఖములు కాంక్ష దొఱఁగు, మేలిపోడశాంశంబునఁబోల లేవు
గాన కామమ నిను శత్రుకరణిఁ జంపి, బ్రహ్మపురమున నుండెద రాజుఁబోలె.

అజగరచరిత్రము.

వ అని పలికి మంకి యివ్విధంబునం గోడెలు సచ్చినం బుట్టిననిర్వేదనంబున సకల కామంబులం బరిత్యజించి దేవసముండై యుండెనని చెప్పిన విని పాండవాగ్ర జుం డేమివర్తనంబున నరుండు వీతశోకుం డగుచుఁ జరించు నెద్దానం జేసి పర మగతి వడయు ననుటయు ననిమిషనదీనందనుం డజగరచరితంబనునితిహాసంబు వినుము దాన నీయడిగినయర్థంబు దేటపడు దానిం జెప్పెద నాజగరనామధేయుం డగునొక్కబ్రాహ్మణునిఁ బ్రహ్లాదుండు శమప్రకారం బుపదేశింపు మని యభ్య ర్థించిన నతం డతని కిట్లనియె. 54

క. అనిమిత్తము భూతంబుల, జననం బవి రూపు నెడుట సంపన్నము లై
యునికి విషాదము మోదం,బును జేయఁగ లే వనిత్యములుగ నెఱిఁగినన్. 55

---

1 మయ్యెడుననేల. 2 వినాశకత నుడుపంగా. 3 కామమా చెడ, వేతగవుఁ లేదు పెనుపవే దైన్యంబున్.

తే. [1]వఱదఁ గాష్ఠముల్ గూడిన వడువ బంధు, సంగమం బవి వాసినచాడ్పు తన్వి
యోగ మింత సూచిన వాని సుష్మలికము, వొరయ నేరదు దానవవరతనూజ.

వ. ఈతెఱంగు లే నెఱుంగుదు నాదెసఁ బ్రశాంతిం గని కాదె నీవు శమోపదేశం
బర్థించితివి వినుము 57

క. మే లర్థింపను గీడును, జాలింబడి తొలఁగఁ ద్రోప నరిఁ దూష్ణింభా
వాలంబిమనస్కుఁడ నై, యాలంబుగఁ జేసి నడతు నయ్యుసదెఱఁగున్. 58

క. సరసాన్నముఁ బిణ్యాకము, సరిగాఁగ భుజింతు మృదులశయ్యాతలమున్
ధరణియు శయనరుచికి నా, కరయంగా నొక్కరూప యసురప్రవరా. 59

ఆ. నారచీరయేనిఁ జారుచీనాంబరం, బైనఁ గట్టికొనినయపుడు హృదయ
మొప్ప దొప్పు ననక యుండు రూపాదుల, నలమికొనవు చక్షురాదికములు.

వ. అని వెండియు. 61

ఆ. చలన మేది పుట్టుఁ జావును బిరువెట్టి, యామిషార్థిజనుల నవహసించు
చెలిమితోడ లేమి కలిమి వాటింపని, రమణ నునికి యజగరవ్రతంబు. 62

ఆ. అనియతంబులైన యాహారవిహరణ, శయనముల విధాత్మసంప్రయుక్త
భంగిఁ బరఁగు నంతరంగ [2]నిర్భారవ, ర్తనముకలిమి యజగరవ్రతంబు. 63

ఆ. నిత్యతృప్తి శౌచనిరతితాల్మి సమత్వ, మారఁ గలిగి చిత్సుఖానుభవము
ప్రచుర మగుట యజగరవ్రత మది విను, యజ్ఞదుర్లభంబు ప్రాజ్ఞభూమి. 64

వ. ఇది శమప్రకారం బనియె నని చెప్పి భీష్ముండు. 65

క. అజగరచరితము దనకును, నిజముగ నలవఱుప నేర్చునిర్మలమతికిన్
వృజినభయమన్యుశోకము, లజేయములు గావు మోక్ష మాయత్త మగున్.

వ. అనిన విని యజాతశత్రుండు బంధుమత్త్వకర్మవిత్తప్రజ్ఞలయం దెయ్యది నరు
నకు సుప్రతిష్ఠం జేయునని యడిగిన నాపగాతనయుం డతని కిట్లనియె. 67

క. ప్రజ్ఞయ ప్రతిష్ఠ లాభము, ప్రజ్ఞయ నాకం బనంగఁ బ్రజ్ఞయ చువ్వే
ప్రజ్ఞయ [3]కైవల్యంబును, బ్రజ్ఞాసాధ్యములుగానిపనులుం గలవే. 68

వ. బలి ప్రహ్లాద మంకి ప్రభృతులు ప్రజ్ఞనకాదె సమాధానసంపన్నులయిరి
కాశ్యపనామధేయుం డగుధరణీసురోత్తముం డొక్కయుద్ధతపురుషునిరథంబు
దాఁకి పడి తదపమానదూయమానమానసుండై యసుపరిత్యాగపరవ్యవసా
యుండగుటయు నింద్రుండు సృగాలరూపంబున నమ్మహాద్విజునిపాలికివచ్చిప్రజ్ఞా
[4]సంబోధకం బగుసంవాదంబునం జిత్తప్రసాదంబు గావించె నని విందు మెల్ల
భంగులఁ బ్రజ్ఞ యుత్తమాధికారం బనిన విని ధర్మతనయుండు. 69

క. నరవర దానముఁ దపమును, గురుశుశ్రూషయును యజ్ఞకోటియు నెట్లై

1 నఱుతఁ. 2 నిర్బాధవ. 3 కైవల్యదమును. 4 సంపాదకం.

పరిణతిఁ బొందం గలయవి, పురుషున కిత్తెఱఁగు దెల్లముగ విన వలతున్. 70
వ. అనుటయు దేవవ్రతుం డన్నరదేవోత్తమున కిట్లను మేలు లనుబంధించు మేలు
లట్లు కీళ్లును ననుసూత్రంబు లయి తోడరు నాకర్ణింపుము. 71
క. కఱవుపయిఁ గఱవు వొరయుచు, వెఱపుపయిన్ వెఱపు దోఁప విడువనియిడుమం
దొఱఁగమి ప్పుఁబుపుఁడిమఁ, దొఱఁగమిఁ జేడ్పడుచు నడచు దుష్కర్ములన్.
వ. అని మఱియును. 73
ఆ. ఉత్సవంబుమీఁద నుత్సవ మందుచు, సుఖముమీఁద సుఖము సొప్పడంగఁ
బుణ్యపదముమీఁదఁ బుణ్యపదంబున, కరుగు నతఁడు సుకృతి యైన నధిప. 74
క. పులుఁగులలోఁ బూత్యండకములు సాము లైనధాన్యములలోనం బొ
ల్లులుఁ బోలెను జూపె మనుష్యులలో ధర్మరహితాత్ము లుర్వీనాథా. 75
క. చనినఁ జను నున్న నుండు, న్మనుజుఁ డొకటి సేయఁ జేయు [1]నరనాయకతో
డన తగిలి నీడవోలెను, విను చేసినకీడు మేలు విడువవు వానిన్. 76
క. సమయం బైనను గుసుమఫలము లెట్టులు దోఁచుఁ దరువులం దఱితోఁ గ
ర్మములం బొడముఁ గదా సుఖదుఃఖము లట్టుల నిష్క్రియత్వకలితోద్భూతిన్. 77
క. తెలిసికొనఁ బడయు దొరయు నరు,ష్యులపోయెడితెరువు లరసియును జదలం బ
క్షులు నీళ్లలోన మీనంబులు వోయెడుత్రోవ లెఱుఁగఁ బోలునె యధిపా.
క. వినను గాఢనిరూపణ, మానసుఁ డై యార్యజనుల మహితవచనముల్
వీనుల [2]నినుచును ధర్మము, లైనవి సేయంగఁ దప్ప కగుఁ దత్ఫలముల్. 79
వ. అనిన విని కౌంతేయాగ్రజుండు శాంతనవునితో భూతసృష్టి యెవ్వానివలన
నెబ్భంగి నైనయది యెఱింగింపు మనవుడు నతం డిడియును మఱియుం గొన్ని
యర్థంబులు భరద్వాజుం డడిగిన భృగుండు సెప్పె నప్పరిపాటి యుపన్యసిం
చెద నాకర్ణింపు మని యతని కిట్లనియె. 80

భీష్ముఁడు ధర్మజునకుఁ బృథివ్యాదిభూతోత్పత్తిక్రమం బెఱింగించుట.

సీ. కైలాసశైలశిఖరమునఁ దేజోవిరాజితు భృగు భరద్వాజుఁ డధిక
వినయంబుమైఁ జేరి మునినాథ భూతసృష్టిప్రకారము నాకుఁ జెప్పు మనిన
నమ్మహాత్ముఁ డిట్లను విను నారాయణుం డవ్యయుం డనంతుండు భూత
సృజనంబు దలఁచి మున్ సృజియించెఁ దనదుసహస్రాంశకమున నవ్యక్తుఁ డనఁగ
తే. మనసునన యజరామరు ననుపమాను
నతనివలన మహత్తత్త్వ మావహిల్లె
నతఁడు దివ్యతేజోమయం బైనపద్మ
మొకటి గలిగింపఁ బ్రహ్మ యం దుద్భవించె. 81
తే. అతనితలఁపునఁ బ్రభవించె నాకసంబు, దానియందు జలంబు లుద్భవమునొందె

1 మనుజాధిప. 2 నూనుచు ధర్మము.

సలిలమున నగ్ని మారుతజనన మొనలె, ననలపవనయోగమున మేదిని జనించె.

వ. ఆబ్రహ్మ యఖిలభూతాత్మకుం డెట్లనిన నతనికి శైలంబు లస్థులు మేదిని మేదో
మాంసంబులు సముద్రంబులు రుధిరం బాకాశం బుదరంబు పవనుండు నిశ్వాసం
బగ్ని తేజంబు సరిత్తులు సిరలు రవిచంద్రులు నయనంబు లూర్ధ్వలోకంబు
శిరంబు పాతాళంబు పాదంబులు దిశలు బాహువు లిట్లనంతాత్మకుం డగు
వాఁడు విష్ణుం డిత్తెఱంగున విశ్వంబు విష్ణునివలనం గలిగె ననిన విని భరద్వా
జుం డాకాశాదిభూతంబు లేనింటిప్రమాణంబులు నడిగిన భృగుం డవి యనం
తంబులు దేవతలకుం గొలఁది వెట్ట రానుండు నొక్కచోటు నిరూపించి యీ
భూతం బింతనుండి యట లే దన రాదు పంచభూతంబులు నిరవధికంబు లది
యెత్తెఱం గనిన విష్ణునకు గౌణం బై యనంతుం డనునామంబు గలదు గాదె
విష్ణుండు జగన్మూర్తి విష్ణుతనుభూతం బయినమహాభూతపంచకం బప్రమేయంబు
గాక తక్కనే యని యెఱింగించిన. 83

సీ. విని భరద్వాజుండు మునినాథ పుష్కరంబునఁ బుట్టె నన్నడ్డ పుష్కరంబు
బ్రహ్మకు నాఁడ నాఁ బట్టయ్యె నెట్లొకో నావుడు విష్ణుమానసభవుండు
బ్రహ్మ యాఁడ్యుఁడు పుష్కరము దదాసనరూపముగఁ గల్పితం బయ్యె మున్ను పిదప
ననునిశ్చయంబు లేకునికిఁ బద్మజుఁ డన వలసియు సుండు నయ్యలఘుతేజుఁ
తే. బద్మమది భూతధాత్రి యప్పద్మమునకు, గగనమూర్ధిత మగు మేరునగము రుచిర
చారుకర్ణికయం దుండి సకలజంతు,సృజనధుర్యత్వమహిమ నయ్యజుఁడు వెలుఁగు.

వ. అని భృగుండు సెప్పిన విని భరద్వాజుండు భూతంబు లైదగుట యేమిట నని
యడిగిన నతం డతని కి ట్లనియె. 85

క. వాయువు చేష్టారూపము, మ్రోయు నెడ నభంబు ద్రవము మునివర జలమూ
ష్మాయిత మనలము గాఠి, న్యాయితము ధరిత్రి యిట్టు లైదు దెఱంగుల్. 86

వ. ఈయయిదింటనకాదె జంగమంబులు స్థావరంబులు నైనయవి యనుటయు
భరద్వాజుండు స్థావరంబులయందు భూతగుణంబు లేమిటం గంటి మని యడి
గిన భృగుం డి ట్లనియె. 87

సీ. అశనినిర్ఘోషంబు నాకర్ణనము లేక వికృతి నెట్టులు వొందు వృక్ష మాక
సము శక్తిసూవె శ్రోత్రము నిదాఘుంబు చోఁకునవాఁడుఁ జోఁకెఱుంగుటసమీర
శక్తి మార్గముఁ గని చాఁగెడుఁ గనుట తేజశ్శక్తి పాదపసంజ్ఞఁ బరఁగుఁ
బాదజిహ్వలఁ గొని పానంబు సేయుట జలశక్తి జిహ్వ నైజంబు లైన
తే. కుసుమధూపాదిగంధముల్ గొనుట నెలమిఁ
దాల్చు నని చెప్పఁ దరువు వేదంబు ఘ్రాణ
ముర్వీశక్తి యిట్లయిదును నుల్లసిలుట
ననఘ భూజంబు పంచభూతాత్మకంబు. 88

వ. శైలాదులయందు నిట్లు యూహింపఁ బెఱభంగులం గలిగి యుండుఁ బంచభూ
తాత్మకంబు గానిభూతంబు లేదనుట వేదనిశ్చయం బనిన విని భరద్వాజుండు.

క. భూముఖ్యం బగుభూత,గ్రామంబుగుణంబు లైనగంధాదులఁ దే
జోమహిత యనుభవించుట, [1]యేమెయి నెద్దాని కావహిల్లుచు నుండున్. 90

తే. అనిన భృగుఁ డిట్టు లను విషయములు నింద్రి
యములు మనసును గ్రమసాధనములు గాఁగ
నంతరాత్మ ప్రదర్శి యై యనుభవించి
తత్కృతము లగుమోదఖేదములఁ బొందు. 91

వ. అప్పురుషుండు. 92

క. క్షేత్రజ్ఞుం డనఁగ నిఖిల, గాత్రవ్యాప్తత్వమహిమ గలిగి సమీరా
సూత్రణమున జీవుండును, గోత్రము నై [2]సర్వవర్తకుం డగుచుండున్. 93

క. అగు నీతత్త్వము సత్త్వా,దిగుణత్రయవికృతి [3]కత్యతీతం బై పూ
ర్వగుణత్వంబునకుం జన, విగతత్వంబునకు నెలవు విమలవిచారా. 94

ఆ. బుధుఁ డిపు సూక్ష్మవిమలబుద్ధి నప్పురుషుని, నరసి కాంచి యతనియందు మనసు
డిగ్గ విడిచి గొబ్బు లగ్గును బొందక, శుద్ధశాంతిఁ బరమసుఖముఁ బొందు. 95

వ. అని వెండియు. 96

భృగుమహాముని భరద్వాజునకుఁ జెప్పినవర్ణాశ్రమాచారక్రమము.

సీ. ఆగమసత్యధర్మాచారతపములు కునికిపట్టులు గాఁగ వనజభవుఁడు
గలిగించె మును బ్రాహ్మణుల మఱి కల్పించె నృపవైశ్యశూద్రుల నిర్మలాత్మ
బ్రాహ్మణాదికముగఁ బరఁగునన్నాలుగు జాతుల యుజ్జ్వలచ్ఛాయ లోలి
సొంపారుఁ దెలుపును గెంపును బసపుఛాయయును గప్పు నయ్యు నంద్రార్యవర్య

ఆ. లాత్మకర్మ మెడలి యనులోమవృత్తి నె,జ్జాతి సొచ్చు నన్యజాతిపనికి
దాని కట్టిబంగి దలకొనుఁ బెక్కులు, పనులఁ జేసి జారతనము వచ్చు. 97

క. సితరక్తపీతనీలము, లతులమతీ మొదలు వొడఁగి యం తంతకు హీ
నతఁ దాల్పఁ గాన యెఱిఁగిం,చితి నీపరిపాటిఁ గర్మశీలతకొఱకున్. 98

వ. అని మఱియును. 99

క. సత్యమ [4]బ్రహ్మము దపమును, సత్యమ ప్రజలను సృజించు సత్యమ లోక
[5]స్థిత్యాధానముఁ జేయును, సత్యం బనృతంబుచేత సంపిహిత మగున్. 100

వ. అట్లుం గాక ధర్మాధర్మంబు లనఁ బ్రకాశతమంబు లన బోధాజ్ఞానంబు లన స్వర్గ
నరకంబు లన సుఖదుఃఖంబు లనఁ బరఁగుబుధజనవ్యావహారికశబ్దంబులకు
నర్థంబు లై సత్యానృతంబులు ప్రవర్తిల్లుం గావున. 101

క. అనఘా దుఃఖాత్మక మగు, నన్పృతం బడఁగించుటకుఁ బ్రయత్నమున సుధీ

1 యేమిట. 2 సర్వవర్ణకుం. 3 గత్యతీతం. 4 ధర్మము. 5 స్థిత్యాధారముఁ.

జను లాచరింతు రనిశంబును మోహవిఘాతినియమములు నిష్ఠమెయిన్. 102
క. ఒలయు జరావ్యాధిప్రభృతులు శారీరములు గాఁ తోదకశోకా
దులు మానసములు దుఃఖంబులు రెండువిధములు నిట్లు పురుషు నలంచున్.
క. శారీరమానసము లగు, నీరెండువిధములు దన్ను నేఁపక యుండం
గోరికొని నియమములఁ బ్రతీకారం బొనరింపఁగా సుఖం బొందు నరున్. 104
క. విను దుఃఖంబులఁ దెగఁ ద్రోచినపురుషుఁడు సౌఖ్యసక్తచిత్తుఁడు గా [1]కా
రినవైరాగ్యము జెందినఁ, దనుపమ మగుపరమపదము నమ్మెయి నేర్చున్. 105
వ. అనిన విని భరద్వాజుం డాశ్రమధర్మప్రకారంబులు సువ్యక్తంబులుగా నెఱిం
గింపు మనుటయు భృగుం డిట్లనియె. 106
సీ. గురునకు భక్తుఁడై పరమాదరమున వేదాభ్యాస మెప్పుడు నాచరించు
చును శౌచశీలత వినయంబు త్రిషవణస్నానంబు భాస్కరానలసపర్య
పాటించు చుండుట బ్రహ్మచారికవృత్తి ధనధాన్యములు గర్హితంబు గాని
తెరువునఁ బడసి యతిథిపూజ మున్నుగా నన్నపానాదిభోగానుభవముఁ
తే. బొందువాఁడు గృహస్థుఁడు గందమూల, శాకఫలములాహారంబుశయ్యభూమి
వననివాసికి నిస్సంగవర్తనమున, భిక్షబ్రదుకు గ యతిశాంతిఁ బేర్చి యుండు.
క. ఫలకాంక్ష గాక నియమం, జలిపెన నీయఖిలకర్మజాతంబును ని
ర్మలమోక్షపదముఁ జేర్చుట, గలుగు నవశ్యంబుఁ బుణ్యకరణప్రవణా. 108
వ. అనిన విని భరద్వాజుండు పరలోకం బన నొకండు గల దండ్రు లోకంబునకును
నాలోకంబునకును విశేషం బెట్టిది యెఱింగింపవే యని యడిగిన భృగుం డతని
కిట్లనియె. 109
క. ఇది కర్మభూమి భోగాస్పద మాలోకంబు ధర్మపరులకు సులభం
బది సత్యశౌచసౌజన్యదయాదులు లేనివారి కప్రాప్య మగున్. 110
క. ఈలోకము దుఃఖబహుళ, మాలోకము భూరిసుఖనిరంతర మం దే
జాలియును లేక యుండొరు,తో లెస్సగఁ బొంది యుండుదురు జను లనఘా.
తే. హస్తిమశకాంతరము గల దరసి చూడ, వాసగృహశయనాసనవసనగంధ
మాల్య[2]తౌర్యత్రికారామ మానినీజనాదసుఖసాధనములకు నందు నిందు.
వ. అని వెండియు. 113
క. ఇవి పుణ్యలోకవిషయవ్యవసితవచనంబు లధమ మగులోకము ధ
ర్మవిదూరజనులు వొందుదు, రవిరతబహుదుఃఖనిలయ మది విప్రవరా. 114
క. విను మమకారవివర్జిత, మనస్కులకుఁ బుణ్యపాపమార్గంబులు లే
మిని లోకంబులఁ ద్రిమ్మర, [3]రనఘా పొందుదురు శాశ్వతానందంబున్. 115
వ. అని చెప్పి భృగుండు బ్రహ్మవిహితంబు లగుధర్మంబులు సంక్షేపరూపంబున

1 కాదినవైరాగ్యము; కాదినవైకార్యము...నమ్మెయి నెర్చుక్. 2 తూర్యత్రయా. 3 కనఘా.

నెఱింగించితి ననిన భరద్వాజుండు ప్రముదితాత్ముం డగుచు నమ్మహాత్ముం బ్రశం
సించి వినతుం డై వీడ్కొనియె నతనిచేత విన్నంతయట్టును నీకుం జెప్పితి నీవింక
నెయ్యది విన వల తనుటయు ననిమిషనదీనందనుతో ధర్మనందనుం డాచారవిధి
వినువాంఛ నామనంబునం బేర్చియుండు ననవుడు నతం డతని కిట్లనియె. 116

భీష్ముఁడు ధర్మజునకు నాచారవిధి యెఱింగించుట.

సీ. సజ్జను [1]లందు రాచారవంతుల దురాచారంబు గష్టత్వకారి యట్లు
గావున నాచారగతి వింట గడు లెస్స రాజమార్గంబున రచ్చ మంద
మూత్రపురీషవిమోక్షంబు సేయమి శౌచి యై వార్చి నిష్ఠను జలంబు
సొచ్చుట సంధ్యల సూర్యు సేవించుట యర్కోదయాస్తమయముల నిద్ర
తే. పోవకుండుట పంచార్ద్రభావమొంది, కుడుచుటన్నంబు దెగడమి దడిపదములు
గలుగ నిదురకుఁ జొరమి సత్కర్మవేది, నారదుఁడు వివరించె నాచారములుగ.

తే. ఉదయ మగుసూర్యుఁ గనుఁగొను టొప్ప దన్య
వనిత నగ్న యై యుండంగ వలదు చూడఁ
గనపురీషంబు సూచుట ధరణినాథ
కీడు నిజపాప గుప్తి యకృత్య మరయ. 118

క. సురతంబు గుప్తమగుటయు, గురుశుశ్రూషయును బ్రహ్మకులభజనము నా
యురవాప్తిఁ జేయు లక్ష్మీ,కరంబు లగు నూర్ధ్వలోకగతియు నొనర్చున్. 119

వ. అనిన విని యుధిష్ఠిరుం డధ్యాత్మవిద్య విన వలతుం జెప్పవే యనిన నతనికి
దేవవ్రతుం డి ట్లనియె. 120

సీ. జలధితరంగలచాడ్పునఁ బొడముచు నడఁగుచు నుండు భూతాత్మునందు
భూమిప్రభృతిభూతములు వానిగుణములు గంధాదు లింద్రియగ్రాహ్యకోటి
యనఘ శ్రోత్రం బాది యగునింద్రియశ్రేణి పర్యాయుఁబోలె సాధనత నొందు
మనసింద్రియములకుఁ బెనుఁ బ్రాపు బుద్ధితన్ముఖమున నిశ్చయంబునకుఁ దేరఁ
తే. బురుషుఁ డవ్విషయంబులఁ బొందు నిట్లు
గాక యుండ నింద్రియములఁ గ్రమ్మఱించి
మనసుతోఁ గూర్చు బుద్ధిలోనన యడంప
బుద్ధి నిర్విషయస్థితిఁ బురుషు నొంచు. 121

క. విను మాత్ముఁడు క్షేత్రజ్ఞుం, డన భూతాత్ముఁ డనఁ బురుషుఁ డనఁ బరమేశుం
డన బుద్ధిసాక్షి యన [2]నం, జనరహితుం డనఁగఁ బరఁగు శాంతిప్రవణా. 122

క. తనయందఁ దోఁచువిషయము, లనుభవగోచరము లగుట [3]యవిమాయాసం
జనితస్వప్నం బై యా,త్మునికిం దనుఁ గాన [4]లేని మోసము దెచ్చున్. 123

క. విను గుణములు మాయకు నొడ,లని యెఱిఁగి తమోరజస్సు లడఁచి సుసత్త్వం

1 లందఁ డాచార; లంద నాచార. 2 ఁగా, జననరహితుఁ డనఁగ. 3 నది. 4 లేమి.

బున నిలిచి సద్వివేకం,బున నడియుం ద్రోచి విమలబోధాత్ముఁ డగున్. 124
తే. అరసి చూడ సత్త్వంబు సుఖాత్మకంబు, సాంద్రదుఃఖమయంబు రజస్సు బోధ
మాంద్యమూర్తితమస్సుసమత్వమొందఁ, యీయవస్థలఁబొరయమిమాయపోక.
వ. అని యధ్యాత్మప్రకారంబు నిర్దేశించి భీష్ముండు వెండియు యోగంబు సెప్పెద
నాకర్ణింపు మని యమ్మనుజపతి కిట్లనియె. 126

ధర్మజునకు భీష్ముఁడు యోగప్రకారంబు సెప్పుట.

సీ. తెలివొంది మనసు నిశ్చలవృత్తి నేకాగ్ర మై యున్కి గోరి నిష్ఠాతిశయము
కలిమి కృత్యంబు మేఘంబున మెఱుఁగును నలినపత్త్రంబున సలిలకణముఁ
బోలె మంతవ్యంబు పొంతఁ జరించుమనంబు దానికిఁ బవనంబుగతియ
గతి గాన హితము మారుతధారణము పవమానంబు గ్రమమునఁ గాని నిలుప
ఆ. దలయ విసువఁ గాదు తలకొని యమనియ,మాదు లెనిమిదియును నభ్యసింపఁ
గావిచార మొలయుఁ గలుగు వితర్కంబు, మఱివివేక మనిలు నెఱికిఁ దెచ్చు.
క. విను మంతర్నాడిం జనఁ, బనుపడి పవనంబు బ్రహ్మపద మొందఁగ శాం
తినిరూఢ మైనచిత్తము, గను నానందంబు నంద కెలయుం బిదపన్. 128
వ. అనిన విని కురుపతి కురుపితామహునితో జపవిధిప్రకారంబును జపశీలు రగు
వారు పోవుగతియును నెఱింగింపవే యనుటయు నమ్మహీవిభునకు నమ్మహాత్ముం
డిట్లనియె జప్యంబు విషయంబుగా యమకాలమృత్యుభూసురేక్ష్వాకులకు సంవా
దంబు ప్రవర్తించె నయ్యితిహాసంబును జెప్పెద మున్ను నాయెఱింగిన తెఱం
గునుం జెప్పెద నాకర్ణింపుము. 129

యమకాలమృత్యుభూసురేక్ష్వాకులసంవాదము.

సీ. వేదాంతవిదు లనుమోదించునట్టిది జపకర్మ మత్యంతశౌచశాలి
యై కుశాస్తీర్ణసమాసనతలమున గుశముష్టి సేకొని విశదచిత్త
వృత్తి నింద్రియములు విషయసక్తంబులు గాకుండ నిలిపి తదేకపరత
మత్సరాహంకారమానదంభాపగమంబును బ్రహ్మచర్యంబుఁ గలిగి
తే. జపము సెల్లించుపురుషుండు సర్వలోక, విజయి నిస్పృహ మగుజపవిధివిశోక
హర్ష రాగాదికంబును నవ్యయంబు, నైనపదముఁ బొందించు నృపాగ్రగణ్య.
క. శౌచాదిగుణము లెడలుట, నీచత్వము వాటిలంగ నిశ్చలమతి దు
ష్టాచరిత మైనజపవిధి, నా చెప్పినసువతిఁ దేవ నరకము దెచ్చున్. 131
వ. అని చెప్పి వెండియు నిట్లనియె. 132
సీ. వేదవేదాంగసంవేది గౌశికుఁ డను ధరణీసురుఁడు సంహితాజపంబు
విహితశీలతఁ జేయ వేయు వత్సరములు సనిన సావిత్రి యమ్మునివరునకుఁ
బొడసూపి తనుఁ జెప్పఁ గడు భక్తితో నతం డెఱఁగిన నిచ్చెద నిష్ట మడుగు
మనిన నాతండు జపాలినిష్ఠయ కోర నది యిచ్చి దేవి నీ కత్యుదాత్త

తే. గలియు నగుధర్మ మర్థి నీకడకు వచ్చు
యముఁడుఁ గాలుండు మృత్యువు నడుగుదెంతు
రనఘ నీకును వారికి నావహింప
నాద మని చెప్పి చనియె భూపవరవరేణ్య. 133

క. ధరణీసురుండును జపత, త్పరుఁడై దివ్యాబ్దములు శతంబు గడపె న
ప్పురుషవరు కడకు ధర్మము, పరమప్రీతిఁ జనుదెంచెఁ బౌరవముఖ్యా. 134

తే. అట్లు సాకార మై వచ్చి యతనితోడ, నీజపంబున సిద్ధించె నిరతిశయము
లైనపుణ్యలోకములు నీవందఁ జనుము, తనువు[1]ఁ గ్రత్తంబు విడిచి యుత్సవమెలర్ప.

వ. అనిన విని యమ్ముని ధర్మంబున కిట్లనియె. 136

క. తనువు దొఱఁగి సురలోకము, లనఘా యే నొల్ల మేల యైనను దుఃఖం
బున గొర్చు నాతలంపున, కనుగుణమై యుండ దీని నగునె తొఱంగన్. 137

వ. అనుటయు ధర్మంబు. 138

క. ఒడ లెట్లు విడువ నలదే, కడుఁ గామ్యము నాక మింత గానవొ కో నా
పుడు మేను వెలుగ నట వో, నొడంబడ నని పలికె బ్రాహ్మణోత్తముఁ డధిపా.

వ. అని పలికిన ధర్మంబతనితో నీ వొడలు విడువ నొల్లవు పో యమకాలమృత్యువులు వీరె వచ్చిరి చూడు మనియె నయ్యవసరంబున వారలు వచ్చి యమ్మహీసురవరు ముందటనిలిచి తమ్ముం బేర్కొని యతని నుద్దేశించి యముండు నీజపంబు ఫలంబు సిద్ధించె ననియెఁ గాలుండు నీకు నాకలోకారోహణంబునకుం గాలంబైనం దోఁచితి ననియును మృత్యువు గాలచోదిత నై నిన్ను నేఁడు గొనిపో వచ్చితి ననియుం బలుకుటయు నమ్మాటలు గిటునం బుచ్చుచు వారలవదనంబులు విలోకించి సవినయవ్యాహృతస్వాగతుం డయి యవ్విప్రుండు నేను మీకు నేపని సేయువాఁడ నని పలికె నట్టియెడ దీర్ఘయాత్రాపరుండై నయిక్ష్వాకుం డచ్చటికి నేతెంచి వార లందఱకుం బ్రణతుం డయ్యె బ్రాహ్మణుం డతిథింగా నిరూపించి యాదరసంభరితుం డై. 140

కౌశికునకు నిక్ష్వాకువంశరాజునకు నయినసంవాదము.

క. నాకలిమితోడ నిచ్చెద, నీ కెయ్యది యిష్ట మనిన నృపతి నృపులు దా
నైకవిధులు గొనువారలె, యేకామ్యము లైన నిత్తు నీ వడుగు తగన్. 141

వ. అనిన విని విప్రుం డవ్విభున కిట్లనియె. 142

క. కొనువారు ప్రవృత్తులు గాక నివృత్తులు గొందు రయ్య కామ్యంబులు నా
మనమున లేవు నేమియుఁ, గొన నిత్తున కాన యధిప కోరుము తగఁగన్. 143

వ. పూజారూపంబున నిచ్చినయది యతిథిగ్రాహ్యముగా గొనుట యొగ్గుగా దనుటయు నమ్మనుజపతి నీ విచ్చువాఁడ వయేని నీసకలజపంబుఫలంబును నిమ్మనిన నమ్మహీదేవుండు.

1 చింతయు.

క. జపఫలమున సగ మిచ్చెద, నృప యంతయు నైనఁ గొనుము నీ వనవుడు న
జ్జపము ఫలం బెయ్యది యని, నృపుఁ డడిగిన నాతఁ డేను నిరపేక్షుండన్. 145

క. కావున ఫల మిట్టిదియని, భావింప నెఱుంగ నొరులఁ బనివడ యడుగన్
నీ వాఫలంబు గొను మది, దా వినఁబడుఁ బిదప ధర్మతత్త్వజ్ఞులచేన్. 146

వ. అనుటయు నయ్యనతనయుండు ఫలం బిట్టి దని యెఱుంగ లేనిం గొన నొల్ల నన
వుడు నతం డతని కి ట్లనియె. 147

క. నీ వడిగి తేను నిచ్చితి, భూవల్లభ యింక సత్యమున కూనము గా
దే వరియింపమి నావుడు, నావసుధాధీశుఁ డర్థరంమునరుతోన్. 148

వ. రాజులకు యుద్ధంబు సుకర్మంబు గావున నీతో వివాదయుద్ధంబు నేసితి ననిన
నతండు నీ వేమి నేసి తేమి యని య ట్లుండ నిమ్ము. 149

క. విను మిచ్చెద నని యీమియుఁ, గొనియెద నని పలికి పదపఁ గొన కునికియు న
త్యనృతంబులు సత్యవ్రత,మునకుం దొలఁగంగ మనకు భూవర తగునే. 150

క. సత్యమ తపమును యజ్ఞము, సత్యమ వేదంబు దాంతిశాంతులు నగుటన్
సత్యము దొఱఁగుట నిష్ఫల,నిత్యానుష్ఠానములును నిష్ఫలము లగున్. 151

వ. అనిన విని ధర్మంబు వారల నుద్దేశించి యమునియు విన వీరికివివాదంబు వలదు
విప్రుండు దానఫలంబును రాజు సత్యఫలంబునుం బొందినవా రనియె నట్టియెడ
నాకంబు నరాకృతి దాల్చి వచ్చి తన్నుఱంగించి యయ్యిద్దఱుపు నాలోకించి
వారేల మీరిద్దఱుం దుల్యఫలప్రాప్తుల రయ్యెద రిట్లు సేయుం డని పలికె
నవ్విభుం డట్లని నితండును నాయిచ్చినది గొనవలయు ననుటయు నమ్ముని
యేను దపస్స్వాధ్యాయనిరతుండం బరిగ్రహావిధియందు విరతుండ. 152

క. అనవుడు నరనాథుఁడు నాకును నీకును సరియ కాఁగఁ గోరెద సత్క
ర్మనిరూఢి మత్సుకృతఫల, మనఘా కొనవే యనుగ్రహంబు దలిర్పన్. 153

వ. అని ప్రార్థించె నప్పుడు వికృతవేషు లగుపురుషు లిరువురు దమలో వివాదంబు
నేయుచు వచ్చి యవ్విభుండు మనల శాసింప నోడయుండు వొమ్మనుచు నిక్ష్వాకు
ముందట నిలిచిరి వారితెఱంగు వినుము. 154

తే. ఒకఁడు గోదాన మొనరింప నొక్కరుండు
తత్ఫలము వేఁడఁ బ్రీతి నాతండు నొసఁగఁ
గొనినవాఁ డిది దక్కవ దనకు నని త
లంచి యుత్తమగోయుగళంబు విడిచి 155

వ. సత్పాత్రదానక్రియ నిర్వర్తించి తత్ఫలంబు మున్ను దనకు గోదానఫలంబిచ్చిన
యతని కిచ్చువాఁడయిన నతండును గొనువాఁ డయి యుండి కొనక యెడ నేసి
తిరుగం దిరుగ నప్పుడు ముట్టం బట్టినవాడు పుట్టిన వచ్చినవారై రక్తెఱంగెల్ల
నుక్తిప్రత్యుక్తుల నప్పుడమితేనికి నేర్పడం జెప్పి రట్లు సెప్ప వినిన యవ్విభుని

తోడఁ దొలుత నొసంగినవాఁడితం డడిగిన నెమ్మిఁ బ్రతిగ్రహింపఁగా నొసంగితిఁ బ్రతిగ్రహం బొల్లనినన్ను నితండు నిర్బంధింపం దగునే యని చెప్పినఁ బిదపటియాతం డితండు గొనియెద నని యొడంబడి కొనమి పాతకం బగుట కర్మకాండవిదు లెల్ల నెఱుంగుదు రనవుడుఁ గౌశికుం డిక్ష్వాకు నుద్దేశించి వింటె యప్పురుషునివచనంబు లని పలికి వెండియు. 156

క. నృప నీవు మదీయం బగు, జపముఫలం బడిగి తేను సమ్మతి నీఁగా
విపరీతఫణితు లాడిన, శపియింతుఁ జుమీ యెఱుంగఁ జాటితి నీకున్. 157

తే. అనిన నాతఁడు భయ మంది యాత్మలోన
నొరులయాగికి నకట చేయొడ్డ కుండు
నట్టినా కిది వలసెనే యనుచుఁ గరము
సాఁచె నవ్విప్రు దెసకు నిశ్చయముతోడ. 158

వ. [1]అతండు ననేకవర్షంబులు నేసినజపంబుఫలం బంతయు నీ కిచ్చితి ననుచు ధార వోసిన నమ్మహీసురవరునానసం బాలోకించి భూపాలుండు నాకరంబున జలంబులు వడియె మనకు నిద్దఱకును సత్కర్మసమత్వంబు గలుగవలదే నాయది గైనయాగఫలం బేనును నీకిచ్చెదఁ గైకొనుమని పలికె నట్టియెడ వికృతవేషు లగునప్పురుషు లిరువురు నన్నరనాథు నుద్దేశించి యేము కామక్రోధులము ధర్మయమాదులచేతను మాచేతను మీరిద్దఱుం బరీక్షితుల రైతి రింతియ కాని యిచ్చుటయుఁ గొనుటయును నివి దైవాచరితంబులు మీకుం బని గా దని పలికిన విని యవ్విప్రుండు భూవిభునితో ని ట్లనియె. 159

ఆ. శ్రద్ధయును బలంబు జపవిధియందు సా,విత్రి నాకు నిచ్చె వేఱ జపము
నాచరింపఁ [2]దగదు నైనను నిందఱ, యెదుర నీవు గోరి తివ్విధంబు. 160

క. కావునఁ బ్రార్థన సెఱుపం, గా వెఱచెద [3]నట్ల కాక గైకొంటి ధరి
త్రీవల్లభ నీసుకృతం, బేవెంటం దిగిచె నరుగు మీ వగ్గతికిన్. 161

వ. అనియె నయ్యిరువురసత్కర్మనిష్ఠావిశేషంబునం బ్రీతు లయి బ్రహ్మాదిదేవతలు వారలమీఁదం బుష్పవృష్టి గురియించుచు నయ్యెడకు నరుగుదెంచి యభినందించిరి దేవతూర్యంబులు మొరయ నప్సరోగణంబు లాడుచుం బాడుచు నుల్లసిల్లె నయ్యవసరంబునం గౌశికు నిక్ష్వాకు నుద్దేశించి నాకంబు. 162

తే. అనఘులార సంసిద్ధుల రైతి రింకఁ, దడయ నేటికి నిర్మలోదాత్తగతికి
నుత్సహింతురు గా కన్నమత్సరాఁడి, బంధకంబులఁ బోఁ ద్రోచి బ్రాహ్మణుండు.

వ. ధర్మయమాదులను నాదిత్యసంఘంబును సవినయప్రణామసహితంబుగా నామంత్రితులం జేసి. 164

---

1 ఇట్లు సాఁచిన నాభూసురోత్తముండు ననేక. 2 దగునె యైనను. 3 నట్లు గాన...మీతద్గతికిఁ.

కౌశికేక్ష్వాకులు బ్రహ్మపదప్రాప్తు లగుట.

క. వాయువుల నియతవృత్తిమ,నోయంత్రణ బొమలనడుమ నూల్కొలిపి విచే
ష్టాయితశరీరుఁ డై మూర్ధాయోజితములుగఁ జేసి యత్తలఁ జేర్చెన్. 165

వ. అప్పుడు తదీయబ్రహ్మరంధ్రోద్గతుండును మహాజ్యోతిర్జ్వాలాకృతియుం బ్రాదేశమాత్రుండును నగుపురుషు నెదుర్కొని పరమేష్ఠి సమాధానంబున వచ్చితే యని పలికి వెండియు. 166

తే. జాపకులకు యోగులకును సమమ పుణ్య,గతివిశేషంబు ప్రత్యక్షకలిత మందు
జాపకులు [1]నిర్భరోత్థాన శక్తి నధికు, లనుచు వక్త్రంబు విచ్చి రమ్మనియె నధిప.

వ. అనుటయు. 168

తే. బ్రహ్మరంధ్రనిర్గతుఁ డైన బ్రాహ్మణుండు, బ్రహ్మవదనంబు సొచ్చె భూపతియునట్ల
వెడలి తద్వక్త్ర మెప్పటి [2]వికసనంబుఁ, బొంద నందుఁ బ్రవేశించె భూపవర్య.

క. దేవత లచ్చెరువడి య,ద్దేవుని నయ్యిరువురను నుతించి రజుఁడు సం
భావించె ధర్మమును నవ,నీవర యప్పరమవిభుఁడు నిరుపమలీలన్. 170

వ. తదనంతరంబ యంతర్హితుం డయ్యెఁ దక్కినవారును నిజస్థానంబుల కరిగిరి జాపకప్రకారంబును దదీయసుగతివిశేషంబు నెఱింగించితి నీవింక నెయ్యది వినవలతనవుడు నాపగాసుతునితోడం గుంతీతనయాగ్రజుండు నిరతిశయజ్ఞానయోగంబువిధంబు వినువాంఛ నాకుం గలదు సెప్పవే యనిన నప్పురుషుం డప్పారవారోత్తమున కిట్లనియె మనుబృహస్పతీసంవాదం బనునితిహాసంబు గల దది యడిగిన యర్థంబునకు బోధకం బయి యుండు నాకర్ణింపుము మను వాత్మీయగురుం డగు దేవగురునకుం బ్రణమిల్లి. 171

మనుబృహస్పతి సంవాదము.

సీ. జ్ఞానయోగము కృపాసంపన్న బుద్ధి నా కెఱిఁగింపవే యన్న నెలమి నాతఁ
డతనికి నిట్లను ననఘ సత్కర్మయోగశ్రద్ధ దానికిఁ గారణం బ
నిష్టంబు ద్రోచను నిష్టంబు దేరను నరుఁడు గర్మాచరణం బొనర్చు
నెయ్యవి సుఖము లొక్కింతకాలమునకు నవియ దుఃఖంబు లై యావహిల్లు
ఆ. నింత యెఱిఁగి ఫలమునెడ నిరపేక్షుఁడై, [3]నతఁడుసౌఖ్యదుఃఖయమముద్రోచి
కామముఖ్యవిపదకంపితజ్ఞానవి,శేషబుద్ధిఁ బరమసిద్ధిఁ బొందు. 172

వ. అని వెండియు. 173

క. అసమాలంబ మశబ్దము, రసగంధస్పర్శరూపరహితం బగుటం
బ్రసరించునింద్రియములకు, వసంబు గా దొందఁ బరమవస్తువు పుత్రా. 174

క. స్త్రీపున్నపుంసకత్వము, లాపరతత్త్వమున లేమి నది విను తత్త్వ
ద్వ్యాపారాపేతం బయి, దీపించుచు నుండు బోధ దేహాత్వమునన్. 175

1 నిర్భరోదారశక్తి. 2 విలసనంబుఁ. 3 సమత సౌఖ్యదుఃఖచయముఁ.

తే. వెలుఁగు చుండెడిదీపంబు వేఱ వస్తు
వులఁ బ్రకాశింపఁ జేయున ట్లలఘునిత్య
బోధనజ్యోతి యింద్రియంబులను మాన
సమును దనప్రభ విగతజాడ్యములఁ జేయు. 176

క. విను పురుషున కింద్రియములు, మనంబు గలిగించుఁ గ్రియల మను జేశునకుం
దనతన తెఱఁగునఁ గార్యము, లనేకములు సూపుసచివు లట్టుల వత్సా. 177

వ. అని మఱియును. 178

చ. అనలము దోఁచునే తరువునందుఁ గుఠారముఖంబు లైనసా
ధనములఁ [1]బ్రవ్వ సజ్జనహితా తగఁ దర్చినఁ గాక యట్ల యి
త్తనువు నలంగఁ జేసి పరతత్త్వముఁ గాంతు మనంగ రాదు వి
న్ననువున నాగమోక్తమథనం బొనరించినఁ గాని యారయన్. 179

క. డెందమున కింద్రియములకు, నొందఁగ రాకున్న లేక యున్నే తత్త్వం
బెందు నపరభాగంబునఁ, బొందవు చూడ్కు లది లేక పోవునె సుమతీ. 180

క. వల యురి యోదము గాలము, గలిగి కదా మృగముఁ బక్షిగజము ఝషము ద
క్షులు పట్టుదు రట్టుల తజ్జ్ఞులు విజ్ఞానంబుకలిమిఁ జూతురు పురుషున్. 181

క. పా మెఱుఁగుఁ బాముకాళులు, ధీమంతుం డెఱుఁగ నేర్చు ధీసాక్షిత్వ
శ్రీమంతుఁ బరమపురుషుని, ధీమలనిర్మోచనంబు తెఱఁగు నెఱిఁగినన్. 182

క. కలుగుం దోఁపమి యమవసఁ, గలుగునె యంతటన యమృతకరునకు నాశం
బలఘుపరవస్తువునకుం, గలదె యభావంబు మనసు గాననికలుచన్. 183

క. రవిబింబము రాహువు పయిఁ,గవిసినఁ బాసినను దోఁపకయుఁ దోఁచియు నుం
డువిధమ యజ్ఞానంబున, యవిరతివిరతులయధీనుఁ డగు [2]టాత్మునకున్. 184

క. విను మానసప్రసన్నతఁ, దనుఁ గనుపురుషుండు గలుషతం గానఁడు దే
ఱిననీట రూపు సూడఁగ, నను వై కలఁక నది లేని యట్టులపోలెన్. 185

తే. ఇంద్రియంబులు దమయిచ్చ నిట్టునట్టుఁ,దిరిగ నేనియు దుఃఖముల్ దెచ్చునవియ
కట్టువడిసుఖ మొనరించుఁ గానయాత్మఁ, గావవలయు నింద్రియచోరగణమువలన.

క. పాపక్షయమున బోధం, బాపాదింపఁబడి మెఱుఁగుటద్దముకరణిం
జూపునకు వచ్చుఁ దనుఁ దా, నాపురుషుఁడు గాంచుపనికి నై తన్మయతన్. 187

తే. ధ్యానయోగనిశ్చల మగు నంతరంగ, మెడల విడుచు గుణంబుల నిద్ధశాంత
మైననిర్గుణవస్తువునందుఁ గలయుఁ, బరమపద మది దానికిఁ బరము లేదు. 183

వ. అని పలికి సమ్యగ్జ్ఞానంబునకు మాయ మాటు గావున దాని మొఱంగు తెఱంగు
దేటపఱుపం దలంచి యి ట్లనియె. 189

1 ద్రవ్వ...ద్రచ్చినఁ గాక. 2 నాత్మునకున్

బృహస్పతి మనువున కుపదేశించినమాయాప్రకారము.

క. విను మాయావిధ మిట్టిది, యని యారయ వెరవు గలుగ దవనిం జరణం
బనఘా మోపనిజంతువు, సనుచో ప్పరయంగ రానిచందం బొందున్. 190

క. గుణమూర్తి మాయ దానిని, గణుతించెద నన్నఁ దెగడు గ్రాహ్యత్వంబుఁ
గుణములఁ బెడఁబాపంగా, గణనాతీత మగువెలుఁగు గనుఁ [1]దాన తనన్. 191

తే. వినుము నృప సత్త్వమును రజస్సును దమస్సు
ననఁగ గుణములు ముప్పిరి గొనుచు నాత్మఁ
జుట్టుకొను నొండుమెయిఁ దెగ విట్టలముగ
నొలయువైరాగ్య మనుకొడవలిన కాని. 192

వ. అని నిర్దేశించి వెండియు. 193

ఆ. మణిమయములుఁ గనకమయములు రజతమ
యములు మఱియు మృణ్మయాదికములు
నైన పెక్కుపూసలందుఁ ద్రా డున్నట్లు
భూతకోటియందుఁ బురుషుఁ డుండు. 194

క. ఏకరసమయ క్షేత్రమ, నేకౌషధిరసమయం బయినయట్లు సుమీ
యేకవిధ మైనబుద్ధి య, నేకము లగుకర్మములమెయిం బోక నృపా. 195

ఆ. జలము పృథివికంటె జలముకంటెను దేజ, మంతకంటె వాయు వాకసంబు
దానికంటెఁ బద్దవాని కెల్లను బెద్ద, మనసు బుద్ధి పెద్ద మనసుకంటె. 196

తే. ధరణి మొదలైన పంచభూతములకంటె
మనసుకంటెను బుద్ధికంటెను మహత్త
రంబు గాలంబు గాలతత్త్వంబు మిగిలి
యుండు విభుఁ డిజ్జగంబుల కొడయుఁ డతఁడు. 197

క. ఆదియు మధ్యము నంతము, నాదేవేశునకు లేమి నవ్యయుఁ డతఁ డీ
వేదములకు నానావిధ, వాదములకుఁ [2]జేరుగడ భవక్షేపి నృపా. 198

క. అనుభవము మ్రింగు శాంతిం, గనునది నిర్బేధసత్ప్రకాశం బది దా
విను తలఁపునకును బలుకున, కు నగమ్యము గర్మముల కగోచర మనఘా. 199

క. మనసు గొని మనసు బుద్ధిం, గొని బుద్ధిని దర్శనంబు గొని దర్శనముఁ
విను క్రమమున నొదిఁగించినఁ, గను బుధుఁ డక్షరుని విష్ణు ఘనబోధమయున్.

క. అమృతం బచ్యుత మమలం, బమేయ మవ్యయ మనంత మవ్వెలుఁగు యమా
ద్యముల నలవడినచిత్తము, శమాతిరేకమునఁ బొంద సంవేద్య మగున్. 201

క. అని గురుఁ డుపదేశించిన, విని మనువు గృతార్థుఁ డయ్యె విద్వన్నుత నీ
వును నలవరింపుమీ మన, మున నివ్వాక్యములయర్థముం దత్పరతన్. 202

---

1 దాన తనున్. 2 దేఱుగడ.

వ. అనిన విని పరమహర్షంబునం బాండవాగ్రజుండు పితామహుం బ్రశంసించి మహాత్మా మహనీయుం డగుకృష్ణునిమాహాత్మ్యంబు విన వలతుం జెప్పవే యని యడిగిన నతం డమ్మహీపతితో నారదజామదగ్న్యమార్కండేయవ్యాసవాల్మీకి ప్రభృతిమునీంద్రులు సెప్ప వినినతెఱం గెఱింగించెద నాకర్ణింపు మని యి ట్లనియె. 203

క. కృష్ణుండు ప్రభవిష్ణుం డగు, విష్ణుం డనిలాగ్నితోయవియదిలలఁ గ్రియా
నిష్ణాతత్వవినోదన, తృష్ణం గల్పించెఁ దనదుదివ్యవిభూతిన్. 204

తే. అట్లు కల్పించి జలములయందు భవ్య,తల్పగతుఁ డైననాభిఁ బద్మంబుదోఁచె
నందజుఁడు పుట్టి సృజియించె నందనుల మ,నంబునన సప్తసంఖ్యల నపరేణ్య.

వ. మరీచియు నత్రియు నంగిరసుండును బులస్త్యుండును బులహుండును గ్రతువును దక్షుండు ననం బరఁగువారలయందు మరీచికిం గశ్యపప్రజాపతి జన్మించె నతని వలన సురాసురగరుడనాగాదిజాతిసంభవంబునుం గలిగె నతనికి సూర్యుండును నత్రికి సోముండును నుదయించి రాజవంశంబులకుఁ గూటస్థులైరి సూర్యసోమాన్వయజాతు లైననృపతు లనేకు లనేకదేశంబు లేలిరి దేశకాలవిశేషంబులన్నృపకులంబులు బహుశాఖంబు లై వర్తిల్లు వానినెల్లం దనవలసిన యప్పుడు విష్ణుండు పరస్పరవిరోధజనితసంగ్రామంబులు నిమిత్తమాత్రంబులుగాఁ గలవిశేషప్రకారంబుల నుపసంహరించునద్దేవుండు వాసుదేవసంకర్షణప్రద్యుమ్నానిరుద్ధాత్మకంబు లగుచతుర్విధదివ్యస్వరూపంబులు గలిగి జగద్భరణం బాచరించుచు నిట్లు లీలాజన్మంబులం బొంది క్రీడసలుపు నని కృష్ణునిం జూపి యీభూతేశ్వరుమానుషసామాన్యదృష్టిం జూచుట యజ్ఞానంబు గృష్ణుండు భక్తపరతంత్రతం జేసి యుత్కృష్టచరితుల యారాధనంబునకు భాజనం బయి భోగమోక్షంబులు గరుణామయకటాక్షంబుల నొసంగుననినం బ్రీతుం డై భీష్మునకుం బ్రణమిల్లి యుధిష్ఠిరుండు. 206

క. మునిజనవినుతచరిత్రా, మనుజుం డెవ్వానిఁ దలంచి మహనీయనిరం
జనసిద్ధిఁ బొందఁ గను నే, యనువు దలఁపు నలవరించు నని యడుగుటయున్.

భీష్ముఁడు ధర్మజునకు విష్ణుమంత్రప్రభావంబు తెఱం గెఱింగించుట.

వ. ఆధర్మతనయుతోడ నద్దేవవ్రతుం డి ట్లను నారదునిచేత వినిన తెఱంగు వివరించెద నాకర్ణింపుము. 208

తే. పరము నక్షరు విష్ణునిఁ బ్రస్తుతించి, నారదమునీంద్రుఁ డంజలి నమిత మైన
మస్తకముఁ జేర్చి భక్తిసమగ్రచిత్త,వృత్తి నల్లన యి ట్లని విన్నవించె. 209

క. దేవా మోక్షార్థిజనము, లేవెరవున నిన్నుఁ దలఁతు రేజప్యము సం
భావింతురు నా కానతి, యీవె భక్తపరతంత్ర యేర్పడఁ గరుణన్. 210

తే. అనిన నద్దేవమునిపలు కాదరించి, వరదుఁ డగువిష్ణుఁ డిట్లనుఁ బరమభక్తి
నిర్మలశ్రద్ధ యింద్రియనిగ్రహంబు, మన్మయధ్యానమునకు నమాత్యకోటి. 211

క. విను వీతకల్మషున కవి, పనుపడుఁ గల్మషము లెల్లఁ బాపఁగ నామె
చ్చినయట్టిపరమసాధన, మనుస్మృతి జపించునది నియతిమెయి దానిన్. 212

తే. ప్రణవపూర్వక మగునమఃపదముపాంత, షడ్గుణైశ్వర్యవాచకసర్వవసన
నిర్వచనశబ్దములు క్రమనిష్ఠమెయిఁ జ,తుర్థిఁ గూర్పంగమంత్రంబుదోఁచు బెరసి.

క. తొలితొలి యిమ్మంత్రము ని,శ్చలమానసుఁడై జపించి జపియింపంగా
వలయు ననుస్మృతి దానం, గలుగుఁ జతుర్వర్గసాధకత పురుషునకున్. 214

క. అని మఱియు దయ ననుస్మృతి, యనువేపం గలుగుదాని నమ్మునిపతి కి
ట్లని చెప్పె నచ్యుతుఁడు నిజ,మనఃప్రియం బైనయట్టిమహితస్తవమున్. 215

సీ. అవ్యక్తు శాశ్వతు సఖిలప్రభవభూమి భక్తవత్సలు విష్ణుఁ బరమపురుషు
నక్షయుఁ బ్రాంజలి నై యాశ్రయించెదఁ బుండరీకాక్షుని భువనసాక్షి
నిత్యుఁ బురాణువర్ణించెదఁ బరు సహస్రాక్షు నక్షరుని లోకైకనాథు
భవ్యుఁ గొల్చెద [1]భూతభవ్యభవత్ప్రభు సర్వతోముఖు భూతసంప్రవర్తి

ఆ. నమృతు నచ్యుతుని ననంతు హృషీకేశు, రవిసహస్రనిభు హిరణ్యగర్భు
నబ్జనాభు సత్యు నాద్యంతరహితు భూ,గర్భుఁ బ్రభువు భక్తగమ్యుఁ దలఁతు.

తే అచలు సూక్ష్ము [2]వరేణ్యు సహస్రశీర్షు, నభయకారి సశీర్షు నారాయణుని స
నాతనుని యోగమూర్తిలోకాతిరిక్తు,ధ్రువునీశ్వరు హరిభక్తితోడఁ గొలుతు.

క. [3]ఎవ్వఁడు సచరాచరగురుఁ, డెవ్వనినాభీసరోజ మీనె విధాతన్
నివ్వటిలు జగము లన్నియు, నెవ్వనిచే నమ్ముకుందు నెప్పుడుఁ గొలుతున్. 218

తే. స్థావరములుజంగమములు ధాతలోను,గాఁగఁ బ్రళయంబు నొందినకాలమునను
నిలుచు నెవ్వఁ డొకండ యానిత్యసత్యు, లలితు శార్ఙ్గిఁ బ్రసన్నుఁగాఁ గొలుతు నియతి.

క. కాలముఁ బర్జన్యుండును, నేలయు సస్యంబుఁ గ్రియయు నిష్క్రియయును ధ
ర్మాలోకము నై మహిమ, న్లీల సలుపువాసుదేవునిం బ్రణుతింతున్. 220

క. అనలునకు రవికిని శశాం,కునకును గ్రహతారకములకును దేజం బె
వ్వనివలన నావహిల్లెడు, ననుపాధిక తేజుఁ గొల్తు నవిశ్వాత్మున్. 221

తే. నాలుగింటను వెండియు నాలుగింట, రెంట నైదింట మఱియును రెంట వేల్చి
యజ్ఞశీలు [4]రారాధించునట్టివిష్ణుఁ, డిష్టదాయి ప్రసన్నుఁ డయ్యెడును నాకు.

ఆ. యజ్ఞధరుఁడు పంచయజ్ఞుండు లక్ష్మికి, నునికిపట్టు యోగమునకు నెలవు
సర్వమునకు నిష్టసదనంబు గా నొప్పు, వానినాశ్రయింతు వరదుఁ బరము. 223

క. [5]అగమనునిం బొంథు నఖిల,జగద్భరణపరు నమూర్తి సాగరనిభబో
ధగరిష్ఠుఁ బంచకాల,జ్ఞు గుణాత్మకు నిర్గుణత్వశోభితుఁ గొలుతున్. 224

క. వ్యక్తమునకుఁ బ్రభవం బ,వ్యక్తం బాతత్త్వమునకు నవుల యనువచో

---

1 భూతభవ్యజగత్ప్రభు. 2 శరణ్యు. 3 ఎవ్వండు చరాచరగురు; ఎవ్వండు పరావరగురు.
4 రారాధింతు రట్టి. 5 అగమను నబోధ్యుని నఖిల.

యుక్తికిఁ బరాయణంబగు, భక్తపరాధీను భవ్యభావ్యు నుతింతున్. 225

క. జ్ఞానధ్యానపరాయణు, లైనమహాత్ములు జితేంద్రియత్వమహితు లె
వ్వానిం బొందిన మసలరు, వాని శరణుఁ జొచ్చి బ్రదుకువాఁడ సుకృతి నై.

క. లోకం బంతయు నెవ్వం, డేకాంశంబునన నిర్వహించుచు నగ్రా
హ్యాకారుం డై వెలుఁగు ద,యాకరు నప్పద్మనాభు నభివర్ణింతున్. 227

తే. అయిదు దెఱఁగులఁ బ్రకృతిఁ బంచాననముల, ననుభవించు క్షేత్రజ్ఞు సత్త్వాదిగుణచ
యంబులీల భుజించుమహత్త్వకలితు, సంశ్రయింతు [1]మదాత్మప్రసక్తిఁ గోరి.

క మతిగలసాంఖ్యులు యోగా,న్వితులు నగుమహాత్ము లెవ్వనిం గని పునరా
గతి లేనిసుగతి వడయుదు, రతర్క్యవైభవునిఁ దలఁతు నప్పరమాత్మున్. 229

క. ఇనునడుమ వెలుంగుచు సో,మునిమధ్యమునం జలత్వముం బొందనిని
ల్పున వెలయుదీప్తియగువా,ని నిరంజను నంతరాత్మునిం బాటింతున్. 230

క. సోమర్కాగ్నిమయముఁ దా,రామయమును నిత్యసుస్థిరంబును నగు తే
జోమయతత్త్వము నాత్మా,రామత్వంబున నిరంతరంబును జూతున్. 231

క. గుణములకు నాదియై ని,ర్గుణమ్ములకు నాద్యుఁ డగు[2]నరూపుని లక్ష్మీ
ప్రణయపరము నజుసూక్ష్మునిఁ, బ్రణుతింతుఁ బ్రసన్నుఁగాఁ బరముసర్వగతున్.

క. కలయంగ నెల్లయెడలుం, దలలును లోచనములును వదనములు నగుని
ర్మలు నిర్వికారు నిన్నుం, గొలిచెద సర్వైకసాక్షి గోవింద హరీ. 233

క. నిను నెఱుఁగకున్న సంసా,రనిమగ్నత [3]వోదు గోచరము గావు మనం
బునకు నఖిలేంద్రియములకు, నను నే మనువాఁడ వింక నారాయణుఁడా. 234

క. రోషముఁ గామము రాగ,ద్వేషములును లేక భక్తి దిరమై యేకా
శ్లేషిణిగాఁ గొలుతు రవి,శ్లేషమనోనిలయవృత్తి సిద్ధులు నిన్నున్. 235

క. ఫలములు గోరక కర్మం,బులు నడపుచు వాని విమలబోధాగ్ని [4]హుతిం
బొలియించుచు నిర్ద్వంద్వత, నెలకొను నేకాంతిజనులు నినుఁ గంద్రు హరీ. 236

క. దేహస్థు నదేహు నఖిల, దేహిసముఁ నిన్ను భక్తిఁ దెలుతురు దురిత
వ్యూహమ్ముఁ బుణ్యచయము న,మోహాత నిరసించుయోగిముఖ్యులు కృష్ణా.

చ. ప్రకృతియు బుద్ధ్యహంకృతులు భావము భూతచయంబు నింద్రియ
ప్రకరముఁ గేశవా భవదుపాశ్రయభావితవర్తనంబు లా
సకలమునందు నీవును బ్రసన్నత నిల్తది నీకు నీవు దా
నికి నిలువంగఁ బట్టగుట నిక్కముగా దిటులై వెలుంగుదే. 238

క. ఏకత్వం [5]బన్యత్వ మ,నేకత్వము గలుగునీమహిమచందం బా
లోకింప నిపుణు లగుసు,శ్లోకులకుం బరమపదము సులభము శార్ఙ్గీ. 239

---

1 మదాత్మఁ బ్రశాంతిఁ గోరి. 2 స్వరూపుని... ప్రణయపరు నజుని... గాఁగఁ బరుసర్వగతుఁ.
3 పొందు. 4 వడిం. 5 బమలత్వ మనే.

తే అచరములునుజరంబులునైనభూత, సముదయంబులుమణులుసూత్రముననున్న
కరణి నీయంద యున్నవి గాన సమత, నేకభక్తినేఁ గోరెద నిమ్ము దేవ. 240

క. హేతురహితుఁడ వకర్తవు, భూతస్రష్టవు సమస్తభోక్త వతత్త్వం
బైతత్త్వము నగుదు జగ, న్నేతవు కూటస్థుఁడవును నీవ ముకుందా. 241

సీ. ద్వేష్యంబుఁ బ్రియ మనువేర్పాటు లేదుభూతములయందెల్లను సముఁడ[1]నాకు
భూతసంయోగంబు బుద్ధ్యహంకారయుక్తియు గుణత్రయసంగతియును లేవు
ప్రారంభణంబు ధర్మాధర్మములు నింద్రియములపొందును విషయాభిరతియుఁ
బరిహృతంబులు జరామరణమోహార్థినై శరణంబు వేఁడెదఁ గరుణ నాదు

తే. ఘ్రాణజిహ్వలు మహి నుదకమున దృక్కు
త్వక్కు దేజంబునందును వాయువునను
శ్రోత్ర మాకాశమునఁ గ్రమసూత్రితముగఁ
బొందఁ జేసి గోవింద యానంద మిమ్ము. 242

సీ. ఇల జలంబుల జలంబులు శిఖ శిఖవాయువున వాయు నంబరంబునను నంబ
రంబు చిత్తమునఁ జిత్తం బహంకృతి నహంకృతిబుద్ధిఁ దగ నొడఁగించి యింత
వట్టును గూడ నవ్యక్తంబుఁ జేర్చి యవ్యక్తంబు నిజభంగి గ్రైఁ ద్రిగుణ
సామ్యవ్యవస్థితి నడిసన్నఁ గారణభూతతన్మాత్రలు పొడుప కుండఁ

తే. దొలఁగఁబెట్టుట దొరకొనవలయుదానఁ,బరమమున కేవలమునగుపదముగలిగి
యేన నీ వను నైక్యంపుటెఱుక వొడమఁ,గాతగమనాగమనములు గ్రాఁగిపోవ.

క. హరియం దేనును నాయం, దరయం గా హరియుఁ గలము హరి నాకును నా
హరి కేను [2]ననశ్వరులము, హరిప్రసాదోదయము మహత్తరమహిమన్. 244

తే బుద్ధియును బ్రాణమును నిన్నుఁ బొరయఁ జేయఁ
జాలుభక్తి నా కొసఁగుము జలధిశయన
పూర్వకర్మఫలంబులు వొందుఁ గాక
యవి ఋణంబులు గడతేఱు లైసుఖింతు. 245

తే. నిన్ను నెప్పుడుఁ దలఁచెద నన్ను నీవు, వత్సలుఁడ వయి పేఁడు నావాఁ డనంగ
వలయుఁ జుమ్మయ్య మఱవక వాసుదేవ, దేవదేవ మునీశ్వరభావనీయ. 246

క. తనుఁ దనయంద నిలిపి వే, రనువున బుద్ధికడ వెలుఁగునచ్యుతుని సనా
తను నగ్రాహ్యునిఁ జిన్మయు, ననుస్మరించునది యపునరావృత్తికి నై. 247

క. పరమాత్ముని నారాయణుఁ, జిరంతనుని భక్తశేముషీనిష్ఠాస్వీ
కరణైకాయనుని నమ,స్కరణంబునఁ దలఁతు నతులషడ్విధభూతిన్. 248

తే. అని జపించి సర్వావస్థలందు నను వి,శిష్టభక్తి ననుస్మరించినయతండు
సకలపాపంబులను బాసి శాంతి నొంది, యవ్యయానందపదమున నతిశయిల్లు.

---

1 నాఁగ. 2 నధీశ్వరులము.

తే. వైష్ణవియుఁ గల్మషవ్రజధ్వంసినియును, నైనయీయనుస్మృతి ప్రాజ్ఞుఁడైనవాఁ
డైన నెవ్వాఁడు పఠియించు యజ్ఞదాన, సమయములవాఁడు తత్ఫలశతము వడయు.

క. సురపితృపూజలఁ బావక, పరిచర్యలయందు నన్ను భక్తిఁ దలఁచుచుం
బరమనియతి నివ్వాక్యోత్కరముఁ బఠించినయతండు గనుఁ బుణ్యగతిన్. 251

క. వినిపించునది యనుస్మృతి, నను భక్తిం గొలుచుబహుజనముల కమావా
స్యను బున్నమ బారసిని సవినయంబుగ దాన నెల్లవిభవముఁ గలుగున్. 252

క. జనము లనుస్మృతిఁ జదువఁగ, విని మ్రొక్కినయంత్యజునకు విశ్రుతగతి గ
ల్గు ననిన సద్భక్తి జపించినయుత్తమజాతిజునకుఁ జెప్పఁగ నేలా. 253

ఆ. అఖిలకర్మఫలము నంతవంతంబు మద్భక్తులకు ననంతపదము గలుగు
నట్టు లగుటఁ దలఁపు మమరమునీంద్ర ని, న్నది మదీయపదమహర్ధిఁ జేయు. 254

క. జ్ఞానము గేవలకృప న, జ్ఞానికి నుపదేశవిధిఁ బ్రజనితము సేయం
గా నది సకలధరిత్రీ, దానంబునకంటె నధికతరఫలద మగున్. 255

క. కావున నీకేఁ జెప్పిన, యీవిధ మంతయును శుద్ధహృదయులకుఁ గృపా
శ్రీ వెలయఁ జెప్పుమీ పుణ్యావహశీలురకు సులభ మగు సర్వంబున్. 256

తే. అశ్వమేధసహస్రంబు లాచరించి, పడయ రానిమహోన్నతపదము నన్మ
దీయభక్తిగనైకపరాయణుండు, వడయ నేర్చు సుకరముగ బ్రహ్మపుత్ర. 257

సీ. అని చెప్పె నిట్టు లయ్యనిమిషమునిపతి యడుగంగ శంభుఁ డెయ్యది సమాద
రంబున నెఱిఁగించె రాజవంశోత్తమ తెల్లంబుగా నదియెల్ల నీకుఁ
జెప్పితి నేకాగ్రచిత్తుండ వై పరమాత్ము నన్నారదునట్ల భక్తి
సంభృతశ్రద్ధానుషంగతాత్పర్యంబుతోఁ దలంపుము కృతార్థుండ వగుదు

తే. [1]పరమపరరహస్యానుభావపూజ్య, మానమూర్తి యనుస్మృతి దీనిజపము (గు.
బుద్ధిఁ బెనుచు దుఃఖంబులఁ బోవఁ ద్రోచు, బంధములఁ బాపు నిత్యశుభంబు నొసఁ

క. అని భీష్ముం డుపదేశించిన విని యానందభరితచిత్తుం డై పాం
డునృపాత్మజుఁ డప్పుణ్యాత్మునకుం బ్రణమిల్లె వినయమునఁ దను వొప్పన్. 259

వ. ఇట్లు ప్రణామంబు సేసి యాధరణీవరుండు గురుపితామహునితో మోక్షమార్గబో
ధనప్రపంచం బుపదేశింపవే యని యడిగిన నతండు వార్ష్ణేయాధ్యాత్మం బను
నితిహాసంబు గల దాతంత్రంబు నీయడిగినది యై యుండు నని పలికి వినుము
వార్ష్ణేయనామధేయుం డగువాఁడు. 260

భీష్ముఁడు ధర్మజున కధ్యాత్మవిద్యాప్రకారం బెఱింగించుట.

క. మానితముని యొకఁడు సుఖాసీనుం డై యున్న నతనిశిష్యుఁడు వినయం
బూని నిలిచి మోక్షము తెఱఁ, గానతి యీవే దయామయా నాకనుచున్ 261

1 పరమధర్మరహస్యానుభావ.

వ. పాదములకుం బ్రణమిల్లినఁ బ్రబోధమహితాత్ముం డగు నమ్మహాత్ముండు. 262

ఆ. భక్తి గలవు నాకుఁ బ్రజ్ఞానఘనుఁడ వ, ట్లవుట నీవు యోగ్యుఁడవు కుమార
సదుపదేశమునకు సమవధానుండ వై, వినుము నాదువాక్యవృత్తి తెలఁగు.

వ. అని పలికి యి ట్లనియె. 264

తే. కాలచక్రంబు నిరవధికంబు దీని
సర్గములుఁ బ్రళయంబులుఁ జనుచు నుండుఁ
బ్రళయమునఁ బరమాత్ముండు ప్రకృతిఁ బొంది
యఖిలమును సృజియించుఁ గల్పాదియందు. 265

తే. భూతజాలంబుతో మునిగిపుంగవులును
దోఁచి మును ప్రళయంబునఁ దోఁ పడంగి
చనినసర్వవేదంబులు శాస్త్రములును
బడసి రద్దేవుదివ్యానుభావమునను. 266

క. న్యాయాద్యనేకతంత్రము, లాయంచితమతు లొనర్చి యఖిలజనాను
ష్ఠేయాచారములుఁ బరి,జ్ఞేయములుగ విశదభంగిఁ జేసిరి పుత్రా. 267

క. అవి వినఁగ నెఱుఁగఁ జేయను, నవుఁ బరమబ్రహ్మబోధ మమరులకు ముని
ప్రవరులకును దుర్లభ మ,య్యవగతము జనార్దనునక యలవడి యుండున్. 268

ఆ. సకలదుఃఖభేషజం బగున త్తెరు, వప్పురాణపురుషు నగ్గలంపుఁ
గరుణ నతనివలనఁ గనిరి మునీంద్రులు, క్రమముతోడ నర్హ్యాగమ్య మయ్యె.

క. చైతన్యశక్తిఁ బురుషస,మేతత్వవిశేషమున వహించుఁ బ్రకృతి త
జ్జాతయగును బుద్ధి తదు,ద్భూత మహంకార మదియుఁ బొరయుం జిత్తున్. 270

క. కలిగె విను మహంకారము, వలన నభము దానఁ జేసి వాయువు గ్రమసం
కలితజననములఁ దేజము, జలము నిలయుఁ దత్తదాత్తజన్యత్వమునన్. 271

వ. బుద్ధికి మహత్తనుతత్త్వనిర్దేశంబునుం గలిగి యుండు. 272

క. వికృతులు మహదానికస,ప్తక ముభయవిధేంద్రియములు పదియు విషయపం
చకమును మనసును గూడఁగ, వికారషోడశక మిది వివేకాభ్యర్థీ. 273

క. ఈసర్వము దేహాత్మా,భాసిత మిది దేహి యైన పరమాత్మునివి
న్యాసమునకుఁ గా నోదవి యు,పాసించుం గరుణరూపమై యాకర్తన్. 274

తే. పుత్ర వినుము నవద్వారపుణ్యపురము, నం దచింత్యసంవ్యాపకుఁడై శయించు
నీసమస్తభావంబుల నెనసి యట్టు, లగుటఁ బురుషుండు నాఁ జను నవ్విభుండు.

క. అమరుం డవ్యయుఁ డజరుం, డమేయుఁ డమలస్వభావుఁ డప్పురుషుఁడు దే
హమున మహీజమునం దన,ల మున్నగతి నుండు మథనలక్ష్యుం డగుచున్.

ఆ. వినుము యోగమథనమునఁ దోఁచు నత్తేజ,మది ప్రబోధసాంద్ర మఖిలభూత
గణసమాశ్రయంబు గావున శ్రవణద,ర్శనముఖక్రియాకరంబు దాన. 277

క. భూతము లవ్యక్తంబున, జాతము లగు నంద పెరుఁగు సమయుఁ దదీయ
స్థితతత్త్వమునన పురుషుం, డేతద్విధసాక్షితాసమిద్ధుఁడు వత్సా. 278

భీష్ముఁడు ధర్మజునకుఁ గాలచక్రప్రభావం బెఱింగించుట.

ఆ. వ్యక్తసత్త్వధార మవ్యక్తనాభంబు, షోడశకవికార సుపరిమండ
లంబు ధ్రువ మధిష్ఠితం బాత్మచేతఁ జక్రంబు దిరుగుచుండుఁ గాలవశత. 279
క. ఈచక్రంబున సకలచ, రాచరమయ మైనలోక మవశానిష్ఠా
గోచరమై చరియించుట, సూచికొనఁ వలయుఁ దత్త్వశోధనదృష్టిన్. 280
తే. పాంచసత్త్వరజస్తమంబులు విశుద్ధ, నంత రాత్మఁ బాంసువ్రాతమనిలుఁ జెందు
నట్లు సన్నివేశమునఁ దదంతరంబు, బుధుఁడు గాంచి యగ్గుణములఁ బొరయకుండు.
క. వేదాంతవిదుఁడు దుర్లభుఁ, డాదరము ప్రవృత్తిలక్షణాన్విత మగుధ
ర్మోదయమంద కలుగు నది, లే దరయ నివృత్తిసౌఖ్యలీనత్వమునన్. 282
క. ఆర్యులుఁ బ్రవృత్తిలక్షణ, కార్యంబులచేతఁ జేసి గ్రాహ్యము నగుత
ద్ధుర్యత్వమందు విడువ ర, నార్యము లగుమదసమదభయక్రోధాదుల్. 283
తే. వినుము దేహాభిమానికి వీని నెల్లఁ, దొఱఁగ దొరకొన దెంతశాంతునకునైనఁ
గాన యేమిట దేహాభిమాన మెడలు, నట్టిచూ పభ్యసించు వేదాంతవిదుఁడు.
ఆ. అడవి సొచ్చి యంతకంతకు నవులకు, నతికుతూహలమున నరిగి యరిగి
చూచుచుండునట్లు సూవె సంసారకా, ననమునందుఁ దిరుగుజనుల నడపు. 285
క. విను తెవు లుడుపఁగ భేషజ, మునకుం దలకొనినచందమున మది సత్యం
బును శౌచము శమమును దమ, మును నెలకొలుపంగ వలయు మోహచ్యుతికిన్.
తే. భూమి మొదలుగఁ గలభూతములకు నింద్రి
యముల కన్నింటికిని సత్త్వమాది యైన
గుణములకు నెల్ల జగములకును దదీశ్వ
రునకు నరయ నహంకార మునికిపట్టు. 287
తే. స్మృతియు సంప్రీతియును బ్రసన్నతయు మఱియు
[1]నీదృశములును సత్త్వగుణోదితములు
రాగలోభరోషాదులు రాజసములు
దర్పశోకప్రముఖములు దామసములు. 288
క. జ్ఞానమునకు నగ్గుణసం, తానం బడ్డంబు గాన తత్ప్రతిహతికై
పూని మును సాత్త్వికమునను, మానస[2]మాన్పంగవలయు మహనీయధృతిన్.
క. విను సాత్త్వికములు మది నెల, కొని రాజసతామసములకును వినతత్వం
బొనరించుఁ బదంపడి స, త్త్వనిరూఢత బోధసంపదకు హేతు వగున్. 290
తే. క్రియలహంకారమునఁ గల్గుఁ గ్రియలవలన, దేహసంబంధ మెడలక తిరుగవలయు

1 నీదృశములగు. 2 మునుపుంగ.

జన్మపర్యాయములయందు జన్మ మనఁగ, మిళితనవశుక్లశోణితకలితవృత్తి. 291

ఆ. మూత్రమునఁబురీషమున నూనుచును గర్భ,మునఁ బ్రవర్ధనమ్ముఁ బొంది వెడలి
సంతతానుబంధసంసారదుఃఖని,మగ్నుఁ డగుచు నుండు మానవుండు. 292

క. ఇంతకు మూలము దృష్ణా,తంతులతయ వత్స వినుము దానికి నడరం
గాంతాజనంబు దోలుప్రాఁ, కింత యెఱిఁగి తృష్ణ దొఱఁగు టిచ్చు విముక్తిన్.

క. జ్ఞానాజ్ఞానంబులకుం, దాన యుపాశ్రయము బుద్ధి తత్త్వాహంకా
రానూనలక్షణాఢ్యం, బైనయెఱుక దాని జీవుఁ డని చెప్పు శ్రుతుల్. 294

ఆ. అతఁడు కాలకలిత మైనకర్మమున సం,సారవర్తనంబు సలుపు చుండు
స్వప్నసంప్రవృత్తి సలిపెడునరుమాడ్కి, నింద్రియములతోడ నెనయ బెరసి.

క. రాగపరిలిప్తమానస,యోగంబున నింద్రియంబు లుల్లసితము లై
భోగు లగుట యుడిపిన నప,రాగతసంసారదుర్విరామము సేయున్. 296

క. పురుషు లఖిలభూతములను, బురుషులలో భూమిసురులు భూమిసురులయం
దరయంగ మంత్రవేదులు, వరు లధికులు బోధయుతులు వారలకంటెన్. 297

క. జ్ఞానంబు దృష్టి నరునకుఁ, గాన నయనహీను నడపుకరణి యగుటఁ బ్ర
జ్ఞానవిహీనునినడవడి, దీని నెఱుఁగ వలయు నెఱుక దెచ్చికొనంగన్. 298

క. క్షమయును సత్యంబును శౌ,చమును సుధర్మములు బ్రహ్మచర్యం బత్యు
త్తమధర్మము వానికిఁ జి,త్తము నలవఱుపంగవలయు ధైర్యముపేర్మిన్. 299

క. పరిహాసము భాషణమును, నిరీక్షణములోను గాఁగ నింద్యంబులు సుం
దరులయెడ దీని [1]కేమని, చోరఁ దగ దట్టైన మనసు సొత్తురు సుదతుల్. 300

క. విను మాంసాస్థిమయం బని, వనితాంగము సద్వివేకవైభవమునఁ గాం
చిన నందు మది దగుల దా, సనికిని నాడీవిశుద్ధి ప్రాపగుఁ బుత్రా. 301

క. శారీరస్థితికిఁ బ్రథమ,కారణ మైయుండు నాడికాదశకము సం
చారిక లగు నింద్రియముల, కారయ నాడికలు మఱియు నైదమలమతీ. 302

తే. స్థూలభంగులు పదియును సూక్ష్మభంగు
లైదు నివి వీనికంటె నత్యంతసూక్ష్మ
భంగి హృదయంబు నడుముగాఁ బరఁగి యున్న
నాడి యది సర్వగత యగుఁ జూడఁ జూడ. 303

క. ఆచూపు మరిగి చిత్తం, బేచవికిం [2]బోదు పోయె నేని మరలుపఁగ
గోచర మగు వెలిచవులం, బాచిన లోచవిన నిలిచి పరమాత్మఁ గనున్. 304

క. ఆవిధము శుక్లగతి గను, భావమునకుఁ గాని పట్టు వడదు వినుము శు
క్లావేశము సంకల్పజ, మావాసము శుక్లమునకు నఖిలాంగకముల్. 305

---

1 కేమఱి. 2 జొరదు చొచ్చెనేని.

క. అరయఁగ సంస్పర్శమునన, తిరుగుడువడు శుక్లమనుట తెఱఁగే సంక
[1]ల్పరతిం గలదే చోఁకెడఁ, జరింప కుండంగ వలయు సంకల్పంబుల్. 306

తే. అత్రిముని యింద్రదైవత్య మని జనులకుఁ
దెలిపె నది కారణముగ నింద్రియ మనంగఁ
బరఁగుఁ జూపె నృబీజంబు పరమ మెల్ల
ధాతువుల కది విను పుత్ర దానివిధము. 307

ఆ. శుక్లమునకు మనసు సూక్ష్మరూపము మనో,బలము నిల్వరింపఁ బక్వబుద్ధి
యొప్పుఁ దరుణవృద్ధ లోప రజ్ఞానదౌ, ర్బల్యమూఢవికలభావు లగుట. 308

క. కావున శుక్లస్థితికిం, గావించినయట్టిపుణ్యకర్మము లగుస
త్సేవితయమనియమాదుల, త్రోప[2]సాఁగవలయు విషయదూరాత్మకుఁడై. 309

క. అరయఁగ విషయము లెంతయు, దురంతములు వానియందుఁ దొడరినఁ జేటుం
బొరయుదురు దొడర కున్నం, బరమపదవి యమ్మహానుభావులకు నగున్. 310

క. జననము జరయును మరణం,బును మొదలుగఁ గలుగుదుఃఖములు లోకమునం
గనుఁగొని బుధుండు మోక్షం,బున కుద్యోగించు నియతిఁ బూతహృదయుఁడై.

తే. వాఙ్మనఃకాయములు శౌచవంతములుగఁ, జేసికొని యనహంకారశీలశాంత
బుద్ధియై నిరపేక్షతఁ బొంది యఖిల,భూతదయ గల్గి మెలఁగంగ బోధ మొందు.

క. మనసును వాక్కును గాయం,బు నియంత్రితములుగఁ జేసి పొందుదురు ధనం
బునకై ముముక్షులు దానిం, గనుఁగొనఁగా వలదె మోక్షకాంక్షికి వత్సా. 313

ఆ. బుద్ధిఁగొని మనంబు వాసి నీక నిలిపి [3]మ,నోభియుక్తి నింద్రియముల నాఁగి
విషయసమితి వెడల విడిచిన వానికి, ననిమిషులు ప్రసన్ను లగుదు రనఘ. 314

క. విను దేవతాప్రసాదం,బున నిర్మలయోగతంత్రములు పనుపడున
య్యనువున నిశ్చలమతి ని,ల్చునది శిథిలితాన్నపానసుఖతృష్ణుం డై. 315

క. శాకకణమూలఫలపి,ణ్యాకాదుల భైక్షమైనయన్నంబున ని
శ్శోకత నాఁకలి వుచ్చుచు, లోకాలోకంబున నచలుఁడు గావలయున్. 316

క. జ్ఞానమ యింధనముగ వి,జ్ఞానాగ్నిం బ్రబలఁ జేయ జరయు మరణముం
నానావిధదుఃఖంబులు, లేనియమృత మక్షరంబు లెస్సై తోఁచున్. 317

క. విను నిద్రాదోషంబునఁ, గనుకలల రజస్తమోవికారంబులచే
మనసు దిగఁబడఁగా గఱ,చినవి మఱచి యపుడ దుష్టశీలుండ యగున్. 318

వ. అది యోగి కొప్పదు గావున. 319

క. వినుతజ్ఞానాభ్యాసం,బున సమధికజాగరత్వముం బడసి సకృ
జ్జనితం బగునిద్రాభర,మునఁ బొందును యోగి యదియుఁ బోఁద్రోచుఁ దుదిన్.

వ. అని వెండియు. 321

---

1 ల్పరతి గలద సోఁకెడలం. 2 జొరకువలయు. 3 మనమునశక్తి.

భీష్ముఁడు ధర్మజునకు స్వప్నాద్యవస్థలతెఱఁగెఱింగించుట.

క. విలయం బింద్రియములకుం, గలుగఁగ విషయానుభవము గలిగినభంగిన్
మెలఁగును స్వప్నంబున మెయి, గలయట్టుల దేహిభావగతి [1]యెయ్యదియో.

క. అని యిట్లాలయువితర్కం,బునెడ హృషీకేశుఁ డైనపురుషోత్తముద
ర్శనమును గ్రమమున నెఱిఁగిన, మునివర్గము శిష్యవర్గమున్ బోధించున్. 323

క. [2]శ్రమమున నింద్రియములు లీనము లగునది నిద్ర కల యనం దత్సంస్కా
రము మిథ్యావిషయప్రాప్త మగుట యప్పుడును దేహి దా సాక్షి యగున్.

తే. అనిలముఖదోషములను సత్త్వాదిగుణవి
కారముల జాగరంబునఁ గలుగునట్టి
తోఁపు వెరయంగఁ గల యయి తోఁచు నది శు
భాశుభములకు సూచక మనియుఁ గలదు. 325

క. స్వాపావస్థాం బ్రకృతి క,దీపిత వాటిల్లునప్పుడుఁ దెలివి వెడలక తా
దీపించుఁ బురుషుఁ డిమ్మెయి, చూపు ప్రబోధంబు పరమ[3]సూక్ష్మత పుత్రా. 326

తే. తెలియ మేల్కనియుండుట గలుగునిద్ర, యనునవస్థాత్రయంబును నవ్వలఁ బెట్టఁ
జాలు [4]విజ్ఞాన నిర్మలసత్యబోధ, రూపనిర్భరానందస్వరూపుఁ డనఘ. 327

తే. వ్యక్త మవ్యక్తమును రెండు నవగతములు
గాక మోక్షంబుమార్గంబు గాన రాదు
వ్యక్త మది మృత్యు వవ్యక్త మమృత మనియె
నతులవిజ్ఞానఘనుఁడు నారాయణుండు. 328

క. అనఘా విను మవ్యక్తం, బనునది త్రైలోక్యమునకు నాధారము దా
ని నివృత్తిలక్షణం బగు, ననుపమధర్మ మని చాటు నాగమఫణితుల్. 329

తే. వినుము బ్రహ్మోదితంబు ప్రవృత్తిధర్మ, మది గతాగతవ్యాప్తుల నావహించు
బ్రహ్మమండ్రు నివృత్తిధర్మంబునమ్మ,హాశ్రయము మోక్షదం బను నాగమములు.

క. కట్టినచీరయునుం బైఁ, బెట్టినచీరయును మాలి బిగి యూరంగాఁ
జుట్టినచీరయుఁ బోలెను, నెట్టన పొదివినది దేహిని గుణత్రయమున్. 331

క. విను సత్త్వరజస్తమముల, వెనఁకున కవుల వెలుఁగొందు వెంపు గలుగుతు
ర్యనిరంజనతత్త్వము పర, మనఘా యది భావనీయ మను వేదంబుల్. 332

క. వాకును మనసును గాయము, నేకాయనవృత్తి శౌచ మెడలనితపముం
జేకొనునది యది బోధ, శ్రీకి ఘృతంబునకు వెన్న క్రియ జనక మగున్. 333

తే. బ్రహ్మచర్య మహింసనాఁబరఁగుపరమ,ధర్మములు రెండును వెవ్వియుత్తమతపంబు
దానిఁ గలవాఁడు నిర్మలజ్ఞానయోగ,వంతుఁ డై చూడ నేర్చు సర్వంబు ననఘ.

క. ఆతతసంసారము తృష్ణాతంతుస్యూతిబంధనంబున దృఢ మై

---

1 యెట్టిదియో. 2 క్రమమున. 3 సూత్రత పుత్రా. 4 విజ్ఞాని నిర్మల.

చేతస్సంగతిఁ బాయుమి, కాలెఱుఁగుతపంబు పుత్త్ర యౌషధము సుమీ. 335
క. వికసితతృష్ణాలతికకు, నకుటిల మగుతపము దాత్త్ర మై నఱకంగా
వికృతులఁ బ్రకృతిని బురుషుని, సకలంకజ్ఞానదృష్టి నవలోకించున్. 336
క. అని యమ్మునిఁ బలుదెఱఁగులఁ, దను బోధించినఁ గృతార్థతం బొందెఁ దపో
ధనుఁ డాశిష్యుఁడు నీవును, గనికొను మేతద్వచోనికాయార్థంబుల్. 337
తే. అనిన విని ప్రీతుఁ డై పాండవాగ్రజన్ముఁ, డాపగాసూనుతో మిథిలాధినాథుఁ
డై నజనకుండు మోక్షంబునసనఘుఁ యెమి, కృత్యమునఁ గాంచె నది యెఱింగింపుమనుడు. [డు.
వ. అతం డతని కి ట్లనియె దత్సంబంధి యైనయితిహాసంబు సెప్పెద.
క. విను మాచార్యులు నూర్వురు, జనకనృపాలునకు వారు సతతంబును న
జనపతి వినిపింతురు త, త్త్వనిరూపకశాస్త్రములు పృథగ్విధములుగన్. 340
క. ఏవారు డెమ్మెయిఁ జెప్పిన, నావసుధాధిపుఁడు దాని నను మోదించున్
భావము సంతోషశ్రీ, భావిత మగు చుండఁ గురునృపాలప్రవరా. 341
వ. అట్టియెడఁ దత్త్వజ్ఞానఘనుండును నిర్ద్వంద్వుండును సంశయరహితుండును నగు పంచశిఖుం డనుమునివరుండు మహిం దిరుగు చుండి మిథిలకుం జనుదెంచె నతండు కపిలాభిధాన యగుగురుకుటుంబినిచన్ను గుడిచి పెరిఁగినవాఁడగుటం గాపిలేయుండు నసంబరఁగు నమ్మహాత్ముండు హేతుమద్వాక్యవిశేషంబుల నయ్యాచార్యులనూర్వు రియ్యుర్విపతిసన్నిధిన నిరుత్తరులం జేసిన నాతండతని విశేషజ్ఞతయెఱింగి వారలవిడిచి తన్నుం బ్రబోధించుటకై ప్రార్థించి యతనికిం బ్రణతుండై న నమ్మానసీయుం డనూనదయాయత్తచిత్తుండు గావున నాభూవల్లభునకు మోక్షసాధిబోధప్రదంబు లగువాక్యంబు లి ట్లని యుపదేశించె 342

పంచశిఖుం డనువిప్రుండు జనకునకుఁ దత్త్వోపదేశంబు సేయుట.

ఆ. విను మవిద్య గామమునకుఁ గామము గర్మమునకుఁ బుట్టఁ బట్టు లనఘ యింత
వట్టుఁ గారణముగ వచ్చుఁ బునర్జన్మ, మంద్రు తత్త్వవేదు లైనమునులు 343
ఆ. [1]ఒలసి లోభమోహములు దోషసంసేవనం బొనర్పఁగా ఘనత్వగాథ
యగునవిద్య భూమిగ్గు బహుకర్మబీజముల కంకురాదిశక్తు లొసఁగు. 344
క. ప్రియములు నప్రియములును హృ
[2]దయమును జిక్కుపడఁ దివ్వఁ దత్తదనేక
క్రియలకుఁ జొచ్చు నసుఁడు మే
ప్రియ మగు తెలుఁగఁడు వితతజం ర్వ్యాధులచేన్. 345
క. ధనములు బంధులు భోగము, లనియెడునస్థిరము లెల్ల నాత్మ కెరవు సే
సిన శాంతి యలవడును మన,మున శాంతిశ్రీసమృద్ధి మోక్షము నిచ్చున్. 346
వ. అనిన విని జనకజనవల్లభుం డమ్మునివల్లభునితోడ. 347

---

1 ఎలసి, 2 దయమునఁ... త్రిప్పఁ... వ్యయ... జరాదివ్యథలన్; జరాదివ్యాధిన్.

క. కేవలవైరాగ్యము మోక్షావహ మగునేని యట్టులైన విరక్తిఁ
భావమున నరుఁడు దాల్చెడిఁ,బో వాఁ డక్షయపదంబుఁ బొందునె యనుడున్
వ. అవ్విప్రవరుం డతని కిట్లనియె. 349
క. విను నృప హర్షంబు ప్రియం, బనూనసుఖయుక్తి నిర్భరానందము శాం
తినిరూఢి యనఁగ మనమున, బనుగొనునవి సాత్త్వికాఖ్యభావంబు లగున్. 350
క. పరితాప మనభితోషము, నరేశ్వరా శోచనము జనవ్యాపారా
దర మక్షమ యనియెడునివి, యరయంగా రాజసంబు లగుభావంబుల్. 351
క. తలఁపులు గ్రందుగఁ బొడముట,గల గను లేమఱుట భ్రమము గదురుట జాడ్యం
బలసత యనునీభావం,బులు దామసకోటి యండ్రు బుధులు నరేంద్రా. 352
క. కారణము గలిగియును ని,ష్కారణకలితంబు లయ్యు జనియించు ధరి
త్రీరమణ మూఁడు దెఱఁగులు, నారయ నివి యస్థిరంబులై తిరుగఁబడున్. 353
చ. జనవర సౌఖ్యముం బొరసి సాత్త్వికభావసముద్గమంబు సు
ష్మనియును దుఃఖముల్ గదిరినప్పుడు రాజసభావభంగి సు
ష్మనియు జడత్వసంగసమయంబునఁ దామసభావవృత్తి సు
ష్మనియును ద్రోచి వానఁ బడ కాత్మరతిఁ నిలు పిచ్చు మోక్షమున్. 354
వ. ఇవ్వెరవునకు వైరాగ్యంబు మూలం బని చెప్పి వెండియు. 355
తే. వినుముసత్త్వాదిగుణములననఘయాత్మ,తత్త్వమునలీనములఁ జేయఁదన్మయత్వ
దర్శనము దాన నవి మహోదధి నడంగు, నేఱులట్టుల రూపఱు వేఱులేక. 356
తే. నరుఁడుసుఖదుఃఖములవెంటఁబొరయనీక, మలఁచియాత్మునిఁ జేర్చిన మానసంబు
లీన మగు నంద జలములలోన నిడిన, లవణకణముచందమ్మున నవనినాథ. 357
క. తోలు దిగవిడిచి నాగము, లీలఁ బొలుచుమాడ్కిఁ గర్మలేపముఁ దనతోఁ
గీలుకొన నీక వెలుఁగు ని,రాలంబనబోధఘనుఁడు రాజవరేణ్యా. 358
వ. అని బోధించె నిట్లు పంచశిఖునిచేత బోధితుం డై కాదె జనకుండు దనపురం
బైన మిథిల గాలునప్పుడు దుఃఖంబులం బొరయమిం జేసి తన కేమియుం గాల
దని పలికెం గౌంతేయాగ్రజా యాకర్ణింపుము. 359
క. అమలం బగునీయితిహా,సము భక్తిఁ బఠించినం బ్రశాంతి యొలసి దుః
ఖములం దొఱఁగి మనుష్యుం,డమృతత్వావాప్తిమహితుఁ డై వెలుఁగొందున్.
వ. అనిన విని ధర్మతనయుండు దేవవ్రతుతో నెట్టివాఁడు సుఖియును మంగళవం
తుండును నిర్భయుండును నై వర్తించు నని యడిగిన నప్పుడమితేని కప్పురుష
వరుం డిట్లను దమసంపన్నునకు నీచెప్పినచందంబు గలుగు నాకర్ణింపుము. 361
తే. సర్వవర్ణాశ్రమములకు శమముఁ దమముఁ, గలిగి యునికి విశిష్టప్రకార మగుట
బ్రాహ్మణునకు విశేషించి రాజవర్య, దమసమాహితవృత్తి పెద్దయును వలయు.
వ. దమంబు సద్గుణంబులరాశి యవి యెయ్యవి యంటేని. 363

సీ. శౌచ మక్రోధంబు సంతోష మార్జవ మనసూయ విగతదైన్యత్వవృత్తి
యప్రమాదంబు దురభిమానరాహిత్య మతివాదవర్జన మఖిలభూత
దయ గురుపూజ నిందాస్తుతిప్రవణతాత్యాగం బపైశునత్వంబు సాధు
జనసంగమం బమృషాభాషణంబు నిస్స్పృహాత యహింస సుశీలభావ
తే. మింద్రియగ్రామజయ మివి యెల్ల దమము
నాకృతులు వీనిఁ గలపుణ్యుఁ డభయుఁ డైహి
కములవలనను నాముష్మికములవలన
శాంతిమంగళనిధి బోధసౌమ్యమూర్తి. 364

వ అనినం బితామహునితోఁ బాండవేయాగ్రజుండు వ్రతస్థులొక్కొక్క యెడ
భోజనంబులు సేయుదురు వారలకు వ్రతహాని లేకుండునే యని యడిగిన
నతనితో నతండు. 365

తే. వినుము విప్రకామార్థభోజనము లోను, గాఁగఁ గలుగు వేదోక్తప్రకారభోజ
నములు వ్రతహానిసేయవు నరవరేణ్య,యని నిరూపించిపలికియిట్లనియె మఱియు.

వ. సదోపవాసియు సదాబ్రహ్మచారియు నమాంసభోజియు విఘసాశనుండును
నమృతాశియు నస్వప్నుండునుం గావలయుఁ దత్స్వరూపంబు లెట్టి వంటేని.

సీ. ఇరుప్రొద్దు గుడుచుచు నెడనెడఁ గుడువక యుండునాతండు సదోపవాసి
ఋతుకాలమున నాత్మసతియందు రతి సల్పు భవ్యశీలుఁడు సదాబ్రహ్మచారి
దేవపిత్రతిథిపూజావిధులం దిడి మఱి నంజుపురుషుఁ డమాంసభోజి
దనయట్లు పంక్తివారును భుజింప భుజించు నంచితాత్ముఁడు విఘసాశనుండు
తే. భృత్యవర్గంబు గుడిచినపిదపఁగుడుచు, నాతఁ డమృతాశి దివసంబునందు నిదుర
వోనిపుణ్యుఁ డస్వప్నుఁ డిప్పాఁ ములగుమ,హాధికవ్రతములు దేహబాధకములు.

ఇంద్రప్రహ్లాదసంవాదప్రకారము.

వ. అనిన విని కౌంతేయాగ్రజుండు శాంతనవునితోడఁ గర్మంబులు సంస్కార
యోగంబున శుభాశుభంబులం బురుషుం బొందించు వానికిం గర్త యప్పురు
షుండ యగుట గాకుండుట నిశ్చయింప రాకుండు నా కేర్పడం జెప్పవే యను
టయు నప్పుణ్యుం డక్కురువరేణ్యున కిట్లను నింద్రప్రహ్లాదసంవాదసమాకర్ణనం
బున నదిదేటపడు నాకర్ణింపుము సత్త్వస్థుండును సంయమనిరతుండును నన
హంకారుండును నమర్షక్రోధదూరుండును దుల్యనిందాస్తుతియును సమలోష్ట
కాంచనుండును నారాయణధ్యానపరాయణుండును నగుప్రహ్లాదుం డొక్క
యెడ నొక్కరుండ యాసీనుండై యుండ నింద్రుం డతనియంతరంగం బారయ
వేఁడి చేరంబోయి. 369

క. సంపద లేమికి మది శోకింపవు శత్రువులచేటికిని లో నగు టూ
హింపవు [1]నిను నూరకునికి, పెంపని పాటించె దిట్టబేలవు గదవే. 370

---

1 నీకూరకునికి...దిట్టబేలయుఁ గలఁడే, దిట్టబేలవుఁ గలవే.

వ. అనిన విని హిరణ్యకశిపునందనుం డప్పురందరున కిట్లనియె. 371

ఆ. కలిమి లేమి యనఁగఁ గల వాకరెం డవి, యత్న గౌరవము వియత్నతయును
గలుగ వచ్చుననుట గాదది సూ బేల,తనము వినుము తెలియ ననిమిషేంద్ర.

క. తేరక యుండఁగ జేరుం, దేరంగాఁ బొలియు విధియధీనంబులు గా
కారయ విత్తంబులు పురు,షారంభాయత్తములె మహాబుద్ధినిధీ. 373

క. [1]శత్రుజనులు చెఱుచుటయును, మిత్రులు బ్రతికించుటయును మిన్నక యాప
త్పాత్రతయును సంపదయు వి,ధాతృఁడు సంధించుఁజూవె తతితోఁ బురుషున్.

ఆ. భావములు నిజస్వభావంబునన తోఁచు, నడఁగు నట్లు గాన యస్థిరతకు
నెలవు లని యెఱుంగ నేర్చినభావంబు, లందుఁ దగులు నెట్లు డెంద మనఘ.

ఆ. ఏను గర్త ననుట యెఱుఁగమి బాఁ గర్త, యేని నేమిఫలము నెడల కుండ
నఖిలకర్మములును నాచరించుచు నున్న,వాఁడె కాన కర్త గాఁడు దాను. 376

వ. అని పలికి వెండియు. 377

క. అనఘా విధివిహితంబుం, దనచేతఁగఁ దలఁప ఫలము దగులు నహంకా
రనిరూఢున కనహం,కారున కది లేమి ఫలయుక్తిఁ ద్రోవంజాలున్. 378

క. విను [2]విధికృత్యము లూరక, కనుఁగొనుచును సిద్ధ్యసిద్ధికల్పితసుఖదుః
ఖనిరూఢిఁ బొందకుండఁగ, మనముం దొలఁగించువెరవు మహనీయ మగున్.

క. కావున భూతానిత్యత, భావించుట యెపుడుఁ గలిగి బంధచ్ఛేద
ప్రావీణ్యము సంపరితో,షావహముగ నున్నవాఁడ నమరప్రవరా. 380

క. దాంతుఁడుఁ బ్రజ్ఞావంతుఁడు, శాంతుఁడు నగువానిమానసం బాయాస
శ్రాంతముగా దెమ్మెయి ని,శ్చింతుఁడ నై యుండుదును విశిష్టవిచారా. 381

క. అనవుడు ననిమిషపతి యే, యనువున నీశాంతి నీకు నగపడియె మహా
జనపూజ్య చెప్పవే నా, కని యడిగిన నిట్టులనియె నతఁ డాతనితోన్. 382

తే. ఆర్జవంబు ప్రసన్నత [3]యాత్మవత్త్వ,మప్రమాదంబు వృద్ధసేవాభినిరతి
మేలు సేయుఁ బ్రజ్ఞాశాంతిశాలి యగుట, కాలపాకంబుతోఁ దాన కలుగు ననఘ.

క. అనిన విని విస్మయము నెమ్మనమునఁ దళుకొత్తఁగా నమరపతి యభివం
దన మొనరించి పొగడుచుం, జనియె నిజావాసమునకు జగతీనాథా. 384

వ. అని చెప్పిన విని యప్పాండవాగ్రజుండు భూపాలునకు లక్ష్మీభ్రంశం బేమిటఁ
గలుగు ననుటయు నయ్యాపగానందనుం డతని కిట్లనియె 385

తే. వాసవునకును బలికి సంవాద మనఘ, కలిగె నయ్యెతిహాసంబు గర్ణగోచ
రంబు సేయుము నీ దగు ప్రశ్నమునకు, నుత్తరం బది సెప్పెదఁ జిత్తమలర.

సీ. ఇంద్రుఁ డబ్జజుకడ కేతెంచి వినతుఁ డై బలి మహాసంపద వెలుఁగుచుండె

1 శత్రుజనులఁ జెఱు...మిత్రుల...త్పాత్రత సంపద యనఁగ వి, ధాత్రాజ్ఞం గలుగుఁ జూవె తతిఁ బురుషునకున్. 2 విధికృతంబు. 3 యాత్మతత్త్వ.

నతని నిప్పుడు గాన మాతఁ డెచ్చో సున్నవాఁడొకో యనుడు నవ్వారిజాస
సుండు నీతలఁ బ్రాప్త కుండుట యెఱిఁగితి నైనను జెప్పెద ననృతవాది
గా కుండుమీ యుష్ట్రఖరగోహయంబులయందులో నొక్కటిచంద మొంది
తే. యడఁగి యున్నాఁడు వధియించు టనుచితంబు
వాని నని పల్కె నటు సేయువాఁడఁ గాను
[1]మాట వెట్టుదుఁ గన్నచో మాననీయ
వాక్య యని వీడుకొనియె నవ్వాసవుండు. 387
వ. వీడ్కొని చని జగతిం జరియించి యొక్కచోట ఖరరూపంబున సంప్రీతుండయి
యున్న యబ్బలిం గని బలారాతి యి ట్లనియె. 388

ఇంద్రబలిచక్రవర్తి సంవాదప్రకారంబు.

క. ఏనుఁగులు [2]సుట్టిరాఁ జే, రేనుఁగుపై మణిమయంపుటెల్లులు మెఱయం
గా నీవె తెంతువు మముఁ, గానికిఁ గొన నప్పు డిపుడు గాడిదవైతే. 389
క. కనకమయయూప మొప్పఁగ, ననూనవిభవమున నీవు యాగం బొనరిం
చినయొప్పను నిప్పటినీ, యునికియునుం జూచి నాకు నుమ్మల మయ్యెన్. 390
ఆ. ఉముక దినుచు నిట్టులుండి నీతొల్లింటి, లీలఁ దలఁచి యుమ్మలింతొ లేవొ
యున్నరూపు సెప్ప వన్న గార్దభరూప, ధారణైకనిపుణ దానవేంద్ర. 391
సీ. అన విని బలి దేవతాధీశుతో నీకు నావిభవంబు గానంగ రాదు
గుప్తమై యున్నది గుహయందు నాకిచ్చ వుట్టిన నిప్పుడ పొలిచి తోఁచు
నది యటు లుండె నీ వధికుండ వల్పుల యెదుర రజ్జులు వల్కు టేటి పెంపు
పొమ్ము దుశ్చ్యవన నీ పోయెడు తెరు వన్న నాతండు నవ్వుచు నతనిఁ జూచి
ఆ. మున్ను పలికినట్ల [3]కన్నోట లేక పల్కుటయు నతఁడు భూతకోటి మంచు
వోలెఁ దోఁచు విరియు బుద్ధిమంతులు దాని, కిచ్చ వగవ రింత యెఱుఁగ వెట్లు.
వ. అని వెండియు విరోచననందనుండు. 393
క. పొరి నర్థంబు ననర్థము, మరణము జీవితము సుఖసమాగమమును దు
స్తరదుఃఖసంగమంబును, దొరకొను నే నెపుడు సమతతోడన నిలుతున్. 394
చ. బలమును నొప్పు బుద్ధియును ప్రౌఢతయుం గలవారు లేనివా
ర లనక యొక్కభంగిఁ దఱి రాకయ చూచి హరించు చుండు వి
చ్చలవిడిఁ గాలుఁ డట్లగుట సారమతిం గని యున్నవాఁడ ను
మ్మలికయు నుబ్బు నాదుమది మందున కైనను లేదు వాసవా. 395
ఉ. గాడిదరూపు దాల్చి యుముకల్ దినుచుండఁగఁ జూచి యుల్లసం
బాడెదు శక్ర శాంతిసమయం బగుటన్ విను మింకఁ గొన్ని నీ
వాడిన నాదుచిత్తమున నల్కయొకింతయుఁ బుట్ట దిట్లు నీ

1 మాటు వెట్టుదు. 2 సుట్టు. 3 మోమోట.

వాడితె మున్ను ని[1]న్నెఱుఁగనా వలదా నను నీ వెఱుంగఁగన్. 396

క. ఎలమియు వాడుటయును దన, వలచినయట్టివె యెఱుంగవా విధిచరితం
బులు బలవంతంబు లగుట, వలదె వివేకంబు పెద్దవారికి నింద్రా. 397

క. ఇటు గర్వించుట నీచత, యెట వోయెదొ పొమ్ము మానుమీ వలవనిత్రు
ళ్లుట వజ్రము నీవును బిడి,కిటితాఁకున నొఱగు దేను గినిసితి నేనిన్. 398

క. ఇది మేలపుమాట సుమీ, మది నుద్ధతి లేదు నాకు మహితాశ్చర్యా
స్పద మగువిధాతృచెయ్దుం, దాది నీవును దుస్సవోదు త్రుళ్లు టుడుగుమీ.399

వ. శాంతుఁడ వగు మని పలికె నట్టియెడ నవ్విరోచననందనుశరీరంబుననుండి సురూ
పయు [2]సుగౌరయు నగునొక్కమగువ నిర్గమించినం గని కౌశికుండు విస్మయ
వికసితాక్షుం డగుచు నతనితో నివ్వనిత యెవ్వత యనిన నాతం డే నెఱుంగ
నీవ యీయమ నడుగు మనుటయు నయ్యనిమిషపతి యమ్ముద్దియ మొగంబు
గనుంగొని మాకు ని న్నెఱింగింపు మనవుడు నద్దేవి యతనితోడ. 400

క. శ్రీయును భూతియు లక్ష్మియు, నాయభిధానములు మీరు నన్నెఱుఁగమి [3]పె
ద్దే యింద్ర యెజ్జగంబుల, నేయుగములయందు నెఱుఁగ రెవ్వరు ననినన్.401

క. అనవుడు నతండు నీ వీ, దనుజేశ్వరుఁ బాయుటకుఁ గతం బేమియొకో
యనిన విని లక్ష్మి సత్యం,బును ధర్మము దమము దానమును నాయిక్కల్. 402

క. అవి గలిగి పరాక్రమయుతుఁ,డవు పురుషునిపాల నిలుతు నమరాధిప యా
దివిజారి దొల్లి యట్టిఁడ, యవినీతత నిపుడు బ్రాహ్మణాసూయమెయిన్. 403

క. తొల్లిటిసచ్చారిత్రము, లెల్లను దిగ విడిచెఁ గాన యీతనికడ నే
నొల్ల నిలువ వచ్చెద సుర,వల్లభ నీపాల నెలమి వసియింపంగన్. 404

ఆ. ఆగుణములు మఱియు నాగమోదితసమా,చారములును గలిమిఁ గోరియింద్ర
నిన్నుఁ బొంది యేను నిల్చెద నేమిట, నేమఱంగ వలవ దెపుడు నీవు. 405

వ. అని పలికె నిట్లు లక్ష్మిచేతం బరిత్యక్తుం డైనబలి యాఖండలు నాలోకించి.406

క. అయనవశంబునఁ దేజో,[4]వియుక్తుఁ డై రవి ప్రతాపవిరహితుఁ డగునా
క్రియఁ బొనుఁగుపడినఁ బొంగకు, జయింతు నిను దేవదనుజసంగర మగుడున్.

వ. అనుటయు మహేంద్రుండు 408

క. అది యట్టు లుండె నీతోఁ, బదరం బని లేదు నాకుఁ బద్మభవునిమా
ట దలంప వలయు నీపై, భిదురం బిడ దనుజనాథ ప్రియ మందు మెదన్.409

క. అనిన విని యొండు వలుకక, దనుజాధీశ్వరుఁడు వోయె దక్షిణదిశకుం
[5]జనియె నుదఙ్ముఖుఁడై దివి, కనిమిషనాథుండు గౌరవాన్వయముఖ్యా. 410

వ. అని చెప్పి యనిమిషనదీనందనుండు వెండియుఁ బాండవాగ్రజున కిట్లనునింద్ర

1 న్నెఱుఁగఁగా వలదో నను నీ వెఱుంగవో. 2 సగౌరవయు. 3 లేదే. 4 వియుతుం డై.
5 జనియెను బ్రాఙ్ముఖుఁ డై.

నముచిసంవాదంబనునితిహాసంబు హృదయప్రసాదకరంబు దానినాకర్ణింపుము.

ఇంద్రనముచిసంవాదప్రకారము.

సీ. సిరిఁ బాసియును నొక్కచింతయు లేక వీచులక్రందడంగినజలధివోలె
నముచి యేకాంతస్థలమున నుండఁగ నింద్రుఁ డచటికి నేతెంచి యతనిఁ జూచి
పేదవడ్డాఁడవు ప్రియజనంబును బరివారంబు లే దియ్యవస్థ కెంత
వగచెదవో దానవశ్రేష్ఠ నావుడు నాతండు వగపు నిరర్థకంబు
తే. వలయువస్తువు వగచిన వచ్చునయ్య, రామి యొక్కటియె శరీరంబు నెదయుఁ
దాపమునఁ[1]బొందు వగపున ధర్మ మేదు,నింతయెఱుఁగుదు వగవ నే నేమిటికిని.
తే సకలభూతంబులకును శాసకుఁడు గలఁడు, గాదెయొక్కరుఁ డాతనికల్పనమునఁ
బ్రాప్తమైనది నీళ్లు పల్లమునకు, వచ్చుక్రియఁ దాన వచ్చు గీర్వాణముఖ్య.
క. ఇది నా కయ్యెం గాఁ గల, యది యై యనుగాఢనిశ్చయం బెవ్వనినె
మ్మదిఁ గలుగు నుబ్బు వగ సంపద యాపద గలుగ దట్టిభవ్యున కింద్రా. 414
క. ధైర్యంబున వీర్యంబున, శౌర్యంబునఁ బ్రజ్ఞఁ బడయఁ జాలునె నరుఁ డె
క్కార్యము నప్రాప్య మయిన,నార్యుం డది యెఱుఁగుఁ గాన యడలఁడు శక్రా.
తే. మేలుఁగీడును నరుఁబొందుఁ గాలమునన,వశ్యమును వానిఁగోరినవచ్చుటయును
వినుముత్రోచినఁ బోవుటయును సురేంద్ర, కలదె వానికిఁగావున వలదు చింత.
క. అని యిట్లు నముచి పలికిన, విని మెచ్చుచు దివికి నమరవిభుఁ డరిగెం బా
వనచరిత యింక నెయ్యది, వినవల తనవుడును భరితవినయుం డగుచున్. 417
క. ఆనరపతి శాంతనవుని, తో నిట్లను నెద్దియేని దుర్దశ యైనన్
మానవుఁ డెట్టిఁ డగుట మే, లానతి యీవే దయామయా తేటపడన్. 418
వ. అని యడిగిన నయ్యుధిష్ఠిరునకు బుధశ్రేష్ఠుం డి ట్లనియె. 419
క. ఏవిధమున దుర్దశలకు, భూవర ధైర్యంబ మందు భూరిధృతిమెయిం
జేవ గలుగు దృఢనిశ్చయ,భావము [2]నెవ్వగలఁ దొట్రుపడ దెబ్బంగిన్. 420
క. ధృతి యారోగ్యము నొసఁగును, ధృతి యుజ్జ్వలలక్ష్మిఁ దెచ్చు ధృతికీర్తిసము
న్నతిఁ జేయుఁ గాలగత్యవ,గతి గలిగినఁ గలుగు ధృతివికారవిదూరా. 421

ఇంద్రబలిసంవాదప్రకారము.

వ. ఏత ద్విషయం బైనయది యొక్కటి యింద్రబలిసంవాదం బనునితిహాసంబుగల దాకర్ణింపుము దేవాసురులకు సమరంబు సెల్లిన నందు విష్ణుమహానుభావంబున దేవతలకు గెలుపైన రుద్రాదిత్యమరుద్వసుగంధర్వసిద్ధాదులు పరివేష్టింప నింద్రుం డైరావతారూఢుండై లీలం ద్రైలోక్యంబును జరించుచుండి యొకప్పుడు సముద్రోపాంతంబున నొక్కగిరి[3]గహ్వరంబునయంగణంబున వైరోచనుండగుబలిం గని చేరం జని యద్దనుజపతి దన్నుంజూచి నిస్సంభ్రముండును వైమనస్య రహి

---

1 గుందు. 2 నెవ్వగల; తొడఁబడ; ఁదొడరుపడ. 3 గహ్వరాంగణంబున.

తుండును నై యునికి నిరూపించి యతనితో ని ట్లనియె. 422

క. హీనస్థానమున విభవ, హీనత ని ట్లుండి రిపులయెలమిఁ గనియు నీ
మానసమున శోకింపమి, దానవకులనాథ యెవ్విధంబునఁ గలిగెన్. 423

ఆ. శౌర్యముననొ వృద్ధసంసేవవలననొ, తపముననొ యుదాత్తతానిరూఢి
గలిగి మమ్ము సరకుగాఁ గొన కున్నాఁడ, వేమికతము దీని నెఱుఁగఁ జెపుమ.

వ. అనిన విని బలి యతని కి ట్లనియె. 425

ఆ. సరకు సేయ వను చసడ్డమాటలు గొన్ని, యాడినంత నేమియయ్యె నింద్ర
నీదుశక్తి వింతయే దైవవశమున, నెట్టిపాటివారు నెట్లుఁ గారె. 426

క. నీవు మును హీనుఁ డగుటయు, నావలనం గాదు నీకు నను హీనదశా
భావితునిఁ జేయ రా దివి, దైవకృతము లట్లు గాన ధైర్యము వలయున్. 427

క. వినుపర్యాయంబున సుఖ,మును దుఃఖముఁ జెందు జనులఁ బురుషుఁడు ధైర్యం
బున గర్వంబు విషాదం,బు నడంగింపఁ దగు నండ్రు బుధు లవి వినమే. 428

క. చెలులుం జుట్టలును సహా,యులు విభవము [1]పెం పకాలయుక్తి నవస్థం
దొలఁగించుట గలదె మదిం, దెలిసి [2]మనుము మనికి యిట్టిదియ కా దెపుడున్.

క. నిను నే గెలుచుట కాలము,నన నీవును గాలయుక్తి నను గెలిచితి గా
వున నశుభమునకు శుభమున,కును గాలము సూవె కర్త కుశికతనూజా. 430

ఆ. నాకు నీకు నేల నాకేశ శత్రుత్వ, మేరికైనఁ గలదె యెందుఁ బాక
మునకుఁ దెచ్చుచుండు జనులఁ గాలము వృక్ష,ఫలవిధముగ రజ్జుపలుకులుడుగు.

వ. అని చెప్పి యంత నిలువక. 432

క. కా దిది విక్రమకాలము, లే దిప్పుడు నాకు నలుక లీలాత్మక రో
షాదరము గలిగినను నిను, నీ దగుపరిజనముఁ గూల్పనే పెడసేతన్. 433

వ. అని పలికి వెండియు. 434

క. సిరి పెంపునఁ గడు నొప్పెదు, సురనాయక యిపుడు మీఁదఁ జూచెదు నీకుం
బరిభవము దెచ్చుటకునై, కరము వెసఁ వచ్చుచేటు కాలము తెఱఁగున్. 435

తే. ఇంద్రు లెందఱు వో రింద్రు లేల బ్రహ్మ
లుండుదురె తఱితోఁ దెగుచున్న వారు
గాక దానవసంఘంబు గాలవశతఁ
బొందు టేటికి [3]సెగ్గింపఁ బొమ్ము నీవు. 436

క. క్రతువులు సేఁతయు దేవ,వ్రతములు సల్పుటయు వృత్తవంతుఁ డగుటయుం
గతమే కాలము ద్రోచుట, కతర్క్యవర్తనము గాల మదిగొనదు సుమీ. 437

క. అని యి ట్లాడినమాటలు, విని దనుజునిఁ జూచి యమరవిభుఁ డుల్లములో
నన సంరంభంబు నుడిపి,కొనుచు నతని కిట్టు లనియెఁ గురువంశవరా. 438

---

1 సేర్వ. 2 మనువు మనికి యిట్టిదియ కా దెపుడున్. 3 శంకింప.

క. అకట భవచ్చిత్తము నిర్వికార మై భరితధృతివివేకవినయశాం
తిక మగుచు వెలింగెడు దీనికిఁ గారణ మైననిష్ఠ నెఱి యెట్టిదియో. 439

క. అనిన నతఁ డతని కి ట్లను, విను మనిమిషనాథ యేను వే ల్లోకచోటం
గొని వచ్చితినే చిత్తంబున కవికృతిధృతివివేకముఖ్యగుణంబుల్. 440

వ. కాలప్రకారం బెఱుంగుదుం గావునఁ గలంగ కుండుదు. 441

తే. చెప్పు చున్నాఁడఁ గాలంబు చేత నెల్లవిధముఁ జొప్పడు జనులకు వినుము కాల
మప్రమాదవర్తన మధికప్రమాద, సంగమత్తులు వా రెట్లు భంగపడరు. 442

క. కళలుం గాష్ఠలు లోనుగఁ, గలచిదురలఁ గూర్చుకొనుచుఁ గాలంబు జనం
బుల వడ్డి కిచ్చునాతని, [1]వల నలవడఁ బొదివి తనకు వశ్యులఁ జేయున్. 443

క. కాల మడఁగించు జనుఁ గల్లోలిని గిరిఁ ద్రెంచుకరణి లోభక్రోధా
శీలత్వకామభయములఁ, దేలుజనుఁడు కాలవృత్తి తెఱఁగు నెఱుఁగునే. 444

క. ఇంతకు మును సూచితి నతఁ, డెంతయు నొప్పుగొని యుండె నిది గడుఁ జిత్రం
బెంతవెసఁ జచ్చె ననుఁ దనుఁ, జింతింపఁడు జనుఁడు మూఢచిత్తత్వమునన్.

క. విను భావాభావంబులు, గని యత్యుత్తమతపంబు గైకొనువిద్వ
జ్జనుఁడు గనుఁ గాలగతి యెల్లను గరతలశోభితామలకముం బోలెన్. 446

క. కాలగతి గనుట శాంతికి, మూలం బై యంతరంగమున కాత్మమయ
త్వాలంబనంబు నిచ్చుఁ ద, దాలీనుం డైనపురుషుఁ డక్షోభ్యుఁ డగున్. 447

వ. అనిన విని పాకశాసనుం డతనివివేకపాకంబున కచ్చెరువొంది యభినందించి
యతని కి ట్లనియె. 448

ఆ. దనుజనాథ యివ్విధంబునఁ గాలచారిత్ర వేది వై పవిత్రశీల
యుతుఁడ వైతి నీవు కృతకృత్యుఁడవు నీదువృత్తి గోర వలయు నుత్తములకు.

తే. లోక మెల్లను నఱచేతిలోన నున్న
యట్లు [2]గనికొని సత్త్వాదు లైనమూఁడు
గుణములను బాయఁ బెట్టి నిర్గుణత వెలుఁగు
నాత్మఁ గనుచున్నవాఁడ వే మందు నిన్ను. 450

క. కెలనికిఁ జూడఁగ దైన్యా, కలనం బగుచున్నయిపుడు గదిరినదశయుం
దొలఁగుం గావునఁ గడుమే, లెలసి పరమసుఖముఁ బొందు మిచ్ఛావృత్తిన్.

క. అని పలికి యుచితముగ వీ, డ్కొని [3]విభవం బెసఁగ నభ్రకుంజరముపయిన్
వినువీథిఁ జనియె సురలును, మునులును వేష్టింప భూతములు వినుతింపన్. 452

తే. అమృతపానంబుఁ జేసినయంతకంటె
నద్దనుజపతిమధురవాక్యామృతమున
సంభృతానందుఁ డై సురేశ్వరుఁడు దనదు

---

1 వలె నలవడ. 2 గనుఁగొని. 3 విభ్రమ మెసఁగ.

పురమునకు నేఁగి సుఖ ముండెఁ గురువరేణ్య. 453

వ. అని యిట్లు ధర్మతనయునకు భీష్ముండు పునర్వ్యాఖ్యాతం బైనయింద్రబలిసంవాదంబు సెప్పె నని చెప్పిన విని మఱియేమిసత్కథలు సెల్లెఁ జెప్పు మని యడుగుటయు. 454

చ. పరమమునీంద్రసంయమనపక్వవివేకవిభూతిరమ్య వి
స్తరమహనీయతార్కికవచఃకలనానభిగమ్య దేవతా
సురపరిరక్షణోన్మథనశోభికటాక్షవిహార నిత్యసుం
దరశుభకాంతిపూర దురితప్రవిదారణ వీతకారణా. 455

క. ఆదిత్యమరుద్వసురు,ద్రాది సకలదేవతామయాత్మక శ్రీసం
పాదనవిధావిచక్షణ,పాదసరోజా మహర్ధి భక్తసమాజా. 456

మాలిని. అమలహృదయవేద్యా హవ్యకవ్యప్రసాద్యా
శమసుఖమయమూర్తీ సర్వలోకప్రవర్తీ
కమలభవనిషేవ్యా కామదూరానుభావ్యా
యమనియమవికాసీ వ్యాసచేతోనివాసీ 457

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బైనశ్రీమహాభారతంబున శాంతిపర్వంబునందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

శాంతిపర్వము, పంచమాశ్వాసము.

శ్రీకరణనిపుణచరణ
వ్యాకోచాంభోజనిత్యవాసముదితసు
శ్లోకమునిచిత్తభృంగమ
హాకరుణామిళదపాంగ హరిహరనాథా. 1

శ్రీశక్రసంవాదప్రకారము.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లింద్రబలిసంవాదరూపం
బునఁ గాలప్రకారంబు విని యుధిష్ఠిరుండు దేవవ్రతునితోడ. 2

క. ఏమిట రూపగుఁ బురుషుం, డేమెయి రూపు సెడు నాకు నెఱిఁగింపుము తే
జోమహిత యనిన నతఁ డా, భూమిపతికి నిట్టు లనియె భూపప్రవరా. 3

వ ఇవ్విషయంబునకు నొక్కయితిహాసంబు శ్రీశక్రసంవాదం బనం గలదు దానిం
జెప్పెద నాకర్ణింపుము నారదమునీశ్వరుం డెందును నిజేచ్ఛం జరియించుచుండి
యొక్కనాఁడు మందాకినికిం జని కృతస్నానుం డై. 4

క. ఆనదియం దాచరిత,స్నానుం డై నియతి నున్నశక్రుం గని య
చ్చో నయ్యిరువురు సల్లా,పానందముఁ బొందుచుండ నాకాశమునన్. 5

తే. బాలభానుబింబంబు గీడ్పఱచునట్టి
దీప్తిమండలి దోఁచె నద్దేవపతియు
మునిపతియుఁ జూచుచుండ గ్రక్కున విమాన
మవతరించి యాసన్న యై యతివ యోర్తు. 6

క. పురుహూతున కభిముఖ యై,కరములు మోడ్చుటయు నతఁడు గారవమున నె
వ్వార వబ్జానన యెచటికి, నరిగెద వెం దుండి రాక యనియె నరేంద్రా. 7

సీ. అనవుడు నద్దేవి యాదరభరిత యై బాలార్కబోధిత పద్మజాత
యైనట్టిదాన శ్రీయన లక్ష్మి నాభూతి యనఁగ వెలుంగుదు ననఘ యేను

స్వాహాస్వధా మతి శ్రద్ధా ధృతి స్మృతి మేధల దనుజుల మెచ్చి వారి
కడ నుండి మెచ్చ కిప్పుడు నీకడకు నేఁగుదెంచితి ననిన నద్దివిజనాథుఁ
తే. డేమి కారణమున మెచ్చి తేకతమున, మెచ్చవైతి దానవుల నీ మెచ్చుచొప్పు
మాకు నెఱిఁగింపు మనిన నమ్మాననీయ,వాక్య యిట్లని చెప్పె నవ్వాసవునకు.

క. దానాధ్యయనాతిథిస,న్మానాదివిశిష్టగుణసమగ్రతకలిమిన్
దానవుల నియ్యకొంటిని, వాని విడిచి గర్వు లగుట వారి విడిచితిన్. 9

వ. సత్యధర్మపరుండ వగుటం జేసి నీపాల వసియింప రుచి పుట్టి వచ్చితి నని చెప్పి
వెండియు. 10

సీ. గురుభక్తినిరతులు సురపితృపూజనపరులును సత్యసంభాషణులును
దానశీలురుఁ బరధనపరదారపరాఙ్ముఖచిత్తులు బ్రాహ్మణప్రి
యులు దివానిద్రావియుక్తులు వృద్ధదుర్బలదీనయోషిత్కృపారతులును
శౌచులు నతిథిభోజనశిష్టభోజులు నేను మెచ్చుజనంబు లిట్లు గాక
తే. ధర్మ మెడలి కామంబుఁ గ్రోధంబుఁ జాలఁ, గలిగి గర్వులై బలియుభైక్షంబునిడక
పరుషవాక్కులఁ గ్రూరంపుఁజరితములను, మిగిలి వర్తించువారినా మెచ్చుగారు.

క. బుద్ధియు ధృతియును నీతియు, శ్రద్ధయు సన్నతియు క్షమయు శాంతియుననఁగా
వృద్ధశ్రీన యేడ్వురు మ,ద్వృద్ధిప్రద దేవతలు శ్రుతిస్మృతికథితల్. 12

క. అష్టమి యగుదేవత నేఁ, గష్టాత్మత యసురులందుఁ గని విడిచితి మ
త్తుష్టికరచరితు లగుటఁ ద్రి,విష్టపసదులకడ నిలిచి వెలసెద ననినన్. 13

క. అభినందించిరి దేవ, ప్రభుఁడును నారదుఁడు నపుడు పవనంబును సౌ
రభసుఖసంస్పర్శంబుల, నభిరామం బగుచు వీచె నల్లన యచటన్. 14

ఆ. కురిసెఁ బుష్పవృష్టి మొరసె గీర్వాణదుం,దుభులు సిరి వరింప నభినవోజ్జ్వ
లత్వ మొంది దివిజులకు నేత్రపర్వమై, పొలిచి యింద్రుఁ డాత్మపురికి నరిగె 15

క. శతమఖకమలావాసా, ప్రతిమసమాగమవిశేషబహుమత మగు నీ
యితిహాసము శ్రుతమైనఁ బఠితమైనను నెఱయ సంఘటించును లక్ష్మిన్. 16

క. ఇందులతాత్పర్యము నీ, డెందము నొందించి యతిదృఢీకృతశీలా
స్పందితుఁడ వగుము తిరమై, యిందిర నీకడ వసించు నిభపురనాథా. 17

క. అనిన విని ధర్మజుఁడు శాం,తనవునితో జనుల కెవ్విధమునాచారం
బున నెట్టిపాటిశీలం,బున నేవిద్యను మహాత్మ ముక్తి దొరకొనున్. 18

క. అనవుడు నతనికి నతఁ డి ట్లను విను మితిహాస మొకటి యది నీప్రశ్నం
బున కుత్తర మగు నేర్పడ, వినిపించెద గాఢతరవివేకనిరూఢా. 19

దేవలజైగీషవ్యసంవాదప్రకారము.

వ. అసితుం డగుదేవలుండు జైగీషవ్యుండనుసంయమితోడ నీవృత్తం బెఱింగికొన
వలయు నెఱింగింపవే యనిన నమ్మహాత్ముం డమ్మునివరున కిట్లనియె. 20

ఆ. శాంతిమంతు లైనసౌమ్యుల కెయ్యది, నిష్టదానియందు నిరతిశయస
మాదరంబు గలదు నాదుచిత్తంబున, వినుము తద్విధంబు విస్తరింతు. 21
క. వినుతించిన నిందించిన, ననఘా మనమునఁ బ్రియంబు నప్రియమును లే
కునికియు వ్రేసిన నైనను, గనలు వాడమియుఁ బ్రబుద్ధగణ్యగుణంబుల్. 22
ఆ. ఒకటి గోరి దాని కుల్లంబు [1]గందంగ, జాలఁబడమి యేమి సంభవించె
నేని దానఁ దృప్తి నూనుట దప్పిన, పనికి వగవ కునికి భవ్య[2]గుణము. 23
క. హర్షంబును మానంబు న,మర్షము నపరాధమును సమదభావము ను
త్కర్షాపకర్షచింతలు, నార్షసమాచారమున నిరస్తగుణంబుల్. 24
క. అవమానమునకుఁ దృప్తుం,డవు నమృతము ద్రావినట్ల యంచితసమ్మా
నవిధికి నుద్వేగముఁ బొం,దు విషంబునఁబోలె శమరతుఁడు మునినాథా. 25
క. చుట్టము పగ యనుభేదం, బెట్టిజనులనలనఁ దగుల దెల్లప్పుడు నె
ప్పట్టున నద్దానను మదిఁ, బుట్టదు సంతోషహాని బుద్ధాత్మునకున్. 26
ఆ. ఇంద్రియముల గెల్చి హృదయంబు శాంతిసు,ఖంబుఁ బొంద నిర్వికారవృత్తి
గ్గైనవానిపొందు మానితగతి దేవ,తలకుఁ బొందనరిది ధర్మనిరత. 27
క అని చెప్పె ననుడుఁ గుంతీ, తనయాగ్రజుఁ డాత్మసమ్మదముఁ బొంద నదీ
తనయునితో నెవ్వఁ డఖిల, జనప్రియుఁడు సకలసత్త్వసమ్మతుఁ డనినన్. 28

ఉగ్రసేన శ్రీకృష్ణసంవాదప్రకారము.

వ. అమ్మహాత్ముం డమ్మహీపతి కిట్లను నారదునివిషయంబుగా నుగ్రసేనునకుఁ గేశ
వునకు సంవాదంబు గలిగె నది నీయడిగినయర్థంబుఁ దేటపఱుచు దాని నాక
ర్ణింపుము. 29
క. నరనాథ యుగ్రసేనుఁడు, హరితో నిట్లనియె జనము లభివర్ణనత
త్పరు లగుదురు నారదునెడ, నరయఁగ నతఁ డంతవాఁడె యంబుజనాభా. 30
వ అనుటయు నాకృష్ణుఁ డగ్గురుమతి కిట్లనియె. 31
సీ. శ్రుతము నాచారంబు నతిశయవంతంబు లెడ నహంకార మొక్కింతయేని
లేదు శీలము గడు లెస్స వేషము నిర్వికారం బమత్సరగర్వమదుఁడు
[3]జననంబుఁ దపము దేజంబును బుద్ధియు వినయంబు నయమును విశ్రుతములు
ధైర్యంబు వచనమాధుర్యంబు శాఠ్యదైన్యక్రోధలోభనిరాసకత్వ
ఆ. మోజ యతనియందు నైజంబు లీర్ష్యయు, నుద్ధతియు నసూయయును నవజ్ఞ
యును నెఱుంగఁ డట్టిమునివరు నారదు, నఖిలజనులుఁబొగడు టరుదె యధిప.
వ. అని చెప్పె నగ్గుణంబు లఖిలప్రియకరంబులు సకలసత్త్వసమ్మతంబు లనిన విని
ధర్మతనయుండు శంతనుతనయుతోఁగాలావయవప్రకారంబులునుయుగప్రమా
ణంబులును భూతవిధంబులు నెఱింగింపవే యని యడుగుటయు నతండు శుకుం

---

1 గుందంగ. 2 విధము. 3 జ్ఞానంబుఁ.

డడుగ వేదవ్యాసమునీశ్వరుండు సెప్పినయర్థంబులు నీయడిగినవియును మఱి
యు ననేకంబులుఁ గలవు సెప్పెద విను మని యజ్జనపతి కిట్లనియె. 33

క. అనఘుఁ బరాశరసూను స,వినయంబునఁ జేరి భక్తివినతుం డై త
త్తనయుండు బుద్ధిసంప,న్నుఁడు శుకుం డిట్టు లనియెఁ గౌరవనాథా. 34

తే. కాలవిధములు భూతసంఘప్రకార,ములునులోనుగ నెఱుఁగంగవలయు వాని
బహుళకారుణ్యసంపద పల్లవింప, నాకు నెఱిఁగింపవే మునినాథవర్య. 35

వ్యాసుఁడు శుకునకుఁ జెప్పినకాలావయవనిరూపణము.

వ. అనిన విని భరితాదరుం డై వేదవ్యాసమునీశ్వరుం డమ్మహనీయున కిట్లనియె.

క. కాలములకు భూతములకు, నాలంబనభూత మగుమహామహిమఁ గ్రియా
లీల వెలింగెడునప్పర,మాలోకం బెందు నిష్క్రియాత్మక మయ్యున్. 37

వ. అది భావనీయంబు. 38

క. వినుము నిమేషంబులు పదు,నెనిమిది యగుఁగాష్ఠ గాష్ఠ లిరువదియుం దో
డనపదియుంగళయఱువది,యునుమున్నాఱుఁ గళలై ముహూర్తమునడచున్.

తే. మూఁడుపదులు ముహూర్తముల్ మోహదూర
యగు నహోరాత్ర మట్టివి యన్నిగూడ
మాస మవి రెండు ఋతు వనుమహితసంజ్ఞఁ
బరఁగు ఋతువు లాఱైన వత్సరము వత్స. 40

తే. అందు మూఁడేసిఋతువుల కయననామ,కంబు లగు నుత్తరాఖ్య మొకండు దక్షి
ణాభిధాన మొక్కటియగుణాభిరామ,యవియహస్సును రాత్రియు ననఁగఁబరఁ [గు.

వ. అది యోగిజనంబుల నిర్దేశంబు.

తే. అనఘయుత్తరదక్షిణాయనములమ్మ,హాత్ములగ్నియు ధూమంబు నండ్రు మఱియు
వినుము శుక్లంబుఁగృష్ణంబుననుటగలుగు, [1]సుగతికగతికి హేతువు లగుటఁ జేసి.

క. నరులనెలలు నేఁడులుఁ బితృ,సురులకు దినము లగు నండ్రు సూరులు వరుసం
బరఁగుకృతత్రేతాద్వా,పరకలియుగవత్సరములభంగిఁ దెలిపెదన్. 44

వ. ఆకర్ణింపుము. 45

చతుర్యుగసంవత్సరపరిమితిప్రకారము.

సీ. విబుధులపండ్రెండువే లేండ్లు సనునంత నాలుగుయుగములు నోలి నడచుఁ
గృతయుగమ్మున కందుఁ జతురంశకములుఁ ద్రేతకుమూఁడుపాళ్లునుద్వాపరంబు
భాగద్వయంబునఁ బర్యవసిత మగుఁ గలియుగ మంశ మొక్కటన తీఱు
నిబ్భంగిపాళ్లగు నిన్నియుగముల కంబరయుగ్మవసువార్ధిపరిమితములు

తే. ఖద్వయర్తుగుణంబులు గగనయుగళ
వేదనేత్రంబులును నభోద్వితయకరను

---

1 సుగతి దుర్గతి హేతువు.

ధాంశులును వచ్చు మున్నూట యఱువదింటఁ
బెంప మానుషాబ్దంబు లై పేర్చి యుండు. 46

వ. ఇట్లు కృతయుగంబునకుఁ బదియేడులక్షలు నిఱువదియెనిమిదివేలును త్రేతాయు
గంబునకుఁ బండ్రెండులక్షలు తొంబదియాఱువేలును ద్వాపరంబునకు నెని
మిదిలక్షలు నఱువదినాలుగువేలును గలియుగంబునకు నాలుగులక్షలుముప్పది
రెండువేలును మనుష్యవత్సరంబు లయ్యె నిందులోన సంధ్యలును సంధ్యాం
శంబులు నను పేళ్లఁ గొంతేసి కాలంబు సెల్లు. 47

క. క్రమమున సంధ్యలు సంధ్యాంశములు నవంబరఁగుఁ బుత్ర సకలయుగాద్యం
తములును యుగయుగమునకుం, దమలోన[1]వి సరియ కాలతత్త్వం బరయన్.

వ. అది యెట్లంటేని దేవసంఖ్యం జెప్పెద. 49

క. నన్నూఱులు మున్నూఱులు, నిన్నూఱులు నూఱులును మహితపర్వముల
య్యన్నియుగములకును గ్రమా,సన్నత సంధ్యలను వానిసంధ్యాంశములన్. 50

వ. ఇట్లు కృతయుగంబునకు సంధ్యలక్షయు నలువదినాలుగువేలు దానిసంధ్యాం
శంబు నంతియ త్రేతకు సంధ్య లక్షయు నెనిమిదివేలు దానిసంధ్యాంశంబు నం
తియ ద్వాపరంబునకు సంధ్య డెబ్బదిరెండు వేలు దానిసంధ్యాంశంబు నంతియ
కలియుగంబునకు సంధ్య ముప్పదియాఱువేలు దానిసంధ్యాంశంబు నంతియ
యివి మానుషవత్సరంబులు. 51

క. వరుసఁ గృతత్రేతాద్వా,పరకలియుగములఁ దపంబు భవ్యజ్ఞాన
స్ఫురణము యజనము దోషా,దరమును మానవులకుం[2]బ్రధానతఁ గలుగున్.

క. న్యాయంబులు ధర్మంబులు, నాయువులుఁ దనూబలములు నంతంతకు వ
త్స్రెయెంతయుఁదఱుఁగుం,త్రే,తాయుగముఁదొడంగి మనుజతతి కరయంగన్. 53

తే. ఆయుగంబులు నాల్గు మహాయుగంబు
నాఁగఁ జనుఁ దత్సహస్రంబు నలువ పగలు
దానికొలఁదియ రేయును దీని నెఱుఁగు
ప్రోఢజనములు సుమ్మహోరాత్రవిదులు. 54

తే. అతఁడు రాత్రి నిద్రించు నిద్రావసరమ
ప్రళయ మగు లోకములకుఁ బ్రభాత మగుడు
మేలుకను దివమున భూతజాలసృష్టి
పరతఁ బొందుఁబర్యాయ మిప్పాటఁజెల్లు. 55

వ. అని వెండియు. 56

తే. అనఘ బ్రహ్మంబు దేజోమయంబు శుక్ల,మగ్ర భాసిత మెద్దానియతులసార
రసము విశ్వంబు నది యహర్మహితకాల, బుద్ధమైచేయు బహువిధభూతసృష్టి.

---

1 విపర్యకాల. 2 బ్రధానగుణంబుల్.

వ. తత్ప్రకారం బెట్టి దనిన నమ్మహనీయతత్త్వంబువలన. 58

ఆ. విను మహన్మనోగగనపవనానల, సలిలభూము లనఁగ సంభవించు
మహితవిభవములు క్రమంబున నేడు రూపములు జన్యజనకభావ మొంది. 59

క. క్రమయుక్తిని శబ్దస్పర్శములును రూపరసగంధసద్భావములుం
దమగుణములుగా నాకాశము మొదలగుభూతములు ప్రశస్తి వహించున్. 60

క. నరనుత విను మీసప్త, స్వరూపములు పురుషు లండ్రు సంయమివరు లీ
పురుషులు గూడిన సృష్టికి, [1]వెరవరు లది సంఘటిలదు వేర్పడి రేనిన్. 61

వ. ఇట్టిమహిమ గలిగి. 62

క. తేజోరూపము బ్రహ్మము, ప్రాజాపత్యం బనంగఁ బరఁగి పురుషుఁ డు
ద్భ్రాజిష్ణుసత్యనిత్యా, వ్యాజమహిమ వెలుఁగు చుండు నకలంకమతిన్. 63

క. వ్యాపకుఁడు స్రష్ట బ్రహ్మ ప్రజాపతి నాఁ బరఁగి నిత్యసత్యాత్మత్వో
ద్దీపితుఁ డై పురుషుఁడు నిర్లేపుఁ డనిర్దేశముం గలిగి వెలుఁ గొందున్. 64

క. సురసంయమిగరుడోరగ, నరకిన్నరగిరిసరిద్వనపయోధులఁ ద
త్కరణీయములం జేయుం, బురుషుఁడు దివ్యాంతరంగమునఁ దలఁచి సుతా. 65

వ. ఇట్లు గలిగి వర్తిలుచున్నలోకంబులందు. 66

ఆ. పౌరుషంబు సూవె ఫలద మందురు గొంద, ఱనఘ దైవ మిచ్చు నండ్రు కార్య
ఫలము గొంద ఱెల్లఫలము భూతస్వభావంబ యండ్రు గొంద ఱమితతేజ. 67

వ. ఇవి కర్మస్థుల తెఱంగులు సత్త్వస్థులు సమదర్శను లయి యుండుదురు విశేషంబు
వినుము. 68

క. శివకరము దపము మేధా, ధవ సకలజనంబులకును దానికి మూలం
బవిరళశమదమసంపద, లవుట నివి మనంబుతోడ నలవడ వలయున్. 69

వ. స్వాధ్యాయంబు దపంబునకు బలం బిచ్చి తత్ఫలంబు గావించు. 70

క. అరయంగా[2]శబ్దంబును, బరంబు నన రెండు సూవె బ్రహ్మములు గుణో
త్తర శబ్దబ్రహ్మాభజన, పరుఁడు పరబ్రహ్మమహితపదముం బొందున్. 71

క. పరమబ్రహ్మమ భూతో,త్కరముం గలిగించు మ్రింగుఁ దా నిష్క్రియతా
స్ఫురితం బయ్యును బ్రకృతి, స్ఫురణను శబలత్వ మొంది పురుషవరేణ్యా. 72

వ. సృష్టి తెఱంగు మున్నె తెలిగించితి సంహారప్రకారంబు సెప్పెద నాకర్ణింపుము.

తే. స్థావరములు జంగమములుఁ దన్నుఁ గలయ
విలయ మొందిన ఘటపృష్ఠవిధము దాల్చు
భూమి నంబువుల్ మ్రింగు నంబువుల నగ్ని
యగ్ని ననిలుం డనిలుఁ ద్రావు నాకసంబు. 74

ఆ. ఆకసమును మనసు హరియించు గంధాది, యగుగుణాళితోడ నఖిలభూత

---

1 వెర వగు నది. 2 శబ్దం బనఁ.

ములును నిట్టులయముఁ బొందిన గ్రసియించు, మనసు నాత్మగుణము నెనసి విధుఁడు.

క. అతనిఁ బొదువు సంకల్పం, బతులజ్ఞానంబు దాని నడఁచును విజ్ఞా
నితఁ దద్బలముఁ బురుషదే,హి తనుం గాలంబు వరుస నెడలం జేయున్. 76

క. కాలం బెడలన విద్యో,న్మీలిత మగుబోధ మన్యమిశ్రత్వంబుం
దూలించి వెలుఁగుచుండు వి,శాలమతీ బ్రహ్మ మది ప్రశస్తము శ్రుతులన్. 77

క. విసుమీ సంహారణంబును, దనపస మాతత్త్వ మవ్విధంబున దివసం
బును రాత్రియు భూతములకు, జననము విలయమును జేయుసంక్రీడ మెయిన్.

వ. అని చెప్పి పారాశర్యుం డార్యవర్యుం డగు శుకునితో వెండియు నిట్లనియె.

సీ. జనియించి విప్రుండు జాతకర్మంబును జౌలంబు నుపనీతి సంస్కృతియును
బడసి యాచార్యునిపాల నధ్యయనంబు సేసి తా నాతనిచే ననుజ్ఞ
గాంచి తక్కటివి మూఁ డంచితాశ్రమములయందు నొక్కటి పూననగు గృహస్థ
ధర్మ మాశ్రయ మండ్రు తక్కినమూఁటికిఁ గావున నది పూని దైవపైతృ

తే. కంబు లైనఋణంబులఁ [1]గ్రాఁచు వడుగు
నాఁటినడవడి ఋషులఋణమ్ము దీర్చి
వచ్చి కాన కాషాయపక్వతఁ బ్రశుద్ధి
బొంది మఱి యుత్తమాశ్రమ మొందు టొప్పు. 80

తే. క్రతువు సేత సేయించుట శ్రుతులు గాఢ
నియతిఁ జదువుట చదివించుటయును ధనము
లీగి కొనుట షట్కర్మంబు లింతవట్టు
నహ్మాకృత్యంబు లండ్రు ధరామరులకు. 81

దానగుణంబు సర్వవర్ణసామాన్యంబుగా నిరూపించుట.

వ. దానానుష్ఠానంబు సర్వజాతిసామాన్యం బయినయుత్తమధర్మంబు పుణ్యపరులకు దాతవ్యంబు గానివస్తువు లేదు కాశ్యుం డనురాజు దనప్రాణంబు లిచ్చి బ్రాహ్మణప్రాణంబులు గాచె నౌశీనరుం డగుశిబి యాత్మాంగంబుల నౌరసపుత్రునిని బ్రాహ్మణార్థంబుగా నొసంగెఁ గాశీపతి యగుప్రతర్దనుండు బ్రాహ్మణునకై నిజనయనంబు లిచ్చె విదేహుండును జామదగ్న్యుండును గయుండును నొక్కొక్కతఱిసకలవసుంధరయును బ్రాహ్మణులకిచ్చిరి పాంచాల్యుం డగు బ్రహ్మదత్తుండు శంఖనిధి విప్రోత్తములకు దానంబు సేసె మఱియును బ్రాహ్మణులకుఁ బ్రాణశరీరమణిహిరణ్యకన్యాగవాది ప్రశస్తవస్తువు లనేకు లర్థుల కొసంగిరి వారలకెల్లను సమకూరినసద్గతులవిశేషంబులం జెప్పం బెద్ద యని వెండియు. 82

క. దానాధ్యయనయజనముల, నానావిధపాపములు వినాశముఁ బొందుం
గాన యవి మేలు హింసా, హీనత ధర్మవిధి లేనియెడఁ గడు వలయున్. 83

---

1 గ్రాఁచి... వచ్చెఁగాన; గ్రచ్చువడక... బ్రసిద్ధిఁ.

ఆ. ధూతపాపుఁ డైనపూతాత్మకుండు ల,ఘ్వాశి యగుచు నింద్రియముల గెల్చి
మనసులోనఁ గామమును గ్రోధమును జొర, నీక బ్రహ్మపదము నిచ్చఁగోరు. 84
ఆ. ఇట్టివాఁడు వెడల నీఁదు నింద్రియజల, మన్యుపంకలోభమయతటాది
ఘోరరూప యగునపారసంసారవి,శాలనదిఁ బ్రశాంతశాలిహృదయ. 85
తే. ఘనతరప్రజ్ఞ యనుతెప్ప గలుగువాఁడు, సంసరణనది గడవంగఁ జాలుఁగాక
కామమును గ్రోధమును మదిఁగలిగి ప్రజ్ఞ,చించునేని నక్కడచుటచిక్కువడదె.
క. గతహర్షభయక్రోధుఁడు, ధృతిమంతుఁడు నప్రమత్తధీమహితుఁడు సం
శ్రితధర్ముఁడు దాంతుఁడు నగు, నతఁ డవసాదంబు నొందఁ డతులవివేకా. 87
క. ధర్మ మధర్మమవోలె న,ధర్మము దా ధర్మవిధివిధంబునఁ దోఁచుం
గర్మసమితి నొక్కొకయెడ, ధర్మగతి యెఱుంగవలయుఁ దచ్ఛాస్త్రములన్. 88
వ. అని యుపదేశించి మఱియును. 89

క. జ్ఞానంబు వడయుటకు వా,ఙ్మానసములు సునియతములు గావింతురు స
మ్మానితశాంతికొఱకు వి,జ్ఞానంబున నాత్మనియతి సల్పుదురు బుధుల్. 90
క. ఈతెరువున వేదవిదుఁడు, వీతామ్నాయుండు ధర్మవేదియుఁ బాప
స్థితుఁడు సరి యై కడతు ర, నాతురత జరామరణమహాంభోరాశిన్. 91
వ. ఆచారనేమియుఁ బ్రాణయుగంబును నపానాక్షంబును [1]హ్రీవరూథంబును
నుపాయాపాయకూబరంబును ఘ్రాణశ్రవణవాహనంబును జ్ఞానసారథికంబును
సర్వతంత్రప్రతోదంబును ద్యాగరశ్మియును నగుయోగరథంబు నెక్కి వెరవు
గలవాఁ డక్షరపదంబు సొరంజనఁ జాలు నారథికుం డాతంత్రంబు ప్రభా
వంబునం జేసి. 92

క. వరుసన ధరణీపవనాం,బరజల తేజముల గెలుచుబల మెక్కి యహం
కరణంబు ద్రోచుబుద్ధిం, బరువడి నడఁగించుఁ బ్రకృతిపనిఁ బెడఁబాపున్. 93
ఆ. భూమిజయము దొడఁగి పురుషుఁ డంతంతకు, వృద్ధిఁబొంది యోగసిద్ధిఁ బొందుఁ
బొగయు మిడుఁగుఱులునుబోనుఁగు లేనిశిఖయు,బహుళశిఖలునై నపగిది ననఘ.

తే. విను మహంకారజయము పృథ్వీముఖంబు, లైనవానిని బుద్ధిప్రధానమును జ
యించునట్టిసంస్కారంబు నిచ్చుదాన, వగు మహానుభావంబుసంయమిపరులకు.
వ. ఇది యోగప్రకారంబు. 96
తే. అనఘ యింద్రియముల విషయముల మీఁద
నిగుడ నీక మనంబుతో మగుడఁ దిగిచి
యాత్మఁ గూర్చుట సాంఖ్యులయనువు సాంఖ్య
యోగములు రెండు నారయ నొక్క తెరువ. 97
క. ఈరెండుప్రకారంబుల, వారలకును మమత విడువ వలయుట సరి ని

1 హృత్కూబరంబును శ్రవణదర్శనవాహంబును...ధర్మప్రతోదంబును.

స్సారపుసంసారమునకుఁ, గారణము మమత్వ మగుటఁ గవిజనముఖ్యా. 98

వ. భూతతారతమ్యంబులు సెప్పెద నాకర్ణింపుము జంగమస్థావరంబులయందు జంగమంబులు లెస్స యవి జరాయువు నండంబును నుద్భిదంబును స్వేదంబును నను జనకవిశేషంబుల జనియించి బహుపాదంబులును ద్విపాదంబులును నై యుండు నందు మనుష్యులు మేలు మనుష్యులయందు జాతిధర్మోపధారకు లెక్కుడు జాతిధర్మోపధారకులయందు విప్రు లుత్తములు విప్రులయందు వేదజ్ఞులుదాత్తులు వేదజ్ఞులయందుం బ్రవచనశీలు రుత్కృష్టులు ప్రవచనశీలురయం దాత్మజ్ఞు లధికులు వారలు సర్వధర్మవిదులు సత్యసంకల్పులు నధిభూతాధిదైవవేదులు నగుదురు వారలంజూవె దేవతలు బ్రాహ్మణు లండ్రు వా రెల్లవారికి నమస్కారాద్యుపచారాదరణీయులు వారికి సరిలేరు వా రాధారంబుగా సమస్తజగంబులుఁ బ్రవర్తిల్లుచున్నవి యని చెప్పి యమ్మహాత్ముండు వెండియు 99

తే. బ్రాహ్మణునకుఁ బ్రధానవర్తనము వినుము, నిర్మలజ్ఞానయుక్తుఁ డై కర్మసమితి
నలఘునిష్ఠ మైఁ జలుపంగవలయు దాన, సంశయము లెల్లఁ బాయుఁ బ్రసాద మొందు

క. ఇయ్యఖిలము సృజియింపఁగ, నెయ్యది ప్రభు వమ్మహామహితభూతముపాం
దయ్యెడిశుభంబు దపమునఁ, జయ్యన సిద్ధించు నది విసంశయ మనఘా. 101

క. మైత్రిం బోలెడుధర్మము, ధాత్రీదివిజులకు లేదు దాని నడపినం
బుత్రా యేకర్మంబు ప,విత్రతయును వలవ దది వివేకముఁ జేర్పున్. 102

వ. అనిన విని శుకుం డాసంయమివరున కి ట్లనియె. 103

వ్యాసుఁడు శుకున కుపదేశించినపరబ్రహ్మప్రాప్తిసాధనప్రకారము.

క. పరమబ్రహ్మపదము న,ధ్వరముననో ప్రజ్ఞ పెంపువలననో యోగా
చరణముననో సాంఖ్యసమా,దరణముననో పొంద వచ్చుఁ దత్త్వజ్ఞవరా. 104

చ. అనుటయు నమ్మునిప్రవరుఁ డాతని కి ట్లను నీవు వేరు గ్రు
చ్చినయవి యెల్ల మేల సవిశేషతపంబును నింద్రియప్రవ
ర్తనముల నిగ్రహించుటయు రాగము లోభముఁ ద్రోవఁ జాలునే
ర్పును దృఢవిద్యయుం గలుగుపుణ్యుఁడు పొందఁగ నోపు బ్రహ్మమున్. 105

క. విను మందు నొకవిశేషం, బనఘా బుద్ధీంద్రియంబు లైదును బరముం
గనుపెలుఁగున కడ్డము వా,ని నడంగింపంగ మనసునిపుణత యొప్పున్. 106

క. మనసు నియమింప భూతా,త్ముని యత్నం బోపు నియమమునకుఁ లోనై
మన సింద్రియములఁ గుడియిం,చిన శబ్దాదులు దొలంగి సిద్ధి దొరకొనున్. 107

ఆ. కనుట వినుట యాదిగాఁ గలయింద్రియం,బుల కగోచరంబు బుద్ధి దీప
రూపుగాఁగఁ దోఁచు రూపశబ్దాదిగు,ణత్త్వరహిత మైనతత్త్వ మనఘ. 108

చ. వినయము విద్యయుం గలుగువిప్రునియందును గోవునందు నొ
ప్పు నెఱయుహస్తియందు నొకపోఁకకుఁ బోవనికుక్కయందు దా

ని నడిచి తెచ్చి వండి తినునీచపుమాలనియందుఁ దుల్యద
ర్శనులు దదంతరాత్ముని నిరంజనునిం గనునట్టిపండితుల్. 109
క. స్థావరముల జంగమముల, నావిభుఁడు వసించు నతనియందు నవి నిస
ర్గావాసత నుండును ద,ద్భావన మెఱుఁగుట తదైక్యపదముం జేర్చున్. 110
తే క్షరము నక్షరమును నసం గలవు రెండు
మూర్తు లాత్మ కఖిలభూతములను బూర్వ
మొలయు మృత మన దివమున నుండు నమృత
మనఁగ నపరంబు రెంటిని గను బుధుండు. 111
క. ఈలోకంబుల నెల్లం, గాలము పక్వంబు సేయఁగా నెవ్వాఁ డ
క్కాలము పక్వము సేయం, జాలు నతం డమృతు నజరు సత్యుఁ గనుటకున్.
తే. విను నవద్వారపురమున వెలుఁగుచుండు
హంసుఁ డతనిన యక్షరుఁ డమృతుఁ డండ్రు
పరమయోగు లాతత్త్వంబుభంగిఁ గాంచు
యోగ్యసత్క్రియాభ్యాసవైరాగ్యపరుఁడు. 113
వ. అని చెప్పి యప్పారాశర్యుండు వెండియు. 114
తే. అనఘ విను కామమును గ్రోధమును భయంబు
నిద్రయును లోభమును జాల నిందితములు
యోగిజనులకుఁ గావున నుడుగ వలయు
వీని నైదింటి నచలావధానవృత్తి. 115
శా. కామంబుం బెడఁబాచుఁ బండితుఁడు సంకల్పంబు వర్జించి ని
ద్రామోహంబు నడంచు సత్త్వగుణచింతన్ లోభముం బ్రాజ్ఞసే
వాముద్రం దొలఁగించుఁ గ్రోధము శమవ్యాప్తిన్ మగుడ్చున్ మతి
శ్రీమాన్యా భయ మప్రమాదమున నిర్జించున్ దృఢస్వాంతుఁ డై. 116
తే. శిశ్నము నుదరమును ధృతిఁ జేయుఁ గాలుఁ,జూడ్కిఁ జూడ్కిని వినికిని శుద్ధమాన
సమున మానసవాక్కుల విమలవిద్య, నవహితుండు రక్షించుఁగులాగ్రగణ్య.
వ. మఱియు నొక్క తెఱంగు సెప్పెద. 118
తే. ఇంద్రియములలో నొక్కటియేనిఁ బట్టు,వడక వెడలిన నాగంటిఁ బ్రజ్ఞ గాఱు
నట్లుగావున మనసుమున్నాఁగివినికి,యాదియగునైదుఁ గ్రమమున నాఁగవలయు.
క. మనసున నింద్రియములనుం,దనయం దొడుఁగంగఁ[1] జేయుఁ దానుఁ దెలివి నొం
ది నిరంజనత్వసిద్ధిం, గని [2]యపధూమానలంబుకరణి వెలుంగున్. 120
మ. మన సేకాగ్రతఁ బొందఁ జేయ జనసమ్మర్దంబు వర్జించి శూ
న్యనికేతాద్రిగుహావివిక్తవనదేవాగారముఖ్యంబు లై

1 జేయఁ దాను; జేయుం దానఁ. 2 గతధూమా.

ననివాసంబుల నుండఁగా వలయుఁ ద న్మన్నించినం గీడు సే
సిన హర్షంబు నమర్షముం హృదయముం జెందింప కక్షోభ్యుఁ డై. 121

క. సమదృష్టిని బాయియుఁ గన, కముఁ జూచుచు సత్సమాధికలితం బగువృ
త్తము నడపిన శబ్దబ్ర, హ్మము షణ్మాసముల యోగి [1]యతివర్తించున్. 122

క. సుత విను శబ్దబ్రహ్మము, నతివర్తించి భువనత్రయమునను యోగా
న్వితుఁ డగుమునిగను నజుశా, శ్వతు నచలుఁ బురాణతము నజరుఁ బరమాత్మున్.

వ. అనిన విని శుకుండు వేదవ్యాసమునీశ్వరునితో నిట్లను వేదంబు గర్మంబులనాచ
రించుటయుం బరిత్యజించుటయుం జెప్పు నివ్విధంబులు పరస్పరవిరుద్ధంబు లై
యున్నయవి యిం దెద్దాన నెట్టిగతి సిద్ధించు నేర్పడ నెఱింగింపవే యనుటయు
నతం డతని కి ట్లనియె. 124

ఆ. విను ప్రవృత్తి కర్మ మనఘ నివృత్తి ని, ష్కర్మ మరయ బంధకంబు మోక్ష
ణంబు నగుట బోధనత్వసంపన్నులు, సొరరు కర్మతంత్రకరణమునకు. 125

క. కొందఱు కర్మకరణ మభి, నందింతురు వారలకు జననమరణములం
బొందక పోరాదు మహా, నందముఁ బొందుదురు నిత్యనైష్కర్మ్యపరుల్. 127

ఆ. చిత్తశుద్ధిమాత్రఁ జేసెనేనియు నవి, ద్యాత్మకంబ చూవె యరయఁ గర్మ
మది దొలఁగు టంచితాత్మవిద్యాత్మక, ధర్మ[2]మదియ మోక్షదంబు సుమ్ము. 126

ఉ. గుమ్మడిపువ్వుఁ దేనియయుఁ గూపము నైందవరేఖకాంతియుం
జుమ్మనయంగఁ గర్మఫలశోభనసంపద జున్ను నేఱుఁ బూ
ర్ణమ్మగుచంద్రబింబము ననం దగు నిర్మలవిద్య గాఢపా
కమ్ము ఫలోదయం బది యఖండసుఖాత్మపదంబు పుత్రకా. 128

వ. కర్మంబునం గానిది యై విద్య నయ్యెడునట్టి తెఱం గెఱింగించెద. 129

క. విను రేఖామాత్రపుఁజం, ద్రునియట్టులజీవుఁ డతనిదుష్కృతముఁ బో
లినయజ్ఞానము నపగమ, మున బోధానందసాంద్రపూర్ణతఁ బొలుచున్. 130

బ్రహ్మచర్యంబు బ్రహ్మవిద్యాప్రాప్తికి ముఖ్యకారణం బని చెప్పుట.

వ. అని చెప్పిన విని విద్య యెట్టివారికి నలవడు నెఱింగింపవే యనిన నందనునితో
గంధవతీనందనుం డి ట్లనియె. 131

తే. బ్రహ్మచర్యసమేతతపంబు విపుల, కాననమున వానప్రస్థగణముపొంత
నిలిచి చేయుచుఁ బర్ణశాలలకు నుచిత, కాలమునఁ జని యెత్తి భిక్షలు భుజించి.

క. నుతియు [3]నమస్కృతియును లే, క తిరిగి శుభ మశుభ మనువగం బొందక గో
ష్ఠి తెఱవు సొర కుండుట సు, వ్రత మది యధ్యాత్మవిద్యఁ బ్రచురముఁ జేయున్.

ఆ. అనుడు నతఁడు కర్మ మఖిలంబు నీడఁబో, విడుచు టొప్పు దంద్రు వేదవిదులు
దాని నాదరింపఁ దగదొకో సంయమి, ప్రవర సందియంబు వాపవలయు. 134

1 మతివర్తించున్. 2 మాత్మ మోక్షదంబు. 3 దిరస్కృతియును.

వ. అనినం గర్మంబు విడువమియు విడుచుటయుం గలిగి యుండుఁ దదీయ యోగ్య
తావిశేషంబు లెఱింగించెద. 135

సీ. విను మని ముని యిట్టులను బ్రహ్మచారి గృహస్థవానప్రస్థయతులు విహిత
కర్మనిష్ఠత సిద్ధిఁ గాంతు రాశ్రమచతుష్కము జతుష్పట్టికాఘటిత మైన
నిఃశ్రేణి తుదిముట్టునెల వెక్కుటకు నిట్టి క్రమవర్తనము సుకరంపుమార్గ
[1]మాయువు మొదలినాలవుపాలు గురుపాల దాసునియట్ల సంతతముఁ బనులు
తే. ప్రీతిఁ జేయుచుఁ గుడిచినపిదపఁ గుడిచి, శయ్యఁ జెందిన నాతనిచరణయుగము
గరయుగంబున నొత్తుచుఁ గలితనిద్రుఁ, డైన నిద్రించు బ్రహ్మచర్యాన్వితుండు.
క. రసగంధప్రముఖంబుల, దెస వేడుక లేక గురుమతికి వచ్చినయ
ట్టిసమయములఁ దగ వేదా, భ్యసనంబులు సేయుచుండు నాతఁడు నియతిన్.
వ. ఇది బ్రహ్మచారిప్రకారం బాతం డాశ్రమాంతరగతుం డయి వర్తించువిధంబు
సెప్పెద. 138

సీ. సవినయంబునఁ దనశక్తితో గురునకు దక్షిణ యిచ్చి యాతండు వనుపఁ
గా సమావర్తనకార్యంబు నడపి వివాహ మై హవ్యకవ్యముల నతిథి
తోషణబాంధవపోషణంబుల సత్యభాషల నిజదారపరతఁ బుత్ర
సంశిక్షఁ గ్రతువిశేషంబుల నొకయాయురంశంబు గడపి గృహస్థధర్మ
తే. వృత్తిఁ గృతకృత్యుఁ డగు నగ్ని విడువ కడవిఁ
బూరిపంటల ఫలమూలములను భిక్షు
పూజ సలుపుచుఁ బరిశిష్టములు భుజించి
తపము సేఁత వానప్రస్థధర్మసరణి. 139
క. వానప్రస్థప్రక్రియ, దా నొకపా లాయువునఁ బదంపడి తుదిపా
లైనను సన్న్యాసాను, ష్ఠానమునకుఁ జొచ్చువాఁడు శాంతాత్ముఁ డై. 140
వ ఇట్లాయురంశంబులు నాలుగుం జెల్లుట యుత్తమధర్మస్వరూపం బంశత్రయ
కాలాచరితం బైనయాశ్రమత్రితయంబు ప్రవర్తనంబులఁ గషాయపక్వం బగు
టయుఁ జతుర్థాశ్రమంబుఁ జెందుట కృత్యంబు దాని తెఱం గెఱింగించెద నవ
హితుండ వై యాకర్ణింపుము. 141

సీ. ఆత్మయం దగ్ని సమారోపణము సేసి యజన మాంతరముగ నకృతసంధి
విగ్రహుం డగుచుఁ బరిగ్రహవిముఖుఁ డై ముందుండు ననికేతనుండు వృక్ష
మూలవాసియును గపాలధారుండు నేకాకియు నక్రోధకామశోకుఁ
డును గాఁగవలయు భిక్షునకునిందాస్తుతుల్ దనయందయడఁగంగఁ దానుబరుల
తే. దిక్కువలుకక దివియెల్లఁ బిక్కటిలఁగఁ, దాన యున్నట్లు గనుచు నేమేనిఁ గుడిచి
యొద్దియేనియుఁ గట్టి యొందే శయించు, నతని దేవతల్ బ్రాహ్మణుఁ డండ్రు పుత్ర.

---

1 వాయువు మొదల నాలవుపాలు.

క. జననికరములకుఁ దొలఁగును, ఘనభుజగంబులకుఁబోలెఁ గనుఁ బీనుఁగుఁగా
వనితం దనుఁ బొటించిన, ననఘా నరకముగఁ దలఁచు నతఁడు మనమునన్. 143

తే. అతనివలన భూతములకు నభయ మగుట
భూతములదెస నభయంబ యాతనికిని
బుత్ర యీగు లెల్లవియును భూతములకు
నభయ మిచ్చుటఁ బోల వం ద్రాగ్ర్యజనులు. 144

ఆ. జంతుపదము లెల్ల దంతిపదంబులో, నడఁగు క్రియ నహింసయందు సకల
ధర్మములు నడంగుఁ గర్మసంత్యాగికి, నైన భూతదయ సమర్వ్యాగుణము. 145

వ. కావున. 146

క. జగముల కెల్ల శరణ్యుం, డగుచు నమృతసిక్త మైనయట్టిమనసుతో
విగతాఖిలలేపస్థితి, గగనమున ట్లుండు నతఁడు గణనాధికుఁ డై. 147

వ. అని చెప్పి యప్పరాశరనందనుండు పెండియు ని ట్లనియె. 148

వ్యాసుఁడు శుకున కుపదేశించినయంతర్యాగప్రకారము.

తే. హృదయవేదికయందుఁ సమిద్ధమూర్తి, వెలుఁగుచుండు తేజమునందు వేల్చుఁ బ్రాణ
ములను యాజి యట్లంతరమున నొనర్చు,యాగమున వీతకల్మషుఁ డై వెలుంగు.

క. విను మాత్మతీర్థసంసేవనము తెలిం గెలుఁగునట్టివానికిఁ దిరుగం
జనవలయునె పెఱచోటుల, కని చెప్పుదు రాశ్రితులకు నధ్యాత్మవిదుల్. 150

తే. అవనిఁ బొందదు దివమున నప్రమేయ, మండజంబు హిరణ్మయమండమధ్య
మున వెలుంగు నుజ్జ్వలపక్షఘనత దాని, నెఱుఁగు సంతతయోగసమేతుఁడనఘ.

క. విను మూఱించులుఁ బండ్రెం, డనుపమధారలును నై నిజాస్యము విశ్వం
బును బొదువఁ దిరుగు కాలం, బనుచక్రము దురవబోధ మది యడఁగుగుహన్.

ఆ. మనసు నింద్రియములఁ బనిగొని పురుషుండు, ప్రచురశిక్ష లేనిరథ్యసమితి
నడపు రథికుమాడ్కి నడవడి నవి యీడ్చి, నట్టు లైన నశుభ మూపహిల్లు 153

క. తనకు మహితప్రసాదం, బొనరక యున్నెనిఁ గీడ్లు లొలయు నది దృఢ
త్వనిరూఢ మైనఁ జేకుఱు, ననంతపదసిద్ధి వాని కను వెఱఁగింతున్. 154

తే. సర్వసంకల్పరహితుఁ డై సత్త్వమున వి,నిశ్చలంబుగఁ జిత్తంబు నిలుపవలయు
సత్త్వసక్తచిత్తంబు ప్రసాద మొసఁగు, దానఁ గాలంబు నడపు టుత్తమవిధంబు.

క. వినుము నివాసస్థానం,బునఁ గంపనరహితదీపము వెలింగెడుచా
డ్పున నంతరాత్మ వెలుఁగుచు, నునికి ప్రసాదంబుభంగి యుత్తమధిషణా. 156

ఁ తత్ప్రసాదవంతుఁడు, దనయందు నిరంజనముగఁ ద న్ననిశంబుం
ఁగొనుచు నియతి నియతా,శనుఁ డై యుండుటయొనర్చుశాశ్వతపదమున్.

ఁవేదాంతశాస్త్రమహాంబురాశి, ద్రచ్చి పుచ్చిననవనీత మిచ్చితిని స
ంబునఁ గైకొను మనుసరించు, నిర్మలాత్మతపస్వికి నీవు నొసఁగు. 158

ఆ. సకలరత్నపూర్ణసర్వవసుంధరా, చక్రదానవిధియు సరి యనంగ
రాదు విశ్వవేదరాశిసారధ్యాత్మ, విద్య యిచ్చుటకు వివేకధుర్య. 159

వ. అని యుపదేశించి యింక నేమి విన వలతనిన శుకుండు దీనికంటె విన వలయు
నది గలదె దీనిన సుదృఢంబుగా ననుగ్రహింపవే యనుటయు ననుకంపావిధే
యుం డగుసాత్యవతేయుం డతని కిట్లనియె. 160

క. భూతంబులఁ బచరించుచు, భూతాత్ముఁడు వానిఁ దనవిభూతి నడంచున్
భూతాహరణంబు నిజ, ద్యోతనము దదీయవృత్తి దుర్దశ పుత్రా. 161

క. అవయవము లెట్లు కూర్మము, నివిడించును లోని కడఁచు నెఱి నట్టుల భూ
తవితతి భూతాత్ముండును, బ్రవర్తననివర్తనములపాల్పడఁ జేయున్. 162

క. మాయాంశబలుం డై యటు, సేయక పోరామి భూతసృష్టి యొనర్చున్
మాయఁ బెడఁబాప భూతని,కాయాభావ మగు నదియ కవిజనముఖ్యా. 163

తే. గగనపవనతేజోజలక్ష్మాగుణములు, సూక్ష్మశబ్దాదికంబును శ్రోత్రముఖ్య
కంబునై చెల్లువిషయచయంబునింద్రి,యవ్రజంబునుసర్వంబు నడఁచు శమము

క. విను మైదింద్రియములకును, మనంబు షష్ఠంబు సప్తమత్వము బుద్ధిం
[1]బనుగొను భవ్యక్షేత్ర,జ్ఞునియందష్టమత గల్గు సుగుణాభరణా. 165

తే. తలఁచు మనమందు నిశ్చయదశ యొనర్చు
బుద్ధి సర్వైకసాక్షిత్వమున వెలుంగు
నంతరాత్ముండు క్షేత్రజ్ఞుఁ డనఁగ వాని
మెఱపు సత్త్వాదిగుణము లై మెఱయు వత్స. 166

తే. స్వస్థతయు దుఃస్థతయు జడత్వమును గ్రమవి
గణన సత్త్వరజస్తమోగుణము లవి స
మీరితము లగు టడఁగుట యింద్రియంబు
లడరు టొదుఁగుట బుద్ధికృత్యములు పుత్ర. 167

తే. అనఘ యింద్రియములు విషయములు మనసు
బుద్ధియును నాత్మయును గ్రమంబునన యెక్కు
డాత్మబుద్ధి యనంగ నల్పాంతరంపు
వస్తువులు బుద్ధి [2]యిన్నింట విస్తరిలుట. 168

క. కనుఁ గన్నై వినుఁ జెవి యై, కొనుఁ జవి జిహ్వయయి మూరుకొను నాసిక యై
తను వై స్పర్శము గైకొను, ననవద్య బుద్ధి యాత్మయంద నిలుచుచున్. 169

క. ప్రీతిం గడుఁ బొదలు విషా, దాతురతన్ స్రుక్కుఁ దద్ద్వయము లేక సమ
త్వాతిశయంబున నిలుచును, నేతృత్వంబునను బుద్ధి నెఱపు గుణములన్ 170

ఆ. తత్స్వభావ మెఱిఁగి తా నింద్రియాదిస, ప్తకము వెంటఁ బోక తన్నుఁ గనుచు

---

1 బనిగొను. 2 యన్నింట.

నున్న వానిఁ బొంద నోపునె దుఃఖదైన్యంబు సుఖమదంబు నప్రమత్త. 171
ఆ. జలములందు నిలిచి జలజాక్షి మునుఁగదు, మేడిపండు మశకపీడఁ బొరయ
దట్ల విషయసమితియందుఁ దా నది దన యందు నుండు వికృతి నొంద దాత్మ.
వ. అని చెప్పి మఱియును. 173
క. విను మూర్ణనాభి తంతువు, జనియింపఁగఁ జేసినట్లు [1]సత్త్వము గుణసం
జనకం బగు నది పురుషుఁడు, గనుట యుదాసీనతన వికారము గలదే. 174
ఆ. ఆదినిధనరహితుఁ డగునిరంజనుఁ జెంది, గుణము లెడల విడిచి క్రోధలోభ
ములకుఁజొరనయీనిమునిహృదయగ్రంథి, విరియనడఁచిమోక్షవిభవ మొందు.
క. శమసంపద బ్రాహ్మణత్వమునకు సామగ్ర్య మవ్వినయసారము చి
త్తమున కలవడ్డమునికి భయము శోకము మదము హర్ష మనునివి గలవే.176
క. శమనిరతియు నాత్మజ్ఞానముఁ [2]జుప్పె బుద్ధలక్షణంబులు పర్యా
ప్తము లివి రెండు నరయ మోక్షము సాధించుటకు వేఱ కల్పన లేలా. 177
వ. అనిన విని శుకుండు ధర్మంబులకెల్లఁ బరమంబయినధర్మం బెఱింగింపవే యనుటయు వాత్సల్యపరాయణుం డగునబ్బాదరాయణుండు సనాతనంబును మునిసత్తమసంస్తుత్యంబును నగునుత్తమధర్మంబు సెప్పెద నేకాగ్రచిత్తుండ వయి యాకర్ణింపు మని పలికి యి ట్లనియె. 178

ఇంద్రియనిగ్రహం బుత్తమధర్మంబుగ నిరూపించుట.

తే. ఎల్లకడలకు వెలువడునింద్రియముల, బాలపుత్త్రులఁ దండ్రియుఁ బోలె నాఁగు
మవియు మనమును నిశ్చలైకాగ్రభావ, మొందు టుత్తమతపమదియుజ్జ్వలాత్మ.
క. అన్నిధర్మంబుల కెల్లం, దుది యగుధర్మంబు మనసుతో దానిఁ దగం
గుదియించి మేధతోడం, గదియింపుము నియతిఁ బుత్ర కడు గాఢముగన్.180
తే. ఇంద్రియంబుల నాఱింటి నిట్లు విషయ
ములకు నొలయక యుండంగ నిలువరించి
తలఁపు లుడిగి [3]తేనియఁ బ్రమదమున నాను
భంగిఁ దృప్తుఁడ వై యుండు పరముఁ గాంతు. 181
వ. అని వెండియు. 182
చ. తనకుసుమంబులన్ ఫలవితానము మూర్కొన నాన మ్రాను నే
రనిక్రియఁ గాన నేరదు పరం బగుతత్త్వము నైజభంగి వి
న్ననువున నంతరాత్మ గను నైష్ఠికతం గను మింతపట్టుఁ బా
మెనసినతోలు వాయుక్రియ నీవు దొఱంగుదు పాపపుంజమున్. 183
వ. ఇవ్విధంబున శాంతినొందియవ్యక్తసంభవయు సంకల్పమూలయుఁ గ్రోధపంకయు

---

1 సత్వగుణము సం. 2 నుంజూవె బుధలక్షణం. 3 తే నాత్మమోదముననాను...యుండు పదము.

నింద్రియగ్రాహయుఁ గామభుజంగయు మోహతృణచ్ఛన్నయు సంసారసాగర
గామినియు నై ఘోరప్రకార యగుచు నకృతాత్ములకుం గడవ రానియట్టి
లోభవాహిని సత్యతీర్థంబున నుత్తరించి. 184

క. సుత నీవు సుప్రసన్నాత్మతఁ బొంది నగాగ్రగతుఁడు మహివారలఁ జూ
చు తెఱంగున నీభూతప్రతతిం గనుఁగొనుచు నుండు పరితృప్తుఁడ వై. 185

క. శాంతము ధర్మప్రచయం, బంతటికి విశిష్ట మిమ్మహావిద్య మదీ
యాంతరకరణము సాక్షిగ, నెంతయు సంప్రీతి నీకు నిచ్చితిఁ బుత్రా. 186

వ. అని యి ట్లుపదేశించి పరమసంవిదేకాయనుం డగుకృష్ణద్వైపాయనుండు కృ
తార్థీభూతచేతస్కుం డగునందను ప్రతిపత్తికి నభినందనవిశేషంబుగా నధ్యాత్మ
విద్యావిలాసవిషయంబులగు వాక్యంబులు మఱియు ననుగ్రహించె వానిం జెప్పె

క. వేదములుఁ దదంగములు స,మాదరమునఁ జదివినను సుయజమానత్వా [ద.
పాదకుఁ డై నను బ్రాహ్మణ,తాదశ దక్కునె ప్రశాంతిఁ దక్కఁ గుమారా. 188

క. ఒరులకుఁ దా వెఱవక తన, కొరులు వెఱవ కుండునట్టియొప్పుడుసమతం
దిరమైన నడపడిం గల, పరిణతచిత్తుండు సూపె బ్రాహ్మణుఁ డనఘా. 189

తే. బంధనంబులలో నెల్లఁ బరమబంధ
నంబు గామంబు దద్వర్జనమున నాత్మ
యభ్రపటలంబు వాసినయమృతకిరణ
పూర్ణమండలమునుబోలెఁ బొలుచు ననఘ. 190

క. పరతత్త్వోపాసనత,త్పరుఁ డై సంక్షీణకామభావత నున్నం
బురుషుసుఖ మొందు వృద్ధిం,బొరయుచు వపు నమృతకిరణుఁ బొందినమాడ్కిన్.

క. పొరిఁ బొరి భూతముల గుణో,త్కర మవిశేషాన్వితముగఁ గనుఁగొనుసంవి
త్పరుదుఃఖంబు సుఖముచే, విరియుఁ దరణిచేతఁ దమము విరిసినభంగిన్. 192

ఆ. తనది యనక యేమిధనమునఁ బ్రియ మందు, నెద్ది గుడుపకుండ నెసఁగుఁ దృప్తి
యిచ్చఁబొందు లేక యెయ్యదిబల మిచ్చు, దానిఁ గనుట శ్రుతులతలఁపుగనుట.

క పరిపాటిఁ గర్మ మెడలఁగ, వరుస గుణము లడఁగ విషయవర్గముపొందుం
బొరయక యుండెడుబ్రాహ్మణు,జరయును మృత్యువును బొరయఁ జాలవు వత్సా.

తే. అనఘ దేహంబుకంటె వేఱయిన దేహి
సూక్ష్మరూపము శాస్త్రోక్తసుకృతములఁ బ్ర
శాంతజనములు గాంతురు సాధనముల
నాదరింపరు దర్శనానంతరమున. 195

క. ఇనురూపము జలములఁ దోఁ,చినక్రియ బుద్ధిఁ బ్రతిబింబసిద్ధత వెలుఁ గొం
దినయాత్మను బరమార్థతఁ, గనుసత్త్వస్థులకు నిజము గానంగ నగున్. 196

క. అనఘ దివసంబు రాత్రియు, ననునివి భానునకు లేనియట్టులు సతతం

బును బరమయోగయుతుఁ డగు, మునికి వివేకావివేకములు లేకుండున్. 197

క. కరణంబులు దొడరిన నిష్కారణత నున్నను శమంబు గలయోగికి సు
స్థిర మగు సమాధి యని ముని, [1]వర శాండిల్యుండు శిష్యవరులకుఁ జెప్పెన్.

సీ. విను మోహబీజసంజనితంబు గామద్రుమంబు ప్రమాదజలంబు దనకుఁ
బరిషేచనంబుగఁ బెరుఁగు నజ్ఞానస్థిరాధారకలిత మై యం దసూయ
పత్త్రసంపద యది చిత్రతరంబు మానస్కంధదృఢత నున్నతి వహించు
శోకశాఖంబు ననేకచింతోపశాఖంబు బురాకృతకర్మసార

తే. ఘనముఁ దృష్ణాలతాపరిగతము నగుచుఁ
బొలుచుఁ దత్ఫలములకు లుబ్ధులు గడంగి
ప్రాఁకి పడుదురు విడువ శస్త్రముగ నది వి
ఖండితము సేసి బుధుఁడు దుఃఖములఁ దొఱఁగు. 199

సీ. పురము శరీరంబు [2]బుద్ధి తత్స్వామిని సర్వార్థచింతన సచివపదవి
నడచుచు నుండు మనంబు శబ్దాద్యంబు లై చెల్లువిషయంబు లైదుఁ దగు పు
రోహితవర్గంబు శ్రోత్రాదు లగునింద్రియంబులు పౌరజనంబు లిట్లు
పరఁగెడురాజ్యంబు పరిభోగమునకు దూషకు లైనదొరలు రజస్తమములు

తే. [3]వారికలపులఁ బడు బుద్ధి నేర కుండి
మనసుతోడ వేర్పడినఁ దానును మనంబు
నేకముఖతఁ గార్యము సూచు నేని దుష్టు
లడఁగుదురు భోగ మవ్యయ మగుఁ గుమార. 200

వ. అని చెప్పె ననిన విని పాండవాగ్రజుండు భీష్మునితోఁ గార్యబలంబును వీర్య
బలంబును మనోబలంబునుం గలుగు నుత్తమక్షితిపతు లనేకు లీకయ్యంబున
మృతు లైరి నిజప్రాణంబునకు నొక్కరుండు నొడయుండు లేక తక్క మృత్యు
వనునది యెయ్యది యేమిటం గలిగె నెట్లు ప్రజల సంహరించు నెఱింగింపవే
యనుటయు నతం డి ట్లనియె. 201

భీష్ముఁడు ధర్మరాజునకు మృత్యుదేవతతెఱం గెఱిఁగించుట.

సీ. [4]విను మకంపనుఁ డనుమనుజేంద్రుఁ డాత్మజుఁ డాహవంబున మృతుఁ డైనవగపు
గదురంగ నుండి నారదు నలవొక వచ్చినవానిఁ గని సవిశేషభక్తి
యుతముగా నాతిథ్య మొనరించి తనవగ పెఱిఁగించుటయు నమ్మునీశ్వరుండు
గరుణ శోకనిరాసకారణం బైనయాఖ్యాన మొక్కటి సెప్పె దానితెఱఁగు

తే. దేటపడునట్లుగాఁ బరిపాటితోడ, నఖిలమును నెఱిఁగించెద నవహితుండ
వై వినంగ నీయడిగినయర్థమునకు, బోధకం బగు నది కురుభూపవర్య. 202

వ. అజుండు జగంబులు సృజియింప జంతుసంతానంబు పెరిఁగి సమ్మర్దం బధికం బై

1 వరుఁ డగు శాండిలుఁడు. 2 బుద్ధియ తత్స్వామి. 3 వారికఱపులఁ. 4 అనుకంపకుండను.

యూర్పు వోవనియ ట్లయిన నద్దేవుండు సంకటపడి సంహారప్రకారంబు విచా
రింపం దదీయచిత్తంబు కార్యదాహంబున మహాదహనుండు జనియించి జగం
బులు దహింపం జొచ్చిన. 203

తే. త్రినయనుఁడువచ్చియాతనిఁ దేర్చెనాతఁ, డాతెఱంగెఱింగించియయ్యగ్ని నుడిపె
నపుడుపుట్టెఁ దదీయేంద్రియవ్రజమున, నొక్కయంగన రక్తాక్షి యుజ్జ్వలాంగి.

వ. పుట్టి దక్షిణాభిముఖయైపోవం గని కమలసంభవుండు పిలిచి మృత్యువ ప్రజలఁ
బ్రబలదుర్బలభేదంబు లేక సంహరింపు మనుటయు నవ్వనితవనటం గన్నీరొలుక
నీ కుద్భవించి క్రూరకర్మంబు సేయుదునే ధర్మకార్యంబునకుం బనుపు మని
పలికిన నయ్యశ్రుబిందువులు దోయిటం బట్టి యద్దేవుం డమ్ముద్దియతో నిదియ
పనిగా నుదయించినదానవు నీవు ప్రజాసంహారంబు సేయ వలయు ననవుడు
నాబాల గాలిం దూలుతీవయుంబోలెఁ గంపంబు నొందుచు. 205

క. మనుజుల హరించి బాంధవజనమున శోకంబుఁ జూడఁ జాలుదునె తపం
బున కేఁగెద సదయంబుగ, ననుజ్ఞ సేయంగ వలయు నని ప్రణమిల్లెన్. 206

వ. దానికి నరవిందసంభవుండు మందస్మితంబుతో నిట్లేలగు జంతుసంహారంబు
నీ కవశ్యకర్తవ్యంబు దానిం జేయుమి సువ్వె యధర్మం బని నిర్బంధించిన నూర
కుండి యన్నాతి పదంపడి యల్లన సురిఁగి ధేనుకాశ్రమంబున కరిగి యత్యంత
దీర్ఘకాలంబు ఘోరతపంబు సేసి కౌశికి గంగ నంద యనునదులకుం బోయి
వాయు వాహారంబుగా నతిదుష్కరవ్రతంబు లనేకవర్షంబు లాచరించి హిమ
శిఖరిశిఖరంబునకుం జని చతురాననప్రీతికరం బగునిష్ఠాతిశయంబున సంయ
మంబు దాల్చి యుండ నద్దేవుండు. 207

క సన్నిధి సేసి తపముమెయి, నున్నఁ బ్రయోజనము గలదె యుడుగుము పుత్రీ
యన్నశరణంబు వేఁడెద, నన్ను దయం గావు మనియె నాతి యతనితోన్ 208

వ. అనిన విని యమ్మహాత్ముండు. 209

తే. ప్రజల హరియించు టిది నీకుఁ బరమధర్మ, మేను బొంకెద నే దీని నెల్లభంగి
నాచరింపన వలయు మత్ప్రార్థనంబు, భగ్న మొనరించు టొప్పదు పద్మనయన.

వ. మఱియు నొక్కవిశేషంబు సెప్పెద నీయశ్రుజలంబు లేనంజలిపుటంబునంబట్టు
కొలుంగుదు గాదె యవి నానావ్యాధిరూపంబుల మానవుల బాధించుఁ గామ
క్రోధంబులు వానికిం దోడుపడు వారు దానన తెగుదురు నీవునిమిత్తమాత్రం
బింతియ నీకు వరం బిచ్చెదను. 211

తే. పురుషుఁడును నంగనయును నపుంసకుండు, నగుము పుత్రిక పురుషుని నంగనను న
పుంసకునిఁ జంపువేళలఁ బొంద కుండు, పాపమును నిది ధర్మమై పరఁగు నీకు.

వ. అని పలుకుటయు నప్పొలంతి శాపంబునకు వెఱచియు నది యట్టిద కాక యను
తలంపు దోఁచియుఁ బ్రజాసంహారంబు సేయునధికారంబు పూనె మృత్యుదేవత

ప్రాణాపహారిణి యగుఁ బ్రాణిజాలంబు దేహంబులం బాసి దేవాదిభావంబులం బొందుచు మగుడ మనుష్యత్వంబు నొందు చుండు. 213

తే. భీమనాదుండు భీముఁ డుద్దాముఁ డప్ర
తర్క్యతేజోమయుఁడు జగత్ప్రాణుఁ డొడలు
మనుపఁ జెలువంగ నొడయుండు సనుట మగుడ
నరుగుదెంచుట వింత గా దతని కెందు. 214

వ. అనినం దొల్లియు నిది వింటి నాఁ డత్యంతశోకాక్రాంతుండ నగుట నవ్వినికి రిత్తవోయె నేఁ డీయుపాఖ్యానంబున యర్థంబు పరిజ్ఞాతం బయ్యె. 215

క. అని పలికి యధిప కుంతీ, తనయాగ్రజుఁ డిట్టు లనుఁ బితామహుతో స
జ్జనకోటి ధర్మమునకును, మనమున వెఱచు నది యింతమాన్యం బగునే. 216

వ ధర్మంబు తెఱం గెట్టి దని నిరూపించి యనుగ్రహింపుము. 217

సీ. అనుటయు నతఁ డిట్టు లనియె వేదంబులమీఁదిభక్తియు దృఢస్మృతియుసమ్య
గాచారమును రుచిరాకారములు ధర్మమునకుఁ గొందఱు బుధజనము లర్థ
మగుఁ జతుర్థాకారమం డ్రయినను బాడి దప్పియు బొంకియు ధనము గూర్చు
టెల్లపాపములకు నెక్కుడు బొంకమి పరులసొమ్ముల కాస పడమి సర్వ
ఆ ధర్మములకు నధికతరములు విధివిహితంబు గానియట్టిధర్మ మనఘ
చవుట నిడినవిత్తు [1]చాడ్పున రూపించి, చేయ నిహపరములఁ జెందు సుఖము.

వ. ధర్మంబు తెఱంగు సూక్ష్మంబు ధర్మంబులు బహువిధంబు లట్లు గావున [2]ధర్మసర్వస్వనైజస్వరూపనిరూపణంబు సేసి కరతలామలకంబుగాఁ బలికెద నాకర్ణింపుము. 219

క. ఒరు లేమేమి యొనర్చిన, నరవర యప్రియము దనమనంబున కగుఁ దా
నొరులకు నవి సేయ కునికి, పరాయణము పరమధర్మపదముల కెల్లన్. 220

వ. అని చెప్పినం బ్రీతుం డై తాతకుం బ్రణమిల్లి పాండవాగ్రజుండు ధర్మస్వరూపనిరూపణం బింత యొప్పునే యని యభివర్ణించి యాగ్రహంబున నేమేనియు నడుగుచున్న వానింగా నన్నుం దలంపవలదు వలవనియట్టిది యడుగం దెలిసికొనుటకై వలయునది యడుగుదు నట్లుంగాక యడిగినదానిన యడుగుటయుం గలుగుఁ గృప నాదరింపుము సమ్యగాచారంబు ధర్మాకారం బని నిర్దేశించితి వృత్తమాచారప్రకారం బెఱింగింపవే యనుటయు నమ్మనుజపతికి నమ్మహాత్ముం డి ట్లనియె. 221

తే. వేద మాచారములఁ జెప్పువివిధగతుల, సకలహిత మగునట్టియాచార మరయ
ననఘ వేఱొండు గలదె మహాత్ము లెద్ది, యాచరించిరి దానిఁ జేయంగవలయు.

వ. అని పలికి తొల్లి జాజలి యనుమునికిఁ దులాధారుం డనువణిగ్వరునితో సంవా

1 చాడ్పు నిరూపించి. 2 ధర్మస్వరూపనిరూపణంబు గరతలా.

దంబు గలిగె నది యితివాసరూపంబునఁ జెల్లు నేతద్విషయం బయి యుండు దానిం జెప్పెద నాకర్ణింపుము.

జాజలితులాధారుల సంవాదప్రకారము.

సీ. చలనంబు లేక జాజలి తపోనిష్ఠ నాసీనుఁ డై యుండఁ బిచ్చికలు గూఁడు
గావించెఁ దన్మస్తకంబున నమ్మిథునము గారణముగ నండములు గలిగి
పిల్ల లై వర్తించి యెల్లెడ కెర గొన నరుగుచు మరలుచు నవియు నవియు
నగ్గూఁటి వసియింప నతఁడు దయాళుఁ డై వానిఁ జోపక యుండి వత్స తనదు
తే. నియతి కెద మెచ్చి యీధర్మనిష్ఠ యెందుఁ
గలదె యనుటయు మ్రోసె నాకాశవాణి
ధర్మపరుఁ డైనయత్తులాధారుఁ డింత
యాడఁ డి ట్లాడ నే లని యద్భుతముగ. 224

వ. అట్లు మ్రోసిన విని వెఱఁగుపడి యత్తులాధారుం గాన వలయు నని తలంచినం దులాధారుండు వారాణసీపురంబున నున్న వాఁ డనువాక్యంబును నంబరంబున వీతెంచె నమ్మునియును మత్సరభరితుఁ డగుచు నప్పురంబునకుం బోయి జనసం పూజ్యవాణిజ్యంబునం బ్రవర్తిల్లు నతనిం గాంచిన నతండు సముచితసత్కారం బాచరించి యి ట్లనియె. 225

తే. పిచ్చికలు గూఁడు శిరమునఁ బెట్టి తారఁ, బిల్లలును సుఖలీల వర్తిల్లుచుండఁ
జిత్తవికృతి లేకెట్టులు సేయు దయ్య, తపము సంభావనీయవర్తనుఁడ నీవు 226

వ. అనినఁ దదీయబోధనంబునకు విస్మయం బందుచు విప్రోత్తముండు నీవు వణిగ్వ ర్తనంబున నుండ నెవ్విధం బగుధర్మంబున నివ్విశేషంబు గలిగె ననవుడు నతం డతని కి ట్లనియె. 227

సీ విలుచుట నమ్ముట నొలయఁడు వంచన యర్థలాభంబున ననుభవింతు
నరి సిద్ధ్యసిద్ధులు సమలోష్టకాంచన మ్మై యుండు మనసు నిందాభినుతులు
హింసయు నాత్మప్రశంసయు లేవు భూతంబులయం దెల్ల దయ ఘటిల్లు
నభయదక్షిణ మగు నంచితసత్యయాగము సెల్లుఁ గోర భోగమును యశము
తే. నెవ్వరికి మేలు సేసిన నింత సేసి, నాఁడ ననుబుద్ధి మమత యెన్నండు నాకుఁ
గలుగ దేమిటనేనియు వలపునొల్ల, మియును బుట్టదు నిక్కమింతయు మహాత్మ.
క. లోకంబెల్లను నేఁ జిత్రాకారము గాఁగఁ జూతు న ట్లగుట మనం
బేకార్యములం దగులదు, శోకనదదళాంబుబిందుగుణ మొనరంగన్. 229

వ. అనిన విని జాజలి తులాధారున కి ట్లనియె. 230

తే. తపములును యజ్ఞములు నీవు ధర్మములుగఁ, బలుకవైతివి యార్యసంభావనీయ
పదము లగుకర్మములలోనఁ బరిగణింపఁ, బడవొకో వేదశాస్త్రతత్పరులచేత.
చ. అనవుడు నాతఁ డిట్లను నహంకృతియుక్తముఁ గామసంశ్రితం

బును నగు నేని నట్టితపముఁ ఫలకాంక్ష యొనర్చుయజ్ఞముఁ
ఘనతరలోభవృత్తి యనుకాస్పున మెచ్చదు దేవకోటి వా
న నగు [1]గతాగతంపుభ్రమణంబులు గీల్గులు గాక మేలు లే. 232

ఆ. నిత్యతృప్తుఁడైన సత్యయజ్ఞునియెడ, దేవతలును నధికతృప్తు లగుదు
రమరతృప్తివలన నవ్యయానందంబు, సంఘటిల్లుఁ జూవె సంయమీంద్ర. 233

తే. అనిన జాజలి యట్లేని ననఘ నీవు, కర్మ ముడుగమి కెయ్యది కారణంబు
మాకు నెఱిఁగింపుమనుటయు మహితబోధుఁ,డగుతులాధారుఁడిట్లనునతనితోడ.

క. ధర్మారాముఁడు సంతత, ధర్మసఖుఁడు నై యసంగతానిష్ఠ మతిఁ
నిర్మలుఁ డగువానికి ని,ష్కర్మత్వానందసిద్ధి గలుగు మునీంద్రా. 235

ఆ. నగము లెల్లఁ బుణ్యనగములు నదు లెల్లఁ, బుణ్యనదులు వినుము భూసురాగ్ర
గణ్య [2]యకలుషం బకర్దమ మనఁ జాలు, నాత్మతీర్థ మెఱుఁగు నకలుషునకు 236

క. కారణములవలనఁ గృత,ప్రారంభం బైనకర్మ మంచితగతికిం
గారణమే కర్తవ్య,త్వారబ్ధక్రియలయట్టు లనఘచరిత్రా. 237

వ. అని చెప్పి యంత నిలువక. 238

క. విను మంచివారిచే నై,నను నితరులచేత నేని నాయెఱిఁగినయీ
యను వొప్పదొ మేలో యను, ననుమానము వాపుదమె మహాధర్మనిధీ. 239

వ. అప్పుని మనచేత నయ్యెడి నీవు దండ్రివోలెం బెనిచిన మరగి నీతోనరుగుదెంచి నీశిరంబు చక్కటిచదలం జేరువం బొలయునిప్పులుఁగులం బిలిచి కరంబుల ధరియించి యుపలాలింపుమా యనుటయు జాజలి వానిం బిలిచిన నది దివిన నిలిచి యతనితో ని ట్లనియె. 240

చ. మునివర ధర్మదేవత మముం బనుపఁ నిను నారయంగ వ
చ్చినభటసంఘ మేము విను చెప్పెద మీసు గలంక పోరితం
బునివి మత్సరంబు గలయట్టిమనంబునఁ బుట్టు హింస వీ
నన జనియించు సంయమిజనంబు విమత్సర మైన మే లగున్. 241

తే. స్పర్థ సద్ధర్మమునకు నాశని సుధర్మ, నాశనముఁ జేసి నరుఁడు వినష్టభావ
మొందుఁ గావున సంస్పర్థ యుడుగవలయు, నిర్మలశ్రద్ధ గైకొని నిపుణుఁడనఘ.

క శ్రద్ధ [3]రవితనయ సాత్త్వికి, బోధవ్యాప్తి శుభముఁ బొనరించు మన
శ్శుద్ధస్వరూప దానిఁ బ్ర,బుద్ధుఁడు వాటింపుఁ జూవె పురుషాత్మికఁగన్. 243

క. అమరులు విమలశ్రద్ధా, సమేతములు గానితాపసత్వముఁ గ్రతుమ
త్త్వముఁ గైకొన రాసువిశేషము గలిగిన మెత్తు రది ప్రశస్తం బనఘా. 244

క. విను మునివర వాగ్వృత్తియు,మనఃప్రవర్తనముఁ [4]గాచు మహితశ్రద్ధా
ధనసంపద శ్రద్ధ యనం, జనునది జీవాత్మసుప్రసన్నత సుమ్మీ. 245

1 గతాగతంబు భ్రమణంబులు. 2 యపరుషం. 3 ఋషితనయ. 4 గాంచు.

తులాధారుఁడు జాజలికిం జెప్పినబ్రహ్మగీతలు.

వ. అని మఱియు నిట్లను బ్రహ్మగీత లనువాక్యంబు లాకర్ణింపుము. 246

క. యాగంబునందు శ్రద్ధా,యోగము గలయశుచి శ్రద్ధ యొనరనిశుచి పు
ణ్యాగమసంపదఁ దుల్యులు, గా గణుతించిరి నిరూపకత నమరవరుల్. 247

క. విను మజుఁడు శ్రద్ధ యతిపా,వని యది గలవాఁడు గౌరవశ్రేష్ఠుం డా
తనియన్నము భోజ్యతరం, బని నిర్దేశించె నెల్లయమరులు వినఁగన్. 248

ఉ. వారికి వడ్డి కిచ్చి కుడువక వెర వారినదానశీలు నె
వ్వారికిఁ జేయుఁ జూపక ధ్రువంబుగ లోభగుణంబ పట్టి ని
స్సారత నుండువేదవిదు సామ్యముఁ జేర్చి రమర్త్యు లందు న
వ్వారిజసూతి దాని యగువాఁ డధికుం డనియొక్క హావిర్విధిన్. 249

ఆ. దానగుణము శ్రద్ధ లేనివానికి లేదు, గాన యివ్విధమునఁ గమలభవుఁడు
నిశ్చయించె నీవు నిర్మలశ్రద్ధాభి, పూతమతివి గమ్ము పుణ్యచరిత. 250

ఆ. వినుము శ్రద్ధ గలుగుమనుజుఁడు పాపంబుఁ, దొలఁగఁ ద్రోవ నేర్చుఁ దోలు డిగ్గ
నూడ్వ వెరవు గలుగునురగంబుచాడ్పునఁ, గాన మేలు శ్రద్ధధానుఁ డగుట.

వ. అని వెండియు. 252

ఆ. మత్సరాదిచిత్తమాలిన్యములు శ్రద్ధ, గలమనంబునందు నిలువ నేర
వనినఁ దేటి యిట్టు లనియె జాజలి తులా,ధారుతోడ [1]నిభృతిఁ గౌరవేంద్ర.

క. మునులవలనఁ దత్త్వం బే, విన కుండుటఁ జేసి యిట్టివిధము గలిగె నా
కనఘా నీవాక్యంబుల, మనంబు దెలి వొందె శాంతి మరగెద నింకన్. 254

వ. అనిన నభినందించి తులాధారుండు. 255

క. తనతన తెరువునఁ గర్మం, బనుష్ఠితం బైన మేల యనఘ నివృత్తిం
గని శ్రద్ధఁ గూర్పఁగా నే,ర్పెనయుంగా వలయు దాని [2]యొడయం డతఁడున్.

ఆ. అట్ల కాక యని ప్రియంబుమై వీడ్కొని, జాజలియును జనియె రాజవర్య
యిహపరముల నెసక మెసఁగసౌఖ్యముతులా,ధారుఁడునుసమున్నతత్వ మొందె.

క. ఆవణిజుఁడు ధర్మస్థితి, దేవతలును మెచ్చునట్లు దెలియఁగఁ బలికె
నీ వీవాక్యము లన్నిట, భావం బలవఱిచి కసటువాపుము వత్సా. 258

వ. అని చెప్పినం బ్రమదంబు నొంది. 259

క. సురసరిదాత్మజుతోఁ గురు, నరపాలోత్తముఁడు వినయనమ్రుం డగుచుం
జిరమో కార్యసమీక్ష య,చిరమో వలయునది కరుణఁ జెప్పు మనవుడున్.

వ. అతం డతని కి ట్లనియె. 261

క. త్వరితము సేయక కార్యము, నిరంతరవిమర్శనముగఁ జేసి యొనర్పక
ధరణీశ్వర యోటువడఁడు, పురుషుఁడు సిద్ధియునువానిఁ బొందు దృఢముగన్.

---

1 ప్రీతి. 2 యొడ నను డతఁడున్.

క. తాలిమి లేనిజనంబులు, మే లెఱుఁగక యట్టివానిమీఁదను జాడ్యం
బాలస్యం బిది యని దో,షాలోచన మాచరింతు రది మతి యగునే. 263

వ. అని చెప్పి వెండియు ని ట్లను నీయడిగినయర్థంబు మేధాతిథి యనుముని సుతుండు చిరకారి యనువానివృత్తంబు వినినం దెలియు దానిం జెప్పెద. 264

చిరకారి యనుమునికుమారునిచరిత్రము.

క. అతఁడు చిరకాలసువిచా,రితంబుగాఁ జేసి యాచరించుం గుకుభూ
పతినర్య యొద్ధియును నది, గతముగఁ జిరకారినామకంబునఁ బరఁగున్. 265

సీ. విను మొక్కకారణంబున ముని పత్నిపైఁ గోపించి చంప నక్కొడుకుఁ బనిచి
యొటయేని వెడలి పోవుటయును బను లెల్లఁ జిరవిచారముతోడఁ జేయుఁగాన
యచ్చిరకారి యి ట్లని విచారించె జనకుపంపు సేఁత మానంగ రాదు
తల్లిఁజంపుటయును దగదు తండ్రితలంపు దప్పింతుఁ గాకని తలఁతు నేనిఁ

తే. గల్మషం బంద్రు దాని సత్కర్మవిదులు, మాతృరక్ష గర్తవ్య మెమ్మాడ్కి నైనఁ
బుత్రభావమస్వాతంత్ర్యమునకు నెలవు, పాపమడఁగింప నెవ్వలనోపునొక్కొ.

క. జననీవధంబు సేసిన, ననుమానమె నరక మగుట యని యుడిగితిఁ బో
జనకావమాన మొనరిం,చినవానికి నరకమున వసింపఁగ వలదే. 267

తే. తల్లి [1]భస్త్రిక బీజంబు తండ్రి వెట్టు, వంశధరణార్థముగ నిది వారిభంగి
యేను బొత్తులవాఁడ నయ్యిరువురకును, వీరలం దిప్పు డెవ్వరి విడుచువాఁడ.

వ. అని విచారించి తలంచుకొని. 269

క. జనకుఁడ యే నైజన్మిం,చినవాఁడను జనకుపంపు సేసినఁ బాయుం
దనయునిపాపము లనియును, విని యుండుదుఁ దలఁపు లింక వేయును నేలా.

క. జనకుఁడు దపమును ధర్మం,బును విద్యయుఁ బరమదైవమును గావున నా
తనికిఁ బ్రియం బగుపని సే,సిన దేవత లెల్లఁ బ్రీతిఁ జెందుట గల్గున్. 271

వ. అని వితర్కించియుఁ దల్లి తెఱంగుఁ దలంచి. 272

చ. కరచరణాదిసంఘటితకాయము సంజననంబు వహ్నిపు
ట్టరణికిఁబోలెఁ దల్లి దెస నైనది గాదొకో యట్లుఁ గాక దు
ర్భర మగుగర్భఖేదమును బట్టికి నై నిజదేహచింత పై
భర మొకయింత లేక పడుపాటులు నక్కట యెక్కు [2]డింతకున్. 273

ఆ. వచ్చి పోయి చూచువాఁడు గా కిడుమలఁ, బడునె తల్లివోలెఁ బట్టితోడఁ
దండ్రి చెప్పునిట్లు ధర్మశాస్త్రంబులు, నంబ గౌరవమున నధిక యగుట. 274

ఆ. బాలుఁ డైనఁ గొడుకు ప్రౌఢుఁ డైనను వృద్ధుఁ,డైన నొక్కవిధమ యర్మిలియును
నరయుభరముఁ దల్లి కాపదార్థంబు జ,గంబుకలిమి కెల్లఁ గారణంబు. 275

ఆ. క్షుద్రజంతువులకు గురులకు నెక్కెయిఁ, దలఁప నొక్కరూప తల్లి వలయు

---

1 ధాత్రిగ; ధాత్రిక. 2 డింతయుఁగ.

నూఱేండ్లుఁగలదె యొండుసోటుల సువస్తువు నివాస మైనచోటఁ గాక. 276

క. అప్పుడ యసమర్థుం డగు, నప్పుడ దుగఖి యగు శూన్యమై తోఁచు జగం
బప్పుడ మాతృవియోగం, బెప్పుడు వాటిల్లె నపుడ యెంతయుఁ దూలున్. 277

క. కలవాఁడు లేనివాఁడు స,బలుఁ డబలుఁడు మూఢబుద్ధి ప్రాఘుం డనఁగా
వలదెవ్వరి కైన జనని, కలిమియ యత్యంతసౌఖ్యకరమై యుండున్. 278

తే. ఇట్టిజనని వధించుట యెల్లభంగి, నధికపాపపయోరాశియందు ముంచు
దీని నెఱుఁగండె పసులవాఁడైన వధకు, నేల తెంపువాటిలుఁ జేతులెట్టులాడు.

వ. అని యిట్లు పెక్కుభంగుల నూహించుచుఁ జిరకారియగుట నతండు శీఘ్రకారి
గాక యుండం దడ వెంతయేనియుం గలిగె నంతకుం దదీయజనకుండు. 280

క. వెడపనికి నాలిఁ జంపం, గొడుకుఁ బనిచి వచ్చినాఁడఁ గ్రూరత్వమునం
గడపంబడునొకొ పని యని, కడువెసఁ జనుదెంచె నశ్రుకణములు దొరఁగన్.

వ. అట్లు సనుదెంచు నప్పుడు 282

క. చిరకారి [1]యెట్లునుం దన, చిరకారితఁ జూపుఁ గాక శీఘ్రపుఁజేతఁ
దురటిల్లఁ జేయునే నను, వెరవరి వాఁ డిట్టిపనికి వేగిరపడునే. 283

వ. అని పుత్త్రు నుద్దేశించి. 284

చ. చిరముగ గర్భవాసమునఁ జెందితి పుత్త్ర చిరంబు గాఁగ ని
న్నరసెఁ గదయ్య తల్లి యనయంబును నేఁ బనుపంగఁ బూనియుం
జిర మగునట్టి యిత్తెఱఁగు నేఁత దలంచితయేని సత్కృపా
పర చిరకారి నాఁ బరఁగు భాసితనామము సార్థకం బగున్. 285

ఆ. నాకు నాతపంబునకు నింద రా కుండ, దురితభయము నిన్నుఁ బొరయ కుండ
నెమ్మి జేసి తన్న నీచిరకారిత, సకలభూతములును సంస్తుతింప 286

వ అనుచుం జనుదెంచి నివాసంబు ప్రవేశించినం గని చిరకారి నిజకరంబున నున్న
వధసాధనంబు డిగ్గ విడిచి యగ్గౌతమవంశవర్యుచరణంబులు శిరంబు సోఁకఁ
బ్రణామంబు సేసెం బత్నియుం జాఁగి మ్రొక్కె నయ్యిరువుర నెత్తి శోక
బాష్పంబు లానందాశ్రువులు గా నమ్మునివరుండు దనయుని గాఢాలింగనం
బును మూర్ధఘ్రాణంబునుం జేసి దీవనలం బొగడ్తల నభినందించి దానును
వారును సుఖాసీను లై యుండి యి ట్లనియె. 287

క. కార్యవిచారము చిరముగ, ధైర్యముతో నడప వలయుఁ దత్త్రిక్రియలం
దార్యుఁడనార్యుఁడు పీఁడని,యార్యులు సేయుదురు నిశ్చయమును[2]జిరముగన్.

క. మిత్త్రత్వము శత్త్రుత్వముఁ, బాత్త్రతయు నపాత్త్రతయును బరికించు సుచా
రిత్త్రుఁడు చిరతరగణనా, సూత్త్రితముగ దాన నెల్లశుభములు నొందున్. 289

వ. అని నిర్దేశించె న ట్లాచిరకారిచిరకారిత్వంబు సఫలత్వంబునొంది వినుతింబొందె.

---

1 యెప్పుడుం. 2 జిరముగన్.

క. కావునఁ గురువంశోత్తమ, నీవును సదసత్ప్రకారనిశ్చయము చిరం
బై వఱలఁ జేయుమీ యది, గావించుం జిరము లైన కార్యఫలములన్. 291

క. విను మచిరవృత్తిఁ జేసిన, పని కర్తకు నావహించుఁ బశ్చాత్తాపం
బనఘా చిరభావితశుద్ధినిరూపణాకృతము శుభముఁ దేజముఁ దెచ్చున్. 292

వ. అనిన విని ధర్మపుత్త్రుండు ప్రజల శిక్షించువెర వెట్టి దని యడిగిన నాపగానందనుండు దొల్లి ద్యుమత్సేనుం డను రాజునకు నిజతనూజుం డగుసత్యవంతుతోడ సంవాదంబు గలిగె నది నీయడిగినయర్థంబునకుం బ్రకాశకం బగుఁ జెప్పెద నాకర్ణింపుము వారిద్దఱుం బ్రజాశిక్షతెఱంగు మాటలాడుసమయంబున. 293

సీ. వధము ధర్మంబుగా బుధులు సెప్పరు దని యనుశాసనము సేయుజనకుతోడ
సత్యవంతుఁడు హింసకృత్యకర్మం బగునేని నకృత్య మిం కేది యనుచు
మ్రుచ్చులు ప్రల్లదుల్ సచ్చువారల యట్లు గా కున్న [1]బాధలు లోకమునకుఁ
బుట్టవె యనిన నబ్భూపతి యమ్మాట కతఁడు సంపుట దక్క నన్యదండ

తే. విధిన శిక్ష సెల్లించుట వెరపుగాదె, నావుడును బతి యట్లేలనడచు దృష్టి
దండ వాగ్దండధనదండతనువికార, దండములు సేయునది తప్పు [2]దర మెఱింగి.

క. విను చంపఁ దగినతప్పున, కనఘా చంపుటయు వలయు నాప్తుఁడు బంధుం
డనుజుఁడు దనుజుఁడు ననుమన్ననయును దుష్టునెడ రాజునకుఁ బాప మగున్.

తే. తాను మున్ను వినీతుఁడై తనదుమంత్రి
వరులఁ బుత్త్రుల భృత్యుల వరుసతోడ
వినయవంతులఁ జేసి భూవిభుఁడు ప్రజకు
రక్షణము సేయ నిహముఁ బరంబుఁ గల్గు. 296

క. దోష మరసి కామంబును, రోషంబును లేక తగినరూపునఁ జేయం
బోషక మగు ధర్మమునకు, వైషమ్యవిహీన మైనవధము కుమారా. 297

క. చంపఁగఁ జూచియు లోభము, పెంపునఁ గ్రోధమునఁ గామపీడను మది శం
కింపక దుష్టులు గీడొనరింపఁగఁ జూడమె కలంక రేఁగు నహింసన్. 298

ఆ. విను మహింస విప్రజనులకు నెల్లభంగులను వలయుఁ బ్రజలవలనఁ గరుణ
గలిగి వారిఁ గీడు గదురక యుండంగఁ, గాపు పతి కహింసకత్వ మనఘ. 299

కపిలగోసంవాదప్రకారము.

వ. అనియె నని చెప్పిన విని యజాతశత్రుండు తాతతో నవశ్యకర్తవ్యంబు గృహస్థధర్మంబో పరిత్యాగంబో నిరూపించి చెప్పవే యనిన నతండు రెండును మాననీయధర్మంబుల కపిలగోసంవాదం బనునితిహాసంబు వినుము దాన నీవితర్కంబు వినిశ్చయదశం బొందునని పలికి యిట్లనుఁ గపిలుం డనుసంయమిసత్తముం డుత్తమాకృతియు భీతిరహితయు నహింసాసంభావితయు నగునొక్క

1 బాధలు 2 తల మెఱింగి; దల యెఱింగి.

గోవుం గాంచి నీవు వేదస్వరూపవు గావే యని పలికె నమ్మాట వేదంబులవలని
యాదరంబు లేమిం జేసి వెడలినదిగా నూహించి యప్పుడు గెలన నున్న స్యూమ
రశ్మి యనుముని సూక్ష్మరూపంబున నగ్గోవునందుఁ బ్రవేశించి 300

క. వేదములు డాంభికత్వా,పాదనములు గాఁగ యతులు వలుకుదు రవి స
ర్వాదరణీయంబులు నీ, కాదరపాత్రములు గావొ యని పలుకుటయున్. 301

వ. అగ్గోవున కతం డి ట్లనియె. 302

క. వేదములవలన నాకు న,నాదరమును నాదరమ్ము నను రెండును లే
వేది గతంబుగ నడిగితొ, నీదుతలం పెఱుఁగునట్టి నేరిమి గలదే. 303

వ. అయినను నాయెఱింగినంత సెప్పెద నాకర్ణింపుము బ్రహ్మచర్య గృహస్థధర్మ వాన
ప్రస్థవృత్తి పరివ్రజనంబు లనునాలుగాశ్రమంబులును దేవయానంబుల యత్తె
రువుల నడచుట సంసారులకుం గర్తవ్యంబు గావున 304

క. వారలకు వేదవిహితా,చారంబులు వలయునది ప్రశస్తము హింసా
ప్రారంభ మాచరించుట, యారయఁగా మేలొ కీడొ యంచితమూర్తీ. 305

వ. అనుటయు స్యూమరశ్మి యతని కి ట్లనియె. 306

క. అలఘుమతిని యజ్ఞార్థం,బులుగాఁ బశువులను ధాన్యములఁ గల్పించెన్
జలజభవుం డదిగాకయుఁ, దలకొని యజ్ఞంబు లతఁడు దాఁ జేయఁడొకో. 307

క. విను మజ్ఞునకును బ్రాజ్ఞున,కును గలయది దివ్యసుఖము గోరుట దివ్య
త్వనిరూఢి యాగకరణం,బునఁ దక్కఁగ నొంటఁ గలుగఁ బోలునె చెపుమా.

క. అమలినగృహస్థధర్మో,త్తమమును గల్మషహరంబు దైవతసంభా
వ్యము నైనయజ్ఞకర్తృ,త్వము మునివర హింస గాఁగఁ దలఁపం దగునే. 309

చ. అనుటయు ని ట్లనుం గపిలుఁ డాత్మసుఖైకపరాయణుండు మె
చ్చునె వెఱసౌఖ్యకోటి గతశోకుఁ డకాముఁ డసంగశీలుఁ డా
తని కవి యెల్ల నేటికి మదప్రదలోకము లొల్లమిన్ సనా
తన మగుమోక్షముం [1]గొఱలి తావిడుచున్ గృహధర్మవర్గమున్. 310

వ. అనిన విని స్యూమరశ్మి యాసిద్ధప్రవరున కి ట్లనియె. 311

ఆ. ప్రజలు దల్లిఁ జెందుపగిది గృహస్థధర్మంబు నెల్లయాశ్రమములుఁ జేరి
కాదె జీవనంబు గావించుకొను గృహ,యుక్తుఁ డోషధులకు నొడయుఁడగుట.

క. విను మోక్షము గార్హస్థ్యం,బునఁ గాదని యెన్నఁ డెచట బురుషుం డెవ్వం
డు నిరూపించి పలికె స,ర్వనిధానము గృహము వేదవాక్యఫలజ్ఞా. 313

క. అలసులు ధనహీనులు నై, సొలసి క్రియలు విడుతు రది విసూత్రత దానం
గలదే సద్గతి వేదం,బులు విడిచి [2]యఘుంబుపరతఁ బోవరె తండ్రీ. 314

క. విదితము గర్భాధానము, మొదలుగ శ్రుతికలితమంత్రములు నిర్మలసం

1 గొరలి. 2 యఘుంబు వఱుత.

పద లెల్లను బ్రాహ్మణునకు, నొదవించుట దగునె శ్రుతులనొల్లకయుండన్. 315

ఆ. అనినఁ గపిలుఁ డిట్టులని వివరించు నా,చారములను దేవసమితి నెల్ల
భూమిసురులు దృప్తిఁబొందింతు రమృత మా,నంగఁ బ్రీతినిచ్చుభంగి యొలయ.

వ. అది య ట్లుండె వినుము చెప్పెద. 317

క. పాణి యుపస్థం బుదరము, వాణి యనఁగ మూయ రానివాకి ల్లివి గీ
ర్వాణులకు వీని బుధుఁడు పు,రాణపురుషరక్షకై తిరంబుగ మూయున్. 318

తే. పుచ్చికొనఁడు ముందటఁ బైఁడిప్రోక యున్న
నలుక వొడమియుఁ బొడువసు నడువఁ దొడఁగఁ
డట్టియానైష్ఠికునిచేత నడఁగ కున్నె
పాణి యనియెడువాకిలి బంధురముగ. 319

క. ఏవిధముకాంత నైనం, దా విహరణమునకు నెపుడుఁ దార్పఁడు తనయం
దావిష్టము భార్యావ్రత, మావెర వడ్డం బుపస్థ మనువాకిటికిన్ 320

క. తనుయాత్రకుఁగా నశనము,గొనుఁ బూర్ణముగాఁ గొనండు గోరఁడు లౌల్యం
బున రానిదాని నమ్మెయి, ముని యుదరద్వార మోపి మూసెనకాదే. 321

క. పలుకఁ డసత్యము దూఱం, బలుకఁడు బెట్టిదము గాఁగఁ బలుకఁడు వాదం
బులకుఁ జొరఁడు వాణి యనం, గలవాకిలి యట్టిబుధుఁడు గప్పం జాలున్. 322

తే. ద్వారములు నాల్గు మూయంగ దక్షుఁ డైన
వాఁడ చూవె బ్రాహ్మణుఁ డట్టివాని కేల
తపములును యజనంబులు దానములును
వ్రతములును వేదకింకరత్వంబు [1]దొడఁకు. 323

తే. ద్వంద్వములు లేక పేర్మికి వ్రస్సి పడక
ప్రకృతి వికృతులఁ గనుచుండు బ్రాహ్మణత్వ
శాలి యాసదాచారంబు సలుప లేని
వాఁడు ఫలకాంక్షి యై కర్మవశతఁ బొందు. 324

వ. అని నిర్దేశించిన గోవృచం దడంగి యునికి దక్కి సన్నిహితుం డై స్యూమరశ్మి తన
పేరు సెప్పి యేను ధర్మనిర్ణయం బెఱింగికొనవలసి గోవిలీనుండనై పలుకుచుం
డితిఁ గాని యొండు గాదు మహాత్మా నిన్నాశ్రయించితి వేదంబులు ప్రమా
ణంబు లగుట యాది వర్ణాశ్రమవిహితాచారంబులు నడపుటయుం బరిత్యాగం
బునుం గల దెయ్యది యత్యంతవిధేయంబు సువ్యక్తంబుగా నెఱింగింపవే నీవు
ధర్మసూక్ష్మత్వదర్శి వేను శుశ్రూషకుండ నన్ననుశాసింపు మనవుడుఁ గపిలుండు
ప్రీతుం డై యతని కి ట్లనియె. 325

క. జ్ఞానంబు నాశ్రయించిన, వానికి నేపనులఁ గీడు వాటిల్లదు ప్ర

---

1 తొడసు.

జ్ఞానరహితుండు గామా, ధీనతమెయిఁ గర్మసమితి త్రిప్పునఁ జిక్కున్. 326

క. అనహంకారుఁడు నక్రో,ధనుఁడు నతృష్ణుండు నై నతఁడు శుభ మశుభం
బను భేదముఁ బొరయఁడు విడు,వున సమతాసుఖమయత్వముం గనుచుండున్.

క. విను మెఱుక గలుప మీరెల్లను నేకాత్మత్వసిద్ధిలాభం బెందే
ని నొకని కలవడు నాతం, డనుమానింపఁ డఖిలక్రియలుఁ బోఁ ద్రోచున్. 328

వ. అనిన విని స్యూమరశ్మి యమ్మునివరున కి ట్లనియె. 329

ఆ. వేదశాస్త్రసరణి విడుచు టున్మార్గవ,ర్తనము మోక్షపదము రాదు దాన
ననఁగ విందు నంచితాత్మ వేదంబులఁ, గైకొనమియ కీడు నాకుఁ జూడ. 330

వ. నామనంబుసందియంబుఁ బాపవే యనినం గపిలుం డమ్మహాద్విజునితో వేదంబుల
నేల కైకొన కుండ వచ్చు ననియ చూవె లోకంబులకుం [1]ప్రమాణంబు లని
పలికి యి ట్లనియె. 331

కపిలుఁడు స్యూమరశ్మికి వేదంబులు ముఖ్యప్రమాణంబులుగాఁ జెప్పుట.

క. అరయంగా శబ్దంబును, బరంబు నన రెండు సూవె బ్రహ్మములు గుణో
త్తర శబ్దబ్రహ్మభజన,పరుఁడు పరబ్రహ్మమహితపదముం బొందున్. 332

క. మనమున నెద్దియుఁ గోరం, డనసూయయు శమము దమము నతులజ్ఞానం
బును గలగృహపతి ధర్మం, బని నడపును వేదచోదితాచారములన్. 333

క. భూతదయయు ననహంకా,రాతిశయముఁ గలుగువిమలుఁ డప్రాయశ్చి
త్తాతురుఁడు సూవె విధులు సు,నీతము లైనను దృఢాత్మనిష్ఠకతమునన్. 334

క. విను శాంతు లైనవిప్రులు, మనుజేంద్రులు గృహమునంద మహితవ్రతసం
జనితపరిజ్ఞాననిరం,జను లై పడయుదురు సూవె శాశ్వతపదమున్. 335

తే. బ్రహ్మచర్యాదు లగునాల్గుఁ బాదమహిమ
గాఁగఁ బరఁగెడు ధర్మ మొక్కటియ చూవె
యెవ్వఁ డెందు వర్తించిన నేమి సకల
కర్మఫలరూపకత్వ మొక్కటియ కాదె. 336

క. సంతోషామృతసుఖిత,స్వాంతుం డగు నేని నట్టివాఁడు గృహంబుం
గాంతారదేశమును నొ,క్కంతగ నిశ్చింతవృత్తి నక్షోభ్యుఁ డగున్. 337

క. విను తృష్ణారాహిత్యం,బున నాలవునాశ్రమంబుఁ బొందుదురు మహా
జను లది యుపనిషదుక్తం, బనక యవైదిక మనంగ నగునే సీకున్. 338

క. జ్ఞానము ధర్మమున కధి,ష్ఠానము మూలంబు పరమసంతోషము భ
వ్యానూనత్యాగము రూ,పానందము ప్రాఁకు దాని కను వేదంబుల్. 339

క. ఏదియుఁ దలఁప ననేన్యము, గా దాశ్రమసమితిలోనఁ గావున శుచు లై
యేదాన నున్న సంసా,రోదధియాదరికిఁ బోవనోపుదురు బుధుల్. 340

---

1 ప్రామాణ్యం బని.

క. సంతోషంబున నెగతి, శాంతాత్మున కొదవు దాని సద్గతిగా వే
దాంతవిదులు గొనియాడుదు, రింత నిజము దీని నీవు నెఱుఁగు మనింద్రా.
తే. వేదతాత్పర్య మారసి వేదితవ్య, మెఱుఁగువారలు వేదజ్ఞు లిట్లు గాని
వారు వేదపాఠకులు సర్వంబు నరయ, వేదపరినిష్ఠితము సూవె విప్రవర్య. 342
క. త్యాగ మొక నెలవు శమసం,యోగం బుత్తరము దాని కూర్ధ్వము సంతో
షాగమము మోక్షలాభో,ద్యోగికి నివి గమ్యభూము లుత్తమధిషణా. 343
వ. అని యి ట్లుపదేశించి. 344
సీ. వేదితవ్యం బన విదితంబు నా ఋతం బనఁగ సత్యం బన నతిశయిల్లి
సంభృతస్థావరజంగమం బనఁగ సర్వాత్మకం బన శుభం బనఁగ వెలసి
యవ్యక్త మనఁగ బ్రహ్మంబు నా నుత్తర మనఁగ శివం బన వినుతి కెక్కి
[1]ప్రభవం బనంగ నవ్యయ మన శాంతి నాఁ దేజంబు నా నెందుఁ దేజరిల్లి
తే. క్షమ యనఁగ నంబరం బనఁగా ధ్రువంబు,నా ననామయ మననొప్పు లీనరూప
బుద్ధిసంప్రాప్యమగుతత్త్వమునకు వేద, మానితబ్రాహ్మణులకు నమస్కరింతు.
వ. అని పలుకుటయు స్యూమరశ్మి ప్రీతుం డగుచుఁ గపిలునిం బ్రశంసించె నియ్యితిహాసంబుతాత్పర్యంబు నీవుం గనికొను మని చెప్పినం దద్దయుఁ బ్రియంబంది ధర్మనందనుండు ధర్మార్థకామంబులు మూఁడును [2]వేదశంసితంబులు వీనిలో నెద్దానిలాభంబున విశేషంబు గలిగియుండు నెఱింగింపవే యనిన గాంగేయుండు గుండధారుం డనువాఁడు నిజభక్తున కుపకారంబు నేసినప్రకారం బితిహాస రూపంబునం బ్రవర్తిల్లు నది భవత్ప్రశ్నంబునకు నుత్తరంబై యుండు వినుము చెప్పెద నని యప్పుడమితేని కి ట్లనియె. 346

కుండధారుం డనుదేవానుచరునివృత్తాంతము.

సీ. యజ్ఞార్థ మొక్కబ్రాహ్మణుఁడు ధనార్థియై తపము సేయఁగఁ గుండధారుఁ డనఁగఁ
బరఁగెడుదేవానుచరుఁ డచ్చటికివచ్చి యభిలాష మేరూప మనుడు నర్థ
సిద్ధిఁ గోరెద నని చెప్పినఁ బ్రీతి నాతఁడు మాణిభద్రుని ధనదభృత్యు
నియతిఁ దలంప సన్నిధి నేసె నయ్యక్షుఁ డతఁడు మదాశ్రితుం డైనయితని
తే. ధనసమగ్రునిఁ జేయవే యనిన నెంత, ధనము వలసిన నిచ్చెద ననియె మాణి
భద్రుఁ డమ్మహాత్ముఁడు మర్త్యభావ మస్థిరత్వదూషిత మనువిచారంబు పుట్టి.
క. ధన మేటికి నీవిప్రుని, నన మొలయఁగ వలయు ధర్మమార్గంబున దా
నన సర్వసంపదలు నగు, నని నిశ్చయ మొంది వినయ మతిశయమందన్. 348
ఆ. యక్షవరునితోడ నవ్విచారము మృదు, వచనరచనఁ జెప్ప వాఁడు దాని
కాత్మఁ బ్రీతిఁ బొంది యనుమతి సేయంగ, నధికభక్తినిరతుఁ డై యతండు. 349
క. దేవతలను బ్రార్థించిన, నావసుధామరునిచిత్త మూప్రొద్ద తప

1 వైభవంబనఁగ నవ్యయమన. 2 వేదశాసితంబులు.

స్సేవనతత్పర మగుడు,న్దేవానుచరునకు ని ట్లనియె నతఁ డధిపా. 350

క. అనఘా భవదీయదయ,న్ఘనంబు దెలి వొందె నిపుడు నాకే న్గొల్ల
ధనము తపంబ యొనర్పఁగ, ననుజ్ఞ సేయంగ వలయు నాదరణమునన్. 351

ఆ. అనిన నట్ల కాక యాచరింపుము ధర్మ, మనుచు నరిగె నిర్జరానుచరుఁడు
భూసురుండు మూలములును బత్త్రములు నా,హారములుగఁ జేసె నధికతపము.

క. క్రమమున జలపవనము లశ,నములు గఁ గొని తపము సేసినం గాయముఁ జి
త్తము మానుషంబు లగుచుం,దములు విడిచి దివ్యమహిమధామములయ్యెన్.

వ. అట్లు సిద్ధుం డగుటయు. 354

క. నను నెవ్వ రాశ్రయించిన, ధన మొసఁగుదు రాజ్య మిత్తుఁ దద్దురితములం
దునుముదు ననునగ్గలికలు, మనమున జనియింపఁ జొచ్చె మనుజాధీశా. 355

వ. అవ్విధంబున మహానుభావుం డై. 356

తే. ఆతఁ డతిభక్తిఁదలఁచె దేవానుచరుని, నపుడయక్కుండధారుఁడునరుగు దెంచె
నరుగు దెంచిన నతఁడు నిజానుభావ, బనితగంధపుష్పములఁ బూజన మొనర్చె.

ఉ. చక్కఁగఁ జాఁగి మ్రొక్కుటయుఁ జయ్యన నెత్తి మనం బెలర్పఁగా
నక్కునఁ జేర్చి యి ట్లనియె నద్ద్విజానుచరుండు శంక దాఁ
దక్కి ధనంబుఁ గామమును ధర్మముతోఁ గలయంగ నెన్నునే
యక్కట యిట్లు వేద మవి యప్పురుషార్థము [1]నోలి మే లగున్. 358

వ. అని ధర్మం బగ్గించి 359

క. [2]ఆసుకృతము గడయొద్దు మ,హాసత్త్వా యోగ సేవనారామత ను
ద్భాసితుఁడ వగుచు [3]నిష్ఠా,వ్యాసంగవిహారి వగు మనామయలీలన్. 360

క. అని యతఁడు నిజనివాసం,బున కరిగెను విప్రవరుఁడు మునిజనములు పూ
జనము లొనరింప ఖేచరు, లనుమోదింప విహరించె నప్రతిహతుఁ డై. 361

నారదప్రవర్తితం బగునితిహాసము.

వ. అని చెప్పి యప్పురుషవరుం డప్పాండవాగ్రజుతో వెండియు నిట్లను నొక్క ధర్మసూక్ష్మత సెప్పెద నాకర్ణింపు ముంఛవృత్తి యగువిప్రుం డొక్కరుండు భార్యాసహితుండై వనంబున నుండి యజ్ఞాచరణంబునకుం దొడంగి యహింసాపరుండగుటం బశువిధి యుడిగి ఫలమూలంబుల హవిస్తంత్రంబు నడపం జూచె నది విహితాచారంబు గామి యెఱింగియు శాపభయంబునం దత్పత్ని య మ్మహీసురవరునెదుర నిలిచియుం బలుకకుండెఁ బాకశాసనాదులు హవిర్భాగంబులు గొనంగడంగమి నగ్నియుం బచనశక్తిం దొఱంగె నట్టియెడ నాసమీపంబునం దిరుగుహరిణంబు మనుష్యవచనంబులం దత్పత్నిదూఱె యమ్మహీసురవరు నెదుర నిలిచి తన్ను హింసించి యాగంబు సెల్లింపు మనిన నతం డట్లు సేయం

1 నూఁద. 2 నాసుకృతము. 3 నిష్ఠవ్యాసంగ.

బో మ్మనవుడుఁ గొన్ని యడుగులు వోయి మగిడి యాకృష్ణమృగంబు నాయిచ్చ
దివ్యదృష్టిం గనుంగొను మేను జెప్పినట్లు సేసిన నిన్నభినందించువారై యప్స
రఃకాంతలును గంధర్వులును వీరె విమానంబుల నేతెంచినవా రనుటయు న
వ్విప్రుండును విలోకించి దివ్యత్వసిద్ధికై దానిహింసించువాఁడగుటయు దానందదీ
యతపంబునకు నుత్పాతంబులు పుట్టె నేణరూపంబున వర్తించునాధర్మదేవత
యాభూదేవునకు సన్నిధిసేసి నీయజ్ఞశ్రద్ధకు సంతోషించి ధర్మసూక్ష్మత్వంబు
దెలుపవచ్చితి నర్హంబగుహింసావిశేషం బహింసావ్రతహానిం జేయదు క్రతువు
గదా యని యనర్హహింసగర్తవ్యంబు గాదని నిర్దేశించి తత్పత్నిసమాధానంబు
నం దపశ్శక్తిప్రత్యాసత్తియుం జేసియాగవిశేషవిధానంబుపరప్రదానంబుననిర్వ
హించె నయ్యితిహాసంబునారదప్రవర్తితంబని చెప్పిన నప్పుడమిఱేఁడు ప్రీతుండై.

భీష్ముఁడు ధర్మజునకు ముక్తిమార్గము దెల్పుట.

క. పురుషుం డేమిటఁ బాపా,చరణమునకుఁ జొచ్చు ధర్మచర్యకు మూలం
బరయఁగ నెయ్యది రెంటిం, బొరయం డెద్దాన నెట్లు వొందును ముక్తిన్. 363

వ. అని యడిగిన నతనికి భీష్ముం డిట్లనియె. 364

సీ. [1]గంధరసాదులకాంక్ష లోభము మోహమును దెచ్చు నద్దోషమునకు మనసు
లోనైన ధర్మవిలోపంబు వాటిల్లు దానఁ బాపము సేయుతలఁపు లోదవుఁ
బ్రజ్ఞ నక్కీడులు భావించి సద్గోష్ఠిఁ బఱఁగంగ విషయతత్పరత మాను
నదిధర్మబుద్ధికి నాలవాలం బగు ధర్మాచరణములఁ దనివి సనక
తే. హృద్గతద్వంద్వముల నెల్ల నెడల[2]విడుచు
ననఘు యనపాయ మగునుపాయమున ముక్తి
వడయుఁ బదపడి యేను నీయడిగినంత
నట్టుఁ దెలిపితి ధర్మనిర్వాహి వగుము. 365

తే. అనుడు ననపాయ మగునుపాయం బనంగఁ
జెప్పి తొక్కటి మోక్షంబుఁ జెందు తెఱఁగు
దానిఁ దెలియంగ నెఱిఁగింపవే నరేంద్ర
ముఖ్య యనియె నక్కురువంశముఖ్యుఁ డధిప. 366

వ. అనుటయు నమ్మహీకాంతునకు శాంతనవుం డిట్లనియె. 367

క. వినుము ఘటము సేయుట సా,ధనములు లేకున్న నగునె ధరణిప పూర్వం
బునిధికిఁ జనుమార్గ మపర, ఘనరాశికిఁ జనునె [3]ఱవు గలయుం దెలియన్. 368

వ. అడిగి మేలు సేసి తాకర్ణింపుము. 369

సీ. క్షమఁ గ్రోధ మకృతసంకల్పతఁ గామంబు చిరనిద్ర సత్త్వసంసేవనమున
గాఢధైర్యమున రాగద్వేషములుభయ మప్రమాదమున మోహంబు భ్రమము

---

1 గంధసారాదులకాంక్ష. 2 విడిచి యనఘు. 3 చెప్పవలసెం.

వినివర్తనాభ్యాసమున రోగములు నుపద్రవములు హితము మితంబుఁ గాల
యోజితంబును నగుభోజనంబున జీవసందర్శనమున నిశ్వాస మఖిల

తే. విషయములు నంతవిరసతావేక్షణమున, నిత్యసంతోషమున లోభనిరతి కృపన
ధర్మ ముచితకృతావేక్షధర్మమవులఁ, ద్రోవ నేర్చుట ముక్తికిఁ ద్రోవ యధిప.

తే. తాను గ్రోధాదులెడలించుఁ గాని ముక్తి, దెచ్చియీదొకభంగి ముక్తికిఁబథంబు
నగుట ననపాయ మగునుపాయం బనంగ, వలసె [1]సీనేర్పు పే రిందువంశవర్య.

చ. అనుడు నజాతశత్రుఁ డిటు లన్నలు దమ్ములు లోను గాఁగఁ దృ
ష్ణ నఖిలబంధుకోటులను జంపెడు తెం పొలసెన్ మహాత్మ యే
యనువునఁ దృష్ణ ద్రోపు వడు నట్టిసమంచితచిత్తధర్మముం
బనుపఱుపంగఁ జాలుకలభాషణపంక్తి ననుగ్రహింపవే. 372

క. అనుటయు దేవవ్రతుఁ డ,మ్మనుజపతికి నిట్టు లనియె మాండవ్యునితో
జనకుఁడు సెప్పినమాటలు, విను మవి తృష్ణ నడఁగించువెరవు నొనర్పున్ 373

జనకరాజమాండవ్యమహామునుల సంవాదప్రకారము.

వ. జనకునికడను మాండవ్యుండు వచ్చి వితృష్ణత్వాశితుఁ గోరిన నమ్మేదినీశ్వరుం
డాదరభరితుం డై. 374

సీ. అర్థముల్ దుఃఖపోషాకరంబులు విను మేమిటిపై నాశ లేమిఁ జేసి
పొరయవు నను దుఃఖములు మునినాయక మిథిల గాలంగ నేమియునునాకుఁ
గాలనియట్లుండెఁ గామసుఖంబును దివ్యసుఖంబును దృష్ణ విడుచు
సుఖముఁ బోలునె యర్థసులభతతోడన గోపుతోఁ బెరిఁగెడుకొమ్ములట్లు

తే. తృష్ణదానును పెరుఁగుఁ [2]దదీయసక్త, మమతగలుగుమాబంధులుమాధనములు
మానివాసంబు లనమి మమత్వమెదఁది,రంబు గాకున్న నింకుఁ దృష్ణాంబురాశి.

క. దొరకొన్న ననుభవించుచు, దొరకొనమికిఁ జింత నొంది దురపిల్లక ని
ర్భరుఁ డై యున్నను దృష్ణకుఁ, జొర వచ్చునె యతనిమనసు సువ్రతశీలా. 376

తే. విడువరాదు దుర్మతులకు నొడలు ముదిసుఁ
దాను ముదియదు ప్రాణాంత మైనరోగ
మనఘ తృష్ణ వర్జితకాముఁ డైనతండు
దానిఁ బోఁద్రోచి సౌఖ్యసాంద్రత్వ మొందు. 377

క. శోకప్రమదాదిద్వం,ద్వాకులుఁడవు గాక శాంతి నంతగకరణ
శ్రీకిఁ బరిరక్ష సేయుము, నీకు వితృష్ణత్వసౌఖ్య [3]నిత్యత గలుగున్. 378

క. అని చెప్పిన నమ్ముని య,మ్మనుజపతిం బ్రస్తుతించి మనము ప్రశాంతిం
బనుపడఁగఁ బ్రీతి వీడ్కొని, చని వర్తిల్లెను వితృష్ణసరణిఁ గుమారా. 379

---

1 సీనేర్పు సెటిఁ గురువంశ. 2 దదీయశక్తి, మమత గలిగి మాబంధులు. 3 నిష్ఠత.

పితాపుత్రసంవాదము.

వ. అనిన విని ధర్మనందనుండు శంతనునందనుతో సర్వభూతభయావహం బగుచుం
గాలం బతిక్రమించుచుండఁ బురుషుం డెద్ది యాచరించుట మేలు దీని మున్ను
నడిగి విన్నవాఁడ నిది పెద్దయు విన వలయునది గావున నడిగెదం జెప్పవే యను
టయు నమ్మహాత్ముం డీయర్థంబు దెలియుటకు ముందఱ నేను జెప్పినపితాపుత్రసం
వాదం బనునితిహాసంబు లెస్స యందుఁ గొన్ని వాక్యంబు లప్పుడు సెప్పనియవి
యునుం గలవు చెప్పెద విను మధ్యయనపరుండగునొక్కబ్రాహ్మణపుత్రుం డన్వర్థ
నామధేయుండు మేధావి యనువాఁడు దండ్రి కభిముఖుం డై. 380

సీ. ఆయువు దఱుఁగు నంతంతకు ధీరుఁ డెయ్యది సేయువాఁ డన్న నతఁడు బ్రహ్మ
చర్యంబు వేదాభ్యసనమును సంతానసంపాదనంబు యజ్ఞప్రవర్త
నంబును జేసి వానప్రస్థధర్మంబు నడపి యాచరితసన్న్యాసుఁ డగుట
కృత్యం బనుడు జరామృత్యువుల్ జనన మాదిగ వెనుతగులంగ దిగులు లేమి
తే. మీను వల దన్నుఁ బోదువుట గాన కిష్ట,వృత్తివిహరించుచుండెడువిధమకాదె
యొల్లి సేసెద నరకమే లిపుడ చేయు, మనఘ వార్చునెమృత్యువు జనులపనుల.

వ. అని పలికి పుత్త్రుండు వెండియు. 382

క. కృత మిది యకృతం బిది యిది, కృతాకృతం బనుచు నరుఁడు గింకర్తవ్య
త్వతిరోహితాత్మహితసం,స్మృతిగ్రైనఁ గృతాంతుఁ డతనిఁ జేర్చుఁ దనపురిన్.

క. అనఘా మృత్యువు నమృతం,బును దేహమునంద కలవు మోహము మృత్యు
త్వనిరూఢ మున్నరూపుం, గను టమృతత్వోపహితము గాఁగ నెఱుఁగుమీ.

క. ననుఁబోలెడుఁ బశుయజ్ఞం,బున హింసకుఁ డగుట దగునె భూసురవర హిం
సనరహిత మైనశాంతియ,జనమున బ్రహ్మాధ్వరంబు సలిపెద నియతిన్. 385

క. యోగంబుఁ దపంబుఁ బరి,త్యాగంబును గాక యొండు లగునె హితంబుల్
రాగమునరిదుఃఖంబును, త్యాగముఁ బోలెడిసుఖంబు నరయం గలవే. 386

క. ప్రజ యేని కాన నన్నుం, బ్రజ సుగతికిఁ బుచ్చు నని భరంపడి కోరం
బ్రజ విడిచెద నాయం దది, యజేయమును నవ్యయంబు నగుపద మిచ్చున్.

ఉ. కావున లోకసంశయము గన్గొని యొల్లెడ నిర్మముండ వై
నీవును శాంతియుక్త సమతనిష్ఠయుఁ బూని గుహాప్రవేశసం
భావన నాత్మదర్శనవిభాసివి గ మ్మనినం దదీయవి
ద్యావచనంబులం జనకుఁ డట్టిఁడ గ్రై వెలిఁగెం గృతార్థతన్. 388

క. నరనాథ యమృత మగుదు,న్నరూపు గను దీవు మరగు నా చెప్పినయి
ప్పరమేతిహాసవాక్య,త్కరంబు నర్థంబు చిత్తగత మగు చుండన్. 389

వ. అనిన విని యుధిష్ఠిరుం డెవ్విధంబుశీలంబు గలవాఁడు బ్రహ్మపదంబు నొందు
నని యడిగిన భీష్ముం డత్యాదరంబున. 390

అధిప లఘ్వాశి యై యింద్రియప్రపంచ
తే. జయము గలిగి మోక్షార్థోక్తసారధర్మ
నిరతి నుండెడివానికిఁ బరమ మగుప
దంబు తంగేటిజున్ను చందంబు నొందు. 391

వ. అని పలికి మఱియు ని ట్లను హారీతగీతి యనువాక్యసంచయం బాకర్ణింపుము దాన మోక్షధర్మంబులు దేటపడుం జెప్పెద హారీతుం డనుమునివరుండు విద్వజ్జనంబులు దనవలనం బ్రవ్రజనంబు సమీచీనప్రకారంబు గా నెఱుంగ నపేక్షించిన. 392

హారీతుండు విద్వజ్జనుల కుపదేశించినతత్త్వప్రకారము.

సీ. [1]వారి కి ట్లనియె నిష్ఠారంభమతి నిలుపడలి కోర్కుల కెల్ల విముఖుఁ డగుచు
జనములకీడు వాక్చక్షుర్మనోవర్తనములఁ గూర్పక మైత్రి సమత గరుణ
గలిగి నిందాప్రశంసల ఖేదమును నుబ్బు లేక పాడింటను నేకతంపు
గుడిమ్రానిపొంతను గుహలోన నుండుచు డంపకములను వంటకములకును
తే. భోజనములకుఁ దఱి యైనప్రొద్దు గడపి, భిక్షగొనుఁ బ్రీతి మన్నన పెద్దపెట్టు
నట్టియెడఁ దక్కఁగ్రొత్తగానరుగు యతిని,రంతరంబు నాత్మారాముఁ డై చరించు.
తే. అనిన వారు కృతార్థు లై యతనిఁ బ్రస్తు
తించి రని చెప్పె విని నరదేవవరుఁడు
దేవతటినీతనూజుతో భావశుద్ధి
కలిమి యొప్పుఁగదే యని పలికి మఱియు. 394
తే. రాజభావంబు [2]తోడుసున గ్రచ్చుకొన్న
మనసుతో నుండ కెన్నఁడో మరలి యింద్రి
యముల నిర్జించి సత్త్వాదు లవులఁ ద్రోచి
యేను శాంతిసుఖంబున కెలయు టనఘ. 395

చ. అనుటయు నాతఁ డిట్టు లను నక్కురుభర్తకు వేగ మేటికిన్
ఘనభుజ యెల్లచందములఁ గాలముతోడిన చుమ్ము వర్ణధ
ర్మనిరతి చిత్తపాకము గ్రమంబునఁ దెచ్చుఁ గషాయపక్వతం
బనుపడ కర్హుఁ డే లగు నృపాలకుమారుఁడు సన్న్యసింపఁగన్. 396

వ. ఇవ్విషయంబున వృత్రగీత యనునితిహాసంబు గలదు వినుము వృత్రుండుభండనంబునం బడిన నెత్తికొని పోయి పెట్టుకొని యున్నయెడ నయ్యవస్థ నొందియు విషాదంబు లేక యున్న యద్దనుజవిభునితో శుక్రుండు వైరిహృతవిభవుండవైన నీకు మనోవ్యథ లేమికిఁ గతం బేమి యని యడిగిన నతం డతని కి ట్లనియె. 397

1 హారీతుఁడనియె నిరాలంబమతి (నిరారంభమతి). 2 తోడకున గ్రందుకొన్న.

వృత్రగీత.

తే. కలిమియును లేమియును విను కాలవశగతములు బోధవిహీనుల దర్పదైన్య
కలితసుఖదుఃఖములఁ బెట్టుఁ గాక యర్థములయనిత్యత యెఱిఁగినఁ గలదె వికృతి
వ. అర్థంబులయస్థిరత్వంబు గా దాకర్ణింపుము. 399
క. దైవతమానుషతిర్యగ్భావంబులఁ బొందుచును వికారిణి యై భూ
తావలి దిరిగిన వెంటన, వివిధములఁ దిరుగుఁ గర్మవివశత్వమునన్. 400
క. ఏ నిది యంతయు నెఱుఁగుదుఁ, గాన వగపు నుబ్బు నాకుఁ గలుగ వనుదుని
ష్మానవిహీనపుమాటలు, దానవకులనాథ నీకుఁ దగునే యాడన్. 401
వ. అని యతనిమనశ్శుద్ధి యెఱుంగుటకు నై భార్గవుండు 402
క. అనయము నీసు వొనర్చిన, విని యతనికి నిట్టు లనియె వృత్రుఁడు విజయం
బునకు నయితపము సేయనె, మును తత్సుకృతమునఁ గొననె మూఁడుజగములున్.
క. ఆయైశ్వర్యము గ్రమ్మఱ, మాయుటకుం గారణంబు మాన్యచరిత లే
దే యొకదుష్కృత మది యిటు, సేయుం గా కేమి యేల చింతింపంగన్. 404
క. విను మనఘ యింక సుకృతం, బునకుం బొర దుష్కృతంబుపొంతకుఁ బో నే
ననుపము నచ్యుతు నవ్యయు, ననంతుఁ జెందెద ననామయత నవ్విష్ణున్. 405
చ. అనిమిషనాథుతోడి యని యప్పుడు గంటి ననంతు నాద్యు వి
ష్ణుని నలవోకఁ దన్మహిమ సువ్రత నా కెఱిఁగింపు కర్మసం
జనితవిశేషతం గలుగుచాయలలోపల నెద్ది యవ్విభుం
గనుటకు నర్హ మయ్యెఱుక గల్గఁగఁ జేయుము నాదుబుద్ధికిన్. 406
ఆ. అనిన నట్ల కాక వినుము చెప్పెద నని, యసురగురుఁడు పలుకునవసరమున
నచటి కరుగుదెంచె నఖిలమునీంద్రస, మ్మాన్యుఁ డగుసనత్కుమారుఁ డధిప. 407
వ. వచ్చి యభిపూజితుం డై సమున్నతాసనంబున నున్న యమ్మహాత్మునితో శుక్రుం
డు విష్ణుమాహాత్మ్యంబును వర్ణవిశేషంబులు నిద్దానవేంద్రునకు నెఱింగింపవే
యనిన నతండు ప్రసన్నవదనుం డగుచు ని ట్లనియె. 408
ఆ. వినుము దనుజనాథ విష్ణునియం దఖి, లంబుఁ గలుగు నిలుచు లయముఁ బొందు
నతనిభక్తి నింద్రియజయంబునను బోలె, దానధర్మవిధులఁ గాన రాదు. 409
వ. అవి ప్రయోజనపడుటయుం గలిగి యుండు నదియునుం జెప్పెద మున్ను విష్ణుని
మహిమ యాకర్ణింపుము. 410
తే. ధరణి పాదంబు లతనికి శిరము దివము
దిశలు బాహు లతఁడు సర్వదేవమయుఁడు
భూతవిక్షేపసంహారములు దదీయ
మానసస్వైరలీలలు దానవేంద్ర. 411
వ. వినుము జీవావస్థలు ఛాయలై యుండుఁ గృష్ణంబును ధూమ్రంబును హారితంబును

హారిద్రంబును రక్తంబును శుక్లంబును నైనవి యాఱు గలవర్ణవిశేషంబులు.

తే. అనఘ విష్ణువిహారంబు లైనవిషమ, వివిధవిక్షేపసంహారవృత్తులందు
భ్రమణ మొందెడిజీవుని బహుళకర్మ,ములవశంబున నాతనిఁ బొందు చుండు.

తే. తన్ను నుత్తమమధ్యమాధమము లైన
ఛాయ లొందంగఁ బ్రచురపర్యాయవృత్తి
జీవుఁ డమరత్వముఖ్యనానావిధముల
నొంది యెక్కుచు డిగ్గుచు నుండుఁ జూవె. 414

క. మే లొనరింపఁగ దొరకొను, మేలిమి గలచాయ కీడు మెయిఁకొని చేయఁ
లోలత్వరహిత చాయకుఁ, జాలం గీటొ్పటు వాలయుచందము వచ్చున్. 415

వ. కావున. 416

క. రసకర్మజ్ఞుఁడు దారము, పసిండి నేఁతకుఁ బ్రయత్నపరుఁ డై శుద్ధ
త్వసమగ్రము సేయుక్రియ, న్విసువక పరిశుద్ధి జీవునికిఁ జేయు టురున్. 417

క. విను కుసుమంబుల వాసిం,చిన నొప్పనికంపు విడిచి చెందును సౌర
భ్యనిరూఢిం దిల లట్టుల, యనఘా సుకృతముల జీవుఁ డకలంకుఁ డగున్. 418

క. అంతంతకు సత్కర్మము, లెంతయుఁ బెను పొంద జీవుఁ డెక్కుడుచాయం
జింతాకలుషము వాయఁగ, సంతోషామృతము నాని సంశుద్ధుఁ డగున్. 419

వ. ఎక్కుడుచాయ శుక్లత్వంబు. 420

క. జీవుఁడు శుక్లచ్ఛాయా, భావితుఁ డైనపుడు విష్ణు భావించుటకుం
దా వెరవరి యగుఁ దద్గత, భావ మొసఁగు గుఱుమ లేనిపం డగునెలవున్. 421

వ. అనిన విని వృత్రుం డదీనంబులు నమృతస్వరూపంబులు నగుభవదీయవచనంబులు వినికిం జేసి విశుద్ధుండ నైతి నని పలికి ప్రాణంబులు విడిచి విష్ణునిం బొందె నని చెప్పుటయు నప్పాండవేయాగ్రజుండు వృత్రునివిజ్ఞానంబును విష్ణుభక్తియు నింత యొప్పునే యని యగ్గించి యతండును నాఖండలుండును భండనంబు సేసినతెఱం గెఱింగింపవే యనుటయు ననిమిషనదీనందనుం డతని కిట్లనియె. 422

ఇంద్రవృత్రాసురుల యుద్ధప్రకారము.

సీ. ఇంద్రుఁ డుజ్జ్వలరథం బెక్కి దేవానీకసహితుఁ డై వృత్రుపైఁ జన నతండు
దనుజసైన్యముఁ గొని తాఁకెఁ దత్సంగర మవ్వాసవునకు భయం బొనర్చెఁ
బర్వతప్రతిమరూపమున నయ్యసురయుగ్రతఁ జూచి వడఁకుదైవతకులేంద్రు
నద్దానవుండు మాయాబలంబున మోహితునిఁ జేయ సొగయుడు మునిసమాజ

తే. సంస్తుతముగ రథంతరసామశక్తిఁ
జేసి యమ్మూర్ఛ దేర్చి వసిష్ఠుఁ డతని
తోడ నజుఁడును హరియు రుద్రుండుఁ బోరు
గనుఁగొనంగ వచ్చినవారు గడఁగు మనుఁడు. 423

చ. అతఁడు గడంగ దేవగురుఁ డప్డు మునీంద్రులుఁ దాను నమ్మరు
త్పతివిజయంబు గోరి హరుఁ బ్రార్థన సేయఁ దదీయ తేజ ము
ద్ధతచటులజ్వరం బగుచు దైత్యపతిం బొదివెన్ సురేశ్వరో
ద్యతకులిశంబుఁ బొందె హరి దత్సమయంబునఁ గౌరవేశ్వరా. 424
తే. ఇంద్రునకు రుద్రుఁ డత్తఱి నిట్టులనియె,ననఘ యిరువదివేలు దివ్యాబ్దములు మ
హాతపం బొనరించె నీయసుర వీని, కొసఁగెఁ బద్మజుఁ డధికమహోగ్రబలము.
క. అని చెప్ప యబ్బలము నా, ఘనతేజముచేత నడఁగు గడఁగు మనుడు న
య్యనిమిషనాథుఁడు వజ్రం,బున వైవ నతండు పడియె మునిగణ మలరన్.426
క. సుర లార్చిరి తూర్యంబులు, మొరసె ననేకంబు లపుడు మోదమున మునుల్
[1]హరిహరులం గీర్తించిరి, సురేంద్రు నగ్గించి రధికశుభవాక్యములన్. 427
క. విను విష్ణునిసంస్పర్శం,బున నప్పుడ చూపె కసటు వోయిన నతనిం
గనుటయు శాంతం బొందుట,యును గురువర కలిగె వృత్రునుల్లంబునకున్.
వ. అని పలికి భీష్ముండు వెండియు నవ్విభున కిట్లను నట్లు వృత్రుని జయించి. 429
చ. హరునకు మ్రొక్కి మీకరుణ నార్తి దొఱంగి యనూనసౌఖ్యముం
బొరసితి నంచు [2]వీడుకొని పోయె మహేంద్రుఁడు బ్రహ్మహత్య యా
సురపతి నప్డు వెన్కొనియెఁ జొచ్చె బిసాంతర మాతఁ డందునుం
బరిగొని యుగ్రవృత్తి నది పట్టెఁ జలంబున నమ్మహాత్మునిన్. 430
ఆ. బ్రహ్మహత్య దన్నుఁ బట్టిన నమరేంద్రుఁ, డజునికడకు నేఁగి ప్రార్థనంబు
చేసి దీనిఁ బాయఁ జేయవే యన నతం, డది దొలంగఁ జేయునుపు దలఁచి.
వ. అగ్నినోషధివృక్షతృణంబులను వనితాజనంబులను జలంబులను దలంపున రావించి వృత్రునివలన వాసవునకుం బాటిల్లినబ్రహ్మహత్య చతుర్భాగంబులు నేసితి మీర లొక్కొక్కపాలు గైకొనుం డని పనిచెఁ బనిచిన వారు దేవా నీపంపు సేసెదము మాకు నిష్కృతి యెట్టిది దాని నీదివ్యచిత్తంబున నవధరింప వలయు నని పలికిన నగ్నికిని నోషధివృక్షతృణంబులకును వనితాజనంబులకును జలంబులకును వరంబులుగాఁ గ్రమంబున నీవు ప్రజ్వాలింపక హవిఃప్రదానంబు సేయువానియందును మీకుఁ బర్వకాలంబుల భేదనచ్ఛేదనంబు లాచరించువానియందును మీరు రజస్వల లై యుండ మీతో సురతంబు సలుపువానియందును మీలో మలమూత్రశ్లేష్మంబులు విడుచువానియందును మీమీకడ నున్నబ్రహ్మహత్య ప్రవేశింపంగలయది యని నిర్దేశించిన దానికిం బ్రియం బంది యగ్నిప్రముఖంబులు శతమఖు బ్రహ్మహత్యపాళ్లు ధరియించి రిట్లు విరించి ప్రసాదంబునం గల్మషంబు దొఱంగి యాఖండలుండు దదనుమతి నశ్వమేధంబు సేసి నాకసామ్రాజ్యంబున సర్వలోకపూజ్యత్వంబు నొంది వెలింగె నని చెప్పి వెండియు నిట్లనియె. 432

1 హరుని హరిం. 2 వేడుకొని...సురపతి నంటె.

తే. ఒదవు వృత్రురక్తమున బుద్బుదము లెసఁగి, [1]పుట్టకొక్కులై యవిజనభోజ్యభావ
మొంది విప్రాదికద్విజయోగ్యతాభి,పన్నములు గావు ధర్మసంపన్నచరిత. 433

క. ఆవాసవుచందంబున, నీవును శత్రుజయకీర్తనీయుఁడ వగుచుఁ గా
భూవిబుధుల కెపుడుఁ బ్రమో,దావహుఁడవు గమ్ము భారతాన్వయముఖ్యా.

తే. పర్వములయందు విప్రసభను సభక్తి,కంబుగా నెవ్వఁ డేశక్రకథఁ బఠించు
వానిఁ బాపము లొందవు మాననీయ, ధర్మములయందు రతుఁడగు ధర్మతనయ.

వ. అనిన నతండు ప్రీతుండై వృత్రుండు జ్వరంబుచేతం బొదువంబడియె నని వింటి దానిజననంబును దత్ప్రకారంబును నెఱిఁగింపవే యనుటయు భీష్ముం డాభూపతి కిట్లనియె. 436

దక్షమఖధ్వంసంబు నప్పుడు శివునివలన జ్వరం బుద్భవించిన ప్రకారము.

సీ. రజతాచలంబున రత్నతటంబున నంబికాసహితుఁడై హరుఁడు పేర్మి
నమరమునీంద్రయక్షాదులు గొలువంగ నుండు నట్లుండంగ నొక్కనాఁడు
దేవర్షికోటు లతిప్రమదంబునం జనఁ జూచి వీ రేమి పనికి నెచటి
కరిగెద రని పతి నడిగె భవాని యాతఁడు దక్షుచేయు నధ్వరమునందుఁ

తే. దమహావిర్భాగములు గొనుదాని కనినఁ, బొలఁతి నీ వేల పోవను పలుకు పలికె
నాకును భాగపరికల్పనంబు లేమి, నతఁడుఁ బిలువఁ డేను బోవ ననియె భవుఁడు.

క. తనపతికి భాగకల్పన, మొనరింపఁడు దక్షుఁ డని మహోగ్రవుఁగోపం
బున బొమలు ముడివడఁగ న,వ్వనిత పలుకు మాని యుండె వసుధాధీశా. 438

సీ. దేవిచిత్త మెఱింగి దేవుండు ప్రమథసంఘంబును దాను నాక్రతువు సెఱుప
నరిగె యజ్ఞాంగంబు లన్నింటఁ బ్రమథులు గాసి సేయుచును రక్తములు సల్లి
యార్పంగ మృగరూపమై గగనంబున కెగసె నధ్వరము మున్నీశునుదుట
నలుకఁ బుట్టి సఘర్మజలకణ మిలఁ బడ్డఁ బెనుమంట యెగసిన జనితుఁ డయ్యె

ఆ. నందుఁ బురుషుఁ డొకరుఁ డరుణనేత్రకము నీ,లంబు నూర్ధ్వరోమకంబు ఘోర
భంగికంబు నైనయంగంబుతో సప్త,తంతుదాహి యగుచు ధరణినాథ. 439

క. సురలుమునులు భయమునఁ బఱ,చిరి నలుగడ బ్రహ్మ వచ్చి శివుఁ గని వినయో
త్తరముగ మ్రొక్కుచు నమరులు, పరికల్పించెదరు నీకు భాగము భక్తిన్. 440

వ. స్వామీ కోపం బుపసంహరింపుము. 441

క. నావుడు నల్ల నగుచు న,ద్దేవుఁడు గరుణించి మునుల దేవతలను సం
భావింప భాగకల్పన, గావించిరి వార లాజగత్ప్రభువునకున్. 442

వ. అప్పరమేశ్వరుండు సుప్రసన్నుండై యనిమిషులకు మునిగణంబులకు నానందం బొసంగె శతానందుం డయ్యిందుశేఖరునితో దేవా నీనుదుటి చెమటం బుట్టిన యప్పురుషుండు జ్వరం బనునామంబునం బ్రశస్తుండయి యెందునుం జరియించు

---

1 పుట్టగొడుగులై.

నీజ్వరం బేకముఖత్వంబునం బృథివికి దుర్భరంబగు బహువిధంబుగా సృజియిం
పనే యనుడు నగ్గిరీశుండు గరులకు శిరస్తాపనంబును భుజంగంబులకు నిర్మోకం
బును గోవులకు ఖురాంతర్బాధనంబును మృగంబులకు నైజస్వరూపదర్శనప్ర
త్యుపరోధనంబును దురగంబులకుఁ బార్శ్వశోషణంబును మయూరంబులకుఁ
బత్త్రోచ్ఛేదనంబును గోకిలంబులకు నేత్రరోగంబును శుకంబులకు హిక్కయు
నజంబులకుఁ జిత్తభ్రమణంబును శార్దూలంబులకు శ్రమంబును మనుష్యులకు
జననమరణాదులయెడ వేదనావేశంబునుంగా విభాగించె నివి జ్వరప్రకారంబు
జ్వరంబు మాహేశ్వరం బగుతేజంబు గావున సర్వజనంబులకు [1]నమస్కార్యం
బును మాననీయంబును నై యుండు. 443

క. జ్వరకథ వినినఁ బఠించినఁ, బురుషుం డారోగ్యసిద్ధిఁ బొదలుం దేజ
స్స్ఫురణముఁ జిత్తసమాధియు, దొరకొనుఁ గోర్కులు ఫలించు దురితములడఁగున్.

క. అని చెప్పి యమరతటినీ,తనూభవుం డాదరమున ధర్మసుతునితో
ననఘా నీ విం కెయ్యది, వినవల తనవుడు నతండు వినయానతుఁ డై. 445

శాస్త్రతత్త్వం బెఱుంగనివాఁడు సేయవలసినవిధము.

తే. శాస్త్రతత్త్వ మెఱుంగకసంశయాత్ముఁ, డగుచుఁ బరమార్థమిట్టిదియనఁగ లేని
యట్టివాఁ డేమికర్మంబు నాచరించు, వాఁడు సెప్పవె ధర్మప్రవర్తనజ్ఞ. 446

వ. అని యడిగిన నమ్మహామతి యతని కి ట్లను గురుపూజయు వృద్ధోపసేవనంబును
విద్యాశ్రవణంబును నవశ్యకర్తవ్యంబులు మఱియును జేయవలయు నవి
నారదగాలవసంవాదంబు వినినం దెలియు వినుము చెప్పెద నారదు నాశ్ర
యించి గాలవుండు. 447

క. నానాశాస్త్రంబుల న,ర్థానేకత్వంబు గనుచు నప్రాప్తసువి
జ్ఞానపరినిష్ఠ మగుమ, న్మానసముం దేర్పవే సమగ్రవివేకా. 448

వ. అని యభ్యర్థించిన నద్దేవముని యమ్మహాద్విజున కి ట్లనియె. 449

క. చతురాశ్రమములవృత్త, స్థితులు పరీక్షించి యందుఁ జెంద [2]దలఁచి త
ద్గతి సూక్ష్మదృష్టిఁ గనుఁగొని, సతతంబుఁ ద్రివర్గచరిత [3]సౌమ్యుం డగుచున్. 450

తే. పాపకర్మంబు లెల్లను బాయఁ బెట్టి, పుణ్యకృత్యంబు లగువానిఁ బురుషుఁ డొప్పి
నట్లు శుద్ధమనస్కుఁ డై యాచరించు, వాఁడు సజ్జనసంగతి వలయు నెపుడు. 451

క. విను సర్వభూతములయం,దును మార్దవయుక్తుఁడై మధురవాగ్వృత్తిం
బనుపడఁగ పలయు నార్జవ, మనూనముగ దేవపితృసమర్చకుఁ డగుచున్. 452

క. అనహంకారము నప్రా,ర్థనమును విషయములఁ బెద్ద దగులమియును మే
లనఘా పరు నిందించుట, దను వర్ణించుకొను టనుచితము లెయ్యెడలన్. 453

క. విను మలసుండును గర్వియు, ననర్థభాషియును మత్సరాలీఢుఁడుఁ గ్రో

---

1 నమస్కారార్హంబు. 2 దలఁచె. 3 సౌమ్యం.

ధనుఁడునుగా వలవదు శ,క్త్యనురూపతఁ జేయ వలయు నాతిథ్యంబున్. 454

క. వేదాధ్యయనంబుఁ దదం, గాదరణము యజ్ఞవిధిసమారంభము ధా
త్రీదైవతసమ్మానము, నేదేశమునందుఁ గలుగు నిర వది నిలువన్. 455

క. ఇ త్తెఱఁగునఁ బురుషుం డ,త్యుత్తమచరితముల నడచు చుండఁగఁ బాయుం
జిత్తంబుకలఁక బోధో,త్పత్తికి నది మూల మగు నధర్మవిదూరా. 456

క. అని చెప్పి ననుడుఁ గుంతీ,తనయాగ్రజుఁ డమరతటినితనయునితో ని
ట్లనుఁ [1]గాలపాశసంఛే,దనమును ననుబోఁటి యెవ్విధంబునఁ జేయున్. 457

వ. అని యడిగిన నతం డతని కి ట్లనియె. 458

అరిష్టనేమి యనుముని సగరున కుపదేశించిన ధర్మప్రకారము.

ఆ. విను మరిష్టనేమి యనుముని నడిగె నీ, యడిగినట్ల సగరుఁ డమ్మహాత్ముఁ
డన్న రేంద్రునకుఁ బ్రియంబునఁ జెప్పిన, సౌమ్యవాక్యములు ప్రశాంతిఁ జేయు.

వ. వానిం జెప్పెద నవహితుండ వై వినుము సగరుం బ్రబోధించుటకు నరిష్టనేమి
యి ట్లను ధనధాన్యపశుకళత్రపుత్త్రాదులసందడిం బడి డెందం బాకులం బగు
నేని ముక్తిమార్గంబు దుర్గమం బై యుండు. 460

సీ. వృద్ధకళత్రంబు బుద్ధిమత్పుత్త్రుల విడిచి నిర్భరత వివిక్తదేశ
మునకుఁ బోవలయు సపుత్త్రుం డపుత్త్రకుం డనువిశేషంబు లే దతులశాంతి
వైరాగ్యములు గలవానికి విను నృపవర్య బంధులఁ బ్రోవ వలదె యనుత
లంపున సంసారలంపటుం డగువాఁడు బేలదా మృత్యువుపాలు వడిన

ఆ. [2]యపుడ వారి నరయ నబ్బునే యద్దశఁ, దలఁచి ముక్తిఁ గోరఁ దగదె యట్లుఁ
గాక తనకు వారు గలుగుదురే యప్పు,డదియుఁ దలఁప వలయునదియ కాదె.

తే. భూతములపుట్టుఁ జేష్టయుఁ బోలియుటయును
జూచు నేర్పు గలుగు వాఁడు సూడ నేర్చు
మోక్షమార్గంబు చిత్తంబు మూఢ మైన
సక్తుఁ డగు లోకగతి నెట్లు ముక్తి గలుగు. 462

క. అనఘు దురన్నము శాల్యో,దనమును భూమియును మృదులతల్పము సజిన
మ్మును సురుచిరచీనాంబర,మును సరి యెవ్వనికి నతఁడు ముక్తిం బడయున్. 463

తే. నేల యెల్లను నేలిన నృపులపుట్టు, నీగిపోకయుఁ జూపాది గాఁగఁ గలుగు
శక్తు లెడలినఁ జెడు మేనిచందమును ద,లంప నేర్చునతఁడు మోక్షలక్ష్మిఁ జెందు.

క. ధనయోగము దుర్లభ మని,యును గ్లేశము సులభ మనియు నూహించుచు నె
మ్మనమున మర్త్యత్వము గీ, డని యెఱుఁగునతఁడు గను మహానందంబున్. 465

క. కావున గృహస్థవృత్తిన్, నీ వతిలోలుఁడవు గాక నెఱిఁ జేయుము ర
క్షావిధి ధరణీప్రజకుం, గైవల్యము దాన నీకుఁ గలుగుం జులుకన్. 466

---

1 సంగపాశ. 2 వారి నప్పు డరయ వచ్చునే.

క. అని బోధించిన సగరుం, డనయముఁ దెలివొంది నియతుఁ డై ప్రజ రక్షిం
చె నరేంద్ర నీవుఁ దద్వ్ర,తనమున నెగడుము జనాభిరంజన మొప్పన్. 467
తే. అనినఁ బ్రియ మంది పాండవేయాగ్రజుండు, ధర్మవిద్వేషపరు లగుదానవులకు
మంత్రియైయుండుశుక్రత్వమహిమయెట్లు, గలిగెభార్గవునకుఁబుణ్యగణ్యచరిత.

శుక్రనామంబు భార్గవునకుం గలిగినవిధము.

చ. అనవుడు భీష్ముఁ డి ట్లనియె నాతఁడు యోగబలంబు పెంపునం
ధనదుని మోసపుచ్చి తదుదాత్తధనం బపలీలఁ గొన్న నె
మ్మనమున నొచ్చి చెప్పెఁ బురమర్దనుతోడ నతండు దానికిం
గనలున నమ్మహేశ్వరుఁడు గన్నుల నిప్పులు రాలు చుండఁగన్. 469
తే. శూల ముగ్రత నెత్తియెచ్చోట నున్న, వాఁడు భార్గవుఁ డనుచు దుర్వారకోప
వివశుఁడగుటయునాతఁడువెఱచిచాల,దూరముగఁబోయి[1]తుప్పలఁదూలియుండె
క. అమ్మెయి నిలుచుటకును జి,త్తమ్మోర్వమిఁ దల్లడంబు దనికినఁ గడు వే
గమ్మునఁ ద్రిపురహరునిహ,స్తమ్మునఁ [2]జొప్పడియెఁ గని యతఁడువెసమ్రింగెన్.
ఆ. కడుపులోన నుండి కలగొనఁ బాటెడు, విబుధవైరిగురుఁడు వెడల కుండు
నట్లుగాఁగఁ దెరువు లన్నియు మూసి శి,శ్నంబు మూయ కంగజన్మరిపుఁడు.
క. వెడలు మని తెరువు సూపిన, వెడలెను భృగునందనుండు వెండియుఁ గోపం
బడరఁగ నాతనిఁ గనుఁగొని,యెదురుద్రునిఁ జూచి దేవి యిట్లనియె నృపా.
క. నీకడుపున జన్మించుట, నాకుం గొడు కయ్యె నితఁడు నాసుతునకు సు
శ్లోకా యలుగం దగునే, నీకు సుఖం జేయు మీతనిం గృపతోడన్. 474
తే. అనినఁ దేజస్విఁ జేసి చంద్రార్ధమౌళి, శిశ్నమున నిర్గమించుటఁజేసి యితఁడు
శుక్రుఁడనుపేర వర్తించుసుదతి నీకుఁ, బ్రియ మొనర్చితి ననియె సంప్రీతితోడ.
తే. అనఘ యిది భార్గవుఁడు శుక్రుఁ డైనతెఱఁగు
నావుడును ధర్మజుఁడు శాంతనవునితోడ
నీమహావాక్యామృతమున నా నెమ్మనంబు
తృప్తి సనదు సద్ధర్మంబుఁ దెలుపు మనియె. 476
వ. అనవుడు నమ్మహానుభావుం డమ్మహీనాథుతోఁ బరాశరగీతాశ్రవణప్రవణుండ
వగు మది ధర్మప్రబోధకం బగు నని పలికి యి ట్లనియె. 477

జనకునకుఁ బరాశరముని యుపదేశించినప్రకారము.

సీ. జనకభూపతి యడిగినఁ బరాశరముని ధర్మసంబోధనతానిరూఢి
ని ట్లని యొఱఁగించె నిహపరసౌఖ్యముల్ ధర్మకార్యము లని తలఁచి నరుఁడు
ఫలము బీజంబునం బడయునట్టుల ధర్మమున సౌఖ్యసంసిద్ధిఁ బొందవలయు
సుకృతదుష్కృతములు సుఖమును దుఃఖంబుఁ గుడువఁ జేయక నరువిడువవధిప

---

1 తుప్పలఁ దూఱి యుండె; తుప్పలు దూలి నిలిచె. 2 బొదువంబడియె నతఁడు.

తే. వాఙ్మనోదృష్టికలితప్రవర్తనములఁ, గాయచేష్టితములను నన్యాయపథముఁ
బొరయ నీకున్న సత్పథనిరతి గలుగు, సత్యశమదమాహింసలు సత్పథములు.

క. అనఘుం డింద్రియహయభృత, మనోరథరథంబు నాఁగు మహితజ్ఞాన
త్వనిరూఢరశ్మిశక్తిని, జననాయక దుష్పథమునఁ జన కుండంగన్. 479

ఆ. పడయ రానియాయు వొడలికిఁ గలిగినఁ, బాపకృతుల దానిఁ బడటఁ గలుప
నగునె పుణ్యవిధిసమాచరణములఁ గై, సేయ వలయుఁగాక చెలువు మిగుల.

క. [1]దురితంబులు దొడరుమహిత, కరణంబున మేలు పడయఁ గాఁ గోరుట భూ
వర దుస్సలిలస్నానా,దరము తెఱఁగు సూవె యెవ్విధంబునఁ దలఁపన్. 481

క. సమదర్శి నైయఖిలభూ,తములను దనయట్ల కాఁగఁ దలఁచుచు నెవ్వాం
డమలన్యాయపరుం డగు, నమరు లతని వందనీయుఁ డండ్రు నరేంద్రా. 482

క. ధన మించుకేని ధర్మం,బునఁ బడసినయట్టి దైన భూవర పాత్రం
బున నిడిన నది మహాఫల, జనకం బగు నండ్రు వేదసంవేదిజనుల్. 483

తే. మునులఋణ మధ్యయనమున ననిమిషులఋ
ణంబు క్రతువున నతిథిఋణంబు పూజఁ
దీర్చునది శ్రాద్ధమునఁ బితృదేవతలఋ
ణంబు నరులఋణము [2]రంజనవ్రతమున. 484

క నారదపర్వతదేవల, భారద్వాజాదు లైనపరమమునులు ధ
ర్మారంభంబునఁ బడసిరి, గారవ మ ట్లగుట ధర్మకరణము వలయున్. 485

క. విను మర్థ్యుఁ డగు ననర్థ్యుం, డనఘా విష్ణుస్తుతిక్రియం దపమున ధ
ర్మనిరూఢి నివి మనంబున, ఘనపరిబోధంబుఁ గూర్చుఁ గావున నధిపా. 486

ఆ. ఆహితాగ్నిఁ బుణ్యుఁడను శ్రుతి జననియు, జనకుఁడును గురుండు సద్గతియును
దేజమును బలంబు ధృతియును బుద్ధియు, నగ్ని యగుటఁ జేసి యమలచరిత.

తే. సుజనసంగతి [3]కర్తవ్య కుజనుఁ డైన, దాన నిర్మలుఁ డయ్యెడుఁగాన వినుము
శూద్రజాతిభూదేవశుశ్రూషఁ గాదె,యిహముఁ బరమును బడయుట మహితవృత్తి

క. అనఘా మర్త్యులజీవన, మనిత్య మని యెఱిఁగి సుఖమునప్పుడు దుఃఖం
బున యపుడు ధర్మ మేమఱ, కునికియ యెజ్జాతి కైన నుర వూహింపన్. 489

తే. పాప మించుక దొడరినపనియు నెట్టి, ఫలముగలిగిన వల దల్పఫలవిధాయి
యైనపుణ్యమిశ్రితకార్య మాచరించు,నది శివం బగు దాన నిహమ్ముఁ బరము.

తే యజ్ఞపరుఁడు రక్షకుఁడు నుపార్జకుండు, విప్రశుశ్రూషకుఁడు గాని విప్రరాజ
వైశ్యశూద్రులు దక్కటివాని నెట్టి, ధర్మములఁ జేసి రేని నధర్మపరుల. 491

ఆ. ధర్మలబ్ధ మైనధనము పాతిక యేని, బహుళఫలము నిచ్చుఁ బాప [4]వృత్త్యు

---

1 దురితంబునఁ దొడఁగుమహిత; దురితంబులు దొడరునహిత. 2 ను దానవ్రతమున. 3 గృత్యంబు కుజనుఁ. 4 మత్యు,పార్జితంబు.

పార్జితంబు కోటి గైన నిష్ఫల మండ్రు, దానశాస్త్రవిదులు మానవేంద్ర. 492

క. నృపధర్మవైశ్యధర్మము, లపాపకర్మములు జీవనాభావముపా
లుపడిన బ్రాహ్మణునకు నరకపాత మగు శూద్రకర్మకర్తృత్వమునన్. 493

క. రాజునకును ధర్మము శస్త్రాజీవిక యొకఁడ వైశ్యుఁ డాపద గైనన్
రాజవర మధువు మాంసముఁ, దా జట్టి యిడంగఁ బొందు దౌర్గత్యంబున్. 494

క. జనవర కృషిఁ బశుపాలన,మున నేనియు బ్రదుకు ధర్మముగ నార్యులు శూ
ద్రునకు విధింతురు జీవన, వినాశమున వాని వృత్తి వినిహత గామిన్. 495

సీ. విను తొల్లి ధర్మవర్తనము లసహ్యంబు లైన దానవులు మహాగ్రహమున
నసులయం దెలసిన నరవర వారలు దర్పరోషముల నధర్మవృత్తిఁ
దగిలినఁ గలఁగె వేదములును గ్రతువులు సురలు విషణ్ణు లై పురహరునకు
నంతయు నెఱిఁగింప నతఁడు త్రిశూలంబుఁ బనుప దైత్యావిష్టభావ మడఁచె
తే. నది మహామునుల్ నృపుని బ్రజాభిరక్ష
ణమున కై నిల్ప శ్రుతులు జన్మములుఁ దొంటి
చందమునఁ జెల్లె నమరులు సంతసింప
ననఘ నీవును బాలింపు మట్ల ప్రజల. 496

క. అని చెప్పి తపము పెంపును, వినుపించుట కిట్టు లనియె విద్యాధరస
న్మునిదేవతాగణంబులు, వినుతతపంబునన మహితవిభవముఁ బొందెన్. 497

చ. కమలభవుండు దాఁ దపముకల్మిన కాదె సృజించె నెల్లలో
కములను నాదిరాజు లధికం బగు పంపు వహించు టెల్ల ను
త్తమతప మాచరించుటన తద్దయుసౌఖ్యకరంబు లైనభో
జ్యములును గంధమాల్యములు శయ్యలు భవ్యతపఃప్రభూతముల్. 498

తే. దారధనమిత్రపుత్రకాద్యంబు లగుచు,దార్థములసంగమునఁ జిత్తమలఁతఁబొంది
విడివినప్పుడు నిర్మలవిపులతపము, గారణం బగు నుపశాంతికలిమి కనఘ 499

క. విను లోభము సంతోషంబును దుఃఖసుఖప్రదములు పురుషున కవి సం
జనితము లగుట తపము లే, కునికిని గలుగుటను జూపె యుర్వీనాథా. 500

తే. అనఘ సుఖదుఃఖములు వచ్చినపుడు మదవి
షాదములు లేక సంప్రాప్తసముపభోగ
రతుఁడు నప్రాప్యవాంఛానిరాసకుండు
నగుట సాంతపోరూప మండ్రు బుధులు. 501

క. పరిధర్మము నర్థంబును, సరసం బగువిషయసుఖము సద్గతియుఁ దపః
పరిపాకమునన కలుగున్, నరునకుఁ దత్త్వార్థాత్త నైపుణుఁ డైనన్. 502

వ. అనిన విని జనకుండు వర్ణంబులయుత్కృష్టాపకృష్టత్వంబులకు మూలం బెయ్యది

దానిని దాన పుత్త్రుం డై జన్మించు నం ద్రదియు [1]విసుశయం బగుట నెఱిం
గింపవే యనుటయుం బరాశరుం డతని కి ట్లనియె. 503

తే పద్మభవముఖబాహూరుపాదసంభ,వములు గాన భూసురరాజవైశ్యశూద్ర
భావములు తారతమ్యసంప్రాప్తినొందె, జననదేశగుణంబుల మనుజనాథ. 504

క. తాన సుతుఁ డగుట దెలియం,గా నగు మును లాత్మవీర్యకలనం బెచ్చో
నైనం జేయఁగ మునిభా,వానూనత ఋశ్యశృంగుఁ డాదిగఁ గనుటన్. 505

ఆ. అనిన జనకుఁ డిట్టు లను వినినవి గాన, నలయుఁ దెలియ వినఁగ వర్ణధర్మ
సమితిఁ గలవిశేషసాధారణత్వంబు, లేర్పరించి చెప్పవే మునీంద్ర. 506

వ. అనుటయుఁ బరాశరుం డిట్టు లనియె. 507

సీ. వినుము ప్రతిగ్రహంబును యాజనంబును నధ్యాపనమును ధరామరులకుఁ
బ్రజారక్ష నృపునకుఁ [2]బశుపాలనము గృషి వాణిజ్యమును నివి వణిజులకును
శూద్రజనులకు శుశ్రూషయు శ్రుతులు విశేషధర్మములుగఁ జెప్పు సత్య
శౌచంబులును నహింసయు ననసూయయు శ్రాద్ధంబు నతిథిపూజనము నాత్మ

తే. దారపరతయు సర్వసాధారణంబు, లనఘ వీనను నిజవృత్తులను సమస్త
జాతులును నిహపరసౌఖ్యసంపదలకు, నాస్పదము లగు నింద్యంబు లన్యవిధులు.

క. భూవర నాకుం జూడం,గా విష్ణుఁడు దైన మట్లు గావున నతనిఁ
భావించు టెల్లవారికిఁ, గావించును మోక్షమయసుఖము [3]పెన్నింటన్. 509

క. అనిన విని జనకభూవిభుఁ, డనఘ యహింసనము లైనయవి యెయ్యవి య
ప్పను లెఱుఁగఁ జెప్పవే నా, కనుడు నతని కిట్టు లనియె నమ్ముని యధిపా. 510

జనకునకుఁ బరాశరముని వివరించినహింసాహింసలప్రకారము.

ఆ. శమము దమము లేమిజనులకు హింస నొ,నర్చుఁ గాన ధరణినాథ విను మ
హింస శమదమములు హృదయంబునకు నెడ్డు,నలవడంగఁ జేత యంద్రు బుధులు.

వ. అని చెప్పి వెండియుం బరాశరమునీశ్వరుం డి ట్లనియె. 512

క. దురమున జయము గొనుటకై,నరపతులకు వలయు హింసనం బెట్లును ద
త్పరిహారణస్థానములును, ధరణీశ్వర కలవు సెప్పెదను విను వానిన్. 513

క. పడినం బాఱినఁ గైదువు, వడినను వాహనము వడినఁ బార్థివముఖ్యా
పొడుపఁ దగదు శత్రుని నెయ్యెడల నహింసనముఁ బోల వేసుకృతములున్.

క న్యాయమున సంగరంబుం, జేయఁగ శస్త్రాగ్ని దన్నుఁ జెందిన దానం
గాయంబు విడుచుపురుషుఁడు, వే యేటికి మోక్షలక్ష్మివిభుఁ డగు నధిపా. 515

క. తనతోఁ దుల్యుం డైనను, మనుజాధిప యధికబలసమగ్రత్వము గ
ల్గిన నని శత్రుని వధియిం,చిన నరపతి పుణ్యలోకసిద్ధిం బొందున్. 516

వ. అని మఱియును. 517

1 నిస్సంశయంబుగా నెఱిం. 2 బాశుపాల్యము. 3 లన్నింటన్ ; లెన్నింటన్.

క. భూతంబులు నింద్రియసం, ఘాతము సత్త్వాదిగుణనికాయముఁ గాయం
బై తోఁచు టెఱిఁగినను ధ, ర్మేతరకృత్యములు సేయునే నరుఁ డనఘా. 518

క. జాతుఁడు మృతుఁ డగుట ధ్రువము, భూతోల్లాసము లనిత్యములు విను సద్యః
పాతి యగుశరీరంబున, కై తొలఁగునె ధర్మపథము నార్యుం డనఘా. 519

తే. ఉత్తరాయణమును సంగరోత్సవాది
కారణంబులుఁ గలుగు సత్కర్మపరుని
మరణమునకు దుష్కాలంబు గరళరజ్జు
జలముఖములుఁ బాటిలు దుష్టచరితుమృతికి. 520

క. మానవులకుఁ దలఁపఁగ న, జ్ఞానమునట్టిపగ లే దసంగతకృత్యా
దీనుం డై రూపు సెడును, దానం గావున సుదాత్తధర్మవిధిజ్ఞా. 521

క. మానుషజన్మము మే లతి, హీనపుజాతిని జనించె నేనియు నన్యం
బైనజననంబుకంటెను, దాన సుగతి వడయ నగుటఁ దత్త్వప్రవణా. 522

క. దానములఁ బుణ్యతీర్థ, స్నానంబుల నతిథిపూజనంబులను ఫలా
దాననిరతుండు గా కీ, మానుష్యము గారవించు మతి నిత్యుఁ డగున్. 523

వ. అనిన విని జనకజనేశ్వరుండు పరాశరమునీశ్వరునితో మే లెయ్యది పరమగతి యెయ్యది కృతం బైన నెద్దానికి నాశంబు లేకుండు నెఱింగింపవే యనవుడు నమ్మహీపతి కమ్మహాత్ముం డి ట్లనియె. 524

ఆ. అరయ మే లసంగ మంచితజ్ఞానంబు, పరమగతి మహాతపంబు చేటు
లేనికృత్య మిట్లు గా నెఱుంగుట సర్వ, వేదవాక్యతత్త్వవిత్త్వ మనఘ. 525

వ. అని చెప్పి వెండియు. 526

క. విను సుమతి విషయముల నం, దునికి గలిగనేనిఁ బొందఁ డుదకంబులఁ బొం
దనిబిసరుహపత్త్రముచా, డ్పున నది విజ్ఞానఫలము భూపవరేణ్యా. 527

తే. అనఘ మూఢాత్మచిత్తంబునందు విషయ, జాల మత్యంతగాఢసంసక్తి నొందు
లక్కరసము దండాదులఁ జిక్కఁబట్టు, చందమున దీనిఁ గనుట ప్రశాంతికరము.

క. ఇనరుచిఁ బాషాణము ర, శ్మినిరూఢం బైనయట్ల చిత్తము సద్భా
వనమున సదాత్మకం బగు, ననామయస్థితికి మూల మది మనుజేంద్రా. 529

క. ఆరయఁ గదళీగర్భా, సారము సంసార మిట్టిచంద మెఱిఁగినం
జేరవు జననమరణములు, గారించును దీనిభంగిఁ గానక యున్నన్. 530

క. ఒరులపనికిఁ గా నిజహిత, విరహితుఁ డగునట్లుగాదె వివిధేంద్రియకా
ర్యరతుం డై యాత్మసముద్ధరణంబును జేయ కునికి ధరణీనాథా. 531

క. తనగృహమున నభ్యాసం, బున మెలఁగెడునంధుచందమున సంసారం
బునఁ దిరుగుమూఢుఁ డెఱుఁగఁడు, వినుతం బగుమోక్షపదము విమలవివేకా.

క. వినుము మృణాళంబున నం, టినరొంపి జలంబులం గడిగినను బెడఁబా

సినక్రియ విమలజ్ఞానం,బున సంసారంబు వాయుఁ బురుష నరేంద్రా. 533
క. నరనాయక శిశ్నోదర, పరాయణుం డగుచు నొండు పరికింపనిదు
ర్నరుఁ డెలుకఁబిల్లి వోడివిన,పరుసున జర వొదవ మృ క్కిఁ బడయక పొలియున్
తే. వ్రేఁగు [1]పెద్దైన నోడ వారిధిఁ దరింప, లేనిభంగి మనోభవాలీఢవృత్తి
యగుచు నుండుజీవుండు భవాబ్ధి యుత్తరింప లేఁ డిది నిజము గరిష్ఠచరిత.
క. పడియెడుదుఃఖము లరయం, గడుఁ బెక్కల్పములు గనుసుఖంబును వీనం
బడయఁగ నగుమే లెయ్యది, [2]విడుప యురవు శుభముపొందు విద్యాప్రవణా.
క. మిత్రులు భార్యలు భ్రాతలుఁ, బుత్రులు నిజకార్యపరులు బోధము సుమ్మా
త్మత్రాణమునకు మూలము, ధాత్రీపతివర్య యెవ్విధంబునఁ జూడన్. 537
ఆ. ధీరుఁడై యభేదదృష్టియ పాటించు, చుండు నట్టిపురుషు నొక్కమాటు
విడువ దుక్కనంశువిభవంబు చాడ్పున, బోధలక్ష్మి పెంపు భూపవర్య. 538
క. అని యిట్లు పెక్కుభంగుల, మునివరుఁడు పరాశరుం డమోఘప్రజ్ఞా
ఘనత యెలయంగఁ జెప్పిన, జనకుఁడు ముద మందె భరతసంతతివర్యా. 539

హంసగీత.

సీ. అనిన ధర్మసుతుండు హర్షమ్ము దనడుచిత్తమున నిండార శాంతనవుతోడ
దమమును సత్యంబు క్షమయును నెల్లెడ వినుతింపఁబడు నార్యజనులచేత
నవి యంతలెస్సలే యనవుడు నతనికి నతఁ డిట్టు లను విను హంసగీత
యది యుత్తరం బగు నధిప నీప్రశ్నంబునకు దానిఁ జెప్పెద నలినభవుఁడు
తే. పసిఁడిరాయంచయై కేలిఁ బరత నొంది, తిరుగ నొక్కెడ సాధ్యు లద్దేవుఁ గాంచి
పక్షివర నీవు విద్యలఁ బ్రౌఢుఁ డగుట, సెప్పఁగా విందు మాశ్రయించెదమునిన్ను.
వ. ఏము సాధ్యుల మని పలికి సవినయంబుగా నిట్లనిరి. 541
తే. ఉత్తమం బెద్ది నీచిత్తమొలయు నెందుఁ, బురుషుఁడెయ్యది గల్గినఁబొందునఖిల
కర్మబంధమోక్షము నట్టిధర్మ మెఱుఁగఁ, జెప్పవే కరుణాలతచిగురులొత్త. 542
వ. అని యడిగిన నాదరించి యయ్యంచ వారల కి ట్లనియె. 543
క. క్షమయును దమమును సత్యము, నమేయమహిమాస్పదంబు లన విందుము ధ
ర్మములం దెల్లను నభివర్ణ్యము లవి హృద్గ్రంథిభేదనప్రౌఢంబుల్. 544
వ. అని చెప్పి వెండియు. 545
క. పరమర్మ[3]భేదములును నయ, విరహితములు ధర్మకార్యవిముఖంబులు ని
ష్ఠురములు నగుమాటలు స,త్పురుషుం డాడఁ డవి సత్యములు గా కునికిన్. 546
క. జనములు దను నవమానిం,చిన నిందించినను మాఱు సేయక సైరిం
చినశాంతాత్ముఁడు వారల, మును చేసినయట్టిసుకృతముల నాఁచికొనున్. 547

---

1 పెల్లైన. 2 విడువయుఁ బఱును భవముపొందు. 3 భిదంబులు నయ.

క. క్రీడాడిన మేలాడుచుఁ, దాడన మొనరించి రేని దరహాసముతోఁ
నీడం బోదుసు క్రోధో, త్పీడ వొరయ దెప్పుడును మదీయహృదయమున్.
తే. వేదసారంబు సత్యంబు వినుఁడు సత్య, సారమూర్తి దమము దమసారమనఘు
లార మోక్ష మీపరిపాటి గారవమున, నాదరించుజనంబుల కందు ముక్తి. 549
క. దమమునఁ గర్మేంద్రియముల, శమియింపఁగఁ జేత యది నిసర్గగుణం బై
రమియించు నెప్పుడుమచి, త్తము దాన నతండు సర్వధర్మకరుఁ డగున్. 550
క. ఆ తెఱఁ గఘములఁ బాచును, బాతకములు వాయు మొగులు వాసిన సంప్ర
ద్యోతితుఁ డగునమృతాంశుని, భాతి వెలుఁగు నాత్మ మోక్షపద మది సుండీ.
క. మనసును వాక్కును రక్షిం, బనుపడు నెవ్వనికి శ్రుతితపస్త్యాగము లా
తని చేతిలోని వగు నని, మునిజనములచేత విందుము నిరంతరమున్. 552
క. పలుకు వడినతనిఁ బాపం,బులు విడుచుం బలికినతనిఁ బొందును బాపం
బులు నోరుపాపము దనప్పై, నోలయింపఁగ నేల నింద యుడిగినఁ గాదే. 553
క. కుపితుఁ డగువాని వ్రతమును, జపమును దేవార్చనంబు శ్రాద్ధక్రియయుం
దపమును దానము యజనము,నపగతములు గాఁగఁ జేయు నంతకుఁ డలుకన్.

చ. పలుకక యుండుకంటెఁ దగఁ బల్కుట మేలు వినుండు సత్యముం
బలుకుట ధర్మమార్గమునఁ బల్కుట సర్వజనప్రియంబుగాఁ
బలుకుట యొప్పి నెక్కు డగుభంగులు వీని నెఱింగి యొండుమైఁ
బలుకక నాల్గుచందములఁ బల్కఁగ మెత్తురు వాని దేవతల్. 555

క. సత్యక్షమార్దవంబులు, నిత్యపదంబునకు నెక్కు నిచ్చెన యవి సం
గత్యనుగతములు సత్సాం,గత్యం బటు గాన ముఖ్యకార్యము సుండీ. 556
వ. అని సత్యక్షమార్దవప్రకారవిషయంబు లైనవాక్యంబులు సెప్పిన విని కృతార్థు
లై సాధ్యులు సంతోషించి వెండియు హంసంబున కిట్లనిరి. 557
క. ఏమిట లోకం బావృత, మేమిటఁ దా వెలుఁగ కుండు నేమిట మిత్ర
స్తోమంబు విడుచుఁ దనుఁ గా, దేమిట మోక్షంబు మాకు నెఱిఁగింపు దయన్.
వ. అనుటయు. 559

ఉ. ఆనతవైరి యిట్టు లను హంసము వారలతోడ లోక మ
జ్ఞానముచేత నావృతము సంభృతమత్సరుఁ డైన వే ఱగుం
దాను బ్రకాశసంపదకుఁ దన్ విడుచుం దెగి మిత్రకోటి లో
భానుగతిన్ విమోక్షపద మందదు సంగముకల్మి నెమ్మెయిన్. 560

వ. అనిన వారు మరాళంబున కిట్లనిరి. 561

క. ఎవ్వఁడు రమించు నొక్కఁడ, యెవ్వఁడు పెక్కండ్రఁ బ్రీతి నెసఁగఁగఁ జేయున్
నివ్వటిలు నెవ్వనికి బల, మెవ్వఁడు కలహంబు [1]వెంట కెంతయుఁ దొలఁగున్.

---

1 వెట్ట కెంతయు మెలఁగున్.

వ. అని యడిగిన హంస యి ట్లనియె. 563

క. ప్రాజ్ఞుఁడు రమించు నొక్కఁడ, ప్రాజ్ఞుఁడు పెక్కండ్రఁ బ్రీతిఁబరఁగఁగఁజేయుం
బ్రాజ్ఞుఁడు బలవంతుండగుఁ, బ్రాజ్ఞుఁడు [1]కలహమునఁ బొట్టువడక తొలంగున్.

వ. అని చెప్పినరాయంచతో సాధ్యు లి ట్లనిరి. 565

తే. విప్రుఁ డేమిట దేవత్వవిభవ మొందు, నేమికతమున సాధుత్వ మెసక మెసఁగు
నతని కెద్ది యసాధుత్వమావహించు, మానుషుండగు నెద్దాన మహితమూర్తి.

చ. అనుటయు హంస మిట్టు లను నధ్యయనంబున దేవభావముం
గను వ్రతవృత్తిసాధు వనఁగాఁ జరియించు జనం బసాధు నాఁ
జనుఁ బరివాదశీలమున శౌచవిహీనత మృత్యుభీతి వొం
దిన మతిలోన నెక్కొనిన దీనత విప్రుఁడు మానుషుం డగున్. 567

క. అని పలికి సాధ్యులకుఁ దన, తనువిభవము సూపి సమ్మదంబున వారల్
దనుఁ గొలువ నిజనివాసం, బున కేఁగె నజుండు నగవు మొగమున నెఱయన్.

వ. అని చెప్పి భీష్ముండు. 569

ఉ. సాదరవృత్తిసాధ్యులఁ బ్రహర్షసమేతులఁ జేయఁ బూని సం
వాదము సేసె దేవముని వంద్యుఁ డజుం డిది సేయు నాయురు
త్పాదన మిచ్చు సంతతశుభంబులు గీర్తి యొనర్చుఁ బుత్రపౌ
త్రోదయ మావహించు భరతోత్తమ తెల్లవినినం బఠించినన్. 570

వ. అనిన విని ధర్మనందనుండు శంతనునందనుతో సాంఖ్యయోగంబుల తారత
మ్యంబులుం దత్స్వరూపంబులు నెఱింగింపవే యనుటయు నమ్మహీపతికి నమ్మ
హాత్ముం డి ట్లనియె. 571

భీష్ముఁడు ధర్మజునకు యోగశంత్రప్రకారము చెప్పుట.

క. తెలుపుదురు సాంఖ్యులును యో, గులుఁ దమతమ తెఱఁగు మేలగుట కారణసం
కలితముగ నాకుఁ జూడఁగ, నలఘుగుణా యొక్కరూప యయ్యురు దెఱఁగున్.

క. ప్రత్యక్షహేతువాదులు, సత్యపరా యోగపరులు సాంఖ్యులు శాస్త్రా
ర్థాత్యంతనైపుణులు సద్గత్యాకలనంబు సరియ తదుభయమునకున్. 573

క. ఆతెరువులు రెంటికి వే, త్రై తోఁచుట దర్శనంబునంద నరేంద్రా
భూతహితము సద్వ్రతచర్యాతిశయము శౌచమును నియతకృత్యంబుల్. 574

వ. అనిన విని యుధిష్ఠిరుండు భూతదయయును సద్వ్రతధారణంబును శౌచంబును
దుల్యంబు లై సాంఖ్యయోగంబులకు దర్శనంబు వేఱగుట యెట్లు వివరింపవే
యనుటయు నన్నరదేవునకు దేవవ్రతుం డి ట్లనియె. 575

క. యోగులకు యోగబలమున, రాగము మోహంబునుం జిరస్నేహముఁ గా
మాగమముఁ గ్రోధము గుణా, యోగమువరుసఁ బెడఁ బాపనున్న తియొలయున్.

---

1 కలహంబుతోడ్డఁబడక; కలహంబుతోడిఁబడిక.

చ. ఘనఝషముల్ సముద్ధతమృగంబును జాలము ద్రచ్చి వాగురా
వినిహతిఁ జేసి యిష్టపదవిం జనుచాడ్పున యోగతంత్రరో
ధన మగులోభజాతదురితవ్రజముం బెడఁబాచి సత్పథం
బునఁ జరియించు యోగి సుఖమూర్తిత సుస్థితగా వహించుచున్. 577

ఆ. యోగబలము లేనియొకభంగియోగి బల్, ద్రోపు లేనిమీను నేపు లేని
మృగము వలయు నురియుఁ దెగిపోవనులుకంగ, లేనియట్ల భవములోన నడఁగు.

ఆ. అల్పమైనయగ్ని యడఁగు నింధనములు, మీఁద వైవ బలము మిగుల లేని
యోగ మట్ల తనకు [1]సురసట్టిదానన, సాద మొందు సకలజనమనోజ్ఞ. 579

ఆ. ఇద్ధమైనయగ్ని యింధనసంపద, నతిశయిల్లునట్టు లధికబలస
మగ్రసాంద్రయోగమహిమయు నంతంత, కగ్గలించు వ్రతము లగ్గలింప. 580

క. స్రోతోవేగము పటుగతి, సీతబలుం దిగుచునట్లు విషయము లీడ్చుం
జేతోబలసంభృతయో, గాతిశయుఁడు గానివాని నంచితచరితా. 581

క. నదిరయము వారణేంద్రుఁడు, గుదియించినయట్లపోలెఁ గురువర దైన్యా
స్పద మగువిషయోల్లాసముఁ, గుదియించును యోగసిద్ధిగురుహృద్బలుఁడున్.

తే. కుపితుఁ డగునంతకుండును గ్రోధఘోర
మృత్యువును నైన నియమసమృద్ధయోగ
బలుని దెసఁ బోవఁ జాల రప్రతిహతముగ
నెందుఁ జరియించు నతఁడు నరేంద్రముఖ్య. 583

క. భోగంబుఁ దపముఁ బొరిఁబొరి, రాగవిరాగతల హృదయరంగమునకుఁ గే
లీగతులఁ [2]దెచ్చి యార్చుచు, యోగి యనుభవించుఁ దగిలియుండం డెందున్.

క. జగతీవర యోగస్థూ, లగతులు సెప్పితి వినం గలదు సూక్ష్మవిధం
బగుమార్గప్రచయము దన్ని, గదన మవధానమున వినిన మతి దేలున్. 585

క. ఏమిగతి లక్ష్యభేదముఁ, దా మేలుగఁ జేయు ధన్వి దత్పరుఁ డై యో
గామలచిత్తుఁడు మోక్షం, బా మెయి సాధించువాఁ డహంకృతిదూరా. 586

ఆ. నేతికుండ మోచియే తెలివున సోబ, నాలు వ్రాఁకునైపుణంబు గలుగు
పురుషునట్ల యోగపరిణతుండును నాత్మ, నేమఱక విముక్తి కెక్కవలయు 587

తే. రథికునకుఁ గలమరికి సారథియుఁ గర్ణ, ధారుఁడును బోలె నాత్మకుఁ దాను సుపథ
వర్తినైకవిధాయి గావలయు యోగ, ధారణానిశ్చలుం డగుధీరుఁ డధిప. 588

క. శిరమును నాభియు హృదయము, నురమును గర్ణములుఁ బార్శ్వయుగళమునాత్మా
దరణీయస్థానము ల, య్యిరవులఁ గను యోగి యాత్మ నిభపురనాథా. 589

వ. అనిన నజాతశత్రుం డాపగాపుత్రునితో ని ట్లనియె. 590

తే. యోగి యొట్టియాహారంబు లుడుగవలయు, నాతఁ డెబ్భంగి భోజ్యంబులనుభవించి

1 సురసట్టిదాన న, సాధ్యమొందు. 2 దేర్చి.

బలము వడయువాఁ డిది నాకుఁ దెలియఁ జెప్పు, వే జనస్తవనీయసమిద్ధబుద్ధి.
సీ. అనవుడు నతనితో నతఁడు సుస్నిగ్ధంబు లైనయాహారముల్ మాను వాఁడు
యోగి నీరసముల నుదకంబులను జాల నాఁకలి పుచ్చుచు నవియు నుదర
మధికపూర్ణంబ బగునట్లుగాఁ గొనక వర్తించుట బలము వర్ధింపఁ జేయు
నని చెప్పి వెండియు ననుఁగామమును గ్రోధమును నిద్రయును దృష్ణయును భయంబు
తే. రతియు నరతియుఁ బవనంబుగతియు నుడిపి, ధారణానిశ్చలుండయి తన్నుఁ దాన
కనుచు నుండెడుయోగి దుర్గంపుఁ జోటు, కెడల నరిగి సుఖస్థానవిభవ మొందు.
క. జనవర యసిధారావ్రత, మనఁ దగియెడు ధారణానియతి పనుపడు నె
వ్వనిచిత్తంబున నాయో,గనిరూఢున కరిది గానికార్యముఁ గలదే. 593
క. యోగనిరూఢుఁడు సంగ,త్యాగానంద్రైకరతుఁ డతనికి జననసం
యోగము మృతిదైన్యంబును, భోగాభోగసుఖదుఃఖములు లే వధిపా. 594
క. అతనికి సరిత్సముద్ర, క్షితిభృద్ద్వీపములు గెలికిం బట్టులు దా
మతిఁ దలఁచెనేని బరిశాం,తత నున్నను గుడియుఁగుహయుఁ దగుమందిరముల్.
క. విముఖుం డగుటయుఁ గీళులు, దమయంతన చెందు జనులఁ దా వారలకుఁ
సుముఖుం డగుటయు శుభములు, సమకూరును శివునియట్ల చరితము లెల్లన్.
వ అని చెప్పి వెండియు. 597
తే. యోగతంత్రంబు సకలశాస్త్రోదితంబు, విను విశేషించి లోకైకవిభుఁడు సెప్పె
దీని నారాయణుఁడు మునిమానసీయ, మిది మనంబునఁ దెలిసికొ మ్మిద్ధచరిత
వ. అనిన విన ధర్మతనయుండు యోగతంత్రప్రకారంబు భవత్ప్రసాదంబునం బ్రబుద్ధం బయ్యె సాంఖ్యస్వరూపం బెట్టిది యెఱింగింపవే యని యడిగిన నతనికి దేవవ్రతుం డి ట్లనుఁ గపిలాదిమహామునిదర్శితం బైనమార్గంబున వివరించెద.

భీష్ముఁడు ధర్మజునకు సాంఖ్యస్వరూపనిరూపణంబు సేయుట.

సీ. వినుము దృఢజ్ఞానమున విషయంబులభంగి లెస్సగ నారయంగ వలయు
నవియుఁ దిర్యఙ్మనుష్యామరపితృసిద్ధగరుడగంధర్వకిన్నరులయందు
వేఱుచందంబు లై విలసిల్లు శ్రుతివాక్యదృష్టంబు లగు [1]దానఁ దెలియ నరయు
పరిచయంబున భేదపరబోధ మేమిటి కనరాదు తోఁచినయప్పు డవియు
తే. దురితకరముల యనివానిఁ దొడర కుండ, వలదె[2] లెస్సగ నెఱిఁగినవచ్చుఁదొలఁగ
నేమఱిమి దక్క నొం డొకండేల చోర, జనులఁ జిట్లంగ నడుచుట కనఘచరిత.
చ. తలఁపఁగ నాయు వింతియ కదా యని సౌఖ్యము దుగఖముం బొరిం
గలుగవె కాలవృత్తి నని కర్మము లి ట్లని వేదచోదనం
బులబహుభంగు లిట్టి వని బుద్ధికి సత్త్వరజస్తమోగుణం
బులకుఁ బ్రవర్తనంబు లివి పొమ్మని కాంచుట చాల మే లగున్. 601

[1] దానఁ; దాసిఁ; దాను - దెలియు నరయు; దెలియు నవియు. [2] మేలుగ.

సీ. ఇంద్రియార్థంబుల నేనింట నైదింద్రియములును గోష్ఠంబునందు వహ్ని
పవనుండు బయలను బావకునందుఁ దోయములును భూమిదోయముల బలము
గౌశికునందును గ్రాంతి యుపేంద్రునియందును నర్థంబునందు లోభ
మును దమస్సునబుద్ధియును రజస్సునఁదమస్సునుసత్త్వమున రజస్సును గరంబు
ఆ. దగులు సత్త్వ మాత్మఁ దగులు నాత్ముండు నా
రాయణుఁడు మహేశుఁ డనఁగఁ బరఁగు
పరముఁ దగులు నతఁడు పరము మోక్షంబునఁ
దగులు మోక్ష మెందుఁ దగుల దధిప. 602

క. ప్రకృతి పదాఱువికారము,లకు నాశ్రయ మాత్మ కది నెలవు విను మాత్మం
డకుటిలతేజోరూపతఁ, బ్రకృతియు వికృతియును గాక ప్రస్ఫురితుఁ డగున్..
తే. ఆత్మునకు రెండు రూపంబు లనఘ కలవు, విషయసంగతి నొక్కటి విస్తరిల్లుఁ
దదుపభోగంబు లేకమధ్యస్థభావ, మొందియొక్కఁడు వెలుఁగుచునుండుఁజూవె
క. పవనం బేకము ప్రాణా,దివిభేదము లైదు విను తదీయంబులు వా
నివిధంబు లరయ నిశ్చల, మవు నవి యాసుకృత మంతరాత్ముని జూపున్. 605
క. విను గర్భవాసదుఃఖం,బును జన్మవ్యథయు బాల్యము విమూఢత్వం
బును రాగక్లేశజరా,జనితకృపణతలును జూపు సంగముఁ బాపున్. 606

ఉ. చెందుచు నుండుఁ బుణ్యములు సేసి సురత్వము మధ్యకర్ముఁ డై
యొందు నరత్వముఁ దురితయోగమునం బశుకీటభావముం
బొందు సుఖంబు దుఃఖమును బొందఁగ జీవుఁడు దీనిభేదశ
క్తిం దెలియంగ నేర్చినమతిం గలయాతఁడు గోరు మోక్షమున్. 607
క. క్షయవృద్ధులఁ జంద్రుఁడు న,బ్ధియు లోనుగఁ బొందుచుండఁ దెలియఁడు బంధు
క్షయమునకు వగచు నజ్ఞుం,డయమహితా దీని నెఱుఁగు టమలతఁ దెచ్చున్.
క. తనదేహముదోషములం, [1]గని వేవురలో నొకండు గలుగు విముక్తిం
గనుపని కుద్యోగించుట, కనఘా పెక్కండ్రు లే రహంకృతికతనన్. 609
వ. అనిన విని యుధిష్ఠిరుండు దేహదోషంబు లెవ్వి యెఱింగింపవే యనుటయు నని
మిషనదీనందనుం డతని కిట్లనియె. 610
క. విను కామముఁ గ్రోధము భయ,మును నిద్రయు నిశ్వాసనము భూవర దేహం
బునఁ గల దోషము లీరైదును బాపెడి తెఱఁగు సెప్పుదుం దెలియంగన్. 611
సీ. క్షమ క్రోధమునకు సంకల్పవర్జనము గామమునకు నప్రమాదము భయంబు
నకు సత్త్వసంసేవనము నిద్రకును లఘుభోజిత నిశ్వాసమునకు వైరు
లని చెప్పి రెండియు నను ననేకము లగుదోషముల్ వొలఁగంగఁ ద్రోచు వెరవు
లును బెక్కులవి గనికొను వివేకము గలపురుషుండు దన్మార్గపరిచయమున

1 గనుఁగొన వేవురకు నొకఁడు గలుగు.

తే. విష్ణుమాయను దోఁచునీవిష్టపములు, భిత్తిచిత్రంబువిధమున ఫేనభంగి
బుద్బుదాకృతిగాఁగను బుధుఁడు దీని, సరకు సేయక మోక్షంబుతెరువు వెదకు.

ఆత్మ పరమపదంబుఁ బ్రాపించెడు ప్రకారము.

వ. ఇది సాంఖ్యప్రకారంబు బహిస్సర్గంబులు దపోదండంబునం దోలంగఁ జడిసి యానపాత్రరూపంబుగా దీని నవలంబించినయార్యుండు ప్రజ్ఞాకర్ణధార సామర్థ్యంబున దుఃఖోదకంబును వ్యాధిమృత్యుమహాగ్రాహంబును భయోరగంబును హింసావేగంబును రాగపంకంబును దృష్ణా[1]వర్తంబును నానాప్రీతిరత్నంబును సత్యతీరంబును నగుసంసారసాగరంబు నుత్తరించు నాసుకృతి నట సూర్యుండు దనరశ్ములవహించి నడపుఁ బద్మతంతుసన్నిభం బైనమార్గంబు బ్రవేశించి చనంజన సూక్ష్ముండును శీతలుండును సుగంధియు సుఖస్పర్శుండును సప్తమారుతశ్రేష్ఠుండును నగుపవనుం డెదుర్కొని నభఃపరమగతిం జేర్చు నభంబు రజఃపరమగతిని రజస్సు సత్త్వపరమగతిని సత్త్వంబు నారాయణుని నారాయణుండు పరమంబునం జేర్ప నందుం గలసి తన్మయుండై యమృతత్వనిత్యుం డగు నని చెప్పిన విని పాండవాగ్రజుం డట్లమృతస్వరూపశాశ్వతుం డగు నమ్మహాత్ముండు దనపూర్వవృత్తంబు దలంచునో తలంప కుండునో దాని నిశ్చయం బెఱిగహానంబు మోక్షంబు దలంచి పరమజ్ఞానమగ్నుం డగుటం బురుషున కెద్ది దశయో యనువితర్కంబున నది ప్రవృత్తిధర్మంబునకంటె మే లన రాకున్నది యీరెండు దెఱంగులుం దెలుప నీవ కాక యీలోకంబున నొరులు గలరే యనుటయు నజ్జనపతికి జాహ్నవీనందనుం డిట్లనియె. 613

క. అడిగితి లెస్సగఁ బ్రశ్నము, గడుసంకట మెట్టియెఱుక గలవారలు నె
ప్పుడు సంశయించుచోటిది, దడయక యుత్తరము సెప్పెదం దేటపడన్. 614

వ. కపిలదర్శనవిదు లగుమునీంద్రులపరమమతం బిది యవహితుండ వై యాకర్ణింపుము. 615

సీ. పురుషుని నింద్రియంబు లెఱుంగ వవి మనస్థ్నములుగావున మనస్సంగమమునఁ
గను వాని నతఁడు ముక్తత్వంబు లేనియప్పుడుఁ గల్గినను నది పురుషునందు
సమమ నిర్విషభుజంగము లట్ల నిశ్చేష్ట నున్నయింద్రియములఁ గన్నఁ గాన
కున్నను నేమి యయ్యుదితవిజ్ఞానామృతస్వరూపునకు నాతండు దొఱఁగఁ
తే. గాష్ఠకుడ్యకుసూలాదికములచంద, మొందు నట్లుగాకయు నింద్రియోత్కరంబు
శరధి ఫేననిభం బయి విరియు సర్వ,భూతి యీశ్వరు తెఱఁ గాత్మఁ బొందకున్నె.

క. విను మింద్రియసహితముగా, మనుజాధిప బోధపూరమగ్నత్వము గ
ల్గినను దత్సూక్ష్మగతులఁ, గనుఁ బురుషుఁడు గనియు నిర్వికారత నుండున్.

తే. భూతములను గుణంబుల బుద్ధి మనసు
నడఁచికొని జీవుఁ డొందు నారాయణునిఁ ద

1 తరంగంబును.

దీయమాహాత్మ్యమున మాననీయపరమ
పదము గనుఁ గాన నిష్పుణ్యపాపుఁ డతఁడు. 618

క. పునరావృత్తిరహితుం, డనఘా పరమాత్ముఁ జెందినట్టిపురుషుఁ డ
వ్యసుతావస్థను మోక్షం, బని చెప్పుదు రంతకంటె నధికము గలదే. 619

వ. అని చెప్పి వెండియు. 620

క. గురునివచనంబు తెఱఁగునఁ, బరమార్థనిరూపణంబు [1]పని నియతిం ద
త్పరుఁ డై నడపం జాలిన, పురుషునిఁ దడయక ప్రశాంతి వొందు నరేంద్రా.

చ. జనవర సాంఖ్య మిట్టి ప్రజాపతిపూజ్యము బ్రహ్మభావభా
జనత ఘటింప దీనిసరి సమ్యగుపాయము లెందు లేవు నె
మ్మనమున సంశయింపక సమాహితచిత్తత దీని నూఁదు ని
స్తరుఁ డగు సమ్మహోశునకుఁ దాఁ దను వింకిట వేయు నేటికిన్. 622

తే. వేదశాస్త్రపురాణసంవేదితంబు, లైనబహువిధసంపరిజ్ఞానములను
నెల్ల నిది నేరుగడసూపె యేఱులకు స,ముద్రమునుబోలె నుపశాంతిభద్రచిత్త.

వ. యోగులును సాంఖ్యులును జూచువెరవు లాకర్ణించితి కాదె యిది యిట్లగుటం
జేసి దర్శనభేదంబు గల దంటి నదియును నల్పాంతరం బదియునుం గాక. 624

ఆ. యోగిచూచుభంగిసుర్వీశ సాంఖ్యుండుఁ, జూచుసాంఖ్యుఁ డరయుచొప్పు యోగి
వరుఁడు నరయుఁ గాన వారిద్దఱును నొక్క, తెరువువార యంద్రు పరమమునులు.

క. విను సాంఖ్యమ్మును యోగము, నను[2]పేళ్లుల కాని దీనియం దదియును దా
న నిదియుఁ దోఁచుచు నుండుం, గనుఁ దత్త్వవిచారి యొకఁడ కానీ రెంటిన్.

క. ఈతెరువునఁ జరియించుచు, నేతెఱఁగున నైనఁ దప్ప నేనియుఁ బురుషుం
డాతతనాకసుఖము గనుఁ, దోఁతెంచును మగుడ సద్బుధులవంశమునన్. 627

ఆ. మఱియు నిత్తెఱంగు మనసున నెలసిన, వినుతమోక్షలక్ష్మివిభుతఁ గాంచు
నిట్టితెరువు సూప [3]నెవ్వర కలవి నా,రాయణునకకాక యమలచరిత. 628

వ. నారాయణప్రణీతంబై యతుప్రదర్శకం బైనయిత్తెఱంగుఁ జిత్తంబున నలవ
రింపు మని దేవవ్రతుండు ధర్మనందనునకుం జెప్పె నని యిట్లు వైశంపాయ
నుండు జనమేజయునకుం జెప్పిన నటమీఁద వర్తించినవిశిష్టసల్లాపంబులు
సెప్పవే యని యడుగుటయు. 629

శా. లీలాస్వీకృతచక్రశూల వినతాళీరక్షణాలోల దు
శ్శీలస్వాంతవిదూర వేదజలదశ్రేణీమయూరా సమి
త్కేళీఖండితదైత్య నిర్జరగణక్షేమక్రియానిత్య ని
స్త్రైలోక్యత్వనిరంజనాగ్రవిహృతీ సంస్థాపకవ్యాహృతీ. 630

---

1 భంగినియతిఁ. 2 పేళ్లవికాని. 3 నెవ్వరి కలవు.

క. సురమకుటఘటితరత్న,స్ఫురితచరణ పింఛదామ భుజగాభరణా
కరుణామయదివ్యాంతర్గ,కరణ జరామరణనోదకపదస్మరణా 631

మాలిని. —
జపయజననిషేవ్యాసంగనిర్ముక్తభావా
విపులదురితభేదీ విశ్వలోకప్రమోదీ
యపరిమితవిభూతీ [1]యప్రమాణస్వరీతీ
యుపనిషదవగమ్యా [2]యోగభావైకరమ్యా. 632

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున శాంతిపర్వంబునందుఁ బంచమాశ్వాసము.

1 యప్రమాణావ్యరీతీ; యప్రమాణాధ్యరీతీ. 2 యోగిభావైకరమ్యా.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

శాంతిపర్వము, షష్ఠాశ్వాసము.

శ్రీసంధానప్రౌఢద
యాసంభృతభక్తమోద యఖిలజగద్ర
క్షా [1]సక్తివినోద శమా
భ్యాస [2]నిరతనిర్విభేద హరిహరనాథా. 1

భీష్ముని ధర్మజుండు ప్రశంసించి యక్షరాక్షరంబుల నడుగుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు యోగసాంఖ్యవిదు లక్షరంబు నొంది యానందస్వరూపు లగుదు రని చెప్పిన విని ధర్మతనయుండు దేవవ్రతునితో నీవు పరమజ్ఞాననిధి వని వేదసంవేదు లగువిప్రులు సెప్ప నప్పలుకులును నిన్ను సాంఖ్యయోగప్రవీణు లయినయతులును మునిపతులును వర్ణింప నవ్వచనంబులును నాకర్ణించుచుం బ్రమోదంబునం బొందుచుండుదుము దక్షిణాయనశేషదినంబు లింక నల్పంబు లర్కుండు మకరంబడినఁ బరమగతిం బ్రాపించెదవు మఱి మే మెవ్వరిచేత వినువారము కురువంశంబునకుం బ్రజ్ఞాఘృత[3]ప్రదీపితం బగుదీపంబుగా వె భవత్తేజంబు నాశ్రయించెద మని తనవారలం గలపికొని పలికి నీవు నిర్దేశించినయక్షరం బనునది యెట్టిది క్షరం బెయ్యది యెఱింగింపవే యనుటయు నతండు వసిష్ఠజనకసంవాదం బనం బరఁగువిశిష్టేతిహాసంబు గలదు దాన నీయడిగినయవియును మఱియు నెఱుంగవలయునట్టివి యనేకార్థంబులును దెలివిపడు విను మని సుప్రసాదభరితుం డై. 2

సీ. అనఘ సుఖాసీనుఁ డైనవసిష్ఠసంయమిఁ గాంచి భక్తిఁ బాదముల కెఱఁగి
జనకభూనాథుండు వినయంబుతోడ నుపాసించి మునివర యక్షరం బ
నాది శివం బన నపునరావృత్తిసిద్ధిద మగుచుండు నెయ్యది యెఱుంగఁ
జెప్పవే యనుడు నాశ్రితవత్సలుం డగునమ్మహాత్ముఁడు దెలియంగఁ జెప్పె

---

1 శక్తివినోద. 2 నిరతి నిర్విభేద. 3 ప్రేరితం.

తే. నద్దయాళుని చెప్పిన యత్తెఱంగు, ప్రస్ఫుటంబుగఁ జెప్పెదఁ బాండవాగ్ర
జన్మ నీ కని పలికి యజ్ఞోపవీత,సూనుఁ డిట్లను నాననాంభోజ మలర. 3

వసిష్ఠజనకరాజసంవాదప్రకారము.

వ. జనకజనేశ్వరు బోధించుటకై వసిష్ఠమునీశ్వరుం డిట్లనియె. 4
క. నయనముఖపాణిపాదము, లయమహితా యెందుఁ గలిగి యాద్యంతపరి
క్షయవృద్ధిరహిత మై ని,ర్ద్వయ మగుతత్త్వంబు నక్షరం బండ్రు బుధుల్. 5
క. క్షర మండ్రు దానివలనను, క్షరియించినతత్త్వములను జనవత్సల య
య్యిరువదినాల్గింటిని దర, తరమ విభాగించి చెప్పెదం దెలియంగన్. 6
తే. అక్షరమువిక్రియాశబలాత్మకత్వ, మొందు నవ్విక్రియకును బేళ్లొలసెఁ బ్రకృతి
యనఁ బ్రధానంబునాఁగ నవ్యక్తమనఁగ, తానఁ బుట్టుమహాన్మామతత్త్వమనఘ.
తే. విను మహంకార మాతత్త్వమున జనించు,దాన భూతపంచకమును దద్గుణంబు
లైనశబ్దాదివిషయంబులైదు నింద్రి,యములుఁ బదియును మనసును నావహిల్లు.
క. క్షర మయ్యిరువదినాలుగు, నరనాథా యక్షరంబునకు నెయ్యెడలన్
క్షరభావము లే దయ్య,క్షరము విలాసములు సూపె క్షరతత్త్వముల్. 9
వ. ఈచతుర్వింశతితత్త్వంబులును విజ్ఞానగోచరంబులు పంచవింశతితమం బై యక్ష
రం బనం బరఁగునిప్పరమతత్త్వంబు విను మవిజ్ఞేయం బవ్యయం బకలంకం
బనామయం బమృతంబు. 10

క. జననాథ యక్షరం బెం,దును గ్రీడఁ జరించుఁ ద్రిగుణదోహలపర మై
తనకుఁ బ్రబోధము లేకు,న్నను నానాయోనిగతజననములపెంటన్. 11
క. విను సత్త్వరజస్తమముల, యనుసరణమువలన వివిధ మగుయోనిగణం
బున నెలసినయాతత్త్వము, దనుఁ జూడఁగ లేక యవియ తా నని యుండున్.
ఉ. సత్త్వరజస్తమోగుణవశస్థితి నక్షర మర్మ్యధర్మసం
గిత్త్వము మధ్యకర్మతయుఁ గిల్బిషకృత్యము నొంది [1]యొంది ది
వ్యత్త్వనరత్వగోమృగఖగాదికతిర్యగనేకహీనజం
తుత్త్వములన్ సుఖంబులును దుఃఖములున్ నరకంబులుం గనున్. 13
క. జనవర శుక్లము లోహిత,మును గృష్ణము నైనవర్ణముల నక్షర మొం
దును సత్త్వరజస్తమముల, యనుసారంబున నవర్ణ మయ్యు వికృత మై 14
క. అగుణం బయ్యును నిష్మైయిఁ, బ్రగుణతఁ బ్రాపించు నక్షర మహంకార
స్థగుణం బూఁదిన విడిచినఁ, దెగు నన్నియు నిర్వికార[2]దీప్తంబు నగున్. 15
వ. అని చెప్పి వెండియు. 16
చ. క్రతువులఁ దీర్ఘయాత్రలను రాత్ర్యశనంబుల భూమిశయ్యలన్
వ్రతపరినిష్ఠలన్ జడలు వల్కలముల్ వివిధంపుదండముల్

---

1 యుండి. 2 దీపంబు.

సతతముఁ దాల్చుచుఁ దనువు సంకటపాటునఁ బెట్టు నాద్య మ
చ్యుత మమలంబు దాను దనుఁ జూడక యక్షర మప్రబుద్ధ మై. 17
క. అమృతము నభవము నజరము, నమలము నగుతన్ను మృతము నాహితభవముఁ
సమధికజరమును మలసహి, తముఁగా నక్షరము మమతఁ దలఁచు నరేంద్రా 18
ఆ తనకుఁ దాన బంధ మొనరించుకొనియెడు, బొత్తినూలికాయపురువుభంగి
నగుణమయ్యు సగుణతావాప్తిఁబొందున, క్షరము ప్రకృతిగుణము సంక్రమించి.
ఆ. అమలవాయుసేవనము నిర్మలత్వంబు, గలుగఁగాఁ బదాఱుకళలఁ బూర్ణుఁ
డగుసుధాంశుమాడ్కి నక్షర మమలినా, ఖండ శాంతిబోధఘనత వెలుఁగు. 20
వ. అనిన విని జనకుం డమ్మునీశ్వరున కిట్లనియె. 21
క. వనితకుఁ బురుషునకుం దన, తనయం తన రూపొకం డొదవఁ జేయఁగ వి
న్ననువు గలుగ దొండొరువుల, నెనయుటఁ గాని శ్రుతిమతమునిట్ల మహాత్మా.
క. వనితగుణంబులు చర్మం, బును మాంసము శోణితంబుఁ బురుషగుణతతిఁ
విను మజ్జాస్థిస్నాయువు, లనఘతపోవిభవ యిట్ల యని శ్రుతి సెప్పున్. 23
వ ఇది తిర్యఙ్మనుష్యాదు లైనసకలయోనులయందును జన్యంబు లావహిల్లెడి
తెఱంగు. 24
క. నరనారీసంబంధము, వరుసగదా పురుషునకును బ్రకృతికి నన్యో
న్యరమణ మది సర్వజనన, కర మిట్టుల శ్రుతులు సెప్పుఁ గారుణ్యనిధీ. 25
క. వినుము ప్రకృతిపురుషులభం, గి నిరూపింపంగ ముక్తికిని మార్గంబుం
గనుతెరవు లేక యున్నది, మునినాయక యెఱుఁగఁ జెప్పు మోక్షపదంబున్. 26
క. అనుపమ మజర మతీంద్రియ, మనామయ మనంత మమల మన వెలుఁగు నొకం
డని వేదశాస్త్రములచే, విని యుండుదు దానిఁ దెలుపవే కృప నాకున్. 27
వ. అని వేఁడిన నమ్మునివరుండు సాదరంబుగా నతని కిట్లనియె. 28

వసిష్ఠుఁడు జనకున కక్షరక్షరతత్త్వంబుల తెఱం గెఱింగించుట.

సీ. గ్రంథంబు [1]ధరియింతు గాని నీకర్థబోధంబు లే దర్థబోధవ్యపేత
మగుగ్రంథధారణ మప్రయోజన మర్థనిశ్చయ మెఱిఁగింతు నిపుణబుద్ధి
నవధరింపుము సాంఖ్యమనుసరించును యోగతంత్రంబు నదియును దానితెరువు
నొందుఁ గావునసాంఖ్యయోగంబు లేకంబ యని కండ్రు ప్రాజ్ఞులు మనుజనాథ
తే. సాంఖ్యమునకు యోగమునకు జనిన శ్రుతియ
పురుషవనితానపుంసకంబు లనఁ బ్రకృతి
లింగములు గల వాత్మ డలింగుఁ డతనిఁ
జెంద దవి [2]యెద్దియును నని చెప్పు శ్రుతులు. 29
క. విను బీజంబున బీజం, బును దేహమునందు దేహమును నింద్రియముల్

1 బఱియింతు గాని. 2 యేమియును నని.

దనతనవలనం దానును, మనంబునకు మనసు పుట్టు మహితవిచారా. 30

తే. ఇతఁడబీజుండ దేహుం డనింద్రియుండు,వీతమానసుఁడని యాత్మవిధముసెప్పు
వేదములు భవదుఃఖకర్త్రాదిగములు, నాతనికి లేవు నిర్గుణుం డగుటఁ జేసి. 31

చ. ప్రకృతి యలింగత జనితభంగులు లింగము లట్టు లయ్యు రం
జకగుణశీల లింగచయసంగతిఁ దాను సలింగ యయ్యె మూ
ర్తికలన లేక యుండియుఁ బరిస్ఫుటపుష్పఫలాదిసూచక
ప్రకరముచేత మూర్త మయి రంజిలదే ఋతువేళ సూడఁగన్. 32

క. కావున గుణములు ప్రకృతివ, యేవిధమునఁ జూచినను మహేశ్వరుని గుణి
త్వావేశము పొరయ దస,ద్భావము సద్భావ మగునె భరితవివేకా. 33

వ. ఇది యక్షరక్షరవివేకం బేకం బనేకంబు దర్శనం బదర్శనంబు నిస్తత్త్వంబు
దత్త్వం బపవర్గంబు వర్గం బని యక్షరక్షరంబులపర్యాయనిర్దేశంబు లక్షరంబు
నప్రబుద్ధులుగానరు ప్రబుద్ధు లగుసాంఖ్యులును యోగులును బుద్ధికిం బరం బై
పంచవింశతితమం బయినయాతత్త్వంబు నాలోకింతు రని చెప్పిన వసిష్ఠుతో
నవ్వసుమతీవల్లభుండు. 34

సీ. కలదు నానాత్వ మేకత్వ మాత్మునకు నవిద్యయు విద్య నావిందు నదియు
నదియును నెఱిఁగింపు మక్షరక్షరభేద మీఁవు సెప్పితి బుద్ధి యొంతయేని
నస్థిర గాన యయ్యవబోధమును మాసె సాంఖ్యయోగంబుల చందములును
దెలియంగఁ జెప్పఁగావలయు నా కనుడు నమ్ముని యిట్టు లనియె నమ్మనుజపతికి

తే. యోగ మనఁగను ధ్యానంబు రాగరహిత
యదియు వినుము ప్రాణాయామ మనఁగ నొకటి
మనసునేకాగ్రతావృత్తి యనఁగ నొకఁడు
పరఁగు సగుణత్వనిర్గుణభావగతుల. 35

వ. తదనుష్ఠానప్రకారంబు సెప్పెద. 36

క. మలమూత్రంబులకాలం,బుల భుక్తి కనంతరమున భూవర యోగం
[1]బలవఱుచు రెండుమార్గం,బులును నిషిద్ధంబు లండ్రు పూర్వాచార్యుల్. 37

సీ. కొంచెపుటశనంబు గొనుచు సంగంబులఁ బాసి యింద్రియములపజ్జఁ జనమి
శబ్దాది యైనవిషయజాత మంతరంగంబున సందడి గాక యుండ
సద్బుద్ధి దృఢమగుసాధనంబుగఁ గొని మరలిచి యాత్మన మనసు నిలిపి
యుపగతసంకల్పుఁ డై యుపలస్థాణు [2]భంగికస్థితిఁ బనుపడి దివంబు

తే. రాత్రియును యోగసేవానురతి నివాత
దీపమునుబోలె వెలుఁగునాత్మీయమూర్తిఁ
గనుచు నెడ నెడ [3]నుపరమకాలములు స

1 బలపడదు రెండు. 2 భంగికస్థితి బనుపడి. 3 నుపశమకాలములు.

నంగ వర్తించి యోగి యానంద మొందు. 38

వ. ఇది యోగప్రకారంబు సాంఖ్యంబు తెఱంగెఱింగించెద. 39

తే. ప్రకృతివాదు లవ్యక్తంబు ప్రకృతి యండ్రు
ప్రసవధర్మిణి యైనయాప్రకృతి దన్ను
బుద్ధ్యహంకారములుఁ బంచభూతములును
విషయములు నింద్రియములుఁ గా విస్తరించు 40

వ. పురుషునివలన నివి యెల్లనుం గలుగుఁ బురుషుం డింతకు నధిష్ఠాతయైయుండు.

క. అనులోమంబున సృష్టియు, జనవర ప్రతిలోమవృత్తి సంహారముఁ గ
ల్గును జననప్రళయంబులఁ, దనకు బహుత్వంబు నేకతయు శోభిల్లున్. 42

వ. క్షేత్రం బన నవ్యక్తం బనం బ్రకృతి యనం బ్రధానం బనం బరఁగుతత్త్వం బొక్కటియ దానిన సత్త్వంబునండ్రు జీవుం డాక్షేత్రంబు నెఱింగెడివాఁడు గావున క్షేత్రజ్ఞుఁడును నవ్యక్తపురంబున వసియించుటం జేసి పురుషుండు నన వెలుంగు క్షేత్రక్షేత్రజ్ఞులు వేఱగుట ప్రస్ఫుటం బవ్యక్తంబు జ్ఞానంబు పురుషుండు జ్ఞేయుండు ప్రకృతి సగుణాత్మకపురుషుండు నిర్గుణుం డిది సాంఖ్యప్రకారం బిట్లు పరిసంఖ్యానరూపంబునఁ జతుర్వింశతితత్త్వంబుల నేర్పరించి పురుషుండు దన్నుఁ దాన చూడం గైవల్యంబు సిద్ధించు నిట్టిది యపునరావృత్తిపదంబు తత్త్వసమూహంబప్రబుద్ధం బవి క్షరంబు పంచవింశతితత్త్వవిశిష్టుం డగుపురుషుండు ప్రబుద్ధుం డక్షరం బనం బరఁగు నిత్తెఱం గెఱింగినవా రెల్లవలనను నిర్భయులు భూవర యోగంబును సాంఖ్యంబును నక్షరంబును క్షరంబును జెప్పితి విద్యావిద్యలు సెప్పెద నాకర్ణింపుము. 43

విద్యావిద్యలప్రకారనిరూపణము.

ఆ. విద్య యనఁగఁ బంచవింశతితమతత్త్వ, మైనయక్షరంబు మానవేంద్ర
విను మవిద్య నాఁగఁ జనుఁ బ్రధానము దేట, పఱిచెదను విశేషభంగు లెల్ల. 44

వ. కర్మేంద్రియంబులకు బుద్ధీంద్రియంబు విద్య బుద్ధీంద్రియంబులకు మనస్సును మనస్సునకు భూతపంచకంబును భూతపంచకంబునకు నహంకారమును నహంకారంబునకు బుద్ధియు బుద్ధికి నవ్యక్తంబును నవ్యక్తంబునకుం బంచవింశతితమతత్త్వంబును విద్య లని చెప్పి వెండియు నమ్మునివరుం డిట్లనియె. 45

తే. క్షరము నక్షరమును ననఁగలుగు రెంటి, నేర్పఱించి మున్ను సెప్పితి నింకనొకటి
సెప్పఁగలదు సమగ్రవిశేషకలిత, మవహితుండ వై విను విదేహాధినాథ. 46

సీ. జీవుండుఁ బ్రకృతియు భూవర యక్షర క్షరము లీరెంటిని క్షరము లనియు
నార్యులు సెప్పుదు రక్షరంబులు నందు రాద్యంతరహితంబు లగుట యీశ్వ
రత్త్వంబు గల్గుట తత్త్వాదికము లనఁ జనుట రెంటికి సదృశంబు సూవె
ప్రకృతిగుణంబు లై పరఁగెడుమహదహంకారాదికంబులఁ గలసినపుడు

ఆ. క్షర మనంగ వచ్చుఁబురుషుని బ్రకృతిఁదా,ననితలంచుఁగానయదియుఁబురుషుఁ
బొంద గుణవికారములు లేమి నిర్గుణ, మక్షరం బనంగ నగును దాని. 47

వ. ఎప్పుడు పురుషుండు ప్రబుద్ధుం డయ్యె నప్పు డతండు. 48

ఆ. ఇంతకాలమేని యెఱుఁగక సంగాభి,భూత యగుచు నప్రబోధకలిత
యైనయట్టిప్రకృతి యే నంటి నిస్సంగ, బోధమహిమ గానఁ బోలదయ్యె. 49

క. ప్రకృతికి నాకును నుదకము,నకు మత్స్యంబునకుఁబోలె నైసర్గిక మై
ప్రకటం బైనది వేర్పా, టకట యహంకారవశత నది యే నంటిన్. 50

క. ప్రకృతి గుణంబులఁ గొని బహు,వికృతపురూపముల నట్లు పెట్టిగొలిపె నే
నకలంకుండ నరూపుఁడఁ, బ్రకృతి దొఱఁగి నిలిచెదను నిరంజనమహిమన్. 51

తే. ప్రకృతి సేసనె యీయపరాధ మరయ
నాయదియ కాక వేఱొకండే యసంగ
కలితుఁ డగునేను దానితోఁ గలయ నేల
కలిగె బహురూపములు దానఁ గాదె నాకు. 52

క. మమతం గాదే బహుజ,న్మము లయ్యెడు దీని విడిచి నానాయోని
భ్రమణంబుం బొనెదన, త్యమలుండ నగునాకుఁ బ్రకృతి యాశ్రయ మేలా.

తే. ఎన్నిరూపులుగొనివచ్చియెట్లు పొడవు, సూపెనేనియు దాని నేఁజూడమమత
నా నహంకార మనఁ గల్గు వానిఁ జేర,నీక త్రోచినఁ బ్రకృతి దానెట్లుదోఁచు.

క. నిశ్చితనయమును నెంతయు, దుశ్చేష్టయు నైనప్రకృతి దొఱఁగి సముద్య
న్నిశ్చయవృత్తి నిరామయ, నిశ్చలనిర్మలపదైకనిరతుఁడ నగుదున్. 55

వ. అని యిట్లు పరమసంబోధనంబునం జేసి క్షరం బగునవ్యక్తంబు దొఱంగినపంచవింశకుం డక్షరం బనం బఱగు నక్షరంబునకుం బరం బైనదానిం బెక్కండ్రెఱుంగరు సాంఖ్యసూక్ష్మతత్త్వదర్శకులు గాంతురు క్షరాక్షరపరంబు లప్రబుద్ధబుధ్యమానబుద్ధంబు లనునిర్దేశంబులు గలిగి యుండుఁ బరతత్త్వనిర్దేశంబునం బొల్చుషడ్వింశకంబు బుద్ధంబును విమలంబును నప్రమేయంబును సనాతనంబును నై పంచవింశంబును జతుర్వింశంబునుం గనుచు వెలుంగునని చెప్పి వెండియు.

క. విను దృశ్యంబు నదృశ్యం,బును నగుజీవపరతత్త్వములు బ్రహ్మసమా
ఖ్యను నెగడుఁ బ్రకృతి కది లే, దనఘా యక్షరము తెఱఁగు నభివర్ణింతున్. 57

ఆ. ప్రకృతి దొఱఁగి తన్నుఁబరికించుజీవుండు,పరముగాంచు నపుడు ప్రకృతి సగుణ
తానిరూఢి యడఁగి తన్మయత్వమునొంది, జీవ కేవలత్వ సిద్ధి యొలయు. 58

క. విను కేవలుఁ డగుజీవుఁడు, దనుఁ బరముం గాఁగఁ జూచి తల్లీనత్వం
బున వెలుఁగు నది నిరామయ, మనంత మగుపదము సూవె యతులవివేకా.

క. ఈనెఱి పురుషునకుం గల, నానాత్వైకత్వములును నరనాయక శా
స్త్రానూనదృష్టిఁ గనుఁగొనఁ, గా నగుఁ దాత్పర్యశుద్ధికలితాత్మునకున్. 60

క. అనఘా మోక్షము తెఱఁ గిది, విను మోక్షణ మిట్లు పంచవింశకునకుఁ గాఁ
గనినది యతండు ప్రకృతిం, దనుఁ గాఁ గొని తద్గుణములఁ దగులుటవలనన్. 61
తే. తగులు వాసి షడ్వింశకత్వమునఁ గలయఁ, దనకు మును లేని కేవలత్వమును నిర్మ
లత్వ శుచితా స్వతంత్రత్వ సత్త్వపరత, లొందుఁ దద్ధర్మసమవాయ మొలసి యధిప.
వ. అని యిట్లు ప్రబోధించి. 63
క. శివమును బరమ బ్రహ్మము, నవికృతియు సనాతనంబు నగు పదము భూ
ధవ యెఱిఁగించితి నిర్భయుఁ, డవు గ మ్మలవఱుపు మిగి దృఢంబుగ నాత్మన్. 64
తే దీని నెఱిఁగించునపుడు భక్తియును శమము
దమము సంశ్రయమును వేదతత్పరతయుఁ
గలుగఁ జూచి యెఱింగింపు కానివాని
కీకు మీవిద్య పాత్రదానైకనిరత. 65
ఆ. అఖిలరత్నపూర్ణ యగు వసుంధర యెల్ల, నొసఁగి తేని నొసఁగు యోగ్యతాభి
యుక్తి లేనివాని కొసఁగకు మీవిద్య, తగినపాత్రమైనఁ దడయ కిమ్ము. 66
క. అని చెప్ప నియతుఁడై విని, జనకనృపాలుఁడు కృతార్థజన్ముం డయ్యెన్
మనుజేంద్రవర్య నీకే, వినిపించితిఁ దదితిహాసవిధ మేర్పడఁగన్. 67
వ. అని పలికి భీష్ముండు పాండవాగ్రజున కిట్లనియె. 68
క. ఇది బ్రహ్మ వసిష్ఠునకు, సదయుండై చెప్ప నతఁడు నారదునకు సం
విదితంబు సేసె నమ్ముని, మదాత్మకుం దేటపఱిచె మహనీయకృపన్. 69
క. ఏను వసిష్ఠువచనముల, కా నెఱిఁగించితి మనంబు కలఁక విడిచి యీ
జ్ఞానం బలవఱుపుము పర,మానందప్రదము కౌరవాన్వయముఖ్యా. 70
క. క్షరమును నక్షరమును ద,త్పరమును నెఱిఁగితి విశోకభయమోహుఁడవై
కురువర యానిశ్శ్రేయస,కరప్రబోధంబు నూఁదు గాఢాదరతన్. 71
వ. అని చెప్పి వెండియు. 72
సీ. వేఁట వేడుక నడవికిఁ జని వసుమంతుఁ డను వాఁడు జనకుని తనయుఁ డొక్క
చో భృగువంశతేజోవర్ధనుం డగు నొకమునీశ్వరుఁ జూచి యుచితవృత్తిఁ
జేర వినమ్రుఁడై చిత్తానువృత్తిమై నిహపరంబుల కెద్ది హితము సెప్పు
వే యన్నఁ గృపనతం డిట్లను భూతహి[1]తాహితాచరణంబు లధిప సౌఖ్య
ఆ. దుఃఖముల నొసఁగు దుర్వారతృష్ణత, న్నిరసనంబు మేలు నరులు జంటి
చవియకాని నెగులుఁ జఱిరయఁబున నెక్కి, తారు విఱుగఁబడుటఁ దలఁప లేరు.

క.. ధర్మంబుఁ బరిజ్ఞానము, నిర్మలమతి నభ్యసించి నృప యనిశంబున్
ధార్మికసంగతి గలిగినఁ, ధర్మి యుభయలోకము లనభిష్టుత్య మగున్. 74
వ. అని మఱియును. 75

1 తాచరణం బెక్కు దధిప.

తే. బ్రాహ్మణప్రార్థితము లైనపనులు సేయు, మిమ్ము ధనముపాత్రములకు నిచ్చి వగవ
కుండు మక్రోధకామత్వ మొలయఁ జేయు, మతికి ధృతిసొలఁగల్గుము మనుజనాథ.
వ ధృతిలేమిం గాదె మహాభిషాఖ్యుం డగు నృపముఖ్యుండు త్రివిష్టపంబుననుండి విభ్రష్టుం డయ్యె ధృత్యాలంబనంబునం గదా యయాతి యాపద నిస్తరించె. 77
క. అనిన విని యానృపతి య, మ్మునివచనము లూఁది కామమునకుం గ్రోధం
బునకుం దొలఁగించి తనదు, మనము ధృతికి ధర్మమునకు మపుగం జేసెన్. 78
వ. అని చెప్పినం బ్రియం బంది మందాకినీనందనుతో ధర్మనందనుండు ధర్మాధర్మవియుక్తంబును సర్వసంశయవిముక్తంబును జన్మమృత్యురహితంబును నిత్యంబును శుచియును శివంబును నవ్యయంబును బరంబును [1]ననాయాసంబును నగునట్టిదాని నెఱింగింపవే యని ప్రార్థించిన నతండు యాజ్ఞవల్క్యజనకసంవాదం బితిహాసరూపంబునం బ్రవర్తిల్లు నది వినిన భవదభ్యర్థితంబైన యర్థంబు ప్రతిభాసించు మఱియు వలయునవి నెఱుంగ నగుం జెప్పెదనని పలికి యతని కిట్లనియె.

యాజ్ఞవల్క్యజనకరాజసంవాదప్రకారము.

ఆ. వినుము సకలలోకవిశ్రుతవిజ్ఞాన, ఘనుని యాజ్ఞవల్క్యుఁ డనుమునీంద్రు
వినయ మొప్పఁ గాంచి వినతుఁ డై మిథిలేశుఁ, డైనజనకనృపతి యతనితోడ.
వ. ఇంద్రియంబులు నవ్యక్తంబును బ్రహ్మంబును బరంబును భూతసర్గప్రళయంబులును దత్కాలసంఖ్యలును దేటపఱచి భవదీయదయాళుత్వంబు నెఱపవే యనిన న మ్మునివరుం డమ్మహీవరున కిట్లనియె. 81
సీ. అధిప సర్గముఁ బ్రళయంబు నవ్యక్తంబు దాఁ నొనరింపుఁ దత్కాలసంఖ్య
విను కల్పములు నాదిదినమున కంతియ రజనికాలంబు సర్గంబు పగలు
సేయు రే ప్రళయంబు సెల్లింపుఁ దొలుతన శేషభూతములకు జీవనముగ
నోషధికల్పన మొనరించుదానికై హైరణ్యమైనమహాండమున వి
తే. ధాతఁ బుట్టించు నతఁడు భూతముల నెల్ల
జనన మొందించు భూమ్యాదిసారభూత
గంధముఖ్యగుణోత్కరగ్రాహకములు
శ్రోత్రముఖములు దత్స్వామి సూవె మనసు. 82
వ. అది యెట్లంటేని. 83
క. వినుటకును గనుటకును సా, ధనము లయిన చెవియుఁ గన్నుఁ దనదనయంతర్
విననుం గానను నేర్చునె, మనఃప్రభావమునఁ గాక మనుజాధీశా. 84
తే ఇంద్రియము లెల్ల నట్టివ యెలసి యొండు, వలన మనసున్నఁ దమతమవర్తనముల
నిగుడ నేరమి దెల్లంబు నృపవరేణ్య, యిట్టులగు టజ్ఞులకు నైన నెఱుఁగవచ్చు
తే. మనసుచేతివ యింద్రియమహిమ లెల్ల

1 ననామయంబును.

సుపరతం బైన మనసుతో సుడిగి మడఁగు
నింద్రియము లుపరమ మొందె నేని దాన
మనసు మగుడదు విషయతృష్ణను చరించు. 86

క. కావున నింద్రియచేష్టల, నేవనికిం బోవ నీమి యింతకు ముఖ్యం
బై పడిగొనుమనసు దిగువఁ,గా వలయును మగుడ దీనిఁ గసుఁగొను మనఘా.

వ. ప్రళయప్రకారంబు వినుము రాత్రి యగుటయు నవ్యక్తం బహంకృతి పురుషు
బోధించిన నతండు పంద్రెండుమూర్తులు గైకొని రశ్మిజాలంబుల జరాయుజ
ప్రభృతిసర్వభూతంబులను రూపుమాపినం గూర్మపృష్ఠంబునుంబోని పృథివిజల
మయం బగుజలంబు లోకంబు లెల్లం దనమయంబుగాఁ జేర్చి తన్నుం గాలా
గ్నిమడియింపం గుదియుఁ బ్రజ్వలజ్వాలాభీలం బగునయ్యనలం బనిలంబుచేతం
జెడు నెండునుం దాన గాయి పరఁగునమ్మహాబలు నాకసంబు మ్రింగు నతివితతం
బగు నవ్వియత్తత్త్వంబు మనంబు గ్రసియించు మనంబు నయ్యహంకారాధి
ష్ఠితపురుషుండు గబళించు నయ్యహంకృతి నవ్యక్తంబు లోఁగొను నిట్లు
రేయిపోయిన నేర్పుటవిధంబు ప్రవర్తిల్లు. 88

క. ప్రీఁగ నధ్యాత్మము నధి,భూతంబు నధిదైవతంబు భూవర సంప్ర
దాయికములుగాఁ జెప్పెద, నాతెఱఁగు ప్రబోధకారి యగు నూహింపన్. 89

అధ్యాత్మాధిభూతాధిదైవతప్రకారము.

సీ. పాదపాయూపస్థపాణివాక్కులు విను మధ్యాత్మములు దత్క్రియానుయుక్తి
గంతవ్యమును విసర్గంబు నానందంబుఁ గర్తవ్యవక్తవ్యకములు నయ్యె
నధిభూతములు వాని కధిదైవతములు వరుసన విష్ణుమిత్రప్రజాపతులును
శక్రపావకులును జక్షువు జిహ్వయు ఘ్రాణంబుఁ ద్వక్కు శ్రోత్రంబుఁ జూవె
తే. యనఘ యధ్యాత్మములు రూపమును రసంబుఁ
జాలుఁ డ గంధసంస్పర్శశబ్దములును
దదధిభూతంబు లధిదైవతములు సూర్య
జలమహీవాయుదిశ లంద్రు శాస్త్రవిదులు. 90

క. మన మధ్యాత్మము దానికి, ననఘా మంతవ్య మంద్రు రధిభూతము చం
ద్రుని నధిదైవతముగ బుధ,జనములు సెప్పుదురు శ్రుతివచనప్రతిపత్తిన్. 91

తే. బుద్ధి యధ్యాత్మ మనఁ జనుభూపవర్య,దాని కధిభూత మండ్రు బోద్ధవ్యమైన
దానిఁ బొల్చుతదీయాధిదైవతంబు,వినుము క్షేత్రజ్ఞుఁ డని చెప్పువేదచయము.

క. అనఘ నధ్యాత్మ మహం,కారం బధిభూతనామకం బభిమానం
బారూఢయశోగపరమో, దారా [1]రుద్రుఁ డధిదైవతం బన నెగడున్. 93

తే. ధరణివల్లభ చిత్త మధ్యాత్మమనఁగఁ, బరఁగుఁ జేతయితవ్యంబు భావితాత్మ

1 'బుద్ధియధిదైవతం' బని మూలము.

లైనమహనీయులధిభూతమం డ్రు బ్రహ్మ, మంచితాధిదైవతమను నాగమములు.

వ. అని చెప్పి ప్రకృతిపురుషప్రకారంబులు వినుట మనోనిర్వికారత్వకారణం బగు ననుపలుకు వలికి యి ట్లనియె. 95

క. ప్రకృతి దనయిచ్చఁ గ్రీడార్థకముగ సత్త్వాదిగుణవితానము నానా
వికృతులఁ బొందింప నసం,ఖ్యకవిధమై పరఁగు చుండునది మనుజేంద్రా. 96

క. దీపమున ననేకము లగు, దీపములు పరంపరానుదీప్తాకృతు లై
వ్యాపించుచందమున గుణ,రూపంబులఁ బరపుఁ బ్రకృతి దోషవిదూరా. 97

సీ. సత్త్వగుణంబులు సంతోష మానంద మారోగ్య మక్రోధ మార్జవంబు
శుద్ధి ప్రకాశత సుస్థిరత్వ మహింస నిర్మలశ్రద్ధ వినీతి లజ్జ
సత్యంబు శౌచంబు సమత యాచారం బకార్పణ్యమై శుభ్ర కామవృత్తి
విను రజోగుణములు విగ్రహదర్పాభిమానకామక్రోధమత్సరములు

ఆ. కరుణ లేమి భోగకాంక్ష యహంకార, ముమ్మరిక తమోగుణమ్ము లప్ర
కాశ మోహబహుతరాశనవాదప్ర,మాద [1]మౌఢ్యములపరాభేదనములు. 98

క ప్రకృతికిని గుణములం గొని, యకలంకుం డైనయుంతరాత్ముని వేవే
ల్వికృతులఁ బొందించుట వా, యక కలుగుం దత్స్వభావ మది యరయంగన్

క. పురుషుఁడు చైతన్యాత్ముఁడు, నరనాయక ప్రకృతి చేతనారహిత జగ [గన్.
ద్ధురఁ బురుషునివెలుఁగునదా, ధరియించుం బురుషుఁ డిగుచుఁ దనమెయిఁ దెసు

ఉ. సత్త్వరజస్తమోగుణవశస్థితిఁ గేవలపుణ్యమిశ్రకా
రిత్త్వవిశుద్ధకర్మములఁ బ్రేరిత మై కను నూర్ధ్వలోకసే
వి త్త్వము మానుషత్త్వపదవీకలనంబును రౌరవంబు నా
తత్త్వము దన్నెఱుంగమి ప్రధానముచేఁతల నావహిల్లినన్ 101

క. తను నెఱిఁగిన నవ్యక్తము, [2]చనవునఁ బోఁ డాత్ముఁ డజరశాశ్వతవిగతాం
జనవిమలాచ్యుతపదముం, గని యకుటుఁ డగు నిజప్రకాశస్థితిన్ 102

వ. అనిన విని జనకపతి యమ్మునిపతితో ననాదినిధనంబులునమూర్తంబులు నచలంబులు నగ్రాహ్యంబులు నగుపురుషప్రకృతితత్త్వంబులయం దొక్కటి సచేతనం బైయుండఁ దక్కినయది చేతనారహితం బగుటకుం గతం బేమి యెఱింగింపవే యనుటయు నతం డతని కి ట్లనియె. 103

క సగుణం బగుణం బగునే, యగుణము సగుణ మగు నెట్టు లవ్యక్తము ని
త్యగుణసమవేత మై జడ,త గలిగి యుండంగఁ బురుషధర్మము గలదే. 104

క. పురుషునికలరూ పెఱిఁగెడు, పరిబోధము లేక యుండుఁ బ్రకృతికిఁ బ్రకృతిం
బురుషుఁ డెఱుంగును దనకుం, బరంబు లేదనియుఁ గను శుభస్థిరదృష్టిన్. 105

క. కావునఁ బ్రకృతి యచేతన, భూవల్లభ చేతనుండు పురుషుఁడు సమ్య

1 మాంద్య 2 చనవులఁ.

గ్భావన యలవడినమునీం,ద్రావలి యిమ్మెయి సునిశ్చయంబుగఁ బలుకున్. 106

వ. అని వెండియు. 107

ఆ. తాను బ్రకృతిఁ బ్రకృతి దనయందు నిల్చుని,ల్చినను దాన వికృతిఁ జెంద కుండుఁ
బురుషుఁ డుదకమత్స్యముల యుదుంబరమశ,కములసంగమంబుకరణి గలుగ.

ఆ. జలముఁ గదిసి యుండ జలముచే నార్ద్రంబు, గాక యుండునట్టి కమలదళము
భంగి నంతరాత్మ ప్రకృతిఁ బొందియును ద, ద్వికృతిఁ బొంద కుండు వీతదోష.

వ. ఇది సాంఖ్యానుభవంబు యోగంబు తెఱం గెఱింగించెద. 110

క. విను సాంఖ్యసమజ్ఞానం,బును యోగసమానబలము భూవర లే వెం
డును నవి రెండును వేఱుగఁ, గను బాలిశుఁ డొక్క తెరువ కా [1]నేఁ గందున్.

క. జననాథ మనోధారణ,యును బ్రాణాయామవిధియు సుపయోగ్యము లై
చను నిర్గుణమును సగుణం,బును ననఁగా రెండుతంత్రములు యోగమునన్.

క. ప్రాణాయామము గ్రమమునఁ, బ్రాణోత్పీడనము గానిభంగి నడుపుచుఁ
ఘ్రాణాగ్రస్థితి విషయ, శ్రేణి దొఱఁగి యుండి యోగసిద్ధతఁ బడయున్. 113

వ. ఎట్లంటేని. 114

తే. కరము నియతుఁడై కొంతేసికాలముల శ,రీరధర్మావిరోధిగా రేయుఁ బగలుఁ
బ్రాణసంయమనము నడపంగ వలయు,దాన చిత్తంబుఁ దనువు శుద్ధతవహించు.

వ. అది [2]సిద్ధత్వసంపదకు మూలం బిది సగుణతంత్రంబు తెఱంగు నిర్గుణతంత్రప్ర
కారం బెఱింగించెద. 116

తే. ఇంద్రియంబులు మనమునందివురఁ జేసి, మనసుఁ దిగిచి యహంకారమున నడంచి
బుద్ధిలోన నహంకృతిఁ బుచ్చి బుద్ధి,ప్రకృతిఁ గలపద ధ్యానతత్పరతఁ గలుగు. 117

క. ధ్యానైకతత్పరాత్ముఁడు, గానఁ బడయు నజరు నిర్వికల్పు విమలు ని
త్యానందసత్యశుద్ధ,జ్ఞానమయుం బరము నచలు శాశ్వతుని శివున్. 118

చ. ఉదితసమగ్రబోధుఁ డగు యోగికి నిశ్చలదీపరూపసం
పద సుఖసుప్తభంగి ఘనపంక్తులు లేనివియత్తలంబు నొ
ప్పిద మొదవుం దరంగముల పెల్లునఁ దాఁ జలితంబు గానివా
ర్థిదశ నతం డకంపుఁ డగు ధీపరివృత్తులు గల్గె నేనియున్. 119

క. భేరీశంఖాదికనా,నారవములు వాడమె నేని నాతఁడు దానం
గారింపఁబడఁడు వీతవి,కారస్థితిఁ బోలిచి యుండు గగనముభంగిన్. 120

క. తేనియ కుండఁ గొనుచు నొ,పానము లేమఱుట లేక ప్రాఁకినక్రియ నా
త్మానందరసం బొకకణ,మైనఁ జిలుక నీక తుదికి నాతం డెక్కున్. 121

క. అనఘ యిది యోగపథ మిం, దనలసుఁ డై చనఁగఁ జాలునతఁడు కృతార్థుం
డనితరసులభపదప్రా,ప్తినిరూఢుఁ డనామయుం డభిష్టుతుఁ డెందున్. 122

---

1 నే మందున్. 2 శుద్ధత్వ.

వ. అని యుపదేశించి వెండియు. 123

సీ. నరనాథ యుత్క్రమణప్రదేశంబులు పాద జంఘా జాను పాయు గుహ్య
ములు నూను పార్శ్వనాభులు బాహువక్షో గళానన శ్రోత్రనాసాంబకములు
భ్రూఫాల మస్తకంబులు నోలి విష్ణుండు వసుసాధ్య మిత్రులు వసుధయును బ్ర
జాపతి మను దిందు సంక్రందనస్థాణులును నరుం డనుమహాముదియు విశ్వ
తే. దేవదిగ్గంధవహులును బావకుండు, నశ్వి పితృ శతానందులు నందు వెలుఁగు
చంద్రుహ్రాస్యయపవన క్రమోత్క్రమముల,నొందున ద్దైవతంబుల యోగివరుఁడు.

యాజ్ఞవల్క్యుఁడు జనకునితో మరణసూచకంబులఁ జెప్పుట.

వ. అని చెప్పి మఱియు నిట్లను నరిష్టంబుల తెఱం గెఱుంగవలయుం గావున నెఱిం
గించెద నాకర్ణింపుము. 125

సీ. ధ్రువమండలమున నరుంధతిఁ గనుశక్తి గంటికిఁ గలుగంగఁ గానకున్న
ముక్కునవలపటఁ జెక్కువాసినయట్లు దోఁచినఁ బూర్ణచంద్రుఁడు మలినుఁ
డై కాన వచ్చిన నాయువు సంవత్సరంబునఁ గడచను రాజముఖ్య
కాంతి దొల్లిటియట్లు గాక యింతకు నెక్కుడైనను గడుఁ జెడ్డ నట్లు ప్రజ్ఞ
తే క్రొత్తగాఁ బెద్దయైనను గొంచమైన, నాఱునెలల మరణదశ యగుట గలుగు
నిందుమండలమున రవియందు నడుమఁ, దెలిపి గాంచినఁ దెగునేడుదివసములకు.

వినుం గుడిలో నున్న సమయమున సురభిద్రవ్యములను బోల వల్చుట గ
ల్గిన నాఱుదివసములఁ గ్రుంగును మృత్యుసమాగమంబు గుణరత్ననిధీ. 127

తే. ముక్కువ్రాలుట కన్నముల్ మ్రొగ్గఁబడుట
రదనవైవర్ణ్య మఱివిరాగభావ
మంగ మతికృష్ణ మగు టుల్ల మడరఁ జెడుట
సూచకములు సద్యోమృత్యుగోచరతకు. 128

తే. కారణము లేక దాపలికను ద్రవించు,. నెత్తిచక్కటి ధూమంబు నెగయు నపుడ
మరణదశయావహిల్లెడుమానవునకు,జనకనృప యివి బ్రహ్మ సెప్పినవిధములు.

క. విను యోగివరుఁ డరిష్టము, కనుఁగొని యనిశమును యోగగతియుతసాంఖ్యం
బనపాయత నడపుచు నాత్మునిఁ బరముం జేర్చి కాలముం గబళించున్. 130

వ. ఇవ్విధమున నతండు. 131

ఆ. కాలకబళనైకశీలుఁడై మృత్యువు, గెలిచి శాశ్వతము నచలము శివము
నచ్యుతము ననామయము నమృతము నవ్యయంబు నగుపదంబునందు నిలుచు.

వ అని పలికి యాజ్ఞవల్క్యమునీశ్వరుండు జనకజనేశ్వరుతోఁ బరంబు దేటపఱుపు
మని నీ వడిగి తాప్రశ్నంబు సూక్ష్మం బుత్తరం బవహితుండ వయి విను మని
యి ట్లనియె. 133

సీ. మహనీయతపమున మార్తాండు నాకుఁ బ్రసన్నుఁగాఁ జేసితి సదయదృష్టి
నను జూచి యద్దేవుఁ డనఘ వరంబునీ కిచ్చెద నీకోర్కి యెద్ది సెప్పు
మనవుడుఁ బ్రణతుండ నై యజుస్సంప్రాప్తి గోరెద ననిన నవ్వారిజాప్తుఁ
డట్లని వాగ్దేవి నావహించెద విస్తృతంబుగాఁ జేయు మాస్యంబు విప్ర
తే. యనియె నవ్వచనము విని యాననమ్ము
సంతసమున విచ్చితి సరస్వతియు నాదు
తనువుఁ జొచ్చెఁ బదంపడి దాహ మొంది
తన్ను నెఱుఁగక వెగ డొందు నన్ను నినుఁడు. 134

క. కనుఁగొని యించుక సేపునఁ, దనుపడు మని పలికెఁ బిదపఁ దనువడుటయునుం
[1]బనుపడియె నప్పుడద్దే,వుని వదనాబ్జమున నా చెవుల కింపారన్. 135

క. భూసురవర వేదము ప్రతి, భాసిల్లును సంతతప్రవృత్తి గలుగు ను
ల్లాసంబు బుద్ధి నొందు స,మాసన్నంబు లగు సాంఖ్యమతయోగంబుల్. 136

ఆ. యోగసాంఖ్యసిద్ధి నొందు నిష్టావాప్తి, ననుము సమ్మదమున ననుమృదూక్తు
లుద్భవించె మోద ముత్కటమయ్యె నా, కమృతవృష్టిఁ దోఁగినట్టులైతి. 137

వ. తదనంతరంబ యద్దేవుం డస్తాచలంబునలని కరిగె నేనుఁ బరమానందకందళిత మనస్కుండ నగుచు మందిరంబున కేతెంచి సరస్వతిం దలంచుచున్నంత. 138

క. వినుము వినుతస్వరవ్యం,జనభూషిత యగ్రభాగసంస్ఫురదోంకా
రనితాంతహృద్యమధురగ,ర్భ నిజాకృతి విశదముగ సరస్వతి దోఁచెన్. 139

విశ్వావసునకు యాజ్ఞవల్క్యుఁ డుపదేశించినతత్త్వప్రకారము.

వ. తోఁచిన నత్యంతభక్తిం బ్రవృత్తిసేసి సూర్యప్రసాదలబ్ధయుఁ బంచదశశాఖాసమన్వితయు నిఖిలోత్తరసంహితయు నగునయ్యజుర్వచోమూర్తిధరియించిశిష్యులంబరిగ్రహించి వారలనధ్యయనంబు సేయించుచు నివ్వాఙ్మయబ్రహ్మంబునందు వేదితవ్యం బెయ్యదియో యని విచారింప విరోచనుమహానుభావంబునం జేసి యోగసాంఖ్యరూపోపాయప్రకారంబు దోఁచెఁ బదంపడి తదుపేయంబగు వేదవేద్యంబును నద్దేవునికరుణావిశేషంబునం బ్రతిభాసించెఁ గొండొకకాలంబునకు విశ్వావసుండనుగంధర్వేశ్వరుండు నాకడకుం జనుదెంచి తన్నెఱింగించి యేను జేయునతిథిపూజనం బత్యాదరంబునం గైకొని విశ్వావిశ్వంబులుమిత్రావరుణులు జ్ఞానజ్ఞేయంబులుఁ దపోతపంబులు సూర్యాతిసూర్యులు విద్యావిద్యలు వేద్యావేద్యంబులుం జలాచలంబులు ననునవి వేదోదితంబులు వానిందేటపఱుపవే యని యడిగిన నవహితుండనై వినుమనిపలికి విశ్వంబు [2]భూతభవ్యభవత్కరం బగు వ్యక్తం బవ్యక్తనామప్రకృతియ విశ్వంబు నిర్గుణుం డగుపురుషుండు మిత్రావరుణులు పురుషప్రకృతులు జ్ఞానజ్ఞేయంబులుఁ తపోదపంబులు సూర్యాతి

1 వినఁబడియె. 2 భూతభవ్యభయంకరం.

సూక్ష్ములును బ్రకృతిపురుషుల కా నెఱుంగుము విద్యావిద్యావేద్యావేద్యాచల
చలంబు లనుశబ్దంబులు వరుసం బురుషునకుం బ్రకృతికిని వాచకంబు లని చెప్పి
వెండియు నిట్లంటి. 140

ఆ. అజము లవ్రణంబు లక్షయంబు లతీంద్రి,యములు ప్రకృతిపురుషు లనఁగఁబరఁగు
రెండుతత్త్వములు నఖండరూపతఁ బొందిఁ, నపుడు ప్రకృతి పురుషునట్ల కాన.

వ. అని తెలిపి మఱియును. 142

క. విను వేదవేద్యము నెఱుం,గనియాతని వేదపాఠకలనంబు సుధీ
ధన వేదభారవహనం, బనఁ జను నింతియ నిరర్థకాయాసం బై. 143

ఆ. క్షరము నక్షరంబుఁ గానంగఁ బోలు వే,దార్థచింతనమున నమ్మిథునము
నందుఁ బూర్వ మురివి యపరంబు సేట్టి, నిలువ వలయు నధికనిష్ఠ గలిగి. 144

తే. అక్షరం బగుపంచవింశాఖ్యతత్త్వ, తత్పరత నున్నఁ గేవలత్వము ఘటిల్లు
వినుము కేవలత్వమున షడ్వింశదర్శ,నంబు పురుషున కొదవి తన్మయతగలుగు.

క. పురుషుని నవ్యక్తము రెం,డురూపులుగఁ జూచు టొప్పెడు తెఱం గతఁడుం
బురుషోత్తముండు నరయఁగ, నిరువురుగా రతఁడ యాతఁ డిది నిజము సుమీ.

క. పురుషోత్తమషడ్వింశక, పరమేశ్వరనామకములు పరఁగును విను మా
పరమునకు నదియ నిష్కళ, నిరంజనానందబోధనిత్యం బనఘా. 147

వ. అని చెప్పిన విశ్వావసుండు పంచవింశకతత్త్వంబునకుం బరంబు గలుగుటయు
నది రూపింప నేకం బగుటయు నారద జైగీషవ్య దేవల కపిల శుక సుమంతు
పైల్యాదు లైనపరమమునులగోష్ఠివిశేషంబుల విందు వినినను నిస్సంశయం
బగుబోధం బుదితంబు గామి ని న్నాశ్రయించితి నీవు సంయమిలోక సురలోక
బ్రహ్మలోక ప్రఖ్యాత ప్రజ్ఞానసంభావనీయుండవు మదీయసందేహాపనయంబు
సేయవే యనుటయు నాదరాయత్తచిత్తుండ నై. 148

క. మునిగోష్ఠివలనికొఱంతయొ, విను భవదీయాంతరంగవృత్తి కలుష యై
నిను సంశయాత్మునింగా, నొనరించుచు నున్న యది సముజ్జ్వలతేజా. 149

వ. ప్రసన్నైకాగ్రచిత్తుండ వై యాకర్ణింపు మని యిట్లంటి. 150

క. పురుషునకవ్యక్తపరి,స్ఫురణ శబలవృత్తి గలుగుఁ బోయిన నతనిం
బురుషోత్తముఁ డనరు జనన,మరణాదివికారయుక్తి మాటయి యజ్ఞుల్. 151

వ. అని వెండియు. 152

తే. ప్రకృతి పురుషునిఁ గానదు ప్రకృతిఁ గనుచు
నునికిఁ బురుషుండు పరమునిఁ గనుట లేక
యుండుఁ గనుఁ దద్ద్వయముఁ బరముండు పరమ
[1]వీక్షణము పురుషున కగువెరవు వినుము. 153

1 వేక్షణము.

క. స్నేహసహవాసములు స,మ్మోహము దలకొలుపఁ గాలమున మునుఁగుచు గా
ఢాహంకారమమత్వము, లిహఁ బెనుపఁ బ్రకృతిఁ బురుషుఁ డే నను చుండున్.
క. అది యెన్నఁగ విడిచి ప్రకృతి, కుదకనిభాకలనమును ఝషోపమ దనకుం
బదిలుఁ డయి చూడ నేర్చిన, విదితం బగు దానితోడి వేఱ్పా టనఘా. 155
ఆ. ప్రకృతి దొఱఁగి తన్నుఁ బన్నుఁ గాఁ జూచువి,వేకదృఢతఁ బంచవింశకుండు
సంగరహిత మైనషడ్వింశపదము ని,స్సంశయముగఁ గాంచు వంశవర్య. 156
క. జననజరామృత్యుభయం,బున యోగసమేతసాంఖ్యముం దిరముగ నూఁ
దినయతులు నిర్మమత్వం,బునఁ బడయుదు [1]రప్పదంబుఁ బొం దచలముగన్. 157
వ. అపునరావృత్తిపదం బగునప్పదంబు సూవె పరం బని చెప్పి వెండియు. 158
క. నెట్టన చూడమి నయ్యేడు, నట్టి యొకచూపునం బరానందంబుల్
గట్టిగఁ జేయఁగ వికృతులు, పుట్టక పురుషుండు తత్ప్రబోధాత్ముఁ డగున్ 159
క. పురుషోత్తముండుఁ బురుషుఁడు, నిరువు రగుట గలదు గలిగ నేనియుఁబురుషుం
బురుషోత్తమునందుఁ గలవు, వెరవున నేకత్వమహిమ విజ్ఞాత మగున్. 160
క. ఇది విజ్ఞానము కృత్యము, తుది విజ్ఞానాత్ముఁడు నగు దుర్లభము ప్రశాం
తిదశాహీనాత్ముల క,ప్పద మది మోక్షంబు మమత వాసినఁ గల్గున. 161
వ. అని యుపదేశించిన విని విశ్వావసుండు ప్రమోదంబు నొంది పథ్యంబును హితంబును దథ్యంబును నగు తెఱం గనుగ్రహించితి భవదీయప్రసాదంబునం గలంక దేఱి నిర్మలుండ నయితి నని పలికి సభక్తికంబుగాఁ బ్రదక్షిణంబును బ్రణామంబునుం జేసి నిజస్థానంబున కరిగె నని చెప్పి యాజ్ఞవల్క్యముని నాథుండు జనకజననాథుతో వెండియు ని ట్లనియె. 162

క. మానవపతిసత్తమ యీ,జ్ఞానము బ్రహ్మాదిదివిజసంయమిమత మె
వ్వానికి మోక్షంబునకుం, దాన తెరువు తెవవు లొండ్లు దలఁపం గలవే. 163
ఆ. జ్ఞానమునన కాని జన్మజరామృత్యు,వుల జయించునట్టియలఘుమోక్ష
పదము గల్గ నేర దది కారణముగ సు,జ్ఞాన మెల్లభంగి సాధ్యతమము. 164
క. గురుఁ డెవ్వఁ డైన నగు ని,ష్పర వుపదేశంచువాఁడ వేల్పుగ శ్రద్ధా
పరమతి గావలయు జనన,మరణంబులు శ్రద్ధ లేనిమనుజునిఁ బొదువున్. 165
క. విను మజ్ఞానంబునఁ గ,ర్మనిరూఢత గలుగు దాన మలఁగవు జననం
బును మరణము సమ్యగ్జ్ఞా,ననిత్యుఁ డగువాఁడు మోక్షముఁ జుల్కఁగనున్.
క. ఈవెర వ్రాదుము నృప నను, నీ వడిగినయంతయును వినిశ్చయకృతిసం
భావితముగాఁగఁ జెప్పితిఁ, బోవిడువుము శోకమోహమును నిలుపు ధృతిన్.
క. అని చెప్పిన ముదితుం డై, జనకుఁడు శోకాదిభావసంగరవిహితం
బును బ్రహ్మధ్యానపరం,బును నగుచిత్తంబుతోడ ముదితుం డగుచున్. 168

---
1 రప్పరంబు.

వ. ఉండెం బాండవాగ్రజా యీయాజ్ఞవల్క్యమునివరు వాక్యరూపంబునన యే నిమ్మహనీయజ్ఞానంబు నీ కుపదేశించితి నని చెప్పి భీష్ముఁ డతనితో నీ విందుల తాత్పర్యంబు గలిగి యాత్యగర్హితంబు లగుశోకమోహాదిప్రాకృతభావంబులం దొఱంగి సుఖి వగు మనిన విని యక్కొంతేయాగ్రజుండు సంతుష్టాంతరంగుం డై యగ్గాంగేయునకుం బ్రణమిల్లి గృహస్థధర్మంబు పరిత్యజింపక మోక్షంబు వడయుట గలుగ నోపునే మదీయచిత్తంబు సంశయాయత్తం బగుచుండు నిక్కా లుష్యంబు వాపవే యని యభ్యర్థించిన నతండు జనకసులభాసంవాదం బను నితిహాసంబు గలుగు దాన నేతత్సంశయంబు వాయు దానిం జెప్పెద విను మని పలికి యతని కి ట్లనియె. 169

భీష్ముఁడు ధర్మరాజునకు జనకసులభాసంవాదంబు సెప్పుట.

క. సులభాభిధాన యగునొక, లలన విమలయోగధర్మలంపటు జనకుం
గెలన విని యతనిబోధము, కొలఁది పరీక్షింపఁ దనకుఁ గోర్కి వొడమినన్

వ. నియమాచరణకృశం బగుశరీరంబు యోగప్రభావంబున డాఁచి సుందరసుకు మారం బగునాకారంబు వహించి జనకుం గాంచి భిక్షావృత్తిత్వసూచకంబు లగువచనంబు లుపన్యసించిన నతం డాసనపాద్యార్చనంబు లాచరించి మహనీ యం బగుభోజనం బొనర్చిన సంతృప్తిం బొంది యవ్విదేహపతికి నాసన్నం బగునుచితాసనంబున నాసీన యై యుండి యాతండు ముక్తుం [1]డగుగామి గనికొను తలంపున నిజానుభావంబున నతనిచిత్తంబు ప్రవేశించి మారవికా రంబు భావించి. 171

క. తనలోచనదీప్తుల న, మ్మనుజపతిమొగంబునందు మల్లడిగొనఁ జే
సిన నమ్మహాత్ముఁ డప్పు,డ్మనయనతలఁ బెఱిఁగి జనితమందస్మితుఁ డై. 172

ఆ. ఎచటనుండి యెచటి కేఁగెద వెవ్వరి, దాన వేమివెంటఁ దగిలి నడతు
సుదతి నాకుఁ జెప్పు మని యట్టు లుండె నా, మాట లీవు విను సమాదరమున.

సీ. పంచశిఖుం డనుపరమమునీశ్వరుశిష్యుండ నతనిచే శిక్షితంబు
గమలాక్షి సాంఖ్యయోగక్షితిపాలనంబులఁ ద్రివిధం బగుమోక్షధర్మ
మట్లు గావున సంశయము లేక ముక్తకామస్థితి నమ్మూఁడుమార్గములను
నడచి పరంబున కెడపడ కుండుదు ముక్తి వైరాగ్యకమూల సూవె

తే. విను విరక్తి దృఢజ్ఞానజనిత గాన, దీపితజ్ఞానమున విరక్తియు ధరింపఁ
బడిన బుద్ధి నిర్ద్వంద్వతఁ బరఁగు నింటి, యంద నిల్చి నిస్సంగుఁడ నై చరింతు.

క. వనితా చందనమునఁ బూ,సినఁ గత్తిని వ్రేసినను సుచిత్తత నా క
జ్జను లిరువురయందును సరి, కనకము లోష్టమును సమముగాఁ గనుఁగొందున్.

తే. జ్ఞానమును గర్మమును రెంటిసంగమంబు,నిష్ఠలుగ మోక్షవిదులు వర్ణింతురాత్మ
శాస్త్రములుగని మద్గురుశాసనంబు, సుగమపథమువృతీయంబు సూవె యబల.

---

1 దగుటయుం గామియు.

ఆ. కీడు గని యొకండు గృహధర్మ ముడిగి స,మాశ్రయించు నాశ్రమాంతరంబు
దాన సంగ ముడుగఁ గానేర దది యొల్ల,మియును వలపుగాన మీననయన.
క. దండముఁ గాషాయంబును, ముండితయుఁ గమండలువును మోక్షు మొసఁగ వె
ట్లొం డేని లింగములకు న,ఖండజ్ఞానప్రదత్వకలనము గలదే. 178
క. మగువా దుఃఖము శిథిలం, బగు నని లింగములు దాల్తు రమ్మెయి లే దె
[1]ట్లు గొడుగునందుం గావున, వగవఁగ మోక్షదముగాఁగవలయుఁ గొడుగున్.
ఆ. జ్ఞానముననకాని మానిని లింగమా,త్రమున ముక్తి యగునె రాజ్యబంధ
రాగబంధనిఖిలభోగబంధములఁ బ్ర,జ్ఞాసిఁ దునిమినాఁడ నది గతముగ. 180
వ. ఇట్లు ముక్తుండనై యున్న నాయెడ ముక్తత్వాముక్తత్వంబు లారయ వేఁడివచ్చి
మచ్చిత్తంబున మెత్తన చొచ్చి తదియ ప్రయోజనం బట్లుం గాక. 181
తే. బ్రాహ్మణివి యోగినివి పరభార్య వబల,[2]భర్తప్రోషితుఁ డేను నృపాలసుతుఁడ
వినుము గృహమేధి నాచారఘనుఁడ నిట్టి, నేను నీవు రమించుట నింద దేదె.
వ. స్వతంత్ర వై నీవు చేసినయీయవినయంబున నెయ్యది వాటిల్లిన నది నీయంద
నిలుచుం గాక యని పలికి వెండియు. 183

క. నావలని రాగమున నే, నీ వి క్షితి నను గెల్చునిపుణతకుం గా
కీవేడసూయల నిప్పుడుఁ, బోవిడువవు యోగశక్తిపొలుపుకలిమి నే. 184
క. నిను డాఁచి కుటిలభావం,బున దుష్టచరిత్ర వైతి ముక్తుల తెఱఁగే
వనిత యిది యే బయలుపఱి,చిన నైనను మానవలదె చెన్నఁటిచూపుల్. 185
క. అని తనవైరాగ్యంబును, ఘనబోధముమహిమయుం బ్రకాశింప మనం
బున సరకుగొనక యిట్లు,వ్వనితఁ బలికి యన్నరేంద్రవర్యుఁడు మఱియున్. 186
క. తను వొప్పు నవి యౌవన,మును నూతన మిట్టినీవుఁ బోలఁతి యోగం
బున నింత వొరవ యెమ్మెయిఁ, బనుపడియెం జెపుమ దాఁపఁ బని లే దింకన్.
వ. అనుడు. 188

క. తను సరకుసేయ కిట్లు,జ్జననాథుఁడు పలుక నవ్వచనములు దెలియన్
విని సులభ చతురముగ ని,ట్లను నించుక గొంకు లేక యవ్విభుతోడన్. 189
క శ్రోతకుఁ దనకుం బ్రియ మగు, నేతెరువున నట్టిమెయి సమీరిత మైనం
జూ తగువాక్యం బది నృప,సూతి వెఱపలుకు బాలిశులచొప్పరయన్. 190
వ. భవదీయవాక్యవైదగ్ధ్యం బట్లుండె నీవు నన్నెవ్వరిదాన వెచ్చటనుండి
వచ్చి తని తొలుత నడిగి తవహితుండ వై వినుము చెప్పెద. 191

జనకుని ప్రశ్నంబులకు సులభ ప్రత్యుత్తరంబు లిచ్చుట.

క. విను పాంసూదకములచా,డ్పున జతుకాష్ఠములభంగి భూతంబులకున్
మనుజేంద్ర కలుగుఁ బొందా, వని నన్యోన్యసమధీనభావము గలదే 192

---

1 ట్లుఁగొఱఁ దగదుగావున, వగవను మోక్షదముగాఁగవలదేఁగొఱన్. 2 భర్తృప్రోషితవేను.

ఆ. ఒక్కమేనియంద యుర్వీశ పంచభూతములు దశమితేంద్రియములు మనసు
బుద్ధియును బ్రధానమునుగలవివియొక్కఁ,డొక్కటియవియె యేలయొండుసెప్ప.

వ. నిక్కంబునకు నెవ్వరు నెవ్వరివారుం గామి దెలియవే యని పలికి వెండియు.

తే. సకలలోకములను సదశ్వంబుకరణి, ధావనము సేయుచుండుఁ బ్రధాన మింత
యెఱిఁగి జననాథ యెవ్వరినెచట నుండు,వారలను వారమమ్మాటవలనుసెపుమ.

తే. నీవు నీయందు నినుఁగను నెఱియయొపుల, యందుఁగానంగపలవదేయధిపతన్ను
నొరుల నొక్కటిగాఁజూచుపురుషుఁడెచట,మీరలుండుదు రెవ్వరివారలనునె

తే. అరులు మిత్త్రు లుదాసీను లనుచు సంధి,విగ్రహాదిషడ్గుణములవెరవు లోకరుఁ
డలవరించుచువిజయంబునాసపడుచు, నుండునటముక్తిలెఱిఁగిటులున్నె యనయ.

ఉ. కావున నీవు ముక్తుఁడవు గా విటు గాకయు నిన్ను ముక్తుఁగా
భూవర చూచె దిక్కులఁకబుద్ధులు సెప్పి తగం దొలంగఁగాఁ
ద్రోవఁగ బాడి [1]బంధులకు దుర్గతి పుట్టినయట్టిమర్త్యు వా
రేవిధి నైన మందు లిడి యొప్పటిబుద్ధి ఘటించుచాడ్పునన్. 198

వ ఏ నెట్లు ముక్తుండఁ గానం టేని విను మింకనుం జెప్పెద. 199

సీ. వర్గత్రయంబునవలనను సప్తాంగములయందుఁ జిత్తంబు మెలఁగుచుండ
రాజులు మజ్జనభోజననిద్రావసరములు లోనుగా జనులు సేయు
విజ్ఞాపనము విని యాజ్ఞాపనం బొనరించుచు మంత్రులుఁ బ్రేమపాత్ర
తరుణులు నస్వతంత్రతఁ జేయ నర్థుల [2]కొసరితిండియు ధనగుప్తిమీఁది

తే. భరముఁ దమలో విరోధులై పట్టి మనసుఁ
జిక్కువఱుపంగఁ బెక్కండ్రు సిరికి నడువఁ
బరిహరించుచు బహుదుఃఖపరులు నల్ప
సౌఖ్యులును నగు చునికి రాజ్యంబు తెఱఁగు. 200

వ. వారలు ముక్తులు గామి దెల్లం బది యట్లుండె నీకు విశేషించియు. 201

చ. సదయమనీషఁ బంచశిఖసంయమి మోక్షము దెల్పె నంటి నీ
హృదయము నాదుచొచ్చుటకు నెంతయు రోసితి ముక్తుచందమే
యిది నిరపేక్షుఁ డైనవిను మెయ్యది యొట్లయినం బ్రశాంతిసం
పద నొకయింతయుం గలఁగఁ బాఱక యుండఁడె నిర్వికారుఁడై. 202

క. విను శూన్యస్థానంబున, నునికి యతికిఁ గృత్య మగుట నుర్వీశ్వర ము
క్తునిమానసంబు శూన్యం, బని చొచ్చితిముక్తి లేమి సది దప్పయ్యెన్. 203

వ. అట్లుంగాక. 204

ఆ. కాలుఁ జేయు మొదలుగాఁ గలనాయంగ,కములలోన నిన్నుఁ గలయ దొకటి
యేని రిత్త యిప్పు డేటికిఁ గటకటం, బడుచు నిట్లు దూరఁ బలికి తధిప. 205

---

1 బంధు లోకదుర్గతి...దా, రేవిధి. 2 కొసఁగి తిండియు; కోసి తిండియు.

వ. అని యమాత్యులదిక్కు సూచి. 206

ఆ. వీరు పెద్దవారు వీరలు విన నిట్టి, తులువమాట లాడ దొరకుఁ దగునె
యెదిరిఁ దూలపుచ్చుకే మంచితెరవు గాం,భీర్యహాని దలఁచు పెంపు లేదె. 207

క. వనితలపురుషులయెడఁ బుట్టినయది పెల్లివిరిసేఁత డిమ్మరితన మె
ట్టినికృష్టం బై నను ని,ప్పనికిఁ జొరఁడు దగునె యిది నృపాలసుతునకున్. 208

చ. బిసరుహపత్త్రలగ్నజలబిందువుచాడ్పున సంగవర్జితో
ల్లసనమునన్ వసించితి నిలావర నీమది నిట్టిదానిఁగాఁ
బొసఁగ నెఱుంగ వైతి నను బొంకగు టెప్పుడియో విముక్తిచొ
ప్పు సదయవృత్తి నీకు మునిపుంగవు చెప్పుట మాట లేటికిన్. 209

క. నీవు గృహధర్మపరతయుఁ, బోవిడిచితి నీకు మోక్షమును విదితముగా
దేవలనికిఁ గా కిట్లు ధ,రావర మిథ్యాప్రబోధరతుఁ డై తరయన్. 210

క. ముక్తులు ముక్తులఁ గలయుట, యుక్తమయదినభమునభమునొందు తెఱఁగు నీ
ముక్తత బొంకని దీనిని, సక్తతగా నీవు గనుట సాలదె తెలుపన్. 211

వ. మనము ముక్తులము గాకున్నను మనకు సాంగత్యంబు గలుగుట నింద్యంబుగా
దెట్లంటేని. 212

సీ. నిఖిలజనశ్రోత్రసుఖకరం బగుచరిత్రమునఁ బెంపారెడు ప్రధననృపతి
కులమునఁ బుట్టితి సులభ నాపేరు మత్పూర్వులు శతశృంగమునను ద్రోణ
మునను శక్రద్వారమున మహాధ్వరములు సేసిరి విను పాకశాసనుండు
దమపాలి కేతెరఁ దద్గోష్ఠిఁ బరమార్థచింత సేయుదురు భూకాంత యేను

తే. నాకు నెన గ్గైనపురుషుండు లేకయునికి, మోక్షధర్మప్రవర్తనమునఁ జరింతుఁ
గాన నీచూచువర్ణసాంకర్యమస్మ,దీయసాంగత్యమున లేమి దెల్ల మరయ. 213

క. నను డాఁప నేల బొనం,గనియెడునది గలదె ముక్తి గలదో లేదో
జనకున కరసెదఁ గా కని, చనుదెంచితిఁ దప్పె యది విచారింపంగన్. 214

క. అని యిట్లు పలుకుపలుకులు, విని పలుకక యున్న జనకవిభునాననముం
గనుఁగొని సులభ నగుచు ని,ట్లనియె నతనితోడఁ గౌరవాన్వయముఖ్యా 215

తే. అగ్ని వెచ్చనో చల్లనో యని మనమునఁ,గరముసందియ మందుటగాదె నిన్ను
నధిప ముక్తుండవో కావో యనితలంచు,టది మదీయబాలిశభావమనితలంపు.

చ. జనవర నీసుభాషల నసత్య మొకండును లేదు నీవు స
న్మునిగణకీర్తనీయుఁడవు మోక్షము నీ కఱచేతిలోనిదై
యునికి దృఢంబుగాఁ గనియు నొండొకచందము మాటలాడితిన్
నిను [1]నగుపింపఁగా వలసి నీదగుమన్నన శంక వాసినన్ 217

క. అవియెల్ల నసత్యంబుల, యవనీశ్వర యరయ వచ్చు టది యొక్కఁడు ని

1 అ. ప్ర. నగియింపఁగా.

క్కువ విూయపరాధము భవ,దవిరళసౌజన్యమగ్న మగుఁ గాక తగన్. 218

క. సులభానామము సంసృతి, పొలమొల్లక తిరుగుటయును భూలోకవరా
కలరూప నేఁటి కిచ్చుట, నిలిచెద నీవు మునిసేవనీయుఁడ వగుటన్. 219

తే. అనినఁ దానును మంత్రులు నవ్విభుండు, సులభఁ గొనియాడె నాఁడెల్ల నలఘుగోష్ఠిఁ
బ్రియము రెట్టింపన య్యోగినియును దారు, నెమ్మి నొక్కఁడై యుండిరి నృపవరేణ్య.

వ. మఱునాఁ డజ్జనపతి యనుమతిసేయ నమ్మహానుభావ నిజేచ్ఛం జనియె నని చెప్పిన నప్పారవోత్తముండు ప్రమోదాయత్తస్వాంతుం డయి శాంతనవుని తో శుకుని కెవ్విధంబున వైరాగ్యంబు సొప్పడియెం జెప్పవే యనుటయు నతం డా ధర్మసుతున కిట్లనియె. 221

వేదవ్యాసుఁడు శుకున కుపదేశించిన వైరాగ్యప్రకారము.

సీ. ప్రాకృతజనులవర్తనముల వెంటఁ జిత్తమున జరామరణములకలిమి
దలఁపక యేమఱి మెలఁగెడుశుకుఁ జూచి విపులధర్మజ్ఞాననిపుణధిషణుఁ
డైనవేదవ్యాసుఁ డాతని కిట్లను మనసు నింద్రియములు మర్దితములు
గాఁ జేయు ముత్పథగాములు గా నీకు మక్రోధసత్యశమార్జవములుఁ

తే. దపము దమము నహింసయు ధర్మమునకు
నాకృతులు వీనిఁ బాలింపు మాఁకలియును
నీసువట్టును దగియెడు నెఱి నడంచి
దేవతాతిథిశేషోపజీవి వగుము. 222

క. నుసువున నొనరించినపం,జరంబులో నున్న పులుఁగు చాడ్పున మేనం
బురుషవర జీవ ముండుట, పరికింపక యేమఱంగఁ బాడియె నీకున్. 223

తే. ఎన్నికొనుచుండఁ జనుచుండ నేఁడు లివ్వి,ధమున నాయువు దొడ్డొడఁ దఱఁగి జీవ
హాని వాటిల్లఁ గాఁ బుత్ర యనవధాన, నిద్రమోహితుఁడై యున్కి నీకుఁ దగునె.

క. విను మాంసశోణితవివ,ర్ధన మగు నైహికమునందుఁ దత్పరులు పరం
బని యొకటి కలిమి దలఁపరు, గొనరు బుధులమాట నాస్తికులు వినయనిధీ. 225

తే. బుద్ధిమంతుల తెరవునఁ బోక యుత్ప
థప్రవర్తులనడచు పథంబునందుఁ
జనుట విను మప్పటికిఁ జూడఁ దనకుఁ జాల
నించి యుండు నాపద యొనరించుఁ బిదప. 226

చ. తనతనధర్మముల్ నడపి దానన సంతస మంది శాంతభా
[1]వనరతి నుండువారిఁ గని వారలచెప్పెడుధర్మవృత్తి ని
చ్చనయుఁ గ నూఁది సత్పదముఁ జెందుట కెక్కుడు పొత్తినూలి [2]ప్రు
వ్వనెనయుఁ గాకు బంధకుఁ డవుం దన కజ్ఞుఁడు దాన [3]యమ్మెయిన్. 227

1 వనిరతి. 2 పు,రువ్వన కెవ గాకు. 3 యెమ్మెయిన్.

తే. అస్థిరేంద్రియసలిలమయంబుఁ గామ,రోషదారుణగ్రాహప్రదూషితంబు
నైనసంసారసాగర మతులధైర్య, పోతపాత్రిక నిస్తరింపుము కుమార. 228

క. కామాదితృప్తుఁడై నరుఁ, డేమఱి యుండంగ గొఱియ నెత్తైడుపులియు
ద్దామత మృత్యువు గొని చను, నామూఢునియట్లు గాకు మతులవివేకా. 229

తే. బ్రాహ్మణత్వంబు గడు దుర్లభంబు దాని, నెట్టకేలకుఁ గని[1]కడ యెద్దఁ జేయ
వలదె తపము దమంబు నిశ్చలవివేక, సంపదయునూఁది నరుఁడుదుస్సంగముడిగి.

క. విను విప్రశరీరము సుఖ,మునకే బహునియమదుఃఖముల నిహమునఁ జెం
దను నిత్యసౌఖ్యముం బర,మునఁ బొందను బుట్టెఁ గాక బోధప్రవణా. 231

క. బలితపుటురి గ్రామంబున, నిలుచుట యాఁజ్జు ద్రెవ్వ నీలిగి సుమతుల్
వెలుడి చని సుఖు లగుదు ర,వ్వల నెఱుఁగరు పడుదు రంద వత్స దురాత్ముల్.

తే. తాను దెగునేని బాంధవదారపుత్ర, మిత్త్రు లనునజ్జనంబు లేమిటికి విగత
చింతుఁడై గుహసొచ్చి [2]యశ్రాంతబుద్ధి, దడవి కానంగవలవదె తన్నుఁ దాన.

తే. జరయు మరణంబుమర్త్యునిజన్మమాది, గాఁగఁ బెనుపెంటఁదగులు[3]నగ్గంబువేచి
యెల్లి సేసెద ననక మే లిపుడ చేయు,తనయ వార్చునె మృత్యువుజనులపనులు.

ఆ. ఆశ్మశానగమను లంతియ చుట్టంబు, లగ్నిఁ గలపి మరలు నఖిల మైన
జ్ఞాతిజనము దీనిఁ జర్చింప కందఱు, యందు మమతఁ బెనుచు నజ్ఞుఁ డనఘ. 235

క. లోకము గాలముచే ని, ట్లాకులపడు చునికి గాంచి యధికధృతిని ధ
ర్మైకాంతకానిరూఢిం, గైకొని త్రోవంగ వలదె కాలవికృతులన్. 236

క. మానుషము దుర్లభము సో,పానం బగు నది విముక్తిపదము గనుటకుఁ
దానిఁ గని తొంటిచందము, రా నీక సముద్యమమునఁ బ్రాఁకఁగవలదే 237

క. అనఘా తపోవనమునన, జననంబును మరణదశయు సంప్రాప్తము ల
య్యెనయేని వాఁడు ముక్తుఁడె, మనంబు బహుకామవికృతి మగ్నం బైనన్.

తే. భోగములు సంపరిత్యక్తములుగఁ జేసి, కేవలాంగుఁ డై నిర్మలభావయుక్తిఁ
దపము గృహమున[4]నేనియుఁ దత్పరతఁ జ,రించి సంసారజలధిఁ దరించునరుఁడు.

క. విను దారపుత్రమిత్త్రులు, పనిరి కొడుక మున్ను చనినజన్మంబుల నీ
కును వారు వారలకు నీ,వును మఱుపుట్టువులఁ గొఱ యవుట గల్గెనొకో. 240

ఆ. ఏన కలను నాకు నెవ్వరివానిఁ గా, నాత్మఁ దలఁతు నన్ను నట్టివాని
నెందుఁ గానఁ గాన యెవ్వరివాఁడను, గా ననంగ వలదె మానసీయ. 241

క. దారాపేక్షం గష్ట, ప్రారంభముఁ బూని యిహమునందుఁ బరమునన్
వారని సంక్లేశంబుల, గూరు నరుఁడు దానిఁ జేయ గొనకొండ్రె బుధుల్. 242

చ. ధన మది యేల భోగమును దానము లేదగు నేని శత్త్రుమ
ర్దన మొనరింపఁ డేని బలదర్పము లేల సధర్మవృత్తికిన్

1 కరపేదఁజేయ. 2 నిశ్చింతబుద్ధి. 3 నంగంబు. 4 నేనిఁ దత్పరతనాచ.

గొనకొనఁ డేని విన్కి మునికుంజర యేల జితేంద్రియుండు గాఁ
డనఁ జను నేని నాత్మవిధ మారయు [1]నాక్రమ మేల చెప్పుమా. 243

క. అని యి ట్లుపదేశించిన, విని శుకుఁడు విముక్తిమార్గవిదుఁ డై చనియె౯
జనకుఁ దొఱఁగి నిశ్చలదీ,పనిభాత్ముం డగుచుఁ గురునృపాలవరేణ్యా. 244

క. అనిన విని దేవతటినీ,తనయునితోఁ బాండురాజతనయాగ్రజుఁ డి
ట్లనుఁ బ్రీతియు వినయము నా,ననమునఁ దళుకొత్త నరతనయవంశవరా. 245

భీష్ముఁడు ధర్మరాజునకు శుకునిజన్మప్రకారంబు సెప్పుట.

వ. కృష్ణద్వైపాయనపుత్త్రుం డనుమాత్రయ కాని శుకునిజన్మంబు దెలియంగను నతని తల్లిని నతండు బాల్యంబున మహానుభావుం డగుటకుం గతంబును నతండు సిద్ధిఁ బొందినభంగియు నెఱుంగ నవి యెల్ల నెఱింగింపుము. 246

సీ. అనవుడు నతఁ డిట్లులను నాతనికిఁ గర్ణికారవనం బనఁ గలదు మేరు
తటమున నం దద్రితనయయుఁ దానును పశుపతి లీలమైఁ బ్రమథగణము
గొలువ నుండఁ దనూజుఁ గోరి వేదవ్యాససంయమి దత్ప్రదేశమున యోగ
బల మూర్జితముగఁ దపం బొనరించె యోగమునకు రాజసూయములు నశ్వ
ఆ. మేధములును నపరిమితములైనను సరి,గావు సూవె వినుము కౌరవేంద్ర
తత్తపోవిశిష్టతకు మెచ్చి శివుఁడు ప్రత్యక్షమై యభీష్ట మడుగుమనిన. 247

వ. అమ్మునీశ్వరుండు భక్తిసంభ్రమభరితుం డగుచు దండప్రణామంబు సేసి. 248

క. జలపవనాంబరవసుధా, నలసమవీర్యుఁ డగుపుత్త్రు నా కొసఁగంగా
వలయు ననుడు నిచ్చితి నని, పలికి చనియె నమ్మహాకృపామూర్తి నృపా. 249

వ. ఇట్లు లబ్ధవరుం డగుచు సత్యవతీసుతుం డగ్నికార్యపరుం డై యరణిపుచ్చికొని మథింపం దొడంగిన ఘృతాచి యనునప్సరోవనిత లోచనగోచరం బగుటయుఁ దానునుం గామగోచరత్వంబు నొందిన నయ్యిందువదన యమ్మునిదెలియంగెఱింగి వంచనం జిలుక యయియుండె నతండును ధైర్యం బవలంబించి యరణికార్యప్రవణుండై యుండఁ బ్రబలుం డగునంగజుచేతఁ నప్సరోరూపాతిశయసక్తచిత్తుం డైనయాసంయమిశుక్లం బయ్యరణియందుఁ బడియె నవ్విప్రుండు [2]నిర్విశంకం బగునంతఃకరణంబుతో నరణిమథనం బొనరించిన. 250

తే. అయ్యరణిఁ బుట్టి జనకసమాకృతియును
భూరికాంతియు వెలుఁగంగఁ బొలిచె శుకుఁడు
యాగకాలసుసంభృతహవిరవాప్తి
మహితతేజస్కుఁ డగుహుతవహునిమాడ్కి. 251

సీ. అపుడు మందాకిని సాకారయై వచ్చి మంగళస్నానసమన్వితుఁడుగ
నొనరించె నాకసంబుననుండి పడియెఁ గృష్ణాజినదండంబు లతనియెదుర

---

1 నాగ్రహమేల. 2 నిర్వికారం బగు.

దివ్యదుందుభులును దేవాంగనాగానములును వీతెంచె నద్భుతము గాఁగఁ
గుసుమవర్షంబులు గురిసె నింద్రాదిదేవతలు గారవమున వచ్చి రంబి
తే. కాసమేతుఁడై యేతెంచి కామవైరి, యతని నుపనీతుఁ గావించె నమరనాథుఁ
డుజ్జ్వలంపుఁగమండలువొసఁగెనిచ్చి, రమరులెన్నండు మాయనియంబరములు
క. మృగపక్షిసమూహము లం, దగఁ గల్గుచరాచరముల దివ్యప్రభవుం
డగుశుకునిపుట్టువ నర్చెం, బ్రగాఢతమసంప్రమోదభరితంబులు గాన్. 253
క. జనియించినమాత్రన య, మ్మునిపకిశోరమును వేదములు వొందెను ద
జ్జనకుని మునుపొందినతెఱఁ, గున నబ్బాలుఁడు వరించె గురుఁడుగ ధిషణున్.
వ. ఆచారపరిపాటి యవలంబించి యిట్లుపాధ్యాయవరణంబు సేసి. 255
తే. అతఁడు సదివింప వేదవేదాంగధర్మ
శాస్త్రరాజనీత్యాదికసకలవిద్య
లును గ్రమంబునఁ జదివి యమ్మునికుమారుఁ
డచ్చటన యుండె వ్రతచర్యలందుఁ దగిలి. 256
వ. దేవతలకు లోనుగా మంత్రణీయుండును మాననీయుండును నగుచు నట్లుండు నయ్యాగ్రణేయుండు నిజాశ్రమంబున నున్న తండ్రి పాలికిం జనుదెంచి తదనుసరణ ప్రక్రియం బ్రవర్తించునెడ నచ్చేరువం జరియించుమునికుమారులతోడి యాటలు మఱిగి లోకంబుతోడిపాటిదగ్గై యాత్మానుసంధానంబు సేయ లేక మెలంగుచున్నంజూచి యాసత్యవతీసుతుండు సాంఖ్యయోగశాస్త్రంబు లతనికి నధిగతంబులు గావించె మఱియు దేహంబునందలియహంకారంబంతయు బంధులవలని మమతయుం బాయునట్టివాక్యంబు లుపదేశించె దానం బ్రబోధం బుదయించుటం జేసి యమ్మహామతికి బ్రహ్మచర్యగార్హస్థ్యవానప్రస్థధర్మంబు లనునాశ్రమంబులు మూఁటను బుద్ధిరమింపదయ్యె నయ్యుపరమపరుం డప్పారాశర్యుతో మోక్షప్రదం బెయ్యది దాని నెఱింగింపవే యనుటయు. 257
ఆ. అతఁడు మోక్షదర్శియగుట నిరూపించి, యమ్మహామునీంద్రుఁ డతనితోడ
వత్స కానఁ బొమ్ము వైదేహుఁ డగుజన, కక్షితీశువినయగౌరవమున. 258
క. గగనంబునఁ జను టుడుగుము, తగంగఁ బాదప్రచారితన చను మిథిలా
నగరమునకు నమ్మునిమా, న్యగుణుం గను మోక్షధర్మ మతఁ డెఱిఁగించున్.
క. ఆరాజన్యునెడ నహం,[1]కారిత మమకారితయును గర్తవ్యముగా
దేరికి నైనను బూజ్యుం, డారయ నాతఁడు వినీతియ తగుం జుమ్మీ 260
ఆ. అనిన నట్లకాక యని మేరుముఖనగం, బులు ననేకనదులుఁ బలుదెఱఁగుల
దేశములను వివిధతీర్థంబులును జూల్కఁ, గడచి వచ్చె భరతఖండమునకు. 261
వ. వచ్చునప్పు డెయ్యెడ నేపదార్థంబులఁ జూచినం జూడనివాఁడపోలె వచ్చె నిట్లు

1 కారము మమకారరహితకర్తవ్య.

వచ్చి విదేహాజనపదంబు సొచ్చి మిథిలాపురంబు నుపవనంబు దఱిసి చని తదీయ
ప్రాకారద్వారదేశంబు సేరిన సమయంబున. 262

తే. ద్వారపాలు రచట వారింప శాంతిమై, నూర కున్నఁ జూచి వారు వెఱచి
లోని కెఱుక చేసి లోఁగుచు వారు ద, న్ననుప నరిగె నృపగృహంబు సేర 263

క. అచటఁ బ్రతిహారు లాఁగిన, నచలితశమవృత్తి నుండె నవ్వేత్రధరుల్
ప్రచలితమతులై యాంతెఱఁ, గుచితంబుగఁ జెప్ప నృపతియుఁ బురోహితునిన్.

తే. అరయఁ బుత్తెంచె నాతఁడు నరసి పోయి
నిజ మెఱింగింప భక్తివినీతిసంభ్ర
మములు ముప్పిరిగొనఁగ నమ్మనుజనాథుఁ
డఖిలమంత్రులు బుధులుఁ దో నరుగుదేర. 265

చ. శిరమున నర్ఘ్యపాత్ర గొని చెచ్చెర వచ్చి ప్రియం బెలర్ప న
గ్గురుసుతుఁ గాంచి యంతిపురికోటకు లోనగునొక్కసౌమ్యమం
దిరమున కమ్మునిం గొనుచు దేవసమప్రతిపత్తి నేఁగి ర
త్నరుచిరకాంచనాసనమునం దగ నుంచి సునీతపాద్యుఁ డై. 266

క. లలితాక్షతములఁ గుసుమం,బుల బూజితుఁ జేసి యర్ఘ్యమును గోవును న
క్కులపతికి నిచ్చి విధిపరి, కలనజ్ఞుం డైనయతఁడుఁ గైకొనియెఁ దగన్. 267

వ. జనకుండు సవినయంబుగా నిలుచుండి యమ్ముని యనుమతి సేసిన మఱి మహి
యందు సమాసీనుండై తానును మంత్రులు విద్వజ్జనంబులు గొలిచి యుండె
నట్టియెడ నన్నరపతిపరివారజాతం బెల్లను గౌతుకంబునం జనుదెంచి యంతంత
మ్రొక్కుచుం జూచుచుండ. 268

తే రూపవిభ్రమముల నప్సరోజనంబుఁ, గ్రేణి సేయువారాంగనాశ్రేణి గీత
నృత్యనిరతి నారాధింప నిర్విశేష, యోజితేంద్రియుఁ డై యతఁ డుండె నధిప.

చ. అతనికి నన్నపానముల నంచితభక్తి నొనర్పఁగాఁ బురో
హితు నియమించి యవ్వసుమతీశ్వరుఁ డద్దినశేష [1]యామినుల్
చతురము భక్తియుక్తమును సంప్రమదంబునుఁ గా నయించె స
స్మితమృదుసారభాషణసమీరణతం దదుపాంతవర్తి యై. 270

వ. మరునాఁ డమ్మహీపాలుండు గాలోచితకృత్యంబు లాచరించి కృతకరణీయుండు
ను సుఖాసీనుండును నై యున్న యమ్మునిపాలికి సూరిజనసమేతంబుగాఁ జని పరి
వేష్టించి యుండి కేలు మోడ్చి మీరిట విచ్చేయుటకుం గతం బేమి యని సవి
నయంబుగా నడిగిన నమ్మహాత్ముండు మాతండ్రి పంపున మోక్షమార్గబోధార్థి
నయి వచ్చితి విప్రునకుం గర్తవ్యం బెయ్యది మోక్షం బేమిటం బడయ వచ్చు
నెఱింగింపవే యనుటయు నతండు సవిశేషసమాదరుం డై. 271

---

1 యామముల్.

జనకుఁడు శుకున కుపదేశించిన మోక్షధర్మప్రకారము.

సీ. విను ముపనీతుఁ డై విప్రుండు బ్రహ్మచర్యంబు [1]వేదాభ్యసనంబు నడపి
దారసంగ్రహము సంతానసంపాదనంబును సద్ధర్మక్రియయును నొనర్చి
దేవపిత్రతిథిపూజావిధిపరుఁ డగు చుండి వనమునకు హుతవహప్ర
యుతముగఁ జని యందు నతిథులఁగొనియాడి వ్రతము [2]గషాయపక్వత నొనర్ప
ఆ. నగ్నులాత్మయంద యారోపితములుగఁ, జేసి వీతరాగచిత్తవృత్తిఁ
బరమశాంతిఁ బొంది బ్రహ్మాశ్రమపదంబుఁ, బొందువాఁడు లోకపూజ్యచరిత.
వ. అనిన విని యమ్మునివరుండు 273
క. జ్ఞానోదయ మై యుండఁగ, మానక వెండియును నాశ్రమత్రయవాసుం
డై నిలిచి తత్క్రియానుష్ఠానము క్రమవృత్తి నడపుటయు వలయునొకో. 274
తే. జ్ఞానవిజ్ఞానదృష్టి శాశ్వతికతత్త్వఁ
డయ్యె నేనియు విడువ రాదాశ్రమములఁ
గ్రమసమారూఢి యనునె వేదములు దీనిఁ
దెలియఁ జెప్పవె మోక్షవిత్తిలకజన్మ. 275
వ. అనవుడు నతం డతని కిట్లనియె. 276
తే. జ్ఞానవిజ్ఞానములు మోక్షసాధనములు, గురునియుపదేశమున నవి దొరకొనంగ
వాన మోక్షంబు గాంచినవాఁడు విడుచు, నయ్యుపాయద్వయంబు ననతులబుద్ధి.
క. లోకోచ్ఛేదముఁ గర్మ,వ్యాకులతయుఁ గాక యుండ వలయుట కై సు
శ్లోకా చతురాశ్రమములుఁ, గైకొని నడపిరి దృఢంబుగాఁ బూర్వమునుల్.
తే. అందుఁ దుద ముట్ట నడచిన నందవచ్చు
ముక్తి బహుజన్మసంసిద్ధమోక్షకార
ణముల శుద్ధుఁ డై ప్రథమాశ్రమమునయంద
కాంచు మోక్ష మొందేని నొక్కరుఁడు మునిప. 279
క. వానికి మూఁ డాశ్రమముల, లో నిలువఁ బ్రయోజనంబులుం గలవె తమో
ధీనతను రజఃపరత, న్మాన వలయుఁగాక సత్త్వనైష్ఠికమతియై. 280
తే. సత్త్వమార్గాభిరతి యాత్మతత్త్వదర్శ
నంబు గావింపఁ దనుఁ దాన నరుఁడు గాంచు
విశ్వమునఁ దాను దనయందు విశ్వమును వ
సించుటయుఁ జూచుచును ముక్తిఁ జెందియుండు. 281
వ. ఇవ్విషయంబున యయాతివాక్యంబులు గల వాకర్ణింపుము. 282
ఆ. జ్యోతి యాత్మయంద యున్నది గాన్ప శక్యము సమాహితాత్ముఁ డైనమునికి
నొరులవలనఁ దనకు నొరులకుఁ దనదెస, భయము లేక యున్నఁ బరముఁ గాంచు.

---

1 వేదాధ్యయనంబు. 2 గాషాయపక్వత.

క. కోరికయు నొల్లమియు లే, కేరూపున భూతములకు నెగ్గగు తెఱఁగుం
జేరక యకామవృత్తిఁ దఁ, పోరతి నున్నతఁడు బ్రహ్మముం బ్రాపించున్. 284
క. వినఁ జూడం బడునం దెల్లను సమతం బరముఁ గనుచు లౌల్యనిరసనం
బున సుఖదుఃఖాదిద్వం,ద్వనిరూఢుఁడు గాక యున్నతఁడు ముక్తిఁ గనున్.
క. ఇనుమును గనకము నిందయు,వినుతియుసమములుగఁగొనుచువివిధాంగకముల్
దనలోన నడఁచుకనుశము, ననువున నింద్రియము లడఁచునతఁడు గను శివున్.
వ. అని చెప్పి. 287
తే. అవ్విశేషంబు లెల్ల నీయందుఁ గలుగు, ననఘ భవదీయజనకదయాసమృద్ధి
సిద్ధదివ్యబోధంబునఁ జేసి తోఁచె, నవ్విధముకంటె నీచంద మధికతరము 288
వ. నీ వట్టిఁడ వగు టెఱుఁగవు, భావంబున సంశయమును భయమును బాల్యం
బావేశింపఁగఁ జేయ న,భావితనిశ్చయుఁడ వగుటఁ బరమమునీంద్రా. 289
క. జ్ఞానము విజ్ఞానము నీ, మానితగుణము లగు నవి సమగ్రము లైనం
గా నేరదు మోక్షపదము, గానుపు దృఢనిశ్చయుండు గా కున్నే నిన్. 290
తే. ఒక్కకొఱఁతయు లేదునీవుదితమోక్ష,బోధుఁడవు సంశయము లెల్లఁబోవవిడిచి
నిశ్చయింపుము నీ కన్న నెలవు శాశ్వ,తంపునెలవుగ విషయానికంపితాత్మ. 291

శుకుఁడు హిమవంతంబున నున్న వ్యాసునియొద్దకు వచ్చుట.

క. అని బోధించిన జనకువ,చనములు విని శుకుఁడు విగతసంశయుఁ డై శాం
తినిరూఢిఁ బరమసౌఖ్యం,బు నొంది తనుఁ దాన కనుచుఁ బోవుచు నుండెన్.
తే. మారుతముతో సమానధర్మత్వ మొంది
యతఁ డుదఙ్ముఖుఁ డై నిఖిలామరులును
మునులు గరుడగంధర్వాదులును గుహ్యకా
లమున వసియించు శిశిరశైలమున కరిగె. 293
సీ. కురువంశముఖ్య యగ్గిరి పుణ్యవిభవసమేతంబు విను మమ్మహీధరమునఁ
బరమేశ్వరుండు దపం బేక పాదస్థుఁ డై బహువర్షంబు లాచరించెఁ
బుత్రలాభార్థిత్వమునఁ గృష్ణుఁ డుత్కృష్ట నియమాచరణములు నిష్ఠ సలిపె
షణ్ముఖుం డాత్మీయశక్తిప్రభావంబు దెలిపి దేవాధికతేజుఁ డయ్యె
తే. మఱియుఁ బెక్కండ్రు మునులు సమర్థ్యలును సు
చరితముల బెంపు నొంది రా శైలమావృ
షాంకునకుఁ గూతు నిచ్చె యా గాంగయోని
యగుట నజుఁడు దదాత్మత్వ మర్థిఁ బొందె. 294
వ. అట్టిమహామహిమ గలుగునాహిమవంతంబునకు మున్న వచ్చి సుమంతువైశం
పాయనజైమినిపైలనామధేయు లగుశిష్యులం గరుణావిధేయుం డగుసాత్యవ
తేయుం డధ్యయనంబు సేయించుచుండం బుణ్యతమం బగుతదాశ్రమంబుభాను

ప్రభానిభం బగునిజకాంతివిసరంబున వెలుంగ నయ్యారణేయుం డమ్మునిపాలికిం జని తానుయోగబలంబున ననేకంబు లైనగిరిసరిదరణ్యంబులు గడచి యెందు నుం దగులుపడక కార్ముకజ్యానిర్ముక్తశరంబుచందంబున నేతెంచుటకుం బ్రీతుం డగు నప్పరాశరనందనుపాదంబుల కభివందనంబు సేసిన నతం డభినందింప నాసన్నకుమాసీనుండై జనకజననాథసంవాదవిధంబు విన్నవించి విశేషసమ్మదం బావహించె ని ట్లరణిసుతుసమాగమంబు నొంది. 295

క. అమ్మునియును శిష్యులతో, నమ్మహితాత్ము నునిచికొని యధ్యాపనశీ
లమ్మగుచిత్తముతోడ సు,ఖమ్ముండఁగ నొక్కనాఁడు గౌరవ మొప్పన్. 296

వ. కొలిచి యుండి సుమంతుప్రభృతులు నలువు రతనితో దేవా శుకుండు మొదలు గాఁ గలయే మేవురమును వేదవిషయప్రఖ్యాతి నెల్లవారికంటె నెక్కుడుగా వలయు మమ్ముంబోలె నొండ్ల నాదరాధిక్యంబున భరంపడి సవిశేషంబుగా నధ్య యనంబు సేయింప కుండుట మాకు వరం బని విన్నవించిన వీతపక్షపాతచిత్తుం డగు నత్తాపసోత్తముండు. 297

తే. భక్తుఁ డగు బ్రాహ్మణునకు వాగ్బ్రహ్మ మఖిల
మును ప్రియంబున నిచ్చుసజ్జనుని చేతి
లోనియది బ్రహ్మలోకంబు దీని మీఁద
లేప్పడఁగ నెన్నఁడును విని యెఱుఁగ రెట్లు. 298

క. వినుఁ డెల్లవారు దుర్గం,బును గడచి శుభంబు నొంది పురుషార్థములం
గనువార కాక యనియెడు, ననుగ్రహము వలదె యిట్టు లనఁ దగవగునే. 299

చ. అనుటయు వార లొండొరులయాననముల్ గనుఁగొంచు నవ్వి యి
ట్లని రటు లేనిఁ బోదుమె దయాపర శైలము డిగ్గి భూమి నెం
దును జరియించి యధ్యయనదోహలులం జదివించి యాజనం
బు నడపి నీకృపారసముపొంగు నిగుడ్తుమె యెల్లచోటులన్. 300

క. అనవుడు మున్న యిట్టు లన రైతిరి వోవఁగ నీను మిమ్ము నెం
దును గడు వెడ్డు వెట్టితిరి దోహల మిమ్మెయి నుండ జాణ లై
నను నిటు వేఱొకం డడిగి నావచనంబులు మీమనోరథం
బున కిటు సాధనంబులుగఁ [1]బోకలఁ బోయితి రంచు నవ్వుచున్. 301

తే. తమ్ము సంప్రీతిఁ గనుఁగొను నమ్మునీంద్రు
చరణకమలంబులకుఁ జక్కఁ జాఁగి మ్రొక్కి
రన్నలువురును వారల నతఁడు దీవిచి
కరుణ సిగు రొత్త బిగి యారఁ గౌఁగిలించి. 302

వ దీవించి యెయ్యది సేసిన నప్రమాదాయత్తచిత్తులరై చేయుండు త్రిలోకంబు

1 బోకులఁ బోయితి.

లందును మీకుం బ్రియం బైనచోటుల వర్తిల్లుం డని వీడుకొలిపిన జని వార లధ్యాపనయాజనవిశేషంబుల నశేషదేశంబులు నలంకరించు చుండి రట్టియెడ.

క. నారదుఁడు వచ్చి ప్రీతిం, బారాశర్యమునిఁ గాంచి బ్రహ్మనినాదం
బీ రున్నచోట లేమికిఁ, గారణ మేమియొకో యనుడు గారవ మెసఁగన్. 304

క. అతఁ డతనితోడ శిష్య, ప్రతతి యిచట లేమి యనుడు బ్రహ్మర్షివరా
సుతుఁడును [1]నీవైనను ద, ద్వ్రతంబు సెల్లించు చుండ వలదే యనినన్. 305

క. నారదునివచనములుఁ బెం,పారం గొనియాడి భువన మంతయు నాదా
పూరితముఁ జేసె నమ్ముని, సారాధ్యయనమునఁ బుత్త్రసంయుక్తుం డై. 306

వ. ఇట్లయ్యిరువురు నధ్యయనంబు సేయ మహావాయువు బెట్టువీచిన నవ్విశేషజ్ఞుండు పుత్త్రుతో ననధ్యయనసమయం బగుట సెప్పి తదధ్యయనంబు వారించి తానును నూర కున్న నయ్యారణేయుండు నియ్యత్యధికమారుతం బెక్కడిది యని యడిగిన నఖిలభూతవేది యగు వేదవ్యాసుండు దేవయానంబున విష్ణుండును బితృయానంబున భానుండును నూర్ధ్వాధోగమనపర్యాయరూపంబునం బ్రవర్తిల్లుదు రది పవనాలంబనకలితం బై చెల్లుఁ బవనుల వినుము చెప్పెద సమానుండు దైవతసంఘసంభవుం డతనికి నుదానుండును నుదానునికి వ్యానుండును వ్యానునికి నపానుండును నపానునికిఁ బ్రాణుండును జనియించిరి జగంబులు వీరిచేత సంవ్యాప్తంబులై యుండుం బ్రవహుం డావహుం డుద్వహుండు సంవహుండు వివహుండు పవహుండు పరావహుం డనం బవనులు సప్తసంఖ్యలదితిపుత్త్రు లఖిలభువనవ్యాప్తు లై చరియింతురు వారు సమానాదిపవన పంచకమహితాత్ములు వారలవలన వర్షంబులకుం బ్రవర్తననివర్తనంబులు గలుగుచుండు వివిధదైవతవిమానంబులకును మహితయానం బావహిల్లు నొక్కొక్కనాఁడు విష్ణుని నిశ్వాసవేగంబు. 307

క. అప్పవనములను గలఁచిన, నిప్పరు సగువికృతవాయు విది దీనిరయం
బిప్పుడు మహనీయం బగు, నిప్పర్వతమును జలింప నెసకం బెసఁగెన్. 308

తే. ఇట్టియప్పుడు సడివిన నెల్లభంగి, నెడరు పుట్టుఁ గావునఁ జదు వుడుగ వలసె
ననియెఁ బదపడి ప్రకృతిస్థమయ్యెఁ బవన,మఖిలభూతంబులకు సౌఖ్యమావహిల్లె.

వ. స్నానకాలం బయ్యె నని పలికి పుత్త్రునకు నీవు సదువుచుండు మని చెప్పి యప్పారాశర్యుం డాకాశగంగా[2]ప్రపాతప్రదేశంబునకుం జనియె నయ్యారణేయుండును నారదుం డాకర్ణింపఁ గొంతసే పధ్యయనంబు సేసిన నద్దేవముని మెచ్చి యతనితో నీకు మే లొనర్చెద నిష్టంబు సెప్పు మనిన నతం డీలోకంబునం బుట్టినవానికి హితం బెయ్యది దానిం జెప్పవే యనుటయు నమ్మహాత్ముండు దొల్లి సంయములకు సనత్కుమారుండు సెప్పినవాక్యంబు లేతత్ప్రయోజనంబు లయియుండు వానిం జెప్పెద విను మని యి ట్లనియె. 310

---

1 నీవును నైనను, వ్రత మని సెల్లించు. 2 ప్రవాహప్రదే.

నారదుఁడు శుకున కుపదేశించిన తత్త్వప్రకారము.

తే. తపము సత్యంబ కన్ను విద్యయ సుఖంబు
విడువ దుఃఖంబు రాగంబ వినుఁడు నరుఁడు
ముక్తి కుత్సహింపక భవసక్తుఁ డైన
నొందుఁ బుట్టువునం దది యొంద రాదు. 311

క. ఆరయఁ గామముఁ గ్రోధము, వైరులు ముక్తి కవి రెండు వారించిన సం
సార మనాకారం బగు, నేరిమి యొం డేల ముక్తి నెలవు గనుటకున్. 312

క. అపరిగ్రహసర్వారం,భపరిత్యాగములు గలుగుపండితునకు దుః
ఖపుఁ దెరువు వాటిలదు మో,క్షపదము [1]సొప్పడి తదాత్మకసుఖం బొందున్. 313

క. భూతంబుల దర్శింపమి, భూతాస్పర్శనము భూతముల [2]యెడ సంభా
షాతరలత నొందమి సూ, రే తెరువు విమోక్షసుఖగరిష్ఠత వడయన్. 314

ఆ. హింస లేక యునికి యింద్రియజయము నై,రాశ్యముచపలత్వమనుగుణములు
నాల్గుఁ గలుగునట్టినరునకుఁ గరతలా,మలక మంతరాత్మమహిమ యెల్ల. 315

క. అమ్మునిపతివాక్యములవి,ధమ్మిది దీనిం బ్రగాఢతత్త్వరతం జి
త్తమ్మున నిడి తెలిసి నడవు, నిమ్మెయి సమకూరు నీకు నిహపరసుఖముల్. 316

వ. అని చెప్పి వెండియు. 317

ఆ. పుత్త్రదారబంధుమిత్త్రసక్తుఁడు రొంపిఁ, బడినగజమునట్ల యొడరు నొందు
భోగజాలపరుఁడు వాగురాజాలసం, పతితమృగఝషములభంగిఁ దలరు. 318

వ. ధర్మాధర్మంబులును సత్యాసత్యంబులును దొఱంగ వలయుఁ దొఱంగు టెట్టు
సొప్పడునం టేని. 319

సీ. విను మధర్మం బహింసనమున నెడలు ధర్మంబు సంకల్పవర్జనముచేత
నవ్వ్యాప్తిఁ బొందు సత్యాసత్యములు బుద్ధిఁ గొని త్రోవ నగు నని మునివరుండు
మఱియును జెప్పు నాత్మవిభావనంబున బుద్ధి విలీనతఁ బొందు శోక
భయహేతువులు నిచ్చఁబడి వేలు వాటిల్లుఁ బండితుం డందుఁ బొందఁడు భూత
తే. ములును నింద్రియములు నొక్కప్రోవుగట్టి,యున్న వీనికి వగఁబొందుటూరివారి
కొలఁదియు నెడగుల కెల్లఁ దా నుమ్మలికము, గట్టికొని కుందునట్టులుగాదె వత్స.

చ. అన విని సంశయం బుడివి యమ్మునితో నరణీతనూజుఁ డి
ట్లను భవదీయదివ్యవచనామృత మాని యరోగ [3]చిత్తతం
గని కృతకృత్యతం బొరయఁ గాంచితిఁ బొందెద యోగసిద్ధి సూ
ర్యునిమహితప్రసారమున నూని సమస్తము డిగ్గఁ ద్రావెదన్. 321

క. అని పలికి యమ్మునీశ్వరు, ననుజ్ఞ గొని తండ్రికడకు నరిగి వినతుఁ డై
తననిశ్చయంబు సెప్పిన, విని యతఁ డల రెం దదీయవిజ్ఞానతకున్. 322

---

1 సొప్పడఁ దదాత్మసౌఖ్యం బొందున్. 2 గెడ. 3 చింతతం.

ఆ. సంప్రమోద మందు సాత్యవతేయునిఁ, గని ప్రదక్షిణంబు గాఁగ వచ్చి
నరుగ నుత్సహించె నారణేయుఁ డపు డాని, గాంచి వత్సలత్వగౌరవమున. 323
వ. ఆబ్రహ్మర్షిసత్తముండు. 324
క. ప్రమద మెనర్చెదు నానయ, నములకు నంత కటు నిలుము నాఁగా నిస్నే
హము నిస్సంశయముం దన, యమలమతిం బల్లవింప నాశుకుఁ డరిగెన్. 325
ఆ. జనకు విడిచి యిట్లు సని సిద్ధచారణ, సముదయోపసేవితమును యోగ
సేవనార్హవిధమునై వెలుఁగొందు కై, లాసశిఖరితట మలంకరించె. 326
సీ. వినుమందు సమము వివిక్తంబు నగుచోటఁ బ్రాఙ్ముఖాసీనుఁడై పరమయోగ
రతిఁ బదప్రభృతిగాత్రములఁ గ్రమంబుగ నాత్మధారణము సేయంగ నంత
నినుఁ డుదయించినం గని పాణిపాదసంయమ మొప్ప నద్దేవు నాశ్రయించి
నిర్విషయం బగుసర్వాత్మతత్త్వంబు గాంచి విశిష్టయోగక్రమంబుఁ
తే. బొంది నారదముని యలవోక యచటి, కరుగు దెంచిన వినతుఁడై యాత్మయోగ
సిద్ధి యెఱిఁగించి నీకృపఁ జేసి తెరువు, గంటి నరిగెద విగతసంగత్వ మొంది. 327
క. అని పలికి విమలయోగం, బున నాకసమునకు నెగసి పోయె గరుత్మం
తుని భంగినపుడు సాధ్యులు, మునులుం గనివిస్మయమున మునుఁగుచుఁ దమలోన్.
తే. అచిరకాలంబునన యమ్మహాత్ముఁ డిట్లు, యోగసిద్ధిఁ బ్రాపించునె యుల్ల మెంత
నిర్మలమొ పితృభక్తివినిశ్చలత్వ, [1]సంపదన చూపె యీతఁడీ పెంపు వడసె.

వ్యాసుఁడు వెనుకొన శుకుఁడు యోగమార్గంబున నదృశ్యుం డగుట.

వ. అని మఱియు ననేకభంగులం బ్రస్తుతించుచుండి రట్టియెడ శుకుండు మృగపక్షి
శైలసరిత్సరసీతటగుల్మలతలం గలయం గనుంగొని మాతండ్రి నావెనుకం జను
దెంచి నాదగు పేరం బిలిచెనేని మీ రెల్ల నో యన వలయుం జుండీ యనిన నవి
యట్లచేసెద మనియె నాబ్రహ్మర్షివరుండు దమోరజస్సత్త్వంబులం గ్రమంబున
డిగ్గఁద్రావి యుత్తరాభిముఖుండయి పోవ నొక్కమహాపర్వతంబు శృంగంబులు
రెం డత్యంతపీతశ్వేతంబులై మేరుహిమవంతంబులం దెగడుచుం గవిసి యనేక
యోజనాయామవిస్తారంబులు గలిగి మార్గంబున కడ్డపడి యుండె నతండ ప్రతి
హతగమనంబునం జన నవి దుత్తుమురై రాలె నద్భుతభంగి యగు నాసిద్ధపుం
గవుపైఁ బుష్పవర్షంబు గురియుచు నమరగణంబు బహువిధంబునం బ్రణు
తించె నప్పారాశర్యపుత్త్రుం డయ్యెడం బ్రవహించు మందాకినిమీఁదం జదలఁ
జేరువం జనియె నట్లు సనుసమయంబున. 330

తే. నగ్నలై యప్సరస్స్త్రీజనములు సలిలఁ, గేళి సలుపుచు నుండి శంకింప కమ్మ
హాత్ముఁ [2]గనుఁగొనుచెప్పటియట్ల నిర్వి, కారవృత్తిఁ బ్రవర్తించిరి కౌరవేంద్ర. 331
వ. అయ్యవసరంబున సత్యవతీసుతుండు నిజసుతు వెనుక మహాయోగగమనంబు

1 సంపదనొ. 2 గనుఁగొని యెప్పటియట్ల.

నై కొని తగిలెనంతకు న[1]య్యారణేయుండు వాయుపథం బతిక్రమించి సర్వ
భూతాత్మకుం డయ్యె నప్పుడు. 332

తే. వెనుక నరుగుచు నున్న యవ్వేదమూర్తి,తోడసిద్ధచారణులు దత్సుతుండుశైల
శృంగవిధ్వంసియైపోక సెప్ప నెలుఁగు, పెంపు మిగులఁ శుకాయని పిలిచెనతఁడు.

వ. పిలిచిన నాసర్వగతుండు [2]నిజప్రకారం బంతర్హితం బగుటఁ దేటపడ బయల
నో యనునాదంబు నిగుడునట్లు సేసెం దదనంతరంబ. 334

తే. సకలజంగమస్థావరసమితు లెల్ల
నో యనిన సద్భుతం బెడ్డ నుద్భవింప
సత్యవతికొడుకు కొడుకువిశాలమహిమ
దెలిసి యప్పర్వతముమీఁద నిలుపఁబడియె. 335

వ. ఇట్లు నిలిచిన యవ్వేదవ్యాసమునీశ్వరుంగాంచి జలవిహారంబుసలుపునయ్యప్స
రోజనంబులు సిగ్గునగ్గలిక గ్రందుకొన సందడి నంబరంబులు ధరియించి రద్దివ్య
బోధమహానీయుండు నిజతనయు చనునప్పుడు వారు శంక లేక యునికి గని
యతనిముక్తతయుఁ దనసక్తతయు నిరూపించి ప్రియంబును లజ్జయు నొక్క
టఁ బొడమ నున్నంత. 336

క. సురమునిసిద్ధగణంబులు, పరివేష్టింపంగ నతనిపాలికి గంగా
ధరు డేఁగుదెంచి నెవ్వగఁ, బొరయునతనితోడఁ గరుణ వొంపిరివోవన్. 337

వ. అనునయపూర్వకంబుగా నిట్లనియె. 338

క. జలపవనాంబరవసుధా, నలసమవీర్యుఁ డగుపుత్త్రు నాకొసఁగంగా
వలయు నని యడిగి తిచ్చితి, నలఘుతపోవిభవ యేసు నట్టిసుమారున్. 339

వ. వాఁడును మత్ప్రభావంబునను భవత్తపోవిశేషంబునను బ్రహ్మతేజోమయుండై
దేవతలకుం బొంద రానిపరమగతిం బ్రాపించె దీనం జేసి మోదంబు నందవలదె
విషాదంబునకుం బని యేమి యని పలికి వెండియు. 340

తే. ఇలయు గిరులును శరధులు నెంతదాఁకఁ,గలుగునంతకాలంబును వెలయుచుండు
శుకునికీర్తియు నీదుయశోవిభూతి,యును జనంబులవీనుల కుత్సవముగ. 341

వ. అని నిర్దేశించిపలయు నేని బుత్త్రసదృశయైనఛాయ నిన్నెప్పుడును గమింపదర్శిం
చువాఁడవుగా కనియె నిట్లనుగ్రహించి యాబ్రహ్మర్షిప్రవరుని సంప్రీతునిం జేసి
వీడుకొల్పి విశ్వేశ్వరుండు నిజేచ్ఛం జనియె నింతవట్టు నారదుండు నాకుం జెప్పె.

క. ఇది యితిహాసపరము దనుఁ, జదివినవారలకు వినిన జనముల కాయుర
ప్రదమగు లక్ష్మీకీర్త్య,భ్యుదయంబుల నిచ్చు సుగతియును గావించున్. 343

వ. అనియె నద్దేవమునిచేత నావినినవొప్పున నీకుం జెప్పితి నీవింక నేమి వినవలతను
టయు ధర్మతనయుండు శంతనుతనయుతో బ్రహ్మచర్యాదులగు నాలుగాశ్రమం

1 సాత్యవతేయుండు. 2 నిజప్రచారం.

బులవారును దమకు సుత్తమపదసిద్ధిం గోరి యారాధించు దైవం బెయ్యది దయ
పల్లవింప నా కెఱింగింపుము. 344

క. అనియె నని చెప్పి గురుభ, క్తినిరూఢుండు లోకమాన్యతేజుండు విద్యా
ఘనుండ డగునాపైశంపా,యనమునివరుం డిట్టు లనియె నాతనితోడన్. 345

తే. వ్యాసమునినాథు షడ్గుణైశ్వర్యఘనుని, నాగమవ్యాసకర్తని నమితతేజుఁ
గొలిచి తత్ప్రసాదంబున నలుఁబెంపుఁ, గలిగియేను నారాయణుకథ ఘటింతు.

వ. అని భక్తిపూర్వకంబుగాఁ బలికి జనమేజయున కిట్లనియె నట్లజాతశత్రుం డడి
గిన నయ్యాపగాపుత్త్రుం డతనితో నారాయణనారదసంవాదం బనునితిహా
సంబు మాతండ్రి నాకుం జెప్ప దాన నీయడిగినయర్థంబు దేటపడుం జెప్పెద.

క. అని పలికి యాదరంబున, మనంబు మేదురము గాఁగ మనుజేశ్వరుఁ డ
జ్జనపతివీను లమృతరస,మున నించినయట్టిచందమున ని ట్లనియెన్. 348

భీష్ముఁడు ధర్మజునకు నారదనారాయణసంవాదంబు సెప్పుట.

సీ. విను మవ్యయుండు సనాతనుఁడు విశ్వాత్ముఁడు నైననారాయణుండనుమునీంద్రు
బదరికాశ్రమముల భక్తిమైఁ గొలిచి నారదుఁ డెద్ది సిద్ధి కారాధనీయ
మానతి యిమ్మన్న నతఁడు ధ్రువం బచలం బింద్రియాగోచరంబు సూక్ష్మ
మనుపమ మన సర్వమున కంతరాత్మయై వెలుఁగుతత్త్వము దక్క వేఱకలదె
తే. యరయ నారాధ్యమై యజుఁ డాది గాఁగ
సకలభూతంబులకును బూజ్యంబు దాన
యనియె ని ట్లన్న నరసఖుఁ డతికృపార్ద్ర
భావుఁ డై చెప్పె నప్పద్మభవసుతుండు. 349

వ. సంప్రీతుం డై సవిశేషవినయంబున నమ్మహాత్మున కిట్లనియె. 350

క. లోకేశ నీవు ధర్మ, శ్రీ కావలి గాఁగ నవతరించుట విద్వ
ల్లోకంబు సెప్పు నమ్మూ,ర్త్యాకృతి యెట్లుండునో [1]దయాత్మకమూర్తీ. 351

క. శ్రుతిపరతయు గురుభక్తియు, మతిఁ గల వాకకొంత కొంత మన్నింపఁగఁ బా
త్రత గలిగనేని నా కొసఁగు తదీయాలోకనం బగు తెఱంగు కృపన్. 352

వ. అని వేఁడిన భక్తపరాధీనుం డైనయమ్మహానుభావుం డద్దేవసంయమితోఁ బర
మైకాంతి వగుము నీ కట్టి పెంపు సంపాదించెదం బొమ్మని యత్యాదరంబున
వీడుకొలిపినం బ్రీతుం డై వియద్వీథిం జని యమ్ముని గనకనగంబునందు
నియతాత్ముం డయి యుండి దుగ్ధార్ణవంబుత్తరంబుచేరువ నున్నశ్వేతద్వీపం
బునం దనాహారులు నింద్రియవృత్తిరహితులు నస్వేదులు సుగంధిశ్వేతాంగులు
నగుపురుషులం గాంచె నవిన విని ధర్మపుత్త్రుం డవ్విశేషంబులు ముక్తలక్ష
ణంబు లై యున్నయవి యప్పురుషులతెఱం గెఱింగింపవే యని యడిగిన
శంతనునందనుం డతని కిట్లనియె. 353

---

1 దయాపరమూర్తీ.

క. వారలకథ మాతండ్రికి, గారవమున బుధులు సెప్పఁగా నే వింటిం
గౌరవముఖ్య విశిష్టా, చారుఁడు నృపుఁ డొక్కఁ డుపరిచరవసు వనఁగన్. 354
ఆ. [1]కలిగెఁ దొల్లి భూమి గలయుంతయును నేలు, సత్యమును దమంబు శమము విష్ణు
భక్తియును నయంబుఁ బేర్మి యుగ్రతుకుతూ, హలము బ్రాహ్మణప్రియంబుఁ గలఁడు
వ. అమ్మహాత్ముండు. 356
చ. అలఘుతపంబు గోరి వసుధాధిపతిత్వము డిగ్గఁ ద్రావి గా
నలఁ జరియించు చుండ సురనాయకుఁ డాతనిపాలి కేఁగి నె
చ్చెలి వయి నాకడం దగ వసింపుము వచ్చుచుఁ బోవుచున్న మే
లిలయును నేలు దివ్యతయు నిచ్చితి మెచ్చితి నీదునిష్ఠకున్. 357
తే. దేవభావంబునకుఁ దగ దీని నెక్కి, తిరుగు మెల్లెడ నని రత్నదీప్త మైన
యొకవిమానంబు సంప్రీతి నొసఁగె నతఁడు, నతని [2]పొంటకు మిగులక యట్ల చేసె.
వ. దానం జేసి వసునామధేయుం డైన యతం డుపరిచరుం డనం బరఁగె నదియు
నుం గాక పేరొక్కటి యవ్విభునివిశేషంబు వినుము కల్పాదియందు మరీచి
యత్రి యంగిరసుండు పులహుండు పులస్త్యుండు క్రతువు వసిష్ఠుం డనియెడు
మహామునులు చిత్రశిఖండినామధేయులు స్వాయంభువుం డను మనువుం దారు
ననేకవర్షంబులు విష్ణు నుద్దేశించి తపంబు సేసిన నద్దేవుం డదృశ్యరూపంబున
వారలకట్టెదుర నిలిచి వారితో మీరు ధర్మశాస్త్రకరణప్రవణుల రై న
న్నాశ్రయించితిరి భారతి మీయందు నిలువ నియోగించితి మీచేతం బ్రణీతం
బై సకలజగంబులకు హితంబును మర్యాదాప్రవర్తకంబును నై శాస్త్రంబు
వెలుంగు నంగిరసువలన బృహస్పతి యనునొక్క మహామతి జన్మించు వానియం
దా సందర్భంబు ప్రతిష్ఠించు నది యని యానతిచ్చి వెండియు. 359
తే. ఉపరిచరవసు వనునొక్క నృపతి పుట్టు, నాతఁ డప్పుఁ డాశాస్త్రంబు నధిగమింప
నా బృహస్పతి సెప్పంగ నధిగమించి, తత్సమాచారనాయకత్వము వహించు.
వ. అమ్మహాత్ముండు మద్భక్తుండు మీకు సంభావనీయుం డని పలికి చనియె
నట్టియంగునన యాపెంపు నొందినయట్టి యవ్వసువు హయమేధంబునకుం
బ్రవర్తించిన నమ్మరీచ్యాదు లగు సప్తసంఖ్యులును మఱియునుం దత్సము లగు
మహానుభావులును ఋత్విక్కరణంబు లాచరించిరి బృహస్పతి యుపదర్శనంబు
నడపెఁ బ్రజాపతిపుత్త్రు లగు నేకతుండును ద్వితుండును ద్రితుండును నను ముని
సత్తములు సదస్యు లై రిట్లు సెల్లునయ్యధ్వరంబునందు. 361
తే. అన్నరేంద్రుం డహింసకుం డగుటఁ జేసి, పశువిశసనంబు లే కుండఁ బరమనిష్ఠ
నాతఁ డారణ్యకోద్గీత మైనవాక్య, సంచయము విష్ణుగుఱిచి పఠించె నధిప. 362
క. కరుణాభిధేయుఁ డగు నా, హరి యతనికిఁ గాన వచ్చునట్టులుగాఁ జె

1 కలిగి తొల్లి. 2 మాటల మిగులక.

చ్చెర వచ్చి హవిర్భాగాహరణం బొనరించి చనుఁడు నతికుపితుం డై. 363

వ. దివ్యధిషణుం డగుధిషణుండు గన్నీ రొలుక నన్నరపతితోఁ దనకై గొత్తినపురో డాశభాగంబు విష్ణుం డెల్ల వేలుపులుంబోలె నాకు దర్శనగోచరుం డై కొనక యదృశ్యుం డై కొనియె నని యుగ్గడించిన నయ్యుపరిచరుండు భరితవినయుం డై యతని ననునయించె సదస్యులు సంభ్రమంబు లేక యన్నా కేశమంత్రితో ని ట్లనిరి. 364

ఏకతద్వితత్రితులు బృహస్పతికి విష్ణుదేవుమహిమ సెప్పుట.

సీ. అలుక మానుము హరికై సముద్యత మైనభాగంబు హరి గొన్నఁ బడ నేల
యతని దర్శింప శక్యమె నీకు మాకును నజునిమానసపుత్రు లైనయేము
హరి దర్శనముగోరి యధికతపం బాచరించు చుండఁగ నశరీరవాణి
దుగ్ధార్ణవంబునందు విశాలరమణీయ మగునొక్కదీవి దెల్లారి యుండు

ఆ. నచటి కరుగుఁ డచట నతిసితవర్ణు ల,స్వేదు లింద్రియప్రవృత్తివిముఖు
లధికసురభిదేహు లాహారరహితులు, హరిపరాత్ము లైననరులు గలరు. 365

క. వారలకుఁ జూపు నిజతే,జోరూపము విష్ణుఁ డపుడు సూడఁగ నైనక
మీరును జూతు రనినఁ బ్రియ,మారినచిత్తములతోడ నందఱము వెసన్. 366

వ. శ్వేతద్వీపంబునకుం జని యశరీరవాణి సెప్పినచందంబు మానవులం గంటి మట్టి దీప్తివిశేషంబు లేలోకంబుల నెజ్జాతులకు లేవు వారలు మానసజపపరాయణు లై యున్నవా రేమయ్యెడ నేకాంతికజనుల కింత నంతనున్నంత భానుసహస్ర ప్రభాభాసితం బగునొక్కదివ్యతేజోరూపంబు వారియగ్రభాగంబునం దోఁచిన వారు గూడుకొని భక్తిమయప్రణామంబులు సేయుచుం జేరి జయ పుండరీ కాక్ష జయ హృషీకేశ జయ విశ్వభావన నమస్తే నమస్తే యనునెలుంగులు నింగిముట్టం గొల్చి రట్టియెడ. 367

క. మానయనంబులు దత్తే,జోనిహతము లగుడుఁ దెలియఁ జూడ నశక్యం
బై నం జేడ్పడి యుండం,గా నొకభూతంబు పలికె గగనతలమునన్. 368

క. ఈదేవునిఁ గన్నట్టుల, కాదే యిప్పురుషవరులఁ గాంచుట మీకుఁ
ఖేదంబు వలదు నియమత,పోదానము లితనిఁ జూపఁ బూఁట వడియెనే. 369

క. ఏకాంతికభక్తిరతి న,నేకము లగువత్సరముల కివ్విష్ణుని నా
లోకింపంగా దొరకొనుఁ,గా కిటు వేగపడ మీకుఁ గానఁగ వశమే. 370

క. అని పలికిన విని క్రమ్మఱఁ, జనుదెంచితి మేము విష్ణు చందం బిది నీ
కనఘా యలుగం బనిలే, దనూనములు గాఁగ నడపు మధ్వరవిధులన్. 371

వ. అని యి ట్లేకతద్వితత్రితులు సెప్పినం బ్రశాంతుం డై పురుహూతపురోహితుం డయ్యాగంబు సుప్రయోగంబుగాఁ జెల్లించె నాభూవల్లభుం డట్లు పుణ్యపరుం డగుచుఁ బ్రజాపరిపాలనం బొనరించె నట్టియెడ నాకలోకంబున సురమునిగోష్ఠి

యందు సుర లధ్వరంబుల నజంబుల విశసింప వలయు ననిపలికిన మును లజంబు లన్నంతన యెల్లయుగంబులను భాగంబులఁ గాఁ గొనరాదు కృతయుగ విషయంబుగా వేదంబు లజంబు లోషధు లని చెప్పెం గాన యని యిట్లు వివాదం బైనసమయంబున నలవోకవోలె నుపరిచరవసు వయ్యెడకుం జనిన నా రెండు దెఱంగులవారును జయాపజయంబులకు నతనిమాటపాటిగా నూఁది యడిగిన నాతండు. 372

క. భాగము విశసనయోగ్యము, యాగంబుల నెల్లయుగములందును ననియెం
దా గీర్వాణులపక్షం, బై గెలు పది యపుడు వారి కగుటకు నధిపా. 373

వ. అనిన విని వేదార్థాపలాపంబునకుం గోపంబు నొందిన మునులశాపంబున నతండు భూవివరపతితుం డయి యుండ నమరు లేతెంచి యతనియంతరంగంబునకుం దెలివును నంగంబునకు డప్పి లేకునికియు నొసంగి విష్ణుప్రసాదంబునఁ బ్రత్యాపన్నుండ వగు దని యూఱడించి యరిగి రన్నరవరుండును విష్ణుధ్యానజపపరాయణుం డగుచుండ నచిరకాలంబునకు విష్ణుండు విహగపతింబుత్తెంచి యెత్తించికొని పోయి శరీరంబుతోడన బ్రహ్మలోకగతుం గావించి సంభావించిన నమ్మహానుభావుండు బరమానందంబు నొంది వెలింగె. 374

క. కురునాథ యుపరిచరవసు, చరితంబు ప్రసంగకలన సంప్రాప్తం బై
పెరసెను నీ వడిగినయ, ప్పురుషులదివ్యానుభావముం జెప్పంగన్. 375

వ. అని పలికి భీష్ముం డాభూపతితో నారదువృత్తాంతంబు వివరించెద నాకర్ణింపుము.

సీ. అని చెప్పి యి ట్లను నధిప నారదుఁ డట్టు లద్దీవియందు నద్భుతాంగు లైన
యమ్మానవులఁ దనయంతరంగంబునఁ దోఁచినఁ బ్రీతి నందుటకు నేఁగి
యమ్మహాత్ములు దన్ను నాత్మల నాదరింపంగఁ దా నత్యంతభక్తిఁ బ్రణతుఁ
డై పరమైకాంతు లగువారి కింతంత నిలిచి దుష్కరతపోనిష్ఠఁ బూని
తే. యూర్ధ్వబాహుతఁ గదలక యుండి వివిధ, గూఢదివ్యనామోక్తిసంప్రౌఢి యచటి
సకలజీవుల నానందసంభృతములఁ, జేయుచుండ విష్ణుస్తుతి సేయుచుండె. 377

వ. ఇవ్విధంబున నేకాంతిగ్నై సంస్తుతింప సితాసితపీతారుణపిశంగహరితవర్ణంబులను బహుశిరోబాహుపాదంబులను వేదికమండలుస్రుక్స్రువాగ్ని ధారణంబున నోంకారసావిత్రీచతుర్వేదోచ్చారణంబులను మహాద్భుతం బయిననిజదివ్యరూపంబు నారదునకు దర్శనగోచరంబుగా నిలిచి విష్ణుండు వినయసంభ్రమోపేతభక్తి ప్రణతుం డగునప్పరమముని నాదరించి యి ట్లనియె. 378

శ్వేతద్వీపవాసి యగునారాయణుండు నారదున కుపదేశించినతత్త్వము.

క. ననుఁ గానఁ బడయ రెవ్వరు, ననఘా యేకాంతికులక యన్యులు మద్ద
ర్శన మీ వేకాంతికుఁడవు, ననహంకారుఁడవుఁ గాన యన్నెం జూడన్. 379

వ. అని పలికి వరంబు వేఁడు మనుటయు నతండు దేవా భవద్దర్శనంబుకంటె మిగుల

వరంబునుం గలదే యనుటయు నద్దేవుండు సవిశేషప్రసాదభరితుం డై. 380

సీ. ఇంద్రియంబుల కందఁ డెల్లభూతంబులుఁ దెగినను దెగకుండుఁ ద్రిగుణరహితుఁ
డఖిలంబునకు నాత్మ యన సర్వసాక్షి నా నజుఁ డన నిష్కలుం డన వెలుంగు
క్షేత్రజ్ఞుఁ డాతండు జీవుండు వాసుదేవుండును సంకర్షణుండుఁ జూవె
వారు మనం బహంకారంబు వరుసఁ బ్రద్యుమ్నానిరుద్ధనామోపహితము
తే. లింతయును మన్మయంబ యే నిరువదియును
నాల్గు నగుతత్త్వకోటికి నాథుఁ డైన
పంచవింశకాభిఖ్యుండఁ బరమపురుషుఁ
డనియు నా పేరు మఱి పర మరయ లేదు. 381

క. విను మేకాంతికుఁ డెవ్వనిఁ, గని నిత్యానందపదము గను నప్పరమా
త్ముని వాసుదేవు నిష్కలు, నను పముఁగా నను నెఱుంగు టాత్మహిత మగున్.
క. భూతాత్మక మైనయఖిల, ధాతుచయము వెలిగ లేదు తను వా మొత్తం
బాతతజీవవ్యాప్తిన, మేతము గాకున్నఁ జేష్ట నెసఁగదు వత్సా. 383

క. జీవశరీరములు పృథ, గ్భావాకలితములు గాఁగఁ గనుటయు వలయుఁ గా
జీవునిఁ గంటి ననుట మా, యావిలసన మన్మదీయ మది మునివర్యా. 384

క. జీవుఁడు [1]మత్స్యము వేతుఁడు, గావు టెఱుఁగ వలయు దృఢముగా భక్తిమయం
బై వఱలునాశ్రయంబున, నేవాఁ డొందునను వాని కిత్తు విముక్తిన్. 385

క. ఆదిత్యమరుద్వసురు, ద్రాదిదివిజగణము నంబుజాసనుఁడుఁ జతు
ర్వేదములు దదాత్మకతం, గాదే తత్తద్విశేషగౌరవ మొందున్. 386

తే. కమలగర్భు సృజించి సకలజగద్ధు, రానియుక్తునిఁ గావించి యే నివృత్తి
పరత నేకాకి నై విద్య భవ్య మగుస, హాయముగ సంచరింతు మధ్యస్థవృత్తి.

వ. ఒక్కొక్క కాలంబున జగద్ధితంబుగా జన్మకర్మంబులంబూనుదు వినుము వారా
హ రూపంబు దాల్చి హిరణ్యాక్షుని నారసింహమూర్తి ధరియించి హిరణ్యకశి
పుని భృగువంశంబున జామదగ్న్యుం డన జనియించి సర్వక్షత్త్రంబును దశ
రథుం డనురాజునకు రామనామంబునం బుట్టి రావణాసురుం బరిమార్పం గల
వాఁడ భూభారంబు వాపుటకై యాదవకులంబునం బ్రభవించి పురందరనంద
నుండై యవతరించిననరుండు దోడ్పడ నక్కార్యంబు నిర్వహింతు నేను దొల్లి
నరనారాయణు లనియెడునామంబుల మూర్తిద్వయంబును ఋషిత్వంబును
వెలయ నొలసి లోకరక్షణం బాచరించు చున్న వాఁడ నమ్మూర్తులపదంపడి కేలీ
మానుషత్వంబు గైకొని యిట్లు సేయునయ్యవతారంబునఁ గంస కాలయవన
ముర నరక బాణప్రముఖులైనకంటకులం జెఱుతు నందు బాణాసురుం గాతు
నని పూని మహాదేవుండు మహాసేనాదిసహితుం డై యడ్డపడ నమ్మహాత్ముని

1 మత్స్యము పేతుఁడు.

జయించి బాణునిం బరాభవింతు నింతకు మున్ను మత్స్యత్వకూర్మత్వంబుల నొంది నిఖలచ్ఛందోబృందారకహితం బొనర్చితి మచ్చరితంబులు నీకుం గర్ణగోచరంబులు గాకుండెడు నేమఱియు ధర్మరక్షణార్థంబుగా నేమేమి సేయవలయు నవి యెల్లనుం జేయువాఁడఁ గృత్యంబులు గృతంబులైన మదీయప్రకృతిన పొందుదుఁ బరమేష్ఠినందనా నీ వేకాంతికుండ వగుట నీకు నాతెఱం గెల్ల నెఱింగించితి నని చెప్పి యమ్మునిం గని యనాహారులు ననింద్రియులు నస్వేదులు సుగంధిశ్వేతదేహులు నగునమ్మానవులంజూపి వీ రేకాంతికులు మన్మయధ్యానపరులునై యున్నవారు వీరలకు సమ్మదంబుగా మెలంగం దగదు నీవింకఁ బొమ్మని పరమాదరంబునం బలికి వీడ్కొలిపిన నద్దేవమునిసత్తముండు పరమానందభరితుండై బదరికాశ్రమంబునకుం జనుదెంచి నరనారాయణులం గాంచి.

తే. భక్తి వీడ్కొని చని మునిప్రతతి కెందు
నచ్యుతాననోద్గతము వేదార్థమయము
యోగసాంఖ్యాత్మకము నైనవాగమృతము
గర్ణపుటపేయముగఁ జేయు గారవమున. 389

వ. నారదుం డట్లు విష్ణునిదివ్యవాక్యవితతి విద్వజ్జనంబులకు వినిపించుచు బ్రహ్మసభ కరిగి యందునుం బ్రకటించె ననుటయు నప్పద్మభవునకును నది వింతయే యనిన యక్కౌంతేయాగ్రజుతో శాంతనవుం డాశతానందునకు నపరిజ్ఞాతంబునుం గలదే యతనిం గొలువ వచ్చినట్టి సిద్ధసాధ్యాదులకు వినిపించెదం గాక యని పలికి వెండియు ని ట్లనియె. 390

క. క్రమమున వాఙ్మయ మగున, య్యమృతము లోకమునఁ బరఁగె నది మజ్జనకుం
డమితదయఁ జెప్పె నాకును, శమయుత యేఁ జెప్పితిని విశదముగ నీకున్. 391

క. మునులును సురలును దీనిని, విని కొనియాడుదురు విష్ణు వినుతింతురు భ
క్తినిరూఢు లై జపింతురు, మనమునఁ జర్చింతు రతిసమాహితు లగుచున్.

తే. నీవు నిట్టుల చేయు వినీతిపరుఁడు, విష్ణుభక్తుండు శమదమాన్వితుఁడు నైన
యట్టివానికిఁ జెప్పుమీ యచ్యుతాన, నోదితం బైన యిప్పురాణోత్తమంబు.

క. నీవినినయుపాఖ్యానము, లేవియు సరి గావు దీని కిది దీర్ఘాయు
శ్శ్రీవిభవారోగ్యములం, గావించుఁ బఠించినం దగం దను వినినన్. 394

క. అని శాంతనవుఁడు సెప్పిన, విని మోదము నొంది పాండవేయులు దీనిన్
వినుచుఁ బఠించుచు విష్ణుం, గొనియాడుదు రధికభక్తిఁ గురువంశవరా. 395

వ. అని చెప్పి వైశంపాయనుండు వెండియు. 396

ఉ. సాత్యవతేయుఁ డీపరమజప్యము భక్తిఁ బఠించుచున్ వియ
ద్గత్యభిరాముఁ డై నియమతత్పరతం జను దుగ్ధవార్ధికిన్
నిత్యము విష్ణుఁ గాంచి మహనీయతరం బగుపూజనంబు సం

స్తుత్యము గాఁగఁ జేతకుఁ గుతూహలసంపద పల్లవింపఁగన్. 397

వ. అనిన విని జనమేజయుం డమ్మోదంబునొంది యమ్మునిసత్తమునితోడ నీవు మోక్షం బత్యంతసుఖం బని చెప్పెదు సకలజనంబులు నభ్యుదయకరంబు లైన కర్మవిశేషంబులం దగిలి యుండుదు రొరుల నన నేల దేవతలును దద్ధర్మంబు వాటింపక హవ్యభోజనపర్వతం బూని యుండుదు రమ్మహాత్ము లట్లగుట యెట్లొకో యని యేను విచారించు చుండుదు నత్తెఱంగు దేటపడ నెఱింగింపవే యని యడిగిన నప్పారాశర్యశిష్యుం డాభూవరున కిట్లనియె. 398

క. విమలాత్ముఁడు పారాశర్యమునీంద్రుఁడు శిష్యులను మహాభారతపం
చమము లగువేదముల మేరుమహీధరవాసి యై కరుణఁ జదివించెన్. 399

వ. అట్టియెడ నేనును సుమంతు పైల జైమినులు నీవిప్పుడు నన్నడిగినచందంబున నమ్మహాత్ము నడిగితిమి దానికి సుముఖుం డయి సర్వజ్ఞుండును సదయహృదయుండును నగుసాత్యవతేయుండు మాకు నిట్లని యానతిచ్చె. 400

తే. ఏ నతీతంబులును వర్తమానములు న,నాగతమ్ములు నగుజగదఖిలవర్త
నంబులును గనుదివ్యబోధంబు గోరి, పాలకడలితీరమునఁ దపంబు సేసి. 401

వ. నారాయణప్రసాదంబునం జేసి సిద్ధమనోరథుండ నైతిం గావునం గల్పాదియందుఁ గమలసంభవప్రముఖబృందారకు లాచరించినకృత్యంబులు గాన వచ్చు వానిం జెప్పెద దాన మీ యడిగినయర్థంబు దేటపడు వినుండు. 402

క. ఆదిత్య మరుద్వసు రుద్రాదిసురులు మునులు నంబుజాసనుఁ గని మా
కేది కరణీయ మీశ ద,యాదృష్టిని మమ్ముఁ జూచి యానతి యీవే. 403

వ. అని విన్నవించిన విని భరితాదరుం డగుచు నప్పరమేష్ఠి వారితో మీ కెయ్యది కర్తవ్యంబో యనుతలంపు మున్న నాచిత్తంబునం బొడమి యున్నయది మీరు నిమ్మాట సెప్పి మేలు సేసితిరి మీకును నాకును బ్రబలత్వం బెద్దానం గలుగు దాని నుపదేశించుటకుం బురుషోత్తము శరణు సొత్తము రం డని పలికి వారునుం దానును దుగ్ధవారాశితీరంబునకుం బోయి ఘోరం బగుతపంబు బహుసహస్రసంఖ్యంబు లగుదివ్యవర్షంబు లాచరించిన వారలకు గంభీరమధురప్రకార యగువాణి యిట్లని వీతెంచె. 404

విష్ణుఁ డదృశ్యరూపంబుగ బ్రహ్మాదిదేవతల కుపదేశించిన హితప్రకారము.

క. మీవచ్చినపని యెఱుఁగుదుఁ, బో వనజభవుండు జగము లిన్నిటికి గురుం
డేవిధిఁ బనిచిన నది శ్రుతి, భావితకర్మంబు దానఁ బరఁగుదుఁ దగఁగన్. 405

వ. ఏనునుం జెప్పెద వినుండు వేదహితం బగునొక్కయాగంబు సేయుం డందు భాగంబు నాకుం గల్పింప వలయు ననిన వారుం బ్రీతిఁ బొంది 406

క. కమలజుపంచినక్రియ యా,గము వైష్ణవమనఁగఁ జేసి కల్పించిరి భా
గము విష్ణున కందఱుఁ ద,య్యమరుల మునిచరులపై దయను గగనమునన్. 407

వ. అదృశ్యుం డై నిలిచి వారలతో ని ట్లనియె. 468

క. నాపంపునను బ్రవృత్తి,వ్యాపక మైనట్టిసత్క్రియం జేసితి రి
ట్లీపుణ్యంబునకును ఫల,రూపం బగుదాని నే నిరూపింతుఁ దగన్. 409

వ. మరీచి యంగిరసుం డత్త్రి పులస్త్యుండు పులహుండు క్రతువు వసిష్ఠుం డనువీర లవ్వారిజభవునకు మానసపుత్త్రు లిమ్మహాత్ములు నట్టివార వేదాచార్యులు యజ్ఞ కార్యధుర్యులు వీరువిధింప సర్వయజ్ఞంబులును మానవులు మాననీయంబులుగా నడప మీ కెల్లను నయ్యాగంబుల భాగంబులుగలిగి తద్భాగంబుల నాప్యాయితులై యుపబృంహణంబు నొందువారలు సనకసనందన సనాతన కపిల సనత్కుమారులు పరమేష్ఠిమనోనిర్మితులు సహజజ్ఞానవిజ్ఞానులు నివృత్తిపరులునై సాంఖ్యయోగంబులకుం బ్రవర్తకు లగుచుండుదురు వీరలచేత మోక్ష ధర్మంబులు సువ్యంజితంబు లగుమీకుం దల్లియుం దండ్రియు గురుండును నివ్విరించియ మదీయానుశాసనంబున నితండు సంవ్యానుశాసకుం డై వర్తిల్లువాఁడు మత్ఫాలప్రభవుం డైనరుద్రుండు సర్వలోకారాధనీయుండును సకలవరప్రదుండునుం జుండీ మీరు వొండు వేదోదితకర్మంబు లిక్కమలభవుండును మరీచ్యాది ప్రజాపతులునుం బంచినట్లు నడపం గలయవి యిది కృతయుగం బను పేరింటి యుత్తమకాలంబు దీనియందుఁ బశువులు హింస్యంబులు గావు సంశయంబు వలవ దని నిర్దేశించిన. 410

క. మునులును సురలును విష్ణు,న్వినుతించి నమస్కరించి నిజపదములకుం
జనిరి పరమేష్ఠి [1]యొకరుఁడ,చన కచ్చట నిలిచె హరియు సన్నిహితుం డై. 411

తే. హయశిరోభాసితుండును హస్తకలిత, లలితదండకమండలూజ్జ్వలుఁడు సాంగ
వేదముఖరముఖుండు నై యాదరార్ద్ర,దృష్టి నిగుడంగ నిలిచి యద్ద్విజముఖ్యు.

వ. కౌఁగిలించుకొని నీవు సర్వంబునకును విధాతవు గురుండవు ప్రభువవునయి నడపుము నీయందు సర్వభారంబునుం బెట్టి సుఖినై యుండెద నడపుట నీ కెప్పుడేనిఁ గడిందియై తోఁచె నప్పు డేను దోఁచి సమస్తంబును సునీతంబు సేయంగలవాఁడ ననియెఁ దదనంతరం బావిష్ణుం డంతర్హితుం డయ్యె నిట్లు యజ్ఞంబులం దగ్రభాగార్హుండును యజ్ఞధారియు నైనయప్పద్మనాభుండు ప్రవృత్తిధర్మంబు బ్రహ్మాదులకుం గృత్యంబు సేసి నివృత్తిధర్మంబునందు నిష్ఠుండును విద్యాసహాయుండునునై సర్వగతుం డగుచుఁ జరియించు నని చెప్పి యప్పారాశర్యుండు.

క. మొదలఁ గలిగించి జగములఁ, బదిలంబుగ నునిచి వానిఁ బదపడి తనయం
దొదిఁగించి మఱియు నెమ్మెయి, నుదారగతి నడపుచిన్మయుని గొలుతు హరిన్.

ఆ. అజుని విశ్వరూపు నమరుని సర్వామ,రాధినాథు నాద్యు సాంగవేద
వేదితవ్యు నాత్మవేద్యు నీశాను న,వ్యయుఁ దపగఫలాత్ము నాశ్రయింతు. 415

1 యొక్కఁడ.

వ. అని మఱియు ననేకప్రకారంబుల నప్పరమముని యప్పుడు భావంబున నెల
కొన్న నారాయణుం బ్రస్తుతించి మమ్ముం గలయ నవలోకించి పూర్వవృత్తాం
తంబు ప్రజ్ఞాదృష్టిని నాకన్నయది మీ కెఱింగించితి విష్ణునిదివ్యవచనంబుల
చొప్పున నడచునది యప్పరమేశ్వరుం గొలువుండు వేదవాక్యంబులం దత్ప్ర
కీర్తనంబు సేయుం డనియె నేము నట్ల కాక యని ఋగ్యజుస్సామంబుల
నాత్రిధాముం బ్రస్తుతించి మనంబుల నారాధించితి మని చెప్ప వైశంపాయ
నుండు వెండియు 416

సీ. సర్వజ్ఞుఁ డగుపరాశరనందనునిచేత భాషితం బైనయిప్పరమపుణ్య
వృత్తంబు సదివిన విన్నను విప్రుండు వేదవేదియు రాజు విజయశాలి
యును వణిజుండు లాభోపేతుఁడును శూద్రుఁ డత్యంతసుఖియును నగునరేంద్ర
కన్య సద్వరకరగ్రహణంబు వడయ గర్భిణి యైనకాంత సద్గుణునిఁ బుత్త్రుఁ
ఆ. గాంచుఁ బ్రసవకాలకలయందు నెఱి దప్పి,యున్న బిడ్డ గలుగు సువిద సుఖక
రప్రసూతినిర్భరత నొందు వంధ్య సం,తానసిద్ధి సమ్మదంబు నొందు. 417

భగవన్నామనిర్వచనప్రకారము.

వ. మఱియు నెవ్విధంబుమనోరథంబు లైనను సఫలంబు లగు ననిన విని జనమే
జయుండు గూఢంబు లగువిష్ణునామంబు లనిర్వచనంబులు వినవలతు వివరిం
పవే యనుటయు వైశంపాయనుం డమ్మహీనాయకునితో నర్జునుం డడుగం
గృష్ణుండు వివరించిన నిజనామంబుల నిరుక్తి తెఱం గెఱింగించెద నాకర్ణింపు
మప్పార్థుని బోధించుటకై యద్దేవుం డి ట్లనియె. 418

తే. నరుఁడు నారాయణుండు ననంగఁ బరఁగు, నిత్యపురుషులు నీవును నేనుఁ జుమ్ము
భువనహిత మాచరింపఁగాఁ బూని వేడ్క, వచ్చి [1]యిమ్మహిఁబుట్టినవార మనఘ.
వ. గూఢంబు లగుమదీయాభిధానంబులయర్థంబులు దేటపఱిచెద నాకర్ణింపుము.
క. నారము లనఁగా జలముల, పే రయనం బనఁగ నెలవు ప్రీతిగ నాకు
నారము లయనం బగుటను, నారాయణుఁ డండ్రు జనులు నన్నుఁ గిరీటీ. 421
క. వసియింతు నే జగముల, న్వసియించుఁ జగము లెల్ల నాయం దిమ్మై
పొసఁగి వెలుంగుచు నుండుట, నసదృశగుణవాసుదేవుఁ [2]డనఁగఁ బరఁగుదున్.
క. వ్యాపించి రోదసీకుహ,రాపూర్ణత్వమున నునికి నధికక్రమణ
శ్రీపొలుపున విష్ణుం డను, దీపితనామంబునను [3]బ్రతీతుఁడ నగుదున్. 423
తే. దమమునాఁ గలయుత్తమధర్మ మెడఁద,నలవఱిచినన్నుఁ గామించునార్యజనము
దివియు భువియు నానడుమన తేజరిల్లు, నట్టులగుట దామోదరుఁ డండ్రు నన్ను.
ఆ. అన్నమును జలంబు నమృతంబు వేదంబుఁ, బృశ్ని యనఁగ నొప్పు పేఁ బరఁగు
నవి మదీయగర్భ మగుట విద్వజ్జను, లనఘ పృశ్నిగర్భుఁ డండ్రు నన్ను. 425
క. ఇనరశ్ములుఁ జంద్రాంశులు, ననలశిఖలుఁ గేశసంచయము నాకుం గా

1 యిమ్మెయిఁ. 2 డండురు నన్నుఁ. 3 బ్రదీప్తుఁడ నగుదున్.

వునఁ గేశవాభిధానంబునఁ గొనియాడుదురు ననుఁ బ్రబుద్ధజనంబుల్. 426

క. క్షత్త్రము బ్రహ్మము నై లోకత్త్రాణన మాచరింపఁ గావలసి పృథా
పుత్త్రా యగ్నీషోములు, చిత్త్రస్థితి వెలుఁగుదురు ప్రసిద్ధాకృతులన్ 427

వ. అని చెప్పి బ్రహ్మక్షత్త్రపదంబులు విప్రరాజనిర్దేశంబు లగుట దేటపడం బలికి విప్రుల రాజుల మహానుభావంబులు విలసిల్లినయెడలు నిదర్శనంబులుగా నిరూపించి యుపన్యసించి యవియెల్ల నగ్నీషోమమాహాత్మ్యంబు గావు తెలింగించి.

తే. బోధనస్థాపనంబులు బుధవరేణ్య, యగ్నియును సోముఁడును జేసి యఖిలజగము
నఖిలహర్షముఁ బొందింతు రవ్యయప్రవర్తనత్వంబు దమయందు వఱలుచుండ.

క. అనఘా యగ్నీషోముల, ననుఁ గా భావింప జగమునకు నెపుడు హితం
బొనరింతుఁ దత్సుకృతములఁ, బొనరినమద్భవ్యనామముల వివరింతున్. 430

ఆ. పరమవరద లోకభావ నేశ్వర హృషీ
కేశ నామకము లహీనచిత్త
యనియు మఱియు నిట్టు లను యాగములభాగ
మాహరింతుఁ గాన హరియు నండ్రు. 431

సీ. గోపనమహి యది గుహలోనఁ బడకుండఁ జెండియెత్తుటను గోవిందుఁ డనియు
[1]పీతంపుగోమంబుచేత నొప్పార నావిష్టుం డగుట శిపివిష్టుఁ డనియుఁ
గర్షణక్రియ భూమిఁ గావింతుఁ జాయయుఁ గృష్ణంబు గావునఁ గృష్ణుఁడనియు
నలవడ సదసద్ద్వయంబును నాయందు సమవేతమై యున్కి సత్యుఁ డనియుఁ

తే. దాత్త్వికం బైన నాకు జాతత్వవికృతి, లేమి నజుఁ డనియును నడ లేకపోయి
నపుడుతదనంతరక్షయ మంద కునికి, బుధు లధోక్షజుఁడనియుఁజెప్పుదురు నన్ను.

క. సత్త్వమునసుండి తొలఁగమి, సత్త్వము నాచేతఁ జేసి సత్త్వఁ బొరయుటఁ
సత్త్వమయుజన్ముఁ డగుటను, సాత్త్వతుఁ డనునామ మయ్యె జనవర నాకున్.

తే. చ్యుతము లేకున్కిఁ జేసి యచ్యుతుఁడ వాత
ముఖ్యధాతుత్రయాకారమున శరీర
ధారకుండనై యున్కిఁ ద్రిధాతువును న
నంగఁ బరఁగుదు మునివచనంబులందు. 434

క. ఘృత మర్చిస్సంపద యయి, ఘృతార్చిరభిధాన మొందెఁ గ్రీడి వృషము వి
శ్రుతధర్మము ధర్మమయు, స్థితకతమున వృషుఁ డనం బ్రసిద్ధి వహింతున్. 435

తే. ఆదిమధ్యాంతములు నాకు నరయ లేమి, నైయనాదియు నధ్యుఁడనంతుఁడనఁగఁ
జెల్లు వేల్పులుశుచులు నా చెవులకింపు, లగుట మునులుశుచిశ్రవుఁ డండ్రు నన్ను.

ఆ. ఒక్కశృంగమునన యుర్వియెత్తితి వరాహవతారలీల యతిశయిల్ల
నట్టు లగుటఁ జేసి యార్యజనప్రియ, నాకు నేకశృంగనామ మయ్యె. 437

---

1 పీతలోమంబులచేత.

క. వినుత మగులోకరచన,మున నన్నుఁ విరించుఁ డంద్రు బుధనుత [1]రవియం
దనుపాధికవిద్యాస్థితి, నునికిం గపిలాభిధాన ముల్లసిత మగున్. 438
క. విను యోగంబు హిరణ్యం, బనఁబరఁగును యోగగర్భుఁ డగుటను విద్వ
జ్జనములు హిరణ్యగర్భుం, డని ననుఁ గొనియాడుదురు మహాగుణశాలీ. 439
తే. నరుఁడు నారాయణుండు ననంగ లోక, రక్షణార్థంబు గాఁగ ధర్మమున కేను
బుట్టినాఁడఁ గావునఁ బాండుభూపతనయ,నాకు ధర్మజుఁ డనియెడునామ మయ్యె.
వ. ఇట్లు పుట్టి గంధమాదనంబున నేను దపంబు సేయుచుండ నక్కాలంబునఁ
గాలాంతకుండు దక్షునియజ్ఞంబున కలిగిన నిది భీతం బఱతెంచి నాయురస్థ
లంబు నొంచిన మదీయ కేశంబులు ముంజనిభంబు లగుటం జేసి ముంజకేశుం
డను పేరు గలిగె నారుద్రుండు రౌద్రాకారంబున నయ్యజ్ఞంబు వెనుకొని నాప
యిం గవిసిన నొక్కయిషీక పరశురూపంబుగా నభిమంత్రించి యతనిపయిం
బ్రయోగించిన నతండు దాని [2]ఖండితధారంబు సేయుటం జేసి ఖండపరశు వను
నభిధానంబునుం గలిగె ననుటయు. 441
క. విని పార్థుఁ డిట్లు గలిగిన, యనియం దారుద్రునకొ జయము నీకో క
ల్గెను దాని తెఱం గేర్పడ, వినఁ గౌతుక మొలసెఁ జెప్పవే విశ్వాత్మా. 442

శివకేశవులపరస్పరకోపప్రసాదములవిధము.

వ. అనిన విష్ణుం డర్జునున కిట్లనియె. 443
సీ. రుద్రనారాయణరూపప్రవర్తిత మూర్తిద్వయము రణమునకుఁ జొచ్చి
పరమసంరంభంబు వాటింప నుద్వేజితములయ్యె నఖిలభూతములు శ్రుతులు
మునులకుఁ దోఁపవయనలంబులాహుతుల్ గొనవయ్యెఁ బగిలె దిక్కులు నభంబు
ధరణి వడంకె భూధరములు దిర్దిరం దిరిగె దేవతలకు దిగులు పొచ్చె
తే. [3]నాననము పల్లటిల్లంగ నజుఁడు గలఁగె, నిట్టులెందును సంక్షోభ మెసక మెసఁగ
నావిధాత మునీంద్రులు దేవతలును, దన్నుఁ వేష్టింప వచ్చె సత్వరము గాఁగ.
వ. వచ్చి రుద్రునకుం బ్రణమిల్లి సంప్రార్థనంబు దోఁప ని ట్లనియె. 445
క. శివుఁడవు నీవు జగమునకు, శివ మొనరింపంగ వలదె చేయుము క్రోధ
ప్రవిహతి విష్ణుం డనఁగా, శివుఁ డన నొకఁ డౌట దివ్యచిత్తమ యెఱుఁగున్.
తే. నిగమవేద్య మద్వంద్వంబు నిర్గుణంబ,మూర్తమనియెడుతత్త్వంబు మూర్తిభేద
కలనమున లోకమున ద్విధాకారి యయ్యెఁ,గాక హరియన నీవనఁ గలదె వేఱు.
వ. అని బోధించి వెండియు. 448
క. నరనారాయణు లనఁగాఁ, బురహర జగదాది యైనపురుషులు మనముం
బరికింపఁ దన్మయత్వ,స్ఫురితులము ప్రసన్నదివ్యబుద్ధిం గనుమా. 449
ఆ. [4]తెలుపు మితని ననుడుఁ దేఱికోపంబువో, విడిచి నన్నుఁ దెలిచె మృదుఁడు పార్థ

1 కపియం. 2 ఖండీభూతంబు. 3 నాననము. 4 తెలపు.....నన్నుఁ దెలిపె.

యేను నతనితోడ ని ట్లంటి మృదుసత్య, [1]పథ్యమునిమనోజ్ఞభంగికముగ. 450
క. నిను నెవ్వఁ డెఱిఁగె నాతఁడు, నను నెఱిఁగినవాఁడ నిన్ను నమ్మిగ సేవిం
[2]చిన నదియ నన్నుఁ గొల్చుట, [3]యనువాదిత లేదు భేద మరయఁగ మనకున్.
క. శ్రీవత్సము శూలాంకిత, మై వెలయుం గాక యిప్పు డాదిగ నాకున్
నీవును మత్పాణ్యంకో,ద్భావన శ్రీకంఠుఁ డనఁగఁ బరఁగుము శర్వా. 452
వ. అని యివ్విధంబున. 453
క. ఇతరేతరమతిసంభా,వితలక్షణకలన నొంది వృషవాహనుతో
నతినిర్మలసఖ్యము సే,సితి బ్రహ్మాదులును సంతసిల్లిరి విజయా. 454
వ. మదీయనామనిర్వచనంబులును రుద్రునితోడిరణంబున నైనజయంబు తెఱంగును
నీ కెఱింగించితి. 455
క. నానారూపంబుల ని, ట్లను బ్రవర్తింతు జగము లిన్నింటను నీ
శానుఁడు సభవ్యుఁడు నమృతుఁడు, నైనశివుని నీవు గొలువు మర్జున యెపుడున్.
తే. ఏను రక్షింపజయము నీకెసక మెసఁగె, సమరమున శూలపాణి నై శత్రుకోటి
నీదుమునుమున వధియించునిరుపమాన,తేజు రుద్రుఁగా నెఱుఁగుము ధీరచిత్త.
వ. అనియె నని చెప్పిన విని జనమేజయుండు. 458
క. అరుదే సర్వేశ్వరుఁ డగు, హరితోడుగ జయము గొనుట యర్జునునకు న
ప్పురుషోత్తము బాంధవు లై, పరఁగిరి వెఱవినుతు లేల పాండుసుతులకున్.
వ. అని పలికి యి ట్లనియె. 460
క. నారదుఁడు పరమపురుషుని, కారుణ్యము వడిసి వచ్చి క్రమ్మఱ నరునిన్
నారాయణునిం గాంచుట, సారమతిం జెప్పి తీవు సంయమివర్యా. 461

నరనారాయణనారదసల్లాపప్రకారము.

వ. తదీయసల్లాపవిశేషంబులు విన వలతుం జెప్పు మనిన నప్పుడమితేనికి వైశం
పాయనుం డి ట్లనియె. 462
క. నారదుఁడు వచ్చి నరునిన్, నారాయణుఁ గాంచి భక్తి నమ్రుం డైనన్
వా రతనికి నాతిథ్యము, గారవమున నడపి యడుగఁగా వారలతోన్. 463
వ. అద్దేవముని యి ట్లనియె. 464
క. శ్వేతద్వీపంబున భవ, దాతతకృపఁ గానఁ బోలె నచ్యుతుఁ దద్రూ
పాతిశయము మీచందమ, యాతనికడఁ గంటి మిమ్ము నద్భుత మెసఁగన్. 465
క. శ్వేతులు నింద్రియవర్జిత, చేతస్కులు నైననరులఁ జెలువుగ [4]మానో
పేతులఁ గంటి నచట వా, రాతేజోమూర్తికిని దయాపాత్రంబుల్. 466
వ. అద్దేవుండు వత్సలుం డయి వారలతోడం గూడి విహరించు చుండు నామీఁదం
గృపసేసి క్షేత్రజ్ఞప్రకారంబు సకలంబును దేటపడ ననుగ్రహించి యాగామి

1 పదము నురుమనోజ్ఞ. 2 చినయతఁడు. 3 యనుపాధిత; యనువాసిగ. 4 మాని, వ్రాతులఁ.

నిజప్రాదుర్భావంబుల తెఱంగెల్ల నెఱింగించె శ్వేతద్వీపం బనునది శాంతిస్వరూపం బందు సూర్యసోమాంశువ్యాప్తియు వాయుసంచారంబును లే దాలోకనాథునకు నేకాంతికజనంబులం గడచిన ప్రియులు లేకునికి యెఱింగి యేకాంతినై యుండితి నవ్విభుండు వీడుకొలుప మీకడకు వచ్చితి నిచ్చట మీకుం గారుణ్యభాజనంబ నై యుండెద ననుటయు వార లతని కి ట్లనిరి. 467

తే. పడసి తద్దేవుఁ గానఁ దద్భాషణములు, వింటి నీవు ధన్యుండవు గంటి మేము
నచట నీయున్న తెఱఁగెల్ల నిచట నునికి, మేలకాక యుండుము పరమేష్ఠితనయ.

క. దైవముఁ బిత్ర్యంబును ద,ద్దేవసమారాధనంబు దెల్లము శ్రుతిసం
భావిత మది తత్పరతన్, నీ వేకాంతి వయి నిలువు నిర్మలహృదయా. 469

ఆ. అనిన సంతసిల్లి యద్దేవముని వేయు, దివ్యవత్సరములు భవ్యతపము
నియతి నాచరించెఁ బ్రియమున వారు ద, న్నాదరింపఁగాఁ దదాశ్రమమున.

వ. అ ట్లేకాంతి యై తపంబు సేసి యత్యంతశాంతి నొంది నారదుండు నరనారాయణుల వీడ్కొని హిమవన్నగంబునకుం జని తన[1]యాశ్రమంబునందు బృందారకాది విశిష్టపూజితుం డై యుండె నని చెప్పిన విని సంప్రీతుం డైన జనమేజయుతో వెండియు వైశంపాయనుం డి ట్లనియె. 471

ఉ. పాండవవంశవర్య పటుపాపవినాశని యైనయిక్కథన్
నిండుమనంబుతో వినుట నీవు కృతార్థుఁడ వైతి శాశ్వతా
ఖండసుఖాత్ము విష్ణు నధికస్థిరభక్తి సమాశ్రయింపు నీ
కొండొకఁ డేల యిమ్మెయి మహోన్నతిఁ జేయు జగత్త్రయంబునన్. 472

క. లే వుభయలోకములు హరి,పై విద్వేషంబు గలుగు పాపాత్ములకున్
భూవర యట్టిజనులపితృ,దేవతలకు నరక మగుటఁ దెలుపును శ్రుతులున్. 473

క. హరి యాత్మ యెల్లవారికి, నరవర తనయాత్మపై మనంబున దృఢత
త్పరభావము లేనికుజనుఁ, బొరయవె యాపదలు వేఱ బోధన మేలా. 474

క. మునివరుఁడు గంధవతినం,దనుండు నాగురుఁడు గరుణ దళుకొత్తఁగఁ జె
ప్పినవాక్యంబులయర్థము, లనఘా యివి నీవు వీని నలవఱుపు మదిన్. 475

శా. విద్వన్మోదవిధాయి నిర్మలవచోవిస్ఫూర్తివిఖ్యాతుఁ గృ
ష్ణద్వైపాయను నీ వెఱుంగుము విభున్ నారాయణుం గా విప
శ్చిద్వంద్యం బగుభారతాధ్యయనముం జేయంగ శక్తుండు ధ
ర్మాద్వైతుండు సరోజలోచనుఁడ కాకన్యుండు తద్వ్యాసుఁడే. 476

క. బహువిధధర్మంబులు లో,కహితంబుగ నిట్లు సెప్పఁగా నిర్మలతా
మహనీయధిషణుఁ డగున, మ్మహాత్మునక [2]తీరుఁ గుఱుసమాజవరేణ్యా. 477

1 యోగాశ్రమంబు. 2 చెల్లు.

హయగ్రీవదేవమాహాత్మ్యాభివర్ణనము.

వ. అనిన విని సవిశేషసమ్మదుండై జనమేజయుండు వైశంపాయనుతో హయశిరో
భాసితుం డగువిష్ణుండు వేధకు సన్నిహితుం డయ్యె నని చెప్పితి వప్పురుషోత్త
ముం డప్పు డేమిటికై యామూర్తి వహించె నత్తెఱం గెఱింగింపుమని యడిగిన
నమ్ముని యమ్మనుజపతి కి ట్లనియె. 458

సీ. ప్రళయకాలంబున జలముల విష్ణుండు యోగనిద్రారతి నొంది మేలు
కాంచి లోకంబులు గావింపఁ దలఁప నహంకార మొసఁగె బ్రహ్మాభిధాన
కలిత మై తన్నాభికమలంబునం దిట్లు జనియించి యాబ్రహ్మ సకలసృష్టి
కాదిభూతములుగ వేదముల్ నాలుగు గలిగించె నప్పు డక్కమలనాభు
ఆ. నందు మునులయించినట్టిగుణంబులు, మూఁటఁ దొలుత సత్త్వమునకుఁ దోఁపు
కలిమి [1]దాననుండెఁ గమలోద్భవుఁడు రజ, స్తమయు లసుర లయ్యె ధరణినాథ.

క. [2]విను కైటభుండు నా మధు, వనఁ బేర్చినయద్దురాత్ము లవ్వేదములం
గొని వేగ చని రసాతల,మున వైచిరి గాఢబంధములు సేసి నృపా. 480

వ. దాన నవ్వేధ విహ్వలించి. 481

క. లావును దృష్టియు గతియును, నా వేదచయంబ నాకు నవి యడఁగిన నే
నేవిధి సృజింతు లోకము, లే వాఁ డీయెడరు దలుఁగు నిం కె ట్లొకో. 482

వ. అని పలవించి. 483

ఆ. విష్ణు బహువిధముల వినుతింప నజ్జల,శాయి హయశిరంబు సకలవర్ణ
భాసురంబు నైనపరమాద్భుతంపురూ,పంబు దాల్చి వేదపరత నొంది. 484

క. పాతాళమునకుఁ జని యం, దాతత మై ప్రణవరూప మగునాదం బు
ద్ద్యోతితము సేసె నది యా, దైతేయులు విని పటుప్రతాపం బెసఁగన్. 485

క. ఆనాదము దెసకుం జన, దానవరిపుఁ డొండువలనఁ దా నరిగి తదీ
యానూనబంధపీడిత, లైనశ్రుతులు విడిచి తెచ్చి యజునకు నిచ్చెన్. 486

తే. ఇచ్చియెప్పటియట్ల యహీంద్రతల్ప,శయనుఁడై యుండె నట తమచనినచోట
నెవ్వరిని గానకా దైత్యు లెచట శ్రుతులు,దారు మును పెట్టి రందు సత్వరము గాఁగ.

ఆ. అరిగి యచట వాని నరసి కానక రభ,సమునఁ గలయఁ దిరిగి శార్ఙ్గిఁ గాంచి
యుద్ధమునకుఁ బిల్వ నద్ధరణీధరుం, డడరి సమయఁ జూచె నసురయుగము. 488

వ. ఇట్లు విష్టరశ్రవుండు సృష్టికార్యంబు నిర్విఘ్నంబుఁ జేసిన విధాత యప్పని సు
నీతంబు సేసె నాఁటనుండియు హయశిరోమహితయగునమ్మూర్తి దక్కినమూర్తుల
కంటె నెక్కు డయ్యె నాజగత్కర్తను వేదంబులు నాశ్రయించి యుండు నని
చెప్పి వెండియు. 489

క. హరిసత్త్వాదిగుణంబులఁ, బొరిఁబొరిఁ గలిగింపఁ బెంపఁ బొలియింపఁగ భూ

---

1 దాననుండి కమలో. 2 విను కైటభుండు మధువును, నన బేర్చిన.

వరయవి యెక్కువదక్కువ,బొరయుచుఁ బరివర్తనంబుఁ బొందుచునుండున్.

క. గుణవంతుఁడు గుణరహితుఁడు, గుణకల్పనతత్పరుండు గుణనాశననై
పుణశాలి గుణనిబద్ధుఁడు, గుణమోక్షణకరుఁడు శార్ఙ్గి కురుకులముఖ్యా. 491

క. విను నారాయణపరములు, జననాయక వేదములును జన్నంబులుఁ ద
క్కినపుణ్యసమారంభము,లును రసముఖగోచరంబులును భూతములున్. 492

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనుతో నేకాంతికజనులు లోకోత్తరు
లని చెప్పి తయ్యేకాంతికత్వం బెట్టిది యెఱింగింపవే యనుటయు నతం డతని
కి ట్లనియె. 493

ఆ. సాంఖ్యయోగపరమసారభూతం బిది, మున్ను వింటి యుద్ధమునకుఁ జొరక
కరుణ నార్తుఁ డైనగాండీవి బోధింపఁ, గృష్ణుఁ జెప్పినట్టి గీతలందు 494

వైశంపాయనుఁడు జనమేజయున కేకాంతికధర్మ మెఱిఁగించుట.

క. నిర్మల మగు నేకాంతిక, ధర్మము నారాయణోదితం బై క్రియలం
గర్మఠుఁ డగు బ్రహ్మమతిని, ధార్మికపర యొలసె నతఁడు దయ సిగురోత్తన్. 495

క. దక్షునకు నెఱింగించిన, దక్షుఁడు బోధించెఁ దనదుదౌహిత్రు జగ
చ్చక్షుని నాసవిత్రుండు మ,నుక్షితిపతి కిచ్చె నవ్వినుతధర్మంబున్. 496

క. మను విక్ష్వాకున కొసఁగె న,తనివలనఁ దదీయయోగ్యతాకలితులు స
జ్జనములు వడసి రనేకులు, విను నారాయణునిచేత విని నారదుఁడున్. 497

క. తగియెడుశిష్యుల కొసఁగెను, జగతీశ్వర యిట్టు లది ప్రశస్తం బై యి
జ్జగములను గలిగె విను మ, య్యగాధధర్మంబు దుష్కృతాప్రాప్య మగున్.

క. దాని కహింసయ మూలము, దానన హరి ప్రీతుఁ డగు నతం డన ధరణీ
జానీ క్షేత్రజ్ఞుం డనఁ, గా నొక్కఁడ యగుట దెలియఁగా వలయుఁ గడున్.

క. ఏకద్విత్రి చతుర్వ్యూ,హాకారతఁ దోఁచు చుండు హరి భక్తజనా
లోకమున వాసుదేవా, ద్యాకగప్రాప్తముగఁ దత్తదుచితస్ఫూర్తిన్. 500

తే. వాసుదేవుండు ప్రథమంబు వసుమతీశ
యోలి సంకర్షణుండుఁ బ్రద్యుమ్నుఁడును ద్వి
తీయకంబుఁ దృతీయంబుఁ దెల్ల మచ్చ
తుర్థ మనిరుద్ధుఁ డిట్లు చతుర్విధములు. 501

క. ఈనెలవులఁ దోఁచును హరి, దా నొక్కఁడ యింద్రియప్రతతి కందం డే
కానూనభక్తి కగపడు, దానికిఁ దపమును శమంబు దమమును వలయున్. 502

క. శాంతిపరినిష్ఠునకు నే,కాంతికధర్మంబు గరతలామలక మగుం
జింతాతంతుత్రుటనా, త్యంతవిదగ్ధంబు సూవె యది మనుజేంద్రా. 503

క. అనిన నతఁ డిట్టిధర్మము, గొనియాడక వ్రతము లొండు గోరి నడపఁగాఁ
బనియేమి యెఱింగింపుము, జనములచందంబు నాకు సంయమివర్యా. 504

క. అని యడిగిన వైశంపా,యనుఁ డతనికి నిట్టులనియె నది గల దధిపా
వినుసాత్త్వికమును రాజస,మును దామసమును వికారములు మానసముల్.

తే. వికృతులందును సత్త్వస్థవిధము మేలు, దాన హరిఁ బొందవచ్చు నతండు నడపుఁ
దత్ప్రకారులకు శలంపుఁ దంత్ర మెల్ల, వార లేకాంతికులు పెఱవారి వినుము.

క. కలగొన రాజసతామస,ము లయినభావములు వికృతిఁ బొందింపఁగ మ
ర్త్యుల కేకాంతికవృత్తిని, నెలకొనఁగా నెట్లు వచ్చు నిర్మలధిషణా. 507

క. వానికిఁ బ్రవృత్తిలక్షణ,తారూఢం బైనధర్మ మలవడు హరికిం
గారుణ్యపాత్రములు గా, రారయ వా రన్యపథసమాశ్రితు లగుటన్. 508

క. ఏకాంతిజనంబులు సు,శ్లోకుం డగుహరిమనంబులో నుండుదు రా
లోకింప వారి కతనికి, నేకత్వము గలదు దెల్ల మిది వేదములన్. 509

క. ఈతెరువు మద్గురుఁడు సం,ప్రీతిని దయ నన్ను నాదరించుచుఁ జెప్పెం
జేతశ్శుద్ధికలన మెయి, వీతదురిత మైనభంగి విన్నది యధిపా. 510

క. చాలిన నీవును హరి ని,ట్లాలోకింపుము నిరంతరానందశ్రీ
శాలి వగు దనిన నాభూ,పాలోత్తముఁ డాతపస్విపతి కిట్లనియెన్. 511

తే. వేదములు సాంఖ్యమును యోగవిధియుఁ బాశు
పతముఁ బాంచరాత్రంబు నా బహువిధములఁ
జెల్లుబోధసాధనముల కెల్ల నిష్ఠ
యొక్కటియొ యివి భిన్ననిష్ఠోదితములొ. 512

వ. నా కెఱిఁగింపవే వీనికిం బ్రవర్తకు లెవ్వరు వారలం జెప్పుమని యడిగినజనమే
జయునకు వైశంపాయనుండు. 513

ఉ. ద్వీపమునం బ్రబోధపరిదీప్తుని వేదనిధానముం జగ
ద్వ్యాపకతేజు గంధవతియందుఁ బరాశరసంయమీశ్వరుం
డేపురుషోత్తముం [1]బడసె యాద్యతమోన్నతి నొందె లోకశో
పాపరు భారతాధ్యయనకారకుఁ గొల్చెద నమ్మహాత్మునిన్. 514

వ. అనుచుం గృష్ణద్వైపాయనధ్యానపరాయణుం డగుచుం బలికె యాభూవిభున
కభిముఖుం డై. 515

క. విను మాతంత్రంబుల కెల్లను నరయఁ బరాయణం బలఘుతరసంవి
త్తునుఁ డగునారాయణుఁ[2]డ య,తనిఁ బొందఁగ బుజువుఁ గుపథములివి యధిపా.

వ. వేదంబులకుం బ్రవర్తకుండు నారాయణనందనుం డపాంతరతముం డను పేరం
బ్రసిద్ధుం డగు వేదవ్యాసుండు సాంఖ్యంబునకుం గపిలుండును యోగంబునకు
హిరణ్యగర్భుండును పాశుపతంబునకు శివుండును పాంచరాత్రంబునకు విష్ణుం
డును బ్రవర్తకులు పాంచరాత్రంబు వైష్ణవంబనం బరఁగు ననిన విని యజ్ఞనపతి

1 బడసె నీద్యతమోన్నతి నొప్పులోక. 2 డాతని బొందఁగ.

యమ్మునిపతితో వేదవ్యాసుండు పరాశరపుత్త్రుం డని చెప్పి తత్పరమమునికి
నారాయణనందనత్వం బెట్లు వచ్చె ననుటయు నతం డతని కి ట్లనియె. 517

సీ. హిమవన్నగంబుపాదమున మహాభారతం బొనర్చి పరిశ్రమంబు దోఁప
భావించి శిష్యులు గావించుపరిచర్యఁ దద్వినోదనపరత్వమున నొంది
వారికి వేదార్థభారతార్థంబులు సాత్యవతేయుండు సదయబుద్ధి
నెఱిఁగించుచున్నట్టియెడ నేను లోనుగాఁ గొందఱు తత్పాదవందనంబు
తే భక్తిఁ జేసి నారాయణప్రభువుఁ డంద్రు, నిన్నుఁ గృపఁ జెప్పవే మాకు నిర్మలాత్మ
యత్తెఱం గని యడిగిన నమ్మహాను,భావుఁ డత్యంతకరుణార్ద్రభావుఁ డగుచు.

వ మాతోడ ని ట్లనియె. 519

వేదవ్యాసునకు నారాయణనందనత్వంబు గలిగినప్రకారము.

సీ. ఆదికాలమునఁ బ్రజాభిసర్గమునకు నారాయణుఁడు నిజనాభిపద్మ
మున బ్రహ్మఁ గల్పింప భూతసంఘమ్ముల నెల్ల నాతఁడు సృజియించె నతని
ముఖమున బహువేదములు ప్రసరింపఁగఁ జేసి వానికి మేలు సేఁత బుద్ధిఁ
దలఁచి యవ్విష్ణుండు నలఘుబోధుని నపాంతరతముం డనియెడుతనయుఁ జిత్త
తే. మునన కల్పించి యతిభక్తి మ్రొక్కి నిలిచి
యున్నయక్కుమారుని శ్రుతు లన్నియును దృ
ఢావధానుండ వై విని నీవు వాని
నంచితవ్యాస మొందింపు మనియెఁ బ్రీతి. 520

ఆ. అనిన నట్లకాక యని యయ్యపాంతర, తముఁడు వేదభేదనము నొనర్చె
దాని కవ్విభుండు దద్దయుఁ బ్రీతుఁ డై, వత్సలత్వగౌరవం బెలర్ప. 521

క. వేదవ్యాసుఁడ రమ్మని, యాదరమునఁ బిలిచి నాకు నాత్మజుఁ డై సం
పాదించువాఁడ వధికా, హ్లాదము మన్వంతరంబు లన్నిటియందున్. 522

క. అని యానతిచ్చి మఱియును, జననంబులు నీకుఁ గల్గు సంయమిమాన్యా
యనియుఁ బలికి వెండియు ని, ట్లనియెను విష్ణుండు పేర్చునర్మిలితోడన్. 523

క. నాచరితంబులుఁ ద్రైలో, క్యాచరణంబులును ధర్మ మఖిలంబు మదిం
జూచి త్రికాలజ్ఞత్వస, మీచీనత వెలయు మునులు మేటి యనంగన్. 524

క. ఉత్తరకాలంబున లో, కోత్తరుఁడు వసిష్ఠపౌత్త్రుఁ డుదితజ్ఞానో
దాత్తుఁడు పరాశరుం డను, నుత్తమసంయమికిఁ బుట్టు దుజ్జ్వలతేజా. 525

క. నీవలనన కలిగి కురు, క్ష్మావలయం బేలునట్టిజనపతు లన్యో
న్యావిష్టరోషు లై రణ, సేవనమునఁ గులము తఱచు సెఱుతురు వత్సా. 526

తే. కాలములకీడుకతమునఁ గలఁగఁబడిన, వేదముల నీవు నాఁడును విమలబుద్ధి
నంచితవ్యాస మొందించి యఖిలదివిజ, మునిగణముల కొనర్తు సమ్మోదమనఘ.

తే. ధర్మసందేహములు నీవు నిర్మలంపు, వాక్యములఁ బాపి జగములవార లెల్ల

నఖిలసంశయచ్ఛేత్తపుణ్యాత్మకుండు, లోకహితవాణి యనఁగ సుశ్లోకుఁడగుదు.

క. రాగిత్వము విడువదు నిను, రాగవిదూరుఁ డగుసుతుఁడు ప్రభవించును నీ
కాగమవిధానబుద్ధియు, యోగము సాంఖ్యంబు మది సముదితంబు లగున్. 529

వ. అని నిర్దేశించి నీవు నిజేచ్ఛం బ్రవర్తింపు మని పలికి యద్దేవుం డంతర్హితుం డయ్యె నిది మదీయనారాయణసంభవత్వంబు తెఱం గేను యమనియమనిరూఢి నిష్కలతపఃకలనంబు చిరకాలం బాచరించి యప్పురుషోత్తముకారుణ్యంబు నామీఁద నంతకంతకు నెక్కుడగునట్లు సేసితి నని మద్గురుండును త్రికాలవేదియు నగువేదవ్యాసుండు సెప్పె నని చెప్పి వైశంపాయనుండు జనమేజయునితో వెండియు ని ట్లనియె. 530

సీ. అట్లు ధర్మజుఁడు నారాయణనారదసంవాదకథ విన్నసమయమునను
నారదుఁ డచ్యుతుకారుణ్య మహిమయిఁ బడసి క్రమ్మఱి వచ్చి బదరికాశ్ర
మమున నారాయణు మన్ననతోడిసంభాషణంబును గాంచి పరమతపము
దాఁ జేత యొఱఁగించి తదనంతరంబ యయ్యమరమునీంద్రుఁ డే మడిగినట్ల

ఆ. యడుగ ధర్మనందనాదులుఁ గృష్ణుండు, వినఁగ మద్గురుం డతనికిఁ జెప్పె
సురలు మోక్షధర్మపరులు నా కథ్వరా, యత్తచిత్తు లైనయత్తెఱంగు. 531

వ. ఇట్లు సెప్పి. 532

క. వేదవ్యాసుఁడు సుముఖత, నాదైవతమునికిఁ జెప్పె హయశిరుఁ డగుదా
మోదరునిదివ్యలీల స,మాదరమున ధర్మనందనాదులు వినఁగన్. 533

వ అని చెప్పి వెండియు. 534

క. నిజనామనిర్వచనములు, విజయుం డడుగంగ నెల్లవియు నెఱిఁగించెం
ద్రిజగద్భజనీయపదాం,బుజుఁ డగుకృష్ణుండు భరితపుణ్యచరిత్రా. 535

వ. ఇ ట్లగుట ము న్నెఱింగించితి. 536

క. వేదాదు లైనపథము ల,భేదప్రాప్యంబు లగుట ప్రియ మెసఁగఁగ న
వ్వేదవ్యాసుఁడు సెప్పె స,మాదరమునఁ బార్థుఁ డడుగ నందలు వినఁగన్.

క. ఏకాంతికధర్మము సు,శ్లోకుం డగునాతఁ డడుగ లోకోత్తర యా
లోకారాధ్యుఁడు సెప్పె ద,యాకరమతి కృష్ణధర్మజాదులు వినఁగన్. 538

క. దైవవశంబున నేఁడును, నీ వడుగఁగ నింతపట్టు నిస్సందేహం
బై వఱలఁగ నేఁ జెప్పితిఁ, బావన మిది యసదృశంబు పౌరవముఖ్యా. 539

వ. అని పలికి నారాయణనారద[2]సంవాదాదికం బైనయివ్వాఙ్మయం బంతయుం జెర్కొని. 540

క. నారాయణీయ మగునీ, సారాఖ్యానంబు వినినఁ జదివిన సంప
త్తారోగ్యాయుస్సద్గతు, లేరికి నైనం గురుక్షితీశ్వర కలుగున్. 541

---

1 కరణంబు. 2 సంవాదం బైన; సంవాదికం బైన.

వ. అనిన విని యత్యంతాహ్లాదభరితాంతఃకరణుం డయినయక్కౌరవేంద్రుతో న మ్మునీంద్రుం డిట్లను నిట్లు సకలలోకసంభావనీయసత్కథ లాకర్ణించి సముదీర్ణ సంప్రీతుం డగునప్పాండవాగ్రజుండు 542

తే. అమరతటినీసుతున కిట్టులనియె రాజ,ధర్మముఖ్యంబు లగుసర్వధర్మముల ను దాత్తకృప నెఱింగించి తత్స్వోత్తమంపు,ధర్మ మెయ్యది సెప్పుము ధర్మనిత్య. 543

వ. అనుటయు నాదేవవ్రతుం డన్నరదేవోత్తమున కి ట్లనియె. 544

చ. అరయఁగ ధర్మతంత్రములయందు నిరర్థము లే దొకండు నె
వ్వరిమది యెందు వ్రాలెఁ దగ వారలు దానిన పూని యాచరిం
తు రదియ వారి కిష్టఫల[1]దోహనకార్య మొనర్చు నెల్లెడం
బురుషులఁ జూడమే తమకుఁ బోలినధర్మములన్ వెలుంగఁగన్. 545

ఇంద్రునకు నారదుఁడు సెప్పినభృగునామకవిప్రునిచరిత్రము.

వ. అది యట్లుండె నప్రతిహతగతియై చరించుచుండి యొక్కనాఁడు నారదుం డా ఖండలుపాలికిం జనిన నతం డతనికి సముచితసత్కారంబు లాచరించి సుఖాసీనుండై యున్న యమ్మునివరునాననంబునం జూడ్కి నిలిపి నీవు మెలంగునెడ నెద్దియేనియు నాశ్చర్యంబు గన్నయది గలదే యని యడిగిన నమ్మహాత్ముం డమ్మహేంద్రునకుం జెప్పినకథ సెప్పెద నది భవత్ప్రశ్నంబున కుత్తరంబై యుండు దాని వినుము భాగీరథీదక్షిణతీరంబున మహాపద్మం బనియెడుపురవరంబునఁ గులశ్రేష్ఠుం డగుభృగుం డనువిప్రుండు గలం డప్పురుషవరుండు. 546

సీ. ధర్మనిత్యుండు సత్యవ్రతపరుఁ డహింసాశాలి యింద్రియజయవిభాసి
నిజకర్మతృప్తుండు నిష్క్రోధుఁ డంచిత న్యాయసంప్రాప్తధనముల దేవ
పిత్రతిథిజ్ఞాతి మిత్రకార్యములు నిర్వర్తించు సువినయవంతులైన
తనయులఁ గన్నాఁడు ద న్నెల్లవారును వినుతింప మన్నాఁడు దనమనమున

తే. నెట్టికృత్యంబు మేలొ యే నెద్ది సేసి
కృతపరాయణధర్మతా స్థితి వహింతు
నొక్కొ యని చింతఁ బొందుచు నుండు నాత్మ
నిష్ఠ యలవాటు కాంక్షించి నృపవరేణ్య. 547

వ. ఇట్లుండ నొక్కనాఁడు. 548

తే. తనగృహంబున కతిథియుదాత్తుఁడొక్క,బ్రాహ్మణుఁడువచ్చె వచ్చినఁ బరమభక్తి
యుక్తినాతిథ్య మొనరించియున్న యప్పు, డమ్మహాద్విజుతోడ నిట్లనియె భృగుఁడు.

సీ. అనఘ నీమధురవాక్యంబులఁ జేసి మిత్రత్వంబు వొందె మద్భావగతము
నీ కెఱింగించెద నీవు నెయ్య మెలర్ప హిత ముపదేశింపు నేను నియతి
నాత్మావలోకన మాచరించెద నని తొడఁగుదు నది యలవడదు నాకు

1 దోహలకార్య.

లోకసామాన్యగుణాకలనంబున బద్ధుండ నగుట నెబ్భంగి నాత్మ

ఆ. నాత్మ యంద కని యనామయత్వముఁ బొంది
ఖండరహిత మగుసుఖమున మునిఁగి
యుండువాఁడ భూసురోత్తమ చెప్పవే
యనిన నతని కిట్టు లనియె నతఁడు. 550

క. ఏనును నిట్టుల మోహా,ధీనుఁడ నై యాత్మ గాంచు తెఱఁగొలయుటకుం
బూని పడుదు నెయ్యదియో, కానం దెరు వాశుభప్రకలనంబునకున్. 551

ఉ. కొందఱు బ్రహ్మచర్యమునఁ గొందఱు భవ్యగృహస్థధర్మముం
బొందుటఁ గొంద ఱిద్ధతపముల్ వనభూమిఁ దగం జరించుటం
గొందఱు నిష్క్రియత్వమునఁ గొందఱు యజ్ఞవిధానశాలితం
గొంద ఱనూనదానములఁ గోరి యొనర్తురు నిత్యసౌఖ్యమున్. 552

క. జననీజనకారాధన,మున గురుభక్తిని సువృత్తమున శాంతిని దాం
తిని సత్యమున నహింసను, విను కాంతురు మోక్షపదము వేర్వేఱ జనుల్.

వ. అట్లు బహువిధంబు లగుధర్మద్వారంబులు గలవు గలిగినకలుచ నెల్లవారికి నాత్మానందం బలవడ నేర్చునే యొక్కటి యుపదేశించెద నాకర్ణింపుము. 554

తే. నైమిశారణ్యమునయందు గోమతి యనఁ
బరఁగు నుత్తమనది [1]మహాపద్మ మనఁగఁ
గలదు [2]పుణ్యప్రాదము బానియలఘు[3]తటత
లంబు నెలవుగా నుండు నాగం బొకండు. 555

క. ఆతీర్థోత్తమమున మాం,ధాతృఁడు లోనుగ విశిష్టతపముల నిహలో
కాతిశయముఁ బరలోక,ద్యోతనముం బడసినారు దొల్లి యనేకుల్. 556

వ అప్పుణ్యక్షేత్రంబున. 557

తే. పద్ముఁ డనుపేరియన్నాగపతి యుదాత్తుఁ
డఖిలధర్మజ్ఞుఁ డతులదయాన్వితుండు
సుజనసంభావ్యమానుఁ డస్తోకపుణ్య
నియతనిత్యుఁ డాగంతుకప్రియతముండు. 558

ఉ. ఆతనిఁ గానఁ బొమ్ము ప్రచురాదరణంబున నీదుకోర్కి సం
ప్రీతిగఁ దీర్చు నాగుణగరిష్ఠుఁడు నాపలు కూఁదు మన్న మో
దాతిశయంబు నొంది భృగుఁ డాధరణీసురవర్యుతో మహా
త్మా తెలి వొందె నామనము తావకపావనవాక్యసంపదన్. 559

క. అని పలికి యిట్లనియె ని,ద్దినశేషము రాత్రియును మదీయనివాసం

---

1 అ. మహాప్రథిత నదము. 2 పుణ్యపురము. 3 తరత,టంబుతలమున నాగాహ్వయం బొకండు.

బున నిలుపు నిలిచి మత్ప్రా,వనుఁడవు గావలయు గౌరవశ్రీభరితా. 560

క. అనిన నతఁ డట్ల చేయ న,తనిఁ బూజించుటను మధురతరసల్లాపం
బున ధర్మసత్కథావ,ర్తనమున నక్కాల మతఁడుదాత్తతఁ గడపెన్. 561

క. వేగిన నామంత్రితుఁడై, యాగుణనిధి వీడుకొలిపి యతఁడు ప్రయాణో
ద్యోగంబు సమీచీనవి,ధాగరిమప్రౌఢవృత్తి దగ నొనరించెన్. 562

భృగుం డనువిప్రుండు పద్ముం డనుసర్పరాజుం గనవచ్చుట.

వ. ఇవ్విధంబున నుద్యుక్తుం డై భృగుండు బంధుమిత్రజనసమ్మతం బగుతెఱంగునం గదలి యెడనెడ బహుతీర్థసేవనంబు సేయుచుం జని పుణ్యం బగునైమిశార ణ్యంబుసొచ్చి గోమతీతీరంబునేరి సుప్రసిద్ధం [1]బగుమహాపద్మహ్రదంబు తటంబునం బొలుచుభుజగేంద్రమందిరంబు గాంచి తగం బ్రవేశించె నట్టియెడ. 563

తే. భక్తితోడ నన్నాగేంద్రుపత్ని యెదురు,వచ్చి తోడ్కొనిచని యర్ఘ్యమిచ్చి మీర
లిందు రాకకుఁ గారణ మేమి సెప్పుఁ, డెద్ది పనిచినఁ జేసెద నిద్ధచరిత. 564

వ. అనుటయు నమ్మహీదేవుండు దేవీ భవదీయపతిం గాన వచ్చితి నెచ్చో నున్న వాఁ డవ్విధం బానతిమ్ము గానిపింపు మనిన నతని కాభుజంగాంగన యిట్లనియె. 565

క. తనకు నెలవరుస వచ్చిన, నినరథవహనమున కాతఁ డేఁగినవాఁ డే
డెనిమిదిదివసములకు నిట, సనుదెంచుం దథ్య మిది ప్రసాదప్రవణా. 566

క. అతని తెఱం గిట్టిది వాం,ఛిత మెయ్యది యిత్తు ననఘ చెప్పు మనుఁడు నా
సతి కిట్లను భృగుఁడు భవ,త్పతిఁ గనుటయ కాక వాంఛ దక్కొను గలదే.

వ. అయ్యురగవల్లభుఁ డచ్చునంతకు నల్లవనంబున నిలిచెద నవ్విభుండు వచ్చినప్పుడ మఱవక నా తెఱం గెఱింగింప వలయు నని పలికి పోయి భృగుండు గోమతీతట పుణ్యారణ్యంబున జప్యపరుండును నిరాహారుండునునై యుండె నట్లుండ నాభు జంగపతిబాంధవులు దదీయపత్నీపుత్రసహితంబుగా నమ్మహీసురవరుపాలికిం జనుదెంచి మృదుమధురవాక్యంబుల ననునయించి నీ వాహారంబుగొనక నిలువం దొడంగిననాఁటికి నేఁ డాఱవదినం బయ్యె నే మతిథిపూజాపరులము మాకు ధర్మవిరోధంబు గాకుండ మాచేయునాతిథ్యంబు నాదరింపు మస్మత్ప్రార్థనం బున నన్నంబుఫలంబు మూలంబు మఱియు నెయ్యదియైనను భుజించి మమ్ము రక్షింపవే యనిన వారలతో నాసువ్రతశీలుం డి ట్లనియె. 568

ఉ. ఇం తన నేల యేను భుజగేశ్వరురాకయ వార్చినాఁడ నా
[2]కం తపునంతకుం గుడవ నాఁకలి నీళ్లు ద్రావఁ దృష్ణ యొ
క్కింతయు లేదు గా కలిగి యే యటవీస్థలి కేఁగుదెంచి యే
కాంతమ యున్నవాఁడ నియమాభిరతుండ నను నేఁప నేటికిన్. 569

క. మీకును ధర్మవిరోధము, గాకుండుట కేన పూఁట గారవమున నా

---

1 అ. బ్రహ్మనాగాహ్వయపురంబునం బొలుచు. 2 కంతకు నన్నముం గుడువ.

లోకింపుఁ డింక దివసయు, గాకలనముఁ గల్గ వ్రతసమాప్తియుఁ గలుగున్.

క. వినుఁ డష్టమ మగుదివసం,బున ముద మారంగ నిందు భుజగేంద్రుఁడు రా
కునికి గలిగె. నేనియుఁ బర,దినమునఁ గుడిచెద భవన్మతిం బ్రియ మెసఁగన్.

వ. మీర లిత్తెఱంగున కనుజ్ఞ సేయ వలయు నని సంప్రార్థనీయస్వరంబునం బలి
కిన వార లందఱు నొడంబడి నిజనివాసంబులకుం జని రయ్యష్టమదివసంబున.

క. వరుసదినంబులు [1]దీఱిన, నరవిందాక్షుండు దనకు ననుమతి సేయం
గురువంశముఖ్య తగ న,య్యురగాధీశుండు విభవ మొప్పఁగ వచ్చెన్. 573

ఉ. వచ్చిన [2]సంభ్రమంబుగరువంపుఁ దెలర్పన [3]నుల్లసిల్లి మే
నచ్చుపడంగ జేయఁ దెలు వాభుజగేశ్వరుపత్ని యాతనిం
జెచ్చెరఁ దా నెదుర్కొని విశిష్టసమాదర యై యుపాయనం
బిచ్చి తదీయచిత్తమున కిం పెసలారఁగఁ బాద్య మిచ్చినన్. 574

వ. సంప్రీతుం డై సముచితప్రకారంబున నుండె నట్లున్న యన్నాగేంద్రుండు
సమీపాసీన యైనయద్దేవి నాలోకించి. 575

తే. అతివ నేమమె తగ దేవతాతిథిప్ర,పూజనంబులు నడచునే పూర్వవృత్తి
యొడలి యేను లే కునికి నేమేని వికల, మయ్యెనో చెప్పుమనవుడు నామృగాక్షి.

ఉ. ఆతనితోడ నిట్లనియె నంతయుఁ బుంగమి రాదు నీదుశి
క్షాతిశయంబుకల్మి భుజగాధిప నాకుఁ దగం సమస్తదే
వాతిథిపూజనంబులు సమగ్రము లై నడచెం సుహృజ్జన
ప్రీతియు మున్నపోలె నవిభేదత యొప్పఁగ నిర్వహించితిన్. 577

వ. అని వెండియు 578

సీ. గురుభక్తి శిష్యులకును వేదపరత విప్రులకును జనరక్ష భూపతులకు
న్యాయార్జనంబు వైశ్యజనంబులకుఁ ద్రివర్ణారాధనంబు శూద్రావలికిని
బలివాక్యకరణంబు భటులకు సర్వోపకారక్షమం బైనసారభూత
మనఁగఁ బెం పొందుగృహస్థాశ్రమంబుపై వారనిప్రియ మెల్లవారలకును

తే. లోకమేల యేనేల యిట్లేకతంబ, యింద్రియంబులఁ గుదియించి యిచ్చ నడఁచి
యుండువాఁడఁ గాకనుమతి యోగికిని బ,తివ్రతాత్వంబు భార్యకుసువ్రతములు.

వ. కావున ధర్మసూక్ష్మసం వేది వగునీదుచిత్తంబున భేదం బొక్కింతయేనియుం దోడ
రునట్టివిధంబున వర్తింతునే యొకండు విన్నపంబు సేయం గల దవధరింపుము
పరమపావనమూర్తి యొక్కమహీసురోత్తముం డిచ్చటికి వచ్చి యభ్యర్చితుం
డై భవత్పతి దర్శింప వచ్చితి ననియెం గార్యం బేమి యని యడిగిన నాకుం జెప్ప
కుండె నేను నీవట ననుటం జెప్పిన విని యక్లైననాభుజంగవిభుండు వచ్చునంతకు

1 దంగిన. 2 సంభ్రమంబు గరువంపుదెలర్పను. 3 నుల్లసిల్ల మే; నుల్లసిల్లుమై.

నుల్లవనంబున నుండెద నతండువచ్చిన నాతెఱం గెఱింగింపు మని చని యేడెని
మిదినాళ్లేని జప్యపరుండును నిరాహారుండును నై యున్నవాఁడు నీవచ్చటికరిగి
యతని సంభావింపవలయు నని చెప్పిన నాసర్పగ్రామణి గుపితచిత్తుం డై. 580

క. ఏనటె యొక్కెడ కొక్కరుఁ, గానఁగఁ బోదు నటె దేవగణము నసురలుఁ
లోనుగ నన్నే చందము, మానుగ నడపుదురు తలఁపుమా చతురమతీ. 581

తే. అనిన నీరాక వార్చి మహాశతోడ, నున్నవిప్రునియభిలాష మొక్కభంగిఁ
దీర్ప కుండుట ధర్మవే ధీరశాంత, చిత్త నీయట్టియాచారవిత్తమునకు. 582

క. ధరణీసురునాస నెఱిఁచినఁ, బొరసినపాపాగ్నిఁ గాల్పఁ బూనెద వే నీ
పురుషార్థంబును సముచిత,పరత్వమును గృపయు ధర్మపాండిత్యంబున్. 583

క. విను మాశావిచ్ఛేదన,మునఁ బాటిలు బ్రహ్మహత్య భుజగోత్తమ ధ
ర్మనిరూఢుఁ డైనపురుషున,కును దద్ద్విజునాస దీర్పఁ గోరుట వలదే. 584

క. మౌనమున దృఢజ్ఞానము, దానంబున నభ్యుదయము ధర్మనిరత యా
శానిర్వహణంబున నర,కానీకనివారణసౌఖ్య మగు నండ్రు బుధుల్. 585

తే. చాతకము వానఁ గోరెడుచంద మొంద, నెదురుచూచుచునున్నవాఁ డిందు నీవు
రాక కక్కటయడవిలో బ్రాహ్మణుండు, రోషముడుగుముధర్మనిరూఢహృదయ.

వ. అని పత్ని బోధించిన. 587

చ. అనయముఁ దేఱి నాగపతి యక్కమలాననమోము సూచి యి
ట్లను నోరుఁ గానఁ బొమ్మనినయంతన రోషము వచ్చి యిట్టు లో
ప్పనిపలుకుల్ సగర్వమునఁ బల్కితి దానికి శంక లేక చె
ప్పినజతనంపు ధర్మమునఁ [1]బేర్మియు నాకు నొనర్చి తుగ్మలీ. 588

ఆ. కార్తవీర్యదశముఖప్రముఖులు జమదగ్ని తనయరాఘవాదు లైన
పురుషవరులచేతఁ బొలియరే సక్రోధ,వృత్తిఁ గాన యలుక విడుపు మేలు. 589

క. నీయట్టిభార్య గలుగుటఁ, దోయజదళనయన యిట్లు దొలఁగితి దురితా
పాయంబునఁ బొరయక యేఁ, బోయెద నవ్విప్రుకోర్కి పూర్ణము సేయన్. 590

క. అని పలికి సత్వరంబుగఁ, జని భృగునిం గాంచె వినయసంభ్రమములతో
జనపాలోత్తమ యతఁడు న,తనిఁ గని యుల్లమునఁ బ్రియము దళుకొత్తంగన్.

పద్ముఁ డనుసర్పరాజు భృగుఁ డనువిప్రుం గానవచ్చుట.

వ. అంగంబులు పొదల నెదురుకొనియె ని ట్లిరువురు సుసంగతులై సుసంగతపత్త్ర
ప్రకరతరుచ్ఛాయాశీతలసికతాతలంబున సుఖాసీనులై రయ్యహీంద్రుం డామ
హీసురవరునితో మధురస్వరంబున ని ట్లనియె. 592

తే. అనఘ నా రాక వార్చి నీ వధికనిష్ఠ, నిట్టు లునికికిఁ గారణ మేమి కోర్కి
యెవ్విధం బైన దానినే నిపుడ నిర్వ,హించి పుచ్చెద నత్తెఱం గెఱుఁగఁ జెపుమ.

1 ధర్మమును బేర్మియు నాకు నొసర్చె నుగ్మలీ.

వ. స్వజనంబులచేత నిచ్చట నీయునికి విని యభిగమ్యుండ వగునీకడకుం జనుదెంచితి ననవుడు నద్ధరామరవరుండు ధర్మారణ్యంబుననుండి నిన్నుం గాన వచ్చితి మాన నీయమహీసురసూనుండ భానునారాధింపనీచనుట భవదీయవల్లభవలన నెఱింగి వాడినచేనివాఁడు వాన కెదురుచూచునట్లు భవదాగమనంబు వార్చి నియత వృత్తినున్నవాఁడ మదీయమనక్లేశంబు నిరసింప నీవ యర్హుండ వనుటయు.

తే. నీవు కల్యాణమూర్తివి నీమనోర,థంబు సఫలంబు సేసి కదా మదీయ
జననసఫలతఁగలిగింతు ననుభుజంగ, మాధిపతిమోముఁజూచియిట్లనియె నతఁడు.

క. నాకోర్కి పిదపఁ జెప్పెద, లోకనుతా యొకటి యడుగ లోలత్వము చి
త్తాకలిత మయ్యెఁ బ్రార్థన, సేకొని యది నాకు మున్ను చెప్పఁగవలయున్. 596

వ. అనుటయు నయ్యురగవల్లభుం డది యెయ్యది యడుగు మనిన భృగుండు నీవు రవిరథంబు వహింపం జనినయెడఁ గనినవినినయట్టియాశ్చర్యంబులు గలవేని వాని నా కెఱింగింపవే యనిన నతం డతని కిట్లనియె. 597

సీ. ఆశ్చర్యముల కెల్ల నాస్పదం బాదిత్యుఁ డాతనివలనన భూతజాల
మఖిలంబుఁ [1]జరియించునది యచ్చెరువు గాదె యద్దేవునంశువులందుఁ బ్రీతి
నమరులు వాలఖిల్యాదిమునీంద్రులు సిద్ధులు శాఖలఁ జెంది యుండు
విహగకులంబులవిధమున వసియింతు రంతకంటెను [2]నెక్కు డద్భుతంబు

ఆ. గలదె యమ్మహాత్మువలనన వాయువు, వెడలి యతనినడిమివిపులరశ్మిఁ
బొంది వృష్టిగురియు నెందును నట్టిచో,ద్యములు గలవె భూసురాగ్రగణ్య.

క. రవి సృజియించును వర్షము, రవియ మగుడఁ గిరణతతులరస మంతయుఁ దాఁ
దివుచును విస్మయకారక, మవనీసురవర్య దాని కధికము గలదే. 599

క. ఇను వేఁడిమి శోషించిన, జనములయం దాత్మనిష్ఠశాశ్వతికత్వం
బున వెలుఁగు చుండు దానికి, ననఘా మిగులంగఁ జిత్రమైనది గలదే. 600

తే. సూర్యువలనన బీజంబు ధార్యమాణ, మగుఁ జరాచరధారిణి యైనధరణి
చేత నంతకు మిగులఁ జర్చింప నక్క,జంబు లెందును గలవె నిష్ఠానిరూఢ. 601

క. పరముండు నిరంజనుఁ డ,క్షరుఁ డజరుం డద్వయుండు శాశ్వతుఁ డగున
ప్పురుషుఁడు రవియందు వెలుఁగు, నరు దంతటికంటెఁ గలదె యగ్రిమవర్ణా. 602

వ. అని వెండియు. 603

ఉంఛవృత్తిమహిమము.

క. విను మత్యాశ్చర్య మొకటి, మనుజోత్తమ యొక్కనాఁడు మధ్యాహ్నమునం
దనవెలుఁ గినునివెలుఁగుతో, నెనగా గగనమున నొక్కఁ డేతెంచె వడిన్. 604

క. [3]అంబరపాటనమునఁబో,లెం బెద్దయు మెఱయుతనదులీలాగతి క
య్యంబరమణి యధికప్రమ,దంబున నభిముఖుఁడుగా నుదగ్రస్ఫూర్తిన్. 605

1 జనియించునది. 2 నొక్క యద్భుతంబు. 3 అంబరపాటనమును బో,లెం.

చ. కదియఁగఁ బాఱుతెంచిన వికాసవిభాసిముఖారవిందుఁడై
యెదుఱుగఁ జేయి సాఁచె దివసేశుఁ డతండును [1]లీలఁ గేలు నొ
ప్పిదముగఁ బట్టి రూపము లభిన్నతఁ బొందఁగఁ జొచ్చె బింబము
సదనముఁ జొచ్చునట్ల విలసద్గతి నిం కిట యేమి సెప్పుదున్. 606

వ. అట్టియెడ. 607

చ. అరదముమీఁద మున్ బొలుచు నాతఁడొ యిప్పటియాతఁడో దివా
కరుఁ డనుసంధియంబు భుజగంబులచిత్తములందుఁ బుట్టి యొం
డొరువులతోడ వారు గడు నొయ్యన పల్కఁగ నే వినీతిసు
స్థిరమృదుభాషి నై యడిగితిం బ్రభువున్ ధరణీసురోత్తమా. 608

క. ఇతఁ డెవ్వం డని యమ్మెయి, నతిచకితాత్ముండ నగుచు నడుగుటయు నహః
పతి నామీఁదఁ గృపాసంగత మగుతనచూడ్కి వోలయఁ గా వత్సలుఁడై.

సీ. సురయక్షగంధర్వగరుడోరగాదులలోన నెవ్వఁడు గాఁ డలోలుపాత్ముఁ
డుంఛవృత్తిమహీసురోత్తముం డస్థలనియముండు ఫలమూల నీరమారు
తాహారుఁ డగుముని యాకాంక్ష సేయఁడు ప్రాప్తంబు గానిపదార్థములకు
సర్వభూతహితత్వశాలి యిమ్మెయి సిద్ధిఁ బ్రాపించె నని చెప్పెఁ బ్రకటఫణితి
తే. ననఘ యిట్టివిశేషంబు గనుఁగొనంగ, విననుఁ గాంచితి ననిన నవ్విప్రవరుఁడు
ప్రమద మెద నిండిపొంగారఁ బాఁపఁ తేని,యాననముసూచియిట్లనుమానవేంద్ర.

క. ఇవి యన్నియు నాశ్చర్యము, లవుఁ దెరువును నాకుఁ జూపి తన్వర్థత నొ
ప్పువివిధశబ్దంబుల బో,ధన రేణ్యా పోయి వచ్చెదం బ్రియ మొందన్. 611

క. నను మఱవక పసుపం దగు, పను లెల్లను బనుపు శిష్యభావశుభము నా
కనఘా కలిగెను నీదెస, ననూనభద్రములు నీకు నయ్యెడు మెపుడున్. 612

చ. అన విని నన్నుఁ గాంచితి ప్రయత్నమునన్ వినిపింపు మీవు వ
చ్చినపని నాకు నీ కొకటి సేసితినే యిటు వృక్షమూలవా
సునిక్రియ లేచి పోక తగుచొ ప్పగునే భవదీయవాంఛ సె
ప్పిన నది యేను దీర్తు మఱి పెం పెసఁగం జను భూసురోత్తమా. 613

వ. అని వెండియు. 614

తే. అనఘ నాయందు నీవు నీయందు నేనుఁ, గలము నీకు నీసర్వలోకంబుఁ గలదు
చింత కవకాశ మెద్ది నిశ్చింతభావ, మొందుమనియె నాదందశూకోత్తముండు.

వ. అనిన విని భృగుండు పద్మున కి ట్లనియె. 616

తే. భోగివర యిది యిట్టిద భూతములను, నీవు నేనును సర్వగతావిశిష్ట
విధములము వేదితవ్యంబు విదిత మయ్యె, నిట్టిసందర్శనము వ్రత మింక నాకు.

క. ఈవిధము నిశ్చయము నే, భావింపఁగఁ గంటి నీకృపారతివలనన్

---

1 గేలుగేల నొప్పి.

నీవు కృతార్థుఁడవు సుజన,సేవిత యామంత్రణంబు సేసినవాఁడన్. 618

వ. అని పలికి యివ్విధంబునఁ గృతనిశ్చయుండై భృగుండు భుజంగవిభు వీడ్కొని దీక్షావిశేషకాంక్షం జేసి భార్గవకులపవిత్రుం జ్యవనుం గాంచి నిజవృత్తాంతంబు సెప్ప తత్కృతసంస్కారంబునం గృతకృత్యుం డయ్యె నిప్పుణ్యకథ యబ్భార్గవుండు జనకసదనంబున నారదునకు వివరించె నద్దేవమునివరుండు దేవతావరునకు వినిపించె నమ్మహాత్ముండు వసువులకుం జెప్పె జామదగ్న్యుతోడిసంగ్రామంబున సుద్దామచిత్తుండ నైననన్నుం దేర్చుటకై వసువులు సకలభూతసమదర్శిత్వసంపాదకం బైనయీయితిహాసంబు నాకుం జెప్పిరి నీవు పరమధర్మం బెయ్యది యని యడిగిన నేను నీకుం జెప్పితి సర్వసమతాసముపహితం బైనయనాకాంక్షిత్వంబు ధర్మోత్తమంబు నిరతిశయానందంబునకు నిధానంబు. 619

క. అని యిట్లు ధర్మసుతునకు, ననిమిషతటినీతనూజుఁ డధికప్రేమం
బునఁ జెప్పుట వైశంపా,యనుఁడును జనమేజయునకు నర్థిం జెప్పెన్. 620

వ. చెప్పిన విని జనమేజయుండు వైశంపాయనుతో నిత్తెఱంగునఁ బితామహుండు హితోపదేశంబు సేసిన నమ్మహీశుం డెవ్విధంబు దశావిశేషంబు నొందె ము నీంద్రా చెప్పవే యనుటయు. 621

ఉ. ఆగమపుష్పసౌరభశుభాంగనివాసబుధాంతరంగ వి
ద్యాగృహమేధితాసుభగతామహనీయ సురార్చనీయ ని
ర్భోగసభోగసంపదనిరూప్య సుసంవిదవాప్య భక్తిల
క్ష్మీగురునిత్యయోగిజనసేవిత శాంతిసుఖైకభావితా. 622

క. అభిమతఫలసంపాదన, విభవమహీయగప్రసాదవిశ్రుతవేదా
బుభువిభువిలోచనాంబుజ, శుభదరవిత్వాహరిత్వ సుభగహరత్వా. 623

మాలిని. వరబహునుతవేదవ్యాస విశ్వాత్మభాసా
నిరుపమతనులీలానిత్య సత్యాధికృత్యా
నిరతిశయసమత్వోన్నిద్ర కారుణ్యభద్రా
భరితభువనవర్గా భాస్వదానందమార్గా. 624

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బయిన శ్రీమహాభారతంబున శాంతిపర్వంబునందు సర్వంబును షష్ఠాశ్వాసము.

శ్రీమదాంధ్ర మహాభారతమునందలి
శాంతిపర్వము సమాప్తము.

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1936.

బ్రహ్మసూత్రములు

(శారీరక మీమాంస), తెనుఁగువచనము.

పురుషార్థములలో పరమపురుషార్థము మోక్షము. దానిని ప్రతిపాదించునవి ఉపనిషత్తులు. ఇవి గూఢార్థములైనందున వానితాత్పర్యములను నిర్ణయించుటకు శ్రీవేదవ్యాసులు బ్రహ్మసూత్రములను రచించిరి. వానికి శ్రీశంకరాచార్యులు సంస్కృతమున భాష్యమును జేసిరి కాని ఇది అందరికి దెలియుట దుష్కరమని మృదుమధురశైలిలో "బ్రహ్మసూత్రార్థచంద్రిక" అను పేర నొక తెనుఁగు వ్యాఖ్యానమును రచింపించి ప్రకటించినారము. ఇందు మొదట సర్వార్థబోధకమగు ఉపోద్ఘాతమును, అధ్యాయములతుద నధ్యాయతాత్పర్యసంగ్రహమును గ్రంథాంతమునందు "వ్యాసునిమతము అద్వైతమే" అను నొకగొప్పవ్యాసమును గలవు. వేయేల! ఇంతవఱకు నిట్టిగ్రంథము ప్రకటింపఁబడలేదని పండితులకుఁ దెలియగలదు. 2 సంపుటములు ప్రతి 1-కి రూ. 12 0

శ్రీతులసీదాసరామాయణము

ఆంధ్రవచనము.

ఈగ్రంథము ఉత్తరహిందూస్థానములో మహావిఖ్యాతిగాంచిన శ్రీతులసీదాసనెడి మహాత్మునిచే హిందీభాషలో భక్తిరసభరితముగ రచింపఁబడినది. ఇది సమస్తకావ్యగుణముల కాకరమై, విషయమునుబట్టి సర్వోపనిషత్సార మనఁదగియున్నది. ఇట్టిగ్రంథము మన తెనుఁగుభాషలో లేకుండుట యవమానకరమని తలంచి ప్రకృతము తెలుఁగుభాషలో మృదుమధురశైలిని మూలగ్రంథములోని భావములేమియు విడనాడక వ్రాయఁబడినది. అచ్చటచ్చట మూలగ్రంథములోని చౌపాయ్, సోరఠా, ఛాంద్ అను మనోహరగీతములుఁగూడ నిందు బొందుపఱుపఁబడియున్నవి. ఈగ్రంథము సర్వమతశ్లాఘాపాత్రములైయుండుననుటకు సందియములేదు. ప్రతి 1-కి రూ. 7 8

శ్రీమహాభక్తవిజయము

ఇయ్యది భగవద్భక్తుల పుణ్యచరిత్రముల వర్ణించెడి యొకగొప్పగ్రంథము. ఇందు 83 హరిభక్తులయు, 27 శివభక్తులయు, 15 ఆళ్వారులయు, నింకయుఁ బెక్కండ్రు దేశభక్తులయు, హరిభక్తులయు పావనచరిత్రములు వర్ణితములైయున్నవి. గ్రంథము భక్తిరసపూరితమై పాఠకులకుఁ దన్మయత్వము గల్గించుచుండును. మృదుమధురపదగుంభితమై, మనోహరవర్ణనాసుశోభితమై, పాఠకజనహృదయానందసంధాయకమై యొప్పారెడి యీయమూల్యగ్రంథరత్నము సుప్రసిద్ధులును, నాంధ్రదేశీయులకుఁ జిరపరిచితులునునగు శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే రచింపఁబడినది. గ్రంథము రాయలు 8 పుటల సైజున చక్కఁగ ముద్రింపఁబడి క్యాలికో బైండు కట్టఁబడి యున్నది 900 పుటలుగలవు. దళసరికాగితములు.

ప్రతి 1-కి రూ. 6 0

ఆంధ్రవచన భారతము

సంస్కృతభారతము పదునెనిమిది పర్వములును వచనముగ వ్రాయింప సమకట్టి ఆదిసభాపర్వము మొదటిసంపుటముగను, ఆరణ్యపర్వము రెండవసంపుటముగను, విరాటోద్యోగపర్వములు మూఁడవసంపుటముగను, భీష్మద్రోణపర్వములు నాలవసంపుటముగను, కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు ఐదవసంపుటముగను, శాంతిపర్వ మాఱవసంపుటముగను, ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు ఏడవసంపుటముగను ప్రకటించియున్నారము.

ఆదిసభాపర్వములు ప్రతి 1-కి రూ.	2	8	శాంతిపర్వము ప్రతి 1-కి రూ.	4	0
ఆరణ్యపర్వము	2	8	ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు	4	0
విరాటోద్యోగపర్వములు	2	8			
భీష్మద్రోణపర్వములు	4	0			
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	2	8	పూర్తిసెట్టు అన్నిసంపుటములు	20	0

వాల్మీకిరామాయణము, వచనము

సంస్కృతమునంగల శ్రీవాల్మీకిరామాయణము నంతను సమగ్రముగఁ దెనుగున వచనము వ్రాయించి ప్రకటించియున్నాము. ఇందు మొదటి సంపుటమున బాల, అయోధ్య, ఆరణ్య, కిష్కింధాకాండములును, రెండవసంపుటమున మొదట పారాయణమున కుపయుక్తముగ సుందరకాండము మూలసహితముగను, యుద్ధకాండము, ఉత్తరకాండమును చక్కనిశైలిలో వ్రాయఁబడియున్నవి. అనేకములగు స్తోత్రగ్రోత్తవిశేషములు సంగ్రహింపఁబడినవి.

రెండుసంపుటములు, కాలికోబైండు ప్రతి 1-కి రూ. 12 0

ధర్మసింధువు, వచనము

ఆంధ్రమునఁ బూర్వకవులెల్లరును శాస్త్రములఁ దెనిగింపఁ బూనలేదు. ఈలోపమును తీర్చుటకై శ్రీమద్విజయనగర సంస్థానాస్థానవిద్వాంసులగు బ్రహ్మశ్రీ, కొల్లూరు కామశాస్త్రిగారు విశేషశ్రమకోర్చి అనేకధర్మశాస్త్రగ్రంథములఁ బరిశోధించి యీ నిబంధనగ్రంథము నాంధ్రమున ననువర్తించిరి. ఇందు వ్రతములు, పూజలు, సంస్కారములు, ముహూర్తవిచారణ, నిత్యనైమిత్తిక కర్మానుష్ఠానము మొదలగునవి విపులముగఁ జర్చింపఁబడినవి. ప్రతి 1-కి రూ. 4 0

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

292, ఎస్ప్లనేడ్, చెన్నపురి.

విషయసూచిక.

అనుశాసనికపర్వము - ప్రథమాశ్వాసము.

విషయము.		పుట
గౌతమీ లుబ్ధక సర్ప మృత్యు కాల సంవాదము	...	1
అగ్నిదేవుఁడు సుదర్శన యనుకన్యకను వివాహంబు సేసికొనుట	...	4
సుదర్శనునింటికి ధర్మదేవత యతిథియై వచ్చుట	...	6
ఇంద్రమతంగసంవాదం బనునితిహాసప్రకారము	...	8
విశ్వామిత్రునకు బ్రాహ్మణ్యంబు గలిగిన తెఱంగు	...	9
వీతహవ్యుం డనురాజునకు బ్రాహ్మణత్వము గలిగిన ప్రకారము	...	11
భీష్ముఁడు ధర్మరాజునకు దైవపౌరుషంబుల తెఱం గెఱింగించుట	...	12
భీష్ముఁడు ధర్మజున కాశ్రయం బెప్పుడు నపరిత్యాజ్యం బని చెప్పుట	...	13
విభులకుం బాటింపవలయువారిని భీష్ముఁడు ధర్మజునకుఁ జెప్పుట	...	14
భీష్ముఁడు ధర్మజునకుఁ బరమమైనధర్మంబు సెప్పుట	...	15
భీష్ముఁడు ధర్మజునకు గరుత్మంతునిచరిత్రంబు సెప్పుట	...	,,
కద్రువ తనకొడుకులకు జనమేజయునివలన నాశంబు గల్గునట్టు శపించుట	...	18
కశ్యపుఁడు గరుడునకు గజకచ్ఛపంబుల తెఱం గెఱింగించుట	...	20
గరుడుఁ డింద్రుని జయించి యమృతంబు దెచ్చి కద్రువకుఁ జూపుట	...	23
బ్రాహ్మణుఁడు హీనవర్ణునకు వైదికమంత్రంబు లుపదేశింపఁ గూడ దనుట	...	25
లక్ష్మీనివాసస్థానములు	...	26
భంగాస్వనుఁ డనురాజు స్త్రీయై కుమారులం గాంచిన ప్రకారము	...	27
ఇంద్రుఁడు భంగాస్వనునకుఁ గోరినవరంబు లిచ్చి యనుగ్రహించుట	...	28
సనత్సుజాతుండు నారదున కుపదేశించినతత్త్వప్రకారము	...	30
గరుత్మంతుఁడు మునులకు విష్ణుదేవునిమహిమాతిశయంబు సెప్పుట	...	32
విష్ణుదేవుఁడు గరుత్మంతున కుపదేశించినయాత్మతత్త్వప్రకారము	...	35

అనుశాసనికపర్వము - ద్వితీయాశ్వాసము.

అష్టావక్రుం డనుమునికుమారునిచరిత్రము	...	37
ఉత్తరదిశ యష్టావక్రునిచిత్తశుద్ధిఁ బరీక్షించుట	...	38
భీష్ముఁడు ధర్మరాజునకు దానపాత్రభూతుల తెఱం గెఱింగించుట	...	41
దైవపిత్ర్యంబు లగుదానంబులకుఁ బాత్రభూతుల నిరూపించుట	...	43
భీష్ముఁడు ధర్మరాజునకుఁ బుణ్యతీర్థవిశేషంబుల నెఱిఁగించుట	...	44
అత్రిప్రముఖమహర్షులు శరతల్పగతుం డైనభీష్ముఁ జూడ వచ్చుట	...	47
భీష్ముఁడు ధర్మరాజునకు గంగాప్రభావంబు సెప్పుట	...	48

G

విషయము. పుట.

వాసుదేవనారదసంవాదప్రకారము ... 50
వాసుదేవభూదేవీసంవాదప్రకారము ... 51
నారదపంచచూడాసంవాదం బనునితిహాసము ... 53
దేవశర్మ యనుమునివరుభార్య రుచి యనుదానిచరిత్రము ... 54
భీష్ముఁడు ధర్మజునకు గాంధర్వాదివివాహముల తెఱం గెఱింగించుట ... 57
భీష్ముఁడు ధర్మజునకు ఔరసాదిపుత్త్రభేదంబు తెఱంగు సెప్పుట ... 59
చ్యవననహుషసంవాదం బనునితిహాసము ... 60
చ్యవనకుశికసంవాదం బనునితిహాసము ... 63
చ్యవనుఁడు తనయోగబలంబునఁ గుశికునకు నాకలోకంబు చూపుట ... 66
భీష్ముఁడు ధర్మజునకు దానవిశేషముల నెఱింగించుట ... 68
భూదానమహిమాభివర్ణనము ... 69
నక్షత్రదానమహిమాతిశయనిరూపణము ... 72
తిలదానవిషయకయమబ్రాహ్మణసంవాదము ... 74
నృగచరిత్రము ... 75
నృగుఁడు శ్రీకృష్ణువలనఁ బాపవిముక్తుఁడై పుణ్యలోకమునకుఁ బోవుట ... 77
గోప్రభావవిషయకం బగునౌద్దాలకిపుత్త్రచరిత్రము ... 78
ఇంద్రునకు బ్రహ్మ చెప్పినగోదానవిషయకవాక్యములు ... 79

ఆనుశాసనికపర్వము - తృతీయాశ్వాసము.

ధర్మజునకు భీష్ముం డనుష్ఠేయంబులఁ జెప్పుట ... 81
బృహస్పతి మాంధాతకుఁ దెలిపినగోదానవిధిప్రకారము ... 82
గోవులకుఁ గపిలత్వంబు సిద్ధించినప్రకారము ... 83
వేదవ్యాసముని శుకునకుఁ దెలిపినగోప్రభావప్రకారము ... 85
సుమిత్రుఁ డనుమునిచేఁ బోషింపఁబడినగోవుల ప్రభావము ... 87
గోవులు రంతిదేవుయజ్ఞపశువులై గోలోకంబునకుఁ బోవుట ... 89
వేదవ్యాసముని శుకునకుఁ జెప్పిన కపిలగోమహానుభావము ... 90
గోశ్రీసంవాదము ... 92
భీష్ముఁడు ధర్మజునకు సువర్ణదానమహిమాతిశయంబు చెప్పుట ... 93
వసిష్ఠుఁడు పరశురామునకుఁ జెప్పిన సువర్ణమహిమము ... 94
భీష్ముఁడు ధర్మజునకుఁ బితృపూజావిధానం బెఱింగించుట ... 95
అత్త్రిమహాముని నిమి కెఱింగించినశ్రాద్ధక్రియా విశేషము ... 99
సప్తర్షి వృషాదర్భిసంవాదం బనునితిహాసంబు ప్రకారము ... 101
వృషాదర్భి పుత్తెంచిన కృత్తి శునస్సఖునిచే మృతిఁ బొందుట ... 102
ఉపానద్ధానవిషయకసూర్యజమదగ్నిసంవాదము ... 105
శూద్రున కవశ్యానుష్ఠేయం బైనధర్మము నిరూపించుట ... 106
సర్వవర్ణసామాన్యధర్మనిరూపణప్రకారము ... 109

విషయము.		పుట.
పరాశరముని ప్రణీతధర్మవిశేషము	...	111
తటాకనిర్మాణ ఫలవిశేషము	...	113

ఆనుశాసనికపర్వము - చతుర్థాశ్వాసము.

ధూపదీపనైవేద్యంబుల ఫలవిశేషము	...	115
భీష్ముఁడు ధర్మజునకు నహుషునిధూపదీపదానవిశేషంబు చెప్పుట	...	118
ఇంద్రమతంగమహామునిసంవాదము	...	120
భగీరథునకు బ్రహ్మతో నైనసంవాదప్రకారము	...	122
ఉపవాసవిధివిశేషము	...	128
హరసనత్కుమారసంవాదప్రకారము	...	130
సనత్కుమారుఁడు శివునకు దేహాంతర్గతదైవతములం దెల్పుట	...	132
సాంఖ్యయోగంబు తెఱం గెఱింగించుట	...	134
అహింసాస్వరూపనిరూపణము	...	139
మాంసభక్షణమందలిరుచివిశేషంబు మానుట దుష్కరంబని చెప్పుట	...	140
వేదవ్యాసుఁడు కీటంబునకు నుత్తమజన్మంబులు గలుగ ననుగ్రహించుట	...	143
వ్యాసమైత్రేయసంవాదము భీష్ముఁడు ధర్మజునకుఁ జెప్పుట	...	144
నారదపుండరీకసంవాదం బనుపరమేతిహాసప్రకారము	...	146
భీష్ముఁడు ధర్మజునకు శ్రీకృష్ణునిచిత్రచరిత్రంబు సెప్పుట	...	149
ఉమామహేశ్వరసంవాదం బనునితిహాసము	...	150
శివుఁడు పార్వతికిఁ దనశ్మశానవాసితకుఁ గారణంబు సెప్పుట	...	153

ఆనుశాసనికపర్వము - పంచమాశ్వాసము.

శివుండు పార్వతికి వర్ణాశ్రమాచారంబు తెఱం గెఱింగించుట	...	155
శివుఁడు పార్వతికిఁ దనస్స్వరూపంబు సెప్పుట	...	157
శివుఁడు పార్వతికి రాజత్వమహిమాతిశయంబు సెప్పుట	...	159
శివుఁడు పార్వతికి వర్ణకర్మపరిపాకంబుల తెఱఁ గెఱింగించుట	...	162
శివుఁడు పార్వతికి నాయుర్వృద్ధిక్షయంబులకుఁ గారణంబులు సెప్పుట	...	166
శివుఁడు పార్వతికి స్వప్నాదుల తెఱఁ గెఱింగించుట	...	168
శివుఁడు పార్వతికి మానసవాచిక కాయికము లనుత్రివిధపాపములఁ దెల్పుట	...	170
శివుఁడు పార్వతికి దానఫలవిశేషంబుల నెఱింగించుట	...	172
శివుఁడు పార్వతికి ధర్మవిశేషంబుల తెఱఁ గెఱింగించుట	...	174
శివుఁడు పార్వతికి సాంఖ్యప్రకారంబు దెలుపుట	...	177
శివుఁడు పార్వతికి నాత్మసాయుజ్యప్రాప్తిసాధనంబులు దెలుపుట	...	179
పార్వతి శివునకుఁ బతివ్రతాధర్మంబుల తెఱఁ గెఱింగించుట	...	180
పార్వతి శివునకుఁ బతివ్రత కనర్హంబు లగుధర్మంబులఁ దెలుపుట	...	181

విషయము.	పుట.
భీష్ముఁడు ధర్మజునకుఁ బరప్రాప్తి హేతుభూతం బగుజపవిశేషంబు దెలుపుట ...	182
విష్ణుమంత్రధ్యానం బవశ్యానుష్ఠేయం బని చెప్పుట ...	184
విష్ణునామప్రభావంబు దెలుపుట ...	184
బ్రాహ్మణపూజానమస్కారంబులు పరమోత్కృష్టంబులని చెప్పుట ...	186
పవనకార్తవీర్యార్జునసంవాదంబు భీష్ముండు ధర్మజునకుం జెప్పుట ...	,,
పవనుఁడు కార్తవీర్యార్జునకు నత్రిప్రభృతులమహిమ సెప్పుట ...	187
భీష్ముఁడు ధర్మరాజునకుఁ గృష్ణునిప్రభావం బుపన్యసించుట ...	188
కృష్ణుఁడు ధర్మరాజునకు బ్రాహ్మణప్రభావంబు సెప్పుట ...	189
దుర్వాసుఁడు కృష్ణునిమనశ్శుద్ధి పరీక్షించి యనుగ్రహించిన ప్రకారము ...	,,
కృష్ణుఁడు ధర్మజునకు శివునిమహిమ చెప్పుట ...	191
కృష్ణుఁడు ధర్మజునకు శివనామనిర్వచనంబు చెప్పుట ...	192
భీష్ముఁడు ధర్మజునకు ధర్మసూక్ష్మప్రకారంబు సెప్పుట ...	193
భీష్ముఁడు ధర్మజునకు సాధ్వసాధుజనుల నిరూపించి చెప్పుట ...	194
శుభాశుభంబులు పూర్వజన్మకృతపుణ్యపాపంబులచేఁ గల్గు నని చెప్పుట ...	195
భీష్ముఁడు ధర్మజు నూఱడించి కరిపురంబునకుఁ బంపుట ...	196
ధర్మజుఁడు కృష్ణాదులఁ దోడ్కొని భీష్మునియొద్దకుం బోవుట ...	197
భీష్ముఁడు శరీరంబు విడుచుటకు శ్రీకృష్ణునను జ్ఞఁ గొనుట ...	198
భీష్ముఁడు శరీరంబు విడిచి నాకలోకగతుం డగుట ...	,,
పరలోకగతుండైన భీష్మునకు నగ్నిసంస్కారంబు సేయుట ...	199
పుత్రశోకాతురయైనగంగాదేవి కృష్ణాదులం గనుంగొని దుఃఖించుట ...	200
పుత్రమరణదుఃఖిత యగుగంగను గృష్ణద్వైపాయనుం డూఱడించుట ...	,,

అశ్వమేధపర్వము - ప్రథమాశ్వాసము.

శోకమగ్నుం డగుధర్మజునిఁ గృష్ణాదులు ప్రబోధించుట ...	202
వేదవ్యాసమునీంద్రుఁడు ధర్మజునకు మరుత్తునిచరిత్రంబు సెప్పుట ...	205
మరుత్తుఁడు సంవర్తునిఁ దనయజ్ఞంబున కుపద్రష్టగా వరియించుట ...	207
సంవర్తుండు మరుత్తునియజ్ఞంబున కుపద్రష్ట యగుట ...	208
అగ్నిదేవుం డింద్రసందేశము మరుత్తున కెఱింగింప వచ్చుట ...	210
మరుత్తునియజ్ఞంబున హవిర్భాగంబులు గొన నింద్రాదులు వచ్చుట ...	213
శ్రీకృష్ణుఁడు ధర్మరాజునకు మనస్తాపోపశమంబు సేయుట ...	214
వ్యాసనారదాదిమునులు ధర్మజు వీడ్కొని స్వస్థానములకుఁ బోవుట ...	217
ధర్మజుఁడు ధరణిఁ బాలించునపుడు కృష్ణార్జునుల వర్తించు విధము ...	,,
శ్రీకృష్ణుం డర్జునునకుఁ దత్త్వజ్ఞానస్థిరీకరణము సేయుట ...	219
శ్లేష్మాదిరోగవికారంబుల నిరూపించుట ...	220
తత్త్వజ్ఞానవిశేషప్రదర్శనము ...	222

విషయసూచిక.

విషయము. ... పుట.

అశ్వమేధపర్వము - ద్వితీయాశ్వాసము.

బ్రాహ్మణగీతలు ... 227
అంతర్యాగప్రకారంబు నిరూపించి చెప్పుట ... 228
ఇంద్రియమనఃపరస్పరసంవాదప్రకారము ... 230
జీవాత్మ స్వరూపనిరూపణ ప్రకారము ... 232
జనకునకు విప్రరూపధరుం డైనయమునితో నైనసంవాదము ... 236
గురుశిష్యసంవాదంబు గృష్ణుం డర్జునున కెఱింగించుట ... 238
మనోబుద్ధ్యహంకారాదితత్త్వప్రకారము ... 241
అవ్యక్తనామతత్త్వనిరూపణప్రకారము ... 244
సత్త్వం బవశ్యానుష్ఠేయంబుగా నిరూపించుట ... 247

అశ్వమేధపర్వము - తృతీయాశ్వాసము.

తాను ద్వారక కరుగవలయు నని యర్జునునిఁ గృష్ణుఁ డడుగుట ... 252
కృష్ణార్జును లింద్రప్రస్థముననుండి హస్తిపురంబునకు వచ్చుట ... 253
శ్రీకృష్ణుఁ డుదంకాశ్రమంబునకుఁ బోవుట ... 254
శ్రీకృష్ణుఁ డుదంకునకుఁ దనవిశ్వరూపంబుఁ జూపుట ... 256
జనమేజయునకు వైశంపాయనుఁ డుదంకునిచరిత్రంబు సెప్పుట ... 258
ఉదంకుండు మదయంతివలనఁ గుండలంబులు పుచ్చుకొనుట ... 261
ఉదంకుండు గుండలంబు లిచ్చి యహల్యను సంతోషపఱచుట ... 263
వ్యాసుఁడు పాండవుల నశ్వమేధయాగోన్ముఖులఁ జేయుట ... 266
వ్యాసుఁడు హిమవత్పర్వతంబున నున్న పాండవులకడకు వచ్చుట ... 267
శ్రీకృష్ణుండు సకలబంధుసహితుండై కరినగరంబునకు వచ్చుట ... 269
పరిక్షిత్ప్రాణదానంబునకై కుంతీసుభద్రలు గృష్ణుఁ బ్రార్థించుట ... 270
కృష్ణుండు మృతజాతుం డైనపరిక్షితు లబ్ధజీవితుం జేయుట ... 272
వ్యాసుఁడు గృష్ణసహితులై యున్న పాండవులయొద్దకు వచ్చుట ... 273
ధర్మజుం డర్జును యజ్ఞాశ్వరక్షణంబునకు నియోగించుట ... 275

అశ్వమేధపర్వము - చతుర్థాశ్వాసము.

ధర్మజుం డశ్వమేధదీక్షం బూని హయంబుం బుడమిఁ దిరుగ విడుచుట ... 277
అర్జునుతోఁ ద్రిగర్తదేశాధిపతులు యుద్ధంబు సేయుట ... 278
అర్జునుఁడు సింధుదేశాధీశులతోడ యుద్ధంబు సేయుట ... 281
బభ్రువాహనుం డర్జునునితో యుద్ధంబు సేయుట ... 283
అర్జునుఁడు బభ్రువాహనునిశరంబుచేతఁ బుడమిం ద్రెళ్లుట ... 284
ఉలూపి సంజీవనమణిచేత నర్జును బ్రతికించుట ... 285
ఉలూపి యర్జునునితో వసువులకోపప్రసాదంబుల నెఱింగించుట ... 286
అర్జునుఁడు జరాసంధపౌత్రునితో యుద్ధంబు సేసి యోడించుట ... 288

విషయము.		పుట.
అర్జునుఁడు గాంధారదేశాధీశుతో యుద్ధంబు సేసి జయించుట	...	290
కృష్ణుఁడు ధర్మజునితో నర్జునుసందేశంబు సెప్పుట	...	293
అర్జునుఁడు యజ్ఞాశ్వంబుతోడ హస్తిపురంబునకు వచ్చుట	...	294
ధర్మరా జశ్వమేధయాగంబు సుప్రయోగంబుగాఁ జేయుట	...	296
ధర్మరాజు వ్యాసునకు యజ్ఞదక్షిణగాఁ దనరాజ్యం బంతయు నిచ్చుట	...	297
ధర్మజుఁడు యజ్ఞంబునకు వచ్చినరాజుల నెల్ల సత్కరించి పంపుట	...	299
సక్తుప్రస్థచరిత్రంబు నకులంబు బ్రాహ్మణులకుం జెప్పుట	...	300
యముఁడు సక్తుప్రస్థునికడ కతిథియై వచ్చుట	...	301
యముఁడు సక్తుప్రస్థుని బ్రహ్మలోకంబునకుఁ బో నియోగించుట	...	303
సక్తుప్రస్థుఁడు సకుటుంబముగా బ్రహ్మలోకమునకుఁ బోవుట	...	304
అగస్త్యమహాముని ద్వాదశవార్షికయజ్ఞప్రభావము	...	305
జమదగ్నిమహాముని పితృదేవతలశాపంబున నకులంబై పుట్టినకథ	...	307

ఆశ్రమవాసపర్వము - ప్రథమాశ్వాసము.

యుధిష్ఠిరాదులును గాంధారీధృతరాష్ట్రులును నొండొరులయెడల నడచికొనిన ప్రవర్తనము		309
ధృతరాష్ట్రుఁడు ధర్మజునితోఁ దనమనోరథంబు దెలుపుట	...	312
వ్యాసుఁడు ధృతరాష్ట్రువనవాసంబున కనుజ్ఞ యిచ్చుట	...	314
ధృతరాష్ట్రుఁడు ధర్మజునకు రాజనీతివిశేషంబులు సెప్పుట	...	316
ధృతరాష్ట్రుఁడు ధర్మజునకు శత్రురాజుల జయించుతెఱంగు చెప్పుట	...	317
ధృతరాష్ట్రుండు వనవాసంబునకుం బురజనులచే ననుజ్ఞ గొనుట	...	319
ధృతరాష్ట్రునితోఁ గంబు వనువిప్రుఁడు పౌరజనసమ్మతి చెప్పుట	...	320
భీముఁ డర్జునునితో ధృతరాష్ట్రునుద్యోగంబునకు బ్రతికూలించి చెప్పుట	...	322
ధృతరాష్ట్రుఁడు గాంధారీసహితుండై వనంబునకుఁబోవుట	...	324
ధర్మరాజు కుంతిని వనంబునకుఁ బోవలదని ప్రార్థించుట	...	326
ధృతరాష్ట్రుఁడు శతయూపరాజర్షి యాశ్రమంబున వసియించుట	...	329

ఆశ్రమవాసపర్వము - ద్వితీయాశ్వాసము.

ధృతరాష్ట్రుపాలికి నారదుండు మునులతో వచ్చి యత్తపోవనమహిమ సెప్పుట	...	331
నారదుఁడు శతయూపునితో ధృతరాష్ట్రాదులు సుగతిఁ బొందెడుతెఱంగు చెప్పుట	...	332
పాండవులు బంధుసహితంబుగా ధృతరాష్ట్రుఁ జూడఁబోవుట	...	333
పాండవులు కురుక్షేత్రంబున నున్న ధృతరాష్ట్రగాంధారీకుంతుల దర్శించుట	...	335
విదురుఁడు యోగమార్గంబున ధర్మరాజునందుఁ గలగుట	...	338
వేదవ్యాసుఁడు పాండవసహితుండైనధృతరాష్ట్రునాశ్రమంబునకు వచ్చుట	...	340
కుంతి వేదవ్యాసునితోఁ గర్ణుఁడు దనకు జన్మించినతెఱఁ గెఱిఁగించుట	...	342
వ్యాసుఁడు ధృతరాష్ట్రాదులకు భారతరణమృతుల రావించి చూపుట	...	345
ధృతరాష్ట్రుఁడు భాగీరథీతీరంబుననుండి నిజాశ్రమంబు ప్రవేశించుట	...	346
నారదుఁడు పాండవులకు ధృతరాష్ట్రాదుల నిర్యాణంబు సెప్పుట	...	340

విషయము.		పుట.
ధర్మరాజు ధృతరాష్ట్రప్రభృతులు మృతు లగుటకు శోకించుట	...	359
యుధిష్ఠిరుఁడు ధృతరాష్ట్రాదులకుఁ దిలోదకప్రదానంబు సేయుట	...	351

మౌసలపర్వము.

ధర్మరాజ్యంబున నుత్పాతంబులు దోఁచుట	...	353
మునిశాపంబున సాంబునికడుపున ముసలంబు పుట్టుట	...	354
ద్వారకాపురంబున మహోత్పాతము లనేకములు పుట్టుట	...	355
యాదవు లందఱుఁ గృష్ణసహితులై సముద్రతీరమునకుఁ బోవుట	...	356
సాత్యకికృతవర్మలకు రోషజనకంబుగాఁ గలిగినసంవాదము	...	357
మద్యపానమత్తుఁ డైనసాత్యకి కృతవర్మ తల నఱకుట	...	358
యాదవులెల్ల మడసినపిదపఁ గృష్ణుఁ డర్జునుం దోడ్తేర దారుకుం బంపుట	...	360
బలరాముఁడు శరీరంబు విడిచి యనంతునియందుఁ గలయుట	...	361
శ్రీకృష్ణుఁడు శరీరంబు విడిచి పరమపదంబునకుఁ బోవుట	...	362
దారుకుఁడు పాండవులకు సకలయాదవక్షయంబు చెప్పుట	...	363
అర్జునుఁడు సకలస్వజనక్షయదుఃఖితుం డగువసుదేవునిం గాంచుట	...	365
వసుదేవుఁ డర్జునునకు యాదవనాశంబు తెఱం గెఱింగించుట	...	,,
వసుదేవుఁడు శరీరంబు విడిచి పరమగతికిఁ బోవుట	...	368
అర్జునుఁడు రామకృష్ణుల వెదకుచు వనంబునకుఁ బోవుట	...	370
అర్జునుఁడు రామకృష్ణుల కళేబరంబులు చూచి పలవించుట	...	,,
అర్జునుఁడు రామకృష్ణులకు నగ్ని సంస్కారంబు సేయుట	...	371
ద్వారకానగరంబు సముద్రమున మునింగి పోవుట	...	372
బోయ లర్జును నోర్చి యాదవాంగనల సొమ్ముల నపహరించుట	...	373
అర్జునుఁడు రామకృష్ణులనిర్యాణంబును యాదవస్త్రీలకెఱింగించుట	...	374
రుక్మిణీదేవి మొదలగుకృష్ణభార్య లగ్నిప్రవేశంబు సేయుట	...	375
అర్జునుండు వేదవ్యాసు నొద్దకుఁ బోయి యాదవక్షయంబు చెప్పుట	...	,,
వేదవ్యాసుఁ డర్జునునకు హితోపదేశము సేయుట	...	376

మహాప్రస్థానికపర్వము.

అగ్నిదేవుఁ డర్జునుచేతిగాండీవంబు సముద్రంబున వైపించుట	...	381
ద్రౌపది మొదలగువారు గతప్రాణులై పడుట	...	,,
ఇంద్రుఁడు రథంబుఁ గొని ధర్మరాజు నెదురుకొనుట	...	383
ధర్మరాజసురరాజులకుఁ గుక్కురవిషయముగా జరిగినవివాదము	...	384
సారమేయరూపంబున వచ్చినధర్ముఁడు ధర్మరాజునకుఁ బ్రత్యక్షం బగుట	...	385

స్వర్గారోహణపర్వము.

ధర్మజుఁడు దుర్యోధనుంజూచి యసూయాపరుండైన నారదుఁ డతనిం దేర్చుట	...	389

విషయసూచిక.

విషయము.		పుటు.
ధర్మజుండు దేవమునులను గర్ణాదిస్వజనులఁ జూప వేఁడుకొనుట	...	,,
ధర్మరాజు నరకమున నున్న యన్నదమ్ముల నెఱింగి పరితపించుట	...	391
ఇంద్రుఁడు నరకంబుకడ నున్న ధర్మజునొద్దకు వచ్చి యతని సంభావించుట	...	,,
యముఁడు ధర్మరాజు నుచితవచనంబుల సంభాషించుట	...	394
ధర్మజుఁ డాకాశగంగావగాహంబుఁ జేసి దేవభావంబు నొందుట	...	,,
ఇంద్రుండు ధర్మజునకు దేవత్వంబు నొందినస్వజనంబులఁ జూపి చెప్పుట	...	359
ఫలశ్రుతి.	...	399

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆనుశాసనికపర్వము, ప్రథమాశ్వాసము.

మత్కటాక్షరోచి
ర్వ్యామసముల్లాసవిహితసుస్థిరలక్ష్మీ
భూమానందితభక్త
వ్యామోహవిదూరయుక్త హరిహరనాథా.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కి ట్లనియె నట్లు దివ్యజ్ఞానదేదీప్యమా నుం డైనదేవవ్రతుండు వివరింప వివిధంబు లగుధర్మంబు లాకర్ణించి యజాత శత్రుం డతనికి [1]సభక్తికప్రణామం బాచరించి వినయవిశేషవిభూషితుం డై. 2

సీ. అనఘ నా దగుచిత్తమునకు శమంబు గావించుట కై నీవు వివిధవిశద
భంగులఁ బరమకృపానిరతుండ వై సకలధర్మోపదేశములుఁ జేసి
తిమ్మెయిఁ జెప్పఁగా [2]నించుకయేనియు శమము లే కున్నది సలముకొని య
నేకబంధుల వధియించితి నది యొక్కటలయు నీ కలిగినదారుణత్వ

ఆ. మొక్కటలయు నైనయుగ్రకర్మంబులు, చిత్తవృత్తిఁ దగిలి యుత్తలంబుఁ
జేయ శాంతి యెట్లు సిద్ధించు మునిమాన,నీయ యింక నేమి సేయువాఁడ. 3

వ. దుర్యోధనుం డతిలోభంబున నాతోఁ బంచి కుడువ నోడంబడండ యేనును నాగ్రహంబున నతనికి రాజ్యం బిచ్చి తొలంగి నిలువను మాయుద్ధజనకతంబున నింత పుట్టెం బశ్చాత్తాపం బెప్పాటనుం ద్రోపువడ దయ్యెడు. 4

గౌతమీలుబ్ధకసర్పమృత్యుకాలసంవాదము.

చ. అనవుడు భీష్ముఁ డిట్టు లను నాతనితో నకటా వధింపఁగా
మనుజుఁడు గర్తగాఁడు వినుమా యితిహాస మొకండు సెప్పెదన్

1 సభక్తిం బ్రణా. 2 నించుకేనియు నాకు శమము.

మనుజవరేణ్య గౌతమి యనంగ శమాన్విత యొక్క భూసురాం
గన యురగంబుచే సుతుఁడు గాలవశత్వముఁ బొంది యుండఁగన్. 5

చ. వగచుచుఁ జూడ న య్యురగవల్లభు రజ్జునఁ గట్టి తెచ్చి య
మ్మగువకుఁ జూపి దీనిఁ దల మ్రుందఁగ మోఁదెదఁ గోల నొండె రెం
డుగ నెఱుగత్తి వ్రేసెదఁ గడుం జెడు నీపాడపాఁపపుర్వు నే
మిగతి వధింతు నంచు నొకమేటికిరాఁతుఁడు రోషదీప్తుఁడై. 6

క. ఉన్నఁగని యప్పుడఁతి యో, యన్న విడువు భుజగనాథు ననవుడు నతఁ డీ
పిన్నాతనిప్రాణంబులు, గొన్నది యిది దీనియసులఁ గొనియెద ననియెన్. 7

వ. అనిన నక్కోమలి యక్కిరాతుం జూచి. 8

క. విధివశమున వచ్చినకీ, డధములు గొనియాడి [1]వ్రేఁగు లై విపులభవాం
బుధి మునుఁగుదురు మునుంగరు,సధర్ము లగునుత్తములు [2]ప్రశాంతిఁజులుకనై.

వ. అదియునుం గాక. 10

క. ఈపాముఁ జంప బ్రదుకునె, నాపుత్త్రుఁడు విడువు మర్జునక నావుడు వాఁ
డీవేదనూట లెల్లను, గోపవివశుఁడై ననాకుఁ గొలుపవు ముగ్ధా. 11

ఉ. కావున నెట్లుఁ జంపుదున కాని భుజంగముఁ బోవ నీను జూ
నావుడు నింతి యర్జునకనామము నీ కవదాతభంగికిం
గా వలదే మహీసురులు గా దనుచొప్పునఁ దత్సహాయులుం
బోవరు గాదె యేల నినుబోఁటికిఁ గ్రూరత నాదుసన్నిధిన్. 12

సీ. హింసకు నొడఁబడ నే నెట్లు ననవుడు జనబాధకము లైనజంతువులను
జంపినఁ బాపంబు సమకూర దని పల్కె బోయ వట్టినరిపుఁ బొరిగొనంగ
వల దని చెప్పె నవ్వనిత వాఁ డహిఁ దెగఁ జూచి జనంబులఁ గాచు టఱదె
వృత్త్రుఁ జంపఁడె దేవవిభుఁడు యజ్ఞధ్వంసనము సేయఁడే ఫాలనయనుఁ డట్ల

తే. కావె ధర్మువు హింసలు నీవు దీని, కియ్యకొను మని తఱిమె న ట్లెంత దఱిమి
నను దయావతి యైనయన్నాతి పాప, మునకుఁ జొరదయ్యెబోయకిట్లనియెఁ బాము.

క. ఏ నేమితప్పు సేసితిఁ, గానవు సెఱి నీవు లెస్సగా మృత్యుపరా
ధీనత బాలునిఁ గఱచితిఁ, గాని వినుము లేవు రోషకామాదు లెదన్. 14

వ. అనుటయు నతండు. 15

క. విను మృత్యువునకుఁ దగుసా,ధనమ వగుటఁజేసి నిన్ను దండింపంగాఁ
జను ననవుడుఁ గుమ్మరికో,లను సా రెం బోలితిం దలఁచి చూడు మెడన్. 16

వ. ఈక్రియ నావశం బగునే యని పల్కినం బామున కర్జునకుం డిట్లనియె. 17

తే. ఏయువాఁడుండ న మ్మేమి సేయు ననక, రోఁపి తత్తండనము నేఁత పాప మంద్రె
యెవ్వరేఁ బంపఁ గఱతు గా కేమి క్రూరు,నిన్ను గీటడఁగించిన నింద రాదు.

---

1 వెడఁగు లై. 2 ప్రశాంతిం జులుకన్.

తే. అదియుఁ గాక విశేషించి యరయ బుద్ధి, గలుగునట్టిసాధనములుగారె మీరు
మృత్యువున కట్లు గావున మెలఁగ మిడుక,నీక పోరిగొనవలయు మిమ్మెల్లభంగి.
వ. అనిన విని బోయకు భుజగం బిట్లనియె. 20
తే. బుద్ధి గల్గుసాధనముల పో హావిస్సు, లరసి వేల్తురు ఋత్విజు లాఫలంబు
గాంచు నధ్వరకర్తయ కాక వారి, కేమిపని యనఁగా మృత్యు వేఁగుదెంచె. 21
క. చనుదెంచి పామునకు ని,ట్లను నిను నేఁ గోరి పనిచి నట్టుల నన్నుం
బనిచెం గాలుం డీచా, వున కీవును నేను హేతువులు గా మనఘా. 22
క. ఇనశశిపావకభూమిగ, గనజలపవనాదివస్తుగతు లెల్లను గా
లునియాఱచేతి వనినఁ ద,క్కినపని సెప్పంగ నేటికిని భుజగేంద్రా. 23
క. విను మిట్లగు కేర్పడ నెఱిఁ, గిన నాపై నిడుదు వెట్లు కిల్బిషముం గా
లునిచెయిది నన్ను దూఱిన, నిను దూఱుట యుఱదె నాదునిర్మాణమునన్. 24
ఆ. అనిన భుజగ మిట్టు లను నీవలన నేను, గుణము సెప్ప దోషగణన సేయ
నన్నుఁ బనిచె నంటి నామీఁదిదోషంబుఁ, బాపికొనుట నాకుఁ బాడిగాదె. 25
క. విను మఱు కాలునిదెసనై, నను దోషము కలిమి లేమి నా కాడంగాఁ
బని యేమి దోషగతిచిం,తనభాషణములకు నేను దగుదునె యనఘా. 26
వ. అని పలికి పాము బోయమొగంబు సూచి. 27
క. వింటే మృత్యువుమాటలు, గంటే నామీఁదఁ దప్పు గలిగించెద వి
ట్లంటం గట్టం దగునే, యంటకు నగి బోయ యిట్టు లనియె నరేంద్రా. 28
క. నీవును మృత్యువుఁ బాపస, మావేశితమతుల రొఱిగ నాడినయంతం
బోవునె మీపై దోషము, లే వెఱతునె యిట్టు లనినయింతన మీకున్. 29
వ. అనిన మృత్యువునుం బామును. 30
క. ఘనుఁ డగుకాలునివశమునఁ, జనియెదుమా కరయ దోషసంగతి గలదే
యను నెడఁ గాలుం డచటికిఁ, జనుదెంచెం బ్రీతి ధర్మసంశయ ముడుగన్. 31
వ. చనుదెంచి యర్జునకు నాలోకించి 32
క. పామును మృత్యువు నేనును, గా మీదారకునిమృతికిఁ గారణ మింతం
డే మేఁ గర్మముఁ జేసెం, దా మృతిఁ బొందించె నదియ తలకొని యితనిన్. 33
క. వినుకర్మం బొనరించును, జననము మరణంబు నదియ సౌఖ్యము దుఃఖం
బును గావించుం దనచే, సినదానిం బడక పోవ శివునకు వశమే. 34
వ. అని చెప్పి. 35
క. కావున నిందలు నుడుగుం, డీవాదం బనుడు బోయ కిట్లను ధరణీ
దేవాంగన దనయొఱుకయు, దేవాలాపనులు నొక్కతెరువై యున్నన్. 36
ఆ. ఇట్టివనటఁ బొందు నట్టిపాపము సేసి, వనిత లిట్ల యగుదు రనఘ యివ్వి

ర్థంబుమరణ మొందఁ దగుకిల్బిషంబున, బాలు రిట్లు [1]పోదు రేల కలఁగ. 37

వ. అని వెండియు. 38

క. సకలజనంబులుఁ గర్మము, నకు ననుగుణ మైనతెరువునం బోదురు దీ
నికి రోషవిషాదము లే,టికి విడువుము పాము సంఘటింపుము శమమున్. 39

క. అన విని తెలిసి విడిచె న,ర్జునకుఁడు భుజగము నపాస్తరోషుం డగుచుం
జని రెలమిఁ బొంది కాలుం,డును మృత్యువుఁ గావునను విడువు మీవడలున్.

తే. కారు దుర్యోధనుఁడు నీవుఁ గారణములు, బాంధవులరణమరణసంప్రాప్తి కనఘ
వారు దమతమకర్మముల్ గారణములు, గాఁగ నిట్లయి రేల శోకంబు నీకు. 41

వ. గౌతమీలుబ్ధకభుజంగమృత్యుకాలసంవాదం బనునియ్యితిహాసంబుతాత్పర్యం
బు మనంబునం బట్టుకొలిపి యాపుట్టినకలంకం దొలంగ జడిసిశమంబున సుఖివి
గ మ్మనినం గాంతేయాగ్రజుండు సంతసిల్లి శాంతనవునితో ని ట్లనియె. 42

అగ్నిదేవుఁడు సుదర్శన యనుకన్యకను వివాహంబు సేసికొనుట.

చ. అనఘ గృహస్థధర్మమునయందుఁ జరించి నరుండు మృత్యుసం
జనితభయంబు వాపికొనఁ జాలునొ చాలఁడొ యన్న నాసరి
త్తనయుఁడు దానికిం దగువిధంబు దిరం బగు నేనిఁ జాలు న
య్యను వొడఁగూడునట్టియితిహాసము విన్ము నరేంద్ర చెప్పెదన్. 43

మ. మనువంశంబునఁ బుట్టి సర్వజనతామందార మై నేల యె
ల్లను బాలించి జగత్త్రయీప్రణుతలీలం బొల్చె దుర్యోధనుం
డను రా జవ్విభునొప్పు నర్మదకుఁ గామావేశముం జేసినన్
వనితారూపము దాల్చి పొందె నతనిన్ వైదగ్ధ్యహృద్యంబుగన్. 44

క. ఆరమణికి నతనికి గ,న్యారత్నం బుద్భవించె నమరపురంధ్రీ
శ్రీరామణీయకము ని,స్సారం బగునట్లు గాఁగ జగతీనాథా. 45

క. విను దానికిఁ బేరు సుద,ర్శన యన్నరనాయకుండు సంప్రీతి మెయిం
బెనిచి తనయగ్నిహోత్రం,బున పరిచర్యలకుఁ బనిచె [2]బుజ్జవములతోన్. 46

వ. పనిచిన నప్పొలంతి యప్పనులవెంట మెలంగు చుండె నట్టియెడ. 47

సీ. అర్చించునప్పు డయ్యంగనకెంగేలి జిగిసొంపు చిత్తంబు దిగిచికొనఁగ
నరసి కన్గొనునప్పు డయ్యింతికనుఁగవపొలపంబు రాగంబు వొదలఁజేయ
నన్యులఁ బనిఁ బంచునప్పు డమ్ముద్దియపలుకులతీపు గోర్కులఁ [3]గెరల్ప
నల్లన యూఁదెడునప్పు డక్కొమ్మవాతెఱతావి ధైర్యంబుఁ ద్రిప్పుకొలుప

1. యగుడు. 2 బుజ్జవ మొప్పన్. 3 చెరల్ప.

తే. మరుఁడు దోడ్తోడఁ దేఁకువమాలి కదిసి,తూపుగముల క్రొవ్వాఁడిమి సూపనంత
కంత కగ్గల మగువలవంతఁ దూలి,పోయెఁ బావకుఁ డేమి సెప్పుదు నరేంద్ర. 48

వ. ఇట్లు మదనాగ్ని నుదిలకొని యగ్ని దేవుం డక్కాంతతోనే కాంతంబున నిట్లనియె

సీ. చిగురుటాకుల గాసిసేయునీయడుగులచెలువంబు సూడ్కులఁ జేర్చికొనియె
మారేడుపండులగారాము సెఱచునీయెలచన్నుఁగవ వేడుకలఁ బొనర్చె
నునుఁదీవఁ జిరికిఁ గొననినీమైఁదీవ మురిపంబు డెందంబు మరులుకొలిపె
నెఱసందురుని నిగ్గువఱుపంగఁ జాలునీనెమ్మోము దాలిమి వమ్ముసేసె

తే. నాతి నీకునై పెక్కుబన్నములు వడితి, నంగజునిచేత వల్లభ వగుము నాకు
నావుడును సిగ్గుగదిరియాననము వాంచి, యలఁతియెలుఁగుననిట్లను నాలతాంగి

క. కులకన్యకలకు వేడుకఁ, [1]దలవీడులఁ బరులతోడితగుమాటలకుం
దలకొనఁ దగునే గురుజనములకాకత్తెఱఁగువారు పురుషార్థనిధీ. 51

వ. అనిన విని హుతవహుం డట్లు కాక యనియె నాసమయంబున. 52

ఉ. ఆనరనాయకుం డొకమహాధ్వర మెంతయు వేడ్కఁ జేయఁగాఁ
బూని మహీసురావలికిఁ బూజ లొసర్పఁగఁ దాను బ్రాహ్మణుం
డై నయ మారఁగా ననలుఁ డాతనిపాలికి వచ్చి నాకు నీ
వే నృప నీదుపుత్త్రిఁ గృప యేర్పడ దానము గాఁగ నావుడున్. 53

వ. అవ్విభుండు. 54

తే. అన్యవర్ణుండు దీనుఁ డీయనకు నెట్లు
గూఁతు నీ వచ్చునని మదిఁ గుత్స పుట్టి
యీఁడ ప్రార్థన మఫల మై యేఁగి యజ్ఞ
సమయమున నగ్ని దనమూర్తి సంహరించె. 55

క. కని యజ్ఞపతి ఋత్విజు, లును దానును వెఱఁగుపడి విలోపము వాటి
ల్లెనొకో కర్మగతులనని, మనమున నూహించి భవ్యమంత్రముఖరుఁ డై. 56

వ. పావకునిం బ్రస్తుతించు చుండ నద్దేవుం డాభూదేవతలకు నల్లన తనతెఱంగెఱిం
గించిన. 57

తే. వార లానృపుతోఁ జెప్ప [2]గారవంబు,సంతసముఁ దలకొనఁగ నయ్యింతిఁ బెండ్లి
సేసె విప్రకుమారుఁ డై చెన్ను మెఱసి, యగ్ని వరియించె నచ్చెరు వంద జనులు.

వ. ఇట్లు సుదర్శనావివాహోత్సవం బనుభవించి విభావసుండు విభాప్రభాసమానుం
డగుచు హుతంబులు పరిగ్రహింప దుర్యోధనుయాగంబును సుప్రయోగం బై
చెల్లెఁ బదంపడి. 59

క. అనలునకు సుదర్శనకును, జనియించె సుదాత్తగుణవిశాలుండు సుద
ర్శననామధేయుఁ డానృపుఁ, డమానధర్మమునఁ దాల్చె నవనీభరమున్. 60

---

1 దలవీడ్లన నరుల. 2 గారవమున, సంతసంబును దలకొల్పి యింతిఁ.

వ. ఆసమయంబున 61

ఆ. అతని కోఘవంతుఁ డనువాఁడు జనయించె,నుదితయశుఁడు వానికోఘరథుఁడు
నోఘవతియు ననఁగ నుదయించి రయ్యోఘ,వతికి నావిభుండు వరుని నరసి. 62

వ. ఒరుల మెచ్చక. 63

క. ఆలేమ సుదర్శనునకు, నాలింగా నిచ్చె నధ్వహానందనుఁడుర్
లోలతఁ గైకొని పరిణయ, కేలి నడపి విమలబుద్ధిఁ గృతనిశ్చయుఁ డై. 64

వ. గృహస్థధర్మానుష్ఠానంబునన మృత్యువు జయింతు నని ప్రతిజ్ఞ సేసి యోఘవతి
యును దానును గురుక్షేత్రంబునకుం జని యందు రమణీయప్రదేశంబున
విశాల యగుపర్ణశాలఁ గావించుకొని యుండె నట్టియెడ నయ్యేలనాగతో నతం
డి ట్లనియె. 65

తే. అతిథిఁ బూజించు వేడ్క నాకగ్గలంబు, వెలఁది నీవును ననుకూలవృత్తిఁ దాల్చి
పొలయ కప్పని నడపఁగావలయుఁ బూని,యే నిచట నున్న యప్పుడు లేనియపుడు.

క. అతిథిజనులు దమతమవాంఛితము లనుభవించునట్లు సేయం గనినం
గృతకృత్యతఁ బొందరె గృహ,పతియును గృహిణియును ²ధర్మభారమువలనన్.

క. అతిథి నినుఁ గోరె నేనియు, మతిఁ గింకిరిపడక యోల మానక నీ
పతినికిఁ బ్రియంబు సల్పుము, పతికిం బతివనుపు సేయఁ జను నెల్లదియున్. 68

సుదర్శనునింటికి ధర్మదేవత యతిథియై వచ్చుట.

క. అని యూఁది చెప్పి యొకనాఁ, డనఘు యతం డిధ్మములకు నటవీస్థలికిం
జనినయెడ నతిథి యొక్కఁడు, సనుదెంచిన నాసనాదిసంభావనలన్. 69

క. అతివినయంబున సప్పూ,నితుఁ జేయఁగ నాలతాంగి నెమ్మోమునఁ జూ
పతఁడు నిలిపి కామాతుర, మతి నైతిం బ్రియ మొనర్పు మానిని నాకున్. 70

వ. గృహస్థధర్మప్రకారంబు నీయెఱుంగనియదియే యని పలికిన సప్పరమపతివ్రత
వేఱొండు దెఱంగుల నర్థర్యర్థనీయంబు లయినవస్తువు లుపన్యసించిన నతం డవి
యెవ్వియు నొల్ల ననుటయు. 71

క. సతి దనపతివచనంబులు, మతిఁ జొనుపుం దెంపు మాను మాన వెఱచు న
య్యతిథిపనుపు సేయక త్రోఁ,చుతలం బలవఱుచుఁ జేయఁ జూచుం దలరున్. 72

తే. ఇట్టు లురియాడుచిత్తంబు నెట్టకేని, నాథుచెప్పినధర్మంబునకుఁ జొరంగ
నూలుకొల్పి నిర్ణయమునఁ గీలుకొన్న, లజ్జవ్రేఁగునఁబోలె వ్రాలంగ మోము.

క. తెఱవ యొడఁబాటుమాటం, బఱివోయినఁగొంకుతోడ బ్రాహ్మణుఁ గొని క
న్నఱుఁ గగు నెడకు నరిగెన, త్తఱి వచ్చె సుదర్శనుండు ధరణీనాథా. 74

ఆ. వచ్చి పర్ణశాలవాకిట నిల్చి య,త్తన్విఁ బిల్చె నతిథి దాని నల్ల
నూర కుండు మనియె నువిదయు భూసుర, శాపభీతి నెలుఁగు సూపకుండె. 75

1 అథిపుఁ డోఘ. 2 గర్భభావమువలనన్.

సీ. పేర్కొని పలుమాఱుఁ బిలచి యోయనుటలేకున్న నయ్యింటిలోఁగన్నువఱపి
వల్లభుఁ గానక వహ్నితనూజుండు దలఁకొంది ప్రేముడిపలుకు వలుక
సతిని నుద్దేశించి యతిథి నా కాతిథ్య మొనరించుచున్నది వనిత నీవు
గృహధర్మవిదుఁడవు కినియకు మయ్య మ మ్మనుఁడు నప్పరమపుణ్యాత్మకుండు
తే. నీదుకతమున నేను సమ్మోదమగ్న
మానసుఁడ నైతి నతిథులు మహితపూజ
నములు గాంచినగృహములు విమలతరము
లండ్రు బుధు లింత యెఱుఁగుదు నట్ల నడతు. 76
వ. అని పలికి వెండియు. 77
ఉ. నావచనంబునట్టుల మనంబును దీనికి సాక్షు లుర్వియుం
బావకుఁడున్ జలంబును నభంబును వాయువుఁ జంద్రసూర్యులున్
నావుడు మ్రోసె నాకసమునన్ విశదంబుగ దివ్యవాణి సం
భావితుఁ డీతఁ డీవిభునిపల్కు నిజం బని కౌరవేశ్వరా. 78
ఆ. అప్పు డతిథి ప్రీతి నతనిసన్నిధి కేఁగు,దెంచి దుర్నిరీక్ష్యతేజ మడరఁ
దనదుమూర్తి యధికతరసమున్నతిఁ బొలు,పెసఁగ నిల్చి యతని కిట్టు లనియె.
సీ. ధర్మదేవత నేను దగ నీదుచిత్తంబు నారయ వచ్చితి ననఘ నీవు
నిశ్చలవ్రతుఁడవు నీప్రతిజ్ఞకు హాని గలిగినఁ దెగఁజూడఁ దలఁచి తిరుగు
వెనువెంట మృత్యువు విను జయించితి దానిఁ గామరోషాదివికారసహిత
ముగ నంతరంగంబు మున్న గెల్చితి భవ త్సతియుఁ బవిత్ర యస్ఖలితచరిత
ఆ. యొడలితోడ నీకు నూర్ధ్వలోకమునకు, నరుగ వచ్చు నెప్పు డరుగుతలఁపు
దోఁచె నప్పు[1]డిదియుఁ దోడిద యై ప్రీతి,నరుగుదెంచు ననియెఁగురువరేణ్య. 80
వ అని వెండియు. 81
చ. నరవర పొల్చు నోఘవతి నా నదియై జనపావనాకృతిం
బరమతపంబులోనిపగపాలను నియ్యమ యున్నసామున
న్వెరవునఁ దొంటిమై నిలిచి నీకుఁ దగం బరిచర్య సేయు ని
చ్చరితను మీకు నిర్మలయశంబు నొనర్చుట కే నొనర్చితిన్. 82
వ. అని చెప్పి ధర్ముండుధవళహయసహస్రంబుపూనిన మాననీయరథంబునం జనియె
నోఘవతి యద్దేవునిచెప్పినట్ల వర్తిల్లె సుదర్శనుండు బరమసంతోషభరితుం
డయ్యెఁ బాండవాగ్రజా నీమనంబున నెక్కొలుపు మిక్కథయభిప్రాయంబు.
ఆ. అతిథిపూజఁ గడచినట్టిధర్మువు గృహస్థులకు నొండు లేమి దెలుపు చున్న
యది సమస్తకిల్బిషాపహ మీయితి,హాస మిచ్చు నెల్లయభిమతములు. 84
క. అనినఁ బితామహుతో న,జ్జనపతి బ్రాహ్మణ్య మవులజాతులు మూఁటన్

1 డింతితోడిద యై.

జనియించినవానికి దొరకొనునొకొ యతివిమలకర్మగుణయోగమునన్. 85
వ. అని యడిగిన నతం డతని కిట్లనియె. 86
తే. బ్రాహ్మణత్వంబు గడు దుర్లభం బనేక, జన్మములఁ బొంది తిరుగంగసంభవించి
నపుడు గనునది యున్నతమైనయప్పదంబు విను మెఱిఁగించెద దానితెఱఁగు.

ఇంద్రమతంగసంవాదం బనునితిహాసప్రకారము.

వ. అది యింద్రమతంగసంవాదం బనునితిహాసం బాకర్ణించిన నెఱుంగనగుం
గావున నక్కథ యుపన్యసించెద నొక్కవిప్రునికొడుకు మతంగుం డనువాఁడు
యజ్ఞార్థం బైనపనికిం దండ్రి పనుపునం బోయి. 88
క. మదమునఁ బెలుచన యొకగాడిదకొదమం గోల గొని యడిచె నడిచిన నొ
వ్వొదవి తనతల్లిఁ జేరఁగ, నది సని నన్నీతఁ డడిచె నని చెప్పుటయున్. 89
వ. ఆగార్దభి దనకొదమతో వీఁడు చండాలుండు ప్రచండస్వభావుండు గాకుండునే
యనినం బూర్వజన్మకర్మవిశేషంబునం దిర్యగ్జాతిభాషావిదుం డగుట నవ్విప్ర
పుత్రుం డప్పలుకులు విని యిది దూషణభాషణంబు గాదు నిరూపణాలాపం
బై యున్నది యట్లు గావున మాలతనంబు గలుగ నేర్పు నని నిశ్చయించి
యగ్గాడిదకడకుం బోయి. 09
క. తనకుం జండాలత వచ్చినకారణ మడిగి దానిచేతం గంద
ర్పునిచె యిది మంగలికి నిజ, జననికిఁ బొం దగుట విని విషాదముతోడన్. 91
వ. తనపోయెడుపనికిం బోవక మరలి సదనంబునకుం జని జనకుని కత్తెఱం గెల్ల
నెఱింగించి యతనితో శూద్రబీజంబున బ్రాహ్మణియందు జన్మించినవాఁడు
చండాలుం డగుటకు సందియం బేమి గార్దభి శాపజాత గా నొప్పు నది
యున్నరూప పలికె బ్రాహ్మణ్యంబు దపంబున సంపాదించెదం గాక యని పల్కి
వీడ్కొని వనంబునకుం బోయి. 92
క. పరమతప మాచరింపఁగ, సురపతి వొడచూపి యడుగు సువ్రత నీకుఁ
వర మిచ్చెద ననిన ధరామరత్వ మిమ్మనియె నతఁడు మది ముద మొదవన్. 93
చ. అనవుడు బ్రాహ్మణత్వముమహత్త్వ మెఱుంగవ యన్యజాతి కం
దునె యది యొందు వేఁడు మదిదోఁచిన మేలనియెన్ బలారి వాఁ
డనితరసాధ్య మైనతప మస్ఖలితంబుగఁ జేయుచుండెదం
జనుము మహాత్మ నీ వనిన సస్మితుఁ డై యతఁ డేఁగె నేఁగినన్. 94
వ. మతంగుం డేకపాదంబున నూఱేండ్లు తపంబు నేసిన నింద్రుండు గ్రమ్మఱ వచ్చి.
తే. ఏను వల దని చెప్పిన మాన వెట్లు, పరమదుర్లభపద మాసపడి కరంబు
మేలితప మాచరించె చండాలుఁ డిట్టి,దాన నశియించు నిది నీకుఁదగదు విడువు.
వ. విను మిత్తెఱంగుతపంబునకుఁ బదిమడుంగులు నేసి చండాలుండు శూద్రుం
డగు నూఱుమడుంగు లనుష్ఠించి శూద్రుండు వైశ్యుండగు వేయిమడుంగులాచ

రించి వైశ్యుండు క్షత్త్రియుండగు నప్పుణ్యాచరణంబునకుఁ బదివేలుమడుంగులు నిర్వర్తించి క్షత్త్రియుండు దుర్బ్రాహ్మణుం డగు నానియమంబునకు లక్షమడుంగులు సల్పి శమదమసత్యాహింసల నమాత్సర్యంబున నార్యబ్రాహ్మణహృదయంబులు సదయంబులు గావించి దుర్బ్రాహ్మణుండు సద్బ్రాహ్మణుండగు నిట్లు బ్రాహ్మణ్యం బలఁతులం బడయవచ్చునే పడసియు నది సెడకుండ నడప శక్యం బగునే యనేకజన్మంబుల నొకప్పుడు [1]బ్రాహ్మణజన్మంబు నొందియుం గొందఱు ధనవాంఛావిషయలౌల్యాదులం దదాచారంబు దిగ విడిచి చెడుదు రిట్టిమహాపదంబు గోరి నిన్ను నీవ యేల వినాశంబు నొందించుకొనియెద వీతపోనిష్ఠ సాలించి తగునది యొక్కవరంబు వేఁడు మనియె ననిన వాఁ డూరకున్న నాఖండలుం డరిగె వెండియు. 97

క. అంగుష్ఠ మొకటి మోపి మ,తంగుఁడు నూఱేండ్లు సేసెఁ దపము నియతిమై
[2]సంగముతో లస్థులతో, సంగతముగఁ దోఁప వెక్కసముగా నరముల్. 98

ఆ. ఇట్లు సేసి శక్తి యెల్లను గడచన్న, నతఁడు నేల వ్రాలె నతిరయమున
వచ్చి యమరఁ బట్టె వాసవుఁ డక్కట, నీకుఁ జెప్పనయ్యె నెమ్మి నేను. 99

వ. క్షత్త్రియాదులచేతనుం బట్టువడనిబ్రాహ్మణశార్దూలంబుతోడి మేలంబుదక్కుము నీకు నొక్కవరం బిచ్చెదం గైకొను మని పల్కుటయు నతం డొడఁబడినం బరమాదరంబున. 100

ఆ. చందదేవుఁ డనఁ బ్రశస్తి వహించి సు, స్త్రీలు పూజనంబు సేయఁ గామ
రూపధారి వై నిరూపింప విహగభా, వంబు గల్గి ప్రమదవర్తి వగుమ. 101

క. అని వర మిచ్చి మహేంద్రుఁడు, సనియె ననిన విని యజాతశత్త్రుఁడు గాంగే
యునితో బ్రాహ్మణ్యము పెఱ, జనులకుఁ బొందంగ నిట్లశక్యం బనిన్. 102

విశ్వామిత్త్రునకు బ్రాహ్మణ్యంబు గలిగిన తెఱంగు.

వ. విశ్వామిత్త్రుం డెట్లు వొందె నత్తెఱం గెఱింగింపవే యని యడిగిన నన్నరదేవునకు దేవవ్రతుం డిట్లనియె. 103

సీ. జాహ్నవీదేవికి జనకుండై వెలసిన జహ్నునికులమున సంభవించె
గాధి నాఁ బ్రకటభూకాంతుఁ డాతనిపుత్త్రి యగుసత్యవతిఁ దన కాలిఁ గాఁగ
నిమ్మని యర్థించె నమ్మహీశ్వరు ఋచీకుం డనుముని భృగుకులవరేణ్యుఁ
డతని కీ నొల్ల కప్పతి దనకూఁతున కుంకువగాఁ జెప్పె నొక్కకర్ణ
తే. మసితమై తెలుపారెడుహరులు వేయి, మానిర్యై భార్గవుఁడు దేరఁ బూనివరుణుఁ
గానఁ జని యవ్విధముఘోటకముల వేఁడె, నాతఁడిచ్చుటకొడఁబడియతనితోడ.

క. నీవలసినప్పు డశ్వహ,యావలి ప్రభవించు నెచటనైన ననవుడుఁ
దీవించి యరిగి యమ్ముని, దేవతటినియుత్తరంపుఁదీరమునఁ దగన్. 105

వ. నియతుండై తలంచినతత్క్షణంబ గాధిసెప్పినచందం బగుగుఱ్ఱంబులు వేయునుం

1 బ్రాహ్మణ్యంబు నొందియు, 2 సంగములో నస్థులతో.

బుడమిం బొడమి పొలిచి నిలిచె దానం గన్యాకుబ్జంబున కనతిదూరం బగు
తత్ప్రదేశం బశ్వతీర్థం బనం బరఁగె నమ్మునికుమారుం డత్తురంగంబుల నిచ్చిన
నచ్చెరువును సంతోషంబును శాపభయంబును ముప్పిరిగొనం దనపుత్త్రికినుంకు
వగా నియ్యకొని. 106

తే. గాధియమ్మునిపుత్త్రు శీఘ్రమునఁ బెండ్లి, సేసె నిట్లు వరించి ఋచీకుఁ డధిక
సమ్మదమున గృహస్థధర్మము నడపుచుండి సంతానకాంక్ష నయ్యువిదతోడ. 107

వ. నీకుం బుత్త్రోత్పత్తి గావింపం జాలుచరువు సంపాదించెద ననియెఁ దొల్లి దాని
తల్లి దనయల్లునిమహానుభావం బెఱుంగుటం జేసి యాసత్యవతితో నాకుం ద
నయుండు గలుగఁ దయ సేయునట్లుగాఁ బుణ్యకర్త యగునీభర్తం బ్రార్థింపు
మనినయది గావున నమ్మాటయమ్ముగ్ధియ యతనికిం జెప్పిన నప్పరమధర్మపరుండు.

తే. రెండుచరువు లొనర్చి యొక్కండు బ్రాహ్మ
ణత్వ మత్యుజ్జ్వలముగ నొనర్ప నొకటి
రాజభావంబు నధికతీవ్రముగఁ జేయఁ
జాలునట్లుగ నిజతపశ్శక్తిఁ జేసె. 109

వ. ఇట్లు గావించి యారెంటిని సత్యవతికిం జూపి తత్ప్రభావంబు వేఱువేఱయుప
న్యసించి క్షాత్త్రం బయినచరువు మీతల్లి కిచ్చి [1]బ్రాహ్మం బయినదాని నీవుపుచ్చి
కొనుము ఋతుకాలంబున నీతల్లి యశ్వత్థంబును నీవుదుంబరంబును నాలింగ
నంబు సేసి భక్తితో మీమీచరువు లుపయోగించునది యని నియోగించె
[2]వారియుపయోగంబుసమయంబున విధివశంబునం జేసి. 100

క. చరువులు నమ్ముని చెప్పిన, తరువులు వీడ్వడియె సుతకుఁ దల్లికి నట్ల
య్యిరువురు నుపయోగింపఁగఁ, గరువులు దత్తత్ప్రకారకలితము లయ్యెన్. 111

వ దివ్యబోధ మహనీయుండు గావున 112

ఆ. చ్యవననందనుండు సత్యవతీగర్భ, భంగి చూచి యకట బ్రాహ్మణుండు
గాఁడు తరుణి నీదుకడుపులోపలిబిడ్డ, క్రూరుఁ డైనరాచకొడుకు గాని. 113

వ. అని పల్కి చరుతరువ్యత్యాసంబున నట్లగుట దేటపడం జెప్పిన నబ్బోటి య
త్యంతవిషాదవేదనాదూయమానమానస యై. 114

క. నీకుం బుట్టెడికొడుకు వివేకనిధి బ్రాహ్మణత్వవిరహితుఁ డైనన్
లోకము మెచ్చునె యట్టులు, గా కుండఁగఁ జేయు తపముగౌరవ మొప్పన్.

తే. నాకు నివ్వర మిమ్మని నమ్ర యగుడు, వీఁడు బ్రాహ్మణుఁ డగుఁ గాక నీనికొడుకు
నందు రాజత్వసంపద యతిశయిల్లు, ననియెఁ గరుణార్ద్రచిత్తుఁ డై యత్తపస్వి.

వ. అట్లమ్ముని యావహించుటకతంబున సత్యవతీపుత్త్రపౌత్త్రు లైనజమదగ్నిపరశు
రాములు క్రమంబున బ్రహ్మక్షత్త్రతేజోవిరాజితు లయిరి గాధిభార్యకు జని
యించి విశ్వామిత్త్రుండు. 117

1 బ్రాహ్మణ్యం బయినధాని. 2 వారి...గించుసమయంబున.

క. నరనాథుం డై యుండియు, జరుతరగుణసంక్రమమున సద్బ్రాహ్మణతా
స్ఫురణంబు వడసెఁ దానును, గర మధికం బతనియందుఁ గలిగెఁ గుమారా.

వీతహవ్యుం డను రాజునకు బ్రాహ్మణత్వంబు గలిగిన ప్రకారము.

వ. అనిన విని ధర్మజుండు వీతహవ్యుం డను రాజు బ్రాహ్మణత్వంబుఁ బడసె నని
విందు నత్తెఱం గెఱింగింపు మనవుడు నతనికి శంతననందనుం డిట్లనియె మను
సంభవుం డైన శర్యాతియన్వయంబున హైహయుం డనునొక్కజనపతి జనియిం
చి వత్సదేశాధీశుండయి పాలిచె నతనికి వీతహవ్యనామంబునుం గలిగియుండుఁ
దదీయభార్యలు పదుండ్రు వారలు వీరులుం బ్రబలులు నగుపుత్త్రుల నూర్వురఁ
గాంచి రమ్మహారథులు విక్రమకుతూహలంబున. 119

సీ. హర్యశ్వుఁ గాశీశు నాజికిఁ బిలిపించి యొక్కయుమ్మడి లావు నుక్కుమెఱయఁ
బొదివి చంపిరి వాని పుత్త్రుండు పట్టంబు గట్టి సుదేవుండు గ్రమ్మఱంగ
నురవడి నరిగి యద్ధరణీశు ననిఁ దెగఁ జూచి హైహయసుతులు గడిమి
నాతనినందనుఁ డగుదివోదాసుండు రాజై నసమ్మహీరమణుమీఁద

ఆ. నడచి వారు ఘనరణం బొనరించి సైన్యంబుఁ ద్రుంచి రోడి యతఁడు వాఱి
ప్రకటసంయమిని భరద్వాజమునిఁ గని, యధికభక్తి నతని నాశ్రయించి. 120

క. తనకులము వీతహవ్యుని, తనయుల చేఁ ద్రుంపఁబడుట దగ నెఱిఁగింపన్
విని యతఁ డోడకు నీ కొక, తనయునిఁ గల్పింతు రిపువిదారణనిపుణున్. 121

వ. అని పుత్త్రకామేష్టి సేసినం బ్రభవించినపుత్త్రుం డప్పుడ పదుమూఁ డేండ్ల
ప్రాయంబువాఁ డయ్యెఁ బ్రతర్దననామధేయుం డగునక్కుమారుం డమ్మహా
త్ముని యనుగ్రహంబున వేదంబులు ధనుర్వేదంబును వేగంబ యధిగమించి. 122

చ. ముని కృప నావహింపఁగ సముజ్జ్వలతేజముఁ బొంది ప్రీతిమై
జనకుఁడు యౌవరాజ్యపదసంగతుఁ జేసినఁ బేర్చి యవ్విభుం
డనుమతి సేయ నెత్తి చని యాజిముఖంబున వీతహవ్యునం
దనతతి నెల్ల గీటడఁచె దర్ప మెలర్పఁగ నశ్రమంబునన్. 123

క. తనయులఁ దెగటార్చి పడిం, దనమీఁదం గవిసినం బ్రతర్దనుశౌర్యం
బున కలికి వీతహవ్యుం, డనయము వెసఁ బాఱె భృగుపునాశ్రమమునకున్ 124

ఆ. పాఱె భీతి దోఁపఁ బల్క నమ్ముని దన, దైనశిష్యసమితి లోన నునిచె
నతనిఁ గాశిరాజసుతుఁడును వెనువెంటఁ, దగిలి యచటి కరిగి తగువిధమున.

క. మునిపతికిని వినయము సే, సిన నిట రాకకుఁ గతంబు సెప్పు మనియె న
జ్జనవంద్యుఁ డక్కుమారుం, డనఘా మధ్యస్థవృత్తి వై విన వలయున్. 126

వ. అని పలికి తమకులంబు వీతహవ్యునికొడుకులచేత నశించినవిధంబును దాను
వారల నందఱ ద్రుంచుటయును వీతహవ్యుం డాహవంబునం దనకు నోడి

పాటుటయును జెప్పి మునీంద్రా యారాజిట వచ్చె నాతనిం బొలియించుట
కై వచ్చితి ననిన నత్తపోధనసత్తముండు. 127
క. విను మిచ్చట నృపకులసం, జనితుండు లేఁ డింతయుం బ్రశస్తమహీదే
వనికాయము కనుఁగొను మని, తనశిష్యప్రతతిఁ జూపె దయ చిగురొత్తన్. 128
వ. చూపినం జూచి 129
ఆ. అతఁడు నగుచు భృగునిమడుగుల కెఱఁగి మహాత్మ దీన నేఁ గృతార్థవృత్తి
నైతిఁ బగతు నిట్లు జాతికిం బెడఁ బాపి, గాసిగాఁగఁ జేయఁ గంటిఁ గాన. 130
క. కలుగునె యమోఘ మగునీ, పలుకున కన్యత్వ మేను బనివినియెద న
న్నలఘుకృపఁ జూడు మని తగఁ, బలికిన మునిప్రీతి నానృపతి వీడ్కొలిపెన్.
ఆ. వీతహావ్యుఁడును మహాతపస్సందీప్తుఁ, డై నయమ్మునీంద్రు నప్రతర్క్య
భంగి భాషణముల బ్రాహ్మణుఁడై గృత్స, మదసమాఖ్యుఁ గాంచె మహితసుతుని.
వ. తత్పుత్రపౌత్రక్రమంబున సుతేజసుండును వర్చసుండును విహావ్యుండును విత
త్యుండును సత్యుండును సంతుండును శ్రవసుండును దమసుండును బ్రకాశుం
డును వాగింద్రుండును బ్రమతియును రురుండును సముదుండును శునకుండును
శౌనకుండును నన మహాద్విజులు జన్మించి రిట్లు విద్యామాహాత్మ్యశ్రేణివంశం బగు
మునివంశంబునకు మూలం బయి యవ్వీతహావ్యుండు భవ్యమూర్తివడసెఁ బాం
డవాగ్రజా యింక నెయ్యది యడిగెద వడుగు మనుటయు నతండు దైవంబును
బౌరుషంబు నను రెంటియందు నెయ్యది యధికంబు సెప్పు మనిన నప్పురుష
వరుండు వొల్లి యిట్ల వసిష్ఠుండు బ్రహ్మ నడిగిన నమ్మహాత్ముం డుపదేశించిన
వాక్యంబులయర్థంబు లుపన్యసించెద నాకర్ణింపు మని యిట్లనియె. 133

భీష్ముండు ధర్మరాజునకు దైవపౌరుషంబుల తెఱం గెఱింగించుట.

క. క్షేత్రంబు పురుషకారము, ధాత్రీశ్వర బీజ మరయ దైవము రెండుం
సూత్రపడఁ గూడెనేనిం, బాత్రం బగుఁ గర్మకరుఁడు ఫలమున కెందున్. 134
క. [1]విను పురుషుఁడు గావింపని, పనులకు దైవ మని యెట్లు ఫల మొనరించుం
జనములు గార్యము నడపఁగ, ననుకూలత నిచ్చుఁ గాక యయ్యైఫలముల్. 135
తే. పౌరుషమ్ము దైవంబుతోడ్పాటు లేక, ఫలముఁ బొందంగ నేరదు పార్థివేంద్ర
విత్తు సహకారి గాకున్న రిత్తనేల, వంధ్య మగుఁ గాక తా ఫలవంత మగునె.
తే. మేలు రెండులోకంబుల మేల తెచ్చు, గీడు నేసినఁ దప్పదు కీడ యగుట
గాన పురుషవర్తనమున కానుకూల్యశీల మగు దైవ మది ఫలసిద్ధిఁ జేయు. 137
క. అనలం బించుక యైనఁ బ, వనుచే వెలుఁ గొందుచూడ్కి వర్ధనముం బొం
దును సత్కర్మాచరణం, బున దైవమునానుకూల్యము గురుప్రవరా. 138
క. నేయి పాలు పఱిచిన దీవియ, మాయుకరణిఁ [2]గర్మశుద్ధి మలిఁగిన హీన

1 విను పురుషులు గావింపని, పనులను. 2 గర్మసిద్ధి.

త్వాయత్తం బై తాసును, మాయును దైవానుకూల్యమహిమ మహీశా. 179

తే. పరశురాముఁడు భృగుఁడును బలియు లోను
గాఁగ మహనీయపురుషులు గర్మసూత్ర
భంగిఁ గలుషితదైవప్రభావితాత్ము
లైరి కర్మంబు దైవంబు నలఁతు లెట్లు. 140

క. విను పౌరుషమును దైవము, నన రెండును గార్యఫలము నందింపఁగ నె
ట్టన కారణములు గావున, జననాయక సదృశములు విచారింపంగన్. 141

వ. అనిన విని ధర్మతనయుండు సత్కర్మంబుల నయ్యైదుఫలంబులు విన వలతు నను
టయు నక్కురుసత్తమునకు నక్కురుపితామహుం డి ట్లనియె. 142

సీ. అధ్వపరిశ్రాంతుఁ డగువింతవానికి నన్నం బిడినఫల మట్టి దట్టి
దనఁ బెద్ద యగ్నిసమారాధనమునకుఁ బౌరుషశ్రేష్ఠత భవ్యదాన
ములకుఁ దత్తద్వస్తువులమహామహిమలు మౌనంబునకుఁ బరిజ్ఞానశక్తి
యతులతపంబున కధికభోగము లహింసకు రూపబలచిత్రైశ్వర్యసిద్ధి

ఆ. బ్రహ్మచర్యమునకుఁ బరమాయు వుపవాస, ములకుఁ జిత్తశుద్ధి ఫలజలంబు
లాహరించి యునికి కాధిరాజ్యము పత్త్రి, భక్షతకు దివంబు ఫలము లధిప.

క. శ్రుతిపఠనమునకు నర్థ, ప్రతిబోధంబునకు వరుస ఫలములు సౌఖ్య
స్థితియును సుగతియు సత్య, వ్రతమునకు ఫలంబు ముక్తి వసుధాధీశా. 144

క. ద్రుమముల దళకుసుమఫలో, ద్గమముల క్రియఁ గర్మముల నొదవుఁదత్ఫలముల్
దమతమతఱిఁ గర్తకు భోగ్యము లై నియతిని శుభాశుభాకారములన్. 145

వ. అని చెప్పి. 146

చ. వినుము జరానుబంధమున వెండ్రుకతండముఁ బండ్లు వీనులుం
గనుఁగవయుం జరం బొరయుఁ గాని యొకప్పుడుఁ దృష్ణ జీర్ణ గా
దనయముఁ జేర్చి ప్రాణముల నన్పక పో వనిరోగ మల్పబు
ద్ధి నరులు ద్రోవ లే రది మదిం జొర నీరు సుఖార్థులై బుధుల్. 147

క. పాపంబుఁ బుణ్యమును దృష్ణాపరులకు దుఃఖసౌఖ్యసంపాదు లగుటన్
భూపాల వితృష్ణులు ని, ర్లేపు లగుట వారిఁ బొంద లే వాఫలముల్. 148

వ అని పల్కినం బాండునందను లందఱుం బ్రహర్షోత్కర్షంబు నొందిరి గంగా
నందనుండు ధర్మనందను నుద్దేశించి యీయర్థజాతంబు మునిప్రణీతం బయి
యధిగతం బైనది నీకు [1]నుపదేశించితి నీ వింక నేమి విన వల తనవుడు నా
భూవల్లభుండు నిజాశ్రయంబున కాప్పుదం బయినపురుషు నెడ భక్తజనంబుచరి
తం బెట్టిది గావలయు నని యడిగిన నతం డతని కి ట్లనియె. 149

భీష్ముఁడు ధర్మజున కాశ్రయం బెప్పుడు నపరిత్యాజ్యం బని చెప్పుట.

క. విను కాశీశ్వరుదేశం, బున నొకలుబ్ధకుఁడు వేఁట వోయినచోటన్

1 నుపన్యసించితి.

ఘనతరవిషదిగ్ధశరంబున నేసిన మృగముఁ దప్పి భూజముఁ దాఁకెన్. 150

క. పూవులఁ గాయలఁ బెరిగిన, యావృక్షము శుష్క మయ్యె నవ్విషమున ధా
త్రీవర తదీయకోటర, మావాసము గాఁగ నొకమహాశుక ముండున్. 151

క. అది తరువు విడిచి పోవక, హృదయంబున భక్తిపేర్మి నెండను గాలిన్
బెదరక ధృతిమై నయ్యెడఁ, గదలక యుండె ననుజీవిగౌరవ మెసఁగన్. 152

ఉ. దానియుదాత్తవృత్తము శతక్రతుఁ డాత్మ నెఱింగి వచ్చి బెం
డైనది యిమ్మహీజము మహాతరువుల్ ఫలవృద్ధి నొంది యి
క్కానన నేకముల్ గలుగఁగా నిటు లేటికి నిందు సిల్వ నో
మానితకీరమా యనియె మానుషభంగికరూప మొప్పఁగన్. 153

వ. అనిన విని యాశుకంబు. 154

చ. అనయముఁ బండ్లు చుండునెడ నాశ్రయ మొప్పిన నిల్చి యెండి పో
యినతఱిఁ బాసి పోక తగ వెట్లు కృతఘ్నత గాదె యివ్విధం
బనిమిషనాథ యన్న నతఁ డచ్చెరు వంది పురాకృతోపసం
జనితవిశేష మీఖగము జానుగ నన్ను నెఱింగె దీనికిన్. 155

వ. మే లొనర్చెదం గాక. 156

క. అని తలఁచి నీదుపలుకులు, విని మెచ్చితి వరము గోరువిహగోత్తమ నీ
వనిన శుకంబు మహీజం, బునకుం బేరెలమి వేఁడె భూపవరేణ్యా. 157

ఆ. అమరవల్లభుండు నమృతసేచనమున, భూజమునకుఁ దొంటిపొల్పుకంటె
మిగుల నెలమి సేసె మేలియాశ్రితు లిట్లు, మనుతు రధిపుఁ గురుకుమారవర్య.

విభులకుం బాటింపవలయువారిని భీష్ముండు ధర్మరాజునకుఁ జెప్పుట.

వ. అనిన నతం డెవ్వరిఁ బాటించుట విభులకు వలయు నని యడిగిన నాభూపతికి
భీష్ముం డి ట్లనియె. 159

సీ. జననాథ విను తపస్స్వాధ్యాయముఖకర్మకరణత నుభయలోకముల వశగ
తములఁ జేయఁగఁ జాలుధాత్రీసురులు మన్ననకుఁ బాత్రములు పతి నాతి కెట్లు
రాజునకును నట్లు బ్రాహ్మణుఁ డొడయుండు బ్రాహ్మణుం డనుమాటపావనంబు
హర్షించి శుభముల నలిగి యాపదల నింద్రున కైనఁ జేయు విప్రుండు నృపతి

ఆ. కొడుకుఁబోలె నరయ గురుఁబోలెఁ గొలువంగ, నగ్నిఁబోలె నిష్ఠ నర్చితుఁడుగఁ
జేయ వలయు విప్రుఁ జెప్పెద వేదసం, వాద మేకబుద్ధి నాదరింపు. 160

వ. వేదంబులు దమలోనఁ గోష్ఠి సేయుసమయంబున. 161

సీ. బ్రాహ్మణజాతికిఁ బరిభవం బొనరింప మున్ను చేసినపుణ్యములు నశించు
జపహోమముఖకర్మసంచయంబున కధికతరంబు విప్రముఖమున నిడుట
[1]భూసురార్చన మొకమాసంబు సల్పినఁ బాపంబు లెల్లను బాసి పోవు

1 భూసురారాధనమున నొక్కమాసంబు పాపంబు.

నగ్రవర్ణులఁ గాంచి యాదరింపక యుండుకంటెను గీ డొండు గలుగ దరయ
తే. నని క్రమంబున ఋగ్వేదమును యజుస్సు, సామము నథర్వణమ్మును సారభూత
భవ్యసంభాషణము సేఁత దివ్యమునుల, వలన విందుము కౌరవకులపవిత్ర. 162

ఖీష్ముఁడు ధర్మజునకుఁ బరమ మైనధర్మంబు చెప్పుట.

సీ. అని చెప్పి భీష్ముఁ డమ్మనుజేంద్రుతోఁ బరమశ్రేష్ఠ మైనధర్మంబుఁ దెలియ
విను మని పల్కి యిట్లను మద్రనాథుండు సత్యవతీపుత్రు చరణములకు
నెఱఁగి కేలు మొగిడ్చి యొద్దాని నెఱుఁగుట యెఱుకల కెల్లను నెక్కు డని స
భక్తికసమ్మతిఁ బ్రార్థించి యడిగిన నమ్మహాముని దయ నతనిఁ జూచి
ఆ. విష్ణు నెఱుఁగు టధికవిమలబోధము యజ్ఞ,మూర్తి యజ్ఞకర్తృమూర్తియజ్ఞ
కలనమూర్తి యజ్ఞఫలమూర్తి విష్ణుఁ డ, తండు కృష్ణుఁ డమలతరచరిత్ర. 163
వ. అని పల్కి యమ్మహాత్ముండు వెండియు శల్యున కిట్లనుఁ గృష్ణుండు విను
చుండఁ గొందఱు బ్రాహ్మణు లతని నుపలక్షించి వాతో నిబ్బాలుండు యాద
వుం డైనవసుదేవునకుఁ గంసానుజయైనదేవకియందుజన్మించినవాఁ డితని నీవు
క్రతుపురుషుం డని కొనియాడుటకుఁ గతం బేమి యని యడిగిన నన్నారాయ
ణుండు నగుచు నన్నుఁ గన్గొని వీరలప్రశ్నంబునకు నుత్తరంబు దగ నిత్తు గాక
యనిన నద్దేవునకుం బ్రణమిల్లి యే ని ట్లంటి. 164
ఆ. వేదమయుఁడు వేదవేద్యుండు వేదార్థ, విత్తమప్రియుండు విష్ణుఁ డితఁ
డిట్టిఁ డగుట యాత్మ నెఱుఁగుట యుత్తమ, బ్రాహ్మణత్వసిద్ధి భవ్యులార. 165
వ. అనిన విని వారలు దద్భావనం గృతకృత్యు లై రని చెప్పిన మద్రవిభుండు
మానసంబు మాలిన్యరహితంబును బ్రసాదసహితంబును నయి చరితార్థుం
డయ్యెఁ బాండవాగ్రజా నీకు నీయర్థంబు విజ్ఞాతం బగుట యెఱుంగుదునైన
నుం బ్రజ్ఞావిశుద్ధికరణం బాచరించితి నని చెప్పుటయు నతం డత్యంతసంతుష్టాంత
రంగుం డయి గరుత్మంతుండు మహానుభావుం డని విందు నవ్విహగవిభుని
వృత్తాంతంబు తెఱం గెఱుంగ విన వలతు వివరింపవే యనుటయు నతం
డచ్యుతు నాలోకించి యాసుపర్ణుండు నీవ కా విని యుండుదుం జెప్పెద నన
వుడు నప్పుండరీకాక్షుండు వికచవదనుం డై యట్లచేయు మిక్కుటసతి కోర్కి
దీర్చుటకర్తవ్యం బని పల్కిన నా దేవవ్రతుండు భూవల్లభున కి ట్లనియె.

భీష్ముఁడు ధర్మజునకు గరుత్మంతుని చరిత్రంబు చెప్పుట.

సీ. కశ్యపుభార్యలు కద్రువ వినత నాఁ గల రాతపస్వి వారలకు వరము
గరుణ నిచ్చెద నన్నఁ గద్రువ వేవుర వినత యిద్దఱ వేఁడికొనిరి సుతుల
మునియు నట్లగుఁ గాక యనియెఁ బదంపడియండముల్ వేయును నండయుగము
వరుసన యాకద్రువకు వినతకుఁ బుట్టె నవి కుండముల నిడి యరసి యుండి
తే. రహిసహస్రమేనూ తేండ్లు నంత నుదయ,మయ్యె నవ్వేయిగ్రుడ్డులనధికబలము

దేజమునుగల్గి యాసర్పరాజియొప్పుచుండె నా రెండువిరియక యుండెమఱియు.

క. తనసవతి యైనకద్రువఁ, గని వగపును మత్సరంబుఁ గదిరెడుమదితో
వినత గడుఁ వేగిరపడి, [1]యనీతి నొకయండ మవియ నడిచె నరేంద్రా. 168

వ. అడిచిన నందు. 169

క. పులుఁ గొక్కఁడు పూర్వాంగము, గలిగి జనించుటయు వానిఁ గని యాసతిగ
న్నుల నశ్రుజలంబులు పె, ల్లొలుకఁగ శోకమున మునుఁగునుల్లముతోడన్.

వ. నివ్వెఱపడి యుండ నయ్యండజంబు. 171

చ. ఇరువుర మేను పుట్టుదు మహీనపు మేనులతో మహాబల
స్ఫురణ వెలుంగ నప్పనుపుఁ బొందఁగ నీ కవియించి తిట్లు మ
త్సరమునఁ జాపలంబునను దత్ఫల మందుము నీసపత్నికిన్
వరవుడ వై చరింపు మని వారనినెవ్వగ శాప మిచ్చినన్. 172

క. వెలువెలఁ బాఱుచు వడఁకుచు, నలుకుచుఁ దనమోముఁ జూచునయ్యంగన న
ప్పులుఁగు కృపఁ జూచి తల్లీ, వలవ దడల నిది విధాతృ[2]వశ మయి వచ్చెన్.

వ. అని వెండియు. 174

శా. ఏనూఱేండ్లకుఁ బుట్టు నాయనుజుఁ డిం కీయున్న యండంబు నె
ట్లైనన్ ధైర్యము గల్గి కావుము ప్రయత్నాసక్తివై వాఁడు ద
ర్పానూనుండు బలాభిరాముఁడు [3]మదీయస్ఫూర్తిమన్మూర్తి నీ
కానందంబుగ నీఁగు దాస్యము త్రిలోకాశ్చర్యసంపాది యై. 175

వ. అనియె నిట్లు ప్రథమపుత్త్రుండు వికలాంగుం డగుటకును శాపప్రాప్తికిని బరమ
నిర్వేదనంబు నొంది వినతయు నవ్విహగంబు నిర్దేశించినకాలంబు ప్రతీక్షించి
యయ్యండంబు రక్షించికొని యుండం దత్సమయసమాగమంబున. 176

చ. ఘనతరకంధరుండు దృఢకాయుఁడు దీప్తముఖుండు రక్తలో
చనుఁడు మహోత్తమాంగకుఁడు చారుసుసంగతపక్షసారమం
డనుఁడు పరిస్ఫురద్ద్యుతివిడంబితబాలదివాకరుండు లో
కనయనపర్వనిర్వహణకారి సుపర్ణుఁడు పుట్టె భూవరా. 177

క. ఆసమయంబున నరుణో, ద్భాసితగాత్రుండు దొలుతపుట్టి యరుణుఁ డు
ల్లాసి యగుచు రవిపరిచ, ర్యాసుఖ మెదఁ గోరి చనియె నంబరవీథిన్. 178

మ. జననిం బాసి జనించునప్డ తనయిచ్ఛం బక్షినాథుండునుం
జని పద్మోద్భవకల్పితంబు లగుభోజ్యంబుల్ శరీరంబు వ
ర్ధన మొందింపఁగ సిద్ధసాధ్యగణముల్ దన్ ముద్దు సేయంగఁ గ్రీ
డనలోలత్వమునం జరించుఁ బరితుష్టస్వాంతుఁ డై యెల్లెడన్. 179

---

1 యనియతినొక. 1 నశమునవచ్చెన్. 3 మహీయస్ఫూర్తిమన్మూర్తి.

వ. అక్కాలంబున వినోదంబునకై యరిగి యొక్కయెడ. 180

సీ. చంచులఁ జిగురాకుఁ జించియాడుచు నలి నెలుఁగించుగండుఁగోయిలలసొంపు
నలరఁ దేనియగ్రోలి యున్మనోలంబులమురియు తేఁటులనును మ్రోఁతయింపుఁ
[2]దనిపండ్లరస మానితమలోనఁ జెలఁగుచుఁ బలికెడు రాచిల్కకదుపురంగుఁ
గొలఁకులకెలఁకులఁ గూడి క్రీడించుచుండెడునంచతండంబునడ బెడంగుఁ

తే. దరఁగఁ దేలుచుఁ బూదీవ[3]దగులఁబడుచు, వచ్చుచిఱుగాలిసోఁకును మెచ్చి మెచ్చి
తగిలి కొనియాడుచును వినతయును గద్రువయును మున్నిటిచేరువవనమునందు.

వ. మెలఁగుచుండి రట్టియెడ. 182

చ. కరువునఁ బోసిరో విధుని కాంతి సుధాబ్ధితరంగఁ దెచ్చి గం
డరు బొనరించిరో, హరుజటాస్థలికిం దొడవైనయేటిపె
న్నురువునఁ జేసిరో యన మనోజ్ఞ సితచ్ఛవి నుల్లసిల్లుసుం
దరతురగోత్తమంబు దవుదవ్వులఁ గాంచిరి చారులోచనల్. 183

వ. నిజేచ్ఛమై వచ్చినయుచ్చైశ్శ్రవంబు నిట్లాలోకించి. 184

క. వినత హయ మింత యొప్పునె, యనూనధవళప్రభాఢ్య మై యని పలుకన్
విని కద్రువ యపరాంగంబున నీలిమ దోఁచె ననియె భూపవరేణ్యా. 185

చ అనవుడు నమ్మృగాక్షి యిటు లాడితి నవ్వులకాడితో నిజం
బునకును నీదుచూపునకుఁ బోలినభంగియొ చెప్పు మన్న న
వ్వనిత దరస్మితస్ఫురితవక్త్రముతో నిది యేటిమాట న
ల్లనియెడ గానరాదె తెమలం బలుకం బని యేమి నావుడున్. 186

వ. వినత దెలియం జూచి. 187

ఉ. కాదని పూని పల్కుటయుఁ గద్రువ పన్నిద మేమి దీనికి
న్వాదిది యేల రిత్త యనినన్ విని యాసతి నిక్కమేని నీ
వేది పణంబుగాఁ దలఁచి యేర్పడఁ జెప్పితి దాని కేను సం
వాదము సేయుదాన గరువంబుగ నొక్కటి నిశ్చయింపుమా. 188

వ. అనిన విని కద్రువ వినతవదనంబునఁ జూడ్కి నిలిపి. 189

తే. నీవు గెల్చిన దాస్యంబు నీకు నేను, జేయఁ గలదాన నేను గెల్చినను నీవు
నాకుఁ జేయంగఁ గలదాన వీకడింది, పన్నిదము సఱి మని తెగఁబాఱి పలికె.

క. ఆపొలఁతి యట్లు పల్కిన, శాపముప్రేరేప నరుణజననికి నుత్సా
హోపేత మయ్యెఁ జిత్తం, బా పన్నిదమునకు నేమి యనఁ గల దధిపా. 191

వ ఇట్లు వినతయుం దెంపు సేసి యత్తెఱంగున కియ్యకొనియె నయ్యిరువురుఁ బంచ
మహాభూతంబులు సాక్షులుగాఁ బల్కి పన్నిదంబు సఱచిరి కద్రువ పతిపరి
చర్యకుం గాలం బయ్యె మఱి వచ్చి యశ్వంబు నాలోకింత మని నేఁం బిడి
యప్పటికిం జూపు దప్పించె నవ్విధంబున మగిడి యరుగుదెంచిరి తదనంతరంబ.

1 యొలయునోలంబున. 2 దమిఁబండ్లరస. 3 దగులువడుచు.

సీ. కుటిలంపుఁదలఁపునఁ గొడుకుల రావించి కద్రువ యిట్లనుఁ గన్న నీరు
దొరఁగంగ వారలతో నబ్ధిపాంతకు వినతయు నేనును వేడ్కఁ నరిగి
యచ్చతెల్పునఁ గడునభిరామ మగునొక్కయశ్వంబు గాంచితి మవ్వధూటి
గేవలధవళంబు నా విని యొడ్డారమునకు నే నదె నల్లఁదనము గంటె
తే. వెనుకదెస నన్ను వా దయ్యెఁ గనలి పన్నిదంబు సఱచితి మోడినదాస్యవృత్తి
వచ్చు సవతికి నే నెట్లు వరపుడంబు, సేయఁ దగుఁ దోఁక నల్లగాఁ జేయరయ్య.

చ. అనవుడు వాసుకిప్రభృతు లక్కట ధర్మువు గాదు నీవు సూ
చిన తెరు వట్టిగెల్వ శుభసిద్ధి యొనర్చునె యట్లుఁ గాక య
వ్వినతయుఁ దల్లి గాదె [1]గరువంపుఁదనంబునఁ జూడ మాకు ని
ట్లనఁ దగుదమ్మ యి ట్లయిన నయ్యెను బాపము సేయవచ్చునే. 194

క. ఈవిధ మెమ్మెయి నైనం, గావింపఁగ వలయు ననుట గల్గినఁ బరదే
శావాసుల మగుదుము మము, నీ వింకం దగదు తల్లి నిర్బంధింపన్. 195

క. అని రట్టయొడం గొందఱు, జననిం దొఱఁగి యొక్కడేనిం జని రాభంగిం
జనినతనూజులఁ [2]జేరొక్కని, నెనరు విడిచి యానెలంత నిష్ఠురమతి యై. 196

కద్రువ దనకొడుకులకు జనమేజయునివలన నాశంబు గల్గునట్లు శపించుట.

చ. అమృతకరాన్వయంబున మహాముని వేడ్క నరుండు పాండుభూ
రమణునిదేవి గొంతియుదరంబునఁ బుట్టి ధనంజయాదినా
మముల వెలుంగుఁ దత్సుతునిమన్మఁడు సంభృతధర్మ మైన పే
ర్మి మెఱయ నేల యేలు జనమేజయనాముఁ డరాత్యజయ్యుఁ డై. 197

ఉ. ఆతఁడు సర్పయాగ మనునధ్వరముం గుపితాత్ముఁ డై పితృ
ప్రీతిగఁ జేయఁ దద్దహనభీకరభూరిశిఖాప్రవేశసం
జాతదురంతతాపమునఁ జావఁ గలా రని శాప మిచ్చెఁ ద
త్పాతకవృత్తికిన్ వెఱచి తక్కటినాగము లాభుజంగితోన్. 198

తే. నల్లగాఁ జేయువార మే మెల్లభంగి, నాతురంగమపతివాల మని రయమునఁ
బోయి వాలధిరోమముల్ వొదివి నీల,రోమసంచయ మైరి కురుకులీశ. 199

క. కద్రువ గన్గొని సంతో, షద్రుతమతి యగుచుఁ బిలిచి సవతికి జూపెన్
భద్రాత్మక యవ్వినతయుఁ, దద్ద్రోహం బెఱుఁగ లేమి దైన్యము నొందెన్.

క. నగుచుం గద్రువ వరవుడ, నగుము విచారంబు విడిచి యనుడు వినత య
ట్లగుఁ గా కని లజ్జయుఁ బెను,వగయుఁ దొలఁగఁ ద్రోచిచేసె వరవుడ ముదగన్.

వ. ఇట్లు కపటజయంబునఁ గద్రువ సత్యవినయాదిగుణవతి యయినవినతం దనకు

1 గరువంపుఁదలంపునఁ. 2 నెల్ల, న్వని పేరొక్కని.

దాసిం జేసికొని పరిహీణంబు లయినపరిచారికాకృత్యంబుల నిత్యంబు నలంచు చుండెం బదంపడి యప్పరమసాధ్వి దనయగ్రతనయుం డాదేశించినతెఱం గూహించి రెండవయండంబున జనియించినతనూజుం దలంచుచు నాసపాటు గదిరినహృదయంబుతో దాస్యం బనాలస్యంబున నడపుచుండ. 202

ఉ. యౌవనదర్ప మంది జవ మంతకు నంతకు నగ్గలింప మై
లా వధికంబు గాఁగ నుపలాలన సేయఁగఁ బద్మసంభవుం
డావిహగోత్తముండు హృదయంబున గర్వ మెలర్ప నుద్ధతుం
డై విహరింపఁ జూచి యొకయప్పుడు నారదుఁ డల్లఁ జేరినన్. 203

వ. అతఁడు భక్తిం బ్రణమిల్లి నిల్చిన నప్పక్షిపుంగవునకునమ్మునిపుంగవుం డి ట్లనియె.

తే. దాసి యై సవతాలికిఁ దల్లి [1]పనులు, సేసి నలఁగంగ నద్దెసఁ జింత వంత
లేక నీ విట్లు దిరుగుట లెస్స యగునె, యద్భుతోజ్జ్వలతేజ కశ్యపతనూజ. 205

చ. అనుడు విహంగనాథుఁడు మదంబకు దాస్యము రాకకుం గతం
బనఘవిచార యొద్దిఁ దెలియంగ వినిపింపవె యన్నఁ జెప్పె న
మ్మునివరుఁ డున్నరూపు హాయముం గను టాదిగఁ గల్గుకశ్యపాం
గనలచరిత్ర మాతని కఖండపరిస్ఫుటభాషణంబులన్. 206

ఉ. చెప్పినఁ గోపమున్ వగపుఁ జిత్తమునం గదురంగ మేలు మే
లప్పహితంబు సేసెఁ దెలియ న్మను చున్నది పెంపుతోడ నం
చప్పుడ వాయువేగమున నయ్యెడకుం జని మాట యెద్దియుం
జెప్పక తల్లికిం బ్రణతి సేసె విషాదభరార్తమూర్తి యై. 207

వ. కద్రువపాలికిం బోయి. 208

చ. పరమవినీతి మై నెఱఁగి బాంధవ మారఁగ నల్ల ని ట్లనున్
గరుడుఁడు దారితారి వగఁ గందుచు నీచెలియల్ చరించుని
ర్వరవుడపుంజరిత్రమున వచ్చునె నీ కొకపేర్మి యీసతిం
గరుణ యెలర్పఁగా విడువ గౌరవసంపదఁ జేయు నెంతయున్. 209

ఉ. నీకును నేను బుత్త్రుఁడన నెమ్మిఁ దగన్ ననుఁ జూచి యైనఁ ద
ల్లీ కృప సేత పెద్దయును లెస్స యధర్మము ధర్మ మన్వగల్
నా కవి యేల దాస్యకృతి నాజనయిత్రికి నిర్విధంబున
న్రాకయు దైవకృత్యమ మనంబునఁ బొంగుదు విడ్వ గల్గినన్. 210

వ. అనిన విని మొగంబు ముఱకటించుకొనుచుఁ గద్రువ గరుత్మంతున కి ట్లనియె.

మ. బలవంతుండవు నేర్పుచందములఁ జెప్పం జాలి యీరిత్తప
ల్కులఁ దేర్పం బని లేదు తల్లికి మదిం గూర్తేని పే పోయి లో
కులు నిన్నుం బ్రణుతింపఁ దె మ్మమృతమున్ ఘోరంపుదాస్యంబు నేఁ

---

1 పనుపు, సేసి నలఁగుచునుండంగఁ జింత.

దొలఁగం బెట్టెద మీ కనంత మగుసంతోషంబు సంధిల్లఁగన్. 212

చ. అన విని దాని కయ్యకొని యప్డు సుపర్ణుఁడు వోయి కశ్యపుం
గని తనభాషణంబులును గద్రువపల్కులుఁ జెప్పి తెచ్చువాఁ
డ నమృత మెట్లు నే నని యొడంబడి వచ్చితి నన్న నాతఁ డ
త్తనయునిఁ జూచి యుల్లము ముదంబును నచ్చెరుపాటు నొందఁగన్. 213

క. అమృతంబు దుర్లభం బ, య్యమరుల కేనియు నతిప్రయత్నంబున గు
ప్తము సేసి యుండు వాసవుఁ, డమలచరిత నీకు నగునె యట్టిది దేరన్. 214

వ. వినుము. 215

చ. ఉపరిమ రక్షకం బగుచు నుండఁగ నుజ్జ్వలవహ్నియందునుం
బొదువఁ గృపాణశక్తిముఖభూరితరాయుధహస్తులై బలో
న్మదులు మహోగ్రకోపులు ఘనస్థిరకాయు లనేకరక్షకు
లొప్పదిగొని కావ నిప్పవలలో నమృతంబు సురక్షితస్థితిన్. 216

క. ఉండు నన విని విహంగవి, భుం డల్లన నగుచు నీవు పుత్త్రస్నేహా
ధ్యుంఠ వయి పలికి తే బలి,యుండ నుపాయజ్ఞుఁడను మహోజ్జ్వలతేజా. 217

మ. అనుమానం బది యేల తెత్తు నమృతం బన్నం గడుం బొంగి యా
తనిఁ దాఁ గౌఁగిటఁ జేర్చి కశ్యపుఁడు పుత్త్రా నిశ్చయం బట్లయే
ని నిభంబుం గమఠంబునుం గలవు వానిం దిన్న లా వెక్కు నా
ఘనజంతుద్వితయంబు నీకు నెరగాఁ గల్పించితిం బోవనా. 218

వ. అనుటయు సంతోషించి గరుత్మంతుం డాగజకచ్ఛపంబు లెచ్చట నుండు
నెబ్భంగివి యని యడిగిన నమ్మునీంద్రుం డవ్విహగేంద్రున కి ట్లనియె. 219

కశ్యపుఁడు గరుడునకు గజకచ్ఛపంబుల తెఱం గెఱింగించుట.

సీ. ప్రాక్పయోనిధిపొంతఁ బర్వతం బొక్కటి ఘనశృంగకబళితాంబర మగుచు
నుగగనామంబున నొప్పు నచ్చేరువ వసియించు నొకమహావారణంబు
దానితటంబునఁ దామరకొల నబ్ధి ననుకరించుచు మధురచ్ఛవారి
సంపద సొంపారు సమదలీలల నగ్గజం బానగంబుపై సంచరింప

తే. మిత్తుఁ బల్లంబు గట్టును మెట్టు నొక్క, మట్టమై యది నునుపారుమహిత మైన
యక్కొలన నీరు ద్రావఁగా ననుదినంబు, నరుగు నయ్యిభవల్లభుఁ డనఘచరిత. 220

ఉ. అం దొకకచ్ఛపప్రవరుఁ డత్యధికం బగుకాయమున్ బలం
బుం దనరన్ వసించు జలముం గొనువాంఛ గజంబు వోయినం
జెందఁగ నీక సంగరముఁ జేయుఁ బెనంగుచు నీరు ద్రావు గా
రుం దెగి యుండు నిట్లు పగ రోష మెలర్పఁగ నాఁడునాఁటికిన్. 221

క. విను మధుకైటభు లనియెడు, దనుజేంద్రులు గచ్ఛపంబు దంతియు నై పు

1 నిశ్చలతఁ బో. 2 సొంపారి.

ట్టినవారు దమ్మెఱుంగమిఁ, బెనఁగుదు రొండొరులతోడ భీకరభంగిన్. 222

క. ఒంటిమెయి నుండఁగా ముక్కంటికి నాకచ్ఛపంబు గౌరుం బట్టం
గంట యరిది యొక్కొకటన, రెంటిం బొదువంగ వలయు రే వెర వారన్.

వ అనుడు వైనతేయుండు. 224

ఆ. ఒకటి గొలనిలోన నుండు నొక్కటి గొండ,మీఁద సంచరించు మీరు రెంటి
నడఁగ నొక్కమాట యడరి పట్టుట కృత్య, మనియెదరు వశంబె యట్లచేయ.

వ. అనిన నది యట్టిద యుపాయంబు సెప్పెద నాకర్ణింపు మని యమ్మునివరుండు.

చ. కరిపతి నీరు ద్రావుటకుఁ గాఁ జనుదెంచినఁ గూర్మరాజు సం
గర మొనరించు చుండి తమకంబున నీళ్లలఁ బాసి వీఁకమై
దరి నడఁగంగఁ బట్టు నది తత్సమయంబున రెంటిఁ గూడ నీ
వెరవున యూఁది చిత్తమున వేగిరపాటు లేక పొంచుమీ. 227

వ. అని యుపదేశించిన వీడ్కొనుటకు వినతుం డయినతన్ను నత్యాదరంబునం గనుంగొని యత్తపోధనసత్తముండు నీవు గజకచ్ఛపంబుల నాహారంబుగాఁ గొనిన నీకుం ద్రిదశాహారంబు దేర దొరకొనుటకు సందేహంబు లే దనుపల్కు వల్కి పరమాశీర్వాదంబు లిచ్చిన. 228

మ. విని యుత్సాహము 1గండలింపఁగ వియద్వీథీగతుం డై విమా
ననికాయంబులు దూలఁ బక్షతివితానస్ఫారదీప్తివ్రజం
బినరశ్మిప్రకరంబుఁ గీడ్పఱుపఁ బక్షీంద్రుండు 2చంచద్గతిం
జనియెం దా సురగాభిధాన మగునాశైలంబు పెం దిప్పకున్. 229

క. చని యల్పశరీరుం డై, తను నెఱుఁగక యుండ మెలఁగి దానోగ్రగజేం
ద్రునిఁ గాచి నీరి కది వో, యినయప్పుడు వెనుకఁ జనియె నెలమి దలిర్పన్.

ఉ. దంతి సనంగ భూరిమదధారలగాలి యొఱంగి కూర్మమ
త్యంతసముద్ధతిం గొలనికడ్డపడన్ వెస వచ్చె వచ్చినన్
దంతియు నీరువట్టున నుదగ్రపుఁగోపము సందడింప దు
ర్దాంతసముద్యమం బెసఁగ దానిపయిం గవిసెన్ మహోగ్రమై. 231

చ. కవిసి ఖరంబు లైన 3మునికాళ్లను ద్రెయ్యఁగ పాము నీరిలో
ను వెడల కుండి కూర్మ మతనుస్థిరతీవ్రనఖంబులం బదా
గ్రవిదళనంబు సేయఁగఁ గరంబున మోఁదఁగ వారణంబు దం
తవిహతి నొంపఁ గచ్ఛపము దారుణ మయ్యె రణంబు భూవరా. 232

ఉ. ఇమ్మెయిఁ బోరి పోరి మది నేపును గోపము నగ్గలింపఁ గూ
ర్మమ్ము గడంగి నీర్వెడలి మత్తకరిన్ వడి నాక్రమింపఁగా
గ్రమ్మన రెంటినిం బొదివి కచ్ఛపమున్ వలకాల వామపా
దమ్మున వారణంబును ముదమ్మునఁ బట్టి తగిల్చె గోళ్లలన్. 233

1 సందడింపఁగ. 2 కుంభద్గతిం. 3 మునుగాళ్లను.

వ. ఇట్లు వినతపట్టి పట్టిన నవి దమయంగంబులు వోరలం బడ నడిచిపడుటయు
నతండు. 234

మ. పెలుచన్ గోళ్ల నొత్తి యగ్గజముఁ దాఁ జేలున్ వసం బేది మూ
న్ఫల నొందన్ వెస నెత్తి మేఘయుగళీసక్ప్రోల్లసద్భైరికా
చలవైహాయసకేలియో యన నభస్సంచారి యై యుబ్బున
గ్గలికన్ దవ్వగఁ బోటి యొక్కఘనవృక్షం బయ్యెడం దోఁచినన్. 235

ఆ. దానిమీఁద నుండి వాని రెంటని భుజింపంగ మదిఁ దలంచి పంచయోజ
నములు నిడుపు గల్గురమణీయశాఖపై, గరుడుఁ డెలమి నెఱఁగెఁ గురువరేణ్య.

క. ఎఱఁగినయప్పెనుఫ్రేఁగున, విఱుగుటయునుశాఖ చూచి విహగేంద్రుఁడు గొం
దఱు మునుల నందుఁ గన్గొని, వెఱపున నాత్మీయచిత్తవృత్తి గలంగన్. 237

తే. అవనిఁ బడ నీక శాఖఁ జంచువునఁ బట్టి
పట్టి వారలసుస్థితుల్ పల్లటిలక
యుండ వెరవున ధరియించి యొయ్య నెగయఁ
జూచి యవ్వాలఖిల్యులు చోద్య మంది. 238

వ. వైనతేయుం డగుట మనంబుల ననుసంధించి కరుణించి. 239

క. ఈతఁడు దక్కఁగ నొరులకు, నీతెఱఁగుబలంబు వెరవు నేల కలుగు నం
చాతరుశాఖ విడిచి చని, రాతని దీవించి యోగ్య మయ్యెడునెడకున్. 240

వ. చనినన్ గరుత్మంతుండు సంతోషించెఁ దదనంతరంబ. 241

ఆ. విపులశాఖ నిచట విడిచిన నిచ్చటి, జంతుకులము లెల్లఁ జచ్చు నింక
నేమి సేయువాఁడ నే ననునెవ్వగ, వుట్టె నవ్విహంగపుంగవునకు.

వ. అట్టియెడ. 243

తే. నిందితాచారయుతము పులిందదేశ,మంబుధిప్రాంత మాశాఖయందు విడువు
మమరవరులపం పిది విహగాధినాథ, యనునెలుంగు నభంబునం దావిర్భవిల్లె.

క. విని సత్వరముగ నట గొని, చని యద్దేశమునఁ గల్గుజనములు మృతిఁ బొం
ద నతం డాచక్కటి నా, ఘనశాఖయు నెమ్మనంబుకలఁకయు విడచెన్. 245

వ. విడిచి భరితలీలంబుగా నొక్కశైలంబువిశాలతటంబునకుం బోయి 246

క. కరికచ్ఛపముల పెన్నెత్తురుఁ గండలుఁ గ్రొవ్వు మెదడుఁ దుష్టిగఁ బక్షీ
శ్వరుఁ డాని యధికబలబం, ధురుఁ డై యమృతమున కేఁగె దుర్దాంతగతిన్.

వ. ఇవ్విధంబున. 248

క చని దానిచుట్టు మండెడు, ననలంబును జూచి తన్మహత్తరజిహ్వాల్
దనికిన నెఱకలు గమసునో, యనుతలఁపున బ్రహ్మఁ గాన నరిగె రయమునన్.

వ. అరిగి తచ్చరణంబులకుం బ్రణతుఁ డై కేలు మొగిచి. 250

చ. వినతకు దాస్య మొందె నొకవెంటఁ దదీయనిరాసహేతు వై
యనఘవిచార నాకు నమృతాహరణంబు విధేయ మయ్యె న
ప్పని మెయి నగ్నిచేత నగుఁబాటగు నన్వెఱతో భవద్దయా
వననిధి నాశ్రయించుటకు వచ్చితి నార్తశరణ్య కావవే. 251

వ. అనుటయు. 252

చ. అతనికి వత్సలుం డగుట నంబుజగర్భుఁడు వెన్న పైపయిన్
వితతము గాఁగ జిహ్వలకు వ్రేఁగగునట్లుగఁ జాల వైచినం
బతగవరేణ్య [1]మ్రక్కఁబడుఁ బావకుఁ డయ్యెడఁ జొచ్చి నీదువాం
ఛితము ఫలింప సత్వరతఁ జేకొను మయ్యమృతంబు నావుడున్. 253

ఆ. ఆత్మఁ బొంగి మ్రొక్కి యతఁ డాలమందలు, పరపు లైనయెడల కరిగియరిగి
కొండయంత వెన్న గూర్చి వేగమ కొని, పోయి యమ్మహాగ్నిఁ బొదువవైచి.

గరుడుఁ డింద్రుని జయించి యమృతంబు దెచ్చి కద్రువకుఁ జూపుట.

శా. నీరుం బాయఁగఁ జల్లి రాక్షసులయున్మేషంబు మర్దించి హ్రా
త్సారోదారుఁ డయోమయం బయినయజ్ఞాలంబు వే వ్రచ్చి దు
[2]ర్వారస్వైరవిహార మొప్ప నమృతగ్రాహం బొడంగూడుదుం
దారావీథిఁ జనం దొడంగె మగుడన్ దర్పం బెలర్పన్ వడిన్. 255

వ. అంతయు నెఱింగి. 256

మ. అమరేంద్రుండు సముద్ధతిన్ వెడలి దేవానీకముల్ దోడ్పడన్
సమరక్రీడకుఁ జొచ్చి పక్షిపతిచే సైన్యంబు లెల్లన్ విఘూ
తము లైనం గనుఁగ్రేవఁ గెం పెసఁగ రౌద్రం బైనచిత్తంబుతో
డ [3]మహోదగ్రతఁ బొల్చువజ్రము నవష్టంభోగ్రుఁ డై వైచినన్. 257

క. అది యొకఁడు జేయఁ జాలక, విదళితశైల మగుతనదువిలసన మచటం
గుదియుట దనకుం దెలిసిన, మద మఱి గిరిభేదికడకు మగుడం జనియెన్. 258

క. చేయునది లేక నిర్జర, నాయకుఁడును వెఱఁగుపాటునను పూర్వపుచుం
బోయెం గ్రమ్మఱి ధరణీ, నాయక నిజపట్టణంబునకు వేగతిన్. 259

చ. అజునియనుగ్రహంబున విహంగమవల్లభుఁ డట్లు సాల న
క్కజ మగుశౌర్యసంపద ప్రకాశతఁ బొందఁగ గేలి సల్పి యుం
ద్రజయమహోత్సవంబున నుపాత్తయశఃపరిపూరితంబు లై
త్రిజగములున్ వెలుంగ నలిఁ దెచ్చె సుధారసపూర్ణభాండకమున్. 260

తే. తెచ్చి డించి కద్రువ ప్రీతిఁ దేలఁ జూపి
తల్లి చెఱ వాపికొని పొంగి చెల్లునాగ
డమున మగుడ నయ్యమృతభాండంబు దాన

---

1 మ్రగ్గఁ బడుఁ. 2 ర్వారస్ఫారవిహార. 3 మహోగ్రాకృతి.

పుచ్చికొని యొడ గలుగంగఁ బోయి నిలిచి. 261

వ. తన్ను వెఱఁగుపడి చూచు చున్నకద్రువ నుద్దేశించి. 262

మ. జననీ నీ వమృతంబు దెమ్మనినయాసత్యోక్తి వాటించి యేఁ
జని నానావిధకర్మకర్మఠుఁడ నై సాధించి వే తెచ్చితిన్
విను నానీయెడఁ బాటు [1]సెల్లె జనులన్ విన్పించితిం దెల్లగా
వినతం దోడ్కొని పోయెదన్ మనమునన్ విశ్రాంతి లే కుండుమీ. 263

మ. అని [2]ధర్మస్థితితోన మాటవెర వేపారం దగం బల్కి నే
ర్పునకున్ లోకము మెచ్చఁ గద్రువకుఁ బెంపుం గీర్తియున్ మాయ నొం
పునఁ దల్లిం దనయింటికిం గన్పి యమృతంబుం గ్రమ్మఱన్ గ్రక్కునం
గొని పక్షీంద్రుఁడు వోయి యింద్రుఁ దెలమిం గూరంగ నిచ్చెం దగన్. 264

వ. ఇవ్విధంబున నౌచిత్యంబు సంస్తుత్యంబుగా నమృతం బమృతాశనపతికి నొసం
గి యొసకం బెసంగు తేజంబున విరాజితుం డయి యావృత్రవైరిని సూరెల
నున్న సురలను మునులను గలయం గనుంగొని. 265

చ. కొడుకులఁ బంచి తెల్పెసగుఱ్ఱమువాలమునందు నల్ల గ
ల్గెడుక్రియఁ దీర్చి పన్నిదము గెల్చినకద్రువ నేను మాటమై
నొడిచితిఁ దల్లి దాసి యగు టోర్వక తండ్రియనుజ్ఞ మీ కెదు
ర్పడినదురుద్ధతిన్ మఱచి బాంధవ [3]సత్కృతి నాదరింపుఁడీ. 266

వ. అని వెండియు. 267

క. వినుఁ డట్టులు పాపము సే,సినకద్రువసుతులఁ బొదివి చెందుదు మత్తుం
డనిశాంతోగ్రవిహారం,బునఁ దండ్రియు మీరు ధర్మమును సాక్షులుగన్. 268

వ. అని పలికిన నతని నందఱు నభినందించి రమ్మునులు సురలునుం బురందరుని
తోడ నితనికి నొక్కవరం బొసంగ వలదే యనిన నతండు దలంచికొని దర
హాసితంబుతో వారల నాలోకించి మనవరంబునకు నాసపడియెడుకొలంది
వాఁడుగాఁ డతండు సాక్షాద్విష్ణుండు కృష్ణుం డన పేరుఁ దనుయాదవధాత్రీ
శునకుఁ బౌత్త్రుండై లోకహితార్థంబుగాఁ జరియింపం గలవాఁ డీమూర్తియు
విడువండు వివిధవర్తనంబుల వినోదించుచుండు ననియెఁ దదనంతరంబ సముచి
తప్రకారంబున నాజంభారిని వారలను దా నామంత్రితులం జేసి 269

సీ. అజుఁ డుపలాలింప నద్దేవుకావించువరభోజనంబులఁ బెరిఁగె నితఁడె
ఘనకాయజవసత్త్వగజకచ్ఛపముల నొక్కొత్తున లీలమై నెత్తె నితఁడె
విపులభూరుహశాఖ విఱిగిన మునిహితార్థంబుగాఁ జంచునఁ దాల్చె నితఁడె
సురసేనతోఁ బురందరుని నిర్జించి యుద్దీప్తుఁ డై యమృతంబు దెచ్చె నితఁడె

తే. తల్లిదాస్యంబుఁ దనబాప దప్పకుండఁ, బాపి యాసుధ మరల నప్పాకశాస
నునకు దయ నిచ్చె నీతఁడెయనుచు సిద్ధ,సాధ్యులగ్గింప గరుడుఁడుసనియెమిగిడి.

---

1 తెల్ల జనులన్. 2 ధర్మస్థితిదోఁప. 3 సత్కృప.

వ. అని చెప్పి భీష్ముండు. 271

క. మానవలోకకలితబహు, ళానందకరంబు నిష్కళావ్యయసుఖసో
పానము నగుసౌపర్ణా, ఖ్యానము విని పుణ్యతముఁడ వైతి నరేంద్రా. 272

వ. అనినం బాండవాగ్రజుండు సంతసించి విప్రున కిద్దియేనియు నిచ్చువాఁడుగా నొడంబడి యీనివాఁ డేమిగతిం బోవం గలవాఁ డని యడుగుటయు నతం డతనితో నొకనిదర్శనంబున నది యెఱింగించెద విను మని యి ట్లనియె. 273

సీ. ఒక్కసృగాలంబు నొకవానరంబును బ్రీతిమైఁ గూడి వర్తించు చుండుఁ
దొలుపుట్టువునమానవులును నెచ్చెలులునై యుండుటఁగూర్పు నొండొంటికొక్క
యొక నొకనాఁ డవ్వాఁడుతోడ నాక్రోశించి గటకటా నీకిట్లు గడును హేయ
మైనపీనుఁగునంజు డాహార మైనట్టి భవము వాటిల్లు టేపాపముననొ
తే. యనిన జాతిస్మరణవంత మగుటఁ జేసి, యది విషాదముఁ బొంది ధరణీసురునకు
నీ నొడంబడ్డధన మీఁక కాన యిట్టు, నీచతరజాతియందు జన్మింప వలసె. 274

వ. అని తెలిపె నట్లగుటం జేసి యాస గొల్పి విప్రున కియ్య కునికి యొప్ప దని చెప్పిన నప్పాండవాగ్రజుం డహీనగుణవర్ణనీయుం డయినహీనవర్ణునకు మంత్ర తంత్రాదు లుపదేశించుట ధర్మవిరుద్ధం బయి యుండునొకో యని యడిగిన నయ్యనిమిషనదీనందనుం డీప్రశ్నంబున కుత్తరం బగు నది యొకయితిహా సంబు గల దాకర్ణింపు మని యి ట్లనియె. 275

బ్రాహ్మణుఁడు హీనవర్ణునకు వైదికమంత్రంబు లుపదేశింపఁ గూడ దనుట.

సీ. హిమగిరిమీఁద ననేకద్విజులు దప మాచరింపంగ నయ్యాశ్రమమున
నొక్కశూద్రుండు ధర్మోపేతుఁ డేతెంచి యమ్మునులకు గురుఁ డగుమునీంద్రుఁ
గని కృప నుపదేశ మొనరింపవే తపోవృత్తికై నా కని వేఁడుటయును
జనదు వైదికము శూద్రున కుపదేశింప నీవు శుశ్రూషమై నిలువు మనియె
తే. ననుడు వాఁడు శుశ్రూషకుఁ డై వసించె
గుడిసె యొకదెసఁ గావించికొని ముదమున
నతిథిసురపితృపూజ లత్యధికభక్తి
తోడఁ జేయుచు నొక్కింత గీడు లేక. 276

క. నియతియు వినయముఁ జూచిన, దయ పుట్టెడునట్లు గాఁగ ధర్మనిరూఢ
క్రియ లొనరింపఁగ మునిపతి, ప్రియమునఁ గనుఁగొనుటకై యరిగె నచ్చటికిన్.

ఆ. అరిగి యతనిచేయునయ్యనుష్ఠానంబు, లోనఁ గాని వాని మానఁ జెప్పి
యనఘ యిట్లు సేయు మని యుపదేశింపఁ, గరుణపేర్మిఁ బుణ్యకర్మగతులు. 278

క. ఆతఁడు దానికి నతిపం, ప్రీతాత్ముం డగుచు నడపి పిదపం గాలం
బై తెగి యొకనృపునకు సం, జాతుం డయ్యెను సమస్తసద్గుణములతోన్. 279

క. మునిపతియుం దఱితోడన, తనువు విడిచి యరిగి యతనితండ్రి యగుడు వి
ప్రునకుం బుట్టఁగ వేదా, ద్యనుపమవిద్యలకు నెల్ల నావాసం బై. 280

చ. పదపడి యక్కుమారకుఁడు పట్టము గట్టి పురోహితత్వముం
విదితవిభూతితో నొసఁగె విప్రునిపుత్త్రున కవ్విభుండు న
వ్వొదవెడుమోముతో నతని నోరలు వాఱఁగఁ జూచు నాతఁ డె
య్యది గత మొక్కొ నవ్వునకు నంచు మదిం దలపోయు భూవరా. 281

వ. ఒక్కనాఁ డవసరంబు గాంచి యప్పురోహితుం డాభూవరునితో దేవా నన్నుం గనినప్పుడు నవ్వుదు నావలన నేమికీడు గల దది యెఱింగింపవే యిదియ నాకు వరం బని వేఁడిన నజ్జనపతి దనకు జాతిస్మరత్వంబు గలుగుటం జేసి పూర్వజన్మంబు దెలిపి యక్కాలంబునం దనయనుష్ఠానంబున నెమేని విహితంబు లుపదేశించుట దేటపడం బ్నాకి శూద్రవిషయోపదేశంబునం బరమగతి దప్పి యిప్పాట రాజసేవాత్మకం బైనపౌరోహిత్యంబు నడపుటకై నీకుంబుట్టి వలసె నేను బుట్టు వెఱింగి పుట్టినవాఁడ నగుటం జేసి యెఱింగి నవ్వుదు నవ్వినకు గతం బింతియ కాని నీ వొండుకల్మషంబు గలవాఁడవే మహాధర్మపరుండవు గురుండ వాదుష్కర్మంబునకుం బ్రాయశ్చిత్తంబు సేసికొమ్మని యనేకగోపులం గనకరాసులను నొసంగిన నాభూసురోత్తముండు పురాతనజననకృతం బగుసుకృతంబునం జిత్తంబు నిర్మలం బై యుండుకతంబున నారాజు సెప్పినంత వట్టునుం గలవో లెఁ దనకుఁ దోఁచినం దోషితుం డై దానంబులం దీర్థస్నానంబుల మఱియు జపహోమాదిపుణ్యవిధానంబులం బాపంబులు వాపికొని యాపుట్టువు నీఁగికొని సంయమిసంతానజాతుం డై యెప్పటియాశ్రమంబునం దపం బాచరించి మహాపదంబు నొందెఁ గావున బ్రాహ్మణక్షత్త్రియవైశ్యులకుం దక్కఁ దక్కటివారికి నుపదేశించి బ్రాహ్మణుండు కల్మషభాజనం బగు బ్రాహ్మణాదులకుం బరీక్షాపూర్వకంబుగా నుపదేశింప వలయునని చెప్పిన నప్పుడమి ఱేఁడు లక్ష్మి యెట్టిజనంబులయందు వసియించు నని యడిగిన నాదేవవ్రతుం డతని కిట్లనియె.

లక్ష్మీనివాసస్థానములు.

క. నారాయణాంకతలమున, శ్రీ రాజిల్లంగఁ జూచి చిత్తం బలివి
స్మేరం బై రుక్మిణి వి, స్తారరుచిరనయన యగుచు సంభావనతోన్. 283

వ. నీ వెట్టిపురుషులయందు నెబ్బంగిభామలపాల వసియింతు వనిన నాదేవి మకరధ్వజమాతకుం జెప్పినవాక్యంబుల యర్థంబు లుపన్యసించెద దాన నీయడిగిన యది దేటపడు నాకర్ణింపుము. 284

సీ. నిత్యసత్యులు శౌచనిరతులు గురుభక్తు లప్రమత్తులు దక్షు లమలగుణులు
సత్కర్మపరులు విజ్ఞానముఁ దపము దానము బ్రహ్మచర్యంబు శమముఁ గల్గు
వారలు ప్రీతి నావసియించునిక్కలు క్రూరు నాస్తికుఁ గృతఘ్నునిఁ గుబుద్ధి

వర్జింతు నెంగిలి వర్జించి [1]యిలువడి ఘటశుద్ధి గలిగినకాంతలందు

తే. నిల్తు వల్లభప్రతికూల నిష్ఠురాత్మ, నన్యమందిరగామిని నధికనిద్ర
యైనమానినిఁ దొఱఁగుదు నబ్జినీత,టాకతరుషండపుష్పవాటముల నిలుతు 285

వ. అని చెప్పెఁ దత్ప్రకారంబులు బుద్ధిగతంబులు సేసికొమ్మనినం గురుపతి పురుషుల పురంధ్రులసంగతియందు సంస్పర్శసుఖంబు నతిశయం [2]బెవ్వరికిం గలుగు నని యడిగిన వియత్తటినీతనూజుం డివ్విషయంబున కొక్కయితిహాసంబు గలదు విను మని యిట్లనియె. 286

భంగాస్వనుఁ డనురాజు స్త్రీయై కుమారులం గాంచినప్రకారము.

సీ. అనఘ భంగాస్వనుం డనురాజు పుత్రార్థియై వజ్రికప్రియం బగుమఖంబు
సేసి పుత్రుల సవిశేషుల నూర్వురఁ గని సంతసంబునఁ గ్రాలు చుండు
నాతఁడు వేటకై యరిగినచో వజ్రి దిగ్భ్రాంతి పుట్టించి తేరకాఁడు
ననునట్లు సేయ నజ్జనపతి యెక్కిన తురగంబుతో నొంటి దూరమైన

ఆ. కాన కేఁగి తృష్ణ గదిరిన నలుగడ, నరసి యొక్కపద్మసరసి గాంచి
వెన్ను మునుఁగ హయము నన్నీరఁ దిగిచి తాఁ, దనివుసొంపుమిగులమునిఁగిలేచి.

క. భూనాథుఁడు దృష్టి సెడం, బానక్రియ యాచరించి భామినియై తఁ
దాన కనుంగొని విస్మయ, మూనెడుమదితోడ సరసి నొయ్యన వెడలెన్. 288

సీ. వెడలి చింతించి యీయొడలితో నేభంగిఁ దురగంబు నెక్కుదుఁ బురజనంబు
లేను బోయినఁ జూచి యే మని తలఁతురో పొలఁతు లే మనువారొ పుత్త్రులేమి
గాఁగ నూహింతురో కానన యుండంగ వచ్చునే పోవంగ వలయు నెట్లు
నని విచారించి పోయిన నెల్లవారును నాశ్చర్య మందుచు నంత నంతఁ

ఆ. గనుఁగొనంగ మంత్రిగణము రావించి ది,గ్భ్రాంతిఁ దాను బోయి [3]పద్మసరసి
యందు మునిఁగి వనిత యగుట యెఱింగించి, రాజ్యమునఁ దనూజరాజి నిలిపి.

ఉ. కానకు నేఁగి తాపసులఁ గాంచి తపం బొనరింప నం దొకం
డానలినాక్షిఁ బొంది ప్రియుఁడై నడచెం గ్రమవృత్తి నందనుల్
దానికిఁ బుట్టి రిద్ధబలదర్పులు నూర్వురు వారిఁ గొంచు న
మ్మానిని పూర్వపుత్త్రకసమాజముపాలికిఁ బోయి నెమ్మితోన్. 290

వ. తనకు నొక్కతాపసుండు ప్రియుం డగుటయు వానివలన నత్తనయశతంబు జనియించుటయు నెఱింగించి. 291

క. మగతనమునాఁడు మీరు, న్నగువతనమునపుడు వీరు నాయం దుదయం
బగుటను దోడంబుట్టువు, లగుదురు ధర పంచి కుడువుఁ డందఱు ననుడున్.

క. భ్రాతృస్నేహము గల్గి య,రాతులు భయ మందఁగా ధరారాజ్యము సం
ప్రీతి ననుభవించిరి జను, లాతతహర్షమునఁ బొంద నందఱు నెమ్మిన్. 293

1 యిలువాఁడి. 2 బెవ్వరి కగ్గలం బగు నని. 3 పద్మవనము, నందు.

తే. దానిఁ గని పాకశాసనుఁ డేను వీని, కహితముగఁ జేయ నిది హితమై ఘటించె
నధికపుత్త్రసమృద్ధి రాజ్యాభివృద్ధి, నిమ్మహీపతిసమ్మదం బినుమడించె. 294
వ. దీని విఘటింపం జేయుదు నని భూసురాకారుం డై వచ్చి పూర్వులం గాంచి. 295
క. ఆ రాజకుమారులమతి, నీరసము జనించునట్లు లెక్కడిజనకుం
డేరికి నేనియుఁ బుట్టిన, వారిం దోఁబుట్టువులుగ వల్వం[1] జను నే. 296
వ. అని మఱియు ననేకప్రకారంబులం జెప్పి వారలెఱుంగ కుండ నపరకుమారుల
కడకు[2] నేఁగి యితరరిమాటలమొత్తంబుల వారలచిత్తంబులను గలంచె. 297
క. అనిమిషవరుఁ డివ్విధమున, జనియింపఁగఁ జేసెఁ బగ యసంగతు లై వా
రును దెగి యొండొరువులతో, నని బెట్టుగఁ జేసి చచ్చి రందఱు నధిపా. 298
ఉ. చచ్చిన నత్తఱిన్ నృపతి సన్నులు మోమును మోఁదికొంచుఁ బై
వెచ్చనికన్నునీ రడర వీడినవేనలితోడఁ బెల్చ వా
పుచ్చి తనూజులం బనువఁ బొంచి కనుంగొని పోయి విప్రుఁ డై
యచ్చటికిన్ సురాధిపతి యాతనిఁ జూచి లతాంగి వెక్కుచున్. 299
ఆ. కరుణ మొగమునందుఁ గనుఁగొని తాను ము, న్నర్థి వేఁటవోవు టాది గాఁగ
సకలసుతులు నాజిఁ జచ్చుట తుదియుఁగఁ, గలుగువర్తనంబు దెలియఁ బలికె.
క. విని యతఁ డే నింద్రుఁడ నా, కనిష్ట మగుక్రతువుఁ జేసి తది హేతువు గా
నినుఁ బఱచితి నిత్తెఱఁగున, ననుటయు సంభ్రమసమేత యైనభయమునన్.
క. ఇలఁ జాఁగి మ్రొక్కి యటు తన,యులకై సమ్మోహబుద్ధి నొనరించితిఁ ద
ప్పలఘుదయఁ జూడు నీ కేఁ, జలమునకుం బాత్ర మే విశాలయశోర్థీ. 302
వ. అని రామ యై యున్న రాజన్యుండు దైన్యంబు దోఁపం బలికిన బలసూదనుండు
ప్రసన్నుం డై. 303

ఇంద్రుఁడు భంగాస్వనునకుఁ గోరినవరంబు లిచ్చి యనుగ్రహించుట.

సీ. ఇచ్చెదఁ గొందఱ నెత్తెఱఁ గాంచిన తనయుల నొసఁగుదు ననిన నతఁడు
కాంత నై యుండి యేఁ గనినవారల నిమ్ము దేవ నావుడుఁ దొల్లి నీవు గన్న
ప్రజల నేల డుగవు నిజము సెప్పుము నాకు ననియెఁ బురందరుం డవ్విభుండు
వెడసిగ్గుపాటుతోఁ బడఁతుల కర్మిలి బిడ్డలదెసఁ గడుఁ బెద్ద యనిన
ఆ. సత్యవాది వైతి సకలతనూజులు, బ్రదికి నెగడువారు భామినీత్వ
దైన్య ముడిపి పురుషతయు నిత్తు నీ కని, పాకశాసనుండు పల్కె నధిప. 304
క. విని యజ్జగతీనాథుఁడు, దనయుల నందఱను నీదుదయఁ బడసితి నే
వనిత నయి యిట్ల యుండెద, ననఘా యివ్వరము నొసఁగు మని పల్కుటయున్.
వ. విస్మితుం డై యింద్రుండు దీనికిం గతం బేమి యని యడిగిన నాభంగాస్వనుం
డి ట్లనియె. 306

1 వాల్వం జను నే; వర్తిలఁ జను నే. 2 నేఁగి మతకరిమాటల; వచ్చి యాతక్కరిమాటల.

క. సురతంబునఁ గడు నెక్కుడు, పురుషులకంటెను సుఖంబు పొలఁతులకు సురే
శ్వర యట్లగుటను నాకీ, వెరవున రమియించి నిలువ వేడుక గలిగెన్. 307
ఆ. అనిన నట్టులేని నౌఁ గాక యిమ్మెయి, విపులసౌఖ్య మొంది విహరణంబు
సలిపి నిలువు మనుచు శక్రుండు సనియె భం, గాస్వనుండు బ్రీతి నట్ల యుండె.

వ. అని చెప్పి భీష్ముండు పాండవాగ్రజా దీన నీయడిగినయర్థంబు దెలిసికొ మ్మనిన
నమ్మనుజపతి బహువిధము లగుధర్మంబులు భవత్ప్రసాదంబున వినుచున్నవాఁడ
నవి యెల్లను జన్మమరణాదిదుఃఖంబులం బాపం జాలునే యనేకజననీజనకులకుం
బుట్టుచు సంసారచక్రంబునం దిరుగం జాల గర్భవాసం బన నరకం బన భేదంబు
గలదె సచరాచరం బైనయిజ్జగం బస్థిరం బట్లుం గాక దీని విషాన్నంబు చందం
బుగాఁ గనియెద భవమోక్షణం బగువైష్ణవధర్మం బుపదేశింపవే యిది యీ
యుగంబునం దిరోహితం బగుట కృష్ణద్వైపాయనుండు సెప్పె మీయనుగ్ర
హంబుల నెఱింగెద భవదీయచరణంబులు శరణంబుగాఁ బ్రసన్నుండ నైతినని
ప్రార్థించిన నమ్మహాత్ముండు పగతురం దెగటార్చి పేర్చి పూజ్యం బగుసామ్రా
జ్యంబు గైకొని తదీయంబులగుసుఖంబు లనుభవించుచుండుట గీడు గాఁ జూడఁ
గురుకులచూడామణి యగునీకుం జనుఁ గాక యౌవనస్థు లగు రాజ్యపదస్థుల
తలంపులచొప్పె యిది మిథిలాపతి యగుజనకుండుం బోలెం బలికెద వని యుప
లాలించి యమ్మహీపాలున కిట్లనియె. 309

క. పురుషాతిగ యై తోఁచుచు, నిరూపణము సేయ నూఁది నిర్దేశింపన్
వెరవుపడక శాశ్వతసుఖ, భరితత నిర్వాణ మనఁగఁ బడు బ్రకృతి నృపా. 310
క. ప్రకృతులు పెక్కన్నింటికి, [1]నకృతి యనం జనినయదియ యాద్య మహీపా
లక పురుషరూపిణియు నై, వికృతిం బొరయదు వివేకవిజ్ఞాత యగున్. 311
క. విను సంసారపథమునకు, ననురూపతఁ దోఁచుచుండ నన్యప్రకృతుల్
దనతోఁపు భవనిరాసం, బునకుం గారణము గామమునఁ బిహిత మగున్. 312
క. కావునఁ గామక్రోధము, లావిర్భూతములు గానియట్లుగఁ దత్స
త్త్వావేశంబునఁ [2]దనుపుము, భావం బివ్విధము విష్ణుపరతఁ గుమారా. 313
క. నృప వైష్ణవధర్మము నీ, కుపదేశించితిఁ బ్రసాదయుతుఁడ వగుచు సా
రపుఁదెరు వగునిది గనికొని, యపగతసంసారభయుఁడ వై నడపు తగన్. 314
వ. అనిన విని సంప్రీతుండై ధర్మజుండు భీష్మునితోఁ దత్త్వంబులు నధ్యాత్మంబులు
నధిభూతంబులు నధిదైవంబులు ననుపర్వంబునకుం గర్తయు భర్తయు హర్తయు
నగుచు సకలభూతంబులుం దన్నుపజీవింపం బెంపారువాని నెఱింగింపవే యను
టయు నతనికి నమ్మహాత్ముం డిట్లనియె. 315
క. సనకుఁడుసనందనుండును, [3]సనత్కుమారుఁడు సనత్సుజాతుఁడు నలువుర్

---

1 నకృతత యనఁ జనిన; నకృత యనం జనిన. 2 మాన్పుము; నునుపుము. 3 సనాతనుండును.

తనయులు బ్రహ్మకుఁ బంచముఁ, డును షష్ఠుండును వసిష్ఠుఁడును శంకరుఁడున్.

ఆ. అనఘ విను మరీచి యనఁగ భృగుం డన
నంగిరసుఁ డనఁగ ననంతరంబ
యత్రి యనఁ బులస్త్యుఁ డనఁ బులహుం డనఁ
గ్రతు వనంగఁ బుట్టు సుతచయంబు. 317

వ. ఆసనత్సుజాతుం డంగుష్ఠప్రమాణమూర్తియుం బ్రజ్వలదనలస్ఫూర్తియు నయి లోకంబుల నెందునుం జరియించుచు నొక్కనాఁడు మేరుశిఖరంబున నారదుండు సన్నిహితుం డగుటయుఁ దదీయసల్లాపసౌఖ్యం బనుభవించు చున్నయెడ నిట్లు పోలె నడిగిన నారదునకు నమ్మహాయోగీశ్వరుండు సెప్పినవాక్యంబు లితిహాస రూపంబునం జెల్లు నవి యుపన్యసించెద భవత్ప్రశ్నంబున కుత్తరం బగు నాక ర్ణింపుము. 318

సనత్సుజాతుండు నారదున కుపదేశించినతత్త్వప్రకారము.

క. దశకల్పసహస్రంబులు, నిశ యింతియ దివస మిది సునిద్రారతికిన్
విశదప్రబోధమునకు, న్వశగతకాలములు విష్ణునకు విమలమతీ. 319

క. అవ్యక్తం బనఁగాఁ దన, దివ్యాత్మన కలిగి యుండు ధీసారనిధీ
భవ్యాత్ము లభేదస్థితి, నవ్యాహతదృష్టిఁ గాంతు రయ్యమళమ్మున్. 320

వ. అప్పరమేశ్వరుండు. 321

క. రే నిద్రించు ప్రభాతం, బైనన్ మేల్కని సృజించు నంబువులఁ దగం
దా నం దిడుఁ దనవీర్యము, దాన మహాండ మగు హేమతాస్ఫురితం బై 322

వ. తదనంతరంబ. 323

తే. బ్రహ్మఁ గల్పించి దానికిఁ బతిఁగ జేయ
నమ్మహాత్ముఁ డహంకార మావహించి
మనసుఁ బదియింద్రియములు బుద్ధిని ఘటించి
చదలు మొద లగుభూతపంచకముఁ జేయు. 324

వ. అయ్యాకాశపవనాగ్నిజలభూము లగుభూతంబు లేనింటికి గుణంబులు గా శబ్ద స్పర్శరూపరసగంధంబు లావహించుం గ్రమంబున దేవమునిదానవగంధర్వ కిన్నరనరాదిజంతుజాలంబులం గల్పించు నన్నియు నహంకారవ్యాప్తంబు లయి యవ్యక్తసాగరంబున మగ్నోన్మగ్నంబు లగు చుండు. 325

క. విభుఁ డావిష్ణుం డేత, త్ప్రభవస్థితివిలయముల శుభము నశుభంబుం
బ్రభు వై తగఁ గాంచి నడపి, విభవోజ్జ్వలకేలి సల్పు వినుము మహాత్మా. 326

తే. అంబరాదిభూతములు శబ్దాదిగుణము, లింద్రియంబు లహంకార మిద్ధ తేజ
మనము బుద్ధి యవ్యక్తంబునుహిత వేద, వేద్యతత్త్వంబు లీచతుర్వింశతియును.

వ. అధ్యాత్మాదులు సెప్పెద నాకర్ణింపుము. 328

సీ. శ్రోత్ర మధ్యాత్మంబు సూవె శబ్దం బధిభూతంబు [1]దిక్కులు పురుషముఖ్య
యధిదైవములు చర్మ మధ్యాత్మ మందలి [2]సంస్పర్శ మధిభూతసంజ్ఞకంబు
దానికి నధిదైవతంబు [3]మరుత్తు నేత్రంబు దా నధ్యాత్మకంబు రూప
మధిభూత మాదిత్యుఁ డధిదైవతము జిహ్వ యధ్యాత్మకము రస మారయంగ
తే. దానియధిభూత [4]ముదకము దదధిదైవ,తంబు ఘ్రాణ మధ్యాత్మంబుదలఁపగంధ
మనఘ యధిభూత మగుఁ దదీయాధిదైవ,తంబు మేదిని యండ్రు విద్వజ్జనమ్ము.
వ. ఇది బుద్ధీంద్రియప్రపంచంబు 330

సీ. పాదపాయూపస్థ పాణివాగ్వర్గంబు గర్మేంద్రియము లివి నిర్మలాత్మ
యధ్యాత్మములు వాని కగు నధిభూతముల్ గంతవ్యమును విసర్గంబు నోల్మ
నానందమును విను మనఘ కర్తవ్యవక్తవ్యంబు లన నధిదైవతములు
వాసుమిత్త్రిప్రజాపతిశక్రవహ్నులు మఱి యహంకారంబు మనసు బుద్ధి
తే. పూజితాధ్యాత్మకము లధిభూతవృత్తి
వెలయు నభిమానమంతవ్యములును నిశ్చ
యంబు నధిదైవములు మేధ యమృతకరుఁడు
బ్రహ్మ మిది వేదవాక్యనిర్ణయవిధంబు. 331

క. ఇవి యెల్ల విష్ణునం దుద్భవము లయనుఁ బొందుచుండు బహువీచికల
ర్ణవమునఁ బొడమి యడఁగుమాడ్కి విశేషము గల్గ దతనికిఁ విభుఁ డగుటన్.
క. విను మవ్యక్తం బనఁగాఁ, జను మూలప్రకృతి పురుషచైతన్యము నె
క్కొనినం జేతన యగుచు భువనతంత్రం బెల్ల నడపు వైభవ మెసఁగన్. 333
ఆ. అట్లు లోకకర్త యగునంబుజాక్షుండు, పట్టుఁగొమ్మ భావభవహరుండు
హరునియనుమతమున నఖిలాబ్జజాండంబు, లట్లు పుట్టఁ జేసి యడఁచుచుండు.
వ. ఇట్లు సెప్పి సనత్సుజాతుండు నారదుం జరితార్థుం జేసె నని చెప్పి భీష్ముండు
భీమాగ్రజుతో వెండియు. 335

ఉ. ఇంతకు మూల మై యిరువ దేనగుతత్త్వ మనంగ వేదవే
దాంతపురాణవేద్యుఁ డగునప్పురుషుండు వెలుంగు వాఁడ కా
లాంతకుఁ డైనయచ్యుతుఁ డనంతుఁడు యోగిజనాంతరంగవి
శ్రాంతుఁడు విష్ణుఁ డద్వయుఁ డసంగుఁడు గౌరవవంశదీపకా. 336
వ. అనిన విని యజాతశత్రుండు సరిత్పుత్త్రునితో నియతు లయి యగ్నులు దమ
యందు సమాహితంబులు సేసికొని మహితాత్ములు నిజాత్మల నప్పరమాత్ము నెట్టి
వానిం గా భావింతు రెఱింగింపవే యనుటయు నతనికి భీష్ముం డిట్లనియె. 337
క. అమృతోత్పత్తిసమయమున, నమరులకును దానవులకు నని వాటిలె నం

1 వాయువు; దివియును. 2 స్పర్శన మధిభూత. 3 విద్యుత్తు. 4 ముదుపతి (మప్పలి) దదధి.

దమరులు దప్పిం జేడ్పడి, కమలభవుని నాశ్రయింపఁ గా నియతిమెయిన్. 338
వ. అతండు నారాయణు నాత్మయందు నిలిపి. 339
తే. భక్తవత్సల పరమాత్మ పద్మనేత్ర, సర్వభూతమహేశ ఋక్సామయజురు
పాస్య సాధుసంరక్షణ పరవిహార, సురలు రిపులచే నలఁగిరి శరణ మగుము.
వ. అని సంస్తుతిపూర్వకంబుగాఁ బ్రార్థించె నయ్యెడ. 341
క. జలదస్వనసన్నిభమై, యొలుఁ గొక్కటి పలుకఁ జెలఁగె నే నిదె మిమ్ముం
గెలిపింపఁగ వచ్చితి నను, విలసద్వర్ణములు గాఢవిశదంబులు గాన్. 342
వ. తదనంతరంబ యకుంఠితవిక్రముం డగువైకుంఠుండు. 343
క. గరుడారోహణలీలా, పరభసుఁడై చక్రగదలు శార్ఙ్గముఁ జంచ
త్కరముల వెలుంగ నదరి య,సురగణములఁ ద్రుంచె సురలు చోద్యం బందన్.
వ. ఇట్లు నిర్జించి తత్క్షణంబ యతం డంతర్ధానంబు నొందిన సంతసంబును నచ్చెరువు
ను బెనంగొను డెందంబులతో బృందారకబృందంబు లిమ్మహాత్ముం డెవ్వం డేమి
భంగివాఁ డెఱింగింపవే యని యడిగిన నజుం డితండు విష్ణుండు వైకుంఠాభిధా
నంబగుమూర్తివిశేషంబున విహరించె విష్ణునివిధం బిట్టి దని యెఱుంగను నెఱిం
గింపను శక్యం బగునే యయిన నొక్క తెఱంగునం దెలిపెదునట్టియితి
హాసంబు గలదు వినుం డని పలికి వినిపించె ధర్మనందనా యానిర్మలవాక్యం
బు లుపన్యసించెద దాన నీయడిగినయర్థంబు దేటపడు నాకర్ణింపుము. 345

గరుత్మంతుండు మునులకు విష్ణుదేవుని మహిమాతిశయంబు సెప్పుట.

సీ. హిమగిరిమీఁద ననేకమునీంద్రులు సిద్ధులుఁ గూడి గోష్ఠీసుఖంబు
ననుభవింపఁగ లీల నచటికి వచ్చి సుపర్ణుండు వారికిఁ బ్రణతుఁ డగుడు
వా రభినందించి గారవంబున సుఖాసీనుఁ గావించి యర్చించి ప్రీతి
ననితో సల్లాప మాచరించుచు నుండి యొక్కటి యడిగెద ముజ్జ్వలాత్మ
తే. యనిన నాతండు ధన్యుండ నైతి మీర, లెద్ది యడిగెద రేను నాయెఱింగినంత
యతులమతులార చెప్పెద ననుడు వార, లెలమి నవ్విహగేంద్రున కిట్టు లనిరి.
క. ప్రియభక్తుండవు భక్త, ప్రియుఁడును విష్ణుండు నీవు ప్రియుఁడై భక్తుం
డయి వర్తింతు విభుకడ, దయఁ దెలియఁగఁ జెప్పవే యతని తెఱఁ గెల్లన్.
వ. అని యడిగిన నతండు వారల కిట్లనియె. 348
క. స్థూలప్రకారమున నీ, త్రైలోక్యము గావఁ బూని దయ చిగురొత్తన్
లీలఁ బ్రవర్తింపఁగ మన, మాలోకింతు మది గనుట యన వచ్చునొకో. 349
ఉ. ఏనును మీరు నేల మఱి యెవ్వరు దక్షులు విష్ణుచందముం
బూని యెఱుంగ నవ్విభుఁడు భూరిదయారతి నాకు నేర్పడం
దాను మహాద్భుతంపుఁజరితంబులు సూపుచు భాషణామృతం

బానఁగఁ జేసె నాచెవుల నవ్విధముం దెలియంగఁ జెప్పెదన్. 350

సీ. అమరేంద్రు నిర్జించి యమృతంబు గొనిపోవు నప్పుడు వీక్షించె నాకసమున
మెచ్చితి విహగేంద్ర యిచ్చెద వరము నీ కనుమాట యది విని హర్ష మెసఁగ
నెవ్వరో యెఱుఁగ నిన్నెఱిఁగించి మఱి వర మిమ్మంటి దానికి నెలమి నగుచుఁ
గాలంబుతోఁ గూడఁగా నెఱిఁగెదవు వాహనమవు గమ్ము నా కనుచుఁ బురుషుఁ
తే. డొక్కఁ డుజ్జ్వలతేజోమయుండు దోఁచి జరయుమరణంబు లేక యసురులసురల
నోర్వఁ జాలినబలముతో నుల్లసిల్లు, మని వరం బిచ్చె నిచ్చిన నధికభక్తి. 351

వ. ఏను దండప్రణామం బాచరించి. 352

క. నీవాహన మయ్యెద రథ, మీ వెక్కఁనఁ గేతు వై సహింతుఁ బెనుపు నా
కీవరము నిచ్చి మనుపుము, నావుడు నవుఁ గాక యని మనఃప్రియ మెసఁగన్.

వ. పలికి యంతర్హితుం డయ్యె నంత సంతసంబు నచ్చెరువును బెరయుమనం
బుతో మదీయజననిపాలికిం జని యీవృత్తాంతం బెఱింగించిన నతండు విక
సిల్లుచు నావదనంబు వీక్షించి ధన్యుండ వైతి వమ్మహాత్ముండు నారాయణుండు
నీవలనియనుగ్రహంబున సల్లాపసౌఖ్యంబుఁ బ్రసాదించెఁ దపంబున నేకయోగ
సమాధి నవలంబించి యేను దన్నెఱుంగుటం గోరి యారాధించిన నాకు నీల
శ్వేతపీతారుణపింగళంబును బహూదరపాదపాణిశిరోనేత్రంబును నైనదివ్యగా
త్రంబు సూపి సంగంబు గలయంతరంగంబున నన్నెఱుంగ వచ్చునే నిస్సంగుం
డవై యెఱింగెదవుగాక యనియె నట్టియవ్విశ్వరూపునకు శాశ్వతపరిచర్య
సేయంగలవాఁడ వగుటం గృతార్థతం బొందితి బదరికాశ్రమంబున కరిగి
యచ్చట సకలలోకసేవ్యుం డగునాభవ్యమూర్తి సేవింపు మని యానతిచ్చిన
నయ్యెడకు ముదంబునం బొదలుచుం బోయి. 354

సీ. అచట నారాయణు నచ్యుతు హరిఁ బుండరీకాక్షు గోవిందు లోకజనకుఁ
గని భక్తిఁ బ్రణమిల్లి వినుతి సేయంగఁ బీతాంబరకలిత మై యష్టభుజము
శంఖచక్రగదాసిశార్ఙ్గధరంబును నైనరూపము దాల్చి యవ్విభుండు
సిఱునవ్వుతోడ వచ్చితి మేలు సేసితి రమ్మంచుఁ దా నుత్తరంపుఁ దూర్పు
తే. దెసకు నల్లన పోవఁ బెంపెసఁగఁ గడఁగి, పాఱవలయు నాకెమ్మెయిబహుసహస్ర
[1]యోజనంబులు నని వితతోజ్జ్వలాగ్ని, యద్భుతముగ ననింధనమై వెలుంగ.

వ. కని యప్పావకుం బావకద్యుతి యగునమ్మహాయోగి ప్రవేశించి యందు శివా
సహితుండై శివుఁడు దపంబు సేయఁ [2]దదీయసంవిత్సౌఖ్యం బనుభవించి యయ్య
నలంబు గడచి యరుగుచుండ నేనును బథిశ్రమాభిభూతుండ నగుచు విడువక
వెనుకఁ బోవుచుండితి నిట్లు మఱియునుం బెద్దయు దవ్వు సని యద్దేవుండు
భాస్కరకిరణంబులకుం బ్రవేశంబు లేనిమహాతమంబు సొచ్చె నచ్చటం జూడ్కి
సెడి మూఢత్వంబు నొంది. 356

1 యోజనములని చని. 2 దదీయసందర్శనసౌఖ్యం.

క. ఆదేవుఁ జిత్తమున నిడి, యాదిపురుష కరుణ నన్ను నరయు [1]మెచటికో
యేది గతియొ నా కనఁగా, నీదెస ర మ్మనుచుఁ దీపు లెలుఁగుం జూపెన్. 357

క. మది భేదము మై దప్పియుఁ, గదిరిన నే శరణు వేఁడఁగాఁ దమ మెల్లం
దుది వోయి లేక తక్కెను, హృదయానందకర మైనయెడ యై యుండెన్. 358

తే. పట్టపగలింటిసూర్యునిపగిది నతఁడు, దోఁచె సూర్యేందుతారకద్యుతుల కచటు
గోచరము గాదు దేవతాకోటి యాది, యైనజంతువులకు నగమ్యస్థలంబు. 359

క. దుందుభినిస్వనములు నా, నందనమృదుమధురగీతనాదములుఁ జెవిం
బొందె మకరందబిందు, స్యందికమలసుభగనదులు నచ్చటఁ దోఁచెన్. 360

క. సురలను నిమ్మెయిఁ [2]దేజ, స్స్ఫురణము లే దన్నయట్టిపోలుపున వెలుఁగన్
నరులం గొందఱఁ గాంచితిఁ, దరుణులనుం గంటి నద్భుతతమాకృతులన్. 361

తే. వారు పూజ లొనర్పంగ గారవంపుఁ
జూడ్కి నద్దేవుఁ డందఱఁ జూచు చరిగె
మఱియు నట తత్ప్రదేశంబు మహితవహ్ని
మయతఁ జేసి భయంకర మయి వెలింగె. 362

వ అచ్చట నే నతనిం గానక. 363

క. భ్రమ గొని యద్దేవునిఁ జి, త్తమునం దిడి శరణు శరణు దయఁ గావుము న
న్నమితైశ్వర్య యనుచు శీ, తమధురలలితాక్షరముగఁ దా ని ట్లనియెన్. 364

క. నిను నే మఱతునె నీ దగు, జనకునిచే నన్ను విని సుసంగతమతి వై
చను దెంచు టే నెఱుంగనె, వినతాసుత యిందు రమ్ము విడువుము భయమున్.

వ. నన్నుం గానమికిం గలంక వలవదు. 366

క. మమకారాహంకారము, ల మతిం జొర నీక నిశ్చలం బగుచూడ్కిన్
సమవేతరూపు నన్నున్, శమభరితాత్మకులు గం(దు)రు సారవిచారా. 367

తే నీవు నామీఁదివేడుక నెఱయ నిష్ఠ, తోడఁ దలఁచుట మామకస్థూలరూప
దర్శివై యుండు దని నన్ను దయ దలిర్ప, గారవించిన నవలంబు క్రందువాసె.

వ. ఇవ్విధంబున సుఖం జేసి నను గొల్పించుకొని మఱియు దవ్వసని యాకాశం
బున కెగసిన నేనుం దోన తగిలి పోవ నంతర్ధానంబు సేసె నిట ర మ్మను నెలుంగ
యాధారంబుగా. నాచక్కటికిం బోయి. 369

క. కమనీయహంసకులసం, గమశోభిత మైనయొక్కకమలాకరముం
బ్రమదమున దాన నవగా, హము సేయుచు నున్న తన్ను నచటం గంటిన్. 370

క. నాదిక్కు గనుంగొని తా, నాదరమునఁ బిల్చె నేను నచటికిఁ జని యం
దా దేవునిఁ గానమికి వి, షాదం బందుమది తోడఁ జంచలదృష్టిన్. 371

చ. కలయఁగఁ జూడ నద్భుతము గాఁగ ననేకశతాగ్నిహోత్రముల్

---

1 మెచటికిం, బోదు గతి యెద్ది యనఁగా. 2 జేత, స్స్ఫురణము.

వెలుఁగుట గాన వచ్చె బహువేదరవంబులు వింటిఁ దత్ప్రవ
క్తలఁ బొడగాన నట్టియెడ దారుణరూపసుపర్ణసంఘముల్
బలువిడి నాపయిం గవిసె భ్రాంతుఁడ నైతి భయంబు పెంపునన్. 372

ఆ. అట్లు భయముఁ బొంది యచ్యుత శివ సహస్రాక్ష వేదమయ యనాదినిధన
త్రిభువనైకనాథ త్రినయన గోవింద, పద్మనాభ హర కృపావిధేయ. 373

క. అని మఱియుఁ బెక్కుపేళ్లను, వినుతించుచు శరణు వేఁడి వినతశిరస్కుం
డును ముకుళీకృతహస్తుం, డును నై యే నుండ దేవుఁడు ప్రసాదమునన్. 374

క. [2]తనుఁ జూపి యోడ కోడకు, వినతాసుత యనియె నపుడు వినుఁ డే మొదలం
గనినబదరికాశ్రమ మయ్యె నచటు విష్ణునిప్రభావ మే మన వచ్చున్. 375

ఉ. అప్పరమేశ్వరుండు లలితాష్టభుజం బగురూపు దాల్చి తా
నెప్పటియట్ల నిల్చెఁ గని యేను మనంబున నద్భుతంబుతో
ముప్పిరి యైనకౌతుకము మోదము నెక్కొన నాకు సత్కృపం
జెప్పెడుఁ గాక యెట్లు నని చేరితి నంజలి ఫాలిఁ జేర్చుచున్. 376

వ. చేరి వినయావనతుండ నయి దేవా యేను భగవత్పాదభక్తుండ నేని నీదయకు
భాజనంబ నేని నాకు వినం దగు నేని దురధిగమసారం బైనభవదీయప్రకారం
బిట్టి దని యెఱుంగునట్లుగాఁ జెప్పవే యనిన నాసర్వలోకశరణ్యుండు గారు
ణ్యామృతమయం బైనచూడ్కి నామీఁద నొలయ నిట్లనియె. 377

విష్ణుదేవుఁడు గరుత్మంతున కుపదేశించినయాత్మతత్త్వప్రకారము.

సీ. అనిమిషగంధర్వదనుజు లాదిగ నెవ్వరును విను నాయున్నరూ పెఱుంగ
రఖిలభూతములు నాయం దుద్భవించు వర్తించు లయించు వర్తింప నేను
వానివశంబున [1]వసియింతు సర్వంబునందును నాతత్త్వ మధిగమింప
నగు నగ్నియాత్మ సమాహితంబుగఁ జేయఁ గామవర్జిత మహంకారవిముఖ

తే. మజడ మపరిగ్రహం బహింసానుమోది, క్రోధరహితంబు నిర్మలబోధయుతము
నిత్యతృప్తంబు శాంతంబు సత్యభక్తి, యైనచిత్తంబు గలనియతాత్మకులకు. 178

వ. సాంఖ్యయోగయుక్తులు బహిర్దర్శను లై నిశ్చయరహితు లై యేని నస్మదీయ
తత్త్వంబు గాని నేర రది మోహపంకమగ్ను లగువారికి నుపవాసంబుల
నియమంబుల వ్రతంబుల నెఱుంగ శక్యంబు గా దేకాంతికధ్యానపరుల కెఱుం
గుట గలుగు రజస్తమోదూషితంబు గాక కేవలసత్త్వాధిష్ఠితం బయిన జ్ఞానం
బున నన్నవలంబించునది సూక్ష్మసరణి వాసుదేవసంకర్షణప్రద్యుమ్నానిరుద్ధ
నామంబులం జతుర్విధంబుల విభక్తుండ నై ప్రాణులయం దాత్మబుద్ధ్యహం
కారమనోరూపవ్యాపకత్వంబు నొంది యుండుదు నిట్టిది మదీయస్థూలప్రకా
రంబు గశ్యపనందనా నీవు మన్మనస్కుండవు మద్భక్తుండవు మత్పరాయణుం
డవు నై మత్స్వరూపవేది వగు మనియె నని చెప్పి సుపర్ణుండు. 379

---

1 దేవుఁ డతిశయకరుణన్. 2 ననుఁ జూచి యోడ కోడకు. 3 ప్రసాదింపవే. 4 వర్తింతు.

క. పురుషవరులార యద్భుత, తర మగుహరిదివ్యచేష్టితము నాకుం ద
త్కరుణం దోఁచినయట్టిది, పరిపాటిని మీకుఁ దేటపఱిచితి భక్తిన్. 380

వ. అనిన విని యమ్మునిసిద్ధజనంబులు పరమాదరంబున నప్పృథ్వీదేవు దీవించి యా మంత్రణంబు సేసి హర్షోత్కర్షంబునం జిత్తంబులు జొత్తిల్లఁ దమలోన. 381

సీ. అక్కజం బగుచున్నయిక్కథ యితనిచే విని కృతార్థుల మైతి మనిరి మఱియుఁ
బుణ్య మాయుష్యంబు భూతిప్రదము భక్తి వినినవిప్రుఁడు వేదవిద్య పెంపు
నృపవైశ్యశూద్రు లనుపమానజయధనసౌఖ్యంబులను గండ్రు సర్వజనుల
కిహపరసిద్ధుల కిది సాధనం బగు నని పల్కి యాత్రేచ్ఛఁ జనిరి దీని

తే. బ్రహ్మ సురలకుఁ జెప్పినభంగి వసువు, లవనిసురు లయి వచ్చి మాయమ్మపాల
నున్ననాకర్థిఁ జెప్పి రయ్యున్నరూపు, నీకుఁ జెప్పితిఁ గురుకులనృపవరేణ్య. 382

వ. అని చెప్పి దేవవ్రతుండు వెండియు నిట్లనుఁ బాండవాగ్రజా వైకుంఠసుపర్ణసంవాదం బగునీయాఖ్యానంబునకు నభిప్రాయం బాకర్ణింపుము. 383

తే. వివిధసంకల్పయజ్ఞముల్ విడిచి యాత్మ, యందు నిష్ఠమై నగ్ని సమాహితముగఁ
జేసి నిస్పృహుఁడై విష్ణుఁ జిత్తవృత్తిఁ, జేర్చువాఁ డవ్యయస్థితి జేరనేర్చు.

వ. అని యిట్లు భీష్ముండు విష్ణుస్వరూపజ్ఞానప్రకారం బితిహాసరూపంబున ధర్మజునకుం జెప్పె నని చెప్పిన నప్పురుషవరులయడుగుటలును జెప్పుటలును లోకహితంబులై యింత యొప్పి యుండునే యటమీఁదిసంభాషణవిశేషంబులు సెప్పు మని యడుగుటయు 385

చ. మునిహృదయాబ్జశాంతిమధుమోదవినోదిమరాళ గాఢచ
క్రనిహతశూలనిర్మథితరాక్షసయూథ నితాంతభక్తిభా
వనరమణీయ వేదపరివాదనిరర్గళసేవనీయ ని
త్యనిరుపమాననిర్మలనిరంజనఖేలన ధర్మపాలనా. 286

క. సదయాపాంగా పరిణా, మదశాసంగమనిరాస మధురతమాంగా
ముదశోకరహితచేత, స్సదనా సంజనితసముపసంహృతమదనా. 287

మాలిని. గరుడవృషపతాకా కల్పితాశేషలోకా
సురపరిషదుపాస్యా శుద్ధసంవిద్వికాస్యా
పరమమహిమసీమా భవ్యకారుణ్యధామా
నిరతిశయగుణాలీ నిష్కలానందశాలీ 388

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బైనశ్రీమహాభారతంబున నానుశాసనికపర్వంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆనుశాసనికపర్వము, ద్వితీయాశ్వాసము.

మయవక్షస్స్థల గౌ
రీమయ వామార్ధ బంధురీకృతసౌంద
ర్యామృతరస కీర్తనవి
ద్యామయ నిగమాంతవేద్య హరిహరనాథా. 1

అష్టావక్రుం డనుమునికుమారుచరిత్రము.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు నారాయణస్వరూప
నిరూపణప్రకారంబువిని యజాతశత్రుండుసంజాతప్రీతుం డై పితామహునితోc
గన్యాదానంబునకు వరుం డెట్టివాcడు గావలయు ననుటయు నక్కురువంశ
వరుం డీవిషయంబున నొక్కయితిహాసంబు గలదు విను మని యమ్మానవపతి
యాననం బాలోకించి. 2

సీ. అనఘ యష్టావక్రుc డను బ్రహ్మచారిసత్తముcడు వదాన్యుc డన్తాపసోత్త
మునికూcతు సుప్రభ యనుకన్యc బెండ్లిగాcగోరి యాతనినడుగుటయు నతcడు
నీవు యోగ్యుండవు నీ కిత్తు నాపుత్త్రి నంతకు నుత్తర మరిగి రమ్ము
నావుడు సంయమినందనుం డెందుల కరుగుదు నేనని యాచరింతుc

తే. బనుపు మనుడు వదాన్యుండు ధనదుపురము
గడచి హిమగిరి కరుగుము మృదునిగుణిచి
గిరిజ దప మొనరించె నగ్గిరితటమునc
దత్ప్రదేశంబు పుణ్యంబు దానియందు. 3

క. ఆడుచుc బాడుచు గణములు, గూడి చరింపంగ గిరిజకుం బ్రియముగc దా
వేడుక నమ్మృడుc డెప్పుడుc, గ్రీడించుచు నుండు మునులు గీర్తింపంగన్. 4

ఆ. అది పవిత్రదేశ మచ్చటు సూచుచుc, గడచి చనcగ నీపకాననంబు
గాన వచ్చు నందుc గట్టిప్రాయమునది, పుణ్యమూర్తి యమలబుద్ధి యోర్తు. 5

క. వసియించు నమ్ముదితఁ బ్రియ, మున లారఁగఁ గాంచి వచ్చునప్పుడ ప్రమదం
బెసఁగంగఁ బెండ్లి సేసెద, నసదృశరూపగుణవర్తనాన్వయవిద్యా. 6

సీ. అనిన నష్టావక్రుఁ డట్ల కా కని చని బాహుదాతీరభూభాగవర్తి
యై రాత్రి గడపి ధనాధీశుప్రోలికి నరుగంగ నతఁ డమ్మహాత్మురాక
విని యెదురేతెంచి వినయంబుతోడఁ దోడ్కొని పోయి మహితపూజన మొనర్చి
యూర్వశి రంభ తిలోత్తమ మొద లగు నప్సరోవనితలయాటపాట
తే. లాదిగాఁ గలవివిధవినోదకృతుల, ననుదినంబు నారాధింప నందు నిల్చె
నమ్మునీంద్రుండు దగులు లేకభిమతప్రవర్తనంబుల నొక్కసంవత్సరంబు 7

వ. పదంపడి ధనదుండు నీ కేమి సేయవలయుం జేసెదం జెప్పు మనిన నతండును
సర్వంబును సంపన్నంబ నీవు నిత్యసంపద నున్నతుండ వై యుండు మే నొక్క
మునిపతి సెప్పినకన్యకై పోయెద నీతోడివేడుక నిల్చితి నింతియ కాని నా
కభ్యర్థనీయం బొండు లేదని పల్కి యట వోయి. 8

సీ. హిమశైలతట మెక్కి యీశ్వరక్రీడనస్థలిఁ గాంచి మ్రొక్కి ప్రదక్షిణముగఁ
జని యట యరుగంగ మునివరుచెప్పిన [1]కడిమిలేమ్రాకులయడవి దోఁచె
దానిఁ బ్రవేశింపఁ గా నందు మణిహేమమయచిత్రరమ్యహర్మ్యము లనేక
ములు గాన వచ్చె నుజ్జ్వలసమున్నతరమ్యహర్మ్యంబు వానిలో నధికవిభవ
తే. సార మై యున్నఁ జూచి తద్ద్వారభూమిఁ, జేరి లోనికిఁ దనపేరు సెప్పి పుచ్చఁ
గన్యకలు పఱతెంచిరి కాంతిరూప,విలసనము లొప్పఁ గొందఱు వినయ మెసఁగ.

వ. పఱతెంచి పరమాదరంబునం దోడ్కొని పోవునప్పు డప్పొలంతులయొప్పు
సూడ్కులకుం జిత్తంబునకు వేడ్కలు సేయం జాలినను లోలత్వరాహిత్యంబున
నత్యుదాత్తుం డగుచుం జని యభ్యంతరమందిరంబున వివిధరత్నరశ్మివిరాజితం
బైనపర్యంకంబున నార్యమూర్తియు ధవళవసనాంగరాగయు రుచిరాభరణ
భూషితయుఁ బ్రౌఢవయస్కయు నగు నొక్కవనితం గని మే లయ్యెడు మనుచు
నిలిచిన నయ్యిందువదన యిందు రం డని పలుకుచుం బ్రత్యుత్థానంబు సేసి. 10

క. అమ్మునివరు నాపర్యం, కమ్మునయిం బ్రీతి నునిచి గారవమునఁ బా
ద్యమ్మును నర్ఘ్యము శ్రుతివిహి,తమ్మైనవిధమున నిచ్చి [2]తత్పార్శ్వమునన్. 11

వ. వే ఱొక్కసెజ్జం గూర్చుండె నమ్ముని గలయం గనుంగొని యక్కన్నియల
విభ్రమవికారంబులు దనలోచనంబులకు గోచరంబు లగుటకు నొల్లక యిమ్మ
దవతీజనంబు లిచ్చట నేల యనిన నక్కాంత యక్కన్యలనెల్లం బోవం బనిచి
సముచితసల్లాపంబులు సేయుచుండె రాత్రి యగుటయు. 12

—— ఉత్తరదిశ యష్టావక్రునిచిత్తశుద్ధిఁ బరీక్షించుట. ——

క. నీ తయ్యె నను చు నల్లన, యాతనిశయనమున కరిగి యతఁ డెడ యీఁగా
నాతల్పంబున నొకదెసఁ, బ్రీతహృదయ యై శయించెఁ బృథ్వీనాథా. 13

1 కడపమ్రాకులపేరు టడవి దోఁచె. 2 తాత్పర్యమునన్.

క॥ పదపడి నయమున మెయి మెయిఁ, గదియించి లతాంగి చిక్కఁ గౌఁగిటఁ జేర్పం
గదలనిచిత్తము గలిగియు, మద మేమియు లేక యతఁడు మ్రాన్నై యుండెన్.

ఆ. అట్టు లున్నఁ జూచి యత్తన్వి మగవారు, భోగపరులు దాల్మిపొలఁతులందుఁ
గలుగు నవ్విధంబు గాక యేఁ గోరంగ, ననుభవింప కునికి యగునె నీకు. 15

క. సంపదయు దివ్యభోగము, లింపారఁ బరిగ్రహింపుఁ డే మీధన మై
పం పొసరించెద ననుఁ గా,రింపక కైకొని [1]వరింపరే యిచ్చోటన్. 16

సీ. అనిన నష్టావక్రుఁ డతిదూష్య మగుపరదారాభిగమనంబు దగదు శూద్ర
సతి యైన నధికదోషంబు బ్రాహ్మణపత్ని యగునేనిఁ బాతక మప్రమేయ
మదియును గాక నే నస్ఖలితబ్రహ్మచర్యంబునం దుండి భార్యఁ గోరి
యున్నాఁడ ననుడు నీయొప్పునఁ దగిలితి వనితలు గామార్తి వశతఁ బొంది

తే. వంశహాని దలంపరు వరున కలుక, రాత్మజులఁ జూడ రగ్రజు ననుజుఁ గొనరు
పురుషశతకంబుసంగమంబునను దృప్తి, సనరు దీని విచారింపు మనియె నువిద.

వ. అనిన నమ్మునివరుండు. 18

క. ఇది యేటికార్యముగ నా, మది కెక్కఁగఁ జెప్పె దిట్టిమాటలుఁ గలవే
మదవృత్తి మాను మేఁ బో,యెద నావుడు నామృగాక్షి యెలనవ్వోలయన్.

తే. కార్య మగుటయు నరిగెదు గాక పిదప, నిల్వు మంతకు ననుటయు నీవు నన్నుఁ
గదియ కుండెదవేని నిల్చెద సధర్మ,వృత్తి వగు మని వారించె నత్తపస్వి. 20

వ. ఇట్లు వారించి యది శాపంబున [2]ముదుకుఁదనంబు నొందినబృందారకసుందరి గావలయు నట్లయ్యెం గాకుండె దీని తెఱంగు నా కెఱుంగఁ జాలిం బడ నేల యని యాత్మ నూహించి యూరకుండె నంతఁ బ్రభాతం బైనం గాలోచితకృత్యంబులు దీర్పు మని పలికి యప్పొలంతి యుత్తమస్నానీయద్రవ్యంబులు దెచ్చి యమ్మునియనుజ్ఞ వడసి మృదుకరతలంబుల మేను దోడసి కృతస్నానుం జేసి యతండు సంధ్యావందనాగ్నికార్యంబు లాచరించిన నమృతోపమానంబు లగునన్నపానంబుల నతనిం దృప్తునిం గావించి యుచితసంభాషణంబులం బ్రొద్దుపుచ్చి నిశాసమయం బగుటయు శయనంబునకుఁ బిలిచిన నాసుశ్లోకుండు రాకున్న నేనుం గన్యక నస్ఖలితబ్రహ్మచర్యంబునన నూవె పరిణతవయస్కనయితి స్వతంత్ర నై యుండుదుం బాణిగ్రహణమహోత్సవం బనుభవింపు మని పలికిన నమ్మహాత్ముం డిట్లనియె. 21

తే. బాల్యమునఁ దండ్రి యౌవనప్రాప్తి మగఁడు
వార్ధకంబునఁ దనయుఁడు వామనయన
నరసి నడపన కాకెందు నంగనలకు
వలసినట్టులు నేయఁగా వచ్చు నెట్లు. 22

---

[1] వసింపరే. 2 ముదుకుఁదనంబు,

వ. కావున నీవు నన్నిచ్చినం బరిగ్రహించుట పాడి గాదనుసమయంబునం జూడ జూడ నచ్చేడియ సుభగయౌవనసుందరాంగియు మనోహరవిలాసభంగియు నయ్యె నైనను దానియందుఁ దగులనిచిత్తంబుతో నత్తపోధనకుమారుండు.

క. ఈయనృతవర్తనము లే,లా యన్న నిజంబు నీతలంపును నిన్నుం
దోయజలోచన చెప్పుము, పోయెదఁ బనులు గల వనిచి పుచ్చును నన్నున్.

సీ. అనవుడుఁ బ్రీత యై యనఘ నిన్నారయుతలఁపునఁ జూవె వదాన్యుఁ డిందుఁ
బుత్తెంచె నేను నీయుత్తరదిశఁ జూమ్ము నీనిష్ఠఁ గాంచితి దీన నతఁడు
నిను మెచ్చు నా దెస మనమునఁ బ్రియ మొందుమరుగుముసుప్రభాపరిణయమున
కనిన నద్దేవికి వినతుఁ డై వీడ్కొని యరిగి యమ్మునిపతి యాత్మఁ గనియుఁ

తే. దన్ను నడుగంగ సకలవృత్తంబుఁ జెప్పి
యతనిపుత్త్రికఁ బెండ్లి యై యతులధర్మ
భోగగౌరవకీర్తులఁ బొంది జగతి
నతిశయిల్లె నష్టావక్రుఁ డధిపముఖ్య. 25

వ. అని యష్టావక్రదిశాసంవాదంబు సెప్పిన విని యప్పాండవాగ్రజుండు మునుల వలన శూద్రజాతిభామలయందుఁ బ్రభవించినవారికి బ్రహ్మర్షిత్వంబు గల్గుట యదియెట్లొకో యని వితర్కింపు నత్తెఱంగు నా కెఱింగింపవే యని యనిమిషనదీనందను నడుగుటయు నక్కురుపతికిఁ గురుపితామహుం డిట్లనియె. 26

సీ. నాలుగుజాతులనాతులు విప్రున కొండ్రుగాఁ గైకొన నగు నృపునకుఁ
దనకులంబున నట తక్కువకులములు రెంటను బరిణయశ్రీ [1]వహింపఁ
జను వైశ్యునకు నాత్మజాతి శూద్రాన్వయంబునఁ బెండ్లిగాఁ దగు భూపవర్య
శూద్రున కర్హంబు శూద్రకన్యకఁ బెండ్లి యగుటయు నిది వివాహప్రకార

ఆ. కథితధర్మ మిట్టిగతిఁ దప్పి ప్రతిలోమ, సరణి నైనఁ గల్గు సంకరంబు
తల్లి [2]యెట్టికులము దానికులంబ యౌ, నన్నుతానులోమసంభవునకు. 27

వ. ఇది సకలజనసామాన్యం బయినతెఱంగు విశేషించి మునిసత్తములయుత్తమతపోజ్ఞానవిద్యాప్రభావంబులం జేసి తదీయబీజసంజాతులు యోని యెట్టి దైనను బ్రాహ్మణుల యగుదురు మహాక్షత్త్రియులు ననులోమవృత్తి నాత్మప్రభావంబుల నిజబీజసంజనితులకుఁ దమకులంబ కలిగింపం జాలుదురు నీవు వియోనిజాతులని శంకించి యడిగితివి వారల యేం[3]పశుయోనిజాతులు నయోనిజాతులును లోనుగా సద్విజులును రాజవరులు నగుట గన్నది గాదె కావున మునివరుల నృపవరులవలనం గలిగినజన్మంబు లెల్లను బీజప్రధానంబు లై యతిశయిల్లు వినుము వసిష్ఠుండు ఋశ్యశృంగుం డగస్త్యుండు సత్యవతీయుద్భవుం డగుకృష్ణద్వైపాయనుండు మందపాలనందనులు మఱియు ద్రోణకృపాదులం బ్రభవించిన భంగులువిందుమ కాదె వారలెట్టివారయి రెఱుంగవే యివ్విషయంబున మను

---

1 వరింపఁ. 2 కేదికులము. 3 యోనిజాతులు

దూలపుచ్చునట్టి దుష్టాత్మకుని బ్రహ్మహత్య వొందు సందియంబు లేదు. 42
తే. వాజిమేధములే వేయొక్కవలనఁ బెట్టి, యలఘుసత్యంబు దక్కటివలనియందు
నిల్పి తులఁ[1] దూఁపఁగా సత్యనిష్ఠలోని, యర్థమున కెత్తు వచ్చె నయ్యధ్వరములు.
వ. అని యిట్లు వర్తిల్లునాలుగు వాక్యంబులుం జెప్పి. 44
తే. బ్రహ్మచర్యంబుకంటెను బరము మద్య
మాంసములు రెండు నుడుగుట మనుజనాథ
లోకయాత్ర వాటించు [2]చలోలుపతయు
శమముఁ గల్గి వర్తించుట శౌచవిధము. 45
వ. అనిన విని యజాతశత్రుండు ధర్మంబు నర్థంబును గామంబును నాచరించు
కాలంబు లెఱింగింపవే యనుటయు నాపగేయుం డతని కిట్లనియె. 46
తే. రేపకడయును బగలును మాపు వరుస, నర్థధర్మకామంబుల నాచరింప
వలయు వానియం దాసక్తి వలదు సక్తుఁ, డయ్యెనేనియు మేలు ధర్మాభిరతిని.
వ. అని మఱియును 48
క. విను గురుపూజనవిప్రార్చనము లధికపుణ్యములు ధరావల్లభ వి
ప్రుని నిందించుటయును నగ్నిని వేదము విడుచుటయును గిల్బిషతమముల్.
సీ. అనుటయు ధర్మనందనుఁడు దానంబుల కెవ్వరు పాత్రంబు లేర్పరింపు
మనిన సద్ధర్ములు నక్రోధనులు సత్యరతులు దాంతులును ధీరత్వయుతులు
నిజకర్మనిరతులు విజితేంద్రియులు సర్వభూతహితులు నలుబ్ధులును శుచులు
దానపాత్రములు వేదంబు సాంగంబుగాఁ జదివి షట్కర్మనిష్ఠలఁ దొడంగి
తే. తత్త్వవిదులైనబ్రాహ్మణోత్తముల కీగి, విను సహస్రగుణం బగు విశ్రుతశ్రు
తంబుఁ బ్రజ్ఞయు శీలవృత్తములుఁ గలుగు, వారి కిచ్చుట వంశవిస్తారకంబు. 50
వ. అని నిర్దేశించి భీష్ముండు వెండియు. 51
ఆ. యోగ్యుఁ డైనవిప్రుఁ డొకరుండు సంతృప్తిఁ, బొంద నధికతృప్తిఁ బొందు దేవ
వితతి మునిసమూహపితృసమాజములు నట్లగుట వెదకి తెచ్చునది విశిష్టు 52
వ. అనిన విని కౌంతేయాగ్రజుం డతనితో దేవపితృమనుష్యపూజలకాలంబు లెఱిం
గింపవే యనుటయు నతండు 53
క. నృపవర పూర్వాహ్ణంబును, నపరాహ్ణము దేవపితృసమారాధనవి
ధ్యుపదిష్టకాలములు మధ్యపుసమయము మానుషార్చనార్హం బరయన్. 54
వ. అని చెప్పి మఱియు నిట్లనియె. 55
సీ. నరనాథ కాలహీనంబును నశుచిసంస్పృష్టంబుఁ బరిభుక్తశేషమును న
మంత్రకంబును వీతతంత్రంబుఁ గీటకేశప్రదుష్టంబు రాక్షసులు గొండ్రు
మానసీయద్రవ్యమేనియు సురపితృక్రియల దురాత్మకు లయినవారు

1 దూస్పఁగా. 2 చలోలుపత్వ, శమముఁ.

గుడిచిన నట్టి యక్కుడుపులఁ జొనుపక మత్తుని జడుని నున్మత్తుఁ బతితుఁ
తే. [1]గ్లీబుఁ గుష్ఠి దేవలకుఁ జికిత్సకునిని, వీతనియము నపస్మారి శ్విత్రి రాజ
యక్ష్మయుతుని నర్తకుని గాయకుని సోమ,విక్రయుని వేదవిక్రయు విడువవలయు.
ఆ. వడ్డికిచ్చి కుడుచు వాఁడు ననగ్నియుఁ, బ్రాణివిక్రయమున బ్రదుకునతఁడు
దైవపిత్ర్యములకుఁ దగరు సంధ్యోపాస,నములు లేనివారు నరవరేణ్య. 57
వ. అనిన విని ధర్మనందనుండు శంతననందనునితో దైవపిత్ర్యంబులగు దానంబులకు
నుత్తమపాత్రంబు లెవ్వరెఱింగింపవే యనియడుగుటయు నతం డతని కిట్లనియె.

దైవపిత్ర్యంబులగుదానంబులకుఁ బాత్రభూతుల నిరూపించుట.

సీ. భోజనార్థులఁ దుష్టిఁ బొందించునతఁడును దెరువాటువలనఁ దస్కరులచేతఁ
జేటొంది ధనము వాంఛించునతండు వ్రతంబున కుద్యాపనంబు సేయఁ
దలఁచి యర్థించునతండును గురుఁ దల్లిదండ్రుల సంక్లిష్టదారపుత్రు
లను బ్రోవఁ బడునతండును మహావ్యాధినిరాసంబు సేయంగ నాససేయు
తే. నతఁడు నిష్పాపుఁ డైనధరామరుండు, నెపుడు భిక్షయ బ్రదు కగు నేని నట్టి
యతఁడు దైవపిత్ర్యములకు నతిశయంబు, గల్గుపాత్రంబులగుదురు కౌనవేంద్ర.
వ. అని చెప్పి మఱియు నిట్లనియె. 60
సీ. సత్రంబు సాలయుఁ [2]జలిపందిరియు రచ్చకొట్టము వ్రచ్చుట గురుజనముల
నిందించుటాగమనింద దదీయవిక్రయవిధి దద్విలేఖనము గొండి
యము సంధిభేదన మన్యకర్మోపజీవన మకృతజ్ఞత [3]వాసదార
వృత్తిమంత్రసుశాస్త్రవిధ్వంసనము మదలోల ననాథను బాల వృద్ధఁ
తే దాపసిని భీతి వంచనఁ దలరఁ జేయు
టతిథిపుత్రభృత్యులకు నాహారకలన
మాచరింపక కుడుచుట యార్యకోటి
నిరయహేతువులుగఁ జెప్పు నృపవరేణ్య. 61
సీ. విషశస్త్ర కేశముల్ విక్రయించుట శస్త్రములచేత కన్యాజనులను విప్ర
తతిని గోగణమును దఱిసి పోవుట యుపాధ్యాయు సభక్తికుం డైనభృత్యు
విడువుమార్గముఁ గ్రంపనడిచి కొయ్యలుప్రాఁతి చెఱుచుట నరకంబుసేయునండ్రు
నేరమి లేకయు నెప మిడి యర్థంబు గొను రాజుఁ బ్రజరక్ష వినికి గలిగి
తే. యాచరింపనివిభుఁడును నప్పనంబు, పలుకుబడి దప్పి కొనియెడుపతియు గోవు
ముక్కుఁ గుట్టెడు వాఁడుఁ దస్కుష్కఘాతి,యగునతండు నధోగతి కరుగువారు.
సీ. ధర్మంబుభయమునదారిద్ర్యసంబాధమున రోగమును బాపములుఁ దొలంగఁ
జేతకు నైనఁ జేసినదేవకార్యార్థకుహింసనంబును బరమతపము
శుశ్రూషయును గల్గి శ్రుతము సంపాదించి యప్రతిగ్రాహకుఁ డైన మదన్య

1 గుష్ఠుఁ గ్లీబుని దేవలకునిఁ జికిత్సకుని నపస్మారి ఖలుఁ గృతఘ్నునిని రాజ. 2 జలిబిందిర యు. 3 పారదార.

మాంసపరస్త్రీసమాగమవైముఖ్యమున నాశ్రమస్థులఁ దనకులంబు

తే. వారి భరియించినను హేమవస్త్రమంది
రాన్నపానంబు లొసఁగిన నాశ్రయంబు
దీనులకు నిచ్చినను హింస మానినను స
మంచితస్వర్గలక్ష్మి సిద్ధించు నండ్రు. 63

క. రచ్చకొట్టంబు నారామంబుఁ గూపంబుఁ బ్రపయుఁ గావించుట భయభరార్త
కోటిఁ గాచుట కన్య గోవు వాహనము దాసుని దాసి నిచ్చుట దనకుఁ గీడు
సేసిన సైఁచుట చెలులఁ జుట్టంబులఁ బ్రోచుట పెక్కండ్ర [1]పోంకుఁ గార్య
మునఁ బరాక్రమమునఁ ధనమున దానల జడిపాటు దుష్కర్మసరణిఁ బొరయ

ఆ. కునికి నాకలోకమునకు నిచ్చెన లగు, నెక్కులమునఁ [2]బుట్టిరేని బహుసు
తుండు నతికృపాన్వితుఁడు వేయునెలలపై ,బ్రతికినతఁడుఁ గండ్రు త్రిదశపదము.

వ. అని నిర్దేశించి. 65

ఆ. నరకవాసకారణము లెఱింగించితి, బుణ్యలోకహేతుభూతములును
దేటపడఁగఁ జెప్పితిని గురుసంతతి, శ్రేష్ఠ యింక నేమి సెప్పవలయు. 66

వ. అడుగు మునినం గౌంతేయపూర్వజుండు శాంతనవుతో బ్రహ్మహత్యాసమంబు
లని కొందఱు గొన్నికర్మంబు లుగ్గడింతురు హింస లేకయు నట్లయ్యెడునవి
యెయ్యవి వాని నేర్పడ నెఱింగింపవే యనుటయు నతం డతని కిట్లనియె 67

సీ. దివ్యబోధాఢ్యు వేదవ్యాసమునినాథు నడిగితి నొక్కనాఁ డధికభక్తి
నిట్లని యాసంయమీంద్రుండు గృప నాకు నెఱిఁగించె ననఘ నాయెఱిఁగినట్టి
విధము లెఱింగింతువినుము విప్రునిఁ గృశు నామంత్రితునిఁ జేసి యతఁడు గుడువ
వచ్చినఁ బెట్టమి వరకులంబును సారవిద్యయుఁ గలవిప్రువృత్తి గొనుట

తే. నీరు ద్రావంగ గోవు లేతేర విఘ్న, మాచరించుట బధిరపంగ్వంధధనము
లపహరించుట వేదశాస్త్రాగ్నినింద, బ్రహ్మహత్య లెట్టట్టుల పౌరవేంద్ర. 68

తే. అలుకఁ బురి నూర వనమున నగ్ని యిడుట, పాపశీలతమై బొంకి బ్రాహ్మణునకు
నధికతర మగుశోకంబు నావహించు, టంచితాచార బ్రహ్మహత్యాసమములు.

తే. రూపగుణశీలముల ననురూపుఁ డైన, వరుని కీక కన్నియఁ దనవలసినట్లు
తగనివానికి నిచ్చుట ధర్మదేవ, తాతనూభవ బ్రహ్మహత్యాసమంబు. 70

భీష్ముఁడు ధర్మరాజునకుఁ బుణ్యతీర్థవిశేషంబుల నెఱిఁగించుట.

వ. అనిన విని యజాతశత్రుండు గంగాపుత్త్రుతోఁ బుణ్యతీర్థవిశేషంబులు వినవల
తుం జెప్పవే యనుటయు నమ్మహీపతికి నమ్మహాత్ముం డిట్లనియెఁ దొల్లి గౌత
ముండడుగ నంగిరసుండు దీర్థంబులు గొన్నింటిప్రకారంబు సెప్పె నప్పరిపాటి
సెప్పెద నాకర్ణింపుము 71

సీ. సప్తదినంబులు చంద్రభాగను వితస్తను నూర్మిమాలినిఁ దగ వసించి

1 పొగడు కార్య. 2 బుట్టెనేని.

యాహారవిరహితుం డై యుండ మునిసమానుం డగుఁ గాశ్మీరమండలమున
నదులు గొన్ని మహావనము సొచ్చి పాఱు దివంబు సిద్ధించుఁ బదంబు సేవఁ
బుష్కరమ్ముఁ బ్రభాసమును నైమిశము నింద్రమార్గంబు దేవికాస్వర్గబిందు
తే. లును సమవగాహనంబున జనుల నప్స, రస్సమేతవిమానవర్తనులఁ జేయు
నవనినాథ హిరణ్యబిందువుఁ గుశేశ, యంబు నెల్లపాపంబులనపనయించు. 72
వ. గంధమాదనసంగత యైనయింద్రతోయయుం గురంగ దేశగత యగుకరతోయ
యుం ద్రిరాత్రోపవాసోపేతస్నాతకులకు నశ్వమేధఫలంబు గలుగంజేయు. 73
తే. కనఖలమున గంగాద్వారమునను నీల, భూధరమునఁ గుశావర్తమునను బిల్వ
కమున సుస్నాతుఁ డై పాతకములు దొఱఁగి, నాకలోకవిహారంబు నరుఁడు వొందు.
క. భాగీరథి యెచట నుద, గ్భాగమునను శివుని నెలవు ప్రాంతమునఁ జను౯
ధీగణ్య [1]యచట నెలకు స, మాగతు లగుసుతులఁ గం ప్రనాహారవిధిన్. 75
సీ. ఆహార ముడిగి [2]మహాశ్రమంబున నగ్నిహోత్రియై యొకమాస ముండి నరుఁడు
సకలసిద్ధులు మహైశ్వర్యంబుగాఁ గను జననాథ భృగుతుంగ మనుమహాహ్ర
దమ్మున వాసరత్రయ ముపవాసి యై బ్రహ్మవధంబుపాపంబుఁ దొఱఁగు
వినుము కన్యాకూపమున నాగ్నిహోత్రత నున్నఁ గీర్తితుఁ డగు నుభయలోక
తే. ములను సుందరికాహ్రదంబునను దగఁగ
సకృదుపస్పర్శనము చేసి చారుమూర్తి
యై జనించు వైమానిక మనఁగఁ బరఁగు
భవ్యతీర్థంబు సేవించి పడయు దివము. 76
తే. కృత్తికాంగారసంసేవ గిల్బిషములఁ
బాపి నాకంబుఁ జేర్చు విపాశఁ ద్రిదివ
సములు గాలికాశ్రయ బ్రహ్మచర్యనియతి
తోడ సేవింప జన్మంబు దొఱఁగు నరుఁడు. 77
క. స్నానముఁ బితృతర్పణమును, మానితగుణ కృత్తికాశ్రమంబున నియతి౯
మానవులు సేసి శివుకొలు, వానందాత్మకతఁ గాంతు రండ్రు మునీంద్రుల్. 78
తే. ద్రోణశర్మపదంబున రూఢ మైన, తీర్థమును శరస్తంబంబు దేవదారు
వనముఁ దమ్ము సేవించిన మనుజు నెట్టి, వాని నైనను నప్సరోవరునిఁ జేయు.79
తే. చిత్రకూటజనస్థానసేవనములు
రాజలక్ష్మి నొసఁగు వీతభోజనత్వ
మహితవృత్తుఁ డై శ్యామాశ్రమమున నొక్క
పక్ష మున్న [3]నంతర్ధ్యాన ఫలము గలుగు. 80
క. విమలమతిం గౌశికవా, లమున ననాహారమౌన లంపటుఁ డై యు

1 యట నెలకు నరు, లాగ. 2 బింబాశ్రమంబున. 3 నంతర్థాన పదము.

న్న మనుజుఁ డిరువదియొక్కదినములం బరమగతిసాధనశ్రీ నొందున్. 81

సీ. పేర్చుమతంగవాపిక నేకరాత్రంబు నిలిచి సిద్ధుం డగు నెల వసించి
నైమిశంబునఁ బొందు నరవర పురుషమేధఫలంబు నట్టివిధంబ యుత్ప
లావనంబునఁ జేయఁ గా విను మశ్వమేధంబుఫలంబునర్థంబుఁ బడయు
నరుఁడు గంగాయమునాసంగమమ్మునఁ గాలాంజనం బనుశైలమునను

తే. నియతి నాచరితస్నానుఁ డయి విముక్తి, తెరువు గాంచు వైవస్వతతీర్థసేవఁ
దీర్థభూతత్వ మొందు విధేయచిత్త, వృత్తిఁ గౌరవవంశపవిత్రచరిత. 82

ఆ. విను ప్రయాగమునకుఁ జనుదెంచు గోటిత్ర, యంబు దశసహస్రకంబుఁ దీర్థ
ములు నరేంద్రదర్శమున నందు నెల్లనాళ్లు, నున్న నరుఁడు ముక్తి నొడయఁడండ్రు.

క. విను గంగను బ్రహ్మసరం, బనుతీర్థమునందు నెల నిరాహారతమై
నునికిని మర్త్యుం డమృతాం, శునిలోకంబున మహాయశుం డై యుండున్. 84

సీ. అనఘ యష్టావక్రమును [1]గలవింకము దేవహ్రదము బ్రహ్మభావ మొసఁగు
నాచరితస్నానుఁ డగుమర్త్యునకు నుర్వశీకృత్తికాయోగసిద్ధకీర్తి
యైనలౌహిత్యంబునందు సుస్నాతుఁ డై పుండరీకాధ్వరమున ఫలంబుఁ
బొందు రామహ్రదంబున నిరాహారుఁ డై పంద్రెండు దినములు భరితనియతి

తే. నున్న సకలకల్మషములు నుజ్జగించి, నరుఁడు నిర్భోజనత నెలనాళ్లు దామ
హాహ్రదావాసి యై జమదగ్ని గన్న, పుణ్యలోకంబుఁ గనుమునిగణ్యుఁ డగుచు.

క. విను వింధ్యంబున నొకనెల, తనుతాపము నోర్చి చేయుతపమున జనరం
జన సర్వప్రాయశ్చి, త్తనిరూఢిం బొంది నరుఁడు ధర్మజ్ఞుఁ డగున్. 86

సీ. నర్మద నాడి భూనాథనందనుఁ డగు జంబుమార్గంబున సంయతాత్ముఁ
డై మాసములు మూఁడు నటయొక్కనాఁడును నిలిచిన సర్వసిద్ధులనుబొందుఁ
గోకాముఖము నీరఁ గ్రుంకి తండులికాశ్రమమునకుఁ జని వల్కలము ధరించి
శాకభోజనుఁ డయి శాంతిమై నున్న నన్నెలవున నున్నకన్నెలు పదుండ్ర

తే. కధిపుఁ డై యజరామరుం డయి సుఖించుఁ
గుల్యయందుఁ ద్రిరాత్రమ్ము గుడుపు దక్కి
శౌచి యై యఘమర్షణజపము సేసి
యశ్వమేధఫలముఁ బొందు ననఘ నరుఁడు. 87

వ. ఆర్ష్టిసేనాశ్రమంబున నుజ్జానకస్నాతుండై మర్త్యుం డఖిలపాపంబులం దొఱంగుఁ
బిండారకంబున [2]నేకరాత్రంబు నిలిచి యగ్నిష్టోమఫలంబుం బడయు ధర్మార
ణ్యంబున బ్రహ్మసరస్సు సేవించి పౌండరీకఫలప్రాప్తిఁ గాంచు 88

చ. జనకుఁడు గౌరికిన్ వినుము శంకరుమామ హిమాద్రి సర్వర

---

1 కపోతంబును. 2 ద్రిరాత్రంబు.

త్మనికరవిశ్వపుణ్యభవనంబు ప్రశాంతత నందు నిల్చి స
న్మునిగణసేవనంబుఁ దపముఁ నడపంగ నరుండు సిద్ధుఁ డై
వినుతికి నెక్కుఁ బొందు నరవిందభవాంతికవాససంపదన్. 89

క. విను తీర్థసేవ గామం,బును క్రోధము మదము లోభమును జేరనినె
మ్మనము గలిగి నడప వలయు, ననఘా ఫలసిద్ధి దాన నగుఁ బురుషునకున్. 90

క. దమమును దపము నహింసయు, శమమును తీర్థముల వాన శౌచాతిశయం
బమలగుణ కల్గు రిత్త్విజ,లములం దోఁగిన శుచిత్వలాభము గలదే. 91

క. దొరకొననివానిఁ గోరక, దొరకొనినందున మమత్వతుష్టహృదయతం
బొరయక విగతస్పృహు లగు, పురుషులు శుచు లేల తీర్థములు వారలకున్. 92

ఆ. అరయ దుర్గమములు నతివిషమంబులు, నైనతీర్థములు ధరాధినాథ
యధికభక్తియుక్తి నాత్మఁ దలంచినఁ, జాలు నరులకల్మషములు వాయు. 93

క. జనవర తీర్థవిధాశం, సన మగునీపుణ్యవాక్యచయము పవిత్రం
బనుపమము మాననీయం, బనిమిషపదవీప్రదము రహస్యము సుమ్మీ. 94

క. అనుగతుఁ డగుశిష్యునకుం, దనసుతునకుఁ జుట్టమునకు ధరణీసురము
ఖ్యనియతిపదద్విజాతుల, కును దగ నెఱిఁగించునది యకుంఠితకరుణన్. 95

క. నరవర గౌతమునకు నం,గిరసుఁడు సెప్పినది యిది యకిల్బిషబుద్ధిం
బరిపాటిఁ బఠించినఁ ద, త్పరత వినిన నపుడ పాయుఁ బాపము లెల్లన్. 96

క. మునులకు జప్యం బిది స, ద్వినుతము నిత్యముఁ బఠించు విమలాత్ములకుఁ
విను జాతిస్మరణముతో, జననం బతిపుణ్యపురుషసంతతిఁ గలుగున్. 97

అత్రిప్రముఖమహర్షులు శరతల్పగతుఁ డైనభీష్ముఁ జూడ వచ్చుట.

వ. అని చెప్పె నయ్యవసరంబునం బుణ్యవిశేషగణ్యుం డైనయగ్గాంగేయుం డట్లు గాండీవిశరంబులు శయ్యగా వీరశయనంబున నునికి నతని నీక్షింప నత్రియు వసిష్ఠుండును భృగుండును బులహుండును బులస్త్యుండును గ్రతువు నంగిరసుండును నగస్త్యుండును గణ్వుండును గౌతముండును విశ్వామిత్రుండును జమదగ్నియు మొద లయినమహామునులు శిష్యవ్రాతంబుతో నేతెంచి తపఃప్రభావస్ఫురితప్రభాపూరంబు భూనభోంతరంబున సంతతంబు లగుచుండ నిలిచి యద్దేవవ్రతునియున్నతెఱంగు గలయం గనుంగొనిరి పాండవు లాశ్చర్యభరితచిత్తు లగుచు నత్తపోధనవర్యులం బ్రస్తుతించుచుం బ్రణమిల్లి రప్పు డప్పరమసంయము లంతర్ధానంబు నేసి రక్కురవులు నక్కురుపితామహుండును దారును వారలమాహాత్మ్యంబు లుగ్గడించుచుఁ దద్విషయం బైనసంభాషణం బొనర్చిరి తదనంతరంబ. 98

తే. తాతపాదపద్మములు మస్తకము సోఁక, వినతుఁ డై ధర్మతనయుఁ డే జనపదంబు

లేనగంబు లేనదులు పుణ్యానుభావ, సమధికత్వంబు గలయవి జనవరేణ్య. 99
వ. అని యడుగుటయు. 100

భీష్ముఁడు ధర్మరాజునకు గంగాప్రభావంబు సెప్పుట.

సీ. అతనికి నాతఁ డిట్లను నివ్విషయమునఁ గల దితిహాస మొకండు దాని
వివరింతు నీకుంఛవృత్తిపరుం డగు నొకవిప్రునింటికి నొక్కసిద్ధుఁ
డతిథి యై వచ్చిన నాతిథ్య మొనరించి యతనితో సల్లాప మాచరింప
నమ్మహాత్ముండు నీయడిగినయట్టుల యాసిద్ధు నడిగిన నతఁడు సెప్పె
తే. ననఘ యెవ్వాని నడుముగా నరిగెఁ బావ, నాంబుపూర భాగీరథి యట్టిదేశ
భూధరాదిపదార్థముల్ పుణ్యతమము, లట్లు గాకయు గంగమహత్త్వ వినుము.
తే. త్రిపథగాసేవనమున సిద్ధించునట్టి, గతి జనములకు నియతకల్పితము లయ్యు
నధ్వరంబును బ్రహ్మచర్యంబుఁ దపము, సంపరిత్యాగమును జేయఁ జాల వనఘ.
క. మే నించుక సోఁకిన గంగానదితోయములు జనులకల్మషకోటిం
బో నడిచి పురందరలోకానందముఁ బొందఁ జేయు నాగమవేదీ 103
క. మును పాపము లెన్ని యొనర్చినఁ బిదపను గంగ నాడఁ జీఁకటి రవి దోఁ
చిన విరియుగతి విరియు నయ్యనఘుఁ డిలాతలము దొఱఁగి యమరత నొందున్.
తే. ఎన్ని యేఁడులు మనుజుని యెమ్ము గంగ, వారియందుండు నన్ని వేల్వత్సరములు
నాకలోకమహాసుఖశ్రీకి నాతఁ, [1]డుత్తుఁ డై యుండు నిర్మలచిత్తవృత్తి. 105
సీ. అనఘ సోమము లేనియధ్వరంబును శశి లేనిరాత్రియు రవి లేనినభము
నాత్మధర్మము లేనియాశ్రమంబును బుష్పసంపద లేనిభూజమునుబోలె
హీనత నొందు గంగానది లేనిదేశంబు చాంద్రాయణశతము లైన
గంగాపయఃపానకరణంబు గావించు నిర్మలత్వముఁ జేయ నేర వగ్ని
ఆ. యందుఁ బడినదూది యట్లగు గంగావ, గాహనమునఁ బాతకంబు లఖిల
భూతములకు దుఃఖములు వాపికొనుటకు, నేవిధములు గంగ కీడు గావు. 106
క. శరణంబు లేనిజనులకుఁ, బరమశరణ మండ్రు మునులు భాగీరథి ని
ర్జరులకు నమృతములట్టుల, నరులకు గంగాజలం బనఁగ నే విందున్. 107
క. తలపై జాహ్నవివాలుక, యలికికొనిన ఫాలతటిఁ దదంతర్మృత్స్నం
కలితముఁ జేసినఁ బాపంబులు దొలఁగు సుపర్ణుఁ గనినభుజగములక్రియన్. 108
క. గంగాతరంగశీకర, సంగత మగుమారుతమున సద్యస్స్పర్శం
బంగీకరించు నెవ్వఁడు, భంగపఱుచు నతఁడు ఘోరపాపచయంబున్. 109
తే. ఇవుల నేడుదరంబుల నవుల నేడు
దరములను బితృవర్గంబు నరుఁడు గంగ
నాడి శుచిఁ జేయుఁ జూచిన యంతమాత్రఁ

1 డుత్తుఁ డై యుండు నిర్మలయుక్తచిత్త; దత్తి యుండును నిర్మలచిత్తవృత్తి.

బాచు వాఙ్మనఃకాయజపాపతతుల. 110
తే. వినిన వేడుక నేసినఁ గనినఁ జేత, నంటినను రెండుకులములయందుఁ గలుగు
పితృగణంబుల నెల్ల సద్గతికిఁ బుచ్చు,గంగ యెటు సేయునో యవగాహనమున.
క. విను గంగ గంగ యనుకీ, ర్తనములతో నొండునీటఁ దగ మునిఁగినయ
జ్జనులు దురితములఁ దొఱఁగుదు, రని యార్యులు సెప్ప విందు నంచితచరితా.
సీ. అనఘ చూడ సమర్థుఁ డగువాఁడు జాహ్నవిఁ జూడక యున్నఁ బశుప్రతిముఁడు
నంధసమానుండు నగు నింద్రుఁ డాదిగా సురలు గోరెదుగంగ నరులు గోర
వలదె చేకుఱు నపవర్గ ముత్క్రమణకాలంబున గంగఁ దలంచి రేని
రాజభయంబుఁ జోరభయంబుఁ బాపభయంబును భూతభయంబు లోను
ఆ. గాఁగఁ గలుగుభయని కాయంబు గంగాప్ర,శంసనమునఁ బాయు శంభుఁ డర్థి
నతులపుణ్య యైనయద్దేవి దివినుండి, రా ధరింపఁడే శిరస్థలమున. 113
తే. మూఁడుపథములఁ జని లోకములకు మూఁటి
కుజ్జ్వలాలంకృతియుఁ బెంపు నొసఁగినట్టి
యనులతరమూర్తి యగుదేవి నాశ్రయించు
వాఁడు కృతకృత్యుఁ డిది నిక్కువము కృతాత్మ. 114
క. జనులకు నింద్రుఁడు గ్రహముల, కినుఁడును [1]బితరులకు నోషధీశుఁడపో లెక్క
మనుజోత్తమ కడునెక్కుడు, వినుము నదుల కెల్ల జాహ్నవి మహత్త్వమునన్.
ఆ సగరనృపతిపుత్త్రచయము మునీంద్రశా,పమున భస్మమై యపారదురిత
కల్మషంబుఁ బొందఁగా గంగ నిజజల, సేక మొసఁగి యనిచె నాకమునకు. 116
తే. దేవతలఁ జిత్రతపమునఁ దెలచి గంగఁ
బ్రచురపౌరుషుఁ డగుభగీరథుఁడు దనదు
పూర్వులైనసగరనృపపుత్త్రులకు ను
దాత్తగతికయి తెచ్చె నిద్ధరణి కనఘ. 117
ఆ. విష్ణుపదమువలన విధునివలన సూర్యు,వలన మేరుదూఁకలితుఁ డైన
విష్ణువలనఁ ద్రిపురవిజయుమౌళివలన, నుండి హిమనగమున నొలసె గంగ. 118
క. విను తత్ప్రభావంబున, మనంబు నిశ్చలత నొంద మనుజుఁడు శరణం
బని యాశ్రయింపఁ జాహ్నవి, సనాతనపదోపలబ్ధిసంపద నొసఁగున్. 119
వ. అని చెప్పి సిద్ధుండు వెండియు. 120
క. ఏ నెఱిఁగినంత సెప్పితిఁ, గాని [2]యనంతమహిమంబు గంగాగుణసం
తానంబు శతానందను, ఖానిమిషప్రవరకీర్త్య మనఘచరిత్రా. 121
క. మేరువుమణులును వారిధి,వారికణంబులును నెన్నువడు నగు గంగా
స్ఫారగుణంబులు దగుసం,ఖ్యారూఢంబులుగఁ జేఁత యతులవివేకా. 122

---

1 దారలకు. 2 యమేయంపుమహిమ.

వ. అని పలికి యి ట్లనియె. 123

ఆ. వేడ్క నీకు నేను వివరించినట్టియీ, జాహ్నవీగుణములు సంతతంబు
మనసు వాక్కుఁ దనువు ననఁ గలసాధనములఁ భజింపు భక్తిపూర్వకముగ.

తే. అట్టులైనఁ గంగాప్రసాదాతిశయమువలన సిద్ధుండవై త్రిభువనములందు
నర్చనీయసంక్రీడన మవిహతముగ, సంచరించుమాహాత్మ్యంబు సంభవించు.

క. నిజధర్మనిరతుఁడవై తను, భజించుసజ్జనునిచిత్తపద్మము గృపఁ దా
భజియించి గంగ యతనిం, బ్రజనితచిరసౌఖ్యుఁ జేయుఁ బావనచరితా. 126

వ. అని యిట్లు గంగాగుణంబు లమ్మహాద్విజునకు వివరించి యాసిద్ధుండు గగన
గమనంబునం జనియె నవ్విప్రోత్తముండు నియతచిత్తుండై గంగాసేవనం
బాచరించి యనన్యసులభ యగుసిద్ధిం బడసెఁ బాండవాగ్రజా నీవును గంగా
భజనంబునం బరమశుభంబు నొందుము. 127

క. అని చెప్పి శాంతనవుఁ డి, ట్లను గంగాస్తోత్రసహితమై పరఁగినయి
వ్వినుతేతిహాసముఁ బఠించిన వినినను రుజలు వాయుఁ జెందవఘంబుల్. 128

క. అనిన విని యన్నరేంద్రుం, డనుజసహితముగఁ బ్రభూతహర్షసముస్మి
లనకలనాసంవేశిత, మనస్కుఁడై యాతనికి నమస్కృతి సేసెన్. 129

వ. ఇట్లు పరమహర్షంబునం బ్రణతుండై ధర్మజుండు మందాకినీతనయుతో నెవ్వరు
సర్వజనపూజ్యు లెఱింగింపవే భవద్వచనామృతంబునఁ దృప్తి సనక యడిగెద
ననిన నమ్మహాత్ముండు వాసుదేవనారదసంవాదం బనునితిహాసంబు వినుము
నీయడిగినయర్థంబు దేటపడియెడు నని పలికి యతని కి ట్లనియె 130

వాసుదేవ నారద సంవాదప్రకారము.

క. తనకడకు నారదుఁడు వచ్చిన సత్కారము దగంగఁ జేసి ముకుందుం
డను సమధికబహుమానంబున నెవ్వారలకు నీవు మ్రొక్కుదు చెప్పుమా. 131

వ. అనిన నద్దేవముని యద్దేవకీనందనున కి ట్లనియె. 132

సీ. వరుణు సమీరణుఁ దరణిఁ బర్జన్యుని సప్తార్చి నీశాను షణ్ముఖుని మ
హాలక్ష్మి విష్ణుని నజు బృహస్పతిఁ జంద్రు జలముల భూమి నెజ్జనము లెప్పుడు
నతిభక్తి సేవింతు రట్టివారలను నే మ్రొక్కుదు వేదపరులుఁ దపోధ
నులు దేవతాపూజనులు భూమిధనధాన్య గోదానశీలురు నాదరంబు

ఆ. గల్గి యతిథిపూజ గావించువారలుఁ, బితృసమర్చకులును భిక్షితాన్న
పూతశాంతభావములు గలవారు సత్యవ్రతులును బూజ్యు లనఘ నాకు. 133

క. వినుత త్రివర్గనిరతులు, ననహంకారమమకారు లగుజనులు సువ
[1]ర్తనయుతులు నలోలురు బోధనులు నమస్కార్యు లద్రిధర విను నాకున్.

క. నీవును మత్సంపూజ్యజనావలిఁ జిత్తమున నెఱిఁగి యర్చనమును సం

1 ర్తననియతులును నలోలురు, ననసూయులు వందనీయు లగుదురు నాకున్.

సేవనము నడపు భూరిశు,భావహ మగు నవ్విధంబు యాదవసింహా. 135

క. అనియెం గావునఁ గుంతీ,తనయాగ్రజ నీవు నివ్విధములజనములం
గొనియాడుచు వారలు శో,భనము లొసంగుదు రఘంబుఁ బాపుదురు కృపన్.

వ. అనిన విని యమ్మహీశ్వరుం డమ్మహాత్మున కిట్లనియె. 137

క. జనపతులకుఁ గర్తవ్యము, లనేకములు గలవు వానియన్నిటిలోనన్
వినుతప్రధానకృత్యం, బనఘచరిత చెప్పవే దయం దెలియంగన్. 138

క. అనుటయు నతనికి నతఁ డి,ట్లను సామ్రాజ్యాభిషిక్తుఁ డైననృపతికిన్
విను కర్తవ్యతమం బగు, పని బ్రాహ్మణపూజనంబు భవ్యవిచారా. 139

క. భూనాథ విప్రులు సమా,ధానంబున నన్నుఁ బోదలు ధరణికి శుభముల్
మానార్హు లగుట వారికి, మానన లేకున్న నలుఁగు మనుజాధీశా. 140

క. దైవంబు నదైవముఁ గ న,దైవము దైవముఁ గఁ జేయ ధరణీసురుల్
భూవర శక్తులు విను వా,రేవానికిఁ గూర్తు రతఁ డధికత నొందున్. 141

క. కోపమునఁ బ్రసాదంబున, నాపదయును సంపదయును నప్పుడ తే వా
రొపుదు రింద్రున కైనను, శాపానుగ్రహము లాసుచరితులకిలల్. 142

క. ద్రవిడ కళింగ కాశీనర, యవన శక పుళింద నృపతు లవనిసురకో
పవశమునఁ గాదే ధరణీ, ధవ పొందిరి తొల్లి శూద్రతాదైన్యంబున్. 143

క. సోమాత్మకు లీశ్వరతా, శ్రీమహితులు సర్వసౌఖ్యసిద్ధిప్రదులు గో
త్రామరులు వారినెప్పుడు, భూమీశ్వర పూజనములఁ బోషింపఁ దగన్. 144

క. వినుతాచారుం డగువి,ప్రునకు సభక్తికము గాఁగ భోజన మిడినన్
విను దేవపితృసమూహము, లనూనపరితృప్తిఁ బొందు నతులచరిత్రా. 145

వాసుదేవభూదేవీసంవాదప్రకారము.

వ. అని చెప్పి భీష్ముం డాభూపతితో వెండియు నిట్లను భూసురవిషయంబై వాసుదేవునకుం బృథివికి సంవాదంబు గలిగె నది యితిహాసరూపంబునఁ జెల్లు దానిఁ జెప్పెద నాకర్ణింపుము వాసుదేవుం డొక్కసమయంబునం బృథ్వి నాలోకించి.

క. లోకజనని వగుటన్ నిను, నోకాశ్యపి యడుగవలయు నొక్కటి తెలియన్
నాకుం జెప్పుమా పాపము, లేకృత్యము సేసి గెలుతు రెల్లజనములున్. 147

ఆ. అనినఁ బృథివి యిట్టు లను విప్రసేవను, విప్రపూజనమున విప్రహితవి
ధానమునను బాపతతి నోర్చు మానవ,ప్రతతి యొందు నిపి నృపాలుపనులు.

ఆ. అమరవిభుని భగసహస్రచిహ్నునిఁ గాఁగఁ, జేసినదియు నేత్రభాసురుండు
గా నొనర్చినదియుఁ గమలాక్షు విప్రన,ల్కయుఁ బ్రసాదసంపదయును గావె.

క. అనిన విని మెచ్చి పృథివిం, గొనియాడె రథాంగపాణి గురునృపవర నీ
వనిశంబు మిగుల నుతిమ,న్ననలను విప్రులకుఁ బ్రియ మొనర్పుము కృపతోన్.

క. అని మఱియు శాంతనవుఁ డి,ట్లను జననంబునన విప్రు నధిప మహాభా

గుని గాఁ జెప్పుదు రార్యులు, జనులకు వంద్యంబు లతనిచరణాంబుజముల్.

వ. బ్రాహ్మణుల సృజియించి బ్రహ్మ వారలతోఁ జెప్పినవిధం బాకర్ణింపుము. 152

ఆ. అరయ మీకుఁ గృత్య మన్యంబు లే దాత్మ, కర్మ మూఁది యుక్తధర్మనిరతి
బ్రహ్మగోపనంబుఁ బాటింపుఁ డవ్విధ, మధికశోభనంబు నావహించు. 153

వ. బ్రాహ్మణ్యం [1]బెల్లవర్ణంబులకుం దారకంబు బ్రాహ్మి యైనశ్రీఁ దపస్స్వాధ్యా
యంబుల వెలుంగం జేయుం డనియె నట్లు గావున రాజులకు బ్రహ్మవచన
పరిపాలనంబు ప్రధానకర్తవ్యం బని చెప్పి వెండియు 154

ఆ. అగ్ని నంట హిమనదచలంబుఁ గదలుప, గంగఁ గట్ట వచ్చుఁగాని విప్ర
రాజిఁ బరిభవింప రాదు విప్రులకొల్వు, కల్పవృక్షసేవకరణి యధిప. 155

వ. ఏతద్విషయంబై నది శక్రశంబరసంవాదం బనునితిహాసంబు గలదు వినుము
శక్రుండు జటాసురనందనుం డైనశంబరుకడకుం బోయి తదీయగోష్ఠి నుండి
యతనితో నీ వేమిట నున్నతిం బొంది యుండు దనిన నతం డతని కిట్లనియె.

క. అలుకయు నసూయయును విప్రులయెడ లే వనఘ వారిఁ బ్రోతుం గాతుక్
సొలయఁ దదీయారాధనముల కట్టులు గావునక్ విభూతి వహింతున్. 157

వ. దేవాసురయుద్ధంబున విప్రానుగ్రహంబు దేవతల గెలిపించుట గని మజ్జనకుండు
సోమునితో భూమిసురులు మహానుభావులు గదే యనుటయు నమ్మహాత్ముం
డతని కిట్లను వారలు తపస్స్వాధ్యాయసిద్ధులై యుండుదురు వారితెఱం
గాకర్ణింపుము. 158

ఆ. అప్రవాసి యైనయవనీసురుని యుద్ధశాలి గానిధరణిపాలు నురగ
ముల బిలాంధకారమున నడంచినయట్లు, మెఱయ నీక భూమి మ్రింగు నండ్రు.

క. దాని నెఱింగి గృహంబున, మానిత మగుచదువునందు మనసు గొలుప కెం
దేనిఁ జని చదువుదురు శ్రుతు, లానంత్యమునకుఁ దపస్వు లగుదురు విప్రుల్.

వ. కావున వారలు సంవర్ధకులు వారలయెడ బహుమానావమానంబు లెట్టివా
రికి శుభాశుభంబుల నొందించుటకు సందియంబు లే దనిన సోమునివాక్యంబు
లు వాటించి మజ్జనకుండు విప్రజనంబులం బూజించి తేజిష్ఠుం డయ్యె నేనుం
సదాచారంబునం బెంపు వడసితి నని పలుకుటయు నయ్యసురేంద్రునివచనంబు
లూఁది సురేంద్రుండు భూవరులకుం బరితోషంబు గావించి సవిశేషసమున్నతిం
బొందె నని చెప్పిన విని గాంగేయునితోఁ గౌంతేయాగ్రజుం డపూర్వచిర
సమాశ్రితదూరాంగతులలోన నధికతముం బగుపాత్రం బెవ్వ రని యడిగిన
నప్పుడమితేనికి నప్పురుషవరుం డి ట్లనియె. 161

క. చెలులుం జుట్టలు సంబంధులు బుత్విజులును బురోహితులుఁ దగుపాత్రం
బులు హింసాక్రోధేర్ష్యాదులు లేనిజనంబు లైన దురితవిదూరా. 162

---

1 బెల్లబ్రహ్మంబులకు ధారకంబు...; బెల్ల వర్ణంబులకు నుత్తారకంబు బ్రాహ్మణి యైనశ్రీఁ దప

క. దూరాగతులు నపూర్వులుఁ, గౌరవకులముఖ్య పూజఁ గనుటకు నర్హుల్
సారాచారము విద్యా, గౌరవముం గలుగఁ జూపు కరణీయ మగున్. 163
క. ఈమూఁడు తెఱంగులజను, లామెయిఁ జూచినను నశుచు లైనను బాత్ర
శ్రీమహితుల నిజభృత్య, స్తోమము జీవనము నడపఁ జుమ్మీ యాగుల్. 164
క. అనిన విని ధర్మసుతుఁ డి, ట్లను శంతనుసుతునితోడ నఘకోటికి నె
ల్లను మూలము వనితల య, జ్జనములతెఱఁ గెఱుఁగఁ జెప్పు చాతుర్యనిధీ. 165

—నారదపంచచూడాసంవాదం బనునితిహాసము.—

వ. అనుటయు నతం డతని కిట్లనియె నతివలు నీచెప్పినట్టివార దీనికి నారదపంచ
చూడాసంవాదం బనం బరఁగునితిహాసంబు గలదు వనితాస్వభావవిషయం
బయి యుండు దాని నాకర్ణింపుము దేవమునివరుం డగునారదుం డెందునుం
జరించుచుండి పంచచూడ యను నచ్చరలేమ నొక్కెడం గాంచి. 166
క. ఏ నొక్కటి యడిగెదఁ జెపు, మా నళినదళాక్షి యనుడు మాకొలఁదులకు
నెక్కొన సదుత్తర మిచ్చెద, నానతి యిమ్మనియె నది ప్రియం బెసఁగంగన్. 167
వ. అనుటయు. 168
క. వనితాస్వభావ మిట్టిది, యని తెలియం జెప్పు మనుడు నల్ల నగుచు న
వ్వనిత దగునయ్య వనితకు, వనితలదుశ్చేష్టితములు వాక్రువ్వంగన్. 169
క. అనిన విని నిక్క మాడిన, విను తప్పించుకయు లేదు వివరింపు నిజం
బని ముని పల్కిన నయ్యం,గన యతనికి నిట్టు లనియెఁ గౌరవముఖ్యా. 170
వ. స్త్రీస్వభావంబులు నీ వెఱుంగనియవి లే వైనను జెప్పెద నవధరింపుము. 171
క. కులమును సమ్మాన్యతయును, గలిగి యొకనిభార్య యైన గౌరవలీలన్
మెలఁగుచు వెలిఁ జరియించు, న్నలన వలసినట్ల యే మనం గల దనఘా. 172
వ. అని పల్కి వెండియు. 173
సీ. యోషిజ్జనంబులు దోషంబులకు నెల్ల మూలంబు వారల నేల చెప్ప
నడిగితి గానఁ గ న్నంత సెప్పెద విను పురుషులమేలిమి పొలఁతు లెఱుఁగ
రది గాక నిర్లజ్జ లై కుత్సితుల భజియింతురు కడిసినయంతఁ జేసి
వర్జనీయులు లేరు వారల కెవ్వరు దండభీతిన పాడి దప్పకునికి
ఆ. యగ్ని గాష్ఠముల మహాంబుధి యేఱుల, నంతకుండు భూతసంతతులను
వనజముఖులు పురుషులను దృప్తిఁబొందుట,గలుగదండ్రు కోవిదులు మునీంద్ర.
క. కల దాకరహాస్యగోపన, మలఘుమతీ వినుము పురుషు నమ్మ్యం గనినం
బొలఁతులకు నేమిసెప్పుదుఁ, గలుగుఁ బదనుతోడి కళలు గామగృహమునన్.
వ. అని వెండియు 176
క. కుడుచుట కట్టుట పూయుట, తొడుగుటయును వివిధధనతతులు గూడుట యె

1 లేమెయిఁ...నశుచు లేనియు. 2 దొంకరహాస్యదోషం, బల 3 కడలు; కదలు.

క్కుడు వేఁడుఁ జేయఁ జాలవు, కడఁతికిఁ బరపురుషుఁ గవయఁ బోలుటవో లేన్

వ. అని చెప్పిన విని నారదుండు నిజంబు పల్కి తని పంచచూడ ననిపి నిజేచ్ఛం జనియె ననిచెప్పిన విని ధర్మజుండు సుందరిజనంబులఁ గాచుతెఱం గెఱింగింప వే యని యడిగిన నాపగాతనూజుం డతనికిట్లను వారు మయశంబరాది రాక్షసుల మాయలం గడచినమతకంబులు గలిగి నిరూపింప రాకయుండుదు రదియునుం గాక వేఱొక్కవిశేషం బాకర్ణింపుము. 178

తే. తల్లి నిర్దోషచిత్తత నెల్లజనులు
వలచినప్పుడ దేవత్వవైభవంబు
నొందఁ జాలి యుండుదురు మాయోపయుక్త
వనితలకు లేక సాధ్వులై యునికిఁ జేసి. 179

వ. దానికి దివిజులు మాయాగ్రస్తులై కమలయోనిం గానం జని నిజచిత్తప్రకారం బెఱింగించిన నతం డతివల మాయావతులం గావించి వారికిఁ గావం బగ్గలంబు గాఁ జేసినం బురుషులు వారిచిక్కులం బడి రోషాదిదుర్గుణదూషితు లగుటం జేసి విగతానుభావు లైరి దేవతలును బ్రియం బంది రట్లు గావున. 180

క. వనితలు మాయావిను లై, యనిరూపితచిత్తవృత్తి నంచితరక్షం
బనుపడ కుండుదు రైనను, విని నదికథ యొకట నీకు వినిపింతుఁ దగన్. 181

దేవశర్మ యనుమునివరుభార్య రుచియనుదానిచరిత్రము.

వ. దేవశర్మ యనుమునిభార్య రుచి యనునంగన సర్వాంగసుందరి యై యుండుఁ దదీయరూపాతిశయంబు దేవగంధర్వాదులకును లోచనీయంబు. 182

క. అతఁ డొకనాఁ డొకయెడ కేఁగ, క్రతువున కుపదర్శనంబు గావింపఁగఁ బో
వుతలంపు పుట్టి వికస, న్మతి యగుతనశిష్యు విపులనామకునిఁ దగన్. 183

వ. పిలిచి యేకాంతంబున నతని కిట్లనియె. 184

క. రుచి నెపుడు వేచి తిరుగును, శచీవిభుఁడు దాని నెఱిఁగి సంరక్షణ మే
నుచితంబుగ నొనరించు వికచకమలనిభాస్యఁ జెరఁ గానఁ డతండున్. 185

తే. నాకుఁ గ్రతువు సేయింపఁ జనంగ వలసి, యున్నయది పరదారసముత్సుకుండు
శక్రుఁ డటు గాన రుచికి రక్షావిధాన, మాచరింపుము నీవు దృఢావధాన.

క. అనిన విని యట్లు సేసెద, నని విపులుఁడు గురునితోడ నమరవిభుం డే
యనువునఁ జొచ్చునొకో పర, వనితాహరణమున కనియె వసుధాధీశా. 187

క. అనుటయు ననేకమాయలు, వొనరుపఁ గా నేర్చు రూపములు పెక్కులు గై
కొనుఁ బక్షిమృగాదిత్వము, లొనరఁగ నవి నియతి నరసి యుండఁగ వలయున్.

క. రుచిమీఁదం గన్నిడి యా, శచీవిభుఁడు తిరుగు విను మసంశయము సుమీ
యిచటికి నాతఁడు వచ్చుట, యచలితమతి నమ్మృగాక్షి నరయఁగ వలయున్.

క. అని యప్పగించి యాగంబున కమ్ముని సనియె నవ్విప్రుండును జిత్తం
బున నవధానము దృఢముగ, వనితం గాచికొని యుండె వసుధాధీశా. 190

వ. అట్లుండి యొక్కయనువు విచారించుకొని. 191

క. ఆవేశించెద యోగ, ప్రావీణ్యంబున మునీంద్రుభార్యం దప్పే
యావిశ్రుతాత్మమనమున, కీవిజ్ఞానంబు దోఁచు నే వెఱ పేలా. 192

వ. అని వితర్కించి యమ్మునిచాతుర్యకారుణ్యంబు లూఁది శంక దక్కి యకొంకమ్మ
కింత నంత నాసీనుండై యుచితకథ లొక్కింతసేపు సెల్లించి యోగమాయా
బలంబునం జేసి నడపుటయు 193

ఆ. పవనుఁ డాకసమునఁ బరఁగువిధంబున, నమ్మృగాక్షితనువునందుఁ గలయ
విపులునాత్మ దగఁ బ్రవేశించె నవ్వేళ, రత్నమునకు నెఱుఁగ ంకయుండ.

వ. ఇట్లు ప్రవేశించి యయ్యోగివరునాత్మ యన్నాతిచైతన్యంబు జడంబుగాఁ జేసి
కొని యుండె నట్టియెడం బురందరుం డతిసుందరం బగు వాకారంబు దాల్చి
యచ్చటికి వచ్చి విపులునిశరీరంబు సూచి నిద్రితునింగాఁ దలంచుచు నున్మదుం
డగుటం జేసి యెందు వరికింపక మునిపత్నిం జేర వచ్చి. 195

క. నీవు గతంబుగ నా దగు, భావంబును భావభవుఁడు వఱుచుట యరయం
గా వలదే యని పలికిన, భూవర యప్పొలఁతి మూఢబుద్ధిత్వమునన్. 196

క. సముచితముగఁ బ్రత్యుత్థా,నము సేయను దగిన పలుకునకుఁ జొరఁగను నే
రమి నూరకున్ననుం దమ,కము పెంపున నతఁడు మఱియుఁ గమలాననతోన్.

క. ఏ నమరేంద్రుఁడ నా దగు, మానముఁ గామశిఖ గ్రాఁచె మానిని దడయం
గా నేల నన్నుఁ దగ సన్మానింపుము నీకు సిగ్గుమాటం కేలా. 198

వ. అనుటయు నత్తన్వితనువున నున్న విపులుండు దనయోగమాయం జేసి యవ్వనిత
వాసవునితో నీకు నిందుఁ బని యేమి యని పలికి పరవశ యగునట్లుగాఁ
జేసినం జూచి యతండు వ్రీడాభయభరితచిత్తుం డయ్యె నయ్యవసరంబున. 199

ఉ. అమ్మునిశిష్యుఁ డయ్యువిదయంగము వాసి నిజాంగవర్తియై
యమ్మరుదీశుతో మఱచి తా మును మూఁడినయబ్బగాంకిత
త్వమ్మొకభంగి నీఁగు టిది దైవతసంయమిసేవనీయభా
వమ్ము గలట్టినీకుఁ దగవా యిసిరో యని పల్కి వెండియున్. 200

తే. అవిజితేంద్రియబల కుత్సితాత్మ నీచ, యెట్లు పాపంబు వొందరుట కియ్యకొంటి
నాదుగురునికోపాగ్ని చే నీదు దేవ, గణవిభుత్వమహోన్నతి గ్రాఁగిపోదె. 201

వ. అనిన విని దివ్యబోధంబున విపులునియోగబలంబు తెఱం గెఱింగి వెలవెలం
బాఱునబ్బలవైరి నాలోకించి యత్తపోధనుండు. 202

క. ఏ నొల్లఁ గాక భస్మము, గా నిన్నుం జూతునే వికారీ యనుడుం
దా నెదురుపలుక కంతర్ధానము వేసఁ జేసె నతఁడు ధరణీనాథా. 203

1 యకొంకంత కింత. 2 యిసి పొమ్మని పల్కి.

వ. తదనంతరంబ విపులుండు రుచిం బ్రబుద్ధం జేసెఁ బదంపడి దేవశర్మ వచ్చిన నాశిష్యోత్తముండు వినయాచారంబు నడపి యేకాంతంబున నమ్మునితోడ. 204

తే. నాకపతి యిచ్చటికి వచ్చి నాకతమునఁ, జిక్కువడి మది భయమును సిగ్గుగదురఁ
జనియె ననవుడు నాతఁడు సంతసిల్లి, యభిమతం బగువర మిచ్చె నధిపవర్య.

వ. ఇచ్చినం బ్రీతుండై యవ్విప్రులుండు విపులతపం బాచరించె దేవశర్మయు దేవేంద్రువలనిశంక దక్కి సుఖం బుండె నొక్కనాఁ డయ్యాశ్రమంబుచక్కటి చదల దేవాంగన యొకర్తు వోవ దాని చేతనుండి ప్రిదిలి భూరిపుష్పదామంబు.

ఆ. దివ్యపరిమళంబు నవ్యవికాసంబు, నుల్లసిల్ల వచ్చి యుర్విఁ బడినఁ
గాంచి రుచి యుదీర్ణకౌతుకచిత్తయై, దానిఁ బుచ్చికొనియె మానవేంద్ర.

వ. తదవసరంబున నంగాధీశ్వరుం డగు చిత్రరథుం డయ్యాశ్రమంబున కరుగుదెంచె నతని దేవియు రుచియుఁ దోడంబుట్టువు లగుటం జేసి నిజగృహంబునం గలిగిన యుత్సవంబున కతండు రుచిసహితంబుగా దేవశర్మం బ్రార్థించి పిలిచినఁ జంపానగరంబున కరుగుచుండి రుచి కైసేసి యద్దివ్యకుసుమదామంబునం గేశకలాపం బలంకరించికొనినం దత్సమాగమసమాచారంబు నడప తద్భగిని దదీయకుసుమపరిమళంబునకు నచ్చెరువంది. 208

ఆ. ఇట్టిసౌరభంబు నెన్నఁడు నెఱుఁగ ని,ప్పువ్వు లెచటఁ గలిగెఁ బువ్వుఁబోఁడి
యనినఁ గలిగె నస్మదాశ్రమంబున నని, పలికి దేవశర్మపాలి కరిగి. 209

వ. రుచి యప్పువ్వులకుం దనచెలియలు వేడుకపడుట యెఱింగించిన నమ్మహానుభావుండు విపులు రావించి యత్తెఱంగు దేటపడం బలికి యిట్టికుసుమంబులు గొని రావలయు నని పలికిన నతం డప్పువ్వులు గనినచోటు రుచి నడిగి చెప్పించుకొని గురుప్రభావంబును నిజతపశ్శక్తియు నూఁది యప్పని పూనిచనియె దైవికం బయి యచ్చట నెప్పటిచందంబుపుష్పదామం బున్నం బుచ్చికొనివచ్చునప్పు డొక్కయెడ నారీపురుషు లొండొరులచెట్టలు వట్టికొని చక్రభ్రమణభంగిఁ దిరుగుచుండి యొక ళ్లొకళ్లగతి యొప్పదని పలికి కాలువోడరితి కడువేగ తిరిగి తని వివాదంబు పుట్టె యం దొకం డే నట్లు సేసితినేనిం బరలోకంబున విపులునిచన్నగతికిం జనుదు నని శపథంబు సేసిన నమ్మాట వినుచు విపులుం డట సనంజన మఱియు మార్గంబున నార్వురు జూదం బాడుచుండ వారైన నొకం డట్లయొట్టిడిన నప్పలుకు నాకర్ణించి యత్తపోధనుండు చిత్తంబున విషాదంబు గదుర నేమిదోషంబు సేసితి నొకో యని విచారించి రుచిశరీరంబునందుఁ బ్రవేశించుట గురునకు నెఱింగింపమి గా నోపునని తలంచుచు నరుగుదెంచి యక్కుసుమమాలిక యొప్పించినం గైకొని యమ్మునివరుండు మఱఁదలికొసంగి సంతోషం బొలయించెఁ దదనంతరంబ తమయంత నున్న యవసరంబున నగ్గురుం డాశిష్యునితో ని ట్లనియె. 210

క. తెరువున నొకమిథునము జూ, దరులను గనుఁగొంటి నీ వధర్మము నీయం
దరసి కనినవారై పలికిరి వారల నెఱుఁగుదే యకల్మషచరితా. 211

తే. నీవు రుచిఁ గాచునప్పటినిపుణవృత్తి, నాకు నెఱిఁగింపకునికి యన్యాయముగఁ ద
లంచిరో కాక దానిఁ గల్మషము గాఁగ, నేను దలఁచిన శాప మీ నెట్లు నీకు.

వ. అప్పుని పాపంబు గా కుండ వరం బిచ్చితి నది మఱవు మమ్మిథునం బహోరా
త్రంబు లయ్యార్వురు ఋతువు లని పలికిన గురునిబోధంబునకు నాశ్చర్యంబు
ను బ్రసాదంబునకుఁ బ్రమోదంబునుం బొందుశిష్యునితో నతండు వెండియు.

తే. దినము రాత్రియు ఋతువులు మనుజుచేయు
సుకృతమును దుష్కృతంబును జూచు చుండుఁ
గాని యెంతరహస్యంపుఁగార్య మైన
నొరు లెఱుంగరు నన్నని యునికి మోస. 214

వ. అని మఱియును. 215

క. స్త్రీరక్ష సూక్ష్మ మీ వ, స్త్రైరూప్యున నైన వంశహీనత మర్త్యుం
జేరక యుండం దగఁ బరి, హారము సేసి తగి యేల యవగుణ మయ్యెన్. 216

వ. దాని తెఱంగు నా కెఱింగింప కున్న నేమి యనుఁడుఁ బలికె దేవశర్మ విపులు
నుల్లం బూఱడిల్లం జేసె నవ్వధూవరులును విపులుండును బుణ్యలోకంబులు వడ
సిరి పాండవాగ్రజా తెఱవల తెఱం గెఱింగించితి వారిరక్షించుటయు నిట్లరిది
యై యుండు నని చెప్పి భీష్ముండు 217

క. పలువురు క్రీడింతురు భూ, వలయాధిప యరయ మంచివారును గల ర
క్కులధర్మవతులకతమున, నిల నిరపాయత్వ మొంది యొసకం బెసఁగున్. 218

క. పాతివ్రత్యము గలిగిన, నాతి యనఁగ దైవ మన జనస్తుత వేత్తే
యాతతధర్మార్థసుఖ, ఖ్యాతులు సద్భార్యవలనఁ గాదే కలుగున్. 219

—— భీష్ముఁడు ధర్మజునకు గాంధర్వాదివివాహంబులతెఱం గెఱింగించుట. ——

వ. అనిన విని యజ్ఞనపతి జాహ్నవీనందనుతోఁ గన్యావరణప్రకారంబు విచార
ణీయం బైనకృత్యంబు దాని తెఱం గెఱింగింపవే యనుటయు నతం డతని కి
ట్లనియె. 220

క. కులమును శీలము విద్యయుఁ, గలవానిం బిలచి ప్రీతిఁ గన్నియ నీఁగా
వలయు నుదకప్రదానా, కలితంబుగ బ్రాహ్మకర్మగతి యిది యధిపా 221

ఆ. హోత్రమంత్రబుధులు గన్య పురుషుఁగోర, నత[illegible]స్వమీఁద నాసనేయ
నచల మగుపరస్పరానురాగము గని, ప్రమద మెసఁగఁ జేయుపరిణయంబు. 222

క. కన్నె మనంబును దనిసినఁ, గన్నియ యెవ్వానిఁ గోరు గాంధర్వం బా
యన్నె నతని కిచ్చుట వెల, వన్నుట యాసురము సూవె పౌరవముఖ్యా. 223

క. బలిమిమెయి వరుఁడు గన్నెకుఁ, గలవారిం బొడిచి కరము గ్రౌర్యంబున న
ప్పొలఁతుక దుఃఖింపఁగ వారలు వొగులఁగఁ దెచ్చికొనుట రాక్షసము నృపా.
వ. ఇట్లు సెప్పంబడునట్టి. 225
ఆ. అయిదు వెఱఁగులందు నారయ మూఁడువిధముల ధర్మకృతులు ధర్మపుత్ర
యాసురంబు రాక్షసాహ్వయంబును ధర్మ, దూరసంవిధానదూషితములు.
తే. మాతృపితృహీన యైనను భ్రాతృరహిత, భావ మొందిన నబ్బాల పరిణయార్థ
వరణమున కర్త గా దని కురుకులాగ్ర, గణ్య చెప్పుదు పరిణయకల్పవిదులు.
ఆ. ఆత్మజాతియందు నవులజాతులు రెంటఁ, గ్రమవివాహ మొప్పు బ్రాహ్మణునకు
ననఘ శూద్రవనితయందు నాతని కపత్యంబు గలిమి పాప మనియుఁ గలదు.
తే. రాజునకు రాజవంశజరమణి యైన, వెనుక వైశ్య వరించుట విహితవిధము
వైశ్యునకు శూద్రునకుఁ దమవంశములన, పరిణయంబు గాఁ దగు నరపాలవర్య.
వ. రాజునకు వైశ్యునకును శూద్రకన్యావరణంబు సేయుటయును గలిగి యుండు
నని చెప్పిన విని యక్కౌంతేయాగ్రజుండు శాంతనవుతో బ్రాహ్మణునకు శూ
ద్రజాతియందు భార్యాపరిగ్రహంబు సేయం దగు నని విందు నతనికి భార్యలు
మువ్వు రని నిర్దేశించితి రది యెట్లు గోయనుటయు నతం డమ్మహీపతి కిట్లనియె
ఆ. అనఘ విషము మైనయట్టి కార్యంబు వాటిలినఁ జూచి పెద్ద వలచి యైన
లోభమునను శూద్రఁ దా భార్యఁ గాఁ గొను, విప్రుఁ డధికపాపవృత్తిగామి.
వ. అవ్విధంబు నొక్కొక్కయెడం గల్గి దూష్యంబు గాక చెల్లునని చెప్పి వెండియు
క. ధరణీసుర రాజవణి, క్తరుణులకును విప్రువలనఁ గల్గినతనయుల్
గురునాథా ద్విజు లనఁగాఁ, బరఁగుదు రది లేదు శూద్రభామసుతులకున్.233
వ. అనవుడు ధర్మపుత్త్రుండు భూసురునివలన నాలుగుజాతులనాతులకును బ్రసూతు
లైనసుతులకు నతనిధనంబునందు భాగం బెట్లుండు నని యడిగిన. 234
సీ. విను జనమేజయ మనుజేంద్ర యమ్మేది
నీశ్వరుతో భీష్ముఁ డిట్టు లనియె
బ్రాహ్మణునర్థంబు పదిపాళ్లుగాఁ జను
నాలుగు బ్రాహ్మణీనందనుండు.
క్షత్రియాత్మజుఁడు భాగములు మూఁడును వైశ్య
తనయుండు రెండు శూద్రాతనూజుఁ
డొకపాలు గొనుటకు నొడయులు దువివాఁడు
వలచి పెట్టఁగఁ గొనువాఁడు గాని
ఆ. తండ్రితోడఁ ద్రివిధతనయులతోడను, దనదుభాగమునకుఁ బెనఁగి కొనఁగఁ
దగదు వారలకును దగదు నిర్దయతఁ ద, ద్దశమభాగ మీక తార కుడువ. 235

వ. అనిన విని పాండవాగ్రజుండు దక్కినవర్ణంబులవారిధనంబు లెట్లుగాఁ గలయవి
సెప్పుమనుటయు ననిమిషనదీనందనుం డతని కిట్లనియె. 236

సీ. క్షత్త్రియుధనము భాగము లెనిమిది సేయ భూపాలవైశ్యుల పుత్త్రికలకు
శూద్రపుత్త్రికకును సుతులైనయట్టివారోలి నాలుగుమూఁడు నొక్కటియును
గొనువారు పాళ్లలు కురుముఖ్య వైశ్యునిసొమ్మున వైశ్యకు సూనుఁ డైన
యతఁడునాలుగునుశూద్రాత్మజుఁడొకటియుఁగాఁగనైదుగనంశకములుగొండ్రు

ఆ. పెనఁగి కొనఁగఁ దగమి వినుశూద్రకొడుకున
కెందుఁ గలదు వాని కీక కుడువఁ
గామియును సమంబ రోగుజాతులవారి
కయిన నిట్లు దెలియ ంశకృతులు. 237

తే. ఆలు నిజజాతియ ూద్రాలి కెల్ల
సమములుగఁ డు భాగముల శూద్ర
తనయు ెఁ దండ్రిధనము
ధర్మ ధర్మతనయ. 238

వ. అని ియు. 239

క. విను వ్యకవ్యములు మజ్జనభోజనములును విప్రజాతివనిత దాఁ
బని య నడపునది య, ప్పనులకుఁ బెఱసతులు గామి బ్రాహ్మణుఁడు నృపా.

భీష్ముఁడు ధర్మజున రసాదిపుత్త్ర భేదంబు తెఱంగు ెప్పుట.

వ. అనిన విని యుధిష్ఠిరుండు. 241

క. కొడుకులు బహువిధు లని యొప్పుడు విందును వారితెఱఁగు పురుషవరా యే
ర్పడఁ జెప్పవలయు నాకని, యడిగిన గాంగేయుఁ డిట్టులను నాతనితోన్. 242

తే. పరమసంస్కృత యగునాత్మ భార్యయందు
ధర్మవిధిఁ గలిగించిన తనయుఁ డనఁగ
దాని యౌరసుఁ డనునభిధాన మొప్పఁ
బరఁగు నుత్తముఁ డాతఁడు ప్రథముఁ డధిప. 243

తే. తనవరునకు నిచ్చిన తనదుదుహిత, గనినపుత్త్రు నయ్యిరువురు వినఁగ నియ్యఁ
కొనఁగ వీఁడు నాకొడుకనఁ గొడుకువాని, పేరు పుత్త్రికాపుత్త్రుండు పౌరవేంద్ర.

తే ధర్మపథమునఁ బనిచినఁ దనదుపత్ని, యర్హపురుషసంగతిఁ గన్నయాత్మజుండు
క్షేత్రజుం డనఁగా నిజపుత్త్రభావ, మొందు ధర్మప్రపంచాభినందితాత్మ. 245

క. జననీజనకు లుదకదా, ననిరూఢము గాఁగ నిచ్చినం బడసినవం
డనుపేరు [1]దత్త్రిముం డని,మునిజనములు సెప్పుదురు విమోహావిదూరా. 246

ఆ. తల్లిఁ దండ్రి బాసి తనయంత నెచ్చట, నేనిఁ దిరుగునట్టివానిఁ జూచి

---

1 దత్తకుండన.

యాత్మసదృశుఁ డైనయాత్మజుఁ జేసికొనంగఁ గృత్రిముం డనంగఁ బరఁగు.
తే. ఎవ్వనికిఁ బుట్టెనేనియు నెఱుఁగకుండ, నొక్కనికి బరభార్యయం దుదయమైన
సూనుఁ డాభార్యగలవానిసుతుఁడు వాని, పేరు గూఢజుఁ డనఁబడుఁ గౌరవేంద్ర.
క. విను తల్లిదండ్రు లొల్లక, తనయుని విడిచిన నొరుండు దనకుఁ దనయుఁ గాఁ
గొని పెంచిన నపవిద్ధనాముఁ డగు వాఁడు విమలధర్మప్రవణా. 249
ఆ. పెండ్లిగాక మున్న పితృగృహంబునఁ గన్య, సూనుఁ గనిన వినుము దానిఁ జేసి
కొనినయతని కతఁడు కొడు కగుఁ గానీన, నామకమునఁ బరఁగు నరవరేణ్య.
క. విను గర్భిణి యగు టెఱుఁగక, యును నెఱిఁగియుఁ బెండ్లియైన నుదయించిననం
దనుఁ డావరునకుఁ గొడు కగు, జననాథ సహోఢుఁ డనఁగ జనుఁ డండ్రు బుధుల్.
తే. విభునిఁ దాను వొలంగినవెలఁది విభుఁడు
విడిచిన సుమధ్యమ విధవ యయిన
తాత్వరత నెవ్వనికిఁ గనఁ దనయుఁ డాతఁ
డతనికొడుక పౌనర్భవుం డనఁగఁ బరఁగు. 252
క. జననీజనకులు లేమి,న్నను వారలు దన్ను విడిచినం దాస
దనయుఁడుగ నొరుల కిచ్చిన, ననఘా యాతండు సను స్వ న్. 253
ఆ. తల్లిదండ్రు లమ్మఁ దనయుఁ గా నొక్కఁడుఁ, డాత్మసదృశజన్ముఁ డైనవాని
విలిచికొనినఁ బొందువేయమహాత్తర, యనుక్రమారుఁ గ్రీతుఁ డండ్రు బుధులు.
క. అని భీష్ముఁడు వెండియు ని, ట్లను నాఁ న్నిరువురును ధరాధిప యోగ్య
త్వనిరూఢు లెల్లకర్మం,బున కౌరసుఁ డందులోన ముఖ్యుం డరయన్. 255
ఉ. వానిన పోలు నండ్రు బుధవర్యులు కౌరవనాథ పుత్రికా
సూనునిఁ దక్కనీ వినినసూనులు యోగ్యత గాంచు రుత్తమం
బైనకులద్వయంబును సమాగతమై విధివత్ప్రయోగతా
నూనత గల్గెనేని నిగమోదితకర్మకలాపయుక్తికిన్. 256

చ్యవననహుషసంవాదం బనునితిహాసము.

వ. అనిన విని ధర్మజుండు సంవాసంబునను దర్శనంబునను బుట్టెడిస్నేహంబు లెట్టివి
వానిని గోవులమాహాత్మ్యంబును నెఱుంగ వలతుం జెప్పవే యని యడిగిన న
ప్పాపమితేనికి భీష్ముం డిట్లనియె. 257
సీ. చ్యవనుని నహుషుని సంవాద మితిహాసమై చెల్లు జగమున ననఘ నీకుఁ
దానిఁ జెప్పెద విను దాన నీయడిగిన యర్థముల్ దెలియు మహాత్ముఁడైన
భార్గవచ్యవనుఁడు భాగీరథీయమునలు గూడినెడ కేఁగి యలఘునిష్ఠఁ
గ్రుంకి సుస్థిరుఁడయి కూర్చుండి యతులసమాధిపరుం డయి మత్స్యకులము
ఆ. దనదుచుట్టు మెలఁగఁ దనువునఁ జెందంగ
మారుకొనఁగఁ గృపయు ముదముఁ గదుర

భావవృత్తితోడఁ బంద్రెండువర్షము
లుండె నట్టు లుండ నొక్కనాఁడు.

క. జాలరులు వలల నచ్చటి, మీలఁ దిగుచు చుండి యయ్యమేయోగ్రతప
శ్శీలునిఁ గూడఁగఁ దిగిచి భ,యాలోలమనస్కు లగుచు నమ్మునిఁ దెలిసిన్

ఆ. చాఁగి మ్రొక్కి తప్పు సైఁపు మెఱుంగమి,నింత పుట్టి సంయమీంద్ర
బరమకరుణఁ జూచి పనుపుము దీనికి, నేమి సేయువార మింక

క. జలచరములపై నర్మిలి, గలిగెడుమదిఁ దాల్చి చేర్చి కారుణ్యవ
యలమీఁద నించు కేనియు, నలుక వొడమ నీక యుండె

వ. ఏటిదరికిం దిగువంబడినమీలదెస వారికిం జూపి వారితో

తే. వీనితోడిసంవాసంబు మానసమునఁ, జాల నర్మిలిఁ బెని
గూడఁబ్రాణంబువిడుచుటగూడదంద్రె, జనులు గాఢ

వ. తగినతెఱంగు సెప్పెద వినుండు.

క. ఇమ్మీలను నన్నును మీ, రమ్మికొనుఁడు సేయు
ఘ్రమ్మున నహుషుకడకుఁ జని, యమ్మునితెఱఁ

వ. చెప్పిన భయంబును సంభ్రమంబును బెనంగ
సహితంబుగా నప్పరమమునిపాలికిం జను దె
బోయలు సేసినయపరాధంబు నేమిభఁ
యాళుం డిట్లనియె.

క. బోయలు నిజకులధర్మము, సేయుట
రాయాసపడిరి వీరికి, నాయొడలికి

క. అనుటయు మునివరుమనమునఁ,
జనపతి [1]గిరాతులకు నిం, దని

వ. పనిచిన నప్పలుకులు విని య
కనవుడు నప్పుడమితేఁడు
య యాడిన నారాజు ల
నతండు కోటి యిమ్మని

క. తల విసరి వెల దగఁగ
రల కిల సగ మిచ్చె

ఆ. రాజు దనదుపకలర
నీవు మంత్రివరుఁ

వ. అనిన విని విపా
నేమి సేయువా

---

1 కైవర్తుల

సంయమి సను దెంచి వారలతో మీరు చింత విడువుఁ డే నిమ్మునిపతిమూల్యం
బు నిశ్చయించెద ననుటయు నయ్యవనీవిభుం డప్పరివారం బింతటితో నాపత్ప
రాధి మునుంగ కుండునట్లుగా నన్నుం గావవే యనుపలుకు వలికిన నతం
కిట్లనియె. 272

బ్రాహ్మణులకును గుల మొకండ
రెండు దెఱఁగులు గా నొనర్చె
గ్వంబు గారణ మఖిలమంత్ర
మపరంబు భూవర్య. 273

ం బగు, నవనీదేవునకు మూల్య మని వాక్రువ్వ
శ్రీధవ గోవును నట్టి దగుటఁ దగునది యొసఁగన్. 274

పతి సంయమిసమీప
ననుఁ గృపార్ద్రి
దేహమునకు
రి కైన. 275

డు వికచముఖుఁ డగుచు ననుగుణమూల్యం
గుకులముఖ్యుఁ డిట్టు లను నహుషునితోన్.
వసుధాధీశ వినుము హోమవిధాన
నకుఁ బూజ్య మమరుల కైనన్. 277

పెంతయు మేలు గోవు ని
బోయ లక్ష్మి నె
వ్రుఁ జేరి మమ్ముఁ గ
టి విన్నవింతుమే. 278

ఘుఁ గావు మకుటికమునం
మనము నార్ద్రితఁ బెనుపన్.

280

281

న దళముకొనఁగ
భార్గవుం డెల్ల వినఁగ.

283

నాకలోకంబునకుఁ బోవ నహుషనృపతి
సపరివారంబుఁ గాఁగ నాశ్చర్యపూర
మగ్నమానసుఁ డయి యుండె మానవేంద్ర.

వ. అప్పుడు.

క. చ్యవనుఁడు గవిజాతుఁడు న, య్యవనీశ్వరుఁ బిల్చి వరము లడుగుమ
దివిరితి మనుఁడు నతఁడు మీ, [1]యవిరళసంప్రీతికంటె నర్థము గ

తే. అనిన విని యగ్గలం బైనయాదరమున, వా గుధర్మపరత్వంబు
వైభవము నయ్యెడుమ నీకు వంశపావ,నాత్మ యనుచు నంత

క. మది నద్భుతంబుఁ బ్రమదముఁ,బొదలఁగ నమ్మునులమహి
దదనంతరంబ పతి నిజ, సదనమునకు నెల్లజనులు సమ్మ

వ. అని చెప్పి భీష్ముండు.

క. వినిపించితి సంవాసం,బున దర్శనమునను జిత్తమున
హానిరాక గల్గుటయు గో,వునందుఁ గలగౌరవము

చ్యవనకుశికసంవాదం బనునితిహా

వ. అనిన విని యక్కురువంశవర్యుం డాధర్మధుర
గుతూహలం బెప్పుడుంగల్గి యుండు నుద
బునం జిత్రతరపాత్రచరిత్రుం డగుపరశ
క్షత్త్రియత్వమహాక్షలం బైనకుశికకు
విశ్వామిత్త్రుం డుదయించుటయును
యుఁ గొంతవింతి నిస్సంశయంబు
నత్తెఱం గెఱింగింపవే యను
నాగ్రజాతోడం జ్యవనకుశికస
త్సంశయంబు వాయుఁ జ్యవ
గా సంకరంబు గలుగఁ గల
తం బాపాదింపం గోరి కుశి

క. భార్యాసహితముగా న,
చ్ఛర్యాపూర్వముగ

క. పూజితునిఁ జేసి యత
భార్జిష్ణుఁడ వైభ

క. ఏనును భార్యయు
శ్లానం బెంపుం

1 యవిరళసం,

చ. అన విని యమ్మునిప్రవరుఁ డాతని కిట్లను రాజ్యకాంక్ష నా
మనమున లేదు సద్వ్రతము మానితవృత్తిఁ జరించువాఁడ నై
...నవర వచ్చినాఁడఁ బరిచారము నీవును నీదుపత్నియుం
...కొని చేయఁగా వలయుఁ గోరిక యింతియ తీర్పు మోపినన్. 295

విని యాదంపతులు ముదమ్మునం బొదలి యట్ల చేయువార మనిరి
...కంబ. 296

...ంతరసదనమునకుం గొని విభుండు నాతియుఁ దానుం
జని హృద్య మ్మగునొక చోటు సూపి యాతనితోడన్ 297

...ందు మని పల్కి మృదులత
...బు నచటఁ
ప్రీతి నొనర్చెద
...గ్గొని. 298

...రగిరి గడచనినం గాలోచితకృత్యంబు లాచరించి
బడిగిన నమ్మహీపతి మహితభోజనంబున నతనిం
299

... నిద్ర, నిద్రవోదు నేను నృపవరేణ్య
...ాచరణంబు లొత్తు చునికి నాకుఁ బ్రియము.
...వర్య నన్ను బోధింపకుఁ డీ
...డయ్యె వారుఁ దద్దయుభక్తిన్ 301
...లొత్తు

302

...శన మేల్కని. 303

...తులును బరమశ్రాంతా
...ము సరకు గొనఁ డవ్విధమున్.

...వెడలి పోయి పోయి
...సతియు మూర్ఛపాలువడిరి
...రికి నేతెంచి గృహా
...ముసీశ్వరు సెజ్జన్. 306

...భార్గవు నట్లు గాంచి
...గు లొత్తు చుండ
307

సీ. అతఁడు త్రైలోక్యంగ మడిగినఁ బతి గమ్మనూనియ దెప్పించి మేను శిరము
నభ్యక్తములు సేయ నమ్ముని నెడ నాడి యంతర్హితుం డయ్యె నపరఘటికఁ
దోఁచి వికారంబు దొడరక యున్న రాజును దేవులను గని సుముఖుఁ డగుచు
నాచరితస్నానుఁ డగుటయు వారు మహార్హంబు లగువివిధాన్నపాన
ఆ ములు ఘటించి నుడువఁ బిలిచినఁ జని వాని
నెల్లఁ గాంచి యెక్కడేనిఁ బోయె
వార లడలు గదుర నూరక యుండి రా
పగలు రేయుఁ గురునృపాలవర్య. 308
వ. ఆ భృగువంశవరుండు. 309
సీ. వేగినఁ బొడసూపి వేగంబ యరదంబు వన్నింపు నీవు నీభామినియు వ
హింపఁగా రథికత యొప్పఁగఁ గాంచనరత్నగోహయములయాచకులకు నిచ్చు
చును జనవలయు నా కనుడు భూపతి దేరు సమకట్టి దాఁటఁ [1]జామ దాను
వలపటఁ బూని యావస్తువు లెల్లను గొని వచ్చి యీ మంత్రి జనులఁ బనుప
తే. నెక్కి వారల నాసంయమీశ్వరుండు
నిశితతర మగుమునికోల నెత్తు [2]రొలుక
మోపుచును దీనకోటికి నాపదార్థ
చయము నెడ నెడ నొసఁగుచుఁ జనుచు నుండె. 310
వ. పెక్కుదినంబు లాహార నిద్రలు లేమి డప్పిఁ దూలు నమ్మహీపాలు నమ్మహిషి
నమ్ముని ములుకోలపోట్ల నట్లు పూచినమోదుపులచందంబు నొందిం [illegible] జూచి
జనంబు లల్లన తమలోన నిష్ఠతపోమహిమయుంగలదే యిది యన్యాయ్యం బని
యలుగను దగవు వలుకను దేతెచూడను రా దయ్యెడు నీవంపశులధీరత్వంబును
నిష్ఠాపరత్వంబును నింత యొప్పునే దుర్వహం బగుభారంబు నిర్వికారు లయి
వహించుచున్నవా రనుచు నుమ్మలించుచుఁ బరివేష్టించి చనం జ్యవనుండు
పురంబు వెడలి వారిమనంబుల వికారంబులు గానక మచ్చెరువును మెచ్చును [illegible]
బెనంగొనుహృదయంబుతో నరదంబు డిగ్గి వారలశిరంబులం [illegible]
విడిచి శరీరంబులు గరంబున సంస్పర్శించి యజ్ఞనంద [illegible]
డస్సితి గదే వరం బిచ్చెద వగవు దక్కి పురంబున [illegible]
వనంబున వ్రతచర్యాశేషంబు నిర్వహించెద నీవు [illegible]
నాకడకుం జను దెమ్ముని పలుకుటయుఁ నాకు వగ పెక్కడి
క. తనతనువు వనితమేనును, గనుఁగొని యచ్చెరువు ముదన
మ్మునితో భవత్ప్ర[illegible]భావముఁ గొనియాడఁగఁ దరమె మా
వ. అని వొడియు.
తే. శ్రమము లేదు ప్రతోదవ్రణములు లేవు

1 సతియుఁ దాను. 2 దురుల.

నాతియును నేను నెలజవ్వనంబుఁ గంటి
మిది మహాద్భుతతర 'మందు మే భవన్మ
హానుభావత్వ మేమి సేయదు మునీంద్ర. 314

వ. అని సవినయంబుగాఁ దానును దేవియు దండప్రణామంబులు సేసి యాసం యమివరు వీడ్కొని సాద్భుతచిత్తు లైనసకలజనులుం బరివేష్టింపఁ బురంబుఁ బ్రవేశించి ప్రమోదమయమూర్తు లగుచు దివసవర్తనంబును రాత్రిచర్యయుం గడపి సూర్యోదయం బగుటయు. 315

క. వారలు ప్రాతస్సమయా, చారంబులు నడపి భక్తిసంపద లొదవం గారవమున మునినిర్ది, ష్టారణ్యమ్మునకుఁ బోయి రవనీనాథా. 316

ఆ. అచట మణిమయంబు నతిసుందరము దివ్య, సదననిభము నగువిశాలరమ్య హర్మ్య మున్నఁ జూచి యచ్చెరు వందుచి, త్తములతోడఁ జనఁగ దానిచుట్టు.

చ్యవనుఁడు దనయోగబలంబునఁ గుశికునకు నాకలోకంబు సూపుట.

సీ. స్వాధ్యాయసంగీతసాహిత్యవర్తనమాననీయము లగుమండపములుఁ
గోకిలశుకభృంగకులనాదముల నభిరామంబు లైనయారామములును
హంససారసరవాత్యంతమనోజ్ఞంబు లై సొంపు మిగులుపద్మాకరములుఁ
జారుమయూరకేకారుతకలితంబు లగుచు నొప్పారుక్రీడాచలములు

తే. వీనులకుఁ జూడ్కులకు నింపు వెల్లిగొల్ప
నేర్పు గలిగిన విభవంబు నెఱయ మెఱయఁ
గరము విలసిల్లు చునికి నాకంబు వేడ్క
నయ్యెడకుఁ గాఁపు వచ్చిన యట్టు లుండె. 318

క. సురలును గంధర్వులు న, ప్సరోనికాయములు వివిధ సరసవిహారా దరలీలల నం దెడ నెడఁ, జరించుచుండిరి నితాంత సమ్మోదమునన్. 319

తే. అవ్విధంబున కారా[illegible] నంగనయును
మనము లద్భుతరస[illegible]న మునుఁగు చుండఁ
[illegible] యిది నిక్కమ కానినాఁడు
[illegible]ర మగునె యిట్లు. 320

321

[illegible] లో[illegible]త్తర మగునట్టినాకమొకొ తనువులతో
[illegible], నిక్కెఱుఁగున సంభవించె నిచ్చోటు సొరన్. 322

[illegible]యహర్మ్యంబు సొచ్చి యందు మణిమయపర్యంకంబునం బవ్వ
[illegible]ప్పరమమునిం గని రపరక్షణంబున నతం డంతర్ధానంబు సేసె
[illegible] మేడయు మున్ను గన్నయశేషవిశేషంబులును నదృశ్యంబు
[illegible]రు నిట్టట్టు మెలంగి యక్కాన నొక్కెడ గౌశబృసీసమా

,హానుభావంబు నే మన నగు మునీంద్ర.

సీనుండును జపపరుండును నైనయాసంయమివరు నాలోకించి రట్లు గాంచి
భూవిభుండు భార్యతో ని ట్లనియె. 323

తే. ఉవిద మునియోగబల మిట్టు లుండునే య
నూనరాజ్యంబు సులభంబు మానవులకు
బ్రాహ్మణత్వంబుఁ దపము దుర్లభము దపము
కలిమిఁ జేయుచు నున్నాఁడు వలసినట్లు. 324

చ. అనునెడ నిందు రం డని సమాదర మొప్పఁగ వారిఁ బిల్చె న
మ్ముని [1]నరనాథుఁడుఁ౯ సతియు మోడ్చినచేతులతోడఁ జేరఁగాఁ
జని ధరఁ జాఁగి మ్రొక్కుటయు సంయమి దీవన లిచ్చి [2]రాజునా
ననమున సుప్రసన్ననయనప్రభ పర్వఁగ నెమ్మి ని ట్లనున్. 325

ఆ. మనసు నింద్రియములు మనుజేంద్రయింత వ,శ్యంబు లగునె నీకు నరయఁ గీడొ
కింత యైన లేదు సంతస మందితి, నిత్తు వరము వేఁడు మెద్ది యైన. 326

క. అనిన విని యగ్నికల్పుఁడ, వనఁ జనునీమది ప్రసన్న మగునట్టులు గా
మునిజనవంద్యా కొల్వం, గనుకంటను మిగుల మేలు గలదే కోరన్. 327

వ. అని పలికి కుశికుండు వెండియు. 328

తే. ఒకటి యడిగెదఁ గృప చిగురొత్తఁ జెప్పు
వలయు మీరు మాయింటికి వచ్చి యొక్క
ప్రక్క క్రిందుగ నిరువదియొక్కదినము
లనఘ నిద్రించి తది మొద లైననీదు. 329

క. చరితం బద్భుతము మునీ,శ్వర దీనికిఁ గారణము విచారమున కగో
చర మెఱిఁగింపు మనుడు నా, ధరణీవల్లభునితోఁ దపతం డి ట్లనియెన్. 330

వ. సురలు మునులు సురజ్యేష్ఠుం గొలిచి యుండం బ్రసంగవశంబున నప్పరమేష్ఠి వారలతో భృగుకుశికవంశంబులకు బ్రహ్మక్షత్త్రంబులు దడంబడి సంకరంబు వాటిల్లు నని చెప్పె నప్పుడే నచ్చట నుండి వినుటం జేసి యాసంకరంబున కోర్వక మీయన్వయంబు నిర్మూలంబు సేయువాఁడ నయి వ్రతంబునెపం బిడి భవద్గృహంబు సొచ్చి యిన్నిపోకలం బోయితి నలసి డస్సి యెప్పుడేని మీర లడ్డ మాడుదు రప్పుడ శపింతు నిట్టిద నాయెత్తికోలు మీయందు ధైర్యహానియు శోకంబును గోపంబును లేమిని మెచ్చి వరం బిచ్చియుం దనివి సనక తనువుల తోడన మీరు నాకలోకం బాలోకించునట్లుగా నీగంగాతీరంబున సంఘటించితి దానిం గని నరేంద్రత్వంబు దెస నుదాసీనభావంబు నొంది బ్రాహ్మణ్యంబు నందు సస్పృహుండవై తది యెఱుఁగుదు నీకు మూఁడవవాఁడు బ్రహ్మతేజోదీప్తుం డయి జనియించు వరంబు వేఁడు మనుటయు నమ్మానవపతి దీనికంటెను గడచినవరంబునుం గలదే మదీయసంతానంబు బ్రహ్మత్వప్రాప్తమహాత్వనిరూ

1 యవనీశుఁడుఁ౯. 2 దఁ దా నిట్లనియెఁ౯.

ఢంబును గాఢధర్మతత్పరంబునుం గా ననుగ్రహింపు మనిన నమ్ముని యట్ల యయ్యె
డు మూఁడుమః నీదుమనుమండు త్రిలోకపూజనీయుండని పల్కిన నప్పతి వాఁ
డేమికతంబున బ్రాహ్మణుం డగు నత్తెఱం గెఱింగింపవే యనవుడు నత్తాప
సోత్తముండు విను మస్మద్వంశంబున ఋచీకుం డను వాఁడు జన్మించి నీతనయుం
డైన గాధి యనియెడు వానిపుత్త్రి గార్యఁగాఁ బరిగ్రహించు నత్తపోధనుండు దన
నందనుం డగు జమదగ్నియందు సమస్తధనుర్వేదంబును నావహించు నవ్విశే
షంబు తత్పుత్త్రునందు ఫలియించు నది యంతయు సకలక్షత్త్రియక్షయకారియైన
దైవంబుకృత్యంబు దానివలన ఋచీకగాధివధూజనానుష్ఠానపరివర్తనంబు గలు
గునది కారణంబుగా నుగ్రక్షత్త్రధర్ముం డగు పరశురాముండు జమదగ్నికిం బరమ
బ్రాహ్మణ్యగణ్యుం డయిన విశ్వామిత్త్రుండు గాధికి జనియింతురు బ్రహ్మపలుకు
సత్యంబ యుష్మదన్వయంబు భార్గవకులసంబంధంబున జనశ్లాఘనీయం బయి
వెలయం గలయది యేను దీర్థంబునకుం జనియెద నీవు సుఖివై యుండు మని
చెప్పుటయు నప్పుడమితేఁడు భార్యాసహితంబుగ సవిశేషవినయం బగు
వందనం బాచరించి వీడ్కొని చనియెఁ జ్యవనుండును నిజేచ్ఛం జనియె నిది
పరశురామ విశ్వామిత్త్రజన్మప్రకారంబు. 331

భీష్ముఁడు ధర్మజునకు దానవిశేషముల నెఱింగించుట.

క. అని కురుపితామహుండు సెప్పిన విని ధర్మాత్మజుండు ప్రియ మందుచు నా
తనితో దానవిశేషము, లనఘా యెఱిఁగింపు మనుడు నతఁ డి ట్లనియెన్. 332

సీ. కాంస్యపదోహయుఁ గాంచనచారుశృంగయు ధవళాంబరకలితయును స
దక్షిణయును నయి తగుగోవుఁ బాత్త్రత్వభవ్యవిప్రునకు సద్భక్తితోడ
నిచ్చిన దానికి నెన్నిరోమము లన్ని దివ్యవత్సరములుఁ ద్రిదశలోక
మున వసింతురు కులంబునయేడుదరముల జనముల సుగతికి ననుతు రధప

ఆ. కన్య భూమి గృహము గనక మన్నము జల, మంబరంబు శయన మాసనంబు
వాహనంబు విప్రవరునకు నీగి లోకములు రెంట సౌఖ్యకారి యండ్రు. 333

క. అనిన విని పాండవాగ్రజుఁ, డనఘా యిన్నింటికంటె నధికం బగుదా
ని నెఱింగింపు మనుడు నజ్జనపతి కిట్లను నతఁడు ప్రసన్నాత్మకుఁ డై. 334

తే. అర్థి గోరినవస్తువు లర్థితోడ, నీగి యెల్లదానములకు నెక్కుడరయ
నఖిలభూతమ్ములకు నభయంబు నిచ్చు, టంతకంటెను మే లందు రార్యజనులు.

వ. అని చెప్పి విను మని మఱియు ని ట్లనియె. 336

తే. వీరశయనంబు మేలండ్రు వీనికంటె, మఱియుఁ గొన్నింటికంటెను మనుజనాథ
దానముల కావు వెదకిన దానిఁ బోల, లేవు పుణ్యకర్మములలో నేవి యైన. 337

వ. అనుటయు ధర్మజుండు దమ్ములదెసం గనుంగొనిన వార లతనిచిత్తం బెఱింగి
రణమరణస్తుతి సేయ నతండు సమరంబునం జచ్చినబంధుమిత్త్రజ్ఞాతిజనంబుల

వలనిశోకంబు వదలి వాహినీనందను వాక్యంబు లభినందించె నా దేవవ్రతుం
డు వెండియు. 338

క. అరి యైన దీనుఁ డై తను, శరణం బని వేఁడినం బ్రసన్నాత్మత న
ప్పురుషునికోరిక దీర్చినఁ, బురుషోత్తముఁ డందు రతనిఁ బురుషవరేణ్యా. 339

క. అడుగక యున్నను నాలిం, గొడుకుల రక్షింప లేక కుతిలపడుచు నె
వ్వఁడుఁ బేదతనము గలవరు, నెడ రుడుపఁగ వలయునది మహితగుణ మనఘా

క. నిజదారరక్షరులు సంతత, యజనరతులుఁ గామరోషహంతలు నగుస
ద్ద్విజుల నరసి ధన మిచ్చుట, త్రిజగత్పూజ్య మగు నండ్రు ధీరవిచారా. 341

వ. అనినం బాండవాగ్రజుండు యాచనాయాచనంబులలో నెయ్యది దానార్హం
బగు నని యడిగిన నతనికిఁ బితామహుం డి ట్లనియె. 342

చ. అడిగిన నిచ్చుకంటెను నయాచకుఁ గాఁగ నెఱింగి యిచ్చు టె
క్కుడుఫల మిచ్చు దానవిధిలోవిద వేఁడుట సావు వేఁడఁగాఁ
బడు టది పెద్దసావు దగు ప్రార్థన పూర్ణము సేయునాతఁ డా
యడిగినవానిఁ దన్నును దయారతిఁ గావఁగఁ జాలువాఁ డగున్. 343

వ. అనిన విని యుధిష్ఠిరుం డతని కి ట్లనియె. 344

క. దానము యజ్ఞక్రియ నాఁ, గా నతులితధర్మవిధులు గల వందు ధరి
త్రీనాథోత్తమ యధికఫ,లానూనం బై వెలుంగు నది యెయ్యదియో. 345

వ. విన వలతుం జెప్పవే యని యడిగిన నయ్యనిమిషనదీనందనుం డప్పాండునంద
నాగ్రజున కి ట్లనియె. 346

ఉ. భూసురకోటికిన్ వినయపూర్వముగా ధనధాన్యగోమణి
క్ష్మాసలిలాన్నముఖ్యములు సమ్మతి నీగి సుయజ్ఞ మాసనో
ద్భాసితసత్క్రియన్ నడపు భవ్యుఁడు యజ్ఞములుం దపంబులుం
జేసినపుణ్యముం బడయుఁ జేయుము దానము లోపి నిత్యమున్. 347

క. అనవుడు నాతనితో ని,ట్లను గుంతీతనయముఖ్యుఁ డనఘా పెక్కుల్
వినఁబడు దానము లధికం,బునఁ దగియెడుదాన మెద్ది యన్నిటిలోనన్. 348

వ. అని యడిగిన నయ్యాపగాసూనుం డమ్మానవపతి కి ట్లనియె. 349

భూదానమహిమాభివర్ణనము.

క. దానము లన్నిటికిని భూ,దానం బెక్కుడు సమస్తధాన్యములుఁ బ్రభూ
తానేకవస్త్రధనర,త్నానూనత్వమును భూమి నవుటకతమునన్. 350

క. కనకము రజతము వస్త్రం,బును ధాన్యము వివిధరత్నములు నిచ్చినయ
వ్వినుతఫలంబుల నెల్లను, గను నుత్తమభూమిదానకర్త నరేంద్రా. 351

సీ. భూమి కెంతాయువు భూదానకర్తయు నంతకాలము సుఖ మందు చుండు
నమరలోకంబున నల్ప మైనను భూమి యిచ్చిన బహుభూమి యేలు నతఁడు

రాజు విశేషించి రణమృతి యొండెను భూదానకర్తృత్వపుణ్య మొండెఁ
బడయంగవలయుఁ బాపఁగ నోపు బ్రహ్మహత్యాదిపాతకముల నైన భూమి
తే. దాన మెంత పాపాత్ముచే నైన భూమి
గొనినఁ గల్మష మొందదు వినుము మహిత
మైనభూదానవిధియును నశ్వమేధ
[1]యాగమును సదృశంబు లం ద్రాదిమునులు. 352
క. దారిద్ర్యముచేఁ గుందుచు, నేరిని నడుగంగఁ బోవ కెంతయుఁ గృశతం
గూరినవిప్రున కుర్వర, వారనిదయ నీగిఫలము వాగ్గోచరమే. 353
తే. యాగకర్తయు శాంతుండు నైనయట్టి, విప్రుఁ బ్రార్థించి యైన నుర్వీప్రతిగ్ర
హంబుసేయించు టత్యధికంబు భూమి, దానవిధివిశేషంబులలోన నెల్ల. 354
క. విను మర్త్యుఁ డైనవిప్రున, కనఘా గోచర్మమాత్ర యగు మేదిని ని
చ్చినఁ బోనియట్టిపాపము, నినుపాడుపునఁ జెడనితమము నెందును గలవే. 355
శ. ఆజిప్రాప్తమృతులు గురు, పూజకులును మఱియు నెట్టి పుణ్యాత్మకులుఁ
రాజోత్తమ భూదాన, భ్రాజిష్ణునిఁ బోల రం డ్రు పరమమునీంద్రుల్. 356
వ. అని చెప్పి భీష్ముండు వెండియు ని ట్లను భూదేవి జనులకు హితంబుగా నానతి
చ్చినవాక్యంబులు భూగీత లనం బరఁగు వాని విని పరశురాముండు భూదాన
పరుం డయ్యె నని విందుము పాండవాగ్రజా యవి నీ వాకర్ణింపుము. 357
క. నను నిండు రెండులోకము, లను జెడనియశస్సుఖంబులం బడయఁగ గో
రినయ ట్లయినను దీనికి, నెన లేవు సుఁడీ తలంప నేధర్మములున్. 358
చ. ఇతరులదానమేనిఁ దమ యీగియయేనిని నన్ను మార్తురే
మతి నరకాధివాసగతి మాన్పఁ దలంచుట గల్గినన్ సమం
చితముగ భక్తి నిచ్చుట కుశీలత మార్చుట నాకు హర్షభా
సితయుఁ బరాభవవ్యథయుఁ జేత సుఁడీ యిదె చాటి చెప్పెదన్. 359
క. వినుఁ డుభయలోకముల మే, లొనరింతుం గీ డొకింతయును నిలువఁగ నీ
క నిరాసంబు నొనర్తును, నను నిచ్చిన నెట్టిదుర్జనములకు నైనన్. 360
వ. అనియె నని యవ్వాక్యంబు లుపన్యసించి దేవవ్రతుం డన్నరదేవోత్తమునకు
మఱియుం జెప్పు నవ్విషయంబున నింద్రుం డడుగ బృహస్పతి సెప్పినవచనం
బులు వినుము చెప్పెద. 361
ఆ. భూమి రత్నగర్భ పురుహూత యటు గాన, కలుగు భూమిదాన కర్త యైన
వాని కశ్వహస్తి వనితాదిసర్వర,త్నములు నిచ్చునట్టి యమితఫము. 362
క. వసుదాయిని యైనవసుధ, నొసఁగినతనిఁ దన్ను తన్ను యొసఁగె నినుచు సం
తసపడు భూతము లన్నియు, నసమానము భూమిదాన మమరాధీశా. 363
క. విను రాజులకు నవశ్యం,బును జేయఁగ వలయు నధికభూదానము రా

1 యాగమునకు సదృశమందు రాదిమునులు.

జనువాఁ డఘముల కాకర, మనఘా యది దక్కనొంట నది వ్యయమగు నే.

ఆ. పూర్వదత్తయైన భూమి నెవ్వఁడు వుచ్చి, కొనియె నతఁడు దనదు కులము వారి
నిరవదొక్కతరము నరకవాసులఁ జేయు, దాను [1]నడుము గాఁగ ధర్మనిరత.

క. మును దా విప్రున కిచ్చెద, నని భువి యీకుండుకంటె నధికవుఁ బాపం
బును నడుగ కిచ్చుటకు మిగిలినపుణ్యము నెందు నరయ లే వండ్రు బుధుల్.

వ. అనిన విని యజాతశత్రుండు సురనదీపుత్త్రుతో దానపరు లయినమానవులకు
దాతవ్యంబు లగువానివిశేషంబు లెఱింగింపవే యనుటయు నతం డన్నకనక
పానీయప్రముఖంబు లైనపదార్థంబులవిశేషంబులు గల వవి యెఱింగించెద
నొక్కనాఁ డన్నంబువిషయం బైనదానంబు ప్రకారంబు. 367

క. ఏ నడుగఁగ నారదముని, మానితముగఁ జెప్పినట్టిమాటలు సువ్య
క్తానూనవృత్తిఁ జెప్పెద, భూనాయక యేకచిత్తమున విను వానిన్. 368

క. మునులును దివిజులు నన్నము, వినుతింతురు లోకతంత్రవిధి క్రతువులు ద
క్కనుగలసర్వము నన్నం,బున నడచుం గాన యన్నము విశిష్ట మిలన్. 369

ఆ. అన్నదానసదృశ మగుదాన మెందు నెన్నఁడును లేదు గావునను విధేయ
మన్నదాన మధికయత్నపూతంబుగాఁ, బూని దానిచేత పుణ్యతమము. 370

సీ. ప్రాణంబులకు విధారక మన్న మింటిజనంబుల కుడిగి రైనను సుభక్తి
నతిథికిఁ బెట్టుట యధికపుణ్యము శ్రాంతు వృద్ధుఁ దాపసు బాలు వికలు వనితఁ
గడపఁగా దాఁకలి గదిరి యర్థించిన గృహమేధి కవమతి గినుక దగదు
కాలంబుతోఁ గుక్క మాలఁడు దుది గాఁగ నాఁకొని వచ్చిన ననుగుణముగ

ఆ. నాచరింపవలయు నాహారకల్పన, మునుల దేవపితృసముత్కరముల
నన్నదానవిధుల నాదరంబుగఁ బ్రియ, మొందఁజేతఁ బోల వొందువిధులు.

క. కులమును విద్యయు వృత్తము, నలఘుమతీ యన్న మిడుటకై యడుగంగా
వలవదు విప్రుని [2]నాదర, మలరంగా నిడుట లెస్స యడిగినమాత్రన్. 372

వ. అని వెండియు. 373

తే. అజుఁడు గల్పాదియం దన్న మమృతమనియె, నన్నహాని బలాధికు లైన దుర్బ
లాత్ములఁగాఁ జేయుఁ గావున నన్నభుక్తి, సకలధాతువృద్ధికి నయి జనము గోరు.

క. అని యతఁడు పల్కనియును, విని యన్నము సవినయముగ విప్రాదులకుఁ
మనుజేశ యిడుదు నీవును, మన మలరఁగఁ బెట్టుమీ సమస్తజనులకున్. 375

ఆ. అన్న మిడిన మణిమయావాసశయ్యాస
నములు నమృతభోజనంబు హృద్య
మాల్యలేపనములు మహనీయమహిళాను
భవముఁ జిరత నొందు దివమునందు. 376

1 ముమ్ము గాఁగ. 2 నదరం, బలరంగా.

నక్షత్రదానమహిమాతిశయనిరూపణము.

వ. అనిన విని యుధిష్ఠిరుండు నక్షత్రవిషయంబు లైనదానంబుల తెఱంగెఱింగింపవే
యనుటయు నిట్లు దేవకీదేవి యడుగ నన్నారీరత్నంబునకు నారదుండు సెప్పిన
వాక్యంబులయర్థంబు లుపన్యసించెద నాకర్ణింపుము. 377

సీ. [1]కార్తికఁ బాయస మబ్జగర్భునితార మాషములు మాంసమ్ము నంజంగఁ గలుగు
నన్నంబు శశితారయందు గో వార్ద్రి నదితితారఁ బులగంబు దీపు గలయు
నట్టులు గురుతార నధిప సువర్ణ మాశ్లేష రూప్యము మఖఁ జెల్లు నుప్పు
తిలలు భగుం డధిదేవత యగుతారఁ జెఱకుఁదేనియ నుపాసిక్త మైన

తే. భక్త ముత్తరఫల్గునిఁ బాలతోడ
షష్టికాన్నంబు రవితార సకరిరథము
చిత్తనాఁడు శ్రీగంధపుఁజెక్క స్వాతిఁ
దనకుఁ బ్రియ మైనయది మేలు దానమునకు. 378

సీ. అనఘ విశాఖ నెద్దను రాధఁ బైచీర విను జ్యేష్ఠఁ దగఁ గఱివేము కూర్చి
ముల్లంగి మూల సన్మూలఫలంబుఁ బూర్వాషాఢఁ బెరు వుత్తరాఖ్య యైన
యాషాఢ మాతుకార్ద్రాన్నంబు హరివసు జలతారకములఁ గంబళము గుజ్జు
లమరినబండియు [2]యవలుఁ బూర్వోత్తరా[3]భాద్రపౌష్ణాశ్వినీభరణులందుఁ

తే. [4]గ్రొవ్వుగలమేఁకనంజుడు గొఱియయెఱచి
గంచుకుండతో మొద వశ్వకలితశకట
మతులతిలధేను లీఁ బాడి యఖిలతార
కముల నీగులు నూర్ధ్వలోకములఁ జేయు. 379

వ. అని యెఱింగించి యమ్మానవపతితో నమ్మాననీయుం డి ట్లనియె. 380

క. అలఘుతరసకలకామ్యం,బుల నిచ్చినయట్టిమహితపుణ్యం బై తా
వెలుఁగుఁ గనక మిచ్చుట యని, పలికెం గర్జ్ఞుఁ డత్రి పరహితచరితా. 381

తే. కనక మాయుఃప్రదంబు పావనము భావ,శుద్ధినొనరించు దాతకు సువ్రతమున
వేడ్కతో దాని నిచ్చుట వేఱ పొగడ, నేల యనియె హరిశ్చంద్రుఁ డిద్ధతేజ.

క. పానీయదాన ముత్తము, దానం బని యఖిలధర్మతత్త్వదృఢపరి
జ్ఞానానూనుం డగుమను, మానవపతి సెప్పె నృపసమాజవరేణ్యా. 383

క. కావునఁ జెఱువులు నూతులు, బావులుఁ గొలఁకులును నెపుడు బౌరవవర్యా
కావింప వలయు నవి గడుఁ, బావనములు పుణ్యలోకభాగిత నిచ్చున్. 384

క. అనఘా యెవ్వనికావిం, చినసలిలాశయమునందుఁ జెలఁగుచుఁ గోవుల్
గొను నీ రాతనివంశం,బున కవి గావించు నూర్ధ్వభువనప్రాప్తిన్. 385

---

1 కర్త్య. 2 నగలుఁ. 3 భాద్రలఁ బౌష్ణాశ్వభరణులందుఁ. 4 గొఱలురాజమాషంబులు గొఱియ.

తే. ఆఁక లేక యొవ్వానిజలాశయమున, మండువేసవియందును మనుజకోటి
యవభృథస్నానపానంబు లాచరించు, నతఁడువొందఁడు విషమదుర్గాభిగతులు.
క. యాగాదికర్మముల కుఁ, యోగింపంబడుటఁ జేసి యుత్తమము ఘృతం
బాగురువస్తువు నిచ్చుట, యాగములకు నగ్నికిం బ్రియంబై యుండున్. 387
తే. గరగ లొసఁగిననరుఁడు భూసురు లొనర్చు
నాచమనముఖకర్మంబులందు షష్ఠ
భాగఫల మొందు నెగడికిఁ బాచనమున
కింధనము లిచ్చి ధనముల నెసక మెసఁగు. 388
ఆ. ఛత్త్ర మిచ్చి కాంచుఁ బుత్త్రిలఁ బురుషుండు, సకలకామ్యదానసమము శకట
మిచ్చు టనఘ చెప్పు లిచ్చినఁ గంటకు, లైనరిపులఁ ద్రొక్కి యతఁడు దిరుగు.
క. తిలలు పితృభోజ్యములు గా, జలజభవుఁడు సేసెఁ బితృనిచయ మలరఁ గడుం
దిల లిచ్చిన శుచు లగుదురు, దొలఁగుం బర్వసురతాదిదోషము లెల్లన్. 390
తే. దివ్యముని యగు కాశ్యపుభవ్యగాత్ర,ముల జనించి భవ్యంబులై తిలలు వెలయు
నట్లు గావునఁ దత్కృతయజన మఖిల, వస్తుయజనంబుతో సరివచ్చు నండ్రు.
క. తిలదాన ముఖిలదానం, బులకంటె విశిష్ట మెల్లమునులును నియతిం
దిల లర్హము లగుపాత్రం,బుల కిచ్చియ కాదె పెంపు వొందిరి వత్సా. 392
వ. అనిచెప్పి యాపగాతనయుం డొకవిశేషంబు వినిపింపవలసి ధర్మజున కిట్లనియె.
ఉ. దానము లాదిగాఁ గలుగుధర్మము లెల్లను జేఁతకు౯ నిజా
ధీనపుఁజోటు గా వలయు దేవతలు౯ మునులుం జతుర్ముఖుం
గానఁగఁ బోయి యజ్ఞముఖకర్మసమాచరణార్థమై తదీ
యానుమతిం దగం బడసి యయ్యయిచోటుల నాచరింపరే. 394
క. కాననము గిరులు నదులును, నానాతీర్థములు భూజనంబుల కెల్ల౯
భూనుత సాధారణములు, వానను ధర్మములు సేయ వచ్చు నిజేచ్ఛన్. 395
ఆ. అధిప నామనమునయందుఁ దోఁచినయది, యాచరింప వలయు నర్థ మగుటఁ
జేసి దీని నీకుఁ జెప్పితి గోదాన, శస్తమహిమ వినుము విస్తరింతు. 396
సీ. గోవు లెక్కుడు తపోభావితాత్ములకంటె
ననినఁ దద్గౌరవంబునకు మేర
గలదె సత్యాఖ్యలోకంబున నవి సోమ
సంగతత్వంబున సంచరించు
వినుతహోమముల కెల్లను బాలుఁ బెరుపు నే
యును నిచ్చుఁ గర్షనంబునకు నొదవుఁ
దోలు శృంగంబులు వాలంబు రోమచ
యము శకృన్మూత్రము లఖిలవర్త

ఆ. నములకు నుపచరించు శ్రమము శీతాతప, వ్యథయు లేమి నెపుడు నతిభరంపుఁ
బనులు సేయు గోవు బ్రాహ్మణుఁ డన నేక,తత్త్వ మగుటఁ బరపదంబుఁ గాంచు.
క. గోవుల విప్రుల కిచ్చిన, నేవిషమపుగతులఁ బొరయ కేరికి నరుగం
గా వశము గానిలోకము,లావాసంబులు గ నిలుతు రతిసుఖవృత్తిన్. 398
క. గోవులపా లమృతం బని, దేవేంద్రుఁడు సెప్పెఁ గాన ధీరత్వనిధీ
గోవు నొసఁగ నమృతము స,ద్భావంబున నిచ్చినట్టిఫల మొడఁగూడున్. 399
తే అనఘ గోవులు ప్రాణంబు లని సమస్త,మునులు సెప్పుదు రట్లుగావునఁ దలంపఁ
బ్రాణదానవిధానసంప్రాప్త మైన, ఫలము గోదానకర్తకుఁ గలుగుఁ జూవె. 400
క. క్రూరునకు నాస్తికునకు దు, రారంభున కిచ్చినం బరమదుఃఖమునుం
గూరును గో వది దాతను, నారకిఁ జేయుం బరీక్షణము గడు వలయున్. 401
ఆ. గొడ్డు బడుగుఁ దెవులుగొంటుఁ గ్రే పెడలిన, దాని నెచ్చ కేని నూన మైన
యట్టిదాని నొకట నాయాసపడి యున్న, దాని నీరు గోప్రదానవిదులు. 402
క. విను పుణ్యలోకముల కా, వనఘా విప్రులకు గోచయంబులఁ బెక్కి
చ్చిన నవి దాతకు మోక్షం,బును జేయఁగఁ జాలు నండ్రు పూర్వాచార్యుల్.
వ. అని చెప్పి గాంగేయుం డన్నపానీయదానఫలాతిశయంబులు వెండియు వినిపిం
ప వేడ్కసేసి యవ్విభున కి ట్లనియె 404
సీ. అధిప యింకను విను మన్నంబు జలమును నిచ్చుట యావుల కెల్ల నెక్కు
డగుట నేఁ జెప్పెద నమృతసుధాస్వధానామముల్ సురలందు నాగకులము
నందును బితృకోటియందును వర్తిల్లు నన్నంబునకు నోలి నట్లుఁ గాక
యది ప్రాణ మండ్రు మహాత్ములు గావున దానిఁ బెట్టుట ప్రాణదానసమము
తే. విను విశేషించి తత్పాకమునకు జలము
పాశ్రయము చంద్రునకుఁ బుట్టఁ బట్టు నయ్యె
జలము చంద్రుండు గాఁడె యోషధులఁ బ్రోచుఁ
గాన యుత్తమ మన్నంబుకంటె జలము. 405
వ. అని పలికి మఱియును. 406
క. తనకుఁ గలయట్టియన్నము, నన సురపితృపూజనములు నరునకు నడపం
జను నతిథితర్పణము దా, నన తగ నొనరించువాఁడు నరవరముఖ్యా. 407
వ. అని నిర్దేశించి తిలదానం బత్యాదరణీయం బని ప్రసంగించి య ది వినినది
ధ్యైనను నేమి తద్విషయంబున నొక్క యితిహాసంబు గలదు చెప్పెద విను మని
పలికి యనిమిషనదీనందనుండు కుంతీనందనాగ్రజుతో ని ట్లనియె. 408

తిలదానవిషయకయమబ్రాహ్మణసంవాదము.

సీ. మధ్యదేశమునగ్రామంబు విద్వజ్జనబహుల మై యొక్కటి పర్ణశాల
యనుపేర నొప్పారు నందుల విప్రుని శర్మినామునిఁ బ్రీతి జముఁడు పిలువఁ

బనిచి దానముల కెల్లను దిలదాన మెక్కుడు తిలలకుఁ బితృకోటి వేడ్క
సేయుఁ బాపంబులు సెందవు తిలభక్తిఁ బుణ్యకర్తృత్వంబు బుద్ధిఁ గోరు
తే. దేనిఁ దిల లెఖ్డ విప్రుల కిమ్ము భక్తి, ననియె వస్త్రదీపము లీగి యతులదాన
మనఘ చీరల దివియల నమరపితృస,మర్చనము సేఁత పరమధర్మ మని చెప్పె.
వ. అని యిట్లు యమబ్రాహ్మణసంవాదంబు వినిపించి శాంతనవుం డమ్మహీకాంతు
నాననంబు సవిశేషాదరంబున నాలోకించి. 410
క. విను పృథివియును సరస్వతి, యును గోవును దానవిధికి నొక్కంతలు గా
విని యుండుదు వీనిం బో, లినదాతవ్యములు నొండు లేవని విందున్. 411
ఆ. రాజముఖ్య తగుసరస్వతి శిష్యున, కొసఁగ భూమిదాన మూర్జితముగఁ
జేసినట్టిఫలము సిద్ధించు ధేనువు, నిచ్చుటయును భూమి నిచ్చినట్ల. 412
క. అనయముఁ గొంచెపువెలకుం, గొన వచ్చును సారభూత గోవును దానం
బున ఫల మధికము దానము, గొనినాతఁడు సుఖము దాన గొనుఁ జేసేతన్.
ఆ. దేవపితృసమర్చ నావాసములు గోశ,కృత్ప్రలేపనమునఁ గీర్తనీయ
శుచితఁ బడయు ననిన సువ్రత గోవుల, భూరిమహిమ వేఱ పొగడ నేల. 414
తే. కుడుపునకు ముంద రొడ్డులగోవునకు స
మంచితగ్రాసముష్టి నిత్యంబు నేఁడు
గాల మిచ్చిన నతఁ డెల్లకామ్యములును
బ్రాహ్మణుల కర్థి నొసఁగిన ఫలము వడయు. 415
క. గోదానవిధము సుపథగ,మై దాతకు నెల్లమేలు నాపాదించున్
వేదప్రియ యది దురితో, త్పాదక మగు నాతనికి విపథగత మైనన్. 416

నృగచరిత్రము.

తే. దుష్టమైనగోదానంబు గష్టవృత్తిఁ, దెచ్చె నృగనాముఁ డగుజగతీవిభునకు
నత్తెఱం గితిహాస మై యవనిఁ బరఁగు, వినుము సెప్పెద దాని వివేకధుర్య.
క. ద్వారవతి నొక్కనూతం, దోరపుఁదను వక్కజ మగు తొండ నొకటి న
చ్చేరువ మెలఁగుజనులు గని, నీ రిడి గలఁగించు నిట్లు నిలిచెనయేనిన్. 418
క. అని బలుమ్రోకులు వేగమ, కొని వచ్చి తగిల్చి లావు గొని తిగువఁగ నా
ఘనజంతు వచలితం బై, యునికికి విస్మయము నొందునుల్లంబులతోన్. 419
తే. కృష్ణుపాలికిఁ బోయి యక్కటమున్న, తెఱఁగు సెప్పినఁ జనిదానిఁ దిగిచె వెడల
నమ్మహాత్ముఁడెఱింగియు నర్థితోడ,నడుగ నది యేను నృగుఁడఁ జుమ్మనియెననఘ.
వ. అనిన విని యద్దేవుండు నీ వనేకగోసహస్రంబుల విప్రజనంబుల కిచ్చితని విందు
మిట్టిదుర్జన్మంబు నీ కేల వాటిల్లె ననుటయు నమ్మనుజవల్లభుండు. 421
సీ. ఉత్తమబ్రాహ్మణుం డొకనికి నొక్కనాఁ డొకగోవు నిచ్చితి నుల్ల మలర
నతఁడును గొనిపోయె నది మేఁత కర్థి మా కదుపులలోపలఁ గలసి వచ్చె

గోవుల మఱియును గోపాలకులు దానవిధికిన్నై తెచ్చుచో విధివశమున
వానిలో నదియును వచ్చిన నెఱుఁగక దానంబు సేసితి దాని మున్ను

ఆ. గొనినయతఁడు దడవి కని యిది నాదుగో
వని యొఁ బిదపఁ గొనినయతఁడు పెనఁగి
నాకు నృపతి యొసఁగె నా నిద్దఱకును వా
దైన నన్నుఁ గాన నరుగుదెంచి. 422

వ. తమమందట తెఱం గెఱింగించి. 423

క. ఇచ్చినవారల కొనఁగా, వచ్చిన నష్టంబు గలదె వసుధాధిప యం
చిచ్చఁ గడు నొచ్చి పలికిరి, వెచ్చనినిట్టూర్పు లడర విప్రు లిరువురున్. 424

వ. మఱియుం బోడమమాటల నమ్మోదపుపోకడ నాకుఁ దెల్లం బగుటయు. 425

ఉ. దానికి నేను చిత్తమునఁ దాపము నొందుచు నున్న గొన్నయ
మ్మానితవిప్రు వేఁడికొని మంచివి గోవులు నీకు నూఱు వే
ల్గైనను నిచ్చెదన్ విడువ నయ్య మహీసురవర్య నెమ్మి న
ద్ధేనువు నన్న నాస్యమున దీనత దోఁపఁగ నాతఁ డిట్లనున్. 426

తే. పాలుగడుఁ బెక్కుదాని [1]సబాము లెస్స, పెయ్యకర్మిలిగలదుమత్ప్రియసుతుండు
పాల కేడ్చినయపుడ చన్పట్టనిచ్చు, నేది ప్రొద్దైన నట్టిగో వెందుఁ గలదు. 427

క. శ్రీవోలె నింటిలో నా, గో వుండఁగఁ జూతుఁ గాని కోటి మొదవులుం
గావు సరి దాని కని భూ, దేవుఁడు వోవుటయు నేను దీనత దోఁపన్. 428

చ. కనకము ధేనువుల్ మణినికాయము లిచ్చెద నేమి యైనఁ ద
క్కను మది కిష్టమైనయది గోరుము గోవున కంచుఁ జేరి త
క్కనధరణీసుపర్వునకుఁ గీడ్పడి యెమ్మెయి వేఁడికొన్న నేఁ
గొన భవదీయరాజ్యమును గుత్సితవృత్తికి నియ్యకొందు నే. 429

తే. అనియెఁ గాని నామాట గైకొనఁడ యాతఁ,డట్టిరియెడఁ గాలవశగతి యావహిల్లి
యమునికడ కేఁగ నాతోడ నతఁడు వికచ, నలినలోచన యిట్లని పలికెఁ బ్రీతి.

చ. జనవర పుణ్యకర్మము లసంఖ్యము లీవొనరించి తొక్క వి
ప్రునిధన మజ్ఞతం గొనుటఁ బొందె సకిల్బిషభావ మల్ప మి
ట్లొనరిన రెంట నయ్యెడుమహోన్నతిదుర్గతులందు మున్ను నీ
చను నెడ యొద్ది నావుడు న[2]సౌఖ్యపుఁ జోటని సమ్మతించితిన్. 431

ఆ. అట్టు లియ్యకొనిన యాక్షణమాత్ర మ, స్తకము క్రిందు గాఁగ ధరణిఁ బడఁగ
వలసె నపుడు వింటి నలఘుకృపార్ద్రవ, ర్ణాలికలిత మైనయమునిపలుకు. 432

వ. అది యెయ్యది యంటేని. 433

---

1 సభాము. 2 నసహ్యపుఁజోటను.

తే. వాసుదేవుఁ డనేకసంవత్సరముల, కధిప నీయున్న చోటికి నరుగుదెంచి
యుద్ధరించు నిన్నట నిత్యసిద్ధసౌఖ్య, మైనలోకమునకుఁ జను దనఘ నీవు. 434
వ. ఇట్లు వినుచు నిలాతలంబునం బడి కృకలాసత్వంబు నొంది చరియించు చుండి నేఁడు దైవదత్తం బయినచిత్తవర్తనంబునం జేసి యిక్కూపంబునకు వచ్చినయ పరక్షణంబునం గృకలాసంబులకు లేనిమేనిపెం పావహిల్లిన నుల్లంబు సవిస్మయం బగుచునుండ యమ్మప్రసాదంబున నెప్పుడును మాయనిపరిజ్ఞానంబు వర్తిల్లు నున్నంతం బరమయోగీంద్రభావ్యం బగునీభవ్యసన్నిధి దొరకొనియె నని పలికె నప్పు డప్పుడమితేనికిఁ బూర్వచరితపుణ్యకర్మానురూపం బగురూపం బావిర్భవించిన దానికిం బ్రమోదభరితుం డై యతండు. 435

నృగుండు శ్రీకృష్ణుపలనఁ బాపవిముక్తుఁ డై పుణ్యలోకమునకుఁ బోవుట.

తే. దేవ నీ దగుకారుణ్యదృష్టి యమృత
పూరమునుబోలె నామీఁదఁ బొలయుటయును
దీనదశ వాసె భవదనుజ్ఞానిరూఢి
నేను జనియెద సంచితస్థానమునకు. 436
క. అని సవినయప్రణామం,బున నారాధించి వృష్ణిపుంగవుఁ దగ వీ
డ్కొని యానృగుఁడు విమానం,బున నుత్తమలోకమునకుఁ బోయె నరేంద్రా.
వ. ఇవ్విధంబున. 438
క. భరితానందుఁ డగుచు నృగుఁ, డరిగిన లోకహితకారి యై కృష్ణుఁడు ని
ర్భరమధురతాతిహృద్యా, క్షరంబుఁ గా నిట్టు లనియెఁ గౌరవముఖ్యా. 439
క. ధరణీసురధనహరణము, దురితతమము నృపున కధికదోషము నృగగో
హరణముక్రియ విప్రస్వా, హరణము భూపాలవరున కాపదఁ దెచ్చున్. 440
వ. అనియె నివ్వాక్యంబులు నీకుం జెప్ప వలవ దైన నితిహాసావసానవర్తి యగుటం జేసి వినిపించితి నని చెప్పి యప్పాండవాగ్రజుతో భీష్ముండు వెండియు. 441
క. సత్సంగతి సజ్జనులకు, నుత్సవ మొనరించు నృగున కున్నతిఁ ద్రిజగ
ద్వత్సలుఁ డగుకృష్ణుండు స,ముత్సుకతం జేరఁ జనుట యొసఁగినమాడ్కిన్.
వ. అని పలికి మఱియును. 443
క. దానము సమగ్రఫలదము, భూనాయక గోవునెడ విబుద్ధత్వము గీ
డైనది గావున గోస, మ్మానన మేమఱక యుండు మది నేప్రొద్దున్. 444
వ. అనిన విని ధర్మజుండు గోవులయెడ విరుద్ధాచరణంబున నయ్యెడుదురితంబు తెఱం గెఱింగించితి గోదాన ఫలవిశేషం బింకను విన వలతుం జెప్పవే యను టయు ననిమిషనదీనందనుం డివ్విషయంబున నైనది యొక్కయితిహాసంబు గల దాకర్ణింపు మని యతని కిట్లనియె. 445

గోప్రభావవిషయకం బగు నౌద్దాలకిపుత్త్రచరిత్రము.

సీ. అనఘుఁ డౌద్దాలకి యనుమహాముని దనతనయునిఁ బిలిచి యిధ్మములు దర్భ
కట్టయు జలపూర్ణకలశంబుఁ బువ్వులు మఱచి వచ్చితి నేటిమడుఁగుమాటఁ
గొని రమ్ము వేగంబ చని యన్న నాచికేతాహ్వయుం డగునతం డరుగునంత
వాహిని పొంగిన వట్టోడి నవి వోయెఁ గానక యాతండు క్రమ్మఱంగ
ఆ. నరుగుదెంచి కాన ననుటయు నాఁకలి, దనదుకర్మవైకృతంబు సైఁపఁ
జాల కలిగి యోరి జముఁ జూడఁ బొమ్మని, శాప మచ్చెఁ దండ్రి భూపవర్య.
వ. ఇట్లు శపియించిన నబ్బాలకుండు గేలు మోడ్చి ఫాలంబున మోపికొనుచుం బ్రసన్నుండ వగు మని పలుకు పలుకఁగాఁ జేతనారహితుం డై పడుటయు నమ్మునివరుండు. 447
క. కనుఁగొని పశ్చాత్తాపం,బున నుల్లం బెరియ నిట్లు పుత్త్రకు నే నే
పనికై చేసితి విగతా, సునిఁ గా నని మూర్ఛమునుఁగుచుం బడియె ధరన్.
వ. పడి యొక్కింతసేపునకుం దేఱి [2]తనయుం దేఱిచూచి యశ్రులోలుక నబ్బాలకు నురంబున మొగంబు మోపి చేష్ట దక్కి యుండ నద్దినశేషంబును నయ్యామినియునుం జనియె సూర్యోదయసమయంబున. 449
ఆ. అతనికన్నునీర నాప్లుతం బైనయా,శవము చేతనించి చలన మొంది
యొలమి నత్తపస్వి యీక్షించు చుండఁగ, న్దెఱచె నిట్లుమగుడఁ దెలివి నొంది.
క. తనుఁ గనుఁగొనియెడిసుతుతో, మునిపతి యి ట్లనియెఁ బుణ్యములప్రోకవు నీ
వనఘ చని పుణ్యలోకముఁ, గని మత్పుణ్యమున రాక గలిగెను మగుడన్. 451
క. నీవగుతనువునదివ్యా, మోదము సాంద్ర మయి సోడు ముట్టెడు నత్యా
హ్లాదమహాశ్చర్యసను, త్పాది యగుచు నీగతాగతములం జెపుమా. 452
వ. అనిన విని యమ్మునిపతికిం బ్రణమిల్లి యక్కుమారుం డిట్లనియె. 453
సీ. నీయాజ్ఞఁ జని కమనీయవిశాలమై మణిమయత్వంబున మహిత మగుచు
వెలిఁగెడుసమవర్తికొలువుకూటముఁ బ్రవేశించితి నాతఁడు నేరఁ బిలిచి
యంచితాసనము వెట్టించి భవద్గౌరవాతిశయంబున నర్ఘ్యముఖ్య
పరిపూజనముల సంభావించె నతనితో నేలోకమున వసియించువాఁడ
తే. ననఘ యానతి యిమ్ము నా కంటి ననిన
నీవు సావవు నీతండ్రి నిన్ను జమునిఁ
జూడఁ బొమ్మని పనిచినఁ జూచి తంద
యరుగు మమ్మునివగ పేద ననియె నతఁడు. 454
వ. అనుటయు నట్లకాక మగిడిపోయెద నీకడకు వచ్చితి ధర్మమయుండ వగునిన్ను దర్శించితిం బుణ్యలోకంబులు దర్శింప వేడ్క పుట్టెడుఁ జూపవే యనివిన్నవించిన

1 శ్వేతకేతుం డనువిశ్రుతముని. 2 తనయు దెసం జూచి.

ఉ. అంచితవాహనాకలితయానముఁ దేరఁగఁ బంచి నన్ను నె
క్కించి సహాధిరూఢుఁ డయి కేల్ దనకేల నమర్చి సత్కథా
సంచయవర్తనుం డగుచుఁ జారుముఖాబ్జవికాస మొప్ప వ
ర్తించుచుఁ బుణ్యలోకములు ప్రీతి యెలర్పఁగ నాకుఁ జూపినన్. 456

తే. నయనములకుఁ జిత్తమున కానంద మొసఁగు
[1]నట్టిమణిగేహవాపికోద్యానములును
బరమభక్ష్యభోజ్యాత్మకగిరులు హృద్య
దుగ్ధఘృతమయఘనసరిత్తులును గంటి. 457

వ. మఱియుగంధమాల్యదివ్యాంబరాభరణప్రముఖంబులగు భోగయోగ్యపదార్థంబులు మహారాసులై యుండ నాలోకించితి నీలోకంబు లేపుణ్యంబులు సేసినజనుల కనుభావ్యంబులని యడిగితి నడిగిన ధర్మరా జిట్టిట్టివారి వని యెఱింగించి యిందధికవిభవంబు లైనయట్టిమాననీయస్థానంబులు గోదానంబు లాచరించినవారలయవి భక్ష్యభోజ్యగిరులును దుగ్ధఘృతనదులును వారివ యనిచెప్పి వెండియు.

క. మానితపాత్రము సదనుష్ఠానంబును బ్రీతిభక్తిసంపన్నతలుఁగా
ధేనువు మేలిమియుం గల, దానము ఫల మిట్టి దనఁగఁ దరమె యజునకున్.

తే. బలము లేఁబ్రాయమునురూపుఁగలుగునట్టి,గనపయొద్దు సద్ధర్మవిప్రునకు నిచ్చి
నతఁడు సద్విధి గోదాన మాచరించి, నతనిపడసినగతిఁ గాంచు ననఘచరిత. 460

క. గోవులు సూర్యునియుజ్జ్వల,గోవులయ ట్లగుటఁ జేసి గోదానపరుల్
భూవినుతా సూర్యసదృశు, లై వెలుఁగుదు రిట్లు చెప్పు నాగమఫణితుల్. 461

క. అని పలికి వీడుకొలిపిన, మునివర యజ్ఞముఁనిచరణముల కెఱఁగి ముదం
బున వచ్చితి ననె జనకుని, మన మానందరసపూరమయతం బొంగన్. 462

ఇంద్రునకు బ్రహ్మ చెప్పినగోదానవిషయకవాక్యములు.

వ. అని చెప్పిన విని కుంతీతనయాగ్రజుండు గోదానకర్త లెందేని వసింతు రాలోకం బెట్టి దెఱింగింపు మనిన నన్నరదేవునితో దేవవ్రతుండు దీనికి బ్రహ్మవాక్యంబులు గల విట్లు యింద్రుం డడిగిన నతనికి బ్రహ్మ యి ట్లనియె. 463

ఆ. అడిగి మేలు సేసి తాలోక మెవ్వరు, నెఱుఁగ కునికిఁ దెల్లమేను సువ్ర
తాత్ము లైనమునులు నతులపాతివ్రత్య, సతులు నెఱుఁగుదుము విశాలచిత్త.

క. విను మయ్యెడఁ గాలక్రమ,మును దప్పియు రోగములును ముదిమియు లేవ
ద్వినుతస్థానం బవ్యయ,మును కేవలసారసంప్రమోదకరంబున్. 465

వ. దానిపేరు గోలోకంబు 466

క. గురుశుశ్రూషకులును సత్యరతులు శమదమవినిర్మలాత్ములు దుర్భ
క్ష్యరహితులును నిల్తు రను,త్తర మగునచ్చోట గోప్రదానపరులతోన్. 467

వ. అని వెండియు. 468

1 నట్టిమణిమయవాటికోద్యానములును.

ఉ. దాయధనంబు సంగరవిధానముపార్జితముఁ సధర్మకో
పాయసమాహితంబును శుభప్రతిపాదనలబ్ధముఁ మరు
న్నాయక వెండియుం గలుగునాయపుఁజొప్పులసొమ్ములుం దగుఁ
గోయజనార్థసత్క్రియలకుం బెఱసొమ్ముల నైనఁ గీడగున్. 469
క. విను గోలోకంబును గడ,చినలోకము గలుగఁ దూఁది చెప్పెదఁ బుణ్యం
బును గోప్రదానవిధి మిగి,లినయట్టిది వత్స యొండు లే దరయంగన్. 470
తే. ఆగమాధ్యయనంబు వ్రతాభిరతియు
నైజకర్మ శీలము గురుపూజనంబు
మాతృపితృరక్షణముఁ బాత్రమహిమ లప్ర
తర్క్యఫలదాయి యైనగోదానవిధికి. 471
క. అని నిర్దేశించిన న,వ్వనరుహసంభవునిదివ్యవాక్యంబులు నె
మ్మనమున నిడి గోయజ్ఞము, లనూనవిధి నడపె నింద్రుఁ డమలచరిత్రా. 472
క. నీవును నవధానముతో, గోవుల మన్నింపు పాత్రకోటి కొసఁగు స
త్సేవితపుణ్యచరిత్రము, లావెరవునఁ బోల వెన్ని యైనఁ గుమారా. 473
క. అని యిట్లు గోవిశేషము, లనేకభంగులను బాండవాగ్రజునకు [2]శం
తనుసుతుఁడు సెప్పె నన విని మునివర యేభంగి వాక్యములు మఱి చెల్లెన్.
వ. అని యడుగుటయు. 475

శా. ధర్మాధర్మవిదూరనీతిపరవిద్వచ్చిత్తయోగీ జగ
న్నిర్మాణస్థితితంత్రసంహరణధూర్నిర్వాహరాగీ మహా
శర్మాపాదనపాదపద్మసుతపస్స్వాధ్యాయసద్మా మనోం
తర్ముద్రాలతికాఫలత్వలసితా దాంతిస్ఫుటోద్భాసితా. 476
క. ప్రమదవిషాదాదిద్వం,ద్వమలావిహితాంతరంగవాసా విశ్వా
గమవేద్యసముల్లాసా, శమరమ్యవిభాస నియమజనితవికాసా 477
మాలిని. అకలుషహృదయాంతర్యాగసంసిద్ధమూర్తీ
వికృతిదశకషట్కస్వీకృతిప్రౌఢవర్తీ
సకృపలపదపాంగోత్సార్యమాణాశ్రితార్తీ
సకలనిగమచూడాచారురంగైకవర్తీ. 478

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బైనశ్రీమహాభారతంబున యానుశాసనికపర్వంబు
నందు ద్వితీయాశ్వాసము.

1 శీలత. 2 శాం,తనవుండు.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

అనుశాసనికపర్వము, తృతీయాశ్వాసము.

[1]మహిమదానకరుణా
భూమోద్భాసి [2]బహునామ పుణ్యస్తోమా
రామహృదయధామ విత
ర్కామేయవిభూతిసీమ హరిహరనాథా. 1

ధర్మజునకు భీష్ముం డనుష్ఠేయంబులఁ జెప్పుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు గోవులమహానుభావం బువిని పాండవాగ్రజుండు భీష్మునితో ధర్మంబులు దేటపడ ననుగ్రహించుచుం బుయిలోట వాపి నన్నుం గలిపికొని కృపకు భాజనంబుగాఁ జేయుటం జేసి కొంకక యింకను నడిగెదఁ దాత్పర్యంబున ననుష్ఠింప వలయునని యెయ్యవి యెఱింగింపవే యనుటయు నతనితో నతండు. 2

సీ. విను నియమంబును వేదపాఠంబుఁ దర్పణంబు దమము నధ్యాపనంబు
నప్రతిగ్రహమును నాత్మీయకర్మనిష్ఠయు సకలేంద్రియజయము సత్య
నిరతియు శ్రుతదానపరతయు బ్రహ్మచర్యముఁ బితృశుశ్రూషణమును మాతృ
శుశ్రూషణము గురుశుశ్రూషణము ననుకంపయు గోవ్రతసంపదయును
ఆ. వత్స యాచరింపవలయునట్టివి యని, పలుకుటయును నానృపాలవరుఁడు
గోప్రదానవిధి యకుంఠితకృప నాకు, నెఱుఁగఁ జెప్పవే సమిద్ధబుద్ధి. 3

వ. అని యడిగిన యక్కురుపతికిం గురుపితామహుం డిట్లనియె. 4

ఆ. తనియ మేసి నీరుద్రావి మందకు వచ్చి, సౌఖ్యమెసఁగఁ బసులు శయన మొంది
యుండ నచట నియతి నుండి మాంధాతృండు,పరమభక్తినమరగురునిఁదలఁచి. 5

1 మహిత. 2 తననామ.

వ. ఇట్లు యడుగం గలవాఁడై కరంబులు మొగిచి బహువిధంబులం బ్రస్తుతించిన నాపురుహూతపురోహితుండు ప్రత్యక్షం బగుటయు నప్పుడమిఱేఁ డమ్మహాత్ముని పాదంబులకుం బ్రణమిల్లి యడిగిన నద్దేవగురుం డన్నరదేవోత్తమున కిట్లనియె.

ఆ. పుణ్యదినమునందు భూసురానుజ్ఞతో, నుపవసించి గోవు లున్నమంద
కరిగి పరమనియతి నయ్యహోరాత్ర మ,గ్గోష్ఠమున వసించి నిష్ఠతోడ. 7

వ. మఱునాఁడు. 8

ఆ. సంగవాభిధానసత్కాలమునఁ దన, యిచ్చుగోవుఁ బేర నెలమిఁ బిలిచి
యజుఁడు గరుణఁ జెప్పినట్టియవ్వాక్యర,త్నముఁ బఠించునది యుదాత్తచరిత.

ఆ. తల్లి గోవు వృషము దండ్రి గర్భప్రదే,శంబు దివము ధరణి సంప్రతిష్ఠ
యని పఠించి యోగ్యుఁ డగువిప్రు నర్చించి, పలుక వలయు నీగికలిమి దెలియ.

వ. తదనంతరంబ. 11

క. సారము లగుగోవులు మ,ద్ఘోరసకలకల్మషములఁ ద్రుంచును సౌమ్యా
త్కారూఢంబులు శాశ్వత, సారోదారపద మిచ్చి సౌఖ్యముఁ జేర్చున్. 12

క. అని పలికి గోవు నిచ్చితి,ననుచు నుదకధారఁ బ్రీతి నవ్విప్రుకరం
బునఁ బోయ వలయు నర్ఘ్యం, బని చెప్పుదు రజ్ఞలంబు నాదిమునీంద్రుల్. 13

క. విను శిష్యుఁడు వ్రతశీలుం, డనఘుఁడు శాంతుండు దాంతుఁ డక్రోధనుఁ డీ
వినుతప్రదానవిధికిని, జననాథవరేణ్య యొఱఁగు సత్పాత్రంబుల్. 14

ఆ. ఇవ్విధమున గోవు నిచ్చిన యాతండు, చంద్రలోకవసనసౌఖ్య మొందు
నని సురేంద్రమంత్రి యమ్మహీపాలుతో, నాదరమున నిట్టు లనియె మఱియు.

ఉ. మానవుఁ డోపి యాశ్వయుజమాసము రెండవునష్టమిం దగం
బూని దినత్రయంబు పరిపూజితగోష్ఠతలంబునన్ వ్రతా
ధీనతఁ బెండ యన్నమును ధేనువుమూత్రముఁ బాలుఁ బానముం
గా నియతిన్ వసించి బహుకామ్యఫలంబులఁ బొందు భూవరా. 15

వ. అని చెప్పె నట్లు బృహస్పతి నిర్దేశించినతెఱంగున మాంధాతృండు మహీసురులకు గోవుల నిచ్చి యుభయలోకంబులను వినుతుం డయి వెలింగె నవ్విధం బెఱింగి గోప్రదానపరు లైనభరతదిలీపభగీరథదాశరథిప్రభృతిభూపతులు పుణ్యలోకంబులు వడసిరి పాండవాగ్రజా నీవును దేవగురూపదిష్టంబు లయిన యివ్వాక్యంబులు భావగతంబులు సేసికొని గోవిషయవిధిజ్ఞుండవై విప్రోత్తములకు నుత్తమగోప్రచయంబుల నిమ్మనిన నమ్మనుమండు దాతకుం బ్రీతిం బ్రణామంబు సేసిన నమ్మహాత్ముండు వెండియు నవ్విభున కిట్లనియె. 17

క. రేపకడ నీరుద్రావక, మేపు గొనక మున్న గోవు మిక్కిలి భక్తిన్
భూపాల యిచ్చునది ది,వ్యాపారసుఖంబుఁ బడయు నాత్మఁ దలఁచినన్. 18

క. మొదవులలో నెల్లఁ గపిల, మొదవు వరిష్ఠంబు రాజముఖ్య నియతిమై
నది విప్రున కిచ్చు టరయఁ, దుది దానంబులకు నణఁకు దురితాటవులన్. 19

వ. అనిన విని కౌంతేయాగ్రజుండు కపిలగోవున కీవిశేషం బెట్లు గలిగె నెఱింగింప
వే యనుటయు గాంగేయుం డతని కి ట్లనియె. 20

గోవులకుఁ గపిలత్వంబు సిద్ధించినప్రకారము.

సీ. దేవత లాఁకొని దేవతాజ్యేష్ఠునిఁ గానంగఁ బోవ నాకమలజన్ముఁ
డమృత మిచ్చిన ముద మారఁగాఁ ద్రావఁ దత్సురభిత్వసంపద సురభి పుట్టె
నది సౌరభేయుల నధిప యుత్పాదించె నొకయప్డు హిమగిరియుపరితల మ
లంకరించుచు నవి శంక యించుక లేక యున్నెడ వానిలో నొకటి లేఁగ
తే. చన్ను గుడువఁ దదాస్యనిష్యందమాన, మైనదుగ్ధఫేనము పవమాననిహతిఁ
దూలి తపముగ్రముగఁ జేయుశూలిమౌళిఁ,బడిన నద్దేవుఁ డధికకోపంబుగదుర.

క. చిచ్చుఱక న్నదరు లెగయ, విచ్చినఁ గపిలత్వ మొందె విబుధప్రకరం
బచ్చెరు వందుచుఁ గన్గొన, నచ్చేరువసౌరభేయు లమలచరిత్రా. 22

క. అవి బిట్టు బెదరఁ దక్కటి, యవియు నదరి బెదరె నిట్టు లగ్గోవులు వా
తె వెసను సోమునిపాలికి, నవనీశ్వర దాని నెఱిఁగి యజుఁ డేతెంచెన్. 23

సీ. ఏతెంచి నిభృతిమై నీశ్వరుచరణాంబుజములకు నెఱఁగి హస్తములు మోగిచి
యమృతసిక్తుఁడ వైతి వఖిలేశ గోవుల కెంగిలి లే దిందుఁ డెట్టు లమృత
మొసఁగు నట్టుల గోవు లొసఁగు దుగ్ధంబులఁ దదపత్యపీతదుగ్ధంబు శుచియ
కాన కోపము దక్కి కరుణింపు మని యొక్కకమనీయవృషభంబుఁగప్పమిచ్చె
తే. శివుఁడు ప్రియ మంది దానిఁ గేతువును వాహ
నంబుఁ గాఁ జేసి సకలజనంబు నెలమి
వృషభకేతనుఁ డనియును వృషభవాహ
నుం డనియుఁ బేర్కొనఁగ నొప్పి యుండె నధిప. 24

వ. ఇట్లు ప్రసన్నుం డయి గోసంచారం బెందునుం గలుగునట్లుగా ననుగ్రహించిన
నాసౌరభేయీసముదయంబు మగుడ నన్నగంబునకు వచ్చి విచ్చలవిడి వర్తింపం
జూచి తనచూపునం గపిల లయిన గోవులకుం దక్కిన వర్ణంబులగోవులకంటె
నుత్తమత్వంబు గలుగ వరం బిచ్చి విరించిని వీడ్కొలిపె నట్లు గావునం గపిల
గోప్రదానంబు గోదానకల్పంబున కంతకు నధికం బని చెప్పి. 25

క. ఈకపిలాఖ్యానము సు, శ్లోకము దీనిపఠనంబు శ్రుతముఁ గలిమలో
ద్రేకంబుఁ బాచి సుతుల న,నేకధనంబులను బెంపు నిచ్చు నరేంద్రా. 26

వ. అనిన విని ధర్మపుత్త్రుండును దమ్ములును సమ్మోదంబు నొంది భీష్మునకుం

బ్రణమిల్లి గోప్రదానంబులు విధిసంపన్నంబులుగాఁ జేయువారై మనంబులం
బూని రప్పితామహుం డప్పాండవాగ్రజు నుద్దేశించి వెండియు ని ట్లనియె. 27

సీ. సౌదాసుఁ డనఁగ నిక్ష్వాకుకులంబున జనియించె నాతఁడు మునివరేణ్యుఁ
డైనవసిష్ఠుని నాత్మపురోహితు వినతుఁడై యడిగెఁ బవిత్ర మెద్ది
యని దాని కాదర మతిశయిల్లఁగ నమ్మహాత్ముఁ డి ట్లనియెఁ బుణ్యాత్మ వినుము
గోవు పవిత్రంబు గోవు హవిర్జన్మభూమి గో వరయఁగా భూతములకు
తే. నెల్ల నాధారభూత మా నీడ్యవస్తు, వతులలక్ష్మికి మూల మత్యంతదురిత
జలనిధికి నోడ నిర్జరసద్మమునకు, ననఘ నిచ్చెన సురలకు మనికిపట్టు. 28

వ. అని చెప్పి మఱియును. 29

క. పదియును నూఱును వేయును, మొదవులు గలవారు దానములు గా నొకటిం
బదియును నూటి నిచ్చిన, నదియు నదియు నదియు సదృశమగు ఫలమునెడన్

క. విను గోవులను బ్రభాతంబునఁ దలఁచుట తద్గుణములు వొగడుట భక్తిం
గనుఁగొనుట యధికపుణ్యము, లని యెఱిఁగించు జనములకు నాగమఫణితుల్.

ఆ. కిల్బిషంబు గోశకృన్మూత్రముల కేవ, పడుట సకల మాంసభక్షకైన
ఘోరపాప మండ్రు గోమాంసభక్షణ, మబ్జసంభవాదు లైనసురలు. 32

క. జనములు దుస్స్వప్నంబులు, గని గోకీర్తనము సేయఁ గాఁ దద్దురితం
బునఁ బొరయరు గోమయయుత, వినుతాంబుస్నాన మతిపవిత్రం బనఘా. 33

చ. సురభులు సౌరభేయులును సుస్థితి నాకడ నుండుఁ గాత మేఁ
గరము వినీతి గోగణముఁ గన్గొను చుండెద నర్థి గోసము
త్కరమును నన్ను నెప్డుఁ గనుఁ గావుత మం చెద గోవులం దల
తురు బుధబోధితుల్ భయము దోఁచినచోటులఁ దత్ప్రశాంతికై. 34

వ. అని నిర్దేశించి వెండియు నమ్మునీంద్రుం డానరేంద్రున కి ట్లనియె. 35

క. అరుణధవళమేచకధూ, సరవర్ణాకలితగోవిషయదానంబుల్
ఖరకరసురపాగ్నిపవన, వరలోకసుఖముల నిచ్చు వసుధాధీశా. 36

క. విను తక్కనవర్ణంబులు, జనవర గంధర్వసిద్ధసాధ్యాదినివా
సనితాంతసౌఖ్యదము లగు, ననిమిషయోషిత్ప్రియత్వమన్నియు నిచ్చున్.

క. ధేనుప్రమాణ యగుతిల, ధేనువునిచ్చిననరుండు దీప్తుం డగుఁ బు
ణ్యానూనలోకసంవా,సానందోన్నతిఁ జరించు నప్రతిహతుఁ డై. 38

క. బహురూపవిశ్వరూపక, మహితసురూపత్వదివ్యమహిమ గలుగు గో
మహనీయమూర్తి మన్మతి, సహిత యగుం గాత మనుట సంపద లొసఁగున్.

క. అని ముని సెప్పిన సౌదా, సనరేంద్రుఁడు గోప్రదానసత్కార్త్ముం డై
యనితరసులభావ్యయసుఖ, జనకస్థానంబు వడసె జనసంస్తుత్యా. 40

క. అని గంగాపుత్రుఁడు గో, వినుతమహిమఁ దెలియఁ జెప్ప విని ధర్మసుతుం

డనఘచరిత్రా యిట్లుండును గోవుల పెంపు నాఁడుం దగ మఱియున్. 41
వ. అమ్మహాత్మ్యం బమ్మహీపతితో గోవిశేషం బింకను వినుమని యిట్లనియె. 42

వేదవ్యాసముని శుకునకుఁ దెలిపిన గోప్రభావప్రకారము.

సీ. సర్వజ్ఞుఁ డగుపరాశరనందనునిపాదపద్మంబులకు దృఢభక్తి నెఱఁగి
[1]యతనినందనుఁడు సమంచితమతియును నగుశుకుం డెల్లవస్తువులకంటె
నధికతమంబును యజ్ఞమూలంబును నగునది యెయ్యది యతులకరుణ
నా కెఱిఁగింపవే నాఁడు నమ్మహాత్ముఁ డివ్విధము మహానుభావ
తే. మనఘ యెందు నెక్కాలము నన్యవస్తువులకు లేదరయంగ గోవులకుఁ దక్కఁ
బుణ్యతమతయు యాగవిభూతిమూల,కారణత్వంబు వానిక కాక కలవె. 43
క. అని చెప్పి మఱియు నిట్లను, వినుము గోవులు పరమనియతి వేధ గొలువ నె
మ్మన మలర నతఁడు గనుఁగొని, మును వానికి లేనిశృంగములు గల్పించెన్. 44
వ. అట్లు గొమ్ము లొసంగి సురమునిలోకంబు నాలోకించి. 45
చ. పరమపవిత్రముల్ యజనభాజనముల్ దమ విన్నఁ జూచినన్
దురితచయంబులం దొలఁగఁ ద్రోవఁగ జాలుఁ బ్రదానకర్తకు
త్తరగతిలాభవైభవము తంగెటజున్నుగఁ జేయు గోవు లె
వ్వరు దగ వీనిఁ గొల్తు రనివారణఁ జొత్తురు వారు నాకమున్. 46
వ. అనియె గోవులపావనత్వంబు విశేషించి చెప్పెద వినుము. 47
సీ. అమలాత్మ గోవుమూత్రముఁ బాలు నేయిని బొనార్చ మగు పెండతోన వరుస
[2]మూఁడుదినంబులు మునుద్రావి మఱి మూఁడుదివసంబులందు వాయువుభుజించి
యవలు నుగ్గుగ ధేనునివహంబుఁ ద్రొక్కించి వెలవ నత్తెఱఁగు నూకలన కాఁచి
నెలలు మూఁ డత్యంతనియతి నాహారంబు గొన బ్రహ్మహత్యఁ బోలినవి యైనఁ
తే. బాయుఁ బాపముల్ దివిజులీపావనక్రియానిధానంబునన కాదె యసురగణము
గెలిచి రావులనేయి విప్రులకు నీగి, దాని ప్రేల్చుట ద్రావు[3]టుదాత్తతరము.
క. విమలాంబువుల నుపస్పర్శము నిర్వర్తించి గోప్రచయమధ్యమునన్
దమయుతముగ గోమతిచి, త్తమున జపించిన శుచిత్వధన మొదఁగూఁడున్. 49
నే. అగ్నిసన్నిధి గోనిచయంబునడుమ, బ్రాహ్మణులపాల గోమతీపఠన మాచ
రించినను విన్నఁ గోర్కి సిద్ధించు గోవు, గడచినట్టిది లేదు జగత్త్రయమున. 50
క. అని యిట్లుపన్యసించిన, జనకవచనరచనఁ గల్గుసార మఖిలముం
గని శుకుఁడు గోసమారాధనతత్పరచిత్తుఁ డయ్యె ధర్మతనూజా. 51
వ. అనిన విని పాండవాగ్రజుండు బ్రహ్మవిశ్వంబునకువిభుండు దదీయస్థానంబునకు
మీఁదు గోలోకం బని విందు నట్లు గాఁ గతం బేమి యనియడుగుటయు నాపగా

---

1 యతని నందనుఁడు నంచితమతియును నగు శుకుఁ డెల్ల పుణ్యవస్తువులకంటె. 2 మూఁ డేసిదినములు ; మూఁ డేసిదినములు. 3 టుత్తారకములు.

తనయుం గతని నాదరభరితుం డగుచు నాలోకించి వినుము వివరించెద విశ్వక ర్మ తపోనియతుం డయి యజ్ఞార్థంబును మోక్షార్థంబునుం గా నమృతమయ మూర్తియుఁ గామరూపిణియు నగుసురభి యనుకన్యకం దనమనోవృత్తిం గల్పించి మహాతేజోమయుం డగు నొక్కపురుషుని సృజియించిన దేదీప్య మానుం డగునాతం డతిమనోహరాకృతి యగునయ్యతివం గనుంగొని కామ మోహితుం డయి యార్తి నొందుటయు నఖిలలోకపావనుం డైనచతురానన నుండు సన్నిహితుం డై మార్తోభవ యని పలికి యతనియార్తత్వం బుడిపి తన పల్కు కారణంబుగా మార్తాండనామం బొసంగి యన్నారీరత్నంబు నిచ్చి యి న్నిలంతకు నీకును జనియించిన యపత్యంబులు యాగాపవర్గార్థశ్రీజనకంబు లై మదీయలోకంబునకు నుపరిభాగంబున వర్తింప వరం బిచ్చితి ననియె న ట్లొందినయయ్యిరువురకును బ్రభవించినసౌరభేయీకులం బాకమలాసనునిర్దే శించినట్టి దై సురాసురప్రముఖనిఖిలజనంబులకు నమస్కార్యంబును సపర్యా భాజనంబును నయి రాజిల్లు నని చెప్పి వెండియు. 52

క. అది కారణముగ గోవులు, దుది ముట్టిన పెంపు గలిగి దురితహరగుణా
స్పద మయి తము సభక్తికి,హృదయు లగుచుఁ గొలుచువారికిష్టములొసఁగున్.

క. అని చెప్పినఁ బాండునృపతి, తనయుఁడు మార్తాండసురభిదాంపత్యమునఁ గా
మును పుట్టినప్రజ యెయ్యది, విన వలతు మహాత్మ చెప్పవే నా కనుడున్. 54

వ. భీష్ముం డి ట్లనియె. 55

తే. తపము పెంపుల సురభి మార్తాండువలన
ధరణినాథ యేకాదశాత్మజులఁ బడసె
నిగమసంకీర్తనీయులు నిఖిలలోక
పతులు వారు బ్రాహ్మణులకుఁ బ్రకృతి సుమ్ము. 56

వ. వారల నేకాదశరుద్రులం గా నెఱుంగుము. 57

తరు. అనఘాత్మ యజపాదుఁడన నహిర్బుధ్న్యుఁ డనఁ గడు విలసిల్లి త్ర్యంబకుఁడీతఁ
డనఁగ వృషాకపి యన నొప్పి శంభుఁ డనుపేరిపెంపున నమరి కపాలి
యనఁగ రైవతుఁ డన నతులానుభావ మతిశయిల్లఁగ హరుఁ డన బహురూపుఁ
డనఁ గీర్తిఁ గని యుగ్రుఁ డన విశ్వరూపుఁ డనఁ బేర్చి యారుద్రు లర్చితులైరి.

వ. తదనంతరంబ సౌరభేయీప్రచయంబు ప్రభవించె నగ్గోకులంబువిశేషం బాక
ర్ణింపుము. 59

సీ. ఆననంబునను జిహ్వను శృంగముల బల్వైరి రంధ్రంబుల మారుతుండు
గకుదంబునందు శ్రీకంఠుండు పదములయందు మరుద్గణ మనఘ కుక్షి
వహ్నిచన్నుల సరస్వతి పెండఁ బంచితమున లక్ష్మియునుగీర్తియును గ్రమమున
రుధిరంబునందుఁ జంద్రుఁడు హృదయంబున భగుఁ డనుదేవత పాల వేధ

తే. ఐంద్రకలయం దనుష్ఠాన వితతి దోఁక, ధర్ముఁ డక్షుల సూర్యుండు చర్మమునఁద
పంబు సిద్ధి తేజము సంధిపట్ల సిద్ధు, లునికి గల దట గోవు నే మనఁగ వచ్చు.

వ. మఱియు నొక్కటి యక్కజం బగునది గోమహానుభావప్రకటం బయినయితి
హాసంబు సెప్పెద వినుము. 61

సుమిత్రుఁ డనుమునిచేఁ బోషింపఁబడినగోవుల ప్రభావము.

తే. త్రిశిఖరం బనుపేరిధాత్రీధరమును, ప్రాంతమున రుద్రకల్పితం బైనకూల
హాభిధానకల్లోలిని శోభితోప, కంఠ మై యొప్పుఁ దత్తీరకాననమున. 62

వ. భృగువంశసంభవు లగుసంయమీశ్వరులు గొంద ఱాశ్రమంబులు గావించు
కొని తపఃపరు లై యుండుదు రందు సుమిత్రుం డనుపేరం బరఁగి పరమాచార
భవ్యుం డగునొక్కభార్గవునకు నంగిరసుం డనునొక్కమహాద్విజుండు సఖ్యం
బునను సౌజన్యంబునను గోశర్కర యొసంగిన నమ్ముని తనగోవు నయ్యౌషధి
మేపి పోషించిన నది సుపుష్టయు సుపర్వయు సురూపయు నై యొక్కవృ
షభంబు పొందు వడసి గర్భిణి యై మిథునంబు నీనిన. 63

క. అమ్మిథునము బహుసంతాన మ్మయ్యెం బెరిఁగి క్రమమునను గోనిచయం
బిమ్మెయిఁ బెక్కుసహస్రము, లమ్మునికిం గల్గె గోవు లతఁడును వానిన్. 64

తే. వేడ్కఁ జూచుచు నెప్పుడు వెనుకఁ దిరిగి
మేపు నీరును గలచోటి కోపి వెలిచి
పాలు గ్రేపులు గుడువ సప్రమదుఁ డగుచుఁ
దాను గోస్తనఫేనంబు ద్రావి యుండు. 65

క. దానచేసి యతనికిన్, ఫేనపుఁ డనునామ మొసఁగెఁ బ్రియమున మునిప
మ్మానితుఁ డగుగౌతముఁ డిట్లానిర్మలబుద్ధి గోసమారాధకుఁ డై. 66

వ. వర్తిల్లుచుండ నొక్కనాఁడు కామరూపిణు లగుగోవులు కొన్ని కాంతాకా
రంబులు గైకొని కమనీయం బగుకొలనఁ జలక్రీడలు సలుపుచుండఁ దోడిధేనువు
లచ్చట మెలంగి కనుంగొని మీ రెవ్వ రని మానుషభాషణంబుల నడిగిన
నయ్యంగనాజనంబులు. 67

తే. ఏము గోవుల మనవుడు నిట్టియద్భు, తానుభావంబు మీ కెట్లు లావహిల్లె
ననిన విని వానితోడ నయ్యతివలిట్టు, లనిరి మాతెఱఁ గేర్పడ వినుఁడు మీరు.

వ. హవ్యకవ్యంబులకు నతిథిపూజనంబులకు నిజాహారంబులకు సద్ద్విజావలి సంతో
షింప నింపారుపాలు వారకిం గురియుదుము కృషిక్రియాసర్వనిర్వర్తనంబులకు
మాపుత్త్రులం బనుతు మాసుకృతంబుల నిర్విశేషంబులు గలిగె మాకును
గోలోకంబు సులభంబు మీ రాసుకర్మంబులు సూచి యసూయ సేయుదురు
గావున. 69

క. క్రేపులు దోఁ టా దుర్గతిఁ, బ్రాపింపఁగలార యిట్టి భావిచరితము
ద్దీపితబోధమునం గని, మీపైఁ గృపఁ జెప్పవలసె మీకుం దెలియన్. 70

వ. అనుటయు నగ్గోవులు దీనానన లై. 71

క. గోవులకును గోవులు గతి, గావున మీ రరసి సుగతి గలుగుతెరువు మా
కేవిధి నైనను జెప్పం, గా వలదే యనిన నట్ల గా కని వారల్. 72

తే. రంతిదేవుండు వేవత్సరములు సేయు
నధ్వరమునకుఁ బశువు లై యరుగుఁ డతఁడు
విశసనము సేయఁ గోలోకవిభవ మొంద
గాంతు రని నెమ్మిఁ బల్కిన సంతసిల్లి. 73

సీ. అగ్గోవు లవ్విభు నధ్వరంబునకుఁ బో నుత్సహించుటయు నందొక్క గోవు
మనము సుమిత్రునిఘన మాతఁ డనుమతి సేయక యెట్లు వోఁ జెల్లు ననిన
నాతనిఁ జంపుద మతఁడును గోలోకమున కేఁగుదెంచుఁ గా కని కడంగి
చని మునిఁ దేఱిచూడను జాల కంతంత నతిభీతిఁ గ్రమ్మతి యరుగుటయును
తే. గొన్ని కపిలధేనువు లతిక్రూరచిత్త, లేము వధియించెదము మాకు నేమి మేలు
సేయువారలుదగ మీకు సెప్పుఁ డనిన, నన్ని మొదవులు నేకవాక్యత్వ మొంది.

ఆ. సకలవర్ణధేనుసమితికి నెల్లను, గపిలగోవు శ్రేష్ఠ గానఁ గపిల
నీకి గోశతంబు నిచ్చినయట్లుగా, వరము మీకు నిచ్చు వార మనియె. 75

వ. అనిన విని కరంబు ప్రియంబునం గామరూపిణు లైనయగ్గోవులు రూపాంతరం
బులు గైకొని యాభృగువంశవర్యుపాలికిం బోయి యేము గోమాతలము
నీదగు గోసమారాధనంబునకు మెచ్చి వరం బిచ్చువార మై వచ్చితి మిష్టం
బెయ్యది యడుగు మనుటయు నమ్ముని యిప్పటియట్ల యెల్లప్పుడును గోవులవ
లన భక్తిస్నేహంబులు గలుగ నిం డనియె నమ్మాటకు నవి యట్ల యయ్యెడు
గాక యని పలికి వెండియు ని ట్లనియె 76

క. ఈలోకం బేటికి మన, గోలోకంబునకు రమ్ము కులవర యనుడుం
జాలుదునే మద్గోర, శాలి విడిచి యందు రాక కని మునివల్కెన్. 77

క. విని యాధేనువు లాతని, తను వాకసమునకు నెత్తి తమయోగబలం
బునఁ జైతన్యముఁ బాపి య,వనిమీఁదఁ గళేబరంబు వైచి రయమునన్. 78

క. కొమ్ములఁ గాళ్లం బిండిగఁ, గ్రుమ్మి మగిడి పోయి పూస గ్రుచ్చినగతి మున్
తమ్ముం బనిచినగోవుల, కమ్మునితెఱఁ గెల్లఁ జెప్పి హర్షమొనర్చెన్. 79

వ. గోలోకంబునకు ముఖ్య లగుగోమాత లంతయు నెఱింగి తమకడకుం జనుదెంచి
నసుమిత్రు నాదరించి సుదతు లై విహరించినగోవులు మొదలుగాసకలగోవుల
తెఱంగు నతని కెఱింగించి నీకు నిది మేల కాక యని పలికి యతనిం బ్రీతునిం

చేసి బ్రహ్మఘాతిక లయినయన్ని గోవులకును మీవంశం బశుచివదనం బయ్యెడు
మని శాపం బిచ్చిన నాధేనువులు రంతిదేవునికడకుం బోయి సుగతి వేఁడి తమ్ముం
బశువులం గా విశసింపు మని మానుషభాషణంబులం బ్రార్థించుటయు. 80

క. మిమ్ముఁ దెగఁ జూచి సద్గతి, కెమ్మెయిఁ బోవంగ నేర్తు నే నని వినయా
ర్ద్రమ్ముగ మ్రొక్కుచుఁ బలికిన, నమ్మానవపతికి నిట్టు లను నగ్గోవుల్. 81

క. జ్ఞానుల యీపని కై నినుఁ, గానఁగఁ బుత్తెంచి రట్లు గావున సుమనో
మానితగతి నీకును నగు, భానునిభా నీయశంబుఁ బరఁగు జగములన్. 82

క. నావుడు మీలోపల నొక, గోవైనను మోహవశతఁ గూరుటయు మఖం
బావేళఁ బరిసమాప్తము, గా వలయును వినుఁడు సమయకల్పన దెలియన్. 83

క. అని యవ్విభుండు వలికిన, విని గోవులు సమ్మతింప విశసించుచు వే
ల్చె నతఁడు యజ్ఞానలమున, ననేకగోచయములం [1]గ్రమాకలనమునన్. 84

క. ఒకనాఁడు గో వొకటి లేఁ, గకుఁ జన్నిచ్చుచును దానిఁ గనుఁగొని నీ విం
కకటా యొక్కఁడఁ జేరెద, వకృపులు వచ్చెదరు చంప నని పల్కుటయున్. 85

గోవులు రంతిదేవుయజ్ఞపశువులై గోలోకంబునకుఁ బోవుట.

వ. మహానుభావుండు గావున నప్పలుకులు విని రంతిదేవుం డయ్యాగంబు సుప్ర
యోగంబుగా సమాప్తంబు గావించెఁ గొన్ని గోవులు కడమవడి పుడమిన ని
లిచె నధ్వరోపయోగంబు వడసిన గోగణంబులు గోలోకంబునకుం బ్రమోదం
బునం బోయెఁ దదీయచర్మాస్థిశ్రేణులు దటంబులై తనరం బ్రభూతరక్తమేదగ
క్లేదంబు లేత్తె పాఱి చర్మణ్వతి యనుపేరం బరఁగె నారంతిదేవభూపతియును
యజ్ఞసమృద్ధుం డై వృద్ధశ్రవునితోడి సఖ్యంబునం బొలిచి యక్షయనాకంబున
సుశ్లోకుం డై యుండె ఫేనపాఖ్యుండును గోలోకంబున శాశ్వతుండై వసించె
నని చెప్పి భీష్ముండు వెండియు. 86

సీ. మానవనాథ యీఫేనపాఖ్యానంబు బదరికాశ్రమమున బాదరాయ
ణుఁడు ప్రీతి నారాయణునకుఁ జెప్పిన నమ్మహాత్ముఁడు గోయజనార్థి యగుచు
నిది గొనియాడంగ [2]విదితమై జగమునఁ బరఁగెఁ బుణ్యతమంబు పావనంబు
దీనిఁ బఠించిన వినుల నించిన దురితవర్గంబులఁ బొరయ వలదు

తే. పూరునృపకులభూషణ పూతచరిత, నీవు నతిభక్తి గలుగుము గోవులందుఁ
బరమనియతి నీతంత్రంబు పఠనవిధియు, నేతదాకర్ణనంబును నెపుడుఁ జలుపు.

క. అనిన విని యట్లు చేసెద, ననఘా గోమహిమ యిట్టు లాకర్ణింపం
గనియును దనివి సనదు నా, మన మింకను జెప్పు నీవిమలవాక్యములన్. 88

క. అని ధర్మతనయుఁ డడిగిన, ననయంబుఁ బ్రియంబుఁ బొంది యమరనదీనం
దనుఁ డిట్లను సత్యవతీ, తనయునివాక్యములు సెప్పెదను వినుము నృపా. 89

ఆ. గోవిశేష మర్థి నీవు నన్నడిగిన, యట్ల శుకుఁడు దండ్రి నడిగె దాని

1 గ్రియాక్రమయుక్తికి. 2 నెసకమై.

కాత్మఁ బ్రియముం బొంది యామహాసంయమి, యాసుబుద్ధి కిట్టు లనియె నధిప.
సీ. స్థావరజంగమాత్మక మైనభూతజాలంబు సుస్థితి గోగణంబునాశ్ర
యమునన తత్సంభవమును గోవులయందు యవి మూలసంతాన మజున కట్టుఁ
గాక సిద్ధులసాధ్యగణములమాత లిట్లగుట యెఱింగినయతఁడు బ్రహ్మ
లోకగోలోకాది[1]లోకాంతరములకుఁ దనయింటి కరుగుచందమున నరుగుఁ
తే. బరమగతిఁ గోరువారలు పాదముష్టి, యష్టివాక్చిత్తముల గోవు నభిభవింప
కుండ వలయు నివ్విధ్యఁ బద్మోద్భవుండు, సెప్పె నది యాత్మపావన శిష్టసేవ్య.
క. పావన మని శ్రుతి సెప్పిన, యేవస్తువు నాశ్రయించి యెక్కు డయిరి భూ
తావలులకు సుర లట్టిది, గోవు దదీయ మగు మహిమకుఁ గుఱి గలదే. 92
క. వీణాకాహళవేణు,క్వాణప్రతిమములు ధేనువర్గధ్వను ల
క్షీణసుకృతంబు నిర్మల,వాణి తదాకర్ణనంబు వర్ణనవిధమున్. 93
క. క్షీరము దధియును ఘృతము సు,ధారూపము లగుట దేవతాప్రీణనయ
జ్ఞారంభంబులు విమలా,చారా గోదోహనైకసాధ్యము లయ్యెన్. 94
ఆ. శ్రుతులు సోపనిషదసూక్తులు గోస్వరూ,పంబు లని సరోజభవుఁడు సెప్పె
ధర్మపరత పరమతపము మహాధ్వర, మనఁగఁ బరఁగు గోసమర్చనంబు. 95
క. ఈవాక్యంబులు భూదే,వావలిసన్నిధిఁ బఠించునాతఁడు పుణ్యుం
డై వెలయు విన్నవారలు, పావనగుణ తత్క్షణంబ పాతు రఘములన్. 96
తే. గోఘృతంబు ప్రాశించియు గోకరీష
సువిహితస్నానుఁ డయ్యు భూదివిజుఁ డధిక
భక్తి నిత్యంబు గోమతీపఠన మాచ
రించియును గల్మషముల నిర్జించు ననఘ. 97
చ. అనిమిషులుం మహామునులు నయ్యయిపెంపులు గోమతిం బఠిం
చినసుకృతంబునం గనిరి శ్రీయును శత్రుజయంబుఁ బేర్మియుం
దనయసమృద్ధియుం గలుగుఁ దత్పఠనంబున బంధుకోటిబం
ధనమునఁ బాయు మార్గమునఁ దప్పు మృగార్తియుఁ జోరబాధయున్. 98
వ. అనిన విని యమ్మునిపతికి శుకుం డిట్లనియె. 99

వేదవ్యాసముని శుకునకుఁ జెప్పినకపిలగోమహానుభావము

క. తమజాతికిఁ దగుకర్మ,క్షమతలు లేకున్న యట్టిజనములు గపిలా
సమధికపూజనతద్దా,నము లొనరింతు రవి [2]వాచు నాదురితములన్. 100
సీ. అనుటయు సందియం బదియేల కపిలఁ బూజించినఁ బ్రీతి నిచ్చినను జెడని
యఘములుఁ గల్గునే యనియెఁ బరాశరతనయుఁ డవ్వాక్యంబు విని తదీయ
తనయుండు గపిల కంతటిపెంపు రాఁ గతం బేమి నావుడు నమ్మునీశ్వరుండు

1 లోకోత్తరములకు 2 వాపు.

విను మని యిట్లను ననిమిషసంఘంబు నొక కారణమునఁ బావకుఁడు మొఱఁగి

ఆ. యరిగి తనదుగుప్తి యర్థించి గోవుల, నాశ్రయించె ననియు నగ్నిగోప
నంబు నేసె నవ్విధంబున శిఖ యున్కి, సుర లెఱింగి [1]రెల్లచోటు నరసి. 101

వ. ఎఱింగి కూడుకొని గోవులకడకు వచ్చి వానితో నగ్ని దాఁచుట యఖిలజగజ్జనంబులకు నహితంబు సేయుట గాదె చూపకుండుట దగ దని పలుకుటయుఁ బుయిలోడ గోవు లప్పావకుం జూపిన నాసుపర్వులు సంతోషించి వానికి వరం బీవలయు నని యవ్వాయుసఖుం బ్రార్థించిన నతండు దా నగ్గోవులయందు డాఁగి యుండ నవి కపిలచ్ఛాయం బ్రాపించి యునికిం గనుంగొని గోవుల కెల్లను గపిల యెక్కుడగుటయుం దదీయారాధనంబునుం దద్దానంబునుం బుణ్యతమంబు లై దురితంబుల దమియించి యుత్తమలోకంబుల నిచ్చుటయు వరంబులు గా నిచ్చె నని చెప్పి వెండియు. 102

తే. కపిల యిచ్చినవానిన కాదు నిజము, కొన్నవానిని బుణ్యాత్మకుఁడుగఁ జేయు
నీవుఁ గపిలాసమర్చనానిరతమాన,సుండ వగు టెంతయును మేలు సువ్రతాత్మ.

వ. అని చెప్పుటయు నప్పరమమునీశ్వరుతో నమ్మునికుమారవరుండు గపిలాలక్షణం బెఱింగింపవే యనిన నతం డతని కిట్లనియె. 104

తే. కర్ణశృంగాక్షిఖురనాసికాపుటములు
గపిలములు గుత్తుకయును ముష్కములు గవిల
[2]పట్టు లొండు నెం దేనొకపట్టు కపిల
మైనఁ గపిలాత్వగుణమున కదియ చాలు. 105

క. మే నెల్లఁ గపిల మైనను, దానిం జెప్పంగ నేల తగదు కపిలలక్ష
మానితగుణ పికికి గుడువఁ, గా [3]నేబలి కైనఁ గాక కట్టఁ బెఱికకున్. 106

ఆ. కాలఁ గేలఁ గోలఁ గపిల దండించిన, నరకవాసమునకు నరుగవలయుఁ
బూరి నీరు లెస్స యారసి యగ్గోవు, సత్కరింప సుగతి సంభవించు. 107

క. అనఘ కపిలాప్రదానం,బునకు ఫలం బిట్టి దనఁగఁ బోలునె కమలా
సనుఁడు మహానందప్రద, మని వెఱచుచుఁ జెప్పె దాని నట యే మందున్.

వ. అని వెండియు. 109

క. వసుధామరగాయత్రీ, వసంతములు సత్యగోసువర్ణంబులు నే
కసముద్భవంబు లని తా,పసవర్యులచేత విందుఁ బావనచరితా. 110

క. కావున భూమియుఁ గనకము, గోవును దానార్హవస్తుకోటికి నెల్లన్
ధీవినుతా యెక్కుడగుట, నీవిమలోదాత్తబుద్ధి నెలవుకొలుపుమీ. 111

క. అని మునిపతి సెప్పినఁ దత్తనయుఁడు ప్రియ మందె ననుడు ధర్మసుతుం డే
విని యుండుదు సిరి గోమయ,మున నుండుట దాని కెద్ది మూల మగునొకో.

1 కెల్లచోట్ల. 2 పట్టు లెందు లేకయుఁ దోఁకపట్టు. 3 నేవని కైనఁగాఁడి గట్టంబెఱికన్.

గోశ్రీసంవాదము.

వ. అనుటయు గాంగేయుండు గోశ్రీసంవాదం బనునితిహాసంబు విను మయ్యర్థం
బు దేటపడు నని పలికి యి ట్లనియె. 113

సీ. సిరి ధేనువులలోని కరిగిన నెవ్వతె వని యవి యడిగిన నమ్మహాత్మ
శ్రీ నేను మీలో వసింపఁగా వచ్చితి ననవుడుఁ జంచల వైననిన్ను
నొల్లము మాలోన నునుపఁగా ననియె నగ్గోవులు దాని కద్దేవి వగచి
యేను బాసిన సర్వదానవకులముఁ గిప్పుడియేఁ బొందినసురల్ ప్రభుతనొంది
తే. యేను వచ్చుట గోరి కాదె తపంబు, లాచరింతురు నన్నిట్టు లభిభవించు
టుచితె మీకన్ననఘవ మొల్ల ననుట, యభిభవమె నీకుఁబోలింపయచటికరుగు.
క. అని గోవులు పలికిన సిరి, విని మీచే నిట్లు పరిభవింపఁగఁబడి యేఁ
జనిన నను నెవ్వరును గై,కొనరు శరణ మగుఁడు వేఁడికొనియెద మిమ్మున్. 115
తే. మీసమీపమునం దుక్కి మేలు దాని, నిందు నా కని [1]నడిగిన నెంతయేని
నాదరంబున నగ్గోవు లంతవట్టుఁ, గూడి యి ట్లను లక్ష్మికిఁ గురువరేణ్య. 116
క. మామూత్రపురీషంబులు, భామా వేదంబు లెఱుఁగు పావనములు నీ
వీమేలవస్తువులు ప్రియ, [2]ధామము లై యుండు మింపు దలకొన మాకున్.
తే. అనుటయును సిరి నాదుపుణ్యమునఁ జేసి
కంటిఁ బడయంగ మీయనుగ్రహము ననుచు
నట్లు వసియించె నిది గోమయప్రభావ
మూల మిట్టిది గోవునమోఘమహిమ. 118
వ. మఱియు నొక్క విశేషంబు సెప్పెద నాకర్ణింపుము. 119
ఆ. సురభి దపము సేయ సరసిజాసనుఁడు ప్ర,త్యక్షు డై మనోరథంబు సెప్పు
మిచ్చుకౌతుకమున వచ్చితి ననవుడు, నిట్టు లనియె నది మహీశవర్య. 120
క. మీ రిట్లు ప్రసన్నమతిఁ, గారవమున వచ్చినంతకంటెను మేలేఁ
గోరంగ వలయునట్టిది, కారుణికప్రథమగణ్య కలదే నాకున్. 121
వ. అనిన నత్యంతసంతుష్టస్వాంతుం డై సురజ్యేష్ఠుండు సురభిం జూచి సురలో
కాదిదివ్యలోకంబులకెల్లను గోలోకంబు మీఁదు గా వరం బిత్తుం గాక యని
తలంచి యవ్విశేషంబు మున్న తనవలన సిద్ధం బగుట సంస్మృతిగోచరం
బగుటయు. 122
తే. గోవులకు మేలు సేయంగఁ గోరు నాదు,చిత్తమున మద్వరంబున సిద్ధ మైన
తెఱఁగ యొలసె దైవిక మయిదీని పెంప,యావహించెద నని యిచ్చె నవ్వరంబు.
క. వనరుహసంభవుఁ డత్తెఱఁగునఁ దనలోకంబుకంటె గోలోకము స
జ్జనవినుతచరిత మీఁదై, యునికి వెలుఁగఁ జేసె నది మహోజ్జ్వల మయ్యెన్.
వ. అని చెప్పి. 125

1 యాడిన నెంతయేని. 2 ధామములుగ నుండు.

క. గోవిషయవాక్యపఠన, శ్రావణసంశ్రవణములు ధరావర యాయు
శ్శ్రీవిభవకీర్తిసుగతిప, పాపహరములు దత్పరుండ వగు మిక్కుఫలన్. 126

వ. అనినవిని కౌంతేయాగ్రజుండు శాంతనవుతో మహాత్మా గోవులమాహాత్మ్యంబు దేటపడం బెక్కుభంగులం జెప్పి నన్నుం గృతార్థుం జేసితి సర్వయజ్ఞంబులందును దాతవ్యం బత్యంతంబు సువర్ణం బని విందు వేదంబులు సువర్ణదక్షిణేతి వై యని చెప్పెడు భూమియు గోవులుఁ గాంచనంబును నీవిషయంబు లైన దానంబులు నుత్తమంబు లని వేదవ్యాసువచనంబులకలిమి నీవ చెప్పితి సువర్ణవిశేషంబు విన వలతుం జెప్పవే యనుటయు నతం డతని కి ట్లనియె. 127

భీష్ముఁడు ధర్మజునకు సువర్ణదానమహిమాతిశయంబు సెప్పుట.

సీ. శంతనునృపతి లోకాంతరగతుఁ డైన విను తదీయశ్రాద్ధవిధి యొనర్పఁ
బూని గంగాద్వారమున కేఁగి మాతల్లి గంగ సాహాయ్యంబు గారవమున
నాచరింపంగఁ గ్రియాకలాపం బెల్ల నడపఁ బిండప్రదానంబుసమయ
మగుటయు దర్భవిన్యాస మొనర్ప నం దంగుళీయకకంకణాంగదములఁ
ఆ. గాంత మైనయొక్కకరము వొడమి యెఱ్ఱ,చేయి సాఁచుటయును జిత్త మద్భు
తంబుఁ బొంద దానిఁ దప్పకచూచి యయ్యధిపుబాహు వగుట నాత్మ నెఱిఁగి

క. జనకుఁడు వేడుకఁ జేసాఁ, చినయంతన సంతసిల్లి చేతం బిండం
బనుమానింపక యేఁ బెట్టిన శాస్త్రవిధానగతి ఘటింపమి వచ్చున్. 129

తే. పితృకరంబునఁ బిండంబు పెట్టు మనదు
శాస్త్ర మంచిత మగుకుశాస్తరణమునన
పెట్టఁ జెప్పు న ట్లగుట నేఁ బెట్టఁ జేత
నని మనంబునఁ దలఁచి వంచనము సేసి 130

క. అమలం బగుకుశసంస్తరణమునం బిండంబు వెట్టినం దోఁచినహ
స్తమదృశ్యమయ్యె మత్పితృసమితి ముదమునమోములం దెసఁగఁబొడసూపెన్.

క. పొడసూపి ధర్మమార్గం, బెడపక నీ విట్లు పిండ మిడుటకు హర్షం
బడరినఁ జనుదెంచితి నెక్కుడుతృప్తిం బొందితిమి ప్రగుణ్యచరిత్రా. 132

వ. అని పలికి వెండియు. 133

క. భూమికి గోవులకును నై, హేమ మిడుట యస్మదీయహితమును దేవ
స్తోమప్రియమునుం బావన, తామహనీయంబుఁ జుమ్ము ధర్మవిధిజ్ఞా. 134

క. పావనము సువర్ణము వం, శావలికిం దనకు నిర్మలాత్మత నిచ్చుం గా
నీ వది యెఱిఁగి సకలయజ్ఞావసరములను సువర్ణయాజివ యగుమీ. 135

క. అని చెప్పి చనిన నాదగు, మనము[1] సువర్ణప్రదానమహిమ కెలయఁ ద
ద్వినుతానుష్ఠానపరత్వనిరూఢుఁడ నైతి నేను ధర్మతనూజా. 136

వ. అని పలికి యాభూవల్లభునితో భీష్ముండు వెండియు నిట్లను నిది యేను గనినది

1 సువర్ణప్రధాన మహిమ కెలయ న, ద్వినుతా.

సువర్ణదానంబుమహిమ మఱియును వినినదియునుం గల దాకర్ణింపుము. 137
సీ. పరశురాముఁడు గిన్క నిరువదియొక్కమా ఱదయుఁడై రాజుల వెదకి వెదకి
వధియించి కృప పుట్టి వాజిమేధంబు ప్రాయశ్చిత్తముగఁ జేసి యంతఁ దనివి
సనక వసిష్ఠాదిమునివరేణ్యులఁ జూచి కల్మషశంకంబు గడిగి పురుషు
నత్యంతవిమలుఁ జేయంగ నెయ్యది యొప్పు ననిన వసిష్ఠుఁ డిట్లనియె నతని
ఆ. కనఘ విను సువర్ణ మగ్నిమయంబు దేవతలు నగ్నిమయత నతిశయిల్లు
వారు గావునను సువర్ణదానంబు దేవతల నీగియట్ల శ్రుతులు సెప్పు. 138
క. కావున సువర్ణ మసదృశ, పావనతాస్పదము దాని భక్తిమెయిఁ ద్వి
ప్రావలి కిచ్చిన యతనికిఁ, బావనతం గొఱంత గలదె పావనమూర్తీ 139

వసిష్ఠుఁడు పరశురామునకుఁ జెప్పినసువర్ణమహిమము.

వ. ఏను బ్రహ్మముఖంబున వినినది సువర్ణవిషయంబైనవిశేషం బొక్కటి యెఱిం
గించెద నవహితుండవై విను మని పలికి యమ్మునిపతి యమ్మహాత్మున కిట్లనియె.
క. గిరిజయు గిరీశుఁడును నొం,డొరువులకై తప మొనర్చి యొకళు లోకళ్లఁ
బెరయం బడసి పరమసుఖ,భరితాత్మకులైరి జగము ప్రమదం బందన్. 141
వ. కొండొకకాలంబునకు నయ్యాదిమగృహస్థునితేజం బాహారమగృహీణనిమిత్తం
బుగా రేతోధాతురూపంబునం బ్రస్కన్నంబై యమ్మహేశ్వరుమానసవృత్తిం
జేసి యగ్నియందు నిలిచి యుండ నత్తఱిం దారకుం డనునొక్కరక్కసుచేతం
బెక్కువిధంబులబాధలంబడి యనిమిషులును మునులును గమలయోనిం గానం
జని యద్దానవుండు దనుఁ బఱచినపాటుల్ల నెఱింగించిన నద్దేవుండువారితో
దీని నెఱింగి యేను మున్న మీకుశోభనం బయ్యెడు తెఱంగు సమకట్టినవాఁడ
మీ రగ్నినాశ్రయించి మాకు శుభంబు సేయవలయునని సంప్రార్థనంబు సేయు
నది యతండు కర్తవ్యం బెఱుంగు నరుగుం డని నియోగించిన సంతోషించి
యట్లచేసెద మని యవ్విధాత వీడ్కొని వార లగ్నికడకుం బోవ నుత్సహించి.
సీ. ఆతనియున్నెడ యారసికొని చను నప్పు డాతండు నిద్రాతిశయము
నూని ప్రచ్ఛన్నుఁడై యుండుట వారలు గానక యున్నంతఁ గప్ప యొకటి
యగ్నిపాతాళంబునం దున్కి యెఱిఁగింప నప్పావకుఁడు డాఁగి పిప్పలమున
కేఁగెడు నెడ శాప మిచ్చె జిహ్వాస్ఫూర్తి లేక రసాలివివేక మెడలి
తే. యుండెడుమ కప్ప లని బొక్క లెండ నొండి
చచ్చియును నీరు వచ్చినఁ జావు బొంకు
నేసి యెలుఁగులు సెలఁగఁగఁ జెలఁగ వరము
వారు గప్పల కిచ్చి రవార్యతేజ. 143
వ. ఇవ్విధంబున విబుధులు మునులు నమ్మండూకంబుమఱుకువయూఁడిపి మఱియును.
క. అనలుని నన్వేషింపఁగ, వనగజ మొక్కండు రావివలను చతురతం

గను గిటి చూప వా ర,వ్వనస్పతిం జేరఁ జనఁగ వారనియెలుకన్. 145
వ. అయ్యగ్నిదేవుండు గజంబులకు జిహ్వ దిరుగంబడ శపించుచు శమీగర్భనివాసి యయ్యె నని మొదలుగా నగ్నికి శమీగర్భంబునం దుత్పత్తి గలిగె నద్దివిజులును దాపసులును గజంబులు ప్రతీపజిహ్వంబు లయ్యును సర్వరసజ్ఞానంబు గలిగి మాననీయంబు లగువరంబులం జేసి రాజితంబు లగునట్లుగా ననుగ్రహించి యగ్గజంబువిషాదంబు మాన్చి రంత నొక్కశుకం బెఱింగింప శమీగర్భంబున నగ్నియునికి యెఱింగి యందఱుం గ్రందుకొనం గడువేగంబునం బోవఁబోనిన నిదుర సెడుటకుం గోపించి. 146
ఆ. జిహ్వ మరలఁబడఁగఁ జిలుకల నగ్ని శ,పించె సురలు సెవుల కించునట్టి పలుకు వాని కొసఁగి చిలుక నానందింపఁ, జేసి యాకృశానుఁ జేరఁ జనిన. 147
వ. అతండు వారి నాలోకించి మీావచ్చినకార్యం బేమి యని యడిగిన వారుఁ దారకదైత్యుచేయుబాధ లెఱింగించి వాఁ డేమియుపాయంబునం దెగటాఱు నత్తెఱం గానతిమ్పు మని నిన్నుం బ్రార్థింప వచ్చితి మని పలికి వెండియు 148
క. మాకుం గుశలము గోరుము, నీకును మే లివ్విధంబు నీదుమహిమ యీా లోకంబు లెల్ల మనుములఁ, జేకొని కీర్తించునట్లు సేయుము కరుణన్. 149
సీ. అనినఁ బ్రసన్నత నట్టులు సేసెద నూఱడుం డని వారి నూఱడించి తనయందు నెలుఁగుశంభునివీర్య మిడియె గంగాగర్భరూపంబు గాఁగ నాతఁ డది యతిపరివృద్ధ మగుటయు ధరియింప నోర్వక నిర్జరపర్వతంబు తటమున శరవణస్థంబుగా గంగ యుత్సృష్ట మొనర్ప నాశిఖరి సతగు
తే. వల్లరీగుల్మకముగ సువర్ణమయత, వెలుఁగ బాలుఁడై వెలిఁగె నవ్వీరగర్భ మచ్చటికివచ్చి కృత్తికలార్వురును మ,దీయపుత్త్రకుఁ డనుచు నెత్తికొని రనఘ.
వ. ఇత్తెఱంగున నొక్కట నెత్తికొనుటయు నక్కుమారుండును షణ్ముఖుండై యొక్కపెట్ట సకలకృత్తికాస్తన్యపానం బాచరించె నట్లగ్నిసంభవ గాంగేయ కార్త్తికేయత్వంబు లొందిన యయ్యిందుమౌళితేజంబు పదంపడి బ్రహ్మాదిదేవతలు పూజింప దేవసేనాధిపతిత్వంబునం జేర్చి యర్చిర్మహిత యయిన మహాశక్తిం దారకుం బరిమార్చి బృందారకమునిబృందంబులకు నానందం బొనర్చె నని యిట్లప్పరమముని పరశురామునకుం జెప్పి పురహరుం డగు నప్పురుషుండు హిరణ్మయుం డగుటయు నద్దేవదేవుండు దాన తనూభవుండై తోఁచుటయుం దథావిధరేతోధారణంబున వహ్ని హిరణ్యాత్మకరేతోమూర్తి యై హిరణ్యరేతుం డనం జనుటయు నతండు తద్రేతగకలనంబునం దన్మయుం డగుటం జేసి పురహరునకు వహ్ని రేతుం డను నభిధానంబు గలుగుటయుం దేటపఱచి యవ్విధంబున రూపవంతం బైనదిగావున సువర్ణంబు జాతరూపనామకం బై పరఁగుటయు నెఱింగించి. 151
క. మహితాత్మక యేతాదృశ, మహిమంబు సువర్ణ మది సమంచితతేజో

మహనీయము తద్దానము, మహత్త్వ మాశిన్పుఁడ యెఱుఁగు మాకుం జూడన్.

వ. అవ్విశేషంబున నశేషకల్మషంబులం బాసి నరుండు విధూమత్వంబున వెలుంగు శుచియుంబోలె శుచిత్వసంపద సొంపారం బెంపారు నని యుపదేశించె నవ్వసిష్ఠమునివరువచనంబు లాఁదియమందాదరవర్ణనీయుం డై సువర్ణదాన పరంపర లాచరించి. 153

క. ఆరాముండు శుచిత్వ, శ్రీరాజితుఁ డగ్యో నట్లు సేయుము నీవుం
గౌరవముఖ్యా యది భవ,పారావారఘునయానపాత్రము సుమ్మీ. 154

క. అని యనిమిషతటినీప్రియ,తనయుఁడు సెప్పటయు ధర్మతనయుఁడు హృదయం
బునఁ బ్రమదము నిండార న,తని కో నతిభక్తివినయధామం బగుచున్. 155

వ. పితృయజ్ఞప్రకారం బెఱింగింపవే యనుటయు నక్కురువరుఁ డన్నరనాథున కి ట్లనియె 156

క. పితృపూజ సమగ్ర్యము దై,వతపూజనమునకు మనుజవల్లభ పితృదే
వతలఁ గొనియాడుదురు దే,వత లాదిగఁ గల్గునెల్లవారును భక్తిన్. 157

వ. విశేషించి మనుష్యులకుఁ బితృసమారాధనంబు సర్వశుభసాధనంబు. 158

—— భీష్ముఁడు ధర్మజునకుఁ బితృపూజావిధానం బెఱింగించుట. ——

క. అమవస నమవసఁ బితృయ,జ్ఞముఁ దగఁ బిండప్రదానసహితముగా భ
క్తిమెయిం జేయునతఁడు ని,త్యముఁ జేసినవాఁడ యగు సముంచితచరితా. 159

వ. పితృయజ్ఞంబునకుఁ దిథివిశేషంబు సెప్పెద. 160

సీ. పాడ్యమిఁ బితృయజ్ఞపరుఁ డైనఁ జారుకాంతాపతి విదియఁ గాంతలకుఁ దండ్రి
తదియను జనితిని దా [1]వాజిధనకుండు పశుభాగి పంచమి బహుసుతుండు
షష్ఠి[2]భానాత్ముండు సప్తమిఁ గృషిభాగి యష్టమి వాణిజ్య పుష్టుఁడు వసు
గజధర్మవిష్ణుచిత్రజతిథులం దేకశఫజంతువులును గోచయముఁ గుప్య
తే. ములును దగ బ్రహ్మవర్చస్విపుత్రకులును
ధనము గలవాఁడు విను చతుర్దశి రణైక
భాగి పున్నమ నమవస భవ్యసర్వ
కామ్యఫలభాగి యగుఁ జువ్వె కౌరవేంద్ర. 161

క. అపరం బగుపక్షంబును, నపరాహ్ణము మేలు పితృసమర్చనమున కా
ద్యపుఁదిథి దశమ చతుర్దశి, నృపవర యప్పక్షమునను నింద్యతఁ బొరయున్.

క. అనిన విని ధర్మసూనుం, డనఘా యెద్దానఁ బితృసమర్చన మొనరిం
చిన నధికఫలం బగు న,ద్వినుతద్రవ్యములఁ జెప్పవే తెలియంగన్. 163

వ. అనుటయు దేవవ్రతుం డతని కి ట్లనియె. 164

1 వంధిజనకుండు. 2 హింసాత్ముండు. 3 దురగ, ధర్మశివార్కచిత్తజతిథు.

క. తిలపాయసఘృతములు పితృ,కలనములకు నుత్తమములు గవ్యంబు మహా
ఫల మెద్ది యైన మత్స్యం, బులు మాంసము విహితవిధిఁ బ్రభూతఫలంబుల్.

తే. గొఱియనంజుడు ఖడ్గంబు నెఱచి గండ, మృగమునందలిపలలంబు మేకమాంస
మొక్కఁ డొకటికి ఫలమున నెక్కుడండ్రు, పితృసమర్చనవిదు లైన పెద్ద లధిప.

వ. నక్షత్రవిశేషం బాకర్ణింపుము. 167

సీ. [1]కార్తెఁ బైతృక మగుకర్మ మొనర్ప నిశ్శత్రుత రోహిణిఁ బుత్రలబ్ధి
శశితారకమున నోజఃప్రాప్తి యార్ద్రఁ గ్రూరపువర్తనము పునర్వసువునందుఁ
గృషిఫలోదయ మనిమిషగురుతార సుపుష్టి యాశ్లేష నుత్కృష్టవీర
తనుజలాభము మఘఁ దనకులమున పెంపు పుబ్బ సౌభాగ్యవిస్ఫూర్తిసిద్ధి

తే. యర్యమునితారఁ బెక్కపత్యములపుట్టు,హస్తమునఁ గర్మ సఫలత యనులతార
సుందరాకారయుతు లగుసుతులకనుట, యనిలతార వాణిజ్యవర్ధనము గలుగు.

సీ. వినుము విశాఖ సత్తనయబహుత్వ మ
నూరాధ రాజాధికార మైంద్ర
మునఁ బ్రభుత్వము పెంపు మూలఁ బూర్వాషాఢ
నారోగ్యమును నుత్తమాతిశయము
నుత్తరాషాఢ శోకోదయరహితత్వ
మభిజిత్తునందు విద్యాభియుక్తి
శ్రవణకాలమునఁ బరమగతిసిద్ధి ధ
నిష్ఠ రాజ్యము జలనిధిపతార

తే. మొదలుగాఁ దారకంబులు మూఁట నగద
కార్యఫలములు సదజావికములు గోవు
లవుల మూఁటను గుప్య[2]వృద్ధ్యశ్వ కాయు
వులు శుచిశ్రాద్ధకర్తకుఁ గలుగు నధిప. 169

వ. అనిన నప్పుడమిఱేఁ డప్పురుషవరునిం బితృపూజనంబులకుఁ బాత్రంబు లెట్టివి
గా వలయు నని యడిగిన నయ్యమరనదీనందనుం డిట్లనియె. 170

క. దైవికకృత్యంబులకును, భూవర భూసురుల సూక్ష్మముగ శోధింపం
గా వలదు గాని పితృపూ,జావిధికిఁ బరీక్ష వలయు సమ్యగ్భంగిన్. 171

వ. కావున నీ వడిగి మేలు సేసి తాకర్ణింపుము. 172

తే. కులవయోరూపశీలవిద్యల నుదాత్తు,లనఁగఁ దగువారు పంక్తిపావనులు దద్గు
ణమ్ము లారయ లేనిజనములు పంక్తి, దూషకులు పైతృకమునకు దోషదూర.

వ. మఱియును బంక్తిదూషకులం జెప్పెద నాకర్ణింపుము. 174

1 కర్త్య. 2 వృద్ధ్యతిశయాయు.

సీ. జూదరి గరదుండు వేదంబు సదువనివాఁడు వడ్డికి నిచ్చువాఁడు గాయ
కుండు గ్రామముపనిఁగుడుచునాతఁడు గృహదాహి కుష్ఠము గలతనువునాతఁ
డలుఁదెవుల్ గొన్నాతఁ డఖిలవస్తువులును నమ్మెడునతఁడు సోమమ్ము విక్ర
యించినయతఁ డభిసంచారలాభోపజీవకుం డుగ్రీశసేవకుండు
తే. భార్యయును దాను బుత్త్రులఁ బంచికొన్న
వాఁడు పసులఁ బెక్కె లెడువాఁడు కపట
కృత్యముల మ్రుచ్చిమిని శిల్పికృతుల బ్రదుకు
వారు పంక్తిదూషకు లండ్రు పౌరవేంద్ర. 175

వ. అని చెప్పి వెండియు. 176

క. తలఁ జీర సుట్టియును జెప్పులు దొడిగియుఁ జేసినట్టిభోజనముఫలం
బలఘుచరిత పద్మజుఁ డసురలభాగం బని విధించెఁ బ్రకటఫణితులన్. 177

తే. పలుదెఱంగులవంటకంబులఁ బ్రమాద
జాతమై యశుచిత్వంబు సంభవించి
నప్పు డసురలు గొండ్రు క్రియాఫలంబుఁ
దిలలు పైఁ జల్ల నశుచిత దొలగు నండ్రు. 178

క. శాంతుఁడు సువ్రతశీలుఁడు, దాంతుం డధ్యాపకుండు దయగలవాఁ డ
త్యంతప్రబోధసంపద్వంతుఁడు పావనులు భూపవర పంక్తులకున్. 179

క. వ్యాకరణధర్మశాస్త్రవి, వేకములుఁ బురాణజాతవేదిత్వము బ్ర
హ్మైకత్వబోధనము నధి, పా కలిగినవారు పంక్తిపావనులు గడున్. 180

తే. మేలిగుణములు గనియు నమిత్త్రజనము, శ్రాద్ధపాత్త్రంబుఁ జేయంగఁ జన దమిత్త్ర
దత్తమైనది భస్మహుతంబుఁ జౌట, నిడినవిత్తునుబోలె నై చెడు నృపాల. 181

క. మును ముట్ట నెఱిఁగి శ్రాద్ధం, బునకుం గై కొనుట మేలు భూసురునిం గై
కొని యరసి కాఁ డనిన నా, తని యుమ్మలికంబు సెఱచు ధార్మికు నైనన్. 182

క. ఈతెఱఁగు లెల్ల నెఱిఁగి సు, నీతంబుగ శ్రాద్ధ మధికనియతి నడపు ని
ర్ధూతదురితుండు నడచుఁ బ్రి, యాతిశయం బెసఁగ దేవయానమున నృపా. 183

వ. అని చెప్పి శాంతనవుండు గాంతేయాగ్రజుతో మఱియు నిట్లను బ్రహ్మమానస
పుత్త్రుం డగు నత్త్రిమునీంద్రువంశంబునకుం దొడ వగుదత్తాత్త్రేయనందనుండు
నిమినామధేయుం డగుసంయమికొడుకు శ్రీమంతుం డను పేరివాఁడు మృతుం
డగుటయు. 184

క. నిమి యక్కుమారునకు శ్రాద్ధము సేయుచు నుండి భక్తిఁ దలఁచినఁ గృప న
త్త్రిమునీంద్రుఁడు వచ్చి క్రియా, సమీక్షణము సేసె మది నెసఁగునర్మిలితోన్.

వ. అట్లు పావకక్రియాకలాపం బనుసంధించి యాసంయమివరుండు. 186

అత్రిమహాముని నిమి కెఱింగించిన శ్రాద్ధక్రియావిశేషము.

ఆ. పరిగృహీతులైనబ్రాహ్మణుల్ పంక్తిపా,వనవరిష్ఠు లగుట వారి కిడిన
దర్భవిస్తరములు దక్షిణావర్తంబు, లగుటఁ గ్రియలు దిలసమగ్ర లగుట. 187

క. అమలినతరదర్భన్యా,సము లెందును దక్షిణంబు సాఁగ నిడినయ
గ్రములు గలిగి యుండుటమం,త్రము లయ్యైవిధుల కంచితముగ నడచుటన్.

ఆ. [1]మునగ యుల్లి యడవిమునగ దుర్మాంసము, లానుగమ్ము మలిన మైనయుప్పు
గఱియజీలకఱ్ఱ గఱివేము [2]గురుజ యిం,గువ ప్రవర్జనీయకోటి యగుట. 189

క. శునకంబు రజస్వల యగు, వనిత పతితుఁ డంత్యజాతివాఁ డాక్రియప
ట్టున కెయిది తవులఁ జేరక, చనఁ జేయుట నుగ్గడించి సంభావించెన్. 190

క. కావున శ్రాద్ధక్రియలకు, భూవల్లభ యట్టిభంగి పూజ్యత నిచ్చుం
దా వినిపించెం బితృదే,వావలి నత్త్రి నిజవంశుఁ డగునిమికిఁ దగన్. 191

వ. అత్త్రెఱిం గెఱింగించెద నత్త్రి నిమితో నిట్లను శ్రాద్ధంబున నర్యమవరుణసోమా
గ్నులకు భాగంబులు బ్రహ్మగల్పించె విశ్వలగు దేవతలు పితృదేవతలతోఁగూడం
దత్క్రియోపయోగ్యతం దోఁతురు వారలకును భాగకల్పనం బొనరించె దేవ
తలయందుఁ గొందఱు ఉష్మపులయినమహాభాగులం బితృత్వనిర్దేశంబున నేర్పరించె
నవ్విరించి వివరించిననామంబులు సెప్పెద వినుము బలుండు ధృతి విపాప్ముండు
పుణ్యకృత్తు పావనుండు పార్ష్ణిక్షేముండు సమూహుండు దివ్యసానువు వివ
స్వంతుండు వీర్యవంతుండు హ్రీమంతుండు కీర్తిమంతుండు కృతుండు విద్యు
ద్వర్చసుండు సోమవర్చసుండు సూర్యశ్రీ సోమపుండు సూర్యసావిత్రుండు ద
త్తాత్ముండు పుండరీయకుం డుష్ణినాభుండు నభోదుండు విశ్వాయువు దీప్తి చమూ
హరుండు సురేశుండు వ్యోమారి శంకరుండు భవుం డీశుండు కర్త కృతి దక్షుం
డు భువనుండు దివ్యకర్మకృత్తు గణితుండు పంచవీర్యుం డాదిత్యుండు రశ్మిమం
తుండు సప్తకృత్తు సోమపూర్వుండు విశ్వకృత్తు కవి యనుగోప్త సుగోప్త నప్త
యీశ్వరుండు జితాత్ముండు మునివీర్యుండు దీప్తరోముండు భయంకరుం డను
కర్ముండు ప్రతీతుండు ప్రదాత యంశుమంతుండు శైలాభుండు పరమక్రోధి
ధీరోష్ణిభూపతి స్రజుండు వజ్రి వరి వీరలు భాగార్హు లని చెప్పి వెండియు. 192

క. గిరివనదుర్గములందును, సరిదుత్తరణంబునపుడు శ్రాద్ధవిధిసమా
చరణసమయమున వీరిం, బరికీర్తించినయతండు వడయు శుభంబుల్. 193

ఆ. పూరిపంటప్రాలు [3]నారుగబియ్యంబు, జంబువునఫలంబు శ్రాద్ధకృతికిఁ
గావు తుమ్మ నేడ్వఁ గాదు శ్రాద్ధక్రియా,చరణసమయములఁ బ్రశాంతివలయు.

వ. అనియునుం జెప్పె నని చెప్పి సరిత్సూనుండు ధర్మజుతో మఱియు ని ట్లనియె.

---

1 మునుఁగ. 2 గురిజ యిం,గువు, 3 అరిక.

సీ. ఒకతఱి మునివర్యు లొక్కటఁ బెక్కండ్రుశ్రాద్ధముల్ సేయ భోజ్యములు పెక్కు
లనుభవించుటఁ దమ కఱుగమి పుట్టుటయును బితృదేవతల్ సనిరి సోము
కడ కట్లు సని తమకాఱియ సెప్పిన నతఁడు పద్మజుపాలి కరుగుఁ డనియె
వా రట్ల కాకని బోరన నరిగి పద్మజునిఁ గాంచి యజీర్ణదశ యెఱుంగ
తే. విన్నవించినఁ దనయొద్ద వెలుఁగుచున్న
యగ్నిఁ జూపి యిక్కఁ డితఁ డపహరించు
ననిన నగ్ని మత్సహితులై కొనిన నఱుగఁ
జేయువాఁడ నాహారముల్ సిద్ధ మదియు. 196
క. అని పలికినఁ బితృదేవత, లనలుఁడు ముఖ్యుఁడుగ నెప్పుడు నాహారంబుల్
గొని సుఖజీర్ణాన్నానందం,బు నొందుదురు సూవె భరతభూపవరేణ్యా. 197
క. కావున సాగ్నికుఁ డయి తగ, నేవాఁ డొనరించు శ్రాద్ధ మీడ్యం బది సం
భావింతురు పెద్దయుఁ బితృ,దేవత లసురలకు రాదు తెఱియుఁ జూడన్. 198
ఆ. అనఘ పితృపితామహప్రపితామహ, పూజనములు శిష్టపూర్వకముగఁ
జేయవలయు నియతి దాయ దొడ్డినజన్ని,దంబుతోడ భక్తిధామ మగుచు. 199
తే. పిండసంబంధమునఁ బాయుఁ బ్రేతభావ
మది సుగతి నిచ్చు గయఁ బిండ మట్లు గాన
యరుగునో గయ కొకఁ డైన నని కదా య
నేకపుత్త్రులఁ గోరుదు రిద్ధచరిత. 200
క. గౌరి యగుకన్య వరదా, నారూఢం జేఁత నీల మైనవృషభముఁ గా
గారవమున విడుపు ముదం, బారంగాఁ జేయుఁ బితృచయముచిత్తములన్.
క. శ్రాద్ధంబుప్రకారంబును, వృద్ధాచార్యోక్తభంగి వివరించితి నీ
బుద్ధిం దోఁచినదాని స,మిద్ధగుణోదార యడుగు మెయ్యది యైనన్. 202
క. అని నిర్జరాపగానం,దనుండు వలుకుటయుఁ బ్రియము దళుకొత్తఁగఁ బాం
డునృపాలునగ్రనందనుఁ, డనూనవినయమున నమ్మహామతితోడన్. 203
క. తప మని యార్యులు సెప్పుదు, రుపవాసవ్రతము నదియొ యొండు గలదొ సా
రపుఁదపము తెఱఁగు నాకుం, గృప నెఱిఁగింపుము విధూతకిల్బిష యనుడున్.
ఆ. అమ్మహాత్ముఁ డిట్టు లనుఁ బెక్కుదివసంబు
లుపవసించి యునికి తపముచొప్పె
దాన విను తపస్వి గా నేరఁ డది యాత్మ
ఘాత మగుట నరుఁడు గౌరవేంద్ర. 205
క. సత్త్యంబు బ్రహ్మచర్యము, నిత్త్యశుచిత మౌన మతులనియమము దయ శు
ద్ధత్త్యాగంబుఁ దపస్సం,పత్త్యాకృతు లండ్రు బుధులు పౌరవముఖ్యా. 206
వ. అనిన విని కురుపతి కురుపితామహునితో మహాత్మాదానశీలుని యప్రతిగ్రాహ

కునివిశేషం బెట్టిది యెఱింగింపు మనవుడు నాదేవవ్రతుం డీవిషయంబునకు
సప్తర్షి వృషాదర్భిసంవాదం బనునితిహాసంబు గల దని చెప్పి యమ్మనుజపతి
కిట్లనియె. 207

సప్తర్షి వృషాదర్భిసంవాదం బనునితిహాసంబు ప్రకారము.

తే. కశ్యపాత్రివిశ్వామిత్రగౌతములును
విను భరద్వాజజమదగ్నులును వసిష్ఠుఁ
డును జగంబుల నెల్లఁ బేర్కనినఋషులు
వారి సప్తర్షిగణ మండ్రు కౌరవేంద్ర. 208

వ. వసిష్ఠునిదేవి యగునరుంధతి యెందును నతనితోడన తిరుగు నయ్యందఱకుం
బరిచారిక యై [1]గండ యనుచేడియ వర్తించుఁ దద్వల్లభుం డగుపశుసఖుండు
ను వారలకు బరిచారకత్వం బాచరించు నప్పు డుండ్రును దపశ్చరణపరు లై
ధరణిం జరించుచుండ నత్యంతఘోర యగునవావృష్టి దోఁచి జీవనసాధనం
బు లగుపదార్థంబులు దుర్లభంబు లై జనంబులకుఁ బ్రాణంబులు రక్షించికొ
నుట దుష్కరం బై చెల్లెం గశ్యపాదులు నతిక్షుధార్తు లై యాహారం బన్వే
షించునెడ శిబిసూనుం డైనయాజ్యనామధేయుండు వొల్లి యజ్ఞదక్షిణార్థంబు
గాఁ దనకొడుకు నీలుం డనువాని ఋత్విగ్జనంబుల కిచ్చినం దద్వశగతి నుండి
కాలంబగుటయు మృతి నొందినం దదీయశవంబు. 209

క. పొదపై నుండఁగ వారలు, వదుండ్రునుం జూచి దాని భక్షింపంగా
మదిఁ గోరి చేరి చుట్టుం, బొదివినసమయమునఁ గాటపొంత తెరువునన్. 210

ఆ. వేఁట వోయి మరలి విభుఁడొక్కరుఁడు వృషాదర్భినాముఁ డతులదానపరుఁడు
పోయి పోయి కాంచి పోవక నిలిచి య మ్మునులతోడ నధికవినయ మెసఁగ.

క. మీ రాఁకలి పెల్లున నాహారంబున శమముఁ గొనుట కడరితిరి శ్లే
లా రం డిచ్చెద మీ కాహారంబులు వలసినట్టి వని తా మఱియున్ 212

క. బహువిధములధాన్యములును, బహురసవర్గములు మీకు భక్తి నొసఁగెదఁ
బహుతురగశకటగోగణ, బహుళబహుగ్రామములును బహుమతి నిత్తున్. 213

వ. అనిన వార లతని కిట్లనిరి. 214

తే. రాజవర రాజుదెసఁ బ్రతిగ్రహము విషముఁ
గల్లుఁ గాఁ జూతు మిట్టులు గాంచి యున్న
యట్టిమాకు నీ విచ్చెద ననుట మాపి
ధం బెఱుంగమి యింతియ తప్పు గాదు. 215

క. అనుడు విషాదముతోడం, జని కృత్రిమవనఫలములు సమకట్టి తగన్
జనపతి మంత్రుల ఋషులకుఁ, గొని పొం డని పంప వా రకుంఠితభక్తిన్. 216

---

1 చండ.

వ. వానిం దెచ్చి యమ్మహాత్ములకు సమర్పించిన. 217

ఆ. వారు పట్టిచూచి వాని వ్రేఁగున హేమగర్భకంబు లగుట గాంచి [1]నవ్వి
పుచ్చుకొనక యున్నఁ బోయి భూపతికి నత్తెఱఁగమాత్యకోటి యెఱుఁగఁ జెప్పె.

క. విని యతఁడు రాజసంబునఁ, గనలు వొడమి కృత్తి వేల్వఁగాఁ దగువారిం
బనిచిన నప్పుడ హోమంబున రాక్షసి యొకర్తు పుట్టె భూపవరేణ్యా. 219

వ. పుట్టి యప్పుడ మిత్తేని ముందట నిలిచి పని యేమి పనుపు మనిన నతండు ప్రీతుండై కశ్యపాదులం గనుపుగొట్టు మని పనిచిన నది వార లున్నెడ రోసి పోయె నంతకు మున్న వారు వనంబున మూలంబులు ఫలంబులు వెదకి తిరుగు చుండ శునస్సఖుం డను పరివ్రాజకుండు వచ్చి వారిం గని వందనంబు సేసిన వార లభినందించి రతండు నమ్మునులం గలసి యేకార్థుం డై సంచరించె నట్లు చరించు నమ్మహాత్ము లతిక్షుధాన్వితు లై తామరతూండ్లు పుచ్చికొని నమలుటకై యొక్క నలినాకరంబునకు సత్వరగతి నరుగుచు నున్న నారక్కసి యక్కొలని కడ్డంబుగాఁ బోయి పొడసూపి నిలిచిన. 220

క. ఈకమలవనము చేరువ, నేకార్యము సేయఁ జూచెదీ వెవ్వత వం
చాకొలను సొరఁగ నమ్ముని, లోకము నేరుటయు నమ్మెలఁత యొలుఁ గెసఁగన్.

వృషాదర్భి పుత్తెంచినకృత్తి శునస్సఖునిచే మృతిఁ బొందుట.

వ. ఏ నెవ్వత నైతి నేమి యిక్కొలని కావలి యున్న దాన ననుటయు నమ్మును లెల్ల నై యాఁకట నలందిరి యుపజీవింప నొండేమియు లేమిం జేసి యీసరోవరంబున బిసంబులు వెఱికికొని భక్షించువార మై వచ్చితి మనిన నవ్వనిత మీమీ పేళ్లు సెప్పి మఱి పద్మవనంబుఁ బ్రవేశించువా రని పలికిన నప్పరమమును లన్నాతి యాతుధాని యగుటయుం గృత్తి యగుటయు వధింప వచ్చినది యగుటయు నెఱింగి కశ్యపాదు లగుపదుండ్రును దానికి దుర్బోధత్వంబు దోఁచునట్లుగా నిర్వచనసహితంబుగాఁ దమనామంబులు సెప్పి రప్పాపవర్తన వెఱఁగుపడియుండ శునస్సఖుండు దనయభిధానం బభివ్యక్తంబుగా నుగ్గడించి నం గృత్తి నీపేరు దెలియం జెప్ప విదియేమి యనవుడు నతండు దేటపడం జెప్పి యుండం జెప్ప వనియెద పి ట్లంట తప్పుగాచె యిట్టియుద్దండవు మత్త్రిదండం బుపాలు వడు మని బ్రహ్మదండనిభం బగునిజహస్తగతదండంబున దానిశిరంబు బెట్టు వ్రేయుచుఁ బాపకర్మురాలా పడుము భస్మంబ వగు మని నిష్ఠురాక్షరంబుగా నిర్దేశించిన దుర్దశ యగుచుం బడి యారక్కసి భస్మీభూత యయ్యె నప్పు డప్పదునొకండ్రును బ్రమోదంబునం బయోజషండంబు సొచ్చి. 222

తే. బిసము లాదట నందఱుఁ బెఱికి రొంపి
వోవ నీటఁ [2]దెమల్చి మోపుగ నమర్చి

1 యుఱియు. 2 విదిల్చి కోపుగ.

తీరమునఁ బెట్టి నియమముల్ దీర్పఁ జొచ్చి
తీర్చి యాఁకలి దముఁగోసి తినఁగఁ గూడి 223

క. కొలను వెడలి బిసము లిడిన, నెలవునకుం బోయి యచట నిగిడించినచూ
డ్కులఁ గవి దోఁపక యున్నను, గలయం బరికించి యెట్లుఁ గానక తమలోన్.

వ. ఒండొరుల శంకించి శపథంబులు వలుకుదము గాక యని నిశ్చయించి శున
స్సఖుని వినువానింగాఁ జేసికొని రప్పు డత్రి యిట్లనియె. 225

తే. మొదవుఁ దన్నుట రవియభిముఖత దనకుఁ
గలుగ **మూత్ర**పురీషమోక్షణము సేత
యధ్యయన మనధ్యయనమునందు నడపు
టగు బిసంబులు మ్రుచ్చిలి నట్టు లైన 226

వ. అనుటయు వసిష్ఠుండు. 227

క. శ్రుతి సదువమి సన్న్యాస, స్థితిఁ గామునకుఁ దగుటఁ గుక్కఁ జేకొని తిరుగన్
మతి రోయమి నయ్యోఁడుదు, గ్గతి దూఁడులు మ్రుచ్చిలించుకష్టునకు నగున్

వ. అని వెండియు 229

క. సుత నమ్మికొనుట శరణా, గతుఁ జేకొన కునికి నిచ్చుకారుణికుదరి
ద్రతఁ జూచియు వేఁడుట నగు, గతి బిసములు దాఁచికొనుట గల్గినఁ గల్గున్.

వ అనియెఁ దదనంతరంబ. 231

చ. పలలవృథోపభుక్తి [1]సభఁ బక్షముఁ బల్కుట దుష్టదానము
గ్కలి దివసంబునం గవయుకష్టత విప్రజనంబు లుబ్ధతా
కులితముఁ జేతఁ యెల్లసరకుం గొని యమ్ముట కాదె దూఁడుతోఁ
గలపొది మ్రుచ్చిలించు టని కశ్యపసంయమి వల్కె భూవరా. 232

వ. పదంపడి. 233

క. జ్ఞాతులయెడ గోవులయెడ, గోతులయెడ ధర్మ మెడలి క్రూరుఁ డగుట కా
ర్యాతురవిప్రోపేక్షా, నీతి బిసము లపహరించునిపుణత యరయన్. 234

క. అని పలికె భరద్వాజుం, డను మఱియు హవిస్సు గ్రంప యగ్ని నిడుట యో
జ్జ నఘగికరించి చదువుట, యను నివి సరి యా బిసాపహారణంబునకున్. 235

వ. అని పలుకుటయు. 236

తే. ముట్టునను భార్యఁ గవయుట **మూత్ర**మును బు
రీషమును నీర విడుపు విద్వేషయుక్తి
యోషిదుపజీవనము మృణాళోత్కరంబు
మ్రుచ్చిలుటఁ [2]బోలుకల్మషములె తలంప. 237

క. అని జమదగ్ని మఱియు ని, ట్లను నన్యోన్యాతిథిత్వ మసహాయపువై

---

1 కరిపక్షముఁ. 2 బోలుకల్మషములు తలంప.

రనిరూఢి పొండి మొదవుం, గనలి యడుచు టీడె బిసనికరచోరతకున్. 238
వ. అనవుడు గౌతముండు. 239
క. ధృతవేదత్యజనానల, వితతివృథాత్యాగసోమ విక్రయవృషలీ
పతితా [1]దుర్గ్రామూఢీ, వితలు బిసస్తేయకష్టవృత్తికి నెనయే. 240
ఆ. అని నిర్దేశించిన విశ్వామిత్రుం డి ట్లనియె. 241
క. తగుభృత్యులఁ బ్రోవ కునికి, దగనిభటులఁ బ్రోపు కపటధార్మికవృత్తిన్
జగతీపతిఁ గొల్చుట లెస్సగఁ బోలఁగ నేర్చునే బిసస్తైన్యంబున్. 242
వ. నావుడు నరుంధతి యల్ల నవ్వుచు. 243
క సతతంబు నత్తఁ దూలుటఁ, బతిమొఁ దుశ్చిత్త యగుటఁ బరమాన్నము నో
క్కతె సేవించుట నగుదు, గ్గతి బిసములు డాఁచి కొన్నకష్టకుఁ గలుగున్. 244
సీ అసుడు వంటకము సేసినయింతి దానున్నుగుడుచుటపనియెడఁ[2]గుటిలయగుట
బొంకులు వలుకుట పుత్త్రిక వెల గొని యిచ్చుట సుజనుల కెగ్గు సేఁత
యొట్టిదుర్గతిఁ దెచ్చు నట్టిద కల్గు బిసావలి ముచ్చిలినట్టు లైన
నిట్లు గాకయుఁ బుట్టు వెల్లదాస్యంబు నీఁగక పోవు నక్కడు గలనికృష్ట
తే. యనియె [3]గండ యసంతానుఁ డగుట గర్భ
దాసుఁ డగుట దరిద్రత్వ గప్పుఁ డగుట
చెందు దూఁడులకట్ట ముచ్చిలినకష్ట
నరుని కని పల్కెఁ బశుసఖనాముఁ డధిప 245
వ. అని యి ట్లందఱుం దన కభిముఖు లై పలికిరి వారితో శునస్సఖుం డి ట్లనియె
క. ఛందోజ్ఞున కైనను దన, నందన నధ్వరధురీణునకు నైనను నా
నాదముగ నిచ్చుటం బో,లుం దూఁడులకట్ట ముచ్చిలుట దలపోయన్. 247
తే. అనిన నయ్యందఱును బుణ్యు లైనకర్మ,మనఘ శపథంబునకు విషయముగ నీవు
వలికి తటు గాన బిసలతాప్రతతి నపహ,రించినాఁడవు మమ్ముఁ గారింప కిమ్ము. 248
సీ. అనిన నిక్కం బిది యందఱు నొండొరు నే మనియెదరో వీ రీబిసముల
పొది యేను దాఁచి చూచెద నని దాఁచితి నిదె కొనుఁ డని దాని నిచ్చి మీకు
నలిగి వధించుట కై హోమవహ్నిఁ బుట్టించి వృషాదర్భి పంచెఁ గృత్తి
నది మున్న కాంచి గతార్తి నై వచ్చి యారక్కసిఁ జంపితి నిక్కమునకు
ఆ వాసవుండ లోభవర్జనముఖభవ,త్సద్గుణములఁ జేసి శాశ్వతంపు
నెలవు గలిగె రండు నెగయుండు పుణ్యలో,కముల కని సమాదరమునఁ బలికె.
వ. అట్లు పలుకుటయు. 250
చ. అనయముఁ బ్రీతిఁ బొంది మును లట్టుల చేసెద మంచు నింద్రు ప
జ్జన తగ నేఁగి దేవపరిషత్పరిపూజ్యపదస్థు లై వెలిం

---

1 దుష్కృపా...బిసస్తైన్యకష్ట. 2 గుటిలపడుట. 3 జండ.

గి నిఖిలలోకనిత్య పరికీర్తితమూర్తుల నొప్పి రింతయు
న్నీను మపరిగ్రహంబుమహనీయత నైనది సూవె భూవరా. 251

క. కావున లోభము విడుచుట, కేవియు సరి గావు గుణము లీగుణము మహీ
దేవునకు వలయుఁ బెద్దయు, నీవిధమున కమరసంఘ మెంతయు మెచ్చున్. 252

వ. అని చెప్పి భీష్ముండు వెండియు. 253

ఉ. ఈయితిహాస మార్యసభ నెవ్వఁడు సమ్మతిఁ జెప్పు వాఁడు దీ
ర్ఘాయువు శ్రీయు ధర్మము సమంచితకీర్తియు వృద్ధిఁ బొంద సౌ
ఖ్యాయతనాత్ముఁ డై మను సురావలియుం బితృకోటియుం బ్రియ
శ్రీయలరారఁ గీ డతనిఁ జెందక యుండఁగఁ జేయు నెయ్యెడన్. 254

ఉపానద్దానవిషయక సూర్యజమదగ్నిసంవాదము.

వ. అనిన విని యజాతశత్రుండు శంతనుపుత్త్రుతోఁ బితృకార్యాదులయందు గొడుగులుఁ జెప్పులు నిడుట యుత్తమప్రకారం బని చెప్పుదురు వానివిశేషం బెఱుంగ నెఱింగింపవే యనుటయు నమ్మహాత్ముం డమ్మహీపతి కిట్లను సూర్యజమదగ్నిసంవాదం బనునితిహాసంబు వినుము దాన నీయడిగినయది దేటపడు జమదగ్నిమహాముని క్రీడార్థి యై శరాసనంబు ధరించి రేణుకాదేవి బాణంబులకట్టఁ గొని తనతోడం జనుదేర నివాసంబు వెడలి యొక్కబయల నయ్యంపపొది నిలువ వైపించికొని దూరాపాతనం బాచరింప నక్కుసుమకోమలి సనియమ్ము లేఱికొని వచ్చి యిచ్చుచుండు. 255

తే. ఇవ్విధమున వినోదింప నినుఁడు గగన
మధ్యగతుఁ డయ్యె నప్పు డమ్మగువ యమ్ము
లేఱ తేరంగఁ బోయి యొక్కింత దడసి
యరుగుదెంచిన నాతఁ డయ్యబలతోడ. 256

క. లోలాక్షి యచట నిమ్మరి, యేల తడసి తనుడుఁ జెప్పునిను తేజమునన్
నేలకు వేఁడిమి దనికినఁ, జాలన వెసఁ ద్రొక్కఁ దలయుఁ జాలఁ దపించెన్. 257

క. ఇమ్మెయి నలంగి యొకవృక్షమ్మునక్రీనీడ నిలిచి చనుదెంచుట నా
కిమ్మరి దడయ వలసె నని, యమ్ముగ్ధియ సెప్పెఁ జెమట యడరఁగ మేనన్. 258

క. విని యే మేమీ నొంచెనె, యినుఁడు నిసుం దత్ఫలంబు నిప్పుడ కుడువం
గనియెదుఁ గా కస్త్రానల,మునఁ బొదివెద నతని ననియె ముని గోపమునన్. 259

ఉ. దాని నెఱింగి భూసురతఁ దాల్చి వెసం జనుదెంచి యర్కుఁ డ
మ్మానితసంయమిం గని యమత్సరభావము దోఁప రోషముల్
మానుము నావుడుం బలుకు మానుము నీ వటు వాయు మేనెదన్
భానుని నేలఁ గూల నని పల్కె మునీంద్రుఁడు శోణితాక్షుఁ డై. 260

చ. పలికిన బ్రాహ్మణుం డొదుఁగఁ బాఱక నిల్చి మునీంద్ర యిట్టు లి

ట్టల మగుక్రూరవృత్తికిఁ గడంగుదు రే సవిత్రుండు రశ్ములన్
జల మొసఁగంగ నోషధులసంపద [1]హవ్యమహత్త్వ మొంది వే
ల్పులకు బలంబు నిచ్చు నది లుత్తము గాదె యతండు నొచ్చినన్. 261
చ. అనినను శాంతి లేమికి భయం బెదఁ గూరఁగ మ్రొక్కి యాతఁ డే
నినుఁడ సహింపు నావలన నెగ్గులు గల్గెనయేని నీకు నె
మ్మనము దయామయం బని సమస్తజగంబులు సంస్తుతింపఁగా
విని ముద మందుదున్ శరణు వేఁడెదఁ [2]గావుము న న్మునీశ్వరా. 262
చ. అనిన బ్రశాంతుఁ డై తపను నాభృగుముఖ్యుఁడు ప్రీతి గారవిం
చినఁ బ్రమదంబునన్ గొడుగుఁ జెప్పులు మానసవృత్తిఁ దెచ్చి య
మ్మునికడఁ బెట్టి యత్తరణి మున్నివి లే వని పల్కె దీన మైఁ
దనుకదు వీనఁ బాదములఁ దాఁకదు నా దగు వేఁడి యేమియున్. 263
మ. నయ మి ట్లారఁగ నాతపత్రము నుపానద్ద్వంద్వముం జూపి చె
ప్పి యపూర్వం బగుసృష్టిఖేలనమునం బెంపారునవ్వస్తువుల్
దయ సద్విప్రున కీగి యైహికసుఖౌదాత్త్యంబు నాముష్మిక
ప్రియముల్ దాతకు సుస్థిరంబులుగఁ గల్పించున్ మునీంద్రోత్తమా. 264
మ. అనినన్ మోమలరన్ దినేశ్వరునిఁ దా నామంత్రితుం జేసి య
మ్మునిశార్దూలుఁడు వల్లభాసహితుఁ డై మోదంబునం దేలుచుం
జనియెన్ నాఁడు జనంబు లెల్లను బ్రమోదం బందుచున్ వానిఁ గై
కొని రవ్వస్తువు లిట్టి వేర్పడఁగ నీకుం జెప్పితిన్ భూవరా. 265
చ. దినకరచిత్తసృష్టములు దివ్యమునీశ్వరలాలితంబు లై
వినుతపదార్థముల్ గరుణ విప్రునకున్ యతిసాధువృద్ధస
జ్జనులకు నిమ్ము నీ వది సుసారపుధర్మము సూవె దానఁ గ
ల్గును విను గోకులాకలితలోకము లో నగుపుణ్యలోకముల్. 266
క. దానప్రవణ యుపానద్దానంబును నాతపత్రదానము సురస
న్మానసభాజనము లగుట, నానాబుధజనులచే వినంబడు నెపుడున్. 267
క. అనిన విని పాండుభూవర, తనయో త్తముఁ డిట్టు లనియెఁ దాతకు శూద్రుం
డనఘా యెమ్మెయిచరితంబున నిహపరపరమసౌఖ్యములఁ జెందఁ గనున్. 268
వ. అనుటయు నతం డతని కి ట్లనియె. 269

శూద్రున కవశ్యానుష్ఠేయం బైనధర్మంబు నిరూపించుట.

క. లోకహితార్థంబుగ ముని, లోకోత్తముఁ డాత్మశిష్యలోకమునకు సు
శ్లోకుఁడు పరాశరుఁడు ధర్మాకారము లెఱుఁగఁ జెప్పె నంచితచరితా. 270
వ. అవ్వాక్యంబులు సెప్పెద నందు భవత్ప్రశ్నవిషయం బయినయర్థంబు నవగతం

---

1 హవ్యమయత్వ. 2 గావున నన్మునీశ్వరా.

బగు నాకర్ణింపుము. 271

సీ. కరుణాఢ్యుఁ డగుపరాశరమునివరుఁడు శిష్యులకు ని ట్లను నింద్రియోత్కరంబు
గెలిచి యంతశ్శత్రుకుల మైనకామాదివర్గంబు నోర్చి గర్వంబు వదలి
త్రైవర్ణికులయెడ భావంబు భక్తిమయంబుగా శుశ్రూష యాచరించి
శూద్రుఁ డైహికసుఖసుగతులఁ బడయు వేదాధీతితపముల నాచరించె

ఆ. నేని నుభయలోకహీనాత్ముఁ డగు భూమి, సురనృపాలవైశ్యశూద్రులకును
నధ్యయనము బలసమగ్రత వాణిజ్య, మనుచరత్వ మధికధనము లరయ. 272

క. ఇవి శాస్త్రదృష్టమార్గము, లవనిసురప్రభృతు లీసదాచారంబుల్
సువిహితములుగా నడపిన, భువనద్వయమునను బడయఁ బోలుం బెంపుల్. 273

తే. ఇట్లు గా కాత్మధర్మంబు లెడల విడిచి
వర్ణములు నాలుగింట నెవ్వార లైనఁ
దొలఁగఁ ద్రొక్కినఁ బాటిల్లు దుష్టగతులు
మన్న కాలంబు పదపడి చన్న యపుడు. 274

వ. అని పలికి శౌచవిధి యొఱింగింపం దలంచి యి ట్లనియె. 275

క. మూత్రపురీషోత్సృష్టికి, రాత్రి పగలు దక్షిణో త్తరదిశాముఖతా
సూత్రణము వలయునది సం,ధ్యాత్రయమును నుత్తరంబ యగు నప్పనికిన్. 276

క. పలుక వలదు శౌచక్రియ, సలుపక మును సలుపునపుడు జలములు దొడలం
జిలుకుట యొప్పదు మృత్తిక, వలయు నపానంబునం ద్రివారంబు లిడన్. 277

క. గుదతలము నొవ్వఁ దోమినఁ, గదురును రోగంబు లేపగంధాపగమ
ప్రద మగుకొలఁదిన శౌచము, సదురుగ నాచెప్పినట్ల సలుపఁగ వలయున్. 278

తే. అంబరంబున శౌచజలంబు వడుట, చెట్ట శౌచ మల్లల్లన చేత మేలు
వామకరశుద్ధి దొల్లఁ ద్రివారమృత్తి, కాకలనమునఁ దద్ద చేయంగ వలయు.

క. కుడిచేతఁ బిదప డాచేఁ, గడిగి పొరిఁ సప్తమృత్తికాకలనమునం
గడుగునది కరయుగము మఱి, కడుగవలయు గుహ్య మల్పకమృదాకలనన్.

క. ఇమ్మెయి గుహ్యతలము శుద్ధమ్ముగ నొనరించి కేల్ పదంపడి జలధౌ
తమ్ముగఁ జేసి సముత్థా,నమ్ము పిదపఁ బాదశోధనము సేయఁ దగున్. 281

క. జనములు సూచుచు నుండఁగ, జనదు మలము మూత్రమును విసర్జింపఁగ న
ప్పనులకు శౌచాచరణం,బునకు నవశ్యంబు నోలములు గావలయున్. 282

క. ఆపత్సమయంబున శౌ,చాపాదన మిట్టిభంగి నబ్బమి మలసం
లేపనగంధము వోవఁ గ్రి, యాపరుఁ డై చేయునది మృదాకలనంబున్. 283

సీ. బుద్బుదవిరహితంబుగ వారిఁ గరమున
[1]గొనకొని పోరి దెందమునకుఁ జేరు

1 గొనికొన్నిపోసి డెందమునఁజేరు; మినపగింజొగి మున్గనునవు దోఁచు.

నట్లుగ నిశ్శబ్దమై యుండ ముమ్మాఱు
ద్రావి యిన్మాఱు తిర్యగ్విధమున
నాస్యంబు దోడసి నీరంధ్రుల శిరమునఁ
బ్రోక్షించి యోష్ఠసంపుటము ముట్టి
నాసికాపుటములు నయనముల్ సెవులు మూఁ
పులు హృదయము నాభితలము పాణి

ఆ. ముట్టవలయు హస్తములు పాదయుగమధ్యగతములుగ నుదఙ్ముఖత్వమొండెఁ
బ్రాఙ్ముఖత్వమొండెఁ బ్రాపించి యిమ్మెయి,నాచమనము సేయు టార్యమతము.

సీ. ముమ్మాటిజలపానమున నోలి ఋగ్యజుస్సామవేదంబులు సంతసిల్లుఁ
దొలితొలి వక్త్రంబు దోడయ నథర్వహర్షంబును రెండవుసారె ధర్మ
శాస్త్రదోషేతిహాసప్రమోదపురాణసంప్రీతులును గల్గుఁ జరణయుగముఁ
బ్రోక్షింపఁ బుండరీకాక్షుండు ప్రియమందు నయనంబు లంటిననలినహితుఁడు

తే. సమ్మదంబునఁ దేలు నాచమనసంప్రయోగ మిట్టిది వస్త్రయజ్ఞోపవీత
ధరణముల నన్నపానతంత్రముల మున్ను, సేసి పిదపను నిది యనుష్ఠింపవలయు.

తే. ఆస్యశుద్ధి యొనర్చిన [1]యప్పుడొక, భక్ష్యభోజ్యలవంబులు పండ్లనడుమ
నిలిచి పదపడి పోవుట గలిగెనేని, నాచమన మాక్షణంబ చేయంగ వలయు.

వ. శౌచవిధి సమస్తవర్ణసామాన్యధర్మంబు శూద్రునకు నాచమనం బోష్ఠపుటం
బొకమరి ప్రోక్షించుకొనుటయు దానిం గరంబున నడ్డం బొకమరిదోడయుటయు
నింతియ. 287

క. తాను శుచిత్వం బెమిట, నైనను నేమఱక నియతి నతులితశుశ్రూ
షానిరతుండై శూద్రుఁడు, మానితవిప్రులకు నోడి మనఁగా వలయున్. 288

సీ. అవనీసురుఁడు జపయజ్ఞుఁ డధ్యయనోపజీవి తపశ్శోభి భూవరుండు
ప్రారంభయజ్ఞుండు పరమదండోపజీవకుఁడు పాలనశోభి వైశ్యుఁ డమల
హవ్యయజ్ఞుఁడు విక్రయాజీవి యాతిథ్యపరిశోభి శూద్రుండు పరిచరత్వ
యజ్ఞుండు శుశ్రూషణాజీవి దక్షత్వశోభి యట్టులు గానివొప్పు లఖిల

ఆ. వర్ణజాతులకు నవశ్యంబు నాలవ, వాని కెమ్మెయిం ద్రివర్ణభక్తి
వలయు నడప యతులవలన విశేషించి, నిత్యభజనపరత గృత్య మరయ. 289

క. యతి సర్వాశ్రమచరణ, స్థితులకు నుత్కృష్టుఁ డతని కెరు వ్రూఁదిన శ
క్తత గలిగినవారు శ్రుతి, స్మృతివిహితాచారు లగుట మేలరయంగన్. 290

సీ. ప్రియవాదితయును శాంతియును దాంతియు ననాలస్యంబు నతులశీలంబుఁ గలిగి
నాకిది వలయు దీన సుదుస్తరంబును ఘోరంబునైన సంసారజలధిఁ
గడతు నే నని భిక్షుకజనంబులకు నెవ్వి హితము లప్పనులు సంతతముఁ జేయు

---

1 యప్పుడొక్క, భక్ష్య...పండ్లయెడల.

చదుగు లొత్తుచు ¹నిష్ఠమడుఁగుచు నీచత ననుచరించుచు ధర్మమున నుపార్జి
ఆ. తంబు లైనయట్టిద్రవ్యసంచయములఁ, దృప్తి సేసి దేహగుప్తి నడపి
పగలు రేయు నాక పరిచర్య నొనరించి,శూద్రుఁ డిహపరములసుఖమువడయు
క. దానోపవాసముల స, న్మానితగతి లేదు శూద్రునకు యతిదెస స
మ్మాననమునఁ దత్పూజా, ధీనరతిం గాని యెన్ని తెరువులఁ జూడన్. 292

తే. తెరువుఁ దప్పి తూఁగాడుచు నరుగుదెంచు
యతిఁ గనుంగొని మనమున ²నడలు వొడమ
నెదురుకొని డప్పి దీర్చి సమ్మదము సేత
శూద్రునకు ధర్మవిధి యని శ్రుతులు సెప్పు. 293

చ. యతి రుజఁ బొందినం దొడఁగ నౌషధకృత్యముఁ బథ్యమైనసమం
చిత మగునట్టిభోజనము నేర్పుటయుఁ మలమూత్రముల్ జుగు
ప్సితములు గానిభంగి గలచిత్తముతో జలకార్య మొప్పి వ
ర్తితముగఁ జేతయుం గలచరిత్రము శూద్రున కిచ్చు సద్గతిన్. 294
క. ఏవిధమున నోపిన యతి,భావము దుఃఖంబు వాపుఁ ని సాదరచే
తోవృత్తిఁ బూని చేయం, గా వలయును శూద్రుఁ డది సుగతి నొందించున్.

సర్వవర్ణసామాన్యధర్మనిరూపణప్రకారము.

వ. అని చెప్పి సర్వజాతిసామాన్యంబు లగుధర్మంబు లెఱింగించునాదరంబున
నమ్మునివరుం డిట్లనియె. 296

సీ. పరధనంబుల కాసపడక యొడ్లను దనయట్ల కాఁ జూచుచు నఖిలవస్తు
వులుఁదోఁచునడఁగువీచులచందమున మెఱుంగులభంగి నని కనికొనుచు నెందు
నాసక్తి లేక భూతాలిపై దయ గల్గి నడచుట హితము దో నడచుఁ జేసి
నది మేల చేయుట చదురు గీ డవశతఁ దొడరఁ బ్రాయశ్చిత్తదోహలమున
తే. వేగ తొలఁగించు టొప్పెడువెరవ యొమ్ము, లేనిజంతువుఁజంపి త్రిస్నానములను
ద్వాదశప్రాణసంయమనాదరమున,నొక్కయుపవాసమునఁ బాపయుక్తి వాయు.
ఆ. అస్థి గలిగి హీనమగుజంతు వైనఁ ద,ద్ద్విగుణవృత్తి వలయుఁ బ్రగుణజంతు
వునకు నలుమడించుకొనునది నరమాత్ర,హింస యష్టగుణకృతిహఁ బాయు 298
క. హీననరునట్ల గుఱ్ఱము, నేనుఁగును మనుష్యవధ మనే కాబ్దికభి
క్షానిరతిప్రభృతిసుక,ర్మానుష్ఠానములఁ గాని యఱుగ దలఁతులన్. 299

తే. కల్లు ద్రావుట గురుతల్పగమన మధిక, పాతకము లివి ప్రాణముల్ వాయఁ బెట్టి
చేయు ప్రతికారములఁ గాని చెడవుగోధ,రాద్యధికదానములనైన నఱుగవండ్రు.
క. ఇవి యెఱిఁగి యెప్పుడుఁ బరలో,కవిభీతి మనంబునందుఁ గల్గి సకలభూ

---

1 నిష్ఠ మడుగుచు. 2 నరలు వొడమ.

తవిషయదయ మానినయ్యట్టివాఁడు గీ డెల్లఁ బోనడిచి మేలొందున్. 301

క. ఈనెఱిఁ [1]గనికొని పూర్వం, బైనను గ్రమవృత్తి నవ్యయం బగుపదముం
గానం బడయుట గల్గును, వానికి నియమములత్రోవ వలవక యునికిన్. 302

వ. అని నిర్దేశించి యరిష్టంబు లెఱిఁగింప ననుకంప పుట్టుటయు. 303

సీ. పురుషు హిరణ్మయు నరుఁ డెవ్వఁ డుత్తరమునఁ గాంచు దక్షిణముఖత నుండ
నతనికి వర్షత్రయమున మృత్యువు వచ్చు రవిమండలంబు నిష్ప్రభము గాఁగఁ
గనిన రెండేఁడులఁ గౌముదిఁ దననీడఁ దూఁటు సూచిన నొక్కయేఁట నది వి
మాళియై యున్న షణ్మాసమాత్రంబునఁ గర్ణముల్ గరములఁగడియ మూసి

ఆ. కొనినయపుడు మ్రోఁతవిన కున్న నెలనాళ్లఁ,గర్ణములును నాసికయును బట్టు
గదల వికృతవర్ణకత పంక్తిఁ గన్నులఁ, గలుగ నాఁడ మరణ మొలయునండ్రు.

వ. అట్లు వర్తిల్లునరిష్టంబులం జెయ్యవి దోఁచినం గలంకం బొరయనియంతరంగం
బుతోడఁ దృష్టాకలితం బైనసంసారంబునందలి యాసంగంబు వదలి హృద
యం బేకాగ్రంబుగావించి మునీంద్రనిర్దిష్టనిర్మలధ్యానకర్మంబులందగిలియుండె
నేనిం గాలాంతకప్రసాదంబు వడయుం దెలివుకొఱంతం గాలగోచరత్వంబు
నొంది వైశ్యరాజన్యవిప్రకులంబులం దత్తద్విధసంపత్సమృద్ధంబులుఁ బ్రబు
ద్ధంబులు నగువంశంబులం గ్రమంబున జన్మించి. 305

క. అయ్యైకర్మంబులదెస, నెయ్యం బెసలారఁ గలిగి [2]నియమనిరూఢుం
డియ్యన యన సుకృతంబుల, నయ్యైడుసౌఖ్యంబు నిహమునందుఁబరమునన్.

తే. అనుభవించుచు గమనంబు నాగమనము
నాచరించుచు బ్రహ్మసభాంత మైన
పుణ్యలోకనికాయంబుఁ బొంది యెల్ల
నెఱిఁగి యూహించి యిట్లని యెదఁ దలంచు. 307

క. ఇవి యెల్ల నశాశ్వతములు, భవమరణాకలితములును బటుసంసారో
ద్భవదుఃఖయుక్తములు సుఖ, లవయుతములు వీనియందు లౌల్యం బేలా. 308

వ. అని తలంచి యపునర్భవకారియు ననధికంబును నచలంబును నగుధర్మంబు గోరు
చుండు నకృతకర్మఫలంబు నొందను గృతకర్మఫలంబు దొఱంగను నెవ్వరికి
వశంబు గామి ధ్రువం బగుటంజేసి కృతకర్మవిశేషంబున నతండు వాసవాది
వరిష్ఠసహవాసంబున వర్తించి. 309

తే. పుణ్యఫలకాలమునయంతమున నితాంత, సంప్రబుద్ధజనంబువంశమునఁ బుట్టి
బ్రహ్మసంస్కారముల నెల్లఁ బడసి యతిథి, దేవపితృకోటులకుఁ బరితృప్తి సేసి.

తే. భార్య పుత్త్రు లాదిగఁ గలపాశసంచ
యంబు నిరసించి యతిధర్మ మాచరించి

1 గైకొని. 2 నిత్యవిధిజ్ఞుం.

యిలు వెడలి గురుశుశ్రూష నలఘుసాంఖ్య
యోగశాస్త్రరహస్యైకయోగ మొంది. 311

సీ. పుణ్యంబు లైనయరణ్యంబులను శూన్యగృహముల దేవతాగృహములందు
గుహలను నిలుచుచుఁ గుడుపు భిక్షనొనర్చియొకచోటమరుగక యొల్లమియును
వలపును నెడలి నిర్ద్వంద్వత వాటించి మమత యహంకృతి మాని నిత్య
తృప్తాత్ముఁడును జనాధీనత్వరహితుండు నై గమ్యదిశ యొక్కఁ డనఁగ లేక
ఆ. మెలఁగుచుండి పక్వఫలము దొడిమఁ బాయు,పగిది గుణచయంబుఁ బాసియక్ష
యంబు నచలమును నిరామయంబును నగు,పదముఁ జెందు శుద్ధభావ మెసఁగ.

వ. అని చెప్పి. 313

క. భిక్షుకుఁ డిమ్మెయి నీడముఁ, బక్షి విడుచునట్లు మాయఁ బాసి యభేద్యం
బక్షర మనుతత్త్వంబును, సాక్షాత్కృతిఁ గూర్చి నిలుచు శాశ్వతపదవిన్. 314

వ. అమ్మహానుభావుండు సంసారసాగరంబు గడచుటయ కా దాశ్రితులనుం గడ
పంజాలి యుండు. 315

ఉ. కావున భిక్షుఁ జెంది ప్రియకారిత శూద్రుఁడు గొల్చునేని సం
భావితుఁ డైన యాతనికృపారస మాని తదీయసంగవి
ద్రావితకల్మషుం డయి చిరక్రమవృత్తిత నూయి గ్రొచ్చి నీ
ర్వావిరి గన్నయట్టులు శివం బగుతత్త్వము గాంచు నెమ్మెయిన్. 316

తే. అఖిలజనులకుఁ బరమపదాభిలాష
వృత్తి సామాన్య యది యొందువెంట శూద్ర
జనములకు నెట్లు వొరలిన సఫల గాదు
దాని భిక్షుకసేవ సత్ఫలతఁ గూర్చు. 317

పరాశరమునిప్రణీతధర్మవిశేషంబు భీష్ముండు ధర్మజునకుఁ జెప్పుట.

తే. వర్ణముల కెల్ల నింద్రియవ్యాప్తినిగ్ర
హంబు వలయు నియ్యది గన్నయంతఁ దృప్తి
బొందియుం డాసపడ కున్న నొందు సాధు
జనులు వెదకుననామయసత్పదంబు. 318

తే. పరమ మైనయీధర్మంబు వట్టి పాప
యోను లగుకామినులును వైశ్యులును శూద్రు
లును సుగతి గాంతు రనిన సజ్జనతఁ బరఁగు
బ్రాహ్మణులకు రాజులకును బ్రాఁతె సుగతి. 319

వ. అని చెప్పి వెండియు. 320

సీ. బోధ మక్షీణపాపునకుఁ గల్గదు సద్గురుండు సెప్పంగ సంశ్రుతము లైన
పనులఁ బాపంబులు వాసిన నిర్మలజ్ఞానోదయం బగు దాన గర్వ

ముదయింప వచ్చిన సుడుపంగ వలయు గర్వంబున గురుసమారాధనంబు
వదలిన నాబోధవైభవ మెడలిన యంతటఁ బోక కీడావహిల్లుఁ
ఆ. బరమబోధమునకు ఫల ముపశాంతిగా, నెఱిఁగి యెంతబోధ మెక్కు డయ్యె
నంతశాంతుఁ డగుచునవరతంబును, గురునిఁ గొలిచి మేలుపురుషుఁ డొందు.

సీ. రక్షించునది యుదరంబు శిశ్నము ధృతిఁ బాణిపాదములు దృక్పాటవములు
వినుఁ డింద్రియంబుల మనమును మనమున బుద్ధి నిష్ఠనఁ ప్రబోధవికచ
హృదయస్థుఁ డై ధూమ మెడలినశిఖవోలె వెలుఁగుదేవునిఁజూచువెరవుగలుగు
యుక్తుండుగా కేలయొదవు మహేశ్వరుఁ గనుట యుక్తాత్ముండు గను సుభక్తి
తే నట్టిభంగికిఁ జాలినయట్టిఁ డైన
వికృతిషోడశకంబును బ్రకృతిసప్త
కంబు మూలప్రకృతిఁ జిత్తకలన నరయ
వికృతియును బ్రకృతియుఁ గానివిభునిఁ గాంచు. 322

క. ఇది సాంఖ్యానము దీనిని, మది కలవడఁ జేసికొనుచు మఱవక గురు ని
ర్మదుఁ డై కొలువఁగఁ గేవల, పదము నతనికరుణపెంపు ప్రకటము సేయున్.

తే. భిక్షుభావంబుఁ బొంది యీశిక్ష యూఁది
మెలఁగునర్హత త్రైవర్ణికులకుఁ గలదు
శూద్రునకు భిక్షుసంసర్గసులభ మమల
పదము వానికి భిక్షుతఁ బరఁగఁ జనదు. 324

క. పరమజ్ఞానులయొద్దను, బరఁగిన నజ్ఞుఁడును బోధభరితుఁ డగు నిరం
తరమేరుసమీపస్థితి, హిరణ్యరుచిఁ గాక మెసక మెసఁగినఁగిడిన్. 325
క. గురుశుశ్రూషామహిమం, గరుణఁ జతుర్వర్గహితము గా నిష్కాంక్షం
బరివర్ణితంబు సేసెం, బరాశరమునీశ్వరుండు పౌరవముఖ్యా. 326
వ. అని సకలధర్మోపదేశధుర్యుం డైనభీష్ముండు పరాశరమునివర్యవాక్యసంచయం
బు సెప్పినం బరితుష్టుం డయి పరమవినయంబునం బాండవాగ్రజుం డక్కురు
కులాగ్రగణ్యుతో నరులు సురలకు వంద్యు లగువారును గల రని విందు
వారలప్రవర్తనం బెట్టి దెఱింగింపు మనిన నతం డతని కిట్లనియె. 327
సీ. ఇట్లు మాతలి యమరేంద్రుని నడిగిన ధర్మార్థకామముల్ ధర్మచరిత
వర్తనఁ జెల్లించువారు వామాక్షులు గోరఁగాఁ దగురూపగుణసమృద్ధి
గలిగియు వర్జితకాము లయ్యెడువారు విద్యాధనైశ్వర్యవిషయగర్వ
రహితు లగువారు విజితేంద్రియులు నిజదారతృప్తులుఁ దపోధనము గాఢ
రతిఁ గూర్చుఘనులు సత్యవ్రతులును
శౌచులు బహుకార్యపరత లేని

గూఢధర్మలు సన్న్యాసకోవిదులును
దనకు నభివంద్యు లగుట యతండు సెప్పె. 328

వ. అనిన విని ధర్మతనయుండు తటాకనిర్మాణరూపం బగుధర్మంబువిశేషంబు విన వలతుం జెప్పవే యనుటయును ననిమిషనదీనందనుం డాదరభరితుం డై. 329

భీష్ముఁడు ధర్మజునకుఁ దటాకనిర్మాణఫలవిశేషంబు సెప్పుట.

సీ. దేవతిర్యఙ్నరస్థావరాశ్రయము దటాకంబు విను మట్లుఁ గాక యందు
గోకులంబులు నీరు గోని [1]దానికర్తకులము నెల్లఁ బుణ్యలోకమున కనుచు
నీలోకమున శ్రీయు నెక్కుడు కీర్తియు నతనికిఁ జేయు వర్షాగమమున
నీతున వేసవిఁ జెలువులో నీ రున్న నగ్నిహోత్రాదిమయజ్ఞవాజి

ఆ. పేయఫలము లోలి నాయన కగుఁ గట్టఁ, దగినతరువు లిడిన సుగతి గలుగు
నిహసుఖంబుఁ బొందు విహగాదిబహుభూత,వాససౌఖ్య మతఁడు సేసెఁ గాన.

క. సలిలాశయములు సేసిన, నలఘుప్రియ మందుఁ బితృచయము లూర్ధ్వగతుల్
గలుగును దానం దమ కను, తలఁపున నది గోచరుండు ధర్మతనూజా. 331

తే. ఛాయ నతిథివర్గంబుఁ బుష్పముల సురగ
ణంబుఁ బండులఁ బితృనివహంబుఁ బ్రమద
మందఁ జేయు వృక్షంబు ల ట్లగుట వృక్ష
రోపణక్రియ మేటిధర్మువు కుమార. 332

క. అనిన విని ప్రీతుఁ డై య, జ్జనవిభుఁడు గృహస్థధర్మసాకల్యజ్ఞా
ననిరూఢి నాదుచిత్తం,బున నోలయింపు భవదీయపుణ్యఫణితులన్. 333

క. అనవుడుఁ దాత యలరి య,మ్మనుమనితో నిట్టు లనియె మహియును విష్ణుం
డును జేసినసంవాదము, విను మది నీకోర్కిఁ దీర్చు విశ్రుతకీర్తీ. 334

తే. నన్ను నీ వడిగినయట్లు వెన్నుఁ డర్థి, బుజ్జవంబులు మున్నుగ భూమిదేవి
నడిగె దానికిఁ బ్రియ మంది యమ్మహాను,భావ యి ట్లని చెప్పెఁ దద్భావమలర.

క. దేవా హుతవహపరిచ,ర్యావిధి యొనరించి బలిసమాచరణము భ
క్త్యావేశంబునఁ జేయఁగ, దైవతసంఘంబు సమ్మదంబునఁ దేలున్. 336

తే. అన్నమున దుగ్ధమునఁ బండ్ల నైన మూల, కోటి నైనను దనుపారు నీట నైన
నిత్యమును జేయునది పితృకృత్య మోపి,వైశ్వదేవ మవశ్యనిర్వాహ్య మనఘ.

క. ఆచేతపిదప దానం, బాచరణీయంబు శక్తికనుగుణముగ భి
క్షాచర్య సేయువిప్రుల, వేచి యిడఁగ వలయు నెపుడు వేగమ భిక్షల్. 338

తే. అప్పటికి వారు లేకున్న [2]నగ్గ మగ్ని,ముఖమునం దైన నిడునది సఖుల బంధు
జనులు నతిథుల గురుల భోజనవిధాన, తృప్తులుగఁ జేసి బలివిధిఁ దీర్పవలయు.

---

1 దానిక్రంతకులము. 2 నన్న మగ్ని.

వ. బలు లుభయప్రకారంబులు వానియందు ధర్మాధర్మోపధివనరక్షోజనాదివిష
యం బైన శ్రౌతబలి యేను మున్ను నిర్దేశించినయది యిప్పుడు సెప్పినయది
పశుపక్షిచండాలప్రభృతిగోచరం బగుస్మార్తబలి యని నిర్దేశించి వెండియు. 340
ఆ. విను గృహస్థధర్మవిధ మిది యీభంగి, నడపి పిదప భోజనంబు సేయ
వలయు విప్రుఁ డిట్టివాఁ డొందు నిహపర,సౌఖ్యసంపదలఁ బ్రశస్తచరిత. 341
క. అని చెప్పినఁ గృష్ణుఁడు నెమ్మన మలర గృహస్థవిధిసమాచరణము ని
ష్ఠ నడపెఁ గర్మశ్రద్ధా,ఘన నీవును నట్ల నడపు గార్హస్థ్యంబున్. 342
క. అది దురితనిరాసము న,భ్యుదయానందంబుఁ జేయుఁ బుణ్యయశస్సం
పద నిచ్చు నూర్ధ్వలోక, ప్రద మగు దానిఁ గొనియాడు భరతవరేణ్యా. 343
వ. అని యిట్లు భీష్ముండు భీమార్జునకుఁ గృహస్థధర్మప్రకారం బెఱింగించె నని
చెప్పుటయు నప్పారవకులోత్తముల సంప్రశ్నోత్తరంబులు మఱి యెత్తెఱంగు
నం జెల్లెం జెప్పవే యనుటయు. 344
చ. అపగతకామరోషహృదయాంతరఖేలనకల్య నిర్జరా
జపమహితవ్రతైకపరసంగధురాధికలౌల్య చంద్రమ
స్తపనమయాక్ష కౌస్తుభనితాంతరుచిస్ఫురితాస్థిదామదీ
ప్తిపటలచారువక్ష మునిధీస్ఫుటభావిత దేవసేవితా. 345
క. సత్త్వోపస్థాన కృతకృ,భక్తప్రకటాభిధాన భక్తాధీనా
త త్త్వంపదార్థరూపా, తత్త్వసదనదీప ధూతదైత్యాటోపా. 346
మాలిని జగదవనవినోదా సత్యజాతప్రమోదా
సగుణవిగుణభంగీ సంయమారామసంగీ
విగతవికృతమూర్తీ [1]విశ్వభూతప్రవర్తీ
సుగమగహనభూమా సోమపింఛాభిరామా. 347

గద్యము ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజి ప్రణీతం బైన శ్రీమహాభారతంబున నానుశాసనికపర్వంబు
నందుఁ దృతీయాశ్వాసము.

1 విశ్వలోకప్రవర్తీ.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆనుశాసనికపర్వము, చతుర్థాశ్వాసము.

పరమమహిమనిశ్చల
తాపాదనకేళికౌతుకాతిశయమనో
వ్యాపారనిరూఢస్థి
త్యాపాంగవిలాసలలిత హరిహరనాథా. 1

ధూపదీపనైవేద్యంబులఫలవిశేషము భీష్ముఁడు ధర్మజునకుఁ జెప్పుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

తే. అట్లు గృహమేధిధర్మతత్త్వావగమము, దనకుఁ గలుగంగఁ జేసిన తాత కెఱఁగి
మనుమఁ డూర్జితభక్తియు వినయగౌర,వంబు సమధికతావైభవంబుఁ బొంద.

వ. మహాత్మా సుమనోధూపదీపనైవేద్యంబు లుత్తమంబు లగుపూజాసాధనంబు లని వానింగొని దేవతలం బూజింతురు తద్విశేషం బెఱింగింపవే యని యడుగుటయు నతం డాదరభరితుం డయి దీని శుక్రుండు బలిదానవేంద్రునకు బలి మనువునకు మనువు సువర్ణుం డనుతపోధనునకు సువర్ణుండు నారదునకుం జెప్పి రప్పరమముని నాకుం జెప్పె నత్తెఱంగు సెప్పెద నాకర్ణింపు మని పలికి యప్పు డమితేని కిట్లనియె. 4

సీ. ఓషధు లమృతమయ్యుత్తమవస్తుసంతతిలోనఁ బుష్పవంతములు మేలు
పుష్పముల్ గొని సురపూజ లొనర్చిన మానవులకు మంచి మనసు గలుగు
నట్లు గావున సుమనోభిధానము పుష్పముల కయ్యెఁ దద్ద్రవ్యపూజ లిచ్చు
నరులకోర్కులు సుమనస్కతఁ దీర్చుట నమరులు సుమనస్కు లనఁగఁ జనిరి

ఆ. కంపు రూపుఁ దెలుపుఁ గలిగి యకంటక, భూరుహాదులందుఁ బుట్టినట్టి
పుష్పములఁ బ్రియంబుఁ బొందికై కొందు,రు నిర్జరులు పూజనములఁ గురువరేణ్య.

క. నలినంబులు జాజులునుం, దులసీదళములుఁ బ్రభూతతోషము గీర్వా
ణులకుం జేయును యక్షా,దులకు జలోద్భవము లెల్లఁ దుష్టి యొనర్చున్. 6

క. అరుణంబులును సకంటక, తరుభవములుఁ గటుకగంధధామములు నొన
ర్తురు శాత్రవాభిచారిక, కరణమున నథర్వమాంత్రికతఁ గుసుమంబుల్. 7

తే. భూతరక్షోగణములకు భూపవర్య, తీక్ష్ణగంధపుష్పంబులు దృప్తిఁ జేయు
నలఁప దీపు [1]వలచి పరిమళసుకాంతి, భరితములు నగుపువ్వులు నరులమెచ్చు.

క. విను దేవాలయమునఁ బిత్రు,వనమునఁ బుట్టుకుసుమములు వలదు వివాహం
బునకును శాంతికపౌష్టిక, వనితాజనరంజనాదివర్తనములకున్. 9

తే. కుసుమములగంధమున దేవకోటి వాని
దర్శనంబున యక్షులు దదుపభోగ
మున భుజంగప్రతాన మీమూఁడు దెఱఁగు
లను మనుష్యులు ప్రియ మందు టనఘ కలుగు. 10

క. దేవత లర్హకుసుమపూ,జావిధిఁ బ్రియ మంది యపుడ జనులయెడల సం
భావించి వారికోర్కులు, గావింతురు సఫలములుగఁ గౌరవనాథా. 11

తే. సల్లకీజాతనిర్యాస మెల్ల దేవ,తలకు మే లంతకంటె గుగ్గిలము లెస్స
యగలు గంధర్వయక్షోరగాదులకుఁ బ్రి,యంబు ధూపదానమునెడ నధిపవర్య.

వ. ధూపదానంబులయందు నధికతరంబు గర్పూరధూపం బని చెప్పి మఱియును.

క. సమధురమును గటువును దీ,క్ష్ణము నగుగంధములధూపకలన వరుస హృ
ద్యములు సురయక్షరక్ష, స్సమితులకును దత్ప్రకారజాతులకు నృపా. 14

తే. తగినయట్టిధూపము దేవతలకు నిచ్చి
పరమపుష్టియు నాయువుఁ బడయుఁ గర్త
యక్షగంధర్వపన్నగరాక్షసులును
ధూపమున మెచ్చి కోర్కు లిత్తురు కుమార. 15

క. మలయజము నగలు మఱియుం, గలుగు సురభివస్తువులు నికామప్రియదం
బులు వైహారికధూపం,బులయెడ మానవులచిత్తములకు నరేంద్రా. 16

ఆ. [2]దైవతార్చ లపుడు తామసభూతర,క్షోముఖంబులైన కుత్సితంపు
జాతు లెల్ల దీపసన్నిధి నడఁగు న,ట్లగుట దీపదాన మధికఫలము. 17

క. ఆలోకదాన మన భూ,పాల పరఁగు దీప మీఁగి భావము సద్ధ
ర్మాలోకనశీలం బగు, నాలెస్స యొనర్చినట్టియతనికి నధిపా. 18

---

1 గలిగి. 2 దైవతార్చ నపుడు.

తే. ఘృతము సాలమి వర్తి నికృష్ట యగుట, దగ సమర్పించి పెంచుట ధరణినాథ
కానియవి దీపదానవిధానమునఁ బ్రకాశవస్తువు దృఢదీప్తికముగ వలదె. 19

వ. అని వెండియు. 20

క. ఒరు లిచ్చినదీపం బపహరించి తత్పాతకమున నంధుం డగు భూ
వర [1]రథ్యాసభ గుడిపై, గిరి దీపం బిడి విభూతికిం బాత్ర మగున్. 21

తే. ఆలనేయి ముఖ్యము మహిషాదిమేష
జనితఘృతములుఁ దైలంబు మనుజనాథ
మధ్యమము లగు మేదోస్థిమాంసరసము
లరయ నింద్యముల్ దీపసమర్పణమున. 22

క. జ్యోతిస్సాలోక్యకులోద్ద్యోతనమహితప్రకాశయోగంబులు పు
త్రా తెచ్చు దీపదానము, దాత కొసఁగు నమరపూజితసుఖత్వంబున్. 23

క. దేవతలకు నగ్రపుసంభావన నుపహార మిచ్చి పదపడి కుడువం
గా వలయు నట్లు సేయని, ధీవిరహితుఁ డసుర యగుట దెల్లం బధిపా. 24

వ. కావున. 25

క. తనయింటఁ గలుగునన్నము, మును దేవతలకు నివేద్యముగఁ జేసి ప్రణా
మనియమసహితసమర్పణమునఁ గృతకృత్యుఁడుగ వలయుఁ బురుషుం డనఘా.

వ. పూజకుండు శక్తిసంపన్నుం డయి యొనర్చిన. 27

క. తిలపిష్టము దధిదుగ్ధం, బులు మఱియును ధూపములును బుణ్యపరిమళం
బులు నగుపదార్థములు విభుధులకుం బ్రియ మొసఁగు బలివిధులఁ గురుముఖ్యా.

క. ఉపహారసమర్పకుఁ డగు, సుపురుషు గృహదైవతములు శుభములఁ గూర్చున్
నృపవర తత్కర్మరహితుఁ, గృప లేక నితాంతవిఫలకృత్యుం జేయున్. 29

ఆ. రక్తమాంససహితభక్తపిండముల నుల్లసితలోహితాక్తలాజములను
సురను బలియొనర్ప నురగయక్షాసురప్రముఖభూతములు శుభంబు లొసఁగు.

క. సౌమ్యాసౌమ్యబలులు విను, సౌమ్యాసౌమ్యప్రకారజనకృత్యంబుల్
సౌమ్యనృపోత్తమ యయ్యై, కామ్యముఁ దత్తత్ప్రపూజ్యకరణిం జేయున్. 31

క. అగ్రప్రదాయి వర్ణస, మగ్రుఁడు బలయుతుఁడు బుద్ధిమంతుఁడు లోకా
నుగ్రహపాత్రము శాత్రవ, నిగ్రహశక్తుండుఁ దత్త్వనిష్ఠుండు నగున్. 32

వ. అనిన విని యజాతశత్రుండు గంగాపుత్త్రుతో సుమనోధూపదీపబలిప్రదానం
బులఫలవిశేషంబు లింకను విన వలతుం జెప్పవే యనుటయు నప్పురుషవరుం

1 సభ గుడిపై లోపల, గిరి.

డాకురువంశవరున కిట్లను నహుషువృత్తాంతంబున నది విస్పష్టం బగు వినుము
చెప్పెద. 33

భీష్ముఁడు ధర్మజునకు నహుషునిధూపదీపదానవిశేషంబు సెప్పుట.

సీ. నహుషుఁడు భూపాలనము సేయు చుండి రాజస మించుకయు లేక సత్త్వనిష్ఠఁ
బుష్పంబులను ధూపముల దీపముల నివేద్యంబుల నమరుల కర్చ లిచ్చుఁ
బితృసంతతికి దీనఁ బ్రీతియొనర్చు రాక్షసయక్షభూతభుజంగమాది
తర్పణంబులు సర్వ్వతానిరూఢములు గా నివి గొని యొనరించు నిట్లు నిత్య
తే. నిరతిఁ జెల్లించి తత్ఫల[1]పరిణతి ప్ర
దీప్తతేజోవిశేషసంప్రాప్తదేవ
రాజ్యుఁడై సురమునిగణపూజ్యభావ
మహిమఁ బొందియు దీనిఁ దా మఱవఁ డధిప. 34

క. సురలఁ బితృదేవతలఁ డ, త్పరతను మున్నెట్లు లట్ల పన్నుగ సమ్య
క్పరితృప్తులఁ గాఁ జేయుం, బరమకుసుమధూపదీపబలిదానములన్. 35

తే. దానఁ జేసి తదీయమహానుభావ, మంతకంతకు నగ్గల మగుటకతనఁ
దగిరె మునివరవాహనత్వంబు నమ్మహాద్యుతికి వేయు నేల యవద్యరహిత.

క. విను మనుజేంద్రుల కెవ్వరి,కిని లేనివిశేష మతనికిం గలుగుట గ
ర్వనిరూఢి నొంది దుర్వ్వృ,త్తనపరుఁడై యాతఁ డజగరత్వముఁ బొందెన్. 37

వ. అట్టియెడ బూర్వంబునను జేసిన పుష్పాదిదానపుణ్యవిశేషంబులమహానుభా
వంబువలన నవ్వసుమతీశ్వరు శపించినమునీశ్వరుండు సదయుం డయి శాపమో
క్షంబు నిర్దేశించెఁ దత్ఫలవిశేషంబునన యశేషదోషనిరసననిపుణుండ వగు నీ
వప్పుణ్యానుష్ఠానంబున కొదవి తని చెప్పి వెండియు. 38

తే. పాండవాగ్రజ నహుషుండు బ్రహ్మసభకు,నాత్మగృహమునకరిగినయట్ల యరిగె
నట్టిపెంపును జనవిభుం డవ్విశిష్ట, దానఫలమునఁ జూవె పొందంగఁ బడసె. 39

క. అని పలికి భీష్ముఁ డిట్లను, విను మెందును దీపదానవిధి మేలనిశం
బును జేయ నూర్ధ్వలోకం,బును గర్తకుఁ బరమదివ్యబోధము నిచ్చున్. 40

క. ఎన్నినిమిషములు దైవత, సన్నిధి వెలుఁగంగఁ జేయు జనుఁడు ప్రదీపం
బన్నిసురవత్సరములు సు,ఖోన్నతి సన్నుతుల నాతఁ డొప్పు దివమునన్. 41

క. అనిన విని ధర్మజుఁడు శం,తనుతనయునితోడ విప్రధనము నపహరిం
చినయాతఁ డేగతిం జను, ననుటయు నతఁ డిట్టు లనియె నన్నరపతికిన్. 42

క. దురితము లనేకములు గల, వరయఁగ లోకమున వానియన్నిటికంటెన్
ధరణీసురధనము పాపపుఁ, దెరువునఁ గొను టధిక మండ్రు ధీరవిచారా. 43

1 పరిణతిని బ్ర, దీప్త.

క. భూసురధనాపహరణము, సేసినఁ గులనాశ మగుట సిద్ధము దానం
జేసి యగును జండాల, త్వాసంగము నపరభవమునందు నరేంద్రా. 44

వ. ఒక్కయితిహాసంబు సెప్పెద నాకర్ణింపుము. 45

ఆ. క్షత్త్రబంధుఁ డనఁగఁ గలఁ డొక్కనరపతి, యతఁడు మాలవాని నధికదుఃఖ
భాగిఁ గాంచె గాలిఁ బఱచువిప్రక్షేత్ర,తలము రేణువునకుఁ దలఁగిచనఁగ. 16

క. కని యాధూళికిఁ గడు రో,సినకారణ మేమి యనుడుఁ జెప్పె నతని కి
ట్లని యమ్మాలఁడు దొలు బ్రా,మున నే నొకవిప్రుకొడుక మునులు నుతింపన్. 47

ఆ. పరమనిష్ఠతోడ బ్రహ్మచర్యవ్రత, మాచరింతు భిక్షితాన్న మొక్క
నాఁడు వేడ్కఁ బుణ్యనదితీరమున భుజిం,పంగఁ దలఁచి చనఁగఁ బాపమడరి. 48

క. ధరణీదేవక్షేత్రము, పరాగపటలంబు బహుళపవనంబుగతిం
బరఁగి నరనాథ నాదగు, కరంబునన్నమునఁ బట్టెఁ గడుసాంద్రముగన్. 49

క. ఆధూళితోడఁ గుడిచిన, నీదుర్జన్మంబు వచ్చె నిది యెఱిఁగెడుసం
వేదనము పూర్వపుణ్యఫ,లోదయమునఁ గలిగె నిన్ను యొకకల గంటిన్. 50

వ. దానిం జెప్పెద నవధరింపుము. 51

క. ఒకవిప్రవరుఁడు ననుఁ గని, యకటకటా యనుచు నిలిచి యడలకు మీఁదుగ
ఖకలాప మెల్లి వాయును, సకలంబును క్షత్త్రబంధుసంవాదమునన్. 52

క. అనియె నని చెప్పి పీడొక్కని, చని మృతుఁడై తొంటిబహుళసత్కర్మంబుల్
దను నుత్తమపదమునకుం, గొనిపోయిన నిత్యసౌఖ్యకుండై యుండెన్. 53

వ. అనిన విని యజాతశత్త్రుండు గంగాపుత్త్రుతో నాకలోకం బేకప్రకారమనోహ
రియై యుండునో బహుప్రకారప్రమోదియై వెలుంగునో యెఱింగింపవే య
నుటయు నతండు పుణ్యకర్మంబు లనేకవిధంబులు గావే కావునం దత్తదను
రూపానేకస్థానంబై నాకంబు నిశ్శోకంబును నస్తోకసుఖకరంబును నై కరం
బొప్పుచుండు గౌతమశతక్రతుసంవాదంబను నితిహాసంబు విను మది భవదీయ
ప్రశ్నంబునకుఁ బ్రాదేశవిశదీకరణం బగునుత్తరంబై యుండెడు గౌతముం
డను మహాద్విజుండు వనంబునం దపంబు సేయుచుండి శుండాలశిశువుం దల్లి
లేనిదాని నొక్కెడం గని కారుణ్యంబునొడమి పుత్త్రునింబోలెఁ బెనిచె నయ్యే
నికకొదమ కాలక్రమంబున మేటియేనుంగయి వెలుంగుచుండె నక్కాలం
బున భూపాలనంబు సేయుధృతరాష్ట్రుం డను రాజునాకారంబు దాల్చి నాకపతి
యయ్యెడకు వచ్చి యవ్వారణపతిం బట్టి తనకుం గొనిపోవువాఁడై దీని నా
కిమ్మని యమ్మునిపతి నడుగుటయు నతండు. 54

తే. ఇధ్మములు దెచ్చియిచ్చు నేనిచట లేని,సమయమునఁ గాఁచు నీపర్ణశాల మర్త్య
బుద్ధియుతమిది యీదంతిఁ బుత్త్రుఁబోలెఁ, బెనిచినాఁడ నీకీఁజాల మనుజనాథ

ఇంద్రునకు మతంగమహామునితో శైనసంవాదము.

వ. అనుటయు నాకృత్రిమజనవిభుండు. 56

చ. మునులకు నేనుఁ గోటికి నమూల్యపుగోవులఁ బుచ్చికొమ్ము వే
యనఘ పసిండి నీవలసినంతయు నిచ్చెద నన్ను శైశవం
బున నిది దల్లి లేకునికిఁ బుట్టినయక్కటికంబు పెంపునం
బెనుచుటఁ జేసి దీనిపయిఁ బ్రేమము నామదిఁ గల్గు భూవరా. 57

క. కావున నొల్లను బడిపె, ల్గోవుల నిచ్చినను నిష్కకోటి యొసఁగినం
బోవయ్య యేను మెుఱ యిడఁ, గా వాపిరిఁ గొనఁగఁ దగునె కరిపతి నీకున్.

క. అని మునిపతి వలికిన న,జ్జనపతి వాహనము గాఁగ సామజముం గై
కొనఁ దగదె రాజునకు ని,ట్లనఁ దగునే నీకు విడువు హస్తిఁ బ్రియమునన్. 59

వ. అని రాజసంబు దోఁపం బలుకుటయు నప్పరమద్విజుండు పుయిలోట దక్క
యి ట్లనియె 60

తే. పుణ్యకర్ములు హర్షంబుఁ బొందఁ గనుట, పాపకర్ములు శోకార్తి పాలుపడుట
యొచటఁ గల్గు నజ్జముసభ కేఁగుదెమ్ము, దంతి నచ్చట నిచ్చెద ధరణినాథ. 61

వ అనుటయు నతండు. 62

సీ. వినుము నాస్తికు లగుజనులుఁ బాపాత్మకులునుగాక యేను వత్తునె మునీంద్ర
యచటికి నన్నయ్యముఁడు పుణ్యుఁడు తదీయాదరం బొప్పదే యనియె విప్రుఁ
డమ్మాట కవ్విభుం డప్పుఁ బ్రోచునతండుఁ దల్లికిఁ దండ్రి కత్యంతభక్తి
గలవాఁడు నమ్మేలు గను నందు రా నొల్ల నని పల్కెఁ బల్కిన నత్తపస్వి

తే. రమ్ము మందాకినికిఁ దత్తటమ్ముపొంత, హస్తి విడిచెద ననుమాట యాడనాతఁ
డతిథిశిష్టాన్నభోజులు నప్రతిగ్ర,హులును గంధ్రది సరకు సేయుదునె యచటు.

క. అనినను ముని మేరువనం,బున నీ కొప్పింతు గజముఁ బోద మనుడు న
జ్జననాథవరేణ్యుం డా,తనిమోములఁ జూడ్కి నిగుడ దరహాసముతోన్. 64

క మృదువులు సత్యోపేతులు, సదయులు భూతహితు లందుఁ జనుజనములు నా
కది యేల వేఁక నిదె వ,చ్చెద నొండొకమంచిచోటు సెప్పు మనవ్రుడున్. 65

క. నారదమునినాయకునివి,హారస్థల మైనవనమునం దిచ్చెద నీ
వారణము నచటు కిన్నర, ధీరమ్యం బప్సరోమతిప్రియ మనఘా. 66

సీ. అనిన గౌతముపల్కు విని గీతనృత్యాదిచతురులై దేవతాసమ్మునీంద్ర
హర్షంబు గావించునట్టివా రచ్చటి కరుగుదు రే నొల్ల నచ్చ టనియె
నరపతి యుత్తరకురుభూము లనిమిషకమనీయములు సర్వకామ్యవర్షి
యగు నందు వాసవుఁ డట వచ్చి కరి నొప్పఁ గొను మని పలికె నమ్మునివరుండు

తే. గామహింసారహితులకుఁ గాక నాకుఁ
దరమె తత్ప్రదేశం బని దర్పఫణితి
నాడెఁ బతి దాని కాభూసురాగ్రగణ్యుఁ
డిందుగృహమున నిత్తు ర మ్మిభము ననుడు. 67

క. దానరతులు నతఁము లా,దానవిముఖు లందుఁ బోవుతరముజనులు నా
కానెలవు సెలవు లే దని, మానవపతి వలుక ముని సమధురవచనుఁ డై. 68

వ. అన్నరనాథుతోడ. 69

సీ. రవిపాల నిచ్చెద రమ్ము కుంజరముఁ జే
        కొనుటకు ననిన నజ్జనవిభుండు
నుతతపస్స్వాధ్యాయరతులకు గంతవ్య
        మచ్చోటు నా కేల యనుడు వరుణు
పురిఁ గుంభిఁ గైకొను పొద మన్న మునిఁ జూచి
        యగ్నిహోత్రము నిష్టియజనములును
గలవా రరుగుదురు గాక యన్నెల వొల్ల
        నని యాడె భూపతి యతని కాతఁ

తే. డింద్రుకడ మర్త్యకోటికి నిష్ట మచట, గొరు నీ కిత్తు నని చెప్పె శూరయాజి
వేదిశతవర్ష పురుషులు పోదు రందు, దాని నేఁగోర నని పల్కె ధరణివిభుఁడు.

వ. పలికిన నప్పరమతపోధనుండు. 71

క. రదిఁ గొను మచ్చోటను వే, పొద ప్రాజాపత్యలోకమున కనవుడు నా
కది యేల యశ్వమేధుల,పద మనియెం బతి తపస్విపతి యాతనితోన్. 72

చ. అపగతమోహశోక మగునట్టిది గోగణలోక మిత్తు మ
ద్విపవరు నందు నీ కనినఁ దీర్థనిషేవులు గోప్రదానపు
ణ్యపరులు బ్రహ్మచర్యనియమాఢ్యులు నచ్చటి కేఁగువారు దా
నిపయిఁ బ్రియంబు నాదు మది నెక్కొన దక్కడ కేల వచ్చెదన్. 73

సీ. అని ధృతరాష్ట్రుఁ డాడిన ముని శీతోష్ణసుఖదుఃఖమిత్త్రారిముఖములైన
బహువిధద్వంద్వముల్ పరఁగవు బ్రహ్మలోకమున నయ్యెడ సామజము హరింతు
గాని ర మ్మనుడు నమ్మానవపతి యసంగులుఁ గృతాత్ములు వ్రతాచలితమతులు
నధ్యాత్మనిరతులు నందుఁ బోదురు గాక యచ్చటు గాన శక్యంబె నాకు

తే. నవనిసురవర్య యన రాజు నతఁడు సూచి
మునిమహత్తరుఁ డే నిన్ను ననిమిషేంద్రుఁ
గా నెఱింగితి నెల్లలోకములఁ దిరుగు
దెచట నైనఁ బొందదు గదా యెగ్గు నిన్ను. 74

చ. అనవుడు మ్రొక్కి యింద్రుఁడు మహాత్మ మతంగజ హేతువాదవ
ర్తను ననుఁ బంపు నీపనుపు దక్కఁగని చేసెద నన్నుఁ బుత్త్రుఁ డీ
వనకరి నాకు సాధుజనవత్సల యిమ్ము కరంబు నెమ్మి దీ
ని ననియె సాంత్వనంబుగ మునిప్రవరుండు కులప్రదీపకా. 75

వ. అనిన విని యింద్రుం డి ట్లనియె. 76

తే. కరి సెలంగి నీమీఁదఁ బుష్కరము సాఁచి
మూఁచుకొనియెడు నడుగుల మ్రోల నిల్చి
ముద్దు [1]గురియుచుఁ బలుమఱు మ్రొక్కు నిట్టి
దాని ని న్నేల పాపుదు మానవీయ. 77

మ. నను నే డాఁచెద నన్న నేబుధులుఁ గానం జాల రక్షణబో
ధనసంపత్తి నెఱింగి తేర్పడ మునీంద్రా రండు నీవుం భవ
త్తనయుం డీకరియుం నితాంతసుఖనిత్యం బైన నాకంబునం
దనపాయస్థితి మత్సఖత్వమునఁ బెంపారం బ్రవర్తింపఁగన్. 78

ఆ. అనుడు సంతసిల్లి యట్ల కా కనిన నమ్మునివరుండుఁ గరియు మున్న గాఁగ
నేఁగె దివమునకు మహేంద్రుండు సమ్మోదభరితుఁడగుచుఁ గురునృపాలవర్య.

క. అనిన విని భీష్ముతో నజ్జనపతి యి ట్లనియెఁ దపము సారపుధర్మం
బని యూఁది మీరు సెప్పుదు, రనఘా లేసుండునే తదధికం బొకఁడున్. 80

వ. అనుటయు నాదేవవ్రతుం డానరదేవోత్తము నర్మిలి నాలోకించి. 81

భగీరథునకు బ్రహ్మతో నైనసంవాదప్రకారము.

సీ. వినుము ధర్మములెల్ల వినుతకృత్యంబుల తప మెన్ని యెన్నఁగా ధర్మ మెందుఁ
గలదు తపం బనఁగా నియతాశనత్వము భగీరథుఁడు పద్మజునిసభకు
నరిగిన నతనితో నద్దేవుఁ డిందుల కతులనిర్మలతప మాచరింప
కరుగు దేరంగ నెవ్వరికిని రా దెట్లు వచ్చితో యనిన నవ్వసుమతీశుఁ

తే. డేను గోదానములును భూదానములును
గన్యకాదానములుఁ దీక్షకలనములును
రాజసూయాశ్వమేధాధ్వరములుఁ బెక్కు
సేసినాఁడ వచ్చుట దానఁ జేసి కాదు. 82

మ. అవనీదేవత లొక్కెడం గ్రతువిధివ్యాసక్తులై యుండఁ ద
త్ప్రవిఘాతంబులు దోఁచె నేను రణసంరంభంబునం వారి ను
త్సవ మొందించితి వానిఁ బాపి ముద మందం వారు నం బ్రహ్మపా
ల వరిష్ఠావ్యయసౌఖ్య మొందు మని లీలం జెప్పినం వచ్చితిన్. 83

1 గునియుచుఁ.

తే. ఆఁకలియు నీరువట్టును నాదరింప
కేను విప్రులపని సేసి యిట్టిమహిమఁ
గంటి నియతాశనత్వమ కాక తప మ
నంగ వే ఱొండె ధర్మాభినంద్యహృదయ. 84

చ. అనుటయుఁ బ్రహ్మ యవ్విభున కర్చన లిచ్చి తగంగ గారవిం
చె నధిప నీవు విప్రుల భజింపుము సంయమితాశనుండ వై
యని దివిజాపగాసుతుఁడు సాదరభాషణవృత్తిఁ జెప్పిన
న్విని ముద మంది ధర్మజుఁడు నెమ్మి దలిర్పఁగ నమ్మహాత్ముతోన్. 85

క. పురుషుఁడు శతాయు వనుశ్రుతి, పురుషవరా బాలురైనఁ బొందుదురు మృతిం
జిర మగు నేమిట నాయు వ, చిర మగు నెద్దానఁ దెలియఁ జెప్పుము కరుణన్. 86

వ. అనుటయు నయ్యఖిలధర్మవేది యవ్విభున కి ట్లనియె. 87

తే. అనఘ యాచార మాయువుఁ బెనుచు నదియ
కాదు శ్రీయును గీర్తియుం గలుగఁ జేయు
విను దురాచారుఁ డాయువు పెనుపుఁ బొందఁ
డతని సర్వభూతంబులు నభిభవించు. 88

క. కావున నాచారపరత, భూవర మేల్ సాధుజనులు పోవు తెరువు సం
భావించుట యాచారము, దా వర్ణాశ్రమసమర్థితం బరఁగు నృపా. 89

ఆ. గురునిమాట సరకు గొనమి దుశ్శీలత
పిట్ట పుడుక గోరు పిసుకఁ ద్రుంపఁ
గఱవ మరుగు టుదయకాలాస్తమయసమ
యముల భానుఁ జూచు టాయు వడఁచు. 90

క. విను క్రోధంబును హింసయు, ననృతంబును లేమి సంధ్య లైనం దదుపా
సనము సురపూజనము రే, పొనరించుట చిరతరాయు వొనరించు నృపా. 91

క. పరదారగమన మొప్పదు, పురుషున కది యెల్లపాపములకంటె నరే
[1]శ్వరవర యాయుస్సంక్షయ, కరంబు దద్వర్జనంబు గడు మే లరయన్. 92

క. [2]పరదారలయందును సఖి, గురువృద్ధనృపాలబాలకులబాంధవభూ
సురవైద్యభృత్యబుధనా, గరకులసతు లాయువునకుఁ గడుఁ జే టనఘా. 93

వ. అని చెప్పి. 94

క. మే లివి గీడివి యని భూ, పాలక యేఁ జెప్పనట్టిపను లెఱుఁగుము నీ
వోలిన యాయువుఁ బెనుపం, జాలు ననియు నపహరింప శక్తము లనియున్. 95

తే. తగనియది యెద్ది యైన వ్రతంబు పూని
మాన నోపిన నాయువు మాల్పకుండు

---

1 శ్వర పరమాయుస్సంక్షయ. 2 పరదారములందును.

నంతటన పోవ దాయు వత్యంతవృద్ధిఁ
జేయుఁ దగినది సేసినఁ జెప్ప నేల. 96

వ. అని పరిభాషించి. 97

క. దేవగృహముకడ వీథిని, గోవాటమునందు రచ్చకొట్టముపొంతన్
భూవర సస్యములను విస్మృతావిస్రుజన మొప్ప దండ్రు చారిత్రవిదుల్. 98

ఆ. ప్రాఙ్ముఖుండు నార్ద్రపాదుండు నై భోజ
నంబు సేఁత మే లనంగ విందు
నిలిచియుండి కుడుపు నింద్య మ్మెయి మూత్ర
సర్జనంబుఁ బాఁసరణి యండ్రు. 99

క. అనలము గోవును బ్రాహ్మణుఁ, జన దెంగిలితోడ ముట్టఁ జంద్రార్కులఁ జూ
డను నమ్మెయిఁ దగ దాసన, మును గాంస్యము ననఘ భిన్నములు వర్జ్యంబుల్.

ఆ. వృద్ధు వచ్చునపుడు విను బాలుప్రాణంబు
లెగయఁ జూచు నతని కెదురులేచి
ప్రణతిఁ జేసెనేనిఁ బాదునఁ బడి యవి
దొంటియట్ల నిలుచు దురితదూర. 101

తే. అధ్యయనమున మస్తకం బంటుటయును
నిద్రయును నశుచితతోడ నింద్యకోటి
శిరముఁ గ్రోఁకంగఁ దగ దిరుసేత మస్త
కంబు తైలంబుఁ బూయఁగాఁ గాదు మేన. 102

సీ. వైరనిర్బంధంబు వలవదు గురునితో నతఁడు కోపించిన ననుసరించి
తేర్చుట మేలు నిందించుట గురునెడ నన్నృతమాడుట యాయు వపహరించు
విప్రగోక్షత్త్రియవృద్ధదుర్బలభారవహగర్భిణులకు నీ వలయుఁ దెరువు
మాన్యభూదేవుని మంగళంబుల వనస్పతులను వలగొని చనఁగ వలయుఁ

తే. బంచదశిని జతుర్దశిఁ బద్మమిత్త్ర
వసుతిథుల జన్మతిథులందు వలయు బ్రహ్మ
చర్య మడుగు లొండొంటితోఁ జనదు తోమ
దోషములు గొండియముఁ గ్రూరభాషణంబు. 103

తే. అంగహీను దరిద్రు విద్యావిహీను, రూపహీనునిఁ దెగడుట పాప మండ్రు.
వేదదేవతానిందలు వేతనార్థకముగ జోస్యంబు నడపుట కల్మషములు. 104

సీ. దంతధావనము మూత్రపురీషసర్జనంబులు మౌనినై చేయవలయు నుభయ
సంధ్యల నిద్రింపఁ జనదు తండ్రికి రేపు మ్రొక్కి యాచార్యవిప్రులకు వరుస
మఱి మ్రొక్కునది వీరి కెఱుఁగుట దక్క దేవార్చనంబునకు ము న్నన్యుకడకుఁ
జన గాదు గర్భిణీసంయోగ మెప్పుడు పరిణయంబునకు ముౘ సురతసుఖము

తే. ననుభవించిన నవకీర్ణ యందు రట్టి,యఘము వోవుఁ బ్రాయశ్చిత్త మాచరింప
నుత్తరము పడమర దలయుఁగ శయింపఁ,దగదు శీర్ణతల్పంబునిద్రయును గీడు.
క. సితపీతంబులు ధార్యము, లతులమతీ కుసుమకోటియందుఁ గృతస్నా
నత రే పాపము శుచితా,చ్యుతుఁ డగు సుస్నాతుఁడేని నొడలు వొడసినన్.
తే. నీళ్లనాడక మును పూఁత నిందితంబు, చీర తడితో విదిర్చుట సెట్ట యొరులు
గట్టి విడిచినవస్త్రంబు గట్టఁగాదు, మడతమార్చు టొప్పదు [1]కడుమాపు డైన.
క. వలవదు వటపిప్పలముల, ఫలములు నమలంగ మేడిపండ్లును దగ దా
వుల మేఁకల నెమిళులయొఱ, చులుఁ గానివి యవిహితంపుఁజోటుల నధిపా.
క. విను [2]మొరుచూచిన మూచూ,చినభోజ్యము నింద్య మన్యచిత్తముతోడం
గొనఁదగ నాహారము పా,త్రునఁగుడుచుటయఘముగూఁడుదూషించుటయున్.
క. చేతఁ గొని యుప్పు [3]నమలుట, రాతిపయిని నుప్పు గొనుట రాత్రి దధిమధూ
పేతంబుగఁ గుడుచుట ధర్మేతరములు రేయి సక్తు వెగ్గు నరేంద్రా. 110
క. ఒకళులు సూచినయది వారికిఁ బెట్టక నమలుటయును బ్రీతిం దనపం
క్తికిఁ దెచ్చినచుట్టలు వే, ఱొకభంగిం గుడువఁ గుడుపు నుఱు విషభుక్తిన్.
క. నేయి మధువు సక్తువు దధి, పాయసము జలంబు భుక్తపరిశిష్టము భూ
నాయక యేరికి నిడఁ దగ, దాయువు పెంపారఁ గోరు టాత్మఁ గలిగినన్. 112
తే. అంగుళాగ్రముల్ సిటికెనలందు మొదళు
లనఘ దేవర్షితీర్థము లనఁగఁ బరఁగు
వరుస వలకేలియుప్పలవాయి పైతృ
కంపుఁదీర్థంబు తర్పణకార్యమునకు. 113
క. ఆచమనపూర్వకంబుగ, నాచరణీయంబు సర్వ మగుతర్పణముల్
వాచగపరుషత క్రోధం, బాచారవిధిజ్ఞు లఘము లంద్రు కుమారా. 114
క. దినమున సురతం బెయ్యెడఁ, జనదు చెడిపఁ గన్యఁ గవయఁజనదు పతిత నం
టనిదాని నగ్నఁ జూడం, జన దుమిసిన వార్ప కునికి సతుతుఁ డైనన్. 115
ఆ. అట్టియెడలఁ దనకు నాచమనము దొర
కొనక యున్న సూర్యుఁ గనుచుఁ బ్రణవ
కలనతోడఁ గూడ వలచెవి ముట్టుట
శుచిత నిచ్చు నంద్రు సూరిజనులు. 116
ఆ. భగిని గురుని మిత్త్రుఁ బండితు వంశజుఁ, బేదవడినఁ దెచ్చి ప్రియముతోడఁ
దనగృహమునకల్మి కనురూపముగఁ బ్రోవు, పెనుపు సేయు నాయువునకు సిరికి.
క. పారావతములు శుకములు, శారికలును బుష్పలతలు జనవర పసిఁడిం
దారమున నైనముట్టులు, నారయ గృహమంగళంబు లాదర్శములున్. 118

---

1 కుఱుమాపు డైన. 2 మాచూచిన; మన్నాచిన. 3 నంజుట.

తే. గువ్వ గ్రద్ద దివాంధపుఁబుల్గు గూబ
యిల్లు సొచ్చిన శాంతి సేయింప వలయుఁ
జదువుఁ గుడుపును సందెలఁ జనదు రాత్రి
రైనఁ బితృకార్యములు సేయు టఘముఁ జేయు. 119

క. కులమును రూపము శీలముఁ, గలకన్య వరించి యందుఁ గనినయపత్యం
బులకుఁ దగ నడపునది మం,గళములు కృతదైవపైతృకక్రియుఁ డగుచున్. 120

తే. వలయుఁ బ్రాఙ్ముఖోదఙ్ముఖత్వముల నొకటి
తారకంబులుఁ దిథులును వారములును
జోస్యు లెఱిఁగించినవి మేలు సువ్రతైక
లోల మంగళపనికిని దైలమునకు. 121

క. వినుము సపిండీకరణ,మ్మున నేకోద్దిష్టమునను భోజనవిధి వ
ర్జన మొప్పు నామతింపక, చన దామెతఁ గుడువఁ బోవ సజ్జనవినుతా. 122

క. తల్లికిఁ దండ్రికి సుతులకు, నెల్లవిధంబులను వలయు హితములు సెప్పన్
వల్లకుఁడు గాక కర్జము, [1]సల్లభ్యము గాఁగఁ జూచి సౌజన్యనిధీ. 123

సీ. క్షత్త్రియుం డశ్వంబు గజమును రథమును నెక్కనేర్పులు గనుఁ బెక్కగఱచి
నానాయుధాభ్యాసనైపుణంబునఁ బొల్చి యుద్ధతంత్రములకు నోహటింప
కుండెడుమదిఁ బేర్చి దండనీతికి బోధకం బగునట్టిశాస్త్రంబు మొదలు
గాఁగ గాంధర్వంబుఁ గామతంత్రంబు లోనుగ శాస్త్రములనెల్లఁ దగినభంగి

ఆ. నలవఱించి మున్న యధ్యయనంబునఁ, జౌరవు గలిగి ధర్మచరణవేది
యై ప్రజాభిరక్ష యధ్వరకరణంబు, వలను మెఱసి నడవ వలయు నధిప. 124

క. విను వర్ణాచారంబుల, ననఘ యిచటఁ దెలుపఁ దొడఁగ నైనను మును లీ
పను లాయుర్వృద్ధికరము, లనుటకతన వలనె నీకు నై చెప్పంగన్. 125

సీ. అధిప రజస్వల నంటుట కల్మష మాచరితస్నాన యైనసతిఁ జ
తుర్థదినంబున దోషాసమయమునఁ జెందంగఁ దగు నండ్రు గొంద ఱార్య
లేనవునాఁ డొంద నింతియు షష్ఠాహమునఁ బొంద మగవాఁడుబుట్టు వినుము
మఱియును సమవిషమము లగుదివసంబులం దోలిఁ బురుషుండు నంగనయును

తే. సంభవింతు రిట్టులు షోడశంబుదాఁక, నెల్లనాఁడును బుతుశక్తి యెడలకుండ
నెట్టికార్యము గల్గిన బుతుమతీస,మాగమము దప్ప నీ కున్ననాయు వెక్కు.

క. విను మాచార మవశ్యం,బును నడపఁగ వలయు ధర్మమున కది మూలం
బనఘా ధర్మం బాయువుఁ, బెనుచును లక్ష్మిని యశంబుఁ బెం పొందించున్.

తే. ఇన్నియాచారములలోన నెక్క డండ్రు
సకలభూతంబులందును సదయుఁ డగుట

1 సల్లాపము గాఁగ.

యాదిమును లట్లు గావున నఖిలవర్ణ
ములకు దయకల్మి పెద్దయు వలయుగుణము. 128

క. ఈయాచారాధ్యాయం, బాయుశ్శ్రీకీర్తికారి యగుఁ బాపంబుల్
వాయం జేయును బృథివీ, నాయక సద్భక్తిఁ జదివినను వగ వినినన్. 129

తే. అనినఁ బ్రీతుఁడై పాండునృపాగ్రతనయుఁ
డమరతటినీతనూజుతో నన్నదమ్ము
లేమివిధమునఁ దమలోన నెనసి నడచు
వార లెఱిఁగింపు మనుటయు గారవమున. 130

వ. అతం డతని కిట్లనియె. 131

క. విను భక్తియు వెఱపుఁ గలిగి, యనుజన్ములు పెద్దవాని నారాధింపన్
జనవర యతండుఁ దమ్ములఁ, గొనియాడన్ సిరికిఁ బట్టగుదు రుజ్జ్వలులై. 132

క. అనుజుఁ డొకఁడు వెంగలి య్యైనను దప్పెడుఁ గాని పెద్దనఁ గార్యజ్ఞా
ననిరూఢి లేక తక్కిన, ననుజన్ములు నిస్కువడుదు రవనీనాథా. 133

చ. జనవర యన్నదమ్ములు ప్రసన్నమతిం గలకల్మి పంచి కు
డ్చిన వినుతించు లోకమును శ్రీయుఁ బోరిం బోరిఁ బెంపు నొందు లో
భనిరతిఁ బెద్ద కాసపడి పాడి దొఱంగినఁ బ్రాణగోష్ఠపుం
బను లగు నవ్విధంబు మనపద్ధతి గాదె జగం బెఱుంగఁగన్. 134

తే. తండ్రిపిమ్మట నన్నయ తండ్రి పిన్న, వారలకు నెల్ల నాతనివనిత దల్లి
దల్లిగడచన్న నని చెప్పె తాత మఱియు, మనుమనికి నిట్టులను నభిమన్యుపౌత్ర.

క. మానవనాయక యగ్రజుఁ, డైనను ననుజన్ముఁడేని నన్యాయంబుం
బూని సహోదరులకుఁ గీ, డైన నతఁడు దండ్యుఁ డందు రవనీపతికిన్. 136

వ. అని సహోదరప్రకారంబు సెప్పి వెండియు. 137

క. విను మప్పఁ దల్లియట్లుగఁ, గొని నడపఁగ వలయుఁ జన్ను గుడిపి పెనిచె నె
వ్వనిత యదియు నాతనికిని, జననీసమ యండ్రు బుధులు సౌజన్యనిధీ. 138

క. జనకుం డధికుఁ డుపాధ్యా, యునకుఁ బదిమడుంగు లెక్క దుర్వీనాథా
జనకునకు దశగుణంబులు, జనని గురుత్వమున నిశ్రశేషపు శుశ్రూషులన్. 139

క. జననీజనకులచే నగు, జననం బాగమము దనువిషయ మని చెప్పన్
విను మాచార్యువలన నొం, దినపుట్టజన్మమునం బు దివ్యంబు నగున్. 140

వ. కావున గౌరవంబున నాచార్యుండు సర్వాధికుండు. 141

క. అని యిట్లు సుప్రసంగం,బున గురుజనతారతమ్యములు సెప్పినఁ దా
విని శంతనుతనయున కి, ట్లనుఁ బాండునృపాగ్రతనయుఁ డతులితభక్తిన్. 142

క. భూసురులకు నృపులకు నుప, వాసము దగుఁ గాని యన్యవర్ణులకుఁ దదీ
యాసక్తి గలిమి పెద్దయు, దోసం బని విందు ధర్మధుర్యస్వాంతా. 143

భీష్ముఁడు ధర్మరాజున కుపవాసవిధివిశేషంబు సెప్పుట.

వ. ఉపవాసవిధియోగ్యతయును దత్ఫలవిశేషంబును విన వలతుం జెప్పవే యనుట
యు నప్పురుషవరుం డప్పుడమితేనితో దీని నీవు న న్నడిగినట్ల యే నంగిరసు
నడిగిన నమ్మునిపతి నాకుం జెప్పె న త్తెఱంగు సెప్పెద నాకర్ణింపు మని పలికి
యి ట్లనియె. 144

క. రాత్రిత్రయంబు బ్రహ్మ, [1]క్షత్రియులకు నుపవసింపఁ జనుఁ దదధికముఁ
గా త్రిస్థితిఁ దప్పింపని, మాత్ర [2]నయిన మేలు కురుసమాజవరేణ్యా. 145

క. విను వైశ్యులకును శూద్రుల,కును నాలుగుగుడుపు లుడుగుకొలఁదికి మిగులం
జన దుపవసింప నుపవా,సనిరూఢత పెంపు కల్మషము వారలకున్. 146

ఆ. పౌర్ణమాసిఁ బూర్వపక్షాష్టమీచతు,ర్దశుల నుభయపక్షవశత వచ్చు
షష్ఠిఁ బంచమిని సునిష్ఠమై నుపవాస, మున్న వివిధశుభము లొలయు నండ్రు.

సీ. ఏకభుక్తవ్రత మెంతయు నిష్ఠ మాసం బెల్ల నడపిన నద్విజుండు
సుభగాకృతియురూపశోభితాంగనయు సత్పుత్రులును ధనధాన్యతతులు భోగ
ములు సద్గుణంబులు భూరియశంబును మొదలైన బహుశుభంబులకుఁ బాత్ర
మగు నేఁడుకాల మయ్యతులవ్రతము సల్పి యఖిలభూలోకసౌఖ్యములుఁ ద్రిదివ

తే. మోదమును గండ్రు రెండును మూఁడునాళ్లు
నీక్రమంబున నోపిన ట్లొక్కనట్టి
దినము లెడ పెట్టి కుడుచుచు ధృతి నొకేఁడు
నడపువారలతెఱఁగు లేర్పడఁగ వినుము. 148

క. ఎక్కుడుదినముల శుభములు, నెక్కు నఖిలవైభవములు నెక్కు దినమునం
దక్కక యుండెడుకాలము, నెక్కు మహాత్మతయు నెక్కు నిభపురనాథా. 149

తే. వత్సరం బెల్లఁ బక్షోపవాసనియతిఁ, గడపినతనికిఁ బుణ్యలోకంబు లెల్ల
వాసభూములు మాసోపవాసవృత్తి, యైన బ్రహ్మలోకంబుసౌఖ్యంబు గలుగు.

ఆ. ఎంతనిష్ఠ గలిగె నేనియు మాసంబు, లోనియంద యెక్కుడైనదినము
లధిప యుపవసింప నగుఁ గాని మాసాధి,కోపవాసవృత్తి పాపమండ్రు. 151

వ. యుగసామర్థ్యంబుననుం బురుషమహానుభావవిశేషంబుననుం జేసి యుపవాస
వ్రతంబు మహాధికకాలకృతం బయినను గీడుం జేయక యత్యంతఫలప్రదం బై
యుండు. 152

తే. మాతకును వేదమునకు ధర్మంబులకును
బరము లగుగురుశాస్త్రలాభములు లేవు
తపము లే దుపవాసవ్రతంబుకంటె
నధిక మైనది యండ్రు మహాత్ము లనఘ. 153

1 క్షత్త్ర మునకు. 2 మయిన మేలు.

తే. పావనంబులలో నెల్ల బ్రాహ్మణుండు, పరమపావన మను శ్రుతి పారవేంద్ర
యట్లు గావున భూదేవతార్చనంబు, భక్తిసంభృతముగ నడపంగవలయు. 154

వ. అప్రసక్తం బైనను నీయర్థంబు విన వలయునట్టిది గావునం జెప్పితి నని పలికి
వెండియు. 155

చ. అనశననిష్ఠఁ జేసి సుర లాదిమునుల్ మహితానుభావు లై
రనఘ సహస్రవర్షసమనంతరకల్పిత మైనయేకభు
క్తనియమతంత్రము౯ నడపి గాధితనూజుఁడు బ్రాహ్మణత్వముం
గనియె మహోపవాసములఁ [1]గానిఫలంబులు లేవు భూవరా. 156

క. కావున నుపవాసవ్రత, సేవనము శరీరమునకుఁ జిత్తంబునకుం
బావన మైహికమహిమయు, దేవనిలయసుఖము నివ్విధి౯ సమకూరున్. 157

క. పర మగునీవ్రతమున కంగిరసుఁడు దర్శకుఁడు దత్ప్రగీతవిధమున౯
నరు లెవ్వరు దన్నను లగుదురు వారిం బొరయ వేమిదుఃఖములు నృపా. 158

క. ఈతంత్రంబు పఠించినఁ, బ్రీతి వినినఁ బాయు బహుదురితములు దిర్య
గ్జాతులభాష లెఱింగెడు, నాతెలి వగు నపరభవమునందు నరులకున్. 159

వ. అనిన విని ధర్మజుండు సర్వధర్మజ్ఞానమాననీయునితో యజ్ఞకర్త యగుట మే
లని మీరు పెక్కుడలం జెప్పితిరి యజ్ఞంబు ధనధాన్యవిభవసహాయసంపన్ను
లకుం జక్కం దక్కటివారలకుం జేయ శక్యంబు గామి దెల్లం బెల్లవారికి నను
ష్ఠింప నయ్యెడునట్టిపుణ్యకర్మం బెయ్యది యుపదేశింపవే యనుటయు నమ్మహీ
పతికి నమ్మహాత్ముం డి ట్లనియె. 160

క. నరవర యర్థంబులునుం, బరివారము లేకయును శుభస్థితిఁ జేయ౯
దొరకొని యుండుట గని యంగిరసుం డుపవాసముం బ్రకీర్తించెఁ దగన్. 161

క. ఉపవాసాయాసంబును, నృపముఖ్యా దుస్సహముగ నీవు దలఁచి య
జ్ఞపర్వతము దుర్ఘట మను, నెప మిడి యి ట్లడిగి తని మనీషం గంటిన్. 162

వ. అనశనవ్రతంబులందును జులుకని తెఱం గెఱింగించెద. 163

చ పగలును రేయుఁ గుడ్చు జలపానము లోనుగఁ గుడ్చునడ్డతు
ష్టిగ నొనరించి మర్త్యుఁ డొకటి౯ నడుమ౯ మఱి యొప్పు నంట కే
మిగతిని బాపముం బొరయమిం దలకొల్పుచు హోమకార్యముం
దగు మెయిఁ జేయుచున్న విను తంగెటి జున్నగు నూర్ధ్వలోకముల్. 164

వ. ఇది మేలితెఱంగు గొందఱు దుష్కరంబుగాఁ దలంతు రట్టివారలు దమ
యోపినభంగుల నంగిరసుం డుపదేశించిన యుపవాసవ్రతవిశేషంబు లనుష్ఠిం
చువా రని చెప్పిన నప్పారవోత్తముం డయ్యుత్తమబోధనిధికి నమస్కరించి

1 గానిపదంబులు.

యధ్యాత్మకవిద్యాబోధకప్రకారంబు లగువాక్యసంచయంబులు పెక్కుడలం
గృష్ణద్వైపాయనాదిమునీంద్రులును గృష్ణుండును నాకర్ణింప నుపన్యసించితిరి
కృష్ణశ్రోతృత్వంబు మహార్హతమంబు గృష్ణునియున్నరూ పెఱుంగుటయు
నత్యంతసంభావనీయంబు. 165

ఆ. ఎవ్వఁ డెఱుఁగఁబడిన నెఱుఁగంగఁ బోలివి, యైనయెల్ల యవియు నవగతంబు
లగుట యీపరాశరాత్మజుఁ డాశ్రిత, కోటి కర్థిఁ గృష్ణుగుఱిచి చెప్పె. 166

క. కావున నధ్యాత్మకవా,క్యావలికిం జేరుగడ మహామహిమపదం
బై విలసిల్లెడుఁ గృష్ణుఁడ, యే వినఁగా వలతు నమ్మహితవాక్యంబుల్. 167

వ. అని పలికి యింకను నధ్యాత్మవిద్యావివరణంబు లగువాక్యంబు లనుగ్రహింప వలయు నని సంప్రార్థనంబు నేసిన నప్పార్థివాగ్రగణ్యుతో నక్కురువరేణ్యుండు హారసనత్కుమారసంవాదంబు సెప్పెద నది యధ్యాత్మవిద్యోపకారప్రకారంబు లైనయుపన్యాసంబుల నొప్పి యుండు విను మని యిట్లనియె. 168

హారసనత్కుమారసంవాదప్రకారము.

చ. హారుఁడు సనత్కుమారుకడ కర్థిమెయిం జనుదేర నమ్మునీ
శ్వరుఁ డుచితాసనాదు లుపచారవిధిజ్ఞతఁ దా నొనర్చి యా
దరభరితాత్ముఁ డై యభిమతం బగుకార్య మనుగ్రహింపు త
త్ప్రకమతి నిర్వహింతుఁ దగ దానిఁ ద్రిలోచన మృత్యుమోచనా. 169

తే. అనిన నీశోడిగోష్ఠికి నర్థి పుట్టి, యరుగుదెంచితిఁ దమ్ముఁడ యని ప్రమోద
మెసఁగఁ బల్కె యప్పరమేశుఁ డిట్టు లనియె,నఖిలలోకార్చితుం డగునతనితోడ.

క. ధ్యానముప దర్శనీయం, బై నది యేవస్తు వెన్ని యనఘచరితస
మ్మానితతత్త్వంబులు సం,ఖ్యానము యోగంబు నెట్టిగతులం జెల్లున్. 171

వ. చెప్పుము మఱియు నధ్యాత్మవిషయంబు లగువిశేషంబులును వివరింపు మనుటయు నయ్యంభోజసంభవసంభవుం డయ్యభవున కిట్లనియె. 172

క అరయఁగఁ దత్త్వము లనునవి, యిరువదినా ల్గండ్రు గొంద ఱిభదనుజహరా
యిరువదిమూఁ డనుటయుఁ గల, దిరువదియేనండ్రు వాని నే యి ట్లనినన్.

క. ఇరువదిమూఁ డనువార, ల్గిరిజేశ్వర ప్రాకృతుల్ మలీమసవిధ మ
త్తెరువు మనోబుద్ధులు వా, రరయఁగ నొక్కండ యండు రది యట్లుండెన్.

క. ఇరువదినా ల్గనువారలు, నరసి మనశ్శుద్ధి బుద్ధియను కాన్పున న
ప్పురుషునఁ బలికెద రేఁ గను, తెరువున విను తత్త్వవిధము దేవస్తుత్యా. 175

తే. పంచవింశ మధిష్ఠానభావ మొంది, విలసనము నిచ్చుఁ దగఁ జతుర్వింశతికిని
నన్న కని తనయంద డిందంగఁ జేయు, దాన నప్పిందు గలయది లేనియదియు.

వ. చతుర్వింశతితత్త్వంబులు వివరించెద. 177

తే. అవధరింపుము భూతంబు లయిదుఁ దద్గు
ణములుఁ బది యింద్రియములు మనంబు బుద్ధి
యును మహేశ యహంకారమును బ్రకృతియు
నాఁగఁ దత్త్వంబు లిరువదినాల్గు వోలుచు. 177

వ. ఆచతుర్వింశతితత్త్వంబుల నధిష్ఠించి యుండుతత్త్వంబు నిర్దేశించెద. 179

క. [1]దేహం బని యెడ నెరవున, నూహించును బుధుఁడు దాన నుండుం గాష్ఠ
స్వాహాప్రియుక్రియఁ బురుషుఁడు,సోఽహమనిన కాన్పురుద్రయతనిగనుటగున్.

క ఈనెఱి నిలుచుట గలుగదు, మానేర్ష్యావంతు లైనమానవులకు ని
ష్ఠానూనతపోవర్తను, లైనను, గార్హస్థ్యబహుముఖాత్మకు లగుటన్. 181

వ. శ్రుతి పురుషు నమృతార్థతత్త్వం బనియు బ్రహ్మంబనియు నిర్దేశించి. 182

తే. అన్ని తత్త్వంబులకు నమృతార్థతత్త్వ, మెక్కుడది యీశ్వరంబు ననీశ్వరంబు
సత్యపాకంబు నతిరహస్యంబు దానిఁ,గనిన మృత్యుజాలముచిక్కఁగడవవచ్చు.

క. అనఘ యనులోమమునఁ దోఁ,పను బ్రతిలోమమున లయమువొందుటయును గ
ల్గును సర్వతత్త్వముల కవి, యెనయిక బ్రహ్మమును గలయు నేకత్వ మగున్.

తే. ఉత్తమశ్రద్ధ లేకున్నఁ జిత్త మేక,ముఖముగా కున్న నింద్రియముల జయింప
కున్న వేదంబు సదువక యున్న నతని, కీపరిజ్ఞాన మీఁ దగ దిద్ధచరిత. 185

వ. అని చెప్పి తదనంతరంబ యధ్యాత్మంబుల నధిభూతంబుల నధిదైవతంబుల ను
పన్యసించె నాసనత్కుమారుండు దత్ప్రపంచంబు నారదునకుం జెప్పుట యేను
నీకెఱింగించి యప్పరిపాటి నిన్ను మున్న వినిపించితి ధర్మనందనా యమ్మునిపతి
మఱియు నప్పశుపతితో ని ట్లనియె. 186

ఆ. సకలజంతువులకు సామాన్య మధ్యాత్మ, మాది గాఁగఁ గల్గునంతవట్టు
నిట్లుగాఁగ నెఱుఁగు టెఱుఁగుట యొండుమైఁ,గనుటయెఱుక గాదు కామదమన.

క. విను మధ్యాత్మప్రభృతులు, గనిరే మున్నమరదనుజగంధర్వులునుం
గనుటయుఁ గల్గునె బ్రహ్మం,బునయున్ననిజంబు తత్ప్రబోధం బసదే. 188

క. ఓంకారవాచ్య మది యన, హంకారనిరూఢభావనారాధ్యము ని
ష్పంక మశీత మనుష్ణము, శంకర మఖిలంబునకుఁ దృపాహారము శివా. 189

తే. అప్రమేయ మవిజ్ఞేయ మచల మాది, విరహితంబు నితాంతంబు విమల మవ్య
యంబు పుండరీకాక్ష మనక్షువిషయ, మచ్యుతము సదసత్పరమైక్యభాసి. 190

క. అది నారాయణుఁ డోకనికి, విదిత మతనివలన సురలు వివిధమునులు ని
ర్మదసిద్ధసాధ్యగణములు, మొద లగునర్హులసుబోధములపాల మయ్యెన్. 191

1 దేహమని యొట్టి వెరవున; దేహం బనియెడి వెరవున.

వ. అట్లయిన నాతత్త్వంబు దృశ్యత్వంబు నిరూఢంబుగా దెట్లనిన వినుము బంధ
విముక్తుండు గదా కనువాఁడు. 192

చ. స్మరహర పొందు నింద్రియసమాజయుగంబు మనంబు బుద్ధియుం
బరువడి మై నహంకరణబంధము వాసినజీవుఁ డత్సము
త్కరసహితంబు గా నతఁడు దాఁ బరతత్త్వమునందు లీనతం
బొరయును దాని నెవ్వరు ప్రబోధముగాఁ గనువారు సెప్పుమా. 193

క. భూతము లన్నియు నడఁగిన, యాతఱిఁ దనుఁ దాన కనుచు నంజనరహిత
ఖ్యాతిశయ మెసఁగ వెలిఁగెడు, నాతెలి వాతత్త్వమునకు నమరు మహేశా.

ఆ. అని సనత్కుమారుఁ డభవుతో మఱియు ని,ట్లనియె దేహవర్తులైనదైవ
తముల నెల్ల నాదరమున నాకర్ణింపు, మేర్పరింతు యోగహితము గోరి. 195

సనత్కుమారుఁడు శివునకు దేహాంతర్గతదైవతములం దెలుపుట.

సీ. జిహ్వ సోముఁడు వాణి శిఖి ప్రాణమున గాడ్పు దానంబునందు శతహ్రదాలి
వ్యాన స్తనాంతరవర్తులై పర్జన్యగగనముల్ బలమునఁ గౌశికుండు
మతి నపానమున సమానంబునందు నీశానమిత్త్రాప్సరస్సమితు లక్షు
లందు సూర్యుఁడు మేన నంఘ్రిలఁ జెవి భూమి ధరణిధరుండు దిక్తతి యుపస్థ
తే. మునఁ బ్రజాపతి బుద్ధియం దనఘ బ్రహ్మ
యుండు నింతకు బుధ్యమానుం డనంగ
వెలుఁగునాత్మ యధిష్ఠాత విను ప్రబుద్ధుఁ
డన నబుద్ధుండు నా నొప్పు నతఁడు మఱియు. 196

క. ఈదైవతముల నన్నిఁటి, నాదరమునఁ గనుచు యోగి యచలితనిష్ఠా
[1]వేదమయా మూర్ధగతుం, డై దక్షతపేర్మి నిలుపుఁ బ్రాణము లచటన్. 197

తే. అపుడు బుధ్యమానునిఁ గనునవ్వరిష్ఠ
తత్త్వ మవ్యక్తమండ్రు తద్దర్శి యగుఁ బ్ర
బుద్ధుఁ డాతని నతని నబుద్ధుఁ డెఱుఁగు
చుండు నివి యాత్మదశ లతఁ డొకఁడ యనఘ. 198

క. ఇవ్విధము గాంచుయోగికి, నెవ్వరు సరి గారు యతు లనేకు లచలులై
యవ్వస్తువు గోరుదు రది, దవ్వారులకు యోగితతికిఁ దక్కు మహేశా. 199

ఆ. క్షరుఁడు నక్షరుండుఁ బరుఁడును నందు ర,వ్విసుతదశలఁ బంచవింశకుఁడు ప్ర
బుద్ధనాముఁ డతఁ డబుద్ధుని [2]గనుఁబురు,షవిధముగను ప్రకృతిసంగ మెఱుఁగు.

క. విను షడ్వింశుఁ డబుద్ధుం, డనఁ జను వాఙ్మనసములకు నందక యునికిం
దనుఁ గా నాతత్త్వంబుం, గనినప్రబుద్ధుండ యతఁడు కామధ్వంసీ. 201

---

1 వేదమయోర్ధ్వగతుండై, ప్రాదక్షత. 2. గనియెఁ బూ,ర్ష విధము.

క. వేఱుగఁ గనినం బ్రకృతికిఁ, జాఱ విడిచినట్లు తనదు సుజ్ఞానము న
క్కాలు విడిచి తనకంటెను, మీఱ నొకటి లేమి గాన్పు మెయికొనవలయున్.

వ. అని చెప్పి. 203

తే. తత్త్వమునఁ గల్గుమూఁడవస్థలను దెల్ల
ముగ భవద్భవ్యసన్నిధి నిగదనమునఁ
గూర్పు టఖిలేశ నీ వెఱుంగుటయు నాకు
నెల్లయోగిజనంబులు నెఱుఁగు టయ్యె. 204

వ. అని పలికి మునిజనకృత్యంబులు వివరించెద నవధరింపు మనుమాటయు సువ్య
క్తంబుగా నాడి యాక్రీడాతపస్వికి నప్పరమయశస్వి యి ట్లనియె. 205

క. ముని వనమున శూన్యాలయ,మున నైన గుహానికేతమున నేనిని నా
సనబంధధీరుఁ డై మన,మునఁ గొని యింద్రియము విషయమునఁ బెడఁబాపున్.

క. గురునుపదేశము నడపుం, బురహర విణ్మూత్ర వేగముల నాఁకలితోఁ
బోరయుం డయ్యభ్యసనము, గురువుగ నాహార మెపుడుఁ గొనఁ డేచవులన్.

క. కుడిచినయప్పుడ యోగము, దొడఁగుటయును వలదు మనసు దూలకయుండన్
మృడ వినుము బుద్ధిఁగొని యొ,క్కుడునిష్ఠను వలయు దానిఁ గుదియింపంగన్.

క. అది గుదిసిన విజ్ఞానము, గదలక నిర్వాతదీపకాంతియుఁబోలెం
బొదలును జిత్తంబును నుప, లదశాసంప్రాప్తి నిశ్చలం బగు దానన్. 209

తే. అనఘ నిర్జననిశ్శబ్ద మైనయట్టి,చోట హృదయస్థుఁ డగుదేవుఁ జూచుపనికి
వలయు లే కున్న శబ్దసంకలితమేని, సజ్జనాన్వితస్థల మార్యసమ్మతంబు. 210

క. విను తమము నిస్తమముఁ జే,తనారహితచేతనాసుధామయతాస్థా
ననిరూఢము నగుతత్త్వము,గను నిన్నియుఁ గలుగుయోగి కరుణామూర్తీ. 211

క. మదనహరా యోగనిరతు, లది గని దుఃఖములఁ దొఱఁగి యజరామరతా
స్పద మగునెలవుల నిలుతురు, పొదలుదు రణిమాదిచయవిభూతిపదమునన్.

వ. అని మఱియును. 213

తే. యక్షగంధర్వసిద్ధసాధ్యాదిభూత
కోటికంటెను మిగిలి యోగులు నిజేచ్ఛఁ
బరఁగుదురు భవ్యయోగతత్పరుల మేము
నిట్టు లగుట యోగీశ నీయెఱుఁగుపనియ. 214

వ. అని నిజసహజన్ము లయినసనకసనందనసనత్సుజాతులం దలఁపించినవాఁ డయి
వెండియు. 215

తే. యోగధర్మంబుకంటెను నుత్తమంబు,గలుగ నేరదు ధర్మమొక్కటియు నపున
రాగమం బగుపదమున కరయ నిదియ, మేటినిచ్చెన సంయమికోటి కెల్ల. 216
క. యోగంబు తెఱఁగు సెప్పితి, భోగివరాభరణ సాంఖ్యమును జెప్పెదఁ ద
ద్యాగు లగునైష్ఠికులు భవ, సాగరముం గడతు రైక్యసంబోధమునన్. 317

సనత్కుమారుఁడు రుద్రునకు సాంఖ్యయోగంబు తెఱం గెఱింగించుట.

వ. కావున నత్యాదరంబున నాకర్ణింపు మని పలికి యి ట్లనియె. 218
ఆ. ఇంద్రియములకంటె నీశాన మన మహం,కారతత్త్వ మంతకంటె దాని
కంటె బుద్ధి బుద్ధికంటెఁ బ్రకృతి యెక్కు, డిన్నిటికిని బురుషుఁ డెక్కు డరయ.
తే. అంబరాదిభూతములు శబ్దాదిగుణము
లింద్రియము లిరుదెఱఁగు బాలేందుమౌళి
మన నహంకారబుద్ధు లి ట్లొనరి ప్రకృతిఁ
గలయఁ దత్త్వచతుర్వింశకత్వ మొందు. 220
క చేతనుఁ డగుపురుషుని ని, శ్చేతన యగుప్రకృతి వొంది చేతనతాప్ర
స్ఫీత యగుం బెఱతత్త్వము, లాతత్త్వం బనుమహాబ్ధియందలితరఁగల్. 221
క. గుణములఁ బొందఁడుపురుషుఁడు, గుణమహితాప్రకృతి యిచ్చుగుణములకేమే
గుణములు దానను గుణులై, గుణిత్వ మానిర్గుణాత్మకున కొలయించున్.222
తే. వీని నెల్ల నసత్కోటిఁ గా నెఱింగి
కొనుచుఁ బ్రకృతి నుపేక్షించి తనకుఁ దాన
కాని యొం డెద్దియును లేమి గాంచినపుడు
పురుషుఁ డపగతధూమాగ్నిఁ బోలి వెలుఁగు. 223
తే. అట్లు గాక యహంకార మావహిల్లి
ప్రకృతి దా నని సృష్టికిఁ బ్రళయమునకుఁ
గర్త యైన వికారాత్మకత్వ మొందుఁ
బ్రకృతివికృతులు గానియా ప్రభువు [1]నపుడు. 224
క. ధృతి పూనమిఁ బ్రకృతికి వశ, గతుఁ డగుచుఁ దమోమయత్వ కలితం బగున
వ్వితతాసుఖతత్త్వము సుఖ, మతిఁ బురుషుం డనుభవించు మదనధ్వంసీ. 225
క. నేరిమి దాని నుపేక్షం, జేరుప షడ్వింశభావసిద్ధిఁ బొరయు గౌ
రీరమణ పంచవింశుఁడు, సారామలనిపుణమతిఁ బ్రసన్నాత్మకుఁ డై. 226
క. [2]సత్త్వాశ్రయమునఁ బురుషుఁడు, దత్త్వాశ్రయమునను సత్త్వతత్త్వములవివే
కిత్వాలేపత్వములన, విత్త్వము జిత్త్వంబు నొందు విశ్వాధారా. 227

---

1 నడపు. 2 సత్త్వానాశ్రయపురుషుఁడు, సత్త్వాశ్రయుఁడును నసత్త్వసత్త్వము లైక, త్త్వాలేప.

క. నానాత్వైకత్వము లజ్ఞానజ్ఞానజము లనఘ జయ కండ్రు బుధుల్
వాని నవిద్యయు విద్యయుఁ, గా నివి విను పంచవింశకస్థావస్థల్. 228

క. విద్యామయ షడ్వింశుఁడు, విద్యావిద్యావిభేద విరహితుఁ డజరుం
డాద్యుఁ డనంతుం డచ్యుతుఁ, డద్వయనుఁ డనాది గేవలాత్మకుఁ డరయన్. 229

ఆ. అని యుపన్యసించి యమ్మునిపతి యను, శంభుతోడ మఱియు సాంఖ్యయోగ
శిష్టమానసుల కరిష్టపరిజ్ఞాన, వైభవాతిశయము వలసియుండు. 230

వ. ఎట్లనిన దృష్టారిష్టవికృతు లయి యాసుకృతు లవిచ్ఛిన్నాత్మానుసంధానంబు
నం దదీయదురవస్థం ద్రోవంజాలుదు రరిష్టంబు లవధరింపు మనుచు లుకువలికి వా
నినెల్లను వివరించెద నని పరాశరసంయమీశ్వరుండు శిష్యుల కుపదేశించిన
విధంబు లైయుండు నంతవట్టును మును నీవాకర్ణించి తని యమ్మునివరుండు
మఱియు నమ్మహాదేవుతో నరిష్టంబులం గాంచి యోగిజనంబులు సర్వాంగ
ధారణసహితంబును బరమహితంబును నగుననేకత్యాకలనకృత్యంబున మృత్యు
వు జయింతు రని నిర్దేశించి. 231

క. జలమున మీను నుదుంబర, ఫలమున మశకములుఁబోలె బ్రకృతిం దా ని
మ్ముల నునికి దెలిసి వేర్పా, టలవఱచినపురుషుఁ డవ్యయత్వముఁ బొందున్.

తే. కమలదళమున నున్న జలమువిధమునఁ, బ్రకృతి నుండి తదీయసంబంధవికృతి
లేనితనుఁ గని వెలుఁగు నిర్లేపనిశ్చ, లాజరామరపదవి జీవాహ్వయుండు. 233

ఆ. ప్రకృతి నిట్లు వాసి పంచవింశుండు ష,డ్వింశభావ మొంది విమలశివని
రంజనస్వరూపుఁ డై వెలుఁగొందు న,తెఱఁగు ముక్తి యండ్రు దేవదేవ. 234

క. ఈపరిబోధం బభవా, కాపిల మస్మద్గురుండు గపలుఁ డతని శి
ష్యాపరిణతి బహుశిష్యులు, దీపితవిజ్ఞాను లైరి దృఢనిశ్చయతన్. 235

క. ఏనును శిష్యుల కీవి, జ్ఞానము పెక్కుంత్రకుం బ్రసన్నమతిని గా
ధానూనంబుగఁ దెలిపితి, మానిత మిది దివ్యమునిసమాజము చేతన్. 236

వ. గార్గ్యగౌతమకాత్యాయనాదులు దీననచేసి దీప్తబోధు లయి వీతాతంకులును
విజ్వరులును నిర్లేపులును నిర్భరానందులు నైరని చెప్పి వెండియు ని ట్లనియె.

క. సంగము బంధ మఖలని, స్సంగత మోక్షంబు బహువిచారము లేలా
పింగజటాజూటకలిత, గంగాబాలేందుమహిత గౌరీసహితా. 238

క. అని యిట్లు శివునకును న,మ్ముని విజ్ఞాపించి గగనమున కెగసి వెసం
జనియె శివుండును నిజని,త్యనిరర్గళచిత్తపథవిహారుం డయ్యెన్. 239

క అని చెప్పిన భీష్ముర కిట్లను ధర్మతనూజుఁ డెక్కుడైనశుచిత్వం
బొనరింపఁ జాలుతీర్థం, బనఘా యెఱిఁగింపవే దయం దెల్లముగన్. 240

సీ. అనవుడు నాతఁ డమ్మనుజవల్లభుతోడ వినుము తీర్థము లెల్లవియును మేల
సత్యాభిధాన మై శౌచాతిశయముఁ జేయఁగఁ జాలుమానసం బైనతీర్థ
మది ధృతి యనుమహాహ్రదమున శోభిల్లుదమము రజస్సును దఱియఁద్రోచి
కొనుచుసత్యమునూఁతగొనిచొచ్చి యాచరితస్నానుఁడై శుచిత్వమునవెలుఁగు
ఆ. నరుఁడు వీతరాగపరిహృతేంద్రియదృఢ, [1]వ్రతలసద్వివేకు లతిశయిల్లు
విమలతీర్థములు సవినయత వారలఁ, జెందుటయును దీర్థసిద్ధి యధిప. 241
క. దమమును దపము నహింసయు, శమమును దీర్థముల వాన శౌచాతిశయం
బమలగుణ కలుగు రిత్తజలములం దోఁగిన శుచిత్వలాభము గలదే. 242

వ. అని వెండియు. 243

క. దొరకొనినదానిఁ గోరక, దొరకొనినందును మమత్వతుష్టహృదయతం
బొరయక విగతస్పృహు లగు, పురుషులు శుచు లేల తీర్థములు వారలకున్.
క. అనినఁ బ్రియ మంది తాతకు, మనుమఁడు ప్రణమిల్లి బోధమహితా యేవ
ర్తనమున నుత్తమపదముం, గను నం ద్రది యెఱుఁగఁ జెప్పు కరుణ దలిర్పన్.
వ. మృతుండు మేనువిడిచి యెయ్యది సహాయంబుగాఁ జను నదియును విన వలతు
నని యడిగిన నమ్మహానుభావుం డాభూవల్లభున కి ట్లనియె. 246
క. [2]నీయడిగినగూఢము లగు, నీయర్థము లెఱుఁగఁ జెప్ప నింద్రగురుఁడు గా
కేయెడల నొరుఁడు గలఁడే, యాయన యిట వచ్చునిపుడ యడుగుము ప్రీతిన్.
క. అనుసమయంబున నయ్యెడ, కనిమిషగురుఁ డరుగుదెంచె నతనికిఁ గుంతీ
తనయాగ్రజుండుఁ దమ్ములు, జనపతులును గేశవుండు సద్భక్తిమెయిన్. 248
వ. ఎదుర్కొని ప్రణామపూర్వకంబుగా సముచితోపచారంబులం బ్రీతాత్ముం జేసి
యాసీనుం డై యున్నెడం గురుపతి యగ్గురునిం గురుపితామహు నడిగినయట్ల
యడిగిన నతం డతని కి ట్లనియె. 249

ఆ. తనకుఁ దాన కలఁడు జననంబునప్పుడు, మరణమునను సుగతి నరకమునను
దల్లి దండ్రి దక్కఁ నెల్లబంధులు శరీ,రంబు ననుగమించి క్రమ్మఱుదురు. 250
క. ఉత్తమపథంబు ధర్మా, యత్తము ధర్మంబు మృతుల కధిప సహాయం
బెత్తెఱఁగున ధర్మక్రియఁ, జిత్తంబునఁ జేర్పవలయు జీవించుతఱిన్. 251
క. అది లేనివాఁడు నరకా, స్పదుఁ డగు నటు గాన ధర్మపరుఁ డగుటయ యొ
ప్పిదము మనుజునకు నేఁ జె,ప్పెద మఱియును వలయువానిఁ బ్రీతినడుగుమా.
వ. అనిన నజ్జనపతి శరీరంబు విడిచి చనియెడుజీవుని ధర్మం బెట్లనుగమించు నను
టయు నయ్యాంగిరసుండు. 253
తే. భూతపంచకశక్తులు బుద్ధియును స, ధర్మకంబుగ జీవుతోఁ దగిలి యరుగు

1 వ్రతమహాసద్వివేకు. 2 నీయడిగినరూఢము లగు.

ననుడు రేతఃప్రకార మెట్లనియె నృపతి
యతని కిట్లని చెప్పె నయ్యమరమంత్రి. 254

తే. దేహగతభూప్రభృతిపంచదేవతలును, మనసు నన్నసంతృప్తిఁ బొందిన నృపాల
కల్గు రేతస్సు పురుషునందుఁ గామినియును,బొందఁగా నదిగర్భత్వ మొందుఁ జువ్వె.

వ. అని చెప్పి మఱియును. 256

తే. పుణ్యపాపానుగుణభంగిఁబుట్టిసౌఖ్య, దుఃఖమయసంసరణమునఁదొడరునరుఁడు
వినుము కేవలధర్మవర్తన సుఖైక,భాజనత నొందు ధర్మైకపరత మేలు. 257

క. జనవర కృమిగర్దభముఖ,జననంబులఁ బొంది నరకసంవాసముఁ జెం
దు నధికపాపాత్ముం డగు, మనుజుఁడు కర్మసవిశేషమహిమఁ దెలిపెదన్. 258

క. జననీజనకగురులయెడ, నొనరించినమేలుఁ గీడు నొదవించుసుఖం
బునకును దుఃఖమునకు నిం,తని కొలఁది యిడఁగ వశంబె యజునకు నైనన్.259

క. మాతృపితృగురులు దక్కఁగ, నేతెరువునఁ బాప మొలసెనేనియు దానిం
బాతురు ప్రాయశ్చిత్త,స్థితులు తద్విషయ మైనఁ జెడ దల్పములన్. 260

క. కొలు చపహరించునన్నరుఁ, డెలుకయుఁ బందియును నైనయీాదుర్జననం
బులఁ బొందు నంతఁ బాపము, వొలియక యాతనికిఁ గుక్కపుట్టువుఁ గల్గున్.

క. పరదారగమనదోషము, వరుసన వృకకంకగృధ్రవలిముఖశవభు
క్శరతంబు లైనభవములఁ, బొరయించుం గృమియుఁగాఁగఁ బుట్టించుఁ దుదిన్.

సీ. తనయ నొక్కని కిచ్చి మనసు మరలఁబడి యన్యున కిచ్చినయట్టివాఁడు
కృమి యగు దేవకార్యము సేసి మఱి పైతృకంబు సేయక భోజనంబుసేయు
నతఁడు కాకం బగు నన్న దిట్టినఁ గ్రొంచమై పుట్టు బ్రహ్మకులాభిజాతఁ
గవసి శూద్రుఁడు నరకపుగుంటపు ర్వగు నంతకుకింకరు లంటఁ బట్టి

తే. కట్టి కొని పోయి కోసియుఁ గాల్చియును గృ
తఘ్ను నుగ్రకంటకసముదయముమీాఁదఁ
గ్రంద నవిమియు మఱియు దుఃఖములఁ బెట్టు
తెఱఁగు లెన్ని యన్నింటను బఱుతు రధిప. 263

క. ధనవాంఛ నిరాయుధుఁ జం,పిన గాడిద మొదలు గాఁగఁ బెక్కులు తిర్య
గ్జననంబులఁ బొందును శ,స్త్రనిహతిఁ దోడ్తోడ మరణదశ వాటిల్లున్. 264

ఆ. ఆఁడుదానిఁ జంపినతఁ డేకవింశతి, దూష్యనరకవాసదుఃఖ మొందు
నన్నదధిప యోఘృతాపూపహరణముల్, మఱి కాదికీటమయత సేర్చు. 265

ఆ. ఫలము నినుము వెండిఁ బసిఁడి మ్రుచ్చిలికొన్నఁ
గ్రోంతి వాయసంబు గ్రువ్వ నీచ
కృమియు నగు సదంబరము హరించిన శశ
జనన మొందు నరుఁడు మనుజనాథ. 266

తే. నమ్మి యిల్లడ వెట్టినసొమ్ము గొనిన
మీను లోనగునీచపుయోనులందుఁ
బుట్టు గంధవస్తువులు గొన్నట్టివాఁడు
వినుము మఱుపుట్టువునఁ జుంచుతనము నొందు. 267

తే. వనిత లీపాపములు సేసి వానివాని, పత్నులై జనియింతురు పాపభీతిఁ
దెరువు దప్పక నడచిననరులు సౌఖ్య,మందుదురు రెండులోకంబులందు నధిప.

వ. అని చెప్పి యి ట్లనియె నేనుం గొన్ని దెఱంగు లెఱింగించితి మఱియు ననేక పదార్థాపహరణంబులకు బహువిధంబు లగుఫలంబులు వాటిల్లు వానినెల్లను శాస్త్రాంతరశ్రవణంబున నెఱింగెదుగాక యనిన విని యక్కురుపతి బృహస్పతితోఁ బాపంబులం బాపికొను తెఱం గెఱింగింపవే యనుటయు నతం డతని కి ట్లనియె.

క. విను దానంబులఁ బాపము, లనఘా చెడు దానములకు నన్నిటికిని స
జ్జనసేవ్య యన్నదానము, మును లధికం బండ్రు పాపములఁ బాపునెడన్. 270

క. న్యాయార్జిత మగునన్నము, వేయింటికిఁ బెట్టవలయు విప్రజనము హ
ర్షాయత్తంబుగ దానం, బాయనిపాపములుఁ గలవె పౌరవముఖ్యా. 271

తే. తిరిసి తినియు నన్నంబు దెచ్చి శిథిలు
లైనవిప్రులయాఁకలి యపహరించు
పురుషుఁ డూర్ధ్వలోకంబులపురుషవరుల
కర్చనీయుఁ డై వెలుఁగుచు నంద యుండు 272

క. వేదాధ్యయనార్థప్రతి, పాదనమున విప్రవరుఁడు బ్రహ్మవిషయస
ద్భోదానంబుల నరపతి, యేదురితము లైనఁ గౌరవేశ్వర పాచున్. 273

తే. నేర్చి యలజడిఁ బడినవాణిజ్యవిధులఁ,బడసి వైశ్యుఁడన్నం బిడి పడయు సుగతి
చచ్చునంతలు వడి సిరి దెచ్చికొని చ,తుర్థు లన్నంబు వెట్టి గాంతురు దివంబు.

తే. దివము వంధ్యంబు గా కుండఁ దవిరి యన్న
పానదానంబు లొదవినభంగిఁ జేసి
మఱి భుజించుటఁ బోలెదుమహితధర్మ
కార్య మొం డొకఁ డెందును గలదె యరయ. 275

తే అన్నదానంబు ధర్మంబులన్నిటికిని,ముఖ్య మింతయెఱుఁగు కురుముఖ్యయనుడు
ననిమిషాధిపమంత్రికి నమ్మహీశుఁ, డి ట్లనియె భక్తివినయంబు లెసక మెసఁగ. 276

క. ధ్యానం బింద్రియవృత్తుల, మానించు టహింస గురుసమర్చనవిధి ని
త్యానుష్ఠానము దప మను, వీనఁ బరమసేవ్య మెద్ది వినఁగా వలతున్. 277

వ వినిపింపు మనిన నమ్మహాత్ముండు. 278

క. ఈయాఱును మంచితెరువు, లై యుండు నహింస యున్నదియెదిటికిఁ బవి
త్రాయతన మట్లు గాకయు, నేయుత్తమధర్మములను నిది వెలిఁగించున్. 279

వ. అని పలికి యామంత్రణంబు సేసి వాసవమంత్రి యమరనగరంబునకుం జనియెఁ
దదనంతరంబ. 280

ఆ. ధర్మనందనుఁడు పితామహుతో సర్వ,దేవతలును భూమిదేవతలును
మునివరులు నహింసఁగొనియాడుదురు దాని,తెఱఁగు సెప్పునాకుఁ దేటపడఁగ.

వ. అనుటయు నమ్మహనీయుం డమ్మనుజపతిం బరమాదరంబున నాలోకించి. 282

భీష్ముఁడు ధర్మజునకు నహింసాస్వరూపనిరూపణంబు సేయుట.

ఆ. దంతియడుగులోనఁ దక్కినజంతుచ,యంబునడుగు లెల్ల నడఁగి యుండు
నట్ల ధర్మకోటు లన్నియు లో నగు, నిద్ధగుణ యహింస కింత నిజము. 283

వ. అదియును. 284

క. అరయఁగ నాలుగువిధములఁ, బరఁగుఁ జతుష్పాదవృత్తిఁ బరఁగినగోవృ
దొరయుచు నం దొకఁ డెడలిన, నరవర సద్ధర్మవర్తనము గుంటువడున్. 285

తే. మనసునను వాక్కునను గాయమునను హింస
నడపు మాంసంబు దినుటతో నాలుగయ్యెఁ
దెఱఁగు లవి సువ్వె హింస వర్తింపఁ జేయుఁ
గాన కడుఁ గీడు మాంసభక్షణము దలఁప. 286

క. ఈనాలుగు దెఱఁగులఁ దగ, మానుట యేఁ జెప్పినట్టి మహితాహింసా
నూనచతుర్విధములు మాం,సానేకరుచిప్రమగ్నుఁ డది యెట్లుడుగున్. 287

క. కావున మాంసముపైఁ దగు, లేవిధమున నుడుగుటయ యహింసారూపం
బై వఱలుఁ జుమీ భూవర,నావుడు నక్కురువిభుఁడు వినయమునుఁ డగుచున్.

వ. మాంసంబు పితృదేవతలకుం బ్రియంబు శ్రాద్ధంబు మాంసముఖ్యంబుగా నడ
పవలయు నని చెప్పుదురు వధింపక మాంసలాభం బెట్లు గలుగు ననుటయు
ననిమిషనదీనందనుం డానరనాథున కి ట్లనియె. 289

తే. వాజిమేధంబుకంటెను బూజనీయ,కర్మ మందురు మాంసభక్షణము విడుపు
వినుము చంపుటయును జంపఁ బనుచుటయును,గల్మషంబులకెల్లనగ్గలములధిప.

క. పితృకార్యయజ్ఞముఖముల, శ్రుతిచోదితహింసఁ గీడు సొర నేరదు వి
శ్రుతగుణ మాంసముచవి గోరి తినం బ్రాణిఁ దెగటార్చు క్రియఁ బాపమగున్.

క. తను నమలినవాని నములు, నని మాంసము తెఱఁగు సెప్పు నాగమనులు గా
వునఁ దద్భక్షణ ముడిగిన, ననఘ తపంబునకుఁ జాలు నది యొక్కండున్. 292

క. జనవర మాంసముచవిఁ గడ,చినచవు లరయంగ లేమిఁ జేసి చని యొఱిం
గినవాఁ డది యుడిగిన నా,తని దేవసమానుఁ డండ్రు ధర్మవిధిజ్ఞుల్. 293

ఉ. మ్రానను తాతనుం గలదె మాంసము ప్రాణులమేనఁ గాక య
న్మేనుల నొంచుచున్కి దమమేనులు సోఁకిన మాత్ర నెట్లగుం
దానిఁ దలంపఁగా వలదె తా నది మానిన హింస లన్నియుం
మానవె యంచు నుత్తముఁడు మాంసము మాను దయార్ద్రచిత్తుఁడై. 294

ఆ. మాంస మాన కునికి మనుజేశ ప్రాణివ,ధాభిరతి దొఱంగు టగుటఁ జేసి
యట్టివాని కభయ మఖిలభూతంబుల, వలన నెప్పుడు నెందుఁ గలిమి నిజము.

క. స్వాయంభువుఁ డనుమనువును, నీయర్థము సెప్పె లోకహితముగ మార్కం
డేయాదులు మాంస ముడుగు, టాయుశ్శ్రీరూపకారి యగు నని రధిపా. 296

క. విను మాంసము గోరునరుఁడు, దనుజుఁడ చూవె మునుదేవతలు మాంసంబుం
దను టుడిగి కాదె దానవ, జనితభయముఁ బోవఁ ద్రోవఁ జాలిరి వత్సా. 297

క. దానము ధర్మము దప మి,జ్యానిష్ఠ యనంగఁ గల్గుసత్క్రియ లెల్లం
మానవనాథ యహింసా, మానాకృతు లండ్రు శ్రుతుల నూనినపెద్దల్. 298

క. శతవర్షదుష్కరతపః,కృతి నంజూడు దినమి నగు సుకృత మివి రెండుం
మతిఁ దలఁప నొక్కరూ పని, శ్రుతివేదులు సెప్పుదురు కురుక్షితినాథా. 299

క. తపముల దానంబుల బ్రహ్మపురినివాసంబు దప్ప దన రాదు జనా
ధిప మాంసము నమలనిపుణ్యపురుషునకు సులభ మందు రానెల వార్యుల్.

తే. అధిప యాషాఢముఖ్యంబు లైననెలలు
నాలుగింటను మాంసంబు నమల కుడుగు
టాయు రారోగ్యబలకీర్తు లనుఫలములు
నాలుగింటిని నిచ్చు నన్నరుస కండ్రు. 301

ఆ. సగరనలదిలీపనృగభగీరథముఖ్య, నృపులు వార్షికంపునెలలు నాల్గు
మాంసభక్షణంబు మానుట నుభయలో,కంబులందుఁ బెంపు గాంచి రండ్రు.

వ. అనిన విని యజాతశత్రుండు శంతనుపుత్త్రుతో నిమ్మెయి మహనీయం బయిన మాంసవర్జనంబు వాటించి తక్కినయపూపాదులు ఫలప్రభృతులు నగు భక్ష్యంబు లాచరించి యేల వర్తింప రెల్లజనంబులు ననుటయు. 303

మాంసభక్షణమందలి రుచివిశేషంబు మానుట దుష్కరం బని చెప్పుట.

సీ. అతనికి నతఁ డిట్లు లను మాంసముల చవి మరిగినవారికి మాన వశమె
యట్లు గాకయు సురతాసక్తునకు బల మొలయు నధ్వశ్రాంతుఁ డుల్లసిల్లు
క్షతము శీఘ్రమునలోపిత మగుఁ గృశునకుఁ బుష్టి వేగమ వచ్చు భూపవర్య
విను మాంసభక్షణంబున నపూపఫలాదులం దవ్విశేషంబు లరయఁ గలవె
తే. మాంస మానినదోషంబు మహితదాన, విధులఁ బాయు దివిజపితృవిధివిశిష్ట

పైనయొఱచి గీ డోలయదు యజ్ఞములకుఁ
బశువిధానంబు వేదంబుపనుపు గాన. 304

వ. ఇట్లు గాన నంజూడు నములుటయు నధికదోషంబులు గానియెడలునుం గలిగి యుండు నగస్త్యుండు రాజులకు వేఁట విధించెం గావునం గుతూహలంబుఁ గోపంబు ననియెడు భావంబులం బొరయక లోకరక్షణార్థంబుగాఁ గ్రూరమృగ వధంబును స్వహస్తవిక్రమార్జితమాంసంబున దేవపితృప్రీణనం బొనర్చుటకుం గాఁ బక్షిమృగమారణంబును జేయుభూనాయకుండు దురితంబులం బొరయ కుండు విశేషంబు వినుము. 305

ఆ. అన్యమాంసమున నిజాంగమాంసంబుఁ బో
షించు ననుటకంటెఁ జెట్ట లేదు
మాంసభక్షణంబు మానుటకంటెను
మేలు లేదు కర్మజాలకమున. 306

తే. మాంసభక్షణదోషంబు మాను దాన
మహిమ ననుటయు మాంసంబు మఱి భుజింప
కున్నఁ జూవె ధర్మము లెవ్వియును దలంప
దయకు సదృశంబు లే కురుధరణినాథ. 307

తే. ఆత్మసదృశత ప్రాణభయంబునందుఁ
బ్రాణులకు నెల్లఁ గని మాంసభక్షణంబు
మాను దయ నార్ద్రమానసుం డైనపురుషుఁ
డాతనికి బ్రహ్మలో కాదు లాటపట్టు. 308

క. భూతముల కలుగునతనికి, భూతము లఖిలములు నలుగు భూతహితార్థి
భూతముల కభయ మిచ్చిన,పూతాత్మున కభయ మిచ్చు భూతావలియున్. 309

ఆ. దానమును దమంబు ధర్మంబు యజ్ఞంబు, శౌచమంత్రతంత్రసత్యములును
బుధు లహింసరూపములు గాఁగఁ జెప్పుట, నెల్లకల్మి సు మ్మహింసకలిమి. 310

క. నరనాథ యహింసాగుణ, పరిగణనము గొంతమాత్రఁ బలికితి ధర్మో
త్తర యగునహింస మేలిమి, యరయం గడుఁ బెద్ద దాని నలవఱుపు మదిన్. 311

ఆ. అనిన సంతసిల్లి యమ్మహీపతి తాత, కధికభక్తి మ్రొక్కి యస్మదీయ
సంగరంబునందుఁ జచ్చినవారల, కేడిగతియొ నాకు నెఱుఁగఁ జెప్పు. 312

క. బ్రదుకును జావును సుఖదుః,ఖదములు గా జంతుకోటి గరుణామూర్తీ
మదిఁ దలఁచుఁ బ్రాణలాభము, వదలు టరిది గాన యట్టివారి నడిగితిన్. 313

క. అనుటయు లెస్సగఁ దలఁచితి, విను మొకకీటంబునకును వేదవ్యాసం
బున లోకహిత మొనర్చిన, మునికి నయినసత్కథనము మునినుతచరితా 314

వ. దాన నీయడిగినయర్థంబు దెల్లం బగు నని పలికి భీష్ముం డి ట్లనియె. 315

క. శకటపథంబునఁ గీటం, బొకటి వెసం బాఱఁ గాంచె యోగీంద్రుఁడు జం
తుకలాపమానసదశా, ప్రకారసంవేది బాదరాయణుఁ డధిపా. 316

వ. కాంచి నిరూపించి యాకృష్ణద్వైపాయనుం డక్కీటకంబుతో నీవు భయంబున రయం బెసఁగం బాఱెదవు కారణం బేమి యని యడిగిన నది యమ్మునీంద్రున కి ట్లనియె. 317

తే. తెప్పదెరలంగ బండు లేతెంచు చున్న
యవి మహాత్మ తన్నేమిజాతారవములుఁ
గడఁక నెడ్లను దఱిమి రొప్పెడునరాలి
యులివు విని యుల్లమునఁ గడునులుకు వుట్టె 318

వ. బ్రదుకును జావును బరమసుఖంబును నత్యంతదుఃఖంబునుం గాదె కావున.

క. క్రందున మేను సిడియు నను,కొందలపా టొంది ప్రాణగోడ్డ మగుటఁ ద
ప్పం దొలఁగఁ బాఱెదను ముని,బృందారక యసదె ప్రాణభీతి దలంపన్. 320

చ. అన విని దాని కిట్టు లను నమ్మహితాత్ముఁ డెంత లెస్స నీ
మనికి దలంప నింద్రియసమాజసుఖంబులఁ బొందఁ గీటము
ల్గను టది లేదు దుఃఖబహుళం బిది యీయొడ లేల చావు నీ
కనయము సౌఖ్యకారి యగు నత్తెఱఁ గీవు దలంచి చూడుమా. 321

వ. అనుటయు నక్కీటంబు. 322

తే. అనఘ కీటంబులకు విషయజము లైన
సౌఖ్యములఁ బొంద లే దనుచదువు గలదె
వినుము తమతమ తెరువుల ననుభవింపఁ
గలదు చావును భీతికిఁ గారణంబు. 323

క. నీవు నామనం బరసి తింతియ కాక యింత యెఱుంగవే యది యట్లుండె నా
తెఱం గవధరింపు మేను దొలుమేన నొక్కశూద్రుండ ధనవంతుండ. 324

సీ. ఆచారహీనత యతిలోభ మన్యధనాపేక్ష క్రూరత యవినయంబు
మొద లైనదుర్గుణంబులకు నెల్లను నెల వై యుండి మాతకు నధికభక్తిఁ
బ్రీతియొప్పఁడు నొనరింతుబ్రాహ్మణమాత్రుఁ డతిథియొక్కరుఁ డొకయప్పు డరుగు
దెంచిన నతనిఁ బూజించితి నది కారణముగ జాతిస్మరణంబు గలిగె

తే. మంచికర్మము సుఖము నొందించు టిపుడు, గాన వచ్చె మునీశ్వరకరుణ నాకు
నత్తెఱం గెఱిఁగింపవే యతివిశదము, గాఁగ ననవుడు నాతండు గారవమున.

వ ఆజంతువుం గనుంగొని నీవు సెప్ప నేల దుష్కర్మకోటివలనం గీటంబ వగు
టెఱింగితి భవదాచరితంబులైనసత్కర్మంబులుం గాంచితి నమ్మేలునకు సంతో

షించి కాదె నీతో సంభాషించితి మదీయతపోవిశేషంబున నీ దయినకీటత్వం
బపనయించెద విషాదం బపనయింపుము తపోబలంబును గడచిన బలంబులుం
గలవే మనుష్యజన్మంబు నొంది మేలొనర్చెద నను కోర్కి నీకుం బుట్టుటమేలు
మానవులకుం గర్మభూమికృతంబులైనపదసత్కర్మంబులం జూవె దేవతలును
గీటంబులు నగుట వాటిల్లెడు నని పలికి వెండియు. 326

క. సుకృతము లమ్మెయిఁ గల్గుట, నకట జని స్మృతియుఁ గల్గె నస్మత్సంద
ర్శకతయు నీకు నొదవె నో, డకు మున్నతపదము నిచ్చుటకు మెయికొంటిన్.

వ. అత్తెఱం గాకర్ణింపుము 328

వేదవ్యాసుఁడు గీటంబునకు నుత్తమజన్మములు గలుగ ననుగ్రహించుట.

ఆ. నీచశూద్రవైశ్యనృపజన్మములఁ గ్రమ, వృత్తి నొందు మెపుడుఁ జిత్తమునకుఁ
బు ట్టఱుంగునట్టిపోఁడిమి నొసఁగితి, ధర్మపరుఁడ వగుదు దానఁ జేసి 329

క. అని సాత్యవతేయుఁడు కృప, నెనసి సుధాధారఁ బోలు నీక్షణముం ద
త్తనువున నిగిడించిన న,మ్మునిపతిఁ గీర్తించె భూతములు ప్రీతములై. 330

క. అక్కీటంబును భక్తిఁ, మ్రొక్కి శిరం బతనిపాదముల మోపి మనం
బెక్కుడుప్రమోదమునఁగడుఁ,జొక్కఁగఁదదనంతరమ యసువులందొఱఁగెన్.

వ. కారుణికత్వధుర్యుం డగునప్పారాశర్యుం డట్లవలీల మేలొనర్చి కీటంబు గృ
తార్థంబుం జేసి నిజేచ్ఛం జనియె నదియు నమ్మహానుభావునిర్దేశించినతెఱంగున
జనియించుచు ననేకపుణ్యంబు లాచరించుచు నృపజన్మంబునం బూజ్యంబైన
రాజ్యంబు నొంది. 332

సీ. ఏనుంగు నెక్కి పెక్కేనుంగు లిరుగడ రాఁ దురంగంబుల[1]రమణ యొప్ప
గొడుగులుం [2]బడగలు ముడివడ గాయకవందిపాఠకులరవంబు లెసఁగ
భూషణంబులరత్నపుంజంబుదీప్తులు దిక్కుల నెల్లను దీటుకొనఁగ
సామంతకవిజనసీమంతినీముఖపరివారవైభవస్ఫురణ మలర

తే. దేవపతివోలె సాత్యవతేయునాశ్ర,మమున కేతెంచి తత్పాదకమల మాత్మ
ముకుటసంగతముగఁజాఁగిమ్రొక్కఁగరుణ, నాతఁ డెత్తి తన్మప్రకర్షు నెర్చె.

వ. ఇట్లత్యాదరంబున సంభావించి శిష్యజనంబు నియోగించి. 334

క. రాజన్యసముచితం బగు, పూజావిధి యాచరించి పురుషోత్తమ నీ
వీజన్మంబున సన్ముని, రాజికి వెఱఁ గగుతపశ్చరణ మొంద వనా. 335

క. గోవులకై యొండెను వి,ప్రావలికై యొండె నిర్భరాహవకేలి
ప్రావీణ్యము మెఱసి విడువు, నీ వసువులు దాన నధికనిర్మలత యగున్. 336

వ. ఇట్లు నిష్కల్మషత్వంబు సిద్ధించిన 337

క. ధరణీసురజననమహిమ, దొరకొను నీ కని విధించి దుర్దాంతరిపు

1 రవణమొప్ప. 2 నుదరిండ్లు.

స్ఫురణహరణపరిణతు నన్నరపతి వీడ్కొల్పె మునిజనంబులు వొగడన్. 338
తే. అతఁడు నానందసంభరితాంతరంగుఁ, డగుచు దండప్రణామంబు లాచరించి
యరిగి యమ్మునిచెప్పిన యట్లచేసి, భూమిసురజన్మలాభంబుఁ బొందె నధిప. 339
వ. ఇవ్విధంబున సద్ద్విజుం డై. 340
క. పుణ్యస్థలముల నెల్ల న,గణ్యము లగుయూపములు ప్రకాశములుగఁ గ
ర్ణ్యాతయు వివిధరత్న హి,రణ్యాదికదానములను బ్రస్తుతి కెక్కన్. 341
తే. అధ్వరంబు లనేకంబు లాచరించి
యతఁడు మఱియును బాదరాయణునిఁ గాంచె
సదయచిత్తత నప్పరాశరసుతుండు
వీడుకొలుపంగఁ జని యశోవిభవ మెసఁగ. 342
క. వ్రతశీలతఁ బరఁగి తుదిన్, శతమఖునకు నగ్గలంపుసఖుఁ డై యమరా
ర్చితసంస్తుతభవ్యపద,స్థితి నవ్యయపరమసౌఖ్యసిద్ధిం దనరెన్. 343
వ. అని చెప్పి భీష్ముండు. 344
క. మనుజేంద్ర కురుక్షేత్రం,బున నద్భుతఘోరసమరమున నస్మాడ్కిం
దసువులు దొఱఁగిననృపులకు, ననంతసుఖగతులు గల్గు టనుమానం బే. 345
వ. భవదీయబంధు లందఱు నూర్ధ్వలోకప్రాప్తుల నీ వేమియు ననుమానింపకు మని పలికినం బాండవాగ్రజుండు పరమసంతోషభరితాంతఃకరణుం డై సుర సరిత్సూనుతో విద్యాతపోదానంబులలో నెయ్యది విశేషం బెఱింగింపవే యనుటయు నమ్మహీపతి నమ్మహామతి గౌరవంబునం గనుంగొని. 346
తే. వ్యాసమైత్రేయపుణ్యసంవాద మనఘ, వినిన నీప్రశ్నమున కది విశద మైన
యుత్తరం బగు నేకాగ్రచిత్తవృత్తి, వగుమ నీ వని పల్కి యి ట్లనియె నధిప.

వ్యాసమైత్రేయసంవాదము భీష్ముఁడు ధర్మరాజునకుఁ జెప్పుట.

సీ. వ్యాసమునీంద్రుండు వారాణసీపురి కరిగి మున్ మైత్రేయుఁ డచట నునికి
నాతనియున్నెడ కప్రకాశతఁ జన్న నెఱిఁగి యమ్మహితాత్ముఁ డెఱిఁగి భక్తిఁ
బూజించి యుత్కృష్టభోజనంబున దృప్తి సేసిన నధికవికాసరుచిర
ముఖుఁ డై నయమ్మహామునిఁ జూచి మోదమగ్గలమయి మీయందుఁ గానఁబడియెఁ
తే. గారణం బేమొకో యని గారవమున, నాతఁ డడిగిన నతఁ డధికాదరమునఁ
దపము శ్రుత మావిగాఁగల ధర్మకోటి, లోన నెల్లను నధికంబు దాన మనియె.
వ. అని మఱియును. 349
క. దానార్హవస్తువులలో, నూనితి మన్నంబ యన్నమయము లసువులున్
మేనుఁ దదీయబలంబును, గాన బుధులు దానిఁ దద్ద గైకొందురు మదిన్. 350
క. తప ముల్లనుకల్మషముల, నపగతములఁ జేయు విద్య కాస్పద మగు నా
తపసి మహితదానంబున, నుపచిత మగువిద్య దపము నుత్కర్షించున్. 351

1 విశ్వలోకప్రవర్తి.

క. కాన తపంబును విద్యయు, దానోదాత్తప్రవర్తితంబులు విద్యా
స్నానత్వం బచ్యుతుఁ గను,దానికి దీపంబు సద్వ్రతప్రవణులకున్. 352

ఉ. కావున నన్నదానమునఁ గా కెటు లుండు మహాప్రమోద మ
త్యావిలచిత్తుఁ డైనను మహత్తరదానమునన్ విశుద్ధస
ద్భావత నొందు నిక్క మని పల్కె నరేంద్ర తపంబు విద్యయున్
దైవతపూజనీయములు దానము వానికిఁ బోషకం బగున్. 353

క. అని శాంతనవుఁడు సెప్పిన, విని కౌంతేయాగ్రజుండు విమలమతి యం
గపలసమాచారంబులు, వినంగ నే వలతుఁ జెప్పవే తెలియంగన్. 354

వ. అనిన నతండు కైకేయీశాండిలీసంవాదంబున నిది దెల్లం బగుం జెప్పెదవిను
మని యి ట్లనియె. 355

తే. సుమన యనియెడుకైకేయి యమరపురము,నందుశాండిలిఁ గని భవ్యమైనదివ్య
పదవి యేవర్తనమునఁ జొప్పడియె నీకు, నతివ చెప్పుము నా కని యడిగె నధిప.

వ. అని యడిగిన యాయమ కయ్యంగన యిట్లనియె. 357

సీ. మామకు నత్తకు మార్పల్క దేవపితృతిథిపూజనములయందు సొలయ
[1]నిలువడిఁ దలవాకి లెప్పుడు నెఱుఁగక పెలుచ నవ్వక శుద్ధివెలయ విప్ర
భిక్షు [2]యోపిక గల్గి పెట్టుచు వర్తింతు వలయుకార్యములకు వెలఁది మగుడఁ
బతి వచ్చునప్పుడు భక్తియు వేడ్కయుఁ బొదల నాసనపాద్యములను సుముఖ

ఆ. భావమునను సేవ వాటింతు బిడ్డల, శిశు వదలఁ దిట్టఁ జెట్టఁ గనియు
నాకువేఱ ప్రియ మనఁగ లేదు పతిమెచ్చువంటకముల చవిగ వండి యిడుదు.

చ. వరుఁడొకవెంట నెన్నఁడు ప్రవాసగతుం డగు నాఁటఁగోలె న
ప్పురుషుఁడు వచ్చునంతకును బూవులు పూఁతలు మేలిచీర లా
భరణము లెక్కుడుం జవులపాకవిశేషము లాదరింప నె
ప్పురుసునఁ [3]గొల్చుఁ గూ డురువ బంధులకుం దగ నెమ్మి సల్పుదున్. 359

క. గోవులు మొద లగుతిర్య, గ్జీవులసుఖవృత్తు లరసి చెల్లింతు గృహ
శ్రీవర్తనంబునకుఁ బతి,భావము సంకటపడంగఁ బలుక నొకటియున్. 360

తే. అగ్ని యోపి రక్షింతు రహస్య మైన
దాని వెలిపుచ్చ గర్భంబు దాల్చి యున్న
యపుడు వాచవు లెల్లను నవులఁ బెట్టి
దాని కెయ్యవి పథ్యముల్ వానిఁ గొందు 361

క. అని చెప్పి యట్టిచందం,బున నడచిన సతికి లోకములు రెండును సౌ
ఖ్యనిరూఢి యొసఁగుఁ బొగ డొం,దు నరుంధతివోలె నవ్వధూటి నరేంద్రా.

క. నృప యీయాఖ్యానము ప,ర్వపుదినమున భక్తిఁ జదువు వారలు విను పు

1 'ఇలువాడి' 2 లెక్కట యెన పెట్టుచు. 3 గొల్చు కూడుగురుబంధు.

ణ్యపురుషులును నాయుత్రిశ్శ, లపరిమితము లొంది యమరు లగుదురు పిదపన్
వ. అనిన విని ధర్మనందనుండు సర్వశాస్త్రసారం బై శ్రేయం బగుననుష్ఠేయం బెయ్యది పితామహా యనుగ్రహింపు మని యభ్యర్థించిన నాపగేయుండు గృపావిధేయుం డై నారదపుండరీకసంవాదం బాకర్ణింపుము దాన నీయడిగిన యర్థంబు దెలియును దీర్ఘపరుండును జపతత్పరుండును బుండరీకాభిధానుండును నైనమహాద్విజుం డొక్కయెడ నారదమహామునిం గని భక్తిం బ్రణతుం డై యిత్తెఱంగునన యడుగ నతం డతని కిట్లనియె. 364

నారదపుండరీకసంవాదము నుపరమేష్ఠిపాసప్రకారము.

సీ. పరమేష్ఠి సెప్పిన పరమధర్మం బల్ప ఫణితి మహార్థంబు భవ్యమతికి
శ్రోతవ్యమును బరిజ్ఞాతవ్యమును దాని విను ప్రకృతికిఁ బర మనఁగఁబడిన
యిపవ దేనగుతత్త్వ మరయంగ జీవాత్ముఁ డాతండ సర్వభూతాత్మకుండు
నరుఁ డన వెలుఁగు నప్పురుషునివలనన కలిగి నారము లన వెలసినట్టి
తే. యవ్యతత్త్వంబు లతనికి నయన మగుట
నతఁడు నారాయణుం డన నతిశయిల్లు
విశ్వమును దనయంద యావిర్భవింప
విలయ మొందంద నద్దేవుండు విభుతఁ బొల్చు. 365

క. పరమబ్రహ్మం బనఁగాఁ, బరతత్త్వం బనఁగఁ బరమపద మనఁగా నీ
శ్వరుఁ డన విష్ణుఁ డన జగ, ద్భరితత నారాయణుండు దా వెలుఁ గొందున్.
ఆ. అతఁడు వాసుదేవుఁ డన నాత్మ యనఁగ వేదాంతవాక్యబోధ్యుఁ డై వెలుంగు నయల కల్పదములు నామాంతరంబు లర్థాంతరంబు లేనియట్టి వనఘ 367
ఆ. సర్వశాస్త్రవాక్యసమితి నాలోడించి, మఱియు దృఢవిచారమహిమఁ దెలిసి నిశ్చయింపఁబడియె నిష నారాయణు, నెపుడుఁ దలఁపవలయు నిది యొకండ.
వ కావున 369
క. పరమానుష్ఠేయుం బిది, నరోత్తమా నీవు నెపుడు నారాయణుఁ ద త్పరతఁ దలఁపు చొరకు సవి, స్తరశాస్త్రార్థములక్రందుఁ దలపోఁతలకున్. 370
క. విను మొకయుంచుక స్వప్నై,నను నారాయణుని దలఁచినను సుగతిఁ గనుఁ మనుజుఁ డనిన మది నెప్పుడు, నునిచినయాతనికి బ్రాఁతె యుత్తమధిషణా. 371
క. ప్రణుతి యగుసమోనారా,యణాయ యనునక్షరాలి నంతప్రాప్తి క్షణమున జిహ్వాకుఁ దెచ్చినఁ, బ్రణవార్థం బైనపదముఁ బడయుదురు నరుల్.
క. నారాయణపదవాచ్యం, బారయ బ్రహ్మంబు దాని ననిశము వినియుఁ సారమతిం దలఁచియు నిం,పారఁగఁ బొగడియు రమించు టతులహిత మగున్.
తే. విందు నారాయణనారాయణుండు పాతకముల గెలిచి వెలుంగు టకాదు తన్ను నాశ్రయించినవారికి నతుల మైన, వెలుఁగు నొసఁగంగఁ జాలుట వేదచేత. 374

క. చతురాశ్రమములలోపల, నతులమతీ యొందు నిలిచి నతనికి భక్తిన్
మతిఁ గేశవుఁ గూర్చక సద్గతి పెఱకర్మముల నేల కల్గఁగ నేర్చున్. 37[illegible]

క. కను టరిది యొందుమెయి విష్ణుని భక్తిం గనుము నీవు సువ్రత యద్దే
వుని వినుము భక్తవత్సలుఁ డనునామము గలిమి దృశ్యుఁ డగు భక్తులకున్.

క. అని నారదుఁ డుపదేశించిన నాన్నైష్ఠికుఁడు నియతచిత్తుం డై వి
ష్ణుని నర్చించు సభక్తిక, మననవిశేషమున నెపుడు మనుజాధీశా. 377

తే. శంఖచక్రగదాధరు శార్ఙ్గిఁ బుండ, రీకదళసన్నిభాక్షుఁ గిరీటకుండ
లాభిరాము శ్రీవత్ససంశోభితుఁ, గౌస్తుభోజ్జ్వలుఁ గలలోనఁ గను నతండు

క. చిరకాలంబుల సాక్షాత్కారణంబును గల్గు దానఁ గాననిపదముం
బొరయనిశుభముం గలవే, కురువర నీవు నతిభక్తిఁ గొలువుము విష్ణున్. 379

క. అనిన విని హర్షపూరంబునఁ జిత్తము దేల ధర్మపుత్త్రుం డాశం
తనుసుతునకుఁ బ్రణమిల్లెం, దనువునఁ బులకాంకురప్రతతి జాదుకొనన్. 380

వ. ప్రణమిల్లి యతనితో దానప్రియవచనంబుల రెంటియందును నధికరంజనం
బెయ్యది సెప్పవే యనుటయు నద్దేవవ్రతుం డన్నరదేవోత్తమునకి ట్లను
రెండును మంచితెఱంగుల యొకరిచందం బెఱింగి నడపునది దానంబు రంజ
కం బగుట దెలుప వలవదు సామవాదంబుగుణంబు దెల్లం బగునట్టియితిహా
సంబు వినుము చెప్పెద బుద్ధిసంపన్నుం డగునొక్కబ్రాహ్మణుండు విజనం బగువ
నంబునం గార్యవశంబున మెలంగఁ దన్మాంసం బాహారంబు గొనుటకయి దారు
ణుం డగుదానవుం డతనిం బట్టికొనిన సాంత్వనభాషణంబులు ప్రయోగించు
వాఁ డయి యవ్విప్రుండు గలంకయుఁ గొందలంబును లేనిడెందంబుతో నద్దా
నవునాననంబు గనుంగొనిన నాధైర్యధుర్యుం గనుంగొని తదీయం బగునుదా
త్తత్వంబునం జిత్తంబు రంజిల్లి యద్దనుజుం డద్ధరాదివిజునితో మదీయం బగు
ప్రశ్నంబునకు సదుత్తరం బిచ్చితేని నిన్ను విడిచెద ననుపలుకు వలికి తనశరీరం
బు డయ్యుటకు వెలుకంబాఱుటకుం గారణం బేమి యని యడిగిన నమ్మహీసు
రవరుండు వేగిరపడక కొండొకసేపు విచారించి మహాపురుషా నీయట్టికృపాప
రుం డడుగం దోఁచిన తెఱంగునం జెప్పుట మేలు గాదె యాకర్ణింపు మని సౌ
ముఖ్యంబు నొంది. 381

సీ. చుట్టాల నీ దగుచెట్టతనంబునఁ బాసి పశ్చాత్తాపపరుఁడ వగుట
లేమి గల్గిన దుర్లభామేయధనములు గోరుట మొగమోట గూరి యొరుని
చేఁ బడ్డనిన్ను గెల్చితి నని యాతఁ డుబ్బుట కృప నుపకారమునకుఁ బాత్ర
ముగ నీవు సేసిన పురుషుఁ డామేల్ దన యలఘుపౌరుషమునఁ గలిగె ననుట

ఆ. కుమతిజనులు నీదుగుణములు గొనియాడ, సిగ్గుపడుచు బుధులచేతఁ బొగడు
గాన మరుగు చునికి వీనిలో నొక్కటఁ, గార్శ్యపాండురతలు గలుగు ననఘ.

వ. అని వెండియు. 383

సీ. ఉచితంబుగా నెఱి నుగ్గడించినమాట సభ యియ్యకొనమివల్లభకు నీదు
తప్పు దెల్లం బయి తాపంబుఁ బొందంగఁ దేర్పంగ నేరక త్రిప్పికొనుట
నీసొమ్మునకు నొరుఁ డాసించు చుండంగ దానికిఁ దగరక్ష దలఁచు చునికి
దులువ పిమ్మట నిన్ను దూషించుపలుకులు కులజులు నిజముగాఁ గొనుట నీవు
తే. మానుషంబుల నడపంగ మాయకానిఁ, గాఁగఁ జెలులు గాంచుటవగకలిమి పేర్మి
దాని వెలిపుచ్చనోపమి వీన నొకటఁ, గార్శ్యపాండురత్వంబులు గలుగు ననఘ.

వ. అని మఱియును. 385

సీ. భార్య పుత్త్రకుఁ దల్లుఁ డార్యవృత్తము లేమిఁ గ్రుమ్మరించుట జనకుండు దల్లి
సోదరుల్ నవయుట యుర్వీసురుని గోవ్రుఁ దోలు మేనఁ జంపుట దుష్టబుద్ధి
భూసురదేవార్థములు పుచ్చికొనుట యర్థము గోలుపోక బాంధవులచావు
బాలిశు మొగమోటఁ బనిగొనఁగాఁ దనయశమున కంతరాయంబు గలిమి
తే. పెద్దకాలంబు యత్నసంపీడ నొంది, చెల్లఁ జేసినపని యొక్క పొల్లపగతు
చే నసిద్ధతఁ బొందుట వీన నొకటఁ, గార్శ్యపాండురత్వంబులు గలుగు ననఘ.

క. అని యిట్లేర్పడఁ జెప్పిన, విని యద్దనుజపతి మెచ్చి విడిచెం గుంతీ
తనయాగ్రజ భూసురసాంత్వన మిట్టిది యడుగు మింక వలసినదానిన్. 387

వ. అనిన నజాతశత్రుండు గంగాపుత్త్రువదనంబునం జూడ్కి నిలిపి మోడ్చినకరం
బులు శిరంబునం గదియించి. 388

తే. మమ్ము సంసారవార్ధిపారమ్ముఁ జేర్పు, యానపాత్రంబు నీకరుణాతిశయమ
యఖిలకల్మషములఁ బాపు నట్టిదాని, వినఁగఁ గోరెద నొకపురావృత్తమనఘ.

క. మునిమనుజపతులసన్నిధి, నిను నీకృష్ణుండు మాననీయచరిత వే
డ్క నుపాసించుచు నున్నాఁ, డ నుత్తమప్రీతి దాని నాకర్ణింపన్. 390

క. సమ్మోదమ్మున నేనుం, దమ్ములునుం దేల సత్కథాకథనపర
త్వమ్మాదరింపు మునివర్గమ్ము నృపచయమ్ముఁ బులకరాజి వహింపన్. 391

వ. అనుటయు భీష్ముండు. 392

క. పుణ్యం బగునితిహాస మగణ్యగుణా నీకుఁ జెప్పఁ గనుసుకృతముఁ గా
రుణ్యనిధి సర్వలోకశరణ్యుఁడు గృష్ణుండు వినువరంబుఁ బడసితిన్. 393

క. పారాశర్యాదిమునులు, నీరాజన్యులును వినికి యెంతకు లేదీ
గారాము నాకుఁ బరమో, దారపదావాప్తి గాదె ధర్మతనూజా. 394

వ. నీయడిగినయట్టిదానికి నొకయితిహాసంబుగలదది యుమామాహేశ్వరసంవాదం

బనం బరఁగుఁ బౌరవోత్తమా యప్పురావృత్తంబు ప్రవర్తించుటకుం గతం
బైనకథ మున్ను సెప్పి మఱి దానిం జెప్పిన నొప్పి యుండుం గావున నప్పరి
పాటిం జెప్పెద నవధానపరుండ వయి యాకర్ణింపు మనిపలికి హారికిం బరమ
భక్తిం బ్రణమిల్లి యప్పాండవముఖ్యముఖచంద్రికం దనవిలోచనచకోరంబు
లాన నమ్మానవపతికి నమ్మాననీయమతి యి ట్లనియె. 395

భీష్ముండు ధర్మజనకు శ్రీకృష్ణునిచిత్రచరిత్రంబు సెప్పుట

క. తనయునిఁ బడయుటకై తప, మొనరింపఁగ రుక్మిణియు సముత్సుకవృత్తిం
దనతోఁ రాఁ దుహినాద్రికిఁ, జనియెం గృష్ణుండు మునులు సంతస మందన్.

వ. ఇట్లు సని ద్వాదశవార్షికవ్రత[1]క్లిష్టుం డై యున్నకృష్ణుం గాన మునీంద్రులు
నారదపర్వతవ్యాసవాల్మీకిదేవలకాశ్యపప్రభృతులు శిష్యవర్గంబుతోఁ పచ్చిన
వారలం బాద్యాసనాదిసముచితార్చనంబుల సంభావించిన వార లద్దేవునిం
బరివేష్టించి పుణ్యగోష్ఠి నడపుచున్న సమయంబున. 397

తే. అతనిముఖమున వెడలి మహాగ్ని యమ్మ,హీధరమువిపినంబుల నేర్చెఁ బక్షి
మృగయుతంబుగసిద్ధసాధ్యగణములుస,మాకులత్వంబుఁబొందఁ బెల్ల డరియధిప.

క. ఆకృష్ణుఁడు నిజసౌమ్యా,లోకనమున నాశిఖిని మలుఁగఁ జేసెం బూ
ర్వాకారత నవ్వనము ని,రాకులతం బొల్చె నది మహాద్భుత మయ్యెన్. 399

తే. దాని కమ్మును లెల్లఁ జిత్తమునభయము, విస్మయంబును బెనఁగొనవెఱఁగుపాటు
గదిరి చిత్రరూపంబులకరణి నుండ, వారిఁ గన్గొని రుక్మిణీవల్లభుండు. 400

వ. మీ రీయనలంబు తెఱంగేమి గా నెఱింగితి రున్నరూ పెఱింగింపవలయు ననుట
యు వారలు సభక్తికంబు లగుచిత్తంబులతోడ. 401

క. దేవా విశ్వము గలుగుట, నీవలనన యడఁగుటయును నీయంద భవ
ద్భావాధీనమ సకల, స్థావరజంగమసమాహితత్వం బెల్లన్. 402

తే. నీవు మమ్ము బోధింపఁగా నేర్తు గాక, యిమ్మహానలస్ఫురణంబు నిట్టి దనఁగ
నేము నేర్తుమె యేమియో యెఱుఁగ కునికిఁ,గాదె నివ్వెఱపడితిమి కమలనాభ.

వ. అనుటయు భవదీయచేతఃప్రసన్నతగాదె జగంబులవర్తనంబులకు నాధారంబు.

క. కావున మీకుం బ్రియముగ, నీవహ్ని తెఱంగు దెలియ నెఱిఁగించెదఁ జి
త్తావిలత విడువుఁ డని కమ,లావరుఁ డి ట్లనియె వారలకుఁ గురువర్యా. 405

క. ఒకదానవుఁడు జగన్నా,శకుఁ డిత్తఱిఁ గలఁడు వానిఁజంపుట కేఁ బూ
నక యునికి గలిగె వాఁ డస్త్రకళావిదుఁ డగుట నాకతంబున నగుటన్. 406

క. కడుఁ గ్రొవ్వి వాఁడు లోకము, నుడుకులఁ బెట్టంగ విసివి యుగ్రతపమునం
గొడుకుఁ బడసి యద్దనుజునిఁ, బొగవడఁగింపం దలంచి భూరివ్రతమున్. 407

చ. నడప మదాత్మ యగ్ని యయి నావదనంబున నిర్గమించి యొ
క్కుడుపడి పద్మగర్భుకడకుం జనె నమ్మహితుండు మన్మథుం

1 నిష్ఠుండై.

గొడుకు గఁ బంచి వే తను మగుడ్పఁగ వచ్చెఁ గడంగి పోవున
ప్పుడు వన మేర్చె నేను గృపఁ బూర్వవిధం బొడఁగూడఁ జూచితిన్. 408

వ. ఇది యుద్ధహానంబు తెఱంగని చెప్పి యప్పరమపురుషుం డమ్మునివరులతో
మఱియును 109

సీ. లోకత్రయంబున మీకు నవిదితంబు లేదు త్రికాలసంవేదులార
యుత్తమం బగుపురావృత్తంబు సెప్పి కృతార్థుఁ జేయుండు నన్ననిన వారు
సవినయంబుగఁ గృతాంజలు లయి మమ్మింత పెద్దసేయుదె నీవు పెద్దలకును
బెద్ద వయత్నసంభృతజగత్త్రయుఁడవు విశ్వప్రకారసంవిదుఁడ వేము

తే. నీయెఱుంగనియితిహాస మేయుగమున, నెఱిఁగి చెప్పుదుమనవుడుఁ జిఱుతనగవు
మోమునకుఁ జెన్ను సేయ నమ్మురహరుండు, వారలకు నిట్టులనుఁ గురువంశవర్య.

క. మానుషయోని జనించితిఁ, గాన మదీయ మగు బుద్ధిగౌరవము దదీ
యానుగుణతోపహితము, గా నెఱుఁగుఁడు మీరు సెప్పు కత వినుటపదే.

చ. అనుటయు వార లందఱుఁ బ్రియంబున దానికి నియ్యకొన్న నె
మ్మనములతోడ నీపనికి మాన్యచరిత్రుఁడు నారదుండ త
క్కినపెఱవారు సాలరు ప్రకీర్త్యవివేకుఁడు కృష్ణుఁ డర్థితో
వినఁగఁ బురాతనం బయినవృత్తము నమ్ముని సెప్పు టొప్పుగన్. 412

చ. అని తగ నేకవాక్యతఁ బ్రియంబున నాతనితోడ నీవు ముక్క
కనినది విన్నయట్టిది ప్రకామకుతూహలచిత్తుఁడై నకృ
ష్ణుని వినిపింపు నావుడు మనోజ్ఞకథాకథనంబునందు వే
డ్క నిగుడ నమ్మునీంద్రుఁడు వికాసమునన్ మొగ ముల్లసిల్లఁగన్. 413

ఉమామహేశ్వరసంవాదం బనునితిహాసము.

క. నారాయణసౌహార్దో, దారత్వవిభూతి మున్న తనకుఁ గలిమి న
న్నారాయణునిమనోగత, మారం బూరించె శంకరాంబికలకథన్. 414

వ. అత్తెఱంగు వివరించెద నట్లు సమస్తసంయమిసంఘంబును బ్రస్తుతిపూర్వకంబు
గా నియోగింపం బ్రియంబునం బురాతనకథాకథనంబునకుం బూని యద్దేవ
ముని యద్దేవకీనందనునకు వందనం బాచరించి [1]తదభివందనంబు వడసి య
వ్విభున కి ట్లనియె. 415

తే. తీర్థభజనంబునకు నెందుఁ దిరుగు చుండి, యిత్తుషారనగంబున కేను వచ్చి
కంటి రమణీయ మగు కేళికావనంబు, సకలతరువల్లరీగుల్మచారుతలము. 416

క. కోకిలకులగంధర్వా, నీకధ్వను నెనసి లెనసి నిగుడఁగ నమరీ
లోకభ్రమరీమండలి, కాకలకలనాదములును గలసి చెలంగన్. 417

వ. ఒప్పునవ్వనంబునం గనకస్థలంబున శార్దూలచర్మవసనభుజగాభరణభసితాంగ

---

1 తదభివాదనంబున.

రాగవిరచితాలంకారచారుదివ్యదేహుం డగుమహాదేవుండు సురసిద్ధసాధ్య విద్యాధరమునిపుంగవభూతగణపరివృతుం డయి యున్న నప్పేరోలగంబున నే నును సముచితప్రకారంబున నయ్యనిరూపణీయప్రకారుం గొల్చి యుండితి నట్టి సమయంబున 418

సీ. పుణ్యాంగనాకారములు దాల్చిపుణ్యనదీనివహంబులు దిశలు గొల్చి
చనుదేర శంకరసదృశపరిష్కారకల్యాణతను వైనగౌరి వచ్చి
వెనుకదిక్కున మెలుపునఁ జేరిమోమున కలఁతి నవ్వినుమడిచెలువు నొసఁగఁ
దమ్మితేకుల నుల్లస మ్మాడుతనమృదుకరయుగ్మమునను శంకరునినేత్ర
ఆ. యుగ్మ మల్ల మూసి యున్నంత లోక మ
నర్కచంద్రతారకాగ్ని యై మ
హాంధకారమగ్న మగుటయు సంక్షోభ
మందె భూతసముదయంబు లెల్ల. 419

ఉ. అప్పుడు ఫాలలోచనము నప్పరమేశుఁడు విచ్చె విచ్చినం
గప్పె దదగ్నిజిహ్వలు నగం బఖిలంబును గౌరిదేవి య
ట్లొప్పమి దండ్రి కైనఁ గని యుల్లము బెగ్గిల నీశునంఘ్రిలం
గప్పఁగ హారిభూషణముకాంతి ప్రణామము సేసెఁ జేసినన్. 420

ఆ. హరుఁడు గరుణఁ జూడ నాహిమవన్నగ,దాహ ముడిగి శోభితత్వ మొలసె
నార్య పరమవిస్మయముఁ బొంది యాసర్వ,భువనకర్తతోడ సవినయముగ. 421

సీ. నిటలంబునకు దెఱచుటకుఁ గారణ మేమి సర్వేశ యిదిరహస్యంబు గాక
యున్నేనిఁ జెప్పవే యన్న నద్దేవుండు గాంత నీ కెఱిఁగింపఁ గానియట్టి
పని యెందుఁ గల్గునే వినుము లోకాత్మకత్వము నాకుఁ గల్గుటవలనఁ జేసి
న న్నేది వొందిన నన్నిలోకంబుల నది వొందుఁ గాన నాయంబకములు
తే. నీవు మూయంగ దిమిరంబు నిఖిలలోక
చయముఁ గప్పిన భూతముల్ భయముఁ బొందె
నీకరంబులు ద్రోవక చీఁకటియును
జెఱచుటకు ఫాలనేత్రంబు దెఱవ వలసె. 422

వ. అనిన విని యంబిక దనకు నడుగవలయునట్టివి యడుగుటకు [1]నది యవసరంబు గాఁ గనికొని యక్కపర్ది కి ట్లనియె. 423

క. నాలుగుముఖములు నీకు, న్వ్యాలనయన కలుగఁ గారణం బేమి మధు
శ్రీలాలితాన్నదవా, క్ర్యాలీకలమున నాకు నానతి యీవే. 424

వ. అనిన విని యమ్మహాదేవికి నద్దేవుం డిట్లను దైత్యులు సుందోపసుందులన నిర్వు రు గలరు వార లవార్యభుజవీర్యశౌర్యసంపన్నులు నస్త్రశస్త్రావధ్యులునై యుం

1 నిది సమయం బని యక్కపర్దికి.

డుదురు వారలవినాశంబునకై మయుండు లోకంబులం గలవస్తువులందెల్ల
నుత్తమసారంబులు దిలప్రమాణంబు లాహరించి యొక్కకామినిం గావించి
తిలోత్తమ యనుపేరిడి నాకడకుం దెచ్చిన నచ్చెలువ నాకుం బ్రదక్షిణంబుగా
వచ్చునెడ నే నిది దేవకార్యంబు సేయ నోపుం బొమ్మను తలంపుతో నత్తరుణి
దిరిగిన దిక్కుదిక్కున నొక్కొక్కమొగంబు దాల్చి దానిం బరీక్షించితి నాఁటం
గోలెఁ జతుర్ముఖుండ నై యుండుదు. 425

చ అన విని గౌరి నీకు భువనాధిప కంఠమునందుఁ గప్పు గ
ల్గినకత మేమి నాకు నెఱిఁగింపుము నావుడు దేవదైత్యు లం
బునిధి సుధార్థ మై తరువఁ బుట్టి విషంబు త్రిలోకభీకరం
బనితరసాధ్య మై యొదవినత్తఱిఁ దాల్చితి దానిఁ గుత్తుకన్. 426

తే. అట్లు కంఠంబునందు మహావిషంబుఁ, దాల్ప నీలత గల్గిన దానఁ జేసి
కమలజాదిసురులు నీలకంఠుఁ డనుచు, నన్నుఁ గొనియాడి రప్పుడు నలినవదన.
వ. అని చెప్పి శంకరుం డింక నేమి యడుగ వల తడుగు మనుటయుఁ బినాకం
బెల్లయాయుధంబులకంటె మెచ్చి పట్టుదు దీనికిం గతం బెయ్యది యని యడి
గిన నామృడుం డామృడాని కిట్లనియె. 428

సీ. ఆదియుగంబున నబల కణ్వుం డనుసంయమి దపము నిష్ఠానిరూఢి
మెయిఁ జేయఁ బెరిఁగె వల్మీకంబు దనువు[1] మునుంగ నప్పుట్ట వేణువును బుట్టె
విను లోకసామాన్యఘనత గాకుండ మహాద్భుతాయామంబు నధిక మైన
పరిణాహమును గల్గె బ్రహ్మ యమ్మునికిఁ బ్రత్యక్ష మై వర మిచ్చె నతనిమీఁదఁ
ఆ. బెరిఁగియున్న వెదురు గర మర్థిఁ దాఁ బుచ్చికొని జగద్ధితంబు గోరి చేసె
నాకు విష్ణునకుఁ బినాకశార్ఙ్గము లగ్రఖండమున నొనర్చె గాండివంబు. 429

వ. ఇవ్విధంబున విండ్లు మూఁడు గావించి లోకహితం బాచరించి యవ్విరించియు
మ్మూఁడవవిల్లు తాఁ గైకొని తనలోకంబునకుం జనియె నిది పినాకంబు సంభా
వనీయం బైనతెఱం గని చెప్పిన. 430

క. విని గిరితనూజ పెఱవాహనముల నొల్లక వృషంబు నఖిలేశ్వర ని
మ్మనమునఁ గైకొని యెక్కుదు, వినఁగా నే వలతుఁ జెప్పవే కారణమున్. 431
వ అనిన నద్దేవుఁ డమ్మహాదేవి కిట్లనియె 432
సీ. హిమవన్నగంబునం దేను లోకహితార్థ మైనమహాతప మాచరింప
గోవులు సుట్టుఁ దేఁకువ సెడి తిరిగి నన్ సంకట పెట్టినఁ బంకజాక్షి
కోపించి చూడ సంతాపాకులత్వంబుఁ బొందె గోకుల మరవిందభవుఁడు
నమరులుఁ జనుదెంచి ప్రార్థించి వృషముఁ గానిక యిచ్చి కరుణ జనింప బలికి

1 మునుఁగఁ నప్పుటయును వేణువును.

తే. నాకు గోపతి యనియెడు నామ మిచ్చి
రపుడు గోబాధ మాన్చి రయ్యమలవృషము
వాహనముఁ గేతువును గా శివప్రచార
మాచరింతు నెల్లెడ నది యాది గాఁగ. 433

వ. అనుటయు నంబిక యప్పరమేశుతో నీవు పరమశుచులును రమణీయంబులు నగునివాసంబుల వసియింపక యశుచియుఁ గేశాస్థికపాలదుర్గంధదుర్దర్శంబు నైనశ్మశానంబున నునికికిఁ గతం బేమి యనిన నతం డి ట్లనియె. 434

శివుఁడు పార్వతికిఁ దనశ్మశానవాసిత్వముఁ గారణంబు సెప్పుట.

ఉ. క్రూరపుభూతముల్ జనుల ఘోరవిధంబుల ముట్టి యెప్పుడుఁ
మారణ మాచరింపఁగ సమస్తజనంబులు నాశ మొందఁగా
వారిజసంభవుం డెఱిఁగి వచ్చి నను౦ దగఁ గాంచి తత్ప్రతీ
కారము సేఁతకై వినయగౌరవ మొప్పఁగ వేఁడె వేఁడినన్. 435

వ. నిశ్చితంబుగా నొక్కెడ నుండి లోకంబులు రక్షింప వలయు నని తలంచితి నట్టియెడ. 436

తే. మోక్షపరులు శుచిస్థానముగఁ బ్రశంస, సేయుదురు విజనత్వవిశేష మెఱిఁగి
కాన యింపైశ్మశానంబుమానసమున, నొలసెఁగావున నయ్యెడ నునికిగలిగె.

చ. అచటన యుండి లోకముల నన్నిటి నాత్మఁ దలంచి రక్ష సే
యుచు విహరింతు భూతచయ మొక్కటఁ గూడి చరించు చున్కికిం
బ్రచురకుతూహలుండ నయి రాగముఁ బొందుదు నట్లు గాన రా
కచటు నివాస మయ్యె విను మన్యతలంబులు దానిఁ బోలునే. 438

తే. అనిన భసితాంగరాగంబునస్థిఫణధ, రాభరణములుఁ బరశుశూలాయుధములు
నైమహోగ్రత భీకర మైనరూప, మభవ యేల కైకొంటి వీ వనియె గిరిజ. 439

వ. అనుటయు నమ్మహేశ్వరుం డాపరమేశ్వరితోడ. 440

సీ. లోకస్వరూపంబు లోలాక్షి రెండువిధమ్ములు శీత ముష్ణమ్ము నాఁగఁ
జను నివి రెంటను సకలంబు గ్రథిత మైయుండు సౌమ్యాగ్నేయయోగకలిత
మఖిలజగంబు సౌమ్యము విష్ణుఁడాగ్నేయ మేను వహింతు మయ్యిరు దెఱంగు
నేనయుటఁ గొని ధరియింతు నే విశ్వంబుఁ గావున నాగ్నేయభావరూఢ

తే. మైన యాకృతి లోకహితార్థముగ వ,హించినాఁడ నిం కెయ్యదియావు నన్ను
నడిగెదడుగుము నావుడు నార్యసోముఁ,దలఁబ్రియంబున నేటికిఁ దాల్చితనియె.

చ. అనవుడు దక్షుయజ్ఞమున కల్గిననాఁడు సురాలి కేను బీ
డన మొనరించుచోట వికటంబుగ సోముని మేను డ్రొక్కఁగా
నను శరణంబు వేఁడిన మనంబున నక్కటికంబు వుట్టి చే
సినదురితంబు సోము నిటు సేయక పో దని మౌళిఁ దాల్చితిన్. 442

చ. అన విని కొల్చి యున్నమును లందఱు నీసుదయావిశేషము
న్మనముల మెచ్చి పొంగి యభినందనపూర్వము గాఁగ భక్తియుక్
వినయము నుల్లసిల్లఁ బదివేలవిధంబులఁ బ్రస్తుతించి ర
య్యనుపమధాము గౌరి సమయం బిది నా కని మోడ్పుఁగేలితోన్. 443

తే. లోలలోచనదీప్తులు బాలచంద్ర,భూషణునివదనంబునఁ బొలయ మునుల
మానసంబులు సంప్రీతి నూన సాంత్వ, నస్వరంబున ని ట్లను నలిననాభ. 444

క. వర్ణాశ్రమధర్మము లభి, వర్ణింపుము వేదనిరతవత్సల యవి నా
కర్ణములతో నఖిలజన,కర్ణంబులఁ బొంది పుణ్యకర్తృత యొసఁగున్. 445

వ. అనియె నని యిట్లు గౌరి లోకహితార్థంబుగా వర్ణాశ్రమధర్మంబులు పరమేశ్వ
రు నడుగుటయు నారదముని కృష్ణునకుం జెప్పిన తెఱంగు భీష్ముండు ధర్మజునకుఁ
జెప్పుట యుపన్యసించిన నాకర్ణించి. 446

క. మునివర నా దగుచిత్తం,బునఁ గౌతూహలము సాల మొలతెంచి తలి
ర్పన నెలరారెడు నేర్పడ, వినిపింపుము మీఁదికథ సవిస్తారముగన్. 447

వ. అని యడుగుటయు. 448

మ. [1]స్ఫుటతత్త్వోదయసంభృతైకమధురా భూతైకరక్షాధురా
తటినీపింఛమనోజ్ఞమౌళిలలితా దాంతాత్మసంకీలితా
త్రుటితస్వాంతత్త్వసమున్నతాశ్రితజనా దూరాంజనా సువ్రతో
త్కటశీలావనలోలదివ్యహృదయా [2]ధర్మప్రసన్నోదయా. 449

క. దేహాభిమానసంభృత, మోహతమోనిరసనాభిముఖభూరివివే
కాహీనమహత్త్వస,మాహితచిన్మాత్రరూపమధురిమసుభగా. 450

మాలిని త్వరితవిహితగాఢధ్యాయిపద్మోదవాదా
స్ఫురదరిదృఢశూలస్ఫూర్తిసంశస్తహస్తా
తరణిశశిమయత్వోదారతాచిత్రనేత్రా
పరమనియతినిష్ఠాభవ్యహృత్పద్మసద్మా. 451

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున యానుశాసనికపర్వంబు
నందుఁ జతుర్థాశ్వాసము.

1 స్ఫుటితత్త్వామలసంభృతైక్యమధురా. 2 ధర్మప్రసంపద్ధయా; ధర్మప్రతీపాలయా.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

అనుశాసనికపర్వము, పంచమాశ్వాసము.

కాళీశాద్వరసు
శ్లోకాలోకనవిలాససుస్థిరభవనా
శోకముదాద్యవధూతి
వ్యాకోశవివేకిభవన హరిహరనాథా. 1

శివుఁడు పార్వతికి వర్ణాశ్రమాచారంబులఁ దెలియఁ గావించుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

తే. అట్లు గంగాత్మజుండు ధర్మాత్మజునకుఁ, జెప్పి యిట్లనుఁ గౌరవశ్రేష్ఠ పద్మ
నాభుతో నవ్విధంబున నారదుండు, పార్వతీదేవి ప్రశ్న ముపన్యసించి. 3

వ. ఇట్లనియె నప్పర్వతరాజపుత్రి ప్రార్థించిన నప్పరమేశ్వరుండు పరమాదర
భరితుం డై. 4

సీ. అజుఁడు మున్ లోకహితార్థంబుగా బ్రాహ్మణులను సృజించి రాజులను వైశ్య
లను శూద్రులనుగ్రమం బొనరంగఁగల్పించె నాజాతులకు నోలి నతనిముఖము
బాహువులు నూరులుఁ బదములు సంభవస్థానంబు లగుటయు దారతమ్య
భాగిను లగు నని పార్వతి కాతండు తత్తదాచరణీయధర్మములును

ఆ. వినుము విస్తరించె విప్రులు లోకధారకులు వారియెడఁ బరాభవంబు
సేత యెల్లచేటుఁ జేయు సమ్మానదానములు సకలశోభనము నొనర్చు. 5

చ. ప్రియ మతి యజ్ఞునేనియు దరిద్రునేనియు విప్రుఁ గందఁ జేఁ
త యుభయలోకసౌఖ్యములు దవ్వగఁ జేయుఁ దదీయ మైననిం
దయు నను బెట్టు దిట్టుట యధర్మత నాతనిసొమ్ము పుచ్చికొం
టయును మదర్థముం గొనుట డాఁపక చెప్పితి నిక్క మింతయున్. 6

వ. అని పలికి యిట్లనియె. 7

---

1 దోష మింత.

సీ. అధ్యయనంబును యజనంబు దానంబు నధ్యాపనంబును యాజనముఁ బ్ర
తిగ్రహంబును బ్రశాంతియుఁ దపస్సత్యశౌచంబులు విప్రధర్మంబు లాప
దలఁ దక్క నతనికి వలవదు వాణిజ్య మగ్నికార్యంబు శూద్రాన్నవర్జ
నము నిజదారసంగమనియమంబును నిరుప్రొద్దు గుడుపును హింసలేమి
ఆ. యును నివాసశుద్ధియును నతిథిప్రియత్వంబు బ్రాహ్మణులకు వలయుఁ దపము
పేర్మిసాధనముగ ధర్మమూలముగ వారల సృజించెఁ గాదె నలినభవుఁడు 8
ఆ. క్షత్రియులకు విప్రసంరక్ష ముఖ్యధర్మంబు ధరణి వారిరక్షణమునఁ
గాని బ్రదుక దమ్మహానుభావుల పాలనంబు సేయ శోభనంబు నొందు. 9
క. రమణీ యధ్యయనము యజనము దానము సాధుపోషణము దుర్జనులఁ
దమియించుటయు సముత్సాహము కల్మియు ధృతియు నృపులకగుధర్మంబుల్.
తే. శస్త్రజీవికయును నరిష్టభాగ, మాహరించుటయును భృత్యునరయుటయును
బ్రజవివాదంబు వినుచోటఁ బక్షపాతిగామియును రాజులకుఁ గృత్యకర్మకోటి.
సీ. వణిజులు లోకప్రవర్తనంబుల కెల్ల నుపకారకులు కృషియును ననేక
భంగి బేహారంబుఁ బసులఁ బెంచుటయుఁ గృత్యంబులు వారల కధ్యయనము
యజనంబు దానంబు నర్హకర్మంబులు త్రైవర్ణికద్విజత్వమ్ముకతన
నాతిథ్యములు విధేయములు వారికిఁ దిలగంధరసములవిక్రయము దగదు
తే. మూఁడుజాతులశుశ్రూషమూలకార్యగతి దదుపయుక్తిశూద్రులకలిమినడచు
వారుశుశ్రూషకులు విప్రవందనంబు, వినయమక్రూరులగుటతద్విహితకృతులు.
క. తనతనవర్ణంబునకుఁ దగినయాచారంబు నడపి కిల్బిషరహితుం
డనఁ బరఁగు నెల్లవారికి, విను మున్ననుజన్మసౌఖ్యవిభవము గల్గున్ 13
వ. ఇవి వర్ణధర్మప్రకారంబు లింక నాశ్రమధర్మంబులు వివరించెద నాకర్ణింపు
మని పలికి పార్వతికిఁ బరమేశ్వరుం డిట్లనియె. 14

సీ. బ్రహ్మచర్యవ్రతపరమనిష్ఠయు గురు నాశ్రయించుటయు నధ్యయనకృతియు
నగ్నికార్యంబు గుర్వర్థసంచారంబు భైక్షచర్యయుఁ గమలాక్షి బ్రహ్మ
చారిధర్మంబు లాశ్రమముల కెల్ల నాశ్రయణీయమై గృహస్థత్వ మొప్పు
శౌచంబు నిజదారసంతుష్టియును బంచయజ్ఞంబులును నిగమాభిరతియు
తే. దానహోమదయాతిథిమాననములు, వలయు గృహమేధికిని వనవాసవన్య
భోజనబ్రహ్మచర్యజటాజినప్రధారణములు వానప్రస్థధర్మకోటి. 15
చ. కినియమి సంగవర్జన మకించనభావము దాల్మి విప్రవా
సనము ప్రశాంతి యార్జవము శౌచము సద్వ్రతనిష్ఠ భైక్షభో
జన మిల నిద్ర సేఁత కృప సంతతతత్త్వవిచింతనంబు మా
నిని యతిధర్మముల్ శ్రుతి గణించినభంగిన యేను జెప్పితిన్. 16
వ. అని యిట్లాశ్రమధర్మంబులు సెప్పిన విని యప్పరమేశ్వరుతోఁ బార్వతి దపం

బు దపం బనుచు మునిజనంబు లాచరింతురు దాని తెఱం గెఱింగింపవే యనిన
నద్దేవుం డి ట్లనియె. 17

శివుండు పార్వతికిఁ దపస్స్వరూపంబు చెప్పుట.

సీ. భోగార్థులై తపంబునకుఁ జొత్తురు తపం బనఁగ వానప్రస్థు లాచరించు
ధర్మంబు లింద్రియకర్మనిగ్రహముతో నుభయకాలములను యోగసేవ మొదం
ఫలకాంక్షఁ జేత తపస్స్వరూపంబుగా నడపె కాలం బైననాకమునకు
నరిగి తద్భోగంబు లనుభవింతురు పుణ్య మవసిత మగుడు మర్త్యత్వ
తే. వత్తు రధికనియతి నుపవాసములను,జపముఁ బంచాగ్నిమధ్యవాసంబుఁ గలుగు
తపముఁ గలదప్సరఃప్రియత్వం బొనర్చుఁ, గర్తకడివాఁడుఁదుదివచ్చుఁగాని మనలి.
వ. అని చెప్పి మఱియు 19
ఉ. ధారయుతంబుగా నడచు తాపసముఖ్యు లహింసపేర్మికై
కారుణికత్వ మగ్గలము గల్గి తలంతురు సర్వజీవులుం
దారును నొక్కరూపుగఁ బదంపడి పుత్త్రకళత్రగుప్తిఁ బెం
పారుదు రూర్ధ్వలోకమున నజ్జనముల్ మఱి వచ్చుఁ గ్రమ్మఱన్. 20
వ. అనిన భవాని వనవాసవ్రతవిశేషంబులుం దదీయఫలప్రకారంబులు నేర్పడ
నానతీయవే యనుటయు నభవుండు భరితాదరుం డై. 21
సీ. ఉపవాసములు మౌన మూర్వీశయత్వ మాసన మూర్ధ్వబాహుకస్థాపనంబు
నియమితాహారత్వనిష్ఠ క్రమంబున శశిమరుద్వ్యక్షవాసముల నిలుపు
గంధర్వదేవనాగస్థానముల నున్కియును బహుసౌఖ్యసంయుతము గాఁగ
నానాసహస్రాబ్దమానసీయంబుగఁ గావించు సంక్షేపగణనఁ గొన్ని
తే. మహితనియతులు సెప్పితిమఱియు నేమి,వ్రతము సలిపెడుఁబొంటి నిర్వారణ మగుటఁ
బుణ్యగతికల్మి దప్ప దరణ్యవాసి, కడుగు మింకను వలసినయట్ల వనుడు. 22
క. యాయావరుల నమరవం,ద్యా యేర్పడఁ జెప్పు మనియె నంబిక దేవుం
డాయమ కి ట్లనుఁ దీర్థప,రాయణు లుపవాసవిధిసమధికులు వారల్. 23
వ. అది యె ట్లంటేని. 24
క. నానాతీర్థసతతసు,స్నానంబులఁ బల్లు లైనజడలును భిక్షా
నూనోపవాసకృశ మగు, మేనులు నై వారితపము మిక్కిలి మెఱయున్. 25
క. మాసోపవాసవిధులం, జేసి తృణజధాన్యభుక్తి సెల్లింతురు వా
రేసురలకు లేనిసుఖా,వాసమ్ములఁ జరితములను వఱలుదురు తుదిన్. 26
వ. అనిన విని యవ్వనితారత్నంబు వైఖానసులవిధంబు వివరింపు మనుటయు నవ్వి
రూపాక్షుండు. 27
సీ. వైఖానసులు ఖరవ్రతు లెట్టు లంటేని శిలఁ దృణధాన్యముల్ సిదుక నడిచి

కొందఱు పండులఁ గొఱికి కొందఱు [1]గన్నగుఱుముల గువ్వల తెఱఁగు దోఁప
నప్పటి కప్పటి కాననంబున వైచికొని కొంద ఱాకు లెండినవి యేఱి
కొని కొంద ఱంబువుల్ గొని కొంద ఱనిలంబు గొంద ఱాహారంబు గొంద ఱట్లుఁ

తే. గాక యాహారపరులును గలరు వార
లింద్రునకుఁ బూజనీయు లై యెక్కుడైన
పదవిఁ జిరకాలబహుసౌఖ్యభాగు లగుదు
రని మహేశ్వరుఁ డుమకు ని ట్లనియె మఱియు. 28

వ. ఇవి యెల్లను వానప్రస్థనియమనిష్ఠాభేదంబులు దపంబు దపం బని మును లాచ
రింతురు దాని తెఱం గెఱింగింపు మని నీవు దొల్తు నడిగి(నవిధంబు)నం దొడంగి
నా చెప్పినవిధంబు లిన్నియుం దపం బనుశబ్దంబున కర్థంబు లై యుండు నని చెప్పి
యంగుష్ఠప్రమాణదేహులు మృగాజినవసనులు నిర్ద్వంద్వులు నై వాలఖిల్యు
లను పేరం బ్రసిద్ధు లగుమునులు దినకరదీప్తులతోడం గూడి వర్తించుచుండుదురు
వారలతపోవైభవంబునం గాదె జగంబులు సుస్థిరంబు లై యున్నయవి
యెండుమెయి దుర్లభంబు లైనట్టివి తపంబున సులభంబు లగుం దపంబు గడ
చిన ధర్మంబుఁ గలదే యని పలికి యాదరాతిశయంబున శివుండు శైలేంద్ర
తనయతో ధర్మంబులు మఱియు నెఱింగించెద నవహిత వై యాకర్ణింపు మని
యి ట్లనియె. 29

ఉ. అంబుజసూతి యేర్పడ గృహస్థసమర్థముగాఁ బ్రవృత్తిధ
ర్మంబు నొనర్చె నార్యజనమాన్యము దాని తెఱంగు సాల సూ
క్ష్మం బతికాంక్ష లేక తగుకాలమునన్ సముచితవృత్తి ని
త్యంబును ధర్మముఖ్యముగ నర్థముఁ గామముఁ జల్పు టొప్పగున్. 30

చ. అతఁడు నివృత్తిధర్మము ప్రయత్నమునన్ వివరించె మోక్షనో
ద్యత మది తత్ప్రకారములు దాంతియు భూతచయంబుపై దయా
రతియును సత్యదృష్టియు విరాగత యింద్రియకోటికిన్ దృఢ
స్థితముగఁ జేసి యోగనిరతిం బరిశాంతి యొనర్చికొంటయున్. 31

వ. అని మఱియును. 32

తే. క్షుత్పిపాసలచేఁ గడుఁ గుందినట్టి, యతిథి వచ్చినఁ బ్రియమున నతనిడప్పి
వోవు నట్లుగ సముచితభోజనంబు, పెట్టు టెల్ల పుణ్యములకుఁ బెద్ద దలఁప. 33

క. దీనికి నఖిలాశ్రమసువి, ధానంబులకును గృహస్థతయ నెల వగుటన్
దానిపదాఱవపాలిస, మానము గా దరయ నాశ్రమం బెయ్యదియున్. 34

క. అన విని గృహస్థునకు నే, పని ముఖ్యం బనియె గిరిజ పశుపతి జననీ
జనకారాధన మతనికి, ననుత్తమం బైనధర్మ మని రూపించెన్. 35

---

1 ముక్కచెఱమల గువ్వల.

వ. అద్దేవుండు వెండియు. 36

క. పతిభక్తి ముఖ్యధర్మము, సతి కనవుడు దేవి నరుఁడు జననీజనకుల్
మృతులైనను నాతి విగత, పతిత్వ మొందినను జేయుఁ బను లెయ్యవియో. 37

వ. అనుటయు నభవుండు వారివర్తనంబు లెఱింగించెద విను మని యిట్లనియె. 38

క. దేవాతిథిపితృపూజలు, గావించుట భావశుద్ధికలిమి నరునకున్
దేవీ వలయును నారికి, నేవిధమున బ్రహ్మచర్య మేమఱమి దగున్. 39

వ. అని నిర్దేశించి మఱియును. 40

ఆ. పంచపర్వసురతపరిహృతితో నిజ,దారతృప్తుఁ డగుచు ధాన్యకోటి
పక్షి యెలుక దినిన బ్రదుకుఁ గా కనుగ్రహ,పతికి నశ్వమేధఫలము గలుగు. 41

వ. అని చెప్పి. 42

ఆ. ఎచట మెలఁగె నేమి యెట్లుండె నేని దా, నేమి సేసె నేమి యెల్లసంగ
ములును విడిచె కుడుపువలన నియతిగల్లు, యతికి మోక్షవీథి యాటపట్టు. 43

వ. అనిన విని సంప్రీత యై శైలరాజపుత్త్రి పురహరునితో నా జనువానికి భూజ
నంబులయట్ల శరీరంబును భోజనాదులును నట్ల యుండియు నతం డెల్లవారలచే
మ్రొక్కు గొనుటకు నిగ్రహానుగ్రహంబులకుం జాలి సర్వాధికత్వంబున శో
భిల్లు దానికిం గారణం బేమి యెఱింగింపవే యనుటయు నీశానుం డిట్లనియె.

శివుఁడు పార్వతికి రాజత్వమహిమాతిశయంబు సెప్పుట.

సీ. అధికపుఁదపమున నైనది రాజత్వ మట్లు గావునఁ బేర్మి నతిశయిల్లు
జనములచే మ్రొక్కు గొనుటకు నిగ్రహంబునకు ననుగ్రహంబునకు శక్తుఁ
డై యుండు నతఁడు తదీయసునీతియు విను ముదమున రాజు వినయపరునిఁ
జేసి యెల్లజనంబు శిక్షించు నింద్రియజయమును నరివర్గజయముఁ బడయు

తే. నెఱిఁగి యుపధావిశుద్ధుల నిడు నమాత్య
పదవి కనురక్త సారవద్బలముఁ బ్రోచు
హితపరుల మిత్త్రులుగఁ గొను నిలుకు మేలొ
నర్పు దుర్గంబు రక్షించుఁ గూర్పు ధనము. 45

వ. ఇవ్విధంబున సప్తాంగసంపన్నత్వంబు నొంది. 46

క. చేయఁ డపాత్రవ్యయములు, నేయుం బాత్రవ్యయంబు సేయున్ నిజర
క్షాయత్న మెల్లతెఱఁగుల, బాయక ధర్మంబు సేయుఁ బాపము దొఱఁగున్.

ఆ. ఆచరించు దండ మక్రోధకాముఁడై, చారదృష్టిఁ జూచు శత్రుకృత్య
ములను నాత్మదేశపురపరివారవి,ధముల సత్యభాషణముల నెగడు. 48

క. ఉద్యోగము ప్రియవాదిత, విద్యాపరినిష్ఠ సంధివిగ్రహవిహతా
పద్యత దీనానాథవి,పద్యాపన మాజ్ఞ వెరపు వాటించుఁ దగన్. 49

ఆ. కయ్యమునకు నెప్పుడుం గాలుద్రవ్వఁడు దగ, వైరరణము శూరుఁ డైయొనర్చు
యజ్ఞదానవిధిపరాయణుఁ డై యుండు, నిట్టిదంగువృత్తము త్తమంబు. 50
క. ఈనీతులకు విరుద్ధము, లైనపనుల నరకములకు నగుఁగు నృపతి పా
పానీకదుఃఖ మొకతఱి, మానుఁ బోరుల కతని కెపుడు మానక యుండున్. 51
ఆ. భావశుద్ధి గలిగి యీవిధనీతులఁ బూని, ప్రజల కెవ్వఁ డతులరక్షణంబు
సేయు నట్టివిభుఁడు సిరియునుగీర్తియుఁ, గాంచుఁ బుణ్యలోకగతియుఁ బడయు.
క. అనుటయు ధర్మరహస్యము, వినఁ గోరెద ననిన శాంభవికి శంభుం డి
ట్లనియె నహింస రహస్యం, బనఁ బరఁగును ధర్మజాత మఖిలమునందున్. 53
వ. అనిన విని యాజగన్మాత యవ్విశ్వధాతతో హింసావర్జనం బెజనులకుం జెల్ల
దని యూచెద నహింసకెట్లు గడంగింపవే యనిన నద్దేవుం డది నీతలంచినట్ల
నేలం బిపీలికాప్రముఖంబుల నాకసంబున మశకాదుల మఱియుం జేను నల్లి
సీరపేను లోనైనజంతువులం జంపక యెవ్వరికి మాన రా దట్లు గావున. 54
చ. ఫలము దళంబునుం దోడిమఁ బాయుట రాలిన వాని గొంచు నాఁ
కలి కెరపేసి గోరసము కార్యము నట్టుల నిర్వహించి బు
ద్ధులు వెలి లేక నిశ్చలతఁ దోయజపత్రనిభాక్షి చిత్రరూ
ఫులోకో యనంగ నుండుశమపుణ్యులు సూవె యహింసనాత్మకుల్. 55
తే. అదియశ్రుతిచేత ధర్మరహస్యమనఁగఁ, బడియెనని చెప్పి మఱియునుభవుఁడు దేవి
కిట్టులను నట్టుఁగాక యహింస కెఱఁగు, గలదు వినుమువిశేషించి కమలనయన.
తే. విధివశంబున మృతిఁబొందువివిధజంతు, నిచయ మం దనహంకారనిష్ఠుఁ డైనఁ
బురుషుఁ గల్మష మేమియుఁ బొంద నేర, దెట్టు లంటేని విను మది యేర్పరింతు.
సీ. దివియలోఁబడుఁ బ్రువ్వ్వివియయొత్తినవారిఁ బాపంబు వొందునే యోపి దున్న
నాఁగేట మొనఁ జచ్చు నానావిధప్రాణు లన్నరుఁ బొందునే యఘము వారు
దమనముల్ సేయ విధాతృవశమున నాయువు దెగినట్టి జంతువులు సచ్చు
నేమ సంపితి మని యెంచు కేనియు నహంకారంబు వారికిఁ గలుగ దట్లు
ఆ. గాన సూవె వారిఁ గల్మష మొందదు, పుణ్యపాపములకు బుద్ధి మూల
మని శివుండు మఱియు నను హింసవోలెనై ; యధికధర్మమైనవిధము వినుము.
క. దైవగతిఁజేసి తమకుం, జావ వలసి గోవు లొండుసా వొల్లక స
ద్ధ్యానమున రంతిదేవుని, కావించుమఖమునఁ బశుతఁ గైకొని నెమ్మిన్. 59
వ. అనేకసహస్రంబు లరుదెంచి. 60
క. తము విశసించుట కాభూ, రమణుని వేఁడంగ నతఁడు రంజీవాక్షీ
క్రమమున విశసింపఁగఁ జర్మములు దరులు గాఁగఁ బాతె రక్తము నది యై.
క. ఆచర్మణ్వతి యనునది, గోచరమే వర్ణనమునకుం బ్రియ మగుకం
పై చవి చేయం బొలిచి య, నీచమహితసలిల మయ్యె నెత్తురు సుదతీ. 63

క. స్నానమునఁ బానమున నా, నానందము సేయు నమ్మహానది గోసం
తానము దివికి నరిగె న, మ్మానవపతిఁ జెప్ప నేల మధురాలాపా. 63
క. పరబలము పై నడరి నె,త్తురు వఱ్ఱులు వాఱఁ జంపుదురు దురమున న
ప్పురుషఁదనంబును బుణ్యో, త్తర మని వేదములు సెప్పఁ దనుతరమధ్యా. 64
క. పోరులయందలిమరణము, మారణమును బుణ్యలోకమహితమహిమకుం
గారణ మెఱుఁగు మహింసా, కారం బిట్టి దని నీవ కమలదళాక్షీ. 65
సీ. అని చెప్పి వెండియు హరుఁడు పార్వతితోడ నిట్లను వేఁటకు నెలయు టఘము
గాదు సస్యములు మృగములచేత నశించు జగ మెల్ల నిర్మనుష్యంబు గాఁగఁ
గోరు మృగము లది కారణంబుగ మృగహతి రాజులకు ధర్మ మయ్యె నట్లుఁ
గాక మృగములకుఁ గలుగు సద్గతి రాజుచే మృతిఁ బొందినఁ జెలువ వినుము
తే. దండ్యు దండింప కుండు టదండ్యు దండ,నంబుగూర్చుట విప్రుమనంబు నొచ్చు
నట్టిపని సేత నపరాధి యైనయతని, తనువు నొంచుట యహింస ధరణిపతికి.
వ. అని బోధించి. 67
క. భూసురుల కలుక పుట్టం, జేసి నహుషముఖ్యనృపులు సెడుట ప్రసిద్ధం
బాసురపతి విప్రులుక, గాసిఁ బడఁడె తెలచి పడసెఁ గాదె నయనముల్. 68
క. కావున విప్రారాధకుఁ, డై వెలయు విభుండు రాష్ట్ర మతనిధనము సై
న్యావలి బంధుత విప్రుల, దీవనలం బొదలు నింత దెల్లము దేవీ. 69
వ. అని నిర్దేశించి కపర్ది గౌరితో వెండియు. 70
ఆ. పరమమంత్రవిధులఁ బశువులు యూపంబు, లందుఁ గట్టఁబడి మహాశుచిత్వ
విభవమొందు విహితవిశసనక్రియ మేను,విడిచి దివ్యసుఖమువడయుఁ బొలఁతి.
క. హోమవిధులఁ దన్మాంసము, లామిషములు గాఁగ నొసఁగి యమరుల నగ్ని
ష్టోమాదులఁ బ్రోవఁగఁ బర, మామితసౌఖ్యములు గల్గు యజమానులకున్. 72
క. శ్రుతివిహితహింస హింసగ, మతిఁ దలఁపఁగ రాదు మునిసమాజం బిది దు
ష్కృతతతిఁ బాపెడుపరమసు, కృతమని కొనియాడుఁ గాన గీర్వాణసుతా. 73
ఆ. అని యహింసతెఱఁగు లన్నియు నెఱిఁగించి, యింక నేమి వినఁగ నిచ్చ సేసె
దనిన రుద్రు నడిగె నద్రిజ జనులజీ,వనముతెఱఁగు లెల్ల వనజనాభ. 74
సీ. అడిగిన నద్దేవి కద్దేవుఁ డిట్లనుఁ గాంత మానుష్యంబు గర్మభూమి
సుఖదుఃఖమూలముల్ సురతిర్యగాత్మకత్వంబు లట్లగుట విత్తంబు వలయు
మనుజుల కెట్లన్న విను ధర్మకామముల్ విత్తసాధ్యంబులు విద్య వార్త
సేవ కారుత యర్థసిద్ధికి మూలముల్ విద్యవానికి ననవద్యతయును
ఆ. గర్షకునకు నేల కాల మెఱుంగుట, జట్టికాని కేది సంభవించె
నందు విలువమొదల నగులాభమును నెడ,వ్యయముగల్గుటయు శివప్రదములు.
క. పసులం బాలించునతఁడు, విసువక యేమఱక వానివిధము లెఱిఁగి ప్రో

చి సమర్థుం డగువెరవునఁ,బసిఁ గనుసేవకుఁడు ధనముఁ బడయుఁ బొగడుతోన్.

క. వంచనయును జాడ్యంబును, నించుకయును లేక ప్రభువు నిష్ట మెఱిఁగి తాఁ
బంచినపని వెరవునఁ గా, వించినకర్మకరుఁ డొందు విపులధనంబుల్. 77

వ. అని వెండియు. 78

క. [1]పరధనపరదారల నప,హరింపమియు దేవపితృసమారాధనముం
గరుణయు నతిథిసపర్యయు, గిరితనయా యెల్లవారికిం గృత్యంబుల్. 79

శివుఁడు పార్వతికి వర్ణకర్మపరిపాకంబులతెఱం గెఱింగించుట.

వ. అనిన విని యపర్ణాదేవి వర్ణంబులకర్మంబులు పాకంబుఁ బొందుప్రకారంబు
సెప్పు మని యప్పరమేశ్వరు నడిగిన నతం డిట్లనియె. 80

చ. తమతమకర్మముల్ దెరువు దప్పక చేసినవారు దేవలో
కమున సుఖంబు వొందుదురు క్రమ్మఱి వచ్చియుఁ బూర్వజాతిజ
న్మమున మహర్ధిఁ బొందుదురు మానిని యిమ్మెయిఁ దప్పి యొట్టికృ
త్యములఁ జరించి రజ్జనుల కట్టికులంబునఁ బుట్టు వాటిలున్. 81

క. ఎంతెంతమేలు సేసిన, [2]నంతంతియ కులము నెక్కుడై సమకూరుం
గాంతా విప్రుఁ డయిన న, త్యంతానంద మగులోక మతనికిఁ గలుగున్. 82

వ. అని చెప్పి మఱియును. 83

ఉ. ఆపదఁ దూలపోక సిరి నంది మదింపక శౌర్యవృత్తిమైఁ
బాపుల గెల్చి యార్జవము బంధుజనాలికి నార్యకోటికిం
జూపుచు దీనులం గరుణఁ జూచి తగం గలమాత్రఁ బ్రోచుచుం
గోపము లేక మన్కి గలుగున్ దివిజాంశమునన్ జనించినన్. 84

క. అనిన విని గౌరి గొందలు, మనుజులు సంపద సుఖించి మనఁ గొందఱు లే
మి నలంగి దుఃఖపడుదురు, విన వలతుం గారణంబు వినిపింపు శివా. 85

చ. అనుటయు శంభుఁ డిట్లను దయన్ బలి భిక్షము వెట్టి లేమిఁ గుం
దినచెలిఁ జుట్టముం బిలిచి దీనత వాపి యపాపవృత్తిఁ జె
ల్లినతొలుబాము గల్గునరు లెస్సగ [3]మంచు విధాత నిష్కృపా
త్ముని నతిలోభదూషితుని దుర్గతిదుఃఖితుఁ జేయుఁ బార్వతీ. 86

క. విను మలుకయుఁ గూర్మియు లే, వనవద్యా యొజ్జనంబులందును విధికిన్
మును సేసినకర్మముఫల, మనుభవగోచరము సేయు నంతియ తఱితోన్. 87

వ. అని యెఱింగించి వెండియు. 88

ఆ. ధనము గలిగి యుండి ధవళాక్షి కుడువక, కట్ట కుండుపరమకష్టజనము
[4]లొరువు లొత్తి చెప్ప నుపకారు లై తొలు, పుట్టునందు మనినయట్టివారు.

ఆ. తమకు ధనము లేక తగుభోగముల కెవ్వ, రైన నడప మనుసుఖాఢ్యజనులు

---

1 పరధన పరదారము లప,హరింప. 2 నాకంతయు. 3 మన్చు విధాత. 4 లొరుల యొత్తి.

దొల్లి వేదవార లుల్ల మర్థుల కెప్డుఁ, బెట్టఁ గోరుచుండి నట్టివారు. 90
సీ. ఆయాసపడ కుండ నర్థంబు సేరెడు వారు పాత్రజనంబుఁ దార పిలిచి
తొలుమేనఁ బెట్టిన యలఘుదయాఢ్యులు ధనసిద్ధి బహుళయత్నమునఁ గలుగు
మనుజులు పూర్వజన్మమున నర్థులు దమ్ము నడుగ దాఁపక యిచ్చినట్టి వార
లాయాసమునను విత్తాగమం బెడలెడు జనులు ముందరిపుట్టువునఁ గృపావి
తే. హీనులై యాచకుల నలయించి పిదప, నిడనిలోభులు ముదిసి ధనేశుఁ డగున
రుండు ప్రాయంబునాఁ డీక గం డడంగి, తొంటిభవమున నీగికిఁ దొడఁగినతఁడు.
తే. కలిగి యుండియుఁ దెవుళులకతన భోగ,ములు భుజింపఁగ లేనిమర్త్యులు గిరీంద్ర
తనయ తొలుమేన రోగముల్ దనికి చచ్చు,నపుడు దానంబు సేసినయట్టివారు.
తే. అధికసౌందర్యములు గలయట్టి జనులు
దొల్లి మాంసభోజనముల దొఱఁగి యున్న
వారు రూప విహీనులు దారు రూపు
గలిగి తొలుమేనఁ గొనటులఁ బలికినారు. 93
క. విను సౌభాగ్య సమేతుఁడు, మును నిజదారైకపరుఁడు ముందటి జన్మం
బున భార్యకుఁ బ్రీతి యొన,ర్పని మనుజుఁడు సుభగతావిరహితతఁ బొందున్.
క. అమితజ్ఞానము విజ్ఞా,నముఁ గలిగియుఁ బేద యైననరుఁడు సనినజ
న్మమున వినికి గలిగియు దా,నము తెరువునఁ బోనివాఁడు నలినదళాక్షీ. 95
క. తగుబుద్ధి లేక సంపద, మిగులఁ గలుగువాఁడు దొంటిమేనఁ గరుణమై
విగతప్రజ్ఞుం డయ్యును, దగ దీనులఁ బ్రోచినతఁడు దళితాబ్జముఖీ. 96
సీ. మేధావి యై విన్కి మిగిలి విద్యలఁ బొల్చు నరుఁడు దొల్బామున గురున కధిక
భక్తుఁ డై తన దైనపాండిత్య మొరులకుఁ గావించు వేడుక గలుగుసుజనుఁ
డభ్యసింపంగ విద్యాయుక్తి లేకుండు నాతఁడు దొల్లి విద్యాధికత్వ
మున గర్వి యై శిష్టజనులకు సభ భంగ మొనరించి కుందఁ జేసినయతండు
తే. భార్యయును బిడ్డలును దాను బహుధనముల
భోగు లై రోగములు లేక పొల్చువార
లమలినాచార పాత్రదానములు సత్య
కరుణలును దొంటిభవమునఁ గలిగినారు. 97
ఆ. ఆలు బిడ్డ లొఱటు లై లేమిఁ గుందుచుఁ, దెవులుచేతఁ బడుచు నవయుజనులు
మున్ను క్రోధలోభముల నాస్తికతఁ బర,పీడనంబు సేసి పేర్చినారు. 98
సీ. కాంతజాత్యంధుండు [1]గన్నులు సెడువాఁడుతనయొప్పు మెఱయుచుఁ దగిలియొరుని
వనితఁ దొల్మేనఁ జూచినవాఁడు కర్ణరోగార్తుండు గటుకవాక్యములఁ దొల్లి
శిష్టు నొప్పించిన కష్టుండు గడుపునఁ దెవు లైనతఁడు పూర్వభవమునందు

1 గడు సుందరుం డయి తన.

గరదుండు గోశ మశ్మరిని శర్కరను బాధితుఁ డగునరుఁ డన్యసతిని గన్న

ఆ. మహిషి గోవుఁ దురగి మదనాతురత మున్ను, గవిసినాఁడు శోషిదివిరియొరువు
లనుభవింపఁ దెచ్చుకొనినమాంసము దొంగి, పుట్టువున హరించినట్టి నీచు 99

ఆ. ఉలుముఁగొన్న వాఁడు దొలుమేన నాఘాత,బంధనముల నొరులఁ బ్రన్నఁదనము
సెఱచినాఁడు పంగు [1]వోఁకవగఁ గాలుసే,విఱిచి సాధుజనులఁ బఱచినాఁడు.

క. పిలకాదుల [2]గంతులచే, నలమటఁ బడువారు బడియ నడిచియు ముష్టిం
జలమునఁ బొడిచియు సాధులఁ, దొలుబామున నొంచినట్టి దుష్టచరిత్రుల్. 101

ఆ. పాదరోగు లకుచిపదముల దేవాల,యములు మెట్టుటయును నసదు వారిఁ
దప్పు లేక త్రొవ్వి తన్నుటయును దొలు, పుట్టునందుఁ గలిగినట్టివారు. 102

చ. జ్వరమున గుల్మపీడ నతిసారమునన్ బలువ్రుందులన్ మహో
దరమున వాత పిత్త కఫదారుణ రోగములన్ నిరంతరా
తురు లగువారు నిర్దయతఁ దొల్లి వినోదము గాఁగ జీవులం
దరమిడి చంపినారు గురుఁ దల్లడపెట్టినవారుఁ బార్వతీ. 103

తే. గూనివాఁడును బిచ్చుకకుంటు[4]గుజ్జు, గొలుచులమ్ముచో [5]గ్రచ్చులుగలిపి సరకు
దూఁచిపెట్టుడుచోటులఁ దూన్కి దరపి, పూర్వభవమునలాభంబుఁ బొందినారు.

సీ. బెఱ్ఱులు దొలుమేన వెఱ్ఱున సాధుజనము మోసపుచ్చి ధనంబు గొన్న
జను లనపత్యులు విను తొల్లి పితృకార్యదూరులు బాలఘాతులును జువ్వె
పోలఁతి నపుంసకుల్ పూర్వభవంబున నెద్దుఁ బట్టినవారు నేమితప్పఁ
బోరయ కుండఁగఁ గోపమునఁ ద్రికచ్ఛేదంబు గావించినారును గామసుఖము

తే. విఘ్నపఱచిన తులువలు విధవ దొంటి
జన్మమునయందు భర్తృవంచన మొనర్చి
ధనము గూర్చిన యదియు మదంబు పేర్చి
నోర్తుమగని హరించిన యుగ్మలియును. 105

తే. [6]ప్రయతులై పుట్టి యేవంపుఁబనులఁ గడుపుఁ
బ్రోచికొనువా రహంకారమునను గర్వ
మానమదదంభములఁ దొల్లి మాన్యజనులఁ
బరిభవించినతుచ్ఛులు పద్మనయన. 106

సీ. దాసత్వ మొంది యదల్పులఁ దిట్టుల నాటులఁ బడుచుండునట్టినీచు
లప్పాటఁ దొలుమేన నతిగర్వులై ప్రల్లదమ్మునఁ బెక్కండ్రఁ దప్పులేక
తిట్టియు నడిచియుఁ దిరిగినవార లాపోలువలపైఁ గృప గలిమి మేలు
ధనికగృహద్వారమునఁ బ్రతిహారి దమ్మాఁగంగ నుండి దైన్యమున దుఃఖ

1 పఱపంగ గాల్సేయి, విఱిచి ; వోఁకవైనఁ గాల్సేయి, విఱిచి. 2 గ్రంతులచే. 3 నొంచి
నారు. 4 గునుకు. 5 గ్రంచులు. 6 పాత్రులై.

తే. పడుజనంబులు భోగైకపరతఁ దొల్లి, మాననీయుల కవసర మీనివారు
రాజదండితుఁ డకృతాపరాధుఁ గ్రూర, దండదూషితుఁ జేసినతండు సూవె. 107

క. విను నష్టసకలధను లగు, జనములు నిక్షేప మిడిన సరకులు పోలుబా
మున మగుడ నీక నెప మిడి, కొనినట్టి యసత్యలోభకుత్సితు లతివా. 108

క. తమబంధులుఁ దాగును నొక్కమరియ తెగటాఱువారు కరుణారహిత
త్వమునఁ బోలుమేన వెడపగ, నమేయనరవధము సేసినట్టిదురాత్ముల్. 109

వ. అనిన యొఱంగించి యీశ్వరుం డీశ్వరితో ని ట్లనియె. 110

సీ. ఇంతి నాచెప్పిన యిప్పాపకర్ము లందఱకును నరకంబు దప్ప దండఁ
బడుపాటు లెల్లను బడి వచ్చి నరు లైన యప్పుడు వారికిల్లునట్టితెఱఁగు
లివి యట్లు గాకయు నెక్కుడు గానిపాపంబుల మానుషభవము గలుగు
[1] నిట్లైన నష్మైన నేకర్మమునఫల మైనను మానవు లనుభవింప

ఆ. రోపి మునులు దేవయోనులు నత్తను,వునన తపముఫలము లనుభవింతు
రనిన దేవి యొఱుఁగ నయ్యె మీఁదయఁ జెక్కు, లర్థములు గృతార్థ నై తిననిరు.

వ. అని వెండియు నద్దేవునితో మనుజు లపరజన్మంబునం గాని కర్మఫలంబు లను
భవింప రంటిరి తప్పుసేసిననరుల నరపతు లిట్టితప్పున కిట్టిదండం బనునిరూపణం
బున దండించెద రని యక్కర్మంబుఫలం బప్పట్టువునన యనుభవించుటగాదె
యనిన గౌరికి గంగాధరుం డి ట్లనియె. 112

సీ. జనపతుల్ దమరాజసంబున దండించినారు [2]గా నొల్లక నరులతప్పు
లకుఁ దగుదండంబు లన వారిఁ బఱుతురు తక్కొరు లెవ్వరుఁ దప్పు సేయ
వెఱచుటకై యట్టి విధి మూఁడు టది పూర్వకర్మంబువలనన కాని యపుడు
గలిగినతప్పునఁ గాదన్న నాదేవి యవనీశదండితుఁ డైననరున

తే. కఫము వాయునో పాయదో యనిన నీశ్వ
రుండు నృపదండితుఁడు యమదండమునను
బడఁడు లేనితప్పున నరుఁ బఱిచినతనిఁ
బఱుప కున్నాతనిని యమబాధ వొందు. 113

వ. అని నిర్దేశించి వెండియు. 114

క. విను తమచేసినకర్మం,బునఫల మెవ్వరికిఁ ద్రోచి పుచ్చఁగ రాదె
ట్లును గుడువక పో దది యన, విని పార్వతి యిట్టు లనియె విభునకుఁ గృష్ణా.

తే. కర్మఫలములు గుడిచినఁ గాని పోవ, వంటి వానిఁ బ్రాయశ్చిత్త మపహరించు
నందు రశ్వమేధంబున నఖిలపాప,ములును జెడు ననఁగా విందు భూతనాథ. 116

వ. అని పలికి యిది యెట్లొకో యనుటయు భవుండు. 117

---

1 నష్టైన నష్మైన నొకర్మములఫల. 2 గా కొల్లక.

ఆ. అతివ కామకృతము లైనకర్మంబుల, ఫలము లనుభవింప వలయు వినుమ
కామకృతము సెడుట గలుగుఁ బ్రాయశ్చిత్త, మాచరింప సంశయంబు వలదు.
క. కావునఁ గుడువక పోలియదు, దేవాసురమునుల కైన దేవీ కర్మో
ద్భావితఫల మీయర్థము, నీ వలవఱపుము భవన్మనీషఁ దిరముగన్. 119
వ. అని చెప్పి యప్పరమేశ్వరుండు వెండియు. 120
క. సుకృతముల నరుఁడు నాకము, నకుఁ జను నవి గొంచెమైన నరుఁడ యగును వా
నికి దివి కేఁగి డిగినయత,నికి మానుషవైభవములు నెఱయం గల్గున్. 121
వ. అని నిర్దేశించి యుద్దేశరూపంబునం గర్మంబుల తెఱం గెఱింగించి యింక నేమి
యడుగ వల తడుగు మనిన నంబిక గర్మకరణంబు జంతువశంబు గ్రహవశం
బునా రెండు తెఱంగులం జెప్పుదు రం దెయ్యది దృఢం బని యడుగుటయు
మృడుం డి ట్లనియె. 122
తే. నాతి విను గ్రహాచారంబు హేతువులుగ
నశుభములు శుభములు నరుఁ డాచరించు
గ్రహము సేయించునే తాన కాక చేత
కొడయుఁ డటు గాన ఫలములు గుడువ వలయు. 123
వ. అనినఁ జావనునది యేమి యని యుమ యడుగ నీశానుం డి ట్లనియె. 124
తే. నిత్యుఁ డాత్ముండు దేహ మనిత్య మతఁడు
ముదిమిఁ దెవులున వికృత మై యది వికలతఁ
బొందుటయు దానిఁ దొఱఁగి తాఁ బోవునట్టి
దశకు మరణ మ న్పేరయ్యెఁ దనులతాంగి. 125
క. జీవుఁడు జీర్ణశరీరముఁ, బో విడిచి నవంబుఁ బొందఁ బుట్టను పేరం
దా వెలయుం దద్దశ జీ, వావలి వర్తించు నిటు [1]గతాగతపర యై. 126
వ. అనిన విని పార్వతి శర్వునితో బాలురు సచ్చుటకును వృద్ధులు పెద్దకాలంబు
బ్రదుకుటకును గారణం బేమి యనుడు నతండు. 127
తే. మేను జీర్ణముగాఁ జేయుఁ గాని మరణ
మొందఁజేయదు విను కాల మెందు నరుని
పూర్వకర్మంబు లాయువుఁ బొదలఁ జేయ
సన్నముగఁ జేయ బ్రదుకును జావుఁ గలుగు. 128
వ. అనిచెప్పిన నాయు వేమిటం బెరుఁగు నెద్దానం దఱుఁగు ననిన విని యుమకు
నుమాపతి యి ట్లనియె. 129

శివుఁడు పార్వతికి నాయుర్వృద్ధిక్షయంబులకుఁ గారణంబులు చెప్పుట.

తే. క్షమయు సత్యంబుఁ గృపయు శౌచమును గురుల
వలనిభక్తియు నాయువు పొలుపు నిచ్చు

---
1 గతాగతపదవిన్.

నలుక బొంకు క్రూరత శుచితాపగమము
గురువిరోధ మాయువుఁ గడుఁ [1]గుందఁ జేయు. 130
తే. తపమునను బ్రహ్మచర్యవ్రతమున హితమి
తాశనమున రసాయనాభ్యాసమునను
వెరుఁగు నాయు వాక్రియలపై నరుఁడు ప్రీతి
గలుగుటయుఁ బూర్వభవకృతకర్మఫలము. 131
క. తనలావున కధిక మయిన, పనిసేయుట [2]యుక్తమును నపథ్యము నగుభో
జనములు హరించు నాయువు, వనిత యవియుఁ బూర్వకర్మవశతన కలుగున్.
వ. మఱియు నొక్కవిశేషంబు సెప్పెద. 133
ఆ. సుకృతు లమరలోక[3]సుచిరవాసులు నిట
డిగి చిరాయువులును నగుదు రితరు
లతిచిరముగ నరకగతు లయి తుది నాయు
వల్ప మగుమనుష్యు లగుట గలుగు. 134
క. నా విని భవాని పురుష,స్త్రీవిధములు రెండు గలవు త్రినయన వానన్
జీవుఁడు వర్తించు తెఱఁగు, నీ వేర్పడఁ జెప్పవే యనియెఁ గంసారి. 135
వ. అనిన విని మహాదేవుండు మహీధరతనయ కిట్లనియె. 136
క. తాత్త్వికము లైనపురుష, స్త్రీత్త్వంబులు లేవు పార్వతీ జీవున కా
తత్త్వమున కహంకృతిఁ గర్తృత్వ మొలసి భావ్యవిధమ మెయిగొనుచుండున్.
వ. అని మఱియును. 138
ఆ. కర్మములకుఁ గర్త గాఁ డాత్మఁ డతని స,త్త్వము రజస్సుఁ దమము వాతపిత్త
కఫము లెట్లు మర్త్యకాయగతము లగు, నట్ల పొందు గర్త లవియ చూవె.
తే. సత్యశౌచదయాదులు సాత్త్వికములు
రమణి లోభసంగాదులు రాజసంబు
లనృతహింసాపరత్వభయాలసత్వ
ధైర్యహానినిద్రాదులు దామసములు. 140
క. ఇవి నానాముఖములఁ బురుషు వికారముఁ బొందఁ జేయుచుం బరఁగును హై
మవతీ కావున సర్వం,బు వినుము గుణకృత్య మిట్టిబోధం బొప్పున్. 141
తే. తన్వి సాత్త్విక రాజస తామసాత్ము
లైనవారలఁ బుణ్యలోకానుభవము
మనుజభావంబు నిరయపీడనముఁ బొందు
మోక్షలక్ష్మి నిర్గుణునకు మునుఁగ మునరు. 142
వ. అని వెండియు. 143

1 గ్రుంగఁ జేయు. 2. యుత్కటము నపథ్యము. 3. సుర చిరవాసులై, యిలకు డిగి చిరాయువులును నగుదు, రతిదురితులు నరక.

సీ. ఎట్టివి కర్మంబు లట్టివ నరులశుభాశుభసంప్రాప్తు లట్లుగాక
పరవిప్రియమున మేల్ వడయుటయునుగల్గుఁ బతిభృత్యతతిఁబటుభర్త్సనముల
శౌజ్ఞ శిష్యులఁ దజ్ఞనోక్తుల వెజ్జు రోగార్తుల నానావిధౌషధముల
నలమటఁ బొందింతు రవ్విధంబుల చేఁత లన్నియు సుకృతంబు లై ఫలించు
ఆ. నని మఱియును జెప్పె నఖిలేంద్రియోపేత, మగు జరాయుజంబు నండజంబు
నువిద చోఁకు నెఱుఁగు నుద్భిజ్జములు స్వేద,జములకదియుఁ జూపుసంభవించు.
క. నరుఁడు జరాయుజములలోఁ, దరుణీ విను ముత్తముఁడు శ్రుతము లేకున్నన్
సరి నతఁడు బశువుఁ గావున, వరిష్ఠ మగునట్టివినికి వలయు నరునకున్. 145
క. ఇరుదెఱఁగు విను తమము శా,ర్వరమును దేహజము శార్వరము దేజస్సం
స్ఫురణమునఁ బాయు శ్రుతమునఁ, బరిహృత మగు దేహజంబు పర్వతపుత్రీ.
ఆ. బ్రహ్మయాతనుంబుఁ బాపుటకై తపో, వ్యాప్తిఁ బడసె శ్రుతులు నంగములును
గాన కార్యములు నకార్యంబులును వానఁ, దెలిసికొనఁగ బుద్ధికలఁక దేఱు.
తే. క్రోధకామాదులైనదుర్గుణములెల్ల, వాయుహతి మేఘపటలంబు వాయుపగిది
శ్రుతముచేఁ బాయు నరులలో సురలకరణి, శ్రుతయుతులు దేజరిల్లుదు రతిశయిల్లి.
తే. శ్రుతమునరునిఁబరిజ్ఞానయుతునిఁ జేయు, [1]వానిసుకృతమల్పమును ననూనఫలము
నిచ్చు నజ్ఞానిసత్కర్మమెంతయైన, నఫలమగుఁ గాన శ్రుతవంతుఁడగుటవలయు.
వ. అని నిర్దేశించి సర్వేశ్వరితో సర్వజ్ఞుం డిట్లనియె. 150
సీ. మృతిఁ బొంది వేగ జన్మించినఁ బూర్వదైహికములన్నియుబుద్ధినెలయువాఁడు
జాతిస్మరుం డనఁ జను నయ్యెఱుక [2]పెద్ధవాఁడు గాఁగాఁ జెడు వనిత వినుము
పుట్టెఱుంగుటకల్మి బోధించుటగు నాస్తికులమును జన్మంబు గలుగుతెఱఁగుఁ
జచ్చిపోమునవారువచ్చి యత్తనువొంది మెలఁగుటొక్కొకచోటఁ గలిగియుండు
తే. నట్టి తెఱఁగు వెంగలు లైనయమునిదూత
లారులఁ జని కొనిపోయినఁ గరుణతోడ
నమ్మహాత్ముండు మగిడి పొమ్మన్న నరుగు
దెంచు టని నీ వెఱుంగు సందియము లేదు. 151

శివుఁడు పార్వతికి స్వప్నాదులతెఱం గెఱింగించుట.

వ. అని తెలిపిన గౌరి కల యనునది యేమి యెఱింగింపవే యనుటయు నతండు 152
ఆ. స్వప్న మనఁగ సుషుప్తజనముమనశ్చేష్ట, యదియుఁగాంచు [3]నాగిననాగతములఁ
గాన కలలు సూచకము లగు భావిశు,భాశుభోదయముల కనుచుఁ జెప్పె. 153
వ. చెప్పిన విని భవాని భవునితోడ. 154
సీ. దైవంబొ కర్మవర్తనము జనంబునుత్సాహంబొ యనిన నతండు దైవ
మోపి కర్మంబు సేయుట లేదు దైవసంకలన ఫలం బిచ్చుఁ గాని వినుము

1 దాన సుకృత మనల్ప మనూనఫలము. 2 పెద్ద వాఁడు. 3 మన మనాగతముల.

దేవి పూర్వకృతంబు దైవనామకమునఁ బరఁగు నప్పటిచేఁతపౌరుషంబు
కృషివోలె నుండుఁ బౌరుషగతి వర్షసద్భావయువు లట్లదైవప్రకార
తే. మెఱుఁగు ఖననమథనముల నెట్లుజలముఁ,జిచ్చుఁబుట్టు నమ్మెయి నరుచేష్టదైవ
యోగమునసిద్ధిఁబొందు నుద్యోగరహితుఁ,డెత్తెఱంగున దైవసమృద్ధిఁబడయు.
క. కావున నుద్యోగంబును, దైవంబును గారణములు దామరసాక్షీ
యేవిధమునఁ గర్మముల ఫలావాప్తికి దీన సంశయము వలదుసుమీ. 156
తే. అనిన నంబిక గర్భంబు నాత్మఁ డెట్లు, సొచ్చు ననవుడు నభవుఁడు సురతబీజ
రక్తదైవముల్ సూవె కారణము లాత్మ,గర్భసంవేశనమునకుఁ గమలనయన.
క. మాయారహితుఁ డహంకా,రాయత్తతఁ జూవె పుట్టు వనుచెఱఁ బడి నా
నాయాసంబులఁ బడు నా, జ్ఞాయుతుఁ డై యాత్మఁ డింత చర్చింపు మదిన్.
సీ. అని చెప్పి దైవరహస్యంబు వినిపింతు విను మని పలికి యి ట్లనియె శివుఁడు
దొల్లి మనుష్యులు దొలుమేనికర్మంబు లెఱుఁగఁగాఁ జాలుట నెల్లవారు
మేలు సేయఁగ ననిమిషలోకమున నధికం బగుసందడి గాఁగ మనుజు
లమరులై పేర్చిన నజుఁడు వేల్పులసంకటము వాయుటకు నుపాయముదలంచి
తే. మానవుల కయ్యెఱుకకల్మిమాన్చి కామ,రోషముల నొలయించిన దోషకృతుల
వారు నరకాదిసమ్మర్దకారు లగుడు, నదియుఁ గా దని చింతించి యనువుగాంచి.
క. సరిగా నా రెండెడలకు, నరులు నానుట గోరి మనమునం గానమియుం
బరలోక విధను శాస్త్రము, వెరవునఁ గనుటయు నొనర్చె విధి వారలకున్.
వ. అనినం బార్వతి పునర్జన్మంబు గలదు లే దనుసంశయంబుతోన పొట్టుపొరలగు
దురు నరులు దాని తెఱంగు నిశ్చయింపవేయనుటయు నంధకారాతి యిట్లనియె.
క. కలదో లేదో యనియెడు, తలపోఁతయ కాని నిశ్చితము గాదు సురా
దులకుఁ బునర్జన్మంబున, కలిమియు లేమియును నరులు గానమి దప్పే. 162
క. కల దది యూరక కానఁగ, నలవియె శ్రుతివాక్యసమితి యర్థంబులపై
నిలిచినశ్రద్ధం గ్రమమునఁ, దెలివొందినఁ గాక యెట్టి ధీమంతులకున్. 163
వ. అనిన విని గౌరి గంగాధరున కి ట్లనియె. 164
క. మృతు లైనవారలు నిరా,కృతు లై యుండుదురు వారిఁ గీనాశభట
ప్రతతి గొని చనుట యాపితృ,పతి శాసించు టవి యెట్టిభంగులు దేవా. 165
వ. అని యడిగిన నద్దేవుం డి ట్లనియె. 166
సీ. తతి యైన మనుజులఁ దనువులు విడిపించి మాయాశరీరసమన్వితులుగ
నొనరించి దూతలు గొనిపోదు రందును ధర్మవర్తుల సుగంధంబు మృదువు
నైనమార్గమున నుధ్యపువారి నిర్బాధసరణిఁ బాపాత్ములఁ బరుసఁదనము
ముటికియుఁ గలపథంబున నడపింతు రిప్పురుసునఁ జని పితృపతికిఁ జూప
ఆ. నతఁడు పుణ్యలోకగతియును మానవ,త్వంబు ఘోరనరకవాసమును వి

ధించి పుచ్చు వారిఁ దెలిచి మన్నించి భర్జించి వరుసతోడఁ బిగురుఁబోఁడి.
వ. అని చెప్పిన నగేంద్రతనయ చంద్రశేఖరునితోడ. 168
క. నరకం బెట్టిది కల్మష, కరులఁ జముఁ డెట్టిభంగిఁ గాఱియఁ బెట్టుఁ
వరదా చెప్పు మనుడు న,ప్పురహరుఁ డి ట్లనియె వృష్ణిపుంగవ ప్రీతిన్. 169
సీ. రౌరవం బనఁగ ధరాస్థలి క్రింద మహారౌరవం బన నవుల దాని
కావల విను కంటకావనం బన నుండుఁ గ్రమవృత్తిఁ బేర్చుదుఃఖములు గలిగి
యగ్నికుండంబు నా నట పంచకష్టంబు నాఁగల వి ట్లున్న నరకతలము
లైదండుఁ బాపక్రియాతారతమ్యంబులూహించి యంతకుండునుపఁ బనుచుఁ
తే. దగినయెడలఁ బాపాత్ములఁ దద్భటాలి
దహనకర్తనబంధనతాడనములఁ
భఱుప వారలఁ గుక్కలు గఱచుఁ గ్రిములు
దొలుచు గ్రద్దలు నొప్పించుఁ దుండనిహతి. 170
వ. మఱియును యమదూత వ్రాతంబు నానావిధవేదనలం బెట్టి దండించుచుండు.
ఉ. అమ్మెయిఁ బాపముల్ వొలియునంతకు దుఃఖము లంది కీటజ
న్మములఁ బక్షియోనులఁ గ్రమంబునఁ బొంది మృగత్వమానుష
త్వముల నొలిఁ బొందుదురు వా రిను మెంతయుఁ గ్రాఁగి కల్మష
త్వమ్ము దొఱంగుమాడ్కి నవతామరసప్రతిమానలోచనా. 172
వ. అనిన విని పార్వతి పాపంబు లనునవి యెట్టివి యెఱింగింపవే యనుటయు
నీశానుం డి ట్లనియె. 173

శివుఁడు పార్వతికి మానస వాచిక కాయికము లను త్రివిధపాపములఁ దెల్పుట.

సీ. మానిని త్రివిధముల్ మానసవాచిక కాయికంబులఁ బాతకంబు లందుఁ
బరధనాపేక్షణ పాపానుమోదధర్మద్వేషముఖములు మానసంబు
లనృతదారుణభాషణాదులు వాచికములు వధంబును బంధమును నభక్ష్య
భక్షణంబును నన్యభామారతము మద్యపానంబు మొద లైనపాపకృతులు
తే. గాయికంబులు విను మధికం బపేయ
పాన మది దుష్కృతంబులలోన నెల్లఁ
బానమున నిందతో వచ్చుఁ బ్రాణగొడ్డ
ములును జేటులు నరకాబ్ధి మునుఁగుటలును. 174
క. లోకము నిర్మర్యాద, త్యాకుల మై చెడదె సజ్జనావలి మధుపా
నాకాంక్ష దొఱఁగ కున్న గు,ణాకల్పా యేమి సేయ దక్కిఁడు నరున్. 175
క. కావున నేవిధమున సుర, సేవింపక యుడుగు టొప్పుఁ జెలువ సకలవ
ర్ణావలికి దానఁ గీర్తి, శ్రీవైభవపుణ్యగతులు సేర్చికొన నగున్. 176
క. అన విని యంబిక సుకృతము, లనునవి యెట్టి వని యడుగ నద్దేవికి ని

ట్లనియెం జంద్రార్ధధరుం, డనుమోదోల్లాసి యగుచు నంబుజనాభా. 177

తే. ఔపరమికాభిధానంబు నంబుజాక్షి
నిరుపకరణాఖ్యమును సోపకరణనామ
కంబు నయి లోకమున సుకృతంబు పరఁగుఁ
ద్రివిధముల వానిఁ దగ వివరింతు వినుము. 178

సీ. ఔపరమిక మనునది పాపవర్జన మకట కానఁగ నేర రజ్ఞజనులు
యత్నంబువలదు వ్యయం బేమియును లేదు పరలోకభీతిఁ బాపములఁ దొఱఁగి
నంతన సుగతిసౌఖ్యం బొడఁగూడెడు నదియు నాత్మాధీన మట్టిదాని
సుకరత్వ మెఱుఁగక చొత్తురు నరకంబు వెరవరుల్ శ్రుతమున వృద్ధయోగ

తే. మునను ధృతికల్మినింద్రియవినియమమున
నది దమకుఁ గలిగింతురు యమ మనంగఁ
బరఁగు నది దాన నాకంబుఁ బడయ వచ్చు.
ననినఁ జెప్పంగ నేల ధర్మాభియుక్తి. 179

ఆ. నిరుపకరణ మనఁగఁ బరఁగు శౌచంబు స,త్యంబు శాంతి దాంతి యార్జవంబు
వ్రతనిరూఢి సముపవాసంబు బ్రహ్మచ,ర్యంబుకల్మి నియమ మంద్రు దాని. 180

సీ. అభ్యంతరంబు బాహ్యము ననఁగా శౌచమిరు దెఱంగై యుండు హృదయసుకృత
మాభ్యంతరము విను మాహారశుద్ధియు నంగశోధనము బాహ్యంబు సత్య
మన్నది గన్నది విన్నది యున్నరూపున నుక్త మగుట యంభోజవదన
శాంతి బుద్ధీంద్రియసన్నివారణ దాంతి కర్మేంద్రియముల యోగ్యప్రవృత్తి

తే. యార్జవము కుటిలుఁడు గామి యగు వ్రతంబు
మంచిపని వూని నడపుట యంచితోప
వాస మశననిగ్రహ మనవద్య మైన
బ్రహ్మచర్యంబు గామునిబారిఁ బడమి. 181

ఆ. నాతి తీర్థసేవనంబును నియమవి,శేష మగుట దానిఁ జెప్ప వలయు
సకలనదులఁ దీర్థసంజ్ఞలు గల వబ్ధి, కరుగునట్టి విచ్చు నధికఫలము. 182

తే. వానియందును మునిపదమాననీయ,దేశములు నబ్ధిసంయోగదేశములును
దెలియ మన్యోన్యసంగమదేశములును, బరమతీర్థంబు లగుఁ బద్మపత్త్రనయన

క. వనధి మహాతీర్థం బం,దును సంయమివరులచేతఁ దొల్లి ప్రియమునం
గొనియాడఁ బడినచోటులు, విను ముత్తమతీర్థములు వివేకాభరణా. 184

క. వెలి శుచి యై మఱి తీర్థం,బులు సొచ్చుట మేలు నియమములు దీర్చి తగం
జెలువడినయెడ దేవార్చన,ములు విప్రార్చన లవశ్యము గృత్యంబుల్. 185

క. చేరువతీర్థముకంటెను, దూరపుఁదీర్థంబు మేలు తోయజవదనా

శారీరాయాసము దత్కారణ మై వేదవాక్యగతి యి ట్లుండున్. 186
క. విను సోపకరణ మనునది, ధనధాన్యాదికసమగ్రతను గృహమేధుల్
గొనియాడు దెలుఁగు దానం,బున వైదికపైతృకాది పుణ్యక్రియలన్. 187
సీ. న్యాయార్జితం బైనయర్థంబు వేదవిత్త్వము శాంతి మొద లగువరగుణములు
గలవిప్రునకుఁ బుణ్యకాలపావనదేశకలితంబు గా భక్తి గలిగి యొగి
మేలిదానము శక్తిమిగులుట శక్తికిఁ దగుట దానికిఁ గడుఁ దగమి యుత్త
మము మధ్యమము నధమము నగు దానవిధానంబు విను మిట్లు దైవికంబుఁ
తే. బైతృకంబును లోనైన పనులఁ దాను, వేడ్కఁ జేయువస్తువుఁ గొనువిప్రుకోర్కి
కనుగుణం బగునదియును నర్థి నిచ్చు, టధికతర మైనఫల మిచ్చు నంబుజాక్షి.
తే. చేయు టంతయు మేలైనఁ జేసి పిదప, వగచినట్టిదానము దనుఁ బొగడికొన్న
దానవిధి నిష్ఫలంబులు గాన రెండు, నుడుగుదాత మహాఫల మొందఁ గాంచు.
వ. అనుటయు దాక్షాయణి దాతవ్యంబు లెయ్యవి సెప్పు మనిన భవుం డి ట్లనియె.

శివుఁడు పార్వతికి దానఫలవిశేషంబుల నెఱింగించుట.

సీ. అన్నంబుఁ దోయంబు నఖిలజంతువులకుఁ బ్రాణముల్ గాన యప్పరమవస్తు
వులు మేలు దాతవ్యములలోన నెల్లను నతిథుల కవి యిచ్చు టమరలోక
చిరమహాసౌఖ్యంబుఁ జేయుఁ గాంచన మగ్ని యగుటఁ దద్దాన మత్యంతపావ
నము సర్వకామప్రదము గోవు సద్ద్విప్రునకు నీగి తద్రోమ నికరసంఖ్య
ఆ. వరుస నాకలోకవాసంబు గావించు, నందుఁ గపిల నిచ్చునాతఁ డిరువ
దొక్కతరమువారి నూర్ధ్వలోకమునకు, ననుపఁ జాలు వికచవనజవదన. 191
క. విను భూమిదానకర్తకు, ననిమిషలోకమున నిలువ నగు సౌఖ్యంబుల్
దనరుచు నుండఁగ నెఱపెం,పున భూమి గలంతకాలమును గిరితనయా. 192
ఆ. భూమి నఖిలమగువిభూతివిశేషజా,తంబు గలుగుఁ గాన తత్ప్రదాన
మెల్లవస్తువులును నిచ్చినయట్లగు, దానఁ బోనిపాపతమము లేదు. 193
క. అతివా కన్నియ నిచ్చినఁ, బితృపతి ముద మందు సురలుఁ బ్రీతు లగుదు రం
చితగతి గర్తకు దొరకొను, నతితేజశ్శ్రీయశస్క మగు నబ్భవమున్. 194
తే. విద్య యిచ్చుట సత్పాత్రవిషయ మైన, నవ్యయానందపదముఁ జేయంగఁ జాలుఁ
దగఁగ దక్షిణ యిచ్చి పేదలకు విద్య, యొనియోగించుటయుఁ దత్సమానకృతియ.
సీ. తిలరాశి యిచ్చినఁ గలుగు నగ్నిష్టోమఫలము వాసోదానఫలము చిరత
రాయువు గొడు గీగి యఖిలపీడలఁ బాపు దాసదాసీజనదానమహిమ
గర్మవిమోక్షంబుఁ గలిగించు దీపదానముఫల మాత్మాతివిమలభావ
మంబుప్రవాహంబు నధిగమింపఁగఁ జేత నిఖిలవ్యసనముల నిస్తరింపఁ
ఆ. జేయుఁ దెరువు లెస్స సేయుట సంతాన, మిచ్చు నౌషధంబు నిచ్చు టెల్ల
తెవులుఁ బాపు సాదుఁ దెరువరికు నీకప, ట్టాఁగుటాఁగుఁ దనుసుఖోదయములు.

వ. అనిన విని యజ్ఞంబుతెఱం గెఱింగింపవే యని పార్వతి ప్రార్థించినం బరమే
శ్వరుం డి ట్లనియె. 197

సీ. విను మింతి వైదికంబును లౌకికంబును నన రెండుదెఱంగులు యజ్ఞవిధులు
వర్ణయోగ్యార్జన వర్ధనాంచితధనధాన్యముల్ గొని దేవతలకుఁ దృప్తి
యగునట్లుగా ఋత్త్వి గర్చన మొప్పఁగాఁ గావించునది వైదికంబు దేవ
తలకు మహోత్సవంబులు సేయుటయు గీతవాద్యనృత్తము లనవద్యములుగ

ఆ. సంఘటించుటయును సద్గంధమాల్యధూ,పప్రదీపభోజ్యభక్ష్యములు స
మాదరంబుతో నివేదించుటయు లౌకి,కంబు రెండు నమరగణహితములు. 198

తే. ధర్మములు దానములును సద్వ్రతచయంబు
సదృశములు గావు వినుము యజ్ఞమున కరయ
యజ్ఞకర్త లోకోత్తరుం డతని కిచ్చు
టతనిచేఁ గొను టధికపుణ్యములు చెలువ. 199

ఉ. మానసకృత్యముల్ సురసమాజ మెఱుంగఁగఁ జాలుఁ గావునన్
మానస మెక్కడేనిఁ జన మంచిగఁ జేసిరయేని యజ్ఞముల్
దానము నాది యైనసుకృతంబులు లగ్గ ఫలింప నీదు త
ద్ధ్యానపరత్వపూతసుకృతంబులకున్ ఫల మిచ్చు మెచ్చుచున్. 200

క. అని చెప్పిన హిమవద్గిరి, తనయ త్రిపురవైరితోడ దైవికవిధు లే
వినఁ గని సంతోషించితి, వినిపింపుము పైతృకంబువిధము వృషాంకా. 201

సీ. అనిన నాసర్వజ్ఞుఁ డద్దేవి కి ట్లను గయ గురుక్షేత్రంబు గంగ యాది
యగుపుణ్యదేశంబు లతిఫలదంబులు మాఘభాద్రపదాఖ్యమాసములు బ
హుళపక్ష మపరాహ్ణ ముగ్మలి యమవస [1]తేరసి నవమాద్య తిథులుఁ దుష్టిఁ
బితృదేవతల కిచ్చుఁ గుతపదౌహిత్రతిలలు నితాంతపవిత్రములు పితృక్రి

తే. యలకు శౌచ మక్రోధ మవ్యగ్రభావ, మర్హములు శుక్లపక్షపూర్వాహ్ణయుగ్మ
దివసజన్మదినములు నిందితము లాజ్య, ముద్గపాయసాపూపముల్ ముఖ్యకోటి.

క. శ్రోత్రియు లరోగు లవికల, గాత్రులు పాత్రములు పైతృకములకు సచ్చా
రిత్రత్వము ముఖ్యంబు స,గోత్రు మృతకళత్రు నన్యకులుఁ గొన రతివా. 203

ఆ. గంధపుష్పమాలికాధూపదీపవ,స్త్రముల నర్చ లిచ్చి తగఁగ భోజ
నములు నిర్వహించి క్రమవృత్తిఁ బిండప్ర,ధానవిధి యొనర్చు టేను మెత్తు.

వ. అని యెఱింగించిన మేనకాత్మజ మృడునితో ని ట్లనియె. 205

క. మృతిఁ బొంది పునర్జన్మము, నతర్క్యగుణజంతుకోటి యప్పుడ పొందుం
బితృపూజన మని యెవ్వరిఁ, కితవుగఁ జేయుదురు దీని నెఱిఁగింపు శివా. 206

ఆ. అనుడు నచట నున్న మునిజను లెల్లను, నగతనూజ నాత్మఁ బొగడి యభవుఁ

---

1 ఇట త్రయోదశికిఁ 'తేరసి' యని రూపమెఱుఁగునది.

డిచ్చునుత్తరంబు నేర్పడ వినువేడ్క, గదుర నుండి రపుడు కంసదమన. 207
సీ. అంబిక కిట్లను హరుఁడు సందేహింపఁ దగునది యిది గుహ్యతమము వినుము
దివిజులట్టుల పితృదేవతలును దేవబృంద ముత్తరదిశఁ బితృచయంబు
దక్షిణదిశ నుండు దక్షప్రజనంబులు వరుసన హవ్యకవ్యంబు లందు
చచ్చినవారికి శ్రాద్ధంబు సేయఁగా నాపితృసంఘంబు హర్ష మొంది
తే. యాయువును శ్రీయుఁ గీర్తియు నాదియైన, యైహికంబులు సుగతియు నాదరమునఁ
గర్త కొసఁగు సురాసుర గరుడయక్ష,తతులకును బూజనీయంబు పితృగణంబు.
వ. అని నిర్దేశించి వెండియు. 209
క. తమతమసారములకుఁ దగఁ, గమలాక్షీ చేయుదానకల్పనలవిశే
షము నొక్కరూప యగుఁ దత్ప్రమాణరూపణము సేసి పలికెదఁ దెలియన్.
క. విను మొకకుంచెఁడుధాన్యము, దన కాయతి గల్గునతఁడు దాని నొసఁగినఁ
ధనకోటి గల్గువాఁ డ, ద్ధన మొసఁగిన నొక్కరూప తత్తత్ఫలముల్. 211
క. పరుషత్వము లేక కంతఃకరణంబున శుద్ధి సాలఁ గలిగి ప్రియము పొం
పిరివోవఁ జేత దానము, పరమోత్కృష్టంబు పద్మపత్త్రనిభాక్షీ. 212
క అని చెప్పి కొన్నిధర్మము, లనఘా యెఱిఁగింతు నీకు నవధానముతో
వినుమని పలికి శివుం డి, ట్లను విశదము గాఁగఁ గూర్చి యంబుజనాభా. 213
చ. తెవుళులు గొన్నవారి కవి దీఱుట కౌషధ మీగి దుర్గతుల్
దవులుజనాలిఁ బ్రోపు సుపథంబుగఁ దైర్థికకోటి నన్ను బాం
ధవరహితత్వదీనశవదాహము దుఃఖితు లైనవారిఁ దే
ర్ప వెరవు నోర్పుఁ గల్మియును బ్రస్తుతి కెక్కినమేటిధర్మముల్. 214
వ. అని పలికినఁ బార్వతీదేవి పరమప్రియంబు నొంది. 215

శివుఁడు పార్వతికి ధర్మవిశేషంబుల తెఱంగెఱిఁగించుట.

సీ. ధర్మంబు నానావిధంబులఁ బరఁగు నం ద్రవి యెఱిఁగింపవే యనుడు హరుఁడు
వితతంబు లగుశ్రుతిస్మృతులచేఁ జెప్పఁగాఁ బడినతెఱంగులు పడఁతి వినుము
జాతిధర్మములు దేశజధర్మములు గులధర్మంబులును గణధర్మములును
గాయంబువికృతులఁ గాలపర్యయముల వచ్చునాపద్ధర్మవర్తనములుఁ
ఆ. గాఁగ నిట్టు ధర్మగతు లైదు గల వని, చెప్పుటయును గౌరి శివునితోడఁ
బుణ్యలోకకలితభోగంబు లెట్లుండు, ననిన నిట్టు లనియె హరుఁడు కృష్ణ. 216
సీ. ఎల్లపుష్పంబులు నెక్కాలమును దద్ద విలసిల్లుఁ గల్పకవృక్షజనిత
మనులేప మాహార మమృత మంబరములు నిత్యామలినములు నిరుపమాన
భంగిదీప్తంబు లాభరణముల్ వాన రమించుచు నన్యోన్యమిత్త్రభావ
మొప్పంగ మేనుల యొప్పును మనముల మార్దవంబును గుణమాన్యతలును
తే. గలిగి పురుషులుఁ గాంతలుఁ గామహర్ష,లీల లెసఁగఁ గ్రోధాదులు లేక రుజయు

జరయు నెఱుఁగక నలిఁ జరింతురు దినంబు, నందు సంతతనిర్భరానందమొంద.
వ. అనిన విని హైమవతి సుగతిదుర్గతులకుం జనం గలవారిం జూచి వీరిట్టివా రని నిశ్చయింప వచ్చుట రామి యెఱింగింపు మనవుడు మృడుండు విను మని యి ట్లనియె. 218
చ. జనులకుఁ గీడు రోయక యజస్రము ధర్మరతిం జరించి స
జ్జనగురుపూజనంబులును సత్యహితోక్తులు దీనపోషణం
బును నతిథిప్రియత్వమును భూరిదయార్ద్రతయుం గలట్టివా
రనిమిషలోకగాము లని యాత్మ నెఱుంగుము మేనకాత్మజా. 219
చ. [1]పరుసనిపల్కు బొంకు లగు పల్కులు నన్యధనాభిలాషముం
బరవనితావిలోలతయు బాంధవసజ్జనవిప్రియంబు దు
శ్చరితులతోడిమైత్రియును సంతతధర్మరతాభ్యసూయయుం
గరనిభయాన ఘోరనరకంబునకేఁగెడివారిచిహ్నముల్. 220
క. అని చెప్పిన విని హిమగిరితనయ వృషధ్వజునితోడ ధర్మంబులు పె
క్కనుపమమూర్తీ పరమం, బనఁ జాలెడుధర్మ మెద్ది యన్నిటిలోనన్. 221
వ. చెప్పు మనిన నప్పరమేశ్వరుం డి ట్లనియె. 222
క. రమణీ వర్గత్రయధర్మము లిచ్చు సుఖములు దుఃఖమయము లచిరముల్
గమనాగమకరములు నిత్యమహాసౌఖ్యంబు మోక్షధర్మం బిచ్చున్. 223
సీ. కావున విను త్రివర్గంబుకంటెను మేలు దలపోయ మోక్షంబు దానిఁ బడయు
తెఱఁ గెఱింగించెదఁ [2]దెఱవ గృహస్థధర్మంబున నిల్చి ఋణంబు లెల్లఁ
బాచి వనమునకుఁ బరమశాంతత నేఁగి సద్గురుముఖమున సాంఖ్యయోగ
విదుఁ డగునది పంచవింశతి జ్ఞానంబు సాంఖ్యంబు ధర్మనిశ్చలత యోగ
తే. మాసమాచారయుగళ మేకాధికరణ, మస్ఖలితముగ మది నది యలవరించి
ధ్యానపరుఁడయి శీతోష్ణ హర్ష శోక, ముఖము లగువివిధద్వంద్వములఁదొలంగి.
ఉ. శౌచము బ్రహ్మచర్యమును శాంతియు లఘ్వశనంబునై [3]యిళం
జూచుచు నంతరాత్మునెడ సొచ్చినవిఘ్నవిశేషముల్ ధృతిం
దోఁచుచు. భక్తియుక్తికి గురుండు ప్రమోదమయుండు గాఁగఁ ద
ద్గోచరతం జరింపఁగ నకుంఠితమోక్షసుఖంబు సొప్పడున్. 225
తే. అది సదాభ్యాసకలన నత్యంతనిర్మలంబు నవ్యయమును నచలంబు ఘనము
నై జరావ్యాధిమరణజన్మాదిదుఃఖ, బహుళసంసారచక్రంబుఁ బాప నేర్చు. 226
వ. అని యుపదేశించి వెండియు 227
క. విను సంసారమునకు విసు, వనిమర్త్యుఁడు శోకమోహవశగతుఁడై మో
క్షనిరూఢిఁ బడయ నేరఁడు, మనము విరక్తముగ విసివి మఱి ముక్తి గనున్.
వ. అట్టిదశ చింతావివర్జనంబునను భూతాస్థిరత్వజ్ఞానంబునను దృష్టారాహిత్యం

1 పరుసఁదనంబు. 2 దేవిగృహస్థ. 3 మదిం, జూచుచు,

బునను గాని కలుగదు గావున వానిభంగులు ప్రకటించెద. 229

సీ. ధనములు సెడిన బాంధవులు సచ్చినఁ దదీయములగుగుణములయందు మనసు
వెట్టకయున్నది యొట్టన్న వగచినఁ దాపంబు వొందుట దక్క నొందు
గలుగునే సుఖము దుఃఖంబును దోడివ యవి మార్చివచ్చుచు నరుగుచుండుఁ
గేవలసుఖము లే దావాసవున్కైనఁ జేటు దృశ్యములకు సిద్ధ మగుట
తే. మున్న కని యున్నవగ చిత్తమున జనింప, దరయఁగీడు పరిగ్రహ మది సమగ్ర
మైనతఁడు పొత్తినూలి ప్రువ్వట్ల తాన, తనకు బంధంబుగావించికొనులతాంగి.

ఆ. విను ధనార్జనంబు ధనరక్షణంబు ధ, నవ్యయంబు ధనవినాశనముఁ బ్ర
గాఢదుఃఖదములు గావున దుఃఖభా, జనము ధనము గాల్పు మనఁగవలయు.

క. రమణీ తృష్ణాసమదుః, ఖమును బరిత్యాగసమసుఖముఁ గలవే కా
యము ముదిసిన ముదియదు ప్రా, ణముగొనిపోఁజాలుతెవు లనం జనుఁదృష్ణన్.

క. కాములు భోగములఁ దెగు, నే మెలఁతుక నేత నాఱునే చిచ్చు ధృతిం
గామములఁ దొఱఁగుసౌఖ్యము, నేమెయిసౌఖ్యములుఁ బోలునేయరయంగన్.

క. విచ్చలవిడి నింద్రియముల, నెచ్చటి కైనను జనంగ నిచ్చిన నరకం
బచ్చుపలుచుఁ గుదియించినఁ, దెచ్చుసుగతి నరున కది సతీమౌళిమణీ. 234

తే. కామరసమున నతితృష్ణుఁ డై మనుష్యుఁ, డర్థతృష్ణాపరీతాంతరంగుఁ డైన
గొఱియనడవిలోని త్తైదుకోలుపులియుఁ, బోలె మృత్యువాతనిఁగొనిపోవు దేవి.

వ. అని పలికి రాజమృత్యువులఁ ద్రోవం జాలుమే లెయ్యది యంటేనిఁ జెప్పెద
నాకర్ణింపు మనుపలుకు వలికి యి ట్లనియె. 236

తే. ధనములును దానములుఁ దపోధనము వాజి, పేయరాజసూయంబులు వేయునోపి
చేయుటలుగావు మోక్షదర్శిత్వ మొకఁడ, మందుజరకుమృత్యువునకునిందువదన.

తే. జాములును దివసములు మాసములు నేండ్లు
నైనకాల మాయువుఁ గొని యరుగు చుండు
నెల్లి సేయుపనులు నేఁడ యింతి మా పొ
నర్చుపని రేప చేయుట నామతంబు. 238

తే. మేలు గడు వేగచేయరు కాలపాశ, బద్ధు లై యేమఱుటఁ జేసి పడఁతి మనుజు
లింతయొఱుఁగుటసంసారమెడలఁ ద్రోచు, నట్టివిసువుటఁ బుట్టించునది హితంబు.

వ. ఇవ్విధంబున. 240

క. ఈతెరువు లాదరింపఁగఁ, జేతోగతికిని విమర్శసిద్ధి యొదవుఁ ద
జ్జాత విరక్తియు ముక్తికి, నాతెరువ సమీపవర్తి యచలేంద్రసుతా. 241

క. వైరాగ్యంబు ప్రశాంతికిఁ, గారణము ప్రశాంతి ముక్తిఁ గను మోక్షానం
దారాముఁ జరామృత్యువు, లేరూపునఁ జేర నేర విద్ధచరిత్రా. 242

క. అని చెప్పి మఱియు శివుఁ డి, ట్లను హిమగిరిసుతకు సాంఖ్య మమలినహృదయా

వినుము వివరించెద సంస్కృతి, యనురోగంబునకు వైద్య మది యరయంగన్. 243

—శివుఁడు పార్వతికి సాంఖ్యప్రకారంబు దెలుపుట.—

ఆ. జ్ఞానమున విముక్తి సాంఖ్యులు వడయుదు, రరసిచూడఁగా నిరర్థకంబు
ఘోరతరము సంద్రు, శారీర మైనతపంబుఁ బంచవింశభజన మూఁది. 244

సీ. ప్రకృతి కవ్యక్తనామకమును గల దందు మహదహంకారతన్మాత్రలును మ
నమునింద్రియములుభూతములు జన్యములుగా నోలిన యిరువదినాలుగయ్యెఁ
బంచవింశకతత్త్వభావితక్షేత్ర మా తత్త్వసంతానంబు సత్త్వమును ర
జస్సుఁ దమస్సు నాఁ జనునిజగుణములఁ బ్రకృతిదాఁగరణరూపములు గాఁగఁ

ఆ. గొని సృజించు లోకకోటి నయ్యవ్యక్త, మణువు నిత్య మేక మక్రియం బ
హైతుకంబు చక్షురాదుల కగ్రాహ్య, మది ప్రధాన మనఁగ నతిశయిల్లు. 245

తే. సౌఖ్యతుష్టిప్రకాశముల్ సాత్త్వికములు
మోదఖేదాదికద్వంద్వములు లతాంగి
రాజసము లప్రకాశసంత్రాసమోహ
ములును దంద్రయుఁ దామసములుగ నెఱుఁగు. 246

క. ధృతివిజ్ఞానశ్రద్ధలు, నతివ యసమ్మోహమును దయయు హర్షము నం
చితసత్త్వవృద్ధిఁ బరివర్ధితంబు లగుసత్త్వ మరుగఁ దెరలుం దారున్. 247

తే. క్రోధలోభకామానృతద్రోహచింత, తాపములకు రజోభివర్ధనము వృద్ధిఁ
జేయు వానికి నెల్ల సంక్షీణభావ, మావహిల్లు రజఃక్షయ మావహిల్ల. 248

తే. సంశయంబు విషాదంబు జడతనిద్ర, విను తమస్సువర్ధింపఁగాఁ బెనుపు నొందు
నది విహీనతఁ బొందిన నవియు హీన, భావ మొందు వికస్వరపద్మనయన. 249

సీ. ఒక్కఁ డొక్కనిచేత నెక్కుచుఁ దఱుగుచుఁ ద్రిగుణంబులును బ్రవర్తించు వీని
జనితంబు లగుప్రీతిసంతాపమోహాదు లొదవినఁ దత్తద్గుణోదయములఁ
గని యుపేక్షించుచు [1]మనము నూనఁగ నీమి కార్యంబు ధర్మార్థకామములకు
నమర మనుష్యతి[2]ర్యగ్జనములకు మూలముల్ సత్త్వాదు లోలి నెఱుఁగు

తే. బుద్ధి యనఁగ మహత్తత్త్వమునకు నామ
మది వివేకవిజ్ఞానచిహ్నంబు భూత
జని యహంకారమునకు లక్షణ మహంక
రణము దొఱఁగుట మోక్షకారణము దేవి. 250

ఆ. అన్నియింద్రియములనడరింప మగుడఁ జేయంగ మనసు సాలునవియునదియు.
భూతతద్వికారములును దేహము దద,న్యుండు దానఁ బరఁగియుండు దేహి.

క. విను దేహియు దేహము వే, అనునిశ్చయదృష్టి గల్గు నాతఁడు సాలుక
మనసు మగిడింప నది ని,ర్మనస్కతఁ బొనర్చి మోక్షమార్గముఁ జూపున్. 252

వ. అప్పుడు ప్రకృతిం దొఱంగి పంచవింశకుండు వెలుంగు నాతత్త్వంబు పరమ

1 మనమున నూనంగఁ గార్యంబు. 2 ర్యగ్జంతువులకును.

హంసుం డనం బరఁగుఁ దద్విజ్ఞానంబు శాంతిసాధ్యంబును బరమశాంతిప్రదం
బు నై యుండు. 253

మ. రసగంధాదిగుణాలి లేమి నవికారత్వంబునన్ సర్వసం
వసనవ్యాప్తి నణుత్వభంగిని మహత్త్వస్ఫూర్తిఁ జతుగప్రభృ
త్యసమాలంబితఁ దేజరిల్లు పరమాత్మాఖ్యంబు షడ్వింశకం
బు సమత్వంబునఁ జూచు శాంతుఁ డతివా పొందున్ విమోక్షస్థితిన్. 254

వ. ఇది కపిలాదిపరమర్షి సేవితం బైనసాంఖ్యధర్మంబు యోగప్రకారంబు వివరించెద.

సీ. విను మింద్రియంబులు మనసును బుద్ధియు నాత్ముండు నొక్కటియగుటఁగాన్పు
యోగపరిజ్ఞాన.ముగ్గలి యగ్నిసమారాధనంబును నధికవాగ్వి
వర్జనంబును సత్త్వవత్త్వంబు దానాధ్యయనములు శౌచసత్యములుఁ బాప
ములఁ బాపుఁ బాపనిర్ముక్తుఁడై మఱియోగమాచరింపఁగ యోగ్యుఁడగునరుండు

తే. మనసు పట్టుట ముఖ్యపుటనువు దాని
కామిషము గాలగాని కెట్లట్ల శుచియు
నజనమును నగుచోట మృద్వాసనమునఁ
గాయమున కార్జవముభంగి గలుగ నుండి. 256

క. మనమున నైదింద్రియములు, ననిచి మనం బాత్మ నల్ల నొదిఁగింపఁగ నె
క్కొని ప్రాణంబు నపానం, బును వశ్యత నిలుచు యోగమునసిద్ధికి నై. 257

తే. అవహితుం డయి తద్దశ యనుభవింపఁ, గా నపానమిశ్రప్రాణగతికి మూర్ధ
మతివ యమ్మెయి నెలవగునతఁడ చూవె, జీవుఁ డనఁ బరమాత్ముండునా వెలుంగు.

వ. అని వెండియు. 259

ఉ. ప్రాణు నపానునందును నపానునిఁ బ్రాణునియందు నిల్పి ని
ర్వాణము గోరి చిత్తము దిరంబుగఁ బట్టఁగఁ బ్రాణసంయమా
క్షీణత దేహమధ్యశిఖిఁ జిమ్ముఁగఁ దత్త్రయ మొంది మూర్ధపా
రీణతఁ గోర్కి సల్పు నపరిచ్యుతిఁ దద్గతుఁ డైనయోగికిన్. 260

వ. అని చెప్పి వెండియు. 261

చ. అలసతయున్ విచిత్తతయు నత్యశనాదరణంబు రోగముం
గలయును లోభమున్ భయముఁ గామముఁ గ్రోధము లౌల్యమున్ విరో
ధులు విను యోగసేవకు నదుష్టతఁ బేర్చిన యోగ మిచ్చుసి
ద్ధు లెనిమిదింట నప్రతిహతుం డయి యోగి చరించు నెల్లెడన్. 262

ఆ. నిద్ర పెంపు నిద్రనిగ్రహించుటయును, గొలఁది మీఱకుడుపుఁగుడువమియును
యోగి కొప్ప నతఁడు యుక్తవర్తనుఁ డైన, నువిద దుఃఖహారియోగమొందు.

వ. ఇట్టిది యోగధర్మం బనిన నంబిక సాంఖ్యయోగశ్రవణంబునఁ బరిజ్ఞాతపరమార్థ
నైతి భవదీయసాయుజ్యంబు భక్తు లెట్టిపరిచర్యం బడయుదు రెఱింగింపవే యని
యడిగిన మృడుండు మృడాని కిట్లనియె. 264

శివుఁడు పార్వతికి నాత్మసాయుజ్యప్రాప్తిసాధనంబులు దెలుపుట.

క. విను మనిచింత్యుఁడ సురలకు, మునులకు నేనియును యోగమును సాంఖ్యమునా
యొనరించినయది యీశుఁడ, సనాతనుఁడ నవ్యయుండ సత్యాత్ముండన్. 265

క. ఏను బ్రసన్నుఁడ నైనం, గానిది లే దర్చకులకుఁ గావున మత్ప్రి
ధ్యానస్తుతివందనముఖ, నానాభజనముల వలయు నైష్ఠికత శివా. 266

ఆ. నాలు గాశ్రమముల నలువురు విప్రుల, కతివ పాశుపతమహావ్రతంబు
తెఱఁగు లేను దొల్లి దెలిపితి శిష్యప్ర,శిష్యసరణి నది ప్రసిద్ధ మయ్యె. 267

క. మంగళరత్నాశుచితా, లింగార్చనయోగ్యతలు ఫలించుటకై భూ
తిం గావించితిఁ దల్లి,ప్తాంగులును గపాలధరులు నై శాంతిమెయిన్. 268

తే. బ్రహ్మచర్య [1]భిక్షాశనపరత గలిగి, జటితయొండె ముండితయొండె సంభరించి
మనసు నాయంద తిరముగా నునిచి యొండు, వస్తువులదెస నొల్లమి వర్తిలంగ.

క. చరియించుభక్తజనులకుఁ, బరమానందైకతానుభవ మొసఁగుదు న
వ్వేరవున మత్సాయుజ్యము, దొరకొను వారలకు వికచతోయజవదనా. 270

వ. ఇది సాయుజ్యావాప్తిప్రకారం బని చెప్పి వెండియు. 271

క. శివలింగస్థాపనముఁ ద్రి,భువనములం బరమహితము పొంటం గరుణా
ధవళాక్షీ చేసితిం ద,త్ప్రవిమలలింగమున నన్ను భావించు టుఱున్. 272

చ. కలమెయిఁ బాల నేత నుదకంబులనేని వరాభిషేకమం
గళము నొనర్చి భక్తిరతి గంధము మాల్యము ధూపదీపసం
కలనములుఁ నివేద్యమును గాఢసమర్పణమొందఁ జేసి [2]లిం
గలసితమూర్తియందు ననుఁ గాంచి భజించిన ముక్తి సేకుఱున్. 273

క. అని పలికి నీవు దేవాం,గన లాదిగఁ గలత్రిలోక కాంతలకును మ్రొ
క్కనకుం బాత్రం బగుపద, వనజంబులు గల్గి యొప్పు వరసతివి శివా. 274

క. చతురవు వివేకవిభవో,న్నతచిత్తవు వ్రతవిధాననైష్ఠికతాసం
యుతమతివి లౌకికజ్ఞా,నితామహిమసహజమతి వనిందిత వరయన్. 275

క. కావునఁ గాంతాధర్మము, నీవలనం దెలియువేడ్క నెమ్మనమున నా
కావిర్భవించెఁ జెప్పం,గా వలయును దాని వికచకమలదళాక్షీ. 276

ఆ. అనిన సిగ్గుతోడి యలఁతినవ్వొలసిన, చెన్ను మొగము వింత చెలువు దాల్ప
వాంచి యొత్తి గౌరి వరునితో నిట్లను, నేను మీకుఁ దెల్ప నెంతదాన 277

క. వినను మీ రడిగిన మ,న్మానసబోధంబుకొలఁది మగువలతెఱఁగుల్
పూని వినిపింప కుండుట, దానతగదు గాన చెప్పెదను సర్వజ్ఞా. 278

క. అని పలికి మఱియు నిట్లను, నను నెప్పుడుఁ బాయ కుండు నదు లెల్లను న
వ్వనితలతోడ సమాలో,చన మొనరించి మఱి చెప్పఁ జను నిత్తెఱఁగున్. 279

వ. అని విన్నవించి గంగ యమున గోదావరి కౌశికి కావేరి కృష్ణవేణి పెన్న నర్మద

1 భిక్షాటనఁ. 2 లిం,గలలితమూర్తి.

బాహుద రేవ తమస మొదలైననదులు మున్న తనతోడన వచ్చి యున్న
నన్నాతుల గుఱించి యీశానుం డిట్లడిగెదు నెట్లు సెప్పుద మనినగంగాదేవి
నీకంటె నే మెఱుంగుదుమె నీ వెఱింగిన తెఱంగున నంగనాధర్మం బెఱింగించి
పతిం బ్రీతునిం జేయు మేము భవదీయవాగమృతంబు వీనుల నినిచెద మనుట
యుం బార్వతి ప్రసన్నచిత్తయై వల్లభువదనంబునం జూడ్కి నిలిపి. 280

క. దేవా నీదుప్రసాద, శ్రీవచ్చినయొఱుక సుందరీవిధము భవ
ద్భావంబునకుం బ్రియంబు గ, సేవాధర్మంబుం దెలియం జెప్పెద ననియెన్.

తే. అనినవినిసురల్ మునులు ప్రియంబుం బొంది, రమరగంధర్వసిద్ధసాధ్యాంగనాజ
నంబు వినువేడ్క వచ్చి యన్నలినవదన, వెనుకదెస నుండె దేవకీతనయయపుడు.

వ. అని చెప్పి యప్పురుషోత్తమువీనులు వికసిల్లు చుండ నారదుం డిట్లనియె. 283

పార్వతి శివునకుం బతివ్రతాధర్మంబులతెఱంగెఱింగించుట.

క. వనితలుం బురుషులుం బ్రియమునం, దను వినుతింపంగ శైలతనయ సమాక
ర్ణనకౌతుకి యగునీశా, నునితో మృదురీతి నిట్లనుం గమలేశా. 284

సీ. ఋతుమతి గాక శుద్ధతయుం గల్గినయింతి
కన్య దత్పరిణయకరణమునకు
నొడయులు విను తల్లియును దండ్రియును దండ్రి
తోంబుట్టినతండు మాతులుండు సోద
రుండును యోగ్యవరునిం జూచి వారిలో
నెవ్వరైనను బ్రీతి నిచ్చువారు
పతి యంతనుండియుం బ్రభువు దానికి నట్లు
గావున నాతండ దైవ మనుచు

తే. నతనిమతమూంది దేవతాపితృసమర్చ, నములు నతిథిపూజనముసన్మతిసమాచ
రించుచును బతిహితము వాటించినడపు, సతిపతివ్రతయిహాపరసౌఖ్యమహిత.

వ. ఏతద్విషయం బయినయొక్కనిదర్శనం బవధరింపుము. 286

సీ. బ్రాహ్మణుం డొకనికి భార్య లిద్దరు గల రం దొకభామిని యతనిహితము
నడపెడునవధానమెడలి యాతండు వంపకయుం దాన సురపితృకార్యపరత
నడచుం దక్కటియింతి నాథుంబాటించుచుం దన్మతంబునం జేయుధర్మవిధులు
వారు మువ్వురు విధివశమున నొక్కట మృతిం బొంది రాపతివ్రత వరుండు

తే. సనినసుగతికిం జనెం బెరవనిత జముండు
నీకుం బోలేదు మరలుము నీశరీర
మునకు ననిని యాంగె నది శోకమునసబాష్ప
యైనం గన్గొని యతండు దయార్ద్రుం డగుచు. 287

క. పతిమతము గొనక ధర్మము, నతివ నడపు టొప్పదింక నైనను బతికిన్

హితము లగువానిఁ జేసిన, నతనిఁ గలయు దనినఁ జనియె నదియునుమరలన్.
వ. కావునం బతికి ననువ్రత యగుట గృహిణికి ధర్మం బని పలికి వెండియు. 289
క. లలన యిలువాడి నాథుఁడు, వలచినచవివంటకము లు వండి యిడి తనుం
గలయఁ దలంచిన మెయికొని, యెలమిం గైసేసి హృదయ మిావలయు శివా.
తే. పనులయెడ మాఱు పలుకక యనవధానుఁ, డైనపతిఁ దలఁపించి ధర్మార్థకలిత
కృతులునడపుచు సవతి గల్గినను బోరి,తపంబులే కొక్కటై యున్కిదగవు సతికి.
క. సవతాలికిఁ బతి వలచిన, నవ్వఁ గా కని యతనియిచ్చ కనురూపముగాఁ
దివిరి నడచుసతి దైవము, శివ యది దగు నెల్లజనముచే మ్రొక్కు గొనన్.
క. తనచేతికి నిచ్చినవ,స్తునికాయము [1]నిల్లురువున చొప్పున మగుడం
గొన వచ్చి భార్య పతి దె, మ్మనినప్పుడ యిచ్చు టొప్పున కపటవృత్తిన్. 293
క. పతి దనకు నేమి యిచ్చిన, నతిముదమునఁ బొంద వలయు నాత్మజుఁ డైనన్
మతిఁ గొంకక యేకాంత,స్థితి నేకాసనత నున్కి సెట్ట ప్రమదకున్. 294
క. ధని యధనుఁడు రూపసి యె,ప్పనిపాఁ డవేవికి మూఢ భావుఁ డరోగుం
డనుగతరోగుఁ డనక యం,గన పతిఁ బాటింప వలయుఁ గామధ్వంసీ. 295
క. బలి భిక్షము గడప కిడ, న్వలయును దేవపితృపూజనంబుల కాలం
బులఁ బతి శుభ మందుటఁ ద, త్ఫలంబు గాఁ గోరు టొప్పిదము సతికి శివా.
క. గతి పతియ చువ్వె భార్యకు, నతనిఁ గడచినట్టిసత్పరాయణము గృపా
యుత కలదే కావునఁ దా, నతనికి భక్తియగు టిచ్చు నఖిలశుభంబుల్. 297
వ. అని చెప్పి యప్పరమేశ్వరునకుం బార్వతి భార్యలయధర్మంబులు వివరించు
నది రై యి ట్లనియె. 298

పార్వతి శివునకుఁ బతివ్రతకనర్హంబు లగుధర్మములఁ దెలుపుట.

సీ. పరమేశ యాసురి పైశాచి రాక్షసి
యనుపేళ్లగల వధర్మాంగనలకు
వ్యభిచారతత్పరత్వంబు వారికి నెల్ల
గల [2]దసురాంశజ క్రౌర్యనిరత
దనయిచ్చఁ బొలియించు ధనధాన్యములు చల
హృదయ భోగపరాత్మ యార్తి గలదు
పైశాచి క్రోధన భర్తృపుత్త్రులయందు
నిస్స్నేహ గృహకార్య నిపుణ గాదు
తే. కలహశీల రాక్షసి సయికంబులేదు, బొంకు వల్కు నెప్పుడు నిద్రవోవు పీత
లజ్జ యిందఱు నాథుకులంబువారి, దురిత మొందించి పోదురు నరకమునకు
ఆ. ఎఱుక గలిగి పిదప నేనియుఁ బతిభక్తి, గలిగి ధర్మమోపి సలిపి శాంతి
గలిగి యున్న మున్ను గలపాపములు వాసి, పురుషుతోడ దివికి బోవఁగంద్రు.

---

1 నిల్లడమున చప్పున. 2 దాసురాంగన క్రౌర్య.

ఆ. అట్లుఁ గాక పతుల యంతిసమయంబు, నందుఁ జింతఁ దక్కి యనుమరణము
సేసిరేని సుగతి సిద్ధించుఁ బతిసమేతంబు గాఁగ నన్నితంబినులకు. 301

క. ద్విజభామినికి సధర్మము, ప్రజఁ గాంచినపిదప నయ్యపత్యము శోకో
ద్విజితయుఁ బతిభక్తయు నై, త్యజించి యనుమరణనియత యగుటమహేశా.

క. అని చెప్పి గౌరి పతి కి, ట్లను నాదగుచాపలమున నఖిలేశ్వర నీ
వినిపించితి నేఁ గొన్నివచనముల నీతప్పు నాకు సైఁపుము కరుణన్. 303

క. అని సిగ్గునఁ జెన్నగు నా, నన మించుక వాంచి యొత్తు నగతనయ శివుం
డును మునులును మునిపత్నులు, వినుతించిరి మధురవాక్యవిభవం బెసఁగన్.

క. సురగంధర్వఖచరకిన్నరకింపురుషోరగాది నారీజనముల్
పరమప్రీతిని బొగడిరి, పరమేశ్వరి నెలుఁగు లడరఁ బంకజనాభా. 305

క. అని చెప్పి నారదుం డిట్లను నగ్గోవిందుతోడ నప్పుడు ప్రియమా
ననమునఁ బొదలఁగఁ బార్వతిఁ గనుఁగొని సర్వేశ్వరుండు గారవ మొప్పన్.

క. నానీసంవాదము శుచి, యై నైష్ఠికజనుల కెవ్వఁ డాదర మెసఁగం
గా నలినాక్షీ చెప్పును, వానికి నిత్యామరత్వవైభవ మొదవున్. 307

క. మనసంవాదం బెవ్వరు, వినిరి నియతి సజ్జనులకు విభవముఁ దేజం
బును గీర్తియు నాయువు శ్రీయును నారోగ్యంబుఁ గల్గు నుత్పలనయనా. 308

క. అని నిర్దేశించి శివుఁడు, సనియె శివయుఁ గొలువుతోన చనె నిద్దెసకుం
జని రన వశమే యద్భుత, మనిరూప్యం బప్రతర్క్యమది శ్రీరమణా. 309

క. అని పలికి నారదుఁడు నా, వినినకనినయద్భుతంబు వినిపించితి నీ
కనియెం గృష్ణుని సభ్యుల, మనంబు లానందపూర మగ్నము లయ్యెన్. 310

వ. అని యిట్లు భీష్ముం డుమామహేశ్వరసంవాదం బనుపుణ్యకథ సెప్పిన ధర్మ
తనయుండు సోదరసహితంబుగాఁ బ్రమోదరసభరితుం డై. 311

భీష్ముఁడు ధర్మజునకుఁ బరప్రాప్తి హేతుభూతం బగుజపవిశేషంబు దెలుపుట.

సీ. అతనికిఁ బ్రణమిల్లి యనఘ పరప్రాప్తి యెద్దాన సమకూరు నెఱుఁగఁ జెప్పు
మనిన నతండు నారాయణధ్యానపూజాస్తుతితత్కథాశ్రవణనిరతి
యమ్మేలు గావించు నధిప విద్వజ్జన సంరక్షణము గల్మషములఁ బాపు
వేశ్యయొక్కతె దొల్లి విద్వాంసు నొకరిని మ్రొచ్చని తలవరుల్ మోదఁ జూచి
తే. యితఁడు మావాఁడు మీరిది యేటి కాగడంబు సేసెద రని మోక్షణంబు సేసి
యా సుకృతమున బ్రాహ్మణియై జనించెఁ, దగఁగఁ నర్చింపుమీవు విద్వజ్జనముల.

వ. అనిన విని యుధిష్ఠిరుండు దారిద్ర్యవ్యాధిశోకంబులకు శాంతి సంపాదింపం
జాలు జపం బెయ్యది సెప్పవే యనుటయు ననిమిషనదీనందనుండు బ్రహ్మవిష్ణు
మహేశ్వరులను వినాయకవిశాఖవహ్నివాయుచంద్రాదిత్యులను శక్రవరుణ
యమకుబేరులను సురభిని సముద్రంబులను గంగాదిమహానదులను మరుదశ్వి

వసురుద్రాదిదేవతలను బితృదేవతలను వాలఖిల్యాదిసిద్ధులను వేదవ్యాసవాల్మీకి నారదాగస్త్యగౌతమకశ్యపాత్రికణ్వాదిమహామునులను రంభాద్యప్సరఃస్త్రీలను ధర్మతపస్సత్యములను నహోరాత్రంబులను దారాగ్రహంబులను నశ్విన్యాది తారకంబులను మాసర్తువత్సరంబులను వైనతేయకాద్రవేయులను గాశీక్షేత్ర కురుక్షేత్రాదిపుణ్యక్షేత్రంబులను నైమిశారణ్యదండకారణ్యాదిపుణ్యారణ్యంబులను మేరుహిమవత్కైలాసాదిప్రభూతశైలంబులను దిఙ్నభోభూములను బుణ్యభూరుహంబులను భూసురులను జక్రవర్తులను రాజులను బరమభక్తిం దలంచి కీర్తించి నమస్కరించి యీపమూహం బంతయు నన్ను రక్షించి నాకు నాయురారోగ్యైశ్వర్యాభివృద్ధి పరమానందంబు లభినందనపూర్వకంబు నిచ్చుంగావుత మని యిచ్చఁ గోరి "యోన్నమో భగవతే వాసుదేవాయ నమః పురుషోత్తమాయ నమ స్సర్వలోకగురవే నమ స్సర్వలోకపిత్రే నమ స్సర్వలోకపితామహాయ నమ స్సరలోకప్రపితామహాయ నమ స్సర్వలోకప్రధానాయ నమ స్సర్వలోకేశ్వరాయ నమ స్సర్వలోకవిశిష్టాయ నమ స్సర్వలోకసుఖప్రదాయ నమ స్సర్వలోకకర్త్రే నమ స్సర్వలోకభర్త్రే నమ స్సర్వలోకహర్త్రే నమ స్సర్వలోక నిధయే నమ స్సర్వలోకనిధానాయ నమ స్సర్వలోకహితాయ నమ స్సర్వలోకహితకరాయ నమ స్సర్వలోకోద్భవాయ నమ స్సర్వలోకోద్భవకరాయ నమో విష్ణవే ప్రభవిష్ణవే" యని పఠించుట మహాజపంబు. 313

క. పాపంబులును భయంబులు, నాపదలుం బాయు నిమ్మహాజపమున ధా
త్రీపాలోత్తమ శుభములు, ప్రాపించును ధర్మతత్పరత సిద్ధించున్. 314

వ. అని యిట్లు గంగాపుత్త్రుం డజాతశత్రునకు సర్వసిద్ధికరం బయిన యిమ్మహాజపంబుపదేశించె నని చెప్పి తదనంతరసత్కథ లాకర్ణింపు మని పలికి జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 315

తే. మనుజనాథ యశేషధర్మములు సర్వ
పావనములు శాంతనవుఁడు బహువిధములఁ
జెప్పి నిమ్మెయి విని యుధిష్ఠిరుఁడు భక్తి
నమ్మహాత్ముని నిట్లని యడిగె మఱియు. 316

చ. అతఁ డొకరుండ లోకముల కన్నిటికిన్ మహనీయ మైనదై
వతముఁ బరాయణంబు నను వైభవ మెవ్వని గొల్చు నర్చన
స్తుతిరతి నెవ్వనిం గొలిచి శోభన మొందు జనంబు మేలు నా
నతిశయ మొంది నీకు మత మైచను నెయ్యది ధర్మకోటిలోన్. 317

తే. జములం దెల్ల నుత్తమజపము నాఁగ, నంచితం బయి తన్ను జపించుజంతు
వునకు జన్మసంసారబంధనము లోపి, పాపు నెయ్యది యొఱఁగింపుపరమబోధ.

వ. అని యడిగిన నాభూపతికి భీష్ముం డి ట్లనియె. 319

భీష్ముండు ధర్మజునకు విష్ణుమంత్రధ్యానం బవశ్యానుష్ఠేయం బని చెప్పుట.

సీ. అఖిలజగత్ప్రభు వగు దేవదేవు ననంతునిఁ బురుషోత్తమాభిధాను
నంచితనామసహస్రకంబున సంస్తుతించుచు సంతతోద్ధితమనస్కుఁ
డై యజమానుఁ డవ్యయుఁ డైనయాతని నర్చించుచును దృఢధ్యాననిరతుఁ
డగుచు నమస్కృతి యాచరించుచు ననాద్యంతు నవ్విష్ణు నధ్యక్షు నెల్ల

తే. లోకములకు బ్రహ్మణ్యుఁ ద్రిలోకకీర్తి, వర్ధనుని సర్వధర్మజ్ఞు వరదు లోక
నాథు భూతభవోద్భవు నమ్మిభక్తిఁ,గొలిచి సర్వదుఃఖంబులం దొలఁగఁ ద్రోచు.

తే. ప్రస్తుతులఁ బుండరీకాక్షుఁబరమభక్తిఁ, దలఁచియర్చించుటయనామతంబుసర్వ
ధర్మములకును సమధికతమము నైన, ధర్మ మింత యెఱుంగుము ధర్మతనయ.

సీ. పరమతేజంబును బరమపదంబును బర మైనబ్రహ్మంబుఁ బరపరాయ
ణముఁ బవిత్రంబులు నాఁ దగువానికి నెల్లఁ బవిత్రంబు నెల్లమంగ
ళంబులకును మంగళంబును నెల్లదేవతలకుఁ బరమదైవతము భూత
సమితికి నవ్యయజనకుండు నగునట్టి వాఁ డెవ్వఁ డెవ్వానివలనఁ దోఁచు

తే. నాదియుగమునాగమమున నంత్యవేళ, నడఁగు నెవ్వనియందుఁ జరాచరములు
విశ్వలోకప్రధానుఁ డవ్విష్ణు వేయు, భవ్యనామంబులును బాపభయహరములు.

తే. భూరిగుణయోగవిఖ్యాతములును ఋషిస
మాజపరిగీతములును నై మహిమఁ దనరు
నమ్మహాత్ముని నామంబు లధికతరవి
భూతికై చెప్పెదను విను భూపవర్య. 323

వ. అని పలికి 'విశ్వంబు విష్ణుండు వషట్కారుండు భూతభవ్యభవత్ప్రభు'వను నివి
మొద లైన రథాంగపాణి యక్షోభ్యుండు సర్వప్రహరణాయుధుం డనియెడు
నివి తుదగాఁ గల సహస్రనామంబు లుపన్యసించి. 324

ఆ. కీర్తనీయుఁ డైన కేశవు దివ్యనా,మంబు లివి భవద్ధితంబుఁ గోరి
తరతరంబ కీర్తితంబు లయ్యె నశేష,భంగి వేయుఁ గురునృపాలవర్య. 325

భీష్ముఁడు ధర్మజునకు విష్ణునామప్రభావంబు దెలుపుట.

సీ. విష్ణునామంబులు వేయును నిత్యంబు వినినఁ బఠించిన మనుజుఁ డిహము
నందుఁ బరమ్మున నశుభంబు నొందక యత్యంతశుభముల ననుభవించు
విప్రుండు వేదాంతవిదుఁ డగు రాజు విజయ మొందు వైశ్యుఁ డక్షయధనంబు
వడయు శూద్రుఁడు సుఖభాగిత వెలయు ధర్మార్థకామప్రజాభ్యర్థిజనులు

తే. గాంతు రయ్యై తెఱంగు లేకాంతభక్తి, శౌచియై విని కీర్తించి సారయశము
నచలలక్ష్మియు వంశవర్యతయు మేలి, పెంపు సొంపును గలిగి శోభిల్లు నరుఁడు.

సీ. పురుషోత్తమునినామములు వేయుఁగీర్తించునాతఁడొక్కెడనుభయంబుఁబొందఁ

డమితవీర్యమునఁ దేజమునఁ గాంతిని బలరూపగుణంబుల రూఢి కెక్కు-
రోగబంధాపదార్తులకుఁ బఠనమాత్ర నయ్యుయిదురితము లడఁగు వాసు
దేవాశ్రయుఁడు వాసుదేవపరాయణుఁడును నగుమర్త్యుఁ డవ్వినుతనామ
ఆ. కము లుపన్యసించి కల్మషంబుల నెల్లఁ, దొఱఁగి దుర్గతులకుఁ దొలఁగి జన్మ
మరణములకు రోగజరలకు నందని, పరమ మైనబ్రహ్మపదము నొందు. 327
క. స్మృతిసౌఖ్యక్షాంతిశ్రీ, ధృతికీర్తులు గలుగు దుర్మతియుఁ గ్రోధము లు
బ్ధతయును మాత్సర్యము లే, వతిపుణ్యత విష్ణుభక్తులైనజనులకున్. 328
సీ. చంద్రార్కనక్షత్రసహిత మైననభంబు
సచరాచరోర్వియు జలనిధులును
సురదైత్యగంధర్వగరుడయక్షోరగ
వ్రజములు హరివశవర్తనములు
బుద్ధియు నింద్రియములును మనంబు స
త్త్వంబును బలముఁ దేజంబు ధృతియు
క్షేత్రంబుఁ దద్గతక్షేత్రజవస్తువు
లరయఁ గా వాసుదేవాత్మకంబు
తే. లాగమోదితాచారమయంబు ధర్మ
మచ్యుతుండు దత్ప్రభువు సాంఖ్యమును యోగ
తంత్రమును శిల్పవేదశాస్త్రములుఁ గర్మ
ములు జనార్దనువలన సముద్భవించె. 329
ఆ. విష్ణుఁ డొక్కరుండ విను మహాభూతంబు, దక్కభూతతతులు పెక్కుగలవు
సరిఁ ద్రిలోకములను బరఁగి విశ్వంబు భూ, తాత్ముఁ డమ్మహాత్ముఁ డనుభవించు.
ఆ. వ్యాససంప్రణీత మైనయీవిష్ణుస్తవంబు సకలశోభనంబులును సు
ఖములుఁ గోరుపురుషుఁ డమలినబుద్ధిఁ బఠింపవలయు భక్తి పెంపుతోడ. 331
క. ఆజు విశ్వాధీశ్వరు సర్వజగత్ప్రభ వాప్యయప్రవర్తనకరు నం
బుజలోచను నెవ్వారలు, భజింతురు పరాభవమునఁ బడ రప్పుణ్యుల్. 332
క. కావున విష్ణునిపేర్లగు, [1]నీవేయుఁ బఠింపు నీకు నెప్పుడు నాయు
శ్శ్రీవిభవారోగ్యంబులు, భూవర సిద్ధించుఁ బరమబోధముఁ గలుగున్. 333
క. అని యిట్లుపదేశించిన, విని మోదము నెమ్మనమున వెల్లిగొనఁగఁ బాం
డునియగ్రసుతుఁడు గాంగేయుని కభివందన మొనర్చి యుచితవినయుఁ డై.
వ. పూజానమస్కారంబులకు నెవ్వరు భాజనంబు లెవ్వరికిఁ జెట్ట నేసినం జేటు
వాటిల్లు నెవ్వారలు సంతోషించిన శుభంబులు సొప్పడుం జెప్పవే యనిన
నతం డతని కి ట్లనియె. 335

1 నీవేయుఁ బఠింపు నీవు నిచ్చలు.

బ్రాహ్మణపూజానమస్కారంబులు పరమోత్కృష్టంబు లని చెప్పుట.

సీ. పూజానమస్కారములకుఁ బాత్రములు బ్రా
హ్మణులు వారలకుఁ గీ డాచరించి
వాసవుండును జెడు వారిసంతసమున
నఖిలశుభంబులు నావహిల్లు
ధర్మసేతువు లోకధారకం బఖిలశా
స్త్రప్రవర్తకము విప్రవ్రజంబు
దపమును వాక్కును ధనము విప్రుల కొక్క
కుడుపుమాత్రన పాపకోటిఁ బాఁతు
తే. రమ్మహాత్ములు సొప్పరు లఖిలమార్గ, ములకు విను దేవతలు దేవతలకు బాలుఁ
డజ్జుఁ డన లేదు పూజకు నర్హు లనిన, నధిప వృద్ధులఁ బ్రాజ్ఞుల నడుగ నేల 336
వ. అనిన విని యజాతశత్రుండు బ్రాహ్మణులఁ బూజించుటవలన విశిష్టం బయిన
శుభం బెయ్యది దృష్టం బయ్యె వారలయందు వర్ణనీయం బగువర్తనం బేమి
గానంబడియు నీ విట్లు వారలం గొనియాడె దెఱిఁగింపవే యనుటయు నాప
గాపుత్త్రుండు పవనార్జునసంవాదం బనునితిహాసంబు విను మది భవత్ప్రశ్నం
బునకు సదుత్తరం బై యుండు నని పల్కి యజ్జనపతి కి ట్లనియె. 337

పవనకార్తవీర్యార్జునసంవాదంబు భీష్ముఁడు ధర్మజునకుం జెప్పుట.

సీ. అధిప సహస్రబాహార్జునుఁ డేడుదీవులు నేలి యద్భుతబలపరాక్ర
మములఁ దనర్చి మత్సము లెవ్వరును నెందు లే రని యత్యవలేపయుక్తి
నాడిన నొకభూత మాకాశమున నుండి యెఱుఁగక పలికెద వెల్లవారి
కధికులు గారె ధరామరు లనవుడు నతఁడు వాగలు రాజు నాశ్రయించి
తే. నడపికొందురు మనుగడ పుడమి తేని, కంటె నె ట్లొక్కొ డై రట్లుఁ గాక యేను
మనుతుఁగూర్చిన,జెలుతు నల్గినసమస్త,భూతములనన్న వెఱచియాభూతమరిగె.
వ. అట్టియెడం బవనుండు గగనంబున నుండి త న్నెఱింగించికొనియన్నరపతితోడ.
సీ. భూదేవశక్తిన కాదె రాజులు ప్రజారక్ష యొనర్చుట బ్రాహ్మణులకు
నధికులు గలరె యహల్యకై యింద్రుండు గౌతముఁ డలిగిన గాసిఁ బడఁడె
కుంభసంభవుచేత నంబోధి యడఁగదె యనలుండు భృగుశాపహతుఁడు గాఁడె
యన విని [1]మఱుమాటయాడక యున్న యర్జునునకుఁ బవనుఁ డిట్లనియె మఱియు
తే. నాంగిరసవంశసంభవుం డగుచుచథ్యుఁ
గోరి నిజపుత్త్రి సోముఁడు గారవమున
నిచ్చె నాదంపతులు దమయిచ్చ వనము
నందు వసియించి మునిహృదయంబు లలర. 340
వ. వర్తించునెడ నొక్క నాఁ డమ్ముని యమునానదీస్నానంబునకుం జనుటయు మున్న

1 మాఱుమాటాడక.

యవ్వనితం గాఁచి వేచి తిరుగువరుణుండు. 341

క. ఎత్తికొని పోయి తనపురి, నత్తామరసాక్షి నునిచె నమ్మునికడకున్
మెత్తన చని నారదముని, యత్తెఱఁ గెఱిఁగింప నాతఁ డాతనితోడన్. 342

తే. [1]తాన దిక్పతి దన కిట్లు దగునె యొరుని,భార్యఁ గొని పోవ నీవేఁగి పలుకుమిట్ల
యనినఁజనినారదుండుసెప్పినను విడువఁ,డయ్యెఁ గామాంధుఁడై సతినబ్ధివిభుఁడు.

వ. విడువ కున్న నమ్ముని యుచథ్యుకడకు మగిడి వచ్చి. 344

సీ. ఇంతిఁ దా విడువని యంతియ కాదు నన్ బెడతల వట్టి త్రోపించె వరుణుఁ
డని చెప్పుటయు నల్గి యతఁడు సర్వజలంబుఁ ద్రావిన వరుణపురంబు ధూళి
మయమైన భయ మంది మానినిఁ గొని వచ్చియొప్పించి ప్రణమిల్లి తప్పు వాపి
కొని మునికృప గాంచి చనియె నాదిక్పతి ధరణీశ రాజులో ధరణిసురులో

ఆ. యెక్కుడనిన వినియు నక్కుళ్లు వడి యున్న, యతనితోడ ననిలుఁ డమరు లసుర
సమితి కోడి వచ్చి శరణు సొచ్చిన నగ, స్త్యుండు విజయలక్ష్మినొసఁగుటయును.

వ. గంగాతీరంబునం గ్రతువు లొలరించుగీర్వాణులం బూర్వగీర్వాణులుగాసి చేసిన వసిష్ఠునికడకు వారలు వలియం బాఱుదేరం గోపించినయత్తాపసోత్తముని రోషానలజ్వాలలు [2]సాకారంబు లయి యాదైత్యలోకంబు నేర్చుటయుం జెప్పి యక్కుంభసంభవుండును వసిష్ఠుండును శ్రేష్ఠు లగుట రాజుల కోడఁ బాటు గాదోకదే యనిననుం బలుక కున్నయన్నరపతితోడం బవమానుండు మఱియు ని ట్లనియె. 346

పవనుఁడు గార్తవీర్యార్జునునకు నత్రిప్రభృతులమహిమ సెప్పుట.

సీ. ఒకతఱి దేవతలకు దైత్యులకు మహారణ మయ్యె నప్పోర రాహునస్త్ర
సమితిచే నర్కుండుఁ జంద్రుండు సొలసిన వెలు గడంగుడుఁ దమ మొలసి వెగడు
పడినయద్దివిజుల వడి నంటఁ దాఁకి యయ్యసురలు నొప్పింప నత్రికడకుఁ
బాఱి మమ్ముం గావు పరమదయాత్మక యనుడు నతండు చంద్రార్కతనువు

ఆ. లక్షతములు సేసి యసురసైన్యము రూపు, మాపె నిజకటాక్షమాత్రమునన
యతని నృపులకంటె నధికుఁ డందమొ హీనుఁ,డందమో నిజంబయధిప చెపుము.

సీ. అనిన నూరక యున్నయర్జునుతోడ సదాగతి యి ట్లను ధరణినాథ
సురపతి యాశ్వినుల్ సోమపానంబున కర్హులు గా రన్న నాశ్రయంబు
వాటించి వారికై భార్గవచ్యవనుండు దనమంత్రములబల్మి ననిమిషులకు
నెగ్గు సేయంగ నయ్యింద్రుండు వోటున వ్రేటున నాతని గీటడంచు

తే. బుద్ధి నొకశైలమును వజ్రమును రయమునఁ
గొని మహోగ్రతఁ గవియ నమ్మునివరుండు
జలము సల్లిన శైలవజ్రములుఁ దాను

---

1 తాను...యొరుల, భార్యఁ. 2 సాయకాకారంబులై.

[1]ముడుఁగఁబడి యబ్బలారాతి మూర్ఛవోయె. 348
వ. ఒక్కింత సేపునకుం దెలిసె నంతకు నమ్మునివరుండు మదుం డనువాని శతయోజన దీర్ఘసహస్రదంతుని సృజించి పంచిన. 349
ఆ. వాఁడు సురగణంబు వాసవుఁ గబళింప, వారు శరణు శరణు వరమునీంద్ర
యనిన వారిఁ గాచె నమ్ముని వా రిచ్చి, రపుడు సోమపాన మాశ్వినులకు. 350
క. నీ వాచ్యవనుండును ధా, త్రీవరుసరిగామి యెట్లుఁ దెలుపకుడుగు దే
వా వినియు నొక్కమాటయు, నావిభుఁ డాడండ దాని కలయక మఱియున్.
వ. వాయుదేవుం డన్నరదేవువలని కరుణం జేసి యతనిచే టోర్వనివాఁ డై. 352
సీ. అకట దత్తాత్రేయునకు భక్తి శుశ్రూష సేసి కాదే యివ్విశిష్టబలప
రాక్రమంబుల నొంది రాజుల కెల్లను నెక్కుడై తాకృత మేల మఱవ
విను మీ వొకండవే యనిమిషాదిసమస్తభూతంబులును వృద్ధిఁ బొందు టవని
దివిజులకృపన యీతెఱఁ గెల్లజనములు నెఱిఁగినపని శాంతిఁ గొఱలి విప్ర
తే. కులము దైవస్వరూపం బగుట మనంబు,నందుదృఢముగ నిల్పి తదాశ్రయమున
వెలయువాఁడవై నను మేలు వినుము నాదు, బుద్ధి యనవుడు నతఁడు ప్రబోధ మొలసి
క. నీపనుపు సేసి బ్రదికెద, నేపు నహంకృతియు విడిచి యెల్లవలన మే
లాపాదించుచు విప్రుల, శ్రీపాదము లాశ్రయించి చెందెద శాంతిన్. 354
ఆ. అనిన సంతసిల్లి యనిలుఁ డానృపు బుద్ధి, గలిగి బ్రదుకు మనుచు గారవించి
వీడుకొల్పి చనియె విప్రుల పెంపిట్టి, దని యెఱుంగు కురుకులాగ్రగణ్య 355

భీష్ముఁడు ధర్మజునకుఁ గృష్ణునిప్రభావం బుపన్యసించుట.

వ అనుటయు నవ్విభుండు బ్రాహ్మణమహానుభావం బింకను విన వలతుం జెప్పవే యనుటయు నప్పుడమిఱేనికి భీష్ముండు దనకు నింద్రియంబులును వాఙ్మనసంబులును నపుడు దుర్బలంబు లగుట యెఱింగించి యినుండు దక్షిణాయనంబు తుది సేరుచు వచ్చె [2]దేహన్యాసంబుతడవు లేమి దోఁచుచున్నది కృష్ణుండు నీకు విప్రజనవిశేషంబు వివరించువాఁడని పలికి యిట్లనియె 356
తే. ఏను గృష్ణు నెఱుంగుదు మానవేంద్ర, యెత్తెఁ గ్రీడావరాహమై యుద్ధరిత్రి
నిది యొకండును జెప్పంగా నేల కృష్ణు,లీలఁ గాదె భూమ్యాదిభూతాలిగలిగె.
వ. కృష్ణుండు. 358
తే. బొడ్డుతామరయం దొక్కపురుషుఁ డుద్భ, వించునట్లుగఁ [3]జేసి తద్విరచనాని
భమున నఖిలచరాచరప్రభవ మయ్యె, నరయ సామాన్యమే కృష్ణుపరమలీల.
క. విను మెత్తఱి ధర్మంబులు, దనుజులచే బాధఁ బొందుఁ దత్సమయమునన్
జనియించి యద్దురాత్ములఁ, దునుముం గృష్ణుండు ధర్మధుర్యులఁ గాచున్.
క. శూలియునుం దాన దిశా, పాలురునుం దాన విశ్వపతియును గురుభూ

---

1 ముడిఁగిపడి. 2 దేహత్యాగంబుతడవు. 3 జేసెఁ దద్విరచనాని,భవము నఖిల.

పాలవర తాన కృష్ణుఁడు, కాలము దిక్కులును దాన కలఁ డఖిలములన్. 361

ఆ. అరయఁ గృష్ణుఁ డధ్వరాత్మకుఁ డఖిలాగ, [1]మోక్షమంత్రతంత్రయుక్తి నతనిఁ
బ్రస్తుతించి మేలు వడయుదు రధ్వర, కర్త లైనజనులు కౌరవేంద్ర. 362

క. చయనంబుల ఋగ్వేదం, బయనహితసువర్ణనామఁ డగుకృష్ణుగుణో
దయము వినుతించు యజ్ఞ, క్రియానిరతు లైనసురలు ప్రీతిం బొందన్. 363

క. విను ఋగ్వేదము గృష్ణుని, వినుతించుట యుఁ ఱదె యఖిలవేదంబులుఁ ద
జ్జనితవిలాసంబులు వేదనిరూపితవస్తువు నసఁ దాన కుమారా. 364

తే. అగ్నులును యజమానుఁడు నాహుతులును
యాగఫలరూపమును గృష్ణుఁ డని యెఱుంగు
మినశశాంకతారకముల నెసఁగు తేజ
ములును గృష్ణమయంబుల భూపవర్య. 365

క. పరమజ్యోతి యనఁగ ని,ర్జరామరపదం బనంగ సత్యం బన భూ
వర యమృత మనఁగ దేవకి, వరసుతుఁడు వెలుంగు వేదవర్గముతుదలన్. 366

క. అని యి ట్లుప దేశించిన, విని మోదము నొంది పాండువిభునగ్రసుతుం
డనిమిషతటినీసుతులకు, వినతుం డై నెమ్మనమున వేడ్క దలిర్పన్. 367

—కృష్ణుఁడు ధర్మరాజునకు బ్రాహ్మణప్రభావంబు సెప్పుట.—

వ. కృష్ణునకుఁ బ్రణమిల్లి దేవా భూదేవమాహాత్మ్యంబు వినవలతు నాన తీయవే
యని [2]వినయసంభృతుం డగుచుఁ బ్రార్థించిన నప్పార్థివునిమీఁదఁ గరుణామృ
తమయం బగునాలోకనం బొలయ నద్దేవుఁ డాదరభరితుం డై యిట్లనియె. 368

క. ననుఁ బ్రద్యుమ్నుం డివ్విధ,మున నడిగిన వానికేను ముద మందుచునా
తనిహితము గోరి కుంతీ, తనయాగ్రజ యున్నరూప తగ ని ట్లంటిన్. 369

సీ. వర్గత్రయము నపవర్గంబు సాధింప నమరపితృప్రీతు లాచరింప
నైహికసుఖము లుపార్జింప వలసిన వారికి విప్రుల చేరుగడలు
దివిజుల కైన నాయువు శ్రీయుఁ గీర్తియుఁ దనరుట తత్ప్రసాదమునఁ జూవె
యలిగి భస్మము సేయవలచి పెంపొసఁగంగ నవనీసురులు శక్తు లట్టు లగుట

తే. వారిఁ గోపింపఁ జేయక వారలకుఁ బ్రి
యంబు సేయుచు వారు ప్రహర్ష మొందఁ
దనకుఁ గలభంగి నిచ్చునతండు రెండు
భువనములయందుఁ బెంపును బొగడుఁ బడయు. 370

—దుర్వాసుఁడు కృష్ణునిమనశ్శుద్ధి పరీక్షించి యనుగ్రహించినప్రకారము.—

వ. నా కనినయాశ్చర్యంబు సెప్పెద నాకర్ణింపుము స్వతంత్రప్రవర్తనుం డగు
దుర్వాసుండు మనమందిరంబునకు వచ్చి మందహాసంబు సేయుచుఁ గోపించుచు

1 మోక్షమంత్రతతుల భక్తియుక్తి. 2 సవినయంబుగఁ బ్రార్థించిన.

సుముఖుం డగుచు విముఖత్వంబు నొందుచుఁ గుడువ నొల్లననుచుఁ బెక్కండ్రకుం గావించినకూడు గూరగా నొక్కరుండ భుజించుచు సెజ్జ నిద్రించుచు భూమి శయనించుచు నెందేనిం బోవుచు మరలి వచ్చుచుఁ బ్రవర్తించుచుండి యొక్క నాఁడు కృష్ణా నాకుం బాయసంబుమీఁద వేడుక పుట్టెడుఁ బెట్టింపవే యన దత్క్షణంబ కావించినం గొంత గుడిచి కొంత దనయొడలం బూయు మనినం బూసితి నచ్చేరువ నున్నరుక్మిణిం జూచి కొంత యక్కాంతమేనం దాన పూసి రథ్యరూపంబుగా రథంబున నప్పొలఁతిం బూన్చి రథారోహణంబు నేసి వీథికి వెడలి యష్టాద్రియను ములుకోలం బొడుచుచు రథంబు నడపింప నాకుం గోపంబు నీర్ష్యయు నించుకయు జనియింప కుండె నేనుం జూచుచుం దోడన నడచితి నప్పుడు యాదవు లాశ్చర్యకోపభయాయత్తచిత్తులై యనేకప్రకారం బులం దమలోఁ బలుకుచుం జేయునది లేక కెలంకుల వచ్చుచుండ. 371

ఆ. రథము దివిచి డస్సి రమణిమేదినిమీఁద, మ్రొగ్గతిలఁగఁ బడిన డిగ్గ నుఱికి
దానిమీఁద ధూళి దాఁజల్లి పెసఁ బాఱె, నమ్మునీశ్వరుండు యామ్యదిశకు. 372

క. పాఱిన నాతనివెనుకన, పాఱితి సంప్రార్థనాప్రభాషణములతోఁ
దేఱి మరలి యమ్ముని మముఁ, గారియ వెట్టితిఁ గదే యకట యనుచు దయన్.

వ. నన్నుం గనుంగొని నీవు కోపంబు జయించితివి నీకు వరం బిచ్చెదఁ గైకొనుము

ఆ. ఎల్లవారుఁ దమకు నెంత గూర్తురు నీకు, నంత గూర్చి నిన్ను ననుసరించు
వారు గాత లోకవంద్యుండ వై యెందు,మాఱు లేకయతులమహిమ మనుము.

వ. అని నిర్దేశించి మఱియు ని ట్లనియె. 376

క. నాయంగంబుల నెల్లం, బాయస మతిభక్తిఁ బూసి పాదతలమునం
బూయవు గావునఁ గలుగు న,పాయం బఱకాల నీకు నవిలంఘ్యుం డై. 377

క. విను పరమపదప్రాప్తికి, ననుగుణ మైయుండుఁ గాన యదియును నశుభం
బన రాదు నీవు బ్రాహ్మణ,జనములయెడ నడపు మిట్టిచందమ యెపుడున్. 378

వ. అని పలికి రథవహనపరిశ్రాంత యగుమీతల్లిం జూచి నీవు సౌందర్యసౌభాగ్యం బుల నప్రతిమాన వై మాననీయత్వంబునం గృష్ణునిషోడశసహస్రాంతగపుర కాంతలకంటె నెక్కుడగు మని దీవన యిచ్చి యమ్ముని యంతర్హితుం డయ్యె.

ఆ. రుక్మిణియును నేను రుచిరసంపద నప్పు, డతిశయిల్లునస్మదంగకములఁ
జూచికొనుచు మిగులఁజోద్య మందుచుఁ బ్రియ,మెడఁద నెలకొనంగ నింటి కరిగి.

ఆ. అందు వస్తుచయము నుందటికంటెను, బహులమును మనోజ్ఞభంగికంబు
నగుటఁజూచి యద్భుతాయత్తచిత్తుల, మైతి మిట్టివార లవనిసురులు. 381

క. కావున వారికి భక్తుఁడ, వై వెలయు కుమార యనిన నతఁ డట్టిఁడ యై
తా వెలసె నీవు నట్టిఁడ, వై వెలయఁగ వలయుఁ గౌరవాన్వయముఖ్యా. 382

వ. అని చెప్పినం బ్రముదితమానసుం డగుచు నస్మానసనాథుండు మాధవుతో దుర్వాసుండు శర్వాంశసంభవుం డని విందు శర్వునిమహిమ వినవలతుం జెప్ప వే యనిన నప్పురుషోత్తముండు భరితాదరుం డై. 383

కృష్ణుఁడు ధర్మజునకు శివునిమహిమ సెప్పుట.

ఆ. అడుగవలయుదాని నడిగితి నీవు న, న్నధిప నామనము ప్రియంబుఁ బొందె
శివునిఁ దలఁచి మ్రొక్కి శివుదివ్యమహిమ సె, ప్పెదని తాంతవిమలహృదయకమల.

వ. ఏకాగ్రచిత్తుండ వై యాకర్ణింపు మని ధర్మజున కి ట్లనియె. 385

క. శతరుద్రీయము నేవరుఁ, డతిభక్తిని శివుని మనమునందు నిలిపి యం
చితముగఁ బఠించు సులభం, బతనికి సర్వంబు నిందు నందు నరేంద్రా 386

వ. అని వెండియు. 387

సీ. అమరు మహాదేవుఁ డనుపేరు శివునకు నప్పరమునకు మీఁ దరయ లేదు
తల్లోకపద్మకీర్తుల ధర్మవిరుద్ధపుజాతుల నెల్లను సమయఁ జేయు
దేవతల్ మునులు నతిప్రయత్నంబునఁ గావింపుదక్షయాగమున శివుని
మఱచిన నయ్యజ్ఞ మఱవఱ లై పోదె భగనేత్రనాశ మాదిగ ననేక
తే. భంగములు రావె వారి కాప్రభువుచేత, శరణు వేఁడినఁ గావఁడే కరుణ నట్టి
వారి నీశుపెం పేమన వచ్చు మఱియు, వినుము తద్దివ్యలీలలు మనుజనాథ

సీ. ప్రబలదైత్యులు పురత్రయనాయకులు జగత్త్రయము [1]నప్రతిమప్రతాపకేళి
బాధింప దివిజులు ఫాలలోచనుఁ గాంచి కావుము కృప దేవదేవ మమ్ముఁ
బశువుల మగువారిఁ బశుపతి వైననీ వనుచు మహాక్రోశ మాచరింప
నప్పురంబులుమూఁటి నస్త్రమొక్కటన భస్మము గాఁగఁ జేసి యమ్మార్గణంబు
తే నంకమున నిడ నది బాలుఁ డైన నీతఁ
డెవ్వఁ డని [2]చూప వెఱఁ గంది యెల్లసురలు
వినుతి సేయ బ్రాహ్మణమూర్తి వెలుఁగునతని
కిడియె దుర్వాసుఁ డనునామ మీశ్వరుండు. 389

తే అతఁడు చూవె మాయింటికి నరుగుదెంచి, యంత సేసినాఁ డనవుడు నచ్చెరువును
భక్తియును మదిఁ బిరిగొన బాండునగ్రసుతుఁడు నిభృతిమై దేవకిసుతునితోడ.

క. శివముఖ్యనామములు ప్ర, స్తవనకృతిఁ భోగమోక్షదము లగు నని విం
దు విమలబోధ యెఱింగింపవె వానినిరుక్తి ననినఁ బరమప్రీతిన్. 391

వ. అతం డి ట్లనియె 392

క శివదేవు ముట్టఁ గొల్వఁగ, నవనీశ్వర యతనిపేళ్లయర్థ మెఱిఁగి సం
స్తవనకృతిఁ గూర్ప నాకైన విధాతకు నైన నరిది నామదిఁ జూడన్. 393

వ. అయినను. 394

1 సు ప్రథితప్రతాప. 2 చూచి.

క. నీ విట్లు నన్ను నడిగితి, గావున నాయెఱిఁగినట్టిగతిఁ జెప్పెద న
ద్దేవాదిదేవువరనా, మావలి విను మచల మైనయవధానముతోన్. 395
ఆ. అగ్నియువాసవాదిత్యవసుమరు,దాదిదేవతామయాత్ముఁ డైన
శివునిమహిమఁ బ్రీతిఁ జెప్పుట వినుట స,ర్వార్థసాధకంబు లగు నృపాల. 396

కృష్ణుఁడు ధర్మజునకు శివనామనిర్వచనంబు సెప్పుట.

క. వినుము నరేంద్ర మహత్త్వం,బున నుండను నీశ్వరత్వమున నఖిలమహా
మునిజనములును మహేశ్వరుఁ, డని కొనియాడ హరుఁడొప్పు నప్రతిముండై.
సీ. ఉగ్రత్వమునఁ బ్రకాశోన్నతి రుద్రనామముఁ దాల్చె దేవసంఘమున కెల్ల
మహతినాఁ బొలుపారుమహనీయదేవత గావున విను మహాదేవుఁ డయ్యె
నఖిల సత్కర్మఫలాకారశుభములు సేయువేడుకకల్మి శివుఁ డనంగ
జనియె సుస్థిరతేజమున వెలుఁగొందుట నచితస్థాణుసమాఖ్యఁ బరఁగె
తే. జంగమస్థావరాత్మక సకలభూత
రూపబహుత నొందుట బహురూపనామ
ధేయుఁ డై యొప్పె ధూమ్రపుఁజాయజటల
వలన ధూర్జటి యనుపేర వఱలె హరుఁడు.
ఆ. వినుము విశ్వ లనఁగఁ జనుదేవతలు దన, యందు పొడమి రట్టు లగుట విశ్వ
రూపనామకమున దీపించుం డయ్యె నా, త్రిపురమర్దనుండు నృపవరేణ్య. 399
సీ. బహునేత్రములు మేనఁ బ్రజ్వరిల్లుట సర్వతశ్చక్షు రాహ్వయోదాత్తకీర్తిఁ
బరఁగు భూతము లెల్ల బశువులు దాఁ బతి గావునఁ బశుపతి నా వెలుంగు
విషమస్థుఁడై యునికి వృషవాహనుఁడు మృత్యువనఁ జనుఁ బ్రాణపాలాఖ్యసమత
నొంది వహించు వేదోక్తాభిధానముల్ మఱియుఁ బెక్కులు దానిమహిమ వేద
ఆ. వేత్త లైనవారు వివరించి యన్యోన్య, బోధకత్వమునఁ బ్రభూతసౌఖ్య
లగుచు సంతతము శివాంకమతానిరూ,ఢాత్ము లై చరింతు రధిపముఖ్య. 400
క. ఈనామనిర్వచనములు, మానవుఁడు పఠించినను సమాహితమతి యై
వీనుల నించిన సౌఖ్యము, నానందము నిందు నందు నతనికిఁ గల్గున్ 401
వ. అని చెప్పి మఱియును. 402
క. వ్యాసమహాముని లోకహి, తాసక్తిని శివునివిషయ మై సత్యముగాఁ
జేసె నుపస్థాన మొకటి, యాసమధికపుణ్యవాక్చయము విను మధిపా. 403
సీ. సర్వజగన్నిత్యసాక్షి లోకైకశుభావహమూర్తి నిరామయుండు
ప్రథమభూతములకుఁ బ్రథమతమంబు నుదాత్తంబు నయినభూతంబు శివుడు
దనముఖంబున నగ్ని జనియించెఁ దను సభక్తికసమారాధనకృతుల నియతిఁ
ఘటించువారికి భవమోక్షణంబు గావించువేడుక మది నించువాఁడు

తే. వితతచతురాత్మకత్వవిశ్రుతి వహించి, కరుణఁ దత్తత్పదస్థిరాకలనకలుష
లగుపపర్యాయరతులకు నర్యైర్యవిధంబు, నీడ్యపదవుల నొసఁగు మహేశ్వరుండు.

తే. ఈయుపస్థాన మచలితహృదయవృత్తి
నరుఁడు శివలింగసన్నిధానమున వాజ్ని
రాధముగఁ జేసి యాయు రారోగ్యసకల
కామ్యవైభవైశ్వర్యముల్ గలిగి నెగడు. 405

భీష్ముఁడు ధర్మజునకు ధర్మసూక్ష్మప్రకారంబు సెప్పుట.

వ. అనిన విని యత్యంతసంతోషంబునొంది కుంతీతనయాగ్రజుండు శాంతనవుతో ధర్మంబులు బహుప్రకారంబులు గలవు పరమానుష్ఠేయం బగుప్రకారం బెయ్యది దాని నెఱింగింపవే యనుటయు నజ్జనపతికి జాహ్నవీనందనుం డిట్లనియె.

ఆ. ధర్మములకు సంజ్ఞ దద్వేదు లగుమహాత్ములు దగంగఁ జెప్పుదురు నరేంద్ర
వినుము కాలపాకమున నది యన్యథాత్వంబు గలిగి యవిశదత్వ మొందు. 407

వ. ఎట్లంటేని. 408

క. అనఘ యధర్మము ధర్మం, బనుమతిఁ బుట్టించుఁ దృణసమావృత మై ప్ర
న్ననితలముచందమునఁ దోఁచిన నూయింబోలె సూక్ష్మచిత్తత లేమిన్. 409

క. తప్పక కాన్పఁగ లేమిం, జెప్పెడువారలును తద్విశేషము దప్పం
జెప్పఁగ ధర్మంబు తెరువు, దప్పు నది క్రియాపరులకు దైన్యము దెచ్చున్. 410

వ. కావున ధర్మంబు సూక్ష్మప్రకారంబు. 411

క. శ్రుతముఁ బరిత్యాగముఁ గల, మతిమంతుల నడుగు లోభమదమోహసమా
వృతబుద్ధులు గానిసమంచితచరితులవలనఁ దెలియు శీలనిరూఢా. 412

క. కామార్థంబులు మోహోద్దామతకృత్యంబు లని యెదం గని ధర్మ
స్తోమమునఁ దగులు జనముల,చే మేలుగ నెఱిఁగికొనుము సిద్ధవివేకా. 413

తే. అనఘ యంచితస్వాధ్యాయమునను యజ్ఞ
మున సమాచారమున నిష్ఠ నొనుఁగుపడక
యుండు నెవ్వారలకు వార లోపి నడపు
నదియ కనుము ధర్మము సూక్ష్మపదవి గాఁగ. 414

క. అన విని యుధిష్ఠిరుఁడు నా, మన మిప్పుడు మీరు సెప్పుమాటల సందే
హనిరూఢ మయ్యె ధర్మము, గని కొన వలయుటకు బహుముఖత్వముకల్మిన్.

క. పారంబు లేనిధర్మాచారంబున మునుఁగు మాదృశక్షుద్రులకుం
దీరం బిట్టిది యని తెలి, వార భవాదృశుల తగుదు రర్మిలిఁ జెప్పన్. 416

తే. ఆగమోక్తవిధంబుఁ బ్రత్యక్షమునుసమాచరణముఁ బృథగ్విధవ్యాకులంబులు
ధర్మసూక్ష్మత యిమ్మాటఁ దథ్య మిట్టి, దనఁగ రానియ ట్లున్నది యనఘచరిత.

వ. అనిన నాపగేయుండు కౌంతేయాగ్రజుతో నిట్లనియె. 418

క. ఇవి మూఁడు దెఱంగులు ధర్మపుసూక్ష్మత నిశ్చయింప ముఖ్యపదంబుల్
దివిరికొని యివియ చూచుట, యవనీశ్వర పూర్వమునులయందుఁ గలుగుటన్.
క. అనుమానింపకు మంధుం,డును నిశ్శంకాత్ముఁడును జడుండును బోలెన్
జననాథ యేను బల్కెడ, విని దృఢముగ నూఁదు మింక వేయును నేలా. 420
క. విమలాత్మ యహింసయు దానము సత్యముఁ గ్రోధవర్జనంబును విను ము
త్తమధర్మరాశి యిది ధర్మమున పరమసీమ దీని మనుపుము మదికిన్. 421
తే. బ్రాహ్మణారాధనమునఁ దత్పరుఁడవగుము, దక్కమొండు విచారముల్ ధర్మపుత్త్ర
యనిన మానస మానంద మంద నాతఁ, డతని కతిభక్తి వందనం బాచరించి.

వ. ఎవ్వరు ధర్మంబునెడ నసూయ సేయుదు రెవ్వరు దాని నుపాసింతు రెఱింగింపు
వారివారి పొందుగతులును విన వలతుం జెప్పు మనిన నప్పార్థివోత్తమునకు న
ప్పురుషసత్తముం డిట్లనియె. 423

సీ. వినుము రజస్తమోవికృతులఁ దగిలిన మానసంబులు గలమానవులకుఁ
గలుగు ధర్మద్వేషకలనంబు వారలు నరకవాసార్హులు ధరణినాథ
సత్త్వపరాత్ములు సతతంబు ధర్మ ముపాసింతు రూర్ధ్వలోకాధివాస
మునకు వారర్హులు మునుమును పుట్టిన సుతుఁడు ధర్మము పద్మజునకు దాని
తే. పాకసంపద సుమతు లుపార్జితగ ను,పాసనము సేయుదురు తియ్యపంటిపరువ
మాదరించి తదుపచార మాచరించు, వెరవు గలయట్టి జనములవిధము దోఁప.
వ. అనినం గౌంతేయాగ్రజుండు శాంతనవుతోడ సాధులు నసాధులు నన నెట్టి
వారు సెప్పు మనుటయు నమ్మహాత్ముం డిట్లనియె.

భీష్ముండు ధర్మజునకు సాధ్వసాధుజనుల నిరూపించి చెప్పుట.

సీ. తమయంత నెఱుఁగరు ధర్మంబు నదుపదేశమునను గాన రసాధుజనులు
ధర్మబోధం బివ్విధంబులు రెంటను గలిగెడువారు సాధులు దదీయ
చరితంబు విను విడువరు మలమూత్రంబు లర్హంబు గానిచో నధిప యతిథి
భోజనశిష్టాన్నభోజులు దెరు విచ్చి తగినవారలకుఁ బ్రదక్షిణముగ
తే. నరుగుదురు నడపుదురు సత్యార్జవములు
శరణు సొచ్చినఁ గాతురు సురతగుప్తి
పరులు నిజదారతృప్తులు గురువినీతు
లమలహృదయులు సంతోష మారఁ గలరు. 426

వ అని వెండియు. 427

తే. సాధు లింద్రియవిభ్రాంతి సంహరింతు
రఘము దెలిసి ప్రాయశ్చిత్త మాచరింతు
రప్రకాశంబు గా ధర్మ మాచరింతు
రఖిలభూతదయాళుత్వ మారఁ గలరు. 428

వ. అనిన విని యజాతశత్రుండు శంతనుపుత్త్రుతో నప్రయత్నులకు నర్థంబు సిద్ధించుట గలుగు ధర్మపరులును నీతివిదులును నైనబలవంతులు బహుమార్గంబు లగు సదుపాయంబుల నర్థంబు లాకాంక్షింప సిద్ధింపకుండెడుఁ గొందఱకు సిద్ధించియు నవి భోగంబులకుపయోగ్యంబులుగాకుండు శిశులు పెద్దలేకయుంగొన్ని చిత్తంబులందు విద్య లలవడు శిక్షితులయ్యును నిర్విద్యు లగుటయునుం గలుగు దెవుళ్ల నోసియుం బోట్లం బడియును గొందఱు సావరు పూరిపుడుక దాఁకి బలాధికులు సచ్చుట చూచెద మిట్లు గాఁ గతంబేమి యెఱింగింపవే యనుటయు నమ్మహీపతి కమ్మహాత్ముం డి ట్లనియె. 429

శుభాశుభంబులు పూర్వజన్మకృతపుణ్యపాపంబులచేఁ గల్గు నని చెప్పుట.

క. మొలవం బెట్టని యట్టిది, మొలచునె తొలుమేని దానముల నానార్థం
బులు సిద్ధించుఁ బ్రయత్నం,బులు లేకయు నింత నిజము భూపవరేణ్యా. 430

తే. అలఘుతపములు దొలుమేనఁ గలిగెనేని
వెదకికొని వచ్చు నన్నరు విపులభోగ
ములు పురాకృతవృద్ధసేవల ఫలించు
బుద్ధికలిమియు విద్యలఁ బొలుచుటయును. 431

క. తొలుమేన నహింసారుచి, గలిగిన దీర్ఘాయు వొందుఁ గారణభూతం
బులు భూవర యివి యీగుణ,ములు లేమియు కీడులకును మూలం బరయన్.

వ. కావున. 433

తే. వినుము దానంబుఁ దపమును వృద్ధసేవ
నము నహింసయు నియతకృత్యములు సర్వ
జనుల కిమ్మహాగుణములు మనమునందు
దృఢముగా నిల్పి నడపుము ధీరవర్య. 434

వ. అని యుపదేశించి యాపగానందనుండు వెండియుఁ బాండవాగ్రజున కి ట్లనియె.

సీ. ఎప్పుడు ధర్మంబు నెడ నాదరము గలవానికిఁ గాలంబు దాన యిచ్చు
ధర్మతత్త్వప్రబోధముఁ బరిస్ఫుటముగాఁ గావున సుస్థిరభావశుద్ధి
సహితతపశ్శ్రుతస్నానదానజపంబులను దేవతాపూజలను నమోఘ
కాలుఁ డై వర్తింపఁగా ధర్మయోగంబు సమకూరు ధర్మంబు సాధనత్వ.

తే. మొంది చేయించికొని చెప్పఁ బొందు నిర్మ
లాత్మకుండు సంసారపారాత్మకంబు
సత్య మజరామరము బోధ నిత్య మచ్యు
తము పరానంద మగునప్పదంబు ననఘ. 436

వ. అని నిర్దేశించి మఱియును. 437

తే. కనుఁ బెలుంగు వేదవ్యాసమునివరుండు
వధిప కృష్ణుండు నీకుఁ బరాయణంబు
చింత దిగఁ ద్రావి పాలింపు శాంతవృత్తిఁ
బ్రజల సర్వంబునందును విజయి వగుము. 438

క. అని యిట్లుపదేశించిన, యనిమిషతటినీతనూజునతులవచనముల్
విని మోము మలరఁగఁ బులకలు, దనువునఁ జాదుకొన నొప్పె ధర్మజుఁ డధిపా.

సీ. అప్పుడు వీక్షించి సత్యవతీసుతుండు శంతనునందనునితోడ ధర్మజుండు
దెలివొందె భవదుపదేశామృతంబున ననుజులుఁ గృష్ణుండు నాప్తసకల
రాజన్యులును ధృతరాష్ట్రుండుఁ దానును దగ నిన్నుపాసించి దయకుఁ బాత్ర
మయ్యె వీడ్కొలుపు మియ్యవనీశుఁ దతితోడఁ గ్రమ్మఱ నితఁడు నీకడకు వచ్చు
ఆ. వాఁడు గాక యనిన వాత్సల్యమున నార్ద్రమైనచూడ్కి నమ్మహాత్ముఁ డతనిఁ
జూచి పురికిఁ జనుము శుభపరంపరలకు, భాజనంబ వగుము రాజముఖ్య. 440

భీష్ముఁడు ధర్మజు నూఱడించి కరిపురంబునకుఁ బంపుట.

వ. అని యనుజ్ఞ సేసి వెండియు. 441

సీ. నీబుద్ధి ధర్మైకనిష్ఠ గావుతను సమగ్రదక్షిణబహుయజ్ఞములు య
యాతిచందమున శ్రద్ధాన్వితంబుగఁ జేయు రాజధర్మంబునఁ బ్రకృతిరంజ
నము నాచరింపు చుట్టములును జెలులును బండినవృక్షంబుఁ బక్షికులము
లెట్లట్ల నిన్నాశ్రయించి సుఖించువా రరక్క నియుత్తరాయణము వచ్చు
తే. టరసికొని యుండి నాకడ కరుగుదెమ్ము
పొమ్ము తల్లియుఁ దమ్ములు భూవరుండు
నీవు సుఖులరై యుండుఁడు నృపవరేణ్య
యనుడు నానంద మొంది ధర్మాత్మజుండు. 442

వ. అట్ల చేయువాఁడ నని సవినయంబుగాఁ బలికి దేవవ్రతునకు దండప్రణామం
బాచరించి యిట్లు వీడుకొని 443

క. మును లనుపఁగఁ గృష్ణాదులుఁ, జనుదేరఁగఁ దోడఁ బురికిఁ జనిరి ముదితులై
జను లెదురుకొనఁగఁ బుణ్యాం, గనలును విప్రులును వచ్చి కని దీవనతోన్. 444

క. సేసలు సల్లఁగ మహిమో, ద్భాసితుఁడై యిట్లు వోయి ధర్మజుఁడు నిజా
వాసంబు సొచ్చి గాంధా, రీసంభావన మొనర్చి ప్రియము దలిర్పన్. 445

ఆ. తల్లి కెఱఁగి ముదము ద్రౌపది కొనరించి, సకలపౌరజనుల జానపదుల
నెలమి నొలయ వీడుకొలిపి భూసురులకు, దానవిధుల సమ్మదం బొనర్చి. 446

వ. విపతులైనసతులకు సమగ్రధనంబు లొసంగి ధృతరాష్ట్రునిం బ్రభూతపూజా
కరణంబునం బరితుష్టునిం జేసి. 447

తే. తమ్ములును గృష్ణుఁడును బ్రమోదమునఁ దేల
నమ్మహీశ్వరుఁ డపుడు రాజ్యాభిషేక

మంగళము నొందినట్లు నెమ్మదిఁ దలంచి
గట్టి యైనయాఱట పెంపుఁ గాంచి పొలిచె. 448

వ. అట్లు శోభిల్లి వారల నుచితప్రకారసమాచరణంబులకుం జన నియోగించి య
భ్యంతరమందిరంబున కరిగె నట్లజాతశత్రుండు ¹సమ్యగంగీకృతసామ్రాజ్యుం
డయి జనసంపూజ్యం బగుచరితంబున సంప్రవర్తిలుచుండఁ బంచాశద్వాసరా
నంతరంబ వాసరపతి యుత్తరాయణగతుం డగుటయు. 449

ధర్మజుఁడు కృష్ణాదులఁ దోడ్కొని భీష్మునియొద్దకుం బోవుట.

సీ. అక్కౌరవేశ్వరుం డప్పుడు గదలి గాంధారిని ధృతరాష్ట్రధరణివిభుని
గొంతిని మున్నిడుకొని కృష్ణుఁ దమ్మునిఁ దనతమ్ములను విదురుని యుయుత్సు
సంజయులను గృపాచార్యధౌమ్యుల మంత్రకోవిదు లగుయాజకులను దోడఁ
గొని వస్త్రచందనాగురుపుష్పఫలఘృతకుండముల్ వట్టించుకొని యనేక
తే. రత్నములుఁ గాంచనంబుఁ దోరాఁగ నగ్ని
యంచితంబుగఁ దా సంఘటించి యోగ్య
జనసమానీతముగఁ జేసి సకలపరిజ
నంబుఁ గొల్వ మహావిభవంబు మెఱయ. 450

వ. చని భీష్ముని వీరశయనస్థానంబున కనతిదూరంబునం దేరు డిగ్గినం గృష్ణాదులును
రథావతరణంబులు సేసిరి తానును వారును బారాశర్య నారద దేవలప్రభృతి
పరమసంయమిసముపాస్యమానుం డగునమ్మాననీయుం జేర నరిగి మునిజనంబు
లకు వినతుం డయి తదభినందితుం డగుచు నాధర్మనందనుం డయ్యమరనదీ
నందనునకు నభివందనం బాచరించి సమీచీనధ్యానతత్పరుం డైన యద్దేవ
వ్రతు నుద్దేశించి. 451

తే. అనఘ వచ్చితి ధర్మనందనుఁడఁ బ్రణతి, యాచరించెద నాపలు కవధరింప
నవసరం బేని విను సమయంబు వార్చి, యగ్ని మొదలుగఁ దేఁ దగునట్టివాని.

సీ. తెచ్చితి ఋత్విజుల్ వచ్చిరి హరియు నీ తనయుఁడు ధృతరాష్ట్రుఁడును సమస్త
బంధులుఁ గలమహీపతులు విప్రులుఁ బౌరజనులు నేతెంచిరి సదయహృదయ
వీరిఁ జూడుము కను విచ్చి నావుడు నమ్మహాత్ముఁ డందఱఁ జూచి యానృపాలు
కేలు దెమల్చుచు మేలు సేసితి దైవయోగంబు గాదె నీ వొదవు టరయ
ఆ. మనుజనాథ ²మాఘమాసంబుశుక్లప,క్షంబు నామనమున సంప్రమోద
మావహిల్లఁ జేసె నని యభినందించి, యతని కధికహర్ష మావహించె. 453

వ. తదనంతరంబ ధృతరాష్ట్రునితో ని ట్లనియె. 454

తే. వేదశాస్త్రపరిజ్ఞానవృద్ధసేవ,నములు గలిగి యశేషధర్మములు నెఱిఁగి
వ్యాసమునిపతి దేవరహస్య మర్థిఁ, జెప్ప విని నిష్కళంకత నొప్పి తనఘ. 455

1 సమ్యగ్గృంగీకృత. 2 పుణ్యమాసంబు.

క. కావున భవితవ్యములకు, నీ వడలఁగ వలదు పాండునృపపుత్త్రులు స
ద్భావమునఁ జూడ నేర్చిన, భూవర తగ నీవు గన్నపుత్త్రులు గారే. 456

క. వీరిం బరిపాలింపుము, వీరలశుశ్రూషఁ జిత్తవృత్తి ముదమునం
గూరఁగ ధర్మసుతునిపైఁ, గారుణ్యము గలిగి పనులు గఱపుము నెమ్మిన్. 457

తే. ఏ నెఱుంగుదు నితఁడు నీయెడఁ బ్రియంబు
భక్తియును గల్గి యక్రూరభావుఁ డగుట
నీవు వత్సలత్వమున నీనృపతిఁ బంచి
పనులు గొనుము కౌరవకులభారధుర్య. 458

క. విను నీతనయులు దుర్యోధనాదు లవినీతిపరు లధర్మజ్ఞులు గ్రో
ధను లతిలుబ్ధులు వారల, మనమున నిడి వగవ వలదు మనుజాధీశా. 459

వ. అని పలికి కృష్ణు నాలోకించి. 460

భీష్ముఁడు శరీరంబు విడుచుటకు శ్రీకృష్ణు ననుజ్ఞఁగొనుట.

తే. దేవదేవ జీవాత్మక దేవవంద్య, శంఖచక్రగదాపద్మచారుహస్త
వాసుదేవ త్రివిక్రమ వరద పరమపురుష ప్రణతి యొనర్చెదఁ గరుణఁ జూడు

వ. అనుచు నమస్కరించి. 462

ఆ. బలము నీవ నాకు భక్తుండ నీయెడ, నాలు బిడ్డ లేనియట్టివాఁడఁ
గావు నన్ను నధిక కారుణ్యమున నిమ్మ, నుజ్ఞఁ గమలదళమనోజ్ఞనయన. 463

వ. అని వెండియు. 464

సీ. మాధవ పాండుకుమారవర్గమునకు గతి నీవ రక్షింపు కరుణ మెఱయ
దుర్బుద్ధి యైనయాదుర్యోధనునితోడఁ గృష్ణుఁ డెక్కడనుండు గెలుపు గలుగు
నక్కడఁ గంటినే బెక్కుమాఱులు నట్లు సెప్పఁగా నాపంపు సేయ కతఁడు
దనువారి నెల్లను సమయించి తానును సమసె నిన్నెఱుఁగుదు నమితమహిమ

తే. నరుఁడు నారాయణుఁడు ననుపరమమునులు
జగము రక్షించుటకుఁ గేలి జన్మ మొంది
సంచరించెద రని పరాశరసుతుండు
నారదుండును జెప్పిరి నాకుఁ దొల్లి. 465

వ. అనిన విని వాసుదేవుండు దేవవ్రతువదనం బత్యాదరంబున నాలోకించి. 466

ఆ. కీడొకప్డు లేదు కృతపుణ్యుఁడవు తండ్రి, వలనిభక్తి పెంపు గలవు దానఁ
గాదె బంటుఁబోలె గాంగేయ మృత్యువు, నీవశమున నిలిచె నిర్భరముగ. 467

భీష్ముఁడు శరీరంబు విడిచి నాకలోకగతుం డగుట.

వ. నీకు నే ననుజ్ఞ యిచ్చితి వసువులం బొందు మనినం బరమానందంబునం బొంది
పాండునందనులను ధృతరాష్ట్రునిం దక్కటివారలనుం గనుంగొని వాచేత

ననుజ్ఞాతుండన కదా యని పలికి యందఱం గౌఁగిలించుకొని యానృశంస్యంబు ను సత్యంబును నిత్యంబులుగాఁ బాటించి బ్రదుకుం డని చెప్పి తాను దొల్లి రాజుల గెల్చి తెచ్చినధనంబులు విప్రజనంబుల కిచ్చి ధర్మతనయుం జూచి యెల్ల బ్రాహ్మణులునుం బూజనీయులు ఋత్విజులు నాచార్యులు వృద్ధులు విశేషించిపూ జింపవలయువా రని నిర్దేశించి యూరకుండి ధారణానుక్రమంబున సమాహితా త్ముం డయి వాయువుల సన్నిరుద్ధంబు సేసిన నవి యూర్ధ్వగతిం గైకొనియె నమ్మహాత్ముం డవయవంబులం బ్రాణంబులువాసికొనుచు వచ్చునయ్యెచోట్లుశల్య రహితంబు లగు చుండె నట్లగుటం గాంచి కృష్ణాదు లగునఖిలజనంబులు నాశ్చ ర్యభరితాంతఃకరణు లగుచుఁ గీర్తించి రాసంయమచతురునిచే సర్వాయతన సన్నిరుద్ధం బై యాత్మ మూర్ధంబు భేదించి మహోల్కాకారంబున నాకసంబు కెగసి కొంతద వ్వరిగి యంత నంతర్హితం బయ్యె నప్పుడు పుష్పవృష్టి గురిసె దేవదుందుభులు మొరసె నంబరంబున సిద్ధులు సాధ్యులుం బొగడుచుం బ్ర మోదంబు నొంది రిట్లు దేవవ్రతుండు దివంబునకుం జనుటయు. 468

పరలోకగతుం డైనభీష్మునకు నగ్నిసంస్కారంబు సేయుట.

సీ. ధర్మపుత్త్రుండును దమ్ములు విదురయుయుత్సులు నగురుకాష్ఠోత్కరంబుఁ
జందనదారుసంచయమును గొని సమస్థలి సమంచితచితి యలఘుభంగి
విరచించి రయ్యుధిష్ఠిరుఁడును ధృతరాష్ట్రుఁడును నమ్మరున్నదీతనయుపుణ్య
గాత్రంబు సుస్నానకలితంబు విహితానులేపంబుఁ బుష్పదామోపశోభి
తే. తంబు లుత్తమక్షౌమావృతంబు నుజ్జ్వలాభరణభూషితంబుఁగా నధికభక్తిఁ
జేసి రప్పుడు సామంబు సెలగ హోమ, మాచరించిరి యాజకు లగ్నియలర.

క. కనకములు మణులు భూసుర, జనసంఘంబున కజాతశత్రుఁడు శ్రద్ధా
వినయప్రీతియుతంబుగ, ననేకములు వేడ్క నొసఁగె నవహితమతి యై. 470

వ. తదనంతరంబ. 471

క. తలదిక్కు గవలుఁ బాదం,బులదెస ధృతరాష్ట్రపాండుభూపాగ్రతనూ
జులుఁ బట్టి యధికవిభవో,జ్జ్వల మగుపాడెపయి నిడిరి శవరత్నంబున్. 472

వ. అమ్మెయి నన్నలువురును వహించిరి భీమసేనార్జునులు ధవళచామరంబు లిడిరి యుయుత్సుం డుత్తమచ్ఛత్త్రంబు వట్టె వృద్ధ లగు కౌరవస్త్రీ లాలవట్టంబులు వట్టిరి ధౌమ్యుండు క్రియాకలాపంబు నడపె నట్లు సొద సేర్చి దేవవ్రతుని దేహంబు శ్రౌతాగ్ని కాహుతిసేసి బహుకుండంబులెత్తి ఘృతంబు ప్రయోగించి ప్రజ్వలింపఁ జేసి రివ్విధంబునం బితృమేధంబు విభవమహితంబును విధివిహితం బునుంగా ననుష్ఠించి యక్కౌరవు లపసవ్యంబుగాఁ దిరిగి కృష్ణద్వైపాయన నారదదేవలప్రభృతు లనుగమింప భాగీరథికిం జని సర్వభరతభార్యాసమేతం బుగా నగ్గాంగేయునకుఁ దిలోదకప్రదానంబు లాచరించి రట్టి సమయంబున.

—● పుత్రశోకాతుర యైనగంగాదేవి కృష్ణాదులు గనుంగొని దుఃఖించుట. ●—

సీ. ఉదకంబులందుండి యుత్థిత యై శోకవిహ్వలత్వంబున వికలగమన
యగుచు నెమ్మోముపై నశ్రులు గ్రమ్మఁగాఁ జనుదెంచి కౌరవసమితియెదుర
నిలిచి భాగీరథి యలఘుండు దనకొడు కిలఁ బరికింపఁగా నెట్టిభంగి
వాఁ డయ్యెఁ జరితంబు పోఁడిమి మీ రెల్ల నెఱుఁగుదు రైనను నేను గొంత
తే. సెప్ప వినుఁడు దృఢవ్రతశీలుఁ డమల,బుద్ధి రాజవృత్తాఢ్యుఁడు భూరికృపుఁడు
గార్యసంవేది పితృభక్తిధుర్యుఁ డార్య, సమ్మతుండు విద్యాపరిశ్రమఘనుండు.
తే. కాశిరాజకన్యకలకుఁ గాఁ జెనంగి, [1]వానిచే గాసి యైరి భూవరులు పలువు
రంబకై పూని వాని మహాబలంబు, జామదగ్న్యుండుః దెరలుపఁజాల కరిగె.
వ. అని విలాపంబు సేసి వెండియు. 476

తే. అంతవాఁడు శిఖండిచే నట్టు లగుట
గనియుఁ బెక్కులు పఱియలు గాక యునికి
కతనఁ జేసి వజ్రమయంబు గాఁగ నోపు
నని తలంచెద నా డెంద మన్నలార. 477

వ. అని వగచిన గంగాదేవికి దేవకీనందనుం డిట్లనియె. 478

—● పుత్రమరణదుఃఖిత యగుగంగను కృష్ణద్వైపాయనుం డూఱడించుట. ●—

తే. నీవు శోకంబు దక్కుము నీసుతుండు, పరమగతి నొందె శాపసంప్రాప్తిఁ జేసి
వసువు మర్త్యుఁడై వర్తించె నసదృశప్ర,భావుఁ డాతఁడు వగ పేల దేవి నీకు.
చ. అతని శిఖండి యేల యమరాధిపుఁడుఁ సమయింపఁ జాలునే
యతఁడు నిజేచ్ఛఁ జేసి నరునంచితదివ్యశరంబు లంగసం
గతములు సేసి పాన్పుగ సుఖస్థితి మృత్యువు మాన్చి యుండి కీ
ర్త్యతిశయ మొంది తా వలచి నప్పుడు వోయె విషాద మేటికిన్. 480
వ. అని యూఱడిల్లం బలికెఁ గృష్ణద్వైపాయనమునివరుండును బరమాదరణీయ
తత్పరవచనంబుల నజ్జాహ్నవీదేవికి నానందం బాపాదించెఁ దదనంతరంబ యాత్మీ
యసలిలసాంగత్యంబు నొందు నమ్మందాకినిచేతం గృష్ణాదులు నందఱు జనపతు
లును ననుజ్ఞాతులు నాశీర్వాదప్రీతులు నై మునులునుం దోడ నడవ నది వెడ
లిరని యిట్లు భీష్మునివృత్తాంతంబు వైశంపాయనుండు జనమేజయునకుఁ జెప్పిన
నప్పుడమిఱేఁ డిత్తెఱంగున నత్తాతకు వలయువిధానం బాచరించి చరితార్థుం
డై నయప్పార్థివముఖ్యుండు మఱియెట్టిచందంబునం బ్రవర్తించె మునీంద్రా యెఱిం
గింపవే యని యడుగుటయు. 481

చ. సకరుణదివ్యచిత్త పరిశాంతమహత్త్వవిధానవిత్త ని

---

1 యతనిచే గాసి యైరి భూపతులు పలువు.

ర్వాకృతివిలాసహృద్యశ్రుతివిస్తరవిస్ఫురదైకవేద్య పా
వకబహుభవ్యనామ పరివర్ధనసంక్షయదూరధామ వి
శ్వకలితతోషణా సుభగసాత్యవతేయవచోవిభూషణా. 482

క. [1]సత్సేవ్యచరణ శమవ, ద్వాత్సల్యాభరణ ధర్మతత్త్వోద్ధరణా
హృత్సంగతభక్తికదురి,తోత్సారణధుర్యదృఙ్మయూఖవిసరణా. 483

మాలిని. స్మయవిరహితపూజ్యా మంత్రగీతాధిరాజ్యా
నయనహిమగుసూర్యా నైష్ఠికక్షేమధుర్యా
దయితభువనరక్షా [2]దాంతిసంపద్యతాక్షా
నియమనికటవర్తీ నిష్కళానందమూర్తీ. 484

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున యానుశాసనికపర్వంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

శ్రీ మ దాం ధ్ర మ హా భా ర త ము నం ద లి
యానుశాసనికపర్వము సమాప్తము.

---

1 సత్సేవ్యాచరణ సము, ద్వాత్సల్యా. 2 దాంతిసంవిత్సమక్షా; దాంతిసంపత్సమక్షా; దాంతిసిధ్యత్ప్రమోక్షా.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

అశ్వమేధపర్వము, ప్రథమాశ్వాసము

నామకపార్వత్యభి
ధానకమాధుర్యధుర్యతత్త్వశ్లేషో
పానీతనిరంతరసాం
ద్రానందప్లావితాత్మ హరిహరనాథా. 1

శోకమగ్నుం డగుధర్మజునిఁ గృష్ణాదులు ప్రబోధించుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లమరనదీనందనున కు
దకకర్మం బాచరించి ధర్మనందనుండు ధృతరాష్ట్రపురస్సరంబుగ భాగీరథి
యుత్తరించి తత్తీరదేశంబున. 2

ఉ. ఉమ్మలికంబునం బొగులునుల్లముతోఁ బొరి లోచనంబులం
గ్రమ్మఁగ నశ్రువారి ధృతిగౌరవ మేద మహోగ్రబాణపా
తమ్మున మ్రొగ్గునేనుఁగువిధమ్మున నేలకు వ్రాలఁ బట్టె వే
గమ్మ వృకోదరుండు మురఘస్మరుపంపున నమ్మహీశ్వరున్. 3

ఆ. పట్టె యతఁడు దనదు పైచీర యాస్తరణంబు నేసి భూస్థలంబునందుఁ
బెట్టె మానసములు పెద్దయు నలఁదురి, యర్జునాదిసోదరాలి వాడివె 4

వ. కృష్ణుం డుచితవచనంబుల నాభూపాలుం బ్రబోధించె నప్పుడు ధృతరాష్ట్రుండు
గదిసి కూర్చుండి యక్కురుపతితోడ. 5

సీ. క్షత్త్రధర్మంబునఁ గైకొంటి మేదిని యుమ్మలికింపక లెమ్ము వత్స
యనుజవర్గము నీవు ననుభవింపుము శోకకాలంబు గా దిది యేల వగవ
నని పల్కి విదురహితాలాపములు దన వినకుండుటయు సుయోధనునికీడు
నద్దుష్టబుద్ధిఁ దా ననుసరింపఁగ ధర్మ మెడలినకతమున నింత పుట్టె

ఆ. ననియుఁ దెలియ నాడి తనకుగాంధారికి,వగలు మిగులఁ బొగులవలయుటయును
నుగ్గడించి మమ్ము నొంటవగ్గులఁ గనుం,గొనుము వంత దీర్పు మనియె నధిప. 6

వ. అనిన విని యుదారకున్నం గని శౌరి యక్కౌరవపతితో బంధువులు శోకంబు నొందిన మృతకోటికిం బరితాపంబు వాటిల్లు నట్లుం గాక భవదీయజ్ఞాతులు సమరంబున ననివర్తులై యూర్ధ్వలోకవర్తులైరి వారికి శోకింపం బని యేమి శోకించిన వారలు మగిడి వత్తురే యని పలికి వెండియు. 7

క. వినవలయు వాని నెల్లను, జననాయక వింటి నీవు శాంతనవునిచే వనట యుడుగు మింక దుర్మతి,యును బోలెను వగచుచుండు టుచితమె నీకున్.

వ. వ్యాసనారదాదులును నిన్ను బోధించిరి వారివాక్యంబు లూహింపుము. 9

చ. అతులితదక్షిణాన్వితమహాధ్వరకర్తవు గమ్ము దేవతా పితృనివహంబులం గరము ప్రీతియు భక్తియు నుల్లసిల్లన ర్చితములు సేయు ముర్విం బ్రజం జేకొని రక్షఘటింపు బంధుసు స్థితు లొనరింపు మెప్పు నతిథివ్రజపూజ లొనర్పు భూవరా. 10

వ. అనిన విని ధర్మనందనుండు సాత్యవతేయు మొగంబు గనుంగొని దేవా భవదీయదయాప్రేమంబులు నాపై నెప్పుడు నత్యంతగాఢంబులై యుండు నన్నుం బెక్కుభంగుల రక్షించితి రిటమీంద వనంబున కరుగ ననుజ్ఞ యిచ్చుట నాకుం బ్రియం బరుగని యట్లయినం బితామహాకర్ణులం జంపించినక్రూరకర్మునకు శాంతి యెట్లు గలుగు నమ్మహాకల్మషం బేమిటం బాయు నయ్యనుష్ఠానంబు విధియింపుం డని పలుకుటయు నాధర్మధుర్యునకుం బారాశర్యుం డిట్లనియె. 11

సీ. నిష్ఠించి యిబ్భంగి నీకేము సెప్పిన వాక్యంబు లెల్లను వఱదం గలసి పోయెనే నీదగు బుద్ధి యింతొప్పదో కాక మర్త్యుండు గాండు కర్త యీశ్వ రునినియోగమున మేలును గీడు నొనరించుం గాన నీమదిం బాపకర్మశంక గలిగెనేనియును యాగముల దానంబుల నది వాపికొన రాదె యశ్వమేధ

తే. మధికదక్షిణాన్వితముగ ననఘ చేయు మంతతో భవదీయచిత్తానుతాప మంతయును బాయు రఘురాము నట్లుం బూరు భరతులును బోలె దానతత్పరుండ వగుము. 12

చ. అన విని యమ్మునీశ్వరున కానృపుం డిట్లను నశ్వమేధయా గనిరతి భూమిపాలు గతకల్మషుం జేయంగం జాలు నాంగ ము న్నును వెడ వింటి సజ్జనమనోజ్ఞవచోమహనీయ నీవు సె ప్పినపలు కూంది యాక్రతువు ప్రీతి నొనర్చెద నెల్లభంగులన్. 13

వ. అని పలికి మునీంద్రా యొక్కవిన్నపం బవధానంబుతో నవధరింపు మశ్వమేధం బధికదక్షిణాన్వితంబు గావలయు ననుట దెల్లంబుగా మీరు నాన తిచ్చితిరి నా కర్థంబు లేదు కయ్యంబున మృతు లయిననరపతుల సుతులు శిశువులును

శోకాక్రాంతులునుం గావున వారలవలన ధనాహరణం బత్యంతాకరణీయంబు
ను దుర్లభంబును నైనది దొల్లి దుర్యోధనుండు మాతోడియీసునం జేసి
పెక్కండ్రు రాజులను ముక్కడిమూఁకలనుం గూడఁ బెట్టి ధనంబు వ్యయవెట్టి
భూమియు బండారంబునుం బాడుచేసె నివ్విధంబున నిర్ధనత్వంబు వాటిల్లె
ధనార్జనంబునకు నొండొకవెరవు దొరకొన దిట్టిది కర్తవ్యంబని యెఱుంగకున్న
వాఁడ మంత్రులరై నాకుఁ గార్యం బెఱింగింప వలయునని ప్రార్థించిన నమ్మహా
త్ముం డమ్మహీపతిం బరమాదరంబున నాలోకించి కొండొక విచారించి. 14

సీ. అనఘ మరుత్తుండు యజ్ఞంబు సేసి మహాధనరాసుల నవనిసురుల
కిచ్చె వా రవి గడు నెక్కుడై యుండుటఁ ద్రవ్వితండంబులు దమగృహముల
నిడికొని పెఱధన మెల్లను నిధియుఁ గా నిమ్మైననెలవున నిడుచు నుండి
యందఱు నేకవాక్యత దీని నెవ్వరు గనినను నిది వారిధనమ యనిరి

ఆ. మానవేంద్ర యమ్మహానిధానము దెచ్చి, వలసినట్లు నీవు వ్యయము సేయు
మనిన ధర్మతనయుఁ డతఁ డెట్లుపార్జించె, నంతకాంచనము మహాత్మ చెపుమ.

క. అనుటయు నాసత్యవతీ, తనయుండు మరుత్తుపుణ్యతరచరితంబుఁ
వినఁ గోరుట మే లెంతయు, వినిపించెద వీను లలర వినుము నరేంద్రా. 16

వ. అని పలికి యిట్లనియెఁ గృతయుగంబున దండనీతిప్రవర్తకుం డగుమనువునకుఁ
[1]ప్రజాని యనుతనయుం డుదయించె నతనికి క్షుతుం డుద్భవించె నాతనికి
నిక్ష్వాకుండు ప్రభవించె నాభూపతికి నూర్వురు సుతు లుదయించి రం దగ్ర
జుం డగువింశునకు వివింశుం డుదయించె నప్పుడమిఱేనికిం బదియేవురు గొడు
కులు పుట్టిరి వారిలోనం బెద్దవాఁ డగుఖనీనేత్రుం డధికబలశౌర్యుండును నకా
ర్యపరుండును నై సోదరులం గలిపికొని నడవక పదునలువురం జెఱచి సామ్రా
జ్యంబుఁ గైకొని యుండి. 17

సీ. మంత్రివిద్వేషంబు మాన్యపరాభవంబును బ్రజాపీడనంబులును గలిగి
మొక్కలీఁ డగుటయు ముచ్చిలి మంత్రు లాతనిఁబాపి యతనినందనుని రాజ్య
మునకుఁ బట్టముగట్టికొని యక్కుమారుండుదమయయ్యచేటు చిత్తమునఁదలఁచి
సచివప్రభృతు లగుసర్వజనంబుల యాత్మల ననురాగ మావహిల్ల

తే. సత్యమును బాడియును నొప్ప నిత్యధర్మ, పరత వర్తిల్లె నమ్మహీశ్వరుఁడు సతత
దానతత్పరుఁ డై కల ధనము లెల్ల, విప్రులకు నిచ్చి దారిద్ర్య వికలుఁ డయ్యె.

క. దానఁ గడు డస్సె నాతని, సేన యరాతు లది యెఱిఁగి చెచ్చెర బలసం
తానముతోడం బైకొని, యానరపతిఁ జెఱిచి రాతఁ డాప్తులుఁ దానున్. 19

క. [2]వనమునకు నేఁగె సంయమి, జనములు నచ్చెరువు నొందుచందంబున న
జ్జనవిభుఁడు నియతి నట తప, మొనరించి మహాప్రభావ మొందె కడంకన్.

---

1 ప్రజ సంధి. 2 వనమునకు నేఁగి...చందంబున నుగ్రనియతి శోభిల్లం దప.

క. అమలమతిఁ గరముఁ గ్రాలుగ, నమరిచి మానితతపోమయాధికశక్తిన్
దమనక్రియ యొనరించిన, నమితగుణా చెప్పఁ జిట్ట లయ్యెను దానన్. 21

వ. ఆకర్ణింపుము. 22

క. భటతురగసామజరథో, ద్భటసేనాసముదయములు బహుళరుచిసను
త్కటకాంచనరాసులు న,చ్చటఁ బొడమెం జూడ నక్కజం బగుభంగిన్. 23

వ. ఇట్లు బలంబును ధనంబునుం గల్గుటయును. 24

క. ఆనరపతి నయమున రిపు, భూనాథులమీఁద నడచి పోరుల వారిన్
సేనాయుతముగఁ జంపియుఁ, గానలకుం దోలియును బ్రకాశత నొందెన్. 25

క. కరధమనంబున నాతఁడు, కరంధముఁ డనంగఁ బరఁగి గౌరవమున వి
స్ఫురణము విభవము శౌర్యముఁ,గరుణయు ధైర్యంబు వెలయఁగా నిలయేలెన్.

తే. శమము దమమును సత్యశౌచములుఁ గలిగి,యజనశీలత నశ్వమేధాధ్వరంబు
లంగిరసుఁ డుపదర్శకుండై నయింపఁ, బెక్కొనర్చెలోకములు సంప్రీతిఁబొగడ.

వేదవ్యాసమునీంద్రుండు ధర్మజునకు మరుత్తునిచరితంబు సెప్పుట.

క. అతనిమనుమఁడు మరుత్తుం, డతులయశుఁడు విష్ణుసదృశుఁ డనఁ దగు నాగా
యుతబలుఁడు ధర్మతత్త్వ, స్థితివిదుఁడు సమిద్ధబహుళతేజుం డధిపా. 28

ఉ. అమ్మనుజేశ్వరుండు విభవాతిశయంబు వెలుంగ నశ్వమే
ధ మ్మొనరించు చుండి వివిధస్ఫురితాలయముల్ ప్రదీప్తభాం
డమ్ములు సత్పదార్థము లిడం దగుతక్కును గల్గుసిద్ధపా
త్రమ్ము లసంఖ్యముల్ పసిఁడిఁ బ్రస్తుతి కెక్క ఘటించె భూవరా. 29

వ. అట్లు సమకట్టి యతండు. 30

చ. హిమగిరిసానుదేశమున నెక్కుడు వైభవ ముల్లసిల్ల య
జ్ఞము దగఁ జేసి భూమిసురసంఘము లెల్లను దృప్తిఁ బొంద హే
మ మొసఁగెఁ గుప్పఁగూరలు సమగ్రకుతూహలుఁడై కనత్సువ
ర్ణమయగృహక్రియోపకరణప్రకరంబులు నిచ్చె భక్తితోన్. 31

వ. అని చెప్పి యిది మరుత్తుని యాభిజాత్యంబును తదీయవిత్తవిశేషంబులు నెఱిం
గించుట యవ్విత్తం బతనికి దొరకొనినతెఱంగును నెఱింగించెదఁ దదంచితక్ర
తుక్రియాప్రకారంబును జెప్పెద వినుమట్లు కరంధముఁ డనం బరఁగి మనువంశ
దీపకుం డై పేర్చినయాభూపతి నిజతపఃప్రభావంబునను మహానుభావుం డగు
నంగిరసుండు దన కుపద్రష్ట యయి యనేకాశ్వమేధంబులు సేయించుటం జేసి
యావహిల్లినమాహాత్మ్యంబునను మహీపతు లెల్ల గొలువం బూజ్యసామ్రా
జ్యం బనుభవించి తనవలచినయప్పుడ తనువుతోడన యూర్ధ్వలోకంబునకుం
జనియె నమ్మనుజపతితనయుం డవిక్షిన్నామధేయుండు ధరాభారధౌరేయుం

డై యతనిన పోలి ప్రజలం బాలించె 32

చ. అతనిసుతుండు సూవె మనుజాధిపసత్తమ యమ్మరుత్తుఁ డా
పతి దనతండ్రిపిమ్మటఁ గృపారతుఁ డార్యుఁడు దండనీతివి
శ్రుతమతి దానశీలుఁ డన రూఢికి నెక్కి తదీయ రాజ్యసు
స్థితి వెలుఁ గొందె వాసవునిఁ జీరికిఁ జేకొనఁ డీసు పెంపునన్. 33

క. వాసవుఁడును నవ్విభునెడ, నీసు గలిగి తన్ను మిగుల నీ నని తచ్చిం
తాసక్తుం డై మంత్రిని, వాసమునకుఁ జనియెఁ బూరువంశప్రవరా. 34

వ. చని యతనితోడ. 35

సీ. అనఘ మరుత్తుండు నిను వరింపఁ దలంచుఁ దనయజ్ఞమున కుపద్రష్ట గాఁగ
నమరాధిపతి యగునట్టినాకును జేసి యుపదర్శనం బింక నొక్కమర్త్య
నకుఁ జేఁత నీపెంపునకు హాని గాదె నర్ణ విడిచి యాతనియజ్ఞవిధులు నడపుఁ
డాతనిఁ దొఱఁగి మదాప్తత మెఱయు పెక్కాడంగ నేటికి ననుడు నతని
తే. పలుకులకు నవ్వి యాబృహస్పతి మహాత్మ, యెఱుఁగ నేనిన్ను నన్ను నీవింత సెప్ప
నేల సర్వలోకముల కధీశుఁ డైన, నీగురుం డొరు నాసించునే మహేంద్ర. 36

వ. అని వెండియు. 37

ఆ. అగ్ని సల్లనైన నబ్జమిత్త్రుఁడు మైల, పడ్డ నుర్వి వొరలఁ బడిన మేరు
నగము సంచలించినను బొంకు వొరయునే, నాదుపలుకు నెమ్మనమున నమ్ము. 38

క. అన విని ప్రమదంబునఁ దే, లినచిత్తముతోడ సమదలీలం జనియెం
దనమందిరంబునకు సుర, లనురాగముఁ బొంద నింద్రుఁ డమలచరిత్రా. 39

సీ. అది యంతయును విని యమ్మరుత్తుఁడు త్రిదశాచార్యుకడ కేఁగి యతనితోడ
నీకు నెఱిఁగించి నీయంపునన యేను సంభారముల నెల్ల సంఘటించి
యజ్ఞాచరణమున కమరి యున్నాఁడ నీ వుపదర్శనంబు సేయుటకు రమ్ము
నావుడు నింద్రుండు ననుఁ దనయాగమునకు మున్న వరియించినాఁడు నాకు
తే. నెట్లు రావచ్చునని యె నాయింద్రమంత్రి, యట్లు వలికిన మాతాత కనఘ నీదు
తండ్రి సంప్రీతితో నుపద్రష్టయయ్యె, నట్ల కృపసేయు మని పల్కె నవ్విభుండు.

చ. విని ధిషణుం డమర్త్యులకు విన్నను వొప్పఁ గ్రతుప్రయోగముల్
మనము దలిర్పఁగా నడపి మర్త్యునియాగమునొజ్జఁ గాఁగఁ జా
ల నిది నిజంబ యింక ననులాప మొనర్పక పొమ్ము వేఱ యొ
క్కని నుపదర్శనంబునకుఁ గైకొను మారసి నీవు నావుడున్. 41

వ. అజ్జనపతి లజ్జితుం డై మగిడి వచ్చి యెదుర నారదుం గని వినయం బెసంగ
వినతుం డై నిలిచిన నమ్ముని యతనిం గనుంగొని యెట వోయి వచ్చె దేల
విన్ననై యున్నవాఁడవు నీతెఱం గెఱింగింపు మెవ్విధంబున నైన నీవిషాదంబు
మాన్చెద ననుటయు నమ్మనుజవరుండు మదీయాధ్వరంబునకు నాంగిరసు నుపా

ధ్యాయుండుగా వరియింపంబోయితి నద్దేవగురుండు నన్ను దూషించి పరిత్యజించె
నింక నేటి బ్రదు కని పలికిన నప్పరమసంయమి యప్పుడమితేనితో బృహస్పతి ని
న్నొల్లకున్న నేమి యంగిరసునిపిన్న కొడుకు సంవర్తుం డాధిషణుచేత ధిక్కరింపం
బడి సకలంబును విడిచి వెడలి వైరాగ్యంబు పెంపున దిగంబరుం డయి తిరుగు
చున్నవాఁ డతనిపాలికి నరుగు మమ్మహాత్ముండు భవత్సుఖంబునకు సుపదర్శనం
బాచరించు ననవుడు సంతసిల్లి యాభూవరుం డి ట్లనియె. 42

క. మునివర బ్రదికితి సంవర్తుని నెచ్చటఁ గాంతు నెప్పరుసునం దగ నా
డిన నతఁడు ద్రోపు సేయక, ననుఁ గైకొను నెఱుఁగ జెప్పు నాకుం గరుణన్.

వ. అని ప్రార్థించినయప్పార్థివోత్తమునకు న త్తపోధనస త్తముం డి ట్లనియె 44

సీ. భూపాల యతఁడు కాశీపురిఁ బాయక వర్తించు నున్మత్తవర్తనమున
నతని నెఱింగెడునట్టియుపాయంబు వినుము పురద్వారమున శవంబు
నిడికొని నీ వుండు మేతెంచి చూచి నివర్తించువాని సంవర్తుఁ గాఁగ
నెఱుఁగుము మరలి య ట్లేఁగంగ వెనుకన పొమ్ము నిశ్చలభక్తిపూర్వకముగ

ఆ. నెచట నైన నీకు నేకాంత మొదవిన, శరణు సొరుము వినయభరితవృత్తి
నాదుగుఱుతు సెప్పినా రెవ్వ రనినను, జెంద నారదుండు సెప్పె ననుము. 45

మరుత్తుఁడు సంవర్తునిఁ దనయజ్ఞమున కుపద్రష్టఁగా వరియించుట.

సీ. ఇప్పుడు నారదుం డెం దున్నవాఁ డని యడిగినయట్లైన నతఁడు నాకు
ని న్నెఱింగించి యగ్నిప్రవేశము సేసె ననుము శంకింపక యనుడు నమ్మ
హీపతి వారాణసీపురంబున కేఁగి దిక్కుమాలినపీనుఁ గొక్కచోటఁ
బడి యున్నఁ గని దానిఁ బట్టించికొని పురద్వారప్రదేశంబు సేర నరిగి

తే. యచట నక్కుణపము నిడి యంతనంత, వేచికొనియుండఁగా నొక్కవెఱ్ఱివాఁడు
వచ్చి శవముఁ గనుంగొని వాటువడ్డ, యసరమునుబోలెఁ గ్రమ్మఱ పాఱుటయును.

వ. వాని సంవర్తుం గా నెఱింగి యజ్ఞపతి యతని ననుజ్ఞన చనం జన నతండు మరలి
చూచి పైఁ ధూళి సల్లియు నుమిసియు వేఁదుఱుచందంబు భావింప నాభూ
వల్లభుండు. 47

క. వినయముతోఁ గేల్ మొగుడ్చి, ననుగమనం బుడుగ కరుగ నాతండును ని
ర్జన మగుప్రదేశమునకుం, జని యొకవటవిటపినీడఁ జదికిలఁ బడియెన్. 48

వ. డప్పి భావించుకొని యమ్మహాత్ముం డట్లు కూర్చుండుటయు. 49

సీ. ఆరాజు సేరి సాష్టాంగప్రణామంబు సేసి నిల్చిన ననుఁ జెప్పి నిన్ను
ననఘ పుత్తెంచినయతనిపే రెఱిఁగింపు నిజ మైన సిద్ధించు నీమనోర
థంబు బొం కగు నేనిఁ దలయేడువ్రయ్యలై పడు దని యమ్ముని పలుకుటయును
నారదుఁ డెఱిఁగించె నాకు మి మ్మని నిజ మాడిన సంవర్తుఁ డాతఁ డెచట

తే. నేమి తెఱఁగున నున్నవాఁ డెఱుఁగ వలయుఁ
జెప్పు మనుడు మీ తెఱఁ గెల్లఁ జెప్పి నన్ను
నిందుఁ బుత్తెంచునపుడ యయ్యాదృశధర్మ
పరుఁడు సొదఁ జొచ్చె నని చెప్పె నరవరుండు. 50

వ. చెప్పిన నప్పరమముని యప్పుడమితేనియాననం బాలోకించి. 51

క. ననుఁ గానఁగ నీవచ్చిన,పని యెయ్యది యనిన నానృపతి నాయజ్ఞం
బునకుఁ గృప మీర లుపద,ర్శనముం జేయంగ వలయు సంయమినాథా. 52

వ. ఏను మరుత్తుం డనువాఁడ భవదీయజనకుం డుపాధ్యాయుండు గాఁ గ్రతుకర్త
యైనకరంధమునిపౌత్త్రుండ ననుటయు సంవర్తుండు సంప్రీతి నాతనితో నీవు
నీకార్యంబు నాకుం జెప్పితి నా తెఱంగు వినుము మాయన్న యగుబృహస్పతి
దనతపోబలంబున నన్ను నవమానించిన మదీయగృహధనాదివస్తువు లెల్లను
విడిచి యిట్లు దిరిగెద నను బోఁటిపీనుంగు నీ కుపద్రష్టయైన నయ్యెడు పెంపునుం
గలదె యమ్మహాత్ము నీవు వరియింపు మట్లు గాక యేన కావలయు ననుతలంపు
గలదేని. 53

ఆ. అన్న నాకు మాన్యుఁ డాతండు వనుపంగ, నాచరింతు నీదుయాగమునకు
నౌజ్జతనము వేగ ముర్వీశ యగ్గురుఁ, గని యనుజ్ఞ వడయు మనిన విభుఁడు.54

సీ. ఆతనికడకు మున్నరిగితిఁ గృప వుట్టఁ బలికితి నతఁడు నాపలుకు సరకు
గొనక యమర్త్యయాజనము ననుష్ఠించు నేను మర్త్యునియొజ్జ నేలయగుదు
ననియె నాతోడియీాసున వాసవుఁడు గురు నుడిపినకతమునఁ గడఁగి గురుఁడు
నను ధిక్కరించె నిం కనఘ యం దేమని పోదు మీామాహాత్మ్యమునను వాస
ఆ. వుని నతిక్రమింతు నని నమ్మి యున్నాఁడఁ, గైకొనంగ వలయుఁ గరుణ వెలయ
ననిన మునియు నట్ల యయ్యెడుఁ గా కని, పలికె మఱియు నానృపాలుతోడ.

*తే. అయ్యెడుం గాక యిపుడు నీ కనుచు నీవు, సంచలించినయప్పుడ శాప మిత్తు
నీకుఁ గీడును బొటిల్లు నింత దలఁచి, సుస్థిరుండవు గావలె సుజనవర్య. 56

వ. ఏను నీయధ్వరంబున కుపదర్శనంబు సేయుచుండ నద్దివస్పతియు బృహస్పతియుఁ
బ్రద్వేషించి రోషంబు వాటింతురు దానికి నులికి నీవు సంచలించిన మదీయ
శాపంబునం గీడు వచ్చు నింత దలంచి సుస్థిరనిశ్చయుండవు గావలయు విచా
రించుకొ మ్మనిన నమ్మహానీయుతో నమ్మహీనాథుండు. 57

సంవర్తుండు మరుత్తునియజ్ఞమున కుపద్రష్ట యగుట.

సీ. నీకృప గాంచితి నాకు నిం కొండువిచారంబు లేటికి సంయమీంద్ర
యాదివస్పతియు బృహస్పతియును నేల పశుపతి విద్వేషపరతఁ గలఁచె

* ఈపద్యము వ్రాతప్రతులందుఁ జూపట్టదు.

నేనియుఁ గలఁగుదు నే యని పలికి యీసంగతి వాసిన సరసిజాక్ష
చంద్రతారకకులాచలములు గలయంతకాలంబుఁ బుణ్యలోకములు లేక
తే. పోవు నని శపథము శుద్ధభావవృత్తిఁ
బలుకుటయు మెచ్చి యమ్మునిపతి మహేంద్రు
కంటె నిను ధనవంతునిఁ గా నొనర్చి
క్రతువు నడపుదు నని చెప్పి ప్రమద మెసఁగ. 57

వ. మఱియు నిట్లను నెట్టెఱంగున నేను ధనవంతుండ నగుదు నంటేని వినుము హిమవంతంబు నుత్తరభాగంబున ముంజవంతం బనుపర్వతంబు గల దందు శివుండు శివాసహాయుండై సురసిద్ధగరుడగంధర్వాదిసమస్తభూతజాలంబు సేవింప విహరించుచుండు. 58

క. మరణజరారోగము ల,[1]గ్గిరియెడిరువులను లే వఖిలగుల్మలతా
తరువులఁ గుసుమఫలంబులు, గర మొప్పుచు నుండు నెల్లకాలములందున్. 59

తే. ఆనగంబుపార్శ్వంబుల నరుణకిరణ, రుచివితానంబు ననుకరించుచు వెలుంగు
శుద్ధకాంచనమయశిలాస్థూలవాలు, కాప్రభాజాల మాశ్చర్యకారి యగుచు. 60

వ. మన మయ్యెడకుం బోయి. 61

సీ. శ్రీకంఠు రుద్రుని శివుఁ బూషదంతఘ్నుహరునిఁ గపర్ది శంకరుని నంత
కాంతకు వరదుని నాదిదేవునిఁ ద్రిలోచను సహస్రాక్షుని శాంతమూర్తిఁ
[2]చీరవాసుని ధన్వి సిద్ధు దండధరు మృగవ్యాధు నుష్ణీషిఁ గనకబాహుఁ
బశుపతి వృషు భూతపతి మాతృభక్తుని నజు నగ్నివక్త్రుని నభవు భవుని
ఆ. భక్తిఁ బ్రస్తుతించి ప్రణతులఁ దేల్చి త, త్కరుణ వడసి పసిఁడి ద్రవ్వి తండ
ములు నృపాల పెక్కుమోపులు దెత్తము, రమ్ము భారవహులఁ దెమ్ము చాల.

క. అని పలికి యమ్మహాత్ముఁడు, గొనిపోవఁగఁ బోయి శివు నకుంఠితకరుణం
గనక మసంఖ్యముమోపులు, గొని వచ్చె నతండు మంచుకొండయిరువులకున్. 63

వ. ఇట్లు మహాధనవంతుండై మరుత్తుండు సువర్ణమయంబులుగా యజ్ఞవాటంబును భాండప్రముఖసకలక్రియాసాధనంబులును శయ్యాసనాదులుం గావించుకొని తత్ప్రదేశంబున నతిమానుషం బగువిభవం బెసంగ యజనంబున కుపక్రమించుటయు బృహస్పతి యంతయు నెఱింగి యంగంబు గృశంబై వెలరు వాఱునట్టి వగం బొందిన సంక్రందనుండు సూచి యవ్వాచస్పతి కిట్లనియె. 64

ఆ. తెలివి వొంది యున్నదియె నీదుచిత్తంబు, సురలప్రదుకు తెరువు లరసినడపు
చున్నవాఁడవే సముత్సాహమున వారు, నీకుఁ బ్రియ మొనర్చి నేర్చి మంద్రె.

వ. అనుటయు నాచార్యుండు సర్వంబు సంపన్నంబయనిన ననిమిషపతియతనితోడ.

క. నీమొదలు డస్సి వెలువెల, నైయున్నది నీకు నిట్టి యధికపువగపుం

---

1 గ్గిరియం దెయ్యెడల తే. 2 చీరవాసుని ధన్విఁ బిసదంతు సిద్ధు మృగవ్యాధు.

చేయఁగ వెలివనినీచులఁ, జేయుదు దండితులఁ గాఁగఁ జెప్పుము వారిన్. 67

వ. అనవుడు నాచార్యుం డట్టిది లేదు మరుత్తుండు మహనీయం బగుమఖం బొనరింప నుద్యోగించినవాఁ డతనికి మద్విరోధియగుసంవర్తుండు యాజకుండయి యది నడపువాఁ డయ్యె నని వింటి మద్విషాదంబునకు మూలం బిది యట్లు గాకుండం జేయవలయు నజ్జననాయకు నియమించి సంవర్తునియాజకత్వంబు నవశ్యంబును మాన్పునది యని పలికినం బాకశాసనుండు పార్శ్వంబున నున్నయగ్నిదేవు నాలోకించి నీవు మరుత్తుపాలికిం బొమ్మతండు క్రతుకరణంబున కుత్సహించిన వాఁడు తదీయం బగునుపదర్శనంబు బృహస్పతి యాచరించువాఁడు గా సంఘటించి రమ్మని నియోగించిన. 68

ఆ. అట్లు సేయువాఁడ నని యగ్ని నిజతను,స్ఫురణ మతిశయిల్ల నరుగుటయును
నుల్ల మచ్చెరువున నూన మరుత్తుండు, ప్రణతి యాచరించి భక్తితోడ. 69

అగ్నిదేవుం డింద్రసందేశము మరుత్తున కెఱింగింప వచ్చుట.

సీ. సంవర్తుఁ బిలిచి యాసనపాద్యముఖ్యోపచరణముల్ నడపించి పరిసరమున
నున్న నయ్యనలుఁ డయ్యుర్వీశ్వరునితోడ బలవైరి వనుప నీపాలి కనఘ
యరుగుదెంచితి దూతనై యన్న నవ్విభుం డవ్వాసవుండు సౌఖ్యమున వెలుఁగు
చున్నాఁడె యమరసముత్కరం బతనికిఁ బ్రియ మాచరించి వర్తించుచున్నె
ఆ. యాదరంబు గలదె నాదెస నాసహ,స్రాక్షునెమ్మనంబునందు హవ్య
వాహ యనుడు నతఁడు వసుమతీపతికి ని,ట్లనియెఁ గౌరవాన్వయాగ్రగణ్య. 70

క. సురనాథుఁడు దద్దయు సుఖి, సుర లాతనికిం బ్రియంబు సొలయక యొనరిం
తురు నీదెస నాదర మ, ప్పురుషవరున కగ్గలంబు భూపవరేణ్యా. 71

వ. నావచ్చినపని సెప్పెద నాకర్ణింపుము. 72

క. నీజన్మమునకు ధిషణుఁడు, యాజకుఁడై మర్త్య నిన్ను నమరత్వదశా
భ్రాజిష్ణుఁ జేయు నమ్మెయి, రాజితముగ నాచరింపు క్రతుకార్యంబున్. 73

వ. ఇది యింద్రుండు నీతోడం జెప్పు మన్నకార్యం బనుటయు నమ్మనుజనాథుం డమ్మహాత్ముతోడ. 74

ఆ. అనఘ యేడుమ్రొక్కులా బృహస్పతికి మ్రొ,క్కెద నతండు నన్ను నదయవృత్తి
నపహసించి తాను యాజకత్వమునకు, నెట్లు జొరక యున్న నేను బోయి. 75

క. అనుజుం డతనికి నను పెను, పొనరినసంవర్తు భక్తి నొడఁబఱచి తగం
గొని వచ్చితి మత్క్రతుయా,జన మీయోగీశ్వరుండ చాలుం జేయన్. 76

ఆ. అనిన నగ్నిదేవుఁ డమరగురుం డుప,ద్రష్టయైన వజ్రధరుఁడు నీకు
నలఘుపుణ్యలోకములు సులభ్యములుగ, లీలఁ జేయు నట్లు మేలు గాదె. 77

క. అనవుడు సంవర్తుఁడు గడుఁ, గనలి యనలుతోడ నిట్టిగతి నీవిం కా

డిన మద్దారుణదృష్టిని, నినుఁ గాల్తుఁ గుడు మిప్పునికిఁ దిరుగకుమీ. 78

చ. అనుటయు భీతి నగ్ని యమరాధిపుపాలికిఁ బోయి యే మరు
త్తునిఁ గని నెమ్మి నీ దగు క్రతుక్రియకుం గురు యాజకుండు గాఁ
గొను మని చెప్పితిం విని యకుంఠితనిశ్చయుఁ డై నయవిభ్రమం
డనిమిషమంత్రికిం వెఱతు నాతని తమ్మునిఁ గోరి తెచ్చితిన్. 79

వ. ఈయోగీశ్వరుండు మదీయాధ్వరంబునకు యాజకుం డనుపలుకు వలికి సంవ
ర్తుం జూపె నేనంత నిలువక పురుహూతునకుం బ్రియం బొనరించిన నీకుం
బుణ్యలోకంబులు సిద్ధించునట్లు నేసిన మే లని తఱిమి చెప్పినను నప్పుడమి తేఁ
డొడంబడఁడ. 80

చ. అన విని యింద్రుఁ డిట్లనియె నగ్నికి నిమ్మరి పోయి చెప్పు మ
జ్జనపతితోడ నాపలుకు సమ్మతిఁ జేయక తక్కెనేని నేఁ
బనిచెద వజ్రముం జమునిపాలికి నన్నరనాథు వేగమే
యనుచుట కింతయెల్లిదమె యాతనికిం మనయాజ్ఞ యారయన్. 81

వ. అని పలుకుటయుఁ బావకుండు పాకశాసను నాలోకించి. 82

సీ. ఇంక వచ్చిన దారుణేక్షణదగ్ధుఁ గావింతుఁ జుమ్మీ యని విపులకోప
మూర్తి యై పలికె సంవర్తుండు గావున వెఱతు నే నట వోవ వేల్పుకండు
పోవుఁ గా కనవుడు దేవేంద్రుఁ డన్యుల నీవు దహింతు గా కేవిధమున
నొరులు నిన్ను దహింతురో పేదమాట యి ట్లాడుదే యనుటయు నగ్ని వలుకు

ఆ. మూఁడులోకములును వాఁడిమగంటమి, నేలు చున్న వాని నెట్లు వృత్రుఁ
డాక్రమించె నిన్ను నదియును గాక పర్జన్య మఱియు వినుము బ్రహ్మబలము.

సీ. సర్యాతిక్రతువున నశ్వినుల సోమపానంబు నీకొడఁబాటు గాక
పాయంగఁ బెట్టిన భార్గవచ్యవనుండు వారికిఁ గా సురవర్గసహిత
ముగ నిన్ను బాధితుండుగఁ జేసె నిజమంత్రబలమున దాని కీ వలిగి వజ్ర
మేత్తెఱఁ గొని యమ్మునీశ్వరు సాధింపఁ గడఁగిన నగుచు బెట్టడఁచెఁ గాదె

తే. యతఁడు పుడిసెఁడునీరనయప్పు డతనిఁ, దెలచి సోమ మాశ్వినులకుఁగలుగఁజేసి
తరయ నెందును బ్రహ్మబలాతిశయముఁ, గడచినట్టిబలంబులు గలవె యనఘ.

క. అనవుడు బ్రహ్మబలము గడు,ఘన మగు ఁటుఁగుదు మరుత్తుఁ గాఱియఁబెట్టం
జనదే నా కని శక్రుఁడు, పనిచెను గంధర్వలోకపతి ధృతరాష్ట్రున్. 85

వ. పనుచునప్పు డతని కిట్లనియె. 86

తే. నీవు పోయి మరుత్తుని నెమ్మిఁ గాంచి,గురుని నీకు యాజకుఁడుగఁ గొనఁగవలయు
నట్ల చేయక యున్న వృత్రారి క్రోధ,దీప్తుఁ డై కులిశంబుఁ బుత్తెంచు ననుము.

వ. ఈమాట సంవర్తునిసన్నిధిన యాడు మని పలికిన నాధృతరాష్ట్రుం డియ్యకొని

చని సంవర్తసహితుం డై యున్నమరుత్తునిం గని తాను గంధర్వుం డనియును
ననిమిషపతిపం పున వచ్చితి ననియునుం జెప్పి యప్పుడమిఱేనితో మఱియు
ని ట్లనియె. 88

చ. వినుము మఱియుబుద్ధి పృథివీవర యాజకుఁ గాఁగ నీమఖం
బునకు బృహస్పతిం గొనుము పూర్వదిశాపతి కవ్విధంబు ప్రీ
తి నొసఁగు నట్లు సేయ కవధీరణ చేసితయేని వజ్రముం
బనుచు నతండు నీపయి సభాసదులుం వినఁ జాటి చెప్పితిన్. 89

సీ. అనిన మరుత్తుఁ డయ్యమరగురుండు నాయాగంబు నడపుట కొల్ల రోసి
రా కున్న సంవర్తుఁ బ్రార్థించి తెచ్చితి నింక నట్టులు సేయ కెట్లు వచ్చు
ననఘ మిత్రద్రోహ మధికపాపముగాదె యిదినీవెఱుంగు దయ్యింద్రుఁ డెఱుఁగు
సిద్ధసాధ్యాదిప్రసిద్ధులు నెఱుఁగుదు రిమ్మాట గురునకు నియ్యకోల
తే. యనుడు గంధర్వుఁ డదె వినవయ్యె వజ్ర
ఘోరనాదంబు నీ కోర్వఁ గొలఁది యగునొ
కాదొ నీవ యెఱుంగుదు మేదినీశ
యనుటయును నృపుఁ డాలించి విని భయమున. 90

వ. సంవర్తున కెఱింగించి. 91

క. కులిశము వచ్చుచు నున్నది, యలు కొందెడు నామనంబు ననఘచరిత స
భ్యులు సంత్రాసము నొందిరి, తలకొని రక్షింప వలయు దయ మమ్మెల్లన్. 92

వ. అనిన విని యమ్మహాయోగీశ్వరుండు. 93

సీ. ఇంద్రునిదెస భయం బించుకేనియు వల దతఁడు నన్నెఱుఁగఁడే యధిప వినుము
సంస్తంభవిద్యాప్రశస్తవైభవమున వజ్రంబు నతఁడు నవ్వాసవాది
దైవతంబులయాయుధంబులు నాచేతఁ బ్రతిహతిం బొందు దుష్పవనచండ
వృష్టిప్రముఖమహావికృతుల బాధింతు ననుడుమ్రోయుచునిదెయరుగుదెంచె
ఆ. భిదుర మెవ్విధమున భీతి దొఱంగుదు, ననియె నృపతి యాతఁ డల్ల నగుచు
దాని సరకుగొనకు తగువర మడుగు నా,తపము పేర్మి నిత్తు ధరణినాథ. 94

చ. అనిన మరుత్తుఁ డిట్లనియె నాతనితో భయ మెల్లఁ బాసె నే
నిను వర మర్థి వేఁడెద మనీష విరోధము దక్కి యధ్వరం
బున కిట వచ్చి దైవతవిభుండు నిజోచితహవ్యభాగముం
గొనియెడు నట్లు గాఁగ మునికుంజర చిత్తమునం దలంపవే. 95

క. తమభాగంబులు దక్కిన, యమరులునుం బ్రీతిఁ గొనఁగ యాగంబు ప్రయో
గము సుప్రణీత మయి లో,కమనోజ్ఞము గాఁగ వలయుఁ గారుణ్యనిధీ. 96

క. అనుటయును మదాహ్వానం,బున నింద్రుఁడు సోమపానమున కేతెంచుం
జను దెంతు రతనితోఁ ద,క్కినయమరులుఁ దొడఁగు యజ్ఞకృతికి నరేంద్రా. 97

మరుత్తునియజ్ఞంబున హవిర్భాగంబులు గొన నింద్రాదులు వచ్చుట.

వ. అని పలికి దవ్వులన యవ్వజ్రంబు వారించి గంధర్వునకు వీడుకోలు సేయించి యయ్యోగీంద్రుండు దేవేంద్రుని దేవతలను బిలిచె నమ్మహాత్మునిమహనీయమంత్రశక్తి నాహూతు లైనయప్పురుహూతప్రభృతిబృందారకులు ప్రియంబున నరుగు దేర నమ్మునిపతి యజ్ఞపతి వారల నెదుర్కొనుతెఱంగు నడపి తానును గూడ నడచి వారికి నర్ఘ్యపాద్యాదిపూజనంబులు విధివిహితప్రకారంబునం జెల్లించె నమ్మరుత్తుండును మరుత్పతికిం బ్రణమిల్లి దేవా నీవు విజయంచేసి నా జన్మంబు సఫలంబు సేసితి కృతార్థుండ నైతిం గృపాధామ నామీఁదియలుక మాని నన్నుం జల్లనిచూడ్కిం జూడు మని ప్రార్థించి సంవర్తుం జూపి యిత్తాపసపతి బృహస్పతిస్వరూపంబ కావునం గ్రతుయాజకుండు గాఁ బ్రతిగ్రహించితి నని విన్నవించుటయు ననిమిషనాథుండు నీవలనం బ్రీతిం బొందితి నీతం డయ్యామరగురుననుజుం డతనియ ట్లగుటకు సందియం బేమి యనుచు వికచవదనుం డై కనుంగొనిన నమ్మునివరుం డాదివిజవరున కి ట్లనియె. 98

ఆ. అఖిలలోకభర్త వమరేంద్ర నీ విట్టు, లాదరమున వచ్చు టరయ నాత
పంబుఫలము గాదె పావనమూర్తి యీ, రాజు క్రతువుఁ బుణ్యరాశి యయ్యె.

చ. సకలవిధానదక్షుఁడవు సర్వము నారసి చేయఁ బంపు నీ
సకృపవిలోకనంబులను [1]సార్థము లై క్రతుమంత్రతంత్రముల్
వికలత లేక చెల్లు జనవిశ్రుతుఁ డీనృపుఁడున్ భవద్దయన్
సుకృతులలోనఁ బెంపు గని చూడఁ గనుం దగఁ బుణ్యలోకముల్. 100

వ. అని యిట్లు నిభృతుం డై యభివర్ణనపూర్వకంబుగా సంభాషణం బాచరించిన.

సీ. భూరిహర్షంబునఁ బొంది పురందరుం డమృతాశనులఁ గలయంగఁ జూచి
యజ్ఞవాటం బుదాత్తాభిరామంబుగఁ జేయింపుఁ డప్సరస్స్త్రీజనంబు
నాట గంధర్వులపాటఁ జెల్లింపుఁడు నావుడు వా రట్ల నడపి మఱియు
సకలకర్మములకు సాహాయ్య మాచరింపంగ వేఱొకయగ్నిభంగి వెలిఁగి

తే. లసితసముచితపీఠ మలంకరించి, వేడ్క సంవర్తముని హవిర్విధి యొనర్ప
యాగ ముజ్జ్వలమును సుప్రయోగకంబు,నగుచు నొప్పారె భరతకులాగ్రగణ్య.

తే. [2]ప్రీతిఁ బేర్వేరఁ బిలిచి చేసేత సోమ, మమ్మహాయోగి యంది యీనెమ్మిఁ బాన
మాచరించి సహస్రనేత్రాదు లైన, యమరు లానందమున దేలి రధిపముఖ్య.

వ. ఇట్లు మరుత్తుండు మరుత్పతికిం బరమతృప్తిఁ గావించి యామంత్రణంబు సేయ నయ్యందఱు నభినందించి నిజనివాసంబులకుం జని రజ్జననాథుండు. 104

చ. యజనము సెల్లుకాలము సమాప్తతఁ బొందిన నాఁడు దద్దయ
క్కజ మగుభంగిఁ బ్రస్ఫురితకాంచనరాసు లనేకముల్ బహు

1 సాధ్యములై. 2 ప్రీతి రెట్టింపఁ బేర్వేరఁ బిలిచి సోమ.

ద్విజులకు భక్తియుక్తియును వేడుకయుఁ గ వినయంబు నొప్ప సం
భజనపరాత్ముఁడై యొసఁగెఁ బౌరవవంశపయోధిచంద్రమా. 105

తే. అంతఁ బోవక హేమమయత్వమహిత, యజ్ఞవాటభాండాదిపదార్థములును
బ్రాహ్మణావళి కిచ్చె నప్పాట నతఁడు, హిమగిరిప్రాంతమునఁ గ్రతు వెలమిఁ జేసి.

వ. సంవర్తునిచేత ననుజ్ఞాతుండై నిజపురంబునకు నరుగుదెంచి వార్ధివేష్టితవసుం
ధరావలయంబునం బుణ్యాపరత వెలయం బాలించె బ్రాహ్మణులు దమయోపినంత
యుం బసిండి ద్రవ్వితండంబులు దెచ్చుకొని తక్కినదాని నచ్చట నొక్కెడ నిధిగా
నిక్షేపించి దీనిం గాలాంతరంబున నెవ్వరేనిం గని రిపి యక్కనినవారిధనంబ
యని రమ్మహాకాంచనసంచయంబు గొనివచ్చి విచ్చలవిడి నశ్వమేధయాగంబున
సకలదేవతలం దృప్తులం జేయు మనియె నట్లు వేదవ్యాసమునీశ్వరుండు సెప్పిన
వచనంబులు వినియును బంధువిషయశోకంబునం గ్రమ్మఱం దెలివి నొందియు
నొందక ధూమంబు వొదివిన యనలంబునుంబోలె నున్న పాండవాగ్రజుం
గనుంగొని కమలనాభుండు. 107

తే. పంక రైనతలం బెల్ల వసుమతీశ, యరయ మృత్యుపదం బగు నార్జవాన్వి
తంబు బ్రహ్మపదం బింత తథ్య మేల, యీఱితాఱితలంపుల బీఱువాఱ. 108

క. కర్మానుష్ఠానంబును, నిర్మలముగ నడపఁ బడదు నీచే విను మో
ధర్మతనూభవ వగయును, నిర్మూలము సేయ విది మనీష గలిమి యే. 109

వ. వగ [1]నిర్మూలము సేయమి యొట్లం టేని నీ వంతశ్శత్రుల నెఱుంగవు గాదె కావున
నేతద్విషయం బైన యొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము. 110

శ్రీకృష్ణుఁడు ధర్మరాజునకు మనస్తాపోపశమంబు సేయుట.

సీ. అవని యొల్లను వృత్రుఁ డాక్రమించి తదీయగుణ మగుగంధంబు గొనిన వజ్రి
వానిపై వజ్రంబు వైవఁ గ్రమంబున నంబుతేజగపవనాంబరముల
యందుఁ బ్రవేశించి యందుల రసరూపసంస్పర్శశబ్దముల్ చండవిక్ర
ముం డైనయతఁడు సముద్ధతిఁ గొనఁ గొనఁ దోడ్తోడ నమ్మహేంద్రుండు కులిశ

ఆ. నిహతి వెలువరింప నిర్భరవేగుఁడై, యతనిలోను సొచ్చె నసుర దాన
మూర్ఛవోయె దివిజముఖ్యుండు బోధితుఁ, జేసె మంత్రవిధి వసిష్ఠుఁ డతని.

వ. ఇట్లు వసిష్ఠప్రయుక్తమంత్రశక్తిం బ్రబుద్ధుండైన వృద్ధశ్రవుండు శరీరాంతర్గతుం
డైన వృత్రు నదృశ్యుం బైన వజ్రంబున వధియించె నవ్వాసవుం డీధర్మరహస్యంబు
తెఱంగు మునుల కెఱింగించె మునులు నాకుం జెప్పిరి మానవేశ్వర దీని నీవు
దెలిసికొను మని పలికి యప్పాండవాగ్రజునితో నప్పుండరీకాక్షుండు వెండియు
ని ట్లనియె. 112

సీ. శారీరమును మానసంబును నా రెండు దెఱఁగు లై వ్యాధి వర్తించు నందు

---

1 నిర్మూలము సేయు మది యెట్లంటేని.

వినువాతమును బిత్తమును శ్లేష్మమును సమత్వంబుఁ బొందినయప్డు స్వాస్థ్యఁ డగున
రుం డవి మూఁడు నొక్కం డైన వికృతినొందిన శరీరవ్యాధి యనఁగఁ బరఁగు
సత్త్వరజస్తమస్సమత సుస్థితి విషమత మనోవ్యాధి యీద్వితయమునకు

ఆ. నొంటి దోఁచు నెప్డు నొదవ దన్యోన్యసం,జనకజన్యభావ సత్తఁ జేసి
వికృతికాల మొకట నొకటి దోఁచునది వా,తాదులందు గుణములందు నధిప.

వ. ఇది సూక్ష్మకర్మానుష్ఠానప్రకారంబు దీని నీ వలవరింపవు గావునం గర్మానుష్ఠా
నంబును నిర్మలంబుగా నడపంబడ దంటి నని పలికి మఱియును 114

క. వాతాదులందు గుణములు, నీ తెరువునఁ దక్కు వగుట యెక్కు డగుట నీ
[1]చేతఃప్రశక్తిఁ దోఁచి నృ,పా తెలియఁగ వలయు సమతపరశాంతికి నై. 115

సీ. అమ్మెయి గాక వాతాదులు సత్త్వముఖ్యములును దివిచినఁ గలఁగు దేని
నది నీస్వభావమే మనఁ గల దింకను జెప్పెద నవధాన మొప్ప వినుము
సభ కేకవస్త్ర రజస్వలఁ బాంచాలిఁ గొని రాక మఱవు కాననములోన
నిడుమలు గుడుచుట నెడ్డఁ బెట్టకు జటాసురసైంధవాదులదురితకృతులు

తే. దలఁపకుము మాత్స్యపురమున దైన్యపడుట, బుద్ధి సేయకు భీష్మాదియుద్ధతంత్ర
మారయంగ యుద్ధంబు గా దందుఁ బుట్టు, కీడు మేలేమియును జిత్తగింపకుండు.

వ. దాని నెట్లు యుద్ధంబు గా దనియెదం టేని నది మిథ్యాయుద్ధంబు సత్యయుద్ధం
బాకర్ణింపుము. 117

ఉ. అమ్మెయి బంధుమిత్త్రులసహాయతకల్మి ప్రయోజనంబు లే
దమ్మహనీయయుద్ధమున కాత్మయు తోడు మనంబు శత్రుఁ డీ
వెమ్మెయి నైన శాంతి ఘటియింపుము లోపగఁ దీర్పు మందు శాం
తమ్ము సుమీ మనోవిజయితన్ వెలుఁగొందుము శాంతబుద్ధి వై. 118

తే. అంతరం బగునిక్కయ్య మధిప గెలువ, కిట్లు యేగతిఁ బోయెదో యెఱుఁగ దీని
నీవ కనికొని సద్బుద్ధినిశ్చయప్ర,వీణుఁడవు గమ్ము మాటలు వేయు నేల. 119

వ. అని చెప్పి కౌంతేయాగ్రజునితోఁ గృష్ణుండు వెండియు ని ట్లను రెం డక్షరం
బులు మృత్యువు మూఁ డక్షరంబులు బ్రహ్మం బవి యెయ్యవి యం టేని వినుము
మమ యనునవియును నమమ యనునవియును నై యుండు భూతంబులచేతం
గానంబడక యాబ్రహ్మమృత్యువులు పోరు చుండు. 120

క. తత్త్వ మనశ్వర మశరీ,రత్త్వంబునఁ బరఁగు భూతరాశి నియుతనా
శిత్త్వంబు హింసకత్వము, దాత్త్వికమై లేదు దేహదళనమున నృపా. 121

క. శరధిపరివేష్టితక్షితిఁ, బరిపాలించినను దానిపై దృఢమమతం
బొరయక వర్తించిన సత్పురుషుని దురితంబు లెట్లు పొందఁగ నేర్చున్. 122

క. వనమున వన్యాహారఁ,బున వర్తించినఁ బదార్థములపై మమతన్

---

1 చేతఃప్రసక్తిఁ దోఁచి నృ,పా తెలిఁ గెఱుఁగ నగు సమత.

మనమున విడ కుండిన న,మ్మనుజుఁడు మృత్యుముఖవర్తి మనుజాధీశా. 123

క. వెలిపగఱ గెలుపుఁ గెలుపే, యలఘుమతిం గెలువవలయు నభ్యంతరశ
త్రులఁ దద్విజయము మోక్షము, నలవఱుపం జాలు నొంట నమ్మే లగు నే. 124

క. విను మంతశ్శత్రులలోఁ, ఘనుఁ డగుఁ గాముఁడు నిరస్తకామం బగువ
ర్తనము విరల మధ్యయనయ,జనదానంబులును గామసహితములు గదా. 125

వ. ఇవ్విషయంబునం గామగీత లనువాక్యంబులు గలవు వాని నాకర్ణింపుము కాముండు లోకంబు నుద్దేశించి యి ట్లనియె. 126

క అనపాయుం డగు నెవ్వం,డును నను బాధింపఁ జాలఁడు ప్రయత్నము సా
ధన మగు నె వేదవేద్యం, డ నయి పరఁగుచున్న నాయెడను విహతికి నై. 127

క. [1]ధృతి నెవ్వఁడు నన్నుం బ్రవి,హతుఁ జేయఁగఁ జూచు [2]భావమగుదు నతని కే
నతఁ డది యెఱుఁగఁడు గాన వి,హతి బొం కై పోవఁగా జయములే కుండున్.

క. ననుఁ దపమునఁ బ్రహరించెద, నని యెవ్వఁడు దొడఁగు నతనికాతపముఫలం
బున దెసఁ గోరిక నై యే, జనియింతుం జెఱపఁ గా వశమె యెవ్వనికిన్. 129

క. ననుమోక్ష మూఁది చెఱచెద, నని యెవ్వఁడు దలఁచు వానియందే మోక్షా
ర్థనమై యునికి నవధ్యుఁడ, సనాతనుఁడఁ ద్రోవ నొకఁడుఁ జాలఁడు నన్నున్.

క. అని యివ్విధమునఁ గాముఁడు, దనుఁ జెఱుపఁగ రామిఁ జెప్పుతలఁ పొందినఁ జె
ప్పినభంగి నెదను దోఁచెను, విను మవధానమునఁ బాండవేయప్రవరా. 131

చ. పనివడి పూఁచి పట్టమి సుబంధురధైర్యము నిర్వహింతు నే
ననుమతి సొన్ప కుండుట సమగ్రతపంబున తత్ఫలేచ్ఛ లే
కునికి విమోక్షతృష్ణభర నొందమి కాము నడంచుఁ గాన యి
య్యనువులు లేమి నువ్వె యనపాయతఁ గా నతఁ డాడె భూవరా. 132

క. విను పెక్కు లేల కోరిక, మనమునఁ జొరనీక యున్న మడియుం గాముం
డనవద్య యశ్వమేధం, బొనరింపుము గోరకుండు మొక్కటియు మఱిన్. 133

ఆ. అశ్వమేధమఖమునం దట్ల యనఘ య,లోలుపత్వగుణవిశాలబుద్ధి
శాలి వై ఫలాభిసంధి లేక క్కాను, ధర్మగాఁ బొనర్పు ధర్మతనయ. 134

క. చచ్చినబంధులఁ గొని రా, వచ్చునె తలఁపకుము నీవు వారిం గ్రతువుల్
విచ్చలవిడిఁ జేయుము నిను, మెచ్చు జగంబు సమకూరు మీఁద సుగతియున్.

వ అని యిట్లు కృష్ణుండు సెప్పెఁ బారాశర్యుండు బోధించె దేవస్థానుండు నారదుండును హితవచనంబు లుపదేశించిరి భీమాదులు నలువురును ద్రౌపదియును దగిన మాటలు సెప్పిరి శాస్త్రచక్షుర్మహితు లైనమహీసురులు యోగ్యవచనంబు లుపన్యసించి రివ్విధంబుగ నందఱవాక్యంబులు నాకర్ణించి శోకంబు విడిచి యాభూకాంతుండు ధరణీపాలనాధ్వరకరణంబుల కియ్యకొని యశుచిత్వనివృత్తి

1 ధృతి మెయి నెవ్వఁడు నను బ్రతి. 2 భావమగుదు.

కై గంగాతీరంబునఁ గొన్ని దినంబులు నిలుచువాఁ డయి మునివర్గంబునకుఁ బ్రదక్షిణంబును బ్రణామంబునుం జేసి. 136

క. మీ కారుణ్యంబున నా, శోకం బంతయును బాసె సుమనస్కృత సు
శ్లోకాత్ములార కలిగెన్, నాకున్ విచ్చేయుఁ డింక నను మఱవకుఁడీ. 137

వ్యాసనారదాదిమునులు ధర్మజు వీడ్కొని స్వస్థానములకుఁ బోవుట.

వ. అని పలికి విశేషించి వేదవ్యాసమునివరుపాదంబుల కెఱఁగి భవత్ప్రసాదంబునం గందువ గనినకనకమ్ము మిమ్ముం బురస్కరించుకొని పోయి చేకొనం గలవాఁడ నప్పటికి సన్నిధి సేయవలయు నప్పెన్నిధికి నాశ్రయం బైనహిమగిరి మహీధరంబులలోన నెల్లను బరమాశ్చర్యనిధి యని సవినయంబుగాఁ బ్రార్థించి నాపైఁ బెక్కులు కళ్యాణకరణకల్యంబు లగుమాట లాడితిరి మహాభాగ్యవంతులకుఁగాక యిట్టివారికారుణ్యంబు దొరకొనునె మీ కరుణయ నన్ను భాగ్యవంతుం డని తెలిపెడు నని [1]బహుప్రకారంబులం బ్రస్తుతి సేసె నట్లామంత్రితులై యమ్మహాత్ములందఱుఁ గృష్ణార్జునామంత్రణంబు గైకొని యంతర్ధానంబు సేసిరి పదంపడి భీష్మునకుం బరలోకక్రియలు ధృతరాష్ట్రసహితుం డై యాచరించి కర్ణప్రభృతిగురుప్రకరంబునకు నూర్ధ్వలోకసాంద్రసౌఖ్యసిద్ధ్యర్థంబుగా నానావిధదానవిధులు నిర్వర్తించి కృతకృత్యుం డై కతిపయదినంబుల కచ్చోటు గదలి పాండవాగ్రజుండు పాండునృపాగ్రజు నగ్రేసరుం గావించుకొని కరినగరంబున కరిగి యతనిం బూజించి తదనుజ్ఞాశోభితుం డగుచుఁ గృష్ణుండును భీమాద్యనుజులు మోదంబునొంద జనులు నభినందింపఁ బెంపారి [2]వసుంధరాపరిపాలనధురంధరుం డయ్యె నని చెప్పిన విని జనమేజయుండు వైశంపాయనున కి ట్లనియె. 138

ధర్మజుఁడు ధరణిం బాలించునపుడు కృష్ణార్జునుల వర్తించువిధము.

తే. ఇవ్విధంబున ధర్మజుం డెలమి ధరణి, పాలనము సేయఁగాఁ గృష్ణపార్థు లెట్టి
తెఱఁగు వార లై యొచట వర్తించి రెఱుఁగఁ, జెప్పవే నాకు సజ్జనసేవనీయ 39

వ. అని యడిగిన వైశంపాయనుం డి ట్లనియె. 140

సీ. ధర్మజుం డిమ్మెయి ధరణిఁ బాలింపంగ ననఘ యింద్రప్రస్థమున వసించి
కృష్ణుండుఁ గ్రీడియుఁ గ్రీడాపరత సరిత్కాననపర్వతసానుదేశ
ములఁ జరించుచు విప్రపూజలఁ బుణ్యకథాశ్రవణముల సత్కావ్యగోష్ఠిఁ
బ్రొద్దు పుచ్చుచుఁ దమపూర్వవృత్తము లైన సమరతంత్రప్రముఖములఁ జెప్పి
తే. కొనుచునుండుదు రాత్రి యతనయు నరుఁడు, దలఁచి వగచినశోకంబు దలఁగునట్టి
వాక్యసంతతి నావృష్ణివరుఁడు దేర్చు, సముచితోక్తుల ధర్మజుశాంతి వొగడు.

క. [3]విను మయకృతసభఁ గ్రొత్తగఁ [4]గని యచ్చో నొక్కయెడ సకౌతుకనానా

---

1 సూనృతప్రస్తుతిసేసె. 2 పృథివిం బాలించె నని చెప్పిన. 3 విను మా మయుఁసభ. 4 గనుఁగొని యం దొక్కయెడ.

జనపరివృతు లై యుండుదు, రనూనవిభవమునఁ బ్రమద మారఁగ వారల్.
వ. ఒక్కనాఁ డప్పుండరీకాక్షుండు గాండీవితో ని ట్లనియె. 143
సీ. సమరంబు ధర్మవిజయపరికీర్త్యంబు గాఁ జేసి భూమి నిష్కంటకముగఁ
బాలించుచున్నాఁడు ప్రజ ప్రీతి నొందంగ విద్వజ్జనంబులు వివిధసుఖము
లనుభవించుచుఁ దన్ను వినుతింపఁ జెగడెడు శాంతియు సమతయు సకలజనము
గొనియాడు సిద్ధులు మునులు సేవింతురు ధర్మనందనుఁ డిట్టిదాత్తుఁ డగునె
తే. యతని సన్నుతి గావించి రనిలజుండుఁ, గవలు నెంతయు నీచేతిగాండివంబు
లీల గల్గి మహాధర్మశాలి సత్యనిత్యుఁ డన్మహీపతి కృతకృత్యుఁ డయ్యె. 144
వ. అని యగ్గించి యతనియాననం బాలోకించి. 145
ఉ. నీవలనన్ మహాత్మ విను నిర్భరచిత్తుఁడ నైతిఁ జూడఁగాఁ
బోవుతలంపు పుట్టెడుఁ బ్రభూతగుణున్ బలదేవు వత్సలన్
దేవకి నార్ద్రచిత్తు వసుదేవుని మద్గతరాగసాంద్రప
ద్మాపుల సర్వయాదవులఁ బార్థ నను దగ నన్పి పుచ్చవే. 146
క. ద్వారకకుఁ బోయివచ్చెదఁ, గౌరవపతి కి ట్టెఱుంగు [1]కార్యజ్ఞానో
దారుఁడ వగుదీ వౌచి, త్యారూఢము గాఁగఁ జెప్పు మగు సమయమునన్. 147
తే. అవ్విభుండు నా యి వట్టు గా కనక పోను
మేను బ్రాణంబుఁ దనయులు మిత్త్రగణము
బంధులును నర్థచయము నశ్వార్థి వేంద్రు
సొమ్ము తదనువర్తనము వ్రతమ్ము నాకు. 148
వ. కావున. 149
క. మనము కరినగరమునకుం, జని పుణ్యాత్ముని నజాతశత్రుని నెలమిం
గని తగునవసరమున నిప్పని విజ్ఞాపించి యతని పనిచినభంగిన్. 150
క. నడతము పోద మనుడుఁ గవ్వడి గొండొకవడి విచారవన్మానసుఁ డై
కడు మే లటు సేయుద మని, యొడఁబాటుంబలుకు వలికి యొయ్యన పిదపన్.
వ. అమ్మహాత్ముతో ని ట్లనియె. 152
చ. అనికిఁ [2]గడంగునప్పుడు మదాత్మ గలంగినఁ గొన్ని తత్త్వబో
ధనమహనీయవాక్యము లుదాత్తస్ఫురం దగ నీవు సెప్పి తే
మనమున వానియర్థములు మాధవ నిల్పఁగఁ జాల నైతి న
వ్వినుతవచస్సుధారసము వీనుల నింకొకమాఱు నింపవే. 153
క. అనిన నగుచు నొకకేల నతని గౌఁగిటఁ జేర్చి బుద్ధి తత్త్వవిహీనుం
డను శ్రద్ధారహితుఁడ నై, తని దూటి ముకుందుఁ డిట్టు లను నాతనితోన్.
సీ. [3]బ్రహ్మపద వేదనమునకుఁ బరమహేతు

1 కార్యవిధిజ్ఞో, దారుఁడ. 2 గడంగునప్పుడు. 3 బ్రహ్మపదవిత్త్వమునకును.

భూతములు నాఁటివాక్యముల్ బుద్ధిఁ దన్న
హార్థములు నిల్ప నైతి శక్యంబె యింక
నవ్వచనములు సెప్పంగ నలఘుశౌర్య. 155

శ్రీకృష్ణుం డర్జునునకుఁ దత్త్వజ్ఞానస్థితిఁ జెప్పుట.

వ. తద్విషయం బగునది యొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము నాకడకు నొక్క
విప్రోత్తముండు వచ్చిన నేసును దత్త్వజ్ఞానంబు తెఱం గుపదేశింపవే యనుట
యు నతండు కాశ్యపనామధేయుం డగునొక్కధర్మమయుం డొక్కెడ విజితేం
ద్రియుండును జ్ఞానవిజ్ఞానశాలియుఁ దగ్దసంసారపరిగ్రహుండును బ్రబుద్ధ
సేవితుండును నగునొక్కసిద్ధునిం గాంచి సంభృతవినయుం డై శిష్యత్వంబున
భక్తి నాశ్రయించిన నమ్మహాద్విజునకు నమ్మహనీయుండు సెప్పినవాక్యంబులు
సెప్పెద నవధానంబుతో విను మని పల్కి మదీయవదనంబునం జూడ్కి నిలిపి
యి ట్లనియె. 156

ఆ. అట్లు భక్తిఁ దన్ను నాశ్రయించిన శుచి,త్వాధికుండు నిర్మలాత్మకుండు
నతులవినయపరుఁడు నగువిప్రవరుని వీ,క్షించి యిట్టు లనియె సిద్ధవరుఁడు. 157

సీ. పుణ్యంబు లగుకర్మముల నెప్పుడును జేసి యింపారు చుండునై హికసుఖంబుఁ
ద్రిదివంబుఁ బడసితి ధీయుత యత్యంతయత్నలబ్ధం బైనయట్టిపదను
పదపడి యొకమాత్ర భ్రంశంబు నొంది కామక్రోధముఖచిత్తమలవిశేష
ములఁ బోరిఁ బోరి జన్మమును మరణంబును గలుగంగ నేను దల్లులను దండ్రు

తే. లను సహోదరులను బుత్త్రులను ననేక,జాతికలితులఁ గాంచితిఁ జన్నుఁబాలు
వివిధభంగులదానిఁ ద్రావితి సుహృద్వి,యోగధననాశదుర్దశలొందెఁ జెక్కు.

క. మానసశారీరము లగు, నానావేదనల వివిధనరకగతుల దుగ
ఖానేకత్వ మొనర్చువి,మాననవధబంధనప్రమర్దనకృతులన్. 159

వ. అనుభవించుచు నుండి విసివి లోకతంత్రంబు పరిత్యజించితిఁ బదంపడి యాత్మ
ప్రసాదంబున నిట్టిసిద్ధి వడసితి నింక లోకంబుల నాలోకింప నాకుం బ్రజాసర్గంబు
గలయంతకాలంబును శుభంబ నిరంతరం బై కలుగుచుండు నే నంత కంతకు
నెక్కుడులెస్స యగుదశలన పొందుదు బ్రహ్మానందంబు సులభంబ యని పలికి
మఱియును. 160

ఉ. ప్రీతుఁడ నైతి నీదెసఁ బరిస్ఫుటభంగిని జెప్పు మెద్ది నా
చేత నుపాస్తిమైఁ బడయఁ జేరితి నీ కది గల్గునట్లు గాఁ
జూతు నవశ్యముః వినయసుందర నన్ను నెఱింగి వచ్చి తీ
వీతెలి వస్మదీయమతి కించిన నిన్నుఁ బరిగ్రహించితిన్. 161

క. అనుఁడు నతఁడు హర్షించుచు, ననుఁ బరతత్త్వప్రబోధనమునఁ గృతార్థా
త్మునిఁ జేసి జన్మమృతిదుగ,ఖనిరాస మొనర్పు పరమకారుణ్యనిధీ 162

వ. అనుమం దచ్చరణంబులు గరంబుల నవలంబించి ప్రణతి యాచరించి కేలు
మోగిచి యున్న నయ్యుర్వీసురోత్తముతో నాసిద్ధసత్తముండు నీకుం బరిపాటిం
జెప్పెద సావధానమానసుండ వై యాకర్ణింపు మని యిట్లనియె. 163

ఆ. ధర్మసాధనంబు దనువు ధర్మము పరిజ్ఞానదాయి యట్లు గాన తనువు
నోమవలయు మర్త్యుఁ డేమిట నేనియు, నాత్మహితము గోరి యనఘచరిత. 164

వ. ఏమఱుటల తెఱంగు వివరించెద. 165

సీ. తనసత్త్వమును బలంబును దన కయ్యెడు కాలంబు నారయఁగాఁ దలంపఁ
డాహారములు గొను నవియును నగునవి గానివి యనువివేకంబు బుద్ధిఁ
జొనుపఁడు బహుళభోజన మొకనూరి సేయు నొకనూరి దుర్భిక్ష్య మనుభవించు
గతకాలమును నపక్వంబును గురుదుష్టవిషమవిరుద్ధమువిపులరసము
తే. నైనయన్నము దా నరయక భుజించుఁ
గుడుపునపుడు గుడ్చు దిన నిద్రఁ గూరు సురత
పరత నొందుఁ బెల్లాయాసపడు విమూఢుఁ
డతని బాధించు దోషత్రయంబుఁ గెరలి. 166

వ. అని చెప్పి. 167

శ్లేష్మాదిరోగవికారంబుల నిరూపించుట.

ఆ. అర్థకర్మలోప మవచయ మొదవించు, నవఘు దేహమున కనర్హ వేగ
ధారణములు రోగతతి జనింపఁగఁ జేయుఁ, గామరోషములను గాయ మెడలు.

క. అత్యంతప్రబలంబులు, పైత్యవికారములు రేఁగి ప్రాణములకు శీ
ఘ్రాత్యయముం జేయు మహార్ధత్యంబున నెలవు వెడలఁ దఱిమి సుచరితా.

తే. అవ్వికారంబు లెక్కుడై యదరి యెచ్చు
టిచటు భిన్నంబు సేయు నయ్యెడలు మర్మ
నామకంబులు మర్మభిన్నత్వ మెట్లు
సేయు నుండుఁ బరిచ్యుతి జీవమునను. 170

క. వినుము తెలియంగ శ్లేష్మం, బనుదోషం బారఁ బరఁగి యవయవములు జా
డ్యనిరూఢంబులుగాఁ జే,యును లోపలిబయలు నెల్ల నొయ్యన కప్పున్. 171

వ. పదంపడి. 172

క. కుత్తుకకు నడ్డపడు నో, ర్వొత్తలి పోనీక యాఁగు నూర్ధ్వశ్వాసం
బెత్తఁగఁ జేయును జీవుం, డత్తనువున నుండ నేర కంతట వెడలున్. 173

క. స్రోతోమార్గంబులఁ జా, వే తమ కర్మంబు లైనవిషయంబులఁ బ్ర
స్ఫీతమతిం జాతురో్య, పేతము లై యింద్రియంబు లేనును బుట్టున్. 174

క. స్రోతోమార్గములు గఫము,చేత నిరుద్ధంబు లైనఁ జెడు నింద్రియజా

తారతశక్తులు దానను, వీతము లగుఁ జేష్టితములు విను మనుజులకున్. 175

తే. వాయు వంగంబులందుఁ దుర్వ్యాప్తిఁ గదిరి
నొవ్వుఁ దెవులును బుట్టించుఁ గ్రొవ్వు సెఱచు
సందు లెడలించుఁ గ్రమమున నెందుఁ బరఁగి
తనువు [1]మ్రానుగఁ జేసి జీవుని వెలార్చు. 176

క. నాలుక యాడుట కేలుం, గాలు ముడుపఁ జాఁప నగుట కాయంబునయం
దీలీలలు వాయుగతు, [2]ల్లై లే నివి గలుగుఁ దక్కుమే లమలాత్మా. 177

క. ఎక్కటి యిట్టివి దోషము, లొక్కొకమరి రెండుమూఁడు నొదవి పెరయుఁ దా
నక్కడు సన్నిపాతం, బక్కజముగఁ దనువుఁ బాపు నది జీవాత్మున్. 178

క. ఈవిధమున వెడలి చనిన, జీవుఁడు నిజకర్మజాలసిద్ధగతులకుం
బోవుం దద్భవసుఖదుఃఖావేశముఁ బొందుఁ జుండు నద్యోయె సలన్. 179

క. కృతకర్మఫలము దెగఁ గుడిచి తనకుఁ దగినట్టిపుట్టు నెందు మగుడ ని
ట్టితెఱంగున జీవాత్ముఁడు, గతాగతము లనుభవించుఁ గల్మషరహితా. 180

క. పాపాత్ములు నరకముఁ బుణ్యోపేతులు దివము విధినియుక్తి నవశతం
బ్రాపింతురు గావున ని,ర్లేపం బగుమోక్ష మొంద లే రట్టిజనుల్. 181

తే. ఊర్ధ్వగతి కేఁగుమానవు లుండునట్టి,నెలవు లార్యులు శాస్త్రసునిశ్చయమునఁ
గని యెఱింగింతు రవి నీవు వినుము నీకుఁ, దెలియునట్లుగఁ జెప్పెద ధీసమగ్ర.

తే. సోముఁడనఁదారకము లనసూర్యుఁడనఁగఁ,గలుగు తేజస్విమూర్తులనెలవులందు
ధర్మపరులుండుదురు తారతమ్యములకు,మనసు లెరియునట్టి విగడుమంచి వగునె.

క. అదియును గాక ఫలంబులు, దుది ముట్టఁగఁ గుడిచి వెడలఁ ద్రోవఁ బడుదు ర
ట్టిది సౌఖ్య మగునె శాశ్వత, పదంబు మోక్షంబ కాక భవ్యవిచారా. 184

వ. అని చెప్పి గర్భావాప్తిప్రకారం బెఱింగించెద విను మని పలికి సిద్ధుం డా
భూసురున కి ట్లనియె. 185

తే. అశుభములును శుభమ్ములు నైనకర్మ,ములఫలంబులు గుడువకపోవఁగాదు
మనుష్యవశగతమైనయాత్మకు నుదాత్త,చరిత యది కారణముసువ్వె జన్మమునకు.

క. వినయఁగ శుక్లము శోణిత,మును బెరసి వెలందిగర్భమున నెలకొను న
ప్పుని బ్రహ్మశక్తి బీజ,త్వనిరూఢిం బొనరు నవి పొదలుఁ బిండం బై. 187

క విను మాబీజము పిండము, తనువునఁ జైతన్యరూపతం బరఁగి శిరం
బును గేలుఁ గాలు నుదరం,బు నురము వెన్ను ననునంగముల నేర్పఱుచున్.

వ. అని చెప్పి 189

క. జననార్హావేళ వెలువడి, తనతొల్లిటికర్మములకుఁ దగినవివిధవ
ర్తనములఁ బొందు నవి దెగినఁ, జని మఱియుం బుట్టుఁ గర్మసంతతికిఁ దగన్.

---

1 మానుఁగ. 2 ల్లైలైనం గలుగు దక్కులే వమలాత్మా.

క. నరుఁ డెంతకాలమేనిం, బరమం బగుముక్తిపదముఁ బడయక యుండుం
బురుషవర యంతకాలముఁ, బోరిఁ బోరి నిబ్భంగిఁ జావుఁబుట్టువు నొందున్.

సీ. కావున ముక్తికిఁ గారణం బగుదాని నేర్పడఁ జెప్పెద నెఱిఁగికొనుము
దానంబు శమమును దమమును బ్రహ్మచర్యంబును వ్రతపరిరక్షణంబు
దయయును బరధనదారవర్జనమును [1]నియమయమేంద్రియనిగ్రహములు
జననీజనకగురుజనపూజలును దేవతాతిథిపితృదేవతార్చనములు

తే. సత్యమును శౌచమును శుభసంవిధాన
నిరతియును ధైర్యమును గార్యనిరసనమ్ముఁ
గలిమి పుణ్యవృత్తిం బడి గలుగునరుఁడు
మొనయును దీని నూఁతగఁ గొని మోక్షమునకు. 192

క. పదపడి ధర్మాచరణము, వాదటుం దత్సూక్ష్మవిధము బుధజనులకడం
గదలక నిలిచి యెఱిఁగికొన, విదితం బగు వారిశీలవృత్తములఁ గడున్. 193

క. వారలు సెప్పెడిశాంతో, దారవచనసమితి వినఁగ దద్గతబహుళగం
భీరార్థము లంతఃకర, ణారూఢము లైనఁ బొరయ వాదల లెందున్. 194

సీ. వ్రతపరినిష్ఠ వర్తించుచుండి యింద్రియవిజయమును శాంతియును గలిగి
బ్రహ్మలోకభజతత్పరుఁ డగుచుండెడునతనికి బ్రహ్మంబు హుతవహుండు
సంస్తరంబును యోగ్యసమిధలు జలమును మంత్రంబు గురుఁడు బ్రహ్మంబయిట్టి
సచ్చరణంబు సూక్ష్మబ్రహ్మచర్యంబు దీనియం దుత్తమస్థిరత గలుగు

తే. వాఁడు హర్షశోకోద్దామవాయుహతుఁడు
గాఁడు మేదురమోహాంధకారమున వె
డంగుపడఁడు సంసారనిస్సంగసిద్ధిఁ
బొందుఁ గాలక్రమమున నప్పురుషవరుఁడు 195

వ. అని చెప్పి మఱియును. 196

తత్త్వజ్ఞానవిశేషప్రదర్శనము.

సీ. ఆదిసృష్టిఁ బ్రధాన మనుతత్త్వ మంబుజాసనుఁడు గల్పించి చేతన మొనర్చె
క్షర మండ్రు దానిఁ దత్పర మగుతత్త్వంబు నక్షరమనియును నమృత మనియు
నార్యులు సెప్పుదు రమ్మిథునంబునయందు సంపన్నంబు లఖిలభూత
జాలంబులకును సంజనకంబు లైనబీజము లివె శ్రుతివాక్యసంభృతార్థ

తే. మతఁడు గలిగించె గమనము నాగమనము
జీవరాశికిఁ గావున నావిధమున
నది భ్రమించుచు నుండుఁ బుణ్యాతిశయము
కతన జీవాత్ముఁ డొకఁడు దక్కఁ గాంచినపుడు. 197

1. నియమంబు నింద్రియనిగ్రహంబు.

క. విను సుఖదుఃఖము లచిరము, లనియుం దను వశుచి యనియు నఖిలపదార్థం
బును నశ్వర మనియుం గర్మనిరూఢత జాడ్య మనియు మది నూహించున్.
క. ఊహించి తన్నుఁ గప్పెడు, [1]మోహావేశంబు ద్రోచి మోక్షపదప్రా
ప్తిహాను సంసారాంభ్ధ్యవగాహనముం జేయ కుండు గతకల్మషుఁ డై. 199
వ. అని పలికి వెండియు. 200
క. జనిరుగ్జరామరణములు, గని ప్రకృతివిధంబు లెప్పగా నెఱుఁగుటఁ ద
జ్జనితక్లేశమునకు విసి, విన మర్త్యులు పరమపదము వెదసుదు రనఘా. 201
సీ. అట్టివా రిట్టివా రగుట మేల్ గనికొని యజనంబుఁ బూతంబు నైనచోట
నాసీనుఁ డై హృదయంబున నొకచింతయును లేక యూఱడి యుండ యడరి
తోఁచుతోఁపుల నెల్లఁ దోడ్తో నడంచి నిరాలంబనుం డై నయతఁ డొకండు
సర్వమిత్త్రుండును సర్వసహుండును నిర్జితేంద్రియుఁడును నిర్భయుఁడును
తే. గామకోపహీనుఁడు శమఘనుఁడు నైన
యతఁ డొకండు మానాభిమానాపగమును
సర్వభూతాత్మకత్వదర్శనముఁ గలుగు
నతఁ డొకండు వీరలు గందు రనఘ ముక్తి 202
సీ. ఒలయులాభాలాభములుఁ బ్రియద్వేషంబులును సుఖదుఃఖములును సమంబు
లై యుండు నెవ్వని కాసపాటును నవజ్ఞతయు నెందును లేక సర్వధర్మ
తంత్రలోలుండును ధర్మశీలుండుఁ గాఁ డెవ్వఁడు గూర్చువా రొవ్వ రుండు
వా రని తనకు నెవ్వరును గల్గక త్రివర్గేచ్ఛ యెవ్వనిచేత నీడ విడువఁ
తే. బడు నకర్మభావంబుఁ దాపత్రయాప
గమము వైరాగ్యసుస్థిరత్వమును గల్గు
నరయ నెవ్వనియం దేని నతఁడు నతఁడు
నతఁడు నతఁడును గందు రవ్యయపదంబు. 203
క. అసమాలంబ మశబ్దము, రసగంధస్పర్శరూపరహిత మగుణ ము
ల్లసితగుణ మగువెలుఁగు నభ్యసనియతిఁ గనుఁ డొకఁడు వడయుం బుణ్యా.
తే సర్వసంకల్పవర్జనశాలి యగుచుఁ, బరమశాంతి చిత్తంబునఁ బట్టుకొల్పు
నతఁ డనింధనానలమున ట్లల్లఁ బొందు, వికృతివర్జిత నిర్వాణనిర్వృతి గృహాత్మ.
వ. అని నిర్దేశించి యోగిజనానుభావ్యం బైన నెల వెఱింగించెద నని పలికి యోగు
లు దాన నాత్మదర్శనానందంబు నొందుదు రవధానంబున నాకర్ణింపు మని
యిట్లనియె. 206
ఆ. అనఘ ముంజగర్భ మగునిషీక నిదర్శనంబు గాఁగఁ గనుఁగొనంగ వలయుఁ
దనువు ముంజ మాత్మ దగిషీక నిష్కర్ష, విధము సుస్థు యోగవిదుని వెరవు.
క. తనువువలన నిష్కర్షం, బొనర్చి జీవాత్ముఁ గాంచు యోగివరుండ

1 మోహాతిశయంబు.

య్యను వొదవి యట్లు దన్నుం, గనినప్పుడు జననమరణగతులం దొఱఁగున్.

క. ముక్తుండు జరామరణవి, యుక్తుం డై హర్షశోకయోగ మెడలి స
ద్భక్తులకును నప్పద మీ, శక్తుం డగుఁ జువ్వె బ్రహ్మచర్యము పేర్మిన్. 209

ఆ. ఒడలి యస్థిరత్వ మూహించి యాత్మయం, దధికనిష్ఠ గలుగునతఁడు సకల
భూతకోటివలనఁ బొందఁడు భయము రా,గాదిదుఃఖములకు నగపడండు. 210

క. విను యోగయుక్తునకు శ,స్త్రనిహతి జలబాధయగ్ని దాహము మొద లై
చనునవ్వికారములు లే, వనఘ యతఁడు గోరఁ డైంద్ర మగుపద మైనన్. 211

క. తనయంద తన్ను లెస్సగ, గనుటం గడచినసుఖంబు గలుగదు లోకం
బున నెందు దాని కయ్యెడు, వినుతానుష్ఠానమునకు విసువమి వలయున్. 212

వ. అయ్యనుష్ఠానం బెట్టి దనిన. 213

క. తనయొఱఁగిన తెరువున నెమ్మన మంతర్వర్తిఁ జేసి మఱి బాహ్యగతిం
జన నీకుండఁగ నది యొం, దనువునఁ బడు నిలుప వలయు నచ్చట దానిన్. 214

వ. అది యె ట్లనిన. 215

తే. దంతములు జిహ్వ గుత్తుక తాలుతలము
గంఠనాళంబు హృదయం బగణ్యచరిత
మఱియు లోపల నెచటికి మనసు మెలఁగెఁ
దాఁ గదల్పక యచటన యాఁగవలయు. 216

వ అని చెప్పె నని చెప్పి నాతో శిష్యుం డని మఱుపునం బలికి తలంచికొని కొండొక నవ్వుచునవ్విప్రుండు నామొగంబుసూచి యచ్యుతా యాసిద్ధుం డనువాఁడ నేన కదా నీయొఱుంగనియదియునుం గలదే మఱియు నక్కాశ్యపనామధేయుండడిగిన తెఱంగు దానికి నుత్తరంబు నాయిచ్చినవిధంబును విను మని యి ట్లనియె. 217

ఆ. కేలు మొగిచి వినయశాలి యమ్మేధావి, విశదకరుణఁ జెప్పవే మహాత్మ
పరమమోక్షకరణపరిణతం బైనయు,దాత్తసూక్ష్మసుకరధర్మ మనియె. 218

వ అనిన నవహితుండ నై యాకర్ణింపు మని పలికి యి ట్లంటి. 219

ఆ. పాలకడవ పెక్కుపసులలో డించిన, యాతఁ డెట్లు దాని నరసికొనుచు
నుండు నట్లు లోన నునిచినమనసు నే, మఱక యాత్మ వెదకు తెఱఁగు మేలు.

క. ఈతెఱఁగున నుద్యుక్తుం, డై తెలి వొందినమనంబు నతులవివేక
ఖ్యాతి మరిగించి శశ్వ, ద్ద్యోతిత మగు బ్రహ్మము జతురయోగి గనున్. 221

తే. అయ్యనాదితత్త్వముచక్షురాదికంబు, లైనయింద్రియములకు గ్రాహ్యంబుగాదు
సకలమలనిరాసాజ్యప్రసన్నతరమ,నఃప్రదీపంబు దద్దర్శనం బొనర్చు. 222

క. కలయంగ నెల్లయెడలం, దలలును లోచనములును బదంబులు హస్తం
బులు నై యాతత్త్వం బుజ్జ్వలభంగి వెలుంగ యోగవంతుఁడు గాంచున్.

క. తను నేర్పరించి కేవల,మును శాంతము నైనతత్త్వమును సంతతముం
గనుచున్నఁ దన్ను నెఱుఁగం, గనుఁజీకటిఁ బాపువెలుఁగు గలుగుం బుత్త్రా.

వ. బ్రహ్మవిద్యారహస్యంబు సర్వంబు నీకు జెప్పితి నీవింక సుఖివి గమ్ము పొమ్ము నేనుం బోయెద నని యామంత్రణంబు సేసిన నహాస్తసంశయుం డయి యా శిష్యుం డరిగె నిట నిన్ను దర్శింప వచ్చితి నని పలికి యమ్మహాద్విజుం డంతర్హితుండయ్యెఁ బరమహితం బైనయీవాక్యసంతానంబు సమవధానంబున వినంబడియెనే పాండవమధ్యమా నాఁడు రథస్థుండ వయి నిన్ను నేతదీయం బయిన యర్థజాతంబు వినిపించితినని యప్పురుషవరుతోడం బురుషోత్తముండు వెండియు నిట్లనియె 225

సీ. వ్యామిశ్రమతి యగునతనికి నకృతాత్ముఁ డైనవానికి ననవధానసహిత
చేతస్కునకు నిది సెప్పఁ గాదేఁ దొల్లి దెలియంగఁ జెప్పితి దేవతలకు
గాండివి నీవు దక్కఁగ నిది మర్త్యు లాకర్ణింపఁ దగువారు గలరె యొరులు
పరమరహస్య మీపరిపాటి దీన నయ్యమృతవస్తువు గని యఖిలదుఃఖ

ఆ. ములుఁ దొఱంగి నిత్యముక్తత వెలుఁ గొందు,నరుఁడు వైశ్యులైన నాతు లైన
శూద్రులైనఁ గండ్రు సువ్వె యిమ్మెయి ముక్తి, బ్రాతెఁ బ్రాహ్మణులకు రాజులకును.

క. వినిపించితి నిను బోధం,బునకు నుపాయంబు ఫలసముదయము మోక్షం
బును సౌఖ్యనిర్ణయము ని,క్కనుట గడవ సుఖము లొండుగలవే యరయన్.

ఆ. శ్రద్ధ గలిగి లోకసంగ్రహాసంగంబు, నీఁడ విడిచి యెవ్వఁ డీయుపాయ
ముల భజించు వాఁడు మోక్షలక్ష్మికిఁ బతి, యగునొకింత సందియంబు వలదు.

క. చెప్పం గలయది యెల్లను, జెప్పితి నీ కింత గడవఁ జెప్ప నొకఁడు లే
డిప్పాట నెలల నాఱిటఁ, జొప్పడు యోగంబు నియతిశుద్ధాత్మునకున్. 229

వ. అని యిట్లు కృష్ణుండు జిష్ణునకు నధ్యాత్మవిద్యావిషయంబు లగువాక్యంబులు సెప్పె నని చెప్పిన విని యన్నరనారాయణులు మఱియు నెవ్విధంబున వర్తించి రని యడుగుటయు. 230

చ గుణసమతానుభూతిహృతికోవిదసారవివేకభవ్య చా
రణసురసిద్ధసాధ్యఖచరప్రముఖాఖిలభూతసేవ్య వీ
క్షణకలనాకృతార్థమునిసార్థబహుస్తుతివాక్యరత్నభూ
షణమహనీయఖేలన నిసర్గకృపాకృతలోకపాలనా. 231

క. నవ్యత్వపురాణత్వద, శావ్యాకనయదుర్నిరూపసౌందర్యా వే
దవ్యాసవాక్ప్రకాశిత, దివ్యధురంధుర్య యోగిధీసత్కార్యా. 232

మాలిని. భువనభవనదీపస్ఫూర్తి తేజోవిలాసా
సవితృశశిమయత్వస్ఫారచక్షుర్విలాసా

వివిధనిగమవిద్యావేద్యసూక్ష్మప్రభాసా
పవనవిజయలీలాప్రౌఢచేతోనివాసా. 233

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున నశ్వమేధపర్వంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

అశ్వమేధపర్వము, ద్వితీయాశ్వాసము.

సుఖనిష్పాదనకే
లీసక్తపదారవిందలీలా సతతా
భ్యాసవికాసిసమాధిస
మాసాదితశాంతిలోల హరిహరనాథా. 1

బ్రాహ్మణగీతలు.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయునకి ట్లనియె. 2

ఆ. అట్లు శౌరి పార్థు నంచితబ్రహ్మవి,ద్యాప్రబోధకంబు లైనయట్టి
వినుతవాక్యములు సవిస్తరముగ విని,పించి యతనివలనిప్రీతిఁ జేసి. 3

వ. వెండియు నిట్లని బోధించు. 4

సీ. భర్తృభార్యాకృతభవ్యసంవాదంబు నభయనామకము నై యతిశయిల్లు
నట్టిది యొకయితిహాసంబు విను పార్థ జననుతసమధికజ్ఞానవర్తి
తాత్మకుఁ డైనమహాద్విజుఁ డొకఁడు వివిక్తప్రదేశసేవిత్వనిరతి
నున్నెడ నల్ల నాసన్నయై వినయంబు భక్తియు నెసఁగఁ దత్పత్ని ప్రణతి

తే. యాచరించి మహాత్మ యధ్యాత్మబోధ, భరితఁగాఁ జేయవే నన్నుఁ గరుణ పల్ల
వింప నని దయ పుట్టంగ వేఁడుటయును, మందహాసవిభాసియై మగువఁ జూచి.

క. ఈమాటకుఁ జారుముఖీ, నామది ముద మందెఁ గాన నాతికి నిది యే
లా మేటితలం పనుత్రో, పేమియు లే దోపి వినుము హితవచనంబుల్. 6

వ. నాయెఱింగినభంగిఁ జెప్పెద నని పలికి యయ్యతులవ్రతుం డాపతివ్రతకిట్లనియె.

సీ. వినను గానను జేయ వెర వైనయవి కర్మములు వానిఁ గర్మకర్తలు సమస్త
సిద్ధిప్రదము లని చెప్పుదు రజ్ఞానతిమిరాంధు లై విను ధీరచిత్త
జగమున లేదు నిష్కర్మత్వ మెందేనిఁ గలిగె నేనియును మౌర్ఖ్యముగ దాని
నిందింతు రెక్కుడునెల వది యాత్మ నేఁ గందు బ్రహ్మంబు నిష్కళత నంధు

తే. వెలుఁగు నగ్నితో సోముండు గలసి మిథున
ధర్మమం దెప్డు నడపి భూతములఁ దాల్చు
నజుఁడు మొదలుగ నక్షరోపాస్తి యందుఁ
జేయుదురు శాంతి నింద్రియజితత్వ మొంది. 8

వ. అక్షరంబు తెఱం గెఱింగించెద. 9

సీ. స్పర్శంబు రసము రూపంబును శబ్దంబు గంధంబుఁ గా నుర్వి కారణముగఁ
ద్వక్కున జిహ్వ నేత్రమున శ్రోత్రంబున ఘ్రాణంబునను బరిగ్రహవిధాన
మాచరించుటకు లోనైయుండ దాతత్వ [1]మమలినబుద్ధ్యవగమము దానిఁ
బ్రాపించుఁ బ్రాణాది పంచవాయువులును విను దానివలన వర్తనముఁ బొందు
తే. నంద డిందుఁ బ్రాణంబు నపానమును స
మాననామక వ్యానమధ్యమున నడచు
మెలఁగుచుండుఁ బ్రాణాపానములకు నడిమి
దెస నుదానంబు శ్రుతి యిట్లు దేటపఱిచె. 10

క. నెలకొని ప్రాణాపానం,బులఁ బురుషుఁడు సుప్తుఁ డైనఁ బొలఁతి విలీనం
బు లగు సమానవ్యానం,బులు యోగులు సంశయంబుఁ బొందరు దీనన్. 11

క. విను తెలియఁగ నుదానం, బున సుప్తుం డైనఁ బ్రాణము నపానంబుఁ
వనజనిభలోచనా పురు,షుని విడువవు యోగిజనుల చూపి ట్లుండున్. 12

అంతర్యాగప్రకారంబు నిరూపించి చెప్పుట.

వ. ఇవ్వాయువు లేనును మనంబును బుద్ధియుం గూడ నీయేడును వైశ్వానరునకు జిహ్వలు వైశ్వానరుం డనఁ బ్రాణులదేహంబులం దగ్నిరూపంబున వెలుంగుచున్న యాత్ముండు ఘ్రేయంబును భక్ష్యంబును దృశ్యంబును స్పృశ్యంబును శ్రావ్యంబును మంతవ్యంబును బోద్ధవ్యంబును నగునీసప్తసంఖ్య సమిధలు ఘ్రాతయు భక్షయితయు ద్రష్టయు స్ప్రష్టయు శ్రోతయు మంతయు బోద్ధయు నయిన యీయేడ్వురును వరుసన ఘ్రేయాదు లయినహవిస్సు లేడింటిని వేల్పు ఋత్విజు లిది సప్తహోతృవిధానప్రకారంబు వైశ్వానరువదనంబులు పదియు దిగ్వాయుసూర్యచంద్రపృథివీపావకశక్రవిష్ణుప్రజాపతిమిత్రాత్మకంబులు శబ్దస్పర్శరూపరసగంధవక్తవ్యకర్తవ్యగంతవ్యవిసర్గానందంబులు హవిస్సు లీపదింటిని గ్రమంబున నాహుతులు సేయుహోతలు శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణవాక్పాణిపాదపాయూపస్థంబు లయినదశేంద్రియంబు లిత్తెఱంగు దశహోతృవిధి యీరెంటిని నెఱింగి యిందేవిధంబుననేనియు జీవాత్ముం డుపద్రష్టగా నంతర్యాగంబు నడపుయోగిజనంబులు జననమరణవిముక్తు లగుదురు బహిర్యజ్ఞపరులు గమనాగమనభ్రమణంబులం బొందుచుండుదు రని చెప్పి వెండియు. 13

1 మమలినబుద్ధ్యుపగమము.

క. విను ప్రాణవాదికరూప,త్వనిరూఢిం బుట్టు వాక్కు దాని వెనుచనుఁ
మనము పురుషార్థబుద్ధిం, బను పడి యని చెప్పి సతికి బ్రాహ్మణుఁ డనఘా. 14

క. విని యావిప్రునితో ని, ట్లను నయ్యెలనాఁగ మన మనఘ ప్రేరేపం
గ నెగయు వాక్కు దదనువ, ర్తనము మనంబునకు నెవ్విధంబునఁ గలుగున్. 15

వ. అనవుడు నతండు. 16

చ. మనసు నుదానవాయువును మానిని గూడి వెలార్పు వాక్కు నా
త్మునివలనఁ భవద్వచనముఁ జనతానుభవంబు [1]చొప్పు య్యె
నను విను కార్యముఁ గుఱిచినం దగ వాగనువర్తనంబు సే
యన వలసెఁ మనంబునకు నమ్మెయి గల్గుట నట్లు సెప్పితిన్. 17

వ. అని పలికి మఱియు నమ్మహీసురోత్తముం డి ట్లనియె. 18

క. మనసును [2]వాక్కును మాలో, ననఘచరిత యెక్కు డెవ్వ రని యంభోజా
సను నడిగిన నతఁ డెక్కుడు, మన మనవుడు వాణి యక్కమలభవు తోడన్. 19

వ. ఏను నీకుం గామదోహిని నయి యుండెద నన్నట్లు దక్కువగాఁ బలికి తనిన
నతండు స్థావరంబును జంగమంబును నన నాకు రెండుమనస్సులు గల వందు
స్థావరంబు నాయొద్దను జంగమంబు నీకడను నిలుచు భవద్గోచరత్వంబునం
బరఁగువర్ణంబు మంత్రంబు స్వరంబు జంగమమనస్సుగా నెగడు దానికంటె
నీ వెక్కుడు నీకంటె నెక్కుడు స్థావరమనస్సు గావున నిమ్మాట యాడం గల
దానవుగా వని నిర్దేశించె. 20

క. విను మమ్మెయినిర్దేశం,బున నవ్వాగ్దేవి మూర్ఛ వోయినయ ట్లా
మిని బలుక కుండి పదపడి, వినయంబున నజుని శరణు వేఁడె లతాంగీ. 21

వ. అనిన బ్రాహ్మణి పతితో బ్రహ్మమాటకుం గొఱవోయినవాణి యేమిటం దేఱె
నని యడిగిన బ్రాహ్మణుం డి ట్లనియె. 22

క. ప్రాణాపానంబులయెడ, వాణి నిలుచుఁ గాన ప్రాణవాయు వొదవి త
త్త్రాణత్వ ముడిపె నది గీ,ర్వాణజ్యేష్ఠప్రభావవాసిత యగుటన్. 23

వ. ఇట్టి వని వాఙ్మనసప్రకారంబు లెఱుంగుట మోక్షంబునకు మూలం బింకను
వాణీమనస్సులతెఱంగు సెప్పెద వినుము. 24

తే. ప్రాణుఁ బొదువుట వాణి యపానుఁ జెంది
తా నుదానభూతాత్మ య్యె తనువు విడిచి
వ్యానచేష్టితసర్వసంవ్యాప్తి నొంద
మనసు సుస్థితి నొందు సమానునందు 25

వ. మనసు సుస్థితిం బొందుట ముక్తికిం గారణం బని చెప్పి వెండియు. 26

సీ. ఘోషిణి నాఁగ నఘోషిణి యన రెండుదెఱఁగులు గలిగి వాగ్దేవి పరఁగు

---

1 చొప్పు మై. 2 వాకును దమలో.

నం దఘోషిణి గరియసి యుత్తమరసంబు గోవుచందంబునఁ గురియుచుండు
నవ్యయరూపదివ్యప్రభావోజ్జ్వల బ్రహ్మనాదిని యిట్లు బ్రాహ్మివిధము
గనుట మహానందకర మని చెప్పి యవ్విప్రుఁడు మఱియు నవ్వెలఁదితోడ

తే. వినుము ఘ్రాణాదికము లైదు మనసు బుద్ధి
యొకయధిష్ఠానమున నుండియును నెఱుంగ
వబల యొం డొంటివిషయంబు నలమికొనఁగ
ననిన వివరింపు మీ తెఱం గనియె నింతి. 27

వ. అనుటయు నయ్యవనీదేవుం డయ్యువిద కి ట్లనియె. 28

సీ. గంధంబు ఘ్రాణంబ కాని తక్కినయవి యధిగమింపఁగ నోప వధిగమించు
రసము జిహ్వయ యితరములకు నిక్కఁ గావు రూపంబుఁ [1]జక్షుస్స యోపు నెఱుఁగఁ
బెఱయవి యెఱుఁగవు తెలివ సంస్పర్శంబుఁ గాంచుఁ జర్మంబ తక్కటివి గానఁ
జాలవు శబ్దంబుఁ జాలుఁ బట్టంగ శ్రోత్రంబ యన్యములు దత్కరణమునకు

తే. వెరవు లేవు సంశయితసంవేదనంబు
మనసుకృత్యంబ యిక్కార్యమునకు నొండ్లు
సొరవు నిష్ఠ బుద్ధిన యగుఁ జొరఁగ నేర
వి త్తెఱంగున కపరంబు లెఱిఁగికొనుము. 29

ఇంద్రియమనః పరస్పరవాదప్రకారము.

వ. అని చెప్పి మనస్సునకు నింద్రియంబులకుం దొల్లి గలిగినసంవాదంబు సెప్పెద నాకర్ణింపు మింద్రియంబులు మనస్సుతో నేము నీవు నొక్కరూప యనుటయు మనస్సు వాని కి ట్లనియె. 30

చ. చన దిటు లంట గం పెఱుఁగఁ జాలదు నాసిక [2]జిహ్వయుం జవుల్
గొన వెర వేదు రూపు గనుఁ గొంటకుఁ గన్ను వలంతి గాదు సోఁ
కు నెఱుఁగుశక్తి చర్మమునకుం బ్రభవింపదు శబ్దజాతము
న్వినఁ జెవి కల్ప మేనియును నే ర్పొడఁ గూడదు నేఁ దొఱంగినన్. 31

వ. నిజంబుగా నేను దొఱంగితి నేని. 32

ఆ. అప్రయోజనంబు లై యుండు నాఱిన, నిప్పులట్లు శూన్యనిలయములును
బోలె మీస్వరూపములు గాన మనలోన, నెక్కుడేన చూవె యింత నిజము.

వ. అనిన విని యింద్రియంబులు మనంబున కి ట్లనియె. 34

సీ. ఇంతవట్టిట్టిద యిస్త్రీనయంతన కలుగ నేర్పునె యధికత్వ మేము
వెలిఁ గాఁగ నీ వొకవిషయంబు నేనియు ననుభవించితయేని నధిక మగుట
గానంగ వచ్చు మాలో నొకం డడఁగిన ననుభవింపుము తదీయార్థ మట్లుఁ

---

1 జక్షువయోపు. 2 జిహ్వకుం జవుల్, కొనుటకు లేదు రూపు.

గాక ఘ్రాణంబున గంధంబ జిహ్వ రసంబ చక్షువున రూపంబ వినుము
ఆ. చర్మశక్తిఁ జేసి సంస్పర్శవిషయంబ, శ్రోత్రయుక్తి శబ్దమాత్రకంబ
కాని యొంట నొంటిఁ గబళింపఁ జాల వె, ట్లధికతానిరూఢి గానఁబడితి. 35

క. మును మే[1]మాలంబించిన, వెనుకఁ గదా నీకు ననుభవింప వశం బో
మనసా [2]నీ వెంగిలి గా, వనుమా యవ్విషయ మెక్కుడయ్యెడు మనలోన్.

క. నీ వడఁగినను బ్రాణముఁ, గావఁగ మాయంద బోధకం బగుద్రవ్యం
బావర్తింపఁగఁ జేయుట, గావించును నీకుఁ దెలుపుఁ గనికొను మిదియున్. 37

సీ. అట్లు గాదిట్లని యనుశాసనము సేయఁ గడునేర్పు శిష్యులకడకుఁ బోయి
వినిపింపఁ దొడఁగి యవ్వినుతార్థములు వార లుగ్గడింపఁగఁ గనునొజ్జవోలె
మముఁ గొని విషయోత్కరము నీవు భోగ్యంబు గాఁ జేసికొందు నీకలలు గన్న
యప్పుడు మాలేమి నవ్విషయంబు బొంక్రైన వాకిలి లేనియాలయంబుఁ
ఆ. జెంది మరలినట్లు సేడ్పాటు వొరయుదు, గాక సత్యభుక్తి గలదె నీకు
నింతవట్టుఁ గాన్పు మేమును నీవును, గలసి పరఁగ భోగకలన గలుగు. 38

వ. అని యివ్విధంబున మనంబును నింద్రియంబులును సంవాదంబు సేసె నని
యప్పురుషవరుం డావరవర్ణినితో వేఱొక్కండు విను మని యిట్లనియె. 39

సీ. ప్రాణప్రభృతు లగుపవను లంభోరుహగర్భుని నొక్కటఁ గానఁ బోయి
యెక్కుడు మాలోన నెవ్వఁడు నావుడు నవ్విభుం డెవ్వార లడఁగ నడఁగు
దురు పెఱవార లెవ్వరికిఁ బ్రవర్తన మొందిన నెల్లవారును జరింతు
రధికు లందఱకును నట్టివారలు మీరు సనుఁ డని పలికినఁ జనక నిలిచి
ఆ. ప్రాణుఁ డాది గాఁగ [3]బవను లందఱుఁ దమ, వలన నవ్విధంబు గలుగఁ దెలుప
నాతఁ డే నెఱుంగనా యది యట్టిద, వినుఁడు మీవిశేషవృత్తిభంగి 40

తే. ఎప్పు డెవ్వరివలన నే చొప్పు గలుగు
నపుడ వా రెక్కుడగుదు రన్యోన్యమిత్ర
భావమునఁ దాల్పుఁ డొండొరుఁ బవనులార
పోరిఁ బరస్పరభావనాపరుల రగుఁడు. 41

వ. ఇత్తెఱంగున మీకు భద్రం బగుం బొం డని పృచ్ఛ నట్లుపదేశించిన బ్రహ్మ
వాక్యంబుల వాయువులు సమత నొందె నని చెప్ప వాయువిషయం బైనయది
నారదదేవమతసంవాదంబు సెప్పెద నాకర్ణింపు మని బ్రాహ్మణుండు బ్రాహ్మణి
కిట్లనియె. 42

తే. దేవమతుఁ డనువిప్రుండు దేవమునివ, రేణ్యుఁ డగునారదునినొక్కపుణ్యభూమిఁ
గాంచి వినతుఁడై యాతనికరుణవడసి, భక్తిరసమువొంగారఁ దత్ప్రాంతమునకు.

సీ. అల్లన చన నాతఁ డాదరంబున నిందు ర మ్ముండు మనుచుఁ గరమునఁ జూపు

1 మవలంబించిన. 2 నీవ యొఱఁగి కా, దనుమా యెవ్విషయ. 3 బవనులుఁ దమతమ.

నెడ సమాసీనుండై కడు వినయంబున హస్తముల్ మొగిచి దయాసమగ్ర
యొఱిఁగింపు పవనంబు లేనింటియందును జాయమానం బగుజంతువునకుఁ
దొలితొలి యెద్ది దాఁ దొడఁగు వర్తింపంగ ననవుడు నారదుం డతనితోడ

తే. వాయు వెయ్యది గర్భసంవాసమునకుఁ, జొనుపు జీవునిఁ దజ్జంతుజననవేళఁ
దొలుత దాని కనంతరకలితమైన, మారుతంబు ప్రవర్తించు మఱియు వినుము.

తే. పురుషునందు సమానంబుఁ బొలఁతియందు
వ్యానమును జువ్వె పొడమించు వరుస ననఘ
శుక్లమును శోణితంబును జాలు గల్గు
నయ్యుగంబును విధిచెద్దు నమరఁ బొంద. 45

క. విను స్పృష్టశోణితంబునఁ, బనుగొనుశుక్లంబువలనఁ బ్రాణుఁడు దగ వ
ర్తన మొందుఁ బ్రాణశుక్లము, లనూనహేతువులు గానపానుఁడు నడచున్. 46

క. చనుఁ బ్రాణుఁ డధోగతి నూర్ధ్వనిరూఢి నపానుఁ డివ్విధము గలయీరెం
టను నగ్నిమయోదానంబును వ్యానంబును సమానమును వర్తించున్. 47

ఆ. పావకుండు సర్వదేవాత్మకుండు ప్రాణంబునకు నపాననామమునకు
నంతరమున వెలుఁగునాభవ్యమూర్తి యుదానరూప మండ్రు తజ్జ్ఞజనులు. 48

సీ. విను మహోరాత్రంబులును శుభాశుభములు
సత్యానృతంబులు సదసదాహ్వ
యములును నైనద్వంద్వములు ప్రాణాపాన
ములకు నామాంతరంబులు దదీయ
మధ్యవర్తిత నొప్పుమహనీయవహ్ని యు
దానంబు దాని నిర్ద్వంద్వభావ
మాంతరయాగవిద్యాప్రవీణులు గండ్రు
పరమశాంతి యనంగ బ్రహ్మ మనఁగ

తే. నరయ భేదంబు లేదన్నయట్టు లుండు, నమ్మహావస్తువును నుదానాకృతియ య
నంగఁ జెవి యార విందుము నళినగర్భు, చేత నని దివ్యమునియిట్లు సెప్పెఁగరుణ.

వ. అని చెప్పి యింద్రియమనఃపవనంబులభంగులు గనుంగొనుట యాత్మతత్త్వంబుల
కుఁ బరమం బయినతత్త్వంబు గనుటకుఁ గతం బైయుండు నని పలికి యద్ధరా
మరుం డారామారత్నంబును సదయంబుగా నవలోకించి యుత్తమరహస్యంబు
సెప్పెద నాకర్ణింపు మని యిట్లనియె. 50

జీవాత్మస్వరూపనిరూపణప్రకారము.

సీ. కరణంబు గర్మంబు గర్త యన్నేతద్విరాజితకారకత్రయముచేత
నఖిలంబు సంవ్యాప్తమైయుండుఘ్రాణాదులునుమనంబునుబుద్ధియును బ్రవరులు
గరణహేతువు లండ్రు గంధాదివిషయసంతతియు మంతవ్యబోద్ధవ్యములును

గర్మహేతువు లగుఁ గంపు గొనఁగ నానఁ గాన ముట్టఁగ వినఁగాఁ దలంప
తే. నిశ్చయము దగఁ జేయంగ నేర్పు[1] లేదు
గలవు జీవాత్మునకు నవి కర్తృహేతు
భూతములు [2] వాన విషయానుభూతి నతఁడు
దొలఁగునిష్ఠలు మోక్షహేతువులు సుమ్ము. 51

వ. కరణకర్మకర్తృకారకాత్మకుం డగుజీవాత్ముండు భోక్త యగుటఁ దక్క వివిధ విషయమూర్తు లగుహవిస్సుల నుదాసీనత్వస్రుగ్గతంబులు నేసి వేల్చునిష్ఠ నాత్మస్వరూపం బగునవలంబు ప్రజ్వలితం బయి యవిద్యాధూమరహితం బగుచుం బొలుచు నది మోక్షప్రకారం బట్లు గాక భోక్త యగు నేని నట్టిద బంధప్రకారం బని నిర్దేశించి ముక్తభావంబునకు మూలం బయినయోగయజ్ఞంబునం దేను బ్రవృత్తుండనై యున్నవాఁడ దానికి సర్వపరిత్యాగంబు దక్షిణ దాన సకలాత్ముం డగునారాయణుండు ప్రీతుండై స్వీకరించు నద్ధర వేరు మునులు ముక్తి యనిచెప్పుదు రని చెప్పి యవ్విప్రుండు వెండియు. 52

సీ. శాస్త యొక్కండ తచ్ఛాసనంబునన యేఁ జరియింతు నొక్కండ గురుఁ డతండు
సెప్పినయర్థంబు చిత్తంబులో నుంతు శ్రోత యొక్కండ తజ్జాతబుద్ధి
నెగడుదు నొక్కండ వగవంగ విద్వేష్ట వాని [3] వ్రాల్చినదిక్కు వ్రాలి యెడరుఁ
గడపుదు గడవంగఁ గారణ మయ్యెడు తెఱఁగు పెద్దలచేత నెఱిఁగినాఁడ

ఆ. వినుము దేవతలును మునులును బరమేష్ఠి, యొద్ద కరిగి మాకు నెద్దిహితము
యనిన నావిధాత యక్షరోపాసన, మనియెఁ గాన దుర్గ మబల కడతు. 53

వ. ఇంక నెక్కడ గడచెద మున్న కడచితిఁ గ్రోధతిమిరంబును లోభవ్యాళంబును గామదస్యుదూషితంబును నగుదుర్గంబు గడచి యొకవనంబు ప్రవేశించితి ననిన విని యవ్వనిత యవ్వనం బెట్టి దని యడిగిన నమ్మహాద్విజుం డి ట్లనియె. 54

ఉ. అంతకుఁ బిన్నలుం బెదక నంతకుఁ బెద్దలు లేవు దుఃఖ మ
త్యంతముఁ జేయ సౌఖ్య మెస లార నొనర్పఁగ నొండొకంటియం
దంతటి నేర్పు లేదు వెఱ పన్నది యేమియు నవ్వనంబు ని
శ్చింతతఁ జొచ్చి యున్నవరుఁ జెందదు నిర్వృతి నెందు నుగ్మలీ. 55

తే. కొన్నిటికిఁ బంచవర్ణముల్ గుసుమఫలము,లందుఁ గొన్నిటి కేకవర్ణాంచితంబు
లవనిజములు గొన్నిటికి నవ్యక్తవర్ణ,కములు సౌరభ్యమాధుర్యసమధికములు.

వ. అవ్విపినంబున. 57

క. వృక్షంబులకుం గలుగును, దీక్షాగుణములును నతిథితృప్తికృతియుఁ బ
ద్మాక్షీ యతిథులు బ్రహ్మసదృతులు సౌఖ్యంపునిట్టఁ దేలుదురు మునుల్. 58

1 లేదు, కలదు జీవా. 2 వాని విషయానుభూతి. 3 వ్రాలినదిక్కు.

ఆ. కొలఁకులకును మింటికిని మేర లివి యన, రాదు గాన యయ్యరణ్యభూమి
వెలుఁగు లొండ్లు సొరవు వినుము క్షేత్రజ్ఞుండు,రవి దదీయసేవ భవముఁ బాచు.
క. మృగనయన బ్రహ్మసంభవ, మగుజలము వహించుచుండు నందులనదులు౯
నగములు విను దానఁ దప,స్విగణం [1]బవ్యయపదంబుఁ జెందం గాంచున్. 60
వ. అట్టి దవ్విపినంబు 61
ఆ. మాననీయనియతిమహితతపోధన,వంతు లైనయట్టివారు శాంతి
దాంతినిస్స్పృహతలు దలకొన సుసమాహి,తాత్ము లై వసింతు రందు సాధ్వి.
వ. అని చెప్పి మఱియును. 63
సీ. వినుము మూర్కొనఁ జవిగొన దర్శనస్పర్శనము లాచరింప వినంగ నెలయ
నేమిసంకల్పంబు నెడఁ జేర్పు నిష్టార్థ[2]ములను ననిష్టార్థములను గోరు
టయును నొల్లకత్రోచుటయును స్వభావకృత్యములవిగనుఁగొంచు నబల వానఁ
బొరయ నె ట్లన్న మేల్ దొరకొనుఁ గోరకయును బోదు కీడు ద్రోచినను దీని
తే. నెఱఁగి యేను స్వభావంబునెడఁ బయోజ,పత్త్రగతజలబిందువుభంగిఁ దాల్తు
నని యొఱంగించి బ్రాహ్మణుఁ డతివతోడ,మఱియు ని ట్లను శాత్త్రవమథనకల్య.
వ. ఒక్కయెడ నధ్వర్యునకు యతికిం గలిగినసంవాదంబు సెప్పెద నాకర్ణింపు మధ్వ
ర్యుండు పశువుం బ్రోక్షించుచుండ యతి నిరీక్షించి యిది హింస గాదే
యనిన నతండు. 65
తే. ఛాగ మిది యరయంగ నాశంబుఁ బొంద,దూర్ధ్వలోకసుఖంబుల నొందుఁగాని
శ్రుతులవాక్యముల్ నీకెక్కసూనృతంబు, లగునయేని నీ విట్లంట యనుచితంబు.
వ. అని వెండియు నప్పశువు నుద్దేశించి. 67
క. భూతములు నింద్రియంబులు, నాతతగుణ యాత్మయోనులందుఁ గలయఁ బిం
డేతరుఁ డగుజీవుఁడు సౌ,ఖ్యాతిశయం బొందు నధ్వరాతిశయమునన్. 68
క. అని పలుకుటయును యతి యి, ట్లను ఛాగము పుణ్యగతికి నరిగెడుఁ బో యి
ప్పని నీ కెవ్విధము ప్రయో,జనంబు సిద్ధించుఁ జెపుమ సమ్యక్ఫణితిన్. 69
వ. అనుటయు నధ్వర్యుం డతని కి ట్లనియె. 70
క. ఆగమము పశువిధిం దగ, యాగ మొనర్చినఁ ద్రివిష్టపానేకమహా
భోగానుభూతిభవ్యస,మాగమ మది యనుట బొంకె యాగమవేదీ. 71
చ. అనవుడు హింస పాప మని యాగమవాక్యము లందఁ గాదె యేఁ
గని యిటు లంటి నన్న యతిఁ గన్గొని నీవు సమాధిఁ బ్రాణరో
ధనము మనోలయంబు సుకృతంబులు గా నొనరించి వెండి యో
గనిరతిఁ బొందె దత్తెఱఁగు గా దొకొ హింస దలంచి చూడఁగన్. 72
వ. అని పలికిన నయ్యధ్వర్యునకు నయ్యతిముఖ్యుం డి ట్లనియె 73

1 బవ్యక్తపదము. 2 ములను గోరుచు నునికి మొదలఁ గోరు.

చ. పరమతపంబు గాఢపరిపాకము నొందినఁ జిత్సుఖాత్మకా
[1]క్షరము నచిత్తభూతగుణజాలతనుక్షరముక్ వివేకితా
పరిణతిఁ బాపి చూచి యనపాయసుఖస్థితి నూఁది పొల్లలం
బోరయక త్రోపు హింస యనుబుద్ధి విమూఢత గాక బోధమే. 74

చ. అనవుడు నాతఁ డార్యవచనామృత మానినవాఁడు గీడు మేల్
గనుఁగొనఁజాలు నేను బశుకార్యమునప్పుడు మీ రనుగ్రహిం
చినక్రియఁ జూడ నేర్తుఁ జిదచిద్ద్వయముక్ విభజించి దాన హిం
సనము నొకింతయుం బొరయ జన్నము సేయుదు మేలు నొందుదున్. 75

క. అనుటయు నతనికి యతి యి, ట్లనుఁ బశుయజ్ఞమునకంటె ననఘ తపోయ
జ్ఞనిరూఢి మేలు గావున, వినిపింపఁ దలంచి యంటి వేయును నేలా. 76

వ. అనవుడు నమ్మాటకునయ్యధ్వర్యుం డొడంబడియె నని చెప్పి యాభూసురవర్యుం
డాభామినితో నీయర్థంబున కొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము సహస్ర
బాహుం డగునర్జునుండు దుర్జయప్రతాపంబున నఖిలద్వీపంబులు నేలి ప్రాలి
తనకు నెదురు లేకున్న విజృంభించి పరశురాముం దొడరి యతనికి నత్యంతం
బప్రియం బాచరించిన నతండు బహుశాఖోపశాఖాశోభితంబయినపాదపంబు
నుఱుముగా నఱికి పడవైచినచందంబునం బరశుఖండితసర్వాంగునిం జేసె నంత
నిలువక తత్పక్షంబు రాజులుం గూడికొని తదీయతనయులుం దారు నారాముని
యసన్నిధి నతనిజనకుం డగుజమదగ్నిం జంపినం బెంపారుకోపంబున నాటోపం
బెసంగ నాజామదగ్న్యుండు రాజుల నెల్లం దర మిడి యిరువదియొక్కమాఱు
పరశుధారపాలు చేసిన నతనికిఁ బితృదేవతలు సన్నిధి నేసి. 77

ఆ. పరశురామ నీవు బ్రాహ్మణుండవు నరే
శ్వరులఁ జంప నేల వలవ దుడుగు
మయ్య యనుడు నాతఁ డట్లన కుండుఁ డీ
రేను రాజపశువిధానమునను. 78

క. సారనియతిఁ బాటించి మ,హారోషాగ్ని పరితృప్త మగునట్టులు గా
వీరాధ్వరంబు సేసెద, వారింపక యరుగుఁ డనిన వా రాతనితోన్. 79

క. యజ్ఞంబులలోనఁ దపో,యజ్ఞం బుత్తమను దాని నాదరణమునం
బ్రాజ్ఞోత్తమ చేయుము సర్వజ్ఞుఁడు ప్రీతుఁ డగు శాంతరస మొప్పఁ జుమీ.

వ. అని చెప్పి మఱియు నిట్లనిరి తొల్లి యలర్కుం డనురాజు మనస్స్పష్టంబు
లగునింద్రియంబుల కలిగి దివ్యాస్త్రంబులు ప్రయోగింపం జూచిన నవి
యయ్యవనిపతితో నయ్యస్త్రంబులం దారు సెడ మనియును రోషావేశంబునం
బ్రయోగించిన నతండ చెడు ననియునుం బలికి యోపు దేని నీతపోమయంబు

1 క్షరమునఁ జిక్కి భూతగణజాలతనుక్షరముక్.

లైనయస్త్రంబులు సంధింపు మనిన నతండు క్రోధంబుదక్కి యోగంబున శాంతి నొంది వానిం దద్రూపతపఃఫలాస్త్రసాధితంబుల జేసె నీవునుం దపంబున నంతశ్శత్రుజయసౌఖ్యం బనుభవింపుము బాహ్యశత్రుజయంబు జయంబుఁగాఁ గొనకుము. 81

క. అని నిష్ఠించి పలుక నృవ్వినుతచరిత్రుండు శాంతివిభవంబున నూ
నినమనసుతోడ మునిమా,ననపాత్రం బైనతపమునన మే లొందెన్. 82

సీ. అని చెప్పి బ్రాహ్మణుం డయ్యింతి కిట్లనుఁ దొమ్మిదిగుణములు గొమ్మ కలవు
స్తంభాతిమానహర్షంబులు సాత్త్వికములు క్రోధసంరంభములును శోక
మును రాజసంబులు మోహతంద్రాస్వప్నములుదామసములిట్లుగలుగురిపులఁ
దునుమ నేయస్త్రంబు లను వగు వాన నయ్యంతరశత్రుచయంబు నెల్లఁ
తే. దునిమి యేనింద్రియంబుల మనము నోర్చి
శాంతి నొంది శ్రేయస్సిద్ధిసాధనం బొ
నర్చునది ముఖ్యవైరినిర్ణయముఁ జేయు
నంబరీషగీతలు విను మంబుజాక్షి. 83

వ. అంబరీషుం డనురాజు రాజనీతిపరత్వంబునం బరమప్రభుత్వంబు నొంది యరాతుల నెల్ల విగతాసులం జేసి పూజ్యం బగురాజ్యంబు పరిపాలించుచుండి యొక్కనాఁడు విద్వజ్జనంబులతో ని ట్లనియె. 84

తే. అరులనెల్లజయించియు నది జయంబు,గాఁగొనక యున్న వాఁడనగ్గలపుఁబగ జ
యింపకున్కిఁ దద్విజయవిహీనుఁ దృష్ణ,జనిజరామృత్యువశగవర్తనునిఁ జేయు
క. [1]అంతటిలోభము గెలువక, శాంతి గలదె యని తదీయశక్తి నడచి ని
శ్చింతత్వ మొంది యాభూ,కాంతుఁడు సామ్రాజ్యమున సుఖస్థితి వడసెన్. 86

జనకునకు విప్రరూపధరుం డైనయమునితో నైనసంవాదము.

వ. అని వెండియు నవ్విప్రుం డి ట్లను జనకచక్రవర్తికి నొక్కబ్రాహ్మణునకుం గలిగిన సంవాదంబు సెప్పెద నాకర్ణింపుము జనకుండు దనకట్టెదుర బ్రాహ్మణుండు గొఱగాని చేసిన నతనితో నీవు నావిషయంబున వసియింప వలదు పొ మ్మనిన నతండు. 87

క. నీవిషయ మెంతవట్టది, యే విని పరవిషయమునకు నేఁగెదఁ దెలియం
గా వినిపింపు మనుడు నా, భూవల్లభుఁ డూర కుండెఁ బుణ్యచరిత్రా. 88

ఆ. ఊర కుండి మూర్ఛ నూని యొక్కింతసే,పునకుఁ దేఱి యిట్టు లనియె నాదు
తాతతండ్రితరము ధరణి మద్వశ్యత, నుండ నాకు మమత యొలయ దందు. 89

వ. మిథిల నెప్పుడు వసియించెద నిప్పురంబును మదీయం బని యంగీకరింపంబడదు కావున నిది నావిషయం బన లేమిం జేసి మున్ను నీతో నాడినమాటం బుట్టినవగ

---

1 అంతర్లోభము.

పెంపున మూర్ఛవచ్చె ననిన విని యవ్విప్రుం డాభూవిభునాననం బాలోకించి.

క. నరనాయక నీ యేలెదు, పురమున భూమిని మమత్వబుద్ధి గలుగ కి
ట్లిర వై యుండుటకుఁ గతం, బరయఁగ నెద్ది వినిపింపు మది విశదముగన్. 91

వ. అనుటయు నజ్జనపతి యతని కి ట్లనియె. 92

తే. అరయ నివి [1]యెట్లుఁ జెడియెడునవియ కాన
వినుము మద్ధన మిది యని వీనిలోన
నొకటియందు నంగీకార మొలయ దెల్ల
విషయమును నాయదియ యనువిధము గలదె. 93

వ. ఎట్లంటేని ఘ్రాణాదులకు గోచరంబు లయినను గంధాదులు సెడం గలయవి గావున నాయవి యన కుండుటం జేసి భూమ్యాదిభూతంబులు నాచేత నిర్జితంబు లై [2]మద్వశగత్వంబు నొంది యుండు. 94

చ. అనవుడు బ్రాహ్మణప్రవరుఁ డల్లన నవ్వుచు నిన్ను నారయ
న్మనమున వేడ్క పుట్ట నరనాయక వచ్చితి నేను ధర్ముఁడం
[3]బనుపడునివ్వివేకపరిపాకము గాఢనిరూఢభావ మొం
ది నిలుచుఁ గాత నీదగుమదిన్ సతతంబును శాంతికారి యై. 95

అని ధర్మదేవత జనకునకు వరం బిచ్చి యంతర్ధానంబు సేసె నని చెప్పి యా ధరణీసురోత్తముం డయ్యుత్తమాంగనతో హితోపదేశంబు సేసెద నవహిత వయి యాకర్ణింపు మని పలికి యి ట్లను సంసారవర్తనంబు వదల విడిచి యే నేకతంబ యున్నయెడ నీవు మ్రుచ్చిలివచ్చి మదీయవైరాగ్యంబు మాన్పఁదలంచి నాకు నధ్యాత్మబోధంబు గలుగం జేయు మని యభ్యర్థించిన నీతలం పెఱింగియు నెఱుంగనివాఁడపోలె నధ్యాత్మవిద్యాబోధకప్రకారంబులైనవాక్యంబులు సెప్పితి నే నింక లోకంబులం గలసి చరించువాఁడం గాను నిక్కపుబ్రాహ్మణుండ నయితి బ్రహ్మచారి నయితి జీవన్ముక్తుండ నయితి మిముబోంట్లకోలఁదిగా నన్నుం జూచెద వది నాతెఱం గెఱుంగమి యేను జగంబు సమస్తంబును వ్యాపించి యున్నవాఁడ నాయున్నభంగికి నాబుద్ధి సకలపృథ్వీరాజ్యంబును నాకలోకాధిరాజ్యంబును సరిగా వని తలంచు నాబుద్ధియ నాకు ధనంబు దారువుల నగ్ని యున్నచందంబున సర్వజంతువులయందును నంతర్గత యై సిద్ధి యున్నది గురువాసగృహవాసవనవాసపరు లగుబ్రాహ్మణుల కెల్లను శ్రేయఃప్రాప్తికిం బెరు వొక్కండ యందఱును సరిత్తులు సాగరంబుఁ బ్రాపించినతెఱంగునఁ బరతత్త్వంబు నొందుదురు బుద్ధి నిమ్మార్గంబు నధిగమింప నగుఁ గాని శరీరంబున వశంబు గాదు కర్మంబు లాద్యంతవంతంబులు శరీరంబు గర్మబంధనకరం బింత యెఱుంగుదుం గాన నాహృదయంబునం బరలోకభయంబు లేదు నాచెప్పిన

---

1 యెల్లఁ. 2 మద్వశగతంబు లై యుండు. 3 బనుపడి యివ్వివేక.

యధ్యాత్మవిద్యావిషయవాక్యంబులతాత్పర్యంబు చిత్తంబున నెలకొలిపిభావ
నానిరతవయి యుండుము [1]నన్ను బోలేదు వెఱవకు మనినఁ బత్ని సాష్టాంగదండ
ప్రణామం బాచరించి కేలు మొగిచి. 96

సీ. నీవు చెప్పినమహనీయవాక్యనికాయ మతిగహనం బకృతాత్ములకును
సద్గ్రహణశక్తి యనఘ కల్గునె కృతాత్ములకైన [2]గ్రమ్మనఁ దెలియవచ్చి
యుండ దియ్యలుకకు నుదయింపఁ బట్టైన యట్టియుపాయంబు నాదరమున
నాకుఁ బ్రసాదింపవే కరుణాకర నావుడు నాతఁ డన్నాతితోడ

ఆ. సరణి బ్రాహ్మణుండు గురుఁ డుత్తరారణి, [3]దపము శ్రుతము నిర్మథన మొనర్ప
జ్ఞానవహ్ని పుట్టు మానిని యని చెప్ప, వనిత యిట్టు లనియె వల్లభునకు. 97

క. జనవినుతచరిత బ్రాహ్మణుఁ, డనఁగా క్షేత్రజ్ఞుఁ డగుట యల్పము దోఁచెఁ
మనమున నతని నరణిగాఁ, గొను టవ్వస్తువు నెఱింగికొని పిదపఁ గదా. 98

వ. అనిన నతం డి ట్లనియె. 99

ఆ. అతనిఁ దోఁపఁ జేయునట్టిసాధనము లే, దింద్రియముల కందఁ [4]డేమి లక్ష
ణములు లేవు నిర్గుణత్వనిరూఢుం డ, హంత లేమిఁ దోఁచుఁ గాంత కనుము.

వ. అని నిర్దేశించుటయు క్షేత్రజ్ఞవిషయసంశయంబు వాసి యయ్యింతి శాంతి
వొందె నని గోవిందుండు సెప్పిన గాండీవి యాబ్రాహ్మణుండు బ్రాహ్మణియు
నిట్టివా రగుదురె వా రెచ్చటివారు వారల నా కెఱింగింపవే యని యడిగిన
నద్దేవుం డతనియాననం బాలోకించి. 101

క. నామనమును బుద్ధియును గృపామహితా బ్రాహ్మణుండు బ్రాహ్మణియు వ్యాప్తి
కామేయమైనక్షేత్ర, జ్ఞామలవస్తు వన నేన యనియె నరేంద్రా. 102

గురుశిష్యసంవాదంబు గృష్ణుం డర్జునున కెఱింగించుట.

వ. అనిన విని యర్జునుం డచ్యుతునితో భవత్ప్రసాదంబున మదీయమతి యతి
విశదయును సూక్ష్మగ్రాహిణియు నయి యున్నయది పరమం బైనవేద్యం బగు
బ్రహ్మంబు నెఱింగింపవే యనుటయు నాకృష్ణుండు గురుశిష్యసంవాదం
బనునితిహాసంబు విను మది నీప్రశ్నంబునకు నుత్తరం బయి యుండెడు న
త్తెఱంగున మేధావి యగునొక్కశిష్యుండు సంశితవ్రతుం డయినగురు నడిగిన
నగ్గురుండు ప్రజాపతి భరద్వాజ భార్గవగౌతమ కాశ్యప వసిష్ఠాత్రి విశ్వామిత్ర
ప్రముఖు లగుమునిజనంబు లాంగిరసుం బురస్కరించికొని విరించికడకుం జని
తచ్చరణంబులకుం బ్రణమిల్లి హితం బెయ్యది తత్ప్రాప్తికి సుపథం బెట్టిది
వివరింపవే యని విన్నవించిన నన్నలినాసనుండు గృపాధురీణం బైనచిత్తంబుతో
నత్తపస్విసత్తముల కెఱింగించినతెఱంగు నీకుం జెప్పెద నవహితుండ వయి

1 నన్నుం బోలేదు. 2 గ్రమ్మఱ. 3 దపముచేతనిర్మథన. 4 డెలమిలక్షణములులేమినిర్గుణత్వ.

యాకర్ణింపు మని పలికి యి ట్లనియె. 103

ఆ. ఆదరార్ద్రిఁ దగుచు నలరినమోములఁ, గాంతి వింత గాఁగఁ గమలగర్భుఁ
డాతపస్విజనుల యాననంబులు గల, యంగఁ జూచి యిట్టు లనియె వత్స. 104

తే. సత్యమునన భూతంబులు సంభవించు, నంద వర్తించు దాన నడఁగు నిదిగు
ణత్రయాత్మకసత్యచరిత్ర మమల, బుద్ధులార సత్యంబు ప్రసిద్ధి వినుఁడు. 105

క. శ్రుతి యనఁ దప మనఁగఁ బ్రజా, పతి యన సత్యంబునకు నపరనామంబుల్
వ్రతులార సత్య మన న, వ్వితతమహిమ [1]మైనపరమవేద్యము సుండీ. 106

క. కావునఁ గామక్రోధస,మావేశము లెడల విడిచి యనవరతంబుం
సేవింతురు సత్యము దృఢ, భావాకలనమున యోగపరినిష్ఠాత్ముల్ 107

వ. అది హితంబు దత్ప్రాప్తికి సుపథంబు సెప్పెద వినుండు 108

క. చతురాశ్రమములును జరణ, చతుష్టయము గాఁగ వర్ణసముదయసంసే
వ్యత నొప్పెడుధర్మము సుం, డతులంబు శివప్రదంబు నగుపథ మరయన్. 109

వ. నాలు గాశ్రమంబులకు సామాన్యంబ యధ్యాత్మవిత్త్వంబు లేక పరతత్త్వంబు
నొంద రామి మారుతాదిత్యేంద్రప్రజాపతులకును లోనుగా నిట్టిద యధ్యాత్మ
దర్శనం బనం జతుర్వింశతితత్త్వావలోకనంబు గావున దత్త్వంబులు వివరించెద.

తే. అంబరాదిభూతములు శబ్దాదిగుణము
లింద్రియము లిరుదెఱఁగు మునీంద్రులార
మన మహంకారబుద్ధు లి ట్లొనరి ప్రకృతి
గలయ దత్త్వచతుర్వింశకత్వ మొందు 111

క. వినుఁడు ప్రభవవిలయజ్ఞా, ననిరూఢము గాఁగ వీని నైజ మఖిలముం
గనిన భవమోహ మొందఁడు, గనుఁ బరతత్త్వంబు నతఁడు గతకల్మషుఁ డై.

వ. అని నిర్దేశించి యద్దేవుండు వెండియు. 113

క. వ్యక్త మనిర్వాచ్యం బ, వ్యక్తము సుస్థిరము ధ్రువము [2]వ్యాపిత్వధురా
యుక్తము కలితగుణత్రయ, శక్తి నవద్వారపుర మసాధ్యము సుండీ 114

క. తత్సాధనంబు దగ్గత, చిత్సులభత్వప్రసిద్ధిఁ జేయుఁ ద్రిగుణసం
పత్సారవంత మది గుణ, జిత్సువ్రతు లైనవారిచే సాధ్య మగున్. 115

సీ. సంయమివరులార సత్త్వరజస్తమోనామరూఢములు గుణంబు లవియు
నన్యోన్యమిథునత్వ మన్యోన్యసంశ్రయ మన్యోన్యసంకలితానువృత్తి
భావ మన్యోన్యోపజీవనాచరణంబు గలిగి దుర్భేదత్వగాఢభంగు
లై యుండుఁ దమము నియమితమైనరజస్సుఁ దన్నియమమున సత్త్వంబునడచు

తే. సత్త్వ [3]మడఁగినచోఁ దమశ్చరిత మెసఁగు
లోభశోకసమ్మోహనిద్రాభయములు

1 మైన పరమవేద్యము. 2 వ్యాపిత్వదశా, యుక్తము 3 మెదలినచోఁ.

వికృతిదుర్జ్ఞానమౌఢ్యపాపకృతికోప
[1]శాఠ్యమాత్సర్యములు దమస్సంభవములు. 116

ఉ. పాములుఁ దేళ్లనుం బసులుఁ బందులుఁ గుక్కలు మీలుఁ గోళ్లులుం
జీమలుఁ గాకులుం గ్రిములు జింకలు నక్కలు గొంకనక్కలు
న్దోమలు మ్రాఁకులుం బొదలు నోవులఁ బీడలఁ బొందువారు మూర్ఖ
తామసభాగు లట్ల మఱి తద్విధజంతువు లెన్ని యన్నియున్. 117

క. ఇవి తామసంబు లని గుణ, నివహములోఁ గీడు వాప నేర్చునతఁడు త
ద్వివిధవికృతినిరసనహే, తువివేకము గలుగఁ గా నధోగతి దలఁగున్. 118

చ. బలమును శౌర్యముం [2]మదముఁ బ్రాభవముం సుఖదుఃఖభాగితా
కలనముఁ జెల్మి సేఁతయును గాంక్షయు నొల్లమియుం బ్రతాపముం
గలహము నీర్ష్యయుం బహువికల్పప్రభాషలుఁ గామినీజనం
బులయెడ గాఢరాగతయు బొంకును నుబ్బు రజఃప్రభూతముల్. 119

చ. అవి దొలుబామునం గలుగునట్టిజనంబులు నీతు లెట్టి వి
ట్టివి యవినీతు లన్నతిపటిష్ఠత గల్గి త్రివర్గవర్తనం
బువెరవు నొంది యర్థములఁ బొంపిరి వోవుచుఁ గామసౌఖ్యవై
భవములఁ గ్రాలుచుం మనుజభావనిరూఢతఁ బొల్తు రెంతయున్. 120

క. రాజసగుణములకుం గల, నైజ మెఱుఁగు వారు తజ్జనకవైకృతముల్
ధీజితములు గావింపఁగ, నోజ గలిగి శుభదవృత్తి నొందుదు రెందున్. 121

సీ. సంతోషమును బ్రకాశత్వంబుఁ బ్రియమును నానందమును గరుణాభిరతియు
క్షమయును సత్యంబు శౌచంబు ధృతియు నకార్పణ్యమును దితిక్షయునహింస
యునునార్జవంబును ననసూయయును గ్రోధరాహిత్యమును నసంరంభతయును
సమత దాక్షిణ్యంబు శ్రద్ధధానతయు నక్రూరభావంబు హ్రీగౌరవంబు
తే. సత్త్వజాతంబు లివి పూర్వజన్మసంక, లితము లైనట్టివా రహంకృతి మమత్వ
మర్థతృష్ణ గామార్తి లేకతులబోధ, భరితులై యూర్ధ్వలోకవైభవముగంద్రు.

క. వినుఁ డాగుణంబు లన్నిటిఁ, గనుఁగొని తత్తదనుషక్తి గలుగనివాఁ డ
ప్పనిచే భుజింపఁ గాఁ బడఁ, డనఘాత్మకులార మ్రింగు నతఁ డారాశిన్. 123

వ. అని చెప్పి యప్పరమేష్ఠి మఱియును. 124

సీ. వేర్వేఱ యుండవు వినుఁడు గుణంబు లన్యోన్యసంకలితంబు లగుచుఁ బరఁగు
సంగతత్వమునన సంసారయాత్రాప్రవర్తనం బొనరించు వానిలోన
నెయ్యదిమిగులఁదోఁపిచ్చోఁ దజ్జన్యంబు లొలయు బాయుటయునొక్కొక్కమాటు
గలుగు [3]దమం బెఱుఁ గలి యధికం బైన స్రోత స్సధోముఖ స్రుతి రజస్సు
ఆ. వెరిఁగినపుడు మధ్యసరణి సత్త్వము వృద్ధిఁ, బొంద నూర్ధ్వవృత్తిఁ బొందు వీని

1 శార్యమాత్స. 2 ముదము. 3 దమంబు పేర్కని.

మును [1]ప్రకారభేదమున నెఱింగించితి, నవి సదుత్తరంబు లనఘులార. 125

క. స్రోత స్సన [2]జీవగమన, హేతు వగుదశావిశేష మీగుణమునఁ దా
నీతెరువు నొందు నని కనుఁ, డాతతమతులార కరణ మగు నదిత్రోవన్. 126

వ. గుణత్రయంబునుం ద్రోచుటమేలది ద్రోపువడునట్టివితృష్ణత్వంబు లేకుండు నేని.

క. సాత్త్వికులకు దివము రజో, మత్త్వకలితవర్తనులకు మధ్యభువనవా
సిత్త్వముఁ దామసులకు నీ, చత్త్వకరాధోజగంబు సంప్రాప్త మగున్. 128

క. ధర్మార్థకామగోచర, కర్మములకు సాత్త్వికాదికప్రకరవికా
రోర్ములు హేతువు లగు ని,ష్కర్మత కేతద్విఘాతి గారణము సుఁడీ. 129

క. క్రమమునఁ బ్రాణంబు నపా,నము సత్త్వంబును [3]రజస్సు నాఁడం జూడఁగ
యమివరులార యుదానము, దమ మిట్టుల శ్రుతియు సువిదితంబుగఁ జెప్పున్.

క. జపమును దానము యజ్ఞముఁ, దపమును గర్తృజనచిత్తవశలను సత్త్వా
ద్యుపహితము లగుట నడచుం, ద్రిపథంబుల సాత్త్వికప్రగతియ మేలెందున్.

క. వినుఁ డెక్కువ దక్కువ లే, కనయము నెనసినగుణత్రయంబును జూరే
వినుతావ్యక్తం బనఁగాఁ, జనుతత్త్వము శివ మచలము శాశ్వత మరయన్. 132

క. సదసత్ప్రకారనిత్యం బది దాని తెఱం గెఱుంగునాతఁడు విజ్ఞా
నదశావధూతగుణుఁ డై, యదీనగతిఁ బొందఁ గను నిరామయపదమున్. 133

వ. అని యుపదేశించి విరించి వెండియు. 134

మనోబుద్ధ్యహంకారాది తత్త్వప్రకారము.

సీ. అవ్యక్తమునను మహత్తత్త్వ ముదయించు నది బుద్ధి మతి ధృతి ఖ్యాతి సంవి
దుపలబ్ధినామంబు లొంది యొందును గను విని చని కావించి విభుత నొప్పు
దాన నహంకారతత్త్వంబునకుఁ గల్గుఁ బ్రభవంబు వినుఁడు తద్భావితాత్మ
కం బై ప్రవర్తించుఁ గార్యనీతుల లోక మఖిలంబు వర్గత్రయప్రజనితు
తే. లధ్యయనమును వ్రతమును నధ్వరంబుఁ
దపము మొదలైనక్రియ లందుఁ దగిలి నడచు
నెల్ల దద్వ్యాప్తిఁ జేసియ యెల్ల మింత
జగము రంజిల్లు దాని తేజంబువలన. 135

క. వినుఁ డాతత్త్వంబుల సం,జనితము లగు మేదినియును జలమును దేజం
బును వాయువు నాకాశము, ననఁగ మహాభూతములు నిరతిశయమహిమన్.

తే. తద్గుణంబులు సూరె గంధంబు రసము, రూపసంస్పర్శశబ్దముల్ రూఢభంగిఁ
బరఁగు నివ్విషయములపాల్పడ్డమనసు, గలుగుజంతువు మోహాంధకార మొందు.

---

1 ప్రకాశభేదముల నెఱిం...నవి సుమ స్తరంబు. 2 త్రిదివగమన. 3 రజస్సనఁగఁ జూడఁగ సం,యమి.

క. దీన సకలజంతువులును, లీనము లగుచుండుఁ దమ మలీనస్మృతిధై
ర్యామానం బగునిర్మల, మానసమునఁ బొరయ నీరు మహితార్యజనుల్. 138
క. విషయంబులు నశ్వరములు, విషసన్నిభములు సమగ్రవికృతిజనకముల్
ధిషణాగుణముల నెల్లఁ గ,లుషములుగాఁ జేయు మోహలోభకరములై. 139
ఆ. మాంసశోణితాస్థిమయశరీరంబులఁ, దారు గాఁగ [1]లగ్గ తలఁచునట్టి
కృపణజనులు వీని కీడు గానఁగ లేక, చిక్కి చెడుదు రింత నిక్కువంబు. 140
వ. పండితులు వీనిచేతం జెడ రని పలికి పద్మసంభవుండు వెండియు. 141
తే. అంతరాత్మ యనంగఁ బ్రాణాదిపంచ,కమును వాఙ్మనోబుద్ధులుఁగా నిరూఢి
గలుగు నీయష్టకంబు లోకమున కెల్లఁ, దా నుపాదానకారణత్వమువహించు.
వ. ఇవ్విధంబునం గనుంగొనుట బోధంబునకు నిధానంబు. 143
సీ. వినుఁ డహంకారసంజనితంబు లగుచతు రాదికబుద్ధీంద్రియములుఁ బాయు
ముఖ్యకర్మేంద్రియములును మనంబును నేకాదశేంద్రియానీక మీక
డిందిసందడి బడికుందక యం దెది యింపేనిఁ దనవంక కీడ్వఁజాలు
బుద్ధితత్త్వము గల్గుశుద్ధాత్మకుఁడు పరతత్త్వంబు గనుటకుఁ దా వలంతి
తే. యనియెఱింగించిమఱియునిట్లనునజుండు, స్వేద ముద్భేద మండ మన్వినఁబుట్టు
నధమమధ్యమోత్తమదశలైనభూత,రాసు లత్యుత్తమములుజరాయుజములు.
వ. భూతతారతమ్యజ్ఞానంబు మాననీయం బగుట నిట్లు సెప్పితి నధ్యాత్మాదులం
జెప్పెద దద్వేదిత్వంబు విద్యామూలం బై యుండు నవధానంబుతో వినుండు.
క. అంబర మాది యనిలతే,జోంబుధరలు వరుసతోడ నగుఁ జూరె ద్వితీ
యంబుఁ దృతీయంబుఁ జతుర్థంబును బంచమము భూతతతి య ట్లుండున్ 146
వ. అధ్యాత్మాదులు భూతాధిష్ఠానంబులు గావున భూతంబుల ము న్నుపన్యసించితి.
సీ. శ్రోత్ర మధ్యాత్మంబు సూరె శబ్దం బధిభూతంబు దిశలు ప్రబుద్ధులార
యధిదైవతము చర్మ మధ్యాత్మ మందలిసంస్పర్శ మధిభూతసంజ్ఞకంబు
దానికి నధిదైవతంబు విద్యుత్తు నేత్రంబు దా నధ్యాత్మకంబు రూప
మధిభూత మాదిత్యుఁ డధిదైవతము జిహ్వ యధ్యాత్మకము రస మారయంగ
తే. దానియధిభూత ముడుపతి తదధిదైవ,తంబు ఘ్రాణమధ్యాత్మంబు దలఁప గంధ
మంచితాధిభూతము దదీయాధిదైవ,తంబు మారుతమండ్రువిద్వజ్జనములు. 148
వ. ఇది బుద్ధీంద్రియప్రపంచంబు. 149
సీ. పాదపాయూపస్థపాణివాగ్వర్గంబు కర్మేంద్రియములు సత్కర్ములార
యధ్యాత్మములు వాని కగునధిభూతముల్ గంతవ్యమును విసర్గమును శుక్ర
మును గ్రమవృత్తిమై వినుఁడు కర్తవ్యవక్తవ్యంబులును నధిదైవతములు
బభ్రుమిత్రప్రజాపతిశక్రవహ్నులు మఱి యహంకారంబు మనసు బుద్ధి

1 నాత్మఁ దలఁచు.

తే. పూజితాధ్యాత్మకము లధిభూతవృత్తి
వెలయు నభిమాన [1]మంతవ్యములును నిశ్చ
యంబు నధిదైవతము [2]రుద్రుఁ డమృతకరుఁడు
బ్రహ్మ మిది వేదవాక్యనిర్ణయము తెఱఁగు. 150

ఆ. ఇట్లు దెలియనెఱిఁగి యింద్రియముల నింద్రియార్థములను భూతసార్థమును దె
మల్చి చిట్లు కుండ మనసున నొదిఁగించు, టనఘులార భవనిరాసకంబు. 151

వ. అని నిర్దేశించి నీరజాసనుం డాసంయమివరులతో సూక్ష్మభావత్వసంపాదినియు
శివయు నగునివృత్తితెఱం గెఱింగించెద ననుమాట మున్నాడి యి ట్లనిగెను.

సీ. కమఠంబు దనయంగకముల నెట్లట్లు కామముల విద్వాంసుండు మరలఁదివ్పుచుఁ
గామంబుల మరల్పఁ గానోపు ధీరుండువిరజస్కుఁ డై ముక్తితెరువు గాంచు
నింద్రియంబులు పదియింటిని గుదియించు టక్కుడువెర వది యింధనముగ
నాత్మాగ్ని వెలుఁగు భూతావలి నాత్మఁగాంచినసూక్ష్మతత్త్వదర్శనము గలుగు

తే. భూతపంచక జలధి రోగాతిశోక, సహితభోగలవాంశకాశ్రయము దీని
విభులు గాముండుఁ గ్రోధుండు వీరి గెల్వ, వచ్చినప్పుడ యది గడవంగవచ్చు.

ఆ. మనసు మనసునందు మడఁచి యాత్ముని నాత్మ,యందు కాంచునట్టి యతఁడు సర్వ
విదుఁడు సకలభూతవితతియందునుఁ దనుఁ, గనుచు నుండు నిర్వికల్పకముగ.

తే. ఆత్మ తత్త్వ మేకంబ దీపాంతరములఁ
[3]గలుగఁజేయు ప్రదీపంబుకరణి నావ
హించు రూపాంతరముల నయ్యేలమియును బు
ధుండు గనుఁగొని భ్రమయక యుండు నొకట. 155

తే. ఆపరంజ్యోతిపేళ్లు అర్యముఁడు వరుణుఁ
డనిలుఁ డగ్ని సోముఁడు విష్ణుఁ డజుఁడు శివుఁ డ
నంగఁ బరఁగుశబ్దములు సన్మతులు దానిఁ
బ్రయతు లయి భజియింతురు నియతులార. 156

వ. అని చెప్పి యచ్యుతు రాననుం డమ్మాననీయులతో మఱియు ని ట్లను ధర్మంబునకు
నహింస లక్షణం బధర్మంబునకు హింసయు దేవతలకుఁ బ్రకాశత్వంబును
మనుష్యులకుఁ గర్మంబును నాకాశంబునకు శబ్దంబును వాయువునకు స్పర్శం
బును జ్యోతిస్సునకు రూపంబును జలంబునకు రసంబును బృథివికి గంధంబును
భారతికి శబ్దంబును మనంబునకుఁ జింతయు బుద్ధికి వ్యవసాయంబును దదీయ
మహత్తత్త్వస్వరూపంబునకు ధ్యానంబును నవ్యక్తంబునకు సాధుత్వంబును
యోగంబునకుఁ బ్రవృత్తియును జ్ఞానంబునకు సన్న్యాసంబును లక్షణంబులు
లక్షణజ్ఞానంబు పరతత్త్వపరిజ్ఞానంబు హేతుభూతంబు. 157

---

1 సంకల్పములును. 2 వేధ యమృత. 3 గనఁగఁజేయు.

ఆ. జ్ఞానపూర్వ మైనసన్న్యాసకలనంబు, పరమగతి నొనర్చు భవ్యులార
ద్వంద్వరహితుఁ డైనతని జరామృత్యువని, స్తరణకరణ మైన ధర్మ మొందు. 158

అవ్యక్తనామతత్త్వనిరూపణప్రకారము.

సీ. అవ్యక్తనామకం బగుతత్త్వమరయ సలింగంబు పురుషుఁ డలింగుఁ డతఁడు
క్షేత్రంబు నెఱుఁగుట క్షేత్రజ్ఞుఁడనఁ జనుక్షేత్రంబు నాఁగఁ బ్రకృతి యనంగ
నవ్యక్తమునకు నామాంతరంబులు గుణప్రభవమాతత్త్వమాప్రభువుగుణము
లెఱుఁగవు చేతనాహీనముల్ గాన యయ్యంతరాత్ముఁడు దత్క్రియాప్రపంచ
ఆ. మెఱుఁగు నిట్టు లగుట యెఱిఁగి గుణమ్ముల, విడిచి నిలిచి తత్త్వవేది యంత
రాత్మవేశమున ననచలనిరామయా,వ్యయపదంబు నందు ననఘులార. 159

వ. అని వెండియు. 160

సీ. జ్యోతిస్సులందు వర్యుఁడు రవి భూతంబులం దగ్ని వరుఁడు విద్యలప్రధాన
సావిత్రి దేవతాసమితిఁ బ్రజాపతి ఘనుఁడు వేదముల ముఖ్యంబు ప్రణవ
మనిలచయమ్మునఁ బ్రాణ మగ్ర్యము ఛందములకు గాయత్రి యగ్గలముపశువు
లకు మేటి యజ మఖచతుష్పదములకు ధేనువు మిక్కిలి మానవులకు
తే. బ్రాహ్మణుండు వరిష్ఠుండు పక్షులందు, శ్యేన మధికంబు యజ్ఞవిధానముల హు
తంబు పెద్దయుగములఁ గృతంబు మేలు,ధాతువర్గములోన నుత్తమము పసిఁడి.

సీ. యవ లోషధులలోన నన్నంబు భక్ష్యభోజ్యములందు జలము పేయములలోన
నమరాచలము పర్వతములలో ప్లక్షంబుదరువులలోన నూర్ధ్వంబు దిశల
జాహ్నవి నదులందు సాగరంబు సరస్సులందు గృహస్థత్వ మాశ్రమముల
నెక్కుడారయ నెక్కుడేను ప్రజాపతులం దచింత్యాత్మకుం డైనయట్టి
తే. విష్ణుఁ డెక్కుడు నాకంటె వినుఁడు తెలియ,నీశ్వరుఁడు దేవతావలి కెల్ల నెక్కు
డతఁడు నా నే ననఁగ విష్ణుఁ డనగ వస్తు,వొకఁడ మూర్తిత్రయంబున నుల్లసిల్లు.

క. నెఱయఁ బ్రధానపదార్థము, లెఱుఁగుట పరిబోధమూల మెఱుకల కెల్లన్
మెఱుఁ గిడుట మమ్ము ముప్పుర,గుఱుకొనియొకఁడుగ నెఱిఁగికొనుట దలంపన్.

క. దివసము రాత్రియునుం బోరిఁ, బ్రవర్తనముఁ బొందుచుండు పగిదిని సుఖసం
భవదుఃఖ జననములు జంతువులకుఁ గలుగు వల దుబ్బ [2]దురపిల్లంగన్. 164

తే. పొదలుఁ దఱుఁగుటకై పొడ వొదవుఁ బడుట
కై కడను జేరుఁ బాయుటకై జనించుఁ
బొలియుటకు నై సుఖంబును బొందు దుఃఖ
మందుటకు నై పదార్థము లఖిలములును. 165

క. జ్ఞానము సవిశేషస్థితి, దానికి నాశంబు లేదు దానిఁ దెలియుటన్
మానాహంకృతిమమతలు, మానిననిర్మలుఁడు మోక్షమార్గముఁ గాంచున్.

---

1 మూర్ధ్యము. 2 దురపిల్లంగన్. 3 విదుగుఁ...కై కడుం జేరుఁ.

వ. అని వివరించి విరించి యాసమంచితాచారులతోడ నాశ్రమప్రకారంబు లెఱిం
గించెద నని పలికి యి ట్లని యుపన్యసించె. 167

సీ. గురునకుఁ బ్రియహితకరుఁ డయి వేదాధ్యయన మొనరించుచు నశన మమల
భిక్ష నొనర్చుచు బిల్వపలాశదండములలో నొకటి ధార్యముగఁ జేసి
స్నానశీలుఁడు బ్రహ్మచర్యపరుండును నియమితేంద్రియుఁడును నిత్యశుచియు
యజ్ఞోపవీతియు నబహుభాషియు మేఖలాఢ్యుండు నై శయనాసనప్ర
తే. చారవిధములు సముచితాచరితములు గ, సత్యధర్మనిరూఢుఁడై శాంతి గలిగి
వేల్మియిరుప్రొద్దు నడపుచుఁ గల్మషంపుఁ, బనుల కెలయక వర్తించు బ్రహ్మచారి.

సీ. అర్హప్రకారసమావర్తనుం డయి నిజదారనిరతుండు నిర్మలప్ర
చారుండుఁ బంచయజ్ఞపరుండు నతిథిశిష్టాశియు శుక్లవస్త్రాన్వితుండు
శక్త్యనుగుణదానశాలియు నచపలేంద్రియుఁడును శుచియు మైత్రీపరుండు
స్వాధ్యాయశీలుండు సద్వృతనిష్ఠుండు నై యాజనంబు నధ్యాపనంబు
ఆ. శక్య మైనఁ జల్పి క్షమ గల్గి సత్ప్రతి, గ్రహ మొనర్చి మిత్త్రు లహితు లనక
మాటకార్యమునను మధ్యస్థుఁడై గృహ, స్థుండు నడచు దురితదూరుఁ డగుచు.

సీ. గ్రామంబు దొఱఁగి యరణ్యస్థలంబునఁ
బర్ణశాలావాసపరత నొంది
స్నానతంత్రము రెండుసంధ్యల నడపుచు
బ్రహ్మచర్యవ్రతభాసి యగుచుఁ
బూరిపంటలు ఫలంబులు మూలములు శాక
సముదయంబును నశనముగఁ గొనుచు
నజినంబు వల్కల మంబరంబుగఁ గొని
శయనకృత్యంబు భూస్థలి నొనర్చి
తే. యతిథులకు నెడ మిచ్చి యాహారములను
భక్తి నాత్మీయములలోనఁ బంచి పెట్టి
యధ్యయనహోమశీలుఁడై యన్నియింద్రి
యముల గెలిచి వానప్రస్థుఁ డతిశయిల్లు. 170

క. ఈమూఁ డాశ్రమములలో, నేమిట వర్తించువార లేనియు ముక్తిం
గామించినఁ జొరఁ దగు వి,ద్యామూలాచార మైన యత్యాశ్రమమున్. 171

సీ. సర్వభూతదయానుషంగంబు గలిగి యతీతవస్తువులఁ జింతింప కెద న
నాగతంబులమీఁద నాససేయక వర్తమానలబ్ధము లుపేక్షానిరూఢిఁ
గూర్చి చంగంబులఁ గూర్మ మె ట్లట్ల యింద్రియముల లోనికిఁ దిగిచికొనుచు
సముచితకాలభిక్షాచర్య దొరకొన్న యంతన నిజదేహయాత్ర నడపి

1 నన్న మమల. 2 జరించుచు. 3 చారములుగ, నాచరించుచు స్త్రీజన త్యాగ మొంది, వేల్మి.

తే. గ్రాస మాచ్ఛాదనంబు దక్కంగ నెవ్వఁ డర్థి నెయ్యది యిచ్చిన నంద కేక
వారభోజి యగుచు నమస్కారసఖ్య,నుతినిరాకృతిసహితుఁడై యతి వెలుంగు.

క. అనసూయయు నక్రోధం,బును దమమును బ్రహ్మచర్యమును ఋజుభావం
బును సత్యంబు నపైశున,ము నహింసయుఁ జూరె యతికి ముఖ్యవ్రతముల్.

తే. వృక్షమూల నదీతీర విజననిలయ, విపినగిరిగుహానిత్యవివిక్తదేవ
సదనవాసి యై కౌటిల్య [1]సాధ్యవస్తు, సంచయనములుడిగి యతి సంచరించు.

క తనమేలు ప్రకాశింపక, తనుఁ గనుఁగొనునట్టి జను లుదాసీనతమై
నునికికిఁ దగియెడుచందం,బున వర్తించుయతి సర్వముక్తత నొందున్. 175

వ. అని యెఱింగించి మఱియును. 176

సీ. సన్న్యాస మనఁ దపశ్చరణంబు పేరు తపోజ్ఞానము క్షిప్రబుద్ధు లైన
జనము లచింత్యం బజర మమృతంబు నా వెలుఁగుతత్త్వము గండ్రు వీతతామ
సము నవధూతరాజసము నై శుద్ధసత్త్వాశ్రయం బగు హృదయంబు గలుగు
వారు తపోవృత్తి వలన సుక్షేమమార్గంబున నడతు రేకత్వశోభి

తే. మహితనానాత్వ మనఁగ సమస్తభూత
సముదయస్థ మై యున్న తత్త్వము ప్రకాశ
మగుట నఖిలగతులఁ దోఁచు నవ్విధంబు
గలుగు బుధుఁడు నిర్ద్వంద్వుఁ డై కాంచు ముక్తి. 177

వ. అవ్యక్తప్రభవంబును బుద్ధిస్కంధంబును నహంకారవిటపంబును మహాభూ
తోపశాఖంబును నింద్రియకోటరంబును సంతతాశాపల్లవంబును శుభాశుభ
ఫలంబును నై సంసారవృక్షం బొప్పుచుండు. 178

క. జ్ఞానాసి నది నఱికి యభి,మానాహంకార దూరమతి యగుపురుషుం
డానంత్యము ప్రస్ఫుటముగఁ, గానంగా నేర్చు విగతకల్మషులారా. 179

ఆ. నిమిష మైనఁ బరమనియతి నాత్ముని నాత్మ
యంద కనినఁ దెలివు [2]నారఁ బడసి
బోధమహితమునుల పొందునవ్యయగతిఁ
బొందఁ గండ్రు ప్రకృతి పొందు నొఱఁగి. 180

ఆ. పరమనియతి యనఁగఁ బ్రాణ సంయమనంబ, యది క్రమాభివృద్ధి నలవరింపఁ
గాఁ బ్రసాదసిద్ధి గలిమి ధ్రువం బవ్వి,శేషకలన ముష్టసిద్ధిఁ జేర్చు. 181

క. అవ్యక్తతత్త్వజాతము, భవ్యము సత్త్వంబు దురితపంకహరం బై
యవ్యయ మమృత మనింద్రియ, భావ్యం బగుతత్త్వ మొందఁ బ్రాఁకగుఁజుండీ.

వ. కావున. 183

తే. సత్త్వభావనకంటెఁ బ్రశస్త మైన, కృత్య మరయంగ లే దండ్రు నిత్యవస్తు

1 శాశ్వతవస్తు. 2 నలరి వారు.

సమ్యగధిగమసిద్ధికి సంయమప్రసిద్ధు లాగమతంత్రప్రసిద్ధులార. 184

క. వినుఁడీ సత్త్వస్థుఁ బురుషుఁ, గనుఁగొను టనుమానకలనఁ గాని మనము ద
క్కినతెఱఁ గేమిట నైనం, గనుఁగొనియెద మనుట వెరవు గా కుండుఁ జుఁడీ.

సీ. ఇట్లగు నట్లనియెద రేని సత్యంబు సంతోషమును నహింసయును ధృతియు
క్షమయు నార్జవమును సన్న్యాసమును బరిత్యాగంబు విజ్ఞానయోగదశయు
సాత్త్వికంబులుగాన తత్త్వవిజ్ఞనము లీ యనుమానమునఁ బురుషాధిగమముఁ
బడయుట యొప్పెడుపదమండ్రు సత్త్వంబుఁబురుషుండు నొకఁ డనుబుద్ధిఁగొంద

తే. ఱార్యు లూఁదుదు రశ్లేల యగు నుదుంబ
రమున మశకమ్ము వారి మీనము వసించు
నట్లు సత్త్వంబునం దంతరాత్ముఁ డుండుఁ
గాక యనియెడివారు పెక్కండ్రు గలరు. 186

వ. అనిన విని యమ్మును లమ్మహాత్మునితో ధర్మంబు లనేకవిధంబులు వీనిలో
నెవ్వం డెయ్యది యవలంబించె నదియ వాఁడు మే లను నే మన్నింటిమీఁద
నుం బరఁగినబుద్ధులు గలిగి యనిశ్చయదర్శనుల మయియుండుదు మిది ప్రధా
నానుష్ఠేయం బని యుపదేశింపవలయు సత్త్వపురుషసంబంధప్రకారంబును
బ్రస్ఫుటంబుగా నెఱింగింపు మనుటయు వారికి వారిజాసనుం డి ట్లనియె. 187

—సత్త్వం బవశ్యానుష్ఠేయంబుగా నిరూపించుట.—

సీ. సకలధర్మములలో సర్వభూతాహింస మేటి యహింసాసమేతుఁ డైన
వానికి నుత్తమ జ్ఞానోదయం బగు నది మోక్ష మొనరించు ననఘులార
కోరికమెయిఁ గర్మకారి యయ్యెడువాఁడు వొందుగతాగతంబుల ఫలాభి
లాషంబు లేక నిర్దోషత మే లాచరించిన ముక్తి సిద్ధించు వినుఁడు

తే. విషయి పురుషుండు సత్త్వంబు విషయ మిట్లు
భోక్తృభోజ్యత్వసంబంధమునఁ బొసంగి
యుండియును బద్మపత్రపయోలవంబు
కరణి నతఁడు తత్సంగంబుఁ బొరయకుండు. 188

క. సత్త్వము ప్రదీప మూపర, తత్త్వముఁ గాంచుటనుఁ గాన తత్సాధనతా
[1]తత్త్వము వదలక చిత్తసుఖత్వాకలిత మగు నెలవు గండ్రు కృతాత్ముల్. 189

చ. అది సదుపాయ [2]మెందును నుపాయసమగ్రత లేమి నేర్ప ద
భ్యుదయము దూరమార్గమునఁ బొం దెడుభద్రము వాహనాఢ్యుఁడుర్
నది నెఱి నుత్తరించి కనునందము నౌసహితుండుఁ గాంచు నొ
ప్పిదము విసాధనుం డయిన బే లెటు లొందఁగ నేర్చుఁ జెప్పుఁడా. 190

ఆ. ఇట్టు లగుట యెఱిఁగి యెఱిఁగియేనియును నెఱుంగ కేని బలిమి బొచ్చుగడిగి

1 పత్త్వము...చిత్త్వసుఖత్త్వా. 2 మెందు ననపాయసమగ్రత.

చేయుపని ఫలంబు సిద్ధింప కుండుట, కొలఁదిఁ బోక దుఃఖములును గలుగు.

క. స్థలపథమునఁ బోతమ్ము, జలమార్గమునందు వాహనము వినియోజ్యం
బులు గా విమ్మెయి సాధన, కలనవిభాగజ్ఞుఁ డైనఁ గడచు దురితముల్. 192

వ. అని చెప్పి. 193

తే. తటినిఁ దగ నుత్తరించునంతకును బోత
[1]మాదరించి తక్కొల్లనియట్లు పురుషు
దర్శనము సంభవించునంతకును సత్త్వ
మూఁది పిదపఁ దత్సంబంధ ముడుగుఁ డనియె. 194

వ. ఇట్లుపదేశించి మఱియు నిట్లను నవ్యక్తంబుగుణంబు మహత్తత్త్వంబు మహత్తత్త్వగుణం బహంకారం బహంకారగుణంబులు మహాభూతంబులు మహాభూతగుణంబులు శబ్దాదులం దాకాశంబునకు శబ్దంబు గుణంబు వాయువునకు శబ్దస్పర్శంబులు గుణంబులు దేజస్సునకు శబ్దస్పర్శరూపంబులు జలంబునకు శబ్దస్పర్శరూపరసంబులు గుణంబులు పృథివికి శబ్దస్పర్శరూపరసగంధంబులుగుణంబులు శబ్దంబు మృదుఖరాదిబహువిధభేదంబులుగలిగియుండు స్పర్శంబు శీతోష్ణముఖ్యవివిధప్రకారంబులం బరఁగు రూపంబు శుక్లకృష్ణప్రభృతినానావిధంబులం జను రసంబు మధురతిక్తాదిప్రచురభంగుల నడచు గంధంబు సురభితీక్ష్ణప్రముఖానేకవిషంబుల వర్తించు నిట్లు పెక్కుచందంబులం జెల్లువిషయంబుల తెఱంగెఱుంగుట వానిఁ దొఱంగుటకుం దోడ్పడంజాలునని చెప్పి వెండియు.

ఆ. భూమిముఖచతుష్కమునకంటె దివి యహం, కారతత్త్వ మంతకంటె దాని
కంటె బుద్ధి బుద్ధికంటెఁ బ్రకృతి యెక్కు, డన్నిటికని బురుషుఁ డధికుఁ డరయ.

క. భూతములతారతమ్యము, చేతోగత మైనయట్టి శిష్టజనము ప్ర
ద్యోతితుఁ డగుపురుషుఁ గని ని, రాతంకావ్యయపదంబుప్రాపింపఁ గనున్. 197

సీ. పంచభూతంబులఁ బరఁగింపఁ గుదియింపఁ జాలుదక్షత వాని నేలుప్రభుతఁ
దనరు మనంబు రథ్యముల సారథి యెట్టు లట్లింద్రియంబుల నాఁగ నడప
నవియ వలంతి భూతాత్మకంబును బుద్ధి సన్నాహమును మనస్సారథికము
నింద్రియాశ్వము నైనయీఁడ్యరథంబున నభిమతగతి నంతరాత్ముఁ డెందు

తే. నెలమివర్తించునిట్లగు టెఱుఁగుబుధుఁడు, ఘోరసంసారమోహవాగురకులోను
గాక నిర్గుణపథమునఁ గ్రాలి కను ని, రామయము నవ్యయంబును నగుపదంబు.

వ. అని పలికి మఱియు. 199

క. శరనిధితరఁగలభంగిం, బోరిఁ బోరి నవ్యక్తమునన పుట్టు నడంగున్
సురనరధరణీరుహాముఖ, చరాచరానేకభూతజాలము లెల్లన్. 200

క. అవ్యక్తాదికసకలము, నవ్యయుఁ డగుపురుషుఁ డాశ్రయంబుగఁ బరఁగున్

---

1 ఆశ్రయించి.

సువ్యక్తంబుగ నిది గను, భవ్యులు వడయుదురు మోహబంధవిముక్తిన్. 201
క. వినుఁ డక్కనుటకు మూలం, బనఘం బగుతపమ యగుట నతినిష్ఠఁ దపో
ధనసమ్యగ్విధసముపా, ర్జనం బవశ్యంబు వలయు సన్మతులారా. 202
సీ. భూరితపంబునఁ జూరె ప్రజాపతుల్ బహువిధసృష్టినిర్వహణనిపుణు
లైరి వన్యంబు లాహారంబులుగఁ దప మాదరంబునఁ జేసి కాదె మునులు
గాలత్రయంబు లోకత్రితయంబును గాంతురు విద్యల గౌరవంబు
లొదవుఁ దపంబున నొందువిధంబులఁ బడయంగ నానియొక్కెడుదుర్గంబు
తే. లచ్చ మైనతపంబున వచ్చుఁ బడయ, బ్రహ్మవధమద్యపానాదిపాతకంబు
లెల్లఁ బాయుఁ దపఃకృతినిద్ధతపము, పేర్మి సర్వభూతంబులుఁ బ్రీతిఁ బొందు. 203
క. మమతాహంకృతిసహితత, పమునఁ బ్రజాపతిపమీపభవ్యపదము సం
యమి వొందు నిందు సందే, హ మొకింతయు లేదు నిర్మలాత్మకులారా. 204
క. మమతాహంకారవిము, క్తను శుద్ధము నైనయచలితధ్యానముతో
[1]సమవేతం బగుతపమున, యమి గను సకలోత్తరావ్యయపదప్రాప్తిన్. 205
వ అని చెప్పి వెండియు. 206
క. తమము రజస్సుఁ దొఱఁగి స, త్త్వమునన రమియించి యగుణతత్త్వము గని స
త్త్వమును దిగవిడుచు వైరా, గ్యమహితుఁ డగుమునివరుం డకల్మషులారా.
క. పరమం బనంగ వేదాం, తరహస్యాత్మత వెలుంగుతత్త్వము నిక్కం
బరయంగ క్షేత్రజ్ఞుఁడ యను, పరిణతి గలయతఁడు సర్వపదవిదుఁడు సుఁడీ. 208
క. వృత్తివిశేషమునఁ జనిన, చిత్తము వెనుకఁ జని యందుఁ జేర్చి మనసు దా
నెత్తెఱఁగునకుం దివియమి, యుత్తమపురహస్య మండ్రు యోగమున మునుల్.
క. వినుఁ డవ్యక్తాంతం బగు, పని యెల్ల నవిద్య నొలయు బంధను [2]మమతం
బనుపడినమృత్యు వమృతం, బనఁ జను నది నిర్మమత్వ మారఁ గలిగినన్. 210
సీ. కర్మముల్ మే లండ్రుకర్మతత్పరులు బుద్ధాత్ములు విద్య వర్యత నుతింతు
రవిషోడశవికార యగుమూర్తిఁ గల్పించునది నిత్యుఁ డగ్రాహ్యుఁడన వెలుంగు
పురుషునిఁ [3]దోఁచించు నరయంగఁ గర్మమయత్వంబు లేమి విద్యామయత్వ
మతనికి నైజ మై యతిశయిల్లుట శ్రుతి సాటు నిత్తెఱఁగుసుజ్ఞాన మేచు
తే. హాత్మునకుఁ గల్గి యుండు నయ్యార్యవర్యుఁ
డఖిలసంకల్పములఁ బాచి యాత్మ నాత్మ
యంద కాంచి యనామయ మజర మమృత
మనుపదమ్ముఁ బ్రాపించుఁ గృతాత్ములార. 211
వ. అని యిట్లు కమలగర్భుండు. 212
క. జ్ఞానపరినిష్ఠితాత్మకు, లైనవిముక్తిప్రదనిర్ణయజ్ఞులచే స

1 సముపేతం బగు. 2 మమతం, చనఁబడిన మృత్యు. 3 దోఁతెంచు.

మ్మానిత యగుగతి యది క,ర్మాను[1]గతివిరక్తజనసమంచిత సుండీ. 213
వ. అని నిర్దేశించి వెండియు. 214
క. కోరికలకుఁ జొరక యసం,గారూఢత గలిగి యెల్ల యందును సమతం
గూరినచిత్తంబులు గల, సారాత్మకు [2]లీపథమునఁ జనుటకు శక్తుల్. 215
క. చెప్పితి సర్వంబును నీ, వొప్పున నడవుఁ డెడనొందు సౌర నీకుఁడు వీ
రొప్పెడు తెరువిది దీనం, దప్పదు పరమపదసిద్ధి ధార్మికులారా. 216
క. అని యిట్లు కమలగర్భుఁడు, మునులకుఁ దత్త్వోపదేశమును జేసిన వా
రనవద్యసమాధికులై, యనితరసులభ మగుసౌఖ్య మందిరి వత్సా. 217
వ. అని పలికి గురుం డాశిష్యునితోడ. 218
క. నీవును నివ్వాక్యంబులు, భావంబున నెలవుకొలిపి [3]పరమసమాధి
శ్రీ వాటింపుము నిత్యప,దావాప్తి ఫలించు నీ కనాయాసమునన్. 219
క. అని గురుఁడు ప్రబోధించిన, మనమునఁ దెలివొంది తత్సముంచితమార్గం
బున నడచి పొందె శిష్యం, డనామయం బజర మమృత మనియెడిపదమున్.

చ. అని వసుదేవసూనుఁడు సమాదరమేదురచిత్తవృత్తిఁ జె
ప్పిన విని వారియుల్లముల పెంపిటు లుండునె వార లెవ్వరో
వినుటకు నాదుడెందమున వేడ్క జనించె నెఱుంగఁ జెప్పవే
యనుటయుఁ బార్థుమోముఁ గృప నమ్మహితాత్ముఁడు సూచి నవ్వుచున్. 221
క. అనఘ విను మే గురుఁడ నా, మనంబు శిష్యుండు విమలమానస నీపైఁ
బనుపడు ప్రీతిం జెప్పితి, ననితరసులభాతిగుహ్య మగునిప్పదమున్. 222
క. విమలము నచలము నగుచి,త్తము నాదెస నేకభక్తితత్పరముగఁ జే
యుము నిత్యము నీయధ్యా,త్మము ననుసంధింపు పాసెదవు దురితములన్.
క. సమరసునప్పుడు నీకీ, యమృతపదప్రాప్తిహేతు వగుసమ్యగ్బో
ధము వివరించితి నచలత, రమింపుమిం దెపుడు శమధురాధుర్యుఁడవై. 224
వ. అని యిట్లు కృష్ణుండు జిష్ణున కధ్యాత్మవిద్య వివరించె ననిచెప్పినఁ బరమగురుం
డును విశిష్టశిష్యుండును నగునప్పురుషవరులు మఱియు నెవ్విధంబునం బ్రవర్తించి
రాకర్ణించుకౌతుకంబు నామనంబున నెసకం బెసఁగెడు మునీంద్రా యెఱిం
గింపవే యని యడుగుటయు. 225

చ. పరమదయానిధేయ పరిపాలిత వేదకలాప పక్వని
ర్ఝరశమసూక్ష్మతాతనువిభాసిత పన్నగతల్పభూషణా
దరభరితా పవిత్రపదతామరసస్మరణా పరావర
త్వరహిత పద్మజాదిసురవందిత పశ్చిమనాళనందితా. 226
క. వినుత చతుర్వర్ణకసం,జనకముఖభుజోరుపాద సంవిదభేదా

1 మతివిరక్తి. 2 లిట్టి త్రోవఁ జనుటకు. 3 పరమసమాధిక్, శ్రీ.

మునిహృత్కమలమరాళా, జననమరణహరణచరణసరసిజలీలా. 227

మాలిని. పదనమదమరాలీ భక్తసంపోషశాలీ
విదళితసురవైరీ విశ్వలోకైకధారీ
మదరహితహితైషీ మాన్యయోగప్రతోషీ
సదవనపరచిత్తా సర్వనిర్మాణవేత్తా. 228

గద్యము ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున నశ్వమేధపర్వంబు నందు ద్వితీయాశ్వాసము.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

అశ్వమేధపర్వము, తృతీయాశ్వాసము.

నగసుతాత్వమహితవి
ధానుతశశ్వల్లసల్లతావేష్టనహే
లానిత్యశాద్వలతరు
త్వానుగుణఫలప్రదత్వ హరిహరనాథా.

తాను ద్వారక కరుగవలయు నని యర్జునునిఁ గృష్ణుఁ డడుగుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు ఫల్గును నఫల్గువిద్యా
విశారదుం జేసి శౌరి యతనితోడ. 2

క. నాచిత్తము వసుదేవునిఁ, జూచుట గోరియును నీవు సుమనోవృత్తిం
జూచి యనుమతి యొసర్చుట, వేచినయది నన్ను బుచ్చువే ద్వారకకున్. 3

చ. అనవుడు నక్కిరీటి దగనయ్యదువంశవరేణ్యుతోడ ని
ట్లను నటు లేనిఁ బో వలయు హస్తిపురంబున కిత్తెఱంగు సె
ప్పిన నిను ధర్మనందనుఁడు ప్రీతిగ నందుల కన్చి పుచ్చు న
య్యనుమతి గల్గునట్లు దగ నాడెద నవ్విభుపాల నచ్యుతా. 4

వ. అనిన విని దామోదరుండు దారుకు రావించి రథంబు పూన్పు మని నియోగించెఁ
దదనంతరంబ ధనంజయుండు దమతోడం జనుదేరం దగుపరివారంబు సమకట్టం
బడవాళ్లం బనిచె నొక్కింతసేపునకు దారుకుండునుం దేరాయితంబుసేసి తేరం
బడవాళ్లునుం బరిజనంబుల సన్నద్ధులం గావించి సన్నిహితులం జేయ నాకృష్ణా
ర్జునులు [1]ప్రయాణోచితాలంకారాలంకృతులై రథం బెక్కి కరినగరంబు
పథంబు గైకొని చనుసమయంబున. 5

సీ. వినయ మారంగ గోవిందున కిట్లను గాండీవి దేవ నీకరుణఁ జేసి
కౌరవసైన్యసాగర ముత్తరింపంగఁ గంటిమి గురు భీష్మ కర్ణముఖ్య

---

1 ప్రయాణోచితాలంకృతులై.

దుర్జయవీరుల నిర్జించితిమి నీవు శాత్రవయోధుల సమయఁ జేయ
వెనుక నేము జయంబు గొనుచు వచ్చితిమి తేజంబును వేరుసౌఖ్యంబు నతుల
తే. మైనభవదీయసుప్రసాదాతిశయము,కతనఁ బడసితి మప్రతిహతమహాధి
రాజ్యసంపూజ్యుఁ డయ్యె ధర్మజుఁడు సంశ్రి,తాభిరక్షణవ్రతనిరతాంతరంగ. 6
క. నీమహిమ వొగడఁ గొలఁదియె, దామోదర విశ్వసంవిధాతవు భవదీ
యామలతేజము యగ్నిష్టోమము గాలాత్మకత్వశోభివి కృష్ణా. 7
క. భవదీయశ్వసనము వాయువు నీక్రోధముఁ బ్రసాదయోగంబును మృ
త్యువు లక్ష్మియు నీవలనన, యవుఁ బ్రీతియు మరణమును మహానందంబున్. 8
క. స్థావరజంగమమయజగ, దావిర్భావస్థితిక్రియావిలయంబుల్
నీవలనన యగు చుండును, భావాతీతుఁడవు సర్వపతివి ముకుందా. 9
వ. అని వెండియు. 10

కృష్ణార్జును లింద్రప్రస్థమునుండి హస్తినపురంబునకు వచ్చుట.

క. నారదదేవలకౌశిక, పారాశర్యాదిమునులపలుకుల భీష్మో
దారవచనముల నిను నఘ,దూరా యే నెఱిఁగి యుండుదును సకలముగన్ 11
వ. కావున. 12
క. నావలనికరుణ పెంపున, నీవు ప్రసాదించినట్టినిరవద్యకవి
ద్యావిస్తారంబున దృఢ,తావిశదమతిగ రమించెదం గ్రతుపురుషా. 13
వ. అని యిట్లు సభక్తికంబుగా సంభాషణంబు సేసిన వాసుదేవుండును వితతా
దరవాక్యంబుల నభినందించె నప్పురుషవరు లట్లు సల్లాపంబులు సేయుచుం
బోయి తమరాకకు సమలంకృతం బైనసామజపురంబు ప్రవేశించి ధృతరాష్ట్ర
మందిరంబునకరిగి యక్కురువృద్ధుని గాంధారినిం బ్రణామవినయవిశేషంబులం
బ్రీతులం జేసి కుంతీసమారాధనం బాచరించి విదురధౌమ్యయుయుత్సుసంజ
యులదర్శనంబులు సముచితప్రకారంబులనడపి కౌంతేయాగ్రజు నత్యంతభక్తి
పూర్వకంబుగా సమంచితవిధంబునం గాంచి తదాలింగనాద్యాదరణంబులు
వడసి రప్పద్మనాభుండు నాఁడు సవ్యసాచిసదనంబున నతనిచేయుపూజావిధా
నంబుల మానసం బలర వసియించి మఱునాఁడు మహనీయాస్థానమండపంబున
నున్నయన్నరేంద్రుకడకు నయ్యింద్రసుతుండుదోడనచనంజని సుఖగోష్ఠినుండె
నట్టియెడనగ్గాండీవియప్పాండవపూర్వజునాననంబునఁజూడ్కినిలిపినిభృతుండై.
తే. కమలనాభుండు పెద్దయుఁ గాల మిచట
నున్నవాఁడు దండ్రియును సహోదరాది
సకలబంధులు నితనిదర్శనము గోర
కుండురే వారిఁ జూడ నీతండుఁ గోరె. 15

క. ద్వారకకు నిమ్మహాత్ముఁడు, మీ రనుమతి సేయఁ జని యమేయగుణుల నా
సీరిని వసుదేవునిఁ గని, గౌరవ మెసఁగంగఁ దల్లిఁ గాంచి ముదమునన్. 16

క. తక్కటిసోదరుల సుతుల, నక్కునఁ బ్రియ మారఁ జేర్చి యప్పురజనులన్
మిక్కిలి మన్నన మక్కువ, నెక్కొనఁ గా నాదరించి నిలువక మగుడున్. 17

సీ. దేవర యిప్పని దివ్యచిత్తంబునఁ జూచి మీ కెట్టులు సూడఁ బోలె
నట్టుల యుత్తరం బానతి యిత్తురు గాక నావుడు నధికప్రియమున
మాతులుఁ గాంచి యిమ్మాధవదేవుండు మనమామ గాఁగ నమస్కృతులును
నాలింగనంబులు నాచరించి హలాయుధుని దేవకీదేవిఁ గనినయపుడు

తే. భక్తి మనకున్నె పూజించి బంధుజనుల,నందఱను దత్తదౌచిత్య మభినుతముగ
నాదరించి వారలకుశలానుయోగ,విధము నస్మత్కృతమ్ముగ విస్తరించి. 18

క. పరిజనయోగక్షేమము, లరసి పురజనమ్ములకుఁ బ్రియం బెసఁగఁగ వా
క్యరచనలుం గార్యసమా, చరణములు నొనర్చి నడపి సఖసత్కృతులున్. 19

తే. మఱియు వలయుకృత్యంబులుఁ దెఱఁగుపఱుప
వలసినన్ని దినంబులు నిలిచి యశ్వ
మేధమునకు బాంధవజనమిత్త్రభృత్య
వర్గసహితుఁ డై చనుదెంచువాఁడుగాక. 20

క. అని ధర్మజుండు పలికిన, విని కృష్ణుఁడు సంతసిల్లి వినతుం డై గొం
తిని ద్రౌపదిఁ దగుమెయి వీడ్కొని తాను సుభద్రఁ దోడుకొని పోవుటకున్.

వ. గొంతి యొంతయుం బ్రియంబున ననుజ్ఞ సేయుటయు నర్జుననుమతియుంగొని.

తే. వివిధవాహనారూఢు లై విభవ మెసఁగ,బాండవేయులుఁ దక్కినబంధుజనులు
ననుప రాఁగ సాత్యకిదోడ నరుగు దేరఁ,బురము వెడలియొక్కెడ నిల్చికరము నెమ్మి.

క. సముచితభంగుల నందఱఁ, గ్రమమున వీడ్కొని పథంబు గైకొని తనచి
త్తము దృష్టియుఁ బాండవమ,ధ్యముపై నొలయంగ నల్లనరుగుచు నుండెన్.

ఆ. అట్లు మరలి మరలి యర్జునుం జూచుచుఁ, జనఁగ నతఁడు సూడ్కి సనినయంత
దవ్వుఁ జూచు చుండె నవ్విధంబున సితాం,బురుహలోచనుండు వోవునపుడు.

క. [1]సరసన సాత్యకి రుచిరపు,టరదంబునఁ జనియె వెనుక నలతిరథముపై
నరిగెసుభద్రయు నిమ్మెయి, నరుగఁగ హరిమీఁద నింద్రుఁ డలరులు గురిసెన్.

ఆ. పవనుం డనుకూలత మెయిఁ, బ్రవర్తితుం డయ్యె నతిశుభప్రదభంగుల్
వివిధములు మఱియు ధరణీ, ధవ తోఁచె నిమిత్తములు నితాంత[2]స్ఫుటతన్.27

శ్రీకృష్ణుఁ డుదంకాశ్రమంబునకుఁ బోవుట.

వ. ఇట్లు వోయి పోయి మార్గంబుకెలనం జేరువ నున్నయుదంకాశ్రమంబు గని
యందుఁ జని వినయం బొప్ప నమ్మునిం గని యతనిచేయునతిథిసత్కారంబులం
బ్రియం బంది యతనిపాల నాసీనుం డయి యుండ నతం డప్పుండరీకాక్షున

1 వరుస. 2 స్ఫురతన్.

కి ట్లనియె. 28

చ. భరతులపాలి కేఁగి తగఁ బాండవకౌరవబంధుభావనం
గరము దృఢంబు సేసియు సుఖస్థితి రాజుల వారివారివి
స్ఫురితమహాధిరాజ్యముల [1]బొప్పుల నిల్పితె పక్షపాతితా
దురితము లేనినీవు జనతోషవిధానవిశారదుండ వై. 29

వ. అని యి ట్లెఱుంగనివాఁ డయి యడిగెడునట్లుపోలె నిందాగర్భంబుగాఁ బలికి
నం బద్మనాభుండు దాను దాని నెఱుంగమి భావించి యాభార్గవునాననం
బాలోకించి. 30

చ. కరముచితంబుగాఁ బలికి గర్వపుమాట నదల్చి భీతికిం
దెరు వగునట్లు చెప్పి కడుదీనత దోఁపఁగ నాడి సంధి క
క్కురుపతిఁ దమ్ముఁబ్రోవు మొగకొల్పఁగఁ జాలన నాకు భీష్ముఁడు
న్గురుఁడును దోడుచెప్పిరి మునుల్ బహుభంగుల నొత్తి రత్తఱిన్. 31

వ. అతిలోభంబునం జేసి వంశధర్మంబు విడిచి యెవ్విధంబులను సంధికిం జొరక కు
రుకుమారులు పాండవులతో [2]భండనం బొనర్చి సబంధుపరిజనంబుగా మర
ణంబునొంది యుత్తమలోకంబుల కరిగి రిక్కడఁ బాండునందనపంచకంబు
దక్కం దక్కటివారెల్ల నట్ల పోయిరి కాలనియతి గడప నెవ్వరికిని శక్యం బ
బగునే యనిన విని రోషకషాయితంబు లగుతారకంబు లుద్వృత్తంబులు సే
యుచు నత్తపోధనసత్తముండు 32

క. కౌరవకులమును మిథ్యా, చారుఁడ వై త్రుంచి తకట శక్తుఁడ వయ్యున్
నేరిమి నైఁ జేయవ పాం, డారఁగ నిక్కల్బిషమున కంతటికిఁ దగన్. 33

వ. ఘోరప్రకారం బగుశాపంబు నీ కిచ్చెద ననిన నచ్యుతుం డామునితో నా
మాటలు దేటపడ విని తగినయట్లు సేయుదు గాక యని పలికి యి ట్లనియె. 34

చ. కినియుట మాను మేలె మునికిం గుపితత్వము శాంతవృత్తి నా
యనునయ మాదరింపు విను మల్పతపంబులచేతఁ గోలుపో
దునె మఱి యట్లుఁ గాక యతిదుష్కర మైనతపంబు సంచితం
బనఁ దగుబ్రహ్మచర్యమును నాఱడిఁ బోవె కటా శపించినన్ 35

వ. అనిన విని యుదంకుండు శ్రీవత్సాంకు నవలోకించి 36

క. అగుఁ గాక నీవు సెప్పెదు, తగ వెయ్యది సెప్పుము వినియెదం బోలిన నే
మగిడించెద శాపోన్ముఖ, మగుమన్మానసము ననుడు నల్లన నగుచున్. 37

చ. తమము రజస్సు సత్త్వము నుదంక మదీయవశప్రవర్తమా
నములు మరుద్వసుప్రభృతినాకిచయంబు మదుద్భవంబు స
ర్వమునను నేన నిల్తు సుఖవాసత నట్ల దగఁ జెంది నిల్చు స

---

1 క. కొప్పున నిల్పితె. 2 బొనరిన.

ర్వము విను మేన చూవె యపరంబు పరం బనఁ గల్గుతత్త్వముల్. 38

తే. ప్రణవముఖవేదములుఁ జతుర్వర్గములుఁ జ
తుర్విధాశ్రమములును దత్సర్వకర్మ
జాతములును సమంచితస్వర్గమోక్ష
ములును మన్మయముల కాఁగఁ దెలిసికొనుము. 39

క. క్రతుపరులు నన్న తగ సం,స్తుతించి ఫల మందఁ గంద్రు దోషయుతులు స
స్మృతిఁ బ్రాయశ్చిత్తంబులఁ, గృతాత్ము లగుదురు మదీయకీర్తనపరులై. 40

క. మానసు మదగ్రపుత్త్రుం, గా నెఱుఁగుము ధర్మునిని జగద్రక్షకు నై
యే నభిమత[1] కాలములను, మానితజన్మముల నొంది మనుతుఁ దపస్వీ. 41

క. భవవర్ధనవిలయంబుల, నవలీలన వరుస బ్రహ్మ యన విష్ణుఁ డనన్
శివుఁ డన నిర్వర్తింతును, భువనంబుల నేన చూవె భూరిమహిమలన్. 42

క. ధర్మంబుకలఁకఁ గాంచి య, ధార్మికులం బొలియఁ జేసి ధార్మికులను బే
రర్మిలి రక్షింతు నుచిత, కర్మాచరణముల నే జగద్ధితమునకై. 43

వ. అట్టి మాహాడ నయి యుండియు నధర్మపరులగు ధార్తరాష్ట్రులనత్యంతధార్మికులగు ధర్మనందనాదులతోఁ గలపుటకుం బలుదెఱంగులం బడితి నది దివ్యజ్ఞానదేదీప్యమాను లగు పారాశర్యప్రభృతిమునివరులచిత్తంబుల కెక్కె నక్కౌరవులు దమదౌరాత్మ్యంబున మాహాత్మ్యవంతు లగు నాకౌంతేయులం దొడరి ధర్మసమరంబున సమసిరి నాచేసినపని యిట్టిది నన్ను నుదంక నీ వింక నే మనియెద వను మని పలికిన నతండు వినతుం డగుచు ని ట్లనియె. 44

ఉ. ఇప్పుడు నీమహామహిమ యేర్పడ సమ్యగనుగ్రహంబునం
జెప్పినయీసమంచితవిశేషము లెల్ల నెఱుంగుదుర్ మదిం
గప్పినయీదురాగ్రహపుగర్వము నీ వొసఁగంగ నాకు ముర్
వొప్పడియెన్ సుధాసదృశసూక్తులఁ దేర్చితి వీవ యచ్యుతా. 45

వ. అని వెండియు. 46

ఆ. అతుల మైననీదయామహిమకు నేను, బాత్ర మగుదు నేనిఁ బద్మనాభ
యనుపమానతావకాకృతిఁ జూపవే, నాకుఁ జూడ్కి యును మనంబు నలర. 47

కృష్ణుఁ డుదంకునకుఁ దనవిశ్వరూపంబుఁ జూపుట.

చ. అనుడు దయాళుఁ డై నహరి యర్జునుచూచినదివ్యమూర్తిఁ జూ
పినఁ గని సంప్రమోదమును భీతియు విస్మయముం బెనంగొనన్
మునిపతి పాణిపద్మములు మోడ్చి 'నమః పురుషోత్తమాయ తే'
యనుచు వినీతి నమ్ర మగునంగము నివ్వెఱ నిశ్చలంబుగన్. 48

వ. ఒక్కింత నిలిచి నిభృతస్వరంబున. 49

1 కాలముల, న్మానితజననముల నొంది నడతుఁ దపస్వీ.

సీ. పుండరీకాక్ష యీపుడమి యంతయును భ[1]వత్పాదపంక్తిసంవ్యాప్త మయ్యె
నంబరం బెల్లను నావృత మయ్యె నీమహితసముజ్జ్వలమస్తకముల
నంతరిక్షము దావకాద్భుతకుక్షిదేశంబులచేత సంఛన్న మయ్యె
భవదీయమహనీయబాహార్గళానిచయాపిహితము లయ్యె నన్నిదిశలు
తే. బహుచరణముల బహుశిరోభాగములను
బహుజఠరముల బహుభుజాప్రకరములను
దేవ యిట్లు సర్వంబును నీవ యైత
నర్చితిని నాదుకన్ను మనంబుఁ దనిపె. 50

వ. విశ్వరూపా యీరూపంబు నుపసంహరించి నీ దగు నెప్పటియాకారంబు గైకొనవే
యనిన నప్పరమేశ్వరుండు వరంబు గోరు మని యానతిచ్చిన నమ్మహాత్ముండు
సంశ్రితార్తిహర నీమూర్తిఁ గంటి నింతకంటె మిక్కిలి వరంబులును గలవే
యనుటయు 51

క. ఆదేవుఁ డతనితో నటు, గాదు ననుం గనుట శుభము గావింపక పో
దేది ప్రియ మడుగు మిత్తుఁ బ్రమోదంబుగ నీకు ననిన ముని యిట్లనియెన్.

వ. అవశ్యంబును నా కట్లు గావలయు నని యవధరించితేని దేవా యిది మరుదేశం
బిచ్చట జలంబు దుర్లభంబు నాకు జలసన్నిధి యెప్పుడుం గలుగఁ బ్రసా
దింపుము. 53

క. అనుటయు నంబుజనాభుఁడు, దనయెప్పటిలలితమూర్తి ధరియించి మునీం
ద్రునితోడ నన్నుఁ దలఁపఁగ, ననఘా దొరకొను జలంబు లని పలికి తగన్.

వ. వీడ్కొని చనియెం బదంపడి యాభృగువంశవరుం డొక్కెడ మెలంగుచుండి
తృషితుం డయి హృషీకేశుం దలంచిన. 55

సీ. కుక్కలు సుట్టి రా నొక్కమాతంగుండు బాణబాణాసనపాణియును ది
గంబరుండును మలినాంగుండు నగువాఁడు దోఁచె నచ్ఛజలంబు దొరఁగుచుండు
మేనితో నమ్ముని వానిఁ దప్పక చూడ వాఁ డోయుదంక యివ్వారి డప్పి
వోఁ ద్రావు మనుడు నాభూసురాగ్రణి యొల్లనని పల్కెఁ బల్కిన వినుము నీవు
ఆ. నీరువట్టు శ్రమముఁ గూరిన నీమీఁది, కరుణ వచ్చినాఁడఁ గాదు నాక
యర్థిఁ ద్రావు టొప్పు ననియె నాచండాలు, నలుకమెయి నదల్చె నత్తపస్వి. 56

వ. అదల్చిన నతండు సారమేయంబులుం దాను నంతర్ధానంబు నేసె నాసంయమి
వెఱఁగుపడి యొక్కింత విచారించి యిక్కపటప్రచారంబు కృష్ణసంపాదితంబు
గా వలయు నని యూహించుసమయంబున నయ్యెడకుం గృష్ణుం డరుగు
దెంచుటయుం గనుంగొని యమ్మహాత్మునితోడ నమ్మునివరుండు. 57

క. జలము నినుఁ దలఁపగా నిటు, గలుగునె చండాలునొడలఁ గాతెదునీ రే
నలఘుగుణ త్రావుదునె యే, కొలఁది శ్రమం బైన వరము గుచ్ఛిత మయ్యెన్.

1 వత్పాదపంకజవ్యాప్త.

చ. అనవుడుఁ గృష్ణుఁ డిట్టు లను నాఱడిఁ బోయెఁ బ్రయత్న మెల్ల నీ
వనఘ యెఱుంగ వైతి సమయం బొకఁ డిమ్మెయిఁ గల్గె నేర్పడ
న్వినుము నిలింపవల్లభుని నీ కయి వేఁడితి నే సుధారసం
¹బనితరసాధ్య మైనశుభ మయ్యెడుభూతి దొలంగె నక్కటా. 59

వ. అది యె ట్లంటేని. 60

క. ఏను సుధ యడుగుటయును హరి, మానవులకు నేల యగు నమర్త్యత్వము మే
లైనతెఱఁ గొండు గోరుము, దానిం దగ నిచ్చెదన్ ముదం బారంగన్. 61

వ. అనిన నయ్యనిమిషపతియాననం బాలోకించి 62

క. నిను వేఁడుట మోఘము గాఁ, జనునే యెట్లైన నాదువచనపు సెఱప క
మ్మునిపతికి నమృతరస మి, మ్మని ప్రార్థించిన మహాత్మ యాతఁడు నాతోన్. 63

వ. సమయంబు సేసికొని వచ్చె నత్తెఱం గెఱింగింపు మమ్మహితసౌజన్యధన్యుండు. 64

శా. మాతంగత్వము దాల్చి యే నరిగి సమ్మానించి యాభార్గవుం
బ్రీతుం జేసెద నట్టు లిచ్చిన సుధన్ శ్రీ దూషితస్వాంతుఁ డై
యాతం డొల్లక యున్న నేమి విను నా కన్యాయ్యవృత్తంబు గా
దీతంత్రంబున కీవ సాక్షి యని తా నేతెంచె నిన్ గానఁగన్. 65

వ. నీవు ప్రత్యాఖ్యానంబ చేసిన నతం డంతర్ధానంబు సేసెం గా నిమ్ము దాని కేమి
సేయవచ్చు నాయిచ్చినవరంబు పొంకు గాకుండ నీకు జలం బెప్పుడుం గలుగం
జేసెద 66

చ. అనఘ జలంబు నీవలసినప్పుడ మేఘము లీమరుస్థలం
బున నొసఁగున్ భవద్యశము వొంపిరివోవ నుదంకమేఘనా
మనుతవిహారముల్ గలిగి మాన్యత నెప్పుడు నియ్యెడం జరిం
చును జలదంబు లింక నను సువ్రత దూఱకు పోయి వచ్చెదన్. 67

క. అనినం బ్రీతుం డయ్యెను, ముని యంతర్ధానకలనమునఁ గృష్ణుండుం
జనియె నని చెప్పి మఱియును, జనమేజయనృపతితోడ సంప్రీతి మెయిన్. 68

వ. వైశంపాయనుం డిట్లనియె. 69

ఆ. మనుజనాథ యెప్పుడును మరుదేశంబు,నందు నియతవృత్తి నద్భుతంబు
దలకొనంగ నయ్యుదంకమేఘంబు లొ,క్కొక్కపుణ్యతిథుల నోలసి కురియు.

వ. అనిన విని జనమేజయుండు మునీంద్రా యుపేంద్రుని శపించుటకు నుత్స
హించినయుదంకుం డేమివిధంబుతపంబున నమ్మహానుభావంబు నొందె నెఱిం
గింపవే యనుడు నావిభునకు వైశంపాయనుం డి ట్లనియె. 71

జనమేజయునకు వైశంపాయనుఁ డుదంకునిచరిత్రంబు సెప్పుట.

సీ. అతనికి గురుభక్తికతనఁ జొప్పడియె నత్తెఱఁగు ²పెం పది విను తెలియ నతఁడు

---

1 బనితరసామ్య మైన. 2 సెప్పెద విను.

దనగురుం డైనగౌతమునకు శుశ్రూష నియతిమైఁ జేయ నన్స్నేహభక్తి
కంబుగఁ బెద్దయుఁ గాలంబు సనిన నా సంయమిపతి శిష్యసమితి కెల్ల
వివిధవరము లిచ్చి వీడ్కొల్పి పుచ్చి యుదంకునిదిక్కును దలఁప కుండె
ఆ. నత్తపఃపరాత్ముఁ డతినిష్ఠఁ బరిచర్య, నడపు చొక్కనాఁడు గడును వ్రేగు
గలుగునట్టివంట కట్టియమోపు పట్టు, గుదియ మోచి తెచ్చెఁ గురువరేణ్య. 72
క. అటు మోచి తెచ్చి యందొక, జట పెద్దయుఁ దగిలి యుండ సరభసముగ వై
చుటయుఁ దెగి మోపుతో ముం, దట నది పడియెను జంపితచ్ఛవి మెఱయన్.
సీ. దాన నన్నియతుండు దనవయఃపాకంబు నెఱిఁగి శోకంబున నేడ్వ నమ్మ
హాముని యశ్రువు లంజలిఁ బట్టంగ నిజపుత్త్రిఁ బనిచె నన్నీరజాక్షి
రయమునఁ బట్టి కరంబులు వేఁడిమి నెరిసిన విడిచిన ధరయుఁ దలరె
నమ్ముని యాశిష్యు రమ్మని చేరంగఁ బిలిచి నీ వేటికి నలఁతఁ బొందె
ఆ. దనిన నతఁడు శిష్యు లందఱపైఁ గల, కరుణ మీకుఁ బెద్దకాలమేని
మునివరేణ్య నావలన లేద దానికి, నువ్వలింప కెట్టు లుండవచ్చు. 74
వ. అనుటయుఁ గృప చిగు రొత్తుచిత్తంబుతోడ. 75
క ఎలప్రాయ మిచ్చితిని నీ, కలఘుమతీ యిచ్చెదను మదాత్మజ నుల్లం
బలరఁగఁ బెండిలి గమ్మని, పలికి మఱియు నాతపస్విపతి యిట్లనియెన్. 76
క. నీతేజంబు సహింపఁగ, నీతామరసాక్షి దక్క నెవ్వరికిఁ దప
స్స్ఫీతా శక్యము గాదిది, చేతోగతిఁ జూచి తగవు సిద్ధించుటకై. 77
వ. ఇమ్ముద్దియకును. 78
క. తనువొండుగఁ జేసెద నది, జననాంతర మెట్టు లట్లు సజ్జననుత నీ
వనుమానము దక్కుము యౌ, వనమును గైకొనుము కన్య వరియింపు తగన్.
వ. అధర్మంబు గాకుండునట్లుగా వరం బిచ్చితి నని యనుగ్రహించి యక్కన్యకా
రత్నంబునకును. 80
చ. తనులత యొండు సేసిన నుదంకుఁడు యౌవనలక్ష్మిఁ దాల్చి య
వ్వనిత వివాహ మయ్యె నృపవర్య పదంపడి యమ్మునీంద్రుతో
ననుఁ బని గొండు మీరలు మనంబున నెద్ది దలంచి వేడ్క నే
సిన నది దెత్తు మీకరుణఁ జేసియ కల్గెడు నాకు శక్తియున్. 81
క. అని విన్నపంబు సేసిన, విని దక్షిణఁ బ్రీతి యగుట వేఱొరులకుఁ గా
కనఘ భవదీయచరితం, బునఁ జూవే నాకు ననియె ముని మనుజేంద్రా. 82
తే. అంత నిలువక మునిపత్ని కతఁడు భక్తి, నెఱఁగి తల్లి మీ రానతి యిందు మీకు
వలయునట్టిపదార్థ మవశ్యమును స, మాహరింతు నే ననుటయు నయ్యహల్య.
చ. వలవదు లేఁతివాఁడవె భవద్గుణతోషితగౌతమాంచితో
క్తులు మది నూఁదు మన్నను నకుంఠితచిత్తత నొత్తి పల్కె న

య్యలఘుతపస్వి యాసతి ప్రియంబున మిత్రసహాఖ్యుదేవికిం
డలములు దెమ్ము నాకుఁ బ్రకటంబుగఁ బెంపు వహింపు తమ్ముఁడా. 84

వ. అని యిట్లు పనిచిన నాతండు ప్రీతుం డయి యప్పనికిం జనియెఁ బదంపడి గౌతముం డుదంకునిం బొడగాన నెచట నున్నవాఁ డని యహల్య నడిగిన నాభృగువంశవరుం డరిగిన తెఱం గెఱింగించిన నద్దయాళుం డద్దేవియాననం బాలోకించి. 85

క. ఆసౌదాసనరేంద్రుం, డాసురచరితుండు శాప మాతని నటు గాఁ
జేసినయది మానుషమాం, సాసక్తుం డగు టెఱుంగఁ డమ్ముని యతనిన్. 86

సీ. *అకటయెట్లగునొక్కొ యనుపల్కు కృపదోఁపఁ బలికిన సమ్ముగ్ధ భయముగొనుచు
నెఱుఁగ నిట్లగుట మునీశ్వర నామీఁదిదయ చిగురొత్తనాతనికిఁ గీడు
రా కుండునట్లుగాఁ జేకొని కావవే యనిన నాసంయమి యంత వెఱవ
నేల యే నతనికి నెడరు రా నీ నని తగనూఱడించె నుదంకుఁ డరిగి
ఆ. మనుజరక్తసిక్త తనువును గోరమీ, సములు వృత్తలోచనములు నైన
యుగ్రమూర్తితోడ నొక్కశూన్యాటవి, నెలమి నున్నయన్నరేంద్రుఁ గాంచె.

క. ముని యిట్లు నెమ్మిగాంచినఁ, గని యతఁ డాఁకొనుటఁ జేసి గాసిలి యెచ్చోఁ
గనువాఁడనొ తగుభక్ష్యం, బనుచుండఁగ వచ్చితివి ప్రియంబుగ ననుడున్. 88

వ. ఉదంకుం డతని కిట్లనియె. 89

క. గురుకార్యంబునకై భూ, వర నిన్నుం గాన నేను వచ్చితి గుర్వ
ర్థరతులు హింస్యులు గారి, ట్లరయక యాడుదె యధర్మ మగుమాట నృపా.

వ. అనుటయు. 91

క. దినమున మూఁడవయామం, బున యపరార్థంబు యోగ్యముగ నాహారం
బునకుం గల్పించిరి నా, కనిమిషు లటు గాన మాన నాఁకలి వృత్తున్. 92

సీ. అని పల్క సౌదాసుఁ డమ్ముని యట్లని నధిప మద్గురుకార్య మాచరించి
వచ్చెద మగుడ నవశ్యంబు నామాట నమృతంబు సొరదు నీవర్థికోటి
కిష్టపదార్థంబు లిత్తు పాత్రమ యేను గురులకుఁ గాఁగ నాకోరుకోర్కి
నీవ తీర్తని కృతనిశ్చయత్వంబున నరుగుదెంచినవాఁడ ననుడు నృపతి
ఆ. యట్ల కాక యేమి యర్థించి వచ్చితి, చెప్పు మనిన నతఁడు చిత్తమలర
ననఘ నీదుపత్ని యర్థిమై ధరియించు, కుండలంబు లని యతండు సెప్పె. 93

---

*దీనికిఁ బాఠాంతరము.—

"వ. అక్కట యెట్లయ్యెడునో యనుచుం బలికిన సమ్ముద్దియ భయంబు గొనుచు.

సీ. ఎఱుఁగ నిట్లగుట... మనుజాశిరక్తంపుఁదనువును గోరమీసములును వృత్తలోచనములైన

ఆ. యుగ్రమూర్తితోడ నొక్క శూన్యాటవి, నెలమి నున్నయన్నరేంద్రుఁ గాంచె
ఘోరవికృతభయదఘూకకరావమై, ప్రచురమైనకోషరాశి యనఁగ."

వ. చెప్పిన విని యమ్మనుజవరుం డారుఁడధనం బిచ్చువారలుం గలరె కుండలంబు లడుగ కొం డెద్దేనియు నడుగు మనుటయు నాసంయమి నీవు నెపం బిడి త్రోవం గలవాఁడవు గా వే నన్యవస్తువు లొల్ల నని పలికిన నాభూవల్లభుం డమ్మాట కియ్యకొని యన్నాతి యున్నచోటికిం జను మేఁ బుత్తెంచితి నని చెప్పి నీవాంఛితం బెఱింగింపు మని నియోగించిన నమ్ముని యద్దేవి యెచ్చోట నున్నయది యని యడిగిన నప్పుడమితేఁ డల్లదె తన్నివాసప్రదేశం బని చూపినం బోయి 94

సీ. అద్దేవిఁ గని యతం డట్ల చెప్పిన మునివల్లభ నా కానవాలు దెమ్ము
నృపుపాల ననియె నన్నెలఁత యుదంకుండు సను దెంచి విభు నభిజ్ఞాన మడిగె
నాతఁ డీగతి నేమ మగు నని నిష్ఠింపఁ గా దిది వెలి గాఁగ లేదు వేఱ
గతియును ననుఁ బలు కతివకు నాయిచ్చు 1వర్ణితాభిజ్ఞాన నిర్ణయముగఁ
ఆ. జెప్పు మనిన సంతసిల్లి యమ్మదయంతి, కడకు నరిగి తత్ప్రకారమునన
పలుకుటయును భర్త పనుపున నిచ్చెదఁ, గుండలములు నీకు గురుహితార్థి. 95

వ. అని యక్కొమ్మ యమ్మహాత్మునితో మఱియును. 96

సీ. సురలు గంధర్వులు నురగులు నిక్కుండలములకుఁ బెక్కుపాయముల వేచి
తిరుగుదు రెంగిలి వారసిన నేమఱి నీవు నిద్రించిన నేల నిడిన
నపహరింతురు భక్తి నర్చించి యివి దాల్ప నాఁకలి నీరువ ట్లగ్నిభయము
విషవికారము భూతవేతాళ బాధలు వొరయవు వినుము బాలురకు నైనఁ
ఆ. బెద్దవారి కైనఁ బెట్టిన నయ్యయి, కొలఁది నమరి యుండుఁ గురియుఁ బసిఁడి
వీని నప్రమత్తవృత్తిమైఁ గొని చను, మయ్య గురులు నిన్ను నభినుతింప. 97

ఉదంకుండు మదయంతివలనఁ గుండలంబులు పుచ్చుకొనుట.

వ. అని చెప్పి యప్పరమపతివ్రత భక్తిప్రీతివినయంబులు మనంబున నంకురింప నుదంకునకు నక్కుండలంబు లొసంగినం బ్రమోదం బెసంగ నాశీర్వాదంబు నేసి యాసంయమివరుం డబ్భామచేత నామంత్రితుం డై భూమీశ్వరుపాలికి వికాసలసితవదనారవిందుం డగుచు నేతెంచి యక్కుండలలాభంబు ప్రకటించి దీవించి దేవా నీవలనం గృతార్థుండ నైతి నని పలికి నా కానవాలుగానీవు సెప్పినవాక్యం బత్యంతగూఢంబు దదభిప్రాయంబు నెఱుంగ వలతుం జెప్పం దగి యుండు నేనిం జెప్పు మని యడిగిన నతం డతనితోడ. 98

సీ. బ్రాహ్మణజనముల రాజులు పూజింతు రటు గాన యేను విప్రార్చనంబు
సేయుదు విప్రునిచేఁతన యిట్టి తె వెఁపఁవన యొండు వెరవు నాకు
దురితంబు వాపంగ దొరకొన దది కారణముగ భూసురపూజనంబు దుష్క
రము దీన మేలు గందు మనంగ రా దది గా దన్న వేఱొండు గలదె మార్గ

1 వర్ణితాభిజ్ఞాన నిర్ణ.

తే. మని యభిజ్ఞానము గ మదయంతి కపుడు, సెప్పి పుచ్చితి నిట్లు విశిష్టరత్న
మయమహాకుండలము లిచ్చి మాన్తుఁ గిడు నీకతన ననుతలఁపున లోకవంద్య.

వ. అనియె నాభృగువంశవరేణ్యునిపుణ్యసన్నిధిం జేసి యాసౌదాసనరేంద్రునకు
[1]సంప్రాప్తసమాధానమాతనసత్త్వంబు గలుగుటకతంబునం గార్యదర్శనంబు
ను గుండలదానశ్రద్ధయు శాంతవచనంబునుం గలిగెఁ దదీయవచనశ్రవణానంత
రంబ యుదంకుం డతనితో మిత్త్రత్వంబు సంభాషణమాత్రసిద్ధం బగుట బోధ
వృద్ధులు సెప్పుదు రేను నీవలనం గృతార్థుఁడ నైతిఁ బోవుచున్నవాఁడ మగి
డి వచ్చెద నని పలికితి బొంకు వడకుండ వత్తు ననినఁ జిత్తంబు గృపాయత్తం
బగుచుండ నాభూపతి యత్తాపసోత్తమునాననం బాలోకించి. 100

ఉ. చంపెదునట్టినాకడకు సంయమివల్లభ వత్తురయ్య నీ
పెంపును నిక్కముం దెలిసెఁ బ్రీతుఁడ నైతి మదార్తి నీతప
స్స్వంపదఁ జేసి పాపు మని [2]సంస్తుతిఁ బల్కిన వీనులందుఁ జే
రిం పొలయం బ్రసన్నత వహింపఁగఁ జిత్తము దంకుఁ డిట్లనున్. 101

ఉ. ఏమిట నైన నొప్పమి నరేంద్ర సుచిత్తులఁ బొందెనేనియుఁ
వే మరలుఁ భవద్గుణము వీతకళంకునిఁ జేసె నిన్ను సాం
ద్రామలకీర్తి గౌతమమహాముని సల్లనిచిత్తవృత్తి నీ
పై మలఁగించెఁ గావలయుఁ బార్థివసత్తమ పొందు మున్నతిన్. 102

క. అని పలికి మఱియు బలుదీవన లిచ్చి యతండు గౌరవమున నితనిమేఁ
దనకరముల నివిరి ప్రియం, బొనర్చె నిర్ధూతతుఁ డైన యుర్వీపతియున్. 103

వ. భక్తివినయసంభరితుం డయి యప్పరమమునిం బ్రస్తుతించి నమస్కరించి
యామంత్రణంబు సేసిన నమ్మహాత్ముండు గుండలంబులు గృష్ణాజినంబునం బది
లంబుగా ముడిచికొని గౌతమాశ్రమంబునకు రయంబునం బోయి పోయి
పక్వఫలంబులం బెఱిగిన బిల్వంబుం గని యాఁకటి పెలునం దదీయవిటపంబున
సకుండలం బగునయ్యజినంబు దగిల్చి యమ్మహీరుహం బెక్కి ఫలంబులు గోసి
కొనుచుండె. 104

సీ. గాలి నవ్విటపమాలోల మగుడుఁ దగు లెడలి యయ్యజినంబు పుడమిఁ బడిన
గని యొక్కనాగంబు గ్రక్కునఁ జనుదెంచి వెసఁ బుచ్చికొని కడు వేగ పఱవఁ
గాంచి యుదంకుండు గ్రమ్మఱ దిగదాఁటి వెనుకొనునంతకుఁ గనఁబట్టఁ
జొచ్చె నయ్యురగ మాసుప్రతీకరుఁడు దీప్రముఖకాష్ఠముఁ గొని త్రవ్వఁ దొడఁగె

తే. దాని సైరింపఁ జాలక ధరణి తలరె, విప్రుఁడై వచ్చి గీర్వాణవిభుఁడు గొయ్య
కోలఁ ద్రవ్వినమాత్రఁ బాతాళయాన, మేల సిద్ధింప నేర్చు మునీంద్ర వినుము.

వ. పాతాళభువనం బిచ్చటికి సహస్రయోజనంబుల నున్నది కుండలంబులు గొని

1 సంప్రాప్తసమాధానమానసత్వంబు. 2 సమ్మతిఁ.

పోయినభుజంగం బైరావతాపత్యం బనిన విని యమ్మునిశిష్యుండు. 106

క. పాతాళంబున నున్నను, వే తెత్తుం గుండలములు విను మప్పని నా
చేతం గాకున్న నను, వ్రాతము విడువంబడు నిది ధ్రువం బని పలికెన్. 107

చ. పలికిన నత్తపస్విదృఢభావ మెఱింగి సురేంద్రుఁ డొండువ
ల్కులపని నిల్పి కాష్ఠమునకుం గులిశంబునఁ గల్గువాఁడియుఁ
బలువును నిచ్చి వజ్రి యనె బాంధవ మేర్పడఁ జెప్పి భీతిమై
నిల దెరు విచ్చె నమ్మునియు నేఁడ్తెఱఁ జొచ్చె భుజంగలోకమున్. 108

వ. చొచ్చి యనేకప్రకారప్రాకారపరిరక్షితంబును బహురత్నదీప్తిజాలదేదీప్యమానంబును నైనయమ్మహనీయలోకం బాలోకించి దశయోజనాయామంబునుం బంచయోజనవిస్తారంబును నగుతద్ద్వారంబు గని యతండు కుండలాహరణంబు దుర్లభం బనుతలంపున డిల్లపడియె నయ్యెడ నరుణవదనంబును నసితాంగంబును సితవాలంబును నై వెలుంగుతురంగం బతని కిట్లనియె. 109

ఉ. ఆతత మైననాదగునపానము నూఁదు మొకింతయుఁ జాగు
ప్పాతురవృత్తి నీదుహృదయంబునఁ జొన్పకు లోకవంద్యుఁ డ
గ్గౌతమునాశ్రమంబున నఖండితభక్తి నుపాస్తి సేసి నన్
బ్రీతునిఁ జేసినాఁడవు వరిష్ఠతపోధన యట్లు గావునన్. 110

వ. నీకుం బొడసూపి యైరావతసుతుం డపహరించినసముచితకుండలంబులు మగుడం జేరెడునుపాయం బుపదేశించితి ననిన నుదంకుం డేను నిన్ను నెఱుంగ నుపాసించుట యెట్లు గలిగెఁ దెలుపు మనుడు నయ్యశ్వం బతనితోడ భవద్గురునకు గురుండం బావకుండ నీవు శుచి వయి సభక్తికంబుగా నిత్యంబును నన్ను నియతిం బూజించి తత్తెఱం గెఱుంగవే యని పలికినం బ్రీతి నొంది యతండు తదీయోపదిష్టప్రకారం బాచరించిన. 111

సీ. ఘోటకోత్తమరోమకూపంబులం దెల్ల నొక్కట ఘనధూమ ముద్గమించి
కవిసి పాతాళలోకం బంతయును గప్పె వాసుకిప్రభృతినివాసభూము
లుపరుద్ధభావంబు నొందె నైరావతావాసంబు హాహారవంబుతోడ
నాకులం బయ్యె నట్లతిదారుణం బైన పెనుఁబొగ నెంతయు భీతి నొంది
ఆ. యమ్మునీంద్రుకడకు నహివరుల్ రయమున, వచ్చి భక్తి నర్ఘ్య లిచ్చి వినతు
లై తదీయకార్య మడిగి యెఱింగి వే, తెచ్చి కుండలంబు లిచ్చి రధిప. 112

ఉదంకుండు కుండలంబు లిచ్చి యహల్యను సంతోషపఱచుట.

చ. అతఁడును వారిఁ బోఁ బనిచి యగ్నికి భక్తిఁ బ్రదక్షిణంబు సే
సి తగ నమస్కరించి విలసిల్లఁగఁ దేజము ప్రీతచిత్తుఁ డై
యతలము నిర్గమించి రయ మారఁగ వచ్చి యహల్యఁ గాంచి తె
చ్చితి నివె కుండలంబు లని చే నిడి భూస్థలిఁ జాఁగి మ్రొక్కినన్. 113

తే. ఆయనయు గౌతముండు నత్యాదరమునఁ, గౌఁగిలించుచు దీవించి గారవింప
నతఁడు నమ్మునిపతికిని నయ్యమకును, బెక్కుమాఱులు భక్తిమై మ్రొక్కి నిలిచి.
క. మీకరుణఁ గాక తగు మెయి, నీకుండలములు పరిగ్రహించుట నఘుచుర్
వైకృత మొలసినఁ దలఁగుట,నాకొలఁదియె యనియె వినయనమ్రుండగుచున్.
వ. అనిన విని వారలత్యంతసంతుష్టాంతరంగులై రగ్గౌతముం డతని కిట్లనియె.
ఉ. నీచరితంబు చిత్రమహనీయము మిత్త్రసహక్షితీశ్వరుల్
నీచతఁ బాప నాగ మపనీతము సేసినకుండలద్వయం
బాచతురత్వ మాబలిమి యావృఢనిశ్చయ [1]మట్లు లొప్ప ధ
ర్మోచితశీలఁ దేర నొరుఁ డోపునె యేను నిజంబ పల్కితిన్. 117
వ. అనియె నయ్యుదంకుం డట్లు గవమహాతపంబుబలిమిం బరాక్రమించి యనన్య
సులభంబు లగుకుండలంబు లాహరించి గురుజనమనోరథసిద్ధి గావించె నా
భృగువంశమహత్తరుమహానుభావం బిట్టి దనిన విని జనమేజయుం డమ్మహాత్మున
కు వరం బొసంగి చనిన వాసుదేవునవంతరవృత్తాంతంబు మునిసత్తమా యెఱిం
గింపవే యని యడిగిన నవ్విభునకు వైశంపాయనుం డిట్లనియె. 118
సీ. ఆభార్గవోత్తము నట్లు వీడ్కొని కృష్ణుఁ డరిగి యలంకృతమైననిజపు
రము సొచ్చునప్పుడు రైవతకాచలయాత్రామహోత్సవ మఖిలజనులుఁ
గొనియాడు చుండి యగ్గోవిందుసందర్శనంబున నుత్సవోన్మత్తభావ
మిమ్మడి యై ప్రమోదమ్మునం దేలి రద్దేవదేవుఁడు వసుదేవుఁ గాంచి
తే. దేవకీదేవి బలభద్రదేవుఁ దక్కఁ, గలుగువృద్ధబాంధవులను గని వినీతిఁ
దత్తదుచితమనోజ్ఞవిధానమంచి,తాచరణములు నడపెఁ బ్రియం బెలర్ప. 119
వ. వారలందఱును ధర్మనందను చెప్పినచొప్పునఁ బ్రణామాదియోగ్యోపచారంబు
లాచరించె ననుజతనుజామాత్యభృత్యులు దన్నుం గనినం బ్రీతివాత్సల్య
సంభావనాబహుమానంబులు మెఱయ నాదరించె సాత్యకిసుభద్రలం దగు
తెఱంగులం దగినవారలం గానిపించె నట్లు సకలజనప్రమోదాపాది యైనదా
మోదరు నత్యంతసమీపాసీనుం జేసికొని వసుదేవుండు భారతరణప్రకారంబు
యాతాయాతజనంబులచేత వింటిం బ్రస్ఫుటంబుగా వినవలతుం జెప్పవే యని
యడిగిన నచ్యుతుం డతని కిట్లనియె. 120
క. అది యతివిస్తారము పెక్కుదినంబులు సెప్పఁ బట్టుఁ గొంత దగం జె
ప్పెదనేఁ బ్రధానపురుషస,ముదయసమరవిధము లఘుతరోక్తులఁ దెలియన్.
సీ. కౌరవసైన్య మేకాదశాక్షౌహిణీకలితంబు దానికిఁ గట్టు వీర
పట్టంబు భీష్ముఁ డాప్రభువున కేడు రోడ్డి రెలమిమైఁ బాండుపుత్త్రులు శిఖండి
నక్కడ సప్తసంఖ్యాక్షౌహిణీక మనీక మిమ్మాడ్కిఁ బన్నినబలద్వ
యంబును ఖేచరు లచ్చెరువడఁ బోరెఁ గాండీవి దోడ్పడఁ గా శిఖండి

1 మట్లు నూపి ధర్మాచితశీల.

తే. యన్న దీనందనుని బదియవదినంబు, నందుఁ గూలిచె ను త్తరాయణమువచ్చు
నంతకును మృతిఁబొందకయాతఁడుండె, నధిప శరతల్పమునఁ గడునద్భుతముగ.
క. గురుఁడై దుదివసములు ని,ర్భరసమర మొనర్చి నతనిఁ బరిమార్పఁగ నా
వెరవున నర్జునుప్రాపున, నొరకొనియె హుతాగ్ని భవుఁడు ద్రుపదసుతునకున్.
క. గండున రాధాతనయుఁడు, రెండుదినంబులు పెనంగి గ్రీష్మసమయసూ
ర్యుండుంబోలె వెలింగెడు, గాండివధరుశరకరోష్మఁ గ్రాఁగె నరేంద్రా. 124
చ. వినుమరునాఁడు శల్యుఁ డతివిక్రమతన్ సమరంబొనర్చి య
ద్దినము సగంబు సెల్లఁగ యుధిష్ఠిరుచేఁ దెగుడున్ బలంబు గై
కొని యని సేయఁగా శకునిఁ గూల్చె వడిన్ సహదేవుఁడంతతో
మనమునఁ జేవ దక్కి తనమానము డిగ్గఁగఁ ద్రావి హీనుఁడై. 125
వ. దుర్యోధనుండు దనతమ్ముల భీమసేనుండు సంగ్రామంబునం దెగటార్చి యుండ భంగంబున కోర్చి పలపలనిమూఁక విడిచి గద చేతం గొని పాదచారి యయి యొక్కండును బోటి యొక్కమడువు సొచ్చి నీళ్లు (పాషాణమయముగా) మంత్రించికొని డాఁగి యుండెఁ బాండవు లెఱింగి పోయి పొదివికొని మర్మభేదంబు లగుదూషణభాషణంబుల నొప్పించిన. 126
ఆ. అతఁడు మడువు వెడలి యనిలనందనుతోడఁ, దగఁ బెనంగి తద్గదావినిహతిఁ
దొడలువిఱిగి కూలి విడిచెఁ బ్రాణంబు లి,బ్బంగిజయముగొనిరి పాండుసుతులు.
క. గురుసుతుఁడు పాండుతనయశి,బిర మూరే యడరి పొదివి భీషణవృత్తిం
బొరిగొనియెం గరిఘోటక, నరనిచయము నెల్ల నే మనం గల దధిపా. 128
వ. ఆరాత్రి యేనును బాండుసుతులు నచ్చటలేమి నంత బ్రతుకిట్లు పదునెనిమిదిదివసంబులు సెల్లిన సంగ్రామంబున నే మాప్వరము సాత్యకియును దక్క మాదిక్కున సమస్తజనంబులు నస్తమించిరి కౌరవులదెస నశ్వత్థామకృపకృతవర్మలు మువ్వురు బ్రదికిరి యుయుత్సుండు మున్న పాండవుల నాశ్రయించుటం జేసి చావునకుం దప్పె నిది భారతరణప్రకారంబు. 129
క. అని చెప్పెఁ గాని యభిమ,న్యునిచా వేర్పడఁగఁ జెప్ప నొల్లఁడ వసుదే
వునకు వగ మిగులుటకునె, మ్మనమునఁ దా నోర్వ కునికి మాధవుఁ డధిపా. 130
వ. దాని నెఱింగి సుభద్ర గద్గదస్వరంబున గోవిందునితోడ నీయల్లుండభిమన్యుండు దెగుట మీతండ్రికిం జెవులారం జెప్పు మన్నా యని వసుదేవుండు వినం బలుకుచుం బుడమిం బడిన వసుదేవాదియాదవజనంబులు మనంబులంగదిరినక్రొత్తనెవ్వగలం బలవించినం బద్మనాభుండు వారలనెల్ల నూరార్చి వారణపురంబున సుభద్రయు నుత్తరయు నభిమన్యునిదెస నెత్తినశోకంబున నాకులత్వంబు నొందిన చందంబును గొంతి దగుమాటల వారిఁ దేర్చిన తెఱంగును నెఱింగించి పాండవులేపురును వేర్వేఱయభిమన్యునకై మణికాంచనగవాదివస్తువులు విప్రప్రకరంబుల

కొంసంగుటయు మఱియుం దటాకకరణాదిధర్మంబు లాచరించుటయునుం జెప్పి మఱియు దురంబునం దెరలక మరలక యాసౌభద్రుండు రౌద్రమూర్తి యై దుర్యోధనద్రోణకృపద్రౌణికృతవర్మకర్ణాదివీరవ్రాతంబుం గలంచి యనేక నృప లోకంబున జములోకంబునకనిచి యనిమిషులవోగడ నుత్తమలోకంబున కరిగి సుఖయై యున్న వాఁడు వానికి వగవనేలయనియుం బలికి యిట్లుపశాంతిగావించి.

ఆ. బంధులోకమునకుఁ బరమప్రియం బైన, యుచితవర్తనమున నుండెఁ గృష్ణుఁ
డని సవిస్తరంబు లగువాక్యములఁ బ్రీతి, చిగురులొత్త నిట్లు సెప్పి మఱియు

వ. కరిపురంబునకుం బుట్టినవిశేషంబులు విను మని పలికి వైశంపాయనుండు జనమేజ
యున కిట్లనియె 133

వ్యాసుఁడు పాండవుల నశ్వమేధయాగోన్ముఖులఁ జేయుట.

సీ. చుఱచుఱఁ దనచెవుల్ సూఁడినయట్లుగ నభిమన్యుసంస్తుతి యైనవాక్య
యము ప్రసంగాధీన మై బంధుజనులందుఁ బొడముటయును ధృతియెడలి తలరి
యుత్తర విలపింప నత్తన్వియలమట గనుఁగొని పాండునందనులు వనట
గూరిన నచటికిఁ గారుణ్యమూర్తి వేదవ్యాసుఁ డేతెంచి తగినమాట

తే. లాడి వారలవగ మాన్చియశ్వమేధ,విషయవిధులు ప్రసంగించి వేగ తొడఁగుఁ
డని నియోగించి వారెల్ల నట్లకాక, యనిన నాతఁ డంతర్హితుం డయ్యె నధిప.

క. అన విని జనమేజయుఁ డమ్ముని యిట్లు హితోపదేశముం జేసినఁ బాం
డునృపాగ్రతనయుఁ డెమ్మెయి, ననఘ తొడఁగె నశ్వమేధయాగంబునకున్. 135

క. అని యడిగిన వైశంపాయనుఁ డాతని కిట్టు లనియె నప్పుడు కుంతీ
తనయాగ్రజుండు దమ్ములఁ, గనుఁగొని యుత్సాహలక్ష్మి గనుఁగవ నొప్పన్. 136

సీ. వ్యాసమహాముని వత్సలత్వంబున నానతి యిచ్చిన మాననీయ
వాక్యంబు వింటిరె వసుధ యిత్తఱి వసుహీన యై యున్నది దానఁజేసి
భూదేవనిహితధనాదాన మావశ్యకం బయ్యె దానిశక్యత్వమును హి
మాచలయాత్రాసమాచరణప్రకారమును విచారణీయములు గావె

ఆ. యనుడుఁ బవనతనయుఁ డతనితో నీశ్వరుఁ, బరమనియతిఁ గొలిచి కరుణవడసి
ప్రమథగణము నెల్ల భక్తిఁ బూజించి య,త్తలమునందు భూతబలు లొనర్చి.

క. తత్తము గాక నరేంద్ర మ,రుత్తకలిత మైనదానరూపము సుమహా
దాత్తస్థితి నున్నకనక, మిత్తఱి నిలదెసఁ దలంప నేటికి మనకున్. 138

వ. అప్పునికి సముచితసైన్యసమేతంబుగా దేవర విజయంచేయవలయుననిన నర్జునుం
డును గవలును నట్ల పలికిరి దానికి ధర్మనందనుండు ప్రియంబంది కృతనిశ్చయుండ
యి ధృతరాష్ట్రుకడకుంజని యశ్వమేధయాగోపక్రమోత్సవశ్రవణంబునం బుత్త్రు
ళం దలంచి శోకసంతాపసమాక్రాంతుం డయి యున్న యన్నరపతిచరణంబుల

కెఱింగి వేదవ్యాసువచనంబులు గాంధారియు వినుచుండ నతనికిం జెప్పియతని
చేత నయ్యజ్ఞాచరణంబునకు ననుజ్ఞ వడసి యయ్యిరువురను దండప్రణామపూ
ర్వకంబుగా వీడ్కొని గొంతిపాలికిం బోయి సంతోషవికచవదన యయియున్న
యద్దేవి యధ్వరవిధానంబునకు ననుమతిసేయం దదీయపాదంబులకుం బ్రణ
మిల్లి తదామంత్రితుం డై యాస్థానమండపంబునకు నరుగుదెంచి యుయుత్సు
రావించి కార్యంబు తెఱం గెఱింగించి నీవు నగరరక్షకై నిలువుమని నెయ్యం
బలర విదురసమేతంబుగా నిలిపి బలంబులసంఘటింపం బడవాళ్ళం బనిచి నియ
తుం డయి సురపితృపూజనంబులు దీర్చి మహేంద్రార్చనం బొనర్చి మహితా
వధానుం డై. 139

క. నానావిధబహుళాంచిత, దానము లొనరించి యర్చితం బగునగ్నిం
దానియధికారి ధౌమ్యుం, దాను బ్రదక్షిణవిధాయితం గొలిచి తగన్. 140

క. సితలేపనసితభూషణ, సితమాల్యసితాంబరములఁ జెన్నుగ సమలం
కృతుఁ డై సితాతపత్ర, ప్రతతి మెఱయఁ బూర్ణచంద్రు పగిది వెలుఁగుచున్. 141

వ. షోడశశ్వే[1]తాశ్వవ్యూఢరథారూఢుం డై. 142

క. భూదైవతదత్తాశీ, ర్వాదంబులుఁ బుణ్యగానరవములు రోదో
మేదురమంగళతూర్యని, నాదంబులుఁ జెలఁగ బుధజనస్తుతు లెసఁగన్. 143

చ. వెడలుడు నమ్మహీవిభుని వేడ్క యెఱింగి వృకోదరుండుఁ గ
వ్వడియును బిన్నతమ్ములును వైభవ మొప్ప నలంకరించి యొ
క్కడు మెఱయం బ్రధానభటఘోటకదంతిరథప్రతానముల్
దడిగలుఁ గుంచెలుం గొడుగుతండములుం విలసిల్ల వచ్చినన్. 144

క. కని యానృపుఁ డలఁతినగవు, నిను పారెడుచూడ్కి వారినెమ్మొగములపైఁ
దను పారుచుఁ బొలయం జనఁ, జన రాజులు గూడుకొనిరి సైన్యంబులతోన్.

వ. ఇవ్విధంబున నరిగి యక్కురువంశవరుండు నముచితప్రయాణంబుల గిరిసరిదర
ణ్యంబులు గడచి హిమశైలంబు సేరి ధౌమ్యాదిపురోహితులఁ బురస్కరించికొ
ని తదీయతలం బధిష్ఠించి యొక్కయుచితప్రదేశంబున విడిసె నట్టియెడ. 146

వ్యాసుఁడు హిమవత్పర్వతంబున నున్న పాండవులకడకు వచ్చుట.

శా. బాలార్కద్యుతిపుంజపింజరజటాభారంబుఁ బ్రావృడ్ఘన
శ్రీలీలం బ్రహసించునంగమును రోచిస్స్ఫారదండంబు ను
న్మీలన్నీలమృగాజినాంబరము నై నిర్వాణదానక్రియా
శీలుం డైనపరాశరాత్మజుఁడు విచ్చేసెం గృపాలోలుఁ డై. 147

వ. ఇట్లు సన్నిహితుం డయినవేదవ్యాసమునీశ్వరుని బాండవులు పరమభక్తిం బ్ర
ణామపూర్వకంబుగాఁ బూజించి కర్తవ్యం బెయ్యది యానతిం డనిన సమ్మాన

---

1 తాశ్వంబులం బూన్చినరథంబున నారూఢుం డై.

నీయుండెల్లి మీ రెల్ల వారును త్ర్యంబకపూజలు సెల్లింపవలయు నేటిరాత్రి నియతులై దర్భసంస్తరణంబుల శయనించునది యని నియోగించిన. 148

ఆ. రమ్యమైన చప్పరంబుల దర్భసంస్తరణములను యోగసదనమునఁ బ్ర
భాసమానము లగుపంచాగ్నులనుబోలె, నమ్మహాత్ము లుండి రధిపముఖ్య. 149

వ. అట్లుండి యవనీసురాశీర్వాదంబుల నాదరించుచు నా రేయి గడపి కల్యంబగుటయుంగాలోచితకరణీయంబులునిర్వర్తించిసర్వక్రియాకలాపనిర్వహణధుర్యుండగు పారాశర్యుండును వనుప ధౌమ్యప్రముఖపురోహితసహాయమహనీయసమాచారు లగుపాండవేయులు పరమస్థండిలంబునం బార్వతీపతి నావహించి యుత్కృష్టంబులును బహుళంబులు నగుగంధపుష్పధూపదీపంబులం బూజించి సమంచితమనోహరిభూరిపాయసాది [1]భవ్యద్రవ్యభారమహాదానం బగు నైవేద్యంబు సమర్పించి వేలువేల ప్రధానప్రమథులకుఁ దద్గణంబులకు వర్చ లిచ్చి కుబేరమాణిభద్రప్రభృతి భూతయక్షజనంబులను సభక్తికావాహనకలితులం గావించి పూజనంబు లాచరించి. 150

క. రక్షాకరమంత్రకలన, దక్షాత్మకులైనయట్టిధౌమ్యముఖోదా
త్తక్షోణీసురులు బెరయ, నక్షయపుణ్యుఁ డగుకౌరవాధిపుఁ డెలమిన్. 151

క. అనుజులుఁ దానుఁ బరాశర, తనయపురస్సరముగా నిధానస్థలికిం
జని యరుణగంధకుసుమము, లను మాంసాపూపములను లాజములఁ దగన్.

ఆ. భూతతృప్తిఁ జేసి భూరిబలాఢ్యులఁ, బరిజనములఁ ద్రవ్వఁ బనుచుటయును
నతికుతూహలమున నార్చి వారలు ద్రవ్వి, రన్నిధానదేశ మధిపముఖ్య. 153

క. త్రవ్వినఁ బ్రభ లెల్ల దెసల, నివ్వటిలఁగ వెలుఁగుచుండె నిధి యనిలజుఁడుం
గవ్వడియుఁగవలు నలరఁగ, నవ్వసుధాధిపుఁడు దాని కర్చన లిచ్చెన్. 154

వ. అట్లు వివిధవిద్యానిధి యగు వేదవ్యాసుండు సన్నిధిసేసి సాధించినధర్మనందనుం డాపరాశరనందనుపాదంబులకు దండప్రణామంబుసేసి నిలిచి కేలు మొగిడ్చి ఫాలతలంబునం గదియించి వినయావనతుండై యున్న నన్నరేంద్రు నమ్మునీంద్రుం డాలింగనాశీర్వాదంబుల నాదరించి యామంత్రణంబుసేసి యంతర్హితుం డయ్యె నమ్మానవనాథుండు. 155

సీ. శకటఖరోష్ట్రఘోటకకుంజరంబు లనేకసహస్రంబు లెలమి సంఘ
టించి భారంబు లెత్తించి భారవహత్వదక్షజనుల్ పెక్కు లక్ష లర్థిఁ
గదిసి యే నేనని కడఁగి మోవఁగ యాగనిలయంబుఁ గలపయుఁ గలశములును
నలఁకులు గాఁగులు నాదిగాఁగలభాండములును బీఠములు శయ్యలును బోళ్లు

తే. రోకళులుఁ జట్టువంబులు స్రుక్స్రువాజ్య, పాత్రదండకమండలు [2]దాత్రములును
లోనుగాఁ గల్గువస్తువుల్ శుద్ధహేమ,మయము లొక్కటనడపించె మనుజనాథ

1 భక్ష్యద్రవ్యభారటవాదాత్తంబగు. 2 వేత్రములను, సీసయు లోనగాఁగలిగినయుద్ధహేమ'

చ. మఱియును సన్నిధిం గలసమంచితకాంచనరాశి బండులం
బెఱికల మోపులం గొలఁది వెట్టఁగఁ బెక్కుగు బారువుల్ జనుల్
వెఱఁగుపడంగ ఖేచరులు వెక్కస మందఁగ శత్రుకోటికిన్
వెఱ పొసరించువార్త పృథివిం బరఁగన్ నడపించె భూవరా. 157

ఆ. పేరుసేలకొలఁది నెడనెడ విడియుచుఁ, బోవ వలసి యుండె భూరిభార
వహులడప్పి యెఱుఁగు వాఁ డగునాధర్మ, నందనునకు ధరణినాథవర్య. 158

వ. అంత నక్కడఁ గృష్ణుండు. 159

తే. ద్వారకానగరమునకుఁ దన్నుఁ బుచ్చు, నపుడు ధర్మజుఁ డశ్వమేధాధ్వరంబు
సమయమగుట ప్రతీక్షించి సకలబంధు,యుక్తముగ రమ్మనినమధురోక్తియాఁది.

కృష్ణుండు సకలబంధుసహితుండై కరినగరంబునకు వచ్చుట.

వ. అరసికొనియుండి యప్పాండవాగ్రజుండు యాగంబున కుద్యోగంబు సేయుట చారులు సెప్ప నాకర్ణించి కుతూహలోన్నిద్రుండై బలభద్రసాత్యకికృతవర్మప్రద్యుమ్నచారుదేష్ణసాంబాదియాదవసమేతంబుగా వసుదేవదేవకీసమనుజ్ఞాతుండై సుభద్రం దోడ్కొని కరినగరంబున కరుగుదెంచిన ధృతరాష్ట్రుండును గాంధారియు గొంతియుం బనుప నుత్సుకుండై యుయుత్సుండు విదురుం బురస్కరించికొని యప్పాంచజన్యధరు నెదుర్కొని పరమభక్తిం దోడ్కొని వచ్చిన.

తే. మున్ను ధృతరాష్ట్రుకడకు నా వెన్నుఁ డేఁగి
యతని గాంధారిఁ బ్రణతిపూర్వాతిమధుర
వాక్యములఁ బ్రీతి నొందించి వచ్చి గొంతిఁ
గాంచి ప్రణమిల్ల నద్దేవి కౌఁగిలించి. 162

వ. పెక్కుభంగుల దీవించె బలదేవాదులుం దగినతెఱంగుననప్పాండురాజమహిషిం గని రక్కులపాలికాతిలకంబుపులకంబులం బెఱిగినమేనితో మాననీయచరిత్రుం డగునద్దేవకీపుత్త్రు సంభావించి. 163

క. ప్రమద మెసఁగ విదురుఁ బనిచి, సముచిత మగునర్చనంబు సంకర్షణపూ
ర్వము గాఁగ నడపి యదునిక, రమునర్చలు సంభృతాదరంబున నడపెన్. 164

వ. సుభద్ర దన్నుం గనినం బరమప్రియంబున గౌరవించి యభ్యంతరమందిరంబునకుం బుచ్చెఁ బద్ధనాథప్రభృతు లగునాబంధుజనంబు నెల్లను నగరిచేరువ శోభిల్లు మందిరంబుల విడియింప యుయుత్సు నియోగించె నట్లయ్యందఱు నభినందితులై యున్నసమయంబున. 165

ఉ. ఉత్తరపుణ్యగర్భమున నుండి భవజ్జనకుండు పూరువం
శోత్తరుఁ డాదిరాజగుణయోగి పరిక్షితుఁ డుద్భవించినం
జిత్త మెలర్పఁ బుత్త్రుఁ డని చెప్పిరి వెల్పలివారు కింటలో
నత్తఱి నున్న వృద్ధసతు లార్చె జనం బఖిలంబు నుబ్బునన్. 166

క. బాలుఁడు మృతజాతుం డని, యాలోనన యేడ్పు వెరయ నలమట నచ్చో
నాలలన లుగ్గడించిన, దేలిరి శోకమున జనులు ధీరవిచారా. 167

వ. అత్తఱి రోదనధ్వనులు గలయం జెలంగిన విషాదవేదనాయత్తంబు లయిన చిత్తాంగంబులతో శౌరి సాత్యకి యనుగమనంబు సేయ సత్వరంబుగా గొంతియు న్నడకుం జనుదెంచె నప్పు డాకుంతిభోజనందనయు ద్రౌపదియు సుభద్రయు నార్తనాదంబు లెసంగం దనకడకు రయంబున రా నెదుర నయ్యాదువీరుండు గాంచి శోకసమాకులమానసుం డయ్యె నప్పాండురాజపత్ని పురుషోత్తముతో డగ్గుత్తిక నెలుంగు దగుల ని ట్లనియె. 168

పరిక్షిత్ప్రాణదానంబునకై కుంతీసుభద్రలు కృష్ణుఁ బ్రార్థించుట.

క. గతి నీవు నాకు మత్స్యం, తతికిని నీయల్లుఁ గుఱ్ఱ తనయుఁడు పుట్టెన్
మృతుఁడై క్రూరుం డగుగురు, సుతునిఱుషీకాస్త్రవహ్నిఁ జూఁడినకతనన్.

సీ. దేవకీపుత్త్ర సంజీవితుఁ జేయవే యబ్బాలునసద్గురుణాస్త్రసంప్ర
యోగంబునపుడు కృపాగరిష్ఠుండ వై చేసితి ప్రతిన గాచెద నవశ్య
మును నుత్తరాగర్భజనితు నే నని బాలు బ్రతుకుతోఁడిద నాదు బ్రతుకు ద్రుపద
తనయాసుభద్రలు ధర్మజుం డనుజు లీ శిశువు సంజీవితుఁ జేయ కున్న

ఆ. బ్రదుక రన్వయమున కుదకపిండప్రదానంబు లెడలు మత్స్యనందనయును
నూఱడింపఁ బడిరి నొకనాఁడు నీచేత, దానియార్తికరుణఁ దలఁగవయ్య.

వ. దేవా నీ విక్కులంబు గలిగించినవాఁడ వింకను నీవ వీని బ్రదికింపవే యని పల్కుచుం బుడమిం బడిన గొంతి నగ్గోవిందుం డనునయవచనంబుల నూఱార్చి యొత్తె నట్టియెడ సుభద్ర యమ్మహాత్మునితో ని ట్లనియె. 171

క. గురుసుతుఁడు భీమునకునై, పరమాస్త్రం బెత్తె దానిఫల మందంగా
నరుఁడును దత్పుత్త్రియుఁ గాం,చిరి తుది నే నీకు నేమి సెప్పుదుఁ బ్రభువా. 172

క. నీమఱఁది యాఁకొడుకుపైఁ, బ్రేమం బెప్పుడును బెంపఁ బ్రేలెడి మనుమం
డీమెయి వమ్మయిపోయిన, నేమి యగునొ యెఱుఁగ నీవ యెఱుఁగుదు దీనిన్.

సీ. ధర్మజుం డిమ్మెయి [1]ధరియించు నెవ్విధి పవననందనుఁడును గవలు నేమి
వెరవున నుపశమింతురు దీని విను దేవయస్త్రప్రయోగంబునపుడు నీవు
గురుసుతు నదలించి కుచ్చిత నిన్ను మోఘాస్త్రునిఁ జేసెద నంటి దాన
నూఱడి యుండుదు ముజ్జ్వలతేజ నీ మహితానుభావత మాకు నెల్లఁ

ఆ. దెలిసియుండుఁ గాన [2]యులుకము సత్యద,యాశ్రితాభిరక్ష లనఘ నీకు
నైజములు శిరఃప్రణతి నేను వేఁడెదఁ, గరుణ నిక్కులంబు గాచికొనుము. 174

తే. ఏవిధంబునఁ గోలుపో నీవు నీవు, పాండవుల నీదుసన్నిధిఁ బాపకర్మ
శీలుఁ డైనయశ్వత్థామ గోలుపుచ్చె, వాని నేమనఁ గలదు దుర్వారతేజ 175

1 దరియించు. 2 యలుకము.

వ. అని వెండియు. 176

చ. భువనము లొక్కపెట్ట మృతిఁ బొందిన జీవము లావహింప నే
ర్తు వలచినట్టు లైన గుణరూఢుఁడు మేనమఱందిపౌత్త్రుఁ జా
వ విడుతె వంతఁబెంపున నవారణ నీయెదురం బ్రలాపముల్
వివిధము లే మొనర్చితిమి వెట్టుల మ్మై యిటు భక్తవత్సలా. 177

తే. అనినఁ గృపయును శోకంబు నగ్గలింప,వనజనాభుండు జను లర్థి వినఁగఁ బిన్న
వాని బ్రదికింతు వగవంగ వలవదనియె, నెలుఁగు జలదస్వనమ్మున నెసక మెసఁగ.

వ. ఎల్లవారును బ్రమోదంబు నొంద నట్లు వలికి సూతికాగృహంబునకుం గుంతీ
ప్రభృతులు దోడ రా నతండు వోవునప్పు డది ధవళకుసుమసితసర్షపలాజపూర్ణ
కుంభప్రముఖమంగళవస్తువులను బ్రజ్వలితపావకప్రదీప్త శస్త్రపిచుమందపల్లవాది
భూతపరిహారకపదార్థంబులను జతురవృద్ధాంగనాచికిత్సకదక్షపరిచారికాముఖ్య
హితకారిపరివారజన ప్రవర్తనంబులను బరిశోభితం బయి యుండె నమ్మందిరం
బాగోవిందుండు ప్రవేశించె నట్టియెడ నంతక మున్న. 179

సీ. కడచి ద్రౌపది సని యడలునఁ బడియున్న మాత్స్యనందనతోడ మాధవుండు
సనుదెంచె వీఁడె సవినయంబుగాఁ గను మనవుడు నుత్థిత యై వికీర్ణ
వేణిభరంబుతో వినతి యొనర్చి భక్త్యార్తి వాపుట నీకు నతిదృఢవ్ర
తంబు కదే దేవ దయ వెలయంగ నీ శిశువు సంజీవితుఁ జేయ వయ్య

తే. [1]నీవు కూర్తేని మేనల్లునికిఁ దదీయ,పుత్త్రు ద్రోణునిపుత్త్రుండుఁ బొలియఁ జేయు
వాఁడె పతిహీన యగుపాపవతికిఁ బుత్త్ర, హీనతయును బొటిల్లిన నెట్లు బ్రదుకు.

ఉ. నందనుచావు నిక్కమయినం జను టప్పుడ కల్గు దేవకీ
నందన యెల్లభంగి నరనందనుపాలికి నాజి కేచి పో
వం [2]దనతోడితెంపునకు వారక యిచ్చినబాస దప్పె నిం
కం దనుఁ గన్న దెప్పు నొడికాఁ డని కొంకెదఁ గాని యచ్యుతా. 181

తే. పద్మనాభుండువచ్చిన బాలుఁజంకఁ, బెట్టికొనిపోయిమ్రొక్కింతుఁ బ్రీతియెసఁగ
నని తలంచుచు నుండితి నమ్మనోర,థంబు విఫలంబుగాఁ జేసె ద్రౌణి పేర్చి. 182

వ. అని యంత నిలువనివలవంతఁబెంపున బాలశవంబు నెత్తికొని యంకతలంబున
నిడికొని తదాననం బాలోకించి. 183

ఆ. తాత లోకగురుఁడు దామోదరుఁడు వచ్చి,యుండ లేచి మ్రొక్కపుజ్జ్వలాంగ
ధర్మవేది యైనతండ్రికిఁ బుట్టి య,ధర్మపరుఁడ వగుట తగునె నీకు. 184

క. కను విచ్చి గొంతిఁ జూడుము, ననుఁజూడుము ద్రుపదనృపతనయఁజూడుము నీ
జనకునితల్లి సుభద్రం, దనయా చూడు తల యెత్తి దరహాసముతోన్. 185

వ. అని పలవించి యాసరసిజానన మూర్ఛ మునింగి నేలవ్రా

1 నీవు గూర్తు నీమేనల్లు. 2 దనతోడిపెంపునకు.

లినఁ గరుణంబు పెంపున విలీనతఁ బొందుమనంబులుం గసబా
ష్పనయనయుగ్మకంబులును బాడఱుమోములు నైనకౌరవాం
గనలయలంతఁ గాంచిన వగల్ మిగులుం బగవారి కేనియున్. 186

వ. ఒక్కింతసేపునకుం దెలివొంది విరాటనందన ధర్మాతలంబునం బడి యున్న
భంగిన ఫాలతలంబునం గేలు మొగిచి గోపాలదేవునకు మ్రొక్కుచు వెక్కుచు
శరణు శరణ ణని పలికిన నప్పరమ కృపాపరుం డోడ కోడకు మనుచుఁ బాదప్ర
క్షాళనోపస్పర్శనంబు లాచరించి యశ్వత్థామప్రయుక్తంబును బ్రహ్మశిరోనామ
కంబును నగు నమ్మహాస్త్రం బుపసంహరించి యబ్బాలశవంబు శయ్యాతలంబు
నం బెట్టం బనిచి దరోల్లసితు లైన యెల్లవారలం గలయం గనుంగొని. 187

కృష్ణుఁడు మృతజాతుం డైనపరిక్షితు లబ్ధజీవితుం జేయుట.

తే. మీఁదబొంకగుమాటయేమీకు వినఁగ,నాడ నిబ్బాలు బ్రదికింతుఁజూడుఁడఖిల
జనులు నిప్పుడ తేలుండు సంతసమున, దీని విని పాండవులు ప్రీతి నూనువారు

వ. అని ప్రతిజ్ఞ సేసి యిట్లనియె. 189

తే. పగఱయెడ నైన నేబొంకు పలుకనేని, సమరముఖమున నెన్నఁడుఁ జలితవృత్తిఁ
బిఱిఁది కడు గిడ నేని యిప్పిన్నవాని,యంగమున జీవ మీ ప్రొద్ద యావహిల్లు.

క. ధరణీసురకులమునెడం, గరమెక్కుడు ప్రియము నాకుఁ గలదేని సధ
ర్మరతుఁడనయేని నియ్యు,త్తరాసుతుఁడు లబ్ధజీవితత్వము నొందున్. 191

క. నరునియెడ నామనంబున, విరోధ మెన్నఁడును నేమివిధమున నైనం
బొరయమి నిజమేనియు సుస్థిరముగ నిబ్బాలుమేన జీవము సెందున్. 192

క. నిక్కపుధర్మువునన యే, నక్కంసాదుల వధించు టారసి చూడఁగ
నిక్కువమై యార్యజనుల, కెక్కెనయేని నసువర్గ మీశిశువు గనున్. 193

తే. మహితసత్యంబుఁ బరమధర్మంబు గాఢ, నిర్మలబ్రహ్మచర్యంబు నిత్యసుప్ర
తిష్ఠితంబు లై నాయందుఁ దేజరిల్లు, నేని నిబ్బాలునకు జీవ మిపుడవచ్చు 194

వ. అని యి ట్లప్పురుషోత్తముండు వలికిన. 195

సీ. బాలునిమేనికిఁ బ్రాణముల్ వచ్చిన నల్లన కదలెఁ దదంగకములు
మఱి కను విచ్చె నత్తెఱఁగు దెల్లంబుగాఁ గని గొంతి మొద లైన కౌరవాంగ
నలు మనంబులు నిండి [2]యలువులఁబాఱెడు నానందపూరంబు లనఁగఁబొల్చు
హర్షబాష్పములు రోమాంచకంచుకితదేహంబులు నై యల రారె నఖిల

తే. జనసమూహమ్ములునుసంతసమునఁ దేల, గగనమునదివ్యవాణియక్కమలనాభుఁ
బొగడెమీతండ్రియున్నయప్పుణ్యగృహము,గరము శోభిల్లెనప్పుడుకౌరవేంద్ర.

ఉ. ఉత్తర బిడ్డ నెత్తికొని యొయ్యన మోమలరంగ వచ్చి [2]యు
త్త్యుత్తమతేజుఁ డైనపురుషోత్తమునంఘ్రులపొంత భూస్థలిం

---

2 యలవుల దిగఁబాఱు నానంద. 2 య, య్యుత్తమతేజుఁ డైనపురుషోత్తము.

చిత్త మెలర్పఁగాఁ దనదు చెన్నగు ఫాలము [1]సేర్చినన్ ముదా
యత్తమనస్కుఁడై యతఁడు సాదరభాషల గారవించుచున్. 197

క. వినుతబహురత్నవిస్ఫుర, దనేకభూషణనికాయ మబ్బాలున కి
చ్చినఁ దక్కటియదువీరులు, జననాయక యొసఁగి రక్కజం [2]బగుతొడవుల్.

వ. అప్పుడు. 199

తే. ఆత్మకులము పరిక్షీణమైన జనన, మొందెఁ గాన యియ్యభిమన్యునందనునకు
నర్హమగుఁ బరిక్షిన్నామ మనియెఁ గృష్ణుఁ, డఖిలజనములు వినఁ బౌరవాధినాథ.

వ. అట్లు పుండరీకాక్షుండు పాండవసంతానంబు గలిగించె నట్లప్పరమపురుషుఁ
చేతం బ్రత్యుజ్జీవితుం డైన భవజ్జనకుం డేధమానవయస్కుం డగుకొలంది
నొక్కపుణ్యదివసంబున. 201

సీ. ధర్మసుతుండును దమ్ములు నమ్మహాకనక మక్లిత్తించికొని యుదాత్త
వైభవ మెసఁగంగ వచ్చినఁ గృష్ణునియుక్తులై విదురయుయుత్సు లర్థిఁ
గస్తూరినీళ్లల కలయంపులను గప్పురంపుముగ్గుల బహురత్నతోర
ణములఁ దోరపుముత్తియముల నొనర్చిన ప్రాలంబమాలికాపంక్తులను బ

తే. సిండిపూర్ణకుంభముల విశిష్టమరక, తప్రకరమయకదళికాస్తంభములను
గరము దోరంబుఁ జిత్రరేఖంబుఁ గా న, లంకరించిరి పురముఁ గులప్రదీప. 202

వ. సకలజనంబులుం గయిసేసి కలయం బొలయ నపు డప్పురంబు చంద్రోదయ
ఘూర్ణమానం బయినయర్ణవంబు ననుకరించె నయ్యచ్యుతుండును బలదేవ
సాత్యకి ప్రద్యుమ్న ప్రముఖులు ప్రమోదంబునం బొంపిరి వోవుచుం బెంపా
రు నలంకారంబుల నభినవోదారచారుత్వంబు వహించి యెదురు చని పాండ
వులం గని రయ్యిరుదెఱంగులవారలు సౌహార్దంబును సౌముఖ్యంబును సౌజ
న్యంబును నత్యంతంబును మెఱయ నర్హంబు లగునాచారంబులు నడపి రట్లు
కృష్ణసమేతులై మీతాతలు హర్షోల్లాసభాసమాను లగుచు నాసమగ్ర
కాంచనసంచయంబుఁ బురస్కరించుకొని పురప్రవేశం బాచరించి. 203

క. తొలుత ధృతరాష్ట్ర గాంధా, రులఁ గని మఱి గొంతి గాంచి ప్రోన్మీలచ్చ
క్షులుఁ బ్రమదసంభరితచి, త్తులు నయినయాయుత్సునిఁ విదురునిం బ్రీతిన్. 204

వ. కానిపించికొని సంభావించి సంభృతాహ్లాదు లగుచుం గృష్ణాదియాదవలోకం
బునుం దారు నొకరమ్యమండపంబున నుండి రట్టియెడ. 205

వ్యాసుఁడు కృష్ణసహితులై యున్న పాండవులయొద్దకు వచ్చుట.

సీ. తగువారిఁ గాంచి యత్యద్భుతం బగుభవజ్జనకు తెఱంగు విస్తార మొప్పఁ
జెప్పిన వార లచ్చెరువాటు సంతసంబును నెమ్మనంబులఁ బెనఁగొనంగఁ
బద్మనాభు ననేకభంగుల వినుతించి యిట్టివి వింతలే యెల్లనాఁడు
నిట్టుల కాక మాయెడ నీదుకరుణ పెంపని యభినందించి రట్టు గలసి

1 సేర్చ సత్ముదా, యత్త. 2 బుగఁ దొడవుల్.

తే. నెమ్మిఁ దారును గృష్ణుండు సమ్మదమున, నుచితవర్తనకలితులై యుండఁ గొన్ని
దివసములకు సంప్రీతి నేతెంచె బోధ,భాసితుం డైన సత్యవతీసుతుండు. 206

క. ఏతెంచిన గోవిందస,మేతంబుగ నెదురుకొని మహితపూజాసం
ప్రీతునిఁ గావించి యతని, మాతాతలు గొలిచి యుండి మృదువచనములన్.

వ. సముచితగోష్ఠి నడపి రప్పాండవాగ్రజుండు మునిజనాగ్రణితో భవత్ప్రసాదం
బునం బడసినయమ్మహాధనంబు మహనీయంబుగా నశ్వమేధయాగంబునం దు
ప[1]యోగంబు నొందింపఁ గోరెద ననుజ్ఞ యీవే యనిన సంతసిల్లి యాసం
యమివరుం డి ట్లనియె. 208

ఆ. తురగమేధ మఖిలదుష్కృతహరము నీ, వది సమగ్రదక్షిణాన్వితముగఁ
జేసి నిర్మలత్వ భాసమానుండ వై, వెలయు మమృతకిరణకులవరేణ్య. 209

చ. అనవుడుఁ బ్రీతి నొంది యతఁ డచ్యుతుఁ గన్గొని భవ్య మైనయి
ప్పని దగ నిట్లు సేయు మని పన్పుము తల్లియుఁ దండ్రియుం గురుం
డును సచివుండు నిష్టసఖుఁడుం గరుణాకర నీవ మాకు నీ
[2]యనుపమముఖ్యవృత్తి జగ మంతటికిం గతి వేయు నేటికిన్. 210

వ. అనిన విని యంబుజనాభుం డతని కి ట్లనియె. 211

ఉ. వ్యాసులు పంచినట్లు నియమాఢ్యతఁ జేయుద మశ్వమేధముం
జేసి కృతార్థతం బొరసి చిత్తమునెవ్వగ యెల్లఁ బాచికొ
మ్మాసుకృతంబు ధర్మనిచయ[3]ప్రవరం బని యేన చెప్పి కా
దే సుగుణాభిరామ నిను దీనికిఁ జొన్పితి ముం దృఢంబుగన్. 212

చ. అనుమతి యింక వేఱ పడయం దలఁ పేటికిఁ గౌరవేంద్ర న
న్ననుపుము వాజిమేధకరణంబున కేపని సేయువాఁడ నీ
యనుజులు నల్వు రే నొకఁడ నధ్వరకార్యము లెల్ల నీదు నె
మ్మనమున కెక్కఁ జేయుదుము మాన్యచరిత్ర తొడంగు మర్థితోన్. 213

సీ. అన విని సమ్మోద మారిన చిత్తంబుతో నభినందించి యానరేంద్ర
వరుఁడు పారాశర్యువలను గనుంగొని దీక్షకు నయ్యెడుదినము మీరు
సూచి యాసంస్కార మాచరింపుఁడు దయ ననవుడు నమ్ముని యాజ్ఞవల్క్యుఁ
బేర్కొని పైలునిఁ బ్రీతి నెఱింగించి వారును నేనును వసుమతీశ

ఆ. నడపవలయుపనులు నడపువారము చైత్ర,మాసకలితపౌర్ణమాసి నిప్పు
డరయఁ బనుపు మేధ్య మగుతురంగముఁ దజ్జ్ఞు, లైన యట్టిజనుల నంచితాత్మ.

క. వేదోక్తవిధిసహితభ,వ్యాదరమున విడువఁ బడిన యయ్యశ్వం బీ
మేదినిఁ గలయం దిరుగును, నీదగు నిర్మలయశంబు నెఱయ మెఱయఁగన్. 215

వ. సర్వసంభారంబులును సమకట్టింపుము స్రుక్స్రువాదిక్రతుసాధనంబులు గ్రొత్త

1 యాగం బొనరింపం గోరెద. 2 యనితరసౌఖ్యవృత్తి. 3 ప్రభవం బని యేను జెప్పి.

లుగాఁ గనకంబునం గావింపం బనుపు మని చెప్పిన నప్పుడమితేఁడు. 216

క. తురగపరీక్షావిదు లగు, పురుషులఁ బిలిపించి యశ్వపుంగవుఁ గని తెం
డరయుఁడు మనకొదమలలో, నిరుపమలక్షణముఁ గీర్తనీయంబును గాన్. 217

వ. అని పలికి కర్మాధికారులం గలయం గనుంగొని యజ్ఞంబునకు వలయునట్టిభాండ ప్రముఖంబు లయినసాధనంబులును స్రుక్స్రువాద్యుపకరణంబులును సువర్ణ మయంబులు గా వేగంబ చేయింప వలయు నని నియోగించిన నట్ల కాళయని చని వారును బదంపడి. 218

క. తురగంబును సంభారో,త్కరమును గొని వచ్చి చూపఁ ధర్మజుఁడు పరా
శరసుతునకు వాని వినయ,పరత సమర్పించెఁ గురునృపాలవరేణ్యా. 219

క. ముని యశ్వముఁ జూచి కరం, బనురాగముఁ బొంది మేధ్య మగు నిది దీనిన్
వినుతవిధానమున విడుత, మనవుడు నతఁ డతనితోడ నాదర మలరన్. 220

తే. దీని రక్షింప నర్హుండు మానసీయ, బోధ యెవ్వండు [1]నీదుసద్బుద్ధి నరసి
యిట్టివాఁ డని యానతి యిమ్ము నాకు, ననిన నమ్మునినాథుఁ డయ్యధిపుతోడ.

క. దివ్యాస్త్రవిదుఁడు ధిషణా, భవ్యుఁడు శౌర్యోత్తరుండు పార్థుఁడు దగు న
శ్వవ్యాపనక్రియకు నితఁ, డవ్యాహతి నాచరించు నక్కార్యంబున్. 222

వ. భీమసేనుండును నకులుండును మనరాష్ట్రంబు రక్షించువారు భవదీయకుటుంబ కార్యంబులు సహదేవుండు నడపువాఁ డని నిర్దేశించిన. 223

ధర్మజుం డర్జును యజ్ఞాశ్వరక్షణంబునకు నియోగించుట.

సీ. అమ్మహీవల్లభుఁ డర్జునుఁ బిలిచి యధ్వరయుక్త మైనయిత్తురగరత్న
మనఘ సంరక్షణీయంబు నీ కొరులకు నిప్పని శక్యంబె యొల్లభంగి
నిక్కార్యమునకు నీ వేఁగంగవలయు నీ యంచితాశ్వము చరియించుచుండ
నెడనెడ రాజుల కే నశ్వమేధదీక్షితుఁడ నై యుండుట సెప్ప ముచిత

తే. కరణనియతి నిరోధంబు గాకయుండ, నడపు మని చెప్పి భీముని నకులు రాష్ట్ర
గోపనమునకు సహదేవుఁ గులకుటుంబ,సమితిరక్షకుఁ బనిచి యుత్సాహ మెసఁగ.

వ. మఱియునుం గలయలంతిపనుల కర్మజనంబుల నియోగించి గాంధారీధృత రాష్ట్రులయనుమతి వడసి కుంతీసమనుజ్ఞాతుం డయి యశ్వమేధమఖంబున కున్ముఖుం డయ్యె నని యిట్లు ధర్మపుత్త్రు పుణ్యచరిత్రంబు సెప్పిన నప్పరమ ధార్మికుండు సకలలోకమనోజ్ఞం బగుయజ్ఞం బెవ్విధంబున నిర్వహించె విను వేడ్క నాచిత్తంబునం జిగురొత్తెడుఁ జెప్పవే యనుటయు. 225

ఉ. మానమదాదిదోషపరిమార్జననిర్మలచిత్తభక్తస
న్మానసలోల వీతపరిమాణవిభూతివిశాల శాంతతా
హీనవిదూర విశ్వహితహేలవిచార నిరామయావ్యయ

1 నిదియసద్బుద్ధి.

స్థానకసిద్ధిమంగళవిధాయక వేదసభైకనాయకా. 226

క. అనపేక్షితఫలతాశో,భనమహనీయక్రియావిపాకాత్మకరూ
ప నితాంతఘూతసంశ్రిత,జనపాపా పరమమిత్రసత్యాలాపా. 227

మాలిని. తరుణజరఠభావ ద్రావణోదారమూర్తీ
హరణకరణనిర్మూలానతాభ్యంతరార్తీ
మరణజననదుఃఖోన్మాదహృత్పుణ్యకీర్తీ
చరణకమలపూజాశాలిచిత్తానువర్తీ. 228

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున యశ్వమేధపర్వంబు
నందుఁ దృతీయాశ్వాసము.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

అశ్వమేధపర్వము, చతుర్థాశ్వాసము

విద్యాశాంతికృతి
ప్రావీణ్య1నిరూఢగణ్యపాదసతతసం
సేవనతత్పరహృత్కమ
లావాసకృతప్రమోద హరిహరనాథా. 1

ధర్మజుం డశ్వమేధదీక్షం బూని హయంబుం బుడమిఁ దిరుగ విడుచుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయునకి ట్లనియె నట్లశ్వమేధయాగోద్యోగ ప్రద్యోతితుం డయినపాండవాగ్రజుదీక్షకు నర్హం బయినదినంబు సంప్రాప్తం బగుటయు మాహూర్తికదత్తశుభముహూర్తంబునం గృష్ణద్వైపాయనాదు లైనఋత్విజులు వేదవిహితవిధానమహితంబుగ నక్కురుక్షితిపతి దీక్షితుం జేసి రవ్వసుంధరావల్లభుండు సంవీతక్షౌమకృష్ణాజినుండును దండపాణియు నయి ఋత్విగ్జనంబులు బలయం బరమసంయమిపరివృత ప్రజాపతి2ప్రఖ్యుండును గనత్కాంచనాభరణభూషితుండు నయి బహుళప్రభలు నిగుడ సందీప్తపావకసన్నిభుండును నగుచు వెలింగెఁ దత్తుల్యాకల్పకల్పనంబున ఋత్విగ్జనసమాజంబునుం దేజరిల్లె నావేదవ్యాసమహామునిచేత శాస్త్రోక్తప్రకారంబున ముక్తం బయి హయోత్తమంబు వెడలె నప్పుడు. 2

సీ. విశ్వచ్ఛందాగమవిధివంతముగ ధర్మనందను నామంత్రణంబు వడసి
గాండివపాణి యై కవచొనల్ ధరియించి తేజోవిశేషంబు రాజితముగ
నయ్యశ్వరత్నంబు ననుసరింపఁగఁ బ్రజ బాలురు వృద్ధులు భామినులును
లోనుగాఁ బఱతెంచి లోలత 3నతని నాహయమును గనుఁగొను నప్పు డగ్గ

తే. లంపుసందడి నూష్మ జనింప నాజనంబు లవ్వీరునకు దీవనలఁ బొగడ్త
లను బ్రమోద మొనర్చిరి వనధిరవము, ననుకరించె నయ్యెలివు నృపాగ్రగణ్య. 3

---

1 నిరూఢగణ్యాపాతసతత. 2 ప్రతిముండును. 3 నతని వా,హాముసు గనుంగొను.

వ. ఇవ్విధంబునం జనునాకవ్వడితోడ యజ్ఞకర్మకుశలుండైనయాజ్ఞవల్క్యశిష్యుం
డశ్వవిధానంబులకయి మాననీయవిప్రజనసహితంబుగాఁ జనియె నప్పరమ
తురంగంబు ధరణిం బ్రదక్షిణరూపంబునం దిరిగి యుత్తరాభిముఖం బై యల్ల
నల్లన యరుగుచుండ నర్జునుం డనుసరించి పాలనపరుం డగుచుం బ్రవర్తింపం
ద్రిగర్తదేశంబునందు. 4

అర్జునుతోఁ ద్రిగర్తదేశాధిపతులు యుద్ధము సేయుట.

సీ. ఉద్ధతు లై త్రిగర్తోర్వరాపతిపుత్త్రపౌత్త్రు లయ్యశ్వంబుఁ బట్టువారు
గాఁ బూని తేరులు గడురయంబునఁ దోలికొని యడ్డముగ వచ్చికోలుతలకు
నలుగక నరుఁ డన్నయానతి దలఁచి యా రాజకుమారవర్గంబుతోడ
ధర్మజునశ్వమేధంబున కపకార మాచరించుట పాప మదియుఁ గాక
తే. యేము మీరును బాంధవ మెసక మెసఁగ, నడచుట తప్పదె పగయే లనంగ వారు
సూర్యవర్మనామకుఁ డగుశూరతముకు, మారుఁ డగ్రణి గాఁగ నుదారలీల. 5
చ. కవిసిన వారితో మఱియుఁ గవ్వడి యిట్టు లనుఁ దయాధురా
ప్రవణుఁ డజాతశత్రుఁడు దురంగమరక్షకు నంపునప్డు భూ
పవితతి యెల్లనుం దెగియె భారతయుద్ధమునందు బాలురం
దివిరి వధింపఁ గాదు కృపఁ దిన్నఁదనం బెసఁగం జరింపుమీ. 6
చ. అని నయవృత్తి నశ్వమున కడ్డము వచ్చిరయేని నీవు బాం
ధవము దలిర్పఁ బల్కి యని దప్పఁగఁ బ్రోవుము కిన్క మాను మ
న్నవచనవృత్తి నా దగుమనంబున నెక్కొని యునికిఁ జేసి యా
హవమున గొల్ల నయ్యెదఁ బ్రియంబులు గా వొకొ మీకుఁ బ్రాణముల్. 7
చ. వలవదు పొం డనంగ నిలుపంబడ కేపున సూర్యవర్మ య
బ్బలియునిమీఁదఁ గ్రూరశరపంక్తి నిగిడ్చినఁ ద్రుంచెఁ జిప్పయ
మ్ములు [1]నది యొఱ్ఱనవ్వ తన మో మనుతమ్మికి లేఁతయెండ యై
చెలువము చెన్ను వింతలుగఁ జేయఁగ నావిజయుండు భూవరా. 8
వ. అట్టియెడ 9
తే. సూర్యవర్మునితమ్ముండు శూరవరుఁడు, గేతువర్మ గాండీవిపై శాతబాణ
వృష్టిఁ గురియుచు నుద్ధురవేగ మొప్ప, నన్నఁ గడచి పెట్టడరిన నన్నరుండు.
చ. అతని నొాదుంగ నేయుటయు నాతనితమ్ముఁడు చండవిక్రమో
ద్ధతి ధృతవర్మనాముఁ డతిదారుణసాయకపంక్తి సత్వరా
తతగతిఁ బర్వఁ జేయుచుఁ బృథాసుతుఁ దాఁకిన మెచ్చు వచ్చి య
య్యతిరథవర్యుఁ డప్పుడు తదంగము లేయఁగ నొల్ల కుండుటన్. 11
చ. శరములు ద్రుంప నాతఁడు వెసం బలునారసముల్ నిగిడ్చె న

1 నది యొఱ్ఱ నా తనదు మో మనుతమ్మికి.

న్నరుపయి సాబలిష్ఠుఁడు మనంబునఁ గొండొక యల్క పుట్టి య
న్నరవరసూతిపేరురమునం బదితూపులు గ్రుచ్చె దానికిం
దెరలక యక్కుమారుఁడును దీవ్రశరంబులఁ జేయి నొంచినన్. 12

ఆ. ముష్టి సడలి చోద్యముగను గాండివ మిలఁ, బడిన నాత్రిగర్తబలము దెసలు
సెలఁగ నార్చె [1]నందుఁ జేయంగఁగలయోధు, లక్కుమారవర్యునవులఁ ద్రోచి.

తే. ఇంద్రధనువుచందంబున నెసక మెసఁగు
గాండివముపాటు గంటిరే చండవిక్ర
మాభిరాముండు గాండీవి యన్నపలుకు
లకు మహోగ్రత సూప నొల్లండు గాక. 14

ఉ. నిక్కుపుఁగిన్క వచ్చిన ననిన్ నొసలం గను సూపు [2]వింటిపా
టక్కట రిత్త వోవునె నృపాత్మజులం దెగటార్చు నీతఁ డిం
దొక్కఁడుఁ ద్రిక్కు కుండ మనమొప్పమి సూడఁగ నేర మున్న పే
రుక్కునఁ దాఁకు టొప్పు నని యొక్కట నర్జును నాక్రమించివన్. 15

క. అట మున్న గాండివం బు, త్కటరయమున నెత్తి కోపదహనుం డత్యు
ద్భటమూర్తిఁ దాల్చె నన మి, క్కుటమై కడగంటికెంపు గొమరారంగన్. 16

వ. ఆబీభత్సుండు. 17

క. పిడుగులు వడిఁ బెక్కొక్కటఁ, బడియెడు ననఁ దొరఁగఁ జేసెఁ బటువిశిఖముల
ప్పుడు మేదిని దోఁపద చె, ప్పెడుకొలఁదియె రథికవరులపీనుఁగుపెంటల్. 18

శా. ఆయుగ్రోద్ధతి సూచి పెల్కుఱె త్రిగర్తానీకముల్ నల్గడం
బాయం బాఱెఁ దదాప్త లేము దగ నీసం పోపి సద్భక్తిమైఁ
జేయంగాఁ బనిగొమ్ము పేర్మిగ మముం జేకొమ్ము సమ్యగ్దయా
శ్రీయుక్తా యనినన్ ధనంజయుఁడు గాచెన్ వారి నెల్లం గృపన్. 19

వ. అట్లు వెనుకొనక నిలిచి మొలుం గత్తి వారలతో మీ రిట్లు ప్రాణంబులు గాచి
కొనుండు నాపంచినపని సేయం బూని బుద్ధి గలిగి సుఖులరై యుండుం డని
పలికి యయ్యశ్వంబు ననుసరించె నది క్రమగతిం బ్రాగ్జ్యోతిషపురపరిసరంబు
నకుం బోయిన దాని తెఱం గాకర్ణించి. 20

సీ. భగదత్తతనయుండు బాహుగర్వంబున బాల్యసిద్ధం బగుచాల్యమునను
బురి నిర్గమించి యత్తురగంబు వెలిపించికొనిపోవఁ గాంచి యర్జునుఁడు గాండి
వము సజ్యముగఁ జేసి వాలమ్ములొక్కటనక్కుమారుని మీఁదఁ బెక్కు గురియ
నవ్వజ్రదత్తుండు [3]నొవ్వ దన్కిన దాని నచ్చట దిగఁ ద్రావి చొచ్చెఁ బురము

తే. సత్వరంబుగ నటుసొచ్చి సామజంబుఁ, బన్నఁగాఁ బంచి వెసనెక్కి బలముఁ జలము
వీఁకయును నొప్ప నన్నరుఁ దాఁకి శాత, ఘనశరంబులు వరఁగించెఁ గౌరవేంద్ర.

1 నందు సేయంగఁ. 2 వింటివాఁ, డక్కట. 3 నొవ్వడరిన దాని.

క. నడుమన వానిం బార్థుఁడు, పొడిగా నేయంగఁ గనలి భూపకుమారుం
డడరించెఁ దోమరంబులు, గడుఁ బెక్కవి మిడుతకదుపు గతిఁ గవియంగన్.
ఆ. అనలశిఖలువోని యమ్ములగమి వాని, గూపుమాపి యన్నరుండు వాఁడి
లేనిదొడ్డతూపు లేనింటఁ దొడి రాచ, కొడుకు నేసెఁ దూలి పుడమిఁ గూల.
క. కూలియు నీఁగం బోవక, బాలుఁడు రయ మార దంతిపైకిం జని దో
ర్లీల మెఱయ నరుఁ బటుశర, జాలంబులఁ బొదివె గగనచరు లగ్గింపన్. 24

చ. అతఁడును దీవ్రబాణముల నాభగదత్తతనూజుదంతి నా
వృతముగఁ జేసెనట్లు పృథివీవరనందన యేమి సెప్పుదున్
శతమఖపుత్త్రుతోడ [1]దివసత్రయ ముగ్రరణం బొనర్చె న
ద్భుత మెసఁగం జతుర్థదినముం దెగునంతకుఁ బోరె ధీరతన్. 25
వ. తెగియెడుసమయంబున 26
ఆ. అక్కుమారుఁ డేచి యర్జున యర్జున, యేను గలుగ నీకు నెందుఁ బోవ
వచ్చు వృద్ధుఁ డైనవాఁడు గావునఁ దండ్రి, సమసె [2]నట్లు నన్ను సమతె చేల.
వ. అని యదల్చి. 28
క. పెనుసెలయేఱులు వాఱఁగఁ, దనరుగిరియుఁబోలె బహుమదంబులుదొరఁగం
గనుపట్టుకుంజరము సింహనిభుం డగుపార్థుమీఁద నడరం జేసెన్. 29
క. అది ఫూత్కారము సేసిన, నొదవినకరశీకరముల నుర్వీవర యం
బుదముక్తసలిలధారలు, వొదివినగిరివోలె నింద్రపుత్త్రుం డొప్పెన్. 30
చ. కరి యిటు లేపునం గవియఁగా భగదత్తసుతుండు దీక్ష్ణని
ష్ఠురశరపంక్తినాహవపటుత్వము సూపిన నల్పకోపసుం
దరుఁ డగుచున్ నరుండు శతధారనిభం బగునారసంబు భీ
కరగతి నేయఁ గూలె నది కౌరవనాయక పర్వతాకృతిన్. 31
క. కూలిన నేలకు వచ్చిన, బాలుం గని నాకలోకపతిసుతుఁడు దయా
లోలుం డై మార్దవహృ,ద్యాలాపము లొప్ప నిట్టు లను నాతనితోన్. 32
వ. ధర్మతనయుం డశ్వమేధదీక్షితుం డయి యిత్తురంగంబుసజ్జ నన్నుం బుత్తెంచు
నప్పుడు. 33

క. చంపకుమీ రాజుల నను,కంపాతిశయంబు మెఱయఁ గా నడపుము నీ
పెం పనుకుసుమమునకు నా,పం పొసరించుటయ సౌరభము గ నెఱుఁగుమీ.
క. అనియెం గావున నీపైఁ, గినుక వొడమ దలుక విడువు గీతయశుం డా
జనపతియాగంబునకుం, జను దేఁగ వలయు బంధుజనములు నీవున్. 35
ఆ. అధిపతనయ నిన్ను నామంత్రితునిఁ జేసి, పోవుచున్నవాఁడ నీవు హాస్తి
పురికి భావిచైత్రమునఁ బున్నమకు ముద, మొదవ నరుగుదెంచు టొప్పుఁ జేయు.

1 దివసద్వయ...దృతీయదినముం. 2 నన్ను మిగులఁ జను దె చేల.

క. అనిన నతఁ డట్లు తా కని, వినతుం డగుటయును బ్రీతి విజయుం డభివం
దన మాచరించి యశ్వము, వెనుకఁ జనియెఁ బూరుకులపవిత్రచరిత్రా. 37

అర్జునుఁడు సింధుదేశాధిపులతోడ యుద్ధంబు సేయుట.

వ. అది సింధుదేశవర్తి యగుటయు భారతరణహతు లయినసైంధవయోధులపుత్త్ర
పౌత్త్రులు పూర్వవైరంబు వాటించి యాటోపంబున ననేకసహస్రసంఖ్యల
రథికులు రాజనందనులుం గూడుకొని కిరీటిపై నడచి రట్టియెడ. 38

సీ. అరుణాంబుదంబులు వరఁగి పెన్నెత్తురుఁ గండలుఁ గురిసె మార్తాండబింబ
మసితారుణచ్ఛాయ మయ్యె నుల్కాతతు లెల్లదిక్కులఁ బెల్లు డుల్లె నశ్వ
సహితంబుగా సవ్యసాచిఁ జుట్టును ముట్టి యతనిపై నయ్యోధవితతి యొక్క
పెట్ట శస్త్రాస్త్రముల్ బెట్టుగాఁ గురిసిన నప్పాండవుఁడు పెను దప్పి సోలె

తే. నేమి సెప్పుదు నీకు నుద్దామవిక్ర
మాభిరాముండు నాఁ జనునక్కిరీటి
[1]కరము గరము బెం డగుటయు గాండివంబు
వడియెఁ బడమిపైఁ గురునరపతివరేణ్య. 39

చ. అనిమిషులుఁ మునీశ్వరులు నప్పుడు శోకమునఁ మునింగి య
ర్జునజయకాంక్షు లై నియతి శుద్ధి వహించి సవీర్యమంత్రసా
ధనపరు లైరి తెప్పిఱి యతండు ధనుర్ధరుఁడుఁ సముల్లస
త్తనువిభవోజ్జ్వలుండు సముదగ్రమనస్కుఁడు నయ్యె భూవరా. 40

వ. ఇట్లు దెలివొంది విజృంభించి. 41

శా. నా రాచప్రముఖాస్త్రజాలపటువిన్యాసంబు దీవ్రత్వరా
ఘోరం బై విలసిల్లఁ జేయ సమరక్షోణీతలం బంతయుఁ
వైరివ్రాతశవావృతం బగుడు గీర్వాణుల్ మునుల్ సిద్ధు ల
వ్వీరుం బ్రస్తుతి సేయుచుం బొదలి రుద్వేలప్రమోదంబునన్. 42

వ. హతశేషం బైన యాసింధురాజకుమారసైన్యంబు దైన్యంబునొంది నలుదిక్కుల
వచ్చియు నొచ్చియు వివ్వచ్చుండు రణధరణిం బొలిచి నిలుచుటఁ జూచి మాత్స
ర్యధుర్యం బై మగుడం బోరికిం బూని యడరిన నప్పురందరనందనుం డందలి
రథికముఖ్యులతోడం దమయన్న చెప్పినవాక్యంబు లుపన్యసించి మీ రేల
జాలిం బడియెదరు ప్రాణంబులు మీ కింత నేఁ దయ్యెనే యని పలికినను నిలువక
పైపయి వా రురవణించిన. 43

క. నవ్వుచు నానాశరముల, నవ్వీరులఁ బొలియఁ జేయ నంతయు విని తా
నెవ్వగతో దుశ్శల యా,కవ్వడిఁ బౌత్త్రాన్వితముగఁ గానఁగ వచ్చెన్. 44

సీ. వచ్చి కన్నీళ్లు వదనంబుపై వెల్లి గొన రోదనంబు సేసిన నతండు

1 కరయుగము బెండు పడుటయు,

దయ నిల నిడియెఁ గోదండ మప్పుడఁతుక పౌత్త్రునిఁ జూపి యిబ్బాలుఁ గావు
మితఁడు మీయల్లునిసుతుఁ డన్న నప్పార్థుఁ డిప్పుడు నాయల్లుఁ డెచట నున్న
వాఁ డని యడిగిన వనిత వెక్కుచు నతం డాత్మీయజనకుఁ డుగ్రాహవమున
తే. ననఘ నీచేతఁ దెగుట దా విని నితాంత,శోకమగ్నుఁ డై యుండి నీరాక బిట్టు
వినుట బెగ్గిలిప్రాణముల్ విడిచె ననుచు,నెలుఁగుగడలుకొనంగఁ [1]బెల్లేడ్చె నధిప
వ. అప్పుడు శోకాక్రాంతుం డయి గాండీవి వదనంబు వాంచి యుండ నయ్యుగ్మలి
యతని నుద్దేశించి. 46
సీ. ధార్తరాష్ట్రులకీడు దలఁపక సైంధవుకొఱగాము లెల్లను మఱచి తండ్రి
లేనియీశిశువుపై మానితం బైననీ యక్కటికంపుఁజూ పడరఁ జేయు
మాశ్రితవత్సల యనుచు నబ్బాలునిఁ జరణానతునిఁ జేసి శరణు శరణు
కృప నన్ను రక్షింపు కీర్తియు ధర్మంబుఁ జేకొను మనవుడుఁ జిత్త[2]మడల
తే. రాచకొల మిది గాల్పనే క్రౌర్యమూల,మని తలంచుచు నాతఁ డయ్యతివతోడ
నధమవృత్తిసుయోధనుం డంతకం టె, నేముఁ గొఱగాము మాచేత నింతపుట్టె.
క. అని పలుకు పలికి బహుసాం,త్వనముల నూరార్చి యాసుదతిమస్తకముం
దనయక్కునఁ జేర్చి యబల, చనుము వగపు దక్కి యని ప్రసాదభరితుఁ డై.
వ. వీడ్కొలిపిన దుశ్శల దనమనుమనిం దమబలంబులం గొని ప్రియంబునం జనియె
నయ్యనిమిషపతిసుతుండును క్రతువిషయంబు లయి వలయుననుష్ఠానంబులు
విధివంతంబులుగాఁ జలుపుచుఁ దురంగంబు వెనుకం దా రా మృగానుసారి
యయినపినాకపాణియుంబోలెఁ బోవు చుండ నదియును నిజేచ్ఛ నఖిలదేశంబుల
సుఖసంచారంబునం బ్రవర్తిల్లుచుఁ గ్రమంబున మణిపూరపురంబునుపాంతం
బున కరిగిన నన్నగరంబుపతి యైనబభ్రువాహనుండు నిజజనకుం డయినయర్జును
రాక యాకర్ణించి. 49
ఆ. వినయ మెసఁగ నార్యజనసమేతంబుగా, నరుగు దెంచి యతనిచరణములకుఁ
బ్రీతి నెఱఁగ నక్కిరీటి యన్నరపతి, నాదరింప కుండె మేదినీశ. 50
వ. అట్లుండి తనయనాదరంబునకుం గారణం బెఱుంగక సవిచారుం డై యూర
కున్నయక్కుమారునితో ధనంజయుం డిట్లనియె. 51
ఉ. యాగవిముక్తమై చనుహయంబున కడ్డము వచ్చి పట్టి కా
కీగతి మెత్తఁబాటు దగునే నృపధర్మవిహీనతఁ రణో
ద్యోగము లేక తక్కి భయ ముల్లముఁ జేరఁగ నిచ్చురాజు రా
జే గుణహీన పొమ్మనిన నేమియుఁ బల్క కతండు క్రమ్మఱన్. 52
సీ. అరిగి పట్టణవీథి నల్లన చనుచుండ నర్జునుం డతనితో నాడినట్టి

---

1 బెట్టేడ్చె. 2 మఱిలి, మఱియు.

తెఱఁ గెల్లఁ దన దగుదివ్యబోధంబునఁ గని భుజంగోత్తమతనయ సదయ
వృత్తిఁ బాతాళంబు వెలువడియన్నరాధిపునిపాలికిఁ జనుదెంచి యేను
మీతల్లి నాగేంద్రసూతి నులూపి నాపేరు హితంబు సెప్పెదుమనీష
తే. నరుగుదెంచితి వినుము మీయయ్యపనుపు
దలకొనుము రాజులకు స్వర్గధర్మ మైన
యని యొనర్పుము దనతోడఁ బెనఁగు టధిక
సమ్మదము సేయు నక్కురుసత్తమునకు. 53
క. అనిన సభక్తికముగ న,వ్వనితకుఁ బ్రణమిల్లి యాహవము జనకునితోఁ
జనునె యొనర్పఁగ నని య,ప్పనికిఁ జొరక వచ్చితిని శుభప్రదమూర్తీ. 54
క. నీ వింత దెలిపి పలికెద, వావిభుఁడును మున్ను నన్ను ననుమతుఁ జేసెం
గావునఁ దల్లీ మీకుం, గావించెద నిద్దఱకు నఖండప్రియమున్. 55

బభ్రువాహనుం డర్జునునితో యుద్ధంబు సేయుట.

చ. అని నిజమందిరంబునకు నయ్యెలనాగఁ దగంగఁ బుచ్చి య
మ్మనుజవరుండు సాధనస[1]మంచిత మైనరథం బుదాత్తరే
ఖ నెఱయ నెక్కి యర్హపరికల్పితభూషణలేపనాంబరం
బును సమరోత్సవోద్ధతవిభూతియు నై తనమే నెలర్పఁగన్. 56
ఆ. ఎక్కి హంసకేతు వేడ్తెఱఁ గ్రాలంగ, నరిగి యశ్వమునకు నడ్డపడఁగఁ
జూచి మెచ్చి సవ్యసాచి మార్కొనుటయుఁ, గురిసె నతఁడు నిశితశరచయంబు.
శా. వానిం దా నవలీలమైఁ దునిమి దుర్వారోద్యముం డద్రిభి
త్తూనుం డొక్కట నాత్మసూనునొడలం దూపుల్ నిగిడ్చెం బదా
ఱానిశ్శంకుఁడు బాహుసారమద మేపారంగ నవ్వీరుమే
వే నారాచము లైదునాలుగులు పృథ్వీనాథ నాటించినన్. 58
చ. మదిఁ గొనియాడి యారిపువిమర్దనుఁ డంచసిడంబు ద్రుంచి యే
పొదవఁగ మేను నొంప [2]నచలోద్ధతి నాతనిజత్రు వేసె బె
ట్టిద మగునారసంబునఁ గడిందిమగం డగుబభ్రువాహనుం
డది వడిపేర్మి శోణితజలార్ద్రిత నొందక యుచ్చి పోయినన్. 59
క. అమ్మేటిమగఁడు దనచా,పమ్మూఁత గ నిల్చి సోలి పదపడి తెలి వు
ల్లమ్మున నొలసిన నౌరా, యిమ్మడి యని పొగడెఁ గొడుకు నెంతయుఁ బ్రీతిన్.
తే. పొగడి యేఁ దీవ్రశరములు నిగుడఁ జేయు
నుద్ధతికి మంచిబంట వై యోర్వ వలయుఁ
జొమ్ము రా యని పలికి వాలమ్ము లధిక
రయము మెఱయంగఁ బరఁగించె రాజముఖ్య. 61
ఆ. మొనసి వాని నతఁడు ముత్తునియలు గాఁగఁ, జేయ మత్సరంబు చిత్తవృత్తిఁ

1 మన్వితమైనరథంబు. 2 రథసోద్ధతి.

దనికి సత్వరముగఁ దద్గాత్రమున నించె, నరుఁడు పెక్కు మెఱుఁగునారసములు.
ఉ. దానికి సీడఁబోవక యుదగ్రపరాక్రమ మొప్ప వజ్రకీ
లానిభతీక్ష్ణ మెఱుంగులవిలాసము నింగి వెలుంగ నుద్భటుం
డై నిగిడించెఁ బార్థహృదయస్థలి నారస మస్త్రశస్త్రవి
ద్యానిపుణత్వశాలి యగునన్నరపాలసుతుండు భూవరా. 63

అర్జునుఁడు బభ్రువాహనునిశరంబుచేతఁ బుడమిం ద్రెళ్లుట.

క. వడి నది వీపున వెడలినఁ, బడియెఁ బుడమి నర్జునుండు పదపడి త్రెళ్లెం
గొడుకును మున్నతఁ డేసిన, బెడిదపుటేటులయలంతఁ బృథ్వీనాథా. 64
వ. అట్లు దనపతియును సుతుండును భండనంబునం బడుట విని శోకాక్రాంత
యగుచుఁ జిత్రాంగద యులూపియుం దోడన చనుదేర నచ్చటికి వచ్చె నట్లు
వచ్చి యచ్చెలువ యయ్యిరువురం గనుంగొని యుల్లంబు జల్లనఁదల్లడిల్లమూర్ఛ
మునింగి మేదినిం బడి కొంతవడికిం దెలిసి యులూపి నాలోకించి. 65
సీ. నీకతంబునఁ బతి నాకుమారునిచేత ననిఁ బడి యున్నవాఁ డతివ కంటె
నీవు పతివ్రత గావె ధర్మజ్ఞవు గానిదానవె యేమి కారణమున
నిది కార్యముగఁ జెప్పి తీపిన్నవానికిఁ గొడుకుదిక్కున నాకు నడలు లేదు
వరుఁ జూచి పొక్కెద వామాట నీదెసఁ దప్పు సేసినను నీతనిఁ గృపార్ద్ర
తే. చిత్తవై యెల్లభంగి సంజీవితుఁడు గఁ, జేయవమ్మ యక్కట నాథు నేయఁబనిచి
చావు సూచియు నగవవు సాహసమున, గొలఁది లేదు నిన్నేమందుఁ గులవరేణ్య.
వ. అని పలికి పార్థుం జేరం బోయి. 67
ఆ. మహితకీర్తిలోల మత్ప్రాణవల్లభ, యన్యజనులప్రాణ మరసి కావఁ
జాలునట్టినీకు నేల ప్రాణంబుల, నిట్లు వదలి పోవ నిచ్చి యుండ. 68
సీ. నాథ నీ వెప్పుడు నన్ను మన్నింతువు కనువిచ్చి చూడక యునికి దగునె
హయమున కెవ్వరు నడ్డంబు రాకుండ [1]నాఁగిలి వగ్రజునధ్వరంబు
వమ్మయి పోకుండ లెమ్మిత్తురంగంబు వెనుకొన వలవదే యనఘ నీకు
నని యార్తిఁ బలవించి యహిపుత్త్రి దెసఁ జూచి సుతుఁ డెట్టులుండినఁ బతికి నిమ్ము
తే. జీవ మాండ్రురఁ బెక్కండ్రఁ జేసికొనుట
పురుషులకుఁ దప్పె భార్య లిత్తెరువునందు
[2]నడవరే యోర్చి నీదుమనమున నింత
యొఱఁగి కలిగింపు వరు వేయు నేల తల్లి. 69
వ. అని యంత నిలువక. 70
ఆ. కొడుకుచేతఁ జచ్చి పడి యున్నయిక్కరు, కులవరేణ్యుఁ గరుణ గూరి నీవు
బ్రదుకఁ జేయ కున్నఁ బ్రాయోపవేశన, మాచరింతు నహికులాగ్రగణ్య. 71

1 నాఁగి నీయగ్రజునధ్వరంబు. 2 నడతురే.

వ. అని పలికి పతిచరణంబులు శిరంబు సోఁకం బ్రణమిల్లి యాసీన యై యూరకుండె నట్టియెడ బభ్రువాహనుండు దెప్పిఱి లేచి యప్పాలంతిం జూచి. 72

ఉ. ఇంచుకయేనియుం గనట నెన్నఁడుఁ బొందనితల్లి నేఁడు నా
మంచితనంబునం బిలుకుమాలిననాథుని నుగ్రశత్రులం
గంచు నినుండువోలెఁ బరిమార్చుమహాబలుఁ జూచి యిట్లు దుః
ఖించుచు నుండఁ జూచితి సకిల్బిషచిత్తున కింత పెద్దయే. 73

క. గాదిలితనయుఁడ నగునేఁ, గా దన కిక్కురుకులాగ్రగణ్యుని నిస్త్రై
మేదినిఁ గూల్చితి మణికిర,ణోదాత్తం బైనమకుట మురివ్వం బొందన్. 74

వ. అని విలాపంబు సేసి విప్వచ్ఛుతోడం గూడ యజ్ఞతురంగానుసారులై వచ్చిన యాజ్ఞవల్క్యశిష్యప్రభృతిబ్రాహ్మణజనంబులు నయనపథప్రాప్తు లగుటయు. 75

సీ. అధ్వరహయవిషయంబుగా వీ రేమి పని సేయువారొకో పార్థుఁ డిట్లు
వడి యున్న వాఁ డని పలవించి జనకుని నిట్లు సేసినపాపుఁ డెవ్విధమున
నాచరించునొకో ప్రాయశ్చిత్త మని పల్క పంద్రెండువర్షముల్ భైక్షవృత్తి
నిమ్మహాత్మునికపాలమ్మున నడపంగ వలయుఁ గా కొం డెద్ది గలుగ నేర్చు

ఆ. నని యులూపిదిక్కు గనుఁగొని నీవు వ, న్నంగఁ దండ్రి నిట్లు భండనమున
విగతజీవితుఁడుగఁ దెగఁ జేసితిని నింక, నెలమిఁ బొందు భరతకులపవిత్ర. 76

వ. అని వెండియు. 77

క. జనకునిఁ దెగటార్చినపా,పునకుం బ్రాణంబుతోడి [1]పొత్తు మనంగా
మనమునఁ దాలిమి గలుగునె, చనుఁ గాక యతండు సనినసద్గతిక తగన్. 78

వ. అని యుగ్గడించి స్థావరంబులు జంగమంబులు నగుభూతంబులు విన భుజంగపుత్త్రియు నాకర్ణింపఁ జెప్పి [2]వ్రతంబు నిష్ఠం బూనెద మాతండ్రి లేకునికి నిజం బగునేనిఁ బ్రాయోపవేశంబ యుత్తమకృత్యంబు వీరవధంబు పాపంబంతకంటెను రాజవధం బెక్కుడంతకంటెఁ గడునగ్గలంబు ధార్మికవధంబు జనకవధపాతకం బింత యని కొలంది యిడ రా దిట్లుండ వీరుండును రాజును ధార్మికుండును జనకుండును నైనయిమ్మహాత్ముని వధియించినమహాపాతకుని కేతద్వ్రతానుష్ఠానంబుదక్క నొండుమెయి నిష్కృతి గల్గునే దీని నడపెద నని పలికి యప్పరమనియతిం దుపస్పర్శనం బాచరించి పలుకు లుడిగి కూర్చుండె నప్పుడు. 79

ఉలూపి సంజీవనమణిచేత నర్జును బ్రదికించుట.

ఆ. అట్లు దెంపు సేసి యాసీను లైనయా, తల్లిఁ గొడుకు నవనిఁ ద్రెళ్లి యున్న
విజయుఁ జూచి పాఁపవెలఁది సంజీవన,మణి దలంచెఁ గురుసమాజముఖ్య. 80

వ. తలంచిన భుజంగమంబులకుఁ బరాయణం బైనయమ్మణి యమ్మహాభాగహస్త

---

1 పొత్తున మనఁగా. 2 వ్రతం బనుష్ఠింపం.

తలంబునకు వచ్చిన నాభామిని బభ్రువాహనునాననం బాలోకించి. 81

సీ. విజయుండు సచ్చునే వేదుఱులార యింద్రునిచేత నైన నీతనికి నొక్క
ప్రియము సేయంగఁ గోరియును నీకోలఁదియారయుబుద్ధి నీతండురణ మొనర్పఁ
దలఁచిన నివ్వీరుతలఁపు సిద్ధింపంగఁ జేయుటకును నింత సేయ వలసె
నాకుఁ గావున మోహనం బగుమాయాప్రయోగంబు నడపితి నుజ్జ్వలాత్మ

తే. నరుఁడు నారాయణుఁడు మహత్తరము సువ్వె, యితని తేజ మెవ్వరికిని నెట్లు దాని
నార్పవచ్చు మీవగ పెల్లఁ దీర్ప నిపుడ, యుత్థితుం డగు నీకౌరవోత్తముండు.

వ. మాయాప్రయోగంబ వేఱొండు గాదు నీకు మీతండ్రితోడ భండనంబు
సేయబుద్ధి పుట్టించితి నింతమాత్ర యని తత్ప్రదేశంబున నున్న యెల్ల జనంబులు
నుల్లంబుల నానందంబు నొందఁ బలికి యమ్మణిపూరపురపతికరతలంబున నమ్మణి
యిడి దీని నిమ్మహాత్మునిహృదయదేశంబు మోపు మనవుడు నతం డట్ల చేయుట
యుం బార్థుండు ప్రత్యుజ్జీవితుం డై. 83

తే. లేచి కూర్చుండి కలయంగఁ జూచి యెల్ల
సెరలకాంతియు దంతరుచియును బెరయ
నతిమనోహరముగఁ దనసుతునితోడ
మనుజనాయక కుశలమే యనుడు నతఁడు. 84

సీ. వినయ మారంగ నాతనిచరణంబుల కెఱఁగి భవత్పుణ్యవీక్షణమున
నఖిలంబుఁ గుశలంబ యనిన నిజ్జనముల మొగములయం దెల్ల వగపు దోఁచి
యచ్చెరువాటును హర్షంబుఁ గదిరెడు నిది యేమి సెప్పవే యెఱుఁగు దేని
నాచెప్పినట్ల రణంబున కేతెంచి తీపు చిత్రాంగద యేల వచ్చె

ఆ. నిచ్చటికి నులూపి [1]యేమిటి కిపుడు స
న్దెంచె ననుడు భక్తినిర్భరముగ
నతఁడు సాఁగి మ్రొక్కి హస్తముల్ మొగిచి య
య్యహితనూజుఁ జూపి యతనితోడ. 85

వ. అంతయు నిమ్మహానుభావ నడుగుం డనిన గాండీవి యాయింతివదనం బాలో
కించి కురువంశనిస్తారకా నీరాకకుం గారణం బేమి యిమ్మణిపూరపురనాథుని
దెస నావలన భవదీయచిత్తంబు ప్రసన్నం బయి యున్నయదియె యిన్నరపతి
యును నేనును జిత్రాంగదయును నీ కేమియు నపరాధంబు సేయము గదా
యనుటయు. 86

ఉలూపి యర్జునునితో వసువులకోపప్రసాదంబుల సెఱింగించుట.

సీ. అల్లన నవ్వుచు నయ్యింతి నతనితో నాథ నీయం దొకనాఁడు నెగ్గు
గలదె నాపుత్త్రునివలనఁ గీ డెక్కడి యది వినీతాత్మ చిత్రాంగదయును

1 యెటికిఁ జను దెంచె, ననుడు నతులభక్తి వినయగతుల.

గినియక విను మేను వినతోత్తమాంగ నై చెప్పెద నీసుతుచేత నీకు
నావహిల్లె నశుభ మాహవంబున నీవు గంగాతనూజు శిఖండినెపము
తే. గాఁగఁ దెగటార్చి తది పాతకంబు దాని, కనఘ నిష్కృతి సేయక తనువు విడిచి
తేని నరకవాసమునకుఁ బోవ వలయుఁ, గాన నిష్కృతి సేసితిఁ గడఁగి వచ్చి 87

వ. అది యెట్లంటేని నాకర్ణింపు మే నొక్కనాఁడు సఖీసమేతంబుగా సురనదీస్నానంబునకు వచ్చి యుండ వసువు లక్కడ కేతెంచి యింత నంత నొక్కరేవునం దోఁచి కృతస్నానులై నిజరూపంబున సన్నిహితయైన గంగాదేవితోడ గాండీవధరుండు శిఖండిం బురస్కరించికొని గాంగేయుం డేయ కుండం బరమసాయకంబుల నతనిం గూల్చె నట్లు కుత్సితజయార్జనం బొనర్చిన యయ్యర్జును నేము శాప సంతాపితుం జేయుద మని చెప్పిన నప్పరమానుభావయు దాని కొడంబడినపలుకు వలికె నంతయు విని తత్క్షణంబ. 88

సీ. అరిగి యేఁ దండ్రికి నత్తెఱం గంతయు నెఱిఁగించుటయు నతం డెసక మెసఁగ
భయమున రయమునఁ బఱతెంచి వసువులఁ బెక్కువిధంబులఁ బ్రియము పుట్టఁ
దెలిచి ప్రార్థించిన నలుక వోవిడిచి వా రతనితో విభు సమయం బొకండు
సేసెద మనిలోన వాసవిఁ దత్సూనుఁ డగుబభ్రువాహనుం డస్త్రవితతిఁ
ఆ. బఱపి కూల్చె నేనిఁ బాయు నక్కిల్బిషం, మనిన మగిడి వచ్చి యాభుజంగ
నాథుఁ డెల్లఁ జెప్పె నాకు నిప్పని దగ, నిట్లు దీర్చితిని సమిద్ధతేజ. 89

వ. తీర్చిన తెఱంగు నెఱింగించెద నని పలికి బభ్రువాహను నుపలక్షించి యిక్కుమారుండు నీతో సమరంబు సేయ నొల్లక నీకు నమస్కరించి మరలి మందిరంబునకుం బోవు చున్కి బుద్ధిం గని సమయకార్యంబునకు నిది యవసరం బని యూహించి రయంబున నితనికడకు వచ్చి రణంబు మీతండ్రికిఁ బ్రియంబును ధర్మంబు నని చెప్పి యితనిం బోరికిం బురికొల్పి యివ్వీరునియందు వసువులు సెప్పినవిధంబు గలుగునట్లుగా విక్రమవిశేషం బావహించితి. 90

క. అనినఁ బ్రియ మంది దేవీ, యనఘుం బగునీచరిత్ర మస్మత్కులవ
ర్ధనకారి యగుట యెప్పుడుఁ, [1]గనినది గాదె యని పలికె గాండీవి నృపా. 91

ఆ. పలికి సాదరముగ బభ్రువాహనుఁ జూచి, మానితాగమిష్యమాణచైత్ర
మాసపౌర్ణమాసి మహితాశ్వమేధకా, లంబు దానిదెసఁ దలంపు గలిగి 92

క. నీవును దల్లులు బంధుజ, నావళియుం బరిజనములు హస్తినగరికిం
రా వలయు ధర్మజునిసం, భావనముం బడయు [2]టొసఁగుఁ బరమశుభంబున్.

చ. అనవుడు నట్ల చేసెద సుదాత్తచరిత్ర పురంబు సొచ్చి యి
వ్వనితలు నీవు నావలనివత్సలతం [3]గొనియాడు చియ్యెడం
మన మలరంగ నిల్చి జనమాన్యునిఁ గా నను జేసి ప్రీతి నే
నసుపఁగ వచ్చి చేయు మనుయానము యజ్ఞతురంగరక్షకై. 94

1 గనిన యతియు యనుచుఁ బలికె. 2 దెసఁగు...సుఖంబున్. 3 గొనియాడుఁ దయ్యెడన్.

వ. అనుచుం బ్రణతుం డై బభ్రువాహనుండు ప్రార్థించినం బార్థుం డప్పార్థివుతో నేను దీక్షితుండ నగుట యెఱుంగవే నాకుం బురప్రవేశంబు సేయం జనదు పోయి వచ్చెద మీరును సుఖుల రయి యుండుం డనిన నట్ల కాక యని యతం డుచితప్రకారంబునం బూజించి యామంత్రణంబు సేయ నబ్భామలచేత నను జ్ఞాతుం డై యమ్మహాత్ముండు యజ్ఞాశ్వంబు ననుసరించె నదియు నిచ్ఛ నఖిల దేశంబులం బ్రవర్తిల్లె నట్టియెడ. 95

క. రాజగృహపురముకడ న, వ్వాజి యరుగు టెఱిఁగి యాహవమునకుఁ బిలిచెన్
రాజత్కీర్తిధనుం డగు, నాజిష్ణుని మేఘసంధి యను రాజధిపా. 96

వ. అట్టు లప్పురంబుపతి యగుజరాసంధపౌత్త్రుండు బాల్యంబునం దన్ను నెదిరి నెఱుంగమిం గవ్వడిం గయ్యంబునకుం బిలిచి పుచ్చి తోడన కల్పితరథారూఢుం డై వెడలి యవ్వాసవికి నడ్డపడి. 97

సీ. వనితలలోపలఁ జనియెదు చాడ్పున నివ్వాజిఁ గొని యించుకేని శంక
లేక పోయెదవు పో నీక యేఁ బట్టెద దీనిఁ గయ్యము సేసె దేనిఁ జేయు
మనుడు నవ్వుచు నతం డమ్మగధేశుతో విఘ్నకర్తల నేను వెరవుతోడ
మాన్పింతు వినుము నామనమునఁ గిన్క లే దది యెట్టు లనిన మదగ్రజుండు
తే. సామమునన కర్జము నీవు సక్కఁబెట్టి, కొండుగాని యెవ్వరియెడఁ గ్రూరవృత్తి
వలవ దని నాకుఁ జెప్పినవాఁడు గాన, యట్లు సేయుదు నీయిష్ట మాచరింపు.

అర్జునుండు జరాసంధపౌత్త్రునితో యుద్ధంబు సేసి యోడించుట.

చ. అనవుడు నేమియుం బలుక కానృపపుత్త్రుఁడు నిర్జరేంద్రపు
త్త్రునిపయి నుజ్జ్వలంబు లగుతూపుగముల్ వరఁగింప వాని నె
ల్ల నతఁడు శాతభల్లతతులం దునుమాడియు నొల్లఁ డయ్యెఁ ద
త్తను వొకబాణ మేనియును దాఁకఁగ నేయ నరేశ్వరోత్తమా. 99

వ. అగ్గాండీవిన్నృప యే మని చెప్పుదు. 100

క. తనమీఁద మగధుఁ డేయఁగ, జననాయక రథ్యములను సారథి నైనన్
గొనకొని నొప్పింపక యల్లన శరనికరంబు పైఁ గలయ నిగిడించెన్. 101

క. అవి బలహీనతగాఁ గొని, మద మేపారంగ నక్కుమారుఁడు లీలం
గదిసి బలునారసంబులు, తదంగమునఁ గ్రుచ్చె నతఁడు దాన నలిగియున్. 102

వ. ఆసహదేవుపుత్త్రుగాత్రంబు దాఁక కుండునట్లు గా శరంబులు నిగిడించి. 103

ఉ. సారథిఁ గూల్చి యశ్వములఁ జంపి రథంబుఁ బగిల్చి కేతువుం
జీరి శరాసనంబుఁ బొడిచేసిన నమ్మగధుండు ధీరతో
దారగతిన్ సముజ్జ్వలగదాభ్రమణంబున బాహు వొప్ప న
వీరవరేణ్యుపైఁ గవిసె విక్రమ మాకృతి దాల్చి పొల్చె నాన్. 104

వ. అట్లు గవియుటయు. 105

తే. అప్పుడును మత్సరంబున కతఁడు భాజ
నంబు గా కుండెఁ గాన యన్నరుఁడు వెడఁద
వాతియమ్ముల గద పలువ్రయ్యలై మ
హీతలంబునఁ దొరఁగంగ నేసె నధిప. 106

వ. అ ట్లేసిన. 107

సీ. నివ్వెఱపడిన యానృపనందనునితోడ నయ్యతిబలుఁడు మాయన్న యొకని
ప్రాణంబులకును దప్పకు మయ్య యని ¹యానతిచ్చినకతన నే నేయ కున్న
నీ వింతవడి పోర నిలువఁ జాలితి వను మది యట్టు లుండె రాజార్హమైన
ధర్మంబు వాటించి తాఁకితి నన్ను నింతియ చాలు నింక శాంతియ నరేంద్ర
తే. తగినయది యనిపల్కె నతండు నిజము, నట్ల కాకని యూహించి యమ్మహాత్ము
పాదపరిసరమున భక్తిఁ బ్రణతుఁడైన, గ్రుచ్చికౌఁగిటఁ జేర్చి యక్కురువిభుండు.

వ. వచ్చుచైత్రమాసంబునం బున్నమనాఁడు పాండవాగ్రజునశ్వమేధం బను
సంధించుటకై బంధులు నీవును రావలయు ననిన నవ్వసుమతీపతి యట్ల చేసెద
నని యత్యంతవినయంబున నవ్విజయుం బ్రియపూర్వకంబుగాఁ బూజించి
యామంత్రితుం జేసిన నాతండు ప్రీతుం డయి యభినందించి యమ్మగధపతిం
బురంబునకుం బోవం బనిచి యశ్వరత్నంబు ననుసరించె నదియును వంగపుండ్ర
మ్లేచ్ఛదేశంబులం జరియింప నయ్యైరాజులు సెనకినం దేజోధనుం డగు సాధనం
జయుండు జయించుచుఁ జన నత్తురంగంబు. 109

సీ. చేదిదేశంబు సొచ్చిన శిశుపాలునితనయుండు శరభుండు దనదుశుక్తి
పురము వెల్వడి యుద్ధపూర్వకంబుగఁ జేరి యమ్మహావీరున కర్చ లిచ్చె
నతని వీడ్కొల్పి యయ్యతులతేజుఁడుఘోటకము వెన్కఁజనుచుఁ దేంకణకిరాత
ముఖదేశనృపతులు ముట్టినఁ దగ గెల్చుగొనుచుఁ గ్రమంబునఁ గోసలులను
ఆ. గాశులను జయించెఁ గ్రమ్మఱ యత్తురంగము దశార్ణదేశగామి యయ్యె
జిష్ణుఁ డనుసరింపఁ జిత్రాంగదుం డని, నేసి యోడి పూజ సేసె నధిప. 110

వ. ఇట్లు దశార్ణపతి పార్థునిం బూజించి యాతనియాదరణంబు వడసి పోయెఁ బదం
పడి తురంగంబు నిషాదాధీశదేశంబునకుం జనిన నేకలవ్యనందనుండు పాక
శాసననందనుమీఁద నైషాదసేనాసమేతుం డై తోఁతెంచిన. 111

చ. అతనిబలంబుఁ గ్రూరవిశిఖార్చుల నేర్చిన బాహా²సారగ
ర్వితుఁ డగునన్నిషాదపతి వీఁక నెదుర్కొసినం గిరీటి యా
తతపటుబాణదీధితులఁ దన్మదసంతమసం బడంచె వాఁ
డతివినయంబునన్ వినతుఁ డై తగ నర్చితుఁ జేసె నాతనిన్. 112

---

1 యప్పగించినకతన నేఁ గినియకున్న. 2 గర్వప, ర్పితుఁ డగు.

వ. అయ్యేకలవ్యనందనుం దనవశంబు సేసికొని ధనంజయుండు హయంబు ననుగ
మించె నది మరలి మఱియును దక్షిణాభిముఖంబయి చని తిరుగఁ బౌండ్రాంధ్ర
ద్రవిళకేరళకర్ణాటదేశాధీశుల ననాయాసంబున వశగతులం గావించికొనియుఁ
గ్రమంబున సౌరాష్ట్రంబు సొచ్చి గోకర్ణసమీపంబునం బ్రవర్తించి పదంపడి.

సీ. ద్వారకానగరంబుచేరువ ఘోటక మరుగంగఁ బ్రీతు లై యదుకుమారు
లాలపుటాలంబు ననువున నయ్యింద్రనందనుఁ గని పూజనం బొనర్ప
నభినందనము సేసె నవ్వీరుఁ డపరాబ్ధితీరదేశంబులఁ దిరిగి పంచ
నదముపైఁ జని[1]మావు నరనాథ గాంధారదేశంబు సొచ్చి వర్తింప శకుని

తే. నందనుఁడు బాల్యకలితదుర్నయముపేర్మిఁ
దనదు సేనలఁ గూర్చి యుద్ధామగతిఁ గి
రీటిఁ దాఁకిన నతఁడు వారించి పాండ
వాగ్రజునియాజ్ఞ దెలుపంగ నంతఁ బోక. 114

క. పోదివినఁ గనుఁగవ వెడకెం, పొదవఁగఁ జతురంగముల శరోత్కరములఁ దాఁ
బొదివె విజయుఁ డవి వడియుం, జెదరియు సన్నంబు లైనఁ జిత్తములోనన్.

ఉ. మత్సర మెక్కఁగా సుబలుమన్మఁడు దుర్దమలీలఁ గిట్టి బీ
భత్సునిపై నిశాతశరపంక్తి నిగుడ్పఁ దదీయబాహుసం
పత్సముదీర్ణతం దనదుభావమునం గొనియాడి కౌంతేయున్
వత్సలుఁ డై నయన్నరుఁడు వానికి నిట్లనుఁ గౌరవోత్తమా 116

క. రాజులఁ జంపకు మని మా, రాజానతి యిచ్చె నుద్ధురత నే నని న
య్యోజ విడిచిన ట్లైనఁ బరాజితుఁ గా నన్ను నధ్వరాపతి దలఁచున్. 117

అర్జునుఁడు గాంధారదేశాధీశుతో యుద్ధంబు సేసి జయించుట.

ఉ. కావున నేఁ గడంగ విను కయ్యము నీ కిది యేల తమ్ముఁడా
నా వినియున్ వడిన్ శకునినందనుఁ డయ్యమరేంద్రనందనుం
దా విశిఖంబులం బొదివె దానికి [2]నవ్వుచు వానిశీర్షకం
బావిజయుండు బల్విడఁ దయమ్మున నేలఁ బడంగ నేసినన్. 118

వ. అచ్చిత్రము సూచి యచ్చోటం గలయట్టి. 119

క. ఎల్లజనులు నివ్వెరుం, దొల్లఁడు గా కుత్తమాంగ ముర్వి నిటుల వే
డొల్లఁగ నేయఁడె వలసినఁ, జెల్లం బో యితనికరుణ చెలువి ట్లున్నే. 120

వ. అనుచు నక్కుమారుం జేరి యతనితేరు మరల్చికొని పోవం బోవ. 121

తే. దురభిమానముపేర్మి నన్నరవరుండు
మరలి నరుమీఁద నడవ మున్ తెరలి చనిన

1 మాన్య నరనాథ. 2 నప్పుడు తచ్ఛిరస్త్రకం.

బలము గ్రమ్మఱి యయ్యెం ద్రుపట్టిఁ జుట్టు
బలసి శస్త్రాస్త్రచయములు వఱఁగఁ జేయ. 122

చ. అవి నిశితాస్త్రపంక్తిఁ దునుమాడి రయం బెసఁగంగఁ గప్పె నా
హవతల మంతయుం దలర నప్పటువిక్రమశాలి యమ్మహా
గ్రవిహరణంబునం గలఁగి కన్కనిఁ బాఱె బలంబు లక్కుమా
రవరునిఁ గాచికొంటకు ధరావర మంత్రులు వానితల్లియున్. 123

వ. అర్ఘ్యంబు గొని రయంబున శరణు శరణనుచు వచ్చిన నవ్వివ్వచ్ఛుండును
నవ్వెలంది నభినందించి మంత్రులకు మాననీయవచనంబులం బ్రియం బొనర్చి
యబ్బాలునితో సాంత్వనస్వరంబున ని ట్లనియె. 124

ఉ. నీ విట వచ్చి నాపయి ననింద్యపరాక్రమ రాక సూచి మ
ద్భావము ఖేద మొందుటయు ధర్మజుపం పిది రాజకోటి నే
నేవిధి నైనఁ జంప నని యెల్లజనంబు వినంగఁ జెప్పనే
కావున నీబలంబులన కాని నినుం దెగటార్ప కుండితిన్. 125

వ. విశేషించి గాంధారిధృతరాష్ట్రులం దలంచి నాకు నీదెస నిట్లు గావలసియుండె.

ఆ. అట్టు లగుటఁ జేసి యవనీశనందన, యింతప్రొద్దుఁ బోరి తింక శాంతిఁ
బొందు టొప్పు ధర్మపుత్త్రునితోడి పొం,దొప్పదయ్య నీకు నుదితశౌర్య. 127

వ. అని చెప్పి యాగామి యయిన చైత్రంబుపున్నమనాఁ డన్నరేంద్రచంద్రు నశ్వ
మేధయాగంబున కనురాగం బెసంగ రమ్మా యనియును బలికి యప్పాండవ
మధ్యముండు మేధ్యాశ్వంబు ననుసరింప నది కరిపురంబు దిక్కు మొగం బయి
మరుగం జొచ్చె నట్టియెడ నతండు వివిధదేశంబులం దిరిగినతెఱం గెల్లనుం
జారులచేత విని యజాతశత్రుం డప్పురుహూతపుత్త్రుం డశ్వరక్షణం బట్లు
ధర్మప్రకారంబున నిర్వహించుటకుం బ్రీతి వహించె నద్దివసంబు. 128

ఆ. మాఘమాసపౌర్ణమాసి రై యుండె నా,ధర్మనందనుండు పేర్మి వెలయ
నెలమి మిగులఁ బెద్దకొలువున నుండి త,మ్ముల సగౌరవముగఁ బిలువఁ బనిచి.

వ. అనిలనందను నాననం బాలోకించి 130

క. నీతమ్ముఁడు తురగముఁ గొని, యేతెంచుట వింటిఁ జైత్ర మింకఁ దడవు లే
దీతతి మునులను నృపసం,ఘాతంబును బిలువఁ బంపఁగా వలయుఁ దగన్. 131

వ. యాగశాలయు శిల్పిజనులం గొని కల్పింపుము తగువారలకు విడియం దగియెడు
వివిధగృహంబుల నొనరింపు మని పనిచిన తండు. 132

ఆ. యజ్ఞవాటమును జనాధిపులకు ముని, వ్రాతములకు విడియ వలయునట్టి
మందిరములుఁ గనకమణిమయంబులుగా నొ,నర్చెఁ దజ్ఞమగుజనంబు పొగడ.

క. ధరణీసురులను బనిచెను, ధర నెందును దిరిగి మునుల ధాత్రీశుల న
ధ్వరమునకుఁ బిలువ్రఁ దని యమ్మరుత్సుతుఁడు వారుఁ జని సముచితభక్తిన్.

చ. పిలిచిన రాజులున్ మునులుఁ బ్రీతి యెలర్ప బలోత్కరంబు శి
ష్యులుఁ దమతోడ రా మనము లువ్విళు లూరఁగ యజ్ఞవర్తనం
బులుఁ గనుఁగొంటకై సకల భూవలయంబునఁ గల్గునట్టి వా
రలు సనుదెంచిన న్గురుధరాపతి చిత్తము వేడ్క నూనఁగన్. 135

క. ఎదురుకొని విడుఁబట్లకు, ముద మారఁగఁ దాన యనిచి మొక్కలములు నిం
పాదవించునట్టివియుఁగాఁ, బదార్థములు [1]ప్రజదలమునఁ బాటించి తగన్. 136

క. భోజనశయనాసనములు, రాజిల్లెడునట్లు గాఁగ రాజుల కెల్లం
దేజోధనుఁ డా ధర్మతనూజుం డిడఁ బనుచు జనవినుతసుచరిత్రా. 137

చ. మునులకు నెల్లఁ గందములు మూలములున్ ఫలకోట్లునుం బ్రియం
బొనరఁగఁ దాన పోయి మధురోక్తులతోడ సమర్పణంబు సే
యు నిటుల సంవిధానము లనూనము లై విలసిల్లఁ జేయు న
య్యనిమిషనాథవైభవుఁ డహంకృతివర్జనసంస్తుతంబుగన్. 138

తే. యజ్ఞవాటంబుఁ దక్కటియాలయములు
లలితభంగి రమ్యములు సలక్షణములుఁ
గా నొనర్చిన శిల్పినికాయమునకుఁ
బసదనం బిచ్చె సంతసం బెసఁక మెసఁగ. 139

సీ. పాండవాగ్రజుఁ డట్లు పవననందనుఁ బంచి యజ్ఞశాలాకరణాదు లైన
కృత్యముల్ నడపుటఁ గృష్ణుండు గనుఁగొనికడుఁ బ్రీతిఁ బొందె నాగతనృపాలు
రచ్చెరు వొంది రయ్యమృతాంశువంశనిస్తారకుం డర్థిమైఁ దేరఁ బనుప
ననవద్యపశువుల సఖిలజాతులవానిఁ గొని వచ్చి రత్యంతకుశలపరిజ

ఆ. నంబు లన్నపర్వతంబులు నాజ్యవాహినులుఁ గల్గి విప్రజనపరంప
రలు భుజించు పేర్మియొలసి యాగారంభసమయ మద్భుతప్రజనకమయ్యె. 140

క. విను లక్షభూసురులు గుడిచిన నొకమరి మ్రోయు భేరి సెలఁగుచు నుండున్
జననాయక యెప్పుడు నే, మని చెప్పుదు నశ్వమేధయజ్ఞవిభూతిన్. 141

చ. శరధిపరీతభూమిఁ గల సర్వజనంబును దోఁచె నమ్మహా
ధ్వరమున భూపతుల్ మకుటపంక్తులు భూషణరాజిఁ జక్కఁగాఁ
బొరిఁ బొరిఁ ద్రోచికొంచు మదిఁ బొంపిరి వోయెడు వేడుకం బనుల్
దొరవులు లావులున్ మెఱయ వేయువిధంబులఁ జేయు టొప్పఁగన్. 142

సీ. కలయంగఁ రాజులఁ గనుఁగొని ధర్మనందనుఁడు భీమునిఁ బిల్చి మనుజపతుల
కెల్లను వే పూజ లిమ్మన్న నమ్మరుత్తనయుండు దగఁ దనతమ్ముదోయి

1 పసదనములఁ.

నెలమిఁ గూర్చికొని మహీశుల సబహుమానంబునఁ బూజించె నలిననాభుఁ
డప్పుడ సీరిసాత్యకిముఖయాదవసహితంబు గాఁగఁ బ్రసన్నవదన
తే. కమల మొప్పంగఁ బాండవాగ్రజునికడకు
వచ్చుడును బ్రియ మలర నవ్వసుమతీశుఁ
డాబలుండును నతఁడును నాదిగా స
మస్తయాదవులకు నధికార్చ లిచ్చె 143

వ. నారాయణుండు నరునిం బ్రసంగించి పాండవాగ్రజు మొగంబు గనుంగొని ద్వారవతి నుండి యాప్తుండును విచక్షణుండును నగువాఁ డొక్కరుండు వచ్చె నివ్వచ్చుం దప్పురంబుపరిసరంబునఁ బోవం జూచితి ననియె వివిధసంగరంబులం దదంగంబు కృశంబై యున్నయది యనియుం జెప్పె నప్పార్థుండు నేరువకు నరుగుదెంచెం గాలోచితక్రియాకలాపంబునకుం దొడంగు మనవుడు నప్పుడమితేఁ డప్పురుషోత్తమునితోడ. 144

క. నీపంపునఁ బోవుట ను, ద్దీపితబలశౌర్యధైర్యతేజోయుతుఁ డై
యాపార్థుఁడు యోగక్షే, మోపేతుం డయ్యె నడపు ముచితంపుఁబనుల్. 145

కృష్ణుఁడు ధర్మజునితో నర్జునుసందేశంబు సెప్పుట.

వ. అనిన నవ్వారిజనాభుండు ద్వారకనుండి వచ్చినవాఁ డగ్గాండీవి దనతోడం జెప్పె నని చెప్పినమాటలతెఱం గాకర్ణింపుము. 146

ఆ. నాదు విన్నపముగ నరనాథునకు విన్న,వింపు రాజులెల్ల వేడ్కతోడ
జన్నమునకు వచ్చుచున్నారు ము న్నెట్టి,వార లైనఁ బూజవలయు ననుము.

వ. విశేషించి మదీయపుత్త్రుండు. 148

క. మణిపూరపురాధీశుఁడు, గుణగణవిభ్రాజితుండు గురుహితుఁడు విచ
క్షణపరుఁడు బభ్రువాహనుఁ, డణుమాత్రముఁ గీడు లేనియట్టిం డెందున్. 149

క. మీచరణసరసిజంబులు, సూచుటకై రాక దనకు సువ్రతముగ మున్
వేచి యునికి వచ్చుఁ గృపా,[1]గోచర మగు చేఁతకుం దగును మీ కనుమీ. 150

వ. అని చెప్పె ననిన విని యవ్వాక్యంబు లభినందించి ధర్మనందనుండు గోవిందునితోడ. 151

సీ. ఏ వింటి విజయుఁ డనేకయుద్ధంబుల నలజడి వడుట య ట్లతఁడు నాఁడు
నక్కట ద్రోణభీష్మాదులతోడియెక్కుడుఁబోర నిడుమలఁ బడియె నేఁడు
ని త్తెఱంగునఁ బడియెడు నాకుఁగా నిన్నిపాటులు వడు నె య్యప్పరమసౌఖ్య
యోగ్యదేహుండు ని[2]న్నొక్కటి నడిగెద నతనిమేను సులక్షణాన్వితంబు
తే. నామదికి నెక్క నీవు గన్గొఱపి కన్న, యట్టికీడు తదీయంబు లైనయవయ
వముల నెందేనిఁ గలిగెనే యనితదుగ్ఖ,భాగియగుటకు మూల మై పద్మనాభ.

క. తెలుపఁ దగు నేనిఁ గరుణం, దెలుపుము నా కనుడు వాసుదేవుఁడు నీకుం

1 గోచరుఁడుగఁ జేఁతకుం. 2. న్నొకటి నేఁ వేఁడెద.

దెలుపుటయుఁ గృత్యమే విను, తెలిపెదఁ గలమాత్ర వసుమతీవరముఖ్యా.

తే. సర్వగాత్రంబులందును సవ్యసాచి
కధికశుభలక్షణంబుల యతిశయిల్లుఁ
దనువుమాత్రకు నించుక ధరణినాథ
యెక్కుడై యుండుఁ బిఱుదొడ లిదియ కొఱఁత. 154

క. అలజల్లు దీనివలనం, గలిగెడునో కాని తక్కు గలుగ దరిష్టం
బలఘుశుభలక్షణాన్విత, విలసితతనుఁ డైనగాండివికి నెయ్యెడలన్. 155

వ. అట్లున్న రూపు సెప్పినవెన్నునివచనంబులు విని యవ్వసుంధరావల్లభుం డతని
యాననం బాలోకించి యది యట్ల కాక యని పలికె నప్పుడు పాంచాలి పద్మ
నాభుం బ్రీతిస్మితం బగుచూడ్కి నాలోకించిన నాలోకనాథుం డది యర్జున
విషయం [1]బైనప్రీణనంబు తెఱం గగుట యెఱింగికొనియె నట్టియెడ భీమా
దులును యాదవకుమారులును నక్కిరీటిగుణంబు లగ్గించుచు నాప్రొద్దున కది
య గోష్ఠిగ సల్లాపంబు సేయు చుండ నగ్గాండీవిపాలనుండి కాలరి సనుదెంచి.

సీ. పాండవాగ్రజునకుఁ బ్రణతి యొనర్చి యివ్వచ్చుఁ డిప్పురి సేర వచ్చె నెల్లి
వచ్చు మీశ్రీపాదవనజంబులకు మ్రొక్క ననవుడు హర్షాశ్రు లడరఁ బులకి
తాంగుఁ డై వానికి నన్నరేంద్రుఁడు పసదన మాభరణవస్త్రకనకములు స
మగ్రంబుగా నిచ్చె నందఱు నానందరసమునఁ దేలి యారాత్రి పార్థుఁ

ఆ. జూచువేడ్క నూనుచును వేగు టెప్పుడో
యనుచు నుండ [2]నుదయ మయ్యె నినుఁడు
క్రీడి సమయవిహితకృత్యముల్ సలిపి హ
యంబు మున్ను గాఁగ నరుగు దెంచె. 157

వ. అప్పుడు. 158

అర్జునుఁడు యజ్ఞాశ్వంబుతోడ హస్తిపురంబునకు వచ్చుట.

క. విను మింద్రతురగసమఖే,లనమున నవ్వాజి జనములకు నెల్లను లో
చనపర్వ మయ్యె వారివ,దనముల సంతోషమధురతరభాషణముల్. 159

సీ. కలయంగ నిట్లని చెలఁగె నిగ్గాండీవి దక్క నిమ్మాడ్కి నొండొక్కరునకు
నశ్వంబు దనయిచ్చ నఖిలదేశములకు నరుగంగ ధరణీశు లచట నచట
బలములతో వచ్చి బలసి తదీయరోధం బాచరింపఁ దృణంబు గాఁగఁ
గొని లీలమై గెల్చు గొనుచోట్ల నుగ్రత వాటింప కగ్రజుపలుక యెట్టి

తే. దశల నైనను బాటించి తా నొకండ, ననుతలం పెప్డు నుల్లంబునందు లేక
తనువు గవుసెనఁ బెట్టి పుచ్చినవిధమున, [3]నరుగుదేవచ్చునేయిది యక్కజంబు.

1 బైన ప్రణయంబు తెఱం; మైన ప్రియంబు తెఱం. 2 నుదితుఁ డయ్యె నినుఁడు. 3 నరు
గుదెంచుట యిది గడు నక్కజంబు.

క. సగరాదులఁ జెప్ప వినమె, మగఁటిమియును బలము నిట్లమానుషభంగిన్
నెగడునె యింకను బుట్టరు, జగతిని గాండీవితోడ సరి వచ్చుమగల్. 161

క. మానుషము దైవమును సరి, నే నే నని కార్యసిద్ధి నెలయింపఁగ ని
త్యానందుఁ డయ్యె ధర్మజుఁ, డీనిర్మలభాగ్యమహిమ యేరికిఁ గలదే. 162

క. విను మట్లు సెలంగఁగ ఘూ, ర్ణనమొందినయర్ణవం బనఁగఁ బొం గారెన్
జననికురుంబం బాపెం, పనఘా చూడ వినఁ బడయ మఖిలజగములన్. 163

వ. మఱియును. 164

సీ. నృపు లోహటింప జంత్రపుమీను నేసి చేకొనియెఁ బాంచాలునికూఁతు నితఁడె
సురసేనతోఁ బురందరు గెల్చి భుజగర్వ మేపార ఖాండవం బేర్చె నితఁడె
యెక్కటిబవరాన నీశాను మెప్పించి పాశుపతాస్త్రంబుఁ బడసె నితఁడె
యొంటిమై భీష్మాదియోధుల కురుపతిధృతిఁ బాపి గోవులఁ దెచ్చె నితఁడె
తే. ప్రతినసేసి విషమసమరమునఁ బ్రొద్దు
గ్రుంక నీ కాఁగి సైంధవుఁ గూల్చె నితఁడె
యనుచు సందడి గాఁ గ్రమ్మి యట్టు లెత్తి
చూచె జనలోక మాసవ్యసాచిఁ బ్రీతి. 165

క. ఆవాక్యము లెల్ల వినుచు, భావ మలర నర్జునుండు భాసుర మగున
మ్మా వగ్రేసరముగ యజ్ఞావాసంబునకు వచ్చె నంచితలీలన్. 166

వ. అట్టియెడ ధర్మనందనుండు భీమాదులును గృష్ణుండును బలదేవప్రభృతులును ధృతరాష్ట్రుం బురస్కరించికొనుచు నప్పార్థు నెదుర్కొని రతండు వారల నెల్ల సముచితాచారసంప్రీతులం గావించి గాంధారిని గుంతినిం గాంచి యీఁతకాఁడు తీరంబు గనినచందంబు నొంది యందఱు నభినందించుచుం బొదివికొని యుండ నొక్కరమ్యప్రదేశంబున నుండె నాసమయంబున. 167

సీ. బభ్రువాహనుఁడు వైభవ మొప్పఁ జిత్రాంగ
దయు నులూపియుఁ బ్రమదంబుతోడఁ
దోడ రా ధర్మపుత్త్రునిమందిరమునకు
నరుగుదెంచుటయు నక్కురువరేణ్యుఁ
డును దమ్ములును గృష్ణుఁడును బలభద్రాది
యాదవులును బ్రీతు లై తదీయ
సందర్శనము నర్హసత్కారచరితార్థ
ముగఁ జేసి రతఁడును దగినవిధుల
తే. నందఱకుఁ బ్రియ మొనరించి యాంబికేయు
నతనిభార్యను గని నమస్కృతు లొనర్చి

గొంతిఁ గాంచి యాయనుయదుగులకు నెఱఁగి
[1]పలు దెఱఁగుదీవనలును గౌఁగిలియుఁ బడసి. 168

వ. ధర్మపుత్త్రుం గొలిచి కూర్చుండ నతని కతండును ననుజులును వేర్వేఱ సర్వ రత్నరాజివిరాజితంబు లగుభూషణంబులును బరమాంబరములును నొసంగిరి సీరపాణిశౌరిప్రభృతులు ప్రభూతాభరణంబులను భాసురవాసోవిశేషంబులను నతని నర్పించి రయ్యవసరంబున. 169

సీ. చిత్రాంగదయు నాగపుత్త్రియుఁ దొలితొలిగాంధారిఁ గని గొంతిఁ గాంచి రెలమి
దీవించి గాఢసంభావనఁ గౌఁగిటఁ జేర్చి యద్దేవి రత్నార్చు లెసఁగు
తొడవుల నర్పించె ద్రోవదియును సుభద్రయు వారు దమ్ముచితప్రకార
మునఁ గన్న నమ్మెయి వినుతపూజనముల నతులసమ్మోదము నావహించి

ఆ. యోగ్యపీఠములను నునిచి తత్సల్లాప,సౌఖ్య మొంది రట్టు సకలవర్ణ
నముల నశ్వమేధసముచితక్రమం బుదా,త్తాభిరామ మయ్యె నధిపముఖ్య. 170

వ. పదంపడి యర్వాదివసంబు సంప్రాప్తం బగుటయు సాత్యవతేయమునిపతి కురు పతిపాలికిం జనుదెంచి నేఁడు యజనంబునకుం దొడంగుము యాజ్ఞికులు శుభ ముహూర్తం బాసన్నం బయ్యె నను చున్న వారు నీమఖంబు మహనీయంబునీవు మహాధనవంతుండ వైతి దక్షిణలు ముమ్మడుంగులుగా నిడి మూఁడుమఖంబుల ఫలంబు నొందు మశ్వమేధావభృథంబు పరమపావనంబు సమస్తదురితపరి హరణనిపుణంబు నీకు భారతరణకృతజ్ఞాతివధంబువలనిపాతకం బను మెరమెరమనం బునం గలిగియుండు నట్టివియెల్లను దీన [2]నిస్తుషంబు లగు సమస్తశుభంబులు నావహిల్లునని యాజ్ఞాపనంబు సేయుటయుఁ బ్రాజ్ఞపరుం డై నయాభూవరుండు.

ధర్మరాజశ్వమేధయాగంబు సుప్రయోగంబుగాఁ జేయుట.

క. ప్రయతుం డై హయమేధ,క్రియాకలాపంబునకుఁ బ్రకీర్ణముగాఁ జొ
చ్చి యుదాత్తభంగి జనమే,జయభూవర నడపె గాఢ సంప్రీతి మెయిన్. 172

క. క్రమయుక్తముయుక్తముఁగా, నమలగుణప్రతిము లైనయాజ్ఞికులు క్రియా
సముదయము నడపఁగా స్ఖలితము లే కపహుతము సొరక తత్క్రతు వొప్పెన్.

చ. అవహితు లై ప్రవర్గ్యము బుధాభినుతంబుగఁ జేసి ఋత్విజుల్
సవనము లుక్తమార్గము ప్రశంసకు నెక్క నయించి వేదవా
క్యవిహితవృత్తిమై నభినవాభ్యుదయం బొనరించి రర్థి మా
ధవుఁ గొనియాటలం దమకృతంబులకుం మెఱుఁ గిడ్డయట్లుగన్. 174

వ. అట్టియెడ. 175

సీ. [3]వివిధభోజ్యపదార్థవిభవంబు వలనను సంతృప్తిఁ బొందక చనునరుండు
ధనధాన్యవస్త్రసంతతిలబ్ధి దారిద్ర్య మపనయింపక యేఁగునట్టివాఁడు
గోరి యెయ్యది యైన గారవ మెసఁగంగఁ బడయక రిత్తవోయెడుమనుష్యుఁ

1 పలుదెఱఁగు దీవనయు. 2 నిశ్శేషం బగుసమస్త. 2 సారాన్నముల మనోహారిపానములను.

డెద్దియేనియు దుఃఖ మెలసినఁ జనుదెంచి యది నిస్తరింపక యరుగునతఁడు
తే. మందునకు వెదకినను లేఁ డంద మొంద,నరసి కుడుపుఁడు కట్టుఁ డిచ్ఛానురూప
వస్తువులు గైకొనుఁడు దురవస్థ దెలిపి,పాపికొనుఁ డని భీముండు వలుకు చుండి.
ఉ. ఆయతులాధ్వరంబున వ్రతాభిరతత్వము లేనివాఁ డుపా
ధ్యాయుఁడు గానివాఁడు నిగమాంగకషట్కము లేనివాఁడు లేఁ
డేయెడఁ జూచినఁ సభ నరేశ్వర యట్టిసదస్యు లమ్మరు
న్నాయకుకొల్వుదివ్యమునినాథులు దక్కఁగఁ గల్గ రెచ్చటన్. 177
వ. అట్లుం గాక. 178
సీ. కనుఁగొనుకౌతుకంబునఁ గూడి చనుదెంచి దివ్యమునీంద్రు లతిప్రియమున
నభినందనము సేయ నఖిలగంధర్వులు నానందనము లగుగానములను
నప్సరఃస్త్రీలు హృద్యములై నన్నృత్యవిశేషంబులను నుల్లసిల్లు చుండ
సిద్ధవిప్రజనంబు సేసలు సల్లుచు బహువిధాశీర్వాదపరతఁ బరఁగ
తే. [1]నాద్యులై పేరు గలుగుపదార్వు రవని
వరులయాగంబులకు సరి వచ్చు మిగులుఁ
గాని యిది వట్రపడ దనఁ గా వెలుంగు
ధర్మతనయుని యశ్వమేధమ్ము నరేంద్ర. 179
వ. పసిఁడియిట్టికలం జతుశ్చిత్యంబై నష్టాదశక రాత్మకంబును గరుడాకృతియును గా
యజనం బొనర్చి మహనీయం బై యొప్పు చుండు యూపక్రియాసమయంబున
ఖాదిరంబు లాఱును బైల్వంబు లాఱును బాలాశంబు లాఱును దేవదారు
మయంబులు రెండును శ్లేష్మాత్మకతరుకల్పితం బొకండును గా నిరువదియొక్క
యూపంబులు దక్కను శోభనార్థంబుగా ననేక కాంచనయూపసంచయంబును
శాస్త్రోక్త ప్రకారంబున యాజకులు నిలిపి వానియందు. 180
క. నలుగాలివానిఁ బక్షుల, జలచరముల విధియుతముగ సంయోజింపం
బొలిచెం బశువులు మున్నూ,అలఘుయశోమహిత యమ్మహాయజనమునన్. 181
క. వరయూపసుయోజిత మగు, తురంగమము చుట్టుఁ బశుతతుల నిల్చిన సుం
దరభావము దక్షమఖ, స్ఫురణం బిట్టి దని చూపు పోలిక మెఱసెన్. 182
తే. ఆగమోక్తంబు దర్శనీయంబు నైన,యాసుతంత్రంబు నొనరించుయాజకోత్త
మావలికిఁ దా నలంకార మై పరాశ,రాత్మజునిశిష్యకోటి యొప్పారె నధిప.

ధర్మరాజు వ్యాసునకు యజ్ఞదక్షిణగాఁ దనరాజ్యం బంతయు నిచ్చుట.

వ. సర్వపశు [2]శ్రపణంబు లాచరించి ఋత్విగ్గణంబు లశ్వాలంభసమయంబున
యాజ్ఞసేని సన్నిహితం జేసి యశ్వంబునవయవంబుల మాంసంబు లయ్యైదేవత
లకు నాహుతు లిడునప్పు డమ్మహాదేవి నిజహస్తంబునం జేయం దగియెడు

1 నాద్యు లై. 2. విశసనంబు లాచరించి.

హాంతంబులు సేయించిరి తదనంతరంబ యశ్వవపాహోమంబునం బరఁగు గంధం బాఘ్రాణించి ధర్మనందనుండు దమ్ములుం దానును బరమానందంబునం బొందె శేషించినయశ్వావయవంబు లర్హప్రకారంబున యాజకులు వేల్చి రిట్లు సాత్యవతేయుండు యుధిష్ఠిరునశ్వమేధం బఖిలలోకహితంబుగా నిర్వహించి యాతనిగుఱించి యుదాత్తనాదం బెసంగ నాశీర్వాదంబు సేసె సమస్తదేవ మునులును దీవన లిచ్చి రప్పుడు కౌరవవంశపావనుం డగు భూవరుండు. 184

తే. అలఘుభక్తిసదస్యుల కెలమి యొసఁగ, మెసఁగఁ గోటివేల్ నిష్కములిచ్చి తనదు వసుధ యంతయు నొసఁగె దివ్యప్రబోధ,ఘనత నొప్పువేదవ్యాసమునివరునకు.

క. విను ఋత్విగాఢ్యుఁ డగున, మ్మునిపతి యట్లు కురువంశముఖ్యుఁ డొసఁగ మే దిని సంప్రమోదమునఁ గై, కొని యి ట్లను నానరేంద్రకుంజరుతోడన్. 186

ఆ. జగతి ఋత్విగర్థముగ నిచ్చి తేము వి, ప్రస్వభావకలనఁ బసిఁడిఁ గొనఁగఁ గోరెదము కరంబు గారవంబున బ్రాహ్మ,ణాభిలషితదాయి వగుట మేలు. 187

వ. అని వెండియు. 188

క. ఇలకు వెలగా హిరణ్యం, బలఘుమతీ మాకు నొసఁగు మనుటయు ధరణీ శులు వినఁగా నప్పారవ, కులపతి యావేదరశుకున కిట్లనియెన్. 189

ఆ. అశ్వమేధమునకు నార్యులు దక్షిణ, ధరణి యండ్రు గాన నరునిచేత విజిత యైనధరణి ప్రజనితప్రీతిమై, ఋత్విగర్చనముగ నిచ్చినాఁడ. 190

వ. అని మఱియును. 191

చ. వనమున కేఁగి యందు సుఖవాసత నుండఁ గలాఁడఁ గాక యే ననఘవిచార బ్రహ్మధన మక్కట కొందునె యన్నఁ బ్రీతిమై ననుజులు యాజ్ఞసేనియును నట్టిద యాపని యొండు సెప్ప కుం డనుటయు హర్షబాష్పపులకాంకురముల్ ధరియించి రందఱున్. 192

వ. అప్పుడు. 193

తే. దివ్యవాణి గీర్తించెఁ గౌరవ్యవరుని
నఖిలజనములుఁ బ్రస్తుతిముఖరు లైరి
తాన్పుఁ బొగడి వేదవ్యాసుఁ డానరేంద్ర
చంద్రునకు నిట్టు లను విప్రచయము వినఁగ. 194

క. ఏ మమ్మెద మనినఁ బృథివి, యోమనుజాధీశ కొనుట యొప్పెదు తెరు విం దేమియును నొగ్గు లే దీ, భూమిసురులకోర్కి దీర్చి పుచ్చుము ప్రీతిన్. 195

క. అని పలికినఁ గృష్ణుం డి,మ్మునినాయకుపనుపు సేయుము నరేశ్వర నీ వని చెప్పిన నొడఁ బడి తన, యనుజులతో నట్ల కాక యని యతఁ డర్థిన్. 196

తే. కోటికోటులు మాడలు గుప్పవోసి, ధరణివెల యని చెప్పి యప్పరమసంయ మాధిపతికి సమర్పించె నతఁడు ఋత్వి, గావళికిఁ బంచిపెట్టె నయ్యతులధనము.

వ. మఱియును. 198

తే. అతులకనకమయము లైనయజ్ఞవాట, వేదికాయూపతోరణవివిధభాండ
దండశయ్యాసనాద్యుల ధరణినాథుఁ, డొసఁగె విప్రచయంబుల కుల్ల మలర.

తే. అట్లు విప్రుల కిచ్చి యనంతరంబ
రాజులకు వైశ్యులకు శూద్రరాజి కన్య
జాతులకు మ్లేచ్ఛులకును బ్రభూతధనము
ద్రవ్వి తండంబు లిచ్చె నాధరణివిభుఁడు. 200

క. ఇమ్మెయి సకలజనులు హే,మమ్మునఁ బరితృప్తులై యమంద ప్రమో
దమ్మునఁ దేలుచు నిజవా,సమ్ములకుం జని రజాతశత్రుఁ బొగడుచున్. 201

క. రెండవమరుత్తుఁడై య,ప్పాండవముఖ్యుండు సేయుపరమవితరణం
బొండొకయెడఁ గల్గునె యెన్నండును జూడ విన సజ్జనస్తుతచరితా. 202

క. తనయంశ మైనకనకము, వినుకుంతీదేవి కిచ్చె వేదవ్యాసుం
డనఘా యది యంతయు న,వ్వినుతచరిత ధర్మకృతుల వినియోగించెన్. 203

తే. సకలబాంధవభూపతిసంయుతముగ, నానరేశ్వరుఁ డవభృథస్నానపూత
గాత్రుఁడై చిత్తగతసర్వకల్మషములఁ, బాచి నిర్జితస్వర్గత్వభాసి యయ్యె. 204

వ. అట్లొప్పి యప్పుడమిఱేఁడు పరాశరనందనుచరణారవిందంబులు దనవెడందనొ
సలు సోఁకఁ జాఁగి మ్రొక్కి యక్కులపతిం బెక్కుభంగులం బ్రస్తుతించి యా
మంత్రితుం జేసిన నామునిశ్రేష్ఠుండు శిష్యసంఘసహితంగా నంతర్ధానంబు
నేసె నట్టియెడ. 205

ధర్మజుఁడు యజ్ఞంబునకు వచ్చిన రాజుల నెల్ల సత్కరించి పంపుట.

క. అనుజులు నఖిలనృపాలురుఁ, దనుఁ బరివేష్టింప నొప్పెఁ దారలలోనం
బెనుపొందు చంద్రుగతి నమ్మనుజాధీశ్వరుఁడు గురుకుమారప్రవరా. 206

తే. క్రతువుఁ జూడ నేతెంచినరాజవరుల, కందఱకు మణిభూషణహస్తివాజి
వారకాంతాచయముల నవ్వసుమతీశుఁ,డొసఁగె ధనదునికైవడి నెసకమెసఁగ.

ఆ. బభ్రువాహనునకుఁ బరమవిశేషంబు, మెఱయ గారవించి మేలివస్తు
కోటు లొసఁగి ప్రీతిఁ గూరినమనముతో, నతని దత్పురమునఁ కరుగఁబనిచె. 208

క. చిత్రాంగదయు నులూపియు, వృత్రారితనూజుపాల విభవమహిత లై
గోత్రావర నిలువఁగ నద్ధాత్రీశుఁడు ననిచె సమ్మదం బెలరారన్. 209

తే. మున్న చను దెంచి ప్రీతిమై నున్నయట్టి
దుశ్శలకుఁ బెంపు గలుగఁ దత్పుత్రపుత్త్రు
సింధుదేశంబునకు నభిషిక్తుఁ జేసె
దోహలమున నజాతశత్రుఁడు నరేంద్ర. 210

క. తమతమదేశంబుల భూ, రమణుల నెల్లను విభక్తరాజ్యులు గా నె
[1]య్యము నెఱయ నిలిపెఁ బాండు, కుమారమణు పెద్దకొడుకు గౌరవముఖ్యా.

వ. ఇత్తెఱంగున నెల్లరాజులయుల్లంబులు ప్రమదంబునం బొందం జేసి వీడుకొలిపి
కృష్ణునకు నత్యుత్తమవస్తువిస్తారమహోదారం బగునుపహారం బిచ్చి దేవోపచా
రంబుల నారాధించి కృతార్థత్వంబు నొంది యప్పార్థివోత్తముండు బలభద్రు
నకు భక్తియుక్తంబును వివిధరత్నవిరాజితంబును నగుపూజావిశేషంబునం
బరమసంతోషం బావహించి సాత్యకిప్రభృతియాదవలోకంబున కతిలోకంబుల
గునానావిధపదార్థంబు లొసంగి యయ్యందఱుం దనచేత నుచితప్రకారంబుల
నామంత్రితులై ద్వారకానగరంబున కరుగం దాను మఱియు ననేకదేశాగతు
లైనజనంబుల నన్నపానంబులం గనకవస్త్రాదిదానంబుల ననురక్తులం గావించి
మహారావంబుల దిశలు పిక్కటిల్లం జెలంగుమంగళతూర్యంబులు మొరయం
బుణ్యపాఠకరవంబులు నానందగానంబులు వినుచు మందిరంబునకుఁ జను
దెంచె నని చెప్పిన వైశంపాయనునకు జనమేజయుం డిట్లనియె. 212

ఆ. అనఘ మత్పితామహునియశ్వమేధయా,గంబుసమయమునఁ గరంబు విస్మ
యంబుఁ జేయఁ జాలునట్టిది యే మేని, గలిగె నేని వినఁగ వలతుఁ జెపుమ.

వ. అని యడిగిన యమ్మహీనాయకునకు వైశంపాయనుం డిట్లనియె. 214

క. అమ్మెయిఁ బ్రభూతధనలా,భమ్మున భూమిఁ గలయట్టిబ్రాహ్మణు లెల్లన్
సమ్మద మొందఁగ హయమే,ధ మ్ముజ్జ్వలభంగి నొప్పెఁ దత్సమయమునన్.

తే. అఖిలజనములు నచ్చెరువంద ధర్మ,నందనునిమానసమున నానంద మొలయ
నతనిపై మకరందధారాభిశోభి, కుసుమవర్షంబు పెల్లుగఁ గురిసె నధిప. 216

వ. అట్టియెడ. 217

సక్తుప్రస్థచరిత్రంబు నకులంబు బ్రాహ్మణులకుం జెప్పుట.

సీ. ఒక్కబిలంబుననుండి వెల్వడి యొక్కనకులంబు విప్రజనంబునడుమ
నిలిచి సక్తుప్రస్థునలఘుధర్మంబు నేమియుఁ బోల దీయశ్వమేధ మనిన
నవ్విప్రు లతివిస్మయం బంది యమ్మంగిఁ గనుఁగొని మంత్రవర్తనముఁ దంత్ర
గమనికయును వివిధములైనదానవిధులు బహుళత్యాగములును లోక

తే. సంస్తుతము లయ్యె భక్తియు శ్రద్ధయును బ్రి
యంబు వినయంబు సురమునిహర్షమావ
హిల్లఁ జేసె నీ వేమిట నిమ్మహాధ్వ
రంబుఁ గీడంటి చెప్పుము ప్రస్ఫుటముగ. 218

వ. అనుటయు నన్నకులంబు వారల కిట్లనియె. 219

1 య్యమున నిలిపెఁ బాండుతన్మా, రమణుని పెద్దకొడుకు కురురాజప్రవరా.

సీ. వినుఁడు ధర్మక్షేత్ర మన రూఢ మైనకు
రుక్షేత్రమునయందు రోషకామ
విరహితుం డొకమహాద్విజుఁ డుంఛవృత్తిమై
నుండు భార్యయుఁ దనయుండు నతని
పత్నియు సహచరభావంబు నొంది వ
ర్తింతు రట్టులు తపశ్శ్రీఁ వెలుంగ
నున్నెడఁ [1]బలుపంట లన్నియు నత్యంత
వికలంబుగా ననావృష్టిదోష

తే. మావహిల్లిన నతని కాహార మొనరఁ
జేసికొనుట దుర్ఘట మయి చెల్లు చుండఁ
దారు నలువురుఁ జని తృణధాన్య మల్ప
మేఱికొని వత్తు రాఁకలి దీఱ కుండ. 220

వ. అట్టియెడ నొక్కనాఁ డయ్యందఱును రేపు దొడంగి పడమటిజామునకు వెదకి తెచ్చినపూరికొలుచు ప్రస్థమాత్రంబు సక్తు వయ్యెం గర్తవ్యానుష్ఠానంబులు నడపి యనంతరంబ యాకుంచెఁదుపేలపిండియుఁ జెలు మానెందు (నలువురును సమమంబుగాఁ) బంచికొని యుపయోగించువారై యున్నసమయంబున. 221

యముఁడు సక్తుప్రస్థునికడ కతిథి యై వచ్చుట.

తే. అతిథి యొక్కఁ ధరామరుం డరుగుదెంచెఁ
గని ప్రియంబున వా రెదుర్కొని సభక్తి
కముగఁ బర్ణశాలాభ్యంతరమున కతనిఁ
దోడికొనిపోయి యాసనస్థుఁడు గఁ జేసి. 222

చ. అడుగులు గడ్గి ప్రీతి యొసలారఁగఁ దద్దయు నెమ్మిఁ బల్కి ర
ప్పుడు మది పల్లవింప మునిపుంగవుఁ డాతని కాత్మభాగ మె
క్కు డగువినీతిఁ జూపి బుధకుంజర నిర్దురితార్జనంబునం
బడసిన యట్టిసక్తువు గృపారతి నాకఁలి దీనఁదీర్పవే. 223

వ. అని సమర్పణంబు సేసిన నమ్మహీసురోత్తముం డాసక్తు వుపయోగించె దాన నతండు తృప్తిం బొంద కునికి యమ్ముని గనుంగొన యేమిట నితండు తృప్తుం డగు నెట్లుసేయుదు నొకో యనువిచారంబు వొడమి డోలాయమానమానసుం డయ్యెం దదీయభార్య దదింగితం బూహించి యతనితోడ. 224

క. నాపాలిసక్తు విచ్చెద, నీపురుషునిఁ దృప్తుఁజేయు మీ వనిన నతం
డాపాలఁతి దప్పియును సం,దీపితజఠరాగ్ని యైనతెఱఁగును గనుచున్. 225

వ. ఇట్లనియె. 226

1 బలుపంట.

క. మృగములుఁ బక్షులు లోనుగఁ, దగునాహారములు దెచ్చి తమప్రియలకు నిం
పుగ నిచ్చు నాకుఁ గానఁగాఁ, దగునె భవద్భోజ్యమైనద్రవ్యము సాధ్వీ. 227
క. స్త్రీ సంతోషించు తెఱం, గాసపడనిమనసు గలుగు నట్టియధముఁ డి
చ్చో సడిఁ గనుఁ జని యచ్చో, గాసింబడు జమునిభటులు గాఱియవెట్టన్.
వ. అనిన విని యవ్వనిత యతనివదనంబునం జూడ్కి నిలిపి. 229
తే. పతియ చుట్టంబుఁ బక్కంబు పతియ చెలియుఁ
బతియ తల్లియుఁ దండ్రియుఁ బతియ గురువుఁ
బతియ దైవంబుఁ గావున నతనిఁని యొ
నర్చుటయ చూవె ధర్మంబు నాతి కరయ. 230
వ. అట్లుంగాక. 231
క. మానితగుణ నీవాఁకలి,తో నుండఁగ నేటిపాలు దోషం బిది యి
ట్లే నాహారము గొందునె, యీనిర్మలమతికి దీని ని మ్ముచితవిధిన్. 232
చ. అని తనసక్తు విచ్చినఁ బ్రియమ్మున నమ్మునియమ్మహాద్విజుం
గనుఁగొని దప్పివోదిదియుఁ గైకొనుమన్న నతండు ప్రీతి నె
క్కొన భుజియించి వెండియును గూరఁడ తృప్తిఁ దదంతరంగముం
[1]గనుఁగొని యత్తపస్విపతి గ్రమ్మఱ నెమ్మదిఁ జింత నొందినన్. 233
వ. తదీయతనయుండు దద్దశావిశేషం బెఱింగి. 234
సీ. తనపాలిసక్తువుఁ దండ్రికిఁ జూపి యీ యతిథిఁ దృప్తునిఁ జేయు మనఘ దీనఁ
దనయుండు దండ్రిచిత్తమున నెక్కొనినకృత్యం బాచరించుట యర్హధర్మ
మన విని యమ్మహాముని యెంతప్రాయంబు సనినను విను జనకునకు సుతుఁడు
బాలుండ యాఁకలి బాలుర కగ్గల మట్లు గావున నిది యనుచితంబు
తే. నావుడును దాన పుత్త్రుఁ డనంగ విందు
నన్నుఁ గాచుట యరయంగ నిన్నుఁ గాచి
కొనుట యిప్పిండి యిమ్మహాత్మునకు నిచ్చి
కావవే నన్నుఁ గారుణ్యభావితాత్మ. 235
వ. అనినం గొడుకుమాటలకునమ్మహితాత్ముండు ప్రీతాత్ముండై యాసక్తు వాయతిథి
కిచ్చినం బుచ్చికొని యతం డుపయోగించె దానను నాఁకలి వోని తెఱంగు దోఁ
చిన నయ్యుంచితవ్రతునిడెందంబు గుందు నొందినఁ గోడలు తదాకారప్రకా
రంబు గని తనయంశం బైనపిండి మామముందటికిం దెచ్చి. 236
సీ. ఇదియును నతిథికి నిం డన్న నక్కట యాఁకట దలరి నీయంగకములు
శిథిలంబు లైనవి నేడ్పడి యున్నది చిత్తంబు దీనిఁ బుచ్చికొని నిన్ను
దప్పితో నుండంగ నెప్పాటఁ జూడఁ గలాఁడ నే ననుడు నాలలన మీరు
మద్గురుగురులరు మహితశుశ్రూషకుఁ గాదె ప్రాణములు సంగములుఁ గలిమి

1 గనిగొని.

తే. విహిత [1]మిటు సేత నా కనువృత్తిశీలఁ
గాఁగ జేయుండు నన్ను మీకరుణ యలర
ననిన సంయమివరుఁ డియ్యకొని యతనికి
నచ్చెలువపాలిసక్తువు నర్థి నిచ్చె 237

ఉ. ఇచ్చినఁ బ్రీతిఁ బుచ్చికొని యిం పెసలార భుజించి తృప్తి మై
నచ్చుపడంగ మెచ్చున ముఖాంబురుహం బలరంగ నిట్లనుం
బొచ్చెము లేక యయ్యతిథి భూరిగుణోత్తర నిన్నుఁ జూడఁగా
వచ్చితి నేను ధర్ముఁడ భవద్వ్రతశీలతఁ జూచి మెచ్చితిన్. 238

క. భక్తియు వినయము శ్రద్ధా,యుక్తియునుం దాల్మితోడియొప్పును గరుణా
సక్తియు నతిథులయెడ నను, రక్తియు నీయంద సుస్థిరత్వముఁ బొందెన్. 239

క. నీదానంబున విస్మితు, లై దైవతయక్షసిద్ధు లభివర్ణన మ
త్యాదరమునఁ జేసెద రిదె, రోదసి సమ్మర్దముగ నరుగుదెంచి తగన్. 240

క. అని చూపి పల్కునవసర,మునఁ బర్జన్యుండు గురిసెఁ బుష్పాసారం
బనవద్యహృద్యనాదం,బున మ్రోసెను దేవదుందుభులు గగనమునన్. 241

వ. అప్పు డయ్యతిథి వెండియు. 242

యముఁడు సక్తుప్రస్థుని బ్రహ్మలోకంబునకుఁ బో నియోగించుట.

క. నినుఁ జూచువేడ్కఁ నేడ్వురు, మునులమనంబుల సమగ్రముగఁ గదిరెడు స
జ్జనకీర్తనీయ దివికిం, జనుదెమ్ము ప్రియాసుతస్నుషాసహితముగన్. 243

తే. క్షుధ హరించుఁ బ్రజ్ఞాపరిశోభనతలఁ, దృష్ణగుందించుఁ గృప నీవు దెలిసి వాని
ననఘ నిర్జించి తాలు బిడ్డనక యతిథి, పూజనం బిట్లు నడపినపుణ్యమునకు.

క. తగుప్రియమున సకుటుంబం,బుగఁ దనసభ [2]కిపు రాక బుద్ధిం గని బ్ర
హ్మా గడుఁ వేడ్క విమానం,బు గురువ్రతశీల! శీఘ్రమునఁ బుత్తెంచున్. 245

చ. వినుము ప్రభూతదానములు విశ్రుతయజ్ఞములుఁ సధర్మతా
వినుతికి నెక్కఁ జాలవు వివేకనిధీ పరిశుద్ధిశోభితా
ర్జనమునఁ దెచ్చికొన్నది వరం బగుఁ బాత్రము నర్హకాలముం
గని లఘువస్తు వేని నొసఁగం గను టుజ్జ్వలధర్మ మారయన్. 246

క. అని పలుకుచు దివ్యం బగు, తనయాకారంబు సూపె ధర్ముండు గన
త్కనకమణిమయవిమానము, వినువీధిం దోఁచె మునులు విస్మయ మందన్.

వ. అప్పుడు సక్తుప్రస్థుండు పరమప్రీతిం దానును దనవారును ధర్మదేవతకు దండ
ప్రణామంబు సేసి నిలిచిన. 248

తే. ధర్మదేవత యతనితో ధర్మనిరత
కంటె బ్రహ్మ వుత్తెంచినఘనవిమాన

1 మీ చేఁత. 2 కిపుడ రాక.

మనఁగ నది భూమి కవతరించినఁ బ్రమోద
మెసఁగ నాధర్ముఁ డాతని కిట్టు లనియె. 249

క. వేడుక నాలుం గొడుకును, గోడలు నీవును బ్రభూతగుణ యుక్తము సం
క్రీడమెయి నివ్విమానము, నీడితగతి బ్రహ్మసభకు నేఁగఁగ వలయున్. 250

క. అనవుడు సక్తుప్రస్థుఁడు, దనవారును దాను నెక్కి ధర్ముం డనుపం
జనియె నది యంతయును నేఁ, గనుఁగొనుచు బిలంబు వెడలఁగా నామేనన్.

సక్తుప్రస్థుఁడు సకుటుంబముగా బ్రహ్మలోకంబునకుఁ బోవుట

వ. ఆసక్తువు గంధంబును నతిథిపాద్యజలక్లేదంబునుం బొరసి సక్తుప్రస్థకృతంబైన పరమధర్మంబుమహిమం జేసి మదీయమస్తకంబును నొక్కపార్శ్వంబునుంగనక మయంబు లగుట్యె నాఁడు దొడంగి యేను దానవిధిస్థలంబులకును బుణ్యాశ్రమభూములకును వివిధాధ్వరప్రదేశంబులకుం జను చుండుదుఁ దక్కటి ప్రక్కపసిండి యగు ననుతలంపున నెన్నిచోట్లకుఁ బోయిననుం గా కుండు లోకోత్తరచరితుం డజాతశత్రుం డశ్వమేధంబు సేయుచున్న వాఁ డయ్యెడనాకోర్కి సిద్ధించు నని పెద్దయునాసతో నరుగు దెంచితి నించుకవిశేషంబునుం గాన వినుం డది కారణంబుగా నయ్యుంఛవృత్తివిప్రునిధర్మంబు నీయజ్ఞంబు వోల దంటి నని పలికి యన్నకులంబు దా నెక్కడఁ బోవుటయు నెఱుంగ కుండం బోయెఁ బాండుకులపవిత్ర యమ్మఖంబునం గలిగిన యాశ్చర్యంబు తెఱం గెఱింగించితి ననిన విని జనమేజయుండు. 252

సీ. జన్నంబునందు రాజన్యులుఁ దపమున మునిజనంబులు శాంతి ననఘ విప్రు
లాసక్తు లగుదు రట్లగుటఁ గాదే పల్వు రవనీశ్వరులు దొల్లి యాగకృతుల
నతులకీర్తులను సద్గతులను బడసిరి ధర్మనందనుఁ డత్యుదాత్తభంగిఁ
దొంటిభూనాథులకంటెఁ సత్యమునను శౌచముననుభక్తి శ్రద్ధ [1]నీగి

తే. నతిశయిల్లె వేదవ్యాసుఁ డాది గాఁగఁ, గలుగునార్యజనులచిత్తములకు నెక్క
రమరవల్లభుచంద మందముగఁ జేసె, నశ్వమేధంబు మెచ్చుల కాకరముగ.

వ. అట్టిపరమధర్మం బానకులంబుచేత గర్హితం బగుటకుం గారణం బేమి యని యడిగిన వైశంపాయనుండు ధర్మపుత్త్రునధ్వరంబు నీచెప్పిన యట్టిద యైనను నొక్కటి సెప్పెద నవహితుండ వగు మన్నకులంబు హింసాత్మకం బైనపశుయజ్ఞంబుకంటె [2]నహింసామహితం బైనతపోమయయజ్ఞం బధికం బనిచెప్పిన యది యయ్యె రిత్తచెప్పుట గాక తనశిరంబును శరీరార్ధంబును సువర్ణమయంబు లైనకతంబునుం బలికెం గాన దానివచనంబులు ద్రోపువడ వేతద్విషయం బైనది యొక్కయితిహాసంబు గల దది యాకర్ణింపు మని యమ్మనుజనాథున కిట్లనియె. 254

1 గలిగి, యతిశ. 2 నహింసాభినుతం బైన.

సీ. అమరాధిపతి దొల్లి యాగంబు సేయంగఁ దొడఁగ మహామునిస్తోమములును
సురసంఘములుఁ గూడి కురుముఖ్య ఋత్విగ్గణముల నేర్పఱిచి సొం పమరవేదిఁ
గల్పించి తగ నగ్ని కార్యంబు నడపంగ నర్హాలు పశునిచయంబుఁ దేర
నమ్మునుల్ గనుఁగొని యధికదయార్ద్రంబు లగుచిత్తములతోడ నమ్మహేంద్రు
ఆ. నాననంబు సూచి యక్కట హింస ధర్మంబు గాదు కృతయుగంబు సొచ్చె
ననఘ వత్సరత్రయము [1]ప్రాఁతగిలినబీజంబు లిపుడు యజనసాధనములు. 255

క. వేదోదితప్రకారం, బాదర మెసఁగంగ నడపు మది యుత్తమధ
ర్మోదయము సేయు నీకు ద,యాదృష్టిం జూడు పశుగణార్తి మహాత్మా. 256
ఆ. అనిన వారిమాట లాదరింపక యుండె, వాసవుండు దాన వాదు పుట్టె
నమ్మునీశ్వరులకు నతనికి సురసంఘ, మతనిఁ గూడ వాద మతిశయిల్లె. 257

వ. అట్టియెడం గర్మకాండవిదుం డగునుపరిచరవసువు సన్నిహితుం డగుటయు
నయ్యిరుదెఱంగులవారును నారాజన్యుని సాక్షిఁగాఁ గోరిన నతండు దేవతా
పక్షపాతంబునఁ బశువిశసనంబు గర్తవ్యం బని పలికి యధఃపాతంబు ప్రాపించెం
గావున హింసారహితం బయినయజనంబు పూజనీయం బగుటకు సంశయింప
వలవ దట్లుం గాక. 258

ఆ ఉంఛవృత్తి యైనయుర్వీసురోత్తముం, డట్లు ప్రాణరక్షకై ఘటించి
స్వజనములును దాను భుజియింపనుండి యా,సక్తు నతిథి కిచ్చెఁ జనదె పొగడ.

వ. అనిన విని జనమేజయుం డది యట్టిద మునీంద్రా నీవచనంబుల కొడంబడితి
ధర్మమార్గగతం బైనద్రవ్యం బింత భవ్యంబు గదే యవ్వస్తువు దానంబునకుం
బ్రధానం బగుట యింకనుం బ్రస్ఫుటంబుగాఁ బ్రకీర్తింపు మనవుడు నాసం
యమి యవ్వ్యాసపౌత్రపౌత్రు నాలోకించి యి ట్లనియె. 260

అగస్త్యమహాముని ద్వాదశవార్షికయజ్ఞప్రభావము.

సీ. ఇవ్విషయంబున నెందుఁ బ్రసిద్ధతం బరఁగెడునట్టిది ధరణినాథ
వినుతేతిహాసంబు వినుము చెప్పెద నగస్త్యుండు పండ్రెండేండ్లు సువ్రతాభి
రతిఁ జేయుమహితాధ్వరమునకు దివ్యానుభావంబుగలయట్టిపరమమునులు
వేడ్క ఋత్విజు లయి వెలయ నిజప్రౌఢి నఖిలతంత్రంబులు నాచరింప
తే నాసమయమున వర్షింపఁ డయ్యె నింద్రుఁ
డోషధులు వికలత్వంబు నొందె దానిఁ
జూచి యత్తపోధను లగస్త్యునకు నన్న
దానవిధు లెట్లు సెల్లునో తగువిధమున. 261

---

1 ప్రాఁతలయిన బీజంబు.

వ. ఇతండు ద్వాదశవార్షికం బైనదీర్ఘావిశేషంబు నొందినవాఁడు ధర్మమార్గాగతం బయినద్రవ్యంబు దక్కఁ నొండు వినియోగింపండు వానయుం గురియదని మచ్చిరి తమలోఁ '[1]బలుకుపలుకులు ప్రతాపదీపితుం డగునక్కుంభసంభవుం డాలించి వారలతో ని ట్లనియె. 262

ఉ. న్యాయము గల్గి యధ్వరమునందు విఘాతము పుట్ట కుండఁ దాఁ
దోయదకోటిఁ బన్పి హరి దృష్టిగ వృష్టి యొనర్ప కున్న నే
[2]నాయమరేంద్రతం గొని మహాద్భుతవృత్తి జగంబుఁ బ్రోచెదన్
మీయెడఁ జింత దక్కుఁడు సమిద్ధతపఃపరులార నా దెసన్ 263

క. కాదేని: త్రిజగముల బహుళోదారద్రవ్యకోటు లున్నయునికి మీ
పాదములపరిసరమునకుఁ, దే దొరకొను నశ్రమమునఁ దెచ్చెద వానిన్. 264

తే. అంత సేయంగ వలయునే యన్న ననఘు
లార యుత్తరకురుభూము లారఁ బండి
యున్నయవి యాగకాలోచితాన్నమునకు
వలయుధాన్యముల్ దలఁపున వచ్చు నిందు. 265

వ. అని పలికి వెండియు. 266

క. అజాలి యేల నిర్మలబీజహవిస్తంత్ర మేను బ్రీతి నొనర్పం
గా జగతి పఱుపునం జెడు, నే జన్నము విఘ్నపడునె యేటికి వగవన్. 267

సీ. అన విని నీవు ధర్మాగతిసంసిద్ధవస్తుదాయివి నిరవద్యతపము
వ్యయముగా నీ కేల వాసవుప్తై కిన్క నఖలజగద్ధన మాహరించి
కొన నేల యుత్తరకురుభూములందలిధాన్యంబు లేల సన్మాన్యబీజ
హుతములందు ఫలేచ్ఛ యోజింప నేల మాకై యిన్ని దెఱఁగులయందుఁ బాతె

తే. నీదుచిత్తంబు దీని వినిశ్చయముగఁ
జేసి సుఖ వగు మేము మాచేసినట్టి
సుకృతములఁ దెచ్చికొందుము సులభములుగ
వలయునాహారములు లోకవందనీయ. 268

మ. అని సల్లాపము సేయు చుండఁగ ననేకాంభోదజాలంబులం
బనిచెం బెల్లుగ వర్షముల్ గురియఁగాఁ బర్జన్యుఁ డాప్రొద్ద తా
నును నాచార్యుఁ బురస్కరించికొని నన్నుం గావవే యంచు న
మ్మునిశార్దూలునిఁ గాన వచ్చె వినయంబున్ భక్తియుం దోఁపఁగన్. 269

ఉ. వచ్చిన గారవించి యనవద్యపుటర్చన లిచ్చి సంయము
ల్మెచ్చఁగ శాంతసద్వచనలీలఁ బ్రమోద మొనర్చి యాతనిం
బుచ్చె సురేజ్యయుక్తముగఁ బోఁడిగఁ గ్రమ్మఱ వేల్పువీటి కా

---

1 బలుకుపలుకులకుఁ బ్రతా...సంభవుండు రోషించి. 2 నాయమరేంద్రు రీతిని.

సచ్చరితుండు లోకమును సంతస మందె వెలింగె జన్మమున్. 370
తే. క్రతుసమాప్తిసమయమున నతఁడు వినయ
భరితుఁడై యోగ్యభంగి నప్పరమమునుల
కర్చ లిచ్చి యామంత్రణ మాచరింప
వారుఁ బ్రీతి నేఁగిరి నిజావాసములకు. 271

—జమదగ్నిమహాముని పితృదేవతలశాపంబున నకులంబై పుట్టినకథ.—

వ. ఇవ్విధంబున హింసారహితంబుగా మహితయాగంబు సుప్రయోగంబు సేసి యగస్త్యుండు పరమప్రశస్తి నుజ్జ్వలుఁడయి వెలింగెంగావున ధర్మమార్గాగతద్రవ్యకృతంబై తపోమయం బగుయజ్ఞంబు ప్రాజ్ఞజనమనోజ్ఞంబై వెలయు నని చెప్పిన విని జనమేజయుం డిట్లనియె. 272

తే. అనఘ నకులరూపంబున నట్లు దోఁచి
బ్రాహ్మణులతోడ మానవభాషణముల
నెవ్వఁ డేనియు నొక్కయహీనబోధ
ఘనుఁడు సల్లాప మొనరించె నని తలంచి. 273

తే. అతఁ డెవ్వఁడో యని నిన్ను నడుగఁ జూచి
వెండియును ప్రస్తుతోక్తుల విందు ననుమ
నంబుతో నూర కుండితి నాకు నతనిఁ
జెప్పఁ దగు నేని బోధనశీల చెప్పుమ. 274

క. అనుటయు వైశంపాయనుఁ, డనూనపుణ్యప్రదీప్తుఁ డగునీ కెందుఁ
వినఁ దగని యదియుఁ గలదే, వినిపించెద ముంగివిధము విను తెలియంగన్. 275

సీ. జమదగ్నిపితృకార్యసంకల్ప మత్యంతనియతాత్ముఁడై చేసె నిష్ఠ యొప్పఁ
జారునూతనకలశంబున హోమధేనువుఁ దాన పిదికి గారవముతోడ
ని మ్మైనయెడఁ బదిలమ్ముగా డించిన నతనిచిత్తము తెలియంగ రయుబుద్ధి
సాకారవృత్తిఁ గ్రోధాధిదైవము వచ్చి ప్రామాదికం బనుభంగి దోఁపఁ
ఆ. గుండతోడిపాలు గూల్చినఁ గినియక, యూర కుండె నాసముజ్జ్వలాత్ముఁ
డప్పు డాత్మ మెచ్చి యద్దేవ మతనికి, నిట్టు లనియెఁ గురుమహీశవర్య. 276

క. భృగువులు క్రోధను లనఁగా, జగతిఁ బరఁగు వాద మది [1]మృషాపరికలితం
బగుట దెలిసె నోడితి నీ, కగణిత మగునీతపమున కలికెద ననఘా. 277
వ. అని వెండియు. 278
క. నా దెసఁ బ్రసన్నుఁడవు గ, మ్మాదరమునఁ జూడు సైఁపు మపరాధము వి
ద్యాదయిత యనిన నమ్ముని, యాదైవముఁ జూచి శాంతి యలవడ నెమ్మిన్. 279
వ. నాయెడ నిప్పుడు. 280

1 మృషాపరికల్పం, బగుట

క. నీ వేమితప్పు సేసితి, క్రోధము శంకాభయంబు దొలఁగఁగ సంక
ల్పావిలతకు నలుగుట పితృ, దేవతలకుఁ గలుగుఁ బొమ్ము దిగ్గన ననుడున్. 281

వ. భీతి నాభూతం బంతర్ధానంబు సేసెం దదనంతరంబ యాజమదగ్నిం బితృదేవతలు గోపించి పొడసూపి యతనితో నీవు శ్రాద్ధంబునకు సంకల్పించియుండి తద్వైకల్యంబు పుట్టిన నూర కుండి తని పలికి ముంగి వయి పుట్టు మని శపించిన నతండు వారలకు దండప్రణామంబు సేసి తపస్వికి నలుగం దగ దని యపరాధంబు గనియునుం గ్రోధాధిదైవంబునకు నలుగ నైతి. 282

ఆ. తప్పు సైఁచి నన్ను దయఁ జూచి శాపమోక్షము ననుగ్రహింపుఁ డమితతేజు
లార యని వినీతిలంపటుం డగుచుఁ బ్రార్థించుటయును వారు దెలివి నొంది.

వ. విదగ్ధవిప్రసమూహం బొడంబడునట్టియుచితవాక్యంబుల నీ వెన్నఁడేని మహాధర్మంబు గీ డని యాడితి నాఁడు నీకు శాపమోక్షం బగు నని నిర్దేశించి రన్నకులంబును సక్తుప్రస్థునికతంబునం దగినమాటలనాతెఱంగునసదస్యులతో ధర్మనందనునశ్వమేధంబు నధిక్షేపించి విగతశాపత్వానందంబునొంది యంతర్హితం బయ్యె నని యిట్లు జనమేజయునకు వైశంపాయనుండుపాండవాగ్రజునశ్వమేధంబువిధంబు విస్తారప్రస్తవనీయంబుగా వివరించుటయు. 381

శా. భక్తిస్మేరమునీంద్రచిత్తకమలప్రస్ఫీతసౌరభ్యసం
యుక్తా రూఢతరప్రకాశతనురూపోల్లాస రాగాదిని
ర్ముక్తా కాంతిజనైకతారసిక చిన్ముద్రాసదోన్నిద్ర ధీ
శక్తిస్వైరవిహారదూర లలితా సద్భావనోన్మీలితా. 285

క. అజరామరపదకరపద, భజనా సంసారజలధిపారీణస్తో
తృజనా స్వమూర్తివైదిక, యజనా పాశ్చాత్యనాడికార్ద్రివ్యజనా. 286

మాలిని. త్రియుగకమలవీథీదీప్తసంచారలీలా
నియమితపవనాత్మాగ్నిప్రభాస్నిగ్ధసంగా
స్మయవికచమహాబ్జస్వైరమాధ్వీకధారో
దయమయ మధురాత్మా దర్శితానందవర్త్మా. 287

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజితిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున నశ్వమేధపర్వంబు నందు సర్వంబును జతుర్థాశ్వాసము.

అశ్వమేధపర్వము సమాప్తము.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆశ్రమవాసపర్వము, ప్రథమాశ్వాసము

సాధనసంపద్యో
పాసనవిద్యాశ్రమైకపరతానిత్యా
భ్యాసజనహృద్య వేద
వ్యాసవచోవిభవవేద్య హరిహరనాథా. 1

యుధిష్ఠిరాదులును గాంధారీధృతరాష్ట్రులును నొండొరులయెడల నడచికొనినప్రవర్తనము.

వ. దేవా జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె నట్లు పితృపితామహాక్రమప్రాప్తం బయినసామ్రాజ్యంబు జగత్పూజ్యప్రకారంబునం గైకొని మహాధ్వరప్రముఖధర్మకార్యధుర్యులును సముపాసితార్యులును దయావిధేయులు నగు పాండవేయులు ధృతరాష్ట్రువలన నెవ్విధంబువారై నడచిరి హతపుత్త్రమిత్త్రామాత్యుండును గతైశ్వర్యుండు నగునా రాజును యశోమహిత యగుగాంధారియు నెట్టిభంగి వర్తించి రత్తెఱంగు నా కెఱింగింపుము. 2

సీ. అనవుడు నమ్ముని యమ్మహీపతికి ని ట్లనుఁ బాండునందను లాంబికేయు
నెడ భక్తివినయంబు లెసఁగంగ వర్తింతు రతనియోగక్షేమ మరసి యెపుడుఁ
దత్సమీపంబునఁ దగ నిల్చి తమకు నెయ్యది యైన నెఱిఁగించు నట్లు గాఁగ
నుందురు విదురయుయుత్సుసంజయులు దారును నిత్యమును వచ్చి వినతిఁ జేసి

తే. కొలిచి కూర్చుండి యానృపు నలఘుకార్య
విధము లేర్పడ నడిగి యవ్విభుని చెప్పి
నట్ల చేయుదు రతఁడును నాదరంబు
గాఢవత్సలత్వంబును గలిగి యుండు. 3

ఉ. కౌరవనాథ కుంతియును గౌరవ మొప్పఁగ వచ్చికొల్చు గాం
ధారి సతిప్రయత్నమున ద్రౌపది తాను సుభద్రయుఁ గా ముదం

వారఁగ నిత్యముం [1]గొలుచు నక్కురువంశమహత్తరల్ మహో
దారము లైనవస్తువు లుదాత్తత నిత్తురు వార లందఱున్. 4

క. చిత్రాంగదయు నులూపియు, ధాత్రీశ్వర వత్తు రెపుడు ద్రౌపదితోడన్
గాత్రములు భూరివినయా,మాత్రములుగ సుబలసుతఁ బ్రమదమునఁ గొలువన్.

క. ఆతల్లికిఁ దండ్రికి సం,ప్రీతి యలరఁ గుడువఁ గట్టఁ బెట్ట నుదాత్త
స్ఫీతంబు లైనవస్తు,వ్రాతంబుల నిచ్చు ధర్మరా జనుదినమున్. 6

తే. గుళ్లఁ జెఱువులుఁ గట్టించుఁ గోరి యూళ్లు
లగ్రహారముల్ గావించు నాంబికేయుఁ
డధిప ధర్మతనూజుఁ డత్యంతహర్ష
చిత్తవృత్తియై యనుమతి సేయుచుండ. 7

క. జనవర ధర్మజుఁ గొలువం, జనుదెంచినయట్టివివిధజనపతు లెల్లన్
మును ధృతరాష్ట్రునిఁ గొలుతురు, విను మాకొడుకుమది పల్లవించును దానన్.

క. సూనులు లేమిం గలిగెడు, దీనత్వము దోఁప కుండఁ దేజస్స్వఖ్యా
నూనులుగఁ జేయు ధర్మజుఁ,డానరపతి నతనిదేవి నతులితభక్తిన్. 9

సీ. వంశవృద్ధులు పుత్త్రవర్గవియుక్తులై యున్నవా రేమిట నుమ్మలింతు
రో యనుపుయిలోట నాయుధిష్ఠిరుఁడు దమ్ములకును దగునమాత్యులకు నిష్ట
భృత్యులకును మీరు ప్రీతియు భక్తియు నాంబికేయునిదెస నతిశయిల్ల
నారాజు పంచినయట్ల చేసి చరింపుఁ డతని నారాధించు టస్మదీయ

ఆ. చిత్తమునకుఁ బ్రియము సేయుట యతనికి, మనసు గానియట్టిపని యొనర్చు
టగ్గలంపుదుఃఖ మావహించుట యని, యనుదినంబుఁ జెప్పు మనుజనాథ. 10

క. విను మెల్లవారు నతనివ,చనములు మది నూఁది యట్ల చరియింప మరు
త్తనయుండును నమ్మెయివ,ర్తనము నడపుచుండు మనసు దద్దయు నెరియన్.

క. ద్యూతంబున దుర్యోధను,చేతం దమ పడినపాటు చిత్తంబున క
త్యాతురతఁ జేయుచుండుట,నాతఁడు ధృతరాష్ట్రుఁ జూచి యలుగు మనమునన్.

తే. శ్రాద్ధదివసంబులందుఁ బుత్త్రవ్రజమున
కాంబికేయుండు గోకనకాదిదాన
కీర్త్యముగఁ బారలౌకికక్రియలు సేయు
నట్లుగా సంఘటించు ధర్మాత్మజుండు. 13

సీ. అతులభోగంబును నంచితత్యాగంబుఁ దొల్లింటియట్టుల చెల్లఁ జేయు
ధృతరాష్ట్రునకు ధర్మసుతుఁడు గాంధారికిఁ బూర్వప్రకారసంపూజ్యదాన
నిరతిఁ జెల్లించు నక్కురువృద్ధు డిమ్మెయిఁ బాండుపుత్త్రులు దన్నుఁ బరమభక్తి
శిష్యవర్తనమున సేవింపఁ దానును గురునట్ల వాత్సల్యపరత నెపుడు

1 గొలుతు రక్కురువంశమహత్తరల్.

తే. వారలకు శ్రీయు నాయువు వైరిజయము
మానసమున నాశాసించు మానవేంద్ర
యతనితొంటివర్తనముఁ దత్సుతునికీడు
నాత్మఁ దలఁపఁ డెన్నండు ధర్మాత్మజుండు. 14

క. విను మతనితెఱఁ గెఱిఁగి పరి, జనములతో నాంబికేయుచరితము దుర్యో
ధనుకొఱగామియు నెవ్వా,రును వాక్రువ్వంగ వెఱతురు కురుప్రవరా. 15

సీ. రాజ్యాధిపత్యసంపూజ్యత్వమున ధృతరాష్ట్రపాండుసుతాంతరంబు గాన
రాకళులు జానపదోత్కరమునఁ బౌరవర్గంబునందును వసుమతీశ
యమ్మెయి నడపెడునప్పాండవాగ్రజువలన నిజాత్మజువలనికంటె
నక్కురురాజు ప్రియం బందు నట్లున్న యక్కాలమునఁ బవనాత్మజుండు
తే. సన్నిహితుఁ డైనయప్పు డజ్జనవిభుండు
దనతనూజులఁ దలఁచి సంతాప మందు
నతనిఁ గనుఁగొని [1]యబ్భీముఁ డతనిసుతులు
దమ్ముఁ బఱచినపాటులు దలఁచి యలుగు. 16

తే. హృదయముల నొండొరులదెస నిట్టివార
లయ్యు నతఁడు నతండు నన్యోన్యభాష
ణములయప్పుడు మృదులవిన్యాస మొప్ప
నాడుదురు చుట్టములు మెచ్చునట్లు గాఁగ. 17

వ. ధృతరాష్ట్రుం డేకతంబ యున్నయెడ వృకోదరుం డతనికి నింత నంత నుండి
గాంధారియు వినుచుండ. 18

సీ. అంధునికొడుకులయం దొకరునిఁ దప్పి పో నీక త్రుంచితి భూరిశక్తి
దర్పితం బైనమద్బాహుపంజరము సొచ్చినరిపురాజన్యసింహములకు
వెడలంగ వచ్చునే వెంగలు లై వారు గయ్యంబు సేసిరి గాక నన్ను
నెఱిఁగిన దొడరుదు రెట్టులు దుర్యోధనాదుల ననిఁ దెగటార్చినట్టి
తే. నాదుదోర్దండములఁ జందనం బలంది
కుసుమదామముల్ సుట్టి మ్రొక్కుదు మహాప
కారు లరయంగ దైవముల్ గావె యనుఁ ద
దీయమర్మంబు లెల్ల భేదిల్ల నధిప. 19

వ. దీని ధర్మనందనుండును ధనంజయుండునుం గుంతియు ద్రౌపదియు నెఱుంగరు
గవలొక్కొక్క మాఱిమాటలు విని సంతసిల్లుదురు ధర్మనందను తెఱం గెఱుం
గుటం జేసి పుయిలోడి తా రేమియు నాడరు ధృతరాష్ట్రగాంధారులుం గాల
పర్యాయంబు గనికొని డెందంబు గంద నూర కుండుదు రట్టిభంగిఁ బంచ

1 భీముండు నతనిసుతులు.

దశవత్సరంబులు సనియె నంత నొక్కనాఁ డయ్యంధనృపతి బంధుజనంబులం గూర్చి ధర్మనందను రావించి యతండు విను చుండ గద్గదకంఠుం డగుచు వారలతోడ. 20

ధృతరాష్ట్రుఁడు ధర్మజునితోఁ దనమనోరథంబు దెలుపుట.

సీ. నాకతంబునఁజేసి యాకౌరవులకు నాశంబు వాటిలుట దెల్లంబు మీకు
జడుఁ గ్రూరు నతిలోభి జ్ఞాతిజనద్రోహకరు రాజుఁ జేసితి గురుధరిత్రి
కచ్యుతుచెప్పినయమలవాక్యంబులు విన నేర నైతి నాతనయువలని
ఘనతరస్నేహంబునను మొగమోటను దగియెడుమాటలఁ దఱిమి యొత్తి
తే. యాడ కుండితి భీష్ముండు నస్త్రగురుఁడు
విదురుఁడును సంజయుండును వేవిధముల
నాకుఁ జెప్పిరి గాంధారి నన్ను దూఱి
చెప్పె నమ్మాట లేఁ బెడచెవుల నిడితి. 21

వ. ఇత్తెఱం గంతరంగంబున శల్యం బై యున్నయది యని చెప్పి వెండియు. 22

క. సుతులు సమరమునఁ దిరుగక, మృతు లై సద్గతికి జనినమేలిమి యస్మ
న్మతిఁ దలఁచి వరక్షత్త్రచరిత మని యప్పనికి వగవఁ బ్రీతియ కలుగున్. 23

వ. అని పలికి పాండవాగ్రజుఁ జేరం బిలిచి యతనితోడ. 24

సీ. నీ వరయంగ సుఖావాప్తిఁ గొఱఁత లేకుండితిఁ జనవును నుజ్జ్వలంపుఁ
దేజంబుఁ గలిగి వర్తించితి దానంబు లంచితములుగఁ బెక్కాచరింపఁ
గంటి శ్రాద్ధంబులు గాంధారిసుతులకుఁ బలుమాఱుఁ జేసితిఁ బరమధర్మ
శీల పాంచాలికిఁ జెట్ట నేసి రగణ్యపుణ్యుండ వగునీదుభూరిలక్ష్మి
తే. నపహరించి రద్దుర్యోధనాదు లట్టి
కష్టచరితులఁ బాడిమైఁ గయ్యమునను
నిహతులుఁగఁ జేసి తక్కురునికర మూర్ధ్వ
భువనగతిఁ గాంచి సుఖ మందె భూపవర్య. 25

క. కావున నేమియుఁ జేయం, గా వలవదు వారికయి యకారణకరుణా
శ్రీవిలసితుఁ డగునీతో, నావిధముం జెప్ప వలసె నరవరముఖ్యా. 26

సీ. ఏకార్య మైనను నెవ్వఁ డేనియుఁ జేయఁ దొడఁగునప్పుడు విను పుడమి తేనిఁ
చే ననుజ్ఞాతుఁడై కాని తొడఁగఁ గా దట్లు గావున వార్ధకాభిలీఢ
మైనమదీయకాయమునకు సంస్కార మాచరింపఁగఁ దప మాచరించు
పనికి భూపాల నీయనుమతి వడయంగ వలసి చెప్పెద రాజవంశజునకు
ఆ. సమరమరణ మొందె విమలతపమునకుఁ, జొచ్చి యందు నిలిచి చచ్చు టొండె
వలయు నస్మదీయకులముఖ్యు లిట్టుల, నడపి రనుపు నన్ను నడవి కనఘ 27

క. రాజు గురుఁ డెల్లవారికి, రాజోత్తమ గురునియాజ్ఞ రంజిల్లఁగఁ జే

రోజం జేసినకృత్యము, సూ జగములు రెంటియందు శోభన మిచ్చున్. 28

తే. ఏను గాంధారియును దపోమాననీయ, మునులచేరువ వల్కలములు ధరించి
కందమూలఫలముల నాఁకలి హరించి, నిన్ను దీవించు చుండెద మన్న నతఁడు.

క. ధరణీరాజ్యము నాకును, నరవర సౌఖ్యంబుఁ జేయునా నీ విమ్మై
దురపిల్లి దుష్కరం బగు, నరణ్యవాసమున కేఁగినట్టిద యైనన్. 30

తే. గూఢబుద్ధి వై నమ్మించి కురువరేణ్య, యే నెఱుంగక యుండంగ నిట్లు శోక
వనధిఁ దేలుచునుండి తివ్వనట గంటి, నింక రాజ్యంబునాకెట్టులించుఁజెప్పుమ. 31

ఉ. తల్లియుఁ దండ్రియుఁ గురుఁడు దైవము నా కరయంగ నీవ భూ
వల్లభ నీవు కాననివాసము గోరి చనంగ నెట్టు లే
నుల్లము వట్టి హస్తిపురి నుండఁగ నేర్తు యుయుత్సుఁ జెప్పు శో
భిల్లఁగ రాజుఁ జేయు నినుఁ బ్రీతి యొలర్పఁగఁ గొల్చివచ్చెదన్. 32

క. అతఁ డౌరసుండు నీ కీ, క్షితి కొడయుఁడు దుర్యశంబుచేఁ గుందుట భూ
పతివర కని కని మీ రి, ట్లతిమాత్రము సేయఁదగునె యక్కట నాకున్. 33

సీ. నీవు రాజవు గాక నీ కేను రాజనే గురుని మహారాజుఁ గురువరేణ్య
నిటు సేయు మని పంప నే నొడయండనే దుర్యోధనాదులదుష్కృతములు
నామదిలో నిల్ప నేమును వారును, [1]విధిమోహమున నైనవిరసభావ
మావహిల్లినఁ బుట్టె నంతలుపనులు గాంధారియు గొంతియు గారవమున

ఆ. నాకు నొక్కరూప మీకుఁ గాననవాస, మెల్లభంగిఁ గలుగునేని యేనుఁ
దగిలి తోన వత్తుఁ దగుమాటగా నాట, గాదు నాదుహృదయగతియు నిట్ల.

క. పలికెద నే సత్యము నా, కిల ప్రీతిం జేయ దధిప యీ వి ట్లయినం
గులముకలఁక దైవకృతం, బలఘుమతీ విడువు శోక మరయుము నన్నున్. 35

తే. నీకు శుశ్రూష యొనరించి నృపవరేణ్య,చిత్తతాపంబు మానంగఁజేసికొందు
ననితలంచునఁ విడువంగనగునెయవన, తుండనై నిన్ను వేఁడెదఁదొఱఁగువగలు.

క. అనుచు నతనిచరణంబులు, దనఫాలతలంబు సేర్చి ధర్మతనయుఁ డా
తని గ్రుచ్చి యెత్తి కౌఁగిట, నెనయంగాఁ జేర్చి యాతఁ డిట్లను నధిపా. 37

తే. నీవు శుశ్రూష చిరకాలనియతిఁ జేసి,తేను వృద్ధుండ నైతి నా కింకఁ దపము
వలవ దయ్య రాజును బాలివాఁడ యెవ్వ, రేమి సేసిన ఫలములఁగొడ నృపాల.

వ. అనిపలికి విదురకృపసంజయులనుద్దేశించి తనకు ముఖశోషయుం దనుగ్లానియుం
గలిమి నుగ్గడించి నాలుక దొట్రుపడ వారలతో మీఁరు లనునయవచనంబుల
నజాతశత్రుం దెలివొందం జేయుం డని చెప్పి డప్పి యెక్కుడు గదిరినగాంధా
రితనువున మేను సేర్చి మూర్ఛిల్లుటయు నార్తి నొంది యక్కుంతీనందనాగ్రజుం
డిట్లని పలవించె. 39

1 విధిమోహితుల మయి విరసభావ.

క. కరిదశసహస్రబలవి,స్ఫురితుఁ డగువిచిత్రవీర్యపుత్త్రుఁ డొకతలో
దరి నూఁతగొనియె విధి యె,వ్వరి హీనులఁ జేయఁ డకట వక్రుం డైనన్. 40
చ. అనిలజుమేనిచంద మగునాయసరూపము చూర్ణితంబు సే
సినబలమాననీయుఁ డొకచేడియ నక్కట యాశ్రయించె నే
మనఁ గల దవ్విధాతృ నని [1]యాతనికీడును మానసంబునం
జొనుపమి లావ పేరుకొని శోకము ధర్మజుఁ డొందె భూవరా. 41
సీ. అప్పుడు గాంధారి యల్లన ధర్మజుతోడ మీతండ్రి యతులతపంబు
తోడిసంతతచింతఁ గూడు దొఱంగి తా నుండుటఁ గూర్చుండ నోప కునికి
నిట్లయ్యె ననవుడు నెవ్వనికతమున నిమ్మహాత్మున కిట్టియొడరు పుట్టె
[2]నట్టినామనువు నే మనఁగల దంచు నాతఁడు శీతజలము హస్తమునఁ బుచ్చి
తే. కొని యతనిమోమునందు నక్కున విదిర్చు
సమయమున విదురుండును సంజయుండు
నఖిలభరతభార్యలు నేడ్చి రవ్విభుండు
నివిరెఁ జలికేల నాన్నృపునవయవములు. 42
క. నివురంగఁ దెలిసి యతనిం, గవుఁగిటిలోఁ జేర్చి మస్తకము మూర్కొనుకౌ
రవవృద్ధు నతఁడు నాశ్లే,షవిశేషంబున నొనర్చె సంప్రీతునిఁగన్. 43
వ. అట్లు దెలి వొంది ధృతరాష్ట్రుండు ధర్మరాజుతో నా కెట్లునుం దపంబునకయి
కాననంబునకుం బోవ వలయు ననిన నజ్జనపతి నీ వారగింపు మప్పుని మఱి
సెప్పెద నని త్రోపుమాటగాఁ బలికిన నయ్యాంబికేయుండు పెక్కుమాట
లాడ శక్తి లేదు నన్నింక నలజడిఁ బెట్టకుము తపశ్చరణంబునకు నీయాజ్ఞ
వడసి కానికుడువ ననియె నయ్యవసరంబున సాత్యవతేయుండు గృపావిధేయుం
డై యచటికి వచ్చి సకలజనంబులవినతులు గైకొని దీవన లిచ్చి యాధర్మ
తనయునాననం బాలోకించి. 44

——వ్యాసుఁడు ధృతరాష్ట్రు వనవాసంబున కనుజ్ఞ యిచ్చుట.——

సీ. అంబికేయుఁడు సెప్పినట్టుల చేయుము వృద్ధుఁడు నాత్మజవిరహితుండు
నైనయీతఁడు తపః మాచరింపఁగఁ గోర కున్నె గాంధారిశోకోపశమము
దాలిమి నొందవి యిందాఁకఁ బ్రవర్తించె నింక నియ్యమకును నిదియ తలఁపు
గావున నీకు నీకార్యంబు సెప్పంగ వచ్చితి వీరిఁ బో నిచ్చు టొప్పు
తే. సనఘు పూర్వరాజన్యులు సనినయట్టి,సౌఖ్యపథమున నీరాజు సనుట మేలు
గాన యీతనికాననగమనమునకు, నిమ్మనుజ్ఞ విచారంబు లెల్లఁ దక్క. 45
క. నీవినయము భక్తియు సం,భావనమును పీరివగలఁ బాపఁగ శుశ్రూ
షావశవర్తిత నడచితి, భూవర చిరకాల మింకఁ బో నిమ్ము తగన్. 46

---

1 యాతనికిం దనమానసం. 2 నట్టినామనము నే మనఁ.

చ. అన విని యాకురుప్రవరుఁ డమ్మునివల్లభుమోముఁ జూచి యి
ట్లను మహాత్మ మాకు గురుఁ డన్నను ధర్మవిధోపదేష్ట య
న్నను బరదైవ మన్నను మనఃప్రియకార్యకలాపకర్త య
న్నను విను నీవ నీదువచనంబున కడ్డము పల్కువాఁడనే. 47

ఆ. అనిన నమ్మహాత్ముఁ డను రాజులకు రణ,మరణ మొండె దృఢసమాధిఁ దనువు
విడుచుటొండెఁ గాక వృద్ధులై రోగత,ల్పమునఁ జావు మేలె భరతముఖ్య 48

వ. అనిన విని ధర్మతనయుం డొండు వలుక వెఱచి యి ట్లనియె. 49

క. అనఘా యిక్కురుముఖ్యున, కనుజ్ఞ యే నిచ్చితిని మహత్తర మగు మీ
యనుమతియుఁ బడసెఁ జనుఁ గా,క నిజేచ్ఛను నాకు విఘ్నకరణము దగునే

సీ. అనుటయుఁ బ్రియమంది యమ్మహాముని యమ్మహీశ్వరుతోఁ బాండుఁడీనృపాలు
గద్దియ నిడికొని క్రతువులు సేయించి యవిరళభోగానుభవము నడపి
యాతనివారలఁ బ్రీతి నీక్షించి తా శిష్యుండపోలె సంసేవనంబు
భక్తిమై నొనరించెఁ బదపడి నీవును దిగ్విజయాదులఁ దేజ మితని
తే. నొందునట్లుగఁ జేసితి వొకటఁ బిదపఁ, దానఁదుమూఁడువర్షముల్ ధరణియేలె
నీవు శుశ్రూష యిత్తఱి నియతి నడపి,తితనిమది లేదు కలఁక యొక్కింతయేని.

క. కేవలతపఃక్రియాసం,సేవనతాత్పర్య మిపుడు చిత్తంబునయం
దావేశించినయది యీ, భూవరునకు నితని ననిచి పుచ్చు మడవికిన్. 52

ఆ. అనిన ధర్మతనయుఁ డట్టుల కాకని, పలికెఁ దత్క్షణంబ పరమయోగి
వంద్యుఁ డయినసత్యవతికొడు కాత్మత,పోవనమున కరిగె భూపవర్య. 53

సీ. తదనంతరమ ధర్మతనయుండు ధృతరాష్ట్రుతోడ నీ కెట్టులు సూడఁ బోలె
విదురుండుఁ గృపుఁడు నెయ్యదికృతమని వినిశ్చయమొనరించిరి. సంజయుని యు
యుత్సునిమనముల నొలసినకర్తవ్య మెద్ది దానిన చేయు టొంతయేని
నాకుఁ బ్రియంబు భూనాథ యానతుఁడ నై వేఁడెద నొకటి నీవిశదబుద్ధి
ఆ. నేమి సేయఁ దలఁచితేని నీ వక్కట, యారగించి చేయు మయ్య యనుడు
నరిగె నానృపాలుఁ డభ్యంతరావాస,మునకుఁ దోన సుబలతనయ సనఁగ. 54

వ. ఇట్లు కురువృద్ధుండు వృద్ధసామజంబుచందంబునం జనునప్పుడు విదురుండును
యుయుత్సుండును గృపాచార్యుండును సంజయుండును వెనుకన చని రజ్జన
పతి దివసకృత్యంబు లాచరించి భూమిసురులం బూజించి యాహారతంత్రంబు
నిర్వర్తించె గాంధారియుం గుంతీప్రముఖభరతభార్య లనునయింప భోజనవిధి
యొనర్చెం దదనంతరంబ విదురాదులం బాండవేయులును వనితాజనంబు
లుం గృతాహారు లయి యావైచిత్రవీర్యుం బరివేష్టించి యుండఁ బాండవా
గ్రజు నప్పాండునృపాగ్రజుం డేకాంతస్థానంబునకుం దోడ్కొనిపోయి యతని

తోడ సప్తాంగం బయినరాజ్యంబు పూజ్యం బగు ధర్మంబుతో నెనయ నడ
పుట దుష్కరంబు గావున నాయెఱిఁగినంత బోధించెద నాకర్ణింపు మని పలికి
యి ట్లనియె. 55

ధృతరాష్ట్రుఁడు ధర్మజునకు రాజనీతి విశేషంబులు సెప్పుట.

సీ. నీవు నిచ్చలును విద్యావృద్ధజనములఁ దగ నుపాసింపు మర్థముల వారిఁ
బ్రీతులఁ జేయుము నీతులు వా రుపదేశింప వాని నూఁదినమనంబు
గలిగి వర్తింపుము కార్యంబు నింద్రియంబుల రాజ్యతంత్రంబుఁ బోలె నరసి
రక్షింపు మప్పెండు రక్షితం బైన శుభంబులం గావించు భావశుద్ధి
ఆ. ధామములును బితృపితామహక్రమసమా,గతులు విశదమతులుఁ గాఁగవలయు
సచివు లతివిదగ్ధచారులఁ బనుపుము, పరుల యాప్తజనులభంగు లరయ 56
క. పురరక్షణము దృఢంబుగ, నరవర చేయంగ వలయు నమ్మఁ గలుగుస
త్పురుషులనిడఁదగుఁ గుడుపు ని,దుర మొదలగులోనిపనులతోడ రువు లరయన్.
సీ. ఆప్తవృద్ధులఁ బెట్టు మంగనాజనులసంరక్షకు నెల్లకార్యముల మంత్రి
జనములతోడ విచారించి చేయంగవలయును గుప్తనివాస మొండె
మూడుపు మీఁదొండె మాటు లేనియరణ్యతల మొండె మంత్రవిధానమునకు
నర్హముల్ గేవల మైనట్టిమంత్రంబు గోపనం బొందినఁ గురువరేణ్య
ఆ. యఖిలకర్మములు ఫలావాప్తి నొప్పఁ బం, గ్వంధజడులు చీకు లైన నీర
హాస్యభాషణముల యప్పుడు సేరువ, నునికి యొప్ప దార్యవినుతచరిత. 58
క. విను మంత్రభేదమున వ,చ్చినకీడున కనఘ శాంతి సేయు టరిది గా
వున మంత్రులతో మంత్రా,పననియమం బూఁది చెప్ప వలయుం జుమ్మీ. 59
సీ. వ్యవహారములు శుచు లైనవిద్వాంసులఁ దోడుగఁ గొని తీర్పు దుష్టజనుల
దండించునెడ వారి తప్పులకొలఁదులు మదిఁ దూఁచి చూచి తన్మాత్రదండ
మాచరింపుము విను మాయవ్యయములు సంక్షేపరూపంబున రేపకడలు
దానికి మును దేవతాపూజనము భూసురార్చనమును జేయు మమలబుద్ధి
తే. ప్రొద్దు సాలంగ నెక్కినప్పుడు సమర్హ, భోజనక్రియ నిర్వహింపుము సుశీల
మాన్యతదనంతరమ గంధమాల్యభూష,ణాంబరములు నిజేచ్ఛమై ననుభవింపు.
క. కొలువిమ్ము మాపుకడ యో,ధుల కెల్లను సంధ్య వడ్డ దూతలనుం జా
రుల సంభావింపుము రా,త్రులఁ గాంతాభోగతత్పరుఁడ వగుము నృపా. 61
తే. ఏమి ప్రొత్తగఁ బుట్టిన నించుకేని, నలసుఁడవు గాక దాని నీ వరసి తీర్పు
మిది దెఱంగుగ నే ప్రొద్దు నింతపట్టు, నర్హములు గౌరవక్షితిపాగ్రగణ్య. 62
క. న్యాయంబుతోడ వివిధో,పాయంబుల నర్థముల నుపార్జింపుము భూ
నాయక రాజ్యవిఘాతము, సేయుజనుల నెఱిఁగి చంపఁ జెఱపన వలయున్. 63

1 నిర్వర్తింపు కార్యంబు. 2 నూఁది. 3 మిట్టి తెఱఁగునకే ప్రొద్దు లింతపట్టు.

క. పనులయెడ మేలు గాంచిన, మనుగడ యగ్గలము సేసి మన్నింపుము రా
జనయజ్ఞ! భృత్యకోటిం, గొనియాడుము సేఁత పేరు గ్రుచ్చి కొలువునన్. 64
క. నీవలనను భక్తిస్నేహావేశము గలిగి శూరుఁడై యలజడికిం
దావిసువనిసత్కులజుం, గావింపుము సైన్యవిభునిఁ గాఁ గురుముఖ్యా 65
సీ. ఆత్మరంధ్రము లించుకైనను నొరులకు నెఱుఁగ రాకుండఁగ మఱువు సేయు
మన్యరంధ్రంబుల నారసి కనుము శత్రులకడ బుద్ధియు బలుపుఁ గలుగు
వారల నెఱిఁగి భూవర యొక్కమై నీగి మన్నన నెఱపి తన్మానసములు
నీయెడ నార్ద్రంబులై యుండఁ జేయుము చేరువనృపులకు వైరబంధ
ఆ. మెట్లు గలుగు దాని నేమఱ కుండుము, వారియవుల నున్నవారు మిత్ర
లగుదు రెల్లభంగి నధిప యుదాసీను, లట సమీపవర్తులైనవిభులు. 66
క. వీరల సప్తాంగంబులు, నారసికొని యునికి కార్య మవనీశ సదృ
క్సారబలుఁడైననృపుతో, గారవమున సంధి సేయఁ గా వలయుఁ దగన్. 67
తే. దైవమానుషబలములు దఱిఁగి యుండు
నెవ్వరికి నెప్పు డప్పుడ యెసక మెసఁగ
వైర మతనితోఁ బాటింప వలయుఁ జెఱచు
టప్పనము గొను టర్హత్వ మరసి నడపు. 68
క. నడపునఁ గోల్పుచ్చఁగ నగు, నెడయు విడిసి యుండి చెఱచు నిక్కయు నీ వే
ర్పడఁ గనుఁగొని యందర్హము, నడపుము నిజసైన్యరక్షణమువలయుఁజుమీ.
క. ప్రెగడలమనసులు విరసము, లగుగతి నడపురిపురాజ్య మరసి విభిన్నం
బుగఁ జేసి కలఁచి పైకొని, జగతీవర కొనఁగ వలయు సౌకర్యమునన్. 70
ఆ. బలము లెసఁగ దైవబలమును గలిగి లో, గుట్టుచేటు లేని యట్టినృపతి
వలన మత్సరంబు వల దాశ్రయంబు చందంబు పొందువడయఁ దగునృపాల.

ధృతరాష్ట్రుఁడు ధర్మజునకు శత్రురాజుల జయించుతెఱంగు సెప్పుట.

ఆ. కుడువ నిచ్చుతఱియుఁ గురువర[1] క్రక్కించు, నవసరంబు నెఱిఁగి యరినృపాలు
నీవు ధీరవృత్తి నిడుఁద్రాటఁ బోనిమ్ము, క్రమ్ము కపిల యనఁగఁ గ్రమ్మి [2]చెఱుపు.
సీ. ఉత్సాహశక్తియు నుర్వీశ మంత్రశక్తియుఁ బ్రభుశక్తియుఁ గెలనివాని
కిని నీకు నిట్టివి యని తారతమ్యముల్ వెరవునఁ బరికించి వేర మెత్త
వలయుట నెఱి గల్గి పలుకక యుండంగఁ దగుట యూహించు టుత్తమవిధంబు
మూలబలంబును మొత్తాలవారును మిత్రబలంబును శత్రుబలముఁ
ఆ. గానసంబు బలముఁ గైజీతగాండ్రును, నైనయట్టిబలము లాఱు నరసి
యుచితకాలదేశయుక్తంబులుగఁ బన్ని, కొనఁగ వలయు వానికొలఁదు లెఱిఁగి.

1 శంకించు. 2 చెఱును.

తే. సంపదల నాపదల నొక్కచంద మగుట
వికృతి నొందుట యాబలవితతులందుఁ
గాంచి యెల్లప్పుడును హితకారి యైన
బలము నెక్కుడుగాఁ బ్రోవు భరతముఖ్య. 74

క. [1]పరుల గెలిచి నిర్భయముగ, ధరణిఁ బ్రజం గాచు వెరవు ధర్మపథమునం
బరిపాలించిన వెలయుం, గురువర కృపపెంపు వదలకుము ప్రజలయెడన్. 75

క. వినికి గలిగి రక్షించుచు, ననువున దయతోడిపాడి నాయతు లెల్లం
గొనుచుఁ దగ నేలి పొగడొం,దిన రాజున కుర్వి గామధేనువ కాదే. 76

సీ. ధర్మమార్గంబున ధరణిఁ బాలించిన నైహికసుఖములు నగ్గలంపుఁ
బోగడును బరలోకభూరిసౌఖ్యములును సిద్ధించు విపులదక్షిణలు వెట్టి
యశ్వమేధప్రముఖాధ్వరంబులు పెక్కు లాచరించుటకంటె నధిక మండ్రు
మేదినీప్రజల నత్యాదరంబును గరుణాతిశయంబు మధ్యస్థతయును
తే. గలిగి బిడ్డల నరసినకరణి గాథ, రక్షణం బొనరించుట రాజ్యవర్య
వినుము తమ్ముల నీగిమన్నన నల ననుది,నంబుఁగొనియాడు మానందనంబుగాఁగ.

చ. నరవర రాజనీతులు జనస్తుతుఁ డైననదీతనూజుఁడుఁ
హరియుఁ బరాశరాత్మజుఁడు నాదిగఁ గల్గినపెద్ద లెల్ల నీ
కరయుఁగఁ బెక్కు సెప్పిరి మదాత్మయు నీదెసఁ బ్రీతి [2]పెద్దయుం
బొరయుట నేనుఁ గొన్ని యిటు వోలినభంగి నెఱుంగఁ జెప్పితిన్. 78

క. నిత్యవిధి సద్వివేకము, సత్యవ్రతశీలధర్మసారజ్ఞ భవ
న్మత్యాకలితమ యైనను, నిత్యంబును వృద్ధసేవ నిష్ఠఁ జలుపుమీ. 79

సీ. అన విని ధర్మజుం డంబికాపుత్త్రుతో నాపగాసుతుఁడు లేఁ డబ్జనాభుఁ
డాత్మపురంబున కరిగె [3]వాత్సల్యత నీవు దక్కఁగ నాకు హితము సెప్ప
నొడయుఁ డెవ్వఁడు భవదుపదిష్టపథమున నిష్ఠమె నడచెద నెమ్మనమున
నీవు ప్రీతిని బొందు నృపముఖ్య నావుడు నాతఁడు సంతస మంది యతని
ఆ. నధిప విశ్రమింపు మధిక శ్రమంబు నా,తనువునందుఁ జెందె నని తగంగఁ
బోవఁ జెప్పి బాంధవావళి కభిముఖుఁ, డయి నిజాలయముల కరుగఁ బనిచి. 80

వ. తాను నభ్యంతరగృహంబున కరిగి సుఖాసీనుం డై యున్నయమ్మానవనాథుతో
గాంధారి దేవా వనంబున కెపుడు విచ్చేయువాఁడ వని యడిగిన నాభూవల్ల
భుం డద్దేవి కి ట్లనియె. 81

క. మాతండ్రి పరాశరసుతు,చేతం బడసితి ననుజ్ఞ శీలపరత్వో
పేతుఁ డగుధర్మతనయుఁడుఁ, బ్రీతి నొడంబడియె బంధుబృందయుతముగన్
ఆ. ఇంకఁ దడయ నేల యింతి వే వెడలుద, మట్లు గల్లజూద మాడి పాప

1 అరుల. 2 బద్ధముం; బంధముం. 3 వత్సల నీవు దక్కంగ నాకు హితంబు సెప్ప.

భాగు లైన నీదు[1]పట్టుల సుగతికి, ననుచు వాఁడఁ దపమునతిశయమున. 83

—● ధృతరాష్ట్రుండు వనవాసంబునకుం బురజనులచే ననుజ్ఞ గొనుట. ●—

వ. అని పలికి యప్పుగువదిక్కు మొగం బయి వారికి సుగతి గల్గునట్లుగానిప్పుడును గొన్ని పుణ్యక్రియ లజాతశత్రుననుమతితో నాచరించి పోదము గాకయని నిశ్చయించి తనకుఁ దపోవనగమనంబున కై పౌరులయనుజ్ఞ గొనవలయు నని పాండవాగ్రజునకుం జెప్పం బనిచిన నతండు దగుపురజనుల నెల్లను [2]బడి నేసి వెలార్చికొనుచు నఖిలబంధుమిత్త్రులునుం దానును వచ్చి ధృతరాష్ట్రుమందిరద్వారపురోభాగంబున నిలిచె నయ్యాంబికేయుండు గాంధారియుం దోడ రా వెడలి వారిసన్నిధికిం జని బ్రాహ్మణక్షత్త్రియవైశ్యశూద్రసంకులం బైనయన్నగరజనప్రకరంబు నుద్దేశించి. 84

సీ. కౌరవకోటియు మీరు బెద్దయుఁ గాల మనఁగి పెనంగి యన్యోన్యసంభృతాధికస్నేహుల రై ప్రవర్తించితి రనఘవర్తనులార వినుఁడు నాదు
పలుకు వృద్ధునకుఁ దపశ్చరణంబున కై వనంబున కేఁగు టర్హ్వాకర్హ
ముచితకృత్యంబుల యోజ మీ రెఱిఁగిన యదియకా మది ముదమార మీర

ఆ. లెల్ల నాకనుజ్ఞ యిచ్చి కానకుఁ బుచ్చుఁ, డనుడు సర్వజనులు నశ్రుసిహిత
దృష్టు లగుచు గద్గదిక నెలుం గెడలఁగ, నార్తి దోఁప నేడ్చి రధిపముఖ్య. 85

వ. విని ధృతరాష్ట్రుండు వారి కిట్లనియె. 86

సీ. ప్రజ ముద మొందంగఁ బాలించెఁ బుడమి శం
తనుఁ డనంతరమ శాంతనవుచేత
రక్షితుఁ డగుచు మీరలు ప్రీతిఁ బొదల వి
చిత్రవీర్యుండు నిర్ధాత్రి యేలెఁ
బదపడి పాండునృపాలుండు మీరు హ
ర్షింపంగ భూమి రక్షించెఁ బిదప
ధర్మనందనునిచందము మీ యెఱింగిన
యది సత్యధర్మాత్ముఁ డైనయితని

తే. ననుసరింపక యన్యాయ మాచరించి,దుర్ణయంబున నిలయేలి త్రుంచెఁ గులము
నుర్విఁ గలభూపతులను దుర్యోధనుండు,వానిదుశ్చేష్టలకు మూల మేన కాదె.

వ. అది మీ మనంబులం బెట్టక. 88

క. మహి లెస్సగ రక్షించిన, మహితగుణులయన్న కొడుకు మనుమం డని నా
కు హితంబు గోరి కరుణా,సహితుల రై యిం డనుజ్ఞ సద్వ్రతమునకున్. 89

వ. అని యప్పు డజ్జనంబులమనంబుల లేకున్నను దనకీ ళ్లగ్గడించి యరణ్యగమనానుజ్ఞాకరణంబునకుం బ్రార్థించి యవ్విభుండు వెండియు. 90

---

1 పట్ల సద్గతికిని. 2 బిందు నేసికొని వెలార్చి.

ఆ. వృద్ధ కృపణ పుత్రవిరహిత గాంధారి, యీనేలంతఁ జూచియైన మీర
లకట కాననమునఁ గరుగుట మేలని, మా కనుజ్ఞ యిండు మాన్యులార. 91
వ. అని పలికి పాండవాగ్రజుం జూచి. 92
సీ. తమ్ములనడుమ నీతండు దిక్పాలక మధ్యభాసితుఁడైన మఘవుఁ బోలి
మహనీయవిభవసమగ్రత వెలిఁగెడు నేమిట నేమఱి కెపుడు మీర
లీతనిఁ బొడవి సంప్రీతిగ వర్తింపుఁ డయ్య యిల్లడ యిమ్మహానుభావు
నిడితి మీకడ మిమ్ము నెల్లభంగులఁ దనపరిపాలనంబున బరమసుఖులఁ
ఆ. గా నొనర్చువాఁడు గా నప్పగించిన, వాఁడ నేను మీకు వేఁడి దాఁకు
నట్లుగాఁ జరింప నస్మత్కులీనుల, కధికదుఃఖకారి నైతిఁ గాని. 93
క. ఆరయ నెన్నం డైనను, మీరలు నా కెగ్గు గాఁగ మెలఁగుట లేదో
పౌరవరులార నన్నుఁ గ, గారవమున ననుప రయ్య కాననమునకున్. 94
వ. అనినం బౌరజనంబు లేడ్పులు మ్రింగికొని యొండొరులం జూచుచు నూరకున్న
నమ్మహీశ్వరుండు మఱియును. 95
సీ. సాధుచరిత్రయు శాంతయు నైనయిగ్గాంధారియును నేను గాఢవినయ
మార మీ తెలివిట్లు గోరుచున్నార మఖిలధర్మాభిజ్ఞుఁ డగుపరాశ
రాత్మజుండును ధార్మికాగ్రణి పాండవాగ్రజుఁడును నాకు నరణ్యగమన
మునకు నిచ్చి రనుజ్ఞ మోడ్పుఁ గేలొదల గదియించి మిమ్ము వేఁడెదఁ గృపాధ్య
తే. లార యనుమతి సేయుఁడు మీరు ననుడు, వార లుత్తరీయంబులు వదనవినిహి
తములుగాఁ జేసికొని రోదనము రవంబు, లెసఁగఁ జేసిరి విను ధరణీశవర్య. 96
వ. అట్లేడ్చి యుడిగి తమయంతవట్టునుం గూడికొని కార్యవచనంబు లార్యచరితుం
డును జతురాలాపకల్యుండును నగు[1]శంబు వనువిప్రోత్తమునకుం జెప్పి యుత్తే
జించిన ధృతరాష్ట్రునితో నాడు మని నియోగించిన నాతం డారాజు నగ్ర
భాగంబునఁ జేరి సవినయంబుగా ని ట్లనియె. 97

ధృతరాష్ట్రునితో శంబు వనువిప్రుఁడు పౌరజనసమ్మతి సెప్పుట.

సీ. భరతవంశోత్తమ పౌరజనంబులు దమమాటలుగ భవత్సన్నిధాన
మున నన్నుఁ సన్న్యాస మొనరింపఁ బంచిన యట్టిభాషణము లేకాగ్రబుద్ధి
నవధరింపుము మీమహాన్వయంబున మహీవిభులయం దొప్పమి వెదకియైనఁ
గానము మము మీరు గన్నట్టిప్రజల నెట్లట్ల రక్షించితి రాదరమున
తే. వినుము దుర్యోధనుండు సేసినయనర్థ
మొక్కటియు లేదు నినుఁ ద్రిలోకోత్తరుండు
సత్యవతికొడు కే మని సమ్మతించి
పంచె దానిన చేయుము పరమనియతి. 98

1 శాకల్యుం డను.

క. అడలడఁ బడఁగా మమ్మును, విడిచితి గురు వైనశోకవేదన యే మిం
కుడిపికొనునప్పటికిఁ దో,డ్పడు నీ దగుసద్గుణములు బంధులువోలెన్. 99

ఆ. ధాత్రి శంతనుఁడు విచిత్రవీర్యుఁడుఁ బాండు,రాజు నెట్టు లట్ల రాజరాజు
ప్రజకు సంతసముగఁ బాలించె నీయందు,నతనియందుఁ గలదె యధిప యెగ్గు.

వ. భీష్మద్రోణకృపద్రౌణికర్ణకృతవర్మశల్యు లొక్కదిక్కును భీమార్జుననకులసహదేవ
ద్రుపదవిరాటసాత్యకు లొక్కదెసయు నై విధిప్రేరణంబునం బోరిరి వారివలన
నఖిలక్షత్త్రియసంక్షయం బావహిల్లె నది యొక్కదుర్యోధనుచేతన యయ్యెనె
యట్లుం గాక రణంబు రాజుల కుత్తమధర్మంబ కాదె యందులమరణంబును
సుగతికరణకల్యంబు నీసుతుండు సహాయులుం దానునుం బుణ్యలోకసౌఖ్యం
బునం బొంది యున్నవాఁడు ధర్మాచరణశాలివగునీకును సుగతిప్రాప్తి సులభంబ
యగు నిట మీఁదటికి మాభాగ్యంబునం జేసి పరమకృపాభరితులైనపాండవులు
మాకు రక్షకులు గాఁ బడసితి మాకర్ణింపుము. 101

తే. స్వర్గమైనను బాలింపఁ జాలువారు, వీరలకు భూమిపాలనవిధి యనంగ
నెంతపని వీరిచేతికి నిచ్చితిపుడు, మమ్ము నెల్లవిధంబుల మనిచి తధిప. 102

సీ. ధర్మపుత్త్రుఁడు దీర్ఘదర్శి మహోదాత్తసచివుండు బంధురక్షణపరుండు
రిపునెడనైనను గృప పెద్ద భావసంశుద్ధియుఁ బ్రతిభయు సువ్రతంబు
నితనికి వెన్నతో నిడినవి యొరులను దనయట్ల కాఁ జూచుఁ దమ్ము లెల్ల
సన్నుతి కెక్కినసకలగుణముల నిమ్మహాత్ముచందాన మమ్ముఁ బ్రోచు
తే. నాత్రయే దేవవిషయసముచితాగ్ర,హారసజ్జనమాన్యంబులైనగ్రామ
ములు దగంగ రక్షింతురు వెలయఁ దారు,నిత్తు రూళ్లులు దేవమహీసురులకు.

క. మృదువులకుఁ జాలమృదువులు, విదితయశా వినుము పాండవేయులు గడుబె
ట్టిదులు బెడిదంపువారికి, మదలోభిత్వములు లేవు మందున కైనన్. 104

క. శూరులు శాంతస్వాంతులు, పౌరజనప్రకరజానపదచయనిత్యా
పారప్రమదాపాదన, పారగు లతులగురుభక్తిపరతంత్త్రాత్ముల్. 105

తే. గొంతిదేవికిఁ గోడండ్రకును మనములఁ,గరుణ యగ్గలమైయుండు ధరణినాథ
పౌరులందును జనపదప్రజలయెడను, నాడుదురు మేలు దమకగ్గమైనయపుడు.

తే. వీర లెప్పుడు మము నీవు గారవించు
టెఱిఁగి మన్నింతు రమలినహృదయ కలఁక
దక్క ధర్మజుపై రాజ్యతంత్రభార
మిడి మనంబున నూఱడి యిచ్చ సలుపు. 107

వ. అని చెప్పి నిట్లవిప్రప్రముఖంబునం బౌరులభాషణంబులు విని ధృతరాష్ట్రుండు
ప్రీతుం డయి సముచితప్రకారంబుల నజ్జనంబులం గ్రమంబున వీడుకొలిపి కౌం
తేయాదిబంధువులను మిత్త్రులను నిజనివాసంబులకుం బోవంబనిచి గాంధారి

సమేతుండై యభ్యంతరమందిరంబునకరిగి యద్దినశేషంబును రాత్రియుం దగు
వర్తనంబులఁ గడపి మఱునాఁడు విదురుని రావించి మృతులయినబాంధవుల
కెల్లను సవిశేషశ్రాద్ధంబులు సేయుతలంపు పుట్టి కొన్నిదివసంబులు పయనంబు
మానితి మానితమాననీయచరిత్రుం డగుధర్మపుత్త్రుపాలికిం బోయి నీవిక్కా
ర్యంబు సంఘటింపు మని పనిచిన నతం డట్ల చేసెద నని యనుజసహితుండై
యున్నయన్నరేంద్రునిం గాంచి. 108

సీ. మాతండ్రి సురనదీసూతిబాహ్లికులకు సోమదత్తునకుఁ దత్సూనునకును
దుర్యోధనాదిసుతులకును దక్కను గలుగుబంధులకు నుత్కర్ష మెసఁగ
శ్రాద్ధముల్ సేయువిచారంబు దోఁచిన మసలెఁ గార్తికపౌర్ణమాసిదాఁక
వనమున కరుగఁ దప్పని నీకుఁ బోలినయట్టులు గావింపు మనిన నాతఁ

తే. డెంతయును వేడ్క నమ్మాట కియ్యకొనియె
నర్జునుండును ప్రీతుఁడై యర్హ మనియె
భీముఁ [1]డపుడు గమర్చినమోముతోడ
విదురవదనంబు సూచుచుఁ బెదవు లదర. 109

వ. ఏమేనిం బలుకం జూచిన బీభత్సుండు మెలుపున నతని వారించి యల్లన యి
ట్లనియె. 110

సీ. రాజు వృద్ధుఁడు ధృతరాష్ట్రుండు భీష్మముఖ్యజ్ఞాతులకు శ్రాద్ధకర్మ మాచ
రింపఁ దలంచి యర్థించె [2]భవజ్జితధనధాన్యములు నీవు దాని కియ్య
కొనమి యశంబునకును ధర్మమునకు విధ్వంసంబు సేయదే ధర్మతనయు
తలఁచినపని విఘ్నితముసేయఁ దగునయ్య మనకు నయ్యంబికాతనయుఁ దొల్లి

ఆ. వేఁడికొండు మతఁడు వేఁడెడుఁ గానకు, నేఁగుచుండి మనల నిప్పు డింత
సూడ వలదె యొండు లాఁడక యప్పని, సలుపు టొప్పు బాహుశాలి నీకు. 111

క. అని చెప్పఁగఁ జెవి [3]దాఁటిచి, విని ధర్మతనూజుఁ డంత విజయునిఁ బొగడెన్
మనమున నమ్మాటల క, య్యనిలతనయుఁ డిట్టు లనియె నన్నరుతోడన్. 112

భీముఁ డర్జునునితో ధృతరాష్ట్రునుద్యోగంబునకుఁ బ్రతికూలించి చెప్పుట.

క. మును చేసినయవి సాలవె, విను గాంగేయాదిబంధువితతికిఁ దగ నిం
కను శ్రాద్ధంబులు వలసిన, మనము దగమె చేయ దుష్టమతి యతఁ డేలా. 113

క. మఱచితె యాతఁడు మనలం, బఱచినబన్నములు భీష్మబాహ్లికముఖు ల
త్తఱి నెట వోయిరి వారల, నెఱుఁగమె మన మట్టిబంధు లేటికి మనకున్.

వ. వారివిషయంబైనమేలునకు మాటాడుట యెగ్గు గా దాకర్ణింపుము. 115

తే. కర్ణునకుఁ జేయవలసినగౌరవమున, గొంతి యింకను శ్రాద్ధ మత్యంతవిభవ
ముల్లసిల్లంగఁ జేయుఁ గా కుచితనిరతి, యావిధమునకు మాటాడసూవె యెగ్గు

1 డప్పుడు గనలిన. 2 భవజ్జాత ధన. 3 వాలిచి.

వ. అని పలికి వెండియు. 117

సీ. పాంచాలి నవమానపఱచిన తెఱఁగును నయ్యెంతి వెనుకరా నడవిఁ గలయ
ధర్మజు చన్న చందంబును మది గీఱి [1]యుండక మఱి పెట్టు లోలనె నీకు
నాంబికేయుఁడు దండ్రి యగుట నాఁడెట వోయె భీష్ముండు మొదలగు పెద్దవారి
బాంధవం బె మయ్యెఁ బార్థ యీవిదురుఁ డెఱుంగఁడే వారలభంగి యనిన

ఆ. ధర్మజుండు భీముఁ దగువచనముల న,దల్చె నరుఁడు మఱియుఁ దగఁడె పూజ
కాంబికేయుఁ డిట్టు లనకుము మనకు న,గ్రజునిపనుపు నేఁత వ్రతము గాదె. 118

క. అని భీము నదిమి విదురునిఁ, గనుఁగొని మాతండ్రి పుణ్యకర్మము లెమ్మెఁ
దనబంధులకై చేయఁగ, మనంబునం దలఁచె నాసమంచితభంగిన్. 119

క. నాయింటిధనము గైకొని, చేయఁ గలాఁ డమ్మహీశుచిత్తము సంతో
షాయత్తంబుగ వేగమ, పోయి యనఘ చెప్పు మవ్విభుఁడు ప్రియ మందన్. 120

చ. అన విని మెచ్చి ధర్మసుతుఁ డర్జునునిం గొనియాడి యాదరం
బున విదురుం గనుంగొని ప్రభూతవిధానములన్ నిజేచ్ఛ నా
ధనమును నర్జునార్థమును దాఁ గొని శ్రాద్ధము లాచరించువాఁ
డనఘ కురూద్వహుం డిది మదాత్మకు నిం పని విన్నవింపుమీ. 121

వ. అని చెప్పి మఱియు ని ట్లనియె. 122

క. వనవాసాయాసంబుల, ననయంబును నలఁగి దాని నాత్మ నిడి మరు
త్తనయుండు పెక్కు లాడెఁ ద,గనిమాటల దీన రాజుఁ గనలకు మనుమీ. 123

క. ఇతఁ డేమి యన్న నే మగు, ధృతరాష్ట్రుఁడు మాకుఁ బరమదేవత విను స
న్మతిఁ దత్ప్రసాదముం బడ,సితి మేమును దత్కృతాభిషిక్తుల మనఘా. 124

వ. అని పలికి యప్పుడమితేఁడు వికచవదనుం డగుచు 125

క. మాతండ్రి నిష్టవిధములఁ, బైతృకవిధు లాచరింపఁ బంపుము [2]రథ్య
వ్రాతకనకగోరథములఁ, జేతి కొదవ నర్జునుండు సేర్చుచు వచ్చున్. 126

క. గ్రామములు దేవతలకును, భూమిసురులకును గురుప్రభువు నిమ్మనుమీ
పో మసలితి చెప్పు మాతని, కీమాటలు వలయుపనుల కీవు మెలఁగుమీ. 127

క. అనినఁ బ్రియ మంది విదురుఁడు, సని యానృపుతో నజాతశత్రుకడకు నీ
పనిచినపనికిం బోయితి, వినిపించితిఁ దెఱఁగ తండు విని మోదమునన్. 128

క. నరువలను సూచె నతఁడుం, బరమప్రియభరితుఁ డయ్యెఁ బార్థివవర య
య్యిరువురుఁ బ్రాణంబులు డా, పరు నీకును ధనము దాఁచుపని గలిగెడినే. 129

క. చేయుము విచ్చలవిడి గాం,గేయప్రముఖులు నిరస్తకిల్బిషులై మో
దాయత్తచిత్తులుగ భూ,నాయక శ్రాద్ధములు జగమునం బొగ డెసఁగన్. 130

చ. కనకము మేలిరత్నములు గ్రామములున్ హయగోవ్రజంబులుం

1 యుండఁగ. 2 రత్న, వ్రాతకనకగోహయములఁ, జేతోరతి నర్జునుండు.

దనియఁగ నిమ్ము సర్వవసుధాసురకోటులకున్ నిజేచ్ఛ నీ
తనయులు పుణ్యలోకసుఖధామము లై విలసిల్లునట్లుగా
ననుటయు నాంబికేయుహృదయంబున మోద మెలర్చె భూవరా. 131

చ. పదపడి భీముమాట లొకభంగి నెఱుంగఁగఁ జెప్పి వాఁడు దు
ర్మదుఁ డవిపాటి గావు కురురాజమహత్తర పెట్టకుండు నీ
హృదయమునందు వాని నని యేర్పడ ధర్మజుపార్థువాక్యముల్
విదురుఁడు సెప్పె సంతసము వెల్లిగొనంగ ననేకభంగులన్. 132

ఆ. అట్లు సంతసిల్లి యధిప కార్తికపౌర్ణ, మాసి నవ్విభుండు మహితభూమి
దేవకోటి నెల్ల రావించి యంచిత, శ్రద్ధఁ జేయఁ దొడఁగె శ్రాద్ధవిధులు. 133

సీ. కనకాదివస్తువుల్ గడువేడ్క ధర్మనందనుఁడు వృత్త్రైర నుదాత్తభంగి
బాహ్లీకునకు గంగపట్టికి సోమదత్తునకుఁ దదీయపుత్త్రునకుఁ దొలుత
[1]నంచితశ్రాద్ధంబు లాచరించె సుయోధనాదికుమారుల కందఱకును
జేర్వేర క్రియ[2]లు నీప్సితవిధంబులఁ దగనొనరించె సింధురాజునకుఁ దక్క

ఆ. గలుగుబంధులకును వలయురాజులకును, ద్రోణునకును బుద్ధిఁ దోఁచినట్టి
యిష్టజనములకు నహీనభవ్యప్రకా, రములఁ బారలౌకికము లొనర్చి. 134

చ. అతులితరత్నకాంచనగవాశ్వవిభూషణవస్త్రకన్యకా
క్షితిముఖవస్తుదానములు కీర్తన కెక్కఁగ నవ్విభుండు సు
వ్రతుఁ డయి చేసెఁ బంచదశవాసరముల్ నిజదానలౌల్య మ
ప్రతిహతవృత్తిఁ జెల్ల విని పాండుసుతాగ్రణి ప్రీతిఁ బొందఁగన్. 135

ఆ. భూమిదానవిధులు భూవర యొకమాత్ర, నంబికాతనూజుఁ డాచరింప
నంతఁ బోక యూళు లగ్రజన్ములకు నీ, నతనిఁ బనిచెఁ బాండవాగ్రజుండు. 136

ధృతరాష్ట్రుఁడు గాంధారీసహితుం డై వనంబునకుఁ బోవుట.

వ. పనిచినం బ్రియంబు పెంపున హృదయంబు పల్లవింప నాభూవల్లభుం డనేక
గ్రామంబు లగ్రహారంబులు గావించి గాంధారరాజు మొదలయిననిజబంధు
వులకు బహులదక్షిణలు గాఁ బారలౌకికక్రియలు సేసె నిట్లు ధృతరాష్ట్రుండు
భారతరణంబున మరణంబు నొందిన బంధులోకంబునకుం బుణ్యలోకసౌ
ఖ్యాతిశయపదంబు లగుపరమశ్రాద్ధంబులు నిర్వర్తించి కృతకృత్యుం డై
సర్వకృత్యంబులుం జలిపి పాడ్యమినాఁడు రేపకడ ఋత్విక్సమేతుం డై యిష్టి
నడపి పాండవులను దక్కటిబంధువులను మిత్త్రులను రావించి వనవాసంబునకు
సంకల్పంబు సేసి సకలభృత్యజనంబులకు సర్వధనంబు లిచ్చి గాంధారీసమన్వి
తుం డై వల్కలాజినంబులు ధరియించి యక్షతగంధపుష్పంబుల గృహంబుఁ
బూజించి సర్వపదార్థంబులుం బరిత్యజించి [3]యద్దేవియుఁ గదిసి నడవ యాజకు

1 నర్థిమై శ్రాద్ధంబు. 2 లతిస్ఫీతవిధంబుల నొనరించె. 3 తనదేవియుఁ.

లగ్నులు నుపకరణంబులును ధరియించి ముందటం జేరువ నరుగ నగరు వెడలె నట్టియెడ నే తెంచి. 137

క. గొంతి మొదలైన కౌరవ, కాంతాజను లెల్ల నెవ్వగలఁ బొగులుచుఁ బ
[1]ర్యాంతంబుల బాష్పసలిల, సంతానము లురులఁ దోన చనుదేరంగన్. 138

వ. అజ్జనపతి సనుచుండె. 139

తే. పాండవాగ్రజుఁ డక్కురుభర్తవలను, [2]శోకదీనుఁడై తప్పక చూచి యేడ్చె
హా మహారాజముఖ్య యెందరిగె దనుచు,నొడలు కంపింపఁ జదికిలఁబడియె నధిప.

క. నరుఁ డనునయించె వెస న, న్నరపతి నెత్తుచును దా ననయమున్ వనటం
బురపురఁ బొక్కం గురుభూ,వర యద్దెస తెలియఁగు రాదు వాక్ప్రవ్యంగన్. 141

వ. భీమసేననకులసహదేవులును గృపయుయుత్సుసంజయులును ధౌమ్యాదిధరణీసురులును శోకవ్యాకులత్వంబు నొందిరి గొంతి యడలుచు గాంధారికరంబు నిజస్కంధంబున నిడికొని నడవ నయ్యంధనృపతి గాంధారిస్కంధభాగకలితబాహుండై పోవుచుండె నప్పుడు పాంచాలియు సుభద్రయుఁ జిత్రాంగదయు నులూపియు సపుత్త్ర యగునుత్తరయు మఱియుం గలయట్టిమగువలుం గురరీనిచయనాదంబులచందంబు దోఁప నాక్రందనంబు సేసి రయ్యవస్థ జూదంబు నాఁడు పాండవులు పురంబు వెలువడినప్పటిదశం బోలి యుండె నట్లు ధృతరాష్ట్రు కాననగమనంబు నిశ్చితం బగుటయు నాబాలవృద్ధంబుగాఁ బురజనంబు గనుంగొనం జనుదెంచిన. 142

ఆ. వచ్చి రెండకన్ను వానకన్నును నెఱుం, గనిపురంధ్రు లెల్లఁ గరము వంతఁ
దలరునంతరంగములతోడ నక్కురు,వృద్ధుఁ జూడ నార్తివికలగతుల. 143

క. నేలను హర్మ్యంబులపై, నోలి నిలిచి చూచుమానవోత్కరములశో
కాలాప[3]విలాపంబులు, నేలకు మింటికిని నడుము నిండి చెలంగెన్. 144

వ. ధృతరాష్ట్రుండును బురద్వారంబు నిర్గమించుచుండి సకలపౌరజనంబుల నిలువం బనిచె విదురుం డక్కురువృద్ధునితోడ వనంబున కరుగుటకు దృఢనిశ్చయుండై పలికె సంజయుండు నవ్విధంబువాఁ డయ్యెఁ గృపాచార్యుండును యుయుత్సుండు నత్తెఱంగుమాట లాడిన నాంబికేయుండు వారిని వారించి ధర్మనందనున కప్పగించి నిలిపి కొడండ్ర నెల్లను సముచితవచనంబుల మరల నియమించిన వార లావైచిత్రవీర్యునకు గాంధారికిం బ్రణమిల్లి బాష్పంబులు వదనంబున వెల్లిగొనుచుండ వీడ్కొనియును బాండురాజమహిషిం జూచికొని వెనుకం జనుచుండి యాసమయంబున నజాతశత్రుం డాగొంతి కిట్లనియె. 145

క. మాయయ్య కాననమునకుఁ, బోయెడు నే నితనితోడఁ బోయెద శుశ్రూ
షాయత్తుఁడనై యుండెద, నీయుపిదలఁ గొనుచు మగిడి యేఁగుము తల్లీ.

చ. అనుటయు గొంతి యక్కురుకులాగ్రణి కిట్లను నీవు దోడఁ గా

1 తాంతముల బాష్పజలకణ, సంతానము. 2 శోకవీనుఁడై. 3 విరావంబులు.

వనమున కేఁగుదెంచుట జనస్తవనీయచరిత్రుఁ డివ్విభుం
డనుమతి సేయునే యుడుగు మాపని యియ్యమ యత్త నాకు నీ
మనుజవిభుండు మామ గరిమంబుగ వీరలఁ గొల్చి పోయెదన్. 147

తే. ఇతని కియ్యమకును విను మేన చువ్వె, వలఁతి శుశ్రూష సేయంగ వత్స మీర
లానికి నేర్తురే వీర లడవి కరుగ, నింట నుండఁగ నామన మియ్యకొనునె.

వ. అనిన నాధర్మపుత్త్రుండును దమ్ములు నుచితవచనంబుల వేఁడికొనిన నద్దేవి
యగ్రతనయుం గనుంగొని. 149

క. వీరలయెడఁ గొడుకా [1]యప,చారంబులు వలుకుదునె విచారము విడు మే
నేరూపంబున నిలువన, గారవమున నిది వ్రతంబు గాఁ గైకొంటిన్. 150

వ. అని పలికి నిజస్కంధంబున నున్న గాంధారికరంబుఁ గరంబు నయంబునం బాపి
యతనిదిక్కు మొగం బై. 151

క. నీ వేమియు ననకుము సహ,దేవుని నేమఱక యరయు దినకరసుతునిన్
భావమునఁ దలఁపు మేనా, దేవసమునిపుట్టు వడఁచితిం గపటమునన్. 152

క. అది పాపము దానికి నా, మది నెప్పుడు వగతు విమలమానస యక్కీ-
డు దొలంగునట్లుగా స,త్పదార్థదానములు సేయు తాత్పర్యమునన్. 153

ఆ. అవ్విధమునఁ గర్ణుఁ డాఱడిఁ బోయిన, నాదుమానసంబు వోదు నూఱు
పఱియ లై తలంప బలుతాతఁ జేసిన, వారు గాఁగ వలయు వంశవర్య. 154

క. నీవును దమ్ములు భక్తిభ,రావేశముతోడఁ దలఁపుఁ డమ్మహితాత్మున్
ద్రోవది నెప్పుడు దృఢసం,భావన మన్నింపు మయ్య పౌరవముఖ్యా. 155

క. భీమార్జుననకులమనఘ, కామంబులు సఫలతా ప్రకాశంబులు గా
భూమీశ యరసి యొనరుపు, మేమిట నేమఱకు ధర్మ మిల యరయునెడన్.

వ. అని పలికి నానిశ్చయంబు శిథిలంబు గాదు మీరు మరలుం డని పలికిన బాండ
వాగ్రజుండు విషాదం బంది యూరకుండె భీమాదులు డెందంబులు గొంద
లం బంద నశ్రు లొలుకం దలలు వాంచి రిట్లమ్మొత్తంబుగ మనంబు [2]గుదివడు
చు మందం బై చెల్ల ధృతరాష్ట్రుండు [3]గొండొకయెడ గలుగం జనియె నా
ధర్మతనయుండు దల్లియాననం బాలోకించి. 157

ధర్మరాజు కుంతిని వనంబునకుఁ బోవల దని ప్రార్థించుట.

సీ. ఇదియేమి సేయంగ నెత్తికొం టమ్మాట యాడకు మేను నిన్నడవి కేఁగఁ
బనుతునే మముఁ దొల్లి పనిచి పనుల్ గొనుభంగిన సామ్రాజ్యభారనిర్వ
హాణము తెఱంగులు నప్పటి కప్పటి కిట్లని యానతి యిచ్చి నడపఁ
బంపక యున్న నొప్పమి రాదె మాకు మున్నీవును గృష్ణుండు నేవిధమున
తే. నడపితిరి కార్య మెఱుఁగవే యడలువెల్లి

1 యుప,చారంబులు. 2 కుదివడుచు. 3 గొండుక యెడ.

మమ్ము. బాంచాలి నిటు ముంచి యమ్మ యడవి
నెట్టు లుండెద వనఁగ నయ్యింతి బాష్ప
పూర్ణనయన యై యూరక పోవుచుండె. 158

ఉ. అయ్యమలాత్మ తోడఁ బవనాత్మజుఁ డిట్లను ధర్మపుత్త్రు నీ
వెయ్యది యుక్తహేతువుగ నిమ్మెయిఁ బాసెదు నీదుపన్నువం
గయ్యము సేసి భూపతినికాయములం బరిమార్చిఁ దల్లి నీ
కియ్యనలక్ష్మి నూఁది [1]చరియింపక యిప్పుడు వాయఁ బాడియే. 159

క. మనమునఁ దోఁచినదానము, లనుదినమును జేయుచును సమాశ్రితజనులం
బెనుచుచు బంధులఁ బ్రోచుచు, జనసుతచరితమునఁ బరగు సౌజన్యనిధీ. 160

క. వనమున మాద్రీపుత్త్రులు, వెనుఁబడుటకుఁ దలరి తెట్లు విక్రమమునకుం
గొనకొల్పి తిట్లు వీరల, ననూనదుఃఖముల ముంచి యనుగం దగునే 161

వ. అనియు నట్టియెడ. 162

క ద్రోఫదియు సుభద్రయు శో,కావేశం బడర మోము లశ్రులఁ దోఁగం
గా వెక్కి వెక్కి యేడ్చిరి, భూవర పాండుక్షితీశపుత్త్రులు నేడ్వన్. 163

క. పరిజనములు గన్నీళ్లులు, దొరఁగఁగ [2]నడ లొంది వారితోడం జని రి
ప్పురుసునఁ దనదుతనూజులు, మరలమికిం బొందు రాజమహిషి మఱుఁగుచున్.

వ. తెగ నాడ కున్నఁ బోవ రని కన్నీరు దుడిచికొని వారలం గలయం గనుంగొని
వారలు విను చుండం దత్పరిజనంబులతోడ. 165

సీ. దుర్ద్యూతమునఁ దారు దూలపోవుటయును నాసభ నపకీర్తి యగుతెఱంగు
వాటిల్లుటయుఁ బెక్కుభంగుల నడవుల నిడుమలఁ బడుటయు నే సహింపఁ
జాలక కార్యంబు చర్చించి సంధిమై నొవ్వని వారెల్ల నవ్వఁ దలలు
వంచి కౌరవులలో వర్తింప నే లని హరితోడ నాడితి నవ్విధమున

ఆ. మాననీయు ధర్మసూను నాగాయుత, బలుని భీము శత్రుభంజనైక
శీలుఁ బార్థు శౌర్యలోలురఁ గవల దైన్యంబు నొంపఁ జూచు టర్హ మగునె.

వ. అని ధర్మతనయువదనంబు వీక్షించి పాంచాలిం జూపి. 167

సీ. గౌరవంబున సుకుమారత్వమున నొప్పు నిప్పాత్రిఁ దల వట్టి యీడ్చి తెచ్చి
సభలోన నట్లు దుశ్శాసనుం డవమాన పెట్టంగ నచ్చటి పెద్ద లెల్లఁ
బలుకక యుండ నబ్బన్నంబునకు నోర్వ వలసె మీ కప్పటి కలఘుతేజ
నీతేజ మట్టులు నీ ఱయి పోయినఁ బాండునికు ము సెప్పంగఁ జూప

తే. లేక [3]పోదె యిబ్భంగిఁ బల్కుతి ముకుందు,తోడ నేను మీ రెమ్మెయిరూఢి కెక్కి
వెలుగఁ గోరుటకతమునఁ దలఁచి దాని, ననిలసుతుఁడెత్తి పెట్టనేమనఁగఁగలదు.

---

1 చరియింపఁగ నిప్పుడు. 2 నడలాడ వారి. 3 పోక కబ్భంగిఁ.

వ. అనిన విని ధర్మసుతుండును భీముండును సిగ్గువడి రిట్లు వలికె గొంతి యిమ్మాటకు భీముచిత్తం బెట్లగునో యనుతలంపున ధర్మసుతున కతనిం జూపి.

ఉ. నామది నొండు లేదు విను నవ్వితి నీతనితోడ నీదుల
క్ష్మీమహిమన్ మనం బలరఁ జేసితి నుత్తమదానముల్ జన
స్తోమనుతంబు గా నడపఁ జూచితి జన్నము గన్నులార నిం
కేమికొఱంత నా కుడుగ నెట్లును బోదు నరణ్యవృత్తికిన్. 170

తే. రాజ్యఫలము గామింపఁ బుత్రా సమగ్ర, తపమునకు ఫల మైనయుత్తమగతిప్ర
సిద్ధి గోరుదు నదిఁ గల్గఁ జేత కిట్టి, తోడు మఱి నాకుఁ గలుగునే దురితదూర.

క. కురురాజునకును దేవికిఁ, బరిచర్య లొనర్చుచుం దపంబునఁ గృశతం
బొరయుతనువుతోఁ గడపెదఁ, గరమునియతి నింకఁ గలుగుకాలము వత్సా.

వ. మీరు మరలుం డనియె నట్టియెడ నప్పాండురాజమహిషి దమతోడ వనవాసంబున కై వచ్చుటకుం గడంగుటయు దాని కొడంబడక పాండవులు దగుపలుకులం బ్రార్థించుటయు నెఱుంగుం గావున ధృతరాష్ట్రుండు ధర్మతనయుం డెట్లు సెప్పె నట్లు సేయు మని విదురసంజయులచేత నద్దేవికిఁ జెప్పి పుత్తెంచిన వార లేతెంచి యబ్భంగి సెప్పినను వదలక వారిపలుకు లాయమ వారించి దృఢనిశ్చయంబునఁ గొడుకులఁ గోడండ్రను దక్కటిబంధుజనులను సర్వభరతభార్యలను బరిజనంబులను గలయం గనుంగొని యిక్కెల వచ్చెదరు నిలువుండు సుఖులరై యుండుం డనుటయు. 173

క. హృదయములు దలర నందఱుఁ, బ్రదక్షిణముగాఁగ నేద్పుఁ గ్రందు చెలుఁగు లె
ల్ల దెసలఁ జెలఁగఁ దిరిగి తత్పదంబులకు నెఱఁగి వంతఁ దనువులు దూలన్. 174

వ. నిలిచి రందుఁ బాండవు లేవురుం బాండురాజమహిషి ననుప మఱియుం జనియాయమను ధృతరాష్ట్రగాంధారులను గలపి వారల నిరుపుర నుద్దేశించి మీరు వనంబునకుం బోయి తానును లేకున్న మా కెట్లు కాలంబు గడప వచ్చు ననుతలంపునం దన్ను నెంత ప్రార్థించినను గొంతి నిలుచుట కొడం బడ దయ్యె నీసాధ్వికి బుద్ధి సెప్పికొనుచుం బరిచర్య సేయించుకొం డని యప్పగించి యారాజునకు నద్దేవికిం గుంతికిం బ్రదక్షిణంబు సేసి దండప్రణామంబు లాచరించిన దీవించి వారామంత్రణంబు సేయ నాధర్మపుత్త్రాదు లశ్రుప్లావితంబు లగువదనంబులతోడ మరలి వనితాజనంబులం దోడ్కొని. 175

తే. పొగులుచును నల్లనల్లన పురికి నరిగి
[1]రదియు నుమ్మలికంబు ప్రో వైనయట్లు
సూడఁ గూడక యుండంగఁ జొచ్చి రాత్మ
మందిరము లందఱును బుధమాన్యచరిత. 176

---

1 వ్యథయు నుమ్మలికంబు.

వ. అట్లు పురప్రవేశంబు సేసి ధర్మనందనుండును దమ్ములుం దగినవర్తనంబుల నుండి రట యక్కురువృద్ధుండు నిశ్చింతుం డై గాంధారియుం గుంతియు విదుర సంజయులు నగ్నిహోత్రంబునకు వలయుబుత్విగ్జనంబులతోడ నరుగుదేర నలయక భాగీరథీతీరంబునకుం బోయి యొక్కయోగ్యప్రదేశంబున విడిసెం దదనంతరంబ యతండు. 177

క. స్నానాదికవిహితానుష్ఠానంబులు నడపి శ్రుతివిశారదభూదే
వానీకప్రణయనమున, మానితరుచి వెలుఁగు చున్నమహితాగ్నులకున్. 178

తే. అర్చ లిచ్చి హోమంబు సమంచితముగఁ, జలిపి యెల్లవారలకుభోజనముసంఘ
టించి యాహారవిధి యాచరించి విదుర,సంజయులయొనర్చినదర్భశయ్య నుండె.

ధృతరాష్ట్రుఁడు శతయూపరాజర్షి యాశ్రమంబున వసియించుట.

వ. ఆశయ్యకు ననతిదూరంబునం గల్పితం బైనతల్పంబున గాంధారియుం దదనం తరసన్నిహితశయనంబున గొంతియు నింత నంత విదురసంజయులును జుట్లం దమకుఁజూడం బోలినచోటుల యాజకజనంబును విశ్రమించి రట్లద్దినశేషంబు సనిన సాయంతనకృత్యంబులు సలిపి రయ్యామిని యచ్చటఁ గడపి సూర్యో దయసమయంబునం గాలోచితకరణీయంబులు నిర్వర్తించి యాంబికేయుండు దనవారును దానును గంగానది యుత్తరించి చని కురుక్షేత్రంబుఁ బ్రవే శించి యొక్కపుణ్యాశ్రమంబునుపాంతంబునం దరుచ్ఛాయాశీతలం బైనసిక తాతలంబునం నాసీనుం డయ్యె న ట్లక్కురురాజు నిజాశ్రమప్రదేశంబునకు వచ్చుట శతయూపనామధేయుండును గేకయవంశవర్యుండును దపోధుర్యుం డును నైనరాజర్షిసత్తముండు విని యయ్యెడకు వచ్చి. 180

క. కని గారవంబునం దోడ్కొని చని యర్ఘ్యాదివిధు లకుంఠితవినయం
బున నడపిన నయ్యాశ్రమ,మున నతఁడు వసింపఁ గోరె భూపవరేణ్యా 181

క. కోరిన విదురాదులు నా, కౌరవపతితలఁపు మేలుగాఁ గొని తగ న
చ్చేరువను బర్ణశాలలు, వే రచియించి రుచితంపువిధమున నధిపా. 182

వ. అం దక్కురువిభుండు దానును గాంధారియుఁ జీరాజినవసనులును సువ్రత పరులు నగుచుఁ గుంతివిదురసంజయులతో వసియించి తపం బాచరింప యాజ కులు నిజకృత్యంబులు నడపు చుండి రిట్లు నియమనిష్ఠ లతిశయిల్ల నాభూ వల్లభుం డచ్చటిమును లచ్చెరువంద నచ్చెరువ నతితీవ్రతపశ్చరణంబున నిజాం గంబు నిర్మాంసత్వంబునం జర్మాస్థులు గడియునట్టి కార్శ్యంబు దనకు నొప్పుగా వర్తిల్లె నని యిట్లు ధృతరాష్ట్రువృత్తాంతంబు సెప్పిన విని యవ్విచిత్రవీర్య నంద నుండు పదంపడి యెట్టివాఁడయ్యె మునీంద్రా యెఱింగింపు మనుటయు. 183

శా. ఆశాపాశవిమోచనోపకరణవ్యాకోచహృద్ధామ సం
క్లేశోత్సారకదివ్యనామ వరదృగ్లీలాపునిస్సీమల

త్రిశుంభత్సురలోకచక్రపరశు చ్ఛిన్నాసురానీక వి
ద్యాశోభాస్ఫురణాకృతీ శమదమానంతర్యభాస్వీకృతీ. 184

క. మునిహృదయనిలయపాదా, వినతజనావనవినోద విద్యావిద్యా
ఘనచింతాంతికదూరల, సన పీతస్మితసామజత్వగ్వసనా. 185

మాలిని. అపరిమితవిభూతీ యప్రమత్తానుయాతీ
లపననిభృతవేదా లక్షణస్వైరనాదా
జపపరవరదాయీ సర్వవిద్యావిధాయీ
విపులకృపకటాక్షా విశ్వసంహ్లాదదక్షా. 186

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున యాశ్రమవాసపర్వంబు నందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆశ్రమవాసపర్వము, ప్రథమాశ్వాసము.

సంబంధాయుర్గురు
తాసిద్ధిదచరణపద్మ దాంత్యుస్మిల
ధీసద్మ శాంతిసేవ్యా
వ్యాసాదిమునీంద్రభావ్య హరిహరనాథా. 1

ధృతరాష్ట్రుపాలికి నారదుండు మునులతోవచ్చి యత్తపోవనమహిమ సెప్పుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు వైచిత్రవీర్యుండు పర
మతపోధుర్యుం డయి యుండె నంత నొక్కనాఁడు నారద పర్వత దేవల మాం
డాయను లమ్మహీనాయకుం జూచువేడ్క నయ్యాశ్రమంబునకుం జనుదెంచిన.

క. శతయూపుఁడు నయ్యెడకుం, గుతుకంబున వచ్చె వారిఁ గుంతి వినయసం
భృత యై యందఱను సమర్చితులుగఁ జేసినఁ బ్రహృష్టచేతసు లగుచున్. 3

వ. ధృతరాష్ట్రు కడకుం బోయిన నతండు వినయసంభ్రమంబులతో వినతుం డైన
దీవన లిచ్చి యతనిపెట్టించినదర్భాసనంబుల నాసీను లై యుచితసల్లాపంబులు
సేయుసమయంబున నారదుం డన్నరనాథుతో [1]శతయూపనామధేయుం డయిన
ధరాధిపుపితామహుం డగుసహస్రచిత్యుఁ డనుమహారాజు దనపెద్దకొడుకైన
శతచిత్యునందు రాజ్యభారం బిడి యియ్యాశ్రమంబునకు వచ్చి తపశ్చరణంబున
దుశ్చ్యవనసఖత్వంబు వడసె మఱియును బృషధ్రుండును శైలాలయుండును
బురుకుత్సుండు నిందుఁ దపంబు సేసి యింద్రలోకంబు వడసి రారాజర్షిసత్తము
లనెల్లను నే నీలోకంబున మెలంగుచుండి యియ్యెడం గంటి నయ్యెడం జూ
చితి నిది యితరదుష్ప్రాప్యంబయినపుణ్యప్రదేశంబు నీకుం గృష్ణద్వైపాయను
ప్రసాదంబున నిచ్చట వసియింప సంభవించె నని పలికి వెండియు. 4

సీ. ధరణీశ యిచ్చటితపమున నీవు నానృపులయట్టుల విశిష్టపుఁబదంబుఁ

---

1 శతజిన్నామ...ధరాధిపునత్త యగుసహస్ర.

గందు నీతోడన గాంధారియును వచ్చు మీకు శుశ్రూష యమేయభక్తిఁ
జేసి కుంతియుఁ బతిఁ జేరంగ నరుగు నప్పాండుభూపతి సురపతిసమీప
మున నుండి యెప్పుడు నినుఁ దలంచు నతండు పోఁడిమి సేయఁగలాఁడు నీకు
ఆ. ధర్మమూర్తి యైనధర్మసూనుఁడు దన, యాత్మ గాన విదురుఁ డన్నరేంద్రు
వినుతతనువుఁ దగఁ బ్రవేశించు సంజయుఁ, డతులనాకలోకగతి వెలుంగు. 5
వ. అనిన విని యాంబికేయుండు గాంధారీకుంతీసమేతంబుగా సంతోషంబు నొందె
నప్పుటియందఱును బ్రీతాత్ములై రప్పుడు. 6
క. శతయూపుఁడు నారదుతో, నతులజ్ఞానాభిరామ యడిగెద నిన్నుం
గుతుకంబున నొక్కటి నీ, వితతకృపం దెలియఁ జెప్పవే నా కనుడున్. 7
వ. ఆదేవముని నీయడుగఁదలంచినది యెయ్యది యడుగు మనిన నతం డిక్కురుపతి
సుగతి గను నని నిర్దేశించితి తద్విశేషంబు విన వలతు వివరింపు మనుటయు. 8

నారదుఁడు శతయూపునితో. ధృతరాష్ట్రాదులు సుగతిఁ బొందెడుతెఱంగు సెప్పుట.

సీ. ఆసంయమీశ్వరుం డాతని కిట్లను నిచ్చలు నేను మహేంద్రుకడకు
నరిగి సంభాషణ మాచరించుచు నుండ నాసభ నిక్కౌరవాధినాథు
వలనివార్తలు పుట్టె యలఘుతపోవృత్తి నిష్ఠాతిశయము వర్ణించి రప్పు
డవ్వాసవుఁడు సెప్పె ననఘ నాతో మునిజాతుఁడు ధృతరాష్ట్రజనవిభుండు
తే. తపము మూఁడేఁడులొనరించి తాను సతియు, దేహముల్విడ్చి చనిధనాధీశుచెలిమి
నతిశయిల్లు దివ్యాభరణాభిరాముఁ, డై విమానవిహారహృష్టాత్ముఁ డగుచు. 9
క. అని పాండునిమది ప్రమదం,బునఁ దేలఁగఁ జెప్పె ననుడు మోదము ధృతరా
ష్ట్రునిసెమ్మనమున నిండా,రె నఖిలజనచిత్తములను బ్రియము దలిర్చెన్. 10
వ. ఇట్లు సద్గోష్ఠి నడపి యత్తాపసోత్తము లక్కురుపతిసత్తము నభినందించి యా
మంత్రణంబు సేసి నిజనివాసంబులకుం జని రక్కాలంబున. 11
సీ. పాండుపుత్త్రులు దల్లిఁ బలుమఱుఁ దలఁచుచు వగతురు ధృతరాష్ట్రువలన సుబల
నందనదెసను మనం బిడి చింతింతు రట్ల పౌరులు వంత నారఁ గూరి
వృద్ధుండు ధృతరాష్ట్రవిభుఁడు సుఖార్హుఁడు విగతజనం బైనవిపినభూమి
నెత్తెఱంగున వసియించు గాంధారియుఁ గుంతియు నత్యంత కోమలాంగు
తే. లడవి [1]నుండంగ నెట్లోర్తు రకట యిట్టి
కొడుకులను రాజ్యసౌఖ్యంబు విడిచి యట్లు
సను నె యక్కుంతిభోజునితనయ జనని
కొఱఁగి పోవుట కెంత గుందుదురో వీరు. 12
...సంబున విదురుని, కాయము సంజయుని మేనుఁ గందక యున్నె
...రి ధృతరాష్ట్రమహీ,నాయకుపై భక్తిఁ గాననమున వసింపన్. 13
...ండోరువులతోడ, న్వనట యొసఁగఁ బలుకుదురు మనంబులఁ గుంతీ

---

1 ...లైన నెట్లోర్తు...ఘనరాజ్యంబు విడిచి.

తనయులు మాతృవియుక్తత, కనయము నడలుదురు కౌరవాన్వయముఖ్యా.
సీ. ధర్మపుత్త్రాదులందఱు లొక్కచో నుండి ధృతరాష్ట్రు నాతనిదేవిఁ బేరు
కొని వారికొడుకులెల్లను ద్రుంగి రని వాగ లతివృద్ధు లిమ్మెయి నడవిఁ గలసి
యున్నా రనియు నింక నెన్నాళ్లు లుండెడి గొంతి వనంబునఁ గూర దినుచు
ననియును బంధుల నదయతఁ దునిమితి మలుక ధైర్యంబున నడఁప మైతి
తే. మనియు నభిమన్యు వీరుని నతనితమ్ముఁ
గుఱ్ఱలను గర్ణు నాఱడి గోలుపోయి
యొంటి వడితి [1]మనియుఁ గడు నుమ్మలంపు
మాట లాడుదు ర్పరిజనుల్ మఱుఁగుచుండ. 15
వ. ఇట్లనుదినంబును ఘనచింతాక్రాంతులై యలంత నొందుదురు. 16
చ. విదురుని సంజయుం దలఁచి వేదనఁ బొందుదు రట్లు నెవ్వగల్
హృదయముఁ గుందఁ జేయఁ జెలు వేది మనోజ్ఞము లైనభోగము
ల్వదలి వినోదముల్ సలుపులాలసితం బెడఁబాసి రాజ్యసం
పద నరయం దలం పెడలి పాడఱి యుండుదు రేమి సెప్పుదున్. 17
క. ద్రౌపదియు సుభద్రయు సంతాపం బందుదురు పాండుతనయులు దలరన్
భూపాల భవజ్జనకుని, చూ పందఱహూనసముల శోకము నదుమున్. 18
ఆ. పరమధీరులైన పాండుతనూభవు, లిట్లు ధైర్యసార మెడలి వికల
బుద్ధు లగుచు నుండి పోవం గడంగి ర,య్యంధనృపతిఁ జూడ నధిపముఖ్య. 19
వ. అట్టియెడ సహదేవుండు పాండవాగ్రజునకు బ్రణమిల్లి భరితవినయుండై. 20
క. ఏను మును చెప్ప వెఱచితిఁ, గాని యధిప గొంతిఁ జూడఁ గాఁ జను టర్హం
బైన పని యింత కేదెస, దా నొందునొ విపినవాసదౌస్థిత్యమునన్. 21
తే. గొంతి ప్రాణంబుతో నుండఁ గురువరేణ్య
యచ్చటికిఁ జని యొకమరి యమ్మహాను
భావ దర్శింప వలవదె బావ నప్పు
ననుసరించుచు నెట్లున్న యదియొ సాధ్వి. 22
క. ధృతరాష్ట్రుఁడు గాంధారియు, నతిమృదులాంగకులు వల్కలాజినధరులై
వ్రతచర్యల వన్యాహారత నలఁగుచు నున్నవారు రాజవరేణ్యా. 23
ఉ. వారలఁ జూడఁ బోఁ దగు నవశ్యము దుర్దశ పుట్టకుండ మున్
మీ రని చెప్ప నప్పుడు సమీపమునం జెవి దార్చి నెవ్వగం
గూరుచు నున్నద్రౌపది యగుం గరణీయము బంధుదుఃఖసం
తారక మీకు నీతఁ డుచితంబుగఁ జెప్పినకార్య మెమ్మెయిన్. 24
తే. గొంతికొడండ్రు రెల్లను గురువరేణ్య, యెత్తినడుగుల నున్నవా రత్తపస్వి

1 మ యనియును నుమ్మలంపు.

నీవరిష్ఠ దర్శింపంగఁ బోవఁ గోరి, యనియె నట్టు లయ్యుఁరువురు నాడుటయును.

పాండవులు బంధుసహితంబుగా ధృతరాష్ట్రుఁ జూడఁ బోవుట.

వ. అమ్మానవనాథుండు గాననగమనంబు నిశ్చయించి పడవాళ్లం బిలిపించి ధృతరాష్ట్రుఁ దర్శింపం బోద మనతిబహుళంబును బ్రధానచతురంగసముదీర్ణభంగికంబునుం గా బలంబుల సమకట్టుం డందలంబులునుం బాటబండ్లునుం గాఁ బెక్కయితంబు నేయుం డనేకశకటంబులుం బటకుటీరప్రకరంబును నానావిధభక్ష్యభోజ్యంబులునుం గొనివచ్చునట్లుగా నిపుణపరిచారకుల నియమింపుఁడు పౌరజనంబు లం రాజుం జూచువేడ్క నెవ్వరు వచ్చినను వారలయోగక్షేమంబు లరసి సురక్షితంబుగా నడపింపం దగువారి నియోగింపుం డెల్లి పయనంబని చాటింపుం డని పనిచిన వార లట్లు సేయ మఱునాఁడు యుయుత్సునిం గృపాచార్యుని ధౌమ్యుని రావించి మీరు పురరక్షణంబునకు నిలువుం డని యత్యాదరంబునం జెప్పి. 26

సీ. [1]ఏనికగములతో నేతెమ్ము నీ వని బాహుదర్పోజ్జ్వలుఁ బవనతనయుఁ
దేరులగమి నెలు వారు నీచే నని దేవసమాను గాండీవధరుని
గుఱ్ఱపుదళముల కొమరు నీ కలవడు నని చారుతనుమనోహరు నకులుఁ
గాల్బల మమరు నీ కలసివచ్చుట నని సన్నుతచేష్టితుఁ బిన్నతమ్ముఁ

తే. బనిచె వార లమ్మెయిఁ దూర్యనినద మెసఁగ, నాతపత్రావళిధ్వజవ్రాతకలిత
రత్నరోచులు రోదోంతరంబు నిండ, నరుగుదెంచిరి వైభవ మతిశయిల్ల. 27

వ. ద్రౌపదీప్రముఖవధూజనంబులనుం దక్కనుం గలభరతభార్యల నందలంబులను [2]గునకంబుబండ్లను నిడికొని రం డని యంతఃపురాధికారుల నబ్భూరమణుండు నియమించిన వార లట్ల చేసిరి తానును మణిభాసమానంబును నీలవాలశోభితషోడశశ్వేతాశ్వవ్యూఢంబును నైనరథం బెక్కి మౌక్తికప్రాలంబమాలికాద్యోతితంబు లగునాతపత్రంబు లుల్లసిల్ల. 28

తే. వేణువీణారవంబులు వివిధగాన, నాదములుఁ [3]బాఠకారావమేదురంబు
లగుచు వందిబృందములవాక్యాలి బెరసి, దిశలు దీటుకొనంగఁ బ్రదీప్తలీల.

వ. వెడల వివిధవాహనారూఢు లయి పౌరు లప్పూరువంశవరు ననుగమించి రిత్తెఱంగున మెఱయుమహిమ నుజ్జ్వలుం డగుచుం జని భాగీరథి యుత్తరించి పాండవోత్తముండు కురుక్షేత్రంబు ప్రవేశించి చను చుండ. 30

సీ. సంయమివరుఁ డైనశతయూపమునిపతియాశ్రమంబునఁ దదుపాంతభాగ
మునఁ గదలీశోభియును మృగాకీర్ణంబు నగుధృతరాష్ట్రునియాశ్రమంబు
నెఱిఁగినవా రదె యిదె యంచుఁ బేర్కొని చూపి చెప్పిన ధర్మసుతుఁడు దేరు
డిగిన భీమాదులు డిగ్గిరి వాహనంబులు సర్వజనులు నప్పురుషవరుల

1 ఏనికఘటలతో. 2 బాటబండ్లను. 3 జారుకాహళమేదు.

ఆ. ననుసరించి రజ్జనాధిపుఁ డయ్యాంబి, కేయునాశ్రమంబు డాయఁ జనుచు
నచటిజనుల [1]నడిగెనయ్య వేఁడీ యని, గద్గదిక నెలుంగు గడలుకొనఁగ. 31

వ. అనిన వార లప్పుడమితేనితోడ. 32

క. యమునాస్నానంబునకును, సుమతోయాహరణమునకు సువ్రతుఁ డాసం
యమి సనియె ననుచుఁ దన్మార్గము సెప్పిరి నెమ్మిఁ దెలియఁ గౌరవముఖ్యా. 33

పాండవులు కురుక్షేత్రంబున నున్నధృతరాష్ట్రగాంధారీకుంతుల దర్శించుట.

సీ. చెప్పినఁ బాండవు లప్పథంబున భక్తి నరుగుచు నెదురుగ నరుగుదెంచె
నంబికానందనుఁ డాదిగాఁ గలవారిఁ గని రప్పు డన్నలఁ గడచి శీఘ్ర
గామి యై చని తల్లికాళ్లపైఁ బడ యేడ్చె సహదేవుఁ డధికబాష్పప్లుతాస్య
యగుచు నబ్భామిని వగచుచు నాతని నెత్తి తాఁ గౌఁగిట నిఱియఁ జేర్చె

తే. పేరుకొని చెప్పె నతని గాంధారి కంతఁ
గూడి యతఁడును దారు నక్కురుకుమారు
లక్కురూద్వహు నన్నియతాత్మదేవిఁ
గాంచి [2]రనుజీవు లెఱిఁగింపఁ గౌరవేంద్ర. 34

చ. కని మఱి తల్లిపాదములఁ గ్రందుగఁ జేర్చిరి మస్తకంబు ల
వ్వనితయు నందఱం బొదివి వత్సలతన్ మన మార్ద్రభావ మొం
ద నురులునశ్రుబిందువులదండడిఁ జిక్కఁగఁ గౌఁగిలించివా
రినయనవారి చేఁ దుడిచి ప్రీతిగ దీవన లిచ్చె భూవరా. 35

తే. అట్టియెడఁ బాండవాగ్రజునధికవినయ, భరితుఁ డై కాంచిభీమునిఁ బార్థుఁగవలఁ
గనియె సంజయుఁ డెంతయుగారవమున, నాదరించి రయ్యేవురు నతనిఁ బ్రీతి.

సీ. ద్రోవదిఁ దొట్టివధూజనంబులుఁ దక్క గలయట్టిభరతభార్యలుఁ గ్రమమునఁ
గాంచిరి కురువృద్ధుగాంధారి గొంతిని వారలు గొని వచ్చువారికలశ
ములుపాండురాజపుత్త్రులు పుచ్చికొని భరియించిరి పురజను లెల్ల నధిక
వినయత నమ్మువ్వురను గని రవ్వేళ నందఱు ముదమంది రట్లు దగిన

ఆ. వారు బలసి యునికి వారణపురమున, నున్నయట్లకాఁగఁ దన్నుఁ దలఁచె
మదిఁగురూద్వహుండు దదనంతరంబ ని,జాశ్రమమున కెలమి నరుగుదెంచి.

ఉ. తారకశోభితాంబరవిధంబునఁ బొల్పెసఁగంగ నాశ్రమో
దారతలంబు బంధుజనతాకలనంబునఁ దాను జంద్రునో
ప్పార వహించి విస్ఫురితుఁ డై తనరెం గురుభర్త వచ్చి ర
చ్చేరువఁ గల్గు తాపసులు సెచ్చెరఁ బార్థులఁ జూచువేడుకన్. 38

వ. వచ్చినం గని వారలనెల్లను సవినయప్రణామంబులం బ్రీతులం జేసి పాండవు
లలరుమొగంబులతో ధృతరాష్ట్రుం బరివేష్టించి యుండిరి వనితాజనంబులు

1 నడిగె నయ్య యేఁడీ యని; నయ్య యెచట నున్నాఁ డని. 2 రనుచరు లెఱిఁగింపఁ గా నరేంద్ర.

నొక్కవలన నిలిచి రుచిరాసనంబుల నున్నయమ్మునులు సంజయు నాలోకించి
ధృతరాష్ట్రబంధుజనంబుల నందఱం జేరువేర నేర్పడ మాకెఱింగింపవే
యని యడిగిన నతండు వారల కిట్లనియె. 39

సీ. జాంబూనదచ్ఛాయ చందంబువర్ణంబు గలిగినపలుచని గనపుమేను
నుచితదీర్ఘత్వసమున్నతఘ్రాణంబు నిడుద లైనవిశాలనేత్రములును
గంభీరవంబు రేఖయు నొప్పఁ జూడ్కికి నెంతయు బ్రేఁగైన యితఁడు ధర్మ
తనయుఁ డెట్టఁదనంబుఁ దనరినమూఁపులు నాయతస్ఫీతంబు లైనబాహు
తే. వులును వెడఁదయురంబు నై పొలుచునితఁడు
భీముఁ డుజ్జ్వలసుందర శ్యామతనువు
[1]వారణేంద్రు కైవడియును వారిజముల
యట్టికనుదోయిఁ గలయితం డర్జునుండు. 40

తే. సుందరాకారమునఁ దమ కెందు సదృశు
లొరులు లేమి డెల్లం బగు చుండఁ గొంతి
యుభయపార్శ్వంబులందుఁ గూర్చున్నవిష్ణు
శతమఖోపముల్ వినయభూషితులు గవలు 41

సీ. నీలోత్పలచ్ఛాయఁ బోలుమైచాయయు నవపద్మదళములఁ దెవడు మెఱుఁగుఁ
గనుదోయి మధ్యాత్వమునకుఁ బ్రవేశించు ప్రాయంబు నత్యభిరామమూర్తి
యలవడఁ గైకొన్న యతులితసంపదచందంబు దోఁపించు చారుగౌర
వంబును గలుగునివ్వనిత పాంచాలి యియ్యంతిపార్శ్వమునఁ గట్టెఱ్ఱమేను
తే. వనజసన్నిభముఖము నై యనునిమహిమ, యుజ్జ్వలాకృతి దాల్చినట్లున్నయాల
తాంగి నారాయణునిచెలియలు సుభద్ర, నరునివల్లభ సంయమినాథులార. 42

ఆ. వీరికెలనఁ గనకగౌరమధూకాభ
తనువు [2]లొప్పు చున్నవనిత లురగ
పాండ్యసుతలు నరునిభార్య లులూపి చి
త్రాంగద యనఁ బరఁగు నాహ్వయములు. 43

సీ. ఇందీవరచ్ఛాయ కెన యైనచాయ నొప్పినమేను గలుగునీభీతహరిణ
నయన భీమునిభార్య నవ్యచంపకదామ గౌరాంగి యైనయిక్కమలవదన
సహదేవుగృహిణి మేచకనవకువలయవర్ణంబునకు సరి వచ్చుకాంతిఁ
జెలు వైనతనువునఁ బొలుచునిన్నలినాయతాక్షి మాద్రీదేవి యగ్రతనయు
తే. పత్ని వీరల కెలనఁ బాపటలు లేక, ధౌతసితవస్త్రపరిధాన లై తనువుల
నిభృతి దోఁపఁగ నున్నయిన్నెలఁత లాంబి, కేయుకోడండ్రు కరుణావిధేయులార.
తే. వీరిచందంబ యై కడుగారవమునఁ, దను సుభద్ర వొదువ నున్న తరుణి ద్రోణ

1 వారణేంద్రునికైవడి వారిజాభ. 2 లొప్పు నున్న.

కర్ణముఖయోధవీరులఁ గలఁచి తెగిన, యట్టియభిమన్యు ప్రియ యుత్తరాభిధాన.

వ. అని చూపి చెప్పె నప్పు డాంబికేయుండు గౌంతేయాగ్రజున కిట్లనియె. 46

సీ. కుశలివై యుండు దే కురువంశసత్తము పౌరజనులు జానపదులుఁ దెఱఁగు
తో నిన్ను ననుసరింతురె తమ్ము లందఱు సుఖ ముండురే నీదుసఖులు సుఖులె
బంధులు సంతోషభరితులే యిష్టభృత్యులు దమకైనకోర్కులు ఫలింపఁ
గ్రాలుదురే హర్షలీలలఁ బూర్వరాజన్యులనడవడి సలుపఁబడునె

ఆ. నయముతోడియప్పనముల భండారంబుఁ, బెనుతె యగ్రహారజనులమీఁద
గాలి యైన సుడియఁగా నీక యరయుదే, యనఘ పుణ్యకీర్తు లతిశయిల్ల. 47

క. మిత్రనరపతుల శాత్రవ, ధాత్రీశుల నెమ్మిఁ బరుసఁదనమున వశతా
పాత్రములుగఁ జేయుదె సుచరిత్ర యుదాసీననృపపరీక్ష నడచునె. 48

క. దేవతల కతిథులకుఁ బితృ, దేవతలకుఁ బూజనములఁ దృప్తి యొనర్తే
యీవసుధఁ జతుర్వర్ణజ, నావలులు నిజోచితక్రియలఁ దగ మనునే. 49

తే. బాలురకును దుర్బలులకు భామినులకు, వృద్ధులకును మనంబుల వెఱపు లేని
యట్టిమేలకుఁ వగలిగెడునట్లుగాఁగ, నడచునే యాజ్ఞ పురమునఁ బుడమియందు.

క. అనిన విని యానృపతి య, జ్జనపతితో నిట్టు లనియె జగతీశ్వర నీ
వినుతోపదేశమున భవ, దనుయుక్తము లెల్ల నడచు నవికలభంగిన్ 51

వ. అని పలికి యిట్లనియె. 52

క. ఆయాసము [1]సాత్త్వింపని, మీయొడలు తపక్రియలకు మెయికొనియెనె భూ
నాయక శుశ్రూష దగం, జేయునొకో గౌంతి దప్పిఁ జెందక మీకున్. 53

క. మా పెద్దతల్లి యలజడి, కోపి తపోవృత్తి గడపుచున్నదియె సుత
వ్యాపాదనకారుల మముఁ, బాపాత్ములఁ దలఁచి యెట్లు వలుకునొ మీతోన్.

ఆ. సంజయుండు దపముజాలికిఁ జాలి వర్తిల్లుచున్నవాఁడె ధీరచిత్తుఁ
డిచట లేఁడు విదురుఁ డెచటికేఁగినవాఁడొ, యతనిఁ జూడవలయు నధిపనాకు.

వ. అనుటయు ధృతరాష్ట్రుఁడు ధర్మతనయుతోడ. 56

సీ. ఏఁ దపంబున కోర్తు నెంతయు శుశ్రూష యలయక గౌంతి మా కాచరించు
వినుము గాంధారియు ననఘచరిత్ర దపోనిష్ఠ కోర్చు నిమ్మాననీయ
మిముఁ దలంచినయప్డు మెచ్చి దీవించు సంజయుఁడు ప్రాజ్ఞుఁడు దపశ్చరణమునకు
విసువఁడు మముఁ బాసి విదురుఁ డెచ్చటనేనిఁ జరియించు మునిజనాశ్చర్యకారి

ఆ యగుచు జలము లనిల మాహారముగఁ గొను
నవియు నదియుఁ గొనక యయిన నుండు
శూన్యవిపినమున విదైన్యస్వతంత్రసం
చారి యై వసించుఁ గౌరవేంద్ర. 57

క. ఒక్కొకమరి [2]డబ్బాటీ, చక్కటిఁ గాన నగు ననియె జనవర తోఁచెఁ

1 సైరింపని. 2 డబ్బాటం, జక్కటి.

గ్రక్కున నప్పుడ విదురుం, డక్కౌంతేయాగ్రజున కనతిదూరమునన్. 58

వ. కాంతారధూళిమలినాంగుండును జటీభూతకేశపాశుండును దిగంబరుండును విదురుం డట్లు దోఁచి యయ్యాశ్రమంబున నున్న జనంబులం గని మగిడి పోవం జూచి ధర్మతనయుండు దనయనుచరుల నిలువుం డనుచుం దా నొక్కరుండును సత్వరంబుగా నవ్వినుతప్రభావుని వెనుకం జనియె నతండు గుల్మాంతరితుం డగుచుం దోఁచుచుం బోవం బోవ నప్పాండవాగ్రజుం డెలుం గెత్తి యోవిదుర యోవిదుర నిలు నిలు మేను యుధిష్ఠిరుండ నిన్నుఁ గాన వచ్చితి నని పలుకుచుం బాఱిన నమ్మహాత్ముండు మరలి కనుంగొని వివిక్తప్రదేశంబున నొక్కపాదపంబు సేరి నిలిచిన. 95

విదురుఁడు యోగమార్గంబున ధర్మరాజునందుఁ గలయుట.

సీ. ధర్మతనూజుండు దత్సమీపంబున కేఁగి యయ్యోగికట్టెదుర నిలిచి
యాతండు నయనంబు లర్ధమీలితములై యుండంగ నూరకయున్నఁ గాంచి
నిర్మలాత్మక యేను ధర్మసూనుఁడ నన్నుఁ గను విచ్చి చూడవే యనుడు నతఁడుం
దెప్పల నెగయించి యప్పాండవోత్తముఁ దప్పక చూచి యుదాత్తయోగ
తే. బలము గైకొని యింద్రియములను బ్రాణ
ములను నింద్రియములఁ బ్రాణములును గలపి
నిజశరీరంబు విడిచి యానృపతితనువు
సొచ్చెఁ దేజోమయత్వవిస్ఫూర్తి మెఱయ. 60

ఆ. వినుము ధర్మపుత్త్రుతనువునఁ గాంతియు, లావు నప్డు దగ్గలంబు లయ్యె
నొలసె బుద్ధి యధికబల మట్టు లగు టతఁ, డెఱిఁగి చోద్యమంది యొలమి నొందె.

క. తదనంతరంబ యప్పతి, విదురశవము మ్రానుసెంది వికృతరహితమై
నిదుర మెయి నొఱగి యున్నప,గిది నుండం జూచి యగ్నికృత్యము నడపన్. 62

చ. తలఁచిన మింట నొక్కలుఁగు ధర్మతనూజ యతిత్వగౌరవో
జ్జ్వలునికళేబరంబునకు వహ్నివిధాన మొనర్చు టర్హమే
వల దని మ్రోసె నమ్మనుజవల్లభుఁ డప్పని దక్కి పోయి భ్రా
తలకును దండ్రికిఁ సువిదితంబుగ నంతయునుం గ్రమంబునన్. 63

వ. ఎల్లవారును విను చుండం జెప్పిన నందఱు నద్భుతరసంబున మునింగిరి పదంపడి ధృతరాష్ట్రుం డామంత్రణంబు సేయ మునిజనులు నిజనివాసంబులకుం జనిరి తదనంతరంబ యాంబికేయుండు ధర్మనందనునితోడ. 64

సీ. భరతకులోత్తమ ఫలమూలముల నుపయోగింపు మొసఁగెద మొదవి తమకు
నెయ్యది యాహార మయ్యె నాతిథ్యంబు దానన నడపుట ధర్మసరణి
యనవుడు నట్ల కా కని ఫలంబులు మూలములు నుపయోగించె మోదభరితుఁ
డగుచు నప్పాండుసుతాగ్రణి యబ్భంగి నఖిలజనములు సాహారకలన

తే. మాచరించి రయ్యెందఱు నవనిశయన
మొంది యారాత్రి నిద్రించి రుదితసూర్య
కాల మగుటయు సముచితకర్మకరణ
మనుజులును దాను నడపె నమ్మనుజవిభుఁడు. 65

వ. అట్లు కాలోచితకృత్యంబులు నడపి సహోదరసహితుండును దారోపేతుండును నర్హపరివారానుగతుండును నై యాశ్రమపథంబు గలయ మెలంగి పావనస్నానపావకార్చనజపధ్యానాది తాపసధర్మచర్యావిధంబులు నానామృగనిర్భయసంచారప్రకారంబులు వివిధశకులనిశ్శంక[1]కేళీవిభవంబులు నాలోకించి కృతప్రాతస్సవనకరణీయుం డై యున్న కురువృద్ధుకడకు వచ్చి వందనాభినందనవచనంబుల నతనియుల్లంబు పల్లవింపంజేసి యతఁడు పనుపఁ బవిత్రాసనోపవిష్టుం డై.

చ. అనుజులుఁ దాను భక్తిమెయి నమ్మహనీయునిఁ గొల్చి యుండ న
య్యనికిఁ గనుంగొనంగఁ గర ముత్సుకతన్ శతయూపుఁ డాదిగా
మునివరు లేఁగుదెంచినఁ బ్రమోదమునం గుశపీఠరాజిపై
నునుపఁగఁ బంచె గాఢవినయోక్తుల నాధృతరాష్ట్రుఁ డందఱున్. 67

వ. అట్లున్న యమ్మునిజనంబులును బాండుపుత్త్రులునుం బరమధర్మమయసంభాషణంబులు సేయుచుండ నినుండు నభోమధ్యగతుం డయ్యె నప్పు డాంబికేయుండు సవినయంబుగా నత్తాపసోత్తములతో మీరు మధ్యందినకృత్యంబు లాచరింపవలయు విజయంచేయుం డనిన వారలు నిజస్థానంబులకుం జనిరి తదనంతరంబ కౌంతేయుల మాధ్యాహ్నికకరణీయంబులు నిర్వర్తించుట కరుగుం డని పనిచె నని చెప్పిన విని జనమేజయుం డప్పాండవేయు లవ్విధంబున వనంబున నెన్నిదినంబులు వసియించి రని యడిగిన వైశంపాయనుం డతని కిట్లనియె. 68

సీ. ధరణీశ పాండునందను లట్లు సాంతఃపురంబును సపరివారంబుఁ గాఁగ
నడవికి నేఁగి యయ్యంబికానందనుఁ గాంచినదినమునఁ గరమునియతి
ఫలమూలసమితి నాఁకలి వుచ్చి భూమిశయనమున నిద్రించి రాఁగరిష్ఠుఁ
డమ్మహాత్ముల కర్థితో మఱునాఁ డనుజ్ఞ యిచ్చిన సుమనోజ్ఞములును
ఆ. సన్నుతములు నైనయన్నపానాదుల, ననుభవించి మృదులహరితల్ప
ముల శయించి రట్లు నెలనాళు లయ్యెడ, నతనిఁ గొల్చి యుండి రధిపముఖ్య.

వ. పదంపడి యొక్కనాఁ డెప్పటియట్ల పాండుపుత్త్రులు గాంధారీకుంతీసముపాసితుం డయి యున్న విచిత్రవీర్యపుత్త్రుఁ బరివేష్టించి యుండ నవ్విశిష్టగోష్ఠికై శతయూపప్రభృతిమునివరులు సనుదెంచిన నక్కురువృద్ధుం డర్ఘ్యంబు లగు

1 [illegible]ంగులు సాలో.

నాసనంబులు వెట్టించి సంభావించిన. 70

వేదవ్యాసుఁడు పాండవసహితుండైన ధృతరాష్ట్రునాశ్రమంబునకు వచ్చుట.

సీ. సముచితంబులు సధర్మములును నైనసల్లాపముల్ సెల్ల నుల్లంబు లలర
వారలున్నెడ సత్యవతికొడుకు కందులకేతేర నందఱు నెదురువోయి
వినతులై భక్తిఁ దోడ్కొని వచ్చి యతులకృష్ణాజినదర్భోత్తరాసనమున
నునిచి యమ్మునివరుననుమతిఁ దమతమయాసనంబుల నుండి రమ్మహాత్ము
ఆ. నర్చితునిఁగఁ జేసె నాంబికేయుఁడు దద,నంతరంబ సముధికాదరమున
నతఁడు మధురమృదువిధాక్షరంబుగ నమ్మ,హీశముఖ్యుతోడ నిట్టు లనియె 71

సీ. వనవాసమున [1]నీకు మన మలవడియెనే నియతిమైఁ దాపసక్రియల కోర్చి
నడపెదవే పుత్త్రనాశజమైనశోకము భవదంతరంగంబునందు
లేదు గదా ధర్మవేదిని గాంధారి యుమ్మలికంబు లేకున్నయదియె
నీకుఁ బరిజ్ఞాననిష్ఠ గల్గెనె గొంతి శుశ్రూష మీ కొనర్చునె తగంగ
తే. రాజ్యమొల్లక వచ్చె నరణ్యవాస,మునకు నీయమ మీరు రాఁ దనకు నింట
నిలువఁ దగ దని యిమ్మేలు నీదుబుద్ధి, నొలసి యుండునె కౌరవకులపవిత్ర 72

చ అనఘ యజాతశత్రునెడ నాదరణాతిశయాన్వితంబె నీ
మనము వృకోదరున్ నరుని మాద్రితనూజుల సత్క్రియాభినం
దనముల గారవింతె వినుతస్థితిఁ దద్దయు నిర్మలత్వమొం
దెనె భవదీయచిత్తమున ధీమహితా దృఢశాంతిమూలమై. 73

వ అని యంత నిలువక. 74

ఆ. వినుము దీర్ఘవైరవృత్తియుఁ గ్రోధచిం,తనము లేక వాక్కు మనము నొక్క
చంద మగుట సకలజనముల కనుబద్ధ, సంపదాప్తి పరమసాధనంబు. 75

వ. అని చెప్పి వెండియు. 76

సీ. విదురుండు దేహంబు విడిచిన తెఱఁగెల్ల నెఱిఁగితె మాండవ్యు డిచ్చినట్టి
పటుశాపమున శూద్రభావంబు నొందినధర్మదేవత బోధనిర్మలాత్ముఁ
డైనయమ్మహానీయుఁ డట్లగుటంబుజాసనునియాజ్ఞాపనమున విచిత్ర
వీర్యనృపాధీనవిశ్రుతక్షేత్రంబునం దేఁ బ్రవర్తింప నధిప కలిగె
తే. ధర్మదేవతమాఱటతనువు సూవె
యీయుధిష్ఠిరునుజ్జ్వలకాయ మింత
యెఱిఁగి కాదె యమ్మహితయోగీశ్వరుఁడు స
మీక్ష్యయోగబలంబున నితనిఁ గలసె. 77

ఆ. అట్లు దేవతామయాత్మకుఁ డైనయి,వ్విభుఁడు నిన్నుఁ బ్రేష్యవృత్తి నిట్లు
గొలిచి యునికి బుద్ధిఁ దలపోసి సంతస,మంది యుండుదే కులాగ్రగణ్య. 78

1 కియ్యకొనియుండెనే మది.

వ. అనిన విని వైచిత్రవీర్యుం డప్పారాశర్యునకుఁ బరమవినయంబున ని ట్లనియె.

సీ. వనవాస మించుకయును నాకు దుఃఖంబు సేయదు దేహంబుఁ జిత్తమును ద
పఃక్రియలకుఁ [1]బనుపడియున్నయవి నన్ను గాంధారిఁ బుత్త్రశోకం బొకింత
యేనియుఁ బొందంగనీఁడు సభక్తికమైనవృత్తమున ధర్మాత్మజుండు
మునివర యితనిపై ననుజులమీఁద వత్సలము నాహృదయ మిద్ధరణివిభుఁడు

ఆ. దేవతాత్ముఁ డగుట దెల్లమై యునికి మ
ద్వచనవర్తనములవలన నితఁడ
యెఱిఁగి యుండు గొంతి తెఱఁగు శుశ్రూషయు
నద్భుతంబు ముదము నావహించు. 80

వ నాకుం బరిజ్ఞానంబును మానసనిర్మలత్వంబును భవత్ప్రసాదంబునం గలిగెడుఁ
గాక యనియె నాసమయంబున ద్రౌపదీసుభద్రలును దక్కటనుం గల్గునంగనా
జనంబులును బారాశర్యసందర్శనశ్రవణతత్త్వంబునంజను దెంచి సభక్తిక ప్రణామం
బు లాచరించి యంతంతనిలిచిరయ్యలఘుజ్ఞానమాననీయుండుధృతరాష్ట్రుతోడ.

ఉ. మీయెడ చింత వాయఁగ సమీహితబుద్ధి యొనర్పఁ గోరి యే
నీయెడ కిప్డు వచ్చితి నభీష్టము వేఁడుము శంక దక్కి భూ
నాయక యెల్లభంగిని మనఃప్రియముం దగ నిత్తు నన్నుఁ గొం
తేయు లెలర్చి రవ్వసుమతీపతి మోదము నొందె నెంతయున్. 82

వ. వ్యాసుండు వెండియు. 83

చ. అనఘ యమానుషం బయినయట్టిద యైనను నాతపంబు పెం
పునకు మునీంద్రు లద్భుతముఁ బొందఁగ మీ కవలీల నిత్తు నే
ననుటయు నాకురుక్షితిపుఁ డాదటఁ గోరఁగ మీర లిందు వ
చ్చినకరుణామయాదరవిశేషముకంటెను మేలుఁ గల్గునే. 84

క. మానుష మైన నమానుష, మైనను బ్రార్థనకు విషయ మైనది భవదీ
యానూనకృపకు నెక్కుడు, గా నొక్కఁడుఁ గాన నేను గారుణ్యనిధీ 85

ఆ. సంయమీంద్ర నాదుజన్మంబు సఫలతఁ, బొందె మీరు విమలబుద్ధి నింత
యాదరించినపుడ లేదింకఁ బరలోకభీతి ధన్యతముఁడ నైతి నేను. 86

వ. అట్లయినను మీ రొక్కటి గోరు మనిన. నామనంబున నెప్పుడుం గలయదియె
ఱింగింప వలసె విన్నవించెద. 87

సీ. దుష్టచిత్తుం డగుదుర్యోధనుండు నిష్పాపస్వభావులఁ బాండుసుతులఁ
బరిభవించి సమస్తనరనాథు లనిఁ గరితురగయుతంబుగాఁ ద్రుంగఁ జేసి
ధరణిరాజ్యము గోరి గురుభీష్మకర్ణాది సత్పురుషుల నెల్లఁ జంపికొనియె
నన్నిచునకుఁ గా మహారాజు లాండ్రను బిడ్డల విడిచి యభేద్యధైర్య

1 జాలఁ బనుపడియున్నవి గాంధారి.

తే. వృత్తి రణమృతిఁ బొంది రవ్విభుల కేది
గతియొ యిమ్మెయి మూఢులై కలఁగఁ బడిన
[1]కురుకుమారకు లెట్లైరొ పరమబోధ
మహిత యెఱుఁగనివగ పెద్ద మాన్పు మనియె. 88

వ. అనుటయు నప్ప్రౌఢముదిపలుకులు విని గాంధారికిం గుంతికిం బాంచాలికి సుభద్రకు మఱియునుం గలయంగనలకుం జిత్తంబుల నెవ్వగలు గ్రొత్త లయ్యె నప్పుడాసుబలనందన పట్టావృతలోచనత్వంబునన సూచి దయాధామం బై యున్న యామామ నుద్దేశించి మోడ్చినచేతు లద్దెసకు నిగిడ్చి యిట్లనియె. 89

సీ. మునినాథ యీరాజుతనయు లందఱును గయ్యంబునఁ దెగినది యాదిగాఁ బ
దాఱేండ్లు వగలపా లగుచుఁ దత్సన్నిధి గల్గుట గోరులోకంబు లెన్ని
యన్నియుఁ జూపంగ నైనను జాలుదు నిర్మలతపమునఁ బేర్మి నీవు
పుత్త్రిసాన్నిధ్య మీభూపతి కొనరించు టంతనిపని నీకు గొంతి ద్రుపద
తే. రాజపుత్త్రి సుభద్ర కౌరవకుమార, శతముభార్యలు నూర్వురు సోమదత్తి
పత్నియుత్తన్వియ తయప్పుడంతియుత్త, గోరుదురు యుద్ధమృతబంధుకోటిఁ జూడ.

వ. అంతయును భవదీయదివ్యబోధంబు గనుచుండు. 91

క. పరమమునీంద్రసమరమృత,కురువీరుల మామనములగో డుడుగ భవ
త్కరుణ వెలయ లోకం బచ్చెరు వందఁగఁ జూపవే విచిత్రప్రుమహిమన్. 92

చ. అనునెడ గొంతి వాడువదనాబ్జముతోడ మదిం దలంచెఁ గ
ర్ణుని నది యత్తపోధనవరుం డెదఁ గాంచి దయానురక్తి న
వ్వనితఁ గుఱించి యిట్లను భవన్మతి నొందినకోర్కి సెప్పు మే
ననఘచరిత్ర దాని ఫల మందఁగఁ జేసి యలంతఁ బాపెదన్. 93

వ. అనిన విని యయ్యింతి సంతసిల్లి యాసంయమివల్లభునకు దండప్రణామంబు సేసి చేతులు మోడ్చి లజ్జాసహితం బగునంతరంగంబుతో వినయనమ్ర యగుచు నిట్లనియె. 94

కుంతి వేదవ్యాసునితోఁ గర్ణుఁడు దనకు జన్మించినతెఱఁ గెఱింగించుట.

సీ. దేవతలకు నీవ దేవత విట్టని న్నామగాఁ బడసితి మహితకరుణ
ననుఁ జూచి నాదువిన్నప మాదరింపు మేఁ గన్యాత్వదశ నుండఁగా మదీయ
జనకునికడకుఁ గోపనుఁ డైనదుర్వాసుఁ డన్మహాముని వచ్చె నతని సవిన
యార్చనకలనాసమారాధితుండుగాఁ జేసితిఁ బ్రీతుఁడై చెలువ నీకు
ఆ. నిత్తు వరము వేఁడు మెయ్యది కోరిక, యనియె నతఁడు మీఁ బ్రియంబుకంటె
ననఘ మిగులుకోర్కియును గలదే నాకు,నంటిఁ గాని యొకఁడు నడుగ నైతి.

1 కురుకుమారుల కెట్లొకో పరమ.

వ. అమ్మాట తనమనంబునకు రానిచందంబు మొగంబునం దోఁప నత్తాపసవరుండు
వరం బెల్లభంగి నొసంగక పోవ నడుగు మనుటయు వెఱచియు నాదువేడ్క
తెఱం గట్ల యగుటను బుత్త్రుం గోరితిఁ గోరిన నమ్మునిపతియొక్క మంత్త్రం బను
గ్రహించి దీని నీ వావహించినదేవతలు భగవద్భాగతు లై సుతజన్మంబుగలి
గింతురు విశేషించి ధర్మువునకుఁ దల్లివి గాఁ గలదాన వని పలికి యంతర్ధా
నంబు సేసిన. 96

ఆ. అద్భుతమునఁ బొంది యమ్మంత్త్రరూప మ్ముల్లమున నెప్పుడును దలంతు నొక్క
నాఁడు మేడమీఁదఁ బోఁడిమి నే నుండి, కంటిఁ బొడుచుచున్న కమలమిత్త్రు.

క. కని యిది కన్యక దోషం, బని తలఁపక బాల్యసంభృతాజ్ఞానము వే
డ్క నొనర్ప నావహించితి, మునిమంత్త్రబలమున సూర్యు మునినాథవరా. 98

తే. ఆవహించిన నద్దేవుఁ డాకసమున, నాత్మమూర్తి వర్తింప మూర్త్యంతరంబు
దాల్చి నాకడ కేతెంచెఁ దత్క్షణంబ, నాదుచిత్త మాశ్చర్యమగ్నంబు గాఁగ.

వ. ఇట్లు సనుదెంచి. 100

సీ. అడుగు మిచ్చెద వరం బనిన వడంకుచుఁ గేలు మొగిడ్చి పొం డేల యిచట
ననిన వృథాహ్వాన మాచరించుట తప్పు నిన్నును నెవ్వఁడు నీకు మంత్త్ర
మిచ్చె నాతని శపియింతుఁ జుమ్మీ యని పలికె నయ్యర్కుఁడే నలికి గురుని
నిరపరాధుని శాపనిహతుఁ గాఁ జేయుట కోర్వక పుత్త్రకు నొసఁగు దేవ

తే. కృప భవత్సము నని నయ్యప్రమేయ
తేజుఁ డాత్మతేజమున నాదృష్టుఖేంద్రి
యములు మనసును సమ్మోహితములు సేసి
యపుడు తనయుండు పుట్టెడు మనియెఁ బిదప. 101

వ. అని నిర్దేశించి. 102

తే. నీకుఁ గన్యాత్వవికలత గాక యుండ, వరము నిచ్చితి ననుచు దివమున కరిగె
జనకముఖబంధుచిత్తవంచనమునడపి, గూఢమందిరాంతరమునఁ గొడుకుఁ గంటి.

క. కని యేటిలో నిడితిఁ గలఁ, గనిన ట్లయి యుండెఁ దత్ప్రకారం బిది మీ
కనినయది దివ్యబోధం,బున నత్తెఱఁ గరితరంగమునఁ గొని కాలున్. 104

తే పాప మయ్యెఁ గా కుండె నప్పనిఁ దలంచి
యళుకు చుండుదు మద్భయ మపనయింపఁ
దతులకరుణ నిక్కురువృద్ధునభిమతమును
సఫలముగఁ జేయుఁ డివి నాకు సద్వరములు. 105

వ. అనిన విని యమ్మునీంద్రుం డమ్మానిని కి ట్లనియె. 106

సీ. నీచెప్పినది యెల్ల నిక్కంబు కోడల యొగ్గు నీయందు లే దేల వెఱవ
[1]సుర లద్భుతాపాదిచరితులు గర్షన కట్లు గా నున్నది యగుటఁ జేసి

1 సతు లద్భుతాపాదిచరితలు.

యేటిలో నాతని నిడి తీవు కన్యాత్వహాని లేకున్కిఁ గులాగ్రగణ్య
వైతి భవద్వ్రత మమలిన మగుటకు వనుమాన మించుక యైన వలవ

ఆ. [1]దనుచు నాదరార్ద్రుఁ డయి పల్కె గాంధారి, తోడ నీవు సుతులఁ దోడఁబుట్టు
వులను గాంతు నీదు చెలియలు గొంతియుఁ, గర్ణుఁ జూడఁ గాంచు గణ్యచరిత.

ఉ. ద్రౌపదియున్ సుభద్రయును దక్కిటి కాంతలు భ్రాతృపుత్త్రపౌ
త్త్రోపవిలోకనోత్సవము నొందుదు రిచ్చటి కిప్డు వచ్చు శే
నీపని యాచరించుటకు నిమ్మును జేంద్రుఁడు నీవు గొంతి చిం
తాపరితాపనోదనవిధంబుగఁ గోరితి రట్లు సేసెదన్. 108

క. నీకొడుకులకు మనుమలకు, శోకింపఁగ వలదు వారు శూరత వెలయం
జేకొనిరి రణమరణమున, నాకభువనసుఖము సద్గుణ స్తవనీయా. 109

ఆ. భామ విను మవశ్యభవితవ్య మైన భా, రతరణంబు పొంటె నతులమహిమ
మానవీయ దేవయోనులు జననంబు, నొందిరందు మనుజయోనులందు. 110

సీ. ధృతరాష్ట్రుఁ డనఁగ వర్తిల్లెడు మేటిగంధర్వుఁ డీధృతరాష్ట్రధరణివిభుఁడు
తన్వి పాండుఁడు మరుద్గణముయజని ధర్మదేవత సూవె యుధిష్ఠిరుండు
పవనుండు భీముఁడై ప్రభవించె నమరేంద్రుఁ డనుమునియర్జునుం డయి జనన మొందె
నారాయణుఁడు కృష్ణనాముఁడై జనియించెఁ [2]గనుఁగొను కవలనాశ్వినులు గాఁగ

తే. ద్వాపరంబుగ నెఱుఁగు గాంధారరాజు, గలిసుయోధనుఁ డయ్యె రాక్షసులు పుట్టి
రతని యనుజులై కర్ణుని నరుణకిరణుఁ, గాఁగ నభిమన్యుఁ జంద్రునిఁ గాఁగఁ గనుము.

క. అనలుఁడు ధృష్టద్యుమ్నుం, డన ద్రౌపదితోడఁ బుట్టె ననిలు నియంశం
బున జనియించె శిఖండియు, ననిమిషగురుఁ డుద్భవించె నస్త్రగురుం డై. 112

తే. వినుము వసుశక్తి గాంగేయుఁ డనఁగ జనన
మొందె రుద్రాంశమున ద్రౌణి యుదయ మయ్యెఁ
దెలియఁ జెప్పితిఁ గొందఱు గలరు మఱియు
నిర్జరాసురాంశమున జన్మించినారు. 113

క. అని పలికి మీమనంబుల, వనట సమస్తంబుఁ బుచ్చి వైచెద నాతోఁ
జనుదెండు మీరు గంగకుఁ, గనియెద రనిఁ దెగినబంధుగణముల నచటన్.

తే. అనుచు నుత్థితుఁ డగుటయు నార్పు లెలుఁగు
లాకసం బంద ధృతరాష్ట్రుఁ డాది గాఁగఁ
గలుగునాసర్వజనులు నొక్కటఁ గడంగి
యరిగి రమ్మునినాథుతోఁ గురువరేణ్య. 115

క. అరుగఁగ మునిజనములు న, చ్చెరు వందుచు నమ్మునీంద్రు సేవించి నురు

---

1 దని సమాదరార్ద్రుఁ డయి. 2 గనికొనుకవల.

త్సరిదుపకంఠతలమునకు[1], నరిగిరి కౌతుకము మనములందు నెలకొనన్. 116

వ. అట్లు పౌరజానపదసహితు లై సకలజనంబులుం జని సాత్యవతేయుండు వనుపభాగీరథీతీరంబున విడిసి రవ్విచిత్రచరిత్రుండు దనచేయంబూనినపని మఱునాఁడు రేపకడ సేయువాఁడుగాఁ బలికిన నయ్యెండలు నద్దినశేషంబు నాయామినియును శతసంవత్సరంబులుం బోలెనుండ సూర్యోదయసమయం బగుటయుఁ గాలోచితకృత్యంబు లాచరించి ధృతరాష్ట్రుండుఁ బాండుతనయులుం దపోధనులు నప్పారాశర్యుపాలికి నరిగి యమ్మునివరుం బరివేష్టించిరి గాంధారీప్రముఖభామినులు నేతెంచి యొక్కవలన నతనిం గొలిచి యుండిరి సర్వజనులు నట్లు లెత్తికొని యంతంత నిలిచిరి తదనంతరంబ. 117

వ్యాసుఁడు ధృతరాష్ట్రాదులకు భారతరణమృతుల రావించి చూపుట.

సీ. సాత్యవతేయుండు జాహ్నవీసలిలావగాహన మొనరించి గారవమున
నింపారు నెలుఁగున నిందు రం డనవుడు నీ కేమి సెప్పుదు నీటియందు
రవ మగ్గలముగ రారాజుఁ దమ్ములుఁ దత్కుమారవర్గము నభిమన్యుఁ డాది
యగు పాండుపౌత్రులు నర్కజుండును బాహ్లికప్రముఖాఖిలకౌరవులును
తే. ద్రుపదమాత్స్యులు వారిబంధులును శకుని
యును దదీయానుజులును నాతనితనూజ
రాజియును భీష్మగురులఁ బురస్కరించి
కొనుచుఁ దమదివ్యదేహముల్ గొమరుమిగుల. 118

ఆ. దివ్యమాల్యములును దివ్యాంబరంబులు
దివ్యభూషణములు దివ్యలేప
నములుఁ జెన్నుఁ జేయఁ దమమిత్రసుభటసం
దోహములును దారుఁ దోఁచి రధిప. 119

వ. అట్టియెడ. 120

క. తగ నాకురువృద్ధునకు నొసఁగె నాటికి దివ్యదృష్టి[2] సాత్యవతేయుం
డగణితతపఃప్రభావంబు గని యధికవిస్మయంబుఁ బొందఁగ జనముల్. 121

వ. అవ్విశేషంబు విని యద్భుతప్రమదభరిత యై నిజనయనంబుల బంధించిన పట్టంబపనయించి గాంధారియును గనుంగొనుచుండ. 122

క. అవ్విధమునఁ దోఁచిన మఱి, నవ్వుచుఁ దెగడుచును బెరసి నరవర పగ లే
కవ్వీరవరులు నెయ్యము, నివ్వటిలఁగ విలపనములు నెఱయ మెఱయఁగన్. 123

తే. చతురగంధర్వు లప్సరోజనులు గాన
ములఁ బ్రమోద మొనర్పంగఁ బొగడ వంది
సమితి నిరహంకృతులు హృదయములగౌర
వములు దెల్లంబు సేయంగ వచ్చి రొప్పి. 124

1 త్సరిదుపకంఠమ్మునకును. 2 సెల్లదృష్టి.

వ. ఇట్లు వచ్చి సకలబంధుజనంబులకుం బరమప్రమోదం బావహిల్లం గలసి సముచితాచారంబులు నడపి రా రెండుదెఱంగులవారలు సర్వప్రకారంబులం బితామహాచార్య శిష్యమాతృమాతామహ పితృపితామహ భ్రాతృ జామాతృపుత్రపుత్రీభగినీపౌత్రదౌహిత్రశ్వశురశ్వశ్రూస్నుషామాతులస్యాలకప్రియప్రియా మిత్రసమాగమసుఖంబు లనుభవించుచు. 125

తే. అనఁగి పెనఁగి నాఁడెల్ల నిచ్ఛానురూప
వృత్తి వర్తిల్లు చుండి రవ్విధము సకల
జనుల నద్భుతరసమున మునుఁగఁ జేసె
నే మనఁగ వచ్చు నాసంయమీంద్రుమహిమ. 126

వ. మఱునాఁడు రేపకడ యప్పారాశర్యుండు వనుప నయ్యిరుదెఱంగులవారలుం బరస్పరామంత్రణంబు సేసి రాహూరజనంబులు దమతమలోకంబులకుం జనువారై జాహ్నవీజలంబులం బ్రవేశింప నన్నిలింపవందనీయుండు దానును జొచ్చి యచ్చటనుండి పతుల ననుగమింప వలసినయంగనలు గంగాతోయంబులం గ్రుంకుటకు రం డనిన విని విధవ లగు వీరభార్య లెల్లను ధృతరాష్ట్ర గాంధారీకుంతీధర్మనందనులయనుజ్ఞలు గొని రయంబునం జని భాగీరథీసలిలమగ్నలై మానుషదేహంబులు విడిచి దేవతనువులు దాల్చి దివ్యాలంకార సమలంకృతమూర్తు లై మగలం గలసి రవ్విశేషంబు సూచి సర్వజనులు నత్యంతాశ్చర్యసంతోషాధీనమానసు లై రని చెప్పి వైశంపాయనుండు జనమేజయున కి ట్లనియె. 127

సీ. జననాథ యీప్రియ సంగమోత్సవకథ వినినఁ బఠించిన వేవిధములఁ
[1]బరమప్రియము లిందుఁ బరలోకమున సంభవించు మనమ్మున కించుభంగి
బాంధవయోగశోభనము వర్తిల్లు ననాయాసమున నామయాపగమము
గలుగు భూదేవనికాయంబునకు దీనిఁ దగఁ వినిపించిన ధార్మికులకు
తే. నవ్యయానందసంప్రాప్తి యావహిల్లుఁ, దత్పరతఁ గొనియాడిన దైవతములు
నీచదశఁ బొంద కుండంగఁ గాచి తిరిగి, మే లొనర్తురు భరతభూపాలవర్య.

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనుతో ధృతరాష్ట్రుం డట్లు కృష్ణద్వైపాయనప్రసాదలబ్ధం బైనతత్కాలకలితదృష్టివిశేషంబున బంధులోకంబు నాలోకించి మఱి యేమివర్తనంబున నుండెఁ బాండవు లెట్లు వర్తించి రెఱింగింపవే యనుటయు నతనికి నతం డి ట్లనియె 129

ధృతరాష్ట్రుఁడు భాగీరథీతీరంబుననుండి నిజాశ్రమంబు ప్రవేశించుట.

సీ. [2]అయ్యద్భుతప్రవృత్తి మమ్మెయిఁ జెల్లిన ధృతరాష్ట్రమేదినీపతి తపస్వి
గణము సవినయంబుగా నిజస్థానయానమునకు నామంత్రితముగఁ జేసి
యాశ్రమభూమికి నరిగెఁ దోడన పాండురాజనందనులును రా నుదాత్త

1 పరమప్రియము లొందుఁ బరలోకమున సంభవించు మనమ్మున. 2 అత్యద్భుతప్ర.

తేజు సత్యవతీతనూజు మున్నిడికొని యప్పు డమ్మునిపతి యతనితోడ
తే. నీవు వేదశాస్త్రార్థముల్ భావితాత్మ, లగుమునీంద్రులచేఁ జెవులార వింటి
కంటి తనయులనీకన్నకంటెనొప్పి,యుండుదురు వారు దివిసౌఖ్యయోగమెసఁగ.
ఉ. కావున నింక [1]వారికయి కౌరవసత్తమ యుమ్మలింప కా
ర్తావిలభావముం దపమునగ్గలికం బెడఁబాపు నిన్ను సం
భావనఁ గొల్చి యొక్కనెల పాండవముఖ్యుఁడు నిల్చె నిష్ఠమై
నీవనభూమి నీవసుమతీశ్వరుఁ బొమ్మనఁ గాదె వీటికిన్. 131
వ. అని చెప్పిన నప్పారవోత్తముం డట్ల చేసెద నని పలికి యమ్మునిసత్తమునకుం
బ్రణమిల్లి భవదీయకృపావిశేషంబునం గృతార్థుండ నైతి నని యతని నామం
త్రితుం జేసినం బాండవులుం దగ నప్పరమముని వీడ్కొని రయ్యందఱును దీ
వించి యమ్మహాత్ముం డంతర్హితుం డయ్యెఁ దదనంతరంబ. 132
సీ. అంబికేయుండు ధర్మాత్మజుఁ జిత్తసంప్రీతి మోమునఁ దోఁపఁ జేరఁ బిలిచి
వసుమతీకార్యనిర్వహణంబు పెద్దకొల్వున నుండి నీవనుదినము నడప
కునికి కర్తవ్యమే [2]వినుకులు భీష్మాదిమహితులచేత సమగ్రభావ
మొందినయవి యింక నుపదేశ మేమియు వలవదు రంధ్ర [3]మొవ్వనిజనంబు
తే. వేచు ననుజానుగతుఁడవై వేగ పొమ్ము,దారయుతముగఁ బురికి నుదారచరిత
నీకతంబున మున్న నాశోకమెల్లఁ, బాసెఁ దేజంబు సౌఖ్యానుభవముఁ గంటి.
చ. తపమునెడఁగా మదీయమతి తత్పర గావున దాని కోర్తు నీ
వపగతఖేదమానసుఁడవై నను నిం దతినిష్ఠ నొందఁ బం
చి పురజనంబు సమ్మదముఁ జెందఁగ సైనికు లుల్లసిల్లఁగా
నృపవర యేఁగి రాజ్యభరనిర్వహణం బొనరింపు నావుడున్. 134
సీ. ధర్మతనూజుఁ డాతనితోడ నిట్లను నధిప భీమాదుల నరుగఁ బనుపు
పుడమి రక్షింప నీయడుగులకడ నేను నిలిచి మాతల్లుల నిన్నుఁ గొలిచి
యంచితతపమున కనుగుణం బైనట్టి శుశ్రూషణము సేయుచును దపోని
యతితోడ నుండెద ననవుడు గాంధారి యిట్లనఁ దగునన్న యూవ కాదె
తే. కురుకులమునకు సంరక్షకుఁడవు నీవు
తండ్రులకుఁ బిండ మొసఁగఁ గర్తవు భవజ్జ
నకుని పంపు సేయుము భూజనము దలంక
కుండఁ బొమ్మది ప్రియము మాయుల్లమునకు. 135
వ. అని పలికిన నప్పాండవాగ్రజుండు పాండురాజాగ్రమహిషితో నిట్లనియె.
ఆ. ఇట్లు మీరు నన్ను నెంతయుఁ దఱిమిన
విపినభూమి మిమ్ము విడిచి పోవ
నియ్యకొనదు నాదుహృదయంబు మునువోలెఁ

1 వారలకుఁ గౌరవసత్తమ. 2 విమ కురుభీష్మాది. 3 మార్వనిజనంబు.

గలుగ దిపుడు రాజ్యకాంక్ష నాకు. 137

క. విను పాంచాలురు మాత్స్యులు, వనితాజనశేషు లైరి వారలు లేమిం
జననీ శూన్యం బై తోఁచినయది రాజ్యంబు నాదుచిత్తంబునకున్. 138

వ. అట్లుం గాక. 139

క. సమరము దీఱినకోలెను, శమనిరతా నామనంబు సారతపమునం
రమియింపఁ గోరు యుష్మత్సమధికతపమునకు నేను సందడి సేయన్. 140

సీ. అన విని సహదేవుఁ డతనితో నేఁ దప మాచరించెద వీర లందఱకును
శుశ్రూష సేయుచి యాశ్రమంబున నన్న నక్కుమారునిఁ గుంతి యక్కుఁ జేర్చి
వలవదు [1]మీరు రా వలఁతు లై మామీఁదిభక్తి నిం పెసఁగ నీ పలుకు లిట్లు
వలుక మీయునికి తపమునకు విఘ్నంబ కాక యేకాగ్రత గలుగు నెట్లు

ఆ. మాకు నియమవిధిసమాచరణములపై, నింత యొఱఁగి మీర లెల్లభంగి
నరుగుటొప్పుఁ గానికురుకులోద్వహుమాట, గొనక యునికి చనదు తనయులార.

వ. మీకు సర్వకార్యంబులయెడను శుభంబు లయ్యెడును బోయి రం డనిన నజాతశత్రుండు మఱియొండు వలుకం బయిలోడి ధృతరాష్ట్రునితోడం దపోమహనీయు లైనయమ్మునిం గొలిచి గతకల్మషుండ నైతి మీయాజ్ఞాపనంబు దల నిడికొని పురంబునకుం బోయివచ్చెద ననుటయు నక్కురువృద్ధుం డతని దీవించుచు నాలింగనంబు సేసి భీమసేను [2]సాంత్వనవచనంబులం బ్రీతుం గావించి కౌఁగిలించుకొని గాండీవిం గొనియాడి సంశ్లేషం బాచరించి కవల సంభావించి పరిరంభణంబు నిర్వర్తించిన నయ్యేవురు నతనిపాదంబులకుఁ బ్రణమిల్లి యాశీర్వాదంబులు వడసి. 142

సీ. అతిభక్తి గాంధారియడుగుల కెఱఁగిన నద్దేవి వారల నక్కుఁ జేర్చి
దీవించె వారుఁ గుంతీచరణంబులు ఫాలముల్ వొందంగఁ బ్రణతు లైనఁ
దప్పక గ్రుచ్చి యందఱ నొక్కకౌఁగిటఁ బొదివి యాశీర్వాదములు గ్రమమున
నర్మిలిపెంపున నలరుమనంబుతో వేర్వేఱ యిచ్చె నా వీరజనని

తే. ద్రుపదపుత్త్రికాప్రభృతివధూజనములు, తగుతెఱంగుల మామనత్తలను వీడు
కొనిరి వారును వా రగ్గురుజనముల, నల్ల వలగొని చనిరి నృపాగ్రగణ్య.

క. చని పరిజనములుఁ బౌరులు, ననుమోదముతోడఁ గొలువ నరిగిరి నగరం
బునకుం గన్నులపండువు, జనపదముజనం బొనర్ప జనసంస్తుత్యా. 144

వ. అరిగి సముచితవర్తనంబుల నుండిరి కొంతకాలంబు సనిన నొక్కనాఁడు నారదమునీంద్రుం డనుజసహితుం డై యున్న ధర్మతనయుకడకుఁ జనుదెంచిన నజ్జననాథుండు దమ్ములుం దానును నమ్మహాత్మునకు భక్తిం బ్రణమిల్లి యాసనార్ఘ్యపాద్యాదిసత్కారంబు లొనర్చి తదీయసమీపంబున నాసీను లై రతనివదనంబు విలోకించి వినయం బెసంగ నమ్మహీపతి మహాభాగ యొండుండి

1 మీరలు వంత కై. 2 శాంతవచనంబులం.

కాక యేదేశంబులఁ జరించితిరి నేను మీకు నేమిపని సేయుదుఁ జెప్పుం డనిన
నప్పరమసంయమి యప్పుడమిఱేనితోడ. 145

నారదుఁడు పాండవులకు ధృతరాష్ట్రాదులనిర్యాణంబు సెప్పుట.

సీ. భూపవరేణ్య తపోవనంబుననుండి వచ్చితిఁ దీర్థసేవాపరత్వ
మున నేను బహుదేశములఁ జరించితి నినుఁ గని పెద్దకాలంబు గాన సూడఁ
దివిరి యిందులకు నేతెంచితి ధృతరాష్ట్రు చరితంబు జాహ్నవీపరిసరంబు
జనములచే వింటి ననిన నజ్జనపతి యారాజవరుఁడు గాంధారి గొంతి
తే. సంజయుండు సమాధానసహితులై శరీరముల వింత పుట్ట కున్నారె యనియె
ననుడు నద్దేవముని వారియఖిలవర్తనంబు వినుము సుస్థిరహృదయంబుతోడ.
వ. అని పలికి యిట్లను మీరు వోయి కాంతారంబున నక్కురువృద్ధుం గొలిచి
యుండి యతం డనుమతి సేయ నిట వచ్చితిరి మఱికొన్నిదినంబులకు. 147
సీ. ఆరాజు నియతి గాంధారియు గొంతియు సంజయుండును దోన చనఁగ నగ్ని
హోత్రంబు గొని యాజకోత్కరం బగ్రేసరం బయి పో[1] నిజాశ్రమము విడిచి
యరిగె గంగాద్వారపరిసరారణ్యభాగమునకు నందు దుష్కరతపంబు
వాయుభక్షతఁ బూని చేయఁ దొడంగె గాంధారియు నీళ్ల నాహారకలన
తే. మోపి యొనరించె గొంతి మాసోపవాసనియమము మూఁడివర్తించె సంజయుఁడు సప్త
భోజనాంతరితం బగుభోజనంబు వ్రతము గాఁగఁ జరించెఁ గౌరవ్యముఖ్య.
తే. యాజకులుదార యక్కురురాజు భక్తియుక్తి నొద్ద నుండఁగ నగ్నిహోత్రహోమ
మాచరింతు రొకొక్కకమరి యతఁడు పర్ణశాల వెడలి శూన్యాటవి సంచరించు.
వ. విషమప్రదేశంబుల నవ్విభునకు సంజయుండును గాంధారికిఁ గుంతియుం గన్నై
మెలంగుదు రొక్కనాఁడు వార లందఱు గంగాద్వారంబునఁ గృతస్నాను లై
యాశ్రమంబునకు వచ్చుచుండ మహావాతోద్ధూతం బై. 150
సీ. పటుతరం బగుచటచ్చటరవ మెసఁగంగ మ్రాఁకులఁ బొదలును గ్రాఁచికొనుచుఁ
గమరును నార్తనాదములును బెల్లుగ నఖిలమృగంబుల నాఁగికొనుచు
లాఁగలఁ బుట్టలలోఁగినశిఖల భుజంగమకులముల మ్రింగికొనుచు
వెగడొందియుఱుచు నెగయుబల్వులుఁగులఁబొగనూర్ధ్వకీలలఁబొదివికొనుచు
తే. దెసల నన్నిటఁ దనసముదీర్ణగతులు, దారుణస్ఫురణమున విస్తార మొంది
ఖేచరులకును భయముగ నేచి పరఁగె, నద్భుతోద్భవం బై నమహానలంబు.
వ. ఇట్లు పరగలిచిచ్చు గవిసి చుట్టుముట్టిన నమ్మనుజనాథుండును నన్నాతులు నిరా
హారు లై యునికిం జేసి యొక్కచోటఁ దఱియ నుఱికి తొలంగి పోవ లావు
లేరై రట్టియెడ నారాజర్షిసత్తముండు సంజయుతోడి. 152
సీ. ఒక్కింత దెఱపి నీ వెక్కడ నైనను గనుఁగొని పొమ్మగ్ని దనుక కుండ
వని చెప్పి తలఁగి పోఁ దనకు గాంధారికిఁ గుంతిభోజాత్మజకును నశక్య

1 రథంబుగాఁగ నిజాశ్రమంబు విడిచి.

మగుటయుఁ జెప్పిన నడఁ బొంది యాసూత[1]సుతుఁడు మీరును నొకచోట నెడరి
పోవుట గలిగినఁ బోదు [2]గాకే దవాగ్నికి మిమ్ము నెర సేసి యకట పోదు
ఆ. నే మహాత్మ యనుఁడు నిలు వాసి యిట్లున్న జనుల కివ్విధమున సమయు టెగ్గు
గాదు నీకుఁ బోవఁ గా వచ్చి యుండంగఁ బోవ కునికి పాపమునకుఁ బట్టు.
వ. అని పలికి యతనిఁ బోవ నొడంబఱిచి యప్పౌరవసత్తముండు సమాహితచిత్తుం
డై ప్రాఙ్ముఖాసీనుం డయ్యె గాంధారియుం గుంతియు నవ్విధంబునం గూర్చుండి
రప్పుడు సంజయుండు ధృతరాష్ట్రుతో యోగయుక్తుండవు గమ్మనియె నతండు
నట్లు సేసెఁ దదనంతరంబ. 154
ఆ. ఒక్క తెఱపి సంజయుఁడు సని హిమశైల, మెక్కె నంత వారి నెల్ల నగ్ని
వాదివికొనియె నిట్లు వోయి రమ్మువ్వురుఁ, బుణ్యలోకమునకు భూపవర్య. 155
సీ. పడఁబడి నృప యేను భాగీరథీతీరమున వచ్చుచుండి యవ్వనము దివ్య
మునులచే మీ రట సని క్రమ్మఱంగ వచ్చినది యాదిగ నయ్యశేషవృత్త
మును నేర్పడఁగ వింటి మూఁడుకళేబరములుఁ గంటి నక్కురుపుంగవుండు
భార్యయుఁ బాండునిపత్నియు సద్గతి నొందిరి నీ వింక నుమ్మలింప
ఆ. కుండు మనినశోక మొదవి యాతఁడు బాహు, లెత్తియెలుఁగు సెలఁగ నేడ్వఁ దమ్ము
లడలు గదిరి యేడ్చి రవ్వార్త నంతఃపురమున రోదనార్తరవము లెసఁగ. 156
వ. అవ్విశేషంబు. 157
క. విని పౌరజనసమూహము, లనయంబును వనట మునిఁగి హాహారవముల్
వినువీథి ముట్ట రోదన, మొనరిచె నవ్వేళఁ గరుణ ముత్కట మయ్యెన్. 158
క. నారదుఁ డుపశమభణితులఁ, గౌరవసత్తమునిఁ దేర్పఁ గ్రమమున నాక్రం
దారవము లుడిగె బంధుజ, నారబ్ధము లైనయనునయాలాపములన్. 159

ధర్మరాజు ధృతరాష్ట్రప్రభృతులు మృతు లగుటకు శోకించుట.

వ. అట్లు సమస్తజనంబులును విగతరోదను లై రప్పు డక్కౌరవనాథుండు నారద
మునియాననం బాలోకించి యి ట్లనియె. 160
సీ. ఎఱుఁగంగ వచ్చునే యెవ్వరి కెత్తఱి నే దెస యగునొ మునీంద్ర యేమి
గలుగంగ దెసలేని పులుమానిసికిఁబోలె నక్కురువృద్ధున కిట్టిచావు
పాటిల్లె సముదీర్ణబాహుదర్పోజ్జ్వలు లైనపుత్త్రులు నూర్వు రట్లు గలిగి
బలము నాగాయుతప్రాణసమం బగునమ్మహారా జట్టి యడవిచిచ్చు
తే. వలనఁ దెగటాఱె నేమనఁగలదు కమల, ముఖులతాలవృంతానిలములసుఖించు
ప్రభువె కంకగృధ్రావలీపక్షవాయు, వడర నిలఁ బడి యున్నవాఁ డక్కటకట.
క. కలమృదుమాగధగానం, బుల మేల్కను రాజు గృధ్రములునుం గాకం
బులు నఱవఁగ నిడుదనిదుర, నొలసి తెలుప దిక్కుమాలియున్నాఁడు గదే.
సీ. వల్లభుం డొక్కసద్వ్రతముఁ బూనినఁ దానుఁ దద్వ్రత మూని గాంధారి యతని

1 మూకందు మీ రొకచోట. 2 గాక దవాగ్ని కే మిమ్ము నెర సేసి యిట్లు పోదు.

పోయినగతిఁ బోయె నాయమ్మకై యంత వగవఁ బుత్త్రులరాజ్యవైభవంబు
విడిచి [1]మే యోమక యడవికిఁ బోయిన తల్లికి వగచెద ధర్మసుతుఁడు
భీమసేనుండును బీభత్సుఁడును దనకడుపునఁ బుట్టినకొడుకు లట్టె
తే. [2]యొగ్గతంబునఁ దానుఁ గా రగ్గిఁ గాలె, నకట యనాథయై దీనికి నంతరంగ
మలఁదురక తల్లడిల్లక యారటమున, నుడుక కలఁటఁబడక యెట్లుండుఁ జెపుమ.
కం. విను ఖాండవదహనంబునఁ, దనకుఁ బ్రమోదంబు శక్రతనయుఁ డొసఁగె నా
తనితల్లిఁ గాల్పఁ దగునే, యనలునకుం గడుఁ గృతఘ్నుఁ డయ్యె మునీంద్రా.
సీ. మఱియొక్కనెవ్వగ మనమున జనియించె నాంబికేయుండు గా రగ్గి నొరసె
దానికి నెయ్యది యేను జేయుదునొక్కొ యనవుడు నారదుం డానృపాలు
తోడ నబ్భరతవృద్ధుఁడు శాంతి యొక్కటి సవిశేషమైనపూజావిధాన
మున నుపాసించి తగినయిష్టి సేసి యగ్నులఁ దోలునాడ వీడ్కొనియె ననియు
తే. నపుడు యాజకజనము లయ్యగ్నిచయము
నడవిలోన నుద్వాసించి [3]యరిగె ననియుఁ
జేర్చి యది యవ్వనం బెల్ల నేర్చె ననియు
వింటి నాత్మాగ్నిఁ గాలె నావిభుఁడు వత్స. 165
ఉ. కావున నెవ్వగం బొరయఁ గాఁ బనిలేదు నరేంద్ర కొంతియుం
బావకు నప్పరుం గరము భక్తిఁ దగం బరిచర్య సేసి దే
వావలి ప్రస్తుతింపఁగ నిరామయలోకము నొందె వారికిన్
నీ వుదకంబు లీ వలయు నిష్ఠమెయిం దిలసంయుతంబుగన్. 166

యుధిష్ఠిరుఁడు ధృతరాష్ట్రులకుఁ దిలోదకప్రదానంబు సేయుట.

కం. అనుజన్ములు నంతఃపుర, వనితాజనములును నీవు వసుధేశ్వర వే
చని నడపుఁ డుదకవిధి నీ, జనకునకును జననులకును జాహ్నవిలోనన్. 167
ఆ. అనిన లెస్స గాక యని ధర్మసుతుఁ డేఁగ, వస్త్రధరణనియతి వఱల నెల్ల
వారు నట్ల యేఁగు దేరఁగఁ బౌరులు, బలసి చనఁగఁ జనియెఁ బౌరవేంద్ర. 168
వ. ఇట్లు చని గంగాస్నానం బాచరించి యమ్మహీపతి మొదలగు సర్వజనంబులు ధృతరాష్ట్రునకు గాంధారికిం గుంతికి దిలోదకప్రదానంబులు నిర్వర్తించి నివృత్తులై యశుచిత్వం బపనయించుటకుం బురబహిరంగణంబునఁ బటకుటీరప్రకరంబుల వసియించి రట్టియెడ. 169
సీ. ఆంబికేయాదుల యస్థిపుంజముల గంగాద్వారసలిలసంగమవిశిష్ట
సంస్కారమునఁ గూర్పఁ జాలెడుసంశుద్ధజనముల రావించి సబహుమాన
ఫణితుల వారి కప్పని యేర్పడఁగఁ జెప్పి పనిచె నక్కౌరవజనవిభుండు
శ్రాద్ధార్హదినమున వృద్ధానుమతి నతం డక్కురువృద్ధున కతనిసతికి

1 పెంత్యూదక యడవికిఁ. 2 యనదతనమునఁ దానుఁ. 3 యరిగి రనియుఁ.

తే. గొంతికిని రత్నకాంచన గోతురంగ, హస్తికన్యాధరిత్రీగృహాదిదాన
విధుల సర్వజనంబులు విస్మితులుగ, నియతి మెయిఁ బారలౌకికక్రియ లొనర్చె.
ఆ. మునిజనములు వచ్చి యనుమోద మందంగ, సకలబంధుజనులు సంతసిల్ల
నన్నపర్వతముల నాజ్యనదులఁ బితృ,మేధ ముల్లసిల్లె మేదినీశ. 171
క. ద్వాదశదినములు నారదుఁ, డాదరమున నొద్ద నుండి యంతయుఁ గని స
మ్మోదంబుతోడ నాశీ,[1]ర్వాదం బొసరించెఁ బాండవప్రవరునకున్. 172
వ. అమ్మునీంద్రునిం దక్కనుం గలుగు తపస్విసత్తముల సమర్చితులం గావించి యుధిష్ఠిరుం డామంత్రితులం జేసిన నాసంయమివరులు నిజనివాసంబులకుం జని రా నృపకుంజరుండు బంధుమిత్త్రసహితుం డై కుంజరపురంబు ప్రవేశించె నిత్తెఱంగున నాంబికేయునకు భారతరణంబు పిదప దానాదిపుణ్యక్రియాకలాపకరణంబులం బురంబునం బది యేనును దపోనియమంబున వనంబున మూఁడునుంగా బదునెనిమిదిసంవత్సరంబులు సనియె నివ్విధంబున వైచిత్రవీర్యని[2]సంసేవన సమస్తప్రకారంబుల సంఘటించి కృతార్థతానందంబు నొంది ధర్మనందనుండు జనంబు లభినందించు చందంబున సామ్రాజ్యంబుఁ బాలించె నని యిట్లు ధృతరాష్ట్రుని యాశ్రమవాసంబువిషయం బైన వర్తనంబు వైశంపాయనుండు సెప్పిన విని జనమేజయుండు మహాత్మా యిట్లు కృతకృత్యం బొందిన పాండవాగ్రజుండు భూభారంబు నిర్వహించుచుండఁ బదంపడి పుట్టిన విశేషంబు లెఱింగింపవే యనుటయు 173
శా. కారుణ్యాత్మకదృక్పరిచార గతసంకల్పాంతరంగస్థితి
స్మేరాకార పతంగమధ్యమమరీ దివ్యాప్తిమూర్ఛత్సుధా
ధారారూపవిహార నిర్మితజగత్సంసార నానాగమ
క్షీరోద్యన్నవనీతతాలసిత నిశ్చిత్తత్త్వ సంభాసితా. 174
క. నిర్మలసంవిదుపాస్య ధర్మకరణదుర్విగాస్య దైత్యశ్రేణీ
నిర్మథన కేళినిర్జర, శర్మకృతివిహారశీల సంయమిలోలా. 175
మాలిని. సమదవిమదదూరా సన్న రక్షాప్రసన్నా
శమశుభమయమూర్తి స్ఫార దుర్గతిసారా
దమవిభవసముద్యద్ధామ నిస్సీమభూమా
సమహృదయలసత్సంసర్గ సానందవర్గా. 176
గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున యాశ్రమవాసపర్వంబునందు సర్వంబును ద్వితీయాశ్వాసము. 177

---

1 ర్వాదంబుల నొసఁగెఁ. 2 సమస్తప్రకారంబుల నారాధించి కృతా.